శ్రీ

శ్రీ రాజరాజేశ్వరీ దేవ్యైనమః

గుప్త మంత్ర, యంత్ర, తంత్ర రహస్యములు



సిద్ధాంతి - శిరోభూషణ - పండిత

స్వర్గీయ శ్రీ దోగుపర్తి స్వామి గుప్త సిద్ధాంతి

వేటపాలెం

Scanned with OKEN Scanner

శ్రీ

శ్రీ రాజరాజేశ్వరీ దేవ్యైనమః

గుప్త మంత్ర, యంత్ర, తంత్ర రహస్యములు

సిద్ధాంతి - శిరోభూషణ - పండిత

స్వర్గీయ **దోగుపర్తి స్వామి గుప్త సిద్ధాన్తి**

వేటపాలెం

ప్రకాశకులు

వేంకటేశ్వర పబ్లికేషన్స్

నెహ్రూ నగర్, 6వ లైను, మెయిన్ రోడ్, గుంటూరు - 1.

✆ 2322 303, 2224 211

మూల్యం : Rs.600/-

మంత్ర-యంత్ర-తంత్రముల వివరణము

1. **మంత్రము అనగా : శ్రీ పాంచరాత్ర విష్ణుతిలక సంహిత** యందు -

శ్లో॥ మననాత్ ప్రాణినః త్రాతి యతో మంత్ర ముదీర్యతే ।

తా॥ మనసున తలచినంత మాత్రముననే ఎయ్యది సకల జీవులనూ రక్షించునో - దానిని '**మంత్రము**' అందురు !

2. **యంత్రము అనగా :** నియమ - నిష్ఠలతో నియంత్రించు దానిని '**యంత్రము**' అందురు.

3. **తంత్రము అనగా:** చెడుచేయుట; రహస్యముగా కుట్ర పన్నుట అను అర్థములో నేటి దినములలో చాలామంది వాడుచూవున్నారు కానీ అదియదార్థమైన అర్థము కాదు ! పైవిధము వినదానిని 'కుతంత్రము' అనవలెను ! తంత్రము అనుపేరు ఔషధ ప్రయోగమునకునూ, రాజ్యపాలనము నకునూ, దేవాలయ నిర్మాణ-ఉత్సవ-నిత్యారాధనల వివరములు తెల్పు వానికినీ ప్రసిద్ధముగా కలదు !

4. వేదమునకు కూడా **వైదికీ**; **తాంత్రికీ** అను రెండు పేర్లు కలవు ! అని '**కుల్లూక భట్టు**' తన మనుస్మృతి వ్యాఖ్యలో తెల్పినాడు !

(అ) ఆయుర్వేద వైద్య శాస్త్రమున **వాజీకర తంత్రము, అగద తంత్రము** మున్నగు పేర్లు కలవు !

(ఆ) రాజ్య పాలన విషయమున - **రాజ్యతంత్రము** అనీ **యుద్ధతంత్రము** అనియునూ పేర్లు కలవు !

(ఇ) దేవాలయ ఆగమ శాస్త్రములకు '**తంత్రములు**' అను పేర్లు కలవు !

శ్రీ పాంచరాత్ర పాద్మ సంహిత యందు -

శ్లో॥ తనోతి విపులా నర్థాన్ తంత్ర-మంత్ర సమన్వితాన్ ।,
త్రాణం చ కురుతే యస్మాత్ ; తంత్ర మిత్యభిధీయతే ॥,

తా॥ మంత్రముల యందలి రహస్యములను వివరించి, విడమర్చి అర్థములను విపులముగా తెలిపి ఎయ్యది జీవులను కాపాడి వృద్ధి పొందించునో - దానికి 'తంత్రము' అని పేరు కలిగినది !

మా వద్ద లభించు గ్రంథములు

(కీ॥శే॥) శ్రీ దోగుపర్తి స్వామిగుప్త సిద్ధాంతి గారిచే రచింపబడిన గ్రంథములు

గుప్త వైద్య ప్రకాశిక

గుప్త వాస్తు

గుప్త వాస్తు సామ్రాట్

గుప్త జ్యోతిష్య ప్రభావము

మా వద్ద లభించు ఇతర గ్రంథములు

శ్రీవాసుదేవ ఆరాధన సుధార్ణవము (ఇది అర్చక విజ్ఞాన సర్వస్వము)

శ్రీ పాంచరాత్ర అర్చక రక్ష 1 వ భాగము

శ్రీ పాంచరాత్ర నిధి 2 వ భాగము

విజ్ఞాన కాంతి పుంజములు 3 వ భాగము

శ్రీ లక్ష్మీ వాస్తు వైభవము

మహిష మర్దని శ్రీ మహాలక్ష్మి

(రచయిత: శ్రీ దివ్యకవి లక్ష్మీ నరసింహాచార్యులు)

ముఖ్య సూచన

ఈ గ్రంథములోని విషయములు - పూర్వులైన మహర్షులు పండితులు మున్నగు వారి వలన తెలుపబడి నేటి వరకును ఆచరింపబడుచున్నవి. వీటిని ఆచరించినందువలన కలుగునటువంటి మేలునకుగాని, కీడునకు గాని రచయితలు, ప్రచురణ కర్తలు ఏ మాత్రమును బాధ్యత వహించరని సవినయముగా తెలియపరచుచున్నాము.

ఇట్లు
పబ్లిషర్స్

Scanned with OKEN Scanner

మంత్ర - యంత్ర - తంత్ర రహస్యములు

గణేశాష్టకమ్

ఈ గణపతి అష్టకమును చదువువారు సమస్త విఘ్నములు తొలగిపోయినవారై కార్యసిద్ధిని పొందుదురు. సమస్త పాపములు తొలగిపోయి అనంతరము రుద్రలోకమున చేరుదురు.

శ్లో॥ ఏకదంతం మహాకాయం తప్తకాంచన సన్నిభం,
లంబోదరం విశాలాక్షం వందేఽహం గణనాయకమ్. ౧
మౌంజీకృష్ణాజినధరం నాగయజ్ఞోపవీతినం,
బాలేందు విలసన్మౌళిం వందేఽహం గణనాయకమ్. ౨
అంబికాహృదయానందం మాతృభిః పరిపాలితం,
భక్తప్రియం మదోన్మత్తం వందేఽహం గణనాయకమ్. ౩
చిత్రరత్న విచిత్రాంగం చిత్రమాలా విభూషితం
చిత్రరూపధరం దేవం వందేఽహం గణనాయకమ్. ౪
గజవక్త్రం సురశ్రేష్ఠం కర్ణచామరభూషితం,
పాశాంకుశధరం దేవం వందేఽహం గణనాయకమ్. ౫
మూషికోత్తమ మారుహ్య దేవాసుర మహాహవే,
యోద్ధు కామం మహావీర్యం వందేఽహం గణనాయకమ్ ౬
యక్ష కిన్నర గంధర్వ సిద్ధవిద్యాధరై స్సదా,
స్తూయమానం మహాత్మానం వందేఽహం గణనాయకమ్ ౭
సర్వవిఘ్నహరం దేవం సర్వవిఘ్న వివర్జితం
సర్వసిద్ధి ప్రదాతారం వందేఽహం గణనాయకమ్ ౮

శ్రీ లలితా పంచకమ్

ఈ లలితా పంచకమును ప్రభాత సమయములలో చదువుచుండు వారికి ఐశ్వర్యము లభించును. విద్య, శ్రేయస్సు, అపారమైన సౌఖ్యములు, అనంత కీర్తియు లలితాదేవి అనుగ్రహము వల్ల లభించును.

శ్లో॥ ప్రాతః స్మరామి లలితావదనారవిందం
బింబాధరం పృథులమౌక్తిక శోభినాసమ్
ఆకర్ణదీర్ఘ నయనం మణికుండలాఢ్యం
మందస్మితం మృగమదోజ్జ్వల ఫాలదేశమ్. ౧
ప్రాతర్భజామి లలితాభుజ కల్పవల్లీం
రత్నాంగుళీయ లసదంగుళి పల్లవాఢ్యాం
మాణిక్య హేమ వలయాంగద శోభమానాం
పుండ్రేక్షు చాపకుసుమేక్షు సృణీర్దధానామ్. ౨
ప్రాతర్నమామి లలితా చరణారవిందం
భక్తేష్టదాననిరతం భవసింధుపోతం,
పద్మాసనాది సురనాయక పూజనీయం
పద్మాంకుశధ్వజ సుదర్శన లాంఛనాఢ్యమ్ ౩
ప్రాతః స్తువే పరశివాం లలితాం భవానీం
త్రయ్యంతవేద్య విభవాం కరుణాఽనవద్యాం,
విశ్వస్య సృష్టి విలయ స్థితి హేతుభూతాం
విశ్వేశ్వరీం నిగమ వాఙ్మనసాతిదూరామ్ ౪
ప్రాతర్వదామి లలితే తవ పుణ్యనామ
కామేశ్వరీతి కమలేతి మహేశ్వరీతి,
శ్రీశాంభవీతి జగతాం జననీ పరేతి
వాగ్దేవతేతి వచసా త్రిపురేశ్వరీతి। ౫

మంత్ర సాధకులు, ధ్యానయోగ సాధకులు, గమనించవలసిన విశేష నియమములు

1. సాధకుడు మంత్రమును జపించుటకుగాని, ధ్యానయోగ సాధన చేయుటకుగాని, కూర్చొను స్థలము ఏకాంతముగా నుండవలెను. ఇతరులు లోపలికి వస్తూపోతూ వుండ కూడదు. ఆ స్థలములో ఇతరములగు శబ్దములు వినబడ కూడదు.

2. అత్యవసరముగ చేయవలసిన పనులను వదలిపెట్టి జపము నకుగాని, ధ్యానయోగాభ్యాస సాధనలకుగాని కూర్చొనకూడదు. ఏలనన ఆకార్యములయందే తలంపు వుండి ఏకాగ్రతకు చిత్త్రం చిత్తమునకు భంగము కలుగును.

3. మంత్రజపమునకుగాని, ధ్యానయోగాభ్యాస సాధనలకు గాని కూర్చొనునప్పుడు యితరములగు కార్యములవైపు మనస్సును పోనీయక చేయుపనియందే మనస్సు లయమగునట్లుంచుకొన వలెను.

4. ఎంత అవసరము వచ్చినప్పటికి మంత్రజపము నుంచిగాని, ధ్యానయోగభ్యాస సాధనలనుంచి గాని సాధకుని పిలువ వద్దని యింట్లో వారితో ముందుగానే చెప్పి వుండవలెను.

5. మంత్రమును అనుష్ఠించు రోజులయందుగాని, ధ్యానయోగా భ్యాస సాధనలయందున్న రోజులయందుగాని పూర్తిగా బ్రహ్మచర్యమును పాటించవలెను. సత్యము-అహింస మొదలైన మంచి నియమములను విధిగా పాటించవలెను.

6. మంత్రములుగాని, ధ్యానయోగాభ్యాస సాధనలనుగాని సాధించే రోజులలో తేలికగా జీర్ణమగు ఆహారమును తీసుకొను చుండవలెను. విశేషముగా పండిన పండ్లను తినుచుండవలెను.

7. బద్ధకము చేత ఒకపూటైనా మంత్రజపముగాని, ధ్యానయోగ సాధనముగాని మానకూడదు. మానినయెడల ఎన్ని రోజుల నుంచియో శ్రమపడుచున్న దంతయు మొదటికి వచ్చును.

8. మంత్రజపముగాని, ధ్యానయోగాభ్యాస సాధనగాని ప్రారంభించిన కొద్ది రోజులలో అనారోగ్యముగాని, వ్యాధి లక్షణములుగాని, శరీరమునందుగాని, కుటుంబమునందుగాని కనిపించుచున్న యెడల సాధకుడు అధైర్యపడ కూడదు. ఆయనారోగ్యమంతయు సాధన వృద్ధి పొందుచున్న కొలది తొలగిపోవును.

9. ఇంట్లోగాని బంధువులలోగాని విచారకర వార్తలు వినబడిన యెడల సాధకుడు అధైర్య పడకూడదు. ఆయనారోగ్యమంతయు సాధన వృద్ధి పొందుచున్న కొలది తొలగిపోవును. ఇంట్లోగాని, బంధువులలోగాని విచారకరవార్తలు వినబడిన యెడల అట్టిసంఘటన లకు సాధకుడు దుఃఖపడకూడదు. సాధన విడువకూడదు.

10. మంత్రానుష్ఠానము ధ్యానయోగ సాధన చేయుచున్న

Scanned with OKEN Scanner

రోజులలో మనస్సు శాంతముగా ఉండుటకు ప్రయత్నించు చుండవలెను. మనస్సునకు భయము కలిగించేటటువంటి మాటలను వినుటగాని, చేయుటగాని చెప్పుటగాని చేయకూడదు. మంత్ర సాధన, ధ్యానయోగ సాధన చేయుచున్న రోజులలో దినపత్రికలు, మాసపత్రికలు, యింకను యితరములగు పుస్తకములు చదువుట, వినుట మొదలగు పనులు చేయకూడదు. తాను చేయువనియందే ఎల్లప్పుడు మనస్సును లయముచేసి ఆ చింతనలోనే వుండవలెను.

11. మంత్రజప ప్రభావము ధ్యానయోగ ప్రభావములు వలన ఏదైనా చిత్రవిచిత్రములగు చమత్కారములు కనబడిన యెడల భయపడకూడదు. జపదీక్ష యోగదీక్ష పూర్తి అగువరకు సాధించి ఏమి ఫలితములు కలుగునో నిరీక్షించు చుండవలెను.

12. ఎటువంటి ఆప్తమిత్రులకైనా తాను చేయుచున్న మంత్ర జపరహస్యములుగాని, ధ్యానయోగ రహస్యములుగాని చెప్పకుండా రహస్యముగానే ఉంచుకొనవలెను.

13. ఏదైనా ఒక కోరికను మనస్సులో పెట్టుకొని మంత్ర జపముగాని ధ్యాన యోగ సాధనగాని చేయుచున్న యెడల ఆ కోరిక నెరవేరుట అలస్యముగుచున్న కొలది సాధకునకు నిరుత్సాహము విరక్తి కలుగును. గాన, సాధకులు కోరిక లేకయే చేయుచున్న యెడల అన్ని కార్యములు సాధన వృద్ధిపొందుచున్న కొలది నెరవేరును.

14. మంత్రజపముగాని, ధ్యానయోగ సాధనగాని, ఒక సారి దీక్షలో నెరవేరని యెడల మరల దీక్షపూనవలెను. అనుష్ఠానములో ఏదో ఒక లోపముండుటవల్లనే తనసాధన సిద్ధించలేదని తెలుసు కొనవలెను.

15. ఎవరో ఒక వ్యక్తి చెప్పినంత మాత్రముచేతనే సాధకుడు సాధనకు ఉపక్రమింప కూడదు. సద్గురువుల వలన ఆ సాధనా రహస్యమును తెలుసుకొని ఆశీర్వాదము పొంది మంత్రజపముగాని యోగసాధనముగాని మొదలు పెట్టవలెను.

16. జపము చేయుచున్న మంత్రమునందు, మంత్రాధిష్ఠాన దేవతయందు మరియు ధ్యానయోగ సాధనయందు ఉపదేశించిన సద్గురువుల యందు సంపూర్ణ విశ్వాసము భక్తి శ్రద్ధలు కలిగి వుండవలెను.

అచ్యుతాష్టకమ్

శ్రీ మచ్ఛంకరాచార్యకృతమ్

అచ్యుతం కేశవం రామ నారాయణం
కృష్ణ దామోదరం వాసుదేవం హరిమ్,
శ్రీధరం మాధవం గోపికా వల్లభం
జానకీనాయకం రామచంద్రం భజే.

అచ్యుతం కేశవం సత్యభామా ధవం
మాధవం శ్రీధరం రాధికారాధితం.
ఇందిరామందిరం చేతసా సుందరం
దేవకీనందనం నందజం నందధే

విష్ణవే జిష్ణవే శంఖినే చక్రిణే
రుక్మిణీ రాగిణే జానకీజానయే
వల్లవీవల్లభాయార్చితా యాత్మనే
కంసవిధ్వంసినే వంశినే తే నమః

కృష్ణగోవింద హేరామ నారాయణ
శ్రీపతే వాసుదేవాజిత. శ్రీనిధే
అచ్యుతానంత హే మాధవాధోక్షజ
ద్వారకానాయక ద్రౌపదీరక్షక

రాక్షసక్షోభిత స్సీతయా శోభితో
దండకారణ్య భూ పుణ్యతా కారణం
లక్ష్మణే నాన్వితో వానరై స్సేవితో
గస్త్యసంపూజితో రాఘవః పాతుమామ్

ధేను కారిష్టకోఽనిష్టకృద్ద్వేషిణాం
కేశిహా కంసహృద్వంశికా వాదకః
పూతనాకోపక స్సూరజాఖేలనో
బాలగోపాలకః పాతుమాం సర్వదా

విద్యుదుద్యోతవత్ప్రస్ఫురద్వాససం
ప్రావృడం భోదవ త్ప్రోల్లసద్విగ్రహం
వన్యయా మాలయా శోభితోరఃస్థలం
లోహితాంఘ్రిద్వయం వారిజాక్షం భజే

కుంచితైః కుంతలై ర్భ్రాజమానాననం
రమ్యమౌళిం లసత్కుండలంగండయోః
హారకేయూరకం కంకణప్రోజ్జ్వలం
కింకిణీ మంజులం శ్యామలం తంభజే.

అచ్యుత స్యాష్టకం యః పఠేదిష్టదం
ప్రేమతః ప్రత్యహం పూరుష స్సస్పృహం
వృత్తతస్సుందరం కర్తృ విశ్వంభరం
తస్యవశ్యో హరిర్జాయతే సత్వరమ్.

ఇతి శ్రీ మచ్ఛంకరాచార్య విరచిత మచ్యుతాష్టకమ్.

మోహినీ కవచమ్

ఈ మోహినీ కవచము చదువు చుండువారికి సమస్త సిద్ధులు కలుగును. భూత భేతాళాది బాధలు, శత్రుబాధలు, క్రూరజంతు బాధలు తొలగిపోవును. వెయ్యిమారులు ఈ కవచమును చదివిన వారికి మనస్సులో తలచుకొనిన పని నెరవేరును. దీనిని జిల్లేడు చెట్టు మొదట కూర్చుని జపించి బ్రాహ్మణులకు భోజనము పెట్టినచో ధనవంతులగుదురు. శత్రుబాధ తొలగిపోవును. దీనిని ప్రతి రోజూ చదువు వారికి సమస్త కోరికలు నెరవేరును.

శ్లో॥ మోహినీ మే శిరః పాతు ఫాలం నేత్రయుగం తథా
భ్రువౌ చ కౌముదీ రక్షే న్ముఖం వాగీశ్వరీ తథా ।
శ్రోత్రే మంగళరూపా చ కంఠం మహిమమూర్తినీ
భుజౌ సౌందర్య నిలయా హస్తౌ రక్షే ద్యశస్వినీ ।
సరస్వతీ వాణిదేవీ కమలా పాతు చోదరం
విజయా హృదయం పాతు కటిం మదనార్చితా ।
కరౌ మహాలయా రక్షే దంగుళీ ర్భక్తవత్సలా
వైష్ణవీ పాతు జంఘే చ మాయా మేఢ్రగుదం తథా ।
పాదౌ చ దేవజననీ తలం పాతాళవాసినీ
పూర్వస్యాం మోహినీ రక్షేత్ దక్షిణే మహదాయినీ ।
పశ్చిమే వారుణీ రక్షేత్ ఉత్తరే ఽమృతవాసినీ
ఈశాన్యాం పాతుదేవీ ఆగ్నేయ్యాం మహా దేవతా ।
నైరుత్యాం ఖడ్గధారిణీ వాయవ్యాం మృగవాహినీ
ఊర్ధ్వం బ్రహ్మాణీ మే రక్షే దధస్తా ద్వైష్ణవీ తథా ।
అంగుళీః పాతు చేంద్రాణీ వారాహీ పృష్ఠత స్థితా
కౌబేరీ చోత్తరే పాతు దక్షిణే విష్ణువల్లభా ।

Scanned with OKEN Scanner

వంశవృద్ధి కలిగించు వంశకవచమ్

ఈ వంశవృద్ధి కరమైన వంశకవచమును చదువుచుండుట వల్ల సంతానవృద్ధి, గర్భరక్షణము కలుగును. గొడ్రుబోతు (వంధ్యా) స్త్రీకి కూడ సంతానము కలుగును. కాకవంధ్య, మృతవత్సయగు స్త్రీ కూడ దీర్ఘాయువుగల బిడ్డలను కనును. రజస్వలకాని బాలికలు రజస్వలలగుదురు. గర్భిణీ స్త్రీలు సుఖముగా ప్రసవింతురు. భూత ప్రేతాది బాధలు, కుల దోషము వల్ల కలిగెడి బాధలు గ్రహబాధలు, దేవబాధలు, శత్రువుచే కలిగిన బాధలు సమస్త వ్యాధులు, సమస్త బాలగ్రహబాధలు సంపూర్ణముగా తొలగిపోయి సుఖింతురు. దీనిని చదువు వారికి వంశవృద్ధి యగును.

శ్లో॥ పూర్వేరక్షతు వారాహీ చాగ్నేయ్యామంబికా స్వయం
దక్షిణే చండికా రక్షే నైఋత్యాం శవవాహనీ।
వారాహీ పశ్చిమే రక్షే ద్వాయవ్యాం చ మహేశ్వరీ
ఉత్తరే వైష్ణవీ రక్షే దీశా నే సింహవాహనీ।
ఊర్ధ్వంతు శారదా రక్షే దధో రక్షతు పార్వతీ
శాకంభరీ శిరోరక్షేన్ముఖం రక్షతు భైరవీ।
కంఠం రక్షతు చాముండా హృదయం రక్షతా చ్ఛివా
ఈశానీచ భుజౌరక్షే త్కుక్షిం నాభించ కాళికా।
అపర్ణా హ్యుదరం రక్షే త్కటిం వస్తిం శివప్రియా
ఊరూ రక్షతు కౌమారీ జయా జానుద్వయం తథా।
గుల్ఫౌ పాదౌ సదా రక్షే ద్బ్రహ్మాణీ పరమేశ్వరీ
సర్వాంగాని సదారక్షే ద్దుర్గా దుర్గార్తి నాశినీ।
నమోదేవ్యై మహాదేవ్యై దుర్గాయై సతతం నమః
పుత్ర సౌఖ్యం చమేదేహి గర్భరక్షాం కురష్వమే

ఓం హ్రీం హ్రీం హ్రీం శ్రీం శ్రీం శ్రీం ఐం ఐం ఐం మహాకాళీ మహాలక్ష్మీ మహాసరస్వతీ రూపాయై నవకోటి మూర్త్యై దుర్గాయైనమః। హ్రీం హ్రీం హ్రీం దుర్గార్తినాశిని సంతాన సౌఖ్యం దేహి దేహి, వంధ్యత్వం మృతవత్సత్వంచ హర హర, గర్భరక్షాం కురుకురు, సకల బాధాం కులజాం బాహ్యజాం కృతాం అకృతాంచ నాశయ నాశయ సర్వగాత్రాణి రక్షరక్ష గర్భం పోషయ పోషయ, సర్వోపద్రవం శోషయ శోషయ స్వాహా॥

సూచన : ఋతుస్నానానంతరము పై కవచములో ఏడు పర్యాయములు అభిమంత్రించిన నీటిని త్రాగినచో ఆ స్త్రీ గర్భమును ధరించును. గర్భము పోవుచున్న స్త్రీ ఈ మంత్రములో అభిమంత్రించిన నీటిని త్రాగినచో గర్భము పోదు. గర్భసంబంధమైన బాధలు గల స్త్రీలు ఈ కవచములో అభిమంత్రించిన నీటిని శరీరముపైన చల్లుకొనినచో ఆ బాధలు అన్నియూ తొలగిపోవును. ఈ మంత్రములో అభిమంత్రించిన ఎర్రదారమును నడుముకు కట్టుకొని నచో సత్సంతానము కలుగును.

ఋణ విమోచక అంగారక స్తోత్రమ్

ఇది చేసి ఫలితమును నిదర్శనము చూచుకొనుడు

ఋణగ్రస్తులైనవారు, ఎంత శ్రమపడినప్పటికిని ఋణ విముక్తి పొందజాలకున్న వారు ఈ దిగువ చెప్పిన విధముగా అంగారకుని పూజించి స్తోత్రము చేసిన యెడల క్రమ క్రమముగా ఆదాయము వృద్ధియై ఋణమంతయూ పూర్తిగా తీరిపోవును. దారిద్ర్య బాధలు ఉండవు. ధనభాగ్యములు వృద్ధి చెందును. ఇది అనుభవసిద్ధమైన విధానము, దీనిని చేసి ఫలితమును పొందుడు. ఒక పీటమీద ఎఱ్ఱని గుడ్డపరచి దానిపై అంగారకుని పటమునుగాని, విగ్రహమును గాని పెట్టి నువ్వుల నూనెతో దీపారాధన చేసి, ఎఱ్ఱని గంధము ఎఱ్ఱని పువ్వులతో. ఈ దిగువను వ్రాసిన అంగారకుని నామములతో పూజించి సాంబ్రాణి వత్తిని వెలిగించి ధూపము చేసి చంద్ర బొగ్గులు అనగా చంద్ర కఱ్ఱ కాల్చిన బొగ్గులతో ఈ దిగువను వ్రాసిన విధముగా గీతలుగీసి ఆ గీతల మధ్య వారు ఇతరులకు, ఎందరెందరకు ఎంత ఎంత మొత్తములు అప్పులు పడి వున్నారో ఆ ఋణముల మొత్తమును అంతయు వ్రాసి స్తోత్రమును, భక్తితో చేతులు జోడించు కొని చదువుచు తన ఎడమ అరికాలిని మడమతో సహితంగా ఆ గీతలపైనను ఆ ఋణసంఖ్య పైనను పెట్టి తుడిచి వేయవలెను. తరువాత అర్ఘ్యం ఇవ్వవలెను. బెల్లముగాని, బెల్లములో కలిపిన అన్నమునుగాని నివేదన చేయవలెను. ఈ విధముగా ప్రతినిత్యము నలభై రోజులు చేసిన యెడల క్రమక్రమమున పూర్తిగా ఋణవిముక్తిని పొందుటే గాక సకలైశ్వర్యములు పొందుదురు.

ఈ నామములతో పూజించవలెను

ఓం మంగళాయనమః ఓం భూమిపుత్రాయనమః ఓం ఋణహర్త్రేనమః ఓం ధనప్రదాయనమః ఓం స్థిరాసనాయ నమః ఓం మహాకాయాయనమః ఓం సర్వకామఫలప్రదాయ నమః ఓం లోహితాయనమః ఓం లోహితాక్షాయనమః ఓం సామగాన కృపాకరాయనమః ఓం ధరాత్మజాయనమః ఓం కుజాయనమః ఓం భౌమాయనమః ఓం భూమిజాయనమః ఓం భూమినందనాయనమః ఓం అంగారకాయనమః ఓం యమాయనమః ఓం సర్వరోగాపహారకాయనమః ఓం స్రష్ట్రే నమః ఓం కర్త్రే నమః ఓం హర్త్రేనమః సర్వదేవ పూజితాయ నమః అని పూజించి నివేదన చేయవలెను. తరువాత ఈ దిగువ చూపిన విధముగా చంద్ర బొగ్గులతో గీతలు గీసి ఋణసంఖ్యలు వ్రాయవలెను.

రు. 3465-00

తదుపరి ఈ దిగువ చెప్పబడిన స్తోత్రమును పఠించుచూ గీతలను ఋణసంఖ్యను ఎడమకాలి పాదములో పూర్తిగా తుడిచి వేయవలెను.

స్కంద ఉవాచ :

ఋణగ్రస్త నరాణాంతు ఋణముక్తిః కథంభవేత్।

బ్రహ్మోవాచ :

వక్ష్యేఽహం సర్వలోకానాంహితార్థం హితకామదమ్।

ఓం అస్య శ్రీ అంగారకస్తోత్ర మహామంత్రస్య గౌతమ ఋషిః, అనుష్టుప్ఛందః, అంగారకో దేవతా, మమ ఋణ విమోచనార్థే జపే వినియోగః, ధ్యానమ్ రక్తమాల్యాంబర ధరః శూలశక్తి గదాధరః, చతుర్భుజో మేషగతో వరదశ్చధరా సుతః మంగళో భూమిపుత్రశ్చ ఋణహర్తా కృపాకరః। ధరాత్మజః కుజో భౌమో భూమిజో భూమి నందనః। అంగారకో యమశ్చైవ సర్వరోగాపహారకః స్రష్టా కర్తాచ హర్తాచ సర్వదేవైశ్చ పూజితః। ఏతాని కుజనామాని నిత్యం యః ప్రయతః పఠేత్। ఋణం నజాయతే తస్య ధనం ప్రాప్నోత్య సంశయః। అంగారక మహీపుత్ర భగవన్ భక్త వత్సల నమోస్తుతే మమాశేష ఋణమాశు విమోచయ। రక్త గంధైశ్చ పుష్పైశ్చ ధూప దీపై ర్గుడోదనైః। మంగళం పూజయిత్వాతు మంగళాహని సర్వదా। ఏకవింశతి నామాని పఠిత్వాతుతదంతికే। ఋణరేఖా ప్రకర్తవ్యా అంగారేణ తదగ్రతః। తాశ్చ ప్రమార్జయేత్పశ్చా ద్వామపాదేన సంస్పృశన్। మూలమంత్రః। అంగారక మహీపుత్ర భగవన్ భక్త వత్సల। నమోస్తుతే మమాశేష ఋణమాశు విమోచయ। ఏవం కృతే నసందేహో ఋణం హిత్వా ధనం లభేత్। మహతీం శ్రియ మాప్నోతి హ్యపరో ధనదోయువా। అర్ఘ్యమ్। అంగారక మహీపుత్ర భగవన్ భక్తవత్సల। నమోస్తుతే మమాశేష ఋణ మాశు విమోచయ। భూమిపుత్ర మహాతేజ స్వేదోద్భవ పినాకిన। ఋణార్తస్త్వాం ప్రపన్నోఽస్మి గృహాణార్ఘ్యం నమోస్తుతే।

ఈ విధముగా స్తోత్రము చేసి రాగి చెంబులో మూడుపార్లు పళ్ళెములో నీళ్ళు విడిచి పెట్టవలెను.

Scanned with OKEN Scanner

ఋణ విమోచక అంగారక స్తోత్రమ్

ఇది చేసి ఫలితమును నిదర్శనము చూచుకొనుడు

ఈ దిగువను గల కుజస్తోత్రమును ప్రతిరోజు శ్రద్ధాభక్తులతో చదువుచున్నచో ఋణబాధా నివారణ, రోగబాధ, అపమృత్యువు, దారిద్ర్యము, శత్రుభయము, కుజగ్రహమువల్ల జాతకరీత్యాగాని, గోచారరీత్యాగాని ఏర్పడెడి సమస్త బాధలు భయము, క్లేశము, మనస్తాపము మొదలైన బాధలన్నియూ నిస్సంశయముగా తొలగి పోయి, ధనధాన్యములు, సంతానము మొదలైన లాభములుగలుగును.

భార్గవ ఉవాచ :

శ్లో॥ మంగళో భూమిపుత్రశ్చ ఋణహర్తా ధనప్రదః స్థిరాసనో మహాకాయస్సర్వ కర్మాకరోధిపః (1) లోహితో లోహితాక్షశ్చ సామగాన కృపాకరః। ధరాత్మజః కుజోభౌమో భూమిజో భూమి నందనః (2) అంగారకో యమశ్చైవ సర్వరోగాపహారకః। సృష్టి కర్తాఽపహర్తాచ సర్వకామ ఫలప్రదః (3) ఏతాని కుజనామాని నిత్యం యశ్శ్రద్ధ యాపఠేత్। ఋణం నజాయతే తస్య ధనం శీఘ్ర మవాప్ను యాత్ (4) ధరణీ గర్భ సంభూతం విద్యుత్కాంతి సమప్రభమ్ కుమారం శక్తి హస్తంచ మంగళం ప్రణమామ్యహమ్ (5) స్తోత్రమంగారక స్యైతత్పఠనీయం సదానృభిః నతేషాం భౌమ జాపీడా స్వల్పాపి భవతి కృచిత్ (6) అంగారక మహాభాగ భగవ ద్భక్త వత్సల। త్వాం నమామి మహాభాగ ఋణమాశు వినాశయ। (7) ఋణరోగాది దారిద్ర్యం యేచాన్యే చాపమృత్యవః। భయక్లేశ మహాతాప నశ్యంతు మమ సర్వదా (8) అతివక్ర దురారాధ్య భోగముక్త జితాత్మనః। తుష్టోదదాసి సామ్రాజ్యం రుష్టో హరసి తత్ క్షణాత్ (9) విరించి శక్ర విష్ణూనాం మనుష్యాణాంతు కాకథా తేనత్వం సర్వ సత్త్వేన గ్రహరాజో మహాబలః (10) పుత్రాన్ దేహి ధనందేహి త్వామస్మి శరణంగతః ఋణదారిద్ర్య దుఃఖేన శత్రూణాంచ భయాత్తతః (11) ఏభిర్ద్వాదశభిశ్లోకైర్య స్తౌతిచ ధరాసుతమ్। మహతీం శ్రియ మాప్నోతి హ్యపరో ధనదో యువా (12) ఇతి శ్రీ స్కంద పురాణే భార్గవ ప్రోక్తం ఋణమోచన మంగళస్తోత్రం సంపూర్ణం.

సర్వార్థ సాధక భస్మము,
సర్వరోగ ప్రశమనీ ధూపమ్

మహోత్పాత పీడాం మహారోగపీడాం, మహాశత్రు పీడాం మహాగ్రహ పీడాం। హరత్యాశుతే పాదపద్మానురక్తో। నమస్తే కపి [illegible] రామ ప్రియాయ।

ఆర్తానా మార్తి హంతారం భీతానాం భయనాశనం, ద్విషతాం కాలదండంచ రామచంద్రం నమామ్యహమ్। శ్రీరామశ్శరణం మమ।

ఈ పైని వ్రాసిన సర్వారిష్ట నివారణ మంత్రములను 108 సార్లు పఠించిన యెడల సిద్ధించును. తరువాత తెల్లజిల్లేడు ఆకులు, మోదుగ ఆకులు, చంద్ర ఆకులు, ఉత్తరేణి ఆకులు రావి ఆకులు, జమ్మి ఆకులు, గరిక, దర్భలు, జటామాంసి, మయూరశిఖ, తెల్ల ఆవాలు, శ్రీగంధం, రక్తచందనం, పుత్రజీవి విత్తులు, భుజపత్రం, తామ్రశిఖ, నువ్వులు అడవికి గాని, కొండపైకిగాని వెళ్ళుచున్నప్పుడు కుడిప్రక్కగా నున్న అన్ని చెట్ల ఆకులు కొంచెము కొంచెముగా కోసుకొని ఒకసంచిలోగాని, బుట్టలోగాని వేసుకొనుచు వెళ్ళవలెను. ఇదే విధముగా అడవినుంచిగాని, కొండపై నుంచిగాని, తిరిగి వచ్చు చున్నప్పుడు, దిగుచున్నప్పుడు కుడిప్రక్కగా నున్న అన్ని రకముల చెట్ల ఆకులు కోసుకొనుచు సంచిలో వేసుకొని రావలెను. ఈ విధముగా కోసుకొని వచ్చిన ఆకులున్ను పైని వ్రాసిన ఆకుల దినుసులున్నూ అన్నియు కలిపి ఎండించి దంచి మెత్తగా చూర్ణముచేసి వస్త్ర గాళితము చేసి పైని సిద్ధిచేసి కొని వున్న సర్వారిష్ట నివారణ మంత్రములతో 108 సార్లు మంత్రించి ఒక సీసాలో పోసి దాచి వుంచు కొని భూత, ప్రేత, పిశాచ, శాకినీ, ఢాకినీ, కాకినీ, మోహినీ, కామినీ యక్షరాక్షసాది గ్రహబాధలయందును, శత్రుబాధల యందును, సిద్ధిచేసుకొని వుంచిన సర్వారిష్ట నివారణ మంత్రములను 108 సార్లు పఠించి, ధూపము వేసిన యెడల వెంటనే శాంతించి ఆరోగ్యము, బలము, శత్రువిజయము, లాభము కలుగును. దీనిని సర్వరోగప్రశమనీ ధూపమందురు.

సర్వేప్సిత ఫల ప్రదాయినీ దివ్యామృతము

పొట్టుతీసి ఎండించిన శొంఠిని పొడిచేసి వస్త్రగాళితము చేసి, దీనిలో సమముగా చక్కెర కొంచెము, కొంచెముగా ఏలకపొడి, పచ్చకర్పూరము, కుంకుమ పువ్వు, ఇవన్నీ తెచ్చి, నెయ్యిలో కలిపి శ్రీ చక్రముపై బాగా పట్టించి పలుచని కాగితమును పైని వేసి మూతమూసిన పిమ్మట ఈ దిగువను వ్రాసిన మూలమంత్రమును 108 సార్లు జపించిన తరువాత ఆ శ్రీ చక్రమునకు పట్టించిన లేపనమును జాగ్రత్తగా తీసి ఒక సీసాలో భద్రపరచుకొని వుంచి భూత ప్రేత పిశాచాది సర్వ గ్రహబాధలు పొందుచున్న వారికిని సమస్త రోగముల యందును. చిటికెడు పై లేపనమును, తేనెలోగాని నేతిలోగాని కలిపి సేవించుచున్న యెడల వెంటనే సమస్త బాధలు తొలగిపోయి ఆనందము, ఆరోగ్యము, ఐశ్వర్యము, శాంతి వృద్ధి కలుగును.

మూలమహమంత్రము : ఐం క్లీం సౌః సౌః క్లీం ఐం

మహామంత్ర మయూరేవి స్తోత్రమ్

సౌభాగ్యదాయినీ తిలకము

బలే బలే మహాబలే అసాధ్యసాధినీ స్వాహా। శాంతే
శాంతే సర్వారిష్ట శాంతిం కురుకురు స్వాహా।
యద్రె వాగతం పాపం తత్రైవ ప్రతిగచ్ఛతు స్వాహా।
ఓం శాంతిః శాంతిః శాంతిః।

ఈ మంత్రములను సోమవారం 108 శుక్రవారము 108 గురువారము 108 సార్లు జపించిన యెడల సిద్ధించును. మంత్రసిద్ధిని పొందిన పిమ్మట అన్ని ఆపదల యందును. ఆత్మరక్షణకు పఠించు కొనుచున్న యెడల ఆపదలన్నీ తొలగిపోవును. ఇతరులు ఆపద లలో యున్నప్పుడు కుంకుమను తీసుకొని 108 సార్లు మంత్రించి యిచ్చిన యెడల సమస్త దోషములు తొలగిపోయి శాంతి కలుగును. శత్రుబాధలు, రోగబాధలు భయోత్పాతములు భూత ప్రేత పిశాచాది బాధలు యిత్యాది సర్వబాధలు తొలగిపోయి శాంతి కలుగును.

త్రిక ప్రసవము

ముగ్గురు పుత్రులపైన కన్య పుట్టినను, ముగ్గురు కన్యలపై పుత్రుడు పుట్టినను తల్లిదండ్రులకును, కులమునకును గొప్ప యరిష్టము, జ్యేష్ఠునికి నాశనము, ధనహానియు, బహు దుఃఖమును సంభవించును. ఈ దోషము శాంతించుటకై యథోక్త శాంతిని చేయవలెను. అప్పుడు సంకల్పము 'మమ పుత్రత్రయ జన్మానంతర కన్యాజనన దోష పరిహార ద్వారా' యనియును, 'మమకన్యాత్రయ జన్మానంతర పుత్రజనన దోషపరిహార ద్వారా' యనియును సంకల్పము, తక్కిన ప్రయోగములు శాంతి గ్రంథములందు జూడదగును.

గ్రహణమునందు మంత్ర జపము వలన కలుగు ఫలము

సూర్యగ్రహణమునందుగాని, చంద్రగ్రహణమునందుగాని సముద్ర సంగమ స్థానమునందున్న నదీతరంగమున, నీటిలో నిలబడి మంత్రమును జపించవలెయును. ఎంత జపము చేసెదరో అందులో

Scanned with OKEN Scanner

...ఎంత హోమము చేయవలెను. అందులో పదోవంతు బ్రాహ్మణులకు భోజనమున్నూ పెట్టవలయును. లేదా వారి వారి శక్త్యనుసారంగా ఎవరికి వారు ఒకరిద్దరికైనను ఇట్లు చేసిన యెడల మంత్రము తప్పకుండా సిద్ధించును. నిత్యమూ చేసే జపముకంటె గ్రహణము నందు చేయు మంత్ర జపమునకు అనేక రెట్లు ఎక్కువ ఫలము కలుగును. గ్రహణము నందు ఒక నిమిషకాలమైనను, వృధా చేయరాదు. ఒక నిమిషకాలముననే మంత్రమును అనేక వేలసార్లు జపించిన ఫలము కలుగును. ఇట్లు గంధర్వ తంత్రమునందు చెప్పబడెను.

ఇందు వ్రాయబడిన మంత్ర యంత్ర తంత్రములు మంత్ర సిద్ధి పొందిన పుణ్యపురుషులచే ఉపదేశింపబడిన మంత్ర శాస్త్రము నందు పరిచయము కలిగి వశీకరణ, ఆకర్షణ, మోహన, స్తంభన యిత్యాదిషట్ ప్రయోగముల యందు పూర్ణానుభవము కలవారై వీటిని ఆచరించి ప్రయోజనం పొందుటకు అర్హులు, మరియు కృతయుగములో చెప్పబడిన ఈ మంత్ర తంత్ర యంత్రములు ఈ కలియుగము నాలుగవ యుగము గనుక ప్రతి మంత్రమునకు చెప్పిన జపసంఖ్యా విధానములకు నాలుగు రెట్లు అధికముగా చేసిన యెడల ఆయా ఫలితములు తప్పక పొందగలరు. అద్భుత ఫలితముల నొసంగెడి గొప్ప మహిమలుగలవి మంత్రములు తంత్రములు.

శక్తిపాద ఆంజనేయ మహామంత్రము

శ్లో॥ ఉద్యన్మార్తాండకోటి ప్రకటరుచియుతం చారు వీరాసనస్థం ।
మౌంజీ యజ్ఞోపవీతం వరద ముదు శిఖా శోభితం కుండలాఢ్యం ।
భక్తానామిష్టదంతం ప్రవణమనుదినం వేదనాద ప్రమోదం ।
ధ్యాయేద్దేవం విధేయం ప్లవగకులపతిం గోష్పదీ భూతవార్ధిమ్

మూలమంత్రము : ఓం హ్రీం యం గం శక్తి హనుమన్ శార్దూల ముఖ సన్ని ముఖ సన్నిభా శక్తి ఉచ్చాటన నాయ శంఖప్రహారేణ శక్తి పాద ఉగ్రవీరహనుమన్ శీఘ్రం మమసర్వజనవశం కురుకురు స్వాహా ।

విధానము : పైన వ్రాసిన ధ్యానశ్లోకమును పఠించి తరువాత మూలమంత్రమును రోజుకు వెయ్యి ఎనిమిదిసార్లు చొప్పున పది రోజులు పదివేలు జపించిన సిద్ధించును. తదుపరి ప్రతి నిత్యము ధ్యానశ్లోకమును పఠించుచు మూలమంత్రమును మాల ఎనిమిది సార్లు జపించుచున్న యెడల సర్వజనవశము శత్రువిజయము, అధికారుల ఆదరణ, యిష్ట కార్యసిద్ధి కలుగును. భూత ప్రేత పిశాచ బాధలు తొలగిపోవును.

ఆదిలక్ష్మి శ్రీ కామేశ్వరి మహామంత్రము

శ్లో॥ మరకతాంగీం మహాలక్ష్మీం సర్వదేవాది పూజితాం ।
పద్మ హస్తాం త్రినయనాం దేవీం కామేశ్వరీం భజే ।

మూలమంత్రము : ఓం శ్రీం హ్రీం ఐం క్లీం సౌః ఆదిలక్ష్మి శ్రీ కామేశ్వర్యైనమః ।

విధానము : పైని వ్రాసిన ధ్యానశ్లోకమును పఠించి తరువాత మూలమంత్రమును రోజుకు వెయ్యి ఎనిమిది చొప్పున పది రోజులు పదివేలు జపించిన సిద్ధించును. తదుపరి ప్రతిరోజు ధ్యానశ్లోకమును పఠించి మూల మంత్రమును మాల ఎనిమిదిసార్లు జపించుచున్న యెడల ఐశ్వర్యవృద్ధి కల్గును. లక్ష్మీదేవి స్థిరముగా వారింట నుండును. దారిద్ర్య బాధలు నుండవు. సర్వాభీష్టములు నెరవేరును.

కలరా, మశూచికము, ప్లేగు మొదలగు వ్యాధులకు అమోఘమైన మహామంత్రము

మూలమంత్రము : పూరుపోటు, పూరుకట్టుడు, పూరు వాకిళ్ళు కట్టుడు, రాడుకట్టుడు, కాటేరయ్యాల కట్టుడు ఓం గురుప్రసాదమ్.

మూలమంత్రము : సుగుణానాం చికిత్సార్థం మంత్రో యంతే మయోచ్యతే, ఓం హ్రాం హ్రీం రాం నమోభగవతే విష్ణు శక్తే ఏహి ఏహి ఏనం హరహర హన హన పచ పచ మథ మథ ఉచ్చాటయోచ్చాటయ దూరీ కురుదూరీ కురు స్వాహా విషూచికే హిమవంతం గచ్ఛ గచ్ఛ జీవ జీవ చంద్ర మండలగతో స్వాహా ।

విధానము : పరిశుభ్రమైన చెంబులో నాడవి నీరు నింపి, అందు దర్భలు పెట్టి ఆ దర్భం పైకొనను చేతిలోపెట్టుకొని పైని వ్రాసిన మూలమంత్రమును వెయ్యి ఎనిమిదిసార్లు జపముచేసి టెంకాయ కొట్టి నైవేద్యం చెల్లించి హారతి ఇచ్చి కలరా, ప్లేగు, మశూచికము వున్న రోగికి ఆ చెంబులోని నీళ్ళను మూడుగుటికెలు త్రాగించి కొంచెము జలము గృహమంతయు జల్లవలెను. తదుపరి గ్రామములో ఈ రోగములు వున్న యెడల గ్రామములోని అన్ని వీధులలోను జల్లుకొని రావలెను. ఈవిధముగా చేసినయెడల యెంతటి కలరా, ప్లేగు, మశూచికమైన తగ్గిపోవును. ఇందుకు సందేహము లేదు.

మూరలు అనగా గండమూరలు, తలమూరలు మొదలైన వాటికి అమోఘమైన మంత్రము

మూలమంత్రము : ఊరుకు తూర్పున పార్లుపొడిచిన వారా, పార్లు కడుపున పుట్టిన ముసల్లు అదై గండమూరలు పుట్టిన వారా, ఈ మూరలో గోపుమూరో, రక్తమూరో, రణమూరో చెప్పు వేరే మంత్రిస్తే చల్లగా దిగు దిగు సర్వేశ ఓం పరబ్రహ్మాయ బ్రహ్మాయపర, అపర బ్రహ్మ పరబ్రహ్మాయ, బ్రహ్మాయపర ।

విధానము : ఈ మూలమంత్రమును మాల ఎనిమిదిసార్లు జపించిన సిద్ధించును. తదుపరి ఈ మంత్రమును ఐదుసార్లు వేపాకు మండలో మూరపై క్రిందికి తుడుస్తూ మంత్రించవలెను. ఈ విధముగా ఉదయం సాయంకాలము మూడు రోజులు లేక అయిదు రోజులు చేస్తే ఎటువంటి మూరలైనా పోవును. ముసల్లు అదై మూరలు సందేహము లేకుండా తగ్గిపోవును.

పిప్పిపంటికి మంత్రము

మూలమంత్రము : పూరికి పడమరప్రాద మర్రి, మర్రి క్రింద పెద్దపుట్ట, పుట్టకడుపున పాముపుట్టె, పాము కడుపున తేలపుట్టె, తేలకడుపున ఈపుపుట్టె, పిప్పిమానవలె, పురుగులు చావవలె, ఓం పరబ్రహ్మ ఆజ్ఞ ఓం హ్రీం హాం ఫట్ స్వాహా ।

విధానము : ఈ మంత్రమును 108 సార్లు మంత్రించిన సిద్ధించును. తదుపరి మంత్రమును మూడుసార్లు చదువుచు దుష్టపాకు దవమును ఏ భాగమున పంటిపోటు వుండునో ఆ భాగపు చెవిలో వేసిన యెడల ఎంతటి పిప్పిపన్ను బాధఅయినా సందేహము లేకుండా తగ్గిపోవును. పురుగులు చచ్చిపడిపోవును. ఇందుకు సందేహము లేదు.

దృష్టి దోషము పోవుటకు మంత్రము

మూలమంత్రము : ఓం నమోభగవతి అఘోర వీరవరం భోగిని, ప్రళయ కాలవ్యయనీ, విశ్వనై తన్యానంతశక్తే, భుక్తిముక్తి, ప్రదాయిని, ఓం హ్రాం హ్రీం హ్రూం హ్రైం హ్రౌం హ్రః ఛాటి ఛాటి బ్రహ్మరాక్షస భూత బేతాళ పిశాచ దుష్ట దృష్టి గ్రహ సంహారిణి ఓం హ్రాం హ్రీం హ్రూం హ్రః హ్రౌం హ్రౌం క్లీం క్లీం హ్రాం హ్రాం హుంఫట్ స్వాహా ।

విధానము : ఈ మంత్రమును మాల ఎనిమిదిసార్లు జపించిన సిద్ధించును. తదుపరి ఈ మంత్రములో విభూతిని మూడు సార్లు

Scanned with OKEN Scanner

అభిమంత్రించి దృష్టిదోషము తగిలిన వారికిగాని భూత ప్రేత పిశాచ బాధలుగలవారికిగాని నొసటను బొట్టుపెట్టి కొంచెము పొట్టకు వీపుకు వ్రాసి మిగిలిన విభూతిని గాలిలోకి వూదిన యెడల ఎంతటి దృష్టిదోషమైనా తగ్గిపోవును. ఈ విధముగా ఉదయం సాయంకాలము చేయుచుండిన యెడల భూతప్రేత పిశాచ బాధలు పూర్తిగా కొద్దిరోజులలోనే తగ్గిపోవును.

ముట్టుదోషము తగిలిన బిడ్డలకు మంత్రము

మూలమంత్రము : ఓం నమోభగవతి హ్రాం హ్రీం హ్రోం అఘోర వీర శరభ శార్దూల ప్రళయ కాల రుద్ర వీరావతార విశ్వరూపాయ క్షేం క్షేం క్షేం భూత భేతాళ ప్రేత.పిశాచ శాకినీ ఢాకినీ బ్రహ్మ రాక్షస గ్రహ భయ హరణాయ భ్రోం భ్రోం రాం రాం హుం ఫట్ స్వాహా ।

విధానము : ఈ మూలమంత్రమును నూట ఎనిమిదిసార్లు జపించిన సిద్ధించును. తదుపరి ఈ మంత్రముతో మూడుసార్లు విభూతిని బ్రహ్మదండి వేరును మంత్రించి ఆ విభూతిని తిలకముగా నుదుటను పెట్టి, వీపుకి కడుపుకి కొంచెము వ్రాసి. ఆ బ్రహ్మదండి వేరును కుడిచేతికి దారముతో కట్టిన యెడల ముట్టుదోషము గ్రహదోషములు భూత పిశాచ బాధలు మొదలైన అన్ని బాధలు సందేహము లేకుండా తొలగిపోవును.

స్ఫోటకము తగిలిన వారికి శీతలా దేవత మహామంత్రము

మూలమంత్రము : శీతలే త్వం జగన్మాతః శీతలే త్వం జగత్ పితా శీతలే త్వం జగద్ధాత్రి శీతలాయై నమోనమః । ఓం హ్రీం శీతలే శీతలే స్ఫోటకాం వినాశయ వినాశయ । శమయ శమయ । తంతూన్ ఛేదయ ఛేదయ । జ్వరం హర హర స్వస్థం కురుకురు । ఓం హ్రీం శీతలే స్వాహా । ఓం హ్రీం శ్రీం శీతలాయైనమః । ఓం హ్రీం హ్రాం హ్రూం క్షేం క్షేం హ్రైం హ్రాం హ్రాం హ్రాం హ్రాం శ్రీం శ్రీం శ్రీం శీతలే ఛం ఛం జ్వల జ్వల దః దః ఫం ఫం ధుం ధుం ష్టేం ష్టేం దుర్గేంఫట్ స్వాహా । శ్రీ శీతలా పరమేశ్వరీ దేవతాయై నమః ।

విధానము : ఈ మూలమంత్రమును నూట ఎనిమిది సార్లు జపించినయెడల సిద్ధించును. తరువాత స్ఫోటకము తగిలిన వారికి వేపమండలతో తుడుచుచు మంత్రమును మూడుసార్లు లేక అయిదుసార్లు గాని మనస్సులో చదువుకొనుచుండవలెను. ఈ విధముగా ఉదయం సాయంకాలము మూడు రోజులు చేసిన యెడల ఎంతటి ఉదృతమైన మశూచికము స్ఫోటకము అయినా శీతల దేవతా కృపవలన పూర్తిగా తగ్గిపోవును. సందేహము లేదు.

మారీ స్ఫోటక ప్రయోగాది బాధా నివారణకు శీతలాపరమేశ్వరీ మహామంత్రము

స్తోత్రం : వందే గురుపద ద్వంద్వ మవాఙ్మానస గోచరం, రక్త శుక్ల ప్రభామిశ్రమ తర్క్యం త్రైపుర మహః శ్రీ నాథాదిగురుత్రయం గణపతిం పీఠత్రయం భైరవం, సిద్ధౌఘం వటుకత్రయం పదయుగం దూతీక్రమం మండలం, వీరాద్యష్ట చతుష్క షష్టి నవకం వీరావళీ పంచకం, శ్రీమన్ మాలినీ మంత్రరాజ సహితం వందేగురోర్మండలం । నమామి శీతలాందేవీం రాసభస్థాం దిగంబరాం, సూర్యచంద్రకళో పేతాం మూర్ధాలంకృత హంసకాం, రక్తమాల్యాంబరధరాం రక్తాభరణ భూషితాం । త్రిశూలం డమరుంచైవ కపాలం ఖడ్గ పాణిభిః । దంష్ట్రాకరాళవదనాం వైరి ప్రాణాపహారిణీం । యాం స్తుత్వైవ నివర్తంతే స్ఫోటకం భయనాశనీం । స్ఫోటకాది ప్రశమనీం వాన్దేవీం శీతలాంభజే ।

మూలమంత్రము : ఓం హ్రీం శ్రీం శీతలేస్ఫోట కాదీన్ వినాశయ వినాశయ విదాహం శమయ శమయ శమయరం రం యం యం క్షేం క్షే (గోత్రనామధేయస్య) శరీర ఉపద్రవ నానావిధ ప్రయోగగ్రహాన్ భూతప్రేత పిశాచ బ్రహ్మ రాక్షస సకల ప్రతిబంధక గ్రహాన్ గర్భ శూలాది కృత్రిమ సకలరోగ గ్రహాన్ క్షేం క్షేం యం యం రం రం తంతూన్ ఛేదయ ఛేదయ జ్వలం జ్వల హర హర సం సం కురు కురు ఓం హ్రీం హ్రూం శ్రీం శీతలే పరమేశ్వరీ దేవతా సర్వోపద్రవాన్ ఛింది ఛింది క్షేం క్షేం ఘే ఘే హుం హుం ఫట్ ఫట్ స్వాహా ।

స్తోత్రం : ఓం పరమపదవాస! పరమాత్మ! పరమ పురుష! నిరతము నీ చరణము శరణము స్మరణ చేసెద మీ కృపామృతము నానిగ కరుణతో బ్రోవు పరబ్రహ్మ పరమ పురుషా !

విధానము : పైని వ్రాసిన స్తోత్రము మూల మంత్రము పూర్తిగా నూట ఎనిమిదిసార్లు పఠించిన యెడల సిద్ధించును. తదుపరి విభూతిని గాని ఉదకమును గాని ద్రాక్షాపళ్ళను గాని పటిక బెల్లముగాని మూడుసార్లు గాని లేక ఐదుసార్లుగాని పైని వ్రాసిన స్తోత్రముతో మంత్రించి వ్యాధిగ్రస్తునకు ఇచ్చుచున్నయెడల గర్భశూల, పరిణామ శూల, శిరశ్శూల మొదలగు శూలవ్యాధులు, మారీ, స్ఫోటకాది వ్యాధులు, భూత ప్రేత పిశాచ శాకినీ ఢాకినీ మొదలగు గ్రహబాధలు, సర్వ జ్వరాలు, కలరా, ప్లేగు మొదలగు వ్యాధులు, చిల్లంగి చేతబడి మొదలుగాగల ప్రయోగ బాధలు పూర్తిగా నయమయి పోవును.

పైని వ్రాసిన మూలమంత్రములో గోత్ర నామములు అను చోట మంత్రసిద్ధిని చేసుకొనువారు వారి గోత్ర నామములను చేర్చుకొని జపము చేసి సిద్ధిచేసుకొనవలెను. తరువాత రోగికి మంత్రించి యిచ్చుచున్నప్పుడు ఆ రోగి గోత్ర నామములను చేర్చి మంత్రించి యివ్వవలెను.

సర్వోపద్రవములు శాంతింపచేసి అద్భుత ఫలితముల నొసంగు శూలినీ దుర్గాదేవతా మహామంత్రము

మూలమంత్రము : ఓం నమో భగవతి జ్వల జ్వల శూలినీ (దేవదత్తం) బాధిత సకల దుష్టగ్రహాన్ నాశయ నాశయ ఆం హ్రీం క్రోం శ్రీం క్లీం బ్లూం ఆం హ్రీం క్రోం హుంఫట్ స్వాహా । ఓం హ్రాం దుం జ్వల జ్వల ప్రతి క్రియా శూలినీ దుర్గాదేవతాయై నమః । ఓం హ్రీం హ్రాం హ్రాం శ్రీం శ్రీం శూలినీ ఛం ఛం జ్వల జ్వల దః దః ఫం ఫం దుం దుం ష్టేం ష్టేం దుర్గే ఫట్ ఫట్ స్వాహా । ఓం నమో ఆదిపరంజ్యోతి అంతర్నివాసాయై మహాకాశ స్వరూపాయై అనంతకోటి మహామండలే మండిత ప్రకాశ తేజోమయాయై । అనంత విద్యా విలాసాయ, అనంత బ్రహ్మాండ భాండోదరాయ, అనంత కళ్యాణ గుణామృత వాక్సుధా భూషణాయ । మమ హృదయాంతర నివాసాత్మానం । మహాకాశే చరితాయ । క్లీం బ్రాం బ్రీం బ్రూం బ్రైం బ్రౌం పరబ్రహ్మాయ మహారాజసభా విద్వత్ సభా సర్వ సభాయాం స్థితి ప్రజ్ఞాం మమవశంకురు కురు । సర్వేషాం శత్రువాదినాం జిహ్వా స్తంభనం కురు కురు । అనంత మహాశక్తి సంయుక్త ముక్తి స్వరూపాయ మమ సర్వాభీష్ట వరప్రదాయ మమసకల కార్యసిద్ధిం కురు కురు । సర్వనాథాయ నమోనమ స్వాహా ।

ఓం దుర్గాదైవ్యైచ విద్మహే । ఓం దుష్టారిష్టాయధీమహి । ఓం తన్నోదుర్గా ప్రచోదయాత్ । ఓం పరోరజసేసావదోం । ఓం విశ్వరూపాయ విద్మహే విరాట్ రూపాయ ధీమహితన్నో దుర్గా ప్రచోదయాత్ పరోరజసేసావదోం । ఓం ప్రతిక్రియాయవిద్మహే ఓం ప్రతిశూలిన్యైచ ధీమహి తన్నో దుర్గాప్రచోదయాత్ । పరోరజసేసావదోం । ఓం ఆదిశక్త్యైచ విద్మహే ఓం అమృతాంబాయై ధీమహి । తన్నో దుర్గా ప్రచోదయాత్ । పరోరజసేసావదోం ।

Scanned with OKEN Scanner

విధానము : ఈ పైన వ్రాసిన మూలమంత్రమునకు రోజు ఒక్కింటికి పదహారుసార్లు చొప్పున ఎనిమిది రోజులు వరుసగా జపించిన యెడల సిద్ధించును. ఈ ఎనిమిది రోజులు సాధకుడు దుర్గాదేవిలా చిత్రమునకు పుష్పాలంకారము చేసి ఆ పటము వద్ద కూర్చొని జపించవలెను. ఏ రోజుకి ఆ రోజు పదహారుసార్లు జపము వేయుట పూర్తి అయిన వెంటనే ఈ దిగువను వ్రాసిన స్తోత్రమును పఠించి కుంకుమ, అక్షింతలు, పుష్పములు, ఆ దేవికి, సమర్పించి కొబ్బరికాయ కొట్టి నైవేద్యము చెల్లించవలెను. ప్రతి రోజు యిద్దరు ముత్తయిదువలకు పళ్ళు తాంబూలము యథాశక్తి దక్షిణ యివ్వలెను.

ఈ విధముగా ఎనిమిదిరోజులు చేసిన యెడల జపసిద్ధియగును. ఆటుపిమ్మట ప్రతిరోజు యథాశక్తిగా జపించుకొనుచున్న యెడల సర్వాపదలు తొలగిపోవును. దారిద్ర్య బాధ వెంటనే తొలగిపోయి ధనలాభము కలుగుచుండును. దీర్ఘ రోగులు వెంటనే స్వస్థత చెందుదురు. అపమృత్యుభయములు, విషజంతు భయములు వుండనేరవు. శత్రువిజయము, సర్వకార్యసిద్ధి లభించును. సర్వజన వశము సర్వాభీష్ట సిద్ధి కలుగును. భూత ప్రేత పిశాచ చిల్లంగి చేతబడి బాధలు వీరి దరిచేరవు. ఈ శూలినీ దుర్గా దేవతామంత్ర ప్రభావమువలన సాధకునికి సాధించలేని కార్యమంటూ ఏదీ వుండదు. ఆపదలయందున్న వారు ఈ మంత్రమును పఠించిన యెడల చెప్పనలవికాని శుభఫలితములను సర్వత్ర పొందుదురు.

స్తోత్రం : నానామూర్తి మహాప్రయోగాది పుణ్యైః దుర్గే ప్రయోగః పునః । సర్వవ్యాధి నివారిణీం । భయ హరాం ధ్యాయే । స్మరామి శూలినీం । ఓం హ్రీం సాః వలసర్వాస్యా । జ్వల జ్వల దుష్ట గ్రహాన్ ప్రతి క్రియాశూలినీ దుర్గా పరమేశ్వర్యై నమః । యథాశక్తి షోడశోపచార పూజాం సమర్పయామి । అని చెప్పి పుష్పములు, అక్షతలు ఆ దేవి పాదన్నిధిని చేసి నమస్కరించవలెను. మూలమంత్రములో (దేవదత్తం) అనుచోట సాధకుడు తన గోత్రనామములను చేర్చి జపించు కొనవలెను.

ఆత్మరక్షాకర అష్టదిగ్బంధన మహామంత్రము

స్తోత్రం : పూర్వాగ్నేయ । యమాశ్చ నైఋతి । పశ్చిమ వాయువ్యోత్తర ఈశాన్యముమ్ । సర్వద్వార అదపూర్వ విశ్వ దిశాన్ తద్ద్వారగణ దైరాగణ దైత్యాంవ్ । సర్వాయుధ పరమయంత్ర పరతంత్ర విదులన్ మంత్రాదిశక్త్యాత్మకంన్ । గర్వాసంబల చేసి బంధనకురో మాంపాహి బ్రహ్మం భజే । ఓం పరబ్రహ్మాయ విద్మహే ఓం బ్రహ్మ దేవాయ ధీమహి । తన్నో బ్రహ్మ : ప్రచోదయాత్ । ఓం పరోరజసే సావదోం । ఓం ఓం ఓం బ్రహ్మదే. సర్వవిద్యానాం బ్రహ్మణ : సర్వ భూతానాం, బ్రహ్మాధిపతి : బ్రహ్మణోధిపతిః బ్రహ్మ బ్రహ్మణోహం అస్తు పరబ్రహ్మణోహం, ఓం నమో భగవతే పరబ్రహ్మాయ ఓం ఓం యం రం లం వం శం షం సం హం ఓం ఓం సం సం అం అం అనంతామృత సర్వదివ మండలాంతర నివాస అష్టదిక్పాలక స్వరూపాయ తామృత నిర్గుణ నిర్గుణ పరబ్రహ్మాయ, ఓం అనంతామృత ధ్వశంఖ చక్రగదాఖడ్గ అనంతాయుధ మహదస్త్ర శస్త్ర హస్తాయ, ఓం అనంత పార్శ్వ సాదక అష్టదికాల్పలక స్వరూపామృతాత్మక శ్రీ విశ్వతోముఖ అనంతామృత నిర్గుణ పరబ్రహ్మాయ ఓ అనంతా మృత్యు మృత్యు పాశదండనాయ, ఓం అనంత శత్రుగణసంహారణాయ, ఓం అనంత కలుష భేదనాయ, ఓం అనంతశరణాగత రక్షణాయ ఓం అనంత భక్త జనపోషణాయ, ఓం అనంత కరుణా కటాక్ష వీక్షణాద్యంత మోక్షస్వరూపాయ, ఓం అనంతా మృత పరమపద నివాస నిర్గుణ పరబ్రహ్మాయ, మమనివాసస్థానేషు పూర్వాగ్నేయ దక్షిణ నైఋతి పశ్చిమవాయువ్యోత్తర, ఈశాన్య. అధ ఊర్ధ్వ. విశ్వాంతర సర్వదిశ దానకోనామ, రాక్షస తన్య. అష్టాదశకోటి, భూత. బేతాళ. ప్రేత. బ్రహ్మరాక్షస యక్ష, యమదూత, శాకినీ, ఢాకినీ, తస్కర జ్వరాద్య సద్రవాన్ మూర్ఛయ మూర్ఛయ జ్వల జ్వల. ప్రజ్వల ప్రజ్వలం, పరరాజ చోర సింహ, వ్యాఘ్ర, భల్లూక వరాహ, మార్జాల, వానర, సర్వవిష, సర్ప, వృశ్చిక, మండూక, మూషికాగ్ని, సర్వదుష్టాది పరమంత్ర పరతంత్ర, పరయంత్ర ప్రయోగాది మహాశక్తి, పురుషగణాన్ ఉచ్చాటయ ఉచ్చాటయ. మహోచ్చాటయ సర్వాంగం భూర్భు వస్సువరోమితి దిగ్బంధయ దిగ్బంధయ, సర్వతోమాం రక్ష రక్ష ఓం అనంతా హ్యాత నిర్గుణ పరబ్రహ్మాయ, మమనివాసస్థాన శరీరాం తర బాహ్యమే స్థిత సర్వక్షుద్రోపద్రవాన్ ఛింది ఛింది ఛింది క్షేం క్షేం క్షేం ఘేం ఘేం ఘేం హుం హుం హుం ఫట్ ఫట్స్వాహా

అష్టదిగ్బంధన దేవతా ధ్యానం: మణిమాణిక్య సుభూషితాం వరపతీం మాధుర్య వాగ్భూషితాం, శశిసూర్యానలకోటి కోటి సదృశీం సర్వాంతరాంత స్థితాం. మహారస్త్రాది సమస్తశస్త్ర సహితం బ్రహ్మాస్త్ర ధారిణం సమస్త శత్రునాశనం ప్రతిహతం పరదేవ బ్రహ్మాంభజే.

మూలమంత్రము : ఓం అమృతే అమృతాని అమృతోద్భవే అమృతేశ్వరి అమృతవర్షిణం కురు కురు అమృత వర్షిణి అమృతం కురు కురు స్వాహా ।

విధానము : ఈ అష్టదిగ్బంధన దేవతా ధ్యానమును ముందుగా ఒకసారి పఠించిన తదుపరి స్తోత్రమును ఒకమారు పఠించి అటు పిమ్మట మూలమంత్రమును వెయ్యి ఎనిమిది సార్లు పఠించిన యెడల సిద్ధించును. తదుపరి ప్రతిరోజు ధ్యానమును స్తోత్రమును చేసి మూలమంత్రమును నూట ఎనిమిది సార్లుగాని లేదా వారి వారి శక్త్యనుసారముగా గాని జపించుచున్న యెడల శరీరశక్తి మానసికశక్తి విద్యాశక్తి. యివి అవి అని చెప్పుటకు వలవికాదు. సర్వశక్తులు సాధకునిలో పుష్పంగును.

ధనధాన్యములు పెంపొందును. అష్టైశ్వర్యములు సిద్ధించును. మరియు చిల్లంగి, చేతబడి మొదలగు ప్రయోగములు భూత ప్రేత పిశాచబాధలు దరిచేరవు. శత్రువుల యందు విజయము, జనాదరణ సర్వజనవశ్యము కీర్తి ప్రతిష్టలు లభించును. సాధకునికి ఈ మంత్ర జపము వలన సాధించలేనిది యేదియు వుండదు. శరీరమునందు అమృతము పుష్పాంగి సాధకుడు సర్వత్ర వృద్ధి పొందును.

మహామృత్యుంజయ మంత్రము

మూలమంత్రము : ఓం త్ర్యంబకం యజామహే సుగంధిం పుష్టివర్ధనం-ఉర్వారుకమివబంధనాన్మృత్యోర్ముక్షీయ మామృతాత్

అర్థము : పరిమళభరితుడును, సర్వప్రాణులను పోషించు వాడు, త్రిలోచనుడును, అగు ఆ శివుని పూజింతము. తీగ యొక్క బంధమునుండి దోసకాయ విడదీయబడినట్లు శాశ్వతత్వము కొరకు మనలను ఆ శివప్రభువు చావు నుండి తప్పించుగాక.

ఈ మహామృత్యుంజయ మంత్రము ప్రాణము పోయు మంత్రము. ఈ జంఝాట దినములలో ప్రమాదములు నిత్య సంభవములే. ఈ మంత్రము పాముకాటువలనగాని, మెరుపువలన గాని, మోటారు ప్రమాదమువలనగాని, అగ్ని ప్రమాదము వలన గాని, సైకిలు ప్రమాదమువలనగాని, తదితర ఏ ప్రమాదము వలనగాని దానికొక గొప్ప వ్యాధి కుదిర్చెడు గుణముకలదు. నిత్య పఠనముగా శ్రద్ధా భక్తులతో గమక నుచ్చరించినట్లైతే డాక్టర్ కసాధ్య మైన వ్యాధులన్నియూ ఈ మంత్రమువలన కుదర్చబడును. ఇది సర్వరోగ నివారిణి, యదార్థానికి ఇది మృత్యువునే జయించు మంత్రము.

ఇది మోక్షమంత్రమున్నూ శ్రీ భగవానుని మంత్రము. ఇది దీర్ఘాయుష్షు, కాంతి, ఐశ్వర్యము, పుష్టి, తుష్టి, మోక్షముం ఇచ్చును.

నీ జన్మదినమున ఈ మంత్రమును ఒక లక్షసార్లు ఉచ్చరించుము. లేదా పదివేలసార్లైన ఉచ్చరించుము. హోమము చేసి సాధువులకు, దీనులకు, రోగులకు అన్నదానము చేయుము. అట్లు చేసిన నీకు ఆయురారోగ్య ఐశ్వర్యములు ప్రాప్తించును.

శ్రీ పద్మావతీ మంత్రము

మూలమంత్రము : "ఓం హ్రీం నమః"

విధానము : పై మంత్రమును పదివేలసార్లు జపించిన యెడల సిద్ధించును.

ఫలము : తరువాత పై మంత్రమును ప్రతి నిత్యము నూట ఎనిమిదిసార్లు చొప్పున జపించుచున్న యెడల సర్వజన వశ్యాకర్షణం, ధనలాభము, కార్యసాఫల్యము కలుగుచుండును. సాధకులకు ఈ మంత్రము కల్పవృక్షము వంటిది. సాధనచేయు కొలది శుభ ఫలితములను అధికముగ కలుగు జేయుచుండును.

స్థావర విషహర మంత్రము

మూలమంత్రము : "క్రోం వం సః హంసః"

విధానము : పై మంత్రమును పదివేలసార్లు జపించిన యెడల సిద్ధించును. తరువాత పై మంత్రము చేత నూట ఎనిమిది సార్లు అభిమంత్రించబడిన మంచినీటిని విషగ్రస్తులచే త్రాగించుచున్న యెడల నాభి, పాషాణము, నల్లమందు మొదలైన విషములను తిన్నవారిని మరణావస్థ నుండి రక్షించును.

పిప్పళ్ళు, సైంధవలవణము, మిరియాలు, వేపగింజలు, సమ భాగములుగా చేర్చి, నీళ్ళతో మర్దించి, మూడు తులముల ప్రమాణము చొప్పున మూడేసి గంటలకొకసారి చొప్పున త్రాగించుచుండిన యెడల అన్నిరకములగు పాము విషములను హరింపజేయును.

సర్ప విషహర మంత్రము

మూలమంత్రము : "ఓం నమో రత్నత్రయాయ అమలే విమలే! స్వాహా !"

విధానము : పై మంత్రమును పదివేలసార్లు జపించిన యెడల సిద్ధించును. తరువాత, పై మంత్రముతో నూట ఎనిమిదిసార్లు అభిమంత్రించబడిన మంచినీటిని, త్రాగించి సాధకుడు తన చేతి వేళ్ళతో పాముకాటుపైన దిగుడుచిన ఎడల సర్వసర్ప విషములను హరించును.

సర్పము కరవకుండా వుండేందుకు మంత్రము

మూలమంత్రము : "క్షిః"

విధానము : సర్పము కనబడినప్పుడు, పై మూల మంత్రమును, మనస్సునందు స్మరించుచుండిన యెడల సర్పము కరవకుండా దూరముగా పారిపోవును.

పగబట్టిన పాము రాకుండా వుండేందుకు మంత్రము

మంత్రము : "ఓం కురుకుల్లే ! మాతంగోబరాయ శీఘ్రం వారయ వారయ హ్రీం ఫట్ స్వాహా ! "

విధానము : పదివేలసార్లు జపించిన యెడల మంత్రము సిద్ధించును. తరువాత పై మంత్రముచేత నూట ఎనిమిది సార్లు అభిమంత్రించబడిన యిసుకను ఇంటి చుట్టూ చల్లిన యెడల పగబట్టిన పాము ఇంట్లోకి రాకుండును. యిళ్ళ దొడ్లలో వుండేసర్పములు కూడా పారిపోవును.

తేలు విషనివారణ మంత్రము

మూలమంత్రము : "ఓం కం ఖం ఫట్ స్వాహా !"

విధానము : పై మంత్రమును పదివేలసార్లు జపించిన యెడల సిద్ధించును. తరువాత, పై మంత్రముచేత, ఇరవై ఒక్కసార్లు అభిమంత్రించబడిన నీళ్ళను త్రాగించిన యెడల తేలుకుట్టినచోట కూడా బాధలేకుండా వెంటనే తగ్గును.

తేలు విషం హరించుటకు తంత్రము

పాత్తిదుంపను మెత్తగానూరి తేలుకుట్టినచోట వేసి కట్టిన యెడల కుట్టినచోట కూడా బాధలేకుండా నిమిషములమీద తగ్గిపోవును.

తేలు కాటుకు విచిత్ర మంత్రము

మూలమంత్రము : "ఓం హృదయే ఠః ఠః !"

విధానము : పై మంత్రమును భ్రూమధ్యస్థానమును చూచుచు పదివేలసార్లు జపించినయెడల సిద్ధించును. తరువాత కామంచి చెట్టు వేరును తీసుకువచ్చి పై మంత్రము చేత నూట ఎనిమిదిసార్లు అభిమంత్రించి ఆ వేరుతో తేలుకాటు నుంచి శిరముపైకి దిగుడుచిన యెడల విషము పై కెక్కును. ఆ వేరుతో క్రిందికి దిగుడుచిన యెడల విషము క్రిందికి దిగిపోవును.

కుక్క కాటుకు మంత్రము

మూలమంత్రము : "ఓం ఠః ఠః స్వాహా !"

విధానము : పై మంత్రమును పదివేలసార్లు జపించిన యెడల సిద్ధించును. తరువాతపై మంత్రముచే ఇరవై ఒక్కసార్లు అభిమంత్రించబడిన మంచినీటిని పిచ్చికుక్క కరచిన వారిచేత త్రాగించి, సాధకుడు కాటుపై తనచేతితో తుడచిన యెడల పిచ్చికుక్క విషము హరించును.

కామెర్లు హరించుటకు మంత్రము

మూలమంత్రము : "ఓం రాం రీం రూం రైం రౌం ఠః స్వాహా"

విధానము : పై మంత్రమును పదివేలసార్లు జపించిన యెడల సిద్ధించును. తరువాత పై మంత్రముచేత ఇరవై ఒక్కసార్లు అభిమంత్రించబడిన నీళ్ళను త్రాగించుచుండిన యెడల కామెర్ల వ్యాధి వారము రోజులలో హరించిపోవును.

తలనొప్పికి మంత్రము

మూలమంత్రము : "ఓం క్షాం క్షీం క్షః హా !"

విధానము : పై మంత్రమును పదివేలసార్లు జపించిన యెడల సిద్ధించును. తరువాత పై మంత్రముచేత ఇరవై ఒక్కసార్లు అభిమంత్రించబడిన మంచినీళ్ళను త్రాగించిన యెడల తలనొప్పి వెంటనే హరించును.

పార్శ్వపు నొప్పికి మంత్రము

మూలమంత్రము : "ఓం ఉదిత్ భగవాన్ సూర్యః పద్మాక్షో వృక్షకేతనః ఆదిత్యస్య ప్రసాదేన అముకస్యార్థ సాదనం / పార్శ్వ బాధాం ! నాశయ నాశయ స్వాహా !"

విధానము : పై మంత్రమును వెయ్యిన్నూట ఎనిమిది సార్లు జపించిన యెడల సిద్ధించును. తరువాత పై మంత్రములో అముకస్య అనుచోట పార్శ్వపు తలనొప్పి వచ్చిన వారి పేరును చేర్చి ఈ మంత్రమును, కుంకుమ పువ్వు నూరిన రసముతో, ఒక కాగితము పై వ్రాసి, ఎవరి పేరుతో మంత్రము వ్రాయబడినదో వారి చెవికి కట్టిన యెడల పార్శ్వపు తలనొప్పి తక్షణమే తగ్గిపోవును.

Scanned with OKEN Scanner

కడుపు నొప్పి పోగొట్టే మంత్రము

మూలమంత్రము : "ఓం ఇటి మిటి భస్మంకరి స్వాహా"

విధానము : పై మంత్రమును పదివేలసార్లు జపించిన యెడల సిద్ధించును. తరువాత పై మంత్రముచే యిరవై ఒక్క సార్లు అభిమంత్రించబడిన మంచినీటిని త్రాగించు చుండిన యెడల అన్నిరకములైన కడుపు నొప్పులు, శూలలు నిమిషంలో తగ్గిపోవును.

గుర్రపు వాతము పోగొట్టే మంత్రము

మూలమంత్రము : "ఓం చంద్రపరిశ్రమః చంద్ర పరిశ్రమః స్వాహా"

విధానము : పై మంత్రమును పదివేలసార్లు జపించిన యెడల సిద్ధించును. తరువాత మూరెడు ప్రమాణముగల రెల్లుగడ్డిని తీసుకొని పై మంత్రముచే యిరవై ఒక్కసార్లు అభిమంత్రించి, ఆ రెల్లు పుల్లలో వీపుపై నెమ్మదిగా మూడుసార్లు కొట్టవలెను. గుఱ్ఱపు వాతము వెంటనే తగ్గును. ఈ ప్రకారముగా యిరవై ఒక్క రోజులు చేసిన యెడల గుర్రపు వాతము నిశ్శేషముగా హరించును.

మొండి కురుపులు, గడ్డలు,
పుండ్లు హరించే మంత్రము

మూలమంత్రము : 'ఓంక్షిపస్వాహా యః యః యః ఫట్ స్వాహా

విధానము : పై మంత్రమును వెయ్యిన్నూట ఎనిమిది సార్లుజపించిన యెడల సిద్ధించును. తరువాత పై మంత్రముచే నూట ఎనిమిదిసార్లు అభిమంత్రించబడిన నేతిని కురుపులు, గడ్డలు, పుండ్లపై లేపన మొనరించిన యెడల వ్రణాదులు బహుత్వరగా మానిపోవును.

శాకినీ, ఢాకినీ నివారణ మంత్రము

మూలమంత్రము : 'ఓం హ్రీం గ్రాం హుంఫట్ స్వాహా'

విధానము : పై మంత్రమును వెయ్యిన్నూట ఎనిమిది సార్లు జపించిన యెడల సిద్ధించును. తరువాత పై మంత్రము చేత యిరవై ఒక్కసార్లు అభిమంత్రించబడిన నీళ్ళను దయ్యములు పట్టిన వారి నెత్తిపై జల్లిన యెడల శాకినీ, ఢాకినీ భూత గ్రహములు విడిచిపోవును.

భూత నివారణ తంత్రము

కొంతి కొమ్మును నీళ్ళతో పల్చగా నూరి నాల్గుచుక్కలు ముక్కులో వేసిన యెడల భూత, ప్రేత, పిశాచాది గ్రహములు పారిపోవును. మరియు పై ఔషధమును, రెండు తులముల ప్రమాణము భూతగ్రస్తులచేత త్రాగించవలెను.

దయ్యమును వదలించే మంత్రము

మూలమంత్రము : "క్లీం వక్ష వక్షౌ స్వాహా"

విధానము : పై మంత్రమును పదివేలసార్లు జపించిన యెడల సిద్ధించును. తరువాత పై మంత్రము చేత యిరవై ఒక్కసార్లు అభిమంత్రించబడిన నీళ్ళను దయ్యము పట్టిన వారిపై జల్లు చుండిన యెడల దయ్యములు వదలిపోవును.

మూలమంత్రము : "ఓం అప్రతిచక్రేఫట్ విచక్రాయ స్వాహా"

విధానము : పై మంత్రమును వెయ్యిన్నూట ఎనిమిది సార్లు జపించినయెడల సిద్ధించును. తరువాత పై మంత్రముచేత అరవై నాల్గు లవంగింజలను అభిమంత్రించి దయ్యము పట్టినవారి తలచుట్టూ త్రిప్పి లవంగాలను నీళ్ళతో నిండిన మూకుడులో పోయవలెను. నీళ్ళపై తేలినగింజలు సరిసంఖ్యలో ఉన్న యెడల శాకినీ గ్రహమనియూ బేసిసంఖ్యలో వున్న యెడల భూత గ్రహమనియూ తెలుసుకొనవలెను. ఒక లవంగింజ గూడా నీళ్ళపై తేలని యెడల దయ్యము పట్టలేదని తెలుసుకోవలెను. తరువాత పై మంత్రముచేత ఒక రోలును ఏడుసార్లు అభిమంత్రించి చీపురుకట్టతో కొట్టుచున్న యెడల దయ్యము అరుచుచూ అడిగిన ప్రశ్నలకు సమాధానము చెప్పి తిరిగి రాకుండా పారిపోవును. ఇది అనుభవమంత్రము.

నిద్రలో పళ్ళుకొరకటం హరించే మంత్రము

మూలమంత్రము : క్లీం హర హర భ్రమ భ్రమ వక్షుః స్వాహా

విధానము : పై మంత్రమును వెయ్యిన్నూట ఎనిమిది సార్లు జపించిన సిద్ధించును. తరువాత రెండు పోకచెక్కలను, పై మంత్రముచేత నూట ఎనిమిదిసార్లు అభిమంత్రించి బుగ్గను పెట్టుకొని నిద్రించిన యెడల రాత్రి నిద్రలో పళ్ళు కొరకటం వ్యాధి హరించును.

కారాగార విమోచన మంత్రములు

మూలమంత్రము : "ఓం హిలి హిలి నమః స్వాహా"

విధానము : పై మంత్రమును ప్రతి నిత్యము వెయ్యిన్నూట ఎనిమిదిసార్లు చొప్పున జపించుచుండిన యెడల మూడు వారములలో కారాగారము నుంచి విమోచనము కలుగును.

మూలమంత్రము : "క్లీం నమోరత్నత్రయాయ మోచిని మోచిని! మోక్షిణి మోక్షిణి! మిలి మిలి మోక్షయ మోక్షయ జీవం స్వాహా"

విధానము : పై మంత్రమును ప్రతినిత్యమూ అనుక్షణమూ విడవకుండా జపించుచుండిన యెడల ఒక వారం రోజులలో కారాగారము నుండి విమోచనము కలుగును.

మూలమంత్రము : "ఓం చాముండే! చక్రపాణి! చాంఫట్ ఠః ఠః స్వాహా"

విధానము : పై మంత్రమును ప్రతి నిత్యమూ వెయ్యిన్నూట ఎనిమిదిసార్లు చొప్పున జపించు చుండినయెడల కారాగార విమోచనము లభించును.

చేతబడి పోగొట్టే మంత్రము

మూలమంత్రము : 'ఓం హరిక్లీం గరుడక్లీం చాముండా క్లీం దుష్టపీడన చిలిచిలాంత ఉత్సృహాటి"

పై మంత్రమును పదివేలసార్లు జపించిన యెడల సిద్ధించును. తరువాత పై మంత్రముచే నూట ఎనిమిదిసార్లు అభిమంత్రించబడిన మంచినీళ్ళను త్రాగించిన యెడల పరమంత్ర, పరయంత్ర, పరతంత్రములు, చేతబడులు పటాపంచలై హరించి పోవును.

దారిద్ర్యము, వ్యాధులు,
అకాలమరణములు హరించే మంత్రము

మూలమంత్రము : ఓం నమోభగవతి ఓపాసనాపాప్ప చంతే ఉపసనాహోని ఈఈఈ, జిగాణా నిమా ఇహ అభిభయంతు స్వాహా

విధానము : పై మంత్రమును వెయ్యిన్నూట ఎనిమిది సార్లు జపించిన యెడల సిద్ధించును. తరువాత ప్రతి నిత్యము నూట ఎనిమిదిసార్లు జపించుచుండవలెను. పై మంత్రము చేత నూట ఎనిమిదిసార్లు అభిమంత్రించబడిన యిసుకను గాని, అక్షతలను గాని ఇంట్లో జల్లిన యెడల ఆ ఇంట్లో వ్యాధులు లేకుండా పోవును. పై మంత్రమును కుంకుమ పువ్వు రసముచే ఒక కాగితము పైన వ్రాసి, ఆ కాగితమును ఇంట్లో ఒక స్తంభమునకు కట్టిన యెడల ఆ ఇంటియందు దారిద్ర్యము లేకుండా అపమృత్యువులు జరుగకుండా కాపాడుచుండును.

Scanned with OKEN Scanner

సభావశీకరణ మంత్రము

మూలమంత్రము : "ఓం క్రోం స్వాహా !"

విధానము : పై మంత్రమును పదివేలసార్లు జపించిన యెడల సిద్ధించును. తరువాత పై మంత్రమును ఆదివారమునాడు కుంకుమ పువ్వు, గోరోజనము కలిపి నూరిన రసముతో ఒక కాగితముపైన వ్రాసి ఒక రాగితాయెత్తులో పెట్టి సాధకుడు ఆ తాయెత్తును తన కుడిచేతికి కట్టుకున్న ఎడల సభల యందు గౌరవము, అధికారి వశీకరణ, ఎక్కడికి వెళ్ళినా జయము లభించును.

సర్వజన వశీకరణ మంత్రము

మూలమంత్రము : ఓం హ్రీం క్రోం హ్రీం హ్రాం ఫట్ స్వాహా.

విధానము : పై మంత్రమును పదివేలసార్లు జపించిన ఎడల సిద్ధించును. తరువాత పై మంత్రముచేత యిరవై ఒక్కసార్లు అభిమంత్రించబడిన తాంబూలము, పండు లేక పువ్వులు ఎవరిచేతికిచ్చిన, వారు సాధకునకు నిశ్చయముగా వశ్యమయ్యెదరు.

సుఖ ప్రసవకర మంత్ర తంత్రములు

మూలమంత్రము : "ఓం హ్రీం శ్రీం ఢీుం కలికుండ దండస్వామిన్ ఆగచ్ఛ గచ్ఛ పరవిద్యాఛేదం కురు కురు స్వాహా !"

విధానము : పై మంత్రమును వెయ్యి నూట ఎనిమిది సార్లు జపించిన ఎడల సిద్ధించును. తరువాత పై మంత్రముచేత యిరవై ఒక్కసారి లేక నూట ఎనిమిది సార్లు అభిమంత్రించబడిన నువ్వుల నూనెను ప్రసవించలేక కష్టపడుచున్న స్త్రీ యొక్క బొడ్డుపై నలిపిన మొదలిరించి వంటికి కూడా రాసిన ఎడల వెంటనే సుఖముగా ప్రసవించును. మరియూ వెదురుచెట్టు వేరును, బియ్యపుకుడితితో నూరి త్రాగించినా ప్రసవించలేక కష్టపడుచున్న స్త్రీ వెంటనే సుఖముగా ప్రసవించును.

వాది ముఖస్తంభన మంత్రము

మూలమంత్రము : "ఓం చిచి చిచి స్వాహా !"

విధానము : పై మంత్రమును పదివేల సార్లు జపించిన ఎడల సిద్ధించును. తరువాత పై మంత్రము చేత యిరవై ఒక్కసారి అభిమంత్రించబడిన త్రాడును సాధకుడు తాను పడుకునే మంచంకోడుకు కట్టి సభలో వాదించుటకు వెళ్ళిన ఎడల ప్రతివాదుల నందరిని ఓడించి జయము పొందును.

సర్వగ్రహ శాంతి మంత్రము

మూలమంత్రము : "ఓం హ్రీం సర్వగ్రహాః సోమ సూర్యాం గారక బుధ బృహస్పతి శుక్రశ్శనైశ్చర రాహు కేతు సహితా మమ సానుగ్రహా భవన్తు ఓం హ్రీం అసి ఆ ఉసా స్వాహా !"

విధానము : పై మంత్రమును వెయ్యినూట ఎనిమిదిసార్లు జపించిన ఎడల సిద్ధించును. తరువాత ప్రతినిత్యమూ నూట ఎనిమిదిసార్లు చొప్పున జపించుచున్న ఎడల సర్వ గ్రహములకు శాంతి కలిగిసాధకునకు పీడను కలుగజేయకుండా గ్రహములన్నియూ శుభఫలములనే యిచ్చుచుండును.

దృష్టి దోషములు హరించు మంత్రము

మూలమంత్రము : "దృష్టి మహాదృష్టి విదృష్టి స్వాహా !"

విధానము : పై మంత్రమును వెయ్యి నూట ఎనిమిది సార్లు జపించిన ఎడల సిద్ధించును. తరువాత పై మంత్రముచే యిరవై ఒక్కసార్లు అభిమంత్రించబడిన కుంకుమను నుదుట బొట్టుపెట్టిన యెడల సమస్తమైన దృష్టిదోషములు పరిహరించబడి ఆరోగ్యము కలుగును.

సర్వజన వశీకరణ మంత్రము

మూలమంత్రము : "క్లీం రాజా ముఖి రాజాదిముఖి వశ్య ముఖి వశ్యాదిముఖి వశ్యాదిముఖి ఓం శ్రీం హ్రూం క్లీం క్లాం సర్వజనవశ్య ముఖద్వయం మమవశం కురుకురు స్వాహా !"

విధానము : పై మంత్రమును వెయ్యి నూట ఎనిమిది సార్లు జపించిన ఎడల సిద్ధించును. తరువాత ప్రాతఃకాలమున దంత ధావనానంతరము పై మంత్రముచే దోసెడు నీళ్ళను ఏడుసార్లు అభిమంత్రించి ఎవరిపేరు జెప్పి ముఖము కడుగుకొనెదరో వారు సాధకునకు నిస్సందేహముగా వశ్యులయ్యెదరు.

మూలమంత్రము : "ఓం నిద్యే నిద్యే నిగో నిద్యేలగ మగ స్వాహా"

విధానము : పై మంత్రమును వెయ్యి నూట ఎనిమిది సార్లు జపించిన ఎడల సిద్ధించును. తరువాత సాధకుడు తన నాలుక చివర నుండు చొంగను కుడిచేతి ఉంగరపు వ్రేలుతో తీసి పై మంత్రముచే యిరవై ఒక్కసారి అభిమంత్రించి నుదుట అధోముఖముగా తిలకము బెట్టుకొన్న ఎడల సర్వజన వశీకరణము కలుగజేయును.

తలనొప్పిని నివారించే మంత్రము

మూలమంత్రము : "ఓం కపాల కపాల మహిసిని సినిమాహి సిని కరామసాహిలీమ ఉలార ఖలావన ప్రచండ వీర్ శక్తి ఫుర్"

విధానము : పై మంత్రమును నూట ఎనిమిదిసార్లు జపించిన ఎడల సిద్ధించును. తరువాత పై మంత్రముచేత యిరవై ఒక్కసార్లు అభిమంత్రించబడిన నీటిని త్రాగిన ఎడల తలనొప్పి తక్షణమే హరించిపోవును.

శ్రీ వర్ధమాన సిద్ధ విద్యామంత్రములు

మొదటి విద్య

మూలమంత్రము : "ఓం ఋషభాయనమః !"

విధానము : పై మంత్రమును వెయ్యి నూట ఎనిమిది సార్లు జపించిన ఎడల సిద్ధించును. తరువాత మార్గ మధ్యమున పోవుచూ రోడ్డుపై నున్న దుమ్మునుగాని, వాల్లు కంకర రాళ్ళనుగాని పై మంత్రముచేత యిరవై ఒక్కసార్లు అభిమంత్రించి తన చుట్టూ నాలుగువైపులకు విసిరివేసిన ఎడల శత్రువులవలనగాని, చోరుల వలనగాని బాధకలుగకుండా రక్షించును. ఆ సాధకుడు నిరపాయముగా ప్రయాణము చేయవచ్చును.

రెండవ విద్య

మూలమంత్రము : "ఓం అజిటి అపరాజిటి అడిహే మహాబలే లోకసారేతః స్వాహా !"

విధానము : పై మంత్రమును ఎనిమిదివందలసార్లు జపించిన ఎడల సిద్ధించును. తరువాత ప్రతినిత్యమూ నూట ఎనిమిది సార్లు చొప్పున జపించుచున్న ఎడల దారిద్ర్యమును, వ్యాధులను పోగొట్టును. సంతానాభివృద్ధిని కీర్తిని, ధన లాభమును కలుగజేయును. నిత్యపాపమును హరించి పుణ్యము ను అభివృద్ధి చేయుచుండును.

మూడవ విద్య

మూలమంత్రము : "ఓం సంభవే మహాసంభవే సంభూని మహాసంభావనే ఠః ఠః స్వాహా !"

విధానము : ఈ మంత్రమును ఎనిమిదివందల ఎనిమిది సార్లు జపించినెడల సిద్ధించును. తరువాత ఈ మంత్రము చేత పదకొండుసార్లు అభిమంత్రించబడిన గంధమునుగాని, సువాసన తైలమునుగాని, పండ్లు, పువ్వులుగాని, ఎవరి చేతి కిచ్చిన వారు సాధకునకు వశ్యులయ్యెదరు.

నాల్గవ విద్య

మూలమంత్రము : "ఓం నందనే అభినందనే సునందనే మహానందనే ఠః ఠః స్వాహా।"

విధానము : పై మంత్రమును వెయ్యి, నూట ఎనిమిది సార్లు జపించిన ఎడల సిద్ధించును. తరువాత పై మంత్రము చేత పదకొండుసార్లు అభిమంత్రించబడిన నీళ్ళతో ఎవరి పేరు జెప్పి ముఖము కడుగు కొనెదరో వారు సాధకునకు వశ్యమయ్యెదరు.

అయిదవ విద్య

మూలమంత్రము : "ఓం నమోసుమవి సుమ ఈసుమణసే సుసుమణోసే ఠః ఠః స్వాహా"

విధానము : పై మంత్రమును వెయ్యి నూట ఎనిమిది సార్లు జపించిన ఎడల సిద్ధించును. తరువాత రాత్రి పడుకన బోయేటప్పుడు నూట ఎనిమిదిసార్లు జపించి నిద్రించిన ఎడల రాత్రి కలలో 'సుమణస' దేవత సాక్షాత్కరించి సాధకుడు అడిగిన ప్రశ్నలకు భూత భవిష్య ద్వర్తమానములను చెప్పుచుండును.

ఆరవ విద్య

మూలమంత్రము: "ఓం పమే మహాపఉమే పఉముత్తరే పఉముప్పలే పఉమువరే పఉమసిరి ఠః ఠః స్వాహా"

విధానము : పై మంత్రమును ఎనిమిది వందలసార్లు జపించిన ఎడల సిద్ధించును. తరువాత పై మంత్రముచేత యిరవై ఒక్కసారి అభిమంత్రించబడిన తామరపువ్వును సాధకుడు తన చేత ధరించి సభలకు వెళ్ళిన ఎడల సర్వజనాకర్షణము, సభయందు గౌరవము లభించును. పై మంత్రము చేత యిరవై ఒక్కసార్లు అభిమంత్రించ బడిన తామరపువ్వును ఎవరికి ఇచ్చిన వారు సాధకునకు వశ్యులయ్యెదరు.

ఏడవ విద్య

మూలమంత్రము : "ఓం హాసే సుహాసే అన్నహాసే సుహాసే మహాహాసే ఠః ఠః స్వాహా।"

విధానము : పై మంత్రమును వెయ్యి నూట ఎనిమిదిసార్లు జపించిన యెడల సిద్ధించును. తరువాత సాధకుడు పై మంత్రముచే తన శరీరమును పదకొండుసార్లు అభిమంత్రించుకొని నిద్రించిన యెడల రాత్రి కలయందు శుభాశుభములు, భూత భవిష్యద్వర్త మానములు తెలియు చుండును. సర్పములు, క్రూర మృగములు, సాధకుని దగ్గరకురాకుండా దూరముగా తొలగిపోవును. ప్రయాణము చేయు సమయములలో ఈ మంత్రమును జపించుచుండిన యెడల అన్ని విధముల రక్షణ కలుగును.

ఎనిమిదవ విద్య

మూలమంత్రము : "ఓం చందే సుచందే చందప్పహే సుప్పహే అయిప్పహే మహాయప్పయే ఠః ఠః స్వాహా।"

విధానము : పై మంత్రమును వెయ్యి నూట ఎనిమిది సార్లు జపించిన యెడల సిద్ధించును. తరువాత పై మంత్రముచే ఏడుసార్లు అభిమంత్రించబడిన నీళ్ళతో ఎవరి పేరు జెప్పిముఖము కగడుకొనిన యెడలవారు సాధకునకు వశ్యులయ్యెదరు. మరియు ఒక కన్య పౌర్ణమినాడు రాత్రి ఒక అద్దమును చంద్రునికి ఎదురుగాపెట్టి పై మంత్రముచేత ఆ అద్దమును నూట ఎనిమిదిసార్లు అభిమంత్రించి తనకు కాబోయే భర్త విషయమై ప్రశ్నించిన యెడల ఆ అద్దములో కనబడే చంద్రుడు ఆ కన్యకకు కాబోయే భర్తపేరు తద్వివాహ శుభాశుభఫలితములను ఆ కన్యకు వివరముగా చెప్పును.

తొమ్మిదవ విద్య

మూలమంత్రము : "ఓం పుప్పే పుప్పే మహాపుప్పే పుప్ప దంతే ఠః ఠః స్వాహా"

విధానము : పై మంత్రమును వెయ్యి నూట ఎనిమిది సార్లు జపించిన యెడల సిద్ధించును. తరువాత పై మంత్రముచే నూట ఎనిమిదిసార్లు మంత్రించబడిన తాంబూలమును గాని, పండ్లు లేక పువ్వులుగాని ఎవరికి యిచ్చినను వారు సాధకునకు విశ్వాసముగా వశ్యులయ్యెదరు. మరియూ పై మంత్రముచేత నూట ఎనిమిదిసార్లు అభిమంత్రించబడిన అవాలను ఎవరి శిరస్సుపై జల్లిన యెడల వారు సాధకునకు వశ్యులయ్యెదరు.

పదియవ విద్య

మూలమంత్రము : "ఓం సీయలేహిలా వసం లేవిప్ప ఏ నిప్పాణేవిప్ప ఇతినమోభగవ ఈవీ ఠః ఠః స్వాహా।"

విధానము : పై మంత్రమును వెయ్యి నూట ఎనిమిది సార్లు జపించినయెడల సిద్ధించును. తరువాత పై మంత్రముచేత నూట ఎనిమిదిసార్లు అభిమంత్రించబడిన మంచినీటిని త్రాగించిన యెడల కడుపునొప్పి, చెవినొప్పి, కంటిబాధ, తలనొప్పి, గడ్డలు, వ్రణములు, మశూచికము, ఆటలమ్మ, పొంగు వగైరా వ్యాధులు వెంటనే తగ్గిపోవును.

పదకొండవ విద్య

మూలమంత్రము : ఓం సిజ్ఞంసే సిజ్ఞంసే సుసిజ్ఞంసే సుసిజ్ఞంసే సేయంకరే మహాసేయంకరే పహంకరే సుపహంకరే ఠః ఠః స్వాహా.

విధానము : పై మంత్రమును వెయ్యి నూట ఎనిమిది సార్లు జపించిన యెడల సిద్ధించును. తరువాత కృష్ణపక్షములో అష్టమినాడు రాత్రి నూట ఎనిమిది తామర పువ్వులతో హోమము చేయవలెను. ఇట్లు చేసిన యెడల మహాకఠినములైన మొండి వ్యాధులు హరించి ఆరోగ్యము కలుగును. మరియూ పై మంత్రమును ప్రతినిత్యమూ ఎనిమిదిసార్లు చొప్పున జపించుచున్న యెడల కారాగారము నుండి విమోచనము కలుగును.

పన్నెండవ విద్య

మూలమంత్రము : "ఓం వాసువెజ్జె మసుపుజ్జె మహాపుజ్జె అఇపుజ్జె పుజ్జరిహే ఠః ఠః స్వాహా"

విధానము : పై మంత్రమును వెయ్యి ఎనిమిదిసార్లు జపించిన యెడల సిద్ధించును. తరువాత రాత్రి పడుకొనబోయే టప్పుడు నూట ఎనిమిదిసార్లు జపించి నిద్రించిన యెడల భూత భవిష్యద్వర్త మానములు రాత్రి స్వప్నములో నిజముగా కనబడు చుండును.

పదమూడవ విద్య

మూలమంత్రము : "ఓం అమలే విమలే కమలే కమలిణే విమ్మలే ఠః ఠః స్వాహా"

విధానము : పై మంత్రమును వెయ్యి నూట ఎనిమిది సార్లు జపించినయెడల సిద్ధించును. తరువాత పై మంత్రముచేత ఏడుసార్లు అభిమంత్రించబడిన పువ్వులంతే ఒక అద్దమును పూజించి ఆ అద్దములో సాధకుడు చూచిన యెడల సాధకుడు తలచిన ప్రశ్నలకు సమాధానములు దృశ్యరూపముగా కనబడుచుండును. కనబడిన దృశ్యములన్నియూ సత్యముగా జరుగుచుండును.

పదునాల్గవ విద్య

మూలమంత్రము: "ఓం ధమ్మేసు ధమ్మే ధమ్మ చారిణే సుఅరమ్మే ఉవసరమ్మే ఆగమధమ్మే ధమ్ముద్ధరిణీ ధమ్మధమ్మే ఉవసరమ్మే ఠః ఠః స్వాహా"

విధానము : పై మంత్రమును ఉపవాసముండి వెయ్యి నూట ఎనిమిదిసార్లు జపించినయెడల సిద్ధించును. తరువాత పై మంత్రము చేత గురువు తన శిష్యునియొక్క చెవులను నూట ఎనిమిదిసార్లు అభిమంత్రించిన యెడల గురువు యొక్క విద్యలన్నియూ శిష్యుని

Scanned with OKEN Scanner

చెవిలో వినబడుచుండును. మరియూ జరగవలసిన కార్యము లన్నియూ శిష్యునకు సత్యముగా కనబడుచుండును.

పదిహేనవ విద్య

మూల మంత్రము : "ఓం నమో అనంతే కేవల నాశే అనంతే పలవానాశే అనంతేగమే అనంతే జేవలదంసనే ఠః ఠః స్వాహా"

విధానము : పై మంత్రమును వెయ్యి నూట ఎనిమిది సార్లు జపించిన యెడల సిద్ధించును. తరువాత శాస్త్రారంభము శాస్త్రవాదము చేయబోయేముందు రాత్రి ఈ మంత్రమును నూట ఎనిమిదిసార్లు జపించి నిద్రించిన యెడల ప్రతివాది చేయబోయే వాదమంతయూ రాత్రి కలలో తెలియు చుండును.

పదహారవ విద్య

మూలమంత్రము : ఓం సంతి సంతి వసంతి ఉపసంతి సర్వంపాపం ఉపసమేహి ఠః ఠః స్వాహా

విధానము : పై మంత్రమును వెయ్యి నూట ఎనిమిది సార్లు జపించిన యెడల సిద్ధించును. తరువాత పై మంత్రముచే నూట ఎనిమిదిసార్లు అభిమంత్రించబడిన గుగ్గిలమును పొగ వేసిన యెడల దేశమందలి గ్రామముల యందలి మశూచికము కలరా మొదలైన వ్యాధులు వెంటనే హరించి పోవును. ఆవులు గుఱ్ఱములు గేదెలు మొదలైన పశువులకు సంభవించిన ఉపద్రవ వ్యాధులు కూడా హరించిపోవును మరియు పచ్చకర్పూరము మంచిగంధముచే రెండూ కలిపి సూరినరసముతో పై మంత్రమును ఒక కంచు పళ్ళెములో వ్రాసి, తామర పువ్వులతో పూజించుచున్న యెడల లాభము శాంతి కల్గును.

పది హేడవ విద్య

మూలమంత్రము : ఓం కుంథుం దుకుంథే దుకుంకుంథే కేడకుందుమ ఠః ఠః స్వాహా

విధానము : పై మంత్రమును, వెయ్యి నూట ఎనిమిది సార్లు జపించిన యెడల సిద్ధించును. తరువాత పై మంత్రము చేత ఏడుసార్లు అభిమంత్రించబడిన రోడ్డు దుమ్మును ఎవరి మీద చల్లిన యెడల వారియొక్క గ్రహబాధలు, భూత, ప్రేత, పిశాచములేకాడ జ్వరాది రోగములు వెంటనే హరించి పోవును. శుభములు కలుగును.

పద్దెనిమిదవ విద్య

మూలమంత్రము : "ఓం అరణే అరణే అవరణే సయాణే ఏ ఠః ఠః స్వాహా"

విధానము : పై మంత్రమును వెయ్యి నూట ఎనిమిది సార్లు జపించిన యెడల సిద్ధించును. తరువాత పై మంత్రము చేత యిరవై ఒక్కసారి అభిమంత్రించబడిన మంచినీళ్ళను త్రాగి సభలకు పోయిన యెడల సర్వజనాదరణము అధికారి వశీకరణము కలుగును. పై మంత్రముచేత యిరవై ఒక్కసారి అభిమంత్రించబడిన పండ్లు లేక పువ్వులు ఎవరికి యిచ్చినను వారు సాధకునకు వశ్యులయ్యెదరు.

పందొమ్మిదవ విద్య

మూలమంత్రము : "ఓం మల్లి సుమల్లి మహామల్లి జయమల్లి అప్పుడమల్లి ఠః ఠః స్వాహా"

విధానము : పై మంత్రమును వెయ్యి నూట ఎనిమిది సార్లు జపించిన యెడల సిద్ధించును. తరువాత పై మంత్రము చేత యిరవై ఒక్కసారి అభిమంత్రించబడిన వస్త్రములనుగాని, ఆభరణములుగాని, పూలు, పండ్లుగాని ఎవరికి యిచ్చినను వారు సాధకునకు నిశ్చయముగా వశ్యమయ్యెదరు.

ఇరువదవ విద్య

మూలమంత్రము : "ఓం సువ్వ ఏ మహాసువ్వ ఏ అణువ్వ ఏ మహవ్వ ఏ వ ఈ మహదివాదిత్యే ఠః ఠః స్వాహా"

విధానము : పై మంత్రమును వెయ్యి నూట ఎనిమిది సార్లు జపించిన యెడల సిద్ధించును. తరువాత కూరమృగములైన పెద్దపులి చిరుతపులి, సింహం, తోడేలు, మొదలైన జంతువుల యొక్క మాంసముగాని, కేశములుగాని తెచ్చి కాల్చి బూడిదజేసి, సాధకుడు ఆ బూడిదను తనవేలి వ్రేళ్ళతో ఎవరి పేరు చెప్పి అద్దుకొని పై మంత్రమును నూట ఎనిమిదిసార్లు జపించునో వారు సాధకునకు నిస్సందేహముగా వశీభూతులై ఆజన్మాంతము సాధకుడు చెప్పిన పనులన్నియూ జేయుచుందురు.

ఇరువదియొకటవ విద్య

మూలమంత్రము : "ఓం నమి నమి నామిణి నమామిణి ఠః ఠః స్వాహా"

విధానము : పై మంత్రమును ఏడువందల ఏభై ఆరుసార్లు జపించిన యెడల సిద్ధించును. తరువాత పై మంత్రముచేత ఇరవై ఒక్కసార్లు అభిమంత్రించబడిన పండ్లుగాని, పువ్వులుగాని ఎవరికి యిచ్చినను వారు సాధకునకు నిశ్చయముగా వశ్యమయ్యెదరు.

ఇరువది రెండవ విద్య

మూలమంత్రము : "ఓం రోహి యావత్తే ఆవత్తే వత్తే లరిత్యే నేమి ఠః ఠః స్వాహా"

విధానము : పై మంత్రమును వెయ్యి నూట ఎనిమిది సార్లు జపించిన యెడల సిద్ధించును. తరువాత పై మంత్రము చేత నూట ఎనిమిదిసార్లు అభిమంత్రించబడిన గుఱ్ఱమును, చి, బండిను గాని సైకిల్ మొదలైన ఏ వాహనములనుగాని, ఎవరు ఎక్కినను వారు సాధకునకు వశ్యులయ్యెదరు. రెండు అంగుళముల పొడవుగల జువ్విపుల్లను పై మంత్రముచే ఇరవై ఒక్కసార్లు అభిమంత్రించి ఆ జువ్విపుల్లను నదీతీరమున స్థాపించి ఆ పుల్లకు ఎదురుగా కూర్చుని ప్రతినిత్యమూ పై మంత్రమును నూట ఎనిమిదిసార్లు జపించుచున్న యెడల వాహనప్రాప్తి, ధన, ధాన్య లాభము సంతానప్రాప్తి, సర్వజన వశ్యాకర్షణము మొదలైన శుభఫలములు సాధకునకు నిస్సందేహముగా లభించుచుండును.

ఇరువది మూడవ విద్య

మూలమంత్రము : "ఓం ఉగ్రే మహా ఉగ్రే ఉగ్రజసే పాసే పాసే మహాసే పాపమాలినే ఠః ఠః స్వాహా"

విధానము : పై మంత్రమును వెయ్యి నూట ఎనిమిది సార్లు జపించిన యెడల సిద్ధించును. తరువాత పై మంత్రముచేత గుగ్గిలముగాని సాంబ్రాణిగాని నూట ఎనిమిదిసార్లు అభిమంత్రించి పొగ వేసిన యెడల గ్రామమునందలి ఇంటి యందలి మశూచి, కలరా మొదలైన అంటు జాడ్యములు హరించును. పై మంత్రముచేత మంత్రించబడిన పండ్లనుగాని పువ్వులను గాని ఎవరికిచ్చిన వారు సాధకునకు వశ్యులయ్యెదరు.

ఇరువది నాల్గవ విద్య

మూలమంత్రము : "ఓం నమోభగవతి అరహాఓ వర్ధమానస్వామిర అమర తెలుకూ పూర్ణ అప్ప వేగే వేగే మహా వేగే విద్ధంతరే నిరాలంబి విసి విసి పుహి పుహి ఉయరంతే ఏలి సామి. అంతరహా భవామి మాయె పలివంయ సావహా ఠః ఠః స్వాహా"

విధానము : పై మంత్రమును వెయ్యి నూట ఎనిమిదిసార్లు జపించిన యెడల సిద్ధించును. తరువాత ప్రతినిత్యమూ నూట ఎనిమిదిసార్లు జపించుచుండవలెను. దొంగలు కౄరమృగముల వలన బాధ కలిగినప్పుడు, సాధకుడు తన పిడికిలిని బిగించి పై మంత్రము చేత ఆ పిడికిలిని యిరవై ఒక్కసారి అభిమంత్రించిన యెడల సాధకుడు చోర కౄరాదులకు కనబడకుండా అదృశ్యుడై పోవును. సాధకుడు ఏమి కోరినను వర్ధమానజినుని ప్రభావము వలన ఆ వస్తువులన్నియూ సాధకునకు లభించుచుండును.

Scanned with OKEN Scanner

శ్రీ కర్ణపిశాచాది మంత్ర తంత్రములు

మూలమంత్రము : "ఓం శ్రవణ పిశాచిని చాముండే స్వాహా"

విధానము : పై మంత్రమును సాధకుడు రావి చెట్టు క్రింద కూర్చుండి రోజుకు పదివేలసార్లు చొప్పున ఒక లక్ష జపము పూర్తి యగువరకు జపించినయెడల సిద్ధించును. ఈ మంత్రసిద్ధిని పొందిన వారికి కర్ణపిశాచిని ప్రత్యక్షమై భూత భవిష్యద్వర్తమానములను చెవిలో చెప్పుచుండును.

మరొక విధము : పై మంత్రమును రాత్రిపూట సాధకుడు దిగంబరుడుగా వుండి, పక్కమీద కూర్చుని పదివేలసార్లు జపించిన యెడల సిద్ధించును. తరువాత పై మంత్రముచేత నూట ఎనిమిది సార్లు అభిమంత్రించబడిన నూనెను పాదములకు, ముఖమునకు రాసుకొని నిద్రించిన యెడల రాత్రి స్వప్నములో సాధకుడు అడిగిన ప్రశ్నలకు కర్ణపిశాచిని సమాధానములు చెప్పుచుండును.

వశీకరణ తంత్రము : తెంగల్వకోష్టు, చితియందలి బూడిద ఈ రెండు వస్తువులను సమ భాగములుగా కలిపి పై మంత్రము చేత యిరవై ఒక్కసారి అభిమంత్రించి ఎవరి నెత్తిమీద చల్లినను వారు సాధకునకు వశ్యులయ్యెదరు.

ధ్రువవశీకరణ మంత్రము

మూలమంత్రము : "ఓం నమో భగవతే ఉడీ శేరాయా స్రువికాయ స్వాహా"

విధానము : పై మంత్రమును పదివేలసార్లు జపించిన యెడల సిద్ధించును. తరువాత మంచి గంధము, గ్రంధి తగరము తెంగల్వ కోష్టు, ప్రియంగువు, నాగకేసరములు, నల్ల ఉమ్మెత్త చెట్టుయొక్క కాయ, పువ్వు, ఆకులు, వేరు, చెట్టుపై బెరడు ఈ వస్తువులన్నీ సమముగా కలిపి మెత్తగా చూర్ణించి పై మంత్రము చేత యిరవై ఒక్కసారి అభిమంత్రించి పావు తులము చూర్ణమును తాంబూలము నందుగాని, మిఠాయి మొదలగు తినుబండారములయందుగాని పెట్టి తినిపించిన యెడల వారు స్త్రీగాని, పురుషులుగాని సాధకునకు నిస్సందేహముగా అజన్మాంతము వశ్యులై యుండెదరు.

మహావశీకరణ మంత్రము

మూలమంత్రము : "ఓం హ్రీం ఓం హూం స్వాహా"

విధానము : పై మంత్రమును యిరవై ఒక్కవేలసార్లు జపించిన యెడల సిద్ధించును. పై మంత్రము చేత మారేడు సమిధలను నేతిలో ముంచి పదివేలసార్లు హోమము చేసిన యెడల గ్రామములో నున్న జనులందరు సాధకునకు కింకరులయ్యెదరు. పై మంత్రము చేత మర్రి సమిధలను నేతిలో ముంచి వెయ్యిసార్లు హోమము చేసిన యెడల సాధకుడు కోరుకొన్న స్త్రీ వశ్యమగును.

సైంధవలవణము, తెంగల్వకోష్టు, ఉప్పు, పాచీరాంజనము (సుర్మారాయి) రొయ్యిపీత, మయూరశిఖమూలిక ఈ వస్తువులను సమభాగములుగా తీసుకొని తేనెలో మర్దించి పై మంత్రముచేత యిరవై ఒక్కసారి అభిమంత్రించి పై ఔషదమును స్త్రీ తన యోనికి లేపనము జేసుకొని భర్తతో సంభోగము చేసిన యెడల ఆ స్త్రీకి తన భర్త వశ్యుడై అన్య స్త్రీలను కోరకుండా వుండును. నువ్వులనూనెలో మాలతీ పువ్వుల చూర్ణమును చేసి కాచి వడియ గట్టి ఆ తైలమును పై మంత్రముచేత యిరవై ఒక్కసారి అభిమంత్రించి స్త్రీ తన యోనికి లేపనము జేసుకొని భర్తతో సంభోగించిన యెడల ఆ స్త్రీకి తన భర్త దాసుడై యుండును.

కవీశ్వర మంత్రము

మూలమంత్రము : "ఓం హ్రాం వాం హ్రాం హ్రాం వద వద వాగీశ్వరి నమః"

విధానము : పై మంత్రమును లక్షసార్లు జపించిన యెడల సిద్ధించును. పై మంత్రమును సిద్ధింపజేసుకొన్న సాధకుడు కవి శ్రేష్ఠుడగును. నిస్సందేహము.

త్రిశక్తి మంత్రము

మూలమంత్రము : ఓం ఓం ఓం హాం హాం హాం వం వం వం నమః

విధానము : పై మంత్రమును, పదివేలసార్లు జపించిన యెడల సిద్ధించును. సాధకుని నోటినుండి కవిత్వము ప్రవాహమువలె వచ్చును. ఇందుకు సంశయము లేదు.

భగవతీ మంత్రము

మూలమంత్రము : "ఓం నమో భగవతి, కిలికిలి నిరాలా భంజని ముఖస్తంభిని ఠః ఠః స్వాహా"

విధానము : పై మంత్రమును పదివేలసార్లు జపించిన యెడల సిద్ధించును. తరువాత గ్రంధితగరము, రొయ్యిపీత, గోరోజనము, తెంగల్వకోష్టు, పావురముల మలము ఈ వస్తువులను సమభాగములుగా కలిపి మారి పై మంత్రముచే పదకొండుసార్లు అభిమంత్రించి స్త్రీ తన యోనికి లేపనము గావించుకొని భర్తతో సంభోగించిన యెడల ఆ స్త్రీకి భర్తవశ్యుడై సుఖముగా కాపురము చేయుచుండును.

సంకెళ్ళు తెగిపోవు తంత్రము

నెమలి, పావురము, కాకి, కాలుకపిట్ట ఈ పక్షులయొక్క మలమును సమభాగములుగా గ్రహించి నీళ్ళలో మర్దించి పై మంత్రము చేత పదకొండుసార్లు అభిమంత్రించి యినుప గొలుసులకు యినుపకడ్డీలు వగైరాలకు పూసిన యెడల ఆ యినుప వస్తువులు ముక్కలు ముక్కలుగా విరిగిపోవును. హస్తా నక్షత్రములో కూడి వచ్చిన ఆదివారమునాడు ఉత్తర దిక్కుగా పెరిగిన వావిలి చెట్టుయొక్క వేరును తీసుకవచ్చి పై మంత్రముచేత నూట ఎనిమిదిసార్లు అభిమంత్రించి ఆ వేరుచేత సంకెళ్ళను తాకిన యెడల ముక్కలు ముక్కలుగా వూడి పడిపోవును.

వశీకరణ ద్రావిడ మంత్రము

మూలమంత్రము : "ఓం నమో నారాలాయ సర్వరాజీక సిద్ధ ద్రావిడ స్వాహా"

విధానము : పై మంత్రమును పదివేలసార్లు జపించిన యెడల సిద్ధించును. తరువాత పై మంత్రములో పువ్వులనుగాని, పండును గాని, ఒక వెయ్యిసార్లు అభిమంత్రించి ఎవరికి యిచ్చినా వారు సాధకునకు నిశ్చయముగా వశ్యులయ్యెదరు.

అరుణ మంత్రము నేత్రరోగహరం

మూల మంత్రము : "ఓం అరుణం హాంఫట్ స్వాహా"

విధానము : పై మంత్రమును పదివేలసార్లు జపించిన యెడల సిద్ధించును. తరువాత పై మంత్రముచేత ఏడుసార్లు అభిమంత్రిత బడిన మంచినీళ్ళలో కళ్ళను కడిగిన యెడల అతి దారుణమైన నేత్రబాధలు కూడా హరించి కండ్లు ఆరోగ్యవంతముగా నుండును.

చించిణీ తంత్రము

మూల మంత్రము : "ఓం చించిణీ పిశాచినీ స్వాహా"

విధానము : పై మంత్రమును రోజుకు వెయ్యి నూట ఎనిమిది సార్లు చొప్పున యిరవై ఒక్క రోజులు జపిం[illegible]యును.

Scanned with OKEN Scanner

ప్రతిరోజూ సాధకుడు భోజనము చేయుచూ ఎంగిలి మూతితోనే యిరవై ఏడు పెరుగు అన్నము ముద్దలను పింఛిణీ పిశాచినికి నైవేద్యము పెట్టవలయును. తరువాత ఎంగిలిమూతి కడుక్కోవలెను. యిరవై ఏడు ముద్దలు పెట్టకుండా మధ్యలోనే చెయ్యి మూతి కడుక్కొన్న యెడల మంత్రజపము తిరిగి మొదలు పెట్టవలయును. ఇట్లు యిరవై ఒక్క రోజులు పై నియమమును పాటించుచూ మంత్రమును జపించిన యెడల పింఛిణీ పిశాచిని సంతోషించి సాధకునకు ప్రత్యక్షమగును. పింఛిణీ పిశాచిని ప్రతిరోజూ సాధకునకు యిరవై ఏడు బంగారు మొహిరీలను ఇచ్చుచుండును. మరియూ పై మంత్రముచేత యిరవై ఏడుసార్లు అభిమంత్రించబడిన పండు గాని, పుష్పముగాని, ఎవరికి యిచ్చినను వారు సాధకునకు వశీభూతులై చెప్పిన పనులన్నియూ చేయుచుందురు.

వెండి చేసే మంత్రము

మూలమంత్రము : "ఓం బలి బలి మహాబలి స్వాహా"

విధానము : పై మంత్రమును లక్షసార్లు జపించిన ఎడల సిద్ధించును. తాళకము, తెల్లజిల్లేడు విత్తులు సమభాగములుగా చేర్చి నీళ్ళలో మూడు రోజులు మర్దించవలెను. ఈ ఔషధమును పై మంత్రముచే నూట ఎనిమిదిసార్లు అభిమంత్రించి ప్రమిదలలో పెట్టి చీలమన్ను చేసి తగినన్ని పిడకలలో పుటం పెట్టిన యెడల తాళకం భస్మమగును. ఒక తులం ఎత్తు పాదరసము-లేక రాగి లేక తగరమును కరిగించి అందుపై తాళకభస్మమును ఒక గురిగింజంత వేసిన వెండిగా మారును.

సువర్ణ యోగము

సాధకుడు స్నానముచేసి శుభ్రమైన వస్త్రములు ధరించి విశాఖానక్షత్రమునాడు మోదుగ చెట్టుమీదనున్న బదనికకు ధూపదీప నైవేద్యములు యిచ్చి నమస్కరించి తీసుకొని వచ్చి నీడను ఎండించి ఆ బదనికను కాల్చి భస్మముచేసి రాగి కరిగించి అందీ భస్మమును వేసిన యెడల బంగారమగును.

బ్రహ్మవృక్ష కల్పమును చెప్పుచున్నాము. బ్రహ్మవృక్షము యొక్క పండు దారిద్ర్య దుఃఖమును పోగొట్టును. బుద్ధిని అభివృద్ధి చేయును. బ్రహ్మవృక్షము అనగా మోదుగ చెట్టు బ్రహ్మ వృక్షము యొక్క పుష్పంను తీసుకొని నీడను ఆరబెట్టి మెత్తగా చూర్ణించ వలెను. ఆచూర్ణమును మేకపాలతో మూడురోజులు మర్దన చేయ వలయును. తరువాత పదహారు తులముల తగరమును కరిగించి అందు పై చూర్ణము ఒక తులం వేయవలెను. తిరిగి ఆ తగరమును కరిగించి అందు ఒక తులం సీసమువేసి పై చూర్ణము యింకొక తులము వేసిన యెడల శుద్ధమైన శంఖ కాంతిగల వెండియగును.

దైవభక్తుడైన సాధకునకు ఈ యోగములు సిద్ధించును. బ్రహ్మ వృక్ష ఫలముల రసములో గంధకమును మూడుసార్లు మర్దన చేసి యాగంధకమును పల్చటి వెండి రేకులకు పట్టించి పుటము వేసిన యెడల బంగారమగును.

పాదరసము, గంధకము ఈ వస్తువులు రెండింటినీ బ్రహ్మ వృక్ష తైలములో మర్దించి ముప్పదిరెండు తులముల సీసమును కరిగించి అందుపై పాదరసకల్కమును ఒక తులమువేసిన యెడల బంగారమగును. పై యోగముల నన్నింటిని కాపురములు లేని ప్రత్యేక గృహమునందు సాధించవలెను. బ్రహ్మవృక్షమనగా మోదుగ చెట్టు.

స్వర్ణ సిద్ధి మంత్ర తంత్రములు!

మూలమంత్రము : "ఓం ఐం క్లాం క్లీం క్లూం హ్రాం హ్రీం హ్రూం సః వం ఆపదుద్ధరణాయ అజామిళబద్ధాయ లోకేశ్వరాయ స్వర్ణాకర్షణ భైరవాయ మమ దారిద్ర్య విద్వేషణాయ శ్రీ మహాభైరవాయ నమః"

విధానము : పై మంత్రమును పదివేలసార్లు జపించినయెడల సిద్ధించును. తరువాత పాదరసము మూడు తులములు, సత్తు తొమ్మిది తులములు కలిపి ఒక పిడతయందుంచి అందులో సాగనార చెట్టు రసము నిండా పోసి పిడతమూతికి ప్రమిద అమర్చి చీల మన్నును యిచ్చి పై మంత్రముచేత ఆ ఔషధ సంపుటిని నూట ఎనిమిదిసార్లు అభిమంత్రించి గజపుటము వేసిన యెడల భస్మమగును. ఈ భస్మమును గురుభస్మమందురు. తరువాత మూడు తులములు వెండిని కరిగించి అందుపై ఆగురు భస్మ మును మూడు పావుతులములు వేసిన యెడల బంగార మగును. పైన పేర్కొనబడిన రసవాద యోగములు మంత్ర మహార్ణవము అను గ్రంథమునందు చెప్పబడియున్నది. అందు అధిక లాభము కలుగును.

నిధి దర్శనాంజనములు

1. తామరపువ్వు కాడలను చెరుకు రసములో ఏడు రోజులు నానించి తరువాత ఎండించి ఆ తామర కాడలను నలగగొట్టి నారదీసి ఆ నారతో వత్తిని చేసి ఆ వొత్తిని పూడుగనూనె యందు వేసి దీపము వెలిగించి ఆ దీపపు పొగను కాటుకపట్టి ఆ కాటుకను అంజనముగా కండ్లకు కాటుక పెట్టుకున్నయెడల భూమిలో దాగి యున్న నిధి నిక్షేపములు సర్వవస్తువులు కనిపించును. ఇదియే సర్వాంజనమందురు. పూడుగ నూనెను పాతాళ యంత్రము ద్వారా తీసుకొనవలెను.

2. అనూరాధా నక్షత్రమునాడు తపసి చెట్టుపై నుండు బదనికను తీసుకొనివచ్చి అందు గోరోజనమును కలిపి మెత్తగానూరి కండ్లకు కాటుక పెట్టుకొనిన యెడల భూమిలోనున్న నిధి నిక్షేపములు సమస్త వస్తువులు కనిపించును.

3. "ఓం నమోభగవతే రుద్రాయ ఉమామహేశ్వరాయ శిలి శిలి ధూమలే నాగవేతాళిని స్వాహా" ఈ మంత్రమును పదివేలసార్లు జపించిన యెడల సిద్ధించును. తరువాత ఆవిరె చెట్టు యొక్క కర్ర పాదుకలను తొడుక్కొని పైన చెప్పబడిన నిధి దర్శనాంజనములలో ఏదో ఒక అంజనమును కండ్లకు కాటుకగా పెట్టుకొనిన యెడల భూమిలోనున్న నిధి నిక్షేపములు సులభముగ కనిపించును.

నిధి స్వీకరణ మంత్రము

మూలమంత్రము : "ఓం నమో విఘ్న వినాశాయ నిధి గ్రహణం కురు కురు స్వాహా"

విధానము : పై మంత్రమును పదివందల యెనిమిది సార్లు జరిపించిన యెడల సిద్ధించును. తరువాత దిరిసెనపు చెట్టు యొక్క పువ్వులు, కాయలు, ఆకులు, బెరడు వేరు ఈ వస్తువులను ముద్దగానూరి అందు ఆవనూనె, మణిశిలను, గంధకమును, వస, వాలికలిపి, చక్కగా మర్దించి ఆ ఔషధమును పై మంత్రముచే నూట ఎనిమిదిసార్లు అభిమంత్రించి నిధి వున్న స్థానములో పై ఔషధమును నిప్పులపై పొగ అనగా ధూపం వేసిన యెడల ఆ నిధిని రక్షించుచూ వున్న భూతములు రాక్షసులు, పన్నగములు, బేతాళుడు మొదలైన పిశాచములన్నియూ పారిపోవును. అప్పుడు సాధకుడు ఆ నిధి ద్రవ్యమును సులభముగా త్రవ్వి తీసికొని రావచ్చును.

నిధి గ్రహణ మంత్రము

మూలమంత్రము : "ఓం శిరసి శూలిని మహాయక్షిణి పుష్పదేవి మమ కృపాం కురు కురు ఫట్ స్వాహా"

విధానము : సాధకుడు స్నానము చేసి శుచియై పరిశుభ్రమైన

Scanned with OKEN Scanner

త్రములను ధరించి, నిధివున్న స్థలమునందు అర్ధరాత్రి సమయమున కూర్చుండి కాళికా దేవికి, ధూప, దీప, నైవేద్యములు యిచ్చి పూజించి పై మంత్రమును పదకొండు వందల ఎనిమిది సార్లు జపించి కాళికాదేవికి ఎనిమిది పుష్పాంజలులను సమర్పించవలెను. ఇట్లు వారము రోజులు ప్రతి రోజూ మంత్రము జపించిన యెడల ఆఖరు రోజున కాళికాదేవి ప్రత్యక్షమై సాధకునకు నిధికి తీసి యిచ్చును.

నిధి దర్శనాంజన సిద్ధి

మూలమంత్రము : "ఓం హ్రీం యక్షిణీ భామినీ రతిప్రియే స్వాహా"

విధానము : సాధకుడు మూడు రోజులు ఉపవాసముండి చంద్ర గ్రహణమునాడు పై మంత్రమును పట్టునుండి విడుపు వరకు జపించవలయును. ఇట్లు చేసిన యెడల యక్షిణీ ప్రత్యక్షమై నిధులను చూపించే అంజనమును యిచ్చును. సాధకుడు ఆ యంజనమును ఉపయోగించి నిధులను తెలుసుకొని తీసుకొనవచ్చును. సాధకునికి యక్షిణీ సర్వత్ర రక్షణగా వుండి కోర్కెలు నెరవేర్చుచుండును.

నిధి దర్శన మంత్రము

మూలమంత్రము : "ఓం గం గణపతయే నమః ఓం చాముండాయైనమః ఓం భూతం దర్శయ దర్శయ స్వాహా"

విధానము : సాధకుడు పై మంత్రమును రోజుకు వెయ్యి ఎనిమిదిసార్లు చొప్పున యిరవై ఒక్క రోజులు జపించిన సిద్ధించును. తరువాత పై మంత్రముచే నూట ఎనిమిదిసార్లు అభిమంత్రించబడిన దేవదాళీ పండ్లరసమును సాధకుడు తన కండ్లకు కాటుక పెట్టుకున్న యెడల భూమియందలి నిధులు కనిపించును. తరువాత ఆ నిధులను పై మంత్రముచే వెయ్యి ఎనిమిదిసార్లు అభిమంత్రించి త్రవ్వి తీసుకొనవచ్చును.

నిధి దర్శన మంత్రము

మూలమంత్రము : "ఓం నమో విఘ్నవినాశాయ నిధి దర్శనం కురు కురు స్వాహా"

విధానము : పై మంత్రమును వెయ్యా ఎనిమిదిసార్లు జపించిన యెడల సిద్ధించును. తరువాత దొరికిన చెట్టు యొక్క పంచాంగములు అనగా శాఖలు, వేళ్ళు, ఆకులు, పువ్వులు, గింజలు, గన్నేరు చెట్టు యొక్క పంచాంగములు, ఉమ్మెత్త గింజలు, నాభి, తెల్ల గురిగింజలు, గుడ్లగూబమాంసము, గంధకము, మణిశిల ఈ వస్తువులన్నియూ కలిపి నూరి ఆవనూనెతో కలిపి, మందాగ్నిపై పక్వం చేయవలయును. ఇట్లు సిద్ధము చేసిన తైలమును, నిధియున్నదని అనుమానముగానున్న స్థలమునందు నిప్పులపై పోసి ఆ స్థలమునందు పొగపెట్టవలయును. మరియూ పై మంత్రము ను పదివేలసార్లు జపించవలయును. ఇట్లు చేసిన యెడల ఆ నిధిని కాపలా కాయుచున్న రాక్షస, భూత, భేతాళ, దేవతా దైత్యనాగాది భూతములు పారిపోవును. అప్పుడు సాధకుడు నిధి ద్రవ్యమును సురక్షితముగా త్రవ్వి తీసుకొని సుఖంగా యింటికి రావచ్చును. ఈ యోగములు మంత్ర మహార్ణవ మను గ్రంథములోనివి.

ధనధాన్యములు అక్షయముగా నుండి వృద్ధి చెందుటకు తంత్రములు

1. పుబ్బా నక్షత్రమునాడు దానిమ్మ చెట్టుమీద నుండు బదనికను తీసుకొని వచ్చి ధూప, దీప నైవేద్యము లిచ్చి పూజించి నమస్కరించి తన ఇంటి సింహద్వారమునకు గాని వ్యాపారస్థలములో ద్వారమునకు గాని కట్టిన యెడల ధన వృద్ధి కలుగును. ధనము అక్షయముగా నుండును.

2. హస్త నక్షత్రమునాడు వావిలి చెట్టుమీద నుండు బదనికను తీసుకొని వచ్చి ధాన్యపు కొట్టునందుగాని లేదా ధాన్యము వ్యాపారము కొట్టుయందు గాని ధూప, దీప నైవేద్యము లిచ్చి పూజించి వుంచుకొనిన యెడల ఆచ్చట ధాన్యము అక్షయముగా నుండును.

3. భరణి నక్షత్రమునందు దర్భగడ్డి వేళ్లను తెచ్చి ఒక గుత్తిగాకట్టి ధూప దీప నైవేద్యము లిచ్చి పూజించి తన ఇంటి సింహద్వారమునకు కట్టినయెడల ఆ ఇంటియందు ధన ధాన్యములు అక్షయముగా నుండును.

4. రోహిణి నక్షత్రము నాడు మేడిచెట్టు మీద నుండు బదనికను తెచ్చి ధూప, దీప, నైవేద్యములిచ్చి పూజించి (ఓం నమో ధన దాయస్వాహా) అను మంత్రముచే పదకొండు సార్లు మంత్రించి తన గృహములో సింహ ద్వారమునకు గాని వ్యాపార స్థలములో గాని వుంచుకొనిన యెడల ధన ధాన్యములు వృద్ధి చెందును.

చేతబడులు పోగొట్టే మంత్రము

మూలమంత్రము : "ఓం నమో ఆదేశ్ గురుకా ఓమ్ అవర్ కప్ వికట్ భేష్ స్వయంభూపాల ప్రహ్లాదరాక్షై! సాతాళ్ రాక్షై! సాంపదేవి జంఘా రాక్షై! కాళిక మస్తకరాక్షై! మహాదేవీతో కోయీ యహ్ పిండ్ ప్రాణ్‌కో ఛేదేతో దేహోహో భూత ప్రేత డాకినీ శాకినీ గండమాలా తిజారి ఏక్ మహాయూహిమ్ కోసతేరే కోలియేక రాయేకోహాకప్ పేడ్ ఇష్ట్ హనుమంత్ కరేంగే! సబ్‌సాంచా ఫురో మంత్ర్ ఈశ్వరోవాచా"

విధానము : పై మంత్రమును నూట ఎనిమిదిసార్లు జపించిన యెడల సిద్ధించును. తరువాత పై మంత్రముచే ఏడుసార్లు అభిమంత్రించబడిన మంచినీళ్లను చేతబడితో బాధపడుచున్న వారికి యిచ్చి త్రాగించుచున్న యెడల సకలమైన చేతబడులున్నూ పటాపంచలగును.

పరప్రయోగ మర్దన యంత్రము

17	26	2	7
6	3	23	11
25	18	8	1
4	5	19	20

ఈ యంత్రమును కుంకుమ పువ్వు గోరోజనము కలిపి నూరిన పచ్చటి ద్రవమును ఒక పల్చని రాగి రేకుకు పట్టించి యంత్రము వ్రాసి, ధూప, దీప, నైవేద్యములు ఇచ్చి పూజించి ఈ యంత్రమును ఒక బంగారు లేక వెండి లేక రాగి తాయిజు నందుంచి కంఠమునందు ధరించిన యెడల ఈ యంత్రము ను ధరించిన వారికి దృష్టిదోషము తగలదు. శత్రువుల వలన చేయబడిన లేక చేయించబడిన మంత్ర యంత్ర తంత్ర ప్రయోగములు, చేతబడులు, అభిచారిక కృత్యములు బాధించజాలవు.

దయ్యములను వదిలించే ధూపము

నల్ల ఆవాలు, సాముకుబుసము, ఇంగువ, వేప ఆకులు వస ఉత్తరేణి ఆకులు, గుగ్గిలము ఈ వస్తువులన్నిటినీ, సమ భాగములుగా తీసుకొని చూర్ణమును నిప్పులపై పోసి పొగవేసిన యెడల దయ్యములు భూతములు వదలి పారిపోవును.

Scanned with OKEN Scanner

దయ్యములను వదలించే యంత్రము

371003		7137100
37700		77003700
37700	దేవదత్త	0 30 0

ఈ యంత్రమును, గోరోజనం, కుంకుమ పువ్వు, పచ్చకర్పూరం, కలిపి నూరిన రసంతో దానిమ్మపుల్ల కలము చే ఒక రావి ఆకుపైన వ్రాసి, ధూప, దీప, నైవేద్య ములు యిచ్చి పూజించి, ఈ యంత్రమును ఒక తావీజు నందు బెట్టి దయ్యము పట్టిన వారి మెడలో గుగ్గిలము పొగ వేసి కట్టిన యెడల సమస్త భూత, ప్రేత, పిశాచ, శాకినీ, ఢాకినీ దయ్యములు పారిపోవును.

దయ్యములను వదిలించే యంత్రము

16	3	6	9
5	10	15	4
11	8	1	14
2	13	12	7

ఈ యంత్రమును గోరోజనము కుంకుమ పువ్వు రసములో ఒక కాగితముపైగాని, భూర్జపత్రముపైన గాని వ్రాసి ధూప, దీప, నైవేద్యములు యిచ్చి దయ్యం పట్టిన వారికి చూపించి రాగి తావీజులో పెట్టి మెడలో కట్టిన యెడల దయ్యములు వదలిపోయి సుఖము కలుగును.

దయ్యములను వదలించే మంత్రము

మూలమంత్రము : "ఓం హీ కి క కీ క్ కుర్టురి అడంబరీ హంకార్ వకార్ ధః"

విధానము : పై మంత్రమును పదకొండు వందల ఎనిమిది సార్లు జపించిన యెడల సిద్ధించును. తరువాత ఆదివారము రోజున పై మంత్రము నుచ్చరించుచూ దయ్యము పట్టిన వారిపై చిన్న వేపమొక్కతో పదకొండుసార్లు దిగదుడిచిన యెడల దయ్యములు పారిపోవును.

భూత హరణ యంత్రము

	తం	
లం	దేవత్త కరము	హ్రా
	ఓం	

శుక్లపక్షములో ఆదివారమునాడు ఈ యంత్రమును గోరోజనం, కుంకుమపువ్వు రసములో ఒక భూర్జపత్రముపైగాని కాగితము పైన గాని, లేదా పలుచని రాగి రేకుపై గాని వ్రాసి ధూప నైవేద్యములు యిచ్చి పూజించి దయ్యము పట్టిన వారికి మెడలో కట్టిన యెడల భూత, ప్రేత, పిశాచ రాక్షస, బ్రహ్మ రాక్ష సాదులు నిస్సందేహముగా పారిపోవును. ఈ యంత్రమును దగ్గర వుంచుకున్న వారికి భూత, ప్రేత పిశాచాదులు సోక జాలవు.

పిశాచ భయహారిణీ యంత్రము

ఓం	హ్రీం	శ్రీం	క్లీం	క్లీం
లఘు హ	10	4	6హ	హ్రీం
వహ	2	7	11	హ్రాం
అ	8	9	3 కం	హ్రూం
హ	క్ష	వ్మః	లం	వం
అముకస్య				


శుక్లపక్షములో ఆదివారమునాడు, ఈ యంత్రములో 'అముకస్య' అనుచోట ఈ యంత్రమును ధరించే వారి పేరును చేర్చి ఈ యంత్రమును గోరోజనము కుంకుమ పువ్వు కలిపి నూరిన రసములో దానిమ్మపుల్ల కలముచే ఒక భూర్జపత్రము పైన వ్రాసి ధూప, దీప, నైవేద్యములు యిచ్చి పూజించి ఈ మంత్రమును ఒక బంగారు, వెండి లేక రాగి తాయెత్తు నందుంచి ఎవరి పేరుతో యంత్రము వ్రాయబడినదో వారు ఈ యంత్రమును పురుషులైన కుడిభుజము నకు, స్త్రీలైన యెడల ఎడమ భుజమునకు కట్టుకొన్న యెడల దయ్యములన్నా పిశాచములన్నా భయము లేకుండా పోవును. క్షుద్ర భూత, ప్రేతములు వారిదరికి చేరవు.

దయ్యములను వదిలించే మంత్రము

మూలమంత్రము : "ఓం రోం రోం ద్యాన్ షట్ లా అల భయిరీ హాంక్ రేట్ హాంకారాల్ బోల్ బోల్ కల్లు సాంచా"


విధానము : పై మంత్రమును పదకొండువందల ఎనిమిది సార్లు జపించిన యెడల సిద్ధించును. తరువాత యింగువను వెల్లుల్లి రసములో నూరి పై మంత్రముచే యిరవై ఒక్క సారి అభిమంత్రించి దయ్యము పట్టినవారి కండ్లకు కలికము పెట్టిన యెడల పట్టిన దయ్యము సారకునితో మాట్లాడును. దయ్యము వొదలిపారిపోవును.

శాకినీ, ఢాకినీ నివారణ యంత్రము



ఈ యంత్రములో 'సార్యనామ' అనుచోట ఈ యంత్రమును ధరించు వారి పేరును చేర్చి ఈ యంత్రమును పచ్చకర్పూరం గోరోజనం కలిపి నూరి రసమును పలచని రాగి రేకును పట్టించి యంత్రము వ్రాసి ధూప, దీప నైవేద్యములు యిచ్చి పూజించి రాగి తావీజునందు పెట్టి మెడలో గాని కుడిచేతి దండకు గాని కట్టిన యెడల భూత, ప్రేత పిశాచాదులు వొదలిపోవును.

దయ్యమును శిక్షించే యంత్రము



ఈ యంత్రమును గోరోజనం రసంచే దానిమ్మ పుల్లకలంతో ఒక కాగితము పైనగాని రాగి రేకుపైన గాని వ్రాసి. ఈ యంత్రమునకు సాంబ్రాణి పొగవేసి. దయ్యం పట్టినవారి ఇంట్లో దయ్యము పట్టిన వారి యెదుట ఈ యంత్రమును రోట్లో వేసి. రోకలితో దంచినయెడల ఆ దయ్యమునకు రోకలిపోటు పడిన ప్పుడల్లా తలపై దెబ్బలు తగులుచుండును. ఈ దెబ్బల బాధ పడలేక ఆ దయ్యము ఇల్లు విడిచి పారిపోవును.

Scanned with OKEN Scanner

...శక్తి వదలి పారిపోవును.

రాక్షసనాశన మంత్రము

మూలమంత్రము : "ఓం శ శాం శిం శీం శుం శూం శేం శైం శోం శౌం శం శః అముకం హుం"

విధానము : పై మంత్రమును పదకొండువందల ఎనిమిది సార్లు జపించిన యెడల సిద్ధించును. తరువాత పై మంత్రములో అముకం అనుచోట సాధ్యనామములను చేర్చి ఇరవై ఒక్కసారి అభిమంత్రింపబడిన మంచినీటిని భూతములు పట్టిన వారిచేత, పిచ్చివారిచేత త్రాగించిన యెడల భూత, ప్రేత, రాక్షస, పిచ్చి మొదలుగా గలవన్నియు పలాయంతలగును.

దయ్యము వదలిపోయే యంత్రము

ఊ	హ్రీం	2	7
6	3	క్రోం	శ్లీం
స్వ	య	8	1
తం	దం	సం	జం
కం	జ	న	త
4	5	టం	టం

ఈ యంత్రమును గోరోజనము రసముచే దానిమ్మ పుల్ల కలముతో ఒక కాగితము పైన వ్రాసి ధూప, దీప నైవేద్యములు యిచ్చి పూజించి దయ్యము పట్టినవారి మెడలో ఈ యంత్రమును కట్టిన యెడల ఎటువంటి దయ్యమైనను మూడు రోజులలో పారిపోవును.

భూత ప్రేత నాశక యంత్రము

97	78	1	27
2	46	62	16
54	5	86	91
8	89	65	58

ఈ యంత్రమును పెన్నేరు దుంప రసముచే దానిమ్మ పుల్ల కలముతో ఒక కాగితముపైన వ్రాసి లేదా రాగిరేకుపై వ్రాసి పెన్నేరు దుంపరసము పట్టించి ధూప, దీప, నైవేద్యములు యిచ్చి ఈ యంత్రమును ఇంటియందు గోడకు కొట్టిన యెడల ఆ ఇంటియందు ఏ విధమైన భయములు కలుగవు. మరియూ ఈ యంత్రమును శ్మశానము నందలి మట్టిచే ఒక రేకుపై వ్రాసి దయ్యము పట్టిన వారి శిరస్సుపై ఆ రేకులు రెండు నిముషముల సేపుంచి తరువాత ఆ యంత్రపు రేకును తీసికెళ్ళి ఊరవెలుపల పారవేసిన యెడల దయ్యములు వదలిపోవును.

భూతనాశన మంత్రములు

మొదటి మంత్రము : ఓం నమో కాళికపాళి దహ దహ స్వాహా.

విధానము : పై మంత్రమును పదకొండు వందల నిమిది సార్లు జపించిన యెడల సిద్ధించును. తరువాత పై మంత్రముల చేత నూట ఎనిమిదిసార్లు అభిమంత్రించబడిన నీళ్ళను దయ్యములు పట్టినవారిపై చల్లిన యెడల భూత, ప్రేత, పిశాచ, యక్ష, రాక్షస, గాలి దయ్యములు వెంటనే విడచిపోవును.

రెండవ మంత్రము : "ఓం నమో నారసింహాస్త్ర ఘోర భస్మయోగినీ బంధ ఢాకినీ బంధ చౌరాసి దోషబంధ అష్టోత్తర శతవ్యాధీ బంధ భేదీ భేదీ భేదీ మారే మారే సాఫే సాఫే జ్వల జ్వల ప్రజ్వల ప్రజ్వల నారసింహ వీర్ కీ శక్తి ఫురో"

విధానము : పై మంత్రమును నూట ఎనిమిదిసార్లు పఠించి దయ్యము పట్టిన వారిపై రెండుసార్లు పూదిన యెడల దయ్యము వదలి .పోవును.

శవమును బ్రతికించు తంత్రము

చెట్టునుంచి కిందపడకుండా ఊడుగ గింజలను కోసి తీసుకువచ్చి నేలను పెట్టకుండా నీడను ఆరించి మహామృత్యుంజయ మంత్రముచే వెయ్యి ఎనిమిదిసార్లు అభిమంత్రించి ఆ గింజల నుండి నూనె తీయవలెను.

మహామృత్యుంజయ మంత్రము : "ఓం హౌం ఓం జూం సః భూర్భువః స్వః త్ర్యంబకం యజామహే సుగంధి పుష్టి వర్ధనమ్! ఉర్వారు కమివబంధనాత్ మృత్యోర్ముక్షీయ మామృతాత్ భూర్భువః స్వరోం జూం సః హౌం ఓం" తరువాత పై విధముగా తీయబడిన ఊడుగ నూనెలో నుంచి ఒక చుక్కను తీసి పై మృత్యుంజయ మంత్రముచే మూడుసార్లు అభిమంత్రించి ఆ ఊడుగనూనె బొట్టును చచ్చిన శవము నోట్లో వేసిన ఒక జాము సేపటికి ఆ శవము బ్రతుకును (ఊడుగ గింజల నుండి నూనెను పాతాళ యంత్రము ద్వారా తీయవచ్చును)

పంచదశీ వశీకరణాంజనము

బుధవారమునాడు ఒక తెల్లటి గుడ్డపైన పంచదశీ యంత్రమును నాగకేసరములు, గోరోజనము కలిపి నూరిన రసముచే దర్భపుల్ల కలముతో వ్రాసి, ఆ గుడ్డను వత్తివలె చుట్టి, ఆవనూనె యందు నైచి. దీపము వెలిగించి ఆ దీపపు పొగను శ్మశానమునందు దొరికే ఒక నరకపాలమునకు కాటుకబట్టి ఆ కాటుకను "ఓం హ్రాం శ్రీం శ్లీం చాముండాదేవీ స్వాహా" అను మంత్రముచే నూట ఎనిమిది సార్లు అభిమంత్రించి సాధకుడు తన కండ్లకు అంజనము వేసుకొన్న యెడల స్త్రీ పురుషాది సర్వజనులు వశ్యులగుదురు.

పంచదశీ యంత్ర విధానము

8	1	6
3	5	7
4	9	2

ఈ పంచదశీ యంత్రము మహా ప్రభావము కలది, కలియుగమునందు తక్కిన యంత్రములన్నియు శివునిచే కీలితములై యున్నవి. పంచదశీ యంత్రము కీలితము కాలేదు గనుక శీఘ్ర ఫలదాయకమైనది అని యీశ్వరుడు పార్వతితో జెప్పెను. ఈ యంత్రము దేవతలకు పంచదశీ యంత్రమును పయోగించు విధానము శాస్త్ర పద్ధతి ననుసరించి విపులముగా ఈదిగువ వ్రాయబడినది.

మొదటి మంత్రము : "ఓం హ్రీం శ్రీం శ్లీం చాముండాదేవి స్వాహా"

పై మంత్ర ప్రభావము వలన సర్వజన వశీకరణము గల్గును. కఠిన వ్యాధులు నయమగును. గర్భిణీ స్త్రీలు సుఖముగా ప్రసవింతెరదు. పోయిన వస్తువులు దొరుకును. దేశాంతరము పోయిన వారు తిరిగి ఇంటికి వచ్చెదురు. కారాగారాది బంధములు తొలగిపోవును. శుభ కార్య ప్రాప్తి కొరకు ఈ యంత్రమును శుక్ల పక్షమునందు మంచి వారము నందు అనగా సోమ, బుధ, గురు, శుక్రవారముల యందు వ్రాయుట మొదలు పెట్టవలయును. శత్రునాశనము మొదలైన అశుభకార్యముల కొరకు కృష్ణపక్షమునందు మంగళ, శనివారముల యందు మొదలు పెట్టవలెను. ఈ యంత్రమును బ్రహ్మచర్య వ్రతమును పాటించుచూ వ్రాయుచుండవలెను. బియ్యము, పెసర పప్పు కలిపి వండిన అన్నము మాత్రము తినవలెను.

పంచదశీ యంత్ర లేఖన కల్పము : కుంకుమ పువ్వు మంచి గంధము, అగరు, పచ్చకర్పూరము, కస్తూరి ఈ వస్తువు లన్నిటిని కలిపి కొంచెము నీళ్ళుపోసి నూరి యంత్రం వ్రాయుటకు సిరాగా ఉపయోగించవలెను.

ఈ యంత్రమును వ్రాసే కలము : సర్వకార్యసిద్ధికి సన్న జాజికలము, ఆకర్ష ప్రయోగములకు వేరేడు పుల్ల కలము, స్తంభన కర్మలకు మర్రివూడ కలము, వశీకరణములకు దర్భపుల్ల కలము.

Scanned with OKEN Scanner

శుభకార్యముల సాధనకొరకు బంగారు లేక వెండితో చేయబడిన కలమును ఉపయోగించవలెను.

రెండవ మంత్రము : "ఓం హ్రీం క్లీం సారస్వస్వర్యావన నాగకుల సేవనాయ స్వాహా"

పంచదశీయంత్ర, మంత్రసిద్ధి విధానము : ఒక అంగుళము పొడవు ఒక అంగుళము వెడల్పుగల తెల్లకాగితముపైన ఈ పంచదశీ యంత్రమును పైన చెప్పబడిన పంచదశీ యంత్ర లేఖన కల్కముచే సన్నజాజి పుల్లకలముతో వ్రాసి ఈ పంచదశీయంత్రమునందు మధ్యగడిలోవున్న "5" అంకెను తదేకదృష్టితో చూచుచు పంచదశీ యంత్రమునకు మూలమంత్రము లైనట్టి పైనుదహరించబడిన మొదటి లేక రెండవ మంత్రమును నిశ్చలమైన మనస్సుతో ఒకసారి జపించి ఈ పంచదశీ యంత్రమును కొంచెము గోధుమ పిండితో కలిపి గోళీవలె చేసి నదియందుగాని, కాలవయందుగాని చేపలకు వేయవలెను. ఈ విధముగా ఒక లక్షా యిరవై అయిదు వేల యంత్రములను గోధుమపిండి గోళీలలో కలిపి చేపలకు వేసినయెడల సమంత్ర పంచదశీ యంత్రసిద్ధి కలుగును. లక్ష సంఖ్యాకములయిన యంత్రము లన్నియూ ఒకనాడే వ్రాయనక్కర లేదు. రోజుకు నూట ఎనిమిదిగాని, వెయ్యిన్నూట ఎనిమిదిగాని, పదకొండు వేల నూట ఎనిమిదిగాని, ఒక నియమము ఏర్పరచుకొని చేయుచు ఆ నియమము తప్పకుండా లక్షా యిరవై అయిదువేల యంత్రములు పూర్తియగు వరకు కార్యదీక్ష కలిగి వుండవలెను.

సంపూర్ణ సిద్ధి పొందు వరకూ దీక్ష పూనలేనివారు తమ తమ మనోరథ సిద్ధుల కొరకు ఈ దిగువ నుదహరింపబడిన ప్రకారము, సిద్ధి జేసికొనవచ్చును.

ధన ప్రాప్తికి 2000 యంత్రములు వ్రాయవలెను
వ్యాధి నివారణకు 6000 యంత్రములు "
వశీకరణమునకు 3000 యంత్రములు "
పరమేశ్వర ప్రసన్నమునకు 4000 యంత్రములు "
దేవతా ప్రసన్నమునకు 5000 యంత్రములు "
తిండి, బట్ట లోటు లేకుండుటకు 4000 యంత్రములు "
ప్రవాసి ఇంటికి తిరిగి వచ్చుటకు 2000 యంత్రములు "
వంధ్యా స్త్రీకి సంతాన ప్రాప్తి కొరకు 5000 యంత్రములు "
మనోభీష్ట సిద్ధి కొరకు 15000 యంత్రములు "
పొలము బాగా పండుటకు 2000 యంత్రములు "
స్నేహితులు కలుసుకొనుటకు 2000 యంత్రములు "
మంత్రసిద్ధి కొరకు 3000 యంత్రములు "
దయ్యములను వదలించుటకు 2000 యంత్రములు "
పోయిన వస్తువు దొరుకుటకు 5000 యంత్రములు "
శత్రువశీకరణమునకు 2000 యంత్రములు "
కారాగార విమోచనమునకు 6000 యంత్రములు "
విషము హరించుటకు 2500యంత్రములు "
సరస్వతీ ప్రసన్నమునకు 1000 యంత్రములు "
శత్రుత్వమును పోగొట్టుటకు 2000 యంత్రములు "
ఔషధ సిద్ధి కొరకు 1000 యంత్రములు "
తృతీయజ్వరహరానికి 6000 యంత్రములు "
సుఖములు కలుగుటకు 2000 యంత్రములు "
సభా సమ్మోహనమునకు 2000 యంత్రములు "
అధికారి వశీకరణమునకు 4000 యంత్రములు "

శత్రునాశన విధి : పదిహేను జిల్లేడాకులు తెచ్చి, ఒక్కొక్క ఆకుపైన ఒక్కొక్క పంచదశీ యంత్రమును వ్రాసి, యంత్రము క్రింద శత్రువుయొక్క పేరును వ్రాసి, ఈ జిల్లేడాకులను నిప్పులలో వేయవలెను. ఇట్లు పదిహేను రోజుల చేసిన యెడల శత్రునాశనమగును. జిల్లేడాకులపై యినుప గంటముతో వ్రాయవలెను. సాధకుడు దక్షిణ ముఖముగా కూర్చుండి వ్రాయవలెను.

పంచదశీ ఆకర్షణ విధి

గురువారమునాడు పంచదశీ యంత్రమును పసుపు, గోరోజనము, నెయ్యి కలిపిన కల్కముచే నేరేడు పుల్ల కలముతో ఒక కాగితముపైన వ్రాసి యంత్రము క్రింద సాధకుడు తాను ఆకర్షించ దలచిన వారియొక్క పేరును వ్రాసి ఈ మంత్రమునకు ధూప, దీప నైవేద్యములు యిచ్చి ఈ యంత్రమును సాధకుడు తాను కూర్చొనే ఆసనము క్రింద పెట్టి వుంచిన ఎవరి పేరుతో యంత్రము వ్రాయబడినదో వారు ఆకర్షింపబడి సాధకుని దగ్గరకు వత్తురు.

స్త్రీ ఆకర్షణ విధి : శుక్రవారము నాడు ఈ పంచదశీ యంత్రమును పచ్చకర్పూరము, పస, చెంగల్వకోష్టు, తేనె కలిపి నూరిన కల్కముచే నేరేడు పుల్లకలముతో ఒక కాగితముపైన వ్రాసి ఈ యంత్రమునకు ధూప, దీప నైవేద్యములు యిచ్చి పూజించి ఈ యంత్రమును ఏ స్త్రీకి చూపించిన ఆ స్త్రీ ఆకర్షింపబడి ధన, ప్రాణములతో సహా సాధకుని అనుసరించి వచ్చును.

కృష్ణపక్ష చతుర్దశినాడు ఈ పంచదశీ యంత్రమును మర్రిపాల కలముతో వ్రాయుట మొదలు పెట్టిన సాధకునకు ధర్మార్థ కామమోక్షములు సిద్ధించును.

తూకమును పెంచే మంత్రము

మూలమంత్రము : ఓం హ్రీం శ్రీం క్లీం ఐం లక్ష్మ్యై స్వాహా.

విధానము : సాధకుడు పై మంత్రమును ప్రతిరోజూ వెయ్యా ఎనిమిదిసార్లు చొప్పున 21 రోజులు జపించిన యెడల సిద్ధించును. తరువాత అమ్మకమునకు తెచ్చిన ఏ వస్తువుపైనా పై మంత్రముచే నూట ఎనిమిదిసార్లు మంత్రించివుంచి అమ్మకము చేసిన యెడల బరువు అధికమై వెల హెచ్చు వచ్చును.

తూకమును పెంచే మంత్రము

మూలమంత్రము : "ఓం శ్రీం హ్రీం క్లీం ఓం హ్రీం శ్రీం క్లీం ఓం లక్ష్మ్యై స్వాహా"

విధానము : ఈ మంత్రమును రోజుకు పదకొండువందల ఎనిమిదిసార్లు చొప్పున పదకొండు రోజులు జపించిన యెడల సిద్ధించును. తరువాత పై మంత్రముచేత ఒక నూలు త్రాడును పదకొండుసార్లు మంత్రించి వ్యాపారమునందు విక్రయించే వస్తువులకు కట్టి ఒక రాత్రి నిలవయుంచి మరునాడు తూచిన యెడల బరువు అధికమై వ్యాపారమునందు అధిక లాభము వచ్చును.

విక్రయవృద్ధిని కలిగించే యంత్రము

73	80	2	7
75	3	79	77
79	74	8	1
4	75	5	75

ఈ యంత్రమును దీపావళినాటి రాత్రి ఒక పలచని రాగిరేకుపై వ్రాసి ధూప దీప నైవేద్యములు ఇచ్చి పూజించి వ్యాపారస్థలము యొక్క సింహ ద్వారమునకు కట్టిన యెడల ప్రతిరోజూ వ్యాపారము వృద్ధి కలిగి లాభము అధికముగా వచ్చుచుండును.

Scanned with OKEN Scanner

వ్యాపార వృద్ధిని కలిగించే యంత్రము

57	57	22	7
6	3	57	53
64	57	8	1
4	5	55	1

ఈ యంత్రమును వెండి రాగి రేకుపై వ్రాసి కస్తూరి, పచ్చ కర్పూరము, కుంకుమ పువ్వు కలిపిన రసముపట్టించి ఆ యంత్రమును వ్యాపార సంస్థల యొక్క ద్వారముపైన కట్టి వుంచిన యెడల వ్యాపారాభివృద్ధి లాభములు కలుగుచుండును.

వ్యవహారిక జ్ఞానాభివృద్ధిని కలిగించే యంత్రము

50	57	2	7
6	3	54	53
64	57	8	1
4	5	51	55

ఈ యంత్రమును గోరోజనము, పచ్చకర్పూరము, కస్తూరి కలిపి నూరి కల్కమును రాగి రేకుపై పట్టించి ఈ యంత్రమును వ్రాసి ధూప, దీప నైవేద్యములను ఇచ్చి పూజించి నమస్కరించి తన యింటియొక్క సింహద్వారమునకు కట్టినయెడల వ్యవహారము నందు జయము కలుగును. వ్యవహారజ్ఞానము అభివృద్ధి చెందును. సర్వత్ర లాభప్రదముగా నుండును.

ఆవులు, గేదెలు అధికముగా పాలు ఇచ్చే యంత్రము

22	35	2	7
6	3	32	31
34	29	8	1
4	5	30	33


ఈ యంత్రమును మంచి గంధముతో కాగితముపైన గాని లేక వెండి రాగిరేకుపైన గాని వ్రాసి ఆవులు, గేదెలు, మేకలు పాలిచ్చే వాని మెడలో కట్టి మేడి ఆకులు పారేసిన యెడల అధికముగా పాలు యిచ్చును. దృష్టి దోషము మొదలగు దోషములు తొలగును.

2వ యంత్రము

69	36	8	8
9	30	16	20
87	72	88	1
9	8	97	48

ఈ యంత్రమును గోరోజనము నెయ్యియందు కలిపిన రసముతో దానిమ్మ పుల్ల కలముచే కాగితముపైన గాని లేక వెండి రాగి రేకుపై గాని వ్రాసి ధూప, దీప నైవేద్యములు ఇచ్చి నమస్కరించి ఆవులు, గేదెలు, మేకలు పాలిచ్చే వాటి మెడలో కట్టిన యెడల దృష్టి దోషములు తొలగును. అధికముగా పాలిచ్చుచుండును.

వాణిజ్య వశీకరణ యంత్రము



ఈ యంత్రములో 'అముకస్య' అనుచోట వ్యాపారము వృద్ధిగా పొందవలసిన వ్యక్తి యొక్క పేరువ్రాసి ఈ యంత్రమును సాధకుడు గోరోజనమునందు తన రక్తమును కలిపి ఆ కల్కముచే దానిమ్మ పుల్ల కలముతో ఈ యంత్రమును ఒక కాగితముపై గాని భూర్జ పత్రముపై గాని వ్రాసి ధూప దీప నైవేద్యములు యిచ్చి పూజించి తన కొట్టునందు ఒకమూల భద్రముగావుంచి సాధకుడు ప్రతి నిత్యము ఈ యంత్రమును పూజించుచూ "ఓం ఆకర్షయస్వాహా" అను మంత్రమును పదకొండువందల ఎనిమిది సార్లు జపించుచున్న యెడల సర్వజనులు ఆకర్షితులై వ్యాపారమునందు అభివృద్ధి. అధిక లాభము కలుగుచుండును.

పంటవృద్ధి సస్యవృద్ధి కలిగించు యంత్రము

92	99	2	8
7	0	95	95
36	93	9	1
4	6	94	9

ఈ యంత్రమును గోరోజనం, కుంకుమపువ్వు కలిపి నూరిన రసమును వెండి రాగిరేకుపై పట్టించి యంత్రము వ్రాసి ధూపదీప నైవేద్యంను యిచ్చి పూజించి ఆ యంత్రమును పండ్ల తోటలు కూరగాయల తోటల యందు పాతి పెట్టిన యెడల పండ్లు కూరగాయలు అధికముగా పండుచుండును.

2వ యంత్రము

2	20	2	8
7	3	84	23
26	81	9	1
4	6	22	25

ఈ యంత్రము గోరోజనము కస్తూరి పచ్చ కర్పూరము కలిపి నూరిన కల్కమును వెండి రాగి రేకుపై పట్టించి యంత్రము వ్రాసి ధూప దీప నైవేద్యములు యిచ్చి పూజించి ఈ యంత్రమును పంట చేలయందు గాని పండ్ల కూరగాయల తోటల యందుగాని పాతి పెట్టిన యెడల పంటలు అధికముగా పండుచుండును.

దృష్టిదోష నివారణ యంత్రము

4	1	60	1
33	9	49	9
81	82	37	25
71	98	25	46

ఈ యంత్రమును గోరోజనము కుంకుమ పువ్వు కలిపి నూరిన రసం వెండి లేక రాగి రేకుపైన యంత్రము ను గంధముతో గీసి ఆ యంత్రమును తావీజునందు పెట్టి చంటి పిల్లల మెడలో కట్టి వుంచిన యెడల ఆ పిల్లలకు దృష్టి దోషము తగలకుండా వుండును. పిల్లలు ఆరోగ్యముగా నుందురు.

Scanned with OKEN Scanner

2వ యంత్రము

72	81	33	42
89	82	9	11
25	37	49	50
45	27	9	1

ఈ యంత్రమును గోరోజనము కుంకుమ పువ్వు కలిపి నూరిన రసమును ఒక పలచని రాగిరేకుపై పట్టించి ఈ యంత్రమును గంటము తో గీసి దూప దీప నైవేద్యములు యిచ్చి పూజించి ఒక రాగి తావీజునందు పెట్టి చంటి పిల్లల మెడలో కట్టి వుంచిన యెడల ఆ పిల్లలు ఆరోగ్యముగా నుండెదరు. దృష్టి దోషము తగలకుండా రక్షించును.

బాల రోగముల నుండి రక్షించు యంత్రము

7	3	80	10
76	6	2	8
32	77	9	1
4	6	82	81

ఈ యంత్రమును ఒక పలచని రాగిరేకుపై వ్రాసి దానిపై గోరోజనము కుంకుమ పువ్వు పట్టించి ధూప దీప నైవేద్యములు యిచ్చి పూజించి రాగి తావీజు నందు పెట్టి పిల్లల మెడలో కట్టి వుంచిన యెడల చంటి పిల్లలకు వచ్చే రోగములు రాకుండా రక్షణగా వుండును. దృష్టిదోషములు తగలవు.

2వ యంత్రము

77	84	2	8
70	2	80	81
73	68	9	1
4	6	78	93

ఈ యంత్రమును ముక్కోణా కారముగా నున్న ఒక రాగి రేకుపై చెక్కించి దూప దీప నైవేద్యములు యిచ్చి పూజించి చంటి పిల్లల మెడలో కట్టి వుంచిన యెడల ఆ పిల్లలకు దృష్టి దోషములు తగులవు. బాలవ్యాధులు రావు. గ్రహబాధలు సంభవించవు. సర్వత్ర పిల్లలు ఆరోగ్యముగా నుండెదరు.

బాలవ్యాధి నివారణకు యంత్రము

33	32	27
33	66	37
37	46	67

ఈ యంత్రమును గోరోజనము రసముచే దానిమ్మపుల్ల కలముతో ఒక దళసరి కాగితముపైన వ్రాసి ఈ యంత్రమునకు దూప దీప నైవేద్యములు యిచ్చి పూజించి ఆ కాగితమును ఒక రాగి తావీజునందు పెట్టి బాల బాలికల మెడలో ధరింప చేసిన యెడల పిల్లలకు వచ్చు సమస్త వ్యాధులు నివారింప బడును. ఎల్లప్పుడూ ఆరోగ్యముగా పిల్లలు అభివృద్ధి చెందెదరు.

సర్వరోగ నివారణ యంత్రము

మ	పూ	వ	ర
7	189	1002	
	4	82	
81	1002	117	5

ఈ యంత్రమును గోరోజనము కుంకుమ పువ్వు కలిపి నూరిన రసములో ఒక కాగితం పైనగాని భూర్జపత్రము పైనగాని వ్రాసి గుగ్గిలము ధూపము వేసి కొబ్బరి కాయకొట్టి ఈ యంత్రమును ఒక రాగి తావీజునందు పెట్టి రోగియొక్క మెడలో కట్టి, తరువాత పిల్లలకు మిఠాయి పంచి పెట్టిన యెడల ఈ యంత్రమును ధరించిన వారి యొక్క సర్వవ్యాధులు హరించి పోవును.

2వ యంత్రము

82	89	8	7
63	3	56	55
58	63	8	1
4	5	84	87
రోగిపేరు			

ఈ యంత్రమును మఖా నక్షత్రము రోజున పాత చెప్పు పైన వ్రాసి యంత్రము క్రింద రోగి యొక్క పేరు వ్రాసి రోగికి దిగదుడిచి భూమిలో పాతిపెట్టిన యెడల ఆరోగి యొక్క రోగము తగ్గిపోయి ఆరోగ్యము కలుగును.

3వ రోగ నాశన యంత్రము

రం	79	5	2002
వం	1001	82	11
పూం	199	4	1003
గం	7	198	81

ఈ యంత్రమును పలచని రాగిరేకుపై వ్రాసి కస్తూరి కుంకుమపువ్వు గోరోజనం నూరి యంత్రమునకు పట్టించి దూప, దీప నైవేద్యములు యిచ్చి రాగి తావీజునందు పెట్టి రోగికి కంఠము నందు కట్టిన యెడల రోగము ఎంత మొండిదైనను తగ్గి ఆరోగ్యం కలుగును.

4వ యంత్రము

ఈ యంత్రమును పలచని రాగి రేకుపై వ్రాసి కుంకుమ పువ్వు గోరోజనము కలిపి నూరిన కల్కమును పట్టించి, చంద్ర కర్ర కాల్చిన బొగ్గులు నిప్పుచేసి ఆ నిప్పుపై యంత్రమును వెచ్చచేసి రాగి తావీజులో పెట్టి రోగి కంఠము నకు కట్టిన యెడల సర్వ రోగములు శాంతించి ఆరోగ్యము కలుగును.

78	20	95	7
12	92	6	90
87	13	96	4
23	75	3	99


5వ యంత్రము

14	31	2	8
20	3	15	14
1	15	16	19
44	6	9	19

ఈ యంత్రమును పలచని రాగి రేకుపై వ్రాసి కుంకుమ పువ్వు, పచ్చ కర్పూరము, గోరోజనము కలిపి నూరిన కల్కమును పట్టించి దూప దీప నైవేద్యములు యిచ్చి పూజించి రాగి తావీజునందు పెట్టి రోగి కుడి చేతికి కట్టిన యెడల యెంతటి రోగమైనా శాంతించి ఆరోగ్యము కలుగును.

Scanned with OKEN Scanner

శ్రీ ఉచ్ఛిష్టచాండాలి మాతంగేశ్వరి యంత్రము



Scanned with OKEN Scanner

జగద్వశీకరణ యంత్రము

ఊం	వం	జెం	హ్రీం	డం	
డం	హ్రీం	ఊం	డం		
వం	డం	జగత్	వం	డం	హ్రీం

ఈ యంత్రమును పచ్చ కర్పూరము, కస్తూరి, మంచిగంధం, గోరోజనం కలిపి నూరిన ద్రవ్యముతే సన్నజాజి పుల్లకలంతో ఒక కాగితముపై గాని, భూర్జపత్రముపై నగాని వ్రాసి ఈ యంత్రమును వరుసగా మూడు రోజులు ధూప దీప నైవేద్యములు యిచ్చి పూజించి ఈ యంత్రమును ఒక బంగారు లేక వెండి లేక రాగి తావీజునందుంచి సాధకుడు తన కుడిచేతికి ఈ తావీజును కట్టుకొన్న యెడల స్త్రీ పురుషాది బాల గోపాలము సర్వజనులు సాధకునకు వశ్యులయ్యెదరు.

సర్వరక్షాకర యంత్రము

అ	ఆ	ఇ	ఈ
ఉ	ఊ	ఋ	ౠ
ఎ	ఏ	ఐ	ఒ
ఓ	ఔ	అం	అః

ఈ యంత్రమును కస్తూరి, మంచిగంధము, పచ్చకర్పూరము కలిపి నూరిన రసముతే దానిమ్మ పుల్ల కలముతో ఒక కాగితము పైనగాని లేక ఒక భూర్జ పత్రము పైనగాని, వ్రాసి ఈ యంత్రమునకు ధూప దీప చందన అక్షత నైవేద్యములు యిచ్చి పువ్వులచే పూజించి నలుగురు బ్రాహ్మణులకు భోజనము పెట్టి పురుషుడైన కుడిచేతికి, స్త్రీయైన కంఠమునందును ఈ సర్వరక్షాకర యంత్రమును ధరించిన యెడల మనస్సు ప్రసన్నముగా నుండును. భాగ్యము, అభివృద్ధి చెందును. ఎటువంటి భయములైననూ తీరిపోవును. మరియూ నిరంతరమూ ఈ యంత్రధారణ వలన అష్టసిద్ధులు కూడా లభించును.

ప్రేమవర్ధనీ యంత్రము

11	8	11	4
2	13	12	7
16	3	6	9
5	10	15	4
సాధ్యనామ			

ఈ యంత్రములో 'సాధ్యనామ' అనుచోట తాను ప్రేమించిన కన్యయయొక్క పేరును జేర్చి ఈ యంత్రమును చందనము, కర్పూరము, నాగ కేసరాలు, కురువేరు తుంగ దుంపలు, దేవదారు, గోరోజనము, కుంకుమపువ్వు అను ద్రవ్యములు సమ భాగములుగా కలిపి నూరిన అష్టగంధముతో నిమ్మ పుల్ల కలముతే అరటి ఆకుపైన వ్రాసి, ధూప దీప నైవేద్యములు యిచ్చి ఆ యంత్రమును వత్తివలె జుట్టి నేతి దీపమునందు వేసి, ఆ దీపమును తాను ప్రేమించిన కన్యయొక్క యింటివైపు ముఖముగా వుండేటట్లుగా పెట్టిన యెడల యెవరి పేరుతో యంత్రము వ్రాయబడినదో ఆ కన్యకు సాధకునియందు ప్రేమఉత్పన్నమై వారము రోజులలో ఆకర్షింపబడి సాధకుని దగ్గరకు వచ్చును. ఆ కన్య సాధకుని దగ్గరకు వచ్చు పర్యంతము నేతి దీపము వెలుగుచునే యుండవలెను.

మనస్సులో కోర్కె నెరవేర్చు యంత్రము

29	36	2	8
7	3	33	22
25	30	9	1
4	6	31	34

ఈ యంత్రమును పలచని రాగి రేకుపై వ్రాసి దానిపై జిల్లేడు ఆకుల రసమును పట్టించి ధూప దీప నైవేద్యములు యిచ్చి పూజించి ఒక తోటలోగాని పూల వనములోగాని పాతి పెట్టిన యెడల సాధకుని కోర్కె నెరవేరును.

2వయంత్రము

ం	ం	ం	ం
ం	ం	రర	10
ం	ం	రహిత	ం
ం	ం	రరా	ం

ఈ యంత్రమును భూమిపై రోజూ వెయ్యి ఎనిమిదిసార్లు చొప్పున దానిమ్మ పుల్లతో వ్రాయవలెను. ఈ విధముగా యిరవై ఒక్క రోజులు వ్రాసి ప్రతిరోజూ పార్వతీదేవిని గాని లక్ష్మీదేవిని గాని ఆలయమునకు వెళ్ళి ఆ దేవిని పూజించిన యెడల తలచిన కార్యము నిర్విఘ్నముగా జయప్రదముగా నెరవేరును.

సర్వకార్యసిద్ధి యంత్రము

8	15	2	7
6	3	12	11
14	9	8	1
4	5	10	13
కార్యసిద్ధి			

ఈ యంత్రమును ఒక కాగితము పైన పసుపుతో వ్రాసి యంత్రము క్రింద కార్యసిద్ధి అనుచోట తన మనోరథమును వ్రాసి యంత్రమును వత్తివలె జుట్టి గురువారము నాడు వెలిగించవలెను. ఇట్లు ఏడుగురు వారములు ఏడు యంత్రములను వెలిగించవలెను. "ఓం హ్రీం హ్రాం సః" అను మంత్రమును రోజుకు వెయ్యొనూట ఎనిమిదిసార్లు చొప్పున పసుపు కొమ్ముల మాలతో జపించుచుండవలయును. ఇట్లు పదకొండు రోజులు జపించిన యెడల మంత్రము క్రింద వ్రాసిన కార్యము నిశ్చయముగా సిద్ధించును.

సన్మానలాభ యంత్రము

42	50	2	7
0	20	47	46
49	44	8	1
4	5	45	48

ఈ యంత్రమును పచ్చ కర్పూరము, కస్తూరి కలిపి నూరిన రసముతే దానిమ్మ పుల్ల కలముతో ఒక కాగితము పైన వ్రాసి ధూప, దీప నైవేద్యములు యిచ్చి పూజించి ఈ యంత్రమును జేబునందుంచుకొని ఎచ్చటకు వెళ్ళినను సాధకునకు అచ్చట సన్మానములు, గౌరవము కలుగుచుండును.

సర్వకార్య సిద్ధి యంత్రము

13	20	2	8
7	3	47	16
19	14	18	1
4	6	66	18

ఈ యంత్రమును వెదురుపుల్ల కలముతో భూమిపై ప్రతి రోజూ ఒక వెయ్యి ఎనిమిది సార్లు చొప్పున వరుసగా నలభై రోజులు వ్రాసిన యెడల సాధకుని సర్వ కార్యములు జయప్రదముగా సిద్ధించును.

Scanned with OKEN Scanner

2వ యంత్రము–మనస్సులో కోర్కెలు నెరవేరుటకు

0	2	5	7
6	3	2	3
4	8	1	1
4	6	66	18

ఈ యంత్రమును రావిచెట్టు క్రింద కూర్చొనిసీసపు కడ్డీతో భూమిపైన పదకొండువందల ఎనిమిది సార్లు చొప్పున పదకొండు రోజులు వ్రాసిన యెడల మనస్సులో కోర్కెలు సిద్ధించును.

మనోవాంఛాసిద్ధి యంత్రము

8	15	2	8
7	2	12	11
14	9	0	1
4	6	10	13

ఈ యంత్రమును గరికె మొక్కచే భూమిపై ప్రతి రోజూ వెయ్యి ఎనిమిదిసార్లు చొప్పున నలభై రోజులు వ్రాసిన యెడల సాధకుని సర్వ కోర్కెలు జయప్రదముగా నెరవేరును.

కార్యసిద్ధి యంత్రము

ద్రం	ద్రం	ద్రం	ద్రం
ద్రం	ద్రం	ద్రం	ద్రం
సం	సం	సం	సం
అం	అం	అం	అం

సాధకుడు స్నానము చేసి శుభ్రమైన వస్త్రములను ధరించి, ఈ యంత్రమును నలభై రోజులలోపల ఒక లక్షా యిరువది ఐదువేల సార్లు భూమిపై వ్రాయుట పూర్తి చేసిన యెడల సాధకుడు తలచిన కార్యములన్నియూ వెంటనే సిద్ధించును.

పుత్రరక్షాకర యంత్రము

49	46	3	8
36	3	46	45
48	43	8	7
4	5	44	47

ఈ యంత్రమును శుక్ల పక్షములో ఆదివారమునాడు కుంకుమపువ్వు, కస్తూరి కలిపి నూరిన రసముతో దానిమ్మ పుల్లకలముచే ఒక భూర్జపత్రం పై నగాని కాగితముపై నగాని వ్రాసి సిందూరము తులసీదళముచే పూజించి ఈ యంత్రమును ఒక తావీజునందు పెట్టి ఒక గర్భిణీ స్త్రీ యొక్క నడుముకు కట్టిన యెడల దీర్ఘాయుర్దాయము గల పుత్రుడు జన్మించును. అయిదు శేర్ల గోధుమ పిండిని రొట్టెలు చేయించి పటిక బెల్లముతో సహా పిల్లలకు పంచి పెట్టవలయును. మృతవత్స దోషముకల స్త్రీలు ఈ యంత్రమును ధరించిన యెడల దోషము హరించి చిరంజీవులగు పుత్రులు కలిగెదరు.

ఆశ్చర్య యంత్రము

88	95	2	8
7	3	92	91
94	89	9	1
4	6	90	91

ఈ యంత్రమును జిల్లేడాకు రసముతో ఒక కాగితము పై నగాని భూర్జపత్రముపైన గాని దానిమ్మ పుల్ల కలముచే వ్రాసి ఈ యంత్రమును మామిడి చెట్టుకు కట్టిన యెడల తలచని తలంపుగా ఏదో ఒక విశేష సంఘటన జరుగును.

సంతాన సౌఖ్య యంత్రము

అ	ఈ	ఈ	ఊ	ఊ	ఊ	ఉ
ఝ	ఞ	ట	ఠ	డ	ఢ	ణం
జ	మం	హయ	ర	ల	ళ	శ
వ	భ	యహ	క్ష	స	త	రం
వ	బ	ప	ష	శ	ధ	న
ఙ	ఫ	ప	న	ధ	ద	ణం
ఘ	గ	ఖ	క	అం	అ	అః
దేవదత్త						

ఈ యంత్రములో 'దేవదత్త' అనేచోట సంతానము కలగవలసిన స్త్రీ యొక్క పేరును చేర్చి ఈ యంత్రమును కుంకుమపువ్వు, గోరోజనము కలిపి నీళ్ళతో నూరిన పల్చటి ద్రవముతో దానిమ్మ పుల్ల కలముతో ఒక కాగితముపై నగాని, భూర్జపత్రంపై నగాని వ్రాసి ధూపదీప నైవేద్యములు యిచ్చి పూజించి ఈ యంత్రమును ఒక బంగారు లేక వెండి లేక రాగి తావీజు నందుంచి ఎవరి పేరుతో యంత్రము వ్రాయబడినదో వారు ఈ యంత్రమును తమనడుము నందు (కటి ప్రదేశమున) ధరించిన ఈ యంత్రమును ధరించిన వారికి సంతాన లాభము నిస్సంశయముగా కలుగును.

కార్యజయకర యంత్రము

92	99	2	8
7	3	96	95
98	92	9	1
4	6	94	91

ఈ యంత్రమును ఆవాల చెట్టు సమూలరసముతో దానిమ్మ పుల్లకలముచే ఒక కాగితముపై నగాని భూర్జ పత్రము పై నగాని వ్రాసి ధూప, దీప నైవేద్యములు పెట్టి పూజించి వనములో గాని ఉద్యానవనములో గాని పాతిపెట్టిన సర్వ కార్యములు జయప్రదముగా నెరవేరును.

గర్భధారణ యంత్రము

డోం	డోం	డోం	డోం
డోం	డోం	డోం	డోం
హ్రీం	హ్రీం	హ్రీం	హ్రీం
హ్రీం	హ్రీం	హ్రీం	హ్రీం

ఈ యంత్రమును మూలా నక్షత్రముతో కూడి వచ్చిన ఆదివారమునాడు చందనం, కర్పూరము, నాగకేసరములు, కురు వేరు, తుంగ దుంపలు, దేవదారు, గోరోజనము, కుంకుమపువ్వు అనువానితో నూరిన అష్టగంధముతో దానిమ్మ పుల్ల కలముచే ఒక కాగితముపై నగాని, భూర్జపత్రముపై నగాని వ్రాసి గంధ పుష్పాక్షతాదులచే పూజించి ధూప, దీప నైవేద్యములు యిచ్చి ఈ యంత్రమును బంగారు, వెండి లేక రాగి తావీజు నందుంచి స్త్రీ తనయొక్క ఎడమచేతికి కట్టుకొని భర్తతో సంభోగము చేయుచుండినయెడల ఆ స్త్రీ గర్భమును ధరించి సత్సంతానమును కనును.

Scanned with OKEN Scanner

బాలలకు విద్యాభివృద్ధి కవిత్వప్రాప్తి తంత్రము

మూలమంత్రము : "ఓం మహేశ్వరాయనమః"

విధానము : ఈ మంత్రమును పదకొండు వందల ఎనిమిది సార్లు జపించిన ఎడల సిద్ధించును. తరువాత పన్నెండు గురిగింజలయెత్తు వసచూర్ణమును పాలతో నూరి అందు పంచదార కలిపి పై మంత్రముచే మూలఎనిమిదిసార్లు అభిమంత్రించి బాలకునిచే త్రాగించవలెను. ఇట్లు నలభై రోజులు యిచ్చిన యెడల ఆ బాలకుడు అఖిల విద్యా పారంగతుడై ఆశుకవీశ్వరుడగును.

శ్రీ తులసీకవచ పారాయణ మహిమ

అత్యద్భుతముగా ఫలితములను యిచ్చే కవచములలో ఈ తులసీ కవచము ప్రశస్తమైయున్నది. ఈ కవచమును ప్రతి నిత్యము ప్రాతఃకాలమందు పారాయణ చేయువారలకు ఆరోగ్యము, ఆయుర్దాయము, అభివృద్ధి చెందును. అకాల మరణములు దరిచేరవు. సంతానవృద్ధి, పశువృద్ధి, ధనవృద్ధి, సర్వజనవశ్యము లభించును. యోగాభ్యాసపరులకు యోగ సిద్ధి, మోక్షాపేక్షగలవారికి మోక్షము లభించును. నిరుద్యోగులకు ఉద్యోగము, ఉద్యోగులకు ఉద్యోగాభివృద్ధి కలుగును. ఆపదల యందున్న వారికి సర్వోపద్రవములు శాంతించి సౌఖ్యము లభించును. స్త్రీలకు ఈ కవచపారాయణవల్ల సౌభాగ్యము వృద్ధి చెందును.

తులసీ కవచ పారాయణ విధానము

తులసీ వనములోగాని, తులసిచెట్టు వద్దగాని సూర్యోదయ కాలమందు సూర్యునికి ఎదురుగా కూర్చొని తులసి చెట్టును పూజించి నమస్కరించి ఈ తులసీకవచమును ప్రతిరోజూ విడువకుండా జపించుచుండువారలకు దారిద్ర్యం నశించి, దైవభక్తివృద్ధి చెంది ఐశ్వర్యవంతులై సుఖించెదరు. సర్వోపద్రవములు తొలగిపోవును. అంత్యమందు విష్ణు సాన్నిధ్యము లభించును.

సంతానము కలుగుటకు పారాయణ విధానము

సంతానము కలిగిపోవుచున్న స్త్రీలు ప్రాతఃకాలమందు తులసీ చెట్టును పూజించి తూర్పు ముఖముగా కూర్చొని ఒక రాగి పాత్రలో నీళ్ళుపోసి ఆ పాత్రను ఒక పళ్ళెములో పెట్టి వుంచి ఆ పాత్రపైన తన కుడిచేతిని వుంచి సంతానాభిలాషియై ఈ తులసీ కవచమును పదకొండుసార్లు పఠించి ఆ పాత్రలోని జలమును కొంత తానుపుచ్చుకొని మిగిలిన జలమును తన మర్మస్థానము పైని జల్లుకొనవలెను. ఈవిధముగా నలభై రోజులు విడువకుండా చేసిన యెడల గర్భము నిలిచి చిరంజీవియైన పుత్రుని కనును.

వంధ్యా స్త్రీలు సంతానముకొరకు చేయవలసిన పారాయణ విధానము

వంధ్యా స్త్రీలు అనగా సంతానమే కలుగని స్త్రీలు ప్రాతఃకాలమందు తులసిచెట్టును పూజించి ఒక రాగి పాత్రలో నీళ్ళు పోసుకొని, ఆ నీళ్ళలో కుశలను వుంచి అనగా దర్భగడ్డిపోచలను వేసి తన కుడిచేతిని ఆ నీళ్ళపై వుంచి సంతానాభిలాషిణియై పదకొండుసార్లు తులసీ కవచమును పారాయణచేసి ఆ జలము కొంత తాను పుచ్చుకొని మిగిలిన జలమును ఆదర్భపోచలతో తన మర్మస్థానము పైన శరీరము పైన జల్లుకొనవలెను. ఈ విధముగా ఒక సంవత్సరము చేసిన యెడల ఎంతటి గొడ్రాలికైనా చిరంజీవి గుణవంతుడు రూప వంతుడు అయిన పుత్రుడు కలుగును.

వశ్యమునకు తులసీ కవచ పారాయణ విధానము

ఈ తులసీ కవచమును ప్రతిరోజూ విడవకుండా ప్రాతః కాలమందు నలభై రోజులు రావిచెట్టుక్రింద కూర్చొని తనకు వశ్యం కావలసిన వారిని తలచుకొని రోజుకి పదకొండుసార్లు చొప్పున నలభై రోజులు పారాయణము చేసిన యెడల అధికారులు, రాజులు, తానుకోరిన వారు తనకు వశ్యులై తన యిష్టానుసారము ప్రవర్తించెదరు.

విద్యాభివృద్ధి గోరువారు పారాయణ చేయు విధానము

ఈ తులసీ కవచమును ప్రతిరోజూ విడువకుండా ప్రాతః కాలమందు మోదుగచెట్టు క్రింద కూర్చొని రోజుకి పదకొండు సార్లుకి తక్కువగాకుండా నలభై రోజులు విద్యాభివృద్ధిని తలంచుకొనుచు జపించిన విద్యాభివృద్ధి కలుగును. పరీక్షలలో ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణులగు చుందురు.

వివాహము కాని వారికి వివాహమగుటకు చేయవలసిన పారాయణ విధానము

వివాహము కానివారు చండీ, దుర్గా మొదలైన దేవతల ఆలయ మందుగాని లేదా దుర్గాపార్వతి మొదలైన దేవతా పటముల ముందుగాని కూర్చుని ఆ పటమును పూజించి ప్రతిరోజూ ప్రాతః కాలమందు తనకు వివాహము కావలెనని తలంచుకొని రోజుకు పదకొండుసార్లు చొప్పున తులసీకవచమును నలభై రోజులు పారాయణ చేసిన యెడల ఏకారణము చేత వివాహము కాకపోయినను ఆ కారణము తొలగిపోయి వివాహము నిశ్చయముగా అగును.

స్త్రీ వశ్యం కావలసినవారు పారాయణ చేయువిధానము

స్త్రీ వశ్యం కావలసినవారు, ఉద్యానవనములో గాని లేదా తులసి చెట్లు, పూలచెట్లు గల ప్రదేశమందుగాని లేదా ఫలవృక్షముల చెంతనుగాని పరిశుభ్రపరచుకొని ప్రాతఃకాల మందు ఈ తులసీ కవచమును రోజుకు పదకొండుసార్లు చొప్పున విడువకుండా నలభై రోజులు తనకు వశ్యంకావలసిన స్త్రీని తలంపులో వుంచుకొని జపించినయెడల ఆ స్త్రీ వశ్యమై యుండును.

సర్వకార్య జయములకు శత్రువిజయములకు సర్వజనులచేత మోహింపబడుటకు పారాయణ చేయు విధానము

సర్వకార్యజయము, శత్రువిజయము కోరువారు విష్ణ్వాలయములోగాని లేదా విష్ణుదేవుని విగ్రహము లేదా పటము ముందుగాని ప్రాతఃకాలమందు కూర్చొని విష్ణుపూజ జరిపి ఈ కవచమును పదకొండుసార్లు జపించవలెను. ఈ విధముగా నలభై రోజులు జపించిన యెడల సర్వకార్యములు జయప్రదముగానెరవేరును. ఎంతటి శత్రువులనైనా జయించగల శక్తి సామర్థ్యములు లభించును. సర్వజనులచేత కీర్తింపబడును. ధనవృద్ధి ఐశ్వర్యప్రాప్తి కలుగును.

సౌందర్యము తేజస్సు కొరకు పారాయణ చేయు విధానము

సౌందర్యము తేజస్సు కావలసినవారు సూర్యునికి ఎదురుగా కూర్చుని తనముందు అగ్నిహోత్రమును వుంచుకొని లేదా లేకుండాగాని కూర్చొని ప్రతిరోజూ ప్రాతః కాలమందు రోజుకు పదకొండుసార్లు చొప్పున నలభై రోజులు ఈ కవచమును జపించిన యెడల సౌందర్యాభివృద్ధి తేజస్సు కలుగును.

సూచన : ఈ పారాయణ విధానములలో ప్రతిరోజూ పదకొండుసార్లు అని వ్రాయబడి యున్నది. గాని పాఠకులు ప్రతి పారాయణలోనూపదకొండుసార్లుకి తక్కువ కాకుండా వారి శక్త్యనుసారము అధికముగా ఒక నియమ ప్రకారము చేయుచున్న యెడల శీఘ్రకాలములోనే వారికోర్కెలు నెరవేరును.

పారాయణ చేయవలసిన శ్రీ తులసీ కవచము

అస్య శ్రీతులసీకవచస్తోత్ర మన్త్రస్య, శ్రీ మహాదేవఋషిః
అనుష్టుప్ఛన్దః
శ్రీ తులసీ దేవతా, మమ ఈప్సిత కామనా సిద్ధ్యర్థే జపే
వినియోగః

తులసీ శ్రీ మహాదేవి నమః పఙ్కజ ధారిణి,
శిరోమే తులసీ పాతు ఫాలం పాతుయశస్వినీ। ౧
దృశౌమే పద్మనయనా శ్రీ సఖీశ్రవణే మమ –
ఘ్రాణంపాతు సుగన్ధామే ముఖంచ సుముఖీ మమ॥ ౨
జిహ్వాంమేపాతు శుభదా కంఠం విద్యామయీ మమ–
స్కన్ధౌకల్హారిణీపాతు హృదయం విష్ణువల్లభా॥ ౩
పుణ్యదామేపాతు మధ్యం నాభింసౌభాగ్యదాయినీ–
కటిం కుండలినీపాతు ఊరూనారదవన్దితా॥ ౪
జననీ జానునీ పాతు జఙ్ఘే సకలవన్దితా–
నారాయణప్రియే పాదౌ సర్వాఙ్గం సర్వరక్షిణీ॥ ౫
సంకటే విషమే దుర్గే భయేవాదే మహాహవే–
నిత్యం త్రిసన్ధ్యయోః పాతు తులసీ సర్వతః సదా॥ ౬
ఇతీదం పరమంగుహ్యం తులస్యాః కవచామృతమ్॥
మర్త్యానా మమృతార్థాయ భీతానా మభయాయచ॥ ౭
మోక్షాయచ ముముక్షూణాం ధ్యాయినాం ధ్యానయోగకృత్
వశ్యాయ వశ్య కామానాం విద్యాయై వేద వాదినామ్ ౮
ద్రవిణాయ దరిద్రాణాం పాపినాం పాపశాన్తయే!
అన్నాయక్షుధితానాంచ స్వర్గాయ స్వర్గమిచ్ఛతామ్। ౯
యశస్యం యశః కామానాం పుత్రదం పుత్రకాంక్షిణాం
రాజ్యాయభ్రష్టరాజ్యానామశాన్తానాంచ శాన్తయే॥ ౧౦
భక్త్యర్థం విష్ణు భక్తానాం విష్ణౌ సర్వాన్తరాత్మని–
జాప్యం త్రివర్గ సిద్ధ్యర్థం గృహస్థేన విశేషతః ౧౧
ఉద్యన్తం చండకిరణ ముపస్థాయ కృతాఞ్జలిః।–
తులసీకాననే తిష్ఠ న్నాసీనో వాజపేదిదమ్॥
సర్వాన్కామా నవాప్నోతి తథైవ మమసన్నిధిమ్–
మమ ప్రియకరం నిత్యం హరిభక్తి వివర్ధనమ్॥ ౧౨
యాస్యా న్మృత ప్రజానారీ తస్యాఅంగం ప్రమార్జయేత్
సాపుత్రం లభతే దీర్ఘ జీవనంచా ప్యరోగిణమ్ ౧౩
వన్ధ్యాయా మార్జయేదంగం కుశైర్మన్త్రేణసాధకః–
సాపిసంవత్సరాదేవ గర్భంధత్తే మనోహరమ్ ౧౪
అశ్వత్థేరాజవశ్యార్థీ జపేదగ్నేః సురూపభాక్–
పలాశమూలే విద్యార్థీ తేజోర్థ్యభిముఖోరవేః॥ ౧౫
కన్యార్థీ చండికాగేహే శత్రుహంత్యై గృహే మమ–
శ్రీకామోవిష్ణుగేహేచ ఉద్యానే స్త్రీవశాభవేత్॥ ౧౬
కిమత్రబహునోక్తేన శృణుసైన్యేశ తత్త్వతః
యం యం కామ మభిధ్యాయే త్తంతం ప్రాప్నోత్య
సంశయమ్। ౧౭
మమగేహ గత స్త్వంతు తారకస్య వధేచ్ఛయా–
జపన్ స్తోత్రంచ కవచం తులసీగత మానసః।
మండలాత్తారకం హన్తా భవిష్యసి న సంశయః।

భగవన్నామ మహిమ, మంత్రజప మహిమ – తెలుసుకొనవలసిన వివిధ విషయములు

శ్రీ రామ నామ మహిమ

'ర' అగ్నిబీజం, 'ర' దహించివేసేది,
'అ' వాయుబీజం 'అ' సర్వగతము, ఆకర్షకము,
'మ' ఆకాశబీజం, 'మ' శత్రుమోహనకరము,

శ్లో॥ గాణపత్యేషు శైవేషు శాక్త సౌరేష్వభీష్టదః
వైష్ణవేష్వపి సర్వేషు రామమన్త్రః ఫలాధికః॥

తా. గణేశ, శివ, శక్తి, సూర్య, విష్ణునామ జపములవలన కలిగే ఫలితములకంటే రామనామజపము వలన అత్యధిక ఫలము కలుగును.

శ్లో॥ ముమూర్షోర్దక్షిణేకర్ణే యస్య కస్యాపివాస్వయం
ఉపదేక్ష్యసి మన్మన్త్రం సముక్తో భవితా శివ॥

తా. రామనామము జపించుచుండుట వలనగాని, యీ రామ నామమునే మరణాసన్నులయినవారి కుడిచెవిలో ఉపదేశించుట వలనగాని, ఎవరయినను మోక్షము పొందెదరని శ్రీరాముడు శివునకుపదేశించెను.

శ్లో॥ చిద్వాచకో రకారస్స్యాత్ సద్వాచ్యోఽకార ఉచ్యతే
మకారానన్ద వాచస్స్యాత్ సచ్చిదానన్ద మవ్యయమ్॥

తా. 'ర' కారము చిత్తు, 'అ' కారము సత్తు 'మ' కారము ఆనందము, కనుక నాశరహితమైన సచ్చిదానందమే రామ నామము.

శ్లో॥ రకారో హేతుర్వైరాగ్యం పరమం యచ్చకథ్యతే
అకారో జ్ఞాన హేతుశ్చమకారో భక్తిహేతుకం॥

తా. 'ర' కారము వైరాగ్యమునకు హేతువు. 'అ' కారము జ్ఞాన కారణము, 'మ' కారము భక్తికి కారణము గనుక నిత్యము రామనామమును జపించుచుండుట వలన భక్తి, జ్ఞాన వైరాగ్యములు కలుగును.

శ్లో॥ తర్జనం యమ దూతానాం రామరామేతిగర్జనమ్॥

తా. 'రామ' 'రామ' యని క్షణక్షణము జపించుచుండుట వలన, యమదూతలు దరికి జేరక, భయపడి బహు దూరముగా పారిపోయెదరు.

నామజపమునకు కఠిన నియమములు లేవు

శ్లో॥ సుఖంశయానా నిలయే నిజేపి
నామానివిష్ణోః ప్రవదంతి మర్త్యాః
తేనిశ్చితం తన్మయతాంవ్రజంతి
గోవింద దామోదర మాధవేతి॥

తా. స్వంత యింట్లో పరుండియైనా "గోవింద, దామోదర, మాధవ" యను విష్ణునామములను, యదేచ్ఛగా జపించుచుండెడి వారు, తన్మయత్వము కలిగి విష్ణు స్వరూపులయ్యెదరు.

శ్లో॥ అజ్ఞానాదథ వాజ్ఞానా దుత్తమ శ్లోక నామయత్
సంకీర్తిత మఘం పుంసాం దహేత్యేన యథానలః॥

తా. ప్రజ్వరిల్లుచుండెడి అగ్ని, కట్టెలను కాల్చుచుండుమున తెలిసి జేసినా, తెలియక జేసినా, భగవన్నామ జపము మానవుని యొక్క పాపసమూహములను దహించి వేయును.

Scanned with OKEN Scanner

జప మహిమ

శ్లో॥ యక్ష రక్షః పిశాచాశ్చ గ్రహాః సర్వేచ భీషణాః,
జాపినం నోపసర్పంతి భయభీతాః సమంతతః॥

తా. దశ దిక్కుల యందుండెడి భయంకరములైన గ్రహములు, భూతములు, ప్రేతములు, పిశాచములు, యక్షులు రాక్షసులు మొదలైన సర్వ దుష్ట భూతములున్నూ, భయ భీతులై ప్రతినిత్యమూ జపము చేయుచుండెడి వారిని సమీపింపజాలవు.

శ్లో॥ జపేన పాపం శమయే దశేషం
యత్తత్కృతం జన్మపరం పరాసు,
జపేనభోగాన్ జయతేచ మృత్యుం
జపేనసిద్ధిం లభతేచముక్తిం॥

తా. అనేక జన్మల నుండి ఆర్జింపబడియున్న పాపము లన్నియూ భగవాన్నామ జపము వలన నష్టమై పోవును. జప మహిమ వలన అనేకమైన భోగములతో సుఖించుచుండును. జపము వలన మరణముకూడా లేకుండా పోవును. జపము వలన అణిమామహిమా ద్యనేక సిద్ధులు లభించును. జపము వలననే నిత్యానంద దాయకమైన మోక్షము కూడా లభించును.

జప సమయంలో గమనించవలసిన కొన్ని విశేషములు

శ్లో॥ కృష్ణాజినే జ్ఞానసిద్ధిర్మోక్ష శ్రీర్వ్యాఘ్రచర్మణి,
కుశాసనే మంత్రసిద్ధి ర్నాత్రకార్యా విచారణా॥

తా. కృష్ణాజినముపై కూర్చుండి మంత్రమును జపించిన యెడల జ్ఞానము లభించును. వ్యాఘ్ర చర్మముపై కూర్చుండి మంత్రమును జపించిన యెడల మోక్షము లభించును. దర్భాసనముపై కూర్చుండి మంత్రమును జపించుచుండిన యెడల మంత్రము నిస్సందేహముగా సిద్ధించును. ఇది శాస్త్ర నిర్ణయము.

శ్లో॥ తత్పూర్వాభిముఖం వశ్యం దక్షిణం చాభిచారికం।
పశ్చిమం ధనదం విద్యాదుత్తరం శాంతికం భవేత్॥

తా. వశీకరణమును గోరువారు తూర్పు ముఖముగా కూర్చుండి మంత్రమును జపించవలయును. శత్రువులను శిక్షింపదలచినవారు దక్షిణముఖముగా కూర్చుండి జపము చేయవలయును. ధనమును కోరువారు పడమర ముఖముగా కూర్చుండి జపించవలెను. శాంతిని గోరెడివారు ఉత్తరాభి ముఖులై మంత్రమును జపించుచుండవలెను.

శ్లో॥ ప్రమాదాత్ పతితా హస్తా చ్ఛతమష్టోత్తరం జపేత్
తా. ప్రమాదవశాత్తు జపమాల చేతినుండి జారి క్రింద పడిన యెడల మూలమంత్రమును నూట ఎనిమిది సార్లు జపించవలెను.

జప శబ్దము న కర్థము

శ్లో॥ జకారో జన్మవిచ్ఛేదః పకారః పాపనాశకః
తస్మాజ్జప ఇతిప్రోక్తో జన్మపాపవినాశకః॥

'జ' కారము జన్మ నాశనమును, అనగా మోక్షము, 'ప' కారము పాప నాశనమును సూచించును. పాపములను నశింప జేసి, జనన మరణములు లేకుండా, మోక్ష మొసంగు నట్టిది గనుకనే జపమని చెప్పబడుచున్నది.

బ్రహ్మ ప్రాప్తికి సులభోపాయము

శ్లో॥ ప్రణవోధనుః శరో హ్యాత్మా బ్రహ్మతల్లక్ష్య ముచ్యతే
అప్రమత్తేన వేద్ధవ్యం శరవత్తన్మ యోభవేత్

తా. భగవన్నామమైన ఓం కారమును ధనుస్సుగా భావించి ఆత్మ యైన తనను బాణముగా జేసి, లక్ష్యరూపమైన బ్రహ్మము ను గురిచూచి, నిశ్చలమైన మనస్సుతో కొట్టిన యెడల ఆత్మ బ్రహ్మమునందు జేరి, తానే బ్రహ్మ స్వరూపుడగుచున్నాడు. అనగా దుస్సాధ్యములైన యజ్ఞ దాన తపస్సుల కంటే నామ జపమొనర్చి వ్యయ ప్రయాసలు లేకుండా జీవుడే పరమాత్మ యగుచున్నాడు.

శ్రీ రామకోటి యితర నామములు వ్రాయు భక్తులు గమనించదగిన విషయములు

1. పగటియందుగాని, రాత్రియందుగాని భగవన్నామము వ్రాయవచ్చును. ఎచ్చటనైనను కూర్చుండి వ్రాయుట సుఖ కరముగా నుండును.

2. అటూయిటూ తిరుగుచూ భగవన్నామము వ్రాయుట ఉచితముకాదు. చాప, పీట, కుర్చీ మొదలైన వాటి యందు ఏదో ఒక ఆసనముపై కూర్చుండి వ్రాయుట మంచిది.

3. అంతకుముందు యితర విషయము లెవ్వియూ వ్రాయబడ కుండా వున్న ఒకస్వచ్ఛమైన తెల్ల కాగితముపై భగవన్నామమును వ్రాయుచుండవలెను. కాగితము రెండోవైపున ఏమియూ వ్రాయబడి గాని, అచ్చువేయబడిగాని వుండకూడదు. చాటియాకులపై నను భగవన్నామమును వ్రాయవచ్చును. కాగితము యొక్క రెండువైపుల భగవన్నామమును వ్రాయవచ్చును.

4. ఎర్ర సిరాతోనే భగవన్నామమును వ్రాయుచుండ వలెను. భగవన్నామమును వ్రాసే కలమును, యితరములైన వ్రాతలకు ఉపయోగించక భద్రముగా నుంచుకొనవలెను.

5. ఎంత వరకు కాగితము పట్టునో, అంతవరకు సుందరమైన అక్షరములతో, స్పష్టముగా, భగవన్నామము వ్రాయవలెను. అంచులలో యిరికించి యిరికించి కనీ కనబడకుండా వ్రాయ కూడదు.

6. భగవన్నామము వ్రాయుచుండు సమయములో ఎచ్చటనైనా ఒకటి రెండు అక్షరములు పొరపాటు పడిన యెడల వాటిని సరిదిద్ద వద్దు కొట్టి వేయవద్దు అవి ఎట్లు వ్రాయబడినవో అట్లే యుండనిచ్చి వాటి ప్రక్కనుంచి, యథాక్రమముగా భగవన్నామము వ్రాసుకు పోవలయును.

7. భగవంతుని యనేక నామములలో మీకు ఏ నామము యిష్టమో దానినే వ్రాయవచ్చును. సాధారణముగా భక్తులు "రామ" "సీతారామ" "శ్రీనివాస" "వెంకటేశాయ" "రాధాకృష్ణ" "నారాయణ" లేక "నమఃశివాయ" అని వ్రాయుచుండెదరు.

8. అన్నిటికంటే ముఖ్యమైన విషయమేమనగా భగవన్నామము వ్రాయుచుండు సమయములో ఏ నామమును వ్రాయుచున్నారో ఆ నామమునే మానసికముగాగాని వినీ వినబడు నట్లుగా మెల్లగా గాని నోటితో ఉచ్చరించుచుండ వలెను.

9. భగవన్నామము వ్రాయుచుండే సమయములో, నామ జపము చేయుట తప్ప, యే యితర విషయములు మాట్లాడ కూడదు. మౌనముగా కూర్చుండి, భగవన్నామము వ్రాయు చుండవలెను.

Scanned with OKEN Scanner

వ్రాయబడిన భగవన్నామములను ఏమి చేయవలెను?

పూర్వకాలమందు వ్రాయబడిన భగవన్నామములను ఒక్కొక్క పేరు చొప్పున విడివిడిగా కత్తిరించి ఒక్కొక్క ముక్కను గోధుమ పిండిలో పొదిగి, వుండవలెజేసి ఆ వుండలను చేపలకు పడవేయు చుండెడివారు. కాని యిట్లు చేయుట యుచితము గాదని తలచి, గుజరాతులోని సుప్రసిద్ధ యోగి శ్రీ పునీతజీ మహరాజ్‌గారు, భక్తులు వ్రాసి తెచ్చిన కోట్ల కొలది భగవన్నామములను శ్రీ నర్మదా నదియందు పడవేసి ప్రవహింపజేసిరి. వ్రాయబడిన భగవన్నామములను, పవిత్రములైన గంగా, గోదావర్యాది మహానదులలో, ఏదో ఒకదాని యందు విడిచి పెట్టుట ఉత్తమమైన మార్గము.

వ్రాయబడిన భగవన్నామములను స్వీకరించి, భద్రపర్చి ఆనామములకు పూజా, ప్రదక్షిణములు జరిపించుచుండెడి సంస్థలు కలవు. అట్టివాటిలో, కాశీలో నున్న "రామ-రమాపతి బ్యాంకు" ఒకటి. ఈ సంస్థ వారు ఆపదలో నున్న వారి కష్టములు తొలగుటకు లిఖిత నామ సంఖ్యలను అప్పు ఇచ్చెదరు. అప్పు తెచ్చుకొన్నవారు ప్రతి నిత్యమూ నియమ పూర్వకముగా భగవన్నామము వ్రాసి పూర్తి చేసి ఈ బ్యాంకు వారికి పంపించి ఋణము తీర్చుకొనవలను. ఈ బ్యాంకు వారు పదమూడు లక్షల కంటె ఎక్కువ అప్పు యిచ్చిరి. వీరితో ఉత్తర ప్రత్యుత్తరములు జరిపి అప్పు తెచ్చుకొనవచ్చును. ఇట్లే కాశీలో "ఓం నమః శివాయ బ్యాంకు" న్నూ "గాయత్రీ తపోభూమి" బ్యాంకున్నూ కలవు.

కలకత్తాలో "అఖండ హరినామ సంకీర్తన భవనము" కలదు. ఇచ్చట కూడా వ్రాయబడిన భగవన్నామమును స్వీకరించెదరు. మధ్యప్రదేశ్ రాష్ట్రములో "మానస-సంఘ్" బ్యాంక్ కలదు. దీని అడ్రసు : మానససంఘ్ రామవన్ సత్ నా మధ్యప్రదేశ్, ఇచ్చట వ్రాయబడిన రామనామములను (రామకోటి) మాత్రమే స్వీకరించెదరు. భారతదేశములో అనేకచోట్ల ఆంధ్రదేశమునందు రామకోటి వ్రాత ప్రతులను స్వీకరించెదరు. భగవన్నామములను వ్రాయుచుండుట నిర్ణీత సంఖ్య పూర్తియయిన తరువాత ఆ నామములను పవిత్రమైన నదీ ప్రవాహములో విడిచిపెట్టుట ప్రవహింపజేయడమే ఉత్తమమైన మార్గము.

శ్రీ విష్ణు పూజా ఫలము

శ్రీ విష్ణుమహిమలు అనంతములు, సహస్రవదనములుగల ఆదిశేషునకు కూడా లెక్కింప శక్యముగానట్టిది. విష్ణుమూర్తికి నమస్కరించి, నారాయణాష్టాక్షరీ మంత్రముచే పూజించిన యెడల సర్వరోగములు, సర్వపాపములు, సర్వ గ్రహదోషములు హరించిపోవును. 'ఓం నమో నారాయణాయ' అను అష్టాక్షరీ మంత్రమును ఎవరు జపించుచున్నారో, వారికి మహా విభ్రమ కారకములగు యితర మంత్రములతో పనియేమి? ఈ నారాయణాష్టాక్షరీ మంత్రమే సర్వకార్యములను సాధించును. వేదములు, యజ్ఞయాగాది క్రియలు సమస్తమూ నారాయణ పరముగానే యున్నవి. సృష్టి వ్యష్టితో వాయురాకాశము అనెడి పంచభూతమున్నూ, నారాయణాత్మకములేయై యున్నవి. మనస్సు, అహంకారము, బుద్ధి భూతభవిష్యద్వర్త మానములు, స్థూల, సూక్ష్మ, స్థావర, జంగమ సమన్వితమైన సకల బ్రహ్మాండము, నారాయణ పరమైయున్నది. శబ్దాది విషయములు, శ్రోత్రాదీంద్రియములు ప్రకృతి పురుషులు నారాయణాత్మకములైన వున్నవి. బ్రహ్మాది స్తంభపర్యంతము. నారాయణుడే వ్యాపించి యున్నాడు. విష్ణువుకు ఉదకము స్థానము, కనుక స్నానము చేయునప్పుడు నారాయణుని స్మరించిన యెడల సర్వపాపములు హరించును.

శివకేశవుల నామ మహిమ

శ్లో॥ హరేహరేతివై నామ్నా శంభోశ్చ శరదస్యతే
రక్షితాబహవోమర్త్యాః శివేన పరమాత్మనా॥

తా. హరే హరే! యని విష్ణు నామములుగాని, హర హర! యను శివ నామమునుగాని, నిరంతరము ఉచ్చరించుచుండుట వలన, అనేకమంది మానవులు పరమాత్ములైన శివకేశవులచే రక్షింపబడిరి.

తా. శివ యను రెండక్షరముల నామము ఎవరి జిహ్వాగ్రమందు ఎప్పుడూ వుంటున్నదో, వారే ధన్యులు, వారే మహాత్ములు, వారిజన్మము సార్థకము, ఎప్పటికైనా నాశనములేని "శివ" యను నామమును, ఎవరు ఉచ్చరించు చున్నారో మనుష్య రూపముతో నున్ననూ, వారే రుద్రులు (శివ స్వరూపులు) అగుచున్నారు. ఇందుకు సందేహము లేదు.

ఓం నమః శివాయ మంత్రము
శివనామ మహిమ

శ్లో॥ కింతస్య బహుభిర్మంత్రైః కింతీర్థైః కింతపోధ్వరైః
యస్య నమశ్శివాయేతి మంత్రోహృదయ గోచరః॥

తా. ఎవరి హృదయములో "ఓం నమశ్శివాయ" అను మంత్రము సతతము కీర్తింపబడుచున్నదో, వారికి యితర మంత్రములతోను, తీర్థయాత్రలతోను, యజ్ఞయాగాదు లతోను పనియేమి?

ఓం నమః శివాయ మంత్రమే సకలార్థములను సాధించును.

శ్లో॥ తస్మాత్ సర్వప్రదోమంత్రః స్నాను పంచాక్షరస్మృతః
స్త్రీభిః శూద్రైశ్చ సంకీర్ణైర్‌ధార్యతే ముక్తికాంక్షిభిః
దీక్షాసహోమశ్చ నసంస్కారో, నతర్పణం నకాలము పదేశశ్చ
సదాశుచిరయం మనుః।

తా. ఓం నమశ్శివాయ అను పంచాక్షరీ మంత్రమును స్త్రీలు, శూద్రులు, సంకర జాతీయులు ఎల్లరూ జపించవచ్చును. అందరికీ మోక్షము లభించును. ఈ మంత్రమునకు దీక్షగాని, హోమతర్పణాదులుగాని, ఉపదేశము, కాలనియమములు గాని లేవు. ఈ మంత్ర మెప్పుడూ పవిత్రముగానే వుండును.

మహాపాపములు నశించిపోవుటకు 'శివ' యను రెండక్షరములే చాలును. 'నమః' అను పదమును చేర్చిన యెడల మోక్షమునిచ్చును. సద్గురునిచే ఉపదేశింపబడి పవిత్రమైన తీర్థక్షేత్రమునందు జపింపబడిన యెడల "ఓం నమశ్శివాయ" మంత్రము మహాశీఘ్రముగను సిద్ధింపజేయునములలో ఆశ్చర్యమేమి!

పంచాక్షరీ మంత్ర ప్రభావము

"ఓం నమశ్శివాయ" (షడక్షరి) లేదా "నమశ్శివాయ" (పంచాక్షరీ) మంత్రములలో ఏ ఒక్కటియైన దృఢతా పూర్వకముగ జపించెడి వ్యక్తి సమస్త శాస్త్రములను చదివిన వాడగుటేగాక, సమస్త శుభ కార్యములను పూర్తిగా అనుష్ఠించిన వాడగుచున్నాడు. ఇట్టి వ్యక్తి యొక్క జీవితము సఫలమైనట్టిది. ఈ షడక్షరినిగాని, పంచాక్షరినిగాని జపించెడి వ్యక్తి, అతడు పండితుడేయగుగాక- అధముడేయగుగాక, పాపపంజరము నుండి విముక్తుడు కాగలడు. ధర్మభ్రష్టమైన ఈ కలికాలములో ఈ పంచాక్షరీ జపము, అతడెంతటి పాతకుడై నప్పటికిని, సంసార సముద్రమునుండి, మహాపాపముల నుండి తరింపజేయగలదు.

అదే సర్గమునకు కారణభూతమైనవాడు ఆ భగవంతుడే. ఈ

శివనామ కీర్తన మహిమ

శ్లో॥ విశ్వేశ్వర విరూపాక్ష విశ్వరూప సదాశివ
శరణం భవ భూతేశ కరుణాకర శంకర॥
ఏతాని శివనామాని యః పఠేత్సతతంసకృత్
నాస్తి మృత్యుభయం తస్య పాపరోగాదికంచన॥

తా. ఈ పై రెండు శ్లోకములను ప్రతినిత్యమూ శివుని మనస్సులో ధ్యానించి శివుని పటము ఎదురుగా కూర్చుండి రోజున కొకసారియైన చదువుకొనుచుండెడివారికి పాపములు, వ్యాధులు, అపమృత్యువులు తొలగిపోవును. (పై శ్లోకార్థము విశ్వేశ్వర, విరూపాక్ష, విశ్వరూప, సదాశివ, భూతేశ, శంకర, కరుణాకర, మమ్ము రక్షింపుము)

ఎన్నిసార్లు ఉపయోగించినను, పవిత్రముగావుండే వస్తువులు

బ్రాహ్మణులు, మంత్రములు, దర్భలు అగ్ని, తులసి ఈ వస్తువులు ఎన్నిసార్లు ఉపయోగింపబడు చున్ననూ, పవిత్రముగానే వుండును. (నిర్మాల్యత్వమును) చెందవు.

అపారమైన సంసారములో సార భూతమైన వస్తువులు

విష్ణు భగవానుడు, ఏకాదశీ వ్రతము, గంగానది, తులసి, బ్రాహ్మణుడు, గోవులు ఈ ఆరున్నూ అపారమైన సంసారములో ముక్తినిచ్చేవి అయి వున్నవి.

మోక్షము లభించుటకు శ్రేష్ఠమైన ఉపాయములు

అయోధ్య, మధుర, హరిద్వారము కాశీ, కాంచిపురం అవన్తికా (ఉజ్జయినీ), ద్వారకా యీ యేడు తీర్థక్షేత్రములు మోక్ష దాయకములు, ప్రాణములు పోవుచున్నప్పుడైనను "నేను సన్యసించితిని" అని ఎవరు చెప్పెదరో వారికి మోక్షం లభించును. కృష్ణ, కృష్ణ, కృష్ణ" యని ఎల్లప్పుడూ ఎవరు స్మరించుచుండెదరో తామరపువ్వు నీళ్ళను ఛేదించుకొని ఎట్లు పైకివచ్చునో అట్లే వారిని తాను నరకము నుండి ఉద్ధరించెదనని శ్రీ కృష్ణ పరమాత్మ పలుమార్లు చెప్పియుండెను. సర్వ పాపహరమగు సాలగ్రామ శిలవుండే చోటా ద్వారకలో వుండే గోమతీ (చంద్రప్రతిమా) శిల వుండే చోట మోక్షము లభించును. తులసి చెట్లను నాటుట వలన పెంచుట వలన (ప్రమాదం కలగకుండా కాపాడుట) నీళ్ళు పోయుట వలన, మానవుల యొక్క అనేక జన్మార్జితము అయిన పాపములను, తులసిచెట్టు పోగొట్టును. మానస తీర్థములో, (మనస్సు) సత్యమనే జలములో నిండియుండి, రాగద్వేషములనే దోషములను పోగొట్టగలిగిన జ్ఞానమనే సరస్సులో ఎవరు స్నానము చేయుచుండెదరో వారికి పాపములు అంటవు. కర్రలో, రాళ్ళలోలేదు, మట్టి బొమ్మలోను లేదు, మహాభావమునందే దేవుడు కలడు. కనుక సద్భావమును ఎల్లప్పుడూ వృద్ధి చేసుకొనుచుండవలెను. చేపలు పట్టేవారు ప్రతిదినమూ ప్రాతః కాలమందు పాపహరమగు నర్మదా నదిని దర్శనము చేసుకొనచున్నారు. కాని వారు కైలాసమునకు పోలేరు. ఎందువల్లననగా వారి మనస్సులలో పుణ్యచింతన లేదు. కనుక మహాభావమే ప్రధానమయినది. యెవరు బ్రాహ్మణుల కొరకు, గురువుల కొరకు, స్త్రీల కొరకు, దేశమును కాపాడుట కొరకు, దేవాలయములు ఆపదలు కలగకుండా రక్షించుట కొరకు ప్రాణములను త్యజించెదరో వారికి స్వర్గము లభించును. బుద్ధిమంతుడగు పురుషుడు జీవించుట, మరణించుట కూడ నేర్చుకొనవలెను. సేవధర్మములు చేయుచూ, సుఖభోగములను భవించుచూ, జీవించవలెను. యుద్ధస్థలమందు కాని పుణ్యక్షేత్రముల యందు కాని మరణించవలెను. హరిద్వారము, కురుక్షేత్రము భృగుక్షేత్రము, శ్రీశైలం, ప్రభాసము, అమరపర్వతము, త్రిపుష్కరము, భూతేశ్వరక్షేత్రములలో ప్రాణములు వదలిన వారు స్వర్గలోకమును కేగెదరు. పది నూతులతో సమానము ఒక దిగుడుబావి, పది దిగుడు బావులతో సమానము ఒక చెరువు, పది చెరువులతో సమానము ఒక నిర్జల ప్రదేశమందు కొలనులు త్రవ్వేవారు, నిర్ధనుడైన బ్రాహ్మణునకు, దానమొసంగెడివారు, సకల ప్రాణులను దయతో చూచెడివారు, స్వర్గలోకాధిపత్యమును వహించెదరు. సదాచారవంతుడైన బీదవానికి దానముచేయుట, ఉపేక్షించబడిన శివలింగమును పూజించుట, అనాథప్రేతకు సంస్కారమొనరించుట, కోటియజ్ఞములు చేసిన పుణ్యము నొసంగును.

సర్వత్ర భగవంతుడు నిండియున్నాడు

సర్వ ప్రాణులయందు విష్ణువు నిండియున్నాడు. విష్ణుమంత్రోపాసకుడు సర్వ శ్రేష్ఠుడు. వృక్షములలో గింజ రూపముగా మున్నాడు. అన్ని భూతములలోను భగవంతుడు నివసించును. భగవంతుని యందే సమస్త జగత్తు యిమిడివున్నది. వృక్షానికి, ఫలము పండులో తిరిగి వృక్షానికి అంకుర రూపమయిన గింజయిమిడి వున్నదో అట్లే సర్వమునకు కారణభూతమైనవాడు ఆ భగవంతుడే. ఈ భగవంతునికి కారణము వేరే యింకొకటి లేదు. అందరికి ఈశ్వరుడు (ప్రభువు) అతనికి వేరే యింకొక ప్రభువులేదు. కారణానికి కూడా కారణము భగవంతుడే బుద్ధిమంతులయిన పురుషులు, సమస్త బీజములకు భగవంతుడే మూలకారణమని చెప్పుచున్నారు.

భగవన్మాయచే మోహితులై పాపులు, దేవుని తెలుసుకోలేకుండా వున్నారు. అన్ని జంతువులలోను ఆత్మ భగవంతుడే, కాని దుర్బుద్ధి వలన దౌర్భాగ్యమువలన, పాపగ్రస్తులయిన జీవులు, తమ ఆత్మల వలెనైనా, భగవంతుని ఆదరించలేకుండా వున్నారు. ఏ శరీరములో భగవంతుడున్నాడో అక్కడ అన్నిశక్తులూ ఆకారిద్యుతులూ వుంటూ వున్నవి. కాని ఆ భగవంతుడు శరీరమునుండి లేచి పోవుటోడనే, రాజు వెంట అనుచరుల వలె సర్వశక్తులు క్షీణించి పోవుచున్నవి.

శ్రీ కృష్ణ పూజా సాధన క్రమము

ప్రాతః కాలమందు నిద్రలేచి, రాత్రి కట్టుకొన్న బట్టలు విడిచి వేరే వస్త్రములు ధరించి హృదయకమల మందు యిష్ట దైవమును స్మరించి బ్రహ్మ రంధ్రము నందు గురునితలచి కాలకృత్యములను తీర్చుకొని నిర్మల జలములో స్నానము చేయవలెను. కర్మ నిత్యేదము కోరే భక్తుడు ఏ సంకల్పము చెప్పనక్కరలేదు. స్నానము చేసి భగవంతుని స్మరించి సంధ్యవార్చి యింటికి వెళ్ళవలెను. యింటి సింహద్వారము వద్ద కాళ్ళు కడుగుకొని లోపల ప్రవేశించి ఉతికిన బట్ట (కట్టుబట్ట ఉత్తరీయము) కట్టుకొని మోక్షమునకు కారణభూతుడైన శ్రీకృష్ణపరమాత్మను ధ్యానించి పూజించవలెను. సాలగ్రామములోను, మణిలోను, యంత్రములోను, ప్రతిమలోను, జలములోను బ్రాహ్మణునియందు గోవుయందు, లేక తన గురువు నందు శ్రీకృష్ణుడు వున్నట్లుగా తలంచి ఏదో ఒకచోట పూజించవచ్చును.

నీటితో నిండిన కలశములోగాని అష్టదళ పద్మములోగాని, మంచిగంధపు చెక్కతో చేయబడిన పాత్రయందుగాని శ్రీ కృష్ణుని ఆ వాహనము చేసి పూజచేయవచ్చును. సాల గ్రామశిల యందు, జలమందు పూజచేసే యెడల ఆ వాహనము చేయవద్దు. మంత్రాను రూపమయిన ధ్యానశ్లోకమును చదివి మూలమంత్రముతో షోడశోపచార పూజగావించవలెను. ప్రథమావరణలో కృష్ణునితోబాటు శ్రీదామ, సుదామ, వసుదామ, వీరభాను, శూరభాను, అను అయిదుగురు గోపకులను పూజించవలెను. తరువాత సునందనంద,

కుముదు, సుదర్శనములను, లక్ష్మి, సరస్వతీ, దుర్గా, రాధా, గంగా, పృథివీ అనే దేవతలను, గురు, తులసి, శివ కార్తికేయ, వినాయక, నవగ్రహములను తరువాత పదిమంది దిక్పాలకు లను, పది దిక్కుల యందు పూజించ వలెను. అందరికంటె ముందుగా విఘ్న నివారణకొరకు గణేశుని, సూర్య, అగ్ని, విష్ణు, శివ పార్వతులను పూజించవలెను. ఈ దేవతలు కర్మబంధములను త్రెంచి, మోక్షము నొసంగెడి వారైయున్నారు. విఘ్న నివారణ కొరకు గణేశుని, రోగ నివారణ కొరకు సూర్యుని అభీష్ట ప్రాప్తికి అంతః కరణ శుద్ధి కలుగుటకు అగ్నిదేవుని, మోక్షార్థము విష్ణుమూర్తిని, జ్ఞాన ప్రాప్తి కొరకు శివుని, బుద్ధి ముక్తి రెంటి కొరకు పార్వతిని పూజించవలెను. మూడు సార్లు పుష్పాంజలులు యిచ్చి, ఆయా దేవతల యొక్క స్తోత్రములు కవచములు పఠించవలెను, తరువాత గురువందనము, తదనంతరము దేవతలకు నమస్కారములు చేయవలెను. ఇట్లు పూజచేయుచుండిన యెడల ఆత్మ శుద్ధి కలుగును.

శ్రీ కృష్ణ పంచదశాక్షర మహామంత్రము

మూలమంత్రము : "క్లీం కృష్ణాయ గోవిందాయ గోపీ జనవల్లభాయ స్వాహా"

విధానము : ప్రతిదినము మొదలు శ్రీ గణపతి ధ్యానము శ్రీ కృష్ణాష్టోత్తర శతనామ పూజను చేసి ఈ మంత్రమును అయిదు వందల ఎనిమిదిసార్లుగాని, నూట ఎనిమిదిసార్లుగాని జపించుచుండిన యెడల శ్రీ కృష్ణుని యనుగ్రహముచే సర్వ కార్యసిద్ధియను, శత్రు జయమును, కీర్తి, బలమును, తేజస్సును పాండవుల వలె తనకును ప్రాప్తించును.

శ్రీ కృష్ణ అష్టాక్షర మహామంత్రము ప్రభావము

మూలమంత్రము : "శ్రీ కృష్ణః శరణం మమ"

(1) శ్రీ : సౌభాగ్యము నిచ్చును. ధనమును, లోక ప్రియత్వములు కలుగ చేయును. (2) కృ: పాపములను నశింపజేయును. (3) ష్ణ : ఆధిభౌతిక ఆధిదైవిక దుఃఖములను హరింప చేయును. 4) శ: జనన మరణ దుఃఖములు లేకుండా చేయును. (5) ర: భగవంతుని భగవత్ జ్ఞానమును కలుగ చేయును. (6) ణం: భగవత్ సేవను యందు దృఢమైన భక్తిని కుదుర్చును. (7) మ: భగవత్ సేవను ఉపదేశము చేసే గురువు నందు ప్రీతిని కలిగించును. (8) మ : సాయుజ్యము నిచ్చును. తిరిగి జన్మలేకుండా మోక్షమును ప్రసాదించును.

ఈ విధముగా పైన పేర్కొనబడిన ఎనిమిది బీజాక్షరములను వరుస క్రమముగా కూర్చి శ్రీకృష్ణః శరణం మమ అను మహామంత్రమును ప్రతినిత్యమూ ఉచ్చరించు చుండిన యెడల సమస్త కోరికలు సిద్ధించుచుండును. విఘ్నములు హరించును. వ్యాధులు గ్రహదోషములు పరిహరింపబడును. భగవద్భక్తి కలుగును.

కలియుగములో శ్రీకృష్ణ అష్టాక్షర మహామంత్రము చాలా గొప్పది. ఈ మంత్రమును ఉచ్చరించుచుండుట వలన జీవులు సత్యముగా ఉద్ధరింపబడెదరు. శరణుపొందిన వారిని భగవంతుడు తప్పక రక్షించును. భగవత్ ప్రాప్తిని కలుగజేయుటకు శరణాగతియే ఉత్తమ మార్గమని వేదాది సకల శాస్త్రములున్నూ చెప్పుచున్నవి.

స్నానము చేసి శుచియై ఏకాగ్రమైన చిత్తముతో జపమాల చేతబట్టుకొని ఈ మంత్రమును నూట ఎనిమిదిసార్లుగాని యదాశక్తిగా గాని జపించవలెను. నిర్ణీత సంఖ్యా జపము పూర్తి అయ్యే లోగా యితరులతో మాట్లాడుటగాని యితర పనులు గాని చేయకూడదు. మైలపురుడు వచ్చిన రోజులలో జపమాల చేతబట్టుకొని జపము చేయకూడదు. మనస్సులో జపించుకొన వచ్చును. స్త్రీలు కూడా బహిష్టు అయినప్పుడు ప్రసవించినప్పుడు జపమాల చేతబట్టుకొని మంత్రమును జపించకూడదు. మనస్సులో జపించుకొనవచ్చును. శ్రీకృష్ణః శరణం మమ అను మహామంత్రమును ప్రతి నిత్యము జపించు చుండుట వలన సర్వ మనోరథములు సిద్ధించును.

శ్రీ కృష్ణ భగవానుని దర్శనము లభించుట కొరకు మంత్రము

1. మంత్రము : శ్లో॥ కచ్చి తులసి కళ్యాణి గోవింద చరణప్రియే
సహాల్యాలికులైర్భ్రిభ్రద్ధ్రుష సేతి ప్రియోమ్యలః

విధానము : మారేడు చెక్కతో ఒక చిన్న పీట చేయించి దానిపైన పై మంత్రమును తులసి కాష్ఠ గంధముతో తులసి పుల్ల కలముతో వ్రాసి, ప్రతి రోజూ షోడశోప చారములతో పూజించుచూ ప్రతి నిత్యమూ పై మంత్రమును బ్రహ్మచర్యము నవలంబించి వెయ్యి నూట ఎనిమిది సార్లు చొప్పున జపించుచుండిన యెడల ముప్పయి రెండువేల జపము పూర్తియగునప్పటికి శ్రీకృష్ణ భగవానుని దర్శనము లభించును.

2. మంత్రము : శ్లో॥ వ్రజ వనౌక సాం వ్యక్తిరఙ్గతే
వృజినహన్త్ర్యలం విశ్వమంగళమ్ త్యజమనా కృనషృల్పృ
హాత్మనాం స్వజన హృద్రుజామ్ యన్ని షూదనమ్

విధానము : ప్రతి నిత్యమూ ఈ మంత్రమును నూట ఎనిమిది సార్లు జపించి ఓం గోపీ జనవల్లభాయనమః అను మంత్రమును పదకొండు వందల ఎనభై ఎనిమిదిసార్లు జపించ వలయును. బ్రహ్మచర్యములో నుండవలెను. అట్లు ప్రతి నిత్యమూ జపము చేయుచుండిన యెడల ముప్పయి రెండు వేల జపము పూర్తి యగునప్పటికి శ్రీకృష్ణుని దర్శనము లభించును.

3. మంత్రము : శ్లో॥ తా సా మా విరభూచ్ఛౌరిః స్మయమాన ముఖాంబుజః పీతాంబరధరః స్రగ్వీసాక్షాన్మన్మథ మన్మథః

విధానము : ప్రతి నిత్యమూ పై మంత్రమును నూట ఎనిమిదిసార్లు జపించి "ఓం క్లీం కృష్ణాయ గోవిందాయ గోపీ జన వల్లభాయ స్వాహా" అను మంత్రమును పదకొండు వందల ఎనభై ఎనిమిదిసార్లు జపించవలయును. బ్రహ్మ చర్యములో నుండవలెను. ఇట్లు ప్రతినిత్యమూ జపము చేయుచుండిన యెడల ముప్పయి రెండువేల జపము పూర్తియగు నప్పటికి శ్రీకృష్ణ దర్శనము లభించును.

శ్రీ కృష్ణ భగవానునికి పూజలో యిష్టమైన పువ్వులు

కలువపువ్వు, ఎర్రగన్నేరుపువ్వు, శనగపువ్వు, సంపెంగ పువ్వు, మల్లెపువ్వు, మోదుగ ఆకులు, గరికె, గుంటగలర పువ్వులు, తులసి దళములు యివి శ్రీకృష్ణునకు చాలా ప్రియమైనవి. అన్ని పూవులలోను నల్ల కలువపువ్వు వెయ్యి రెట్లు ఎక్కువ యిష్టమైనది. ఎర్రతామర కంటె తెల్ల తామరపువ్వు యింకా వెయ్యిరెట్లు ఎక్కువ యిష్టమయినది.

తెల్ల తామర పువ్వు కంటె కూడా తులసి యింకా వెయ్యి రెట్లు ఎక్కువ యిష్టమైనది. తులసి పుష్పము కంటె శివలింగ పుష్పము కంటె సార్వ పుష్పము మిక్కిలి ప్రీతి కరమైనవి. ఏ పూలు దొరకని యెడల తులసిదళములలోను, అవికూడా దొరకని దొరకని యెడల తులసి కొమ్మల ముక్కలచేతను, శ్రీకృష్ణుని పూజించ యెడల తులసి చెట్టు పుండే వలెను. తులసి వేరు కూడా దొరకని యెడల తులసి చెట్టు పుండే చోటులోని మట్టి తీసుకువచ్చి దానితో శ్రీకృష్ణుని పూజ భక్తి పూర్వకముగా చేయవచ్చును.

జపం చేయుచుండిన యెడల శ్రీకృష్ణుని దయవలన అన్ని

సార్లు నేతితో హోమము చేసిన యెడల సిద్ధించును. ఆపదలు

Scanned with OKEN Scanner

శ్రీ కృష్ణ భగవానునికి ఇష్టములేని (పూజింపగూడని) పుష్పములు

కావిరేగు పువ్వు, అవిసె పువ్వు, ఉమ్మెత్త పువ్వు, కలిగొట్టు పువ్వు, తుమ్మిపువ్వు, పున్నాగ పువ్వు, గానుగపువ్వు, తాళపత్రి, పాంచెట్టు పువ్వు, వావిలపువ్వు, పొత్తిదుంప పువ్వు, మందార పువ్వు, మొల్లతామర పువ్వు, అశోక పువ్వు, బూరుగు పువ్వు, ఎర్రదేవ కాంచనపువ్వు, కమ్పూరాలు, కసింద పువ్వు, ఊడుగ పువ్వు, దింటెనపువ్వు, నీలంరంగు పూలు, ఒంటిరెక్కపూలు, శ్రీకృష్ణుని పూజకు పనికిరావు. మరియూ జిల్లేడిపూలు, జిల్లేడు ఆకుపైన పెట్టిన ఏ పూవు లైనను పనికిరావు వేపపూవులు పనికిరావు.

శ్రీ కృష్ణ భగవానుడు బాలరూపములో దర్శనము ఇచ్చుటకు మంత్రస్తోత్రము

శ్లో॥ యత్పాదపాంసు ర్బహు జన్మకృచ్ఛ్రతో ధృతాత్మభిర్యోగిభిర
ప్యలభ్యః స ఏవయద్దృగ్విషయః స్వయంస్థితః కిం వర్ణ్య తే దిష్టమతో వ్రజౌకసామ్॥

విధానము: ఈ మంత్రమును ప్రతినిత్యము నూట ఎనిమిదిసార్లు జపించవలెను. శ్రీమద్భాగవతములో, దశమస్కంధములో, పూర్వార్ధములో ప్రతి దినము మూడు అధ్యాయములు చొప్పున పదహారు దినములలో పారాయణ పూర్తిచేయవలెను. అధ్యాయము పారాయణ మొదలు పెట్టేటప్పుడు పారాయణ చివర పై మంత్ర శ్లోకమును ఒక్కసారి చదువవలెను. ఇట్లు చేయుచుండిన యెడల శ్రీకృష్ణుడు బాలరూపములో దర్శనము ఇచ్చును.

అన్ని కష్టములు తొలగించే శ్రీ కృష్ణ మంత్రము

మూలమంత్రము: "శ్రీకృష్ణాయనమః"

విధానము: ఈ మంత్రమును ప్రతినిత్యమూ వెయ్యి ఎనిమిదిసార్లు జపించుచుండవలెను.

శ్లో॥ కృష్ణాయ వాసు దేవాయ హరయే పరమాత్మనే
ప్రణత క్లేశనాశాయ గోవిందాయ నమోనమః॥


విధానము: ఈ శ్లోకమును ప్రతినిత్యమూ నూట ఎనిమిదిసార్లు పఠించుచుండవలెను. ఇట్లు ప్రతినిత్యమూ భక్తి విశ్వాసములతో జపం చొనర్చుచుండిన యెడల శ్రీకృష్ణుని దయవలన అన్ని కష్టములు తొలగిపోవును.

జ్వరము హరించుటకు శ్రీ కృష్ణ మంత్రము

శ్లో॥ శ్రీకృష్ణః బలభద్రశ్చ ప్రద్యుమ్నాశ్చానిరుద్ధకః।
ఏషాం స్మరణ మాత్రేణ జ్వర వ్యాధి ర్విముచ్యతే।

విధానము: ఈ మంత్రమును ప్రతినిత్యమూ జ్వరముతో నున్నవారు ఉదయము లేచుటతోడనే నూట ఎనిమిదిసార్లు చొప్పున జపించుచుండినయెడల రెండు మూడు రోజులలో ఎంతటి తీవ్రజ్వరమైనను హరించి పోవును.

శ్రీ కృష్ణుని దయకలుగుటకు కృష్ణదర్శనం లభించుటకు యంత్రము



విధానము: ఈ యంత్రమును పల్చటి రాగిరేకుపై చెక్కించి గంగా జలములో గాని, యమునా నదిజలములో గాని కడిగి సాంబ్రాణి పొగ వేసి పీటపై పెట్టి పంచోపచారము లచే పూజించి "శ్రీకృష్ణః శరణం మమ" అను మంత్రమును ప్రతినిత్యము అయిదు వందల నలభై సార్లు భక్తి విశ్వాసములతో జపించుచుండవలెను. ఇట్లు చేయుచుండిన యెడల శ్రీకృష్ణుని దయకలిగి సాధ్యమయినంత త్వరలో కృష్ణదర్శనము లభించును. భక్తునియొక్క సర్వమనోభీష్టములు నెరవేర్చుచుండును.

సర్వాపదలు తొలగుటకు కృష్ణమంత్రము

మూలమంత్రము: "హే కృష్ణ! ద్వారకావాసిన్! క్వాసి యాదవ నందన ఆపద్భిః పరిభూతాం మాం త్రాయస్వ జనార్దన॥

విధానము: ఈ మంత్రమును ప్రతి నిత్యమూ నూట ఎనిమిదిసార్లు స్వయముగా జపించవలెను. కొన్ని రోజులయ్యేటప్పటికి స్వప్నములో కృష్ణుడు కనబడి శుభాశుభములు చెప్పుచుండెను. ఈ మంత్రమును వీలైై రెండు వేల జపించి వీలైై రెండు వందల సార్లు నేతితో హోమము చేసిన యెడల సిద్ధించును. ఆపదలు దరిచేరవు. ఎంతటి కష్టములైన శ్రీకృష్ణ పరమాత్మ అనుగ్రహము వలన సులువుగా విడిపోవును.

ఘోరమైన సంకటములు తొలగిపోవుటకు కృష్ణ మంత్రములు

హే కృష్ణ ద్వారకావాసిన్ క్వాసి యాదవ నందన॥
ఆపద్భిః పరిభూతాం మాం త్రాయస్వ జనార్దన॥
హే కృష్ణ ద్వారకా వాసిన్ క్వాసి యాదవనందన।
కౌరవైః పరిభూతాం మాంకిం న త్రాయసే కేశవ।

విధానము: ఈ పై రెండు మంత్రములను ముప్పది రెండువేల సార్లు జపించినయెడల ఘోరములైన సంకటములైననూ దూరముగా తొలగిపోవును. శాంతి సౌఖ్యములు లభించును.

దుఃస్వప్న దోషశాంతికి, వివిధ సిద్ధులు లభించుటకు సాధన

స్నానముచేసి శుచిగా తూర్పు ముఖముగా కూర్చుండి అచ్యుత కేశవ విష్ణు హరి సత్య జనార్దన హంస నారాయణ అను ఎనిమిది శుభనామములను పదిసార్లు జపించినయెడల పాపము హరించి దుఃస్వప్నముకూడా శుభఫలమునే ఇచ్చును.

భక్తి పూర్వకముగా విష్ణుః నారాయణః కృష్ణః మాధవో, మధుసూదనః హరిః నరహరిః రామః గోవిందశ్చైవ వామనః అను పది శుభకర నామములను, నూరుసార్లు జపించిన యెడల వ్యాధులు హరించిపోవును. ఒక లక్ష జపము చేసినయెడల కారాగార విమోచనము కలుగును. ఈ నామములనే పది లక్షలు జపించిన యెడల వంధ్య స్త్రీకి పుత్రుడు జన్మించును. హవిష్యాన్న భోజనము చేయుచూ పై నామములను జపించితే దరిద్రుడు ధనవంతుడగును. ఈ పది నామములను ఒక కోటిసార్లు జపించిన యెడల జీవన్ముక్తుడగును.

స్నానము జేసి, ఓం శివాయ నమః ఓం దుర్గాయైనమః ఓం గణపతయే నమః ఓం కార్తికేయాయనమః ఓం దినేశ్వరాయ నమః ఓం రాధాయైనమః ఓం లక్ష్మ్యైనమః ఓం సరస్వత్యైనమః అను ఎనిమిది మంత్రములను జపించుచుండినయెడల సర్వమనో రథములు సిద్ధించును. దుఃస్వప్నములును శుభఫలము నిచ్చును.

Scanned with OKEN Scanner

శ్రీ వేంకటేశ్వర మహా మంత్రము

మూలమంత్రము : "శ్రీ వేంకటేశాయనమః"

విధానము : ఈ వేంకటేశ్వర మహామంత్రము భక్తి ముక్తి రూపమైన ఫలము నిచ్చునది. కాబట్టి సర్వమంత్రములలోను, సుప్రసిద్ధమయి రహస్యముగా నున్నది. ఈ మంత్రమును ప్రతి నిత్యమూ వెయ్యి నూట ఎనిమిదిసార్లుగాని యథాశక్తిగాని, జపించుచూ శ్రీ వేంకటేశ్వరస్వామి వారికి ధూప దీప నైవేద్యాదులు సమర్పించుచుండిన యెడల భక్తునియొక్క సర్వమనోభీష్టములు నిస్సందేహముగా సిద్ధించు చుండును.

కలిదోష నివారణ మహా మంత్రము

శ్లో॥ హరే రామ! హరే రామ! రామ రామ హరే హరే ! హరే కృష్ణ! హరే కృష్ణ ! కృష్ణ కృష్ణ హరే హరే ! కృష్ణాయ వాసుదేవాయ హరయే పరమాత్మనే ప్రణత క్లేశనాశాయ గోవిందాయ నమో నమః అచ్యుతం కేశవం రామ నారాయణం ! కృష్ణ దామోదరం వాసుదేవ హరిమ్ శ్రీధరం మాధవం గోపికా వల్లభం ! జానకీ నాయకం రామచంద్రం భజే ! అను ఈ శ్లోకములను ఈ కలియుగమున నెవ్వరు ప్రతినిత్యమును పఠించెదరో వారికి సమస్త పాపములు నశించుననని శ్రీ భగవంతుడే భక్తుల కొరకు అనుగ్రహించి యున్నాడు.

మహామంత్ర చింతామణి

మూలమంత్రము : గోపీ జనవల్లభ చరణాన్ శరణం ప్రపద్యే నమో గోపీజనవల్లభా భ్యామ్.

ఓం అస్య శ్రీ మంత్ర చింతామణి నామ యుగళ మంత్రస్య భగవాన్ శివ ఋషిః గాయత్రీశ్చందః వల్లకీ కాంతో దేవతా నప్రియస్య హార్దాస్యే వినియోగః.

విధానము : ఈ మహామంత్ర చింతామణి మంత్రములు భగవాన్ శివుడు నారద మహర్షికి ఉపదేశించెను. ఈ మంత్రమునకు పురశ్చరణ చేయవలసిన పనిలేదు. ఎందువలననగా యిది స్వతస్సిద్ధ మంత్రము. ఈ మంత్రమునకు న్యాసములు చేయనక్కరలేదు. ఈ మంత్రసిద్ధికి దేశకాలనియమములు పాటించవలసిన పనిలేదు. ఈ మంత్రసిద్ధికి దేశకాలనియమములు చూచుకోనక్కరలేదు. బ్రాహ్మణుడు అరిమిత్రాది అర్హణములు చూచుకోనక్కరలేదు. బ్రాహ్మణుడు మొదలు చండాలుని వరకు సర్వమానవులు ఈ మంత్రమును జపించుటకు అధికారులే. స్త్రీలు శూద్రులు కూడా ఈ మంత్రమును జపించవచ్చును. మూగవారు, కుంటివారు, చెవిటివారు మొదలైన వారందరు కూడా ఈ మంత్రమును జపించుకోవచ్చును. హూణులు, కిరాతులు, పుళిందులు, పుల్కసులు, ఆభీరులు, యవనులు, శకులు మొదలైన భిన్న భిన్న జాతీయులు కూడ ఈ మంత్రమును జపించవచ్చును. దాంభికులు, అహంకారులు పాపాత్ములు మొదలైన వారు కూడా శ్రీకృష్ణుని యందు భక్తి కల్గియున్న యెడల ఈ మంత్రమును జపించుట కధికారులే. శ్రీకృష్ణుని యందు భక్తి లేని యెడల యజ్ఞములు చేసినవారు కాని, దానములు చేసినవారు కాని సర్వతంత్రములు చూచినవారు కాని, సత్యవాదులు కాని, వేదావేదాంగ విదులుకాని, తపోవ్రత పరాయణులు కాని బ్రహ్మనిష్ఠ చేసేవారు కాని ఈ మంత్రమును జపించకూడదు.

శ్రీకృష్ణునియందు భక్తి కలిగియుండిన యెడల ఎవరైననూ ఈ మంత్రమును జపించవచ్చును. అట్టి శ్రీకృష్ణ భక్తులకు ఈ మంత్రమును నుపదేశింపవలెను. ఈమంత్రమును జపించువారు రాధాసహిత శ్రీకృష్ణుని పూజించవలెను. ఈ మంత్రం ఒకసారి పలిచినంత మాత్రముననే ఫలితము యిచ్చును. అయిననూ ప్రతినిత్యమూ నూట ఎనిమిదిసార్లు జపించు చుండిన యెడల విశేష ఫలదాయకముగును. ఈ మంత్ర సాధకులకు శ్రీరాధాకృష్ణుల దయవలన అన్ని కష్టములు తొలగిపోయి, సకల భోగభాగ్యములు కలిగి అంత్యమున పరమపదము లభించునని శ్రీమహాదేవుడు నారద మహర్షికి ఉపదేశించెను.

ఏ జన్మయందైననూ భక్తి కలుగుటకు భగవత్ ప్రార్థన

శ్లో॥ నాథ యోనిసహస్రేషు యేషు యేషు వ్రజామ్యహం ।
తేషు తేష్వచలా భక్తిరచ్యుతాస్తు సదాత్వయి ।
యాప్రీతి రవివేకానాం విషయేష్వనపాయినీ
త్వామనుస్మరతః సామే హృదయాన్మా పసర్పతు ।

తా. అనేక యోనులయందు ఎక్కడ నేను జన్మించి యున్ననూ, నీయందు స్థిరమైన భక్తిని నాకు ప్రసాదింపుము. అవివేకులయిన మనుజులు విషయసుఖములయందు ఎంత గాఢముగా లగ్నము య్యుండెదరో, అట్లే నీయందు నాకుగల ప్రీతిని నా హృదయము నుండి తొలగిపోనివ్వకుము అని ప్రహ్లాదుడు భగవంతుని ప్రార్థించెను.

విష్ణు షోడశ నామజపము

శ్లో॥ ఔషధే చింతయే ద్విష్ణుం భోజనేచ జనార్దనమ్ శయనే పద్మనాభంచ వివాహేచ ప్రజాపతిమ్ । యుద్ధే చక్రధరం దేవం ప్రవాసేచ త్రివిక్రమమ్ నారాయణం తను త్యాగే శ్రీధరం ప్రియ సంగమే దుస్స్వప్నేస్మర గోవిందం సంకటే మధుసూదనమ్ కాననే నారసింహంచ అగ్నౌహి జలశాయినమ్ జలమధ్యే వరాహంచ పర్వతే రఘు నందనమ్ షోడశైతాని నామాని ప్రాతరుత్థాయ యః పఠేత్ సర్వ పాపవినిర్ముక్తో విష్ణులోకే మహీయతే!

ఔషధ సేవకాలమందు విష్ణునామమును, భోజనసమయ మందు జనార్దన నామమును, నిద్రించే సమయమందు పద్మనాభ నామమును, వివాహ కాలమందు ప్రజాపతి నామమును యుద్ధములో చక్రధర నామమును, ప్రయాణములో త్రివిక్రమ నామమును, మరణ సమయములో నారాయణ నామమును, ప్రియసంగమ సమయములో శ్రీధర నామమును దుస్వప్న దోష పరిహారము కొరకు గోవింద నామము, సంకటస్థితియందు మధుసూదన నామమును, అడవి యందు నృసింహ నామమును, అగ్ని ప్రమాదములయందు జలశాయి నామమును, నీటియందు వరాహ నామమును, పర్వతముపై సంచరించే కాలములో రఘునందన నామమును నడచి వెళ్ళునప్పుడు వామన నామమును స్మరించుచుండ వలెను. ప్రాతః కాలమందు లేచుటతోడనే ఈ విష్ణుషోడశ నామములను యెవరు చదువు చుందురో వారు విష్ణులోక మందు పూజింపబడుచుండెదరు.

ఏ కోరిక సిద్ధించుటకైనా విష్ణు సహస్రనామ పారయణం చేయు విధానం

మూలమంత్రము : రామో విరామో విరతో మార్గో నేయో నయో నయః రక్షాం కురు త్రితం దేవప్రియం మాం శరణాగతమ్

శ్రీ విష్ణుమూర్తి పటమును పంచోపచారములచే పూజించి, పైన పేర్కొనబడిన మంత్రమును, విష్ణు సహస్రనామ స్తోత్రములోని ప్రతి శ్లోకమునకు ముందు వెనుక సంపుటిచేసి, విష్ణు సహస్రనామ స్తోత్రమును రోజుకు యిరవై ఒక్కసార్లు చొప్పున పారాయణ చేయుచుండిన యెడల ఏ కోరిక అయినప్పటికీ శీఘ్రముగా నెరవేరును.

Scanned with OKEN Scanner

ఏ కష్టమైనా తొలగిపోవుటకు మంత్రము

మూలమంత్రము : "ఓం రాం రాం రాం రాం రాం రాం రాం కష్టం స్వాహా."

విధానము : ఈ మంత్రమును ప్రతినిత్యమూ నూట ఎనిమిదిసార్లు చొప్పున జపించుచుండిన యెడల ఏ కష్టమైనను అతి తొందరలో తొలగిపోవును. ఈ మంత్రము అనేకమందికి ఫలితములిచ్చి యున్నది. శ్రద్ధా, భక్తి విశ్వాసములతో జపించుటయే మంత్రము సిద్ధించుటకు ముఖ్యకారణమై యున్నది.

రోగ నివారక మంత్రము

మూలమంత్రము : దైహిక దైవిక భౌతిక తాపా రామరాజనహి కాహుందాబ్యాపా అల్ప మృత్యు నహికవని ఊపీగా సబుసుందర సబ బిరుజ శరీరా ఓం క్లీం తేజసే రాం తారక బ్రహ్మ స్వాహా తాహాయితో సహా ఈ మంత్రమును ప్రతి నిత్యమూ నూట ఎనిమిదిసార్లు చొప్పున జపించుచూ; రామ దేవునికి యథాశక్తిగా నైవేద్యము పెట్టుచుండిన యెడల సకల వ్యాధులు, కొంది రోజులలోనే నిస్సంశయముగా తొలగిపోయి ఆరోగ్యము లభించును.

శ్రీ సౌభాగ్యరామ మంత్రము

మూలమంత్రము : పునిమన బచనకరము రఘునాయక. చరన కమల బందేసబలాయక॥ రాజీవనయన ధరేధనుసాయకభగత్ విపవిభజన సుఖదాయక. ఓం నమోభగవతే సర్వేశ్వరాయ శ్రియః పతయేనమః. ఈ మంత్రమును ప్రతినిత్యమూ నూట ఎనిమిదిసార్లు జపించుచుండవలెను. దీని ఫలన ఆపదలు తొలగి సుఖములు గలుగును. ఈ మంత్రమును స్త్రీలు జపించు చుండిన యెడల సౌభాగ్యము స్థిరముగా నిలిచియుండును. సంపదలు వృద్ధి చెందును.

ఇరవై రకముల సిద్ధులు, సిద్ధ మంత్రము

అణిమా, లఘిమా, ప్రాప్తి, ప్రాకామ్యము, మహిమా, ఈశిత్వమూ, వశిత్వము, కామావసాయికే, దూరశ్రవణము, పరకాయ ప్రవేశము, మనోయాయిత్వము, సర్వజ్ఞత్వము, అగ్నిస్తంభన, జలస్తంభన, చిరంజీవిత్వము, ఆకలి, దప్పిక, నిద్రాస్తంభన, వాక్సిద్ధి, మరణించిన వారిని తిరిగియథేచ్ఛగ రప్పించుట, సృష్టిచేయుట, ప్రాణములను ఆకర్షించుట యివి యిరవై రకముల సిద్ధులు. **సిద్ధమంత్రము:**

"ఓం సర్వేశ్వరాయ సర్వ విఘ్న వినాశినే మధుసూదనాయస్వాహా"

ఈ మహామంత్రము అతి రహస్యమయినది. సర్వజనులకు సకలాభీష్టములు ఒసంగునట్టి కల్పవృక్షమువంటిది. ఈ మంత్ర జపమువల్లనే యోగులు, మునీశ్వరులు. దేవతలు అనేక సిద్ధులను పొందిరి. సత్పురుషులు ఈ మంత్రమును ఒక కోటిసార్లు జపించిన యెడల నిశ్చయముగా సిద్ధించును. నారాయణక్షేత్రములో వుండి హవిష్యాన్నమును తినుచూ ఈ మంత్రమును జపించుచుండిన యెడల బహుశీఘ్రముగా సిద్ధించును. కాశిలో మణికర్ణికాక్షేత్రములో (తీర్థము) వుండి జపము చేసినా సిద్ధించును. గంగాజల ప్రవాహమునకు నాల్గుమూరల దూరములో వుండే భూమి "నారాయణ క్షేత్రం" మని చెప్పబడును. ఈ ప్రదేశములో కూర్చుని జపము చేస్తే మంత్రము శీఘ్రముగా సిద్ధించును.

విపత్తులు తొలగుటకు రామ మంత్రము

మూలమంత్రము : రాజీవనయన ధరేధనుసాయక. భగత విపతిభంజన సుఖదాయక. రామాయ రామభద్రాయ రామ చంద్రాయ వేధసే, రఘునాథాయ నాథాయ సీతాయాః పతయే నమః.

విధానము : ప్రతి దినమూ, తెల్లవారుగట్ల లేచి స్నానము చేసి, ఏడు మాలలు (అనగా నూట ఎనిమిది పూసలుగల జపమాలతో ఏడుసార్లు జపించవలయును) ఒక మాల జపము పూర్తికాగానే గుగ్గిలము అగ్నిలో వేసి హోమము చేయవలెను.

ఇట్లు ఏడుమాలల జపములకు ఏడుసార్లు గుగ్గిలముతో హోమం చేయవలయును. హోమభస్మమును భద్రపరచు కొని, ఏదైనా పనిమీద వెళ్ళేటప్పుడు నుదుట బొట్టు పెట్టుకొనుచుండ వలయును. ఈ మంత్రమును ఈ విధముగా ప్రతినిత్యమూ జపించుచు, హోమభస్మము నుదుట ధరించు చుండిన యెడల విపత్తులు తొలగి సర్వకార్యములు నిరాటంకముగా సిద్ధించుచుండును. కోర్కెలు నెరవేరును. రాముని అనుగ్రహముతో వృద్ధి చెందును.

సకలాపదలను తొలగించి సౌభాగ్యమును కలిగించు హనుమన్మంత్రము

మూలమంత్రము : ఓం ఐం హ్రీం శ్రీం నమో భగవతే హనుమతే మమ కార్యేషు జ్వలం జ్వలం ప్రజ్వలం అసాధ్యం సాధయ సాధయ మాం రక్ష రక్ష సర్వ దుష్టేభ్యో హుం ఫట్ స్వాహా.

విధానము : ఈ మంత్ర జపమును మంగళవారమునాడు ప్రారంభించి, ప్రతిరోజూ నూట ఎనిమిదిసార్లు చొప్పున జపించు చుండవలెను. ఇట్లు ఏడు మంగళవారములు గడిచే వరకు జపము చేయవలెను. ఈ విధముగా జపము చేయుచుండిన యెడల ఇంట్లో అంతః కలహములు హరించిపోవును. దుష్టులవలన బాధలు కలుగకుండా వుండును. ఎటువంటి కష్టమైన కార్యమైనను సులభముగా నెరవేరుచుండును.

అన్నిటికంటె గొప్ప ఆశ్చర్యము

యక్షుడు ధర్మరాజును యిట్లు ప్రశ్నించెను.
ఆశ్చర్యపడవలసిన విషయమేది?
దానికి ధర్మరాజు ఇట్లు సమాధానమిచ్చెను -

శ్లో॥ అహన్యహని భూతాని గచ్ఛంతిహ యమాలయమ్,
శేషాః స్థిరత్వ మిచ్ఛంతి కిమాశ్చర్యమతః పరమ్॥

ప్రతిరోజు ప్రాణులు యమలోకమునకు వెళ్ళుచున్నారు. (లోకులెల్లరు యిరుగువారు చనిపోవుటను చూచుచున్నారు. అయినప్పటికిన్నీ బ్రతికియున్నవారు తాము శాశ్వతముగా (మరణము లేకుండా) వుండవలెనని కోరుచున్నారు. ఇంతకు మించిన ఆశ్చర్యము మరేది గలదు. (మహాభారతం)

అనిష్టములు తొలగి సర్వార్థములు సిద్ధించుటకు వాసుదేవ మంత్రము

మూలమంత్రము : ఓం రాం శ్రీం ఐం నమోభగవతే వాసుదేవాయ మమానిష్టం నాశయ నాశయమాం సర్వ సుఖ భాజనం సంపాదయ సంపాదయ హుం హుం శ్రీం ఐం ఫట్ స్వాహా

విధానము : ఈ మంత్రమును ప్రతినిత్యమూ నూట ఎనిమిదిసార్లు చొప్పున జపించుచుండిన యెడల సర్వానిష్టములు తొలగిపోయి సర్వకార్యములు సిద్ధించును. సర్వులు అనుకూలముగా నుండెదరు.

సర్వమనోరథములు సిద్ధించుటకు రాధా రమణ మంత్రము

మూలమంత్రము : ఓం ఐం హ్రీం శ్రీం నమోభగవతే రాధా ప్రియాయ రాధా రమణాయ గోపీ జనవల్లభాయ మమా భీష్టం పూరయ పూరయ హుం ఫట్ స్వాహా.

Scanned with OKEN Scanner

విధానము : కడిమి చెట్టు చెక్కతో చిన్నపీట చేయించి ఆ పీట పైన ఈ మంత్రమును పచ్చకర్పూరం కుంకుమ పువ్వు రెండూ సమభాగములుగా కల్పి నూరిన కల్కముతో, దానిమ్మపుల్ల కలముచే వ్రాసి ఆ మంత్రమును షోడశోపచారములతో పూజించి పైన పేర్కొనబడిన రాధా రమణ మంత్రమును రోజుకు పద్దెనిమిది వందల సార్లు చొప్పున జపించుచుండవలెను. మొత్తము ఒక లక్షా యిరవై అయిదువేల జపము పూర్తి చేసి జపదశాంశము నేతితో హోమం చేయవలయును. ఈ ప్రకారము చేయుచుండినయెడల సాధకునియొక్క సర్వమనోరథములు నిస్సంశయముగా సిద్ధించును.

వ్యాధి నివారణ కొరకు నారాయణ మంత్రము

మూలమంత్రము : అచ్యుతానంత గోవింద నామోచ్చారణ భేషజాత్ నశ్యంతి సకలారోగాః సత్యం సత్యం వదామ్యహం!


విధానము : శ్రీమన్నారాయణుని చిత్రపటము ఎదురుగా కూర్చొని, ధూప దీప నైవేద్యములు యిచ్చి శ్రీమన్నారాయణుని పూజించి పై మంత్రము చేత నూట ఎనిమిది సార్లు అభిమంత్రింపబడిన నీటిని వ్యాధిగ్రస్తుల చేత త్రాగించవలయును. ఇట్లు ప్రతినిత్యము చేయుచుండిన యెడల సకల వ్యాధులు సత్వరముగా హరించిపోవును. ఆరోగ్యము కాంతి లభించును. ఈ మహామంత్రము వ్యాధుల పాలిటి నారాయణాస్త్రము.

శ్రీ కృష్ణ ద్వాదశాక్షర మంత్ర ప్రభావము

మూలమంత్రము : "ఓం నమో భగవతే వాసుదేవాయ!

విధానము : ఈ మూల మంత్రమును పఠించుటలో విశేష విధులు లేవు. జాతి, మత, కుల, భేదములు లేకుండా స్త్రీలైనను, పురుషులైనను ఈ మంత్రమును జపించవచ్చును. కలశ స్థాపన, హోమములు మొదలైన పూజా విధానములు అవసరములేవు. "యః సప్తరాత్రం ప్రపఠన్ పుమాన్ పశ్యతి ఖేచరాన్" అని శ్రీమద్భాగవతములో చెప్పబడియున్నది. అనగా ఈ మంత్రమును పగలు, రాత్రి విడవకుండా ఏడురోజులు జపించినయెడల ఆకాశంలో అదృశ్యముగా తిరుగుచుండే సిద్ధులు, మునులు, గంధర్వులు, యక్షులు, కిన్నరులు మొదలైనవారు సాధకుని కంటికి కనబడెదరు. వారితో మాట్లాడవచ్చును. ప్రపఠన్ అని చెప్పబడియున్నది. కనుక యీ మంత్రమును బిగ్గరగా ఉచ్చరించుచుండవలెను. ఏ స్థితిలో నున్నాస్థలములో నున్నా ఈ మంత్రమును జపించవచ్చును.

భగవాన్ విష్ణుమూర్తి దయ గలుగుటకు విష్ణు దర్శనము లభించుటకు యంత్రము



విధానము : ఈ మంత్రమును మంచిగంధపు చెక్కతో చేయబడిన చిన్న పీటపైన మంచి గంధముచే, తులసి పుల్ల కలముతో వ్రాసిగాని, లేక పల్చటి రాగిరేకుపైన యీ యంత్రమును చెక్కించిగాని, ప్రతినిత్యమూ పూజించు చుండవలెను. మరియూ ప్రతి నిత్యమూ "ఓం నమో నారాయణాయ" అను మంత్రమును నూట ఎనిమిదిసార్లు జపించుచుండవలెను. అంతేగాక విష్ణు సహస్ర నామ స్తోత్రములోని ప్రతి శ్లోకమునకు మొదట చివర, ఓం నమో నారాయణాయ అను మంత్రమును సంపుటి చేసి, ప్రతి నిత్యమూ విష్ణు సహస్రనామ స్తోత్రమును ఒకసారి పారాయణ చేయుచుండవలెను. ఇట్లు ప్రతినిత్యమూ చేయుచుండిన యెడల విష్ణుమూర్తికి దయగలిగి సాధ్యమైనంత త్వరలో భక్తునకు ప్రత్యక్షమై సకల మనోభీష్టములను నెరవేర్చుచుండును.

భగవన్నామ మహిమ

ఏ కార్యము సిద్ధించుటకు ఏ యే భగవన్నామములను భక్తి శ్రద్ధలతో జపించవలయును?

★ **కామ – కామప్రద – కాంత – కామపాల – హరి – ఆనంద – మాధవ :** అను భగవన్నామములను జపించుచుండిన యెడల మనోభీష్టములు సిద్ధించును.

★ **రామ – పరశురామ – నృసింహ – విష్ణు – విక్రమ :** అను భగవన్నామములను జపించుచుండిన ఎడల శత్రువుపై జయము కలుగును.

★ **పురుషోత్తమ :** అను భగవన్నామమును ప్రతిరోజూ జపించుచున్న యెడల సకల విద్యలయందు అభివృద్ధి కలుగును.

★ **దామోదర :** అను భగవన్నామము ప్రతిరోజూ జపించుచున్న యెడల బంధ విముక్తుడగును.

★ **కేశవ – పుండరీ కాక్ష :** అను భగవన్నామములను ప్రతి నిత్యము జపించుచున్న యెడల అన్నిరకములైన నేత్ర వ్యాధులు హరించి పోవును.

★ **హృషీ కేశ :** అను భగవన్నామమును భయము కలిగిన సమయములో జపించుచున్న యెడల భయము తొలగిపోయి ధైర్యము ఉత్సాహము కలుగును.

★ **అచ్యుత – అమృత :** అనెడు భగవన్నామములను జపించి ఔషధములను పుచ్చుకున్న యెడల ఔషధము మిక్కిలి శక్తి వంతముగా పనిచేసి శీఘ్రముగా రోగనివారణ చేసి ఆరోగ్యము కలిగించును.

★ **అపరాజిత :** అను భగవన్నామమును జపించుచూ యుద్ధ రంగమునకు పోవుచున్న యెడల జయము కలుగును.

★ **చక్రి :** అను భగవన్నామమును జపించుచూ తూర్పు దిక్కుగా ప్రయాణము చేసిన యెడల జయము కలుగును.

★ **గదీ :** అను భగవన్నామమును జపించుచూ దక్షిణ దిక్కుగా ప్రయాణము చేసిన యెడల జయము కలుగును.

★ **శార్ఙ్గి :** అను భగవన్నామమును జపించుచూ పడమటి దిక్కుగా ప్రయాణము చేసిన యెడల జయము కలుగును.

★ **ఖడ్గీ :** అను భగవన్నామమును జపించుచుచూ ఉత్తర దిక్కుగా ప్రయాణము చేసిన యెడల జయము కలుగును. అనగా ఆయా దిక్కులకు ప్రయాణము చేయునప్పుడు ఆయా భగవన్నామములను పఠించుకొనుచు వెళ్ళుచుండిన యెడల సర్వతో జయము కలుగును.

★ **అజిత – అధిప – సర్వ – సర్వేశ్వర :** అను భగవన్నామములను జపించుకొనుచూ ఏ వ్యవహారములందు ప్రవేశించినను జయము కలుగును.

★ **నారాయణ :** అను భగవన్నామము జపించుచుండిన యెడల సర్వోపద్రవములు గ్రహ, నక్షత్ర, పీడలు ఆవేశించిన దోషములు, తుమ్ముల వలన కలిగే దోషములున్నూ హరించి పోవును.

★ నారసింహా : అను భగవన్నామమును జపించు చుండిన యెడల దొంగలు శత్రువులు మొదలయిన వారివల్ల కలిగే ప్రమాదములు తొలగిపోవుట.

★ జలశాయి : అను భగవన్నామమును జపించు చుండిన యెడల అగ్ని ప్రమాదములు దరి చేరవు. శీఘ్రముగా శాంతించును.

★ గరుడధ్వజ : అను భగవన్నామమును జపించు చుండిన యెడల సర్పము కరచిన వారికి విషము దిగిపోవును. సర్ప భయములుండవు.

★ వాసుదేవ : అను భగవన్నామమును స్నానము, దేవపూజలు, ప్రదక్షిణ నమస్కారములు, హోమాదులు చేయుచున్నప్పుడు జపించుచుండిన యెడల సర్వత్ర మంగళప్రదముగాను జయప్రదముగాను వుండును.

★ **అనంతా, అచ్యుతా :** అను భగవన్నామములను జపించుచూ ధన ధాన్యములు నిలవలు పోసుకున్న యెడల అక్షయముగా వృద్ధి చెందు చుండును.

★ **నారాయణా, శార్ఙధరా, శ్రీధర, పురుషోత్తమ, వామన, శంఖీ :** అను భగవన్నామములను జపించిన యెడల దుఃస్వప్న దోషములు హరించి పోవును.

★ **పర్యంకశాయీ :** అను భగవన్నామమును జపించు నీటి ప్రయాణము చేయుచున్న యెడల ప్రమాదములకు లోను గాకుండా సురక్షితులుగా నుండెదరు.

★ **బలభద్ర :** అను భగవన్నామమును, జపించుచూ ఏ కార్యమును ప్రారంభించినను జయప్రదముగా నెరవేరును. వాద వివాదములలోను. యుద్ధములోను జయము కలుగును.

★ **జగత్పతి :** అను భగవన్నామమును ప్రతినిత్యమూ జపించుచున్న యెడల సంతానములేని వారికి సంతానము కలుగును. సంతానము గల వారి సంతతి అభివృద్ధి చెందు చుండును.

★ **శ్రీశ :** అను భగవన్నామమును జపించుచున్న యెడల సర్వ కార్యములు జయప్రదముగా నెరవేరుచుండును.

★ **విశోకా :** అను భగవన్నామమును ప్రతినిత్యమూ జపించు చుండిన యెడల సర్వారిష్టములు తొలగిపోవును.

★ వాసుదేవా : అను భగవన్నామమును జపించుచున్న యెడల తుఫానులవల్లను, అగ్ని ప్రమాదములవలన, జల ప్రమాదమువలన ఎట్టి భయము వుండదు. అనగా ఆయా సమయములలో ఈ భగవన్నామమును జపించుచున్న యెడల ఆపదలలో చిక్కుకొనరు.

★ గోవిందా : అను భగవన్నామమును ప్రతినిత్యమూ జపించుచున్న యెడల ఈ కలియుగములో మనోవాక్కాయ కర్మములచే చేయబడే సమస్త పాపములు నశించిపోవును. గోవింద నామస్మరణే కలియుగములో మానవులను పాపముల నుండి రక్షించును.

★ **శ్రీహరి :** అను భగవన్నామమును జపించుచున్న యెడల నిప్పును. నీరు ఆర్పునట్లుగా చీకటిని సూర్యకాంతి పోగొట్టునట్లుగా ఈ కలియుగములో మానవుల పాపములను భస్మీపటలము చేయును.

★ **మాధవ :** అను భగవన్నామమును జపించుచుండిన యెడల సమస్త పాపములు నశించిపోవును.

★ **హరి :** భగవన్నామమును జపించు చుండిన యెడల సమస్త పాపములు నశింప చేయును. కృతార్థులయ్యెదరు. ఈ కలియుగములో గోవిందా, శ్రీహరీ, మాధవా, వాసుదేవా, అను నామములను భక్తి ప్రపత్తులతో జపించుకొని, కృతార్థులయ్యెదరు. ఇవియే కలియుగములో మానవులను రక్షించుటకు మహా మంత్రములు.

★ **కూర్మ, వరహా, లేక మత్స్య :** అను భగవన్నామములను, నదులు సముద్రము, ఏరులు మొదలైనవి దాటుచున్నప్పుడు జపించుచున్న యెడల ఎట్టి ప్రమాదములు కలుగక సురక్షితులయ్యెదరు.

★ **భ్రాజిష్ణు :** అను భగవన్నామమును విడవకుండా జపించుచున్న యెడల కాలిపోవుచున్న యిండ్లు మొదలయిన వాటి అగ్ని జ్వాలలు శాంతించి అగ్ని చల్లారి పోవును.

★ గరుడధ్వజ : అను భగవన్నామము జపించుచున్న యెడల జ్వరము, తలనొప్పి, ఆపదలు నశించిపోవును.

★ రామ : అను భగవన్నామమును జపించుచున్న వారలకు ఈ కలియుగములో సర్వత్రజయము, యశస్సు, కీర్తి, కలుగును. అంత్యమున భగవత్ సన్నిధానము లభించును.

★ **ఉత్తారణ :** అను భగవన్నామమును గాని, హలాయుధ అను భగవన్నామమునుగాని జపించుచు వ్యవసాయము చేయుట, తోటలువేయుట ప్రారంభించిన యెడల పంటలు సమృద్ధిగ పండి లాభము కలుగును.

★ **శ్రీ విష్ణు :** అను భగవన్నామమును ఏ గృహములో విడువకుండ జపించుచుండెదరో ఆ గృహస్థులకు సర్వతో మంగళప్రదముగా జయప్రదముగా నుండును. నిద్ర నుండి లేచినప్పుడు విష్ణు అను భగవన్నామమును నిద్రించపోయే ముందు మాధవా అను భగవన్నామమును భోజన కాలమందు గోవిందా అను భగవన్నామమును సర్వకాల సర్వావస్థలయందు మధుసూదన అను భగవన్నామమును జపించు చుండిన మానవులు ఈ కలియుగములో జన్మజన్మాంతరముల నుండి వెంటాడుచున్న సమస్త పాపములను నశింప చేసుకొని ఈ లోకమున సమస్త సౌఖ్యములు సమృద్ధిగా అనుభవించి తదుపరి మోక్షమును పొందెదరు.

రామనామ ప్రభావము

ఒకప్పుడు పార్వతీదేవి శివుని సన్నిధి నుండి "ఓ స్వామీ నామ జపములలో ఏ నామజపము వలన మహత్తరమైన ఫలితము కలుగునని ప్రశ్నించగా శివుడు ఓ పార్వతీ అన్ని నామముల యందు రామ నామమే మిక్కిలి శక్తి గలది, నేను సదా శ్రీ రామ నామమే జపించు చుండెదను. ఒక రామనామము సహస్ర విష్ణు నామములతో తుల్యమైనది. అని చెప్పి ఆ దిగువను వ్రాసిన మంత్రమును చెప్పెను.

శ్లో॥ శ్రీరామ రామ రామేతి రమే రామే మనోరమే ।
సహస్రనామ తత్తుల్యం రామనామ వరాననే

ఈ మహామంత్రమును నిరంతరము పఠించుచుండువారలు సమస్త సౌఖ్యములు అనుభవించి మోక్షమును పొందెదరు.

Scanned with OKEN Scanner

పరమశివుడు ఏ స్థితిలో వున్నది తెలుసుకుని పూజించే విధానము

ఏరోజు శివపూజ చేయుదురో, ఆరోజు తిథిని రెండు చేత హెచ్చించగా వచ్చిన మొత్తమును మరల అయిదుచే హెచ్చించవలెను. ఈ విధముగా హెచ్చించిన మొత్తమును ఏడుతో భాగించగా ఒకటి శేషము వచ్చినచో, శివుడు కైలాసము నందున్నట్లుగాను, రెండు శేషము వచ్చినచో పార్వతీ దేవి వద్ద వున్నట్లును, మూడు శేషము వచ్చినచో వృషభవాహనముపై వున్నట్లును నాలుగు శేషము వచ్చినచో సభామధ్యమున వున్నట్లును, అయిదు శేషము వచ్చినచో భోజనాలయమున వున్నట్లును 6 శేషము వచ్చినచో క్రీడా భవనము నందున్నట్లును సున్నా శేషము వచ్చినచో స్మశానమునందున్నట్లును తెలుసుకొనవచ్చును.

(1) కైలాసమునందు శివుడున్నప్పుడు చేసిన శివపూజ శివాభిషేకముల వలన సర్వసౌఖ్యములు లభించును.

(2) పార్వతీదేవి వద్ద శివుడున్నప్పుడు చేసి శివపూజ శివాభిషేకముల వల్ల సమస్త సుఖములు కలుగును.

(3) వృషభ వాహనుడై శివుడున్నప్పుడు చేసిన శివపూజ శివాభిషేకములవల్ల ఐశ్వర్యవృద్ధి కలుగును.

(4) సభా మధ్యములో శివుడున్నప్పుడు చేసిన శివపూజ శివాభిషేకవల్ల పుత్రపౌత్రాభివృద్ధి, కీర్తి కలుగును.

(5) భోజనాలయమున శివుడున్నప్పుడు చేసిన శివపూజ శివాభిషేకములవల్ల షడ్రసోపేతమయిన భోజనప్రాప్తి కలుగును.

(6) క్రీడాభవనమునందు శివుడున్నప్పుడు చేసిన శివపూజ శివాభిషేకములవల్ల సంతాపము అసౌఖ్యము కలుగును.

స్మశానమునందు శివుడున్నప్పుడు చేసిన శివపూజ శివాభిషేకములవల్ల మృత్యువు సంభవించును గాన శివపూజ శివాభిషేకములను చేసిన వారు ఈ వివరములను గమనించి 6, 0 శేషములలో శివుడున్నప్పుడు శివపూజను జేయకుండా శుభస్థానములయిన 1,2,3,4,5 స్థానములలో శివుడున్నప్పుడే శివపూజ శివాభిషేకములు జేయించిన శివాభిషేకము మేము చేయించియున్నాము. అందువలన తమకు ఏమి విశేషము కనిపించలేదని చెప్పుట కలదు. గాన, ఈ వివరములను గమనించి శివుడు శుభస్థానములలో వున్నప్పుడు శివాభిషేకములను జేయించి యెడల ఆ పరమశివుని కృపవలన తప్పక శుభఫలితములను పొందగలరు.

పుణ్య కథలు

రామునికంటే రామనామమే గొప్పది

మూలమంత్రము : "ఓం శ్రీరామ, జయరామ, జయ జయ రామ !"



శ్రీరామనామ మహామంత్రము యొక్క ప్రభావమును బుజువు పరుచునట్టి ఒక పుణ్యగాథ.

శ్రీరామచంద్రుడు లంకను జయించి తిరిగి అయోధ్యా పట్టణమునకు వచ్చిన పిమ్మట ఒకానొకనాడు విశ్వామిత్ర, నారద, వశిష్ఠాది మహాఋషులతో సభ దీర్చియుండెను. ఆ సభలో అనేక ధార్మిక విషయములపై చర్చ జరుపుచుండగా నారదుడు, "భగవంతుడు, భగవన్నామము - యీ రెండింటి యందు ఏది గొప్పది?" అని ప్రశ్నింపగా సభికులెవ్వరునూ ఎటూ చెప్పలేక పోయిరి. అంతట "భగవంతునికంటె భగవన్నామమే శ్రేష్ఠమైనది" దానినిప్పుడు నేను నిరూపించెదనని నారదుడు చెప్పగా సభ్యులందరూ ఆశ్చర్యపడిరి.

నారదుడు తన ప్రక్కనున్న హనుమంతుని పిలిచి, సభలోని ఒక విశ్వామిత్రునికి తప్ప తక్కిన మహాఋషుల కందరికీ నమస్కరింపుమని చెప్పెను. హనుమంతుడందుల కంగీకరించి, ప్రణామ సమయము వచ్చినప్పుడు, తక్కిన ఋషులకందరికీ, సాష్టాంగ దండప్రణామము లాచరించి, విశ్వామిత్రుని వదలివేసెను.

తరువాత నారదుడు విశ్వామిత్రుని ప్రక్కన చేరి 'యీ హనుమంతుని పొగరు చూడుము. నిండు సభలో మిమ్మవమానించెనని చెవిలో చెప్పి రెచ్చగొట్టెను. వెంటనే విశ్వామిత్రుడు ఉగ్రుడై శ్రీరాముని దగ్గరకుపోయి శ్రీరామా! హనుమంతుడు నన్ను ఈ నిండు సభలో అవమానించినాడు. కనుక రేపు సూర్యుడు అస్తమించు లోగా యీ హనుమంతుని నీ చేతులలోనే వధియింపుము అని శ్రీరాముని కాజ్ఞాపించెను. శ్రీరాముని మనస్సు తల్లడిల్లిపోయెను. అయినను గుర్వాజ్ఞను మీరజాలక హనుమంతుని వధియించుటకే శ్రీరాముడు నిశ్చయించుకొనెను.

ఈ వార్త అయోధ్యానగరమంతయు ప్రాకి జనులందరిని సంభ్రమాశ్చర్యములలో ముంచివేసెను. హనుమంతుడు భయభ్రాంతుడై రక్షణోపాయముపదేశింపుమని నారదుని ప్రార్థించెను. అంతట నారదుడు చిరునవ్వుతో హనుమంతుని చేరదీసి 'నాయనా! భయపడకుము. నేను చెప్పినట్లు చేయుము. తెల్లవారగట్ల నాలుగు న్నర గంటలకు నిద్రలేచి, సరయూ నదికి పోయి స్నానముచేసి నదిగట్టుపైన కూర్చుండి, చేతులు జోడించి 'ఓం శ్రీరామ జయ రామ జయజయరామ' అను మహామంత్రమును విడువకుండా, జపించు చుండుము. నీకెట్టి హానియు కలుగజాలదని నేనభయమిచ్చుచున్నాను' అని హనుమంతునకు నారదుడు శ్రీరామ మహామంత్రము నుపదేశము జేసెను.

నారదోపదేశానుసారము, హనుమంతుడు సరయూ నది గట్టుపై చేతులు జోడించి కూర్చొని శ్రీరామ మహామంత్రమును నిశ్చల వైరాగ్యముతో భక్తిశ్రద్ధలతో అకుంఠిత దీక్షతో జపించుచుండెను. ఈ విచిత్రమును వీక్షించుటకు, అయోధ్యానగర వాసులంతా గుంపులు, గుంపులుగా చేరి యుండిరి. విశ్వామిత్ర నారదాదిమహర్షులు చూచుచుండగా శ్రీరాముడు హనుమంతునిపై బాణవర్షము కురిపించుచుండెను. లంకా యుద్ధములో ఘోర రాక్షసులను సంహరించిన అనేక దివ్యాస్త్రములను ప్రయోగించినప్పటికీ, ఒక్క బాణమైనను హనుమంతుని గ్రుచ్చుకొనలేకపోయెను. సూర్యుడు అస్తమించబోవుచుండెను. చివరకు శ్రీరాముడు బ్రహ్మాస్త్రమును

Scanned with OKEN Scanner

తీసెను. జనులందరు 'హనుమాన్‌కి జై, హనుమాన్‌కి జై' అని కేకలు వేయసాగిరి. అందరికి ఆశ్చర్యకరముగా నుండెను.

ఇట్టి సమయములో నారదుడు, విశ్వామిత్రుని చెంతజేరి 'ముని సత్తమా! తమ క్రోధము నుపసంహరింపుడు, రాముని ప్రయాసయే గాని! ఒక్క బాణమైనను హనుమంతుని హింసింపలేదు. చూచితిరికదా! ఈ కష్టము నుండి తమ శిష్యుడైన రాముని తప్పింపుడు, రామదర్శనముకంటే, రామ నామ జప మహిమను మీరు ప్రత్యక్షముగా జూచితిరి కదా!' అనెను. వెంటనే విశ్వామిత్రుడు శాంతచిత్తుడై, బ్రహ్మాస్త్రముచే హనుమంతుని సంహరింపకుమని శ్రీరాముని కాజ్ఞాపించెను. తరువాత హనుమంతుడు జపమును చాలించి, శ్రీరామునకు, విశ్వామిత్రునకు సాష్టాంగ దండప్రణామము లాచరించెను. విశ్వామిత్రుడు రామదర్శనము కంటె రామనామమే గొప్పదని చెప్పి హనుమంతుని భక్తికి మెచ్చి ఆశీర్వాదము లొసంగెను.

ఆపదలనుండి రక్షించుటలో 'ఓం శ్రీరామ జయరామ జయ జయ రామ' అను మహామంత్రము మిక్కిలి శక్తివంతమైనది. మహామంత్రమునకర్థము : శ్రీరామయనిగా ఓ రామా అని పిలచుట, జయరామ' యనగా రాముని స్తోత్రము జేయుచున్నాను. నీవే నాకు శరణము అని మనస్సులో భావించుచుండవలెను.

ఈ ప్రకారముగా యీ శ్రీరామ మహామంత్రమును అకుంఠిత శ్రద్ధతో మిక్కిలి వైరాగ్యముతో పట్టుదలతో అహర్నిశము, జపించుచుండిన యెడల శ్రీరామ చంద్రుడు బహుత్వరగా అనుగ్రహించి సాక్షాత్కరించును. ఈ శ్రీరామ మంత్రములో పదమూడక్షరములు కలవు. పదమూడు లక్షల జపము పూర్తిచేసిన యెడల మంత్రము సిద్ధించునని శాస్త్రవచనము. సమర్థ రామదాసస్వామి యీ మహా మంత్రమును పదమూడుకోట్లు జపించెను. శ్రీరాముడు ప్రత్యక్షమయ్యెను రామనామ మహిమ అమితమైనది. ఈ మంత్రమును జపించి అనేకమంది మహనీయులు భగవత్సాక్షాత్కారమును బొందిరి. రామ నామమహిమ వర్ణనాతీతమైనది.

నారాయణ కవచ పారాయణ ఫలితములు

1963వ సంవత్సరములో భావనార్ అనేవారికి కాలిపిక్కలో భరించలేని పోటుపెట్టెను. ఎన్ని వైద్యములు చేయించినా తగ్గలేదు. నడచుట కష్టమైపోయెను. కొంతమంది డాక్టర్లు ఇది ఎముక క్షయయని, మరికొంతమంది యిది కేన్సరు వ్యాధియని చెప్పుచు, కాలు తీసివేస్తేగాని వ్యాధి బాధ తగ్గదని చెప్పిరి ఎన్నో వైద్యములు చేయించిరి ఆఖరకు కరెంటుట్రీటుమెంటుకూడా చేయించి నిరాశ పొందిరి. ఆ స్థితిలో ఒకరు వీరింటికి వచ్చి చూచిరి.

శ్రీ మద్భాగవతము షష్ఠస్కంధములోని 'నారాయణ కవచమును నిత్యము పారాయణ చేయుచున్న యెడల వ్యాధి నివారణ యగునని చెప్పిరి.

అది మొదలు వీరు ప్రతిరోజూ విడువకుండా భక్తి శ్రద్ధలతో శ్రీ నారాయణ కవచమును మిక్కిలి వైరాగ్యముతో పఠించుచుండగా క్రమముగా వ్యాధి పూర్తిగా తగ్గిపోయి, ఆరోగ్యము కలిగినది. వీరి వ్యాధిని ఎరిగిన డాక్టర్లందరు ఆశ్చర్యపడిరి. చూచితిరా! నారాయణ కవచమహిమ - ఈ కాలములో కేన్సరు ఎముక క్షయ మొదలుగా గల మొండి వ్యాధులు దీర్ఘవ్యాధులు ప్రబలముగా నున్నవి. అట్టివారు నారాయణ కవచ పారాయణ చేసి ఆరోగ్యవంతు లయ్యెదరు గాక - ఆరోగ్యవంతులు కూడా యీ నారాయణ కవచమును పారాయణ చేయుచుండిరేని దీర్ఘాయుర్దాయము - ఐశ్వర్యము లభించును. కోర్కెలు నెరవేరును. ఎంతటి మొండి వ్యాధులైనా హరించిపోవును.

నారాయణ మంత్ర మహిమ

మూలమంత్రము : 'ఓం నమో నారాయణాయ'

విధానము : అను యీ అష్టాక్షరీ మంత్రమును భక్తి శ్రద్ధలతో జపించుచుండువారు పరీక్షలలో ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణులయ్యెదరు. తెలివితేటలు అభివృద్ధి చెందును. చురుకుతనము కలుగును. సర్వకోరికలు నెరవేరును. ఉద్యోగము లేనివారికి ఉద్యోగము దొరకును. అధికారుల ఆదరణ లభించును.

శ్రీ త్రిపాఠి అనేవారు చిన్నతనము నుండి మందబుద్ధితో పరీక్షలలో తప్పిపోవుచుండగా వీరికి ఒక మహానుభావుడు ఈ నారాయణ మంత్రమును వుపదేశించెను. ఈ నారాయణ మంత్రమును భక్తిశ్రద్ధలతో జపించుచుండగా, క్రమక్రమముగా వీరు మహామేధావులై. అన్ని పరీక్షలలోను ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణులై పెద్ద పదవులలో నుండిరి.

శ్రీ విష్ణు సహస్రనామములలోని మంత్రమహిమ

మూలమంత్రం : అమృతాంశూద్భవో భానుః శశిబిందు సురేశ్వరః
ఔషధం జగతః సేతుః సత్యధర్మ పరాక్రమః

విధానము : ఈ మంత్రజపము రోజూ 108 సార్లు చేయుచుండుట వలన అనేకమందికి శారీరక మానసిక బాధలు హరించిపోయి ఆరోగ్యము శాంతి లభించినది. సుఖప్రసవములు జరిగినవి. భక్తుల పాలిటి కల్పవృక్షం శ్రీమన్నారాయణ మూర్తి.

1906 సంవత్సరములో ఒక చిన్న పల్లెటూరు స్కూలు మేష్టరుగా ఒక పంతులుగారు ఉద్యోగము చేయుచు ఆయన భార్యతో కలిసి నివసించుచుండగా ఒకనాటి అర్ధరాత్రి సమయములో ఆమెకు ఆకస్మికముగా ప్రసవవేదన కలిగెను. అది పల్లెటూరు అగుటవలన అచ్చట సరియైన వైద్యసహాయం లేనందున ఆ ప్రాంతములోనున్న కొంచెముగా తెలిసిన మంత్రసానిని పిలుచుకవచ్చిరి. కాని ఆ మంత్రసానికి అనుభవము లేనందునను సకాలప్రసవం కాకపోవుట చేతను ఆమె ప్రసవించలేక చాల బాధపడుచుండెను. ఆపన్నమైన ఎడల ప్రాణాపాయము తటస్థించునని అందరు భయపడుచుండిరి. ఆ స్థితిలో ఆమె భర్త పైన వ్రాసిన మంత్రమును భక్తి శ్రద్ధలతో జపించుచు భగవంతునియందు భారమువైచి మిక్కిలి వైరాగ్యముతో నుండిరి. ఇట్లు కొంతసేపుగడచుట తోడనే ఆమె సుఖముగా పుత్రుని ప్రసవించినది చూచితిరా? పైని వ్రాసిన మంత్రమహిమ. ఈ మంత్రము ప్రసవించలేక బాధపడు స్త్రీ వద్ద భక్తితో 108 సార్లు జపించిన యెడల సుఖప్రసవము కలుగును.

భగవన్నామమహిమ

శ్లో॥ అచ్యుతానంద గోవింద నామస్మరణ భేషజాత్
నశ్యంతి సకలారోగాః సత్యం సత్యం వదామ్యహమ్

అను మంత్రము మహిమను -

శ్లో॥ ఔషధం జాహ్నవీతోయం వైద్యోనారాయణోహరిః
అను మంత్ర మహిమను తెలియచేయు యదార్థ చరిత్ర:

శ్రీకరమగు భగవన్నామమును భక్తి శ్రద్ధలతో నిత్యమూ స్మరించుచుండుటవలన అత్యాశ్చర్యముగా అనేక శుభఫలితములు కలుగుచుండును. శ్రీ గోకుల్ ప్రసాద్ త్రిపాఠి అనువారు 1914 సం॥ మే నెలలో ప్రయాగకు వెళ్ళియుండిరి. ఆ సమయములో వీరి రెండు సంవత్సరముల కుమారునికి జ్వరము వచ్చుచుండెను. వీరు ప్రయాగలో నాలుగు రోజులుండి తిరిగివచ్చునప్పుడు గంగా తీర్థమును తెచ్చుకొనిరి. వీరు ఇంటికి వచ్చునరికి వీరి కుమారునికి జ్వరము తీవ్రమై టైఫాయిడ్ జ్వరముగా మారి కామెర్లు వచ్చి పిల్లవాడు క్రుంగి కృశించిపోయి ప్రాణాపాయస్థితిలో నుండెను.

Scanned with OKEN Scanner

ఆ స్థితిలో వున్న పిల్లవానికి రక్షించుటకు డాక్టర్లకు సాధ్యముగాదని భగవంతుడొక్కడే శరణ్యమని ఆలోచించి వెంటనే పైని వ్రాసిన

శ్లో॥ అచ్యుతానంత గోవింద నామనమ్మరణ భేషజాత్
నశ్యంతి సకలారోగా సత్యం సత్యం వదామ్యహమ్॥
అను మంత్రమును పిల్లవాని వద్దనుండి భక్తి శ్రద్ధలతో జపించుచు

శ్లో॥ ఔషధం జాహ్నవీతోయం వైద్యోనారాయణోహరిః

అను మంత్రమును జపించి గంగాజలమును పిల్లవానికి త్రాగించుచు భగవంతునియందు నమ్మిక మిక్కిలి వైరాగ్యముతో నుండగా రెండు మూడురోజులలో క్రమముగా పిల్లవానికి ఆరోగ్యము చేకూరి అందరిని ఆశ్చర్యవంతులను చేసినది. చూచితిరా భగవన్నామ మహిమ. పైని వ్రాసిన మంత్రమును నిత్యము పఠించుకొనుచుండు వారలకు మొండి వ్యాధులు దీర్ఘవ్యాధులునయమై ఆరోగ్యము శాంతి లభించుటయే గాక సర్వసౌఖ్యములు లభించును, ఐశ్వర్యవృద్ధి కలుగును.

కష్టములో ఇష్టదైవము కాపాడును

శ్లో॥ అనన్యాశ్చింతయంతో మాం యేజనాః పర్యుపాసతే
తేషాం నిత్యాభియుక్తానాం యోగక్షేమం వహామ్యహం॥

రామతారణ్ అనేవారు తన భార్యాపిల్లలతో కలిసి తన బంధువుల వివాహమునకు ఒక పల్లెటూరు వచ్చుచు రైలుదిగి రెండు ఎడ్ల బండి కట్టించుకొనెను, ఆ బండివాడు రామతారణ్ భార్యాపిల్లల మెడలోవున్న బంగారు నగలు చూచి ఎలాగయినా అపహరించాలన్న దుర్బుద్ధితో కొంతదూరం బండి వెళ్ళిన తరువాత, మానవ సంచారము లేనిచోటులో బండిని ఆపి, ఈ ప్రక్కనే మా ఊరు వున్నది. మా కుర్రవానిని తీసుకొని ఇప్పుడే వస్తానని చెప్పి వెళ్లి యింకొక ఇద్దరు మనుష్యులను కత్తులతో తీసుకొని వచ్చి రామ తారణ్ భార్యా పిల్లలమీద పడి నగలు అపహరించి హత్యచేయుటకు పూనుకొన్నారు. అకస్మాత్తుగా జరిగిన ఆ సంఘటనకి రామతారణ్ దిగ్భ్రాంతి చెంది, చేయునది లేక తన యిష్టదైవమునందు నమ్మిక నుంచి పైని వ్రాసిన శ్లోకమును పఠించుచు శ్రీకృష్ణ పరమాత్మను మనసారా ప్రార్థించుచు తిరుగుబాటు చేయకుండా వూరకుండెను. అంతట ఆ బండికి కట్టియున్న రెండు ఎద్దులు పిచ్చెక్కినట్లు గంతులు వేయుచు కట్లు తెంపుకొని బండివానితో సహా వున్న ఇద్దరిపైనకూడా పడి పొడిచి కుమ్మివేయసాగినవి. ఆ బండివాడు మిగిలిన ఇద్దరు వానిని ఆపుచేయలేక పరుగులెత్తి పారి పోయిరి. మరికొంత సేపటికి కొందరు ప్రయాణికులు వీరితో కలిసి జరిగినది విని దైవబలమునకు ఏది సాటిరాదని చెప్పుకొనుచు వీరిని వెంటబెట్టుకొని వెళ్ళి పోయిరి. చూచితిరా! దైవబల మహిమ.

"హరిః శరణమ్" మంత్ర ప్రభావము

కలకత్తా పట్టణములో ఒకప్పుడు, శ్రీ రూడమల్ జీ గోయంకా యను సుప్రసిద్ధ పండితుడుండెను, ఆయనకు ఒక విశ్వాసపాత్రుడైన సేవకుడు తప్ప వేరెవ్వరును లేరు. ఆయనకు ఒకసారి భయంకరమైన ప్లేగువ్యాధి సంభవించెను. ఆ సమయములో కలకత్తాలో పేరుమోసిన కైలాస చంద్రబోస్ అను గొప్ప డాక్టరు వచ్చి, రూడమల్‌జిని చూచి! వ్యాధి తీవ్రతనుబట్టి ఆ రాత్రికే మరణించునని చెప్పి వెళ్ళి పోయెను. కాని రూడమల్‌జీ నిరుత్సాహపడక, తన సేవకునిచేత గంగాజలమును తెప్పించి, ఆ గంగాజలమును శరీరముపై చల్లుకొని, పరిశుభ్రమైన వస్త్రములను గట్టుకొని శ్రీకృష్ణుని యొక్క సుందరమైన పటమును తన కెదురుగుండా బల్లపై పెట్టుకొని సేవకునిపిలిచి నీవు గదిలోనుంచి బయటకుపోయి, తలుపువేసి, బయట గొళ్ళెం పెట్టుము. ఈ రాత్రి నేను మరణింతెనని డాక్టరు చెప్పెను. దైవవశాత్తు నేను బ్రతికి యుండిన యెడల, నేను పిలిచినప్పుడు తలుపుతీయుము. లేని యెడల సూర్యోదయ మయిన తరువాత, మా బంధువులను పిలుచుకువచ్చి దహన సంస్కారములు చేయించుము అని చెప్పి బయటకు పంపివేసెను.

ఆ రాత్రి తెల్లవారు గట్ల నాలుగు గంటలకు శ్రీరూడమల్‌జీ పండితుడు తలుపుతీయుమని సేవకుని పిలిచెను. సేవకుడు తలుపు తీసి, గదిలోకి రాగానే తనకు బాగా ఆరోగ్యముగా నున్నదనియూ బ్రాహ్మణులకు భోజనములు పెట్టవలయుననియు. అందులకై గంగానదీ ఘాట్ దగ్గరవుండే బ్రాహ్మణులను, యితర బ్రాహ్మణ విద్వాంసులను నూరుమందిని భోజనమునకు పిలుచుకు రమ్మని వారికి భోజన ఏర్పాట్లు చేయుమని సేవకునినియోగించెను. మరల పన్నెండు గంటలయ్యే సరికి బ్రాహ్మణులువచ్చి తృప్తిగా భుజించి, దక్షిణలు కూడా తీసుకువెళ్ళిరి. డాక్టరు సర్, కైలాసచంద్రబోసు రూడమల్ జీ పండితుని బంధువుల యింటిలో ఒక రోగిని చూచుటకు ఆ సాయంకాలముపోయి రూడమల్ జీపండితుని దహన సంస్కారములు చక్కగా జరిపిరా అని ప్రశ్నించెను. శ్రీరూడమల్‌జీ పండితులు మరణించలేదని, ఆరోగ్యముగా వున్నాడని, బంధువులు చెప్పగావిని, ఆశ్చర్యచకితుడయిన డాక్టరు రూడమల్‌జి యింటికి వచ్చి మీరు ఏ ఘన ఔషధమును సేవించి యింత తొందరలో యిట్టి ఆశ్చర్యకరమయిన ఆరోగ్యమును సంపాదించితిరి? అని ప్రశ్నించెను.

పండితుడు చెప్పదొడగెను. డాక్టరు గారూ! మీరు ఆశవదలుకొని వెళ్ళిపోయినప్పటి నుంచి, మరణించబోయే నేను భగవత్స్మరణ చేసుకొంటూ మరణించుట మంచిదిగదాయని ఆలోచించితిని. అప్పుడు శ్రీమద్భాగవత మహాత్మ్యములో నారదుడు సనకసనంద నాదులను నిరంతరము 'హరిఃశరణమ్' అను మంత్రమును జపించు చుండుటవలన. ముసలితనమువలన బాధింపకుండా, అయిదేళ్ళ పిల్లలవలె నిర్మలారోగ్యముతో నున్నారుగదా అని పొగిడిన వాక్యములు గుర్తుకు వచ్చి నేను కూడా 'హరిశ్శరణమ్' మంత్రమునే మిక్కిలి భక్తితో గాఢ వైరాగ్యముతో జపించితిని. స్పృహ వున్నంతవరకు జపము చేయుచుంటిని. ఎంతవరకు స్పృహ వున్నదో నాకు తెలియదు తెల్లవారుగట్ల నాలుగు గంటలకు బాహ్యదృష్టి కలిగెను. శరీరము చల్లగానుండెను. గదిలో అటూ యిటూ పచార్లు చేసితిని ఏమీ బాధకలుగలేదు. ఇదంతా 'హరిశ్శరణమ్' మంత్ర ప్రభావమని తెలుసుకొంటిని. 'హరిఃశరణమ్' మంత్రము నాకు మందు. 'హరిఃశరణమ్' మంత్రమేనాకు డాక్టరు' అని శ్రీ రూడమల్ జీ గోయంకా పండితుడు చెప్పెను. మంత్రజపమును చేసుకొను చుండెను. చూచితిరా భగవన్నామ మహిమ.


గాయత్రీ మహామంత్ర జప మహిమ

గాయత్రీ మంత్రము: ఓం భూర్భువస్సువః తత్సవితుర్ వరేణ్యం భర్గోదేవస్యధీమహిధియోయోనః ప్రచోదయాత్

శ్రీదండిస్వామి విరజానందుల వారికి బాల్యములో మశూచికము సోకుటవలన దృష్టిలోపించెను. వీరికి గాయత్రీ మంత్ర జపముచే విద్య .లభించెను. వీరు తెలుసుకొని ఒక మహాత్ముని వలన గాయత్రీమంత్రమును ఉపదేశముపొంది హరిద్వారములో గంగానదిలో నిలబడి గంటల కొలది వీరు గాయత్రీజపము చేయు చుండెడివారు. ఇట్లు కొంతకాలము గడచెను. ఒకనాడు వీరు గంగా నదిలో నుంచి గాయత్రీజపము చేయుచుండగా నీపై దయకలిగినది. గాన యిక్కడ నుండి నీవు వెళ్ళుము. అను ఆకాశవాణి వినపడెను. అప్పటినుంచి యీ విరజానందుల వారికి ఏ గ్రంథమునైనను ఒకసారి విన్నంత మాత్రముననే కంఠస్థముగా వచ్చుచుండెను.

Scanned with OKEN Scanner

శ్రీ చండికానవార్ణ మహా యంత్రము



Scanned with OKEN Scanner

ఒకసారి ఒక విద్యార్థియందు గురువుగారి కోపముచే యాజ్ఞవల్క్యుడు నేర్చిన వేదములను కక్కివేయగా, మిగిలిన శిష్యులు తిత్తిరి పక్షులై వాటిని గ్రహించిరి. అవియే తైత్తిరీయములు. ఆ తరువాత యాజ్ఞవల్క్యుడు సూర్యుని ఉపాసించి శుక్ల యజుర్వేదమును పొందెను. ఇంతటి గొప్ప మహిమ గాయత్రీ మంత్రమునకు కలదు. గాయత్రీమంత్ర జపమువలన బుద్ధి వికసించునని చెప్పుటకు ఎంత మాత్రము సందేహము లేదు.

గాయత్రీ మంత్రము మహిమ

పూర్వకాలంలో కుండిన్యపుర విరజానందుని వారివద్ద దయానంద సరస్వతి అనేవారు విద్యాభ్యాసము చేయుచుండగా దయానంద సరస్వతి ఒకనాడు గురువుగారి వద్ద పాఠము అప్పగించలేకపోయెను. చెప్పిన పాఠము అప్పచెప్పనిదే క్రొత్త పాఠము చెప్పనని నియమము శ్రీ విరజానందులకు కలదు. అందువలన ఆ పాఠము వచ్చు వరకు క్రొత్త పాఠము చెప్పనని వారు ఆగ్రహించిరి. అందుచే దయానంద సరస్వతి తీవ్రమైన అవమానమునకు గురియై తీవ్రముగా యమునానదిలో పడిపోయి ప్రాణము తీసి, స్థిరమైన బుద్ధితో, మిక్కిలి పట్టుదలతో గట్టుపై కూర్చొని సూర్యోదయము లోగా పాఠము స్మరణకు రానియెడల యమునానదిలో పడి ఆత్మహత్య చేసుకొందునని ప్రతిజ్ఞచేసి, గాయత్రీ మంత్రజపమును మిక్కిలి భక్తితో కొంతవరకు చేసి తరువాత పాఠము చదువసాగెను.

సూర్యుడు ఉదయించుచుండగా దయానందునకు పాఠము పూర్తిగా వచ్చెను. వెంటనే తన గురువుగారి వద్దకు వచ్చి పాఠమును అప్పచెప్పి తాను చేసిన దీక్షను గురువుగారికి చెప్పెను. విరజానందుల వారు అమితానందమును పొందిరి. అప్పటి నుండి దయానందులవారు గాయత్రీమంత్రమును విడువకుండా ప్రతినిత్యము జపించుచూ అన్ని విద్యలందును ప్రవీణులైరి.

విద్యార్థులు : ఈ గాయత్రీ మంత్రజపమును విడువకుండా ప్రతి నిత్యము జపించినచో వారి మేధస్సు ప్రకాశించును. గాయత్రీ మంత్రమహిమ ... ఆ విద్యార్థులు ... విద్యాభ్యాసము ... ఎందరో ఈ గాయత్రీమంత్రమును జపించి మహాత్ములైరి. ఈ గాయత్రీ మంత్రమును ప్రతి నిత్యము విడువకుండా యథాశక్తిగా గాని, లేదా 108 సార్లుగాని జపించినచో యెడల బుద్ధి వికసించును. సాధకులు ... 1008 సార్లు జపించుచున్నయెడల అద్భుతమైన ఫలితములు పొందవచ్చును. ప్రతిరోజు ఒక నియమము ప్రకారము ఒక లక్ష గాయత్రీ మంత్రము జపించినచో సమస్త సిద్ధులూ లభించును మహాభాగ్యవంతులై పరమపదము కూడా లభించును.

పెదకళ్ళేపల్లి

కృష్ణాజిల్లా కృష్ణాతీరమందు పెదకళ్ళేపల్లి అను గ్రామం కలదు. అచ్చట ఒక గృహస్థుడు తన ఆవును మేతకు వదలి పెట్టుచు ఉండెను. సాయంకాలము ఆయావు ఇంటికి వచ్చునప్పుడు పొదుగు పాలులేకుండా వచ్చుచుండెను. ప్రతిరోజు ఆ ఆవు పాలను ఆపహరించుచుండిరని ఆ గృహస్థుడు అనుమానించి, ఒక రోజున ఆయావు వెంబడే వుండి కనిపెట్టి చూడగా ఆ రోజు సాయంకాలము ఆ గోవు ఒక పుట్టమీద పాలు కార్చుచుండెను. అది చూచి ఆ గృహస్థుడు పుట్టయందేమి గలదో యని త్రవ్వి చూడగా అందొక శివలింగముండెను. ఆ గోవు తన పాలతో ఆ శివలింగమును అభిషేకము చేయుచున్నదని గ్రహించి ఆశ్చర్యపడెను. ఆ త్రవ్వినప్పుడు గడ్డపారవల్ల శివలింగమునకు దెబ్బ తగిలెను. ఆ శివలింగమును చూచిన వెంటనే ఆ గ్రామస్థులందరూ అక్కడ గుడి కట్టించి భక్తితో నిత్య నైవేద్యములు చేయుచు పూజించుచుండిరి. ఇప్పటికిని అచ్చట గుడి ప్రసిద్ధముగా ఉన్నది. ఎందరో భక్తులు అచ్చటకు వచ్చి పూజించి తమ కోర్కెలను నెరవేర్చుకొనుచుండిరి. ఇట్లు మన భారతదేశములో ఎన్నో శివలింగములు స్వయంభువులై వెలసి ఎంతో ప్రసిద్ధముగా మొదలుకొనిన భక్తులను సర్వశ్రేయము కలుగు దేశమును రక్షించుచున్నవి. ఇట్టి పవిత్రదేశమున పుట్టిన మనము ధన్యులము.

వివిధ మంత్ర యంత్ర తంత్ర సాధన రహస్యములు

ఈ సిద్ధయంత్ర మంత్ర తంత్రములు అనుభవమునకు వచ్చినవి. ఎవరికి కావలసినవి, వారు చేసుకొనిన యెడల తప్పక ఫలితములకు వచ్చును.

అష్టముఖ గండభేరుండ జ్వాలా నృసింహ మహాయంత్ర మంత్ర సాధన రహస్యములు

ఏవంగుణ విశేషణ విశిష్టాయాం శుభతిథౌ మమ సమస్త విద్యార్థ లాభసిద్ధ్యర్థం శ్రీ మహాలక్ష్మీ సమేత శ్రీనరసింహ ముఖ గండ భేరుండ జ్వాలా నృసింహ మంత్ర జపం కరిష్యే

ఓం అస్య శ్రీ అష్టముఖగండభేరుండ జ్వాలా నృసింహ మహామంత్రస్య సంకర్షణ ఋషిః త్రిష్టుప్ ఛందః శ్రీఅష్టముఖ గండభేరుండ జ్వాలా నృసింహో దేవతా హ్రాం బీజం క్లీం శక్తిః ఫట్ కీలకం మమ సమస్త విద్యాహారంగా సిద్ధ్యర్థే అష్టముఖ గండ భేరుండ జ్వాలా నృసింహ మహామంత్ర జపే వినియోగః

న్యాసము : హ్రాం అంగుష్ఠాభ్యాం నమః! క్లీం తర్జనీభ్యాం నమః హ్రూం మధ్యమాభ్యాం నమః హ్రైం అనామికాభ్యాం నమః హ్రౌం కనిష్ఠికాభ్యాం నమః హ్రః కరతల కరపృష్ఠాభ్యాం నమః

హ్రాం - హృదయాయనమః క్లీం । శిరసేస్వాహా । హ్రూం - శిఖాయైవషట్ । హ్రైం కవచాయహుం । హ్రౌం నేత్ర త్రయాయవౌషట్ । హ్రః - అస్త్రాయఫట్ ।

భూర్భువస్సువరోం సహస్రాయహుంఫట్ ఇతిదిగ్బంధః

ధ్యానము : క్లీం వందేహం గండభేరుండ సింహవ్యాఘ్రవరాహసవిత క్రోడవానరశ్వగరుడవ్యాళ్లా శాష్టముఖం సదా ద్వాత్రింశద్భుజాయుక్తం చ శంఖ చక్ర గదాదిభిః । అతిరౌద్రం మహాసింహం సింహాసనస్థితమ్ కోటి సూర్య ప్రతీకాశం జ్వాలావక్త్ర సమన్వితమ్ ఏవం ధ్యాత్వా మహావిష్ణుం సర్వశత్రునిబర్హణమ్

మూలమంత్రము : "ఓం హ్రాం క్లీం హ్రూం హ్రైం హుం హ్రాం శ్రీం హ్రాం హ్రీం నమః అష్టముఖ గండభేరుండ నృసింహాయ మహోగ్రరూపాంతకాయ హుంఫట్, ఖ్యాదిత్యం ప్రత్యక్షం ప్రత్యక్ష సర్వశత్రూన్ ఛింది ఛింది భింది భింది హంది హంది హన హన ఫట్ ఫట్ ।

జపము : పైన పేర్కొనబడిన మూలమంత్రమును లక్షసార్లు యెడతెగ పాల్లు జపించిన యెడల సిద్ధించును. జపానంతరము, తర్పణ, అంగన్యాస, కరన్యాస, ధ్యాన, పంచ పూజలు చేయవలెను.

శ్రీ అష్టముఖ గండభేరుండ జ్వాలా నృసింహ మహాయంత్రము

హ్రాం	క్లీం	హ్రూం	హ్రైం	హుం	హ్రాం	శ్రీం	హ్రాం
హ్రీం	న	మః	అ	ష్ట	ము	ఖ	గం
డ	భే	రుం	డ	నృ	సిం	హా	య
మ	హో	గ్ర	ర	ూపాం	త	కా	య
ఖ్యా	ది	త్యం	ప్ర	త్య	క్షం	ప్ర	త్య
క్షం	స	ర్వ	శ	త్రూ	న్ ఛిం	ది	ఛిం
ది	భిం	ది	భిం	ది	హం	ది	హం
ది	హ	న	హ	న	ఫట్	ఫట్	

ఆం క్రోం యం (యంత్రమునకు ఇరువైపుల)

దిగ్బంధన మంత్రములు

(1) లంలం భూతమండలం ప్రళయాంకుశేన ఇంద్రదిగ్బంధయామి వజ్రాయస్వాహా (2) లంలం భూతమండలం ప్రళయాంకుశేన ఆగ్నేయదిగ్బంధయామి అగ్నివజ్రాయస్వాహా (3) లంలం భూతమండలం ప్రళయాంకుశేన యామ్య దిగ్బంధయామి మృత్యుజ్రాయస్వాహా (4) లంలం భూతమండలం ప్రళయాంకుశేన నిరృతి దిగ్బంధయామి రక్షోవజ్రాయస్వాహా (5) లంలం భూతమండలం ప్రళయాంకుశేన వరుణదిగ్బంధయామి వరుణ వజ్రాయస్వాహా (6) లంలం భూతమండలం ప్రళయాంకుశేన వాయవ్యదిగ్బంధయామి జ్వాలావజ్రాయ స్వాహా (7) లంలం భూతమండలం ప్రళయాంకుశేన కుబేర దిగ్బంధయామి క్రుద్ధోల్కా వజ్రాయ స్వాహా (8) లంలం భూతమండలం ప్రళయాంకుశేన ఈశాన్యదిగ్బంధయామి మహర్నవ వజ్రాయ స్వాహా (9) లంలం భూతమండలం ప్రళయాంకుశేన పాతాళదిగ్బంధయామి ఆధార వజ్రాయస్వాహా (10) లంలం భూతమండలం ప్రళయాంకుశేన అంతరిక్షదిగ్బంధయామి అనాహత వజ్రాయ స్వాహా (11) లంలం భూత మండలం ప్రళయాంకుశేన ఆకాశ దిగ్బంధయామి సహస్రార వజ్రాయ స్వాహా

ఏకాదశదిక్షు గండభేరుండ నృసింహాయ మాం రక్షరక్షస్వాహా - ఇతి దిగ్బంధనమ్

అష్టముఖ గండభేరుండ జ్వాలా నృసింహ ప్రత్యేక ముఖ మూల మంత్రాః

1. ఓం నమోభగవతే అష్టముఖ గండభేరుండ అఘోర వక్త్ర మహామారుతి వక్త్రరాజాయ శరభసాళ్వ ప్రాణాపహారాయ సకల శత్రుసంహార కారణాయ మాం రక్ష రక్ష హ్రూం ఫట్ స్వాహా - ఇతి గండభేరుండ మూలం.

2. ఓం నమో భగవతే అష్టముఖ గండభేరుండ ఆది నృసింహాయ హిరణ్యాక్ష కుక్షిచ్ఛేదనాయ ప్రహ్లాదోద్ధారాయ దానవ సకల గ్రహ వినాశాయ మాం రక్ష రక్షక్లీం ఫట్ స్వాహా ఇతి నృసింహమూలం.

3. ఓం నమోభగవతే అష్టముఖ గండభేరుండ అఘోర వ్యాఘ్రవక్త్రాయ మహిష, రాక్షస ప్రాణాపహారాయ మహామదోన్మత్తాయ మహాహస్తాయ హ్రూం ఫట్ స్వాహా ఇతి వ్యాఘ్ర మూలం.

4. ఓం నమోభగవతే అష్టముఖ గండభేరుండ ఆదిహయ గ్రీవాయ సకల మూఢత్వ వినాశనాయ సకలవేద సకల శాస్త్ర సకల విద్యాధరాయ సకల శత్రుక్షోభాయ సకలైశ్వర్య ప్రదాయహ్రాం ఫట్ స్వాహా ఇతి హయగ్రీవ మూలం.

5. ఓం నమో భగవతే అష్టముఖ గండభేరుండ ఆది వరాహాయ అష్టదారిద్ర్య ధ్వంసనాయ అష్టైశ్వర్య ప్రదాయ అష్టపుత్ర ప్రదాయ అఖిలైశ్వర్యాయ హుంఫట్ స్వాహా ఇతి వరాహమూలం.


6. ఓం నమో భగవతే అష్టముఖ గండభేరుండ అఘోర మహా వానరేంద్రాయసర్వ గ్రహోచ్చాటన నాయసకల రాక్షస సంహారణాయ సకల సురాసుర వందితాయ సకలజన మోహనాకర్షణాయ హ్రాంఫట్ స్వాహా ఇతి ఆంజనేయ మూలం.

7. ఓం నమోభగవతే అష్టముఖ గండభేరుండ ఘోర పక్షమహామారుత పక్షిరాజాయ అష్టమహా నాగకులాంతకాయ అష్టమహా సర్పవిషభక్షణాయ జరామరణ వర్జితాయ జగదీశ్వరాయ క్లీంఫట్ స్వాహా । ఇతి గరుడ మూలం.

8. ఓం నమోభగవతే అష్టముఖ గండభేరుండ భల్లూక మహారాజాయభయవినాశనాయ భక్త ప్రియాయ భక్త ప్రసన్న ముఖాయ భక్తముఖ రంజితాయ, హ్రాం ఫట్ స్వాహా. ఇతి భల్లూక మూలం.

మంత్రసిద్ధి ఫలము : ఈ అష్టముఖ గండభేరుండ జ్వాలా నృసింహ మహామంత్ర సిద్ధి పొందినవారికి సకల శత్రునాశనము సకలైశ్వర్య ప్రాప్తి, సర్వవ్యాధినివారణము, సర్వజనవశ్యకర్షణ, భూతాపహము, దరిద్రనాశనము, పుత్రసంతానప్రాప్తి, సర్వమనోభీష్టసిద్ధి ఇహపర సౌఖ్యములు నిస్సందేహముగా లభించును.

పంచముఖ ఆంజనేయ మహాయంత్ర మంత్ర మహిమ విధానము



మూలమంత్రము : "ఓం హ్రీం హ్రాం శ్రీం హ్రాం హ్రీం హనుమతే"

పంచముఖ ఆంజనేయ పటముగాని లేదా ఆంజనేయ పటములు గాని పూజలో పెట్టి ప్రదక్షిణ నమస్కారములు చేయవలయును.

(1) ఈ యంత్రమును వేదపెట్టి, పసుపుతో ప్రతిష్ఠ జేసి దాని మీద ఆంజనేయ పటమును స్థాపించవలయును.

(2) పూజావిధానము : తమలపాకు దూదిని వత్తిచేసి, నెయ్యి, నూనె, ఆముదము ఈ మూడు కలిపి దీపారాధనము ప్రతిదినమును చేయవలయును. మరియును ప్రతిదినమును సింధూరమును బొట్టుగాని, పుష్పములు, కర్పూర పండ్లుగాని, స్త్రీలైన యెడల పసుపుతోటి గట్టుకొని, పై మంత్రమును నిష్ఠతో భక్తితో ధ్యానముచేయుచూ చేతులు జోడించుకొని, సంఖ్య మార్లు ప్రదక్షిణ నమస్కారములను చేయవలయును. ఇట్లు నలభై దినములు విడువక చేయుచుండవలయును.

(3) నియమములు : ప్రతి శనివారమున్నూ, ఒంటిపూట భోజనము చేయవలయును. వడపప్పును, పానకమును పూజ యందు నైవేద్యం పెట్టవలయును. అప్పములను నైవేద్యం పెట్టవలయును. ఈ నలభై రోజులున్నూ ప్రదక్షిణము చేసి, పూర్తి అయిన తరువాత తమ శక్తి కొలది మహానైవేద్యమును నైవేద్యం యథాశక్తిగా అన్నదానము చేయవలయును. ఈ నలభై రోజులు

నేలయందే పరుండవలెయును. స్త్రీ బహిష్టు అయిన యెడల ఏడు రోజులు విడిగానుండి మరల వ్రతమును ప్రారంభింపవలెయును. పురుషులు ప్రాతః సాయంకాలములందును పై మంత్రమును శక్తి కొలది జపించుచూ నలభై దినములు పూజింపవలెయును. వ్రత సంపూర్తిలోగా సంభోగమును చేయకూడదు. స్త్రీ, పురుషులు మూత్రము విసర్జించిన వెంటనే ఆ స్థానమును నీటితో పరిశుద్ధము చేయవలెయును.

మహిమ : ఈ పంచముఖ అంజనేయ మహాయంత్రమును పూజించుటవలన గ్రహబాధలు. గర్భస్రావ దోషములు, సంతానము కలగనట్టి దోషములు, సంతానమే కలుగకుండు వారి వంధ్యా దోషములు, తీరరాని రోగములు, గృహారిష్టములు ఎల్లప్పుడుండు చింతలు, గ్రామాదులలో కలరా, ప్లేగు, స్ఫోటకము, జ్వరములు, ఇతర ప్రయోగములు మొదలైన వన్నియూ పటాపంచలై పోవును, ఇందుకు సందియము లేదు! ఇది పరమరహస్యము మహర్షి వాక్యము. రాగిరేకును బిళ్ళగా చేయించి ఒకవైపున ఈ పంచముఖ అంజనేయ మహామంత్రమును, మరొకవైపున పంచముఖ అంజనేయ ప్రతిమను చెక్కించి చిన్న బిడ్డలకు మెడయందు గట్టిన పక్షమున ఆ బిడ్డలకు బాలగ్రహ దోషములు సంధి దోషములు తగులనే తగలవు. మరియు ఆరోగ్యవంతుడై తేజస్సుగలవారై బలము గలిగి దినదిన ప్రవర్ధమానులై యుందురు.

శ్రీ శివస్తోత్రము

ఈ స్తోత్రమును చదువుకొనుచు శివాలయములో ప్రదక్షిణలు చేసినను లేదా శివలింగమునకు సమీపములో కూర్చొని ఈ స్తోత్రంను పఠించుచుండవలెను. దుష్టగ్రహ దోషములు ఏలినాటి శనిదోషములు తొలగిపోవును. సర్వకార్యములు జయప్రదముగా నెరవేరును. దారిద్ర్యము నశించి ధనవంతులు కీర్తివంతులు నయ్యెదరు.

నమస్తే నమస్తే మహాదేవ శంభో! నమస్తే నమస్తే ప్రపన్నైక బంధో! నమస్తే నమస్తే దయాసార సింధో! నమస్తే నమస్తే నమస్తే మహేశ.

నమస్తే నమస్తే జగజ్జన్మ హేతో! నమస్తే నమస్తే వృషాధీశకేతో! నమస్తే నమస్తే మహాపుణ్య హేతో! నమస్తే నమస్తే నమస్తే మహేశ

నమస్తే నమస్తే మహామృత్యుహారిన్ । నమస్తే నమస్తే మహాదుఃఖహారిన్ । నమస్తే నమస్తే మహాపాపహారిన్ । నమస్తే నమస్తే నమస్తే మహేశ.

నమస్తే నమస్తే సదాచంద్రమౌళే నమస్తే నమస్తే సదాశూలపాణే । నమస్తే నమస్తే హ్యాసర్జ్య విలోతే । నమస్తే నమస్తే మహాతాపహారిన్.

సర్వదా శర్వ సర్వేశ సర్వోత్తమ మహేశ్వర ।
తవనామామృతం దివ్యం జిహ్వాగ్రే మమతిష్ఠతు ।
దయసముద్రాయ నటేశ్వరాయ ।
ధనేశ మిత్రాయ సుధామయాయ ।
కామస్వరూపాయ మహేశ్వరాయ ।
శివాసమేతాయ నమశ్శివాయ ।
వేదాంత వేద్యాయ మహోదయాయ ।
కైలాసవాసాయ శివావరాయ
శివస్వరూపాయ సదాశివాయ
శివాసమేతాయ నమః శివాయ ।
మహేశ్వరాయ శ్రితవత్సలాయ
శ్రీ నీలకంఠాయ మహాంతకాయ
కుందేందు శంఖ స్ఫటికోపమాయ
శివాసమేతాయ నమః శివాయ!
బ్రహ్మేంద్ర విష్ణ్వాది సురార్చితాయ
దేవాదిదేవాయ దిగంబరాయ
అనంత కల్యాణ గుణార్ణవాయ
శివాసమేతాయ నమః శివాయ!

శ్రీ మహాలక్ష్మి స్తోత్రము

ఈ మహాలక్ష్మి స్తోత్రమును ప్రతిదినము పఠించువారు ధనధాన్య సమన్వితులై, శతృజయమును కలిగి ఆయురారోగ్యములను శ్రీమహాలక్ష్మి ప్రసన్నత్వమును గలవారగుదురు.

నమస్తేస్తు మహామాయే శ్రీ పీఠేసురపూజితే
శంఖచక్రగదాహస్తే మహాలక్ష్మి ర్నమోస్తుతే ।
నమస్తే గరుడారూఢే డోలాసురభయంకరి
సర్వరూప హరే దేవి మహాలక్ష్మి ర్నమోస్తుతే ।
సర్వజ్ఞే సర్వవరదే సర్వదుష్ట భయంకరి !
సర్వదుఃఖహరేదేవి మహాలక్ష్మి నమోస్తుతే ।
సిద్ధిబుద్ధి ప్రదే దేవి భుక్తి ముక్తి ప్రదాయిని ।
మంత్రమూర్తే సదాదేవి మహాలక్ష్మి ర్నమోస్తుతే ।
ఆద్యంతరహితేదేవి ఆదిశక్తే మహేశ్వరి ।
యోగజ్ఞే యోగసంభూతే మహాలక్ష్మి ర్నమోస్తుతే ।
స్థూల సూక్ష్మే మహారౌద్రే మహాశక్తే మహోదరే ।
మహాపాప హరే దేవి మహాలక్ష్మి ర్నమోస్తుతే ।
పద్మాసనస్థితేదేవి పరబ్రహ్మ స్వరూపిణి ।
పరమేశి! జగన్మాత ర్మహాలక్ష్మి ర్నమోస్తుతే ।
శ్వేతాంబరధరే దేవి నానాలంకార భూషితే.
జగత్ స్థితే! జగన్మాత ర్మహాలక్ష్మి ర్నమోస్తుతే ।
మహాలక్ష్మ్యష్టకం స్తోత్రం యః పఠేద్భక్తి మాన్నరః ।
సర్వసిద్ధి మవాప్నోతి రాజ్యం ప్రాప్నోతి సర్వదా ।
ఏకకాలే పఠేన్నిత్యం ధనధాన్యసమన్వితః ।
ద్వికాలం యఃపఠేన్నిత్యం ఆయురారోగ్య సంభవమ్ ।
త్రికాలం యః పఠేన్నిత్యం మహాశత్రువినాశనం ।
మహాలక్ష్మి ర్భవేన్నిత్యం ప్రసన్నావరదాభవేత్ ।

వివిధ శ్రీ రామమంత్రములు

(1) "శ్రీరామః శరణం మమ"

భగవానుడగు శ్రీరాముడు తనను సమస్త బాధలనుండి (ప్రారబ్ధ బాధలు యముని భయములాటివాటి నుంచి కూడా) రక్షించును. అనెడి పూర్తి విశ్వాసముతో యీ మంత్రమును తొమ్మిది లేదా ఇరవై ఒకటి లేదా నలభై రోజులలో ఎనిమిది లక్షల జపము పూర్తి చేయు సాధకుడు కేవలము 'సాంసారికమైన కోరికలను నెరవేర్చుకొనుటే గాదు' ఆధ్యాత్మిక ఔన్నత్యమును కూడా పొందగలడు.

(2) "ఓం రామాయ హుంఫట్ స్వాహా"

ఎనిమిది లక్షలు జపము చేసినచో ఈ మంత్ర సిద్ధియగును ఈ మంత్రము సమస్త కోరికలను నెరవేర్చును.

(3) "ఓం త్రైలోక్య నాథాయనమః"

తొమ్మిది లక్షలు జపము చేసినచో ఈ మంత్రము సిద్ధి యగును. ఈ మంత్రముసాధకుని సమస్త ఆశయములను నెరవేర్చును.

(4) "ఓం హ్రీం శ్రీం శ్రీదాశరథయేనమః"

పదకొండు లక్షలు జపము చేసినచో ఈ మంత్రసిద్ధి యగును.

(5) "శ్రీరామ జయరామ జయజయరామ"

ఆంజనేయుడు ఈ మంత్రమును జపము చేయు చుండును. ఛత్రపతి శివాజీ మహారాజు గురువైన సమర్థ రామదాసు గోదావరీ తీరమున ఈ మంత్రమును పదమూడు లక్షలుజపము చేసి మంత్ర సిద్ధి పొందెను. ఇది అలౌకికమైన మహామంత్రముగా గ్రంథములు వర్ణించియున్నవి. మంత్రముగా దీనిని జపించువారు బయటకు వినిపించకుండా గుప్తముగా చేయవలెను. సంకీర్తనగా దీనిని చేయువారు దశదిశల మారు మ్రోగునటుల బిగ్గరగా చేయునప్పుడు

ఈ మంత్రమును అందరూ అన్ని సమయములందును జపించవచ్చును. దీనికి ఏ విధమైన నిషేధములు లేవు. పదమూడు లక్షలు జపము చేసినచో ఈ మంత్రము సిద్ధియగును. ఇది సమస్త సిద్ధులను యిచ్చును.

(6) "ఓం ఆద్య పురాణ పురుషోత్తమాయ బ్రహ్మణే నమః"

ఈ మంత్రమును పదిహేడు లక్షలు జపము చేసినచో మంత్రసిద్ధియగును.

(7) "ఓం దాశరథాయ విద్మహే । సీతావల్లభాయ ధీమహి । తన్నోరామః ప్రచోదయాత్"

ఇది శ్రీరామ గాయత్రీ మంత్రము. ఇది కోరిన ఫలితముల నన్నింటిని ప్రసాదించును.

(8) "ఓం నమో బ్రహ్మణ్య దేవాయ రామాయాకుంఠ తేజసే । ఉత్తమ శ్లోక ధుర్యాయ! న్యస్త దండార్పితాంఘ్రయే"

ఈ మంత్రమును ముప్పై మూడు లక్షలు జపము చేసినచో సాధకుడు చేసిన సమస్త పాపములు నశించును. ఈ మంత్రమును ముప్పై మూడు లక్షలు జపము చేయుటవల్ల మంత్రసిద్ధి యగును. మంత్రసిద్ధి పొందిన సాధకుడు భోగ - మోక్షములు రెంటిని పొందును.

(9) "ఓం ఆపదామపహర్తారం దాతారం సర్వసంపదాం లోకాభిరామం శ్రీరామం భూయోభూయో నమామ్యహం"

ఈ మంత్రమువల్ల సమస్తమైన ఆపదలు నశించును. సమస్త సంపదలు లభించును. ఈ మంత్రమును జపము చేసినచో సంతానము లేనివారికి సంతానము కలుగును. భయభీతులం దున్నవారికి భయముతొలగిపోవును. రోగగ్రస్తులు రోగముల నుంచి విముక్తులగుదురు. ఈ మంత్రమును మూడు లక్షలు జపము చేసినచో మంత్రసిద్ధియగును. ఈ మంత్ర జపమువల్ల ధర్మ, అర్థ, కామమోక్షములనెడి చతుర్విధ పురుషార్థములు సిద్ధించును.

10. "ఓం రాం శ్రీం రామభద్ర మహేష్వాస రఘువీర నృపోత్తమ! దశాస్యాంతక మాంరక్ష దేహి దాపయ! మేంశ్రియం"

ఈ మంత్రమును మూడు లక్షలు జపము చేసినచో మంత్ర సిద్ధియగును. ఇది కోరిన ఫలముల నిచ్చును.

(11) రాం, (12) రామ, (13) ఓం రామ ఓం, (14) హ్రీం రామ హ్రీం, (15) శ్రీం రామ శ్రీం, (16) క్లీం రామ క్లీం, (17) ఫట్ రామ ఫట్, (18) రాం రామ రాం (19) శ్రీం రాం శ్రీం స్వాహా, (20) శ్రీం రామ శ్రీం హుం ఫట్, (21) శ్రీం రామ శ్రీం నమః, (22) ఓం రామ, (23) హ్రీం రామ, (24) శ్రీరామ, (25) క్లీం రామ, (26) ఐం రామ, (27) రాం రామ, (28) రామాయ నమః, (29) క్లీం రామాయనమః, (30) హ్రీం రామాయనమః (31) ఐం రామాయనమః, (32) శ్రీం రామాయనమః (33) ఓం రామాయనమః

విధానము: పైన వివరించిన వివిధ రామమంత్రము లన్నియూ సాధకునకు సమస్త శుభములను చేకూర్చును. సాధకుని కోరిక లన్నిటిని నెరవేర్చును. ధర్మ, అర్థ, కామమోక్షములనెడి చతుర్విధ పురుషార్థములను ఒసంగును. అజ్ఞానాంధకారమును తొలగించును. మహాపాతకములు, ఉపపాతకములన్నింటిని నశింపజేయును. వీటిలో ఏ మంత్రమునూ గొప్పది - కాదు అనే భావము లేకుండా తమకు ఇష్టము వచ్చిన శ్రీరామ మంత్రమును భక్తి - శ్రద్ధలతో జపించి పైన చెప్పిన సత్ఫలితములను అన్నింటినీ పొందవచ్చును.

శ్రీ మారుతీ స్తోత్రము

ఓం నమో భగవతే విచిత్ర వీరహనుమతే ప్రళయ కాలానల ప్రభ్వలనాయ ప్రతాపవజ్రదేహాయ అంజనీగర్భ సంభూతాయ ప్రకట విక్రమ వీరదైత్య దానవ యక్షరక్షోగణగ్రహబంధనాయ పిశాచగ్రహబంధ నాయ శాకినీ ఢాకినీ గ్రహ బంధ నాయ కాకినీ కామినీ గ్రహబంధనాయ బ్రహ్మగ్రహ బంధనాయ బ్రహ్మరాక్షస గ్రహబంధనాయ చోరగ్రహబంధ నాయ మారీ గ్రహబంధనాయ ఏహి ఏహి ఆగచ్ఛ ఆ గచ్ఛ ఆవేశయ ఆవేశయ మమహృదయే ప్రవేశయ ప్రవేశయ స్ఫుర స్ఫుర ప్రస్ఫుర ప్రస్ఫుర సత్యం కథయ కథయ వ్యాఘ్రముఖ బంధనం సర్పముఖ బంధనం రాజముఖ బంధనం నారీముఖ బంధనం సభాముఖ బంధనం శత్రుముఖ బంధనం సర్వముఖ బంధనం లంకా ప్రాసాద బంధనం అముకంమే వశమానయ వశమానయ క్లీం క్లీం క్లీం హ్రీం శ్రీం శ్రీం రాజానం వశమానయ వశమానయ శ్రీం హ్రీం క్లీం స్త్రీణాం ఆకర్షయ ఆకర్షయ శత్రూన్మర్దయమర్దయ మారయ మారయ చూర్ణ చూర్ణయ ఖే ఖే శ్రీ రామచంద్రా జ్ఞయా మమకార్యసిద్ధిం కురు కురు ఓం హ్రాం హ్రీం హ్రూం హ్రైం హ్రౌం హ్రఃఫట్ స్వాహా విచిత్రవీర హనుమన్ మమ సర్వశత్రూన్ వశమానయ స్వాహా ఇతి.

అంజనమంత్రము

"ఓం నమో మేరు మహామేరు ఓం నమో గౌరి మహాగౌరి ఓం నమః కాళీ మహాకాళీ ఓం ఇంద్రే మహాఇంద్రే ఓం జయే మహాజయే ఓం నమః విజయే మహావిజయే ఓం నమః పల్లసమణి మహాపల్లసమణి అంతర అంతరదేవి అవతర అవతర స్వాహా" అను యీ మంత్రమును, ఎనిమిదివేలు జపముచేసి, తద్దశాంశ హోమ, తర్పణ, మార్జన, బ్రాహ్మణ భోజనాదులొనర్చిన యెడల మంత్రము సిద్ధించును. తదనంతరము అర్ధమునందుగాని బొటన వ్రేలు గోరు(అంగుష్ఠము) నందుగాని దీపపుకొనయందు కాల్చి అంజనము చూడవచ్చును.

బొటనవ్రేలియందు అంజనము చూచు విధానము

"ఓం క్రోం క్లాం క్లీం క్షూం స్వాహా" అను మంత్రమును, వెయ్యి యెనిమిదిసార్లు జపించి కలశస్థానమునందు కన్యకలు కూర్చుండు స్థానమునందు పై మంత్ర న్యాసం చేయవలయును. తరువాత ఓం హ్రాం హ్రీం హ్రూం హ్రైం హ్రౌం హ్రః" అను మంత్రముతో కన్యకల యొక్క కుచస్థానముల యందు అభిమంత్రించి ఆ కన్యలకు నేతితో కలిపిన అప్పములు మొదలయిన పిండి వంటకము లను తినిపించవలయును. అక్కరంగునే అలంకరింపబడిన సాధకుని యొక్క బొటన వ్రేలి గోరునందు, సాధకుడు తన చేతులతో మర్దించిన తైలమును బూసి ఆ అంగుష్ఠమునందు ఆ కన్యలను చూడమని చెప్పిన యెడల ప్రశ్నలకు సరియైన జవాబులు, రూపములు కనబడుచుండును.

అంజనము మరియొక విధము

"ఓం పింగళ పింగళ పల్లాత్రి పల్లాత్రి ఠఠస్వాహా" అను మంత్రమును పన్నెండువేలసార్లు జపించి జపదశాంశము, తెల్లటి పుష్పాలతో హోమము చేసిన యెడల యీ దర్పణ మంత్రము సిద్ధించును. తరువాత ఒక అద్దమును చేతియందలి భస్మముతో ఇరవై యొక్క సార్లు బాగుగాదుద్ది పై మంత్రముతో ఆ అద్దమును అభిమంత్రించి అక్షతలమీద స్థాపింపబడిన నీటితో నిండియున్న ఒక కొత్త కలశముపైన పెట్టి బ్రహ్మ-క్షత్రియ వైశ్య కులములలో ఏదోయొక కులములో పుట్టిన, యిద్దరు కన్యలను తీసుకవచ్చి, స్నానము చేయించి తెల్లటి బట్టలను ధరింపజేసి, గంధాక్షత, పుష్పములతో ఆ కలశము నారాధించి. ఆ కన్యలకు, చందన తాంబూలాది

సత్కారములను గావించి, ఆ కన్యలను కలశముపైనున్న అద్దములో చూడమని చెప్పవలయును. సాధకుడు పై మంత్రమును జపించుచూ ఆకన్యలను ప్రశ్నలడిగిన అద్దములో కన్యలకు కనపించుచున్న రూప వచనములను అడిగి తెలుసుకొనవలయును. ఆ కన్యకలు చెప్పు వచనము అన్నియు సత్యములగును.

ఆంజనేయ మహాయంత్రము

9	16	2	7
6	3	13	12
15	10	8	1
4	5	11	14

ఈ దిగువ వ్రాసిన ఆంజనేయ మహాయంత్రమును రాగిరేకు మీద చెక్కించి, యీ యంత్రం పైన దేవతా ప్రతిష్ఠచేసి, ఆ దేవతలను ఆరాధన చేసుకొను చున్నచో సకల సౌభాగ్యములు లభించును. జాతక సంబంధమైన గ్రహ దోషములు తొలగిపోవును. భూత బాధలు నివారణ, దుష్ట గ్రహబాధలు నివారణ యగును.

కాళీమహాయంత్రము

1	14	7	12
15	4	9	6
10	5	1	3
8	11	2	13

ఈ దిగువను వ్రాసిన కాళీ మహాయంత్రమును రాగి రేకు మీద చెక్కించి, యీ యంత్రం పైన దేవతా ప్రతిష్ఠచేసి ఆ దేవతను ఆరాధన చేసుకొను చున్నచో దుష్టగ్రహ బాధలు, దుష్ట ప్రయోగ బాధలు తొలగి పోవును. పీడకలలు రావు. ధైర్య - సాహసములు లభించును.

గణపతి మహాయంత్రము

15	10	8	6
4	6	16	9
14	11	2	7
1	8	13	12

ఈ దిగువ వ్రాసిన గణపతి మహాయంత్రమును రాగి రేకు మీద చెక్కించి, యీ యంత్రము పైన దేవతా ప్రతిష్ఠచేసి, ఆ దేవతను ఆరాధన చేసికొను చున్నచో సకల సౌభాగ్యములు లభించుటగాక, జాతక సంబంధమైన గ్రహదోషములు, తదితర అరిష్టములు తొలగిపోవును. విఘ్నబాధలు తొలగిపోవును.

పరాశక్తి మహాయంత్రము

ఈ దిగువ వ్రాసిన పరాశక్తి మహాయంత్రమును రాగి రేకు మీద చెక్కించి, ఈ మంత్రము పైన దేవతాప్రతిష్ఠచేసి, ఆ దేవతను ఆరాధించుచున్నచో సకల సౌభాగ్యము లభించును. పరాశక్తి అనుగ్రహము వలన సంసార బంధముల నుంచి విముక్తుడగును. పరాశక్తి లోకమున సమస్తమైన ఆనందములను అనుభవించగలుగును.

7.	12	1	14	7	12	1	14
2	13	8	11	2	13	8	11
16	3	10	5	16	3	10	5
9	6	15	4	9	6	15	4
7	12	1	14	7	12	1	14
2	13	8	11	2	13	8	11
16	3	10	5	16	3	10	5
9	6	15	4	9	6	15	4

కాలభైరవ మహాయంత్రము

8	1	6
3	5	7
4	9	2

ఈ దిగువను వ్రాసిన కాలభైరవ మహాయంత్రమును రాగిరేకు మీద చెక్కించి, ఈ యంత్రము పైన దేవతా ప్రతిష్ఠచేసి, ఆ దేవతను ఆరాధన చేసుకొనుచున్నచో సంతానము కలుగుటకు ప్రతిబంధకముగా వున్న సమస్త దోషములు తొలగి సత్సంతానప్రాప్తి కలుగును

సుబ్రహ్మణ్య మహాయంత్రము

7	12	1	14
2	13	8	11
16	3	9	1
9	6	15	4

ఈ దిగువ వ్రాసిన సుబ్రహ్మణ్య మహాయంత్రమును రాగి రేకుమీద చెక్కించి, యీ యంత్రము పైన దేవతా ప్రతిష్ఠ చేసి, ఆ దేవతను ఆరాధన చేసికొనుచున్నచో సమస్త జాతక సంబంధమైన గ్రహ దోషములు అరిష్టములు తొలగిపోయి సమస్త సౌభాగ్యములు కలుగును. కవిత్వమును చెప్పగల సామర్థ్యము వచ్చును.

శ్రీ హనుమంతుని త్రికాలస్మరణము

శ్రీ హనుమంతుని భక్తులు ఈ దిగువనుగల ప్రాతః కాల, మధ్యాహ్న, సాయంకాలస్తోత్రములను వీలుంటే పై మూడు సమయములందుగాని, వీలుకానిచో ప్రాతఃకాలమునందో సాయంకాలమునందో వీటిని చదువుచున్నచో శ్రీ హనుమంతుని అనుగ్రహమువల్ల వారికి సమస్త శుభములు కలుగును.

"ప్రాతః స్మరామి హనుమంత మనంత వీర్యం
శ్రీ రామచంద్ర చరణాంబుజ చంచరీకం।
లంకాపురీ దహన నందిత దేవబృందం
సర్వార్థసిద్ధి సదనం ప్రథిత ప్రభావమ్। 1

మాధ్యం నమామి వృజినార్ణవ తారణైకా
ధారం శరణ్యముదితామివ సుప్రభాతమ్।
సీతాది సింధు పరిశోషణ కర్మదక్షం
వందారు కల్పతరు మవ్యయ మాంజనేయమ్। 2

సాయం భజామి శరణోప స్మృతాఖిలార్తి
పుంజ ప్రణాశన విధౌ ప్రథిత ప్రతాపమ్।
అక్షాంతకం సకల రాక్షస వంశధూమ
కేతుం ప్రమోదిత విదేహసుతం దయాలుమ్। 3

దత్తాత్రేయ మహాయంత్రము

ఈ దిగువ వ్రాసిన దత్తాత్రేయ మహాయంత్రమును రాగి రేకుమీద చెక్కించి, ఈ యంత్రముపైన దేవతా ప్రతిష్ఠచేసి ఆ దేవతను ఆరాధన చేసుకొను చున్నచో భక్తి - జ్ఞాన - వైరాగ్యములు లభించును.

3	2	8	5	4	9	1	6	7
5	4	9	1	6	7	3	2	8
1	6	7	3	2	8	5	4	9
8	3	2	9	5	4	7	1	6
9	5	4	7	1	6	8	3	2
7	1	6	8	3	2	9	5	4
2	8	3	4	9	5	6	7	1
4	9	5	6	7	1	2	8	3
6	7	1	2	8	3	4	9	5

మంత్రాత్మకమైన మారుతి స్తోత్రము

మంత్రాత్మకమైన ఈ దిగువనుగల మారుతి స్తోత్రము చదువుచుండు వ్యక్తి అంతటను విజయమును పొందును. అతనికి ఏ విధమైన హానియూ సంభవించదు.

ఓం నమో వాయుపుత్రాయ భీమరూపాయ ధీమతే
నమస్తే రామదూతాయ కామరూపాయ శ్రీమతే । 1

మోహశోక వినాశాయ సీతాశోక వినాశినే ।
భగ్నాశోకవనాయాస్తు దగ్ధలంకాయ వాగ్మినే । 2

గతి నిర్జిత వాతాయ లక్ష్మణ ప్రాణదాయచ ।
వనౌకసాంవరిష్ఠాయ వశి వనవాసినే । 3

తత్త్వజ్ఞాన సుధాసింధు నిమగ్నాయ మహీయసే ।
ఆంజనేయాయ శూరాయ సుగ్రీవ సచివాయతే । 4

జన్మమృత్యు భయఘ్నాయ సర్వక్లేశహరాయచ ।
నేదిష్ఠాయ ప్రేతభూత పిశాచ భయహారిణే । 5

యాతనా నాశనాయాస్తు నమోమర్కటరూపిణే ।
యక్షరాక్షస శార్దూల సర్పవృశ్చిక భీహృతే । 6

మహాబలాయ వీరాయ చిరంజీవిన ఉద్ధతే ।
హారిణే వజ్రదేహాయ చోల్లంఘిత మహాబ్ధయే । 7

బలినా మగ్రగణ్యాయ నమోనః పాహిమారుతే ।
లాభదోసిత్వమే వాశు హనుమన్ రాక్షసాంతక । 8

యశో జయంచమే దేహి శత్రూన్ నాశయ నాశయ ।
స్వాశ్రితానా మభయదం యఏవం స్తౌతిమారుతిమ్ ।
హానిఃకుతో భవేత్తస్య సర్వత్ర విజయీభవేత్ । 9

వివిధ కార్యములు సిద్ధించుటకు. ఆపదలు తొలగి పోవుటకు హనుమన్మంత్రములు

సూచన : ఆ దిగువ మంత్రములను ప్రతి రోజూ 108 పర్యాయములు జపించుచున్నచో ఆయా ఫలితములు కలుగును ఆమంత్రములను జపించుట ప్రారంభించుటకు ముందు ఒక పర్యాయము జపము పూర్తిఅయిన తరువాత ఒక పర్యాయము "రాం రామాయనమః " అనవలెను.

కార్యసిద్ధికి

మంత్రము : ''ఓం హనుమతే నమః"

రక్షణ, కోరుకొనినది లభించుటకు మంత్రము

"అంజనాగర్భ సంభూత కపీంద్ర సచివోత్తమ ।
రామప్రియ నమస్తుభ్యం హనుమన్ రక్షసర్వదా ।

శత్రు నివారణ ఆత్మ సంరక్షణ, సంపదలు లభించుటకు మంత్రము

"మర్కటేశ మహోత్సాహ సర్వశోక వినాశన ।
శత్రూన్ సంహార మాంరక్ష శ్రియందాపయమే ప్రభో" ।

దేశములో విప్లవము, మహామారి శత్రు ఆక్రమణ అనేక విధములగు సహించరాని ఆపదలు, దేశోపద్రవాదులు తొలగిపోవుటకు మంత్రము.

"జయత్యతిబలో రామో లక్ష్మణశ్చ మహాబలః ।
రాజాజయతి సుగ్రీవో రాఘవేణాభిపాలితః ।
దాసోహం కోసలేంద్రస్య రామస్యాక్లిష్ట కర్మణః
హనుమాన్ శత్రు సైన్యానాం నిహంతా మారుతాత్మజః ।
నరావణ సహస్రం మే యుద్ధే ప్రతిబలం భవేత్ ।
శిలాభిస్తుప్రహరతః పాదపైశ్చ సహస్రశః ।
అర్దయిత్వాపురీంలంకామభివాద్య చమైథిలీం
సమృద్ధార్థోగమిష్యామి మిషతాంసర్వరక్షసాం ।

వివాహము అగుటకు భార్య లభించుటకు మంత్రము

"సదేవి నిత్యం పరితప్యమాన
స్త్వామేవ సీతే త్యభిభాషమాణః ।
దృఢవ్రతో రాజసుతో మహాత్మా
తవైవలాభాయకృత ప్రయత్నః ।

అష్టసిద్ధులు నిచ్చెడి హనుమన్మంత్రము

"హం హనుమతే రుద్రాత్మకాయ హుం ఫట్"

సమస్తమైన కోరికలు నెరవేరుటకు మంత్రము

"హం పవననంద నాయస్వాహా"

బంధవిముక్తికి మంత్రము

"ఓం నమో భగవతే ఆంజనేయాయ మమ శృంఖలాం త్రోటయత్రోటయ బంధ మోక్షం కురుకురు స్వాహా" ।

భూతావేశమును పారద్రోలుటకు మంత్రము

మూలమంత్రము : "ఓం శ్రీం మహాంజనాయ పవనపుత్రాయ ఆవేశయ ఆవేశయ ఓం శ్రీ హనుమతే ఫట్"

విధానము : ఈ మంత్రము చదువుచూ భూతావేశముగల మనుష్యుని పైన చేతితో దిగదుడిచినచో, అతని భూతావేశము తొలగిపోవును.

కామవికారము తొలగిపోయి, ఆత్మజ్ఞానము కలుగుటకు మంత్రము

మూలమంత్రము : "ఓం నమో హనుమతే మమ మదన, క్షోభం సంహార సంహార ఆత్మతత్త్వం ప్రకాశయ ప్రకాశయ హుం ఫట్ స్వాహా"

విధానము : ప్రతిరోజూ ఈ మంత్రము 108 పర్యాయములు జపించుచున్నచో సాధకునకు కామవికారము తొలగి ఆత్మతత్త్వజ్ఞానము లభించును.

హనుమంతుడు కలలో కనిపించి సాధకుని కోర్కెను నెరవేర్చెడి ఒక సులభమైన విధానము

ఈ అనుష్ఠానమును ఎనభై ఒక్కరోజులు చేయవలయును సాధకుడు ఒక మంచిరోజు చూచుకొని ఈ విధానమును ప్రారంభించవలెను. ఈ అనుష్ఠానకాలములో బ్రహ్మచర్యమును పాటించవలెను. (అనగా స్త్రీ సంగమము చేయరాదు) క్షౌరము చేసికొనుట, గోళ్ళు కత్తిరించుకొనుట, మాంసాహారములు అనుష్ఠానము చేసెడి ఎనభై ఒక్క రోజులలోను చేయరాదు.

అనుష్ఠానము ప్రారంభించెడిరోజున ప్రాతఃకాలమునలేచి కాలకృత్యములు నెరవేర్చుకొని, స్నానము చేసి శుభ్రమైన వస్త్రములు కట్టుకొని, ఒక గ్లాసునిండా నీళ్ళు తీసుకొని, ఆంజనేయస్వామి ఆలయమునకు వెళ్ళవలెను. ఆ గ్లాసులోని నీళ్ళతో ఆంజనేయ విగ్రహమును స్నానము చేయించవలెను. అటు తరువాత మొదటి రోజున ఆంజనేయస్వామి తలమీద ఒక మినపగింజ పెట్టి, ఆయన చుట్టూ పదకొండు ప్రదక్షిణలు చేయవలెను. అటు తరువాత ఆంజనేయ స్వామికి నమస్కరించి, మీ కోరికను మానసికముగా ఆంజనేయస్వామికి చెప్పుకొనవలెను. ఆ పిమ్మట ఆంజనేయ స్వామి తలమీద పెట్టిన మినపగింజను తీసుకొని యింటికి వచ్చి వేయవలెను. ఒక సీసాలోగాని డబ్బిలోగాని మీరు తీసుకువచ్చిన మినపగింజను భద్రముగా దాచియుంచవలెను.

రెండవరోజున రెండు, మూడవరోజున మూడు, నాల్గవరోజున నాల్గు ఈ తీరున రోజునకు ఒక మినపగింజ వంతున పెంచుకుంటూ పోవలెను. ఈ రీతిగా నలభై ఒకటవ రోజున, నలభై ఒక్క మినపగింజలు ఆంజనేయస్వామి శిరస్సుపైన వుంచవలెను. అటు తరువాత నలభై రెండవరోజు 40, నలభై మూడవరోజున 39, నలభై నాల్గవరోజున 38, ఈ రీతిగా రోజుకు ఒక మినుపగింజ చొప్పున తగ్గించుకుంటూ ఎనభై ఒకటవ రోజున ఒక్క మినపగింజ మాత్రమే ఆంజనేయుని శిరస్సుపైన ఉంచవలెను. తతిమ్మా కార్యక్రమం అంతా మొదటిరోజున చెప్పిన రీతిగానే చేయవలెను.

ఈ రీతిగా ఎనభై ఒక్క రోజులు – పై అనుష్ఠానము పూర్తి కాగానే – అదే రోజు రాత్రి శ్రీ ఆంజనేయస్వామి సాధకునకు కలలో కనిపించి, సాధకుని కోర్కెను నెరవేర్చును. ఈ ఎనభై ఒక్కరోజులలోను భద్రపరచియుంచిన మినపగింజలను అన్నింటిని ఎనభై ఒకటవరోజు చేసెడి అనుష్ఠానము పూర్తి అయిన పిమ్మట నదిలోగాని, కాలువలోగాని, యివి ఏవీ లేనిచోటున చెరువులోగాని, బావిలోగాని విడిచిపెట్టవలయును.

తులసీ రామాయణ (మానస) సిద్ధ మంత్రము

ఉత్తర భారతదేశములో తులసీ రామాయణ పారాయణ అతి ప్రసిద్ధిగలదై యున్నది. కష్టనివారణ, సుఖప్రాప్తి, వివిధ ఇహ-పర లాభములకుగాను తులసీ రామాయణము నందలి మంత్రజపము సుప్రసిద్ధమై యున్నది. ఎందరో వ్యక్తులు ఈ మంత్రజపమువల్ల సత్ఫలితములను పొంది సుఖించుచున్నారు.

ఈ మంత్ర జపమునకు స్త్రీ పురుషులందరూ అర్హులు. స్త్రీలు రజోదర్శన(బహిష్టు) సమయమున చేయరాదు. ఈ మంత్రములను ఉదయ సమయమునగాని, రాత్రి నిద్రపోవు నప్పుడు గాని జపించవచ్చును. ఇతర సమయములలో కూడ అవకాశము ననుసరించి మానసికముగా జపించుచుండవచ్చును.

మంచిరోజు చూచుకొని జపమును ప్రారంభించవలెను. తూర్పు దిశగాగాని, ఉత్తరదిశగా గాని ముఖము వంచుకొని కూర్చొనవలెను. సాధకులు తమ ఎదుట సీతారామ లక్ష్మణ హనుమంతులు వున్న పటమును పెట్టుకొని, అగరుపుల్లలు వెలిగించి తాచేయుచున్న జపసాధనలో విజయమును అనుగ్రహించవలసినదిగా భక్తి పూర్వకముగ నమస్కరించవలెను.

మంత్రజపము ప్రారంభించుటకు ముందు మొట్టమొదటి రోజున ఈ దిగువనుగల రక్షారేఖా మంత్రమును 108 పర్యాయములు జపించి ఈ మంత్రమును చదువుచూ బొగ్గుతో గాని సుద్ద లేదా సీమసున్నముతోగాని, నీటితోగాని జపముచేయుటకు కూర్చొనిన ప్రదేశమునకు నాల్గువైపులా రక్షణరేఖను గీయవలెను. ఇటుల చేయుటవలన ఏ విధమగు విఘ్నములు రాకుండా జపసిద్ధియగును. జపము ప్రారంభించిన రెండవరోజు నుంచి ఈ మంత్రము చదువుచూ జపముచేయుటకు కూర్చొనిన ప్రదేశమునకు చుట్టూ రక్షణరేఖను (పైన చెప్పిన రీతిగా) గీయవలెను. రెండవరోజు నుంచి 108 పర్యాయములు (రక్షారేఖ మంత్రమును) చదువనక్కరలేదు. చుట్టూ రక్షారేఖను గీయుచున్న సమయమున మాత్రమే ఈ రక్షారేఖా మంత్రమును చదువుచూ గీతను గీయవలెను.

రక్షారేఖా మంత్రము

"మామభిరక్షయ రఘుకులనాయక।
ధృతవర చాప రుచిరకర సాయక॥

విధానము: ఈ జపము చేయుటకు జపసంఖ్యను లెక్కించుటకు తులసీ మాల శ్రేష్ఠమైనది. అవకాశములేని వారు తమ వీలుననుసరించి లెక్కించవచ్చును. లేదా కాలనియమము పెట్టుకుని ప్రతిరోజూ ఒక నియమిత కాలము వరకు జపము చేసినను చేయవచ్చును. ఇందువల్ల నష్టము లేదు.

అవకాశము వున్నవారు ప్రతిరోజూ జపము ప్రారంభించుటకు ముందు ఈ దిగువనుగల రెండు మంత్రములలో ఏదో ఒక మంత్రమును 108 పర్యాయములు జపించి అటు తరువాత తమకు అవశ్యకమైన మంత్రమును జపము చేయుచున్న తాము ఏ కోరిక నెరవేరుటకై జపము చేయుచున్నారో, ఆ కోరిక త్వరలో నెరవేరుటకు సహాయపడును.

1వ మంత్రము

"జనకసుతా జగజ్జననీ జానకీ।
అతిశయప్రియ కరుణానిధాన్ కీ।
తాకే జుగ పదకమల మనావఉఁ।
జాసుకృపా నిర్మల మతి పావఉఁ॥"

2వ మంత్రము

"ఓం నమోభగవతే సర్వరక్షా హ్రీం ఓం
మాం రక్షరక్ష సర్వసౌభాగ్య భాజనం మార కురుకురు స్వాహా"

విధానము: వివిధ లాభములు కలుగుటకుగాను ఉపయోగపడే మంత్రములను ఈ దిగువను వివరించుచున్నాము. ఎవరికి ఏ లాభము కలుగవలసియున్నదో ఆ లాభము కలిగే మంత్రమును ప్రతిరోజూ కనీసము 108 పర్యాయములైనను జపించవలెను. అవకాశము వున్నవారు ఏడు, లేదా పదకొండు మాలల వరకు కూడా (అనగా 756 లేదా 1188 పర్యాయములు ఒక్కొక్క మాలకు 108 పర్యాయములు జపము చేయవలయును) జపము చేయవచ్చును. కార్యసిద్ధి అగునంతవరకు మంత్రజపము చేయవలెను.

1. వ్యాపారములో విజయము పొందుటకు –
   రాజీవనయన ధరే ధనుసాయక।
   భగత విపతి భంజన సుఖదాయక॥
   రామాయ రామభద్రాయ రామచంద్రాయ వేధసే।
   రఘునాథాయ నాథాయ సీతాయాః పతయే నమః॥

Scanned with OKEN Scanner

2. పరీక్షలో విజయము లభించుటకు –
జేహి పర కృపా కరహి జనుజానీ ।
కవి ఉర అజిర నచావహి బానీ ।
మోరీ సుధారిహి సోసబ్ భాంతీ ।
జాసు కృపానహి కృపా అఘాతీ ।

3. ఉద్యోగము లభించుటకు –
విశ్వభరణ పోషణకర జోయీ ।
తారనామ భరత అసహోయీ ।

4. శత్రువును మిత్రునిగా నొనర్చుకొనుటకు –
గరల సుధార పుకరహి మితాయీ ।
గోపద సింధు అనల సితలాయీ ।

5. విపత్తులను నివారించుకొనుటకు :
సకల విఘ్న వ్యాపహి నహి తేహీ ।
రామ సుకృపా విలోకహి జేహీ ।

6. ఆధి వ్యాధులను నివారించుకొనుటకు –
హర నకఠిన కలికలుష కలేసూ ।
మహామోహనిశి దలన దినేసూ ।

7. ఆకస్మికములు మరియు కఠినములైన
విపత్తులను నివారించు కొనుటకు –
దీనదయాల్ విరద సంభారీ ।
హరహునాథ మమ సంకట భారీ ।

8. ధనలాభము కలుగుటకు –
అ) జిమి సరితా సాగర మహు జాహీ ।
జద్యపి తాహి కామనా నాహీ ।
ఆ) తిమి సుఖసంపతి బినహి బోలాయే ।
ధరమసీల పహి జాహి సుభాయే ।
ఇ) విశ్వభరణ పోషణ కర జోయీ ।
తారకనామ భరత అసహోయీ ।
ఈ) జే సకామ నర సునహిం జే గావహి ।
సుఖ సంపతి నానా విధి పావహి ।
ఉ) అతిథి పూజ్యప్రియతమ పురారికే ।
కామద ధన దారిద దవారికే ।

9. కుమారుడు జన్మించుటకు –
"ప్రేమ మగన కౌశల్యా నిసదిన జాత నజాన్" ।
సుతసనేహ బస మాతా బాలచరిత కరగాన్"

10. కష్టములు తొలగిపోవుటకు –
అ) సకల విఘ్న వ్యాపహి: నహి తేహి ।
రామసుకృపా విలోకహి జేహి'
ఆ) "హే ప్రభు దీనదయాలు కహావా ।
ఆరతి హరన దేత జసు గావా" ।
ఇ) "జపహి నాము జన ఆరత భారీ ।
మిటహి కుసంకట హోహి సుఖారీ"।
ఈ) "దీనదయాల్ బిరుదు సంభారి ।
హరహు నాథ మమ సంకట భారి"
ఉ) "రాజీవనయన ధరే ధను సాయక ।
భగత విపతి భంజన సుఖదాయక" ।
ఊ) "హరన కఠిన కలికలుష కలేసూ ।
మహామోహ నిసి దలన దినేసూ "।

11. శ్రీరామ దర్శనము లభించుటకు –
'భగవ బచం ప్రభుకృపానిధానా ।
దివ్యబాన ప్రగటే భగవానా"।

12. శ్రీ సీతాదేవి దర్శనమగుటకు –
"జనక సుతా జగజనని జానకీ ।
అతిసయ ప్రియ కరుణానిధాన్ కీ"

13. శ్రీ సీతారాముల దర్శన మగుటకు–
"నీల సరోరుహ నీలమని నీలనీరధర స్యాం ।
లాజహింతన్ సోభా నిరఖి కోటి కోటి సత్ కామ్"।

14. శ్రీరాముని ప్రసన్నునిగా నొనర్చుకొనుటకు –
"కేహరి కటిపట పీతధర సుషమా సీల నిధాన్ ।
దేఖి భానుకుల భూషనహి బిస్రా సఖినహ అపాన్"

15. శ్రీ హనుమంతుని ప్రసన్నునిగా నొనర్చుకొనుటకు –
"సుమిరి పవనసుత పావన నామూ ।
అపనే బసకరి రాఖే రామూ'

16. భగవద్భక్తి లభించుటకు –
"భగత కల్పతరుప్రనతహిత కృపాసింధు సుఖధాం ।
సోయి నిజ భగతి మోహి ప్రభు దేహుదయాకరిరాం"

17. జ్ఞానము లభించుటకు–
"ఛితి జల పావక గగన సమీరా ।
పంచ రచిత అతి అధమ సరీరా" ।

18. భగవంతుని అపరాధ క్షమాపణకు –
"అనుచిత బహుత కహేఉ అగ్యాతా ।
క్షమహు ద.మామందిర దో ఉభ్రాతా" ।

19. మోక్షప్రాప్తికి –
"నిత్యానంద హాడే పర అహ్వా
కాలసర్ప జనుచలే సపహ్వా"

20. విరక్తి లభించుటకు –
"భరత చరితం కరినేము తులసీతే సాదరసునహి
సీయ రామపద్రేమ అవసి హోయి భవరసవిరతి"

21. సందేహ నివారణకు–
'రామకథా సుందర కరతారీ ।
సంసయ బిహగ ఉడావని హారీ"।

22. నిర్మలమైన మనస్సు కలుగుటకు –
"తాకే జుగపద కమలమనావుం
జాసు కృపా నిరమల మతి పావుం

23. సమస్తమైన వ్యాధులు శాంతించుటకు –
అ) "దేహిక దైవిక భౌతిక తాపా ।
రామరాజ నహి కాహుహి వ్యాపా ।
ఆ) జయ రఘువంశ బనజ బన భానూ ।
గహన దనుజకుల దహన కృసానూ" ।
ఇ) 'హనుమాన్ అంగదరన్ గాజే ।
హాంక్ సునత రజనీచర భాజే" ।
ఈ) "జేహి పరకృపాకరహి జనుజానీ ।
కవిఉర అజిర నచావహి బానీ" ।
ఉ) మోరి సుధారిహి సోసబ్ భాంతీ ।
జాసుకృపా.నహికృపా అఘాతీ" ।

24. వివాహము అగుటకు –
"తబ్ జనకపాయి బసిష్ట ఆయ – ... సాజ్ సంవారికై"
మాండవీ శ్రుతకీరతి ఉర్మిలాకుఁ అరిలయా హంకారికై"।

Scanned with OKEN Scanner

25. యాత్రాసాఫల్యతకు –
"ప్రవిస నగర కీజై సబ్ కాజా।
హృదయ రాఖి కౌసలపుర రాజా"।

26. శత్రుత్వనివారణకు –
"బయరు నకరే కాహూ సన్ కోయీ।
రామ ప్రతాప విషమతాకోయీ"।

27. శత్రువు ఎదుటకు వెళ్లునప్పుడు –
"రసారంగ సాజికటి మాథా।
అరిదల దలనచలే రఘునాథా"।

28. భయభీతులనుండి రక్షణకు –
"మోరేహిత హరినమ నహీం కోఊ"।
ఏహిం అవసర సహాయ సోయి హోఊ"

29. ప్రేమవృద్ధికి –
"సబ్ నరకరహిం పరస్పర ప్రీతి।
చలహిం స్వధర్మ నిరతశ్రుతి నీతి"।

30. యజ్ఞోపవీత ధారణ మొనర్చి, దాని సంరక్షణకు –
"జుగుతి భేదిపున పోహి అహిం రామచరిత వరతాగ్।
పహి రహిసజ్జన విమల ఉర సోభా అతి అనురాగ్"।

31. ఖేదము నశించుటకు –
జబ్‌తేం రాము బ్యాహి ఘర్ ఆయే।
నిత్ నవమంగల్ మోద బధాయే"।

32. పోయిన వస్తువు లభించుటకు –
"గయీ బహోరి గరీబ్ నేవాజూ।
సకల సబల సాహిబ రఘురాజూ"।

33. అకాల మృత్యు నివారణకు –
"నామ పాహరు దివసనిసిధ్యాన్ తుంహార్ కపాట్।
లోచన నిజపద జంత్రిత జాహిం ప్రాన్ కేహిం బాట్"।

34. దృష్టిదోషము తొలగుటకు –
"స్యాం గౌరు సుందర దోఉజోరీ।
నిరఖహిం ఛవి జననీ తృనతోరీ"।

35. తేలు మొదలగు విషజంతువుల కాటువల్ల కలిగిన విషము దిగిపోవుటకు :
"నాక్ ప్రబాడ జాన్ సిబనీకో"।

సర్వకార్య సిద్ధులను కలిగించు వివిధ సిద్ధ యంత్రములు

ఈ దిగువ నీయబడిన సిద్ధయంత్రములు తయారు చేసుకొని, ధరించవలసిన విధానములు : ఈయంత్రములు చదరముగా వుండవలెను. ఏడున్నర సెంటిమీటర్ల పొడవు ఏడున్నర సెంటిమీటర్ల వెడల్పు, కలిగియుండవలెను. ఈ కొలతలకు ఎక్కువ తక్కువగా యంత్రమును గీయకూడదు. యీ యంత్రములను పల్చటి రాగిరేకుపైన సన్నని మొనగల గంటముతో జాగ్రత్తగా ఇందున్న ప్రకారము గీసుకొనవలెను. ఈ సిద్ధ యంత్రములను తయారు చేసుకొనుటకును, ధరించుటకును, సూర్య, చంద్ర గ్రహణము పట్టినప్పుడు ఈ పై రెండును లభించుటకు అవకాశము వాలనియెడల, అమావాస్య ఆదివారమునాడుగాని, యంత్రమును ధరించు కోరిక గలవారు పరిశుభ్రముగా స్నానముచేసి, శుచియైన బట్టలు కట్టుకొని యిష్టదైవము ముందు కూర్చుని, ఒక వెయ్యి ఎనిమిదిసార్లు తన యిష్టదేవతా మంత్రమునుగాని, 'ఓం నమో నారాయణాయ' అను మంత్రమునుగాని, "ఓం నమో భాస్కరాయ" అను మంత్రమునుగాని, నిశ్చలమైన మనస్సుతో జపించి పిదప రాగిరేకును తీసుకొని దానిపైన గంటముతో తమకు కావలసియున్న యంత్రమును వ్రాసి ఆ యంత్రమును కుడిచేతిలో నుంచుకొని నమ్మకముతో చేతిలోనున్న సిద్ధయంత్రము తన కోర్కెను జయప్రదముగా నెరవేర్చునని మాట ఎనిమిదిసార్లు అనుకొనుచూ ఆ యంత్రమును కుడిచేతికిగాని, మొలకుగాని మెడకుగాని ధరించవలెను. ఈ విధముగా యంత్రమును ధరించిన పిమ్మట ప్రతిరోజూ ఉదయము తనమనస్సులో పదహారు పర్యాయములు తాను ధరించిన యంత్రము తన కోర్కెను తప్పక నెరవేర్చునని తలంచుచుండవలెను. తాను ధరించిన యంత్రమును పదిహేను దినముల కొకసారి ఆవుపాలలో శుభ్రముగా కడిగి సాంబ్రాణిగాని, గుగ్గిలముగాని ధూపముచేసి తిరిగి వెంటనే ధరింపవలెను. ఇతరులకుగాని, జబ్బుగా నున్నవారికిగాని, చంటి పిల్లలకుగాని యింకొకరు కావలసినయంత్రమును తయారుచేసి వారిచే ధరింప జేయవలెను. యీ యంత్రములను తయారుచేసి ధరించుటలో ముఖ్యముగా శ్రద్ధ దృఢనమ్మకము, మంచి మనస్సు, దైవభక్తి కలిగి యుండుట, ఎంతయో అవశ్యకమైయున్నవి.

జయకర యంత్రము
ఇది చేసి చూచి నిదర్శనము చూచుకొనుడు.

8	10	2	7
6	3	7	6
9	4	8	1
4	5	5	8

ఈ యంత్రమును ధరించిన వారికి మంచి అదృష్టము, ఆధిక్యత, సిరిసంపదలు, ఆరోగ్యము, గౌరవము, యేపనియందైనను జయము వ్యాపారముల యందు అభివృద్ధి లభించును.

సర్వోపద్రవ శాంతికర యంత్రము
ఇది చేసి చూచి నిదర్శనము చూచుకొనుడు

13	20	2	7
6	3	17	16
19	14	8	8
4	5	15	18

ఈ యంత్రమును ధరించిన వారికి సర్వ వ్యాధులు, సర్వ గ్రహబాధలు, ఆపదలు, ప్రమాదములు తొలగిపోయి వ్యవసాయాభివృద్ధి కలుగును.

విద్యా, వాణిజ్య, ఐశ్వర్యవృద్ధికర యంత్రము
ఇది చేసి చూచి నిదర్శనము చూచుకొనుడు.

23	30	2	7
6	3	17	19
29	24	8	1
8	5	25	28

ఈ యంత్రమును ధరించిన వారికి పరీక్షలందు జయము, వ్యాజ్యముల యందు జయము, సుఖము, ఐశ్వర్యము కలుగును.

సంతాన ప్రాప్తికర యంత్రము
ఇది చేసి చూచి నిదర్శనము చూచుకొనుడు

7 1	8 8	2	7
5	3	46	44
4 7	4 2	8	10
8	5	43	46

పిల్లలు లేని స్త్రీలు (వంధ్యలు) యీ యంత్రమును ధరించిన యెడల తప్పక సంతానము కలుగును.

Scanned with OKEN Scanner

గర్భరక్షాకర, సంతానవృద్ధికర యంత్రము

ఇది చేసి చూచి నిదర్శనము చూచుకొనుడు.

28	35	2	7
6	3	32	31
34	29	8	1
4	5	30	33

తరచుగా గర్భములు పోవుచుండే స్త్రీలు యీ యంత్రమును ధరించిన యెడల ముమ్ముందు గర్భ స్రావము కలుగకుండా కాపాడి, సంతానమును కలుగుజేయును

పురుష సంతాన ప్రాప్తికర యంత్రము

ఇది చేసి చూచి నిదర్శనము చూచుకొనుడు.

42	49	2	7
9	3	46	45
48	43	8	1
4	5	44	43

పురుష సంతానములేని స్త్రీ పురుషులు యీ యంత్రమును ధరించిన యెడల తప్పక పురుష సంతానము కలుగును.

భూత, ప్రేత పిశాచ బాధానివారణ యంత్రము

ఇది చేసి చూచి నిదర్శనము చూచుకొనుడు.

1	5	5	5
5	5	5	1
5	5	5	5
5	5	5	5

ఈ యంత్రమును ధరించిన యెడల భూత, ప్రేత, పిశాచ బాధలు, జ్వరము, తదితర బాధలు హరించిపోవును.

అధికారి వశీకరణ యంత్రము

ఇది చేసి చూచి నిదర్శనము చూచుకొనుడు.

24	31	2	7
6	3	28	27
30	25	8	1
4	5	26	29

ఈ యంత్రమును ధరించిన యెడల అధికారి వశీకరణము, యితరుల దయ లభించును.

ఉన్మాద, బాధా నివారణయంత్రము

ఇది చేసి చూచి నిదర్శనము చూచుకొనుడు.

18	25	2	7
6	3	22	21
24	19	8	21
4	5	20	23

ఈ యంత్రమును ధరించిన యెడల మతిభ్రమ, పిచ్చి, నివారించి, ఆరోగ్యము, ఆనందము కలుగుజేయును.

భూత ప్రేత పిశాచోచ్చాటన యంత్రము

ఇది చేసి చూచి నిదర్శనము చూచుకొనుడు.

10	5	7	1
6	5	4	13
26	10	8	1
4	5	3	3

ఏ గృహములోనైనను గ్రహ, పిశాచ, తదితర అనుమానము లుండిన యెడల అట్టి యిండ్ల లో నివసించు చుండెడివారు, యీ యంత్రమును ధరించిన యెడల అట్టి వాటిని తొలగించును.

శిశురక్షాకర యంత్రము

ఇది చేసి చూచి నిదర్శనము చూచుకొనుడు.

8	3	4
1	4	9
6	7	2
69	70	99

ఈ యంత్రమును పిల్లలకు కట్టిన యెడల గ్రహ, భూత, ప్రేత బాధలు బాలపాప చిన్నెలు, కలుగకుండా వుండును.

సుఖ ప్రసవ యంత్రము

ఇది చేసి చూచి నిదర్శనము చూచుకొనుడు.

9	16	2	7
6	3	13	12
15	10	8	1
4	5	11	14

ఈ యంత్రమును, స్త్రీలు ధరించిన యెడల సుఖముగాను, సునాయసముగాను, ప్రసవించెదరు.

దీర్ఘాయుర్దాయ సంతాన ప్రాప్తికర యంత్రములు

ఇది చేసి చూచి నిదర్శనము చూచుకొనుడు.

30	1	34	7
33	14	16	2
5	33	3	38
1	20	16	31

46	1	45	7
44	8	4	2
5	44	3	46
5	48	6	42

ఈ రెండు యంత్రములను, స్త్రీలు కట్టుకొన్న యెడల దీర్ఘాయుర్దాయముగల సంతానము కలుగును.

అనుభవసిద్ధ యంత్రము

ఈ క్రింది యంత్రములకు కాలంతో నిమిత్తము లేదు. ఏ సిజాలోనైనా సరే యంత్రములను కాగితం, లేదా రాగి లేదా వెండి లేదా బంగార రేకులపైన వ్రాసుకొని, ఆయా యంత్రములకు చెప్పబడిన విధిప్రకారము చేసికొనినయెడల ఆయా ఫలితములు తప్పక పొందగలరు.

అధికారి వశీకరణ యంత్రము

ఇది చేసి చూచి నిదర్శనము చూచుకొనుడు.

హ్రీం హ్రీం హ్రీం హ్రీం
హ్రీం దేవదత్త హ్రీం
హ్రీం హ్రీం హ్రీం హ్రీం

విధానము : ఈ యంత్రములో 'దేవదత్త' అనుచోట సాధకుడు తనకు వశ్యము కావలసియున్న అధికారి పేరును జేర్చి, ఈ యంత్రమును గోరోజనము, కుంకుమపువ్వు, మంచిగంధము సాధకుని యొక్క ఉంగరపు వ్రేలి రక్తము యీ వస్తువులన్నీ కలిపి నూరిన రక్తములో దానిమ్మపుల్ల కలముచే రాగిరేకుపైన గాని, తెల్ల కాగితముపైన గాని వ్రాసి రకరకములైన పువ్వులతో పూజించి నైవేద్యము చేసి, ఒక కన్యకకుగాని, ఒక బ్రాహ్మణునకు గాని ఒకయోగినికిగాని ఒక ముత్తైదువ స్త్రీకిగాని భోజనము పెట్టి యీ యంత్రమును సాధకుడు తావీజులో పెట్టుకొని తన గుప్పెటలో వుంచుకొని లేక తన జేబులో పెట్టుకొని గాని అధికారి దగ్గరకు వెళ్ళిన యెడల ఎవరి పేరుతో యీ యంత్రము వ్రాయబడినదో ఆయధికారి సాధకునకు వశ్యుడై సాధకుడు కోరిన పనులన్నియూ చేయుచుండును.

Scanned with OKEN Scanner

యావజ్జీవ వశ్యకర గణపతి యంత్రము

ఇది చేసి చూచి నిదర్శనము చూచుకొనుడు.

గం	గం గం గం గం గం గం గం గం గం గం	గం
గం		గం
గం	హ్రీం హ్రీం హ్రీం హ్రీం హ్రీం హ్రీం హ్రీం హ్రీం	గం
గం	క్రోం హ్రీం క్లీం గం దేవదత్తః గం	గం
గం	క్లీం హ్రీం క్రోం హ్రీం క్లీం క్రోం హ్రీం	గం
గం	హ్రీం హ్రీం హ్రీ హ్రీం	గం
గం		గం
గం		గం
గం		గం
గం	గం గం గం గం గం గం గం గం గం గం	గం
		గం

విధానము : ఈ యంత్రములో 'దేవదత్తః' అనుచోట సాధకుడు తనకు వశ్యము కావలసినవారి పేరును వ్రాయవలెను. గాని దేవదత్త అని వ్రాయకూడదు. ఈ యంత్రమును రాగిరేకుపైన గాని లేక తెల్లకాగితముపైన గాని సాధకుడు తన ఉంగరపు వ్రేలి రక్తము, ఏనుగుమదము, అలచందలు గోరోజనము అను నాల్గు వస్తువులు కలిపి నూరిన ద్రవముతో జాజిపుల్లకలముచే వ్రాసి తరువాత పంటపొలములో నున్న నల్లమన్నును తెచ్చి దానితో గణపతి ప్రతిమను జేసి దాని గర్భమునందు యంత్రమును వుంచి దానిని 'దేవ దేవ' గణాధ్యక్ష సురాసుర నమస్కృత (దేవదత్తం) మమవశ్యం యావజ్జీవం కురుప్రభో! అను మంత్రము నుచ్చరించుచూ గంధ పుష్పధూప, దీపాది నైవేద్యము లొసంగి పూజించి నమస్కరించి మరల మంత్రము నుచ్చరించుచు, యంత్ర సహితమైన ప్రతి మను భూమిలో మూరెడులోతు గొయ్యితీసి పాతిపెట్టిన ఎవరిపేరుతో యంత్రము వ్రాయబడినదో వారు శ్రీగణపతి యనుగ్రహమువలన యావజ్జీవము వశ్యమయ్యెదరు.

జగద్వశ్యకర యంత్రము

ఇది చేసి చూచి నిదర్శనము చూచుకొనుడు.

ఓం వం జేం హ్రీం డం
ఠైం డం హ్రీం ఓం డం
వం ఉం జగత్ వం ఠం హ్రీం

విధానము: ఈ యంత్రమును తెల్లకాగితముపైనగాని, రాగి, లేక వెండి, లేక బంగారు రేకుపైనగాని, పచ్చకర్పూరం, కస్తూరి, మంచిగంధము, గోరోజనము, యీ వస్తువులు కలిపి నూరిన కల్కముతో జాజిపుల్ల కలముచే వ్రాసి యీ యంత్రమును మూడు దినములు సువాసనగల అందమగు పువ్వులతో బూజించి బంగారు, వెండి, రాగి అను మూడులోహంతో చేసిన తాయీజులో నుంచి ఆ తాయీజును సాధకుడు తన దండచేతికి కట్టుకొనిన యెడల జగత్తులో నున్న జనులందరు వశ్యమయ్యెదరు. ఈ యంత్రమును ప్రతినిత్యమూ పూజించి ధరించుచుండవలెను. ఈ యంత్ర మున్నంతకాలము జగత్తంతయు వశ్యమైయుండును.

ఆకర్షణ యంత్రము

ఇది చేసి చూచి నిదర్శనము చూచుకొనుడు.

సః సః సః సః సః ఇ
సః సః క్రోం హ్రీం క్రోం
దేవదత్తః
హ్రీం క్రోం హ్రీం క్రోం
హ్రీం క్రోం హ్రీం దర

విధానము : ఈ యంత్రములో 'దేవదత్తః' అనుచోట ఆకర్షింప బడవలసిన వారి పేరును జేర్చ వలెను. కాని దేవదత్త అని వ్రాయ కూడదు. ఈ యంత్రమును రాగి రేకుపైన గాని, తెల్లటి కాగితము పైనగాని, గోరోజనం, కుంకుమ పువ్వు, మంచిగంధము సమభాగముగా కలిపి నూరిన కల్కద్రవ్యముతో దానిమ్మపుల్ల కలముచే వ్రాసి, తరువాత ఈ యంత్రమును తెల్లదారముతో జుట్టి దానిని సాధకుడు తన వంటికి నలుగు పెట్టుకొనిన నలుగుపిండిచే మనిషి ఆకారముగల ప్రతిమనుచేసి ఆప్రతిమ యొక్క హృదయస్థానము నందుంచి, పైన నలుగు పిండిని గప్పి. యీ బొమ్మను వరుసగా, మూడు దినములు త్రిసంధ్యల యందును (ఆకర్షింపబడవలసిన వాని పేరుచెప్పి) "ఓం వేగేన ఆకర్షయ ఆకర్షయ మణిభద్రస్వాహా" అను మంత్రమును జపించుచు, చంద్రకఱ్ఱ నిప్పులతో ఈ బొమ్మను వేడిచేయుచున్న యెడల ఎంతదూర దేశమందున్న వాని నైనను, మణిభద్రుడు, ఆకర్షించి తెచ్చును. ఇది నిస్సంశయము.

ధన, జనాకర్షణయంత్రము

ఇది చేసి చూచి నిదర్శనము చూచుకొనుడు.

అ	ఆ	ఇ	ఈ
ఉ	ఊ	ఋ	ౠ
ఌ	ౡ	ఎ	ఏ
ఓ	ఔ	అం	అః

విధానము : ఈ యంత్రము నుపయోగించుట వలన సర్వ బాధలు హరించి. రక్షణ కల్గును సాధకుడు ఈ యంత్ర మును కృష్ణపక్ష చతుర్దశినాడు రాత్రి రాగి రేకుపై నగాని, తెల్లటి కాగితము పై నగాని కస్తూరి. మంచిగంధము, పచ్చకర్పూరము ఈ మూడు సమభాగములుగా నూరి దానిని యంత్రము మీద పూసి పూజించి భోజన తాంబూల దక్షిణలొసంగి, త్రిలోహముల (బంగారు, వెండి, రాగి)చే చేయబడిన తాయీజ నందుంచి, పురుషుడైనయెడల కుడిచేతికిని, స్త్రీయైన యెడల కంఠమునందును, ఈ తాయీజును ధరించిన యెడల సర్వజన ప్రియులు, భాగ్యవంతులు, సర్వభయరహితులు, ఐశ్వర్య వంతులు అయ్యెదరు.

జూదమునందు గెలుచుటకు యంత్రము

ఇది చేసి చూచి నిదర్శనము చూచుకొనుడు.

మే	ఖై	ర	క్లీం	ర	యే	రు	హా
క	జే	జ	తం	ర	వీ	వ	నః
ర	దా	వీం	యు	మం	త్రం	తే	మ
హే	క్షై	దా	మో	క్ష	ణ	హా	త్రం
త్రం	హా	ణ	క్ష	మో	హా	క్షై	హే
మ	తే	త్రం	మం	యు	వీం	దా	వ
నః	వ	వీ	ర	తం	తం	జ	క
హా	రు	యే	ర	క్లీం	ర	ఖై	మే

విధానము : ఈ యంత్రమును ధరించుట వలన అన్ని రకములయిన జూదములయందును గెలుపు లభించును. ఈ యంత్రమును సాధకుడు రాత్రియందు ఉమురపు ఆకుమీద కాటుకతో ఈక కలముచే వ్రాసి,, ధూప దీప నైవేద్యము లొసంగి పూజించి ఈ యంత్రమును ఒక బంగారు లేక రాగి తాయీజునందు

Scanned with OKEN Scanner

...స్త్రీ చేతికికట్టుకొన్న యెడల అన్ని రకములయిన జ్వరములలోను జయము లభించును.

దయ్యములను వదలించుయంత్రము

ఇది చేసి చూచి నిదర్శనము చూచుకొనుడు

హ్రీం	హ్రీం	హ్రీం	హ్రీం
హ్రీం	హ్రీం	హ్రీం	హ్రీం
హ్రీం	హ్రీం	హ్రీం	హ్రీం

విధానము : ఈ యంత్రమును ఉపయోగించుట వలన భూతములు, ప్రేతములు, పిశాచములు, ఢాకినులు, బ్రహ్మ రాక్షసులు, మొదలైన దయ్యములు ఎవరిని పట్టియున్ననూ వదలిపోవును. ఈ యంత్రమును స్మశానములో దొరికే ఒక మనిషి పుర్రెయందు సుద్దతో వ్రాసి, పూజించి, కొబ్బరికాయకొట్టి, నైవేద్యం చెల్లించి ఆ యంత్రముపై దుమ్ము పోసి, ఆ పుర్రెను చంద్రబొగ్గుల నిప్పులపై వుంచిన యెడల వెంటనే దయ్యము ఏడ్చుచు వణుకుచూ పట్టినవారిని విడిచి, దేశాంతరమునకు పారిపోవును.

పుత్రప్రాప్తికి సుఖప్రసవమునకు
వివిధ మంత్ర యంత్ర తంత్రములు
వంధ్యా గర్భధారణ తంత్రములు

1) తెల్లవాకుడు వేరు, జటామాంసి, రెండూ సమభాగములుగా కలిపి చూర్ణంగొట్టి, స్త్రీ బహిష్టు స్నానము జేసిన పిమ్మట పూటకు అరతులం చూర్ణమును పావుశేరు పాలలో కలుపుకొని, రోజూ రెండు పూటలా మూడు రోజులు పుచ్చుకొనిన యెడల ఆ స్త్రీ తప్పక గర్భమును ధరించును.

2) శ్రావణ మాసములో కృష్ణ పక్షములో రోహిణి నక్షత్రమునాడు క్రొత్త కుండలో గంగాజలమును తీసుకొని, దారిలో వెనుకకు తిరిగి చూడకుండా, ఆ కుండలో నీళ్ళుచింది క్రిందపడకుండా తీసుకవచ్చి గొడ్రాలయిన స్త్రీకి ఈ గంగాజలమును ప్రతి నిత్యమూ త్రాగించుచూ ఆ స్త్రీ బహిష్టు స్నానము చేసిన పిమ్మట, ఏనుగు పల్లేరు గింజలు చూర్ణము అరతులముమూడు తులముల వావిలాకు రసములో కలిపి రోజుకు ఒక్క మోతాదుగా, ఏడురోజుల వరకు పుచ్చుకొనుచుండిన యెడల ఆ స్త్రీ నిశ్చయముగా గర్భము ధరించును.

వంధ్యా గర్భధారణ మంత్రము తంత్రము

"ఓం నమో కామరు కామాక్ష్యాదేవి జిలబాంధా జల్ బాతః బాంధూ బాంధిదేతః జల్ కేతల్ పాంచ్ దూతకియా ఆ బాంధూ బాంధూ హనుమత్ వీర్ మహాదేవకో ఆను ఆజొ ఆర్జున్ కాబాళ్ రావణ్ రణ్‌కో రామ్‌లేనమతో హనుమంత్ కే ఆనా"

విధానము : ఈ మంత్రమును నూట ఎనిమిది సార్లు జపించినయెడల సిద్ధించును. తరువాత హనుమంతునకు సవాసేరు రొట్టె లేక మిఠాయి నైవేద్యము పెట్టి ఒక కన్యచేత పేనబడిన దారమువిచ్చి గొడ్రాలయిన స్త్రీకి శిరస్సు నుంచి పాదమువరకు ఆదారముతో కొలచి, అట్లు ఏడు పేటలు దారము తీసికొని పై మంత్రమును యిరవై ఒక్కసార్లు ఉచ్చరించుచు యిరవై ఒక్క ముళ్ళువేసి ఆ తాడును గొడ్రాలయిన స్త్రీ ఎడమ భుజమునకుగాని మెడలో గాని కట్టుకున్న యెడల ఆ వంధ్యా స్త్రీ నిశ్చయముగా గర్భమును ధరించును.

గర్భధారణ తంత్రము

స్త్రీ బహిష్టు స్నానము చేసిన తరువాత విష్ణు క్రాంత మూలికను సమూలముగా తెచ్చి గేదెపాలతో నూరి, అందు గేదె వెన్నకలిపి ప్రాతఃకాలమందుతినవలెను. ఇట్లు ఋతుస్నానము చేసిన స్త్రీ ఏడుదినముల వరకు ఈ ఔషధము సేవించుచు భర్తతో సుఖమును పొందుచుండిన యెడల ఆ స్త్రీ నిశ్చయముగా గర్భమును ధరించును.

పుత్రప్రాప్తికి మంత్ర యంత్రములు

మంత్రములు : 1) 'ఓం నమోభగవతే వాసుదేవాయ'

2) 'దేవకీ సుత గోవింద వాసుదేవ జగత్పతే
దేహి మే తనయం కృష్ణ త్వా మహం శరణం గతః'

పైన వ్రాసిన రెండు మంత్రములను స్త్రీ బహిష్టు స్నానము చేసిన నాల్గవ రోజున, అయిదవ రోజున, ఆరవ రోజున, ఒక్కొక్క మంత్రమును నూట ఎనిమిదిసార్లు చొప్పున జపించవలెను. ఆదివారము నాడు తెల్లదింటెన మూలికను సమూలముగా తీసుకొనివచ్చి, ఒకేరంగుగల ఆవుపాలుబోసి, కన్యచేత నూరించి, స్త్రీ బహిష్టుస్నానము చేసిన నాల్గవరోజున, ఐదవ రోజున, ఆరవరోజున పై మంత్రజపానంతరము, రోజు ఒక్కొక్క తులము ప్రమాణము చొప్పున త్రాగుచుండవలెను.

పుత్ర సంతానమునకు యంత్రము

ఇది చేసి చూచి నిదర్శనము చూచుకొనుడు

08	01	34	29
30	33	04	05
02	07	28	35
32	31	06	03

ఈ యంత్రమును పల్చటి రాగిరేకుపైన మంచి గంధము, అగరుకురువేరు, వెంగల్యకోష్టు కుంకుమపువ్వు, వట్టివేళ్ళు, జటామాంసి, మురామాంసి యను అష్ట గంధములు కలిపి నూరిన కల్కములో, దానిమ్మ పుల్ల కలములో వ్రాసి, మీ యిష్టదైవము ముందుంచి పూజించి, యీ యంత్రమును ఒక రాగి తాయెత్తులో పెట్టి, సాంబ్రాణి పొగవేసి, స్త్రీ యొక్క ఎడమ చేతికిగాని, నడుముకుగాని, మెడలోగాని ధరించవలెను. పైన పేర్కొనబడిన విధముగా, మంత్రమును జపించి, ఔషధమును సేవించి, యంత్రమును ధరించినయెడల స్త్రీలకు నిశ్చయముగా పుత్రసంతానము కలుగును.

సుఖముగా ప్రసవించుటకు యంత్రము

ఇది చేసి చూచి నిదర్శనము చూచుకొనుడు.

అస్తి గోదావరీ తీరే
జంభలా నామ రాక్షసీ ।
తస్యాః స్మరణ మాత్రేణ
విశల్యా గర్భిణీ భవేత్ ।

1	8	9	14
11	12	3	6
7	2	15	8
13	10	5	4

మంత్ర సహితమైన యీ యంత్రమును, ఒక మర్రి ఆకుపైన మంచి గంధంలో దానిమ్మ పుల్లముతే వ్రాసి మీ యిష్టదైవము ముందుంచి ధూప దీప నైవేద్యములు యిచ్చి నమస్కరించి ప్రసవించ లేక కష్టపడుచున్న స్త్రీ యొక్క శిరస్సుపై ధరింప జేసిన యెడల బాధతగ్గి సుఖముగా ప్రసవించును.

గర్భములో మరణించిన శిశువు బయటపడుటకు చిట్కా

ఆవుపేడ అరతులములు నీళ్ళలో కలిపి బాగాపిసికి వడకట్టి స్త్రీచేత త్రాగించిన యెడల గర్భములో మరణించిన శిశువు శీఘ్రముగా క్రిందపడిపోవును.

Scanned with OKEN Scanner

గర్భస్రావము జరుగకుండా మంత్రము

మంత్రము : "ఓం నమోభగవతే రుద్రాయ అముకస్తంభనం కురుకురు స్వాహా"

విధానము : పై మంత్రములో 'అముక' అనుచోట గర్భిణీ స్త్రీ యొక్క పేరును జేర్చి పదివేలసార్లు జపించిన యెడల మంత్రము సిద్ధించును. తరువాత కురువేరు, పంచదార, గవ్వపలుకు సాంబ్రాణి ప్రతిది సావుతులం చొప్పున తీసుకొని మూడు తులముల తేనెతో కలిపినూరి పై మంత్రము చేత పదకొండుసార్లు అభిమంత్రించి గర్భిణీ స్త్రీ చేత త్రాగించిన యెడల గర్భస్రావము వెంటనే ఆగిపోవును.

మృతవత్స నివారణ యంత్రము

ఇది చేసి చూచి నిదర్శనము చూచుకొనుడు.

క్రూం క్రూం క్రూం దూం దూం దూం దుర్గే దుర్గే మహా దుర్గే. దుర్గం వాశయ వాశయ, హనహన పచ పచ, మథ మథ, బంధ బంధ, హంస్రాన్, మహా ష్ఠి రూపేణ ఇమం బాల కం రక్ష రక్ష చిరజీవినం, కురు కురు, హ్రాం శ్రీం క్రూందూంఫట్ స్వాహా

15	20	19
22	18	14
17	16	21

మంత్ర సహితమైన యీ యంత్రమును పల్చటి రాగి రేకు పై నగాని, తెల్లటి కాగితము పై న గాని, మంచిగంధము, కుంకుమ పువ్వు కలిపి నూరిన కల్కములో దానిమ్మపుల్ల కలముచే వ్రాసి మీ యిష్ట దైవము ముందుంచి పూజించి మడిచి రాగి తావీజులో పెట్టి గుగ్గిలము ధూపమువేసి గర్భిణీ స్త్రీకి ఐదవ మాసములోనే నడుముకు కట్టవలెను. తొమ్మిది నెలల నిండి ప్రసవించిన తరువాత ఈ తావీజును విప్పి శిశువు యొక్క మెడలో కట్టవలెను. ఈ విధముగా చేసిన యెడల మృత దోషము అనగా శిశువుపుట్టిన వెంటనే మరణించుట, గర్భములో మరణించుట వగైరా దోషములు హరించి దీర్ఘాయుర్దాయముగల సంతానము లభించును.

మృతవత్సదోష నివారణ యంత్రము

ఇది చేసి చూచి నిదర్శనము చూచుకొనుడు.

	హ్రీం క్షం:	
హ్రీం క్షః	దేవ దత్త	హ్రీం క్షః
	హ్రీం క్షః	

ఈ యంత్రమును పలచని రాగిరేకు మీద గాని కాగితము పై నగాని కుంకుమ పువ్వు నీళ్ళతో నూరిన రసముతో వ్రాసి యంత్రములో దేవదత్త అనుచోట పాఠకులు తన పేరు వ్రాసి యిష్టదైవము ముందుంచి పూజించి తావీజులో పెట్టి మెడలో కట్టుకొనిన యెడల మృతవత్స దోషము తొలగిపోయి దీర్ఘాయుర్దాయము కలిగిన సంతానము కలుగును.

సుఖముగా ప్రసవించుటకు తంత్రము

దొరికిన యెడల యింకా పువ్వులు పూయకుండా వున్నట్టి చిన్న చింతచెట్టుయొక్క వేరును తెచ్చి, ప్రసవవేదన పడుచున్న స్త్రీ యొక్క శిరస్సుపై జుట్టు వెంట్రుకలలో కట్టవలెను. దీని వలన కష్టములేకుండా సుఖముగా ప్రసవించును ప్రసవించిన వెంటనే జుట్టు వెంట్రుకలతో సహా ఆ వేరుకత్తిరించి వేయవలెను.

వంధ్యాపుత్ర యంత్రము

ఇది చేసి చూచి నిదర్శనము చూచుకొనుడు.

08	01	34	29
30	36	04	09
02	07	28	35
32	31	09	03

ఈ యంత్రమును గోరోజనముతో కాగితముపై వ్రాసి యిష్టదైవము ముందుంచి ధూప, దీప, నైవేద్యములు యిచ్చి పూజించి ఒక రాగి తావీజులో పెట్టి సంతానము కోరు స్త్రీ కంఠము నందు గాని, చేతికి లేక నడుముకుగాని. కట్టుకొన్న యెడల నిస్సందేహముగా పుత్రప్రాప్తి కలుగును ఈ యంత్రముల యందు విశ్వాసము కలిగియుండి భక్తితో పూజించుచున్న యెడల వంధ్యా స్త్రీలకు సంతానము కలుగునని మహాఋషులు అనుభవ పూర్వకముగా చెప్పియున్నారు.

వంధ్యాగర్భధారణయంత్రము

ఇది చేసి చూచి నిదర్శనము చూచుకొనుడు.

దేవదత్త

దే	08	01	34	29	దే
వ	30	33	04	05	వ
ద	02	07	28	35	ద
త్త	32	31	09	03	త్త

దేవదత్త

ఈ యంత్రమును కాగితముపైన గాని పలచని రాగిరేకులపై న గాని గోరోజనమును నీళ్ళలో పలచగా నూరిన రసములో వ్రాసి ఈ యంత్రములో దేవదత్త అని వున్నచోట పాఠకురాలు పేరును వ్రాసి యిష్టదైవము ముందుంచి పూజించి తావీజులో పెట్టి మెడలో కట్టుకొన్న యెడల గర్భము నిలచి సంతానము కలుగును.

మగపిల్లలు పుట్టుటకు యంత్రము

ఇది చేసి చూచి నిదర్శనము చూచుకొనుడు.

2	9	4
7	5	3
6	1	8

పై యంత్రమును మగపిల్లలు పుట్టని స్త్రీకి ఈ యంత్రమును వ్రాసి మీ యిష్టదైవము ముందుంచి పూజించి, నడుముకుకట్టినచో మగపిల్లలు పుట్టెదరు.

గర్భధారణ యంత్రము

ఇది చేసి చూచి నిదర్శనము చూచుకొనుడు.

342	349	2	ద
6	3	346	241
448	243	8	1
4	5	341	34

పై యంత్రమును శుక్ల పక్షములో ఆదివారమునాడు కుంకుమ పువ్వు, కస్తూరి, పచ్చకర్పూరము కలిపి నూరినరసంతో ఒక కాగితం పైన వ్రాసి యిష్టదైవము ముందుంచి ధూప, దీప, నైవేద్యములుఇచ్చి పూజించి ఈ యంత్రంను ఒక బంగారు లేక వెండి లేక రాగి తాయెత్తు నందుంచి స్త్రీ తన మెడలో కట్టుకున్న యెడల ఆ స్త్రీ గర్భమును ధరించును.

Scanned with OKEN Scanner

పుత్రోత్పత్తి యంత్రము

ఇది చేసి చూచి నిదర్శనము చూచుకొనుడు.

10	1	12
8	15	3
2	2	5

ఈ యంత్రమును సుగంధముతో ఒక కాగితముపైన వ్రాసి యిష్టదైవము ముందుంచి రాగితావీజునందు పెట్టి స్త్రీ తన నడుముకు కట్టుకున్న యెడల పుత్రసంతానము కలుగును.

సుఖ ప్రసవ యంత్రము

ఇది చేసి చూచి నిదర్శనము చూచుకొనుడు.

4	5	5	7
8	4	8	1
6	3	6 .	6
3	9	2	7

ఈ యంత్రమును కొయ్యచెక్క మీద వ్రాసి ప్రసవ బాధపడుతూ వున్న గర్భిణీ స్త్రీ ప్రక్కమీద పెట్టి వుంచిన ఆ స్త్రీ ఆ యంత్రమును చూచుచున్న యెడల సులభంగా ప్రసవించును.

గర్భరక్షాకర యంత్రము

ఇది చేసి చూచి నిదర్శనము చూచుకొనుడు.

28	35	2	7
7	3	32	31
34	39	9	1
4	5	30	3

ఈ యంత్రమును పచ్చ కర్పూరము, కుంకుమ పువ్వు కలిపి నూరిన రసముతో కంచు గిన్నె లోపల వ్రాసి, ఆ గిన్నె యందు మంచి నీళ్ళు పోసి గర్భిణీ స్త్రీ చేత త్రాగించుచున్న యెడల గర్భస్రావము జరగ కుండా కాపాడి, గర్భమును దినదినాభివృద్ధి చేయుచుండును. పలచని రాగి రేకుపైగాని, కాగితముపై గాని పచ్చకర్పూరము కుంకుమ పువ్వు కలిపి నూరిన రసముతో వ్రాసి తావీజులో పెట్టి గర్భిణీ స్త్రీ యొక్క ఎడమ చేతికి గాని మెడలో గాని కట్టిన యెడల గర్భపతనము గాకుండా గర్భము నిలిచి సంతానవతియగును.

సుఖప్రసవ యంత్రము

ఇది చేసి చూచి నిదర్శనము చూచుకొనుడు.

38	64	1	7
1	13	62	31
87	27	12	11
8	5	3	65

ఈ యంత్రమును కంచుపాత్రలో గులాబి పువ్వుల రసముతో వ్రాసి, దానిని నీటితో కడిగి, ఆ నీటిని త్రాగించినచో ప్రసవవేదన పడుచున్న స్త్రీ సులభముగా ప్రసవించును.

సుఖప్రసవ యంత్రము

ఇది చేసి చూచి నిదర్శనము చూచుకొనుడు.

4	5	5	7
8	1	8	1
6	3	6	6
8	9	2	7

ఈ యంత్రము కుంకుమపువ్వు రసముతో ఒక కాగితముపైన వ్రాసి యిష్టదైవము ముందుంచి ధూప, దీప నైవేద్యములు యిచ్చి యీ యంత్రమును నీళ్ళతో కడిగి తొమ్మిదవ మాసము వచ్చిన గర్భిణీ స్త్రీ చేత ఆ యంత్రోదకమును త్రాగించవలయును. ఇట్లు యిరవై ఒక్క రోజులు త్రాగించిన యెడల గర్భిణీ స్త్రీ ఎట్టి ఉపద్రవములు లేకుండా సుఖముగా ప్రసవించును.

సుఖప్రసవ యంత్రముయ

ఇది చేసి చూచి నిదర్శనము చూచుకొనుడు.

2	9	4
7	5	3
6	1	8

ఈ యంత్రమును గోరోజనము, కుంకుమపువ్వు రసముచే దానిమ్మపుల్ల కలముతో ఒక కాగితముపైన వ్రాసి యిష్టదైవము ముందుంచి, ధూప, దీప నైవేద్యములు యిచ్చుచూ ఏడు రోజులు పూజించవలయును. తరువాత యీ యంత్రమును జాగ్రత్తగా వుంచి ప్రసవించలేక కష్టపడుతున్న స్త్రీకి నడుముకు కట్టిన యెడల తొందరగా కష్టము లేకుండా ప్రసవించును.

చిన్నపిల్లల వ్యాధులు హరించుటకు యంత్ర తంత్రములు

పిల్లల యొక్క గ్రహబాధలకు తంత్రము

శ్లో॥ దామోదరః పాతు పాదౌ జానునీ విష్ణురక్షతాం ఊరూపాతు హరిర్నాభిం పరిపూర్ణ తమన్వ్యయం । కటింరాధాపతిఃపాతు పీతవాసాస్తలోదరమ్ హృదయం పద్మనాభశ్చ భుజౌ గోవర్ధనోద్ధరః ముఖంత మధురానాథో ద్వారకేశః శిరోవతు పృష్ఠంపార్శ్వ మురద్వ్యంసీసర్వత్ర భగవాన్ స్వయమ్॥

విధానము: పరిశుభ్రమైన గిన్నెతో గోమూత్రమును తీసుకొని వచ్చి, పై శ్లోకములను చదువుచూ, పిల్లల యొక్క అవయవములపై చల్లుచూ కొంచెము మూత్రమును, పిల్లల నోట్లో పోసి, మిగిలిన గోమూత్రమును పిల్లలు నిద్రించే మంచమునకు నాలుగు వైపులా చల్లవలెను. పిల్లల శరీరమును ఆవు తోకతో పై నుంచి క్రిందకు దూడవవలెను. ఈ ప్రకారముగా చేయుచుండిన యెడల పిల్లల యొక్క సర్వవ్యాధులు శాంతించి పోవును.

పిల్లల జ్వరములు హరించుటకు చిట్కా

గుగ్గిలము, వస, చెంగల్వకోష్టు, మణిశిల, గోమూత్రం, శిలాజిత్తు, పసుపు, వేపాకు, వేవె ఈ వస్తువులన్నీ సమభాగములుగా కలిపి, నూరి అందు నెయ్యి కలిపి కల్కము వలెచేసి, భద్రపర్చి "రై హిః - రై హిః భౌతిక తాహి। రామరాజ కాహహా నహి బ్యాహి" అను చౌపాయీతో నూట ఎనిమిదిసార్లు పై కల్కమును అభిమంత్రించి జ్వరముతో బాధపడుచున్న పిల్లలకు ధూపము వేసిన యెడల సర్వజ్వర బాధలు వెంటనే హరించి ఆరోగ్యము కలుగును.

పిల్లల ఎండువ్యాధి హరించుటకు యంత్రము

ఇది చేసి చూచి నిదర్శనము చూచుకొనుడు.

8	8 .	8
334	334	334
334	334	334
334	334	334
7	7	7

ఈ యంత్రమును ఎర్ర చందనముతో రావియాకుపైన దానిమ్మ పుల్లకముతో 4 వ్రాయవలయును తరువాత ఆ యంత్రములను యిష్టదైవము ముందుంచి పూజించవలెను తరువాత యంత్రములకు గుగ్గిలము పొగవేసి, ఒక

యంత్రమును, నీళ్ళలో కడిగి ఆ నీటిని పిల్లవానిచేత త్రాగించవలెను. రెండవ యంత్రమును నీళ్ళలో కడిగి ఆ నీటిని పిల్లవానిచేత మొదటిరోజున త్రాగించవలెను. మూడవ యంత్రమును కడిగిన నీళ్ళను. ఆ పిల్లవానిచేత రెండవ రోజున త్రాగించవలెను. నాల్గవ యంత్రమును కడిగిన నీళ్ళను పిల్లవానిచేత మూడవరోజున త్రాగించవలెను. పావుశేరు బియ్యము, బెల్లము కలిపి వండి అందు కొంచెము ఒక సాధువుకు (బిచ్చగానికి) పెట్టి, కొంత యితరులకు పెట్టి మిగిలినది. తల్లి పిల్లా తినవలెను. ఈ విధముగా మూడు సార్లు చేస్తే పిల్లల ఎండువ్యాధులు హరించిపోవును.

పిల్లల బాలపాప చిన్నెలు వ్యాధి పక్కలెగరవేయుట, నోటివెంట నురుగు హరించుటకు యంత్రములు

ఇది చేసి చూచి నిదర్శనము చూచుకొనుడు.

9	16	2	7
6	3	13	12
15	10	8	1
4	5	11	14

మొదటి యంత్రము : ఈ యంత్రమును తెల్లకాగితముపైన ఎర్రచందనముతో, దానిమ్మ పుల్ల కలముచే వ్రాసి, మీ యిష్టదైవ ముందుంచి పూజించి, నమస్కరించి గుగ్గిలము ధూపము వేసి క చిన్నగుడ్డలో చుట్టి పిల్లల మెడలో కట్టి పక్షులకు తిండిగింజలు (బియ్యము, పెసలు, గుగ్గిళ్ళు వగైరా) చల్లుచుండిన యెడల పిల్లల యొక్క బాలపాప చిన్నెలు హరించిపోవును.

ఇది చేసి చూచి నిదర్శనము చూచుకొనుడు.

రాము	రాము	రాము	రాము
రాము	రాము	రాము	రాము
రాము	రాము	రాము	రాము
రాము	రాము	రాము	రాము

రెండవ యంత్రము : ఈ యంత్రమును రావియాకు పైన ఎర్రచందనముతో దానిమ్మపుల్ల కలముచే వ్రాయవలెను. ఇట్లు నాల్గు రావియాకుల పై యంత్రములు వ్రాయవలెను. తరువాత ఆయంత్రములను యిష్టదైవ ముందుంచి పూజించి ఈ యంత్రములకు గుగ్గిలము ధూపము వేసి అందొక యంత్రమును నీళ్ళలో కడిగి ఆ నీటిని పిల్లతల్లిచే త్రాగించవలెను. రెండవ యంత్రమును నీళ్ళలో కడిగి ఆ నీటిని పిల్లచేత రెండవ రోజున త్రాగించవలెను. నాల్గవ యంత్రమును నీళ్ళలో కడిగి పిల్లచేత మూడవ రోజున త్రాగించవలెను. బియ్యము, బెల్లము కలిపి (నాల్గు అణాల ఖరీదు గలది) వండి అందు కొంచెము ముందుగా ఒక సాధువుకు (ఏదో ఒక బిచ్చగానికి) పెట్టి మరికొంత యితరులకు పెట్టి మిగిలినది తల్లిపిల్లలు తినవలెను. ఇట్లు చేసినయెడల పిల్లలు డొక్క లెగరవేయడం, గిలగిలా కొట్టుకోవడం మొదలయిన బాలపాప చిన్నెలు హరించి పోవును.

పసిబిడ్డలకు సర్వదోష నివారణ యంత్రము

ఇది చేసి చూచి నిదర్శనము చూచుకొనుడు.

6	1	8
7	5	3
2	9	4

ఈ యంత్రము రాగిరేకుమీద వ్రాసి మీ యిష్టదైవము ముందుంచి పూజించి చంటి పిల్లలకు బాలపాప చిన్నెలు (బాలగ్రహ బాధలు) కలిగినపుడు కట్టిన తోడనే రోగనివృత్తి యగును, మరియును జ్వరబాధలు. గ్రహబాధలు, దేహము చిక్కుట, ముట్టు దోషములు మొదలగునవి పటాపంచలగును.

పిల్లల చిరాకు ఏడుపు హరించే యంత్రము

ఇదిచేసి చూచి నిదర్శనము చూచుకొనుడు

08	01	22	19
19	22	04	05
72	07	17	14
21	20	09	03

ఈ యంత్రమును కాగితము పైన గాని పలచని రాగిరేకుపైన గాని వ్రాసి మీ యిష్టదైవము ముందుంచి పూజించి చిన్నపిల్లల మెడలోగాని మొలకుగాని కట్టిన యెడల చిరాకు కింకపెట్టి ఏడ్పుట పోరు దృష్టిదోషం తొలగిపోయి ఆరోగ్యముగా నుందురు.

ఆదేపనిగా పిల్లలు యేడ్వకుండుటకు యంత్రము

ఇది చేసి చూచి నిదర్శనము చూచుకొనుడు.

148	13	138	6
2	146	18	139
93	7	140	1
20	134	9	147

ఈ యంత్రమును బుధవారమునాడు పసుపుతో కాగితం మీద వ్రాసి యిష్టదైవం ముందుంచి పూజించి అదే పనిగా ఏడుస్తూవున్న పిల్లల మెడలో కట్టిన ఎడల ఏడుపు మానుదురు.

దృష్టి దోషము పోవుటకు యంత్రము

ఇది చేసి చూచి నిదర్శనము చూచుకొనుడు.

7	81	33	42
8	82	9	17
29	7	49	50
55	57	9	1

ఈ యంత్రమును రాగి రేకు మీద వ్రాసి మంగళ వారము నాడు మీ యిష్టదైవము ముందుంచి పూజించి మెడలో కట్టినచో దృష్టి దోషము తగులదు. తగిలిన వారికి నివారణ యగును.

దృష్టిదోష నివారణ యంత్రము

ఇది చేసి చూచి నిదర్శనము చూచుకొనుడు.

92	1	0	95
06	5	11	1
08	8	9	0
07	5	7	00

ఈ యంత్రమును ఒక కాగితము పైన పచ్చకర్పూరము, కస్తూరి, మంచి గంధము, కలిపి నూరిన రసముతో, దానిమ్మపుల్ల కలముచే వ్రాసి. ఈ యంత్రమును మీ యిష్టదైవముందుంచి పూజించి ఒక రాగి తావీజు యందు పెట్టి పిల్లల యొక్క మెడలో కట్టినయెడల దృష్టిదోషము వెంటనే నివారింపబడి పిల్లలు ఆరోగ్యముతో సుఖముగా వృద్ధిచెందుచుందురు.

దృష్టిదోష నివారణ యంత్రము

ఇది చేసి చూచి నిదర్శనము చూచుకొనుడు.

7	18	10	15
1	35	7	18
35	10	18	17
11	7	15	10

ఈ యంత్రము పచ్చ కర్పూరము, కుంకుమ పువ్వు. కలిపి నూరిన రసముతో, ఒక కాగితముపైన వ్రాసి మీ ఇష్ట దైవము ముందుంచి పూజించి మెడలో పిల్లలకు కట్టిన యెడల, ఈ యంత్రము మెడలో నున్నంత వరకు ఏ విధమైన దృష్టి దోషము తగులకుండా వుండును.

Scanned with OKEN Scanner

వశ్య, ఆకర్షణ, సమ్మోహనాది వివిధ యంత్రములు

స్వస్త్రీ వశీకరణ యంత్రము

ఓం	ఓం	ఓం
ఓం	అముకం	ఓం
ఓం	వశ	ఓం
ఓం	మానయ	ఓం

విధానము : ఈ యంత్రములో 'అముకం' అనుచోట వశ్యము కావలసియున్న తన యొక్క భార్య పేరునే జేర్చి యీ యంత్రమును అష్టగంధములతో అనగా మంచి గంధము, అగరు, కురువేరు, వంగల్వకోష్టు, కుంకుమపువ్వు, వట్టివేళ్ళు, జటామాంసి, మురామాంసి అను ద్రవ్యములు సమభాగములుగా కలిపి నీళ్ళతో నూరిన కల్క ద్రవ్యముతో తామరపువ్వు కాడతో ఒక ఉన్నిగుడ్డపై వ్రాసి 'ఓం అముకం వశమానయ' అను మంత్రముతో 'అముకం' అనుచోట తన భార్యయొక్క పేరును జేర్చి యీ మంత్రము నుచ్చరించుచు పాయసముతో యిరవై ఒక్కసార్లు హోమము చేయవలయును. ఇట్లు యిరవై ఒక్క రోజులు చేసిన ఎడల కోపించియున్నట్టి భార్య వశ్యమై తనకు అనుకూలముగా ప్రేమతో నుండును.

పతి, పత్నీ వశీకరణ యంత్రము

ఇది చేసి చూచి నిదర్శనము చూచుకొనుడు

8	4	7	1
6	2	7	7
3	9	2	6
8	5	4	8

ఈ యంత్రమును పచ్చ కర్పూరము కుంకుమపువ్వు కస్తూరి కలిపి నూరిన రసముతో దానిమ్మపుల్ల కలముచే ఒక కాగితము మీదగాని భూర్జ పత్రముపై నగాని, విడివిడిగా రెండు యంత్రములు వ్రాసి, ధూపదీప నైవేద్యములు యిచ్చి పూజించి ఒక్కొక్క యంత్రమును ఒక్కొక్క రాగి తావీజునందు పెట్టి భర్త కుడి చేతికిన్ని, భార్య ఎడమ చేతికిన్ని కట్టుకున్న యెడల పతిపత్నులు యిద్దరూ అమితానురాగముతో పరస్పరము వశ్యులై, భోగభాగ్యములతో సుఖించుచుండెదరు.

ప్రేమికా వశీకరణ యంత్రము

ఇదిచేసిచూచి నిదర్శనము చూచుకొనుడు.

1	8	1	14
3	13	12	7
2	3	6	9
15	5	10	4

ఈ యంత్రమును ఒక రావి యాకుపైన బల్లులు కుట్టుకునే సూదితో వ్రాసి ఆ రావియాకు వెనుక ప్రక్కన 'సూరికొనర్' అను మంత్రమును వ్రాసి యీ మంత్రము క్రింద ప్రియునియొక్క గాని లేక ప్రియురాలియొక్కగాని పేరును వ్రాయవలయును. ఈ యంత్రమునకు ధూప, దీప, నైవేద్యములను యిచ్చి పూజించి సాధకుడు తనయింటి యందలి నూతిలో ఈ యంత్రమును పడవేయవలెను. తరువాత ఏడురోజులవరకూ ప్రతిదినము 'సూరే కొనర్' అను మంత్రమును వెయ్యిన్నూట ఎనిమిదిసార్లు చొప్పున జపించుచుండవలెను. ఇట్లు చేసిన యెడల ఏ కారణము చేతగాని విడిపోయిన భార్య లేక భర్త తిరిగి కలిసి వదలలేని ప్రేమతో కాపురము చేయుచు ప్రేమగా సుఖించెదరు.

శత్రు వశీకరణ యంత్రము

ఇది చేసి చూసి నిదర్శనము తెలిసికొనుడు

786			
67	7	2	2
2	3	31	70
72	68	9	1
4	6	79	72
అముకం			

సాధకుడు శుక్రవారమునాడు ఒక చెరువు గట్టున కూర్చుండి పై యంత్రములో 'అముకం' అనుచోట, శత్రువు యొక్క పేరును జేర్చి, ఈ యంత్రంను ఒక కాగితముపై సిరాతో వ్రాసి నీళ్ళలో పడవేయవలెను. ఇట్లు పదకొండు వందల యంత్రము లను వ్రాసి చెరువులో పడవేసిన యెడల శత్రువు వశ్యుడై సాధకుని కాళ్ళపై పడును.

పతి వశీకరణ యంత్రము

ఇది చేసి చూసి నిదర్శనము జూచుకొనుడు

ఈ యంత్రమును పుష్యమీనక్షత్రముతో కూడి వచ్చిన మంగళ వారమున ఒక శివాలయమునందు కూర్చుని సాధకురాలు ఈ యంత్రములో 'అముకం' అనుచోట తన భర్తయొక్క పేరును చేర్చి, గోరోజనము, కుంకుమపువ్వు, కలిపి నూరినరసముతో

హ్రీం	ఓం	హ్రీం	క్లీం
క్లీం	క్లీం వశ్యం		హ్రీం
హ్రీం	అముకం		క్లీం
క్లీం	హ్రీం	క్లీం	హ్రీం

తనయొక్క అనామికా వ్రేలి యొక్క రక్తమును ఏడు చుక్కలు కలిపిన రసముతో యీ యంత్రంను ఒకకాగితం పైన దానిమ్మపుల్ల కలముతో వ్రాసి, శివుని ముందుంచి ధూప, దీప, నైవేద్యములు యిచ్చి పూజించి, పై యంత్రమును ఒక బంగారు లేక వెండి, లేక రాగి తావీజునందు బెట్టి, స్త్రీ తన కంఠమునందు ధరించిన యెడల, ఆ స్త్రీకి ఆమె యొక్క భర్త వశ్యుడై యుండును నిస్సందేహముగా జరుగును.

ప్రియాకర్షణ యంత్రము

ఇది చేసి చూచి నిదర్శనము చూచుకొనుడు

73	76	29	19
28	17	42	27
20	31	24	21
25	20	19	20

ఈ యంత్రములో 'అముకం' అనుచోట ప్రేమ పాత్రులైన వారియొక్క పేరును చేర్చి యీ యంత్రమును ఒక కాగితముపైన కస్తూరి, కుంకుమ పువ్వు కలిపి నూరిన రసముతో దానిమ్మ పుల్ల కలముచే వ్రాసి ధూప, దీప, నైవేద్యములు యిచ్చి పూజించి యీ యంత్రంను దానిమ్మ చెట్టుకొమ్మలలో కట్టినయెడల ఎవరి యెవరి పేరుతో ఈ యంత్రము వ్రాయబడినదో వారు ఆకర్షింపబడి ప్రేమతో తహతహలాడుచు సాధకుని దగ్గరకు వచ్చి కలుసుకొనెదరు.

స్త్రీ వశీకరణ యంత్రము

ఇది చేసి చూచి నిదర్శనము చూచుకొనుడు

1	9	1	4
	13	12	7
	11	6	9
	10	15	4

ఈ యంత్రమును కాగితము మీద వ్రాసి, దానికి వత్తి చుట్టి వత్తిగా తయారు చేసి దానిని నేతిలో వేసి దీపముగా వెలిగించి నీవు కోరిన స్త్రీ ఏదిశగా ఉన్నదో ఆ దిశవైపు దీపము ముఖం ఉంచి మనస్సులో తలచుకొనినచో, ఆ స్త్రీకి నీపై ప్రేమకలిగి వశ్యమగును. ఈ విధముగా పదకొండు రోజులు చేసినా వశ్యము కానియెడల మరల పదకొండు రోజులు చేయవలెను.

స్త్రీ వశీకరణ తంత్రము

ఇది చేసి చూసి నిదర్శనము చూచుకొనుడు

మాఘమాసములో, అష్టమి తిథిలోను, స్వాతినక్షత్రములోను కలిసి వచ్చిన బుధవారమునాడు జిల్లేడు చెట్టును, ధూప, దీప, నైవేద్యములతో పూజించి ఆ చెట్టుకు ప్రదక్షిణ మొనరించి ఆ చెట్టు యొక్క చిగురును కోసుకువచ్చి, సాధకుడు ఆ చిగురును, ఏ స్త్రీ తలపై వేసిన యెడల, ఆ స్త్రీ సాధకునకు నిత్యము వశ్యమై యుండును.

స్త్రీ వశీకరణ యంత్రము

దేవదత్త హ్రీం దేవదత్త

ఈ యంత్రములో 'దేవదత్త' అనుచోట తనకు వశ్యము కావలసిన యున్న స్త్రీ యొక్క పేరును జేర్చి యీ యంత్రమును సహదేవి, ఉత్తరేణి కలిపి నూరిన రసములో దానిమ్మ పుల్ల కలముచే ఒక త్రిలోహపు రేకుపైన (వెండి, బంగారు, రాగి అను త్రిలోహములు కలిపిన రేకు) వ్రాసి, ఈ యంత్రమును ఒక కొత్తమూకుడు నందు వుంచి పుష్పములచే పూజించి, గ్రంధితగరము ధూపమువేసి, కొబ్బరికాయ కొట్టి, నైవేద్యము పెట్టి, ఆ యంత్రమును నల్లటి గుడ్డలో చుట్టబెట్టి సాధకుని కుడిచేతికి కట్టుకున్న యెడల యీ స్త్రీ సాధకునికి సందేహము లేకుండా వశమగును.

స్త్రీ మోహన యంత్రము

ఇది చేసి చూచి నిదర్శనము చూచుకొనుడు

1	5	2	7
6	3	2	3
4	8	1	1
5	4	3	2
సాధ్యనామ			

సాధకుడు రావిచెట్టు క్రింద కూర్చుండి, ఈ యంత్రములో సాధ్యనామ అనుచోట, తనకు వశ్యము కావలసిన స్త్రీ యొక్క పేరును జేర్చి, ఈయంత్రమును సివపు కట్టెతో భూమిపైన వ్రాసి, ధూప, దీప, నైవేద్యాదులతో పూజించుచుండిన యెడల పదకొండు రోజులలోగా ఆ స్త్రీ మోహించి, సాధకునకు వశ్యమగును.

స్త్రీ వశీకరణ యంత్రము

ఇది చేసిచూచి నిదర్శనము చూచుకొనుడు

ఓం	ఓం	ఓం
ఓం	అముకం	ఓం
ఓం	వశ	ఓం
ఓం	మానయ	ఓం

ఈ యంత్రములో 'అముకం' అనుచోట, తనకు వశ్యము కావలసియున్న స్త్రీ యొక్క పేరును జేర్చి యీ యంత్రమును అష్టగంధములో (అష్టగంధము) అనగా : చందనము, కర్పూరము, నాగకేసరాలు, కురువేరు, తుంగదుంపలు, దేవదారు, గోరోజనము, కుంకుమపువ్వు. తామరకాడ కలముచే, ఒక ఉన్ని గుడ్డపై (ఉలెన్ క్లాత్) ఆదివారమునాడు గాని, మంగళవారమునాడు గాని వ్రాసి, గంధపుష్పాదులచే పూజించి, ధూప, దీప, నైవేద్యములను సమర్పించి, 'అముకం వశమానయ' అను మంత్రములో 'అముకం' అనుచోట వశ్యము కావలసిన స్త్రీయొక్క పేరును సంపుటి జేసి, ఆ మంత్రముతో పదకొండుసార్లు పాయసము హోమము చేయవలయును. ఈ విధముగా ఏకాదశితిథితో కలసివచ్చు మంగళవారము దాకా పూజించవలయును. ఇట్లు జేసిన యెడల ఏ స్త్రీ పేరుతో యంత్రము వ్రాయబడినదో, ఆ స్త్రీ సాధకునకు నిస్సందేహముగా వశ్యమగును. ఆ స్త్రీ తనజీవితాంతము వరకు సాధకుని వదలకుండా వుండును.

అధికారి వశీకరణ యంత్రము

ఇది చేసి చూచి నిదర్శనముచూచుకొనుడు

ఓం తారే	ఓం తారే	ఓం తారే
ఓం తారే	ఓం తారే	ఓం తారే
ఓం తారే స్వాహా	ఓం తారే స్వాహా	ఓం తారే స్వాహా
ఓం తారే	ఓం తారే	ఓం తారే
ఓం తారే	ఓం తారే	ఓం తారే
ఓం తారే స్వాహా	ఓం తారే స్వాహా	ఓం తారే స్వాహా
ఓం తారే	ఓం తారే	ఓం తారే
ఓం తారే	ఓం తారే	ఓం తారే
ఓం తారే స్వాహా	ఓం తారే స్వాహా	ఓం తారే స్వాహా

ఈ యంత్రమును కాగితముపై నగాని, పలచని రాగి రేకుపై నగాని గోరోజనము, కుంకుమపువ్వు చేర్చి నూరినరసములో వ్రాసి యంత్ర మధ్యలో 'దేవదత్త' అనుచోట వశ్యం కావలసిన అధికారి పేరు వ్రాసి యంత్రమును తేనెలోగాని, ఆవునేతిలోగాని వుంచి యిష్ట దేవత పీఠంవద్ద పెట్టి పూజించుకొనుచుండిన యెడల ఆ అధికారి ఆ సాధకునికి వశ్యమై అనుకూలముగా వుండును.

పురుష వశీకరణ యంత్రము

ఇది చేసి చూచి నిదర్శనము చూచుకొనుడు

58	36	7	4
1	30	62	61
87	52	88	1
9	8	78	85

ఈ యంత్రమును కుంకుమపువ్వు రసములో, దానిమ్మ పుల్ల కలముచే ఒక కాగితముపైన వ్రాసి, నీ యిష్టదైవము ముందుంచి ధూప, దీప, నైవేద్యములు యిచ్చి పూజించి ఈ యంత్రమును స్త్రీ తాను ధరించిన చీరె చెంగున కట్టుకొన్న యెడల తన భర్త తనకు వశ్యమై అనుకూలముగా ప్రవర్తించును.

పతివశీకరణ యంత్రము

ఇది చేసి చూచి నిదర్శనము చూచుకొనుడు.

63	41	2	63
8	3	64	76
39	34	9	1
4	6	35	38

స్త్రీ ఈ యంత్రమును, ఉల్లిపాయ రసములో, ఒక రొట్టెపైన వ్రాసి, ఆ రొట్టెను తన భర్తచేత తినిపించిన యెడల ఆ స్త్రీకి, తన భర్త నిశ్చయముగా వశ్యుడగును.

సర్వజన వశీకరణ యంత్రము

ఇది చేసి చూచి నిదర్శనము చూచుకొనుడు

ధుం తుం ధుం	ధుం తుం ధుం	ధుం తుం ధుం
ధుం తుం ధుం	దేవదత్తం వశమానయ స్వాహా	ధుం తుం ధుం
ధుం తుం ధుం	ధుం తుం ధుం	ధుం తుం ధుం

Scanned with OKEN Scanner

ఈ యంత్రమును కాగితముపై నుగాని, పల్చని రాగి రేకుపైన గాని ఎర్ర చందనముతో వ్రాసి యంత్రములో దేవదత్త అనుచోట వశ్యంగావలసిన వారి పేరువ్రాసి తేనెయందుగాని, ఆవునేతి యందు గానీ మూడు రాత్రులు, మూడు పగళ్ళు యంత్రమును వుంచి యిష్టదేవత వద్ద పెట్టి పూజించుచుండిన యెడల సాధకునికి వశ్యం కావలసినవారు వశ్యమయ్యెదరు.

ఆకర్షణ యంత్రము

ఇదిచేసి చూసి నిదర్శనము చూచుకొనుడు

19	26	2	8
7	3	23	2
25	20	9	1
4	6	21	24
అముకన్య			

ఈ యంత్రములో అముకన్య అనుచోట, దూరదేశ పరదేశము లకు పోయినవారి పేరు చేర్చి, ఈ యంత్రమును భూమిపై నూట ఎనిమిదిసార్లు గంటము తో వ్రాసిన ఎడల పరదేశము పోయిన వారు ఇంటికి తిరిగి వచ్చెదరు.

అధికారి వశీకరణ యంత్రము

ఇది చేసి చూసి నిదర్శనము చూచుకొనుడు

జం	జం	జం	జం
జం	జం	జం	జం
జం	జం	జం	జం
జం	జం	జం	జం

ఏ అధికారి వశ్యముకావలెనో వారిని తలంచుకొని కుమ్మరి కుండలు చేయు చక్రమును తిప్పేకర్రతో ఈ యంత్రమును పదకొండు వందల ఎనిమిది సార్లు నేలపై వ్రాసిన యెడల ఆ అధికారి వశ్యమగును. ప్రతి యంత్రము క్రింద వశ్యము కావలసిన అధికారి పేరు వ్రాస్తూ వుండవలెను.

అధికారి వశీకరణ యంత్రము

ఇది చేసి చూసి నిదర్శనము చూచుకొనుడు

16	60	60	10
90	12	13	80
20	70	70	40

ఈ యంత్రమును కుంకుమ పువ్వు పచ్చకర్పూరము, మంచి గంధము కలిపి నూరిన రసముతో తులసి పుల్ల కలముతో ఒక రావి యాకుపై వ్రాసి ధూప, దీప, నైవేద్యములు యిచ్చి పూజించి ఈ యంత్రమును ఒక బంగారు తావీజునందుగాని, వెండి లేక రాగి తావీజునందుగాని పెట్టి సాధకుడు ఆ తావీజును కుడి చేతికి కట్టుకొని అధికార్ల సమీపమునకు వెళ్ళిన యెడల అధికార్లు వశీభూతులై సాధకునకు కావలసిన పనులన్నియూ నెరవేర్చెదరు.

దేశాంతర్గత ఆకర్షణ యంత్రము

ఇది చేసి చూసి నిదర్శనము చూచుకొనుడు

సః సః, అః గాః ఈః
మః కః క్రీం హ్రీం
సాధ్యనామ
హ్రీం క్రీం హ్రీం క్రీం
హ్రీం క్రీం క్రీం చర

ఈ యంత్రములో 'సాధ్యనామ' అనుచోట దేశాంతరము విదేశములు పోయిన వారియొక్క పేరును జేర్చి ఈ యంత్రమును గోరోజనం, మంచి గంధము, పచ్చ కర్పూరము, కుంకుమ పువ్వు కలిపి నూరినరసముతో దానిమ్మ పుల్ల కలముచే ఒకే కాగితముపైన వ్రాసి పై యంత్రమునకు ధూప, దీప, నైవేద్యము యిచ్చి పూజించి నల్లమట్టి, సున్నము కలిపి ఒక మనిషి బొమ్మను తయారుజేసి పై యంత్రమును ఆ బొమ్మయొక్క హృదయము నందు అతికించి ఆ బొమ్మను ఈ దిగువ నుదహరింపబడిన మంత్రము నుచ్చరించుచు నిప్పులపై పదకొండు సార్లు వెచ్చ చేయవలెను.

మంత్రము : ఓం సాధ్య వ్యక్తిం వేగేన ఆకర్షయ ఆకర్షయ మణిభద్రస్వాహా.

విధానము : పై మంత్రములో సాధ్య 'వ్యక్తిం' అనుచోట దేశాంతర గతుడైన మనిషి పేరును జేర్చి పై మంత్రము పదకొండు వందల యెనిమిదిసార్లు జపించినయెడల మంత్రము సిద్ధించును. తరువాత పై మంత్రము నుచ్చరించుచు పైన పేర్కొనబడిన యంత్రపు బొమ్మను నిప్పులపై పదకొండుసార్లు కాచవలెను. ఇట్లు చేసిన యెడల విదేశములకు పోయినవారుగాని, పర గ్రామము లకు పోయినవారుగాని మూడు రోజులలో ఆకర్షింపబడి ఇంటికి వచ్చెదరు.

సభావశీకరణ యంత్రము

ఇది చేసి చూసి నిదర్శనము చూచుకొనుడు

80	50	9	0
1	3	47	48
34	44	0	1
4	5	45	47

ఈ యంత్రమును పచ్చ కర్పూరము, కుంకుమ పువ్వు కలిపి నూరిన రసముతో, ఒక కాగితము పైన వ్రాసి, యీ యంత్రమును ఒక బంగారు లేక వెండి లేక రాగి తాయిత్తు నందుంచి, సాధకుడు తన కుడి చేతికి కట్టుకున్న యెడల అధికారుల ఆదరణ సభల యందు గౌరవము లభించును.

కామనాసిద్ధి యంత్రము

ఇది చేసి చూసి నిదర్శనము చూచుకొనుడు

57	82	2	8
7	3	79	70
81	85	9	1
4	6	76	80

పుష్యమి నక్షత్రము రోజున యీ యంత్రము, గోరోజనము, కుంకుమ పువ్వు కలిపి నూరిన రసముతో, దానిమ్మ పుల్ల కలముచే ఒక కాగితముపైన వ్రాసి సాధకుడు ఈ యంత్రము ను తన జేబులో ఉంచుకొని, యెచ్చటికి వెళ్ళినను, సర్వకార్యములు జయప్రదముగా నెరవేరును.

ప్రవాసీ ఆకర్షణ యంత్రము

ఇది చేసి చూసి నిదర్శనము చూచుకొనుడు

18	48	దేశాంతరుని పేరు
12	24	3
12	6	30

ఈ యంత్రమును మంచి గంధము, కుంకుమపువ్వు కలిపి నూరిన కల్కముతో దానిమ్మ పుల్ల కలముచే తెల్లకాగితము పైన వ్రాసి యీ యంత్రమును ఒక పెద్దరాయి క్రింద పెట్టివుంచిన యెడల పరదేశగతులు ఇల్లు పారిపోయినవారు శీఘ్రముగా ఇంటికి తిరిగి వచ్చెదరు.

Scanned with OKEN Scanner

సర్వకార్యసిద్ధి యంత్రము

ఇది చేసి చూసి నిదర్శనము చూచుకొనుడు

8	15	2	7
6	3	12	11
14	9	8	1
4	5	10	1

ఓం హ్రీం స్వాహా

ఈ గడిలో మీ కోరిక వ్రాయండి

ఏదో ఒక కోర్కెను సంకల్పించుకొని ఈ యంత్రమును ఆదివారము నాడు, పసుపు రసముతో దానిమ్మపుల్లకలముచే ఒక తెల్లకాగితముపైన వ్రాసి యీ కాగితమును చుట్టచుట్టి దీపపుకొనపై కాల్చవలెను లేక అగ్గిపుల్లతో అంటించి కాల్చవలెను. ఇట్లు ఏడు ఆదివారముల వరకు ఏడు యంత్రములు తయారు చేసి కాల్చివేసిన యెడల సాధకుని మనోరథము సిద్ధించును.

సర్వరోగ నివారణయంత్రము

ఇది చేసి చూసి నిదర్శనము చూచుకొనుడు

	ర	ర	
ర	ర	ర	ర
	సాధ్యనామ		
ర	ర	ర	ర
	ర	ర	

ఈ యంత్రములో సాధ్యనామ' అనుచోట రోగియొక్క పేరును జేర్చి ఈ యంత్రమును శ్మశానములో దొరికే ఒక నరకపాలము పైన ఉమ్మెత్తాకు రసముతో ఉమ్మెత్తపుల్ల కలముచే వ్రాసి కృష్ణపక్ష అష్టమినాడుగాని కృష్ణపక్ష చతుర్దశినాడుగాని పై యంత్రమును ధూప, దీపనైవేద్యములు యిచ్చి పూజించి, ఈ యంత్రమును శ్మశానములో పాతిపెట్టిన యెడల ఏ రోగి పేరుతో ఈ యంత్రము వ్రాయబడినదో ఈ రోగియొక్క సర్వవ్యాధులు నిశ్శేషముగా హరించిపోవును. ఆరోగ్యము కలుగును. ఆయుర్దాయము వృద్ధి యగును.

శతృభయము తొలగుటకుయంత్రము

ఇది చేసి చూసి నిదర్శనము చూచుకొనుడు.

68	44	9	51
74	63	26	52
87	3	87	91
8	5	39	45

ఈ యంత్రమును ఉమ్మెత్త ఆకుల రసముతో కాగితము మీద వ్రాసి మెడకు కట్టుకొనినచో శతృభయము ఉండదు.

మనఃకామనాసిద్ధి యంత్రము

ఇది చేసి చూసి నిదర్శనము చూచుకొనుడు

75	82	2	8
7	3	76	85
81	85	8	1
4	6	76	1

పుష్యమీ నక్షత్రమునాడు ఈ యంత్రమును గోరోజనం, కుంకుమపువ్వు కలిపి నూరిన రసముతో ఒక కాగితముపైన వ్రాసి ధూప, దీప నైవేద్యములు యిచ్చి పూజించి ఒక బంగారు లేక వెండి లేక రాగి తావీజు నందుంచి సాధకుడు తన జేబులో పెట్టుకొన్న యెడల సాధకుని సర్వమనోరథములు సిద్ధించును.

సర్వజ్వర యంత్రము

ఇది చేసి చూసి నిదర్శనము చూచుకొనుడు.

హ్రీం హ్రీం

ఓం ఓం
ఓం
ఓం ఓం ఓం

హ్రీం హ్రీం

ఈ యంత్రమును పసుపు రసముతో తుమ్మముల్లు కలముచే ఒక తమలపాకుపైన వ్రాసి జ్వరముతో బాధపడే వారిచే తినిపించవలెను. ఇట్లు మూడు రోజులు లేక అయిదు రోజులు యంత్రములను వ్రాసి తినిపించిన యెడల వాత, పిత్త,శ్లేష్మ, సన్నిపాతాది సర్వజ్వరములు హరించిపోవును ఆరోగ్యము, ఆయుర్దాయము వృద్ధియగును.

రోగహరణ యంత్రములు

శీతజ్వర మలేరియా నివారణ యంత్రము

ఇది చేసి చూసి నిదర్శనము చూచుకొనుడు.

3	4	7	14
5	3	6	3
1	4	1	7
6	6	14	4

ఈ యంత్రమును గోరోజనముతో, దానిమ్మపుల్ల కలముచే, ఒక కాగితముపైన వ్రాసి మీ ఇష్టదేవత ముందుంచి, ధూప, దీపములిచ్చి, పూజించి చలి జ్వరము వచ్చిన వారి మెడలో కట్టిన యెడల మలేరియా శీత జ్వరము తిరిగి ఎన్నటికి రాకుండును.

పార్శ్వపు నొప్పికి యంత్రము

ఇది చేసి చూసి నిదర్శనము చూచుకొనుడు.

30	7	26	8
3	8	4	7
7	8	2	3
11	7	7	2

ఈ యంత్రమును ఆదివారం నాడు పచ్చ కర్పూరము, కుంకుమ పువ్వు కలిపి నూరిన రసముతో ఒక కాగితముపైన వ్రాసి, మీ ఇష్టదైవం ముందుంచి, పూజించి నమస్కరించి, తావీజు నందుకట్టి, పార్శ్వపు తలనొప్పిగలవారికి మెడయందు కట్టినయెడల పార్శ్వపు నొప్పి హరించి పోవును. మొగవారు కుడిచేతికిని, ఆడవారు ఎడమ చేతికిని పై యంత్రమును కట్టుకొనవలెను.

రక్త పిత్త వ్యాధికి యంత్రము

ఇది చేసి చూసి నిదర్శనము చూచుకొనుడు.

48	5	26	7
6	3	52	51
54	49	8	1
4	5	52	53

ఈ యంత్రమును పలచని రాగి రేకుమీద వ్రాసి మీ ఇష్టదైవము ముందుంచి పూజించి నమస్కరించి పురుషులైన యెడల కుడిచేతికి, స్త్రీలయిన యెడల యెడమచేతికి కట్టిన యెడల నోటినుంచి, ముక్కు నుంచి, రక్తముపడే రక్త పిత్తవ్యాధి హరించిపోవును. సందేహము లేదు.

Scanned with OKEN Scanner

హిస్టీరియా హరించుటకు యంత్రము

ఇది చేసి చూసి నిదర్శనము చూచుకొనుడు.

4992	4999	2	7
6	3	4996	499
4998	4993	8	1
4	5	4994	4997

ఈ యంత్రమును పలచని రాగిరేకుమీద వ్రాసి మీ యిష్టదైవము ముందుంచి పూజించి పురుషులయిన యెడల కుడిచేతికి, స్త్రీలయిన యెడల ఎడమ చేతికి. కట్టినయెడల మూర్ఛ అపస్మారము, హిస్టీరియాలు హరించి పోవును. యంత్రమును ధరించే ముందు ఆ యంత్రమునకు ధూపదీప నైవేద్యములు యిచ్చి ధరించిన యెడల శీఘ్రముగా ఫలితము లివ్వుచుండును.

శూలనొప్పులు హరించుటకు యంత్రము

ఇది చేసి చూసి నిదర్శనము చూచుకొనుడు.

32	39	2	7
6	3	36	35
38	33	8	1
4	5	34	37

ఈ యంత్రమును పలచని రాగి రేకుమీద వ్రాసి మీ యిష్టదైవము ముందుంచి పూజించి పురుషులైన యెడల కుడిచేతికి, స్త్రీలయిన యెడల యెడమ చేతికి కట్టుకున్న యెడల వాతము నొప్పులు, శూలను హరించి పోవును. సందేహము లేదు.

మశూచి నివారణ యంత్రము

ఇది చేసి చూసి నిదర్శనము చూచుకొనుడు.

శ్రీ:	శ్రీ:	శ్రీ:	శ్రీ:
శ్రీ:	శ్రీ:	శ్రీ:	శ్రీ:
శ్రీ:	శ్రీ:	శ్రీ:	శ్రీ:
శ్రీ:	శ్రీ:	శ్రీ:	శ్రీ:

ఈ యంత్రమును గోరోజనము, కుంకుమపువ్వు కలిపి నూరినరసముతో దానిమ్మ పుల్ల కలముచే ఒక కాగితముపైన వ్రాసి, మీ యిష్టదైవము ముందుంచి ధూపదీప, నైవేద్యములు యిచ్చి పూజించి మశూచికంతో బాధపడుచున్నవారి మెడలో కట్టిన ఎడల మశూచికము అలలమ్మ పొంగు తగ్గిపోవును.

దయ్యములు వదలిపోవుటకు యంత్రము

ఇది చేసి చూసి నిదర్శనము చూచుకొనుడు.

24	31	2	7
6	3	28	27
30	25	8	1
4	5	26	29

మంగళవారమునాడు ఈ యంత్రమును ఒక పల్చటి రాగికుపైన గాని కాగితము పైనగాని, కుంకుమపువ్వు నీటితో నూరిన కల్కముతో దానిమ్మపుల్ల కలముతో వ్రాసి యిష్ట దైవము ముందుంచి పూజించి రాగితాయీజులో పెట్టి, ధూపదీప నైవేద్యములు యిచ్చి దయ్యము పట్టినవారి మెడలో కట్టవలెను. మరియూ ఓం భూర్భువః స్సువః తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్యధీమహి, ధియోయోనః ప్రచోదయాత్, అను గాయత్రీ మంత్రముతో మంచినీళ్ళను నూట ఎనిమిది సార్లు అభిమంత్రించి ఆ నీటిని, దయ్యము పట్టిన వారిచేత కొంతెము త్రాగించి, మిగిలిన నీటిని నెత్తిపైనా, శరీరము పైనా, చల్లవలయును. ప్రతినిత్యమూ గాయత్రీ మంత్రముతో ఇట్లు రెండుసార్లు చేయుచుండిన యెడల, సకలభూత, పిశాచాది దయ్యములు వదలిపోవును.

మూలవ్యాధి నివారణ యంత్రము

ఇది చేసి చూసి నిదర్శనము చూచుకొనుడు.

6	12	2	1
6	2	12	11
14	63	2	2
4	5	72	4

ఈ యంత్రమును శుక్లపక్షములో ఆదివారమునాడు కుంకుమపువ్వు పచ్చకర్పూరం, మంచిగంధము కలిపి నూరిన రసముతో కాగితముపైన వ్రాసి మీ ఇష్టదైవము ముందుంచి ధూప, దీప, నైవేద్యములు ఇచ్చి పూజించి ఈ యంత్రమును ఒక రాగి తాయీజునందు బెట్టి మొలకు కట్టుకొన్న యెడల సకలవిధములైన మూలవ్యాధులు నిస్సందేహముగా హరించును. ఈ యంత్రమునకు ప్రతినిత్యము సాంబ్రాణి పొగవేసి నైవేద్యముపెట్టి తిరిగి నడుముకు కట్టుకొను చుండవలయును.

దంతముల నొప్పిపోయే యంత్రము

ఇది చేసి చూసి నిదర్శనము చూచుకొనుడు.

65	72	2	7
6	3	69	68
71	66	8	1
4	5	12	4

దంతములు నొప్పిగల వారుపళ్లతోనొక్కున్నపళ్లలో ఈ యంత్రమును ఒక రాతిపైన వ్రాసి,దానిపై రోగిని కూర్చుండ బెట్టి స్నానము చేయించిన యెడల పళ్ళనొప్పులు వెంటనే తగ్గిపోవును. ఈ విధముగా మూడురోజులు లేక అయిదు రోజులు చేస్తే చాలును.

దుస్స్వప్న నాశన యంత్రము

ఇది చేసి చూసి నిదర్శనము చూచుకొనుడు.

హా	గం	బం	వ
బం	దే	ధం	బం
పం	SI	147	మం
శం	యే	జ	డం

ఈ యంత్రమును ఎర్ర చందనముతో దానిమ్మపుల్ల కలముచే ఒక కాగితముపైన వ్రాసి మీ యిష్టదైవముందుంచి ధూప, దీప, నైవేద్యములు యిచ్చి పూజించి సాధకుడు నిద్రించబోయే ముందు తన శిరస్సు క్రింద ఈ యంత్రమునే బెట్టుకొని పడుకున్న ఎడల రాత్రి చెడ్డకలలు రాకుండా సుఖముగా నిద్రపట్టును. శాంతి సౌఖ్యములు లభించును.

శిరోబాధా హర యంత్రము

ఇది చేసి చూసి నిదర్శనము చూచుకొనుడు.

7	$7\frac{1}{4}$	5	9
3	2	4	5
$3\frac{1}{4}$	4	2	5
$7\frac{1}{4}$	0	5	0

ఈ యంత్రమును గోరోజనము, కుంకుమ పువ్వు, పచ్చ కర్పూరము మంచిగంధము కలిపి నూరిన రసముతో కాగితము పైన వ్రాసి మీ యిష్టదైవముందుంచి ధూప, దీప, నైవేద్యములు ఇచ్చి పూజించి యీ యంత్రమును శిరస్సుకుగాని మెడకుగాని కట్టిన ఎడల అన్నిరకములైన తలనొప్పులు హరించి పోవును.

Scanned with OKEN Scanner

భూత, ప్రేత, పిశాచోచ్చాటన యంత్రము

ఇది చేసి చూపి నిదర్శనము చూచుకొనుడు.

22	3	9	15	16
14	20	21	2	8
1	7	13	19	25
18	24	5	6	12
10	17	11	23	4

మంత్రము : ఓం నమో మహామాయా బాళకుం అరీర ఇంసేళ్ వణగార్ వర్ణ పాంలి ఒఇతి కంఇ పాల్ లా దేవదత్తము నుంచి లవ ఇహానం ఇంకర ఇం స..

పై మంత్రాన్ని 108 సార్లు జపించి ఈ యంత్రము రాగి రేకుమీద వ్రాసి, ధూపం వేసి దయ్యం పట్టినవారి మెడలో కట్టివుంచితే దయ్యములు, భూతములు, పిశాచములు, మొదలయిన గ్రహబాధలు తొలగి సుఖముగా నుందురు.

వివిధ మంత్రములు

సిద్ధశాబర మహాలక్ష్మి మంత్రము

మూలమంత్రము : ఓం శ్రీం హ్రీం క్లీం త్రిభువన పాలిన్యై మహాలక్ష్మి అస్మాకం దారిద్ర్యం నాశయ నాశయ ప్రచురం ధనందేహి దేహి క్లీం హ్రీం శ్రీం ఓం.

వినియోగ : ఓం అస్యశ్రీ ధనప్రద మహాలక్ష్మీ సిద్ధ శాబర మంత్రస్య, శ్రీ విష్ణు ఋషిః అనుష్టుప్ ఛందః, శ్రీ మహాలక్ష్మీ దేవతా, శ్రీం బీజః, హ్రీం శక్తిః క్లీం కీలకమ్, మమ సకల కామనా సిద్ధ్యర్థే జపే వినియోగః, వినియోగము చదివి, చేతిలో నీళ్ళు భూమిపై విడువవలెను.

ఋష్యాదిన్యాసము : శిరసి, విష్ణు ఋషయే నమః, ముఖే, అనుష్టుప్ ఛందసే నమః, హృది, శ్రీమహాలక్ష్మీ దేవతాయై నమః గుహ్యే, హ్రీం బీజాయనమః పాదయోః, శ్రీం శక్తయే నమః, సర్వాంగే, క్లీం కీలకాయనమః - శిరస్సు మొదలైన స్థానములు చేతితో స్పృశించవలెను.

కరన్యాసము : శ్రీం హ్రీం క్లీం అంగుష్ఠాభ్యాం నమః, శ్రీం హ్రీం క్లీం తర్జనీభ్యాం నమః, శ్రీం హ్రీం క్లీం మధ్య మాభ్యాం నమః, శ్రీం హ్రీం క్లీం అనామికాభ్యాం నమః, శ్రీం హ్రీం క్లీం కనిష్ఠ కాభ్యాం నమః, శ్రీం హ్రీం క్లీం కరతల కరపృష్ఠాభ్యాం నమః.

హృదయన్యాసము : శ్రీం హ్రీం క్లీం హృదయాయ నమః, శ్రీం హ్రీం క్లీం శిరసే స్వాహా, శ్రీం హ్రీం క్లీం శిఖాయైవషట్, శ్రీం హ్రీం క్లీం కవచాయహుం, శ్రీం హ్రీం క్లీం నేత్ర త్రయాయ వౌషట్, శ్రీం హ్రీం క్లీం అస్త్రాయ ఫట్.

వినియోగ, న్యాసములు చేసిన పిమ్మట శ్రీ మహాలక్ష్మీ మూల మంత్రమును వెయ్యిసార్లు జపించవలెను. జపద శాంశము హోమము, తద్దశాంశం తర్పణం, తద్దశాంశం మార్జనం, తద్దశాంశం బ్రాహ్మణ భోజనము పెట్టిన ఎడల మంత్రము సిద్ధించును.

హోమ సామాగ్రి : పట్టివేళ్ళు, కొడిశపాలగింజలు, తెల్ల చందనము, అగరు, గ్రంధితగరము, జటామాంసి, పంచక ఖ్యాయము, పంచదార, ఆవునెయ్యి యీ వస్తువులన్నీగాని, యధాశక్తిగా దొరికినంతమట్టుకు గాని కలిపి హోమము చేయవచ్చును. ఈ మంత్ర జపమువలన దారిద్ర్యము వెంటనే తొలగిపోయి ధనము లభించును. మరియూ మహాలక్ష్మి ప్రసాదమువలన సాధకునకు సకల మనోభీష్టములు బహు శీఘ్రముగా నెరవేరుచుండును.

ఋణవిమోచన మహామంత్రము

మూలమంత్రము : క్లీం ఆం హ్రీం క్రోం శ్రీం శ్రియై నమః మమాలక్ష్మీం నాశయ నాశయ మామృణోత్తీర్ణం కురు కురు సంపదం వర్ధయ వర్ధయ స్వాహా.

విధానము : ఈ మంత్రమును రోజుకు రెండు వందల యిరవై ఎనిమిదిసార్లు చొప్పున నలభై మూడు రోజులు జపించి నలభై నాల్గవరోజున నూటతొంభై సార్లు జపించవలెను. దర్భ వేళ్ళు, మారేడు చెట్టుయొక్క, ఆకులు, పువ్వులు, గింజలు, సమిధలు, వేపిళ్ళు, గంగసింధూరం ఈ వస్తువులన్నీ సమభాగములుగా కలిపి చూర్ణించి, ఈ చూర్ణముతో మంచిగంధపు చెక్క పీటపైన పై లక్ష్మీ మంత్రమును వ్రాసి, పూజించవలెను. ప్రతినిత్యము, ఆవునేతితో పై మంత్రము నుచ్చరించుచూ ఏడుసార్లు హోమము చేయవలయును. నలభై ఐదవ రోజున పై మంత్రము నుచ్చరించుచూ ఆవునేతితో వెయ్యిసార్లు హోమము చేయవలెను. ఇట్లు చేసిన యెడల మంత్రము సిద్ధించును. ఋణములు తీరిపోవును దారిద్ర్యము తొలగిపోయి ధనము అభివృద్ధి చెందుచుండును. సంపదలు లభించును.

దరిద్రము నశించి ధనము కల్గుటకు మంత్రము

మూలమంత్రము : ఓం వం హ్రీం శ్రీం శ్రియై నమో భగవతి మమ సమృద్ధౌ జ్వల జ్వల మాం సర్వ సంపదం దేహి దేహి మమాలక్ష్మీం నాశయ నాశయ హుంఫట్ స్వాహా.

విధానము : సూర్యగ్రహణమునాడు గాని చంద్రగ్రహణము నాడుగాని ఈ మంత్రములో నూట ఎనిమిదిసార్లు నెయ్యి హోమము చేసిన తరువాత ప్రతినిత్యమూ ఈ మంత్రమును నూట ఎనిమిదిసార్లు చొప్పున జపించుచుండిన యెడల దరిద్రము హరించి ధనము సంపదలు అభివృద్ధి చెందును.

ఆపదలు నశించి, సర్వకార్య సిద్ధికి మంత్రము

మంత్రము : ఓం హ్రీం శ్రీం కం కం కం నమో భగవతే మమ సర్వకార్యాణి సాధయ సాధయ మాం రక్షరక్ష శీఘ్రంమే ధనం కురు కురు హుం ఫట్ శ్రియం దేహి ప్రజ్ఞాందేహి మమా పత్తిం నివారయ నివారయ స్వాహా

శివాలయములో వుండే లింగముపైన గాని ఇంట్లో వుండే శివలింగముపైన గాని మట్టితో చేసిన శివలింగముపైన గాని పై మంత్రము నుచ్చరించి ఏడు మారేడు దళములను వేసి పూజించిన తరువాత ఈ మంత్రమును నూట ఎనిమిదిసార్లు జపించవలెను. అనుకూలముగా నుండే యెడల శివాలయ ములో శివలింగము ఎదురుగా కూర్చొని మంత్రమును జపించు చుండుటయే ఉత్తమము, అనుకున్న పని అయ్యేంత వరకు ఈ ప్రకారముగా జపము చేయుచుండవలెను. ఆపదల నశించి ధనలాభము కలుగును. ఐశ్వర్య వృద్ధి గౌరవము, కీర్తి లభించును.

ధనము, సంపదలు కల్గుటకు మంత్రము

మూలమంత్రము : కుబేరత్వం ధనాధీశ గృహేతే కమలాస్థితా, తాం దేవ ప్రేషయాశుత్వం మద్గృహేతే నమోనమః.

విధానము : ప్రతిదినము యీ మంత్రమును నూట ఎనిమిదిసార్లు చొప్పున జపించుచూ, తామర పువ్వులు, తెల్లగరికెపోచ్చ, గుగ్గిలం ఆవునెయ్యి, ఈ వస్తువులన్నీ కలిపి, పై మంత్రములో నూట ఎనిమిదిసార్లు హోమము చేయుచుండిన యెడల యిరవై ఒక్క దినములలో ధనము, సంపదలు, నిశ్చయముగా అభివృద్ధి చెందును.

Scanned with OKEN Scanner

ధనలాభ మంత్రము

మూలమంత్రము : ఓం తారా త్రిపురాయై నమః బుద్ధిం వృద్ధిం కురు కురుస్వాహా.

విధానము : రాత్రిపూట పదిగంటలయిన తరువాత దీపారాధన చేసి, పై మంత్రమును పదకొండు వందల ఎనభై ఎనిమిది సార్లు జపించవలెను. జపానంతరము మూడు పావుశేర్ల మిఠాయి గాని, ఏదైనా తినుబండారముగాని నైవేద్యము బెట్టి, అందరికి పంచి బెట్టవలయును. ఇట్లు ప్రతినిత్యము చేయుచుండిన ఎడల సర్వ సంపదలు నిశ్చయముగా అభివృద్ధి చెందు చుండును.

సర్వవ్యాధి నివారణ పరబ్రహ్మ మంత్రము

మూలమంత్రము : ఓం ఐం హ్రీం శ్రీం నమః సర్వాధారాయ భగవతే అస్య మను '1' సర్వరోగం వినాశయ జ్యంజ్యం ఏనం దీర్ఘాయుష్యం కురు కురు స్వాహా, సర్వాధారాయ శాంతాయ నమస్తే పరబ్రహ్మతే, దీర్ఘాయుష్యం ప్రయచ్ఛాస్య సర్వాన్ రోగాన్ వినాశయ.

విధానము : ఈ మంత్రములో '1' అను అంకె వేసిన స్థలములో వ్యాధి గ్రస్తునియొక్క గోత్రనామములు చేర్చి, స్వంతముగా జపము చేయుటగాని, ఇతరులచే చేయించుటగాని, జరిపించవలెను. జపము చేయువారు బ్రహ్మచర్యములో నుండవలెను. మొత్తము ఒక లక్ష యిరువది అయిదువేల జపములు పూర్తిజేసిన యెడల సర్వవ్యాధులు నిస్సందేహముగా హరించును. దీర్ఘాయుర్దాయము కలుగును. దారిద్ర్యము నశించిపోవును.

వ్యాధినాశక రఘువీర మంత్రము

మూలమంత్రము : *ఓం క్లీం రాం హుం ఫట్ -: రామభద్ర మహేష్వాస రఘువీర నృపోత్తమ. రోగాన్నాశయ మేక్షిప్రం శ్రియం దానన్యదేహి మే. ఓం క్లీం రాం హుం ఫట్.*

విధానము : ఈ మంత్రమును ప్రతినిత్యము పదకొండువందల సార్లు చొప్పున నలభై రెండు రోజుల వరకు తాను జపించు చుండుటగాని, ఇతరులచే తన కొరకు జపము చేయుచుండుట గాని జరిపించవలెను. అటుపిమ్మట తెల్లగరికె గడ్డి గుగ్గిలము నెయ్యి కలిపి, జపదశాంశము హోమము చేసి, నలుగురు బ్రాహ్మణుల కైనను భోజనము పెట్టించవలెను. జపము చేసినవారు బ్రహ్మ చర్యములో నుండవలెను. ఇట్లు చేయుచుండిన యెడల అతి ఘోరములైన దుష్టవ్యాధులు హరించి, శీఘ్రముగా ఆరోగ్యము లభించును.

విద్యాప్రాప్తి కొరకు హయగ్రీవ మంత్రము

మూలమంత్రము : జ్ఞానానందమయం దేవం నిర్మలం స్ఫటికా కృతిమ్, ఆధారం సర్వవిద్యానాం హయగ్రీవము పాస్మహే.

విధానము : హయగ్రీవ మూర్తి చిత్రపటము ఎదురు గుండా కూర్చుని ధూప దీప నైవేద్యములు యిచ్చి హయగ్రీవుని పూజించి పై మంత్రమును ప్రతినిత్యము నూట ఎనిమిదిసార్లు జపించుచుండిన యెడల అచిరకాలములోనే సర్వవిద్యాపారంగతుడగును.

విఘ్నములు హరించుటకు గణపతి మంత్రము

మూలమంత్రము : *ఓం గం గణపతయే నమః.*

విధానము : శ్రీ గణేశుని పూజించి నమస్కరించి, ప్రతిదినము భోజనము చేయుటకు పూర్వము శుచిగా ఈ మంత్రమును, ఐదువేల సార్లు జపించవలయును. ఇట్లు రెండువందల ఏభై రోజులు జపించవలయునని శాస్త్రజ్ఞులు చెప్పెదరు. కార్య సాఫల్యము కొరకు ప్రతిరోజూ 108 సార్లు చొప్పున యిరవై రోజులయినా జపించవలయును. ఈ మంత్రమును జపించు చుండిన యెడల సర్వవిఘ్నములు హరించి సర్వకార్యములు సులభముగా నెరవేరు చుండును. ఎంతటి కఠినమైన కార్యములైన తప్పక నెరవేరును.

సర్వాభీష్టసిద్ధి ప్రద మంత్రము

మూలమంత్రము : నమః సర్వవినాశాయ సర్వశక్తి యుతాయతే, మమాభీష్టం కురుష్వాశు శరణాగత వత్సల.

విధానము : ఈ మంత్రమును యిరవై ఒక్కవేలసార్లు స్వయంగా జపించిగాని, యితరులచేత తన కొరకు జపము చేయించిగాని యిరవై ఒక్క వందలసార్లు నేతితో హోమము చేసిన యెడల మనోభీష్టములు నెరవేరును. ధనవృద్ధి విద్యావ్యాపార వృద్ధులు కలుగును.

సర్వకార్య సిద్ధి మంత్రము

మూలమంత్రము : ఓం కార్పణ్యదోషోపహత స్వభావః పృచ్ఛామిత్వాం ధర్మ సమ్మూఢచేతాః. యచ్ఛ్రేయస్స్యాన్నిశ్చితం బ్రూహితన్మే శిష్య స్తే౽హం శాధి మాంత్వాం ప్రపన్నమ్.

విధానము : శ్రీకృష్ణునిగాని, విష్ణుమూర్తినిగాని పూజించుచూ ప్రతి దినమును ఈ మంత్రమును రోజుకు యిరవై ఒక్క వందల సార్లు చొప్పున పన్నెండురోజులు జపించిన యెడల అను కున్నపని అయ్యేది లేనిది స్వప్నములో తెలిపివచ్చును. ఈ విధముగా ఈ మంత్రమును విడువకుండా ప్రతినిత్యమూ జపించుచుండిన యెడల తలచిన కార్యములు క్రమముగా వెంట వెంటనే సిద్ధించుచుండును.

సకల విద్యలు లభించుటకు మంత్రయోగము

మాఘ శుక్ల త్రయోదశినాడు సాయం సంధ్యా సమయములో సరస్వతీ ఆకు మూలికకు నిమంత్రణ చెప్పి వచ్చి, చతుర్దశినాడు ప్రాతః కాలమందు (తెల్లవారు గట్ల నాల్గు గంటలకు) నిద్రలేచి, ఎవరితోనూ మాట్లాడకుండా, సరస్వతీ ఆకును వ్రేళ్ళతో సహా పీకి తీసుకురావలెను. తరువాత ఆ సరస్వతీ ఆకులు నూరి కొంచెము నీటితో కలిపి త్రాగవలెను ఇందుకు మంత్రములు ఈ దిగువ నుదహరింపబడియున్నవి.

మూలమంత్రము : ఓం కుమార రంజన్యై నమః.

(ఈ మంత్రమును యిరవై ఒక్కసార్లు చదివి సరస్వతీ ఆకుపై బియ్యము చల్లవలెను).

మూలమంత్రము : ఓం ఐం బుద్ధి వర్ధిన్యై నమః.

ఈ మంత్రమును యిరవై ఒక్కసార్లు చదివి, సరస్వతీ ఆకును సమూలముగా పెకలించవలెను.

మూలమంత్రము : ఓం ఐం హ్రీం బ్రాహ్మ్యై నమః.

ఈ మంత్రమును యిరవై ఒక్కసార్లు చదువుచూ సరస్వతీ ఆకును కల్వములో వేసి, కొంచెము నీటితో నూరవలయును.

మూలమంత్రము : ఓం ఐం శ్రీం వాగ్వాదిని సరస్వతి మమ జిహ్వాగ్రే వదవద మాం సర్వవిద్యాం దేహి దేహి స్వాహా.

విధానము : పీటైనా నదిఒడ్డున కూర్చుండి ఈ మంత్రమును నూట ఎనిమిదిసార్లు జపించవలెను. తరువాత కల్వములో నూరిన సరస్వతీ ఆకురసమును గుడ్డలో వేసి పిండుకొని బొడ్డులోతు నీళ్ళలో నిలబడి త్రాగవలెను. ఇట్లు చేసిన యెడల బుద్ధి అభివృద్ధి చెంది సకల విద్యలు సాంగోపాంగముగా బహు శీఘ్రముగా లభించును.

Scanned with OKEN Scanner

విద్యాభివృద్ధికి హయగ్రీవ మంత్రము

మూలమంత్రము : ఓం ఐం హ్రీం హ్రాం హయగ్రీవాయనమః మే విద్యాం దేహి దేహి బుద్ధిం వర్ధయ వర్ధయ హుం ఫట్ స్వాహా.

ఈ మంత్రమును నూట ఎనిమిదిసార్లు జపించిన యెడల సిద్ధించును.

ఇందుకు ఔషధము : పిప్పలిగెవేళ్ళు, ఉత్తరేణి వేళ్ళు, వాయువిడంగములు, తెల్లదింటెన వేళ్ళు సరస్వతీ ఆకు సమూలము, వస, శొంఠి పిల్లితేగలు. ఈ వస్తువులన్నీ సమ భాగములు కలిపి చూర్ణం కొట్టి వస్త్రఘాళిత మొనర్చి అందు తగు మాత్రము ఆవు నెయ్యి కలిపి యుల మొత్త వుండలు జేసి ప్రతినిత్యం ప్రాతఃకాలమందు ఒక్కొక్క ఉండను పై హయగ్రీవ మంత్రముతో యిరవై ఒక్కసార్లు అభిమంత్రించి తింటూ వుండిన యెడల నలభై దినములలో బుద్ధి అభివృద్ధి జెంది, సకల విద్యలు సులభముగా వచ్చుచుండును.

దుఃఖహర మంత్రము

మూలమంత్రము : ఓం క్లీం శ్రీం యాదేవీ సర్వభూతేషు శాంతి రూపేణ సంస్థితా, నమస్తస్యై నమస్తస్యై నమస్తస్యై నమోనమః క్లీం శ్రీం ఓం.

విధానము : పదియులముల బరువు మూడంగుళముల చదరంగం యినుపరేకు తెచ్చి దానిపైన ఒక త్రిశూలమును చెక్కించి పై మంత్రమును చదువుతూ ఈ యినుపరేకును నిప్పులలో ఎర్రగా కాల్చి కంచుపాత్రలోని నీళ్ళలో ముంచవలెను. ఇట్లు మూడుసార్లు కాల్చి ముంచి ఆ నీటిని బంధువియోగముచే దుఃఖించుచుండెడి వారికిచ్చి త్రాగించి కొంతనీటిని ముఖముపైన కొంతనీటిని హృదయముపైనా చల్లినయెడల ఎంతటి ప్రబలమైన విచారమైనను హరించి పోవును.

రెండవ విధానము : దుఃఖములో నున్నవారు దర్భాసనము పై ఉత్తరాభిముఖముగా కూర్చుండి పై మంత్రమును ఉదయం పూట మూడువందల యిరవై నాల్గుసార్లు, సాయంత్రం మూడు వందల యిరవై నాల్గుసార్లు చొప్పున జపించుచుండిన యెడల సర్వదుఃఖములు శీఘ్రముగా హరించి శాంతి కల్గును.

సర్వవ్యాధులు హరించుటకు మంత్రము

మూలమంత్రము : మాంభయాత్ సర్వతో రక్ష శ్రియం వర్ధయ సర్వదా, శరీరారోగ్యంమే దేహి దేవదేవనమోస్తుతే.

విధానము : నీటితో నిండిన ఒక రాగి పాత్రను ఎడమచేతిలో పెట్టుకొని కుడిచేతితో పైన మూసి ఈ మంత్రమును ఏడుసార్లు చదివి ఆ నీటిని త్రాగవలెను. ఇట్లు ప్రతినిత్యము ఉదయము, సాయంత్రమునందు చేయుచుండిన యెడల సర్వవ్యాధులు నిస్సందేహముగా బహుశీఘ్రముగా హరించి పోవును.

సర్వకష్టములు తొలగుటకు కృష్ణ మంత్రము

మూలమంత్రము : ఓం నమో భగవతే తస్మై కృష్ణాయా కుంఠమేధసే. సర్వవ్యాధి వినాశాయ ప్రభో మా మమృతం కృధి।

విధానము : ప్రతినిత్యము ప్రాతఃకాలమందు నిద్ర లేచుట తోడనే ఎవరితోను మాట్లాడకుండా పై మంత్రమును మూడుసార్లు జపించుచుండినయెడల గొప్ప గొప్ప అరిష్టములు కూడా శాంతించి పోవును. పై మంత్రములను ఏభై రెండు వేలసార్లు జపించి, ఏభై రెండు వందలు మంత్రముతో నేతితో హోమము చేసిన యెడల గొప్పగొప్ప మహిమలు కలవారగుదురు. ఐశ్వర్యవృద్ధి, కీర్తివృద్ధి, సర్వకార్య జయము లభించును.

జ్వరము హరించుటకు మంత్రము

1. మంత్రము : దంష్ట్రా కరాళా నితతే ముఖాని దృష్ట్వైవ కాలానల సన్నిభాని. దిశోసజానే నలభేచశర్మ ప్రసీద దేవేశ జగన్నివాస

విధానము : భగవాన్ శ్రీకృష్ణునకు నమస్కరించి, పై మంత్రమును ఎనిమిదిసార్లు జపించిన యెడల జ్వరము హరించిపోవును.

2. మంత్రము : ఓం నమో భగవతే రుద్రాయ నమః క్రోధేశ్వరాయ నమో జ్యోతిః పతం గాయ నమోనమః సిద్ధిరుద్ర ఆజ్ఞాపయతి స్వాహా.

విధానము : చేతిలో ఒక పిటికెడు ఆవాలు తీసుకొని, పై మంత్రముచే ఏడుసార్లు అభిమంత్రించి, ఆ ఆవాలను జ్వరము వచ్చిన వారి శరీరముపై చల్లినయెడల రోజు విడచి రోజు వచ్చే జ్వరము మూడురోజుల కొకసారి వచ్చే జ్వరము మొదలైనవి హరించి పోవును. ఇట్లు ఏడుసార్లు చేసిన యెడల సంపూర్ణమైన ఆరోగ్యము కలుగును.

ఉద్యోగము దొరుకుటకు మంత్రము

మూలమంత్రము : లక్ష్మీ కాపుల్ ఆరే ఓ సుప్పుల్, దేరిల్ సల్ ద్యాన్ సహిత సహోగాతేరా కల్యాణ్ - ఓం హ్రీం క్లీం రక్తచాముండే కురుకురు (అముక) స్వామీ వశమానయ ఫట్ ఫట్ స్వాహా.

విధానము : పై మంత్రములో 'అముక' అనుచోట ఉద్యోగము యిచ్చే అధికారి పేరు చేర్చి ఈ మంత్రమును భక్తి శ్రద్ధలతో పదకొండు వందలసార్లు జపించినయెడల దేవీఅనుగ్రహము వలన ఉద్యోగము లభించును.

వివాహము అగుటకు మంత్రము

మూలమంత్రము : ఓం మూలీ మూలీ మహామూలీ సర్వం సంక్షోభయ సంక్షోభయ ఉపద్రవేభ్యః స్వాహా.

విధానము : వివాహము కానివారు రాత్రి పదిగంటల తరువాత నెయ్యిపోసి వెలిగించిన దీపం ఎదురుగా కూర్చుండి పై మంత్రమును నూట ఎనిమిదిసార్లు జపించవలెను. ఈ ప్రకారముగా ఒక నెలరోజులు జపము చేసినయెడల మంచిఅందమైన కన్యతో వివాహము జరుగును.

కన్యలకు వరుడు లభించుటకు మంత్రము

మూలమంత్రము : హేగౌరి! శంకరార్ధాంగి యథాత్వం శంకర ప్రియా! తథా మాంకురుకల్యాణి కాన్త కాన్తాం సుదుర్లభామ్

విధానము : శ్రీ పార్వతీదేవిని పూజించి భక్తి శ్రద్ధలతో ఈ మంత్రమును ప్రతినిత్యమూ అయిదు వందల నలభై సార్లు జపించుచుండిన యెడల కన్యలకు తగినవరుడు నిస్సంశయముగా లభించును.

పశువుల రోగ నివారణ మంత్రము – మందు

మూలమంత్రము : ఓం సర్వత్ర ఊపర్ పరమేగాంప్ తహో బసె నహోలూ హాండేనాంప్, నహలూ హాండేకే సాల్ఫుల్ బంగా ఖోరో ఉర్కా ముర్ కా మమరీహాప్ భయ్ ఎకాయూరో హోయి నహలేహండే కైతో శిఖర్ రహె లోహారాంకే పాస్ హోయ్.

విధానము : ఆదివారమునాడు సూర్యోదయము కాక ముందే కోసుకువచ్చిన రావి ఆకుపైన, నల్లసిరాతో, రెల్లు పుల్లకలముచే ఈ మంత్రము వ్రాసి గుగ్గిలము ధూపము వేసి, తెల్లటి బట్టలో పెట్టి చుట్టి, ఈ మంత్రమును ఆవు యొక్క ఎడమకొమ్మునకును, ఎద్దుకు కుడికొమ్మునకును కట్టిన యెడల వాటియొక్క సర్వ వ్యాధులన్నూ నివారించబడును. ఈ ప్రకారముగానే చేసిన యెడల

Scanned with OKEN Scanner

గేదెలు, దున్నలు, మేకలు, గొర్రెలు మొదలయిన పశువులయొక్క వ్యాధులు కూడా హరించి పోవును.

ఆవులు, గేదెలు పాలివ్వకుండా తన్నుట, పరుగెత్తుట పడుచుట హరించుటకు విద్య

విధానము : పెద్దమ్మొడు చెట్టు వేరు ఒక అంగుళము పొడుగుగలది తీసుకువచ్చి, దానికి గుగ్గిలము పొగవేసి ఆవు యొక్క, గేదెల యొక్క కొమ్ముకు కట్టిన యెడల కొంతేము సేపటిలోనే ఆ జంతువులు పేచీ పెట్టకుండా పాలిచ్చును. ఈ చెట్టు ఆకులు తమలపాకు ఆకారముగా వుండును. మామిడిచెట్టు ఇప్పచెట్టు మోస్తరుగా పెద్దదిగా వుండును. ఈ చెట్టు పట్టకొంతేము తెల్లగా వుండును.

సుఖప్రసవకర మంత్రము

మూలమంత్రము : హిమ్వంతీ మద్భిరయ్యక్షతి. యదాహాయుః పుష్కరిణీగం సమింగయతి సర్వతః. విహాతేగర్భ విజాతునపావ్తై తు జరా యుణా ఇంద్రదుహ్యాయం వ్రజకృతః హాత్తళస్య వర్రిశయః, తమింద్రద్విష్ఠిహి గర్భేణ సావరాగం సమూః.

విధానము : ఈ మంత్రముచే నూట ఎనిమిదిసార్లు విభూతి మంత్రించి, అందుకొంత విభూతిని నీళ్ళలో వేసి మిగిలిన విభూతిని పూసుకోనుటకు, విభూతిని కలిపిన నీళ్ళను త్రాగుటకున్నూ స్త్రీకి ఇచ్చిన యెడల సుఖముగా ప్రస వించును.

స్త్రీ సౌభాగ్య రక్షామంత్రము

మూలమంత్రము : ఓం ఓం హ్రీం ఓం క్రీం హ్రీం ఓం స్వాహా

విధానము : సూర్యోదయము కాకముందే లేచి స్నానము చేసి శుభ్రవస్త్రములు ధరించి, ఈ మంత్రమును శ్రద్ధా విశ్వాసములతో, స్త్రీ ప్రతినిత్యము పదివందల ఎనిమిదిసార్లు జపించు చుండిన యెడల ఆ స్త్రీకి సుఖసౌభాగ్యములు వృద్ధి జెందుచుండును. ప్రతి సంవత్సరము చైత్రమాసములో వచ్చు నవరాత్రులయందు ఆశ్వయుజమాసములో వచ్చు నవరాత్రుల యందు ఈ మంత్రముతో హోమము చేసి యథాశక్తిగా కన్యలకు ఉపనయనమయిన వారికి భోజనములు పెట్టుచుండవలెను.

హోమ విధానము : పై మంత్రము నుచ్చరించుచూ మర్రి సమిధలతో నవరాత్రి రోజులలో ప్రతినిత్యమూ నూట ఎనిమిదిసార్లు హోమము చేయుచుండవలయును. ఈ విధముగా చేసిన యెడల సౌభాగ్యము వృద్ధి చెందును.

మహామాయా మంత్రము

మూలమంత్రము : ఓం హ్రీం శ్రీం క్లీం పూర్వ దుర్గతి నాశిన్యై మహామాయాయై స్వాహా.

విధానము : ఈ సప్తదశాక్షర మంత్రము మానవుల కోర్కెలు తీర్చుటకు కల్పవృక్షము వంటిది. శూచిగా వుండి ఈ మంత్రమును పదిసార్లు జపించినయెడల దుస్వప్న దోషము హరించి శుభము కలుగును. ఈ మంత్రమును ప్రతిరోజూ 108సార్లు జపించిన యెడల సకలమనోరీష్టములు సులభముగా వాటంతట అవే నెరవేరుచుండును.

మృత్యుంజయ మంత్రము

మూలమంత్రము : ఓం నమో మృత్యుంజయాయ స్వాహా.

విధానము : ఈ మంత్రమును ఒక లక్షసార్లు జపించిన యెడల సిద్ధియగును. ఈ సిద్ధి పొందినారు స్వప్నములో మరణమును చూచినను, నూరు సంవత్సరముల ఆయుర్దాయముకలవాడగును.

అనుభవ మంత్రములు

(1) మూలమంత్రము : ఓం నమో గంగా ఉకారే గోరఖ్ వహా ధారే మేహార్ గోరఖ్ బేటాజాయ్ జయద్భుత పూల ఈశ్వర్ కీ మయా.

విధానము : ఈ మంత్రము వెయ్యా నూట ఎనిమిదిసార్లు జపించినయెడల సిద్ధించును. తరువాత కన్యచే వేనించబడిన దారమును తెచ్చి, పై మంత్రము నుచ్చరించుచూ యిరవై ఒక్క ముడులు వేసి, ఆ త్రాడును గర్భిణీ స్త్రీ చేతికి కట్టిన యెడల రక్తము స్రవించుట, గర్భపాతము కలుగునేమోయను సందేహములు హరించి గర్భము నిలబడి పుష్టిగా పెరుగు చుండును. సుఖముగా ప్రసవించును.

(2) మూలమంత్రము : ఓం హర త్రిపురహర భవానీ బాలా రాజా ప్రజామోహినీ సర్వశత్రువిధ్వంసినీ మమచింతిత ఫలం దేహి దేహి భువనేశ్వరి స్వాహా.

విధానము : ఈ మంత్రమును ప్రతినిత్యము ప్రాతఃకాలమందు నూట ఎనిమిదిసార్లు, సాయంకాలమందు నూట ఎనిమిదిసార్లు, జపించుచూ, శ్రీ భువనేశ్వరీ దేవిని, ధూపదీప నైవేద్యములతో పూజించుచుండిన యెడల సాధకుని మనోరథములన్నియూ సిద్ధించుచుండును.

(3) మూలమంత్రము : ఓం నమో భగవతే రుద్రాయ నమః కోటీశ్వరరాయ నమోనమఃసిద్ధి రూపా రుద్రాయ జ్ఞాపయతి స్వాహా.

విధానము : గ్రహదోషమువలన పనులు జరగకుండినా, ఉద్యోగము దొరకకపోయినా, ఈ మంత్రమును ప్రతినిత్యమూ స్నానము చేసిన పిమ్మట నూట ఎనిమిదిసార్లు చొప్పున జపించు చుండిన యెడల కోరిన పనులన్నియూ జరుగు చుండును.

ధనలాభ మంత్రము

మూలమంత్రము : ఓం నమో హ్రీం శ్రీం క్లీం క్లీం శ్రీం లక్ష్మీః మమగృహే ధనచింతాందూరీ కరోతిస్వాహా

విధానము : ప్రాతః కాలమందు ముఖము కడుక్కొని ఎవరితోను మాట్లాడకుండా పవిత్ర స్థానమందు కూర్చుని పై మంత్రమును నూట ఎనిమిది సార్లు జపించవలయును. ఇట్లు ప్రతినిత్యమూ జపించుచుండిన యెడల వ్యాపారము ద్వారా ధనలాభము కలుగు చుండును.


పొంగు, మశూచికము హరించుటకు మంత్రము

మూలమంత్రము : ఓం హ్రాం హ్రీం హ్రూం హ్రైం హ్రౌం హ్రః ఓం ఖరస్థాం దిగం బరాం వికటవయనాం లోయస్థితాంభజామి స్వాహా స్వాంగ స్థాం ప్రచండ రూపాం నమామ్యాత్మ విభూతయే.

విధానము : ఈ మంత్రమును పదకొండుసార్లు ఉచ్చరించుచూ మశూచికము, పొంగు, ఆటలమ్మ పోసిన వారికి వేమువాకులతో దిగదుడుపవలెను. మరియూ యీ మంత్రముచే పదకొండు సార్లు అభిమంత్రింపబడిన నీటిని ముఖముపై చల్లవలయును. ఇట్లు ప్రతిదినమూ ఉదయం సాయంత్రములయందు రెండుసార్లు చేయుచుండిన ఆటలమ్మ, పొంగు మశూచికములు బహుశీఘ్రముగా నెమ్మదించి ఆరోగ్యముగా వుండును.

Scanned with OKEN Scanner

శ్రీ మురళీధర మహా యంత్రము



Scanned with OKEN Scanner

విఘ్నములు తొలగు శాంతి మంత్రము

మూలమంత్రము : ఓం నమః శాంతే ప్రశాంతే ఓం హ్రీం హ్రీం సర్వక్రోధ ప్రశమని స్వాహా.

విధానము : ప్రతినిత్యమూ ప్రాతఃకాలముందు, పై మంత్రముచే యిరవై ఒక్కసార్లు అభిమంత్రించబడిన, నీళ్ళతో ముఖము కడుగుకొనుచుండిన యెడల విఘ్నములు తొలగిపోయి, ఇంటి యందు శాంతియుతముగా నుండును. సాయంత్రం పూట రావిచెట్టు దగ్గరకువెళ్ళి ఆ చెట్టు మొదట్లో (వేళ్ళపైన) కొంచెము పంచదార పాకముపోసి, ఆ రావి చెట్టుకు, ధూపదీపములు పెట్టి వచ్చిన యెడల సమస్త శుభములు జరుగును.

రోగులకు అపమృత్యుదోష శాంతి తంత్రము

విధానము : శనివారము సాయంకాలము సంధ్యా సమయములో కుమ్మరి వాని యింటికి వెళ్ళి, కుమ్మరి సారిపైన అరవై నాల్గు పచ్చి ప్రమిదలు తయారుచేయించి తెచ్చి ఆ ప్రమిదలలో నెయ్యి పోసి వత్తులు వేసి దీపములు వెలిగించి రోగిని ఉత్తరముఖముగా కూర్చుండబెట్టి రోగి ఎదురుగుండా ఈ దీపములు బెట్టి ఈ దీపములతో రోగిని దిగదుడిచి ఒక కంచములో ఒక మనిషికి సరిపోయే అన్నము, పాలు, పంచదారపోసి, రోగిచేతులతో కలిపించి ఆ అన్నమును రోగిమట్టూ దిగదుడిచి ఆ అన్నమును అరవై నాల్గు దీపములను కూడా తీసుకువెళ్ళి రాత్రిపూట నాల్గు త్రోవలు కలిసే చోటులో వుంచి వచ్చిన యెడల ఆ క్షణమునుంచే రోగికి బాధలు తగ్గిపోయి అపమృత్యుదోషము తొలగి ఆరోగ్యము కలుగును. .ఆయుర్దాయము వృద్ధియగును.

అద్భుత వృక్ష తంత్రములు

విష భయము నుండి రక్షణోపాయము

మూలమంత్రము : ఓం నమో భగవతే ఉడ్డామరేశ్వరాయ కంచితామృత మర్త్యత జటాయ ఠః ఠః స్వాహా.

విధానము : ఈ మంత్రమును దీపావళినాడు రాత్రిగాని, గ్రహణ సమయములోగాని వెయ్యి నూట ఎనిమిగి సార్లు జపించిన యెడల సిద్ధించును. తరువాత ఈ దిగువ చెప్ప బడిన తంత్రములను పై మంత్రముచే నూట ఎనిమిది సార్లు అభిమంత్రించి ఉపయోగించుకొనవలెను.

(1) మేషరాశిలో సూర్యుడున్నప్పుడు ఒక పెసరగింజను రెండు వేపాకులతో కలిపి పై మంత్రముచే నూట ఎనిమిదిసార్లు అభిమంత్రించి తినిన యెడల అప్పటి నుంచి ఒక సంవత్సరము వరకు సర్పభయము వుండదు. తక్షకుడు కోపించినను యితనిని ఏమీ చేయజాలడు. (2) తెల్ల విష్ణుక్రాంత చెట్టుయొక్క పండ్లు వేళ్ళు రెండూ కలిపి నీళ్ళలో నూరి పై మంత్రముచే నూట ఎనిమిది సార్లు అభిమంత్రించి త్రాగినయెడల సర్పవిషము హరించి పోవును ఈ ఔషధమును ఓంకారము నుచ్చరించుచూ ఒక ఢంకా పైన గాని డోలుపైన గాని రాసి ఆ బాజాను మ్రోగించిన యెడల ఈ ధ్వని విన్న వెంటనే విషమూర్ఛితులైన మానవులు వెంటనే మేల్కొనెదరు. ఇది శివప్రోక్తము, ఇందుకు సందేహము లేదు. (3) ఒక శుభముహూర్తమున తెల్లగలిజేరు చెట్టు గింజలను తెచ్చి నీళ్ళతో నూరి పై మంత్రమును నూట ఎనిమిదిసార్లు అభిమంత్రించి త్రాగిన యెడల సర్పము కరచుననే భయము వుండదు. ఒకవేళ సర్పము ప్రమాదవశాత్తు కరచిన యెడల ఆసర్పమే వెంటనే మృతిచెందును. (4) ఆషాఢశుక్ల పంచమినాడు దిరిసెన చెట్టువేరు తెచ్చి పైమంత్రముచే నూట ఎనిమిది సార్లు అభిమంత్రించి నడుముకు కట్టుకొని తియ్యపు కడుగును త్రాగిన యెడల సర్పము కరచుననే భయము వుండదు. ప్రమాదవశాత్తు కరచిన యెడల ఆ సర్పమే నశించిపోవును.

కష్టములు పోవుటకు సూర్య మంత్రము

మూలమంత్రము : ఓం హ్రాం సః సూర్యాయ నమః.

విధానము : శుక్లపక్షమునందలి ఆదివారమునాడు (ఆ రోజు పుష్యమి నక్షత్రము కూడా వున్నచో యింకనూ శ్రేష్ఠము) ఒక మట్టి ప్రమిదలో నాలుగు వైపులను నాలుగు వత్తులు వేసి, నాలుగు దీపములను శుద్ధమైన ఆవు నేతితో వెలిగించవలెను. అటుల దీపారాధన చేసిన పిమ్మట కావలసిన కోరికను సంకల్పించుకొని ప్రాతఃకాలములో సూర్యోదయ మగుటతోడనే పసుపుకొమ్ములతో తయారు చేసిన మాలతో పై మూలమంత్రమును ఐదువేల మారులు జపించవలెను. ఈ రీతిగా ఐదు ఆదివారములుగాని, ఏడు ఆదివారములుగాని చేసినచో కోరిన కోరిక నెరవేరును.

ఒక్కరోజులో కార్యసాధన మంత్రము

మూలమంత్రము : ఓం హ్రాం సః సూర్యాయనమః

విధానము : మార్గశిరము లేదా పుష్యము లేదా మాఘ మాసమునందలి శుక్లపక్షమునందలి మొట్టమొదటి ఆదివారము నాడు సూర్యోదయమైన వెంటనే ఒక మట్టి ప్రమిదలో నాలుగువైపులను నాలుగు వొత్తులను వెలిగించి ఆ పాత్రను రెండు చేతులతోను పట్టుకొని సూర్యునికి ఎదురుగా నిలబడవలెను. అటు తరువాత పై మూలమంత్రమును జపించుచుండవలెను. ఈ విధముగా జపించుచూ సూర్యుడు ఏ దిక్కుకు తిరుగుచుండునో ఆ వైపునకే అనగా సూర్యునికి ఎదురుగా తిరుగుచూ జపము చేయుచుండవలెను. ఈ రీతిగా సూర్యాస్తమయము అగునంత వరకు జపించుచూ సూర్యాస్తమయము అయిన పిమ్మట దీపమునుదించి ఆసనముపై నుంచి సూర్యభగవానునకు నమస్కరించి ఫలహారము గైకొనవలెను. ఈ విధముగా చేసినచో ఎంతటి కష్టమైన పనియైనప్పటికిని ఒక్కరోజులోనే నెరవేరిపోవును.

దుఃస్వప్న దోషనివారణ మంత్రము

మొదటి మంత్రము : ఓం అచ్యుతం కేశవం విష్ణుం హరిం సత్యం జనార్దనం, హం సం నారాయణం చైవ హ్యేతన్నామాష్టకం శుభమ్, శుచిః పూర్వముఖః ప్రాజ్ఞో దశకృత్వశ్చయోజపేత్, నిష్పాపః సిభవేత్సోఽపి, దుస్స్వప్నః శుభవాన్ భవేత్,

ఈ మంత్రమును తూర్పుముఖముగా కూర్చుండి పదిసార్లు జపించిన యెడల దుస్స్వప్న దోషము హరించి శుభము కలుగును. విష్ణుమూర్తికి దీపారాధన చేసి నైవేద్యము పెట్ట వలయును.

రెండవ మంత్రము : ఓం నమః శివం దుర్గాం గణపతిం కార్తికేయం దినేశ్వరమ్, ధర్మంగంగాంచతులసీం రాధాం లక్ష్మీ సరస్వతీమ్, నామాన్యేతానిభద్రాణిజపేస్స్వాల్ప్యాచ యోజపేత్, వాంఛితంచ లభేత్ సోపి దుస్స్వప్నః శుభవాన్ భవేత్.

నీటిలో స్నానము చేసి పైమంత్రమును పదకొండుసార్లు జపించినయెడల దుఃస్వప్నములు కూడా శుభకరములై వాంఛిత ఫలము నొసంగును.

Scanned with OKEN Scanner

వివాహమగుటకు మంత్రము

(1) మూలమంత్రము : *ఓం చాముండేకాళి కాళి కుమారి భగం మే ప్రయచ్ఛస్వాహా.*

విధానము : పై మంత్రమును రోజుకు అయిదు వందలసార్లు చొప్పున పదివేల జపము పూర్తియగువరకు జపించిన యెడల సిద్ధించును. ప్రతిదినము ఎనిమిదేండ్ల కన్యను చాముండాదేవియని సంకల్పించి ఆ కన్యకకు పై మంత్రముచేత యిరవై ఒక్కసారి అభిమంత్రించబడిన భోజనమును పెట్టవలయును. ఇట్లు ఒక నెలరోజులు జేసిన యెడల శ్రీ చాముండాదేవి ప్రసాదమువలన సాధకునకు ఒక కన్యతో వివాహము జరుగును.

(2) మూలమంత్రము : *ఓం కమలేశ్వరవాసే రోహిణి మోహిని కన్యేయం భార్యాభవతు స్వాహా.*

విధానము : పై మంత్రమును పదివేలసార్లు జపించిన యెడల సిద్ధించును. తరువాత పై మంత్రములో కన్యేయం అనుచోట తనకు కావలసిన కన్యయొక్క పేరును జేర్చి రోజుకు వెయ్యి ఎనిమిదిసార్లు చొప్పున తొమ్మిదిరోజులు జపించిన యెడల సాధకుడు కోరిన కన్య భార్యగా లభించును.

పరీక్షలలో ఫస్టుగా పాసవుటకు మంత్రము

మూలమంత్రము : *ఓం హ్రీం అర్హం నమోకుష్ఠ బుద్ధిణాం ఓం ...ం శ్రీం హ్రూం హ్రః హంసం తః తః తః సరస్వతీ భగవతి విద్యా ...ప్రసాదం కురుకురు స్వాహా.*

విధానము : ప్రతిరోజూ రాత్రి పడుకొనబోవునపుడు ఉత్తర ...క్కుగాగానీ, తూర్పు దిక్కుగాగానీ ముఖము వుంచి ఈ దిగువ ...మంత్రమును 108 మార్లు జపించి నిద్రపోవలెను. ఇట్లు చేయుట ... పరీక్షలలో బాగా మార్కులు వచ్చి ప్యాసు అగుదురు.

తైలమాతంగి అంజనం

మూలమంత్రము : *ఓం వం తైలమాతంగి స్వసఖ మద్యే గచ్ఛ తతః కురుకురు స్వాహా*

విధానము : ఈ మంత్ర సాధన ఆదివారము రాత్రి నుంచి ...దలు పెట్టవలయును. సాధకుడు దిగంబరుడుగా వుండి నల్ల ...కంబళిపై కూర్చుని రాత్రిసమయమున పై మంత్రమును పదకొండు ...వందల సార్లు జపించవలయును. ప్రతిరోజూ తైలమాతంగిదేవిని ధూప, దీప, నైవేద్యములతో పూజించుచుండవలయును. ఇట్లు చేసిన యెడల మంత్రం సిద్ధించును. తరువాత తొమ్మిది పది సంవత్సరముల వయస్సు గల ఒక పిల్ల వానిని తీసుకు వచ్చి స్నానము చేయించి సాంబ్రాణి పొగవేసి కూర్చుండ బెట్టవలయును. శనివారము నాడు రాత్రి నువ్వుల నూనెను ఒక కంచుగిన్నెలో పోసి, పై మంత్రము ద్వారా గరిక పుల్లతో నూట ఎనిమిదిసార్లు అభిమంత్రించవలయును. ఆదివారము నాడు సాధ్యుని ఈ తైలమును తీసుకువచ్చిన పిల్ల వానియొక్క కుడిచేతి బొటనవ్రేలి గోరుపైన వ్రాసి ఆ పిల్ల వానిని ఆ గోరుపై తదేక దృష్టితో చూచుచుండుమని చెప్పవలయును. సాధకుడు పిల్లవాని దగ్గరకూర్చొని పై మంత్రంను జపించుచూ, పిల్లవానిపై ఊదుచుండ వలయును. అప్పుడు ఆ బాలకుడు, సింహముపై దేవివచ్చినదని చెప్పును. అంతట సాధకుడు, ఆ పిల్లవానిని ఎడమచేతిలో ఒకలడ్డూను పెట్టి తినమని చెప్పవలయును. లడ్డూ తిన్న తరువాత ఏలక్కాయ యిచ్చి దానుకొనుటకు మంచిగంధములు యివ్వవలయును. తరువాత సాధకుడు తనకు కావలసిన ప్రశ్నలను అడుగుచుండిన యెడల బాలకుని ద్వారా దేవి చెప్పుచుండును. దేవి చెప్పు చున్నంత సేపూ సుగంధమును వేయుచుండవలయును.

శ్రీ హనుమాన్ మంత్ర మహిమ విధానము

మూలమంత్రము : *ఓం నమో భగవతే పంచవదనాయ మహా భీమ పరాక్రమాయ సకల శత్రు సంహారణాయ స్వాహా, ఓం నమో భగవతే పంచవద నాయ మహాబల ప్రచండాయ సకల బ్రహ్మాండ నాయకాయ సకలభూత ‑ ప్రేత‑పిశాచ, శాకినీ, ఢాకినీ‑యక్షిణీ‑పూతనా‑మహామారీ‑సకల విఘ్న నివార ణాయ స్వాహా.*

ఓం ఆంజనేయాయ విద్మహే మహాబలాయధీమహితన్నో హనుమాన్ ప్రచోదయాత్ (హనుమత్ గాయత్రి) ఓం నమో హనుమతే మహాబల ప్రచండాయ మహాభీమ పరాక్రమాయ సకలజ్వర : ధ్వంసనాయ స్వాహా, ఓం నమోభగవతే ప్రకట పరాక్రమాయ గజాక్రాన్త దిఙ్మండల యశోవితాన ధవళీకృత మహాబలపరాక్రమాయ పంచవదనాయ నృసింహాయ భీమాయ మమ మనోరథ వరదాయ సిద్ధిం దేహి దేహి స్వాహా, ఓం నమోభగవతే పంచవద నాయ మహాభీమ పరాక్రమాయ సకల సిద్ధిదాయ వాంఛిత ఫలప్రదాయ సర్వవిఘ్న నివార ణాయ మహావాంఛిత ఫలప్రదాయ సర్వజీవన వశీకరాయ దారిద్ర్య ధ్వంసనాయ పరమ మంగళాయ సర్వదుఃఖ నివారణాయ అంజనీపుత్రాయ సకల సంపత్తికర రాయ జయ ప్రదాయ ఓం హ్రీం శ్రీం హ్రాం హ్రూం ఫట్ స్వాహా.

ఈ మంత్రమును సిద్ధి చేసుకొను విధానము

సర్వకోర్కెలు సిద్ధించునటులుగా సంకల్పము చెప్పి పైన పేర్కొనబడిన మంత్రము సంతయూ పదమూడు రోజులల్లో బ్రాహ్మణుల చేత ముప్పది రెండువేల జపము పూర్తి చేయించవలెను. పదమూడవ రోజున పదమూడు తమల పాకులు తెచ్చి ఒక్కొక్క తమలపాకు పైన ఒక్కొక్క పోకచెక్క, ఒక్కొక్క పసుపు ముద్ద బెట్టి పైన పేర్కొనబడిన హనుమాన్ మహామంత్రము సంతయూ నూట ఎనిమిదిసార్లు జపించి ఒక తమలపాకును విడిగా పెట్టవలెను. తరువాత పంచోపచారములచే పూజించి ఈ తమలపాకు పసుపు ముద్దతో ఆవునెయ్యి తెల్లగరిక గడ్డి, తెల్ల తామరపువ్వు రేకులు కలిపి తమలపాకుతో సహా అగ్నిలో వేసి హోమము చేయవలెను. ఈ ప్రకారముగానే పదమూడుసార్లు పదమూడు తమలపాకులను హోమము చేయవలెను. తరువాత బ్రాహ్మణులచేత ముప్పయి రెండువేలసార్లు పై హనుమాన్ మంత్రము నుచ్చరించుచూ ఆవు నెయ్యి, తెల్లగరిక గడ్డి, తెల్ల తామర పూల రేకులు కలిపిన మిశ్రమ ద్రవ్యముతో హోమము చేయించవలయును. హోమము చేసిన బ్రాహ్మణులకు భోజనము పెట్టవలయును. ఈ ప్రకారము చేసిన యెడల సర్వవిపత్తులు తొలగిపోయి సర్వ సంపదలు లభించును. గ్రహబాధలు బ్రహ్మరాక్షస బాధలనుంచి విముక్తి సివిల్ క్రిమినల్ కేసులయందు విజయము లభించును. ఈ హనుమాన్ మంత్రానుష్ఠానము స్వయముగా చేసుకొనగల శక్తి గలవారు వారంతట వారే చేసుకొనవచ్చును.

సులభసిద్ధి, హనుమన్మహా మంత్రములు

మూలమంత్రము : *ఓం అస్య శ్రీ హనుమన్ మహా మంత్రస్య, ఈశ్వర ఋషిః, గాయత్రీఛందః, హనుమాన్ దేవతా, హం బీజం, నమః శక్తిః. ఆంజనేయాయ ఇతి కీలకం. మమ సర్వ ప్రతిబంధ నివృత్తి పూర్వక హనుమత్ప్రసాద సిద్ధ్యర్థే జపేవినియోగః.* చేతిలో నీళ్ళుపోసుకొని పై సంకల్పమును చదివి ఆ నీటిని భూమిపై విడువవలెను.

తదనంతరము, అంగన్యాసము : *ఓం ఈశ్వర ఋషయే నమః శిరసి* (అని చెప్పి శిరస్సును కుడిచేతితో పట్టుకొని వదలవలెను) శ్రీ

హనుమద్దేవతాయై నమోహృది (హృదయమును తాకవలెను) హం బీజాయ నమో నాభౌ (బొడ్డును స్పృశించ వలెను) నమః శక్తయే నమః పాదయోః (పాదమును స్పృశించ వలెను) ఆంజనేయాయ కీల కాయనమః సర్వాంగే (శిరస్సు నుంచి పాదము దాకా సర్వాంగములను స్పృశించవలెను).

కరన్యాసము : ఓం హ్రాం ఆంజనేయాయ అంగుష్ఠాభ్యాం నమః, ఓం హ్రీం మహాబలాయ తర్జనీభ్యాం నమః, ఓం హ్రూం శరణాగత రక్షకాయ మధ్య మాభ్యాంనమః, ఓం హ్రైం శ్రీరామ దూతాయ అనామికాభ్యాంనమః, ఓం హ్రౌం హరిమర్కటాయ కనిష్ఠికాభ్యాంనమః, ఓం హ్రః సీతాశోక వినాశకాయ కరతలకర పృష్ఠాభ్యాంనమః (ఈ మంత్రముల నుచ్చరించుచు బొటన వ్రేళ్ళ నుంచి మొదలు పెట్టిన కరతల కరపృష్ఠముల వరకూ స్పృశించు చుండవలెను)

హృదయన్యాసము : ఓం హ్రాం ఆంజనేయాయహృదయాయనమః. ఓం హ్రీం మహాబలాయ శిరసే స్వాహా, ఓం హ్రూం శరణాగతరక్షకాయ శిఖాయైవషట్, ఓం హ్రైం శ్రీరామదూతాయ కవచాయహుం, ఓ హ్రౌం హరిమర్కటాయ నేత్రత్రయాయ వౌషట్, ఓం హ్రః సీతాశోక వినాశ కాయ అస్త్రాయ ఫట్, (పై మంత్రముల నుచ్చరించుచూ క్రమముగా హృదయము, శిరస్సు, శిఖ, బాహువులు, నేత్ర ములు, స్పృశించి ఆఖరు మంత్రము చదివి చప్పట్లు కొట్టవలెను)

న్యాసానంతరము ధ్యానము : ఓం ఉద్యద్బాల దివాకరద్యుతితనుం పీతాంబరాలంకృతం, దేవేంద్ర ప్రముఖ ప్రశస్తయశసం శ్రీరామదూత ప్రియమ్, సీతాశోక వినాశనం పటుతరం భక్తేష్ట సిద్ధిప్రదం, ధ్యాయే ధ్యానరపుంగవం హరివరం శ్రీ మారుతిం సిద్ధిదమ్, తదనంతరము మూల మంత్రములు జపించవలెను.

మూలమంత్రములు

(1) ఓం హం హనుమతే ఆంజనే యాయ మహాబలాయనమః.

(2) ఓం ఆంజనేయాయ మహాబలాయ హుం ఫట్.

పై మంత్రములు రెండింటిని ప్రతి నిత్యమూ ఒక్కొక్క మంత్రము మూడువేల సారులు చొప్పున ఆరు నెలల వరకు జపించుచుండవలెను. ప్రతినిత్యమూ శ్రీహనుమాన్‌కు పంచ పూజలుచేసి నైవేద్యము సమర్పించుచుండవలెను. ఈవిధముగా ప్రతినిత్యము చేయుచుండెడివారికి ఐశ్వర్యవృద్ధి శత్రుజయము బ్రహ్మ రాక్షస భూత ప్రేత పిశాచబాధలు నశించుట జరుగును. సర్వప్రతిబంధకములు తొలగిపోయి, సర్వకార్యములు సిద్ధించి హనుమాన్ పిలిచిన పలుకును, సర్వవ్యాధులు హరించి ఆయురారోగ్య ఐశ్వర్యములు కలుగు చుండును.

భూతముల నివారణ తంత్రము

మూలమంత్రము : ఓం నమో కాలు అకాల్, శ్రీ మహా దేవతల ఉం ప్రజాల్ పగకోరు మార ఖయూల్ లి ఉహామ్ పేట ఉంటామ్ బాన్, వీర కాలూ, తోరీ శక్తిపురుమోరీ వాడ్ సరు.

విధానము : ఈ మంత్రము వెయ్యిసార్లు జపించిన సిద్ధియగును. తరువాత సాధకుడు ఈ మంత్రమును ఒక కాగితముపైన ఎర్ర చందనముతో వ్రాసి పిశాచగ్రస్తుని యొక్క కంఠము నందు ధరింపజేసిన యెడల ఎంత క్రూరములైన భూత, ప్రేత, పిశాచ, శాకినీ, ఢాకినీ గ్రహాదులైనను తక్షణం వదలి పోవును.

పశువుల వ్యాధులు హరించుటకు మంత్రము

మూలమంత్రము : స్థానే హృషీ కేశ తవ ప్రకీర్త్యా, జగత్ప్రహృష్యత్యనురజ్యతేచ, రక్షాంసిభీతాని దిశో ద్రవంతి, సర్వే నమస్యంతిచ సిద్ధ సంఘాః.

విధానము : ఈ మంత్రమును 108 సార్లు జపించిన యెడల సిద్ధించును. తరువాత అవసరము వచ్చినపుడు ఒక మట్టి పాత్రలో గాని, పరిశుభ్రమైన రాగిలేక కంచుపాత్రలో గాని కొంచెము నూతినీళ్ళు (లేక దొరికిన యెడల గంగాజలము) తీసుకొని పై మంత్రమును ఏడు సారులు . పించి జపకుడు తన కుడిచేతి చూపుడు వ్రేలును పాత్రలోని ఉదకములో నాలుగైదు సార్లు త్రిప్పి ఆమంత్రోదకమును భూత, ప్రేతములు సోకిన వారిచేత కొంచెము త్రాగించి మిగిలిన నీటిని వారినెత్తిపైనా శరీరముపైనా పడుకుండే ప్రక్కం పైనా చల్లిన యెడల భూత ప్రేత పిశాచాదులు వదలిపోవును. ఈ మంత్రముతో అభిమంత్రించబడిన నీటిని వెదురుగొట్టములో పోసిపశువులచే త్రాగించినయెడల అన్ని రకములయిన పశువ్యాధులు హరించిపోవును.

సర్వకార్య సిద్ధి మంత్రము

మూలమంత్రము : ఓం హ్రీం సకల కార్యసిద్ధికరాయ శ్రీవర్ధమానాయనమః

విధానము : ఈ మంత్రమును ప్రతినిత్యము ఉదయము నూట ఎనిమిదిసార్లు, సాయంత్రం నూట ఎనిమిదిసార్లు జపించు చుండిన యెడల ధనము, కీర్తి, పుత్రలాభము కలుగును. విద్యార్థులు పరీక్షలలో కృతార్థులయ్యెదరు. ఈ మంత్రమును యిరవై ఒక్క రోజులలో ఒక లక్షా యిరవై ఐదువేల జపము పూర్తి చేసిన యెడల ఉద్యోగము మొదలయిన మనోభీష్టములు నెరవేరును.

భూతబాధ నివారణ తంత్రములు

(1) ఆదివారమునాడు, నల్ల ఉమ్మెత్త చెట్టు వేరు తెచ్చి దండచేతికి కట్టుకొన్న యెడల భూత ప్రేతముల బాధ హరించి పోవును. తిరిగి భూతములు ఎన్నటికి దరిచేరవు. (2) ఏక వెల్లుల్లిపాయ రసమునందు యింగువను అరగదీసి, భూతము పట్టిన వారికి వాసన జూపించినా, లేక కొంచెము కంట్లో కలికెము చేసినా భూతములు వదలి పోవును, తిరిగి ఎన్నటికి దరిచేరవు. (3) ఆదివారమునాడు తులసిదళములు ఎనిమిది, మిరియాలు ఎనిమిది, సహదేవి చెట్టు వేరు ఒకటి తెచ్చి, ఈ మూడు కలిపి ఒక రాగి తావీజులో పెట్టి గుగ్గిలం ధూపం వేసి, చేతికి కట్టిన యెడల భూత, ప్రేత, పిశాచ బాధలు దూరముగా తొలగిపోవును. (4) వేపాకులు, వస, యింగువ, పాము కుబుసము, ఆవాలు ఈ వస్తువులన్నీ కలిపి గుండకొట్టి పొగవేసిన యెడల అన్ని రకములయిన భూత ములు హరిపోవును. (5) భోదరసము కాయ, ఏనుగుపల్లేరు వేరు, ప్రత్తి చెట్టు వేరు, యీ వస్తువులన్నీ సమభాగములుగా కలిపి, గోమూత్రములో నూరి, బ్రహ్మ రాక్షసి పట్టిన వారికి వాసన చూపిన యెడల దోషము తొలగిపోవును (6) ఆదివారము నాడు తెల్లదింటెన వేరు తీసుకువచ్చి నెయ్యిలో అరగదీసి బ్రహ్మరాక్షసి పట్టినవారికి వాసన చూపిన యెడల వదలును.

Scanned with OKEN Scanner

బదనిక తంత్రములు, నిధి నిక్షేపయోగాలు, బంగారు, వెండి, యోగాలు, వైద్య యోగములు

ఇందు అనుభవసిద్ధమైన వివిధ యోగములు కలపు ఇవి చేసి నిదర్శనము చూచుకొనుడు

దత్తాత్రేయ మంత్రము

ఈ దత్తాత్రేయ మంత్ర సిద్ధిపొంది యంత్రము ధరించిన వారికి అన్ని రకములైన తంత్రములు తప్పక సిద్ధించును.

మూలమంత్రము : ఓం పరబ్రహ్మ పరమాత్మ నే నమః ఉత్పత్తి స్థితి ప్రళయ కారిణే బ్రహ్మ హరి హరాయ త్రిగుణాత్మ నే సర్వ కౌతుకా నిదర్శయ దత్తాత్రేయ సమస్త తంత్రాణాం సిద్ధిం కురుకురు స్వాహా.

విధానము : దీపావళినాటి రాత్రిగాని, గ్రహణ సమయములోగాని యీ మంత్రమును వెయ్యినూట ఎనిమిదిసార్లు ముందుగా జపించవలెను. తరుపరి తంత్ర సాధన చేసిన యెడల సులభముగా సిద్ధించును.

ఈ మంత్రమును ఒక శుభదినమున తెల్ల కాగితముపై ఎర్ర చందనముతో వ్రాయవలెను. ఇట్లు వెయ్యి నూట ఎనిమిది యంత్రములు వ్రాసి ప్రతి యంత్రమును, గోధుమ పిండి ముద్దలో పెట్టి గోళీలవలె జుట్టి చేపలకు పడ వేయవలెను. ఇట్లు చేసిన యెడల మంత్రము సిద్ధియగును. తరువాత యీ మంత్రమును ఒక తెల్ల కాగితముపైన ఎర్ర చందనముతో వ్రాసి ధూప, దీప, నైవేద్యములు యిచ్చి పూజించి రాగి తావీజులో మడిచి పెట్టి కుడి చేతికి కట్టుకొనవలెను. దత్తాత్రేయ మంత్రమును సిద్ధి పొంది యీ యంత్రమును ధరించిన వారికి సర్వతంత్రములు అతి సులభముగా సిద్ధించును. ఏ తంత్రములు సిద్ధించని చాలా మంది విరక్తి చెందియున్నారు. కాని వారు పైన పేర్కొనబడిన దత్తాత్రేయ మంత్ర యంత్రములను సిద్ధింప చేసుకున్న వారికి సర్వతంత్రములు సిద్ధించును. ప్రాచీన గ్రంథముల నుండి ఈ రహస్యము బైట పెట్టబడి యున్నది. గాన ఏతంత్రమునైనను సాధించదలచిన వారు ముందుగా ఈ దత్తాత్రేయ మంత్రసిద్ధి చేసికొని యంత్రమును ధరించి తంత్రసాధనలు చేసుకొనిన యెడల అన్ని రకములైన తంత్రములు అతి సులభముగా సిద్ధించును.

లక్ష్మీ ప్రాప్తికి మామిడి బదనిక మంత్రము

ఆశ్వయుజ బహుళ చతుర్దశినాడు బదనికవున్న మామిడి చెట్టువద్దకు వెళ్ళి ఆ చెట్టుపై నున్న బదనికకు కుంకుమ అక్షతలతో నిమంత్రణము చెప్పి దీపావళినాడు సూర్యోదయమునకు పూర్వమే ఆ చెట్టుదగ్గరకు వెళ్ళి ఆ బదనికకు పాలు, పంచదార, పానకము బలియిచ్చి దేవదారు ధూపమువేసి పూజించవలెను. తరువాత ఆ చెట్టుకు నమస్కారము చేసి గోచి పెట్టుకొని సూర్యోదయమునకు పూర్వమే ఆ బదనికను తీసుకొనిరావలయును. రాత్రి దీపావళి పూజ చేసి ఏకాంతస్థలములో కూర్చుండి ఆ బదనికకు పంచోపచార పూజ గావించి మిగిలిన రాత్రి అంతా ఈ క్రింది మంత్రమును జపించు చుండవలెను.

మూలమంత్రము : ఓం వృక్షరాజ మహాశ్రీమన్ విష్ణుస్వరూప సనాతన, ధనధాన్య సమృద్ధిం శ్రీం దేహిమే అచలాం ప్రభో.

మరునాడు ఉదయము స్నానముచేసి ఆ బదికకు ధూపము వేసి ఒక రాగి లేక బంగారు తావీజులో పెట్టి ఆ తావీజును కంఠము నందుగాని, కుడి చేతికిగాని కట్టుకొనిన యెడల లక్ష్మీ ప్రాప్తికలుగును. ధనము అక్షయముగా నుండును. లక్ష్మీమంత్ర సంపుటితో విష్ణుసహస్రనామ పారాయణ నూటఎనిమిదిసార్లు చేసి పదిరోజులు పోయిన తరువాత హోమము కూడా చేసినయెడల ఈ తంత్రముయొక్క బలము ఒక సంవత్సరము వరకు నిలచివుండును.

జీవనోపాధి దొరుకుటకు రావి తంత్రము

సాధకుడు తనకు చంద్రబలము కలిగిన రోజున చవితి, లేక నవమి లేక చతుర్దశితో కూడి వచ్చిన శనివారము నాటికి ఒకరోజు ముందు అనగా శుక్రవారమునాడు బదనికతో వున్న రావిచెట్టు దగ్గరకువెళ్ళి కుంకుమాక్షతలతో నిమంత్రణము చెప్పివచ్చి శనివారం నాడు సూర్యోదయము నకు ముందే ఆచెట్టుకు టెంకాయ గొట్టి యథాశక్తిగా నైవేద్యము పెట్టి ఆ బదనికను మరల రిక్తతిథి వచ్చే వరకు అనగా చవితి నవమి లేక చతుర్దశితో కూడిన శనివారము వచ్చేవరకు ప్రతినిత్యము పంచోపచారములచే పూజించుచు ఆరిక్త తిథినాడు ఈ క్రింది మంత్రమును మూడుసార్లు జపించవలయును.

మూలమంత్రము : మూలే బ్రహ్మ విష్ణుః మధ్యే శాఖాగ్రేచ మహేశ్వరః, పత్రేపత్రే దేవానాం వృక్షరాజనమోస్తుతే వృక్షరాజ నమస్తుభ్యం మహాకాయ శివప్రియ, సర్వరోగ వినాశాయ దేహి వాంఛామ నాశయమ్.

ఈ మంత్రముతో పైన పేర్కొనబడిన రావిబదనికను అభిమంత్రించి, గుగ్గిలము ధూపము వేసి రాగితావీజులో పెట్టి కుడి చేతికి కట్టుకొనిన యెడల కష్టము లేకుండా జీవనోపాధి లభించును.

ధాన్య వృద్ధికి మోదుగ బదనిక తంత్రము

హోళీ పండుగకు ఒకరోజు ముందు సంధ్యా సమయ మున మోదుగ చెట్టు దగ్గరకు వెళ్ళి కుంకుమాక్షతలతో నిమంత్రణము చెప్పి ఆ మరునాడు సూర్యోదయమునకు ముందుగానే ఆ చెట్టు మీద బదనికను పువ్వులు అక్షతలతో పూజించి దేవదారు ధూపము వేసి, అడ్డాలు బలియివ్వవలెను. తరువాత ఆ బదనికను తీసుకువచ్చి ఈ క్రింది మంత్రముచే 108 సార్లు అభిమంత్రించవలెను.

మూలమంత్రము : ఓ వృక్షరాజసమృద్ధ త్వంత్రిషులో కేసు వర్తసే, కురుష్వ ధాన్యవృద్ధిం త్వం క్షేత్రే కీటౌపమర్దితే.

ఈ మంత్రముచే అభిమంత్రింపబడిన మోదుగ బదనికను అన్నము తినే చోట స్థాపించిన ఆ యింటిలో ధాన్యము సమృద్ధిగా నుండును.

నిధులు కనబడుటకు మేడిబదనిక తంత్రము

గ్రహణము పట్టేరోజుకు ఒకరోజు ముందుగా మేడిచెట్టు అనగా అత్తిచెట్టు పై నుండే బదనికకకు నిమంత్రణ చెప్పి వచ్చి గ్రహణము రోజున సూర్యోదయమునకు ముందుగానే ఆ బదనికకు పాల్యా, పంచదార, పానకము బలి యిచ్చి నమస్కరించి బదనికను పీకి తీసుకరావలయును. తరువాత గ్రహణము మొదలయినప్పుడు ఆబదనికకు పంచోపచార పూజ గావించి లక్ష్మీ గాయత్రిని తామర గింజల మాలతో గ్రహణము విడుపు పర్యంతము జపించుచుండ వలెను. ఈ మేడి బదనికను బంగారు తావీజులో పెట్టి శిరస్సున ధరించిన ఎడల భూమిలో వుండే నిధులు కనిపించే శక్తి దొరుకును.

ధనధాన్య వృద్ధికి చింత బదనిక తంత్రములు

మూలమంత్రము : *ఓం నమో ధనదాయ స్వాహా.*

విధానము : ఈ మంత్రమును పదివేలసార్లు జపించిన యెడల సిద్ధించును. తరువాత యీ దిగువ పేర్కొనబడిన తంత్రములను ఉపయోగించుకొనవలెను. (1) చింత చెట్టుపై నుండే బదనికకు శనివారమునాడు సాయంత్రము నిమంత్రణ చెప్పి అనగా ఉపవాసము చెప్పి పుష్యమీనక్షత్రము ఆదివారము ప్రాతఃకాలమందు తీసుకొని రావలయును. ఆ బదనికకు పంచోపచార పూజగావించి, పై మంత్రముచే వేయిసార్లు అభిమంత్రించి ధాన్యపు కొట్లలోగాని, ధనపు పెట్టెలోగాని, పెట్టి వుంచినయెడల లక్ష్మీవృద్ధి కలుగును. (2) పైన పేర్కొనబడిన విధముగానే పుబ్బనక్షత్రమునాడు తెచ్చిన దానిమ్మ బదనికనుగాని, బూరుగుబదనికనుగాని, ధనధాన్య స్థానముల యందు పెట్టివుంచిన యెడల ధన ధాన్యములు వృద్ధి జెందు చుండును. (3) పై విధముగానే హస్తా నక్షత్రమునాడు వావిలి బదనికను తీసుకువచ్చి ధాన్యపు కొట్టులో పెట్టి వుంచిన యెడల ధాన్యము వృద్ధి చెందుచుండును (4) పైన పేర్కొనబడిన విధముగానే భరణీ నక్షత్రమునాడు దర్బ చెట్టుపై వుండే బదనికను తీసుకొని వచ్చి యింట్లో పెట్టిన యెడల ధనధాన్యములు సంపూర్ణముగా వృద్ధి జెందును, 5) పైన పేర్కొనబడిన విధముగానే రోహిణీ నక్షత్రమునాడు మేడి బదనికను తీసుకువచ్చి యింట్లో స్థాపించిన యెడల ధనధాన్యములు నిస్సందేహముగా వృద్ధి జెందును.

అదృశ్యకరణ బదనిక తంత్రములు

మూలమంత్రము : ఓం నమో భగవతే రుద్రాయ మృతార్థ మధ్యే సంస్థితాయ మమ శరీర మమృతం కురు కురు స్వాహా.

విధానము : ఈ మంత్రము పదివేల సార్లు జపించిన యెడల సిద్ధించును. తరువాత యీ దిగువ పేర్కొనబడిన తంత్రములను ఉపయోగించుకొనవలెను.

(1) అనూరాధా నక్షత్రమునాడు ముళ్లమోదుగ చెట్టుపై నుండే బదనికను తీసుకువచ్చి పై మంత్రముచే వెయ్యినూట ఎనిమిదిసార్లు అభిమంత్రించి బుగ్గన పెట్టుకున్న యెడల సాధకుడు నిస్సందేహముగా అదృశ్యమగును (2) మృగశిరా నక్షత్రమునాడు తులసి చెట్టుపై నుండే బదనికను తీసుకువచ్చి పైన పేర్కొనబడిన మంత్రముచే వెయ్యినూట ఎనిమిదిసార్లు అభిమంత్రించి బుగ్గను పెట్టుకొన్న ఎడల మనుష్యుడు అదృశ్యుడగును (3) భరణీనక్షత్రమునాడు ప్రత్తి చెట్టుపై నుండే బదనికను తీసుకువచ్చి పైన పేర్కొనబడిన మంత్రముచే వెయ్యి నూట ఎనిమిదిసార్లు అభిమంత్రించి చేతికి కట్టుకొన్న యెడల సాధకుడు అదృశ్యుడగును. (4) స్వాతీ నక్షత్రమునాడు వేప బదనికను తీసుకు వచ్చి పైన పేర్కొనబడిన మంత్రముచే వెయ్యినూట ఎనిమిదిసార్లు అభిమంత్రించి, ఆ బదనికను చేతికి కట్టుకొన్న యెడల సాధకుడు అదృశ్యుడగు. (5) అశ్వనీ నక్షత్రమునాడు మారేడు బదనికను తీసుకవచ్చి పైన పేర్కొనబడిన మంత్రముచే వెయ్యి నూట ఎనిమిదిసార్లు అభిమంత్రించి, చేతికి కట్టుకొన్న యెడల మనుష్యుడు అదృశ్యుడగును. (6) మృగశిరా నక్షత్రమునాడుగాని, ఉత్తరాషాఢ నక్షత్రమునాడుగాని అశోక బదనికను తీసుకవచ్చి, పైన పేర్కొన బడిన మంత్రముచే నూట ఎనిమిదిసార్లు అభిమంత్రించి, ఆ బదనికను చేతికి కట్టుకొన్న యెడల సాధకుడు నిస్సందేహ ముగా అదృశ్య మగును.

వివిధ బదనిక సిద్ధులు

మూలమంత్రము : *ఓం అంతర్క్షాయ స్వాహా, ఓం అంతర్క్షాయ స్వాహా.*

విధానము : ఈ మంత్రమును వెయ్యి నూట ఎనిమిదిసార్లు జపించిన యెడల సిద్ధించును. తరువాత ఈ దిగువ చెప్పబడిన తంత్రములోని బదనికలను పై మంత్రము నుచ్చరించుచు తీసుకుని వచ్చి ఉపయోగపర్చుకొనవలెను. (1) కృత్తికా నక్షత్రమునాడు బొంతజెముడు చెట్టుపై నుండే బదనికలను పై మంత్రము నుచ్చరించుచూ తీసుకువచ్చి చేతికి కట్టుకొన్న యెడల వాక్సిద్ధి కలుగును. (2) స్వాతీ నక్షత్రమునాడు రేగి బదనికను పై మంత్రముచ్చరించుచు తీసుకొనివచ్చి చేతికి కట్టుకొనిన ఎవరిని ఏ వస్తువు అడిగినను యిచ్చి వేయును. (3) తులసి చెట్టుపై నుండు బదనిక, మామిడి బదనిక, పల్లేరు వేళ్ళు పై మంత్రము నుచ్చరించుచూ తెచ్చి యీ వస్తువులన్నీ సమభాగములు, వీట్లో నాల్గవవంతు ఉప్పు కలిపి పాలతో నూరి తలకట్టుమును నుదుట తిలకముగా ధరించిన యెడల రహస్యముగా యున్న వస్తువులన్నీ కనబడును. గంధర్వులు, యక్షిణిలు, యక్షులు మొదలైనవారు కనబడెదరు. ఇందుకు సందేహము లేదు. (4) ఆశ్లేషా నక్షత్రముతో కూడివచ్చి శనివారము సాయంత్రము కుజుడు అష్టమములో వుండే లగ్నములో దానిమ్మ గింజల ధూపము, తామర వేరు, పిల్లి తీగెల రసము, యీ వస్తువులన్నీ కలిపి నూరి, కండ్లకు అంజనము వేసుకొనిన యెడల రహస్యముగానున్న సర్వ వస్తువులు కనబడును. (5) రోహిణీ నక్షత్రమునాడు పై మంత్రము నుచ్చరించుచూ మర్రి బదనికను తీసుకువచ్చి చేతికి కట్టుకొనిన యెడల సర్వజనులు వశ్యమయ్యెదరని విశ్వామిత్రుడు చెప్పెను. (6) ఏదైనా ఒక శుభ దినమున, అర్ధరాత్రి సమయములో మర్రిచెట్టు దగ్గరకు దిగంబరుడుగా వెళ్ళి ఆచెట్టుపై నుండు బదనికకు, ధూప, దీప, నైవేద్యములు యిచ్చి పూజించి తెచ్చి, ఆ బదనికను చేతికి కట్టుకొన్న యెడల సర్వజనులకు ప్రియుడుగా నుండును. ఆ బదనికను యింట్లో స్థాపించిన యెడల ధనధాన్య సమృద్ధి కలుగును ఈ తంత్రమును సిద్ధించు దత్తాత్రేయ మంత్రమును, యంత్రమును ముందుగా సిద్ధిజేసుకొనవలెను.

ఈ తంత్రములేకాదు, ఏ తంత్రములైనా సాధించుటకు ముందుగా దత్తాత్రేయ మంత్రసిద్ధి పొంది యంత్రము ధరించి ఏ తంత్రములైనా సాధించుటకు ప్రయత్నించిన యెడల తప్పక సాధ్యపడును. ఇది అనుభవసిద్ధమైన రహస్యము.

భూమిలో ద్రవ్యనిధులు నిక్షేపములు ఎక్కడ వుండునో తెలుసుకొను విధానములు

ఏ ప్రదేశమునందు భూమి తామర పుష్పం వాసన కలిగి యుండునో ఆ స్థలమునందు నిధియుండునని తెలియ వలయును. డేగలు, కాకులు, కొంగలు మొదలయిన పక్షులు ఏ ప్రదేశము నందు ఎక్కువగా సంచరించుచుండునో ఆ భూమియందు నిధివుండునని తెలియవలయును. ఏ స్థానములో కాకులు విశేషరీతిలో మైథునము చేయు చుండునో ఆ స్థానమునందు నిధి వుండునని తెలియవలయును. సింహము ఎక్కడ నివసించు చుండునో అక్కడ నిధి వుండునని తెలియవలయును. అనేకములగు వృక్షము లున్న ప్రదేశములో పక్షులన్నియూ ఒక చెట్టుమీద నివసించుచుండునో ఆ చెట్టు క్రింది భూమిలో నిధి వుండునని తెలియవలయును. ప్రజల యొక్క వాడుకలో లేకుండా పాడై పోయిన జీర్ణోద్యాన వనములయందు, పాడై పోయిన గ్రామముల యందు భూత, ప్రేత పిశాచాదులు ఎక్కడ నివసించుచుండునో ఆ స్థానములయందు నిధులు వుండునని తెలియవలయును. ప్రతినిత్యమూ పశుగణములు మేయుచున్ననూ ఏ ప్రదేశము నందు గడ్డి తెల్లవారునరికే గుబురుగా పెరిగియుండునో ఆ స్థానము

Scanned with OKEN Scanner

...లందు నిధి యుండునని తెలియవలయును. ఆకురాలు కాలమందు ఏ ప్రదేశమున చెట్టు పువ్వులతో ఆకులతో పచ్చగా కలకలలాడు చుండునో ఆ స్థానమున నిధివుండునని తెలియవలయును. కొబ్బరి చెట్టు, పోకచెట్టు, తాటి చెట్టు మొదలయిన ఒకే తల గల చెట్లకు ఎక్కడైతే రెండు తలలు వేసివుండునో ఆ ప్రదేశమునందు నిధియుండునని తెలియవలయును. ఏ ప్రదేశమున చెట్టు కాలము కాని కాలములో కాయలు కాయుచున్నదో లేక విపరీతాకారములు గల కాయలను కాయునో ఆ ప్రదేశమున నిధి వుండునని తెలియవలయును. ఏ మర్రి చెట్టుకు ఏనుగ తొండములో సమానమైన ఆకారముగల వూడలు వేయునో మరియూ ఆ ఊడలను విరచిన రక్తమువలె ద్రవము స్రవించునో ఆ ప్రదేశమున నిధి వుండునని తెలియవలయును. ఏ మర్రి చెట్టునకు చేపాకారముగాను, జెండా ఆకారముగాను వూడలు బయలుదేరునో, ఆ మర్రిచెట్టు క్రింద ఒక లక్ష బంగారు నాణెముల విలువగల ధనము వుండునని తెలియవలయును. ఎక్కుటకు వీలుగానట్టి తాటిచెట్టు కొబ్బరి చెట్టు మొదలయిన వృక్షములకు పైకి ఎక్కుటకు వీలు కలుగజేయునట్టి వంపులు యేర్పడియున్న ఆ చెట్టు క్రింద నిధులు వుండునని తెలియవలయును. మండు వేసవి కాలము నందలి సూర్య కిరణములచే తపింపచేయబడియూ నీరు లేకపోయిననూ ఏ ప్రదేశమున పచ్చగడ్డి ఒత్తుగా పెరిగి నవనవలాడుచుండునో ఆ ప్రదేశమున నిధి వుండునని తెలియవలయును. భూమియందు యే ప్రదేశమున పాములు విశేషముగా నివసించుచుండునో ఆ స్థానమున నిధి వుండునని తెలియవలయును.

పై లక్షణములను గమనించి, నిధులుండు స్థానములను తెలిసికొని ఆస్థానమున నిధి వున్నదీ లేనిదీ నిశ్చయముగా తెలుసుకొనుటకు యీ క్రింద చెప్పబడు లేపనములచే ఆ భూమిని పరీక్షింప వలయును :

భూమిలో నిధి వుండేది లేనిది తెలుసుకొనుటకు మొదటి విధానము : ఒక క్రొత్త కుండనిండా గోమూత్రమును పోసి నిధి వుండునని అనుమానించిన స్థలమునందు ఆగోమూత్రముతో నిండిన కుండను పాతి పెట్టవలయును. ఏడు రాత్రులు గడచిన తరువాత ఆకుండ పాతిన స్థలమున జాగ్రత్తగా త్రవ్వి చూడగా ఆ కుండయందలి గోమూత్రమంతయు హరించిపోయి ఆ కుండ శిథిలమైవున్న యెడల ఆ స్థానమున నిధి వుండుట నిశ్చయమని తెలిసికొనవలయును.

భూమిలో నిధి వుండేది లేనిది తెలిసికొనుటకు రెండవ విధానము : నువ్వులు, కొర్రలు, ఆవాలు, జనపగింజలు, వీటిని ఆవుపాలతో నూరి కల్కము చేసి నిధి వుండునని అనుమానించిన స్థలమున, రాత్రి సమయములో యీ లేపనమును పూసి ఇంటికి రావలయును. ఉదయము నిద్రలేచిన తరువాత వెళ్ళిచూచిన యెడల ఆ ప్రదేశమున లేపనము హరించి పోయిన యెడల ఆ స్థలములో నిధి తప్పకుండా వుండును.

భూమిలో నిధి వుండేది లేనిది తెలుసుకొనుటకు మూడవ విధానము : మద్ది చెట్టు ఆకులు, కడిమి చెట్టు ఆకులు మర్రి ఆకులు, చంద్ర చెట్టు ఆకులు, మోదుగాకులు, వీట్లను గంజితో నూరి యీ కల్కమును, *ఓం నమో భగవతే రుద్రాయ కల్మలే పాంజనం దర్శయ స్వాహా ఠః ఠః,* అను మంత్రముతో అభిమంత్రించి నిధివుండునని శంకించిన స్థానమున ఆ కల్కమున రాత్రిపూసి ఉదయముననే వెళ్ళి చూడగా ఆ స్థానమున పూసిన లేపము హరించి పోయిన యెడల ఆ ప్రదేశములో నిధి నిశ్చయముగా వుండి తీరును.

భూమిలో నిధి వుండేది లేనిది తెలుసుకొనుటకు నాల్గవ విధానము : మద్ది చెట్టు ఆకును, గానుగచెట్టు ఆకులు కొబ్బరి చెట్టు ఆకులు యీ మూడింటిని బియ్యపు కుడితిలో నూరి కల్కము గావించి పై యోగములో చెప్పిన లేపన మంత్రము తో అభిమంత్రించి, రాత్రి సమయములలో నిధి వుండునని అనుమానించిన ప్రదేశమున యీ లేపనమును బూయ వలయును. ఉదయముననే చూడగా ఆ లేపనము హరించిపోయిన యెడల ఆ స్థానములో తప్పకుండా నిధి వుండును.

భూమిలో నిధి వుండేది లేనిది తెలుసుటకు ఐదవ విధానము : అక్షతమైన మారేడు చెట్టుయొక్క ఆకులను తీసుకువచ్చి (అనగా అంతకుముందు ఒక ఆకు కూడా త్రుంపబడకుండా ఒక కొమ్మ కూడా కొట్టబడకుండా వున్న మారేడు చెట్టు) ఆ ఆకులను గంజితో నూరి నిధి యుండునని శంకింపబడిన స్థానమునందు సంధ్యా సమయములో ఆ లేపనమును పూయ వలయును. మరియూ, ఆప్రదేశమున పార్వతితో కూడియున్న కిరాత వేషధారి యగు శంకరుని పూజించి నెయ్యి, గుగ్గిలముతో ధూపమును సమర్పించవలయును. ఉదయమున వచ్చి చూడగా ఆ ప్రదేశమున పూసిన మారేడు ఆకుల లేపనము రంగుమారి విచ్ఛిన్నమైయున్నచో ఆ స్థానమున నిధియున్నదని నిశ్చయముగా తెలుసుకొనవలెను.

నిధి దర్శన దీప ప్రక్రియ

విధానము : మణిశిల, గంధకము, తాళకము యీ మూడు వస్తువులను సమముగా చేర్చి చూర్ణించి తెల్లజిల్లేడు దూదితో కలిపి వత్తి వత్తివలె జేసి పైన తామరతూడులోని నారతో చుట్టబెట్టి మాల్కంగినీ నూనెలో ఆ వత్తిని వేసి దీపము వెలిగించి భూమిలో ధనమున్నదని అనుమానముగల స్థలములో సాధకుడు ఆ దీపమును చేతిలో పట్టుకొని తిరుగగా ఎక్కడ ఆ దీపము శిఖ క్రిందికి వంగునో అక్కడ భూమిలో ధనమున్నదని తెలుసుకొనవలెను.

నిధి దర్శనాంజనము

మూలమంత్రము : *ఓం నమో భగవతే రుద్రాయ ఉడ్డామరేశ్వ రాయ శిలిశిలి భూమతే నాందేతాలినీ స్వాహా.*

విధానము : ఈ మూలమంత్రమును పదివేలసార్లు జపించిన సిద్ధించును. సాధకుడు ముందుగా మంత్రసిద్ధిని చేసుకొని, అవిశచెట్టు చెక్కతో పాదుకలను చేయించుకొనవలెను. తరువాత తామరపువ్వు కాడలను చెరుకు రసములో ఏడురోజులు భావన చేసి నీడను బాగా ఎండబెట్టి, ఆ తామరతూళ్ళ నారతో వత్తిని పేని వూడుగ నూనె యందు వేసి దీపము వెలిగించి ఆ దీపపు పొగను కాటుక పట్టి ఉంచుకొనవలెను. తరువాత సాధకుడు మూల ఎనిమిదిసార్లు మూలమంత్రమును జపించి పాదుకలను తొడుగుకొని కాటుకను పెట్టుకొని భూమిలో ధనమున్నదని అనుమానముగల చోట చూచిన యెడల భూమిలోగల నిధులు నిక్షేపాదులు కనిపించును.

నిధి సర్ప దూరీకరణ లేపనము

విధానము : భూమియందలి నిధులను నిక్షేపములను త్రవ్వుచున్నప్పుడు భయంకర సర్పములు వచ్చుచున్న యెడల ఆ సర్పముల వలన బాధ లేకుండా ఆ సర్పములు తొలగిపోవుటకు సాధకుడు తన పాదుకులకు జిల్లేడు వేరు, గన్నేరు వేరు, పనసచెట్టు వేరు కలిపి నూరిన కల్కమును రాసుకొనవలెను. ఇటుల చేసిన యెడల సర్పములు సాధకుని దరిచేరవు.

విధి దర్శన ధూపము

మూలమంత్రము : ఓం నమో విష్ణు వినాశాయ విధి దర్శనం కురు కురు స్వాహా.

విధానము : ఈ మూల మంత్రమును పదకొండువందల సార్లు జపించిన సిద్ధించును. సాధకుడు ముందుగా మంత్రసిద్ధిని చేసుకొని తరువాత దిరిసెన చెట్టుకాయ, పూవు, ఆకు, బెరడు, వేరు తెచ్చి ఆవమూనెలో వేసి, పక్వము చేసి, దానిలో గన్నేరు చెట్టుకాయ పూవు, ఆకు, బెరడు, వేరు, ఉమ్మెత్తగింజలు, తెల్ల గురువింద గింజలు, గుడ్లగూబమలము, గంధకము, మణిశిల కలిపి, మూట ఎనిమిదిసార్లు మూలమంత్రముతో అభిమంత్రించి, నిధులు నిక్షేపాలు వున్న తావున ధూపంవేసిన యెడల ఆ నిధి నిక్షేపాదులను కాచుకొనివున్న రాక్షసులు, భూతములు, భేతాళుడు, యక్ష రాక్షస వినాయకాది దేవ రాక్షస పన్నగులందరు తొలగిపోవుదురు. అప్పుడు సులభముగా ఆ నిధి నిక్షేపాదులను తీసుకొనవచ్చును.

విధి దర్శన తంత్రము

విధానము : ఒక నల్లని కాకిని పట్టుకొని పంజరములో పెట్టివుంచి, దానికి మూడు రోజుల వరకు ఆవు వెన్నను తినిపించవలెను. (ఈ మూడురోజులు ఎట్టి మేతా పెట్టకూడదు) వెన్న తినుచు, వేయుచున్న ఆ కాకి రెట్టలను తీసుకొని జాగ్రత్తగా దాచివుంచి, ఆ కాకిని వొదిలి పెట్టవలెను. ఆ రెట్టలలో నాల్గవ రోజున వత్తి కలిపి, వత్తి చేసి, ఒక మూకుడులో ఆవు నెయ్యి పోసి అందులో ఈ వత్తిని వేసి దీపం వెలిగించి ఆ పొగను కాటుక పట్టవలెను. కాటుక పట్టుచున్నప్పుడు ఓం నమో చిడా చిడాలా చక్రవతీప్ మేసిద్ధిం కురుకురు స్వాహా. ఈ కాటుకను కండ్లకు కాటుకగా పెట్టుకొని నిధులు వున్నవని అనుమానము కలిగిన ప్రదేశములో భూమిపై చూచిన యెడల ఎంత లోతున వున్న నిధులైనా అద్దములో తన నీడ కనిపించునటుల కనుపించును.

విధి దర్శనాంజనము

విధానము : అమావాస్యానంతరము మొట్టమొదటిసారి చంద్రుడు కనిపించే రోజు ఆదివారము అయివుండవలెను. అనగా శనివారం అమావాస్య అయితే ఆదివారము పాడ్యమి అయి చంద్రుడు కనిపించును. ఈ ఆదివారము రోజున మాల్కం గినీ గింజల నుండి తైలము తీసి ఆ తైలము ప్రమిదలో పోసి వత్తి వత్తి వేసి వెలిగించి, ఆ పొగను రాగిపళ్ళెముపై కాటుక పట్టవలెను. ఈ కాటుకను రాగి డబ్బీలో దాచివుంచుకొని భూమిలో నిధులు వున్నవని సందేహము గల చోట ఈ కాటుకను రాత్రిపూట కండ్లకు పెట్టుకొని చూచిన యెడల అద్దములో కనిపించినటుల ఎంత లోతునవున్న నిధులైనా కనిపించును.

నిధులున్నట్లు తెలుసుకొనుటకు

విధానము : కాటుక పిట్టలు మైథునము చేయుచున్న తావుల యందు భూమిలో నిధులుండును. ఇందుకు సందేహము లేదు. కాటుక పిట్టలు రెట్టవేయు చోటునందు నేలలో మొగ్గలుండును. త్రవ్వి చూచుకొనిన యెడల నిదర్శనముగా కనిపించును.

బంగారము వెండిచేసే వివిధ యోగములు

స్వర్ణదాయినీ జ్వాలాముఖీ మంత్రము

మూలమంత్రము : ఓం హ్రీం జ్వాలాముఖీ స్వాహా.

విధానము : ఈ మంత్ర జపమును గురువారము నాడు మొదలు పెట్టవలయును. ప్రతినిత్యము రాత్రి పంటికి కొబ్బరినూనె పూసు కొని, పై మంత్రమును వెయ్యిసార్లు జపించవలయును. యిటుల యిరవై మూడు గురువారములు జరుగు పర్యంతము ప్రతినిత్యమూ జపించుచుండిన యెడల జ్వాలా ముఖీదేవి ప్రత్యక్షమై సాధకునకు ప్రతినిత్యము ఆరు బంగారు మొహిరీలను తెచ్చి యిచ్చుచుండును.

స్వర్ణదాతాశాస్త్ర మంత్రము

బంగారమును యిచ్చే మంత్రము

మూలమంత్రము : ఓం రైవ తే నమః

విధానము : ఓం అస్యశ్రీ శాస్త్ర పంచాక్షరీ మంత్రస్య రైవత ఋషిః, పంక్తిచ్ఛంద ః శాస్త్రాదేవతా, మమ సువర్ణలాభార్థం జపే వినియోగః.

అంగన్యాసః రై హృదయాయనమః వశిరసేస్వాహా, తే శిఖాయైవషట్, న కవచా యహుం, మః అస్త్రాయఫట్ ఏవ మేవ కరన్యాసః, పై మంత్రమును, ప్రతి నిత్యమూ పద కొండు వందల ఎనిమిదిసార్లు చొప్పున జపించుచూ శివావతారమైన శాస్త్రదేవతకు ప్రతినిత్యమూ ఉదకతర్పణము, పెరుగన్నము బలియిచ్చుచుండిన యెడల ఒక లక్షజపము పూర్తి అయేటప్పటికి మంత్రము సిద్ధించును.

ఈ మంత్ర సిద్ధిని పొందిన సాధకునకు శాస్త్రదేవతా ప్రసాదము వలన ప్రతిదినమూ బంగారము లభించుచుండును, మరియూ సర్వవ్యాధిహరము సర్వోపద్రవ శాంతి కలుగుచుండును.

బంగారము చేసే యోగము

విధానము : తాళకము ఒక తులము, హేమమాక్షికము ఒక తులము, ఇంగిలీకము ఒక తులము, మణిశిల ఒక తులము, పాదరసము అరతులము - యీ వస్తువుల నన్నింటిని కల్వములో వేసి పిచ్చి కుసుమ చెట్టు రసముతో మూడు రోజులు మర్దించి, ఆ కల్కమును రాగిని సమభాగములుగా కలిపి కరిగి వెండిచే వేయబడిన పల్చటి రేకులకు పట్టించి, ఆరేకులను ప్రమిదలో బెట్టి గట్టిగామూడు చీల మన్నులు యిచ్చి, మూడు గజపుటములు వేసిన యెడల బంగారమగును. (గజపుటమనగా గజం లోతు, గజం పొడుగు, గజం వెడల్పుగల గొయ్యి త్రవ్వి అందులో పిడకలు పేర్చి, మర్దన ప్రమిదల సంపుటమును పెట్టి పుటము వేయుట) సాంగశీతలమున తీసి చూచిన బంగారమగును.

బంగారము చేసే యోగము

(అనేక వ్యాధులు నివారణకు)

ఈ బంగారు యోగము శ్రీ జీవదత్తసూరీశ్వర యోగిచే ఉపదేశింపబడినది. ఒక క్రొత్తకుండ తీసుకు వచ్చి అందులో ఎనిమిదిసేర్లు కాల్చిన సున్నపురాళ్ళు వేసి, ఆ రాళ్ళమధ్య రెండు డబ్బుల ఎత్తు ప్రశస్తమయిన హరిదళము ముక్కలను గుడ్డలో మూటగట్టి పెట్టవలెను. ఆ సున్నపు రాళ్ళు మునుగు నటులుగా కుండలో నీళ్ళుపోసి, ఒకరాత్రి నిలవయుంచవలయును. మరునాడుదయము నీళ్ళు పారబోయవలయును. ప్రతిరోజూ యీ విధముగా నీళ్ళు పోయుచూ మరునాడు నీళ్ళు పారపోయుచుండవలయును. ఇట్లు రెండు నెలలు చేసిన యెడల హరిదళము శుద్ధియగును. ఈకుండను పవిత్రమైన స్థలమునందుంచవలయును. ఆఔషధముపై ఎవ్వరి నీడా పడకూడదు. ఔషధము తయారుచేయువారియొక్క నీడకూడా కుండపై పడకూడదు. తరువాత హరిదళము ముక్కలను తీసి కల్వములో వేసి, కలబంద రసముచే మూడురోజులు మర్దించవలయును. తరువాత నల్లగుంట కలగర రసముచే మూడు రోజులు మర్దించవలయును.

Scanned with OKEN Scanner

తరువాత జిల్లేడు పాలతో మూడురోజులు మర్దించవలయును. తరువాత లొంతకాముడు పాలతో మూడురోజులు మర్దించవలయును. ఇట్లు పన్నెండు రోజులు మర్దన చేయబడిన ఔషధము ముద్దలు చేసి ఎండబెట్టి ఒక కుండలో అయిదు శేర్లు రావిచెట్టు బెరళ్ళ బూడిదను పోసి ఆ బూడిద మధ్యపై హరిదళము బిళ్ళలను వుంచి పైన మూకుడు మూసి చీర మన్నులు యిచ్చి పొయ్యి మీద పెట్టి రేగు కట్టెలతో ముప్పది రెండుజాములు కుండ క్రింద మంట పెట్టవలయును. యీ పొయ్యిపై గాని కుండపై గాని ఎవరినీడ బడకూడదు. ఇష్టదేవతా పూజమొనర్చి సాంగోపాంగమయిన తరువాత కుండలో మందు హరిదళము ముక్కలను తీసుకొని కల్వములో వేసి నూరిన యెడల తెల్లగా భస్మమయి వుండును.

ఇందుకు పరీక్ష : ఒక తులము రాగిని కరిగించి అందులో ఒక గురిగింజెత్తు పై హరిదళ భస్మమును వేసిన యెడల బంగారమగును. ఈ హరిదళ భస్మము వలన అనేక మయిన కఠిన వ్యాధులు పోవును. రోజుకు ఒక బియ్యపు గింజెత్తు పై భస్మమును యిచ్చి ముప్పది అయిదు తులములు ఎత్తుగల పరమాన్నమును తినిపించవలెను. ఇట్లు మూడు రోజులు యిచ్చిన యెడల నపుంసకత్వము హరించి కామోద్రేకము మొగతనము విశేషముగా కలుగును.

స్త్రీ అందుబాటులో లేనివారికి ఈ మందు యివ్వ కూడదు. కుష్ఠ వ్యాధి గల వారికి పై ఔషధమును రోజుకు ఒక బియ్యపు గింజెత్తు యిచ్చి శనగల రొట్టె తినిపించవలయును. ఇట్లు మూడు రోజులు యిచ్చిన యెడల ఎటువంటి కుష్ఠరోగమైననూ హరించి పోవును. తెల్ల బొల్లి వ్యాధి గల వారికి రోజుకు బియ్యపు గింజంత పై హరిదళ భస్మమును ఇచ్చుచూ పెసర పప్పు బియ్యము కలిపి వండిన పులగము పెట్టవలయును. మూడు రోజులలోనే తెల్లబొల్లి హరించిపోవును. పై ప్రకారముగా రోజుకు బియ్యపు గింజంత హరిదళ భస్మమును ఇచ్చుచున్న యెడల పాండువ్యాధి, సన్నిపాత జ్వరము, స్త్రీల వ్యాధులు హరించిపోవును. తమలపాకుల రసములో యిచ్చుచుండిన యెడల మూర్ఛ వ్యాధి హరించును. పై ఔషధమును సేవించుచున్నప్పుడు పులుసు కారములను తగ్గించవలెను. పాలు, పంచదార ఎక్కువగా సేవించుచుండవలెను.

బంగారు యోగములు

మూలమంత్రము : ఓం నమో హరిహరాయ రసాయన సిద్ధిం కురుకురు స్వాహా.

విధానము : ఈ మూలమంత్రమును ఒక నిర్జన ప్రదేశములో కూర్చుని యెవ్వరికీ తెలియకుండా పదకొండు వేలు జపించిన సిద్ధించును. తరువాత హోమము, తర్పణ, మార్జనాదులును యథాశక్తి అన్నదానము చేయవలెను. అటు పిమ్మట హరిదళము గంధకము, మణిశిల గోమూత్రము సమాన భాగములుగా కల్వములో వేసి మూలమంత్రమును పఠించుచూ ఎండిపోయి చూర్ణమగు వరకు మర్దన చేయవలెను. ఈ చూర్ణమును పదకొండు రోజులు ఆ కల్వములోనే ఆ విధముగా వుంచి ప్రతిరోజూ ధూప, దీపములను ఇచ్చి అపూపాలు నివేదన చేయుచుండవలెను. పన్నెండవ రోజున ఆ చూర్ణములో కొంచెము గోమూత్రమును కలిపి వుండచేయవలెను. ఆ వుండకు చుట్టూ మూడుపొరలుగా క్రొత్తగుడ్డ చుట్టవలెను. దానిపై చీలమన్ను ఇచ్చి నీడను బాగా ఆరించవలెను. తరువాత చిన్నగోతిలో ఆ వుండను వుంచి దానిపై మోదుగ కర్రలను వేసి నిప్పు అంటించవలెను. ఇట్లు ఆ మందు వుండను మోదుగనిప్పులో ఆరకుండా మోదుగపుల్లలు వేయుచు ఎనిమిది జాములు కాల్చవలెను. తరువాత పుటము చల్లారిన పిమ్మట ఆ వుండను తీసి చీలమన్ను విప్పి చూచిన యెడల భస్మమైవుండును.

ఆ భస్మము జాగ్రత్తగా వుంచుకొని రాగిరేకులు కాల్చి ఆ భస్మమును కాల్చిన రాగిరేకుపై చల్లిన యెడల బంగారమగును. ఈ యోగము చేయుటకు ముందుగా పదివేలు గాయత్రీజపము కూడా చేయవలెను. ఇది శంకరునిచే చెప్పబడిన రసాయన విద్య ఈ విధముగా తయారైన బంగారమును పేదసాదలకు అన్నదానమునకు ఉపయోగించు చుండవలెను.

బంగారు యోగములు

మూలమంత్రము : ఓం నమోభగవతే రుద్రాయ స్వర్ణాదీనామీశాయ రసాయనస్య, సిద్ధింకురుకురు ఫట్ స్వాహా.

విధానము : పైన వ్రాసిన మూలమంత్రమును పదివేలు జపించి సిద్ధి చేసుకొనవలెను. తరువాత ఎర్రని వర్ణముగల తాళకము, గంధకము మణిశిల సమభాగములుగా తీసుకొని ఎర్రని ఆవు మూత్రమును పదకొండు దినములు మర్దనజేసి పన్రెండవ దినమునవుండగా చేసి ఎర్రని వస్త్రములో చుట్టి దానిపైన నాలుగు అంగుళముల మట్టితో లేపమొనర్చి నీడన ఆరించవలెను. బాగా ఆరిన తరువాత అయిదు హస్తముల లోతుగా గల గోతినితీసి దాని నిండుగా మోదుగ కట్టెలనువేసి ఆ కట్టెల మధ్యలో వుండను పెట్టి నిప్పు పెట్టి కట్టెలను మండించవలెను. మంట చల్లారి పోయిన తరువాత నెమ్మదిగా ఆ వుండను తీసి లోన భస్మమును భద్రపరచుకొనవలెను. ఈప్రక్రియను నిర్జనమైన ప్రదేశమందుగాని శివాలయ సమీపమందుగాని, చేయవలెను. తరువాత త్ర్యంబకం. అనుమంత్రమును పదివేలసార్లు జపించి, పైన సిద్ధము చేసికొని భద్రపరచుకొనిన భస్మములో చిటికెడు భస్మమును తులం రాగి కరిగించి వేసిన యెడల బంగారమగును. ఈ ప్రక్రియ చేయువారు పదకొండు మంది బ్రాహ్మణులకు ముందుగా భోజనము పెట్టి తృప్తి పరచి కార్యసాధనకు ప్రారంభించవలెను.

బంగారము చేసే యోగము

విధానము : తెల్ల పిచ్చికుసుమ సమానముగా మారి రసముతీసి ఆరసములో పాదరసము వేసి క్రొత్త పిడతలో వేసి సన్నవిమంట మీద వండిన యెడల రసము బద్ధమగును. ఈ బద్ధమైన రసమును కరిగించి కడ్డీపోసి ఈకడ్డీలో రెండు గింజల ముక్కను తీసి తులం రాగి కరిగించి వేస్తే బంగారమగును.

బంగారము చేసే యోగము

విధానము : రసము, సీసము, గంధకము, మణిశిల, పిప్పి సమభాగాలుగా తీసుకొని మాదీఫలములో నాల్గు దినములు విడువకుండా మర్దించి చాలా పలచని వెండిరేకులకు పట్టించి క్రొత్తకుండలో పెట్టి యిరువది ఒక్కసార్లు మాదీ ఫలరసములో భావన చేసి కరిగించిన యెడల వెండిరేకులు బంగార మగును.

బంగారము చేసే యోగము

విధానము : పసుపు పచ్చ, వుమ్మెత్తపూలు, పాత్తి దుంప, సీసపు రజను సమానముగా కలిపి మర్దించి ప్రమిదలో వేసి చీలమన్ను యిచ్చి గజపుటము వేసిన యెడల బంగారమగును.

వెండి చేసే యోగము

అరవై నాలుగు పాషాణములలోను సంబలమను పేరుగల పాషాణ మొకటి గలదు. సంబలమను పాషాణమును రెండు తులములు తీసుకొనివచ్చి వుంచుకొనవలెను.

మూలమంత్రము : ఓం హుం హ్రీం

విధానము : ఈ మూలమంత్రమును పదివేల సార్లు జపించిన

Scanned with OKEN Scanner

సిద్ధించును. తరువాత సాధకుడు సంబల పాషాణము ముక్కను మూల ఎనిమిదిసార్లు మూలమంత్రముతో అభిమంత్రించవలెను. తరువాత ఎనిమిది తులముల నల్లఆవుపాలు తెచ్చి ఒకక్రొత్తకుండలో పోసి మూల ఎనిమిదిసార్లు మూలమంత్రముతో అభిమంత్రించ వలెను. తరువాత మంత్రించి వుంచిన పాషాణముక్కను ఒంటిపార క్రొత్తగుడ్డలో వదులుగా మూటకట్టి కుండలోవున్న పాలలో డోలాయంత్ర ప్రకారముగా వ్రేలాడకట్టి సన్నని సెగమీద వండవలయును. ఎప్పుడైతే కుండలోని సగము పాలు ఇగిరిపోవునో అప్పుడు పాషాణపు ముక్కను తీసి నిప్పులపై వేసి చూచిన పొగరాకుండా వుండవలెను. పొగ వచ్చిన యెడల మరల పాలలో వ్రేలాడగట్టి వుంచవలయును. ఆ పాషాణపు ముక్క నిప్పుమీద వేస్తే పొగరాకుండా వున్నంత వరకు వండి, పొగకట్టి పోయిన ఆ పాషాణపు ముక్కను తీసి చూర్ణము వేసి మూలమంత్రముతో పదివేలసార్లు అభిమంత్రించి జాగ్రత్త పెట్టవలెను. తరువాత సాధకుడు తులం రాగిరేకును ఎర్రగాకాల్చి దానిపై రెండుగురిగింజల పాషాణ చూర్ణము వేసినయెడల రాగిరేకు వెండియగును. ఇది శంకరుడు చెప్పిన విద్య. దీనివలన వచ్చే ద్రవ్యముతో దానధర్మములు చేయుచుండవలెను.

వెండిచేసే యోగము

విధానము : తేనె, నెయ్యి, బెల్లం, కాకరపాలు, సమూలరసం, రాగి రజను యీ వస్తువులను కలిపి మూకుడులో వేసి మూతపెట్టి, గుడ్డ చుట్టి చీలమన్ను యిచ్చి గజపుటం వేసిన యెడల వెండి అగును.

వెండి చేసే యోగము

విధానము: గౌరీపాషాణమును చూర్ణించి, ఒక క్రొత్తమూకుడులో నుంచి కొంచెము కొంచెముగా అడవిపంది చమురును పోయుచు దీపాగ్నిచే పక్వముగా చేయగా కొంతసేపటికి పాషాణము మైనము వలెనగును. దీని రెండు గురిగింజల ఎత్తు తీసి ఒక తులం తగరం కరిగించి వేస్తే వెండియగును.

బంగారము చేసే చపల బంధము

విధానము : పొత్తిదుంప తులము, ఎర్రగన్నేరు వేరుపై పట్ట తులము, చిత్రమూలం వేరుపై పట్ట తులము, తెల్లదింటెన వేళ్ళు తులము, వెలిగారము తులము, సౌవీరాంజనము తులము. యీ వస్తువులను చనుబాలతో నూరి ఒక మూసకు లోపల పట్టించి, అందు చపలము,(ఈ వస్తువు బజారులో కిరాణాకొట్లలో అమ్మెదరు) పావుతులము పాదరసము అరతులము, బంగారము ఒక తులము, యీ వస్తువులు కలిపి నూరిన ముద్దనుంచి పైన మూత వేసి చీలమన్ను యిచ్చి కొలిమిలో పెట్టి వూదిన యెడల పాదరసము బద్ధమై ఖోటమగును. తరువాత నూరు తులముల సీసమును కరిగించి అందుపై విధముగా చేయబడిన పాదరసం ఖోటమును ఒక తులము కలిపి యెడల ఆసీసము ఎర్ర గురిగింజరంగుగా మారును. అటు పిమ్మట నూరు తులముల రాగిని కరిగించి అందు పై విధముగా తయారు చేయబడిన ఎర్ర సీసము ఒక తులము వేసిన యెడల ఆ రాగి కుంకుమవలె ఎర్రగా మారును. తరువాత నూరు తులముల వెండిని కరిగించి పై విధముగా చేయబడిన ఎర్రరాగిని ఒక తులము వేసిన యెడల ఆ వెండి బంగారమగును.

బంగారము చేసే రసఖోటకము రెండో విధము

విధానము : చపలము ఆరు భాగాలు (ఈ వస్తువు బజారులో దొరుకును) చాందీ వెండి ఏడు భాగాలు బంగారము ఎనిమిది భాగాలు పాదరసము తొమ్మిదిభాగాలు ఈ వస్తువులన్నీ కలిపి నూరిన ముద్దయగును. తరువాత ఒక మూసను తీసుకొని వచ్చి ఆ మూసలోపల చిత్రమూలం వేరుపై పట్ట, ఎర్ర గన్నేరు వేరుపై పట్ట, పొత్తి దుంప, గద్ద రెట్టలు, సమభాగములుగా తీసుకొని మాదీఫలపు రసంతో మర్దించి లేపనము గావించి అందు పాదరసము ముద్దను పెట్టి పైన మూతమూసి ఆ మూతకు మూడు చీలమన్నులు జేసి కొలిమిలో బెట్టి ఒక గంటసేపు వూదిన యెడల పాదరసము బద్ధమయి ఖోట రూపము దాల్చును. తరువాత పదితులముల సీసమును కరిగించి అందు పై విధముగా చేయబడిన పాదరస ఖోటము ఒక తులము కలిపినయెడల ఆ సీసము ఎర్రగా మారును. ఒక తులము ఈ సీసమును కరిగిన పది తులముల రాగిలో వేసిన యెడల ఆ రాగి యెర్రబడును. పది తులముల, చాంది వెండి కరిగించి అందు ఈ ఎర్ర రాగిని ఒక తులము వేసిన యెడల ఆ వెండి బంగారముగా మారును.

హేమకారిణి గంధక బంధకము

విధానము : శుద్ధిజేసిన పాదరసము ఒకతులము, శుద్ధ గంధకము ఒక తులము ఈ రెండు వస్తువులను ఉమ్మెత్త మూల రసముతో మర్దించి చక్రయంత్రములో బెట్టి సీలుజేసి గజపుటము వేసిన యెడల భస్మమగును, ఈ భస్మమును ఒక గురిగింజ ప్రమాణము ఒక తులము రాగిని కరిగించి వేసిన యెడల మేలిమి బంగారమగును.

సహస్రవేది రస బంధము

విధానము : శుద్ధి చేసిన పాదరసము మూడు తులములు, శుద్ధి చేసిన గంధకము రెండు తులములు ఈ రెండు వస్తువులను నెయ్యి రాచిన కల్వములో వేసి దావర దంగి సమూల రసములో ఒకరోజు మర్దించి, తరువాత నిమ్మపండ్ల రసములో ఒకరోజు మర్దించి ముద్దజేసి ఈ ముద్దను మోదుగ వేళ్ళు వెలిగారము సమభాగములుగా కల్పి లొక్కి, ముద్ద మధ్యవుంచి మూసలో బెట్టి కరిగించిన యెడల పాదరసము ఖోటమగును. ఈ ఖోటమునందు మూడు రెట్లు సీసమును మూడు రెట్లు అభ్రకము కల్పిమూడు సార్లు కరిగించి పోసిన యెడల బంగారము జేసే రసం మందు తయారగును. తరువాత వెయ్యితులములు రాగిగాని వెయ్యి తులములు వెండిగాని కరిగించి అందు పై విధముగా చేయబడిన రసము మందును ఒక తులము వేసిన యెడల ఆ లోహములు దివ్యమైన బంగారముగా మార్పు జెంది ప్రకాశించుచుండును.

వెండి జేసే రసబంధము

మూలమంత్రము : ఓం బలి బలి మహా బలిస్వాహా

విధానము : పై మంత్రమును లక్షసార్లు జపించిన యెడల సిద్ధించును. తరువాత పై మంత్రముచేత పదకొండు వందల ఎనిమిదిసార్లు అభిమంత్రించబడిన పాదరసము స్తంభించును. అనగా ఆ పాదరసమును మూసలో వేసి కరిగించి కడ్డీలుగా పోత పోసిన వెండివలె విక్రయించుకొనవచ్చును.

శుద్ధి చేసిన పాదరసము ఒక భాగము శుద్ధిచేసిన గంధకము ఒక భాగము వెండి రజను ఒక భాగము ఈ మూడింటిని పొద్ది వెట్టి రసముతో మూడు రోజులు మర్దించి ఈ కల్కమును భద్రపరుచుకొని అందొక తులము కల్కమును నాల్గు తులముల తగరపు రేకులకు పట్టించి మూకుళ్ళలో పెట్టి చీలమన్ను లేపనము జేసి గజపుటము వేసిన యెడల ఆ తగరము వెండి యగును.

Scanned with OKEN Scanner

మధుపాద రస బంధకము

బంగారము చేసే యోగము

విధానము : శుద్ధి చేసిన గంధకము ఒక భాగము శుద్ధి చేసి పాదరసము ఒక భాగము యీ రెంటినీ కల్వములో వేసి పుల్ల తేనెతో మూడు రోజులు మర్దించి యాకల్కమును భద్రపరచుకొని అందొక తులము కల్కమును ఒక తులము పల్చటి వెండిరేకులకు పట్టించి మూకుళ్ళలో పెట్టి శీలమన్నులు ఇచ్చి భూమిలో ఒక నెలరోజులు పాతియుంచిన యెడల ఆ వెండిరేకులు బంగారమగును. మరియూ యీ కల్కమును శరీరముపై లేపనము చేయుచుండిన యెడల గజ్జి, చిడుము, కుష్టు మొదలైన సర్వచర్మ వ్యాధులు హరించిపోవును. ఈ కల్కము బేడెత్తు, అభ్రకభస్మము రెండు చిన్నములు కలుపుకొని ప్రతినిత్యమూ తినుచూవుండిన ఆయుర్వృద్ధి కలుగును.

సర్వసిద్ధి పరతారక బంధకము

బంగారము చేసే యోగము

విధానము : శుద్ధిచేసిన పాదరసము మూడు తులములు తారకము మూడు తులములు ఈ రెంటినీ కల్వములో వేసి ఉమ్మెత్త చెట్టు సమూల రసములో మూడు రోజులు మర్దించి చక్ర యంత్రములో బంధించి పుటము వేసినయెడల పాదరసము భస్మమగును. ఈ పాదరస భస్మము ఒక గింజ ప్రమాణము పది తులముల తగరమును కరిగించి వేసిన యెడల వెండి యగును. ఈ భస్మమునే ఒక తులము రాగి కరిగించి అందు ఒక గురిగింజెత్తు వేసిన యెడల బంగారమగును. ఈ ప్రకారమే వెండిని కరిగించి పై రసభస్మమును చేర్చిన యెడల ఆ వెండి గూడా పదహారు వన్నెల దివ్యసువర్ణమగును.

రసగుటికలు సిద్ధించుటకు మంత్రము

బంగారము చేసే యోగము

మూలమంత్రము : ఓం హ్రీం శ్రీం క్లీం హౌం అమృతేశ్వర భైరవాయ హుం హౌం క్లీం శ్రీం హ్రీం ఐం హుం ఫట్ స్వాహా హౌం శ్రీం హ్రీం ఐం.

విధానము : శ్రీ సదాశివుని ధ్యానించి పైన చెప్పిన ఐదవ అమృతేశ్వర మంత్రమును ప్రతినిత్యమూ వెయ్యినూట ఎనిమిదిసార్లు చొప్పున జపించుచూ యధాశక్తిగా భైరవునకు నైవేద్యము పెట్టుచుండవలెను. ఇట్లు నలభై దినములు చేసిన యెడల మంత్రము సిద్ధించును.

ఫలము : ఈ అమృతేశ్వర భైరవ మంత్రము సర్వ సిద్ధులను ప్రసాదించును. మరియూ యీ మంత్రము అతిగోప్యముగా పెట్టి యగును. ఈ మంత్రముచేత వెయ్యినూట ఎనిమిదిసార్లు అభిమంత్రించబడిన పాదరసము ఘుటికయగును. ఈ ఘుటికలు నోటి యందు ధరించినయెడల వీర్య స్తంభన స్త్రీ ద్రావణము, స్త్రీ వశ్యము కలుగ జేయును. మరియూ ఈ రస ఘుటికనే పుటము వేసి భస్మమొనరించి రాగి కరిగించిన బంగారమున్నూ, తగరము కరిగించిన వెండియున్నూ తయారగుచుండును.

రససిద్ధిప్రద శ్రీ భైరవ మంత్రము

బంగారము చేసే యోగము

మూలమంత్రము : "ఐం హ్రీం శ్రీం క్లీం హౌః శ్రీ భైరవః"

విధానము : ఈ మంత్రమును ప్రతినిత్యము వెయ్యి నూట ఎనిమిదిసార్లుగాని, యధాశక్తిగాని జపించుచు ఒక లక్ష జపము పూర్తి చేసినయెడల సిద్ధించును. శ్రీ సదాశివుని ధ్యానించి యధాశక్తిగా నైవేద్యము పెట్టుచుండవలయును.

ఫలము : ఈ మంత్రముచే పదివేలనూట ఎనిమిదిసార్లు అభిమంత్రించబడిన పాదరసము బద్ధమై ఘుటిక యగును. ఘుటికను కంఠమునందు ధరించిన యెడల సర్వ వ్యాధులు హరించి ఆరోగ్యము కలుగును. యీ ఘుటిక శరీరముపై నున్నంతవరకు భూత, ప్రేత పిశాచాదులు దరిచేరకుండును. ఈఘుటికనే భస్మమొనరించి రాగి కరిగించి వేసినయెడల బంగారమగును. తగరమునుకరిగించి వేసిన యెడల వెండిగాను మారుచుండును. ఇందుకు సందేహములేదు.

వివిధ శ్రీ కృష్ణ మంత్రములు

దశావతారములలో అత్యద్భుతమైన లీలలతో కూడి యుండి అడుగిడుటకే గాక ప్రపంచ ప్రజల కందరకు భారతీయ సనాతన ధర్మవిశిష్టతను సుబోధక మొనర్చుటకై అర్జునుని నిమిత్తముగా చేసుకొని శ్రీ మద్భగవద్గీతను మానవాళికి ప్రసాదించిన శ్రీ కృష్ణునిపేరును వినని వారుండరు. ఇది అత్యద్భుతమైన చిత్ర విచిత్రములతో కూడియున్న అవతారము. ఆయన జీవిత చర్యలు లక్షణము, లోకకళ్యాణము, సరసభరితము, పరిపూర్ణ వికాస సంతతమునై యున్నవి. మానవ జీవితవికాసమునకు దోహద మొనర్చు తలంపుతో అతడు సంస్కరించుటకు పూనుకొనని జీవిత రంగము ఏదీ వుండదు. వుండబోదు. అని నిర్ద్వంద్వముగా చెప్పవచ్చు. అట్టి శ్రీకృష్ణభగవానుని ఆరాధించి జీవితమును సర్వతోముఖముగ వికాసవంత మొనర్చుకొన సగల సౌభాగ్యము చేకూర్చెడి వివిధ శ్రీకృష్ణమంత్రములను ఈ దిగువను వివరించు చున్నాము. ఇవి అన్నియూ మహాప్రసిద్ధమైన మంత్రములగుటే గాక సాధకుల కోర్కెలను నెరవేర్చునట్టివై యున్నవి. ఈ మంత్రములలో దేనినీ 'క్షుద్రది – గొప్పది'. అని తలంచరాదు. వీటిలో ఏ ఒక్క మంత్రమునైన తమ యిష్టమువారము జపించవచ్చును. తమ యిష్టమువచ్చిన మంత్రమును ఒక లక్షజపము చేసినచో మంత్రసిద్ధియగును. ఇచ్చుటగల మంత్రము లకు అన్నింటికీ సంకల్పము, అంగన్యాసము కరన్యాసాదులు ఒకేరీతిగా చేసుకొనవలెను.

సంకల్పము : ఓం అస్యశ్రీ శ్రీకృష్ణమంత్రస్య । నారద ఋషిః । గాయత్రీ ఛంద ః । శ్రీ కృష్ణః దేవతా ః చతుర్విధ పురుషార్థ సిద్ధయే జపే వినియోగః ।

అంగన్యాసము : ఓం నారద ఋషయేనమః శిరసి । గాయత్రీ ఛందసే నమః హృది । ఓం శ్రీ కృష్ణ దేవతాయైనమః సర్వాంగే ।

కరన్యాసము : ఓం క్లాం అంగుష్ఠాభ్యాం నమః । ఓం క్లీం తర్జనీ భ్యాం స్వాహా ఓం క్లూం మధ్యమాభ్యాం వషట్ - ఓం క్లైం అనామి కాభ్యాం హుం ఓం క్లౌం కనిష్ఠి కాభ్యాం వౌషట్ ఓం క్లః కరతల కరపృష్ఠాభ్యాం ఫట్

హృదయాది న్యాసము : ఓం క్లాం హృదయాయనమః । ఓం క్లీం శిరసే స్వాహా । ఓం క్లూం శిఖాయైవషట్ । ఓం క్లైం కవచాయహుం ఓం క్లౌం నేత్రత్రయాయ వౌషట్ । ఓం క్లః అస్త్రాయ ఫట్ ।

మంత్రములు : 1) "ఓం కృః" 2) "ఓం కృష్ణ" 3) "ఓం క్లీం కృష్ణ" 4) "ఓం క్లీం కృష్ణాయ", 5) "ఓం కృష్ణాయనమః" 6) "ఓం క్లీం కృష్ణాయ క్లీం", 7) "ఓం గోపాలాయ స్వాహా". 8) "ఓం క్లీం కృష్ణాయ స్వాహా" 9) "ఓం క్లీం కృష్ణాయ నమః", 10) "ఓం కృష్ణాయ గోవిందాయ", 11) "ఓం శ్రీం హ్రీం క్లీం కృష్ణాయ" 12) "ఓం క్లీం కృష్ణాయ గోవిందాయ", 13) "ఓం దధి భక్షణాయ స్వాహా" 14) "ఓం సుప్రసన్నాత్మనే నమః" 15) "ఓం క్లీం కృష్ణాయ గోవిందాయ క్లీం" 16) "ఓం క్లీం గ్లౌం శ్యామలాంగాయనమః" 17) "ఓం బాల వపుషే కృష్ణాయ స్వాహా", 18) "ఓం బాల వపుషేక్లీం కృష్ణాయ స్వాహా" 19) "ఓం గోకుల నాథాయనమః" 20) "ఓం గోపీ జనవల్లభాయ స్వాహా", 21) "హ్రీం శ్రీం క్లీం గోపీ జనవల్ల భాయ స్వాహా", 22) "శ్రీం హ్రీం క్లీం గోపీ జనవల్లభాయ స్వాహా", 23) "క్లీం హ్రీం శ్రీం గోపీ జనవల్ల భాయ స్వాహా 24) "ఓం నమోభగవతే శ్రీ గోవిందాయ" 25) "ఓం శ్రీం హ్రీం క్లీం గోపీజన వల్లభాయ స్వాహా క్లీం హ్రీం శ్రీం", 26) "ఓం శ్రీం హ్రీం క్లీం కృష్ణాయ గోవిందాయ స్వాహా", 27) "ఓం శ్రీం హ్రీం క్లీం కృష్ణాయ గోవిందాయ గోపీజన వల్లభాయ స్వాహా".

Scanned with OKEN Scanner

అష్టాదశాక్షర మంత్రము

సంకల్పము : అస్యశ్రీ శ్రీకృష్ణ మంత్రస్య । నారద ఋషిః । గాయత్రీ ఛందః । శ్రీ కృష్ణః దేవతా । క్లీం బీజం । స్వాహా శక్తిః । చతుర్విధ పురుషార్థ సిద్ధ్యర్థే జపే వినియోగః

అంగన్యాసము : ఓం నారద ఋషయేనమః శిరసి । ఓం గాయత్రీ ఛందసే నమః ముఖే । శ్రీ కృష్ణదేవతాయై నమః హృది ఓం క్లీం ఓం బీజాయనమః గుహ్యే । ఓం స్వాహా శక్తయే నమః పాదయోః । వినియోగాయనమః సర్వాంగే ।

ఓం క్లీం అంగుష్ఠాభ్యాంనమః । ఓం కృష్ణాయ తర్జనీ భ్యాం నమః ఓం గోవిందాయ మధ్యమాభ్యాంనమః । ఓం గోపీజన అనామికాభ్యాంనమః । ఓం వల్లభాయ కనిష్ఠికా భ్యాంనమః । ఓం స్వాహా కరతల కరపృష్ఠాభ్యాంనమః ।

ఓం క్లీం హృదయాయనమః । ఓం కృష్ణాయ శిరసేస్వాహా ఓం గోవిందాయ శిఖాయైవషట్ । ఓం గోపీజన కవచాయ హుం ఓం వల్లభాయ నేత్రత్రయాయ వౌషట్ । ఓం స్వాహా అస్త్రాయఫట్ ।

మంత్రము : "ఓం క్లీం కృష్ణాయ గోవిందాయ । గోపీజనవల్లభాయ స్వాహా" ।

విధానము : ఈ మంత్రమును 1) విద్య లేదా జ్ఞాన ప్రాప్తికి గాను 11 లక్షలు. 2) విపత్తుల నుండి రక్షణ పొందుటకుగాను 1 లక్ష. 3) ఆగిపోయిన పని పూర్తిఅగుటకుగాను 1 లక్ష 4) సంగీత కళా నైపుణ్యము లభించుటకుగాను 1 లక్ష 5) విద్వత్సమాజములో ఆదరము పొందుటకుగాను 1 లక్ష 6) జ్వరము అపస్మారకము మొదలుగాగల వ్యాధుల నివారణకుగాను 1 లక్ష. 7) శత్రువుని ఓడించుట లేదా కోర్టు వ్యవహారములలో విజయము లభించుటకు గాను 1లక్ష 8) ధనసంపదలు లభించుటకుగాను 1 లక్ష 9) అవివాహిత కన్యకు తగిన వరునితో వివాహము జరుగుటకు గాను 2 లక్షలు 10) మేధా శక్తి, కవిత్వము చెప్పగల శక్తి లభించుటకు గాను 1లక్ష 50వేలు 11) ఆధ్యాత్మిక విద్య లేదా తత్వజ్ఞానము లభించుటకుగాను 11 లక్షలు 12) అఖండ ఐశ్వర్యము, యశస్సు, పదవి లభించుటకు గాను 10 లక్షలు 13) సంతానము కలుగుటకు గాను 2 లక్షలు 14) సంసార సాగరము నుంచి మోక్షం పొందుటకు 21 లక్షలు మంత్రజపము చేయవలసియున్నది. ఇలాంటి ఏదో ఒక కోరికతో ఈమంత్రజపము చేయువారు సంకల్పములో 1 చతుర్విధ పురుషార్థ సిద్ధ్యర్థే - అని వున్న చోటున ఆ వాక్యమును తొలగించి తాము ఏ కోరికతో జపముచేయుచున్నారో ఆ కోరికను అచ్చట చేర్చవలసియున్నది.

నిష్కామ భావముతో ప్రత్యేక కోరికలు లేకుండా ఈ మంత్ర జపము చేయుచున్నచో అంతఃకరణ శుద్ధి లభించి భగవత్ప్రాప్తి కలుగును. భగవత్ప్రేమ లభించుటకై ఈ మంత్రజపమును సర్వకాల - సర్వావస్థలయందును మానసికముగ చేయుచుండవచ్చును. దీనికి పవిత్రత అపవిత్రత మొదలుగాగల దోషములు ఏవీలేవు. నడచుచూ, తిరుగుచూ, కూర్చుని, పడుకొని ఏ స్థితిలో వున్నప్పటికీ మానసికముగా జపించవచ్చును.

ద్వావింశత్యక్షర మంత్రము

సంకల్పము : అస్యశ్రీ శ్రీకృష్ణద్వావింశత్యక్షర మంత్రస్య । నారద ఋషిః । గాయత్రీ ఛందః । విద్యా దాతా గోపాలో దేవతా క్లీం బీజం । ఐం శక్తిః । విద్యా ప్రాప్త్యర్థే జపే వినియోగః

అంగన్యాసము : ఓం నారద ఋషయేనమః శిరసి । ఐం గాయత్రీ ఛందసే నమః హృది । ఓం క్లీం బీజాయనమః గుహ్యే ఓం ఐం శక్తయే నమః పాదయోః వినియోగాయనమః సర్వాంగే ।

కరన్యాసము : ఓం ఐం క్లీం కృష్ణాయ అంగుష్ఠాభ్యాం నమః । ఓం హ్రీం గోవిందాయ తర్జనీభ్యాం స్వాహా । ఓం శ్రీం గోపీజన మధ్యమాభ్యాం వషట్ । ఓం వల్లభాయ అనామికాభ్యాం హుంః ఓం స్వాహా కనిష్ఠి కాభ్యాం ఫట్ । ఓం సౌః కరతలకరపృష్ఠాభ్యాం నమః ।

హృదయాది న్యాసము : ఓం ఐం క్లీం కృష్ణాయ హృదయాయనమః ఓం హ్రీం గోవిందాయ శిరసే స్వాహా । ఓం శ్రీం గోపీజన శిఖాయై వషట్ । ఓం వల్లభాయ కవచాయ హుం । ఓం స్వాహా నేత్ర త్రయాయ వౌషట్ । ఓం సౌః అస్త్రాయ ఫట్ ।

మంత్రము : "ఓం ఐం క్లీం కృష్ణాయ హ్రీం గోవిందాయ శ్రీం గోపీజనవల్లభాయ స్వాహా సౌః

విధానము : ఈ మంత్రమును నాల్గులక్షలు జపము చేసినచో మంత్రసిద్ధియగును. ఈ మంత్రజపము చేయు వ్యక్తికి ఒక విలక్షణ మైన ప్రతిభ లభిస్తుంది. చూడకుండాను చదువకుండాను ఆ వ్యక్తి శాస్త్రములు కూడా అనర్గళముగ చెప్పగలడు.

ద్వాదశాక్షర మహామంత్రము

సంకల్పము : ఓం అస్య శ్రీ శ్రీ కృష్ణ మంత్రస్య । ప్రజాపతి ఋషిః । గాయత్రీ ఛందః । వాసుదేవో దేవతా । చతుర్విధ పురుషార్థ సిద్ధ్యర్థే । జపే వినియోగః ।

అంగన్యాసము : ఓం ప్రజాపతయే నమః శిరసి । ఓం గాయత్రీ ఛందసేనమః ముఖే ఓం వాసుదేవాయ దేవతాయైనమః హృది వినియోగాయనమః సర్వాగే ।

కరన్యాసము : ఓం అంగుష్ఠాభ్యాంనమః ఓం నమః తర్జనీభ్యాంనమః ఓం భగవతే మధ్య మాభ్యాం వషట్ । ఓం వాసుదేవాయ అనామికాభ్యాంహుం । ఓం నమో భగవతే కనిష్ఠికాభ్యాం వౌషట్ వాసుదేవాయ కరతల కరపృష్ఠాభ్యాం ఫట్ ।

హృదయాది న్యాసము : ఓం హృదయాయనమః । ఓం నమః శిరసే స్వాహా । ఓం భగవతే శిఖాయైవషట్ । ఓం వాసుదేవాయ కవచాయ హుం । ఓం నమో భగవతే వాసుదేవాయ అస్త్రాయ ఫట్ నేత్ర త్రయాయ వౌషట్ ।

మంత్రము : "ఓం నమో భగవతే వాసుదేవాయ"

విధానము : ఈ మంత్రము కల్పవృక్షము లాంటిది. శ్రీకృష్ణ భక్తులు ప్రతిరోజూ యీ మంత్రమును జపించుచుందురు. ఈ మంత్రము సమస్తమనోవాంఛలను నెరవేర్చును. పన్నెండు లక్షలు జపము చేసినచో ఈ మంత్రము సిద్ధియగును.

తదితర సుప్రసిద్ధ శ్రీ కృష్ణ మంత్రములు

1. ఓం ఐం క్లీం హ్రీం శ్రీం గోపీ జనవల్లభాయ స్వాహా
(నాలుగు లక్షలు జపము చేసినచో యీ మంత్రము సిద్ధియగును.
2. ఓం నమో భగవతే నంద పుత్రాయ
ఆనంద వపుషే గోపీజనవల్లభాయ స్వాహా ।
(ఒక లక్ష జపమువల్ల సమస్త వస్తువులు లభించును)
3. "ఓం దేవకీ సుత గోవింద వాసుదేవ జగత్పతే ।
దేహి మే తనయం కృష్ణంత్వా మహంశరణం గతః"
ఈ మంత్రమును ఒక లక్ష జపముచేసినచో మంత్ర సిద్ధియగును. ఈ మంత్ర జపమువల్ల వంధ్యా స్త్రీకికూడా పుత్రసంతతి కలుగును.
4. "ఓం కృష్ణ కృష్ణ మహాకృష్ణ సర్వజ్ఞత్వం ప్రసీదమే ।
రమారమణ విద్యేశ విద్యామాశు ప్రయచ్ఛమే"
ఈ మంత్రమును తులసీమాలతో ఒక లక్ష జపము చేసినచో మంత్రసిద్ధి యగును. ఎంతటి మూర్ఖుడు కూడా యీ మంత్ర జపమువల్లమహాపండితుడు, విద్వాంసుడు కాగలడు. ఈ మంత్రజప ప్రభావమువల్లనే కాళిదాసు లోకప్రసిద్ధిగల మహాకవి కాగలిగెను.
5. "ఓం శ్రీ కృష్ణాయ పరబ్రహ్మణేనమః"
ఒక లక్ష జపము చేసినచో మంత్రసిద్ధి యగును. ఇది సమస్తమైన కోరికలను నెరవేర్చుటేగాక ముక్తిని పొసంగును.

Scanned with OKEN Scanner

6. "ఓం హ్రీం హ్రీం శ్రీం శ్రీం లక్ష్మీవాసుదేవాయ నమః"

ఈ మంత్రమును పదునాల్గు లక్షలు జపము చేసినచో మంత్రసిద్ధి యగును. ఈ మంత్ర జపమువల్ల ధనసంపాదనకు మార్గములు ఏర్పడుటయేగాక ధనప్రాప్తి కలుగును.

7. "ఓం దేవకీనందనాయ విద్మహే వాసుదేవాయ ధీమహి।
తన్నః కృష్ణః ప్రచోదయాత్"

ఇది శ్రీ కృష్ణ గాయత్రీ మంత్రము. ఈ మంత్రము చేయు వారిలో క్రియాశీలక, ఆత్మనిష్ఠ, అనాసక్తి, కర్మయోగము, సౌందర్యము, పవిత్ర్యములు ప్రవేశించును. అతనికి ఆత్మ బలము, భక్తి-జ్ఞాన-వివేకములు-దూరదృష్టులు లభించును.

వివిధ శివ మంత్రములు

సృష్టి స్థితిలయ కర్తలు బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులలో మూడవవాడగు మహేశ్వరుడే శివుడు. ఇతడు భక్త సులభుడు. అందువల్లనే అతనిని 'భోళాశంకర్' అందురు శివుడు ఐశ్వర్య ప్రదాత. శివమంత్రములను జపించి, సాధకుడు. తన కోరికలను నెరవేర్చుకొనుటేగాక, అంతమున శివసాయుజ్యమును పొందును. శివమంత్రములలో పంచాక్షరీ మంత్రము ప్రసిద్ధమైనది.

శివపంచాక్షరీ మంత్రము

సంకల్పము : అస్యశ్రీ శివపంచాక్షరీ మంత్రస్య । వామదేవ ఋషిః । పంక్తిశ్ఛందః ఈశానోదేవతా । ఓం బీజం । నమం శక్తిః । శివాయేతి కీలకం । చతుర్విధ పురుషార్థ సిద్ధ్యర్థే జపే వినియోగః.

అంగన్యాసము : ఓం వామదేవఋషయే నమః శిరసి । పంక్తిః ఛందసేనమః ముఖే । ఈశానదేవతాయై నమః హృదయే । ఓం బీజాయనమః గుహ్యే నమః శక్తయే నమః పాదయోః । శివాయేతి ఓం కీలకాయ నమః నాభౌ । వినియోగాయనమః సర్వాంగే ।

కరన్యాసము : ఓం ఓం అంగుష్ఠాభ్యాం నమః । ఓం నం తర్జనీభ్యాం నమః ఓం మం మధ్య మాభ్యాం నమః । ఓం శిం అనామికాభ్యాం నమః । ఓం వాం కనిష్ఠి కాభ్యాం నమః । ఓం యం కరతల కరపృష్ఠాభ్యాం నమః. ఏవం హృదయాదిన్యాసః

మంత్రములు : ★ "నమః శివాయ" ★ "ఓం నమః శివాయ"

విధానము : ఈ పై మంత్రములలో ఏదో ఒక మంత్రమును జపించవచ్చును. ముప్పయిమూడు లక్షలుజపము చేసినచో యీ మంత్రము సిద్ధియగును. ఈ మంత్రజపము చేయువారికి శివానుగ్రహమువల్ల ధర్మ, అర్థ, కామ, మోక్షములనెడి చతుర్విధ పురుషార్థములు సిద్ధించును.

మానవజన్మను సార్థకమునర్చి ఇహపర లోకములు రెండింటిని సుఖవంత మొనర్చును.

ఇతర మంత్రములు :

1. "హ్రౌం"

ఈ ఏకాక్షర మంత్రమును ఐదు లక్షలు జపముచేసినచో మంత్రసిద్ధియగును. అది అన్ని విధములైన సమృద్ధులను ఇచ్చును.

2. "హ్రీం ఓం నమః శివాయ హ్రీం"

ఈ మంత్రమును పదునాల్గు లక్షలు జపముచేసినచో మంత్రసిద్ధి యగును.

3. "ఓం హ్రీం హ్రౌం నమః శివాయ"

ఈ మంత్రమును ఎనిమిది లక్షలు జపము చేసినచో మంత్ర సిద్ధియగును.

4. "ఓం నమోభగవతే దక్షిణా మూర్తయే"
• మహ్యం మేధాం ప్రజ్ఞాం ప్రయచ్ఛ స్వాహా"

ఈ మంత్రమును ఒక లక్షజపము చేసినచో మంత్రసిద్ధియగును. ఈ మంత్రజపము చేయునప్పుడు బ్రహ్మచర్యమును పాటించ వలెను. దీనివల్ల మేధాశక్తి తెలివితేటలు బుద్ధిబలములు వృద్ధియగును.

5. "రం ఓం మం యం సాం లం"

ఈ మంత్రమును ఒక లక్షజపము చేసినచో మంత్రసిద్ధియగును. దీనివల్ల సిద్ధులు లభించును.

6. "హ్రౌం హ్రీం జః"

ఈ మంత్రమును మూడు లక్షలుజపము చేసినచో మంత్రసిద్ధి యగును. ఈ మంత్ర జపము అన్ని విధములగు విష ప్రమాదములను నివారించును.

7. "ఓం నమో నీలకంఠాయ"

ఈ మంత్రమును మూడు లక్షలు జపము చేసినచో మంత్ర సిద్ధియగును. ఈ మంత్ర జపము అన్ని విధముల విషప్రమాదములను నివారించును.

8. "ఓం తత్పురుషాయ విద్మహే మహాదేవాయ
ధీమహి, తన్నో రుద్రః ప్రచోదయాత్"

ఇది శివగాయత్రీ మంత్రము. ఈ మంత్రజపమువల్ల అరిష్ట నివారణ, కళ్యాణవృద్ధి, నిశ్చయత్వము, ఆత్మపరాయణత్వములు లభించును. ఇది కళ్యాణశక్తికాని. అంతటను కళ్యాణవృద్ధిని గావించును. మంత్రసిద్ధియగును.

సీతాదేవి మంత్రము

సంకల్పము : అస్య శ్రీ సీతామంత్రస్య వాల్మీకి ఋషిః । గాయత్రీ ఛందః । సీతాదేవతా । శ్రీం బీజం । శ్రీం శక్తిః । సకల కామనా సిద్ధ్యర్థం జపే వినియోగః

అంగన్యాసము : ఓం వాల్మీకి ఋషయే నమః శిరసి - ఓం గాయత్రీ ఛందసే నమః ముఖే - సీతాదేవతాయైనమః హృది - ఓం శ్రీం బీజాయ నమః గుహ్యే - ఓం శ్రీం శక్తయే నమః పాదయోః వినియోగాయ నమః సర్వాంగే ।

కరన్యాసము : ఓం శ్రాం అంగుష్ఠాభ్యాం నమః ఓం శ్రీం తర్జనీభ్యాం నమః ఓం శ్రూం మధ్య మాభ్యాం నమః । ఓం శ్రైం అనామికాభ్యాం నమః ఓం శ్రౌం కనిష్ఠి కాభ్యాం నమః । ఓం శ్రః కరతలకరపృష్ఠాభ్యాం నమః - ఏవం హృదయాది న్యాసః

మంత్రము : "శ్రీం సీతాయై స్వాహా"

విధానము : ఈ మంత్రమును ఆరు లక్షలు జపము చేసినచో మంత్రసిద్ధియగును. శ్రీ సీతాఉపాసన (శ్రీ సీతా మంత్రజపము) వల్ల లౌకిక పారలౌకిక సుఖశాంతులు లభించును. సాధకుడు సంతానము, సిరిసంపదలనుండి మోక్షమువరకు గల సర్వ సంపదలు పొందుటకు అధికారి కాగలడు. భక్తి శ్రద్ధలలో చేసినవారు పై ఫలితములను తప్పక పొందెదరు.

శక్తిరూపిణి రాధామంత్రము

శ్రీకృష్ణునకుగల శక్తులలో ఆహ్లాదినీశక్తి అన్నింటికంటె ప్రధానమైనది. ఆ ఆహ్లాదినీ శక్తినే 'రాధ'యని పిలిచెదరు. సమస్త గోపికలు, శ్రీకృష్ణుని అష్టభార్యలు, లక్ష్మీదేవి - రాధాదేవి శరీరము-నుండి ఆవిర్భవించిరి.

రాధ శ్రీకృష్ణుని సర్వేశ్వరియైయున్నది. ఆమె శ్రీకృష్ణునకు ప్రాణములకంటే అధికముగా ప్రియమైనది. నాలుగు వేదములు ఏకాంత భావములో ఆమెను స్తుతించుచున్నవి. బ్రహ్మజ్ఞానులగు ఋషులు మాత్రమే ఆమెను గురించి తెలిసికొనగలరు. రాధాదేవిని నిర్లక్ష్యమొనర్చి శ్రీకృష్ణ భగవానుని ఆరాధించగోరువారు అత్యంత మూర్ఖులు. రాధాదేవి అనుగ్రహముపొందిన వ్యక్తికి వెంటనే పరంధామ ప్రాప్తికలుగును. అని వేదములు ఆ మంత్రమును గురించి ప్రశంసించు చున్నవి.

రాధా ఉపాసనా, రాధామంత్ర జపమువల్ల సాధకుని జీవితము మాధురీ శక్తిలో నిండియుండును. తత్ఫలితముగా అతని జీవితము ప్రేమమయమగును. ప్రేమయే దైవము, దైవమే ప్రేమ. అతడు లోకమునకు, లోకము అతనికి ప్రేమ పాత్రముగును. అతనికి రాధాలోక ప్రాప్తి లభించి, నిత్యానందానుభూతిని పొందును. ఈ దిగువను గల రాధా మంత్రములలో ఏదైన [illegible]

జపించవచ్చును. జపము ప్రారంభించుటకు ముందు ప్రతిరోజూ ఈ దిగువను గల రాధాస్తుతి ఒకమారు చదివి, ఆటు తరువాత రాధా మంత్రమును రోజుకు 1008 పర్యాయములు గాని, 108 పర్యాయములు గాని జపము చేయుచుండవలెను.

"రాధారాసేశ్వరీ రమ్యా రమా చపరమాత్మనః
రాసోదయా కృష్ణ కాంతా కృష్ణ వక్షస్థలే స్థితా ।
కృష్ణ ప్రాణాధి దేవీ చ మహావిష్ణో ప్రసూరపి
సర్వాద్యా విష్ణుమాయా చ సత్యా నిత్యా సనాతనీ
బ్రహ్మస్వరూపా పరమా నిర్లిప్తా నిర్గుణాపరా
బృందా బృందావనే సా చ విరజా తటవాసినీ ।
గోలోక వాసినీ గోపీ గోపీశా గోపమాతృకా
సానందా పరమానందానందనందన కామినీ ।
వృష భానుసుతా శాంతా కాంతా పూర్ణతయాంచన
కామ్యా కలావతీ కన్యాతీర్థపూతా సతీశుభా" !

మంత్రములు : 1) "శ్రీ రాధాయై స్వాహా". 2) "హ్రీం శ్రీ రాధాయై స్వాహా". 3) ఓం హ్రీం శ్రీం రాధికాయైనమః". 4) "రాం జం లం యం స్వాహా". 5) "ఓం హ్రీం రాధికాయైచ విద్మహే గాంధర్వికాయై ధీమహి । తన్నో రాధా ప్రచోదయాత్ ।

వివిధ సరస్వతీ మంత్రములు

జీవితమును ప్రయోజనవంతముగా చేసుకొనుటయే గాక, జీవితావసరములలో విద్య ఒకటి. ఇతర సంపదలు తరిగి పోవచ్చును. ఇండ్లు ఎత్తుకొనిపోవచ్చును. ప్రభుత్వ విధానములవల్ల నశించ వచ్చును. మరి యితర కారణములవల్ల బాధలను చేవచ్చును, అట్టి ప్రమాదములు ఏవీ లేకుండా మానవులకు సర్వకాల సర్వావస్థల యందును సత్ఫలితములను యివ్వగలిగినది విద్య ఒక్కటియే విద్యకు అధిష్ఠాత్రి సరస్వతీదేవి సరస్వతీ ఉపాసనవల్ల బుద్ధి కుశలత లభిస్తుంది. చదివిన విషయము జ్ఞాపకముంటుంది. బుద్ధి సూక్ష్మత లభిస్తుంది. పరీక్షలలో విజయము పొందుటకు కావలసిన తెలివితేటలు, సమయోచిత బుద్ధి లభిస్తుంది. గొప్ప విద్యావంతులు కాదలచిన వారు ఈ దిగువ మంత్రము లలో ఏదో ఒక మంత్రమును నియమ పూర్వకముగ జపించుచున్నచో విద్యాభ్యాస సఫలతను పొందగలరు.

వాగీశ్వరీ మంత్రము

సంకల్పము : అస్య శ్రీవాగీశ్వరీ మంత్రస్య । కణ్వఋషిః । విరాట్ ఛందః । వాగీశ్వరీ దేవతా । తత్ర్ప సాద సిద్ధ్యర్థే జపే వినియోగః ।

అంగన్యాసము : ఓం కణ్వఋషయేనమః శిరసి ఓం విరాట్ ఛందసే నమోముఖే ఓం వాగీశ్వరీ దేవతాయై నమో హృదయే ఓం వినియోగాయ నమః సర్వాంగే ।

కరన్యాసము : ఓం ఐం క్లీం అంగుష్ఠాభ్యాం నమః । ఓం సౌః తర్జనీభ్యాం నమః । ఓం వద వద మధ్య మాభ్యాం నమః । ఓం వాగ్వాదిని అనామికాభ్యాం నమః ఓం స్వాహా కనిష్ఠికాభ్యాం నమః ఏవం హృదయాదిన్యాసః

మంత్రము : "ఐం క్లీం సౌః వద వద వాగ్వాదిన్యై స్వాహా"

విధానము : ఈ మంత్రమును ఒక లక్ష యిరవై ఐదు వేలు జపము చేసినచో మంత్రసిద్ధి యగును.

ఇతర మంత్రములు :★ "వద వద వాగ్వాదిని స్వాహా" ★ "ఓం హ్రీం ఐం హ్రీం ఓం సరస్వత్యై నమః" ★ "ఐం నమః భగవతి వద వద వాగ్దేవిస్వాహా" ★ "ఐం వీం హంసస్వతే అమృత స్రవః స్వాహా" ★ "ఐం యం స్వాం" ★ "వద వద వాగ్వాదినీ వల్లభా" ★ శ్రీం హ్రీం సరస్వత్యై నమః ★ "ఓం హ్రీం వేద మాతృభ్యా స్వాహా" ★ "ఓం ఐం నమః" ★ "ఓం ఐం ఓం" ★ "ఓం ఐం క్లీం సౌః" ★ "ఓం ఐం హాం ఐం హాం వదవద స్వాహా"

విధానము : ఈ మంత్రములలో ఏ మంత్రమునైన ఒక లక్ష యిరవై ఐదు వేలు జపము చేసినచో మంత్రసిద్ధి యగును

1. ధనప్రాప్తికి మంత్రము

మూలమంత్రము : "ఓం శ్రీం శ్రియై స్వాహా"

విధానము : ఈ మంత్రమును ప్రతిరోజూ వెయ్యి ఎనిమిదిసార్లు సార్లు చొప్పున నలభై రోజులు జపించిన సిద్ధించును. అక్కడ నుండి ప్రతిరోజూ రోజుకి నూట ఎనిమిది సార్లు చొప్పున జపించుచుండిన ఐశ్వర్యవృద్ధి కలుగును. కుబేరుని యంతవాడగును.

2. ధనప్రాప్తికి మంత్రము

మూలమంత్రము : "ఓం శ్రీంక్లీం హ్రీం ఉత్తిష్ఠ శ్రీ కరిస్వాహా".

విధానము : ఈ మంత్రమును ప్రతిరోజూ వెయ్యి ఎనిమిదిసార్లు చొప్పున పదకొండు రోజులు జపించిన యెడల సిద్ధించును. తరువాత ప్రతిరోజూ నూట ఎనిమిదిసార్లు జపించుకొనుచు ఉన్న యెడల ధనవృద్ధి ఐశ్వర్యప్రాప్తి సర్వశుభములు కలుగును

3. ధనప్రాప్తికి మంత్రము

మూలమంత్రము : "ఓం వసుధాత్ర్యై స్వాహా".

విధానము : నేలమీద గంధముతో అలికి దానిమీద కూర్చుని అర్ధరాత్రివేళ పై మంత్రమును రోజుకు వెయ్యి ఎనిమిదిసార్లు చొప్పున నలభై రోజులు జపించిన యెడల సాధకునికి అధికమైన ధనలాభము కలిగి ధనవంతుడగును.

ఈ మంత్రమును విడిచి పెట్టకుండా రోజూనూట ఎనిమిదిసార్లు జపించుచుండిన యెడల ఐశ్వర్యవంతులయ్యెదరు.

దారిద్ర్య నాశన కుబేరమంత్రము

మూలమంత్రము : "శ్రీం ఓం హ్రీం శ్రీం క్లీం శ్రీం క్లీం విత్తేశ్వరాయ నమః".

విధానము : ఈ మంత్రమును ప్రతినిత్యము పదివందల ఎనిమిదిసార్లు చొప్పున జపించుచూ, యిరవై అయిదువేల జపము పూర్తి చేసిన యెడల కుబేరుడు సంతోషించి కోరినంత ధనము నిచ్చును దారిద్ర్యము నిస్సందేహముగా తొలగిపోవును.

హైమవతీశ్వరీ మంత్రము

మూలమంత్రము : "ఓం హ్రీం శ్రీం హైమవతీశ్వరీ హ్రీంస్వాహా"

విధానము : ఈ మంత్రమును ప్రతినిత్యము యథాశక్తి జపించుచూ యిరవై అయిదువేల జపము పూర్తి చేసిన యెడల హైమవతీ దేవి ప్రసాదము వలన గొప్ప ధనవంతులయ్యెదరు.

కుబేర మంత్రము

మూలమంత్రము : "ఓం యక్షాయ కుబేరాయ వైశ్రవణాయ ధనధాన్య సమృద్ధింమేహి ద్రుదాయ స్వాహా".

విధానము : ఈ మంత్రము ప్రతిరోజూ శివాలయములో కూర్చుండి వెయ్యి నూట ఎనిమిదిసార్లు చొప్పున జపించుచుండిన యెడల కుబేర ప్రసాదమువలన సాధకునకు నిత్యము ధనము లభించుచుండును. గొప్పధనవంతులుగా నుండెదరు.

శ్రీ లక్ష్మీ నృసింహ మంత్రము

మూలమంత్రము : "ఓం శ్రీం హ్రీం జయలక్ష్మీ ప్రియాయ నిత్య ప్రముదిత లక్ష్మీ శ్రితార్థ దేహాయ శ్రీం హ్రీం నమః".

విధానము : ఈ మంత్రమును ప్రతినిత్యము, వెయ్యి నూట ఎనిమిది సార్లు జపించుకొనుచుండినయెడల సర్వ మనోభీష్టములు నెరవేరును. అధికముగా ధనలాభము కల్గుచుండును ధనవంతు లయ్యెదరు.

Scanned with OKEN Scanner

వివిధములైన శ్రీ రామ మహామంత్రములు వాని ఫలితములు

శ్రీ రామ బీజం 'రాం' ఓంకారముతో ముఖ్యమైనది

ఏకాక్షర శ్రీ రామమహామంత్రము – 'రాం'

భూత భవిష్యత్ వర్తమానములలో వుండే సమస్త బ్రహ్మాండములుకూడా 'ఓం కారమే హరి హరబ్రహ్మాదులు కూడా ఓం కారమే ఓం కారమే పరమాత్మ యొక్క పేరు కనుక ఓం కారమే పరబ్రహ్మము ఈ ఓం కారజపము వలన జీవుడు పరబ్రహ్మముగు నటుల 'రాం' బీజము వలన జీవుడు రామతుల్యుడగును శ్రీరాముడే పరమేశ్వరుడు కనుక 'ఓం' కారజపము వలనయెట్టి ఫలితము కలుగునో అట్టి 'రాం' బీజజపమువలన కూడా మహాఫలములు కలుగును.

ద్వ్యక్షర రామ మహామంత్రము – 'రామః'

విధానము : పై రెండు మంత్రములలోను ఏ ఒక్క మంత్రమునైనా ప్రతినిత్యమూ యథాశక్తిగా జపించుచూ పన్నెండు లక్షల జపము పూర్తి చేసిన యెడల సిద్ధించును.

ఫలితము : ఈ మంత్రజపము వలన సాధకుని యొక్క సర్వమనోభీష్టములు నిష్కంటకముగా నెరవేరును.

త్ర్యక్షర రామ మహామంత్రములు

మూలమంత్రములు : *(1) ఓం రామః (2) హ్రీం రామః (3) శ్రీం రామః (4) క్లీం రామః (5) వం రామః 6) రాం రామః.*

విధానము : పై మంత్రములలో ఏ ఒక్క దానినైనను ప్రతినిత్యమూ యథాశక్తిగా జపించుచూ పన్నెండు లక్షల జపము పూర్తిచేసిన యెడల మంత్రము సిద్ధించును.

ఫలితములు : ఈ రామత్ర్యక్షర మంత్ర సిద్ధి వలన ఆరోగ్యము, ధనము, విద్యలు లభించును. శత్రువులపై జయముకలిగి సాధకుడు సర్వదా సుఖముతో ఓలలాడుచుండును.



శ్రీ హనుమత్ సహిత
శ్రీ సీతా రామ లక్ష్మణ
భరత శత్రుఘ్నులు

చతురక్షర రామ మహామంత్రములు

మూలమంత్రములు :

(1) "రామచంద్రః" (2) "రామభద్రః"

విధానము : పై రెండు మంత్రములలో ఏ ఒక్కదానినైనను ప్రతినిత్యము యథాశక్తిగా జపించుచూ పన్నెండు లక్షలు జపము పూర్తి చేసిన యెడల మంత్రము సిద్ధించును.

ఫలితము : ఈ చతురక్షర మంత్రసిద్ధి వలన సాధకుని సర్వమనోభీష్టములు నెరవేరి జీవితము భద్రముగా నడచుచుండును.

పంచాక్షర రామ మహామంత్రము

మూలమంత్రము : "రామాయ నమః"

విధానము : ఈ మంత్రమును ప్రతినిత్యమూ యథా శక్తిగా జపించుచూ అయిదు లక్షల జపము పూర్తి చేసిన యెడల మంత్రము సిద్ధించును.

ఫలితము : ఈ రామ పంచాక్షర మంత్రసిద్ధి వలన శత్రువులపై విజయము లభించును. మరియూ ఆరోగ్య భాగ్యములు చేకూరును.

షడక్షర రామ మహామంత్రము

(1) రాం రామాయనమః
(2) క్లీం రామాయ నమః
(3) హ్రీం రామాయనమః
(4) వం రామాయ నమః
(5) శ్రీం రామాయనమః
(6) ఓం రామాయ నమః

విధానము : పై షడక్షర మంత్రములలో ఏ ఒక్క దానినైనను ప్రతినిత్యమూ యథాశక్తిగా జపించుచూ ఆరు లక్షలు జపము పూర్తి చేసిన

Scanned with OKEN Scanner

యెడల మంత్రము సిద్ధించును.

ఫలితము : ఈ రామషడక్షర మంత్ర సిద్ధి వలన ధర్మార్థ కామ మోక్షములనెడి చతుర్విధ పురుషార్థములును నిస్సందేహముగా కలుగుచుండును. మరియూ సాధకునకు మనశ్శాంతియు సర్వమనోభీష్ట సిద్ధియూ లభించుచుండును.

సప్తాక్షర రామ మహామంత్రములు

మూలమంత్రము : (1) రామ చంద్రాయ నమః (2) రామ భద్రాయ నమః

విధానము : పై రెండు మంత్రములలోను, ఏ ఒక్క దానినైనను, ప్రతినిత్యము యథాశక్తిగా జపించుచూ, ఏడు లక్షల జపము పూర్తి చేసిన యెడల మంత్రము సిద్ధించును.

ఫలితము : ఈ రామ సప్తాక్షర మంత్రసిద్ధి వలన సాధకుల సర్వమనోభీష్టములు సంపూర్ణముగా సిద్ధించుచుండును.

అష్టాక్షర రామ మహామంత్రము

మూలమంత్రము : "ఓం రామాయ హుం ఫట్ స్వాహా"

విధానము : పై మంత్రమును ప్రతి నిత్యమూ యథా శక్తిగా జపించుచూ, ఎనిమిది లక్షలు జపము పూర్తి చేసిన యెడల మంత్రము సిద్ధించును.

ఫలితము : పైన పేర్కొనబడిన రామాష్టాక్షర మంత్ర సిద్ధి వలన, సాధకునకు అణిమాది అష్టసిద్ధులున్నూ లభించు చుండును.

శివోరామ మంత్రములు

మూలమంత్రములు : (1) ఓం శ్రీం శ్రీం రామాయ నమః (2) ఓం హ్రీం నమో రామాయ హ్రీం (3) గ్లాం హ్రీం నమో రామాయ హ్రీం.

విధానము : పైన పేర్కొనబడిన మూడు మంత్రములలోను ఏ ఒక్కదానినైనను, ప్రతినిత్యము యథాశక్తిగా జపించుచూ, ఎనిమిది లక్షలు జపము పూర్తి చేసిన యెడల మంత్రము సిద్ధించును.

ఫలితము : పైన పేర్కొనబడిన శివోరామ మంత్రసిద్ధి వలన, సాధకునకు, భూమిలోనున్న నిధులు స్వయముగానే వచ్చి చేరును. మరియు మహిమాన్వితములైన దేవతాసిద్ధులు కూడా లభించును.

శరణాగతి రామ మహామంత్రము

మూలమంత్రము : "శ్రీరామః శరణం మమ"

విధానము : పై మంత్రమును ప్రతి నిత్యము యథాశక్తిగా జపించుచూ, ఎనిమిది లక్షల జపము పూర్తి చేసిన యెడల మంత్రము సిద్ధించును.

ఫలితము : ఈ మంత్రము అన్ని మంత్రములలోను అత్యుత్తమమైనది. బహుప్రయాసపడి సాధించిననూ, స్వల్ప ఫలములనే యిచ్చే యితర మంత్ర జపములతో బాధపడ నేల? ఈ మంత్ర సిద్ధి వలన సాధకుడు సకల దోషరహితుడై, దేవతా తుల్యుడై, తలచిన పనులన్నియూ నెరవేరుచూ, ఐహికాముష్మిక సుఖముల నందును.

నవాక్షర రామ మహామంత్రములు

(1) 'ఓం రామ భద్రాయ నమః ఓం'

(2) 'ఓం రామ చంద్రాయ నమః ఓం'

విధానము : పై పేర్కొనబడిన రెండు మంత్రములలోను ఏ ఒక్క మంత్రమునైనను, ప్రతి నిత్యము యథాశక్తిగా జపించుచూ తొమ్మిది లక్షలు జపము పూర్తి చేసిన యెడల మంత్రము సిద్ధించును.

ఫలితములు : ఈ రామనవాక్షర మంత్రసిద్ధి వలన సాధకునకు ధర్మార్థ కామ మోక్షములు క్రమముగా లభించును మరియు ఆరోగ్య భాగ్యములతో జీవితము క్షేమముగా నడచుచుండును.

దశాక్షర రామ మహామంత్రములు

మూలమంత్రములు : (1) 'జానకీ వల్లభాయ హుం స్వాహా'

(2) 'రామాయ ధనుష్పాణయే స్వాహా'

విధానము : పైన పేర్కొనబడిన రెండు మంత్రముల లోను, ఏ ఒక్క దానినైనా; ప్రతినిత్యము యథాశక్తిగా జపించుచూ, పదిలక్షల జపము పూర్తి చేసిన యెడల మంత్రము సిద్ధించును.

ఫలితము : పై దశాక్షర మంత్రసిద్ధి వలన, సకల జనవశ్యము, శత్రునిగ్రహము, కుటుంబాభివృద్ధి కలుగుచుండును.

ఏకాదశాక్షర రామ మహా మంత్రములు

మూలమంత్రములు : (1) ఓం రామాయ ధనుష్పాణయే స్వాహా (2) హ్రీం రామాయ ధనుష్పాణయే స్వాహా (3) శ్రీం రామాయ ధనుష్పాణయే స్వాహా (4) క్లీం రామాయ ధనుష్పాణయే స్వాహా (5) ఐం రామాయ ధనుష్పాణయే స్వాహా (7) రాం రామాయ ధనుష్పాణయే స్వాహా.

విధానము : పైన పేర్కొనబడిన ఆరు మంత్రములలోను ఏ ఒక్క మంత్రమునైననూ, ప్రతి నిత్యము యథాశక్తిగా జపించుచూ, పదకొండు లక్షల జపము పూర్తి చేసిన యెడల మంత్రము సిద్ధించును.

ఫలితము : ఈ మంత్రసిద్ధి వలన, సాధకుడు, రుద్రతుల్యుడై సకల శత్రువులను జయించి సదాసుఖములు అనుభవించుచుండును. మరియు సకల జనవశ్యాకర్షణ కలిగి శాశ్వతమైన పేరు ప్రతిష్ఠలను పొందుచుండును.

ద్వాదశాక్షర రామ మహామంత్రములు

మూలమంత్రములు : (1) "ఓం హ్రీం భరతాగ్రజ రామ క్లీం స్వాహా" (2) ఓం నమో భగవతే రామ చంద్రాయ (3) ఓం నమో భగవతే రామ భద్రాయ.

విధానము : పైన పేర్కొనబడిన మంత్రములలో ఏ ఒక్క మంత్రమునైనా ప్రతినిత్యము యథాశక్తిగా జపించుచూ పన్నెండు లక్షల జపము పూర్తి చేసిన యెడల మంత్రము సిద్ధించును.

ఫలితము : ఈ ద్వాదశాక్షర మంత్రసిద్ధి వలన సాధకునకు సర్వజన వశ్యాకర్షణము, సకల భోగభాగ్య లాభములు కలుగు చుండును.

త్రయోదశాక్షర శ్రీరామ మంత్రము

మూలమంత్రము : "శ్రీరామ జయ రామ జయ జయ రామ".

విధానము : ఈ మంత్రమును ప్రతినిత్యము యథాశక్తిగా జపించుచూ పదమూడు లక్షలు జపము పూర్తి చేసిన యెడల మంత్రము సిద్ధించును.

ఫలితము : ఈ మంత్రసిద్ధి వలన సాధకుని సర్వమనోభీష్టములు సంపూర్ణముగా నెరవేరుచుండును.

Scanned with OKEN Scanner

చతుర్దశాక్షర శ్రీరామ మంత్రము

మూలమంత్రము : "ఓం శ్రీరామ జయరామ జయ జయ రామ".

విధానము : పై మంత్రమును ప్రతినిత్యము యధాశక్తిగా జపించుచూ, పద్నాలుగు లక్షల జపము పూర్తిచేసిన యెడల మంత్రము సిద్ధించును.

ఫలితము : ఈ చతుర్దశాక్షర మంత్రసిద్ధి వలన ధర్మార్ధ కామ మోక్షము కలుగును.

పంచదశాక్షర శ్రీరామ మంత్రము

మూలమంత్రము : "ఓం శ్రీరామ జయరామ జయ జయ రామ ఓం".

విధానము : ఈ మంత్రమును ప్రతినిత్యము యధాశక్తిగా జపించుచూ పదిహేను లక్షల జపము పూర్తిచేసిన యెడల మంత్రము సిద్ధించును.

ఫలితము : ఈ మంత్ర సిద్ధి అమోఘమైనది. దీని మహిమ వర్ణనాతీతము. ఈ మంత్రము కల్పవృక్షమువలె సాధకునకు కోరిన కోర్కెలన్నియూ తీర్చుచుండును.

షోడశాక్షర శ్రీరామ మంత్రము

మూలమంత్రము : "నమః సీతా పతయే రామాయ హన హన హుంఫట్".

విధానము : ఈ మంత్రమును ప్రతినిత్యము యధాశక్తిగా జపించుచూ పదహారు లక్షల జపము పూర్తిచేసిన యెడల మంత్రము సిద్ధించును.

ఫలితము : ఈ మంత్రసిద్ధి వలన సకల శత్రువులు పారిపోయెదరు. సకల దౌర్భాగ్యములు తొలగిపోయి సౌభాగ్యాభివృద్ధి కలుగును. మరియు కుటుంబ సౌఖ్యము ఆయురారోగ్యములు కలుగుచుండును.

సప్త దశాక్షర శ్రీరామ మంత్రము

మూలమంత్రము : "ఓం నమః సీతాపతయే రామాయ హన హన హుం ఫట్"

విధానము : ఈ మంత్రమును ప్రతినిత్యము యధాశక్తిగా జపించుచూ పదిహేడు లక్షల జపము పూర్తిచేసిన యెడల మంత్రము సిద్ధించును.

ఫలితములు : ఈ మంత్రసిద్ధి వలన ఐహికాముష్మిక సౌఖ్యము ఆధ్యాత్మిక జ్ఞానము. సుఖసంతోషములు లభించుచుండును.

18,19,20,21,22,23 అక్షరములు గల శ్రీరామ మహా మంత్రములు

18 అక్షరముల శ్రీరామ మంత్రము

"ఓం నమో భగవతే రామాయ మహాపురుషాయ నమః"

19 అక్షరముల శ్రీరామ మంత్రము

"క్లీం ఓం నమో భగవతే రామాయ మహాపురుషాయ నమః"

20 అక్షరముల శ్రీరామ మంత్రము

"ఓం నమో భగవతే రామాయ సర్వ సౌభాగ్యం దేహిమే స్వాహా"

21 అక్షరముల శ్రీరామ మంత్రము

"ఓం నమో భగవతే రామాయ సకలాపన్నివారణాయ స్వాహా"

22 అక్షరముల శ్రీరామ మంత్రము

"ఓం శ్రీరాం దాశరథాయ సీతావల్లభాయ సర్వాభీష్టదాయ నమః"

23 అక్షరముల శ్రీరామ మంత్రము

"ఓం నమో భగవతే వీర రామాయ సకల శత్రూన్ హన హన స్వాహా"

పైన పేర్కొనబడిన ఆరు మంత్రములలోను, ఏ ఒక్క మంత్రమును జపించుటకు ప్రారంభించినను, దానిని ప్రతి నిత్యము యధాశక్తిగా జపించుచూ ఆ మంత్రములో ఎన్ని అక్షరము లున్నవో, అన్ని లక్షలు జపము చేసిన యెడల ఆ మంత్రము సిద్ధించును.

ఫలితము : పైన పేర్కొనబడిన ఆరు మంత్రములలోను ఏ ఒక్క మంత్రమును సిద్ధి చేసుకున్ననూ సాధకునకు, మహామహిమలు కలుగును. సౌభాగ్యము వృద్ధిచెందును. సకల ఆపదలు తొలగిపోవును సర్వాభీష్టములు నెరవేరుచుండును.

24,25,26,27,28,29,30,31 అక్షరముల శ్రీరామ మహా మంత్రములు

24 అక్షరముల శ్రీరామ మహా మంత్రము

"ఓం నమో భగవతే శ్రీరామాయ తారక బ్రహ్మణే మాం తారయ నమః ఓం".

ఫలితము : ఈ మంత్రసిద్ధి వలన సకల కష్టములు తొలగిపోయి శ్రీరామ దర్శనము లభించును.

25 అక్షరముల శ్రీరామ మహా మంత్రము

"క్లీం ఓం నమో భగవతే రామచంద్రాయ సకల జనవశ్య కరాయ స్వాహా".

ఫలితము : ఈ మంత్ర సిద్ధి వలన సకల జనులు వశ్యులయ్యెదరు.

26 అక్షరముల శ్రీరామ మహా మంత్రము

"ఓం క్లీం ఓం నమో భగవతే రామచంద్రాయ సకల జన వశ్యకరాయ స్వాహా".

27 అక్షరముల శ్రీరామ మహా మంత్రము

"ఓం క్లీం ఓం నమో భగవతే రామచంద్రాయ సకల జన వశ్యకరాయ స్వాహా ఓం".

ఫలితము : పైన పేర్కొనబడిన నాలుగు మంత్రము లలోను, దేనిని సిద్ధి చేసికొనిననూ, స్త్రీ పురుషాది జన వశ్యము, అధికారవశ్యం అధికంగా కలుగుచుండును.

28 అక్షరముల శ్రీరామ మంత్రము

"ఓం నమో భగవతే రక్షోఘ్న విశదాయ సర్వవిఘ్నాన్ నివారయ నివారయ స్వాహా".

29 అక్షరముల శ్రీరామ మంత్రము

"ఓం నమో భగవతే రక్షోఘ్న విశదాయ సర్వ విఘ్నాన్ నివారయ నివారయ స్వాహా ఓం".

30 అక్షరముల శ్రీరామ మంత్రము

"రాం ఓం నమో భగవతే రక్షోఘ్న విశదాయ సర్వ విఘ్నాన్ నివారయ నివారయ స్వాహా ఓం".

31 అక్షరముల శ్రీరామ మంత్రము

"రాం ఓం నమో భగవతే రక్షోఘ్న విశదాయ సర్వ విఘ్నాన్ నివారయ నివారయ స్వాహా ఓం రాం"

Scanned with OKEN Scanner

ఫలితము : పైన పేర్కొనబడిన నాలుగు మంత్రములలోను, ఏ ఒక్క మంత్రము సిద్ధి పొందినను, భూత, ప్రేత పిశాచ బాధలు తొలగిపోవును. ఆరోగ్య భాగ్యములు లభించును. సకల విఘ్నములు హరించి సర్వాభీష్టములు నెరవేరుచుండును. పైన పేర్కొబడిన 24 అక్షరముల మంత్రము నుండి 31 అక్షరముల మంత్రము వరకూ ఏ మంత్రములో ఎన్ని అక్షరములు వున్నవో అన్ని లక్షలు జపము చేసిన యెడల సిద్ధించును.

32 అక్షరముల శ్రీ రామ మంత్రము

మూలమంత్రము : "రామభద్ర మహేష్వాస రఘువీర నృపోత్తమ భో దశాస్యాంతకాస్మాకం రక్షాందేహి శ్రియంచతే".

విధానము : ఈ మంత్రమును ప్రతి నిత్యమూ యథాశక్తిగా జపించుచూ, పదిలక్షలు జపము పూర్తిచేసిన యెడల మంత్రము సిద్ధించును.

ఫలితము : ఈ మంత్ర జపము వలన సకల శత్రువులు సకల విఘ్నములు సర్వారిష్టములు తొలగిపోయి విశేషముగా ధనలాభము కలుగుచుండును.

శత్రుభయహర శ్రీ రామ మహామంత్రము

మూలమంత్రము : "హ్రాం ఫట్ రాం ఓం రామ రామ మమ మంత్రం ఘోరం ద్రాక్ హనహనయో స్మాన్ ద్వేష్టి యంచ వయం ద్విష్మః".

విధానము : పై మంత్రములో "ఘోరం" అను చోట శత్రువు యొక్క పేరును జేర్చి ఈ మంత్రమును ప్రతి నిత్యం యథాశక్తిగా జపించుచుండిన యెడల శత్రువు వశించి పోవును. సాధకునకు శత్రువులవలన ఎట్టి భయము కలుగనేరదు. సుఖసంపదలు లభించుచుండును మరియూ పై మంత్రమును విడవకుండా ప్రతినిత్యమూ జపించుచుండిన యెడల అపమృత్యు దోషములు కూడా తొలగిపోవును. ఈ మంత్రమే 'కాలవజ్ర' మంత్రమని కూడా పిలువబడును.

శ్రీ రామ గాయత్రీ మహా మంత్ర మహిమలు

శ్రీ రామ గాయత్రీ మంత్రములు

మూలమంత్రము : "దాశరథాయ విద్మహే, సీతావల్లభాయ ధీమహి, తన్నో రామః ప్రచోదయాత్"

పై రామ-గాయత్రీ మంత్రమునకు ముందు 'ఓం' కారమును చేర్చి, ప్రతినిత్యము యథాశక్తిగా జపించుచుండిన యెడల పునర్జన్మ రాహిత్యము కలుగును.

ఈ శ్రీరామ గాయత్రీ మంత్రమునకే ముందు హ్రీం కారమును జేర్చి జపించుచుండిన యెడల సకల విద్యలు సాంగోపాంగముగా వచ్చును.

మరియూ శ్రీరామ గాయత్రీ మంత్రమునకు ముందు 'రాం' బీజమును చేర్చి, ప్రతినిత్యము యథాశక్తిగా జపించు చుండిన యెడల మిక్కుటముగా ధనలాభము కలుగును.

ముందుగా 'క్లీం' కారమును జేర్చబడిన శ్రీరామ గాయత్రీ మంత్రము ప్రతినిత్యము యథాశక్తిగా జపించుచుండిన యెడల సర్వజన వశ్యాకర్షణము కలుగుచుండును.

శ్రీ రామ మాలా మంత్రము

మూలమంత్రము : "ఓం నమో భగవతే రఘునంద నాయ రక్షోఘ్న విశదాయ మధుర ప్రసన్న వదనాయామితతేజసే బలాయ రామాయ విష్ణవే నమః ఓం"

విధానము : ఈ మంత్రమును ప్రతినిత్యమూ యథాశక్తిగా జపించుచూ, ఒక లక్ష జపము పూర్తి చేసిన యెడల మంత్రము సిద్ధించును.

ఫలితము : పైన పేర్కొనబడిన శ్రీరామ మాలామంత్ర సిద్ధి వలన సాధకుడు సూర్యసమాన తేజస్సుగలవాడై సర్వజనవశ్యాకర్షణము కలవాడై సకల సుఖములు అనుభవించుచుండును. మరియూ భూత, ప్రేత, పిశాచాదులవలన బాధలు శత్రు కృత దుష్టమంత్రములు పటాపంచలై పోయి ప్రతికార్యమునందును అఖండ విజయమును గాంచుచుండును.

శ్రీ రామ చంద్ర ప్రత్యక్ష దర్శన మహా మంత్ర స్తోత్రము

మూలమంత్రము : ఈ శ్రీరామ చంద్ర ప్రత్యక్ష దర్శన మహా మంత్ర స్తోత్రము గాయత్రీ మహామంత్ర సంపుటిలో కూడియుండిన పదిహేను మంత్రములు. మహాఋషి భరద్వాజ మహాఋషికి ఉపదేశించెను. తదుపరి బ్రహ్మదేవుడు ఈ స్తోత్రములో శ్రీరామచంద్రుని స్తుతించి ప్రత్యక్షముగా శ్రీరాముని దర్శించెను గాన ఈ స్తోత్రమును ప్రతిరోజూ విడువకుండా పఠించుకొనుచుండిన వారికి శ్రీరామచంద్రుడు ప్రత్యక్షముగా దర్శనమిచ్చి మోక్షమును ప్రసాదించును.

1. ఓం యోవై శ్రీరామచంద్రః సభగవాన్ ద్వైతపరమానందాత్మా యత్ పరబ్రహ్మ భూర్భువః స్వస్తస్మైవై నమో నమః.
2. ఓం యోవై శ్రీరామచంద్రః సభగవాన్ యశ్చాఖం డైకరసాత్మా భూర్భువః స్వస్తస్మై నమోనమః.
3. ఓం యోవై శ్రీరామచంద్రః సభగవాన్ యచ్చ బ్రహ్మానందామృతం భూర్భువః స్వస్తస్మైవై నమో నమః.
4. ఓం యోవై శ్రీరామచంద్రః సభగవాన్ యత్ తారకం బ్రహ్మ భూర్భువః స్వస్తస్మైవై నమోనమః.
5. ఓం యోవై శ్రీరామచంద్రః సభగవాన్‌యో బ్రహ్మ విష్ణురీశ్వరో యస్సర్వదేవాత్మా భూర్భువః స్వస్తస్మైవై నమోనమః.
6. ఓం యోవై శ్రీరామచంద్రః సభగవాన్ యే సర్వే వేదాః సాంగాః సశాఖాః పురాణాః భూర్భువః స్వస్తస్మైవై నమోనమః.
7. ఓం యోవై శ్రీరామచంద్రః సభగవాన్ యోజీవాత్మా భూర్భువః స్వస్తస్మైవై నమోనమః.
8. ఓం యోవై శ్రీరామచంద్రః సభగవాన్ యః సర్వ భూతాంతరాత్మా భూర్భువః స్వస్తస్మైవై నమోనమః.
9. ఓం యోవై శ్రీరామచంద్రః సభగవాన్ దేవాసుర మనుష్యాది భావా భూర్భువః స్వస్తస్మైవై నమోనమః.
10. ఓం యోవై శ్రీరామచంద్రః సభగవాన్ యే మత్స్య కూర్మాద్యవతారా భూర్భువః స్వస్తస్మై నమోనమః.
11. ఓం యోవై శ్రీరామచంద్రః సభగవాన్ యశ్చ ప్రాణో భూర్భువః స్వస్తస్మై నమోనమః.
12. ఓం యోవై శ్రీరామచంద్రః సభగవాన్ యోఽన్తః కరణ చతుష్టయాత్మా భూర్భువః స్వస్తస్మైవై నమోనమః.
13. ఓం యోవై శ్రీరామచంద్రః సభగవాన్ యశ్చ యమో భూర్భువః స్వస్తస్మైవై నమోనమః
14. ఓం యోవై శ్రీరామచంద్రః సభగవాన్ యశ్చాంతకో భూర్భువః స్వస్తస్మైవై నమోనమః
15. ఓం యోవై శ్రీరామచంద్రః సభగవాన్ యశ్చ మృత్యుః భూర్భువః స్వస్తస్మైవై నమోనమః

Scanned with OKEN Scanner

16. ఓం యోవై శ్రీరామచంద్రః సభగవాన్ యచ్చామృతం భూర్భువః స్వస్తస్మైవై నమోనమః
17. ఓం యోవై శ్రీరామచంద్రః సభగవాన్ యాని పంచ మహాభూతాని భూర్భువః స్వస్తస్మైవై నమో నమః
18. ఓం యోవై శ్రీరామచంద్రః సభగవాన్ యః జంగమాత్మా భూర్భువః స్వస్తస్మైవై నమో నమః
19. ఓం యోవై శ్రీరామచంద్రః సభగవాన్ యేచపంచాగ్నయో భూర్భువః స్వస్తస్మైవై నమో నమః
20. ఓం యోవై శ్రీరామచంద్రః సభగవాన్ యాః సప్త మహావ్యాహృతయః భూర్భువః స్వస్తస్మైవై నమో నమః
21. ఓం యోవై శ్రీరామచంద్రః సభగవాన్ యా విద్యా భూర్భువః స్వస్తస్మైవై నమో నమః
22. ఓం యోవై శ్రీరామచంద్రః సభగవాన్ యా సరస్వతీ భూర్భువః స్వస్తస్మైవై నమో నమః
23. ఓం యోవై శ్రీరామచంద్రః సభగవాన్ యాలక్ష్మీః భూర్భువః స్వస్తస్మైవై నమో నమః
24. ఓం యోవై శ్రీరామచంద్రః సభగవాన్ యాగౌరీ భూర్భువః స్వస్తస్మైవై నమో నమః
25. ఓం యోవై శ్రీరామచంద్రః సభగవాన్ యాజానకీ భూర్భువః స్వస్తస్మైవై నమో నమః
26. ఓం యోవై శ్రీరామచంద్రః సభగవాన్ యచ్చత్రైలోక్యం భూర్భువః స్వస్తస్మైవై నమో నమః
27. ఓం యోవై శ్రీరామచంద్రః సభగవాన్ యః సూర్యో భూర్భువః స్వస్తస్మైవై నమో నమః
28. ఓం యోవై శ్రీరామచంద్రః సభగవాన్ యః సోమో భూర్భువః స్వస్తస్మైవై నమో నమః
29. ఓం యోవై శ్రీరామచంద్రః సభగవాన్ యానిచ నక్షత్రాణి భూర్భువః స్వస్తస్మైవై నమో నమః
30. ఓం యోవై శ్రీరామచంద్రః సభగవాన్ యేచ నవ గ్రహాః భూర్భువః స్వస్తస్మైవై నమో నమః
31. ఓం యోవై శ్రీరామచంద్రః సభగవాన్ యేచాష్ట లోకపాలా భూర్భువః స్వస్తస్మైవై నమో నమః
32. ఓం యోవై శ్రీరామచంద్రః సభగవాన్ యే చాష్ట వసవో భూర్భువః స్వస్తస్మైవై నమో నమః
33. ఓం యోవై శ్రీరామచంద్రః సభగవాన్ యే చైకాదశ రుద్రా భూర్భువః స్వస్తస్మైవై నమో నమః
34. ఓం యోవై శ్రీరామచంద్రః సభగవాన్ యే చ ద్వాదశాదిత్యా భూర్భువః స్వస్తస్మైవై నమో నమః
35. ఓం యోవై శ్రీరామచంద్రః సభగవాన్ యచ్చ భూతం భవ్యం భవిష్యత్ భూర్భువః స్వస్తస్మైవై నమో నమః
36. ఓం యోవై శ్రీరామచంద్రః సభగవాన్ యచ్చ బ్రహ్మాండస్యాంతర్బహిర్వ్యాప్నోతి విరాట్ భూర్భువః స్వస్తస్మైవై నమో నమః
37. ఓం యోవై శ్రీరామచంద్రః సభగవాన్ యోహిరణ్యగర్భో భూర్భువః స్వస్తస్మైవై నమో నమః
38. ఓం యోవై శ్రీరామచంద్రః సభగవాన్ యా ప్రకృతిః భూర్భువః స్వస్తస్మైవై నమో నమః
39. ఓం యోవై శ్రీరామచంద్రః సభగవాన్ యశ్చాహంకారో భూర్భువః స్వస్తస్మైవై నమో నమః
40. ఓం యోవై శ్రీరామచంద్రః సభగవాన్ యశ్చార్ధమాత్రా భూర్భువః స్వస్తస్మైవై నమో నమః
41. ఓం యోవై శ్రీరామచంద్రః సభగవాన్ యః పరమ పురుషో భూర్భువః స్వస్తస్మైవై నమో నమః
42. ఓం యోవై శ్రీరామచంద్రః సభగవాన్ యశ్చ మహేశ్వరో భూర్భువః స్వస్తస్మైవై నమో నమః
43. ఓం యోవై శ్రీరామచంద్రః సభగవాన్ యశ్చ మహాదేవో భూర్భువః స్వస్తస్మైవై నమో నమః
44. ఓం యోవై శ్రీరామచంద్రః సభగవాన్ యః ఓం నమో భగవతే వాసుదేవాయ యో మహావిష్ణుర్భూర్భువః స్వస్తస్మైవై నమో నమః
45. ఓం యోవై శ్రీరామచంద్రః సభగవాన్ యః పరమాత్మా భూర్భువః స్వస్తస్మైవై నమో నమః
46. ఓం యోవై శ్రీరామచంద్రః సభగవాన్ యో విజ్ఞానాత్మా భూర్భువః స్వస్తస్మైవై నమో నమః
47. ఓం యోవై శ్రీరామచంద్రః సభగవాన్ యః సచ్చిదానందైకరసాత్మా భూర్భువః స్వస్తస్మైవై నమో నమః.

ఇత్యేతాన్ బ్రహ్మావిత్ సప్తచత్వారింశన్మంత్రైః నిత్యం దేవం స్తువంస్తతో దేవః ప్రీతో భవతి. తస్మాద్య ఏతైర్మంత్రైర్నిత్యం దేవం స్తౌతి సదేవం పశ్యతి సోఽమృతత్వం చ గచ్ఛతి సోఽమృతత్వంచ గచ్ఛతీతి.

పైన పేర్కొనబడిన శ్రీరామ ప్రత్యక్షదర్శన మంత్రస్తోత్రమును ప్రతినిత్యము ఒక్కసారి, లేక యథాశక్తిగాను పారాయణచేయు చుండెడి వారికి అనగా చదువుకొనుచుండెడి వారికి శ్రీరామచంద్రుడు అచిరకాలములోనే దర్శనము యిచ్చును. వారు దేవతాతుల్యులై, జరామరణ రహితులయ్యెదరు. అని శ్రీరామోత్తర తాపనీయోపనిషత్తులో చెప్పబడియున్నది.

శ్రీ సీతా మహామంత్రము

మూలమంత్రము : "శ్రీంసీతాయై స్వాహా"

విధానము : ఈ మంత్రమును ప్రతినిత్యము యథాశక్తిగా జపించుచూ, ఒక లక్ష జపము పూర్తి చేసిన యెడల మంత్రము సిద్ధించును.

ఫలితము : ఈ సీతా మహామంత్రసిద్ధి వలన సాధకుడు మనస్సులో ఏమి తలచితే అవి అన్నియూ వెంటనే నెరవేరు చుండును.

శ్రీ లక్ష్మణ మహా మంత్రము

మూలమంత్రము : "లం లక్ష్మణాయ నమః"

విధానము : ఈ మంత్రమును ప్రతినిత్యము యథాశక్తిగా జపించుచూ, ఒక లక్ష జపము పూర్తి చేసిన యెడల మంత్రము సిద్ధించును.

ఫలితము : ఈ లక్ష్మణ మంత్రసిద్ధి వలన ధర్మార్థ కామ మోక్షములు క్రమముగా లభించును.

శ్రీ భరత మహా మంత్రము

మూలమంత్రము : "భం భరతాయ నమః"

విధానము : ఈ మంత్రమును ప్రతినిత్యము యథాశక్తిగా జపించుచూ, ఒక లక్ష జపము పూర్తి చేసిన యెడల మంత్రము సిద్ధించును.

ఫలితము : ఈ మంత్ర సిద్ధి వలన ఉద్యోగ ప్రాప్తి రాజ్యలాభము ధనలాభము కలుగుచుండును.

Scanned with OKEN Scanner

ఉద్యోగ ప్రాప్తి మంత్రము

మూలమంత్రము : "ఓం హర త్రిపుర హర [illegible] రాజా ప్రజా మోహినీ సర్వశత్రు విదంసినీ మమచిం[illegible] దేహి భువనేశ్వరీ స్వాహా".

విధానము : ఈ మంత్ర జపమును ఏ వే[illegible] శుక్ల పక్ష విదియనాడు మొదలు పెట్టి పౌర్ణమిలోపల యిరవై ఒక్కవేల జపము పూర్తి చేయవలెను. తరువాత ప్రతినిత్యము ఉదయమే పై మంత్రమును నూట ఎనిమిదిసార్లు చొప్పున జపించుచుండిన యెడల సాధకుని సర్వమనోభీష్టములు తాలంతట అవే నెరవేరును. ఉద్యోగము లేనివారికి మంచి ఉద్యోగము దొరుకును.

సర్వత్ర రక్షణ కలిగించే మంత్రము

మూలమంత్రము : "ఓం దుర్గే దక్షిణే హుం"

విధానము : ఈ మంత్రమును రోజూ వెయ్యి ఎనిమిది సార్లు చొప్పున పదకొండు రోజులు జపించిన యెడల సిద్ధించును. తరువాత ఆపదలు వచ్చినప్పుడు నూట ఎనిమిదిసార్లు జపించిన యెడల ఆపదలు కష్టాలు తొలగి పోవును. ప్రతిరోజూ నూట ఎనిమిదిసార్లు జపిస్తే సర్వ కార్యములు జయముగా నెరవేరును. సర్వభయాలు తొలగిపోవును. ప్రత్యేకము కార్యార్థమై వెళ్ళునప్పుడు నూట ఎనిమిదిసార్లు జపించి వెళ్ళిన ఆ కార్యము తప్పక నెరవేరును.

చిన్న పిల్లలు ఏడ్పుమానే మంత్రము

మూలమంత్రము : "ఓం విద్యుద్రవర హహర హ్రీం హ్రీం క్రాం క్రాం హ్రీం ఓం".

విధానము : ఈ మంత్రమును నూట ఎనిమిది సార్లు జపించిన యెడల సిద్ధించును. తరువాత సూర్యోదయము కాకముందే ఈ మంత్రము నుచ్చరించుచూ గరిక గడ్డితో పిల్లలకు పదకొండు సార్లు అభిమంత్రించిన యెడల గుక్క పెట్టి ఏడ్చే పిల్లలు ఏడుపుమాని సుఖంగా ఆరోగ్యముగా నుండెదరు.

పిశాచ దోష నివారణ మంత్రము

మూలమంత్రము : "ఓం కరే బారేలా ఈ భరేతలా ఈ జమాలై తే హనుమంత్ ఆ ఈ, హకేసపూతే చలే నచాల్ త రక్షాకరే గురుగోరఖ్ నాథ్".

విధానము : ఈ మంత్రమును నూట ఎనిమిది సార్లు జపించిన యెడల సిద్ధించును. తరువాత వేపమండలో పై మంత్రము నుచ్చరించుచూ పదకొండుసార్లు పిల్లలకు దిగ దుడిచిన యెడల పిశాచబాధలు హరించిపోవును.

భూత నివారణ మంత్రము

మూలమంత్రము : "ఓం హ్రీం కీక కీల్ కపర్దినీ కుజ మలీ అడ భక్తి హరామ్ బకార్ ఘః"

విధానము : ఈ మంత్రమును వెయ్యి ఎనిమిది సార్లు జపించిన యెడల సిద్ధించును. తరువాత భూత బాధ గల పిల్లలవద్ద కూర్చొని ఈ మంత్రము నుచ్చరించుచూ వేపమండలో యిరవై ఒక్కసార్లు దిగదుడిచిన యెడల భూత, ప్రేత, పిశాచ, శాకినీ, ఢాకినీ, బ్రహ్మరాక్షసాది గ్రహబాధలు నిశ్చయముగా హరించిపోవును.

దొంగను పట్టుకొనే మంత్రము

మూలమంత్రము : "ఓం నారసింహ వీర్ రక్ పడే, ఓం నారసింహ వీర్ చావల్ మపడే నరసింహక్ పక్ కరే శాహిలాకో ఛోడే చోర్ కో పకడే ఆదేశ్ కురుకే".

విధానము : ఈ మంత్రమును నూట ఎనిమిదిసార్లు జపించిన యెడల సిద్ధించును. నాలుగు రూపాయలు తీసుకువచ్చి వాటిని పాలతో కడుగవలెను. సాంబ్రాణి పొగ వెయ్యవలెను. ఏడు తులము అన్నర బియ్యము తీసుకువచ్చి గోమూత్రముతో కడిగి ఎండబెట్ట వలెను. శనివారము నాడు పొద్దున్న భూమిని ఆవు పేడతో అలికి ముగ్గు వేసిన తెల్లటి బట్ట పరచి దానిపై బియ్యము పోసి పక్కన రూపాయలు పెట్టి పై మంత్రముచే పదకొండు సార్లు అభిమంత్రించ వలెను. దొంగ అని అనుమానమున్న వారందరినీ పిలిచి ఒక్కొక్కరికి ఒక రూపాయి యెత్తు బియ్యము యిచ్చి తినిపించవలెను. ఇట్లు చేసిన యెడల నిజముగా సొమ్ములు దొంగిలించిన వారినోట మాట లేకుండా కట్టిపోవును. దొంగతనము చేసినట్లు చెప్పుకొనిన యెడల నోట మాటలు వచ్చును. నోరుకట్టు విడిపోవును.

దొంగల బాధ నివారణ తంత్రము

శ్లో. జలేరక్షతు వారాహః స్థలే రక్షతు వామనః,
అటవ్యాం నారసింహశ్చ సర్వతః పాతు కేశవః

శ్లో. జలేరక్షతు వందీశః స్థలేరక్షతు భైరవః,
అటవ్యాం వీరభద్రశ్చ సర్వతే, పాతు శంకరః,

శ్లో. అర్జునః ఫల్గుణో పార్థః కిరీటీ శ్వేతవాహనః,
భీభత్సు విజయః కృష్ణః సవ్యసాచీ ధనంజయః,

శ్లో. త్రిస్రోభార్యాః కపిల్లస్య వాహినీ మోహినీ సతీ,
తాసాం స్మరణమాత్రేణ చోరోగచ్ఛతి నిష్ఫలః

విధానము : సాధకుడు రాత్రి పడుకునే ముందు పై శ్లోకములను ఒకసారి చదివి వాహిని, మోహిని, సతి అని ఉచ్చరించి నిద్రించిన యెడల ఆ ఇంట్లో దొంగలు ఎంత్రమాత్రము ప్రవేశించరు.

కోరిన కోర్కెలను నెరవేర్చుకొనుటకు మంత్రము

మూలమంత్రము : "ఓం శ్రీయే, శ్రీకరి, ధనకరి, ధాన్య కరి, పుష్టికరి, తుష్టికరి, అవిఘ్నకరి, సర్వకామదే స్వాహా"

విధానము : అశోకవృక్షమునకు గాని, మర్రిచెట్టునకు గాని, పూజచేసి ఆ చెట్టుక్రింద కూర్చుని పై మూల మంత్రమును రోజుకు రెండువేలసార్లు చొప్పున ఏభై రోజులు జపించిన యెడల సిద్ధించును. మంత్రాధిదేవత ప్రత్యక్షమై సాధకుని కోర్కెలు నెరవేర్చు చుండును. మంత్రసిద్ధి అయిన తరువాత మంత్రమును విడిచిపెట్ట కుండా రోజూ వెయ్యిఎనిమిదిసార్లు జపించుచున్న యెడల సాధకునికి మంత్రాధిదేవత ప్రత్యక్షమగును కోరిన కోర్కెలు నెరవేర్చు చుండును.

సర్వ సిద్ధులు యిచ్చే సూర్య మంత్రము

మూలమంత్రము : "ఓం ఖషోల్కాయ స్వాహా".

విధానము : ఈ మంత్రమును ప్రతిదినము సూర్యోదయమున సూర్యునికి ఎదురుగా కూర్చుని నూట ఎనిమిదిసార్లు జపించి ఎర్ర చందనము కర్పూరగంధము తీసి ఆ గంధమును నీటిలో కలిపి ఆ నీటిని నూట ఎనిమిదిసార్లు దోసిళ్ళతో తీసి "ఓం ఘృణిసూర్య ఆదిత్య" అను మంత్రమును చెప్పుచు అర్ఘ్యము విడిచి పెట్టవలెను. ఈ విధముగా ప్రతి రోజూ విడువకుండా మూలమంత్ర జపముచేసి అర్ఘ్యము ఇచ్చుచున్న యెడల ఎంతటి కష్టమైన కోర్కెలైనా సులభముగా నెరవేరును. ధనవృద్ధి, కుటుంబవృద్ధి కలుగును. నేత్రబాధ యుండవు. ఆరోగ్యము కలుగును. అపమృత్యు బాధలు దరిచేరవు. ఈ మంత్రజపము జేయుచున్న వారి సంతానము గొప్పవారయ్యెదరు.

Scanned with OKEN Scanner

శ్రీ శత్రుఘ్న మహా మంత్రము

మూలమంత్రము : "శం శత్రుఘ్నాయ నమః"

విధానము : ఈ మంత్రమును ప్రతినిత్యము యథాశక్తిగా జపించుచూ, ఒక లక్ష జపము పూర్తిచేసిన యెడల మంత్రము సిద్ధించును.

ఫలితము : ఈ మంత్రసిద్ధి వలన సకల శత్రువులు హరించి పోయి సకలకార్యములు జయప్రదముగా నెరవేరుచుండును.

శ్రీ హనుమన్మహా మంత్రము

మూలమంత్రము : "హం హనూమతే నమః"

విధానము : ఈ మంత్రమును ప్రతినిత్యము యథాశక్తిగా జపించు-చూ, ఒక లక్ష జపము పూర్తిచేసిన యెడల మంత్రము సిద్ధించును.

ఫలితము : ఈ మంత్రసిద్ధి వలన భూత భవిష్యత్ వర్తమాన జ్ఞానము కలుగును. భూత ప్రేత పిశాచాది బాధలు తొలగి పోవును. శత్రువులు హరించి పోయెదరు. ఆరోగ్య భాగ్యములు కలుగును. అవి యివి యననేల సర్వసిద్ధులు లభించుట జరుగుచుండును.

లక్ష్మీ మంత్రము

మూలమంత్రము : "ఓం హ్రీం శ్రీం లక్ష్మీ మహాలక్ష్మీ సర్వ కామ ప్రదేసర్వ సౌభాగ్యదాయిని అభిమతం ప్రయచ్ఛ సర్వగతే సురూపే సర్వ దుర్జయ విమోచని హ్రీం సః స్వాహా"

విధానము : ఈ మంత్రమును ప్రతి నిత్యమూ నూట ఎనిమిది సార్లు చొప్పున జపించుచుండిన యెడల అపూర్వ కార్యములు జయప్రదముగా నెరవేరుట సకల దుఃఖములు తొలగిపోవుట, మనోవాంఛిత కార్యములన్నీ సులువుగా సఫలమగుచుండుటయేగాక కావలసినంత ధనము లభించుచుండును.

మనోభీష్ట సిద్ధికి మహా హనుమన్మంత్రము

మూలమంత్రము : "ఓం నమః హనుమంతాయ ఆవేశయ ఆవేశయ స్వాహా".

మహిమ : ఈ మంత్రజపము చేసిన పిల్లలు లేనివారికి సంతానము కలుగును. పేదవారికి ధనలాభము కలుగును. ఉద్యోగం కొరకు ప్రయత్నించు చుండెడివారికి ఉద్యోగము దొరుకును. అవి యివి యన నేల సర్వ మనోభీష్టములు సిద్ధించుటకు కలియుగములో యిది ఒక గొప్ప మంత్రము ప్రతిరోజూ నూట ఎనిమిదిసార్లు జపిస్తూ వుండవలెను.

శ్రీ శారదా మహా మంత్రము

మూలమంత్రము : "ఓం హ్రీం క్లీం సః నమో భగవత్యై శారదాయై హ్రీం స్వాహా".

విధానము : ఈ మంత్రమును విద్యార్థులు పరీక్షకు వెళ్ళే రోజులలో ప్రతిరోజూ నూట ఎనిమిదిసార్లు జపించుకొనుచు పరీక్షకు వెళ్ళి పేపర్లు వ్రాసిన యెడల ఫస్టు మార్కులు వచ్చును. ప్రతి నిత్యము ఈ మంత్రము జపిస్తూ వుంటే విద్య బాగా వస్తుంది. జ్ఞాపక శక్తి అభివృద్ధి అవుతుంది.

విద్యాభివృద్ధి మంత్రము

విధానము : మాఘమాసములో పూర్వాషాఢ నక్షత్రము నాడు అర్ధరాత్రి సమయములో "ఓం హ్రీం" అను మంత్రమును, సరస్వతీ ఆకు సరములో తన నాలుకపై తన గురువుచేత వ్రాయించుకొని ఆ మంత్రము ప్రతినిత్యమూ వెయ్యి నూట ఎనిమిదిసార్లు చొప్పున జపించుచుండిన యెడల విద్య అభివృద్ధి చెందును.

రోజూ నూట ఎనిమిదిసార్లు చొప్పున జపించుచుండిన యెడల వాక్శుద్ధి, విద్యాప్రాప్తి కలుగును. మంచి మార్కులు వచ్చును. ఫస్టు మార్కులతో పాసయ్యెదరు.

వివాహ కామేశ్వరి మంత్రము

మూలమంత్రము : "ఓం హ్రీం శ్రీం హ్రాం హ్రీం క్లీం క్లూం ఐం ఐం వసాశ్యే కామేశ్వరీ బాణదేవతే స్వాహా".

విధానము : ఈ మంత్రమును ప్రతినిత్యము అర్ధరాత్రి సమయములో నూట ఎనిమిదిసార్లు చొప్పున జపించు చుండిన యెడల తొందరలో వివాహము జరుగును. వివాహము కానివారికి తొందరగా వివాహము జరుగుటకు యిది గొప్ప మంత్రము సంసార సౌఖ్యము లభించును.

సంతాన గౌరి వ్రతము

మూలమంత్రము : "ఓం హ్రీం శ్రీం హ్రీం గ్లాం గం గౌరి గీం స్వాహా".

విధానము : ఈ మంత్రమును ప్రతి నిత్యము మధ్యాహ్నము పన్నెండు గంటలకు నూట ఎనిమిది సార్లు చొప్పున జపించుచుండిన యెడల సంతానవృద్ధి స్త్రీ పుత్రాది సౌఖ్యము లభించును.

అన్నపూర్ణ మంత్రము

మూలమంత్రము : "ఓం హ్రీం శ్రీం క్లీం నమో భగవతీ మహేశ్వరీ అన్న పూర్ణే స్వాహా".

విధానము : ఈ మంత్రము ప్రతినిత్యము ఉదయము సాయంత్రముల యందు నూట ఎనిమిదిసార్లు చొప్పున జపించు చుండిన ధన ధాన్యముల వృద్ధి అన్న సమృద్ధి కలుగుచుండును. మంత్ర జపము చేయుచున్న వారికి అన్న వస్త్రాలకు లోటు వుండదు.

సర్వోపద్రవములు శాంతించుటకు మంత్రము

మూలమంత్రము : "ఓం హ్రీం స్ఫుర స్ఫుర ప్రస్ఫుర ప్రస్ఫుర ఘోర ఘోర తీర, తీర తనురూప, తనురూప చట చట ప్రచట ప్రచట కహ కహ వమవమ బంధ బంధ ఘాతయ ఘాతయ హుం ఫట్ స్వాహా".

విధానము : ఈ మంత్రమును నిత్యము నూట ఎనిమిది సార్లు చొప్పున జపించుచున్న యెడల సర్వోపద్రవములు నశించును.

శత్రువులకు కనిపించకుండా వుండుటకు మంత్రము

మూలమంత్రము : "ఓం శ్మశాన వాసిని, ప్రేత మూర్తి మాం మాం పశ్యంతు మనుష్యా స్వాహా".

విధానము : శ్మశానములోని చితాభస్మమును తెచ్చి పై మంత్రముచే నూట ఎనిమిదిసార్లు మంత్రించి ఆ భస్మమును నొసట మూడు రేఖలుగా ధరించినయెడల శత్రువులకు కనిపించకుండా వుండును. ఆ బూడిద రేఖలను చెరిపి వేసిన యెడల మామూలుగా కనిపించును. ఆ యోగము చేయుటకు ముందుగా మంత్రమును వెయ్యి ఎనిమిది సార్లు జపించి సిద్ధి చేసుకొనవలెను.

జీవనోపాధి దొరుకుటకు మంత్రము

మూలమంత్రము : "ఓం ఐం హ్రీం శ్రీం క్లీం లక్ష్మీ కరికుండ స్వామినే నమః ఆరోగ్యం పరమైశ్వర్యం కురు కురు స్వాహా"

విధానము : జీవనోపాధి దొరకనివారు అనగా ఏ పనీ లేని వారు నౌకరీ దొరకని వారు ప్రతిరోజూ ఉదయం నూట ఎనిమిది సార్లు ఈ మంత్రమును జపించుకొని ఉద్యోగం నిమిత్తంగాని లేదా ఏదైనా పనికొరకుగాని వ్యాపారం నిమిత్తంగాని ప్రయత్నిస్తే తప్పక ఆ పని నెరవేరుతుంది. జీవనోపాధి దొరుకుతుంది.

Scanned with OKEN Scanner

పొలములు, తోటలు అధికముగా పండుటకు తంత్రము

ఆదివారము రోజున ఒక మట్టి మూకుడునందు పాలు, పెన్నేరు దుంపచూర్ణము, తమలపాకులు, తులసి, నెయ్యి, పాయసము నిండుగా పోసి, పైన గుడ్డ వాసిన గట్టి ఆ మూకుడును పొలము మధ్యగాని, పండ్లతోటల మధ్యగాని పాతి పెట్టినయెడల దొంగల వలనగాని, పురుగులు, మిడతలువలనగాని సస్యములకు హానికలుగకుండా అధికముగా పంటలు పండుచుండును.

పంటలు అధికముగా పండుటకు మంత్రము

మూలమంత్రము : "ఉలట్ ధీ నరసింహాపలట్ ధికాయా రక్షాకరధి నరసింహారాయా".

విధానము : పై మంత్రమును వెయ్యా నూట ఎనిమిది సార్లు జపించిన యెడల సిద్ధించును. తరువాత ఈ మంత్రమును ఒక కాగితముపైన వ్రాసి ధూప, దీప నైవేద్యములు యిచ్చి పూజించి ఆ కాగితమును పొలము మధ్య పాతి పెట్టిన యెడల పంటలు అధికముగా పండును.

భూములు అధికముగా పండుటకు భూలాభము కలుగుటకు మంత్రము

మూలమంత్రము : "ఓం నమో భగవత్యై ధర్త్యై ధరణీ ధరే స్వాహా".

విధానము : ఈ మంత్రమును ముందుగా రోజూ వెయ్యి సార్లు చొప్పున పదిరోజులు జపించిన సిద్ధించును. తదుపరి రోజుకీ నూట ఎనిమిది సార్లు చొప్పున జపించుచున్న యెడల తన భూములు అధికముగా పంటలు పండును. తనకు భూలాభము కలుగును.

పశువులు పాలు ఎక్కువగా యిచ్చే మంత్రము

మూలమంత్రము : "ఓం జల్ హల్ ధాలాహామూఊపోల్ వ"

విధానము : ఈ మంత్రమును నూట ఎనిమిదిసార్లు జపించిన యెడల సిద్ధించును. తరువాత ఈ మంత్రముచే యిరవై ఒక్కసార్లు అభిమంత్రించిన గుగ్గిలమును పశువులకు పశువులశాలలో పొగ వేసిన యెడల అక్కడ వుండే పశువులన్నియూ ఎక్కువగా పాలు యిచ్చుచుండును.

పశురోగ నివారణ మంత్రము

మూలమంత్రము : "ఓం నమో బేలీజహలీ బాంధీ దహలాయ్ రామ్‌సాల్ సాట్ కే పశు వాకోహ్ జాయ్"

విధానము : పై మంత్రమును నూట ఎనిమిదిసార్లు జపించిన యెడల సిద్ధించును. తరువాత నాలుగు కొయ్య మేకులు తెచ్చి, ఒక్కొక్క మేకును పై మంత్రముచేత రెండేసి సార్లు అభిమంత్రించి ఆ నాలుగు మేకులను పశువులశాలకు నాలుగు వైపులా భూమిలో దిగగొట్టి మరియూ పై మంత్రము చేతనే యిరవై ఒక్కసార్లు అభిమంత్రింపబడిన మంచినీళ్ళను, పశువులచేత త్రాగించిన యెడల పశువుల వ్యాధులన్నియూ హరించిపోవును.

భార్యాభర్తల మధ్య విరోధము తొలగిపోవుటకు మంత్రము

మూలమంత్రము : "ఓం నమో మహాయక్షిణ్యై మమ పతిం (అముకం) మే వశ్యం కురుకురు స్వాహా"

విధానము : భార్యాభర్తల మధ్య విరోధాలు వచ్చి భార్య పుట్టింటికి వెళ్ళి వుండిపోయిన రోజులలో రాత్రిపూట ఆవునేతితో దీపము వెలిగించి ఆ దీపం వద్ద ఆ స్త్రీ కూర్చొని పైని వ్రాసిన మంత్రమును నూట ఎనిమిదిసార్లు జపించవలెను. ఈ విధముగా పదకొండు రాత్రులయందు మంత్రజపము చేస్తే ఆమె భర్త తనంతటానుగా వచ్చి తన భార్యను ప్రేమతో తీసుకొని వెళ్ళిపోవును. సుఖంగా కలతలు లేకుండా కాపురము చేయుదురు. ఈ రహస్యము భర్తకు తెలియనియ్య కూడదు.

భర్తను ఏలుకొనని భార్యను రప్పించే మంత్రము

మూలమంత్రము : "ఓం నమో కటవికట ఘోర రూపిణీ వశ్యం (అముకాం) మే వశమానయ స్వాహా".

విధానము : భర్తను భార్య ఏలుకొనక వదలి పెట్టి పుట్టింటికి వెళ్ళి వుండిపోయిన యెడల ఆ పురుషుడు తన భార్య ధరించిన చీర గాని, రవిక గాని తీసుకొని ఆదివారము రోజున తాను ఆ వస్త్రమును పరచుకొని దానిపై వ్రాసిన మంత్రములో (అముకం) అనుచోట తన భార్య పేరు జేర్చి మంత్రమును వెయ్యిసార్లు జపించవలెను. తరువాత పై మంత్రమును నూట ఎనిమిదిసార్లు తెల్ల కాగితముపై వ్రాసి ఆ కాగితమును తాను భోజనము చేసే కంచము క్రింద పెట్టుకొని భోజనము చేయవలెను. రాత్రియందు తాను తిను భోజనము మంత్రముతో నూరుసార్లు మంత్రించి తినవలెను. ఈ విధముగా తొమ్మిది రోజులు చేస్తే ఎంత గడసరి భార్య అయినా లొంగి భర్త వద్దకు వచ్చి భర్తపై ప్రేమతో కాపురము చేయును. ఈ రహస్యము భార్యకు తెలియ నివ్వకూడదు.

సంతానము కలుగుటకు తంత్రాలు

ఈ దిగువను వ్రాసిన మంత్రమును సంతానము కావలసిన స్త్రీ గురువారము నాడు సూర్యోదయాన్నే లేచి స్నానము చేసి పార్వతీ పరమేశ్వరుల పటము ముందర కూర్చొని ధూప, దీపముల నిచ్చి కొబ్బరికాయ కొట్టి నైవేద్యము పెట్టి యీ దిగువను వ్రాసిన మంత్రాన్ని 1008 సార్లు జపించవలెను. తరువాతను ఈ దిగువను వ్రాసిన తంత్రాలలో ఏదో ఆమెకు నచ్చిన ఒక యంత్రమును యిందు చెప్పిన ప్రకారము చేసుకొనిన ఆమెకు తప్పక సంతానము కలుగును.

మొదటి తంత్రము

సంతానము కావలసిన స్త్రీ బహిష్టు స్నానము చేసిన రోజునుంచి వరుసగా వారము రోజులు రోజుకు ఒక లేత మోదుగ ఆకును, చనుబాలలో నూరి ముద్దచేసుకొని పై మంత్రముచే నూట ఎనిమిదిసార్లు అభిమంత్రించి తినుచూ భర్తతో కాపురము చేయుచుండవలెను. తేలికగా జీర్ణమగు పదార్థములు తినవలెను. ఈ విధముగా మూడు దఫాలు చేస్తే తప్పక సంతానము కలుగును. గర్భము నిలచిన తరువాత ఈ తంత్రము చేయకూడదు.

రెండవ తంత్రము

సంతానము కావలసిన స్త్రీ బహిష్టు స్నానము చేసిన రోజు నుంచి వరుసగా వారం రోజులు వెంపలి చెట్టు యొక్క వేరును తీసుకొని వచ్చి మంచినీళ్ళతో నూరుకొని కుంకుడు కాయంత ముద్ద తీసుకొని దిగువ మంత్రముచే నూట ఎనిమిదిసార్లు అభిమంత్రించి తినుచూ భర్తతో కాపురము చేస్తూ తేలికగా జీర్ణమగు పదార్థములు తింటూ వుండవలెను. ఈ విధముగా రెండు మూడు దఫాలు చేస్తే తప్పక సంతానము కలుగును. గర్భము నిలిచిన తరువాత ఈమంత్రము చేయకూడదు.

మూడవ తంత్రము

పుష్యమీనక్షత్రముతో కూడిన ఆదివారము రోజున సహదేవి చెట్టును సమూలముగా తీసుకువచ్చి నీడను ఆరబెట్టి చూర్ణము చేసి వుంచుకొని సంతానము కావలసిన స్త్రీ బహిష్టు స్నానము

Scanned with OKEN Scanner

రోజు నుంచి వరుసగా వారం రోజులు ఒక తులము చూర్ణము ఒకే రంగు గల ఆవుయొక్క పాలు పావుశేరులో కలుపుకుని దిగువ మంత్రముతో నూట ఎనిమిదిసార్లు అభిమంత్రించి పుచ్చుకొనుచూ భర్తతో కలసి వుంటూ తేలికగా జీర్ణమగు ఆహారమును తింటూ వుంటే గర్భము ధరించి సంతానము కలుగును. గర్భము ధరించిన తర్వాత ఈ యోగమును చేయకూడదు.

నాల్గవ తంత్రము

పంజాలు నాగకేసరములు తెచ్చి మెత్తగా చూర్ణము చేసి సీసాలో పోసి భద్రంగా వుంచుకొనవలెను. సంతానము కావలసిన స్త్రీ బహిష్టు స్నానము జేసిన రోజున అప్పుడే పిండిన పావుశేరు ఆవుపాలతో నాగకేసరముల చూర్ణము ఒక తులము కలుపుకొని దిగువ మంత్రముతో నూటఎనిమిదిసార్లు అభిమంత్రించి పుచ్చుకొనవలెను. ఈ విధముగా పదిహేను రోజులు పుచ్చుకొనుచు భర్తతో కలసివుంటూ తేలికగా జీర్ణమగు ఆహారము తింటూ వుండవలెను. యీ విధముగా మూడు దఫాలు చేస్తే తప్పక సంతానము కల్గును.

సంతానము కలిగించే కుంతీ మంత్రము

"విష్ణుర్యోనిం కల్పయతు త్వష్టారూపాణి పింశతు
ఆసించంతు ప్రజాపతిర్ధాతా గర్భం దధాతు
గర్భం దేహి సినివాలీ గర్భం దేహి సరస్వతీ గర్భంతే
అశ్వినా దేవీ ప్రదత్తాం పుష్కరస్రజా"

కుంతీ దేవి సంతానం కొరకు యీ మంత్రమును జపించి మహా బలపరాక్రమ వంతులయిన కుమారులను కనెనని చెప్పబడి యున్నది. కావున యీ మంత్రజపము చేయువారలకు పరాక్రమ వంతులయిన అదృష్టవంతులయిన సంతానము కలిగెదరు.

విధానము : సంతానము కావలసిన స్త్రీలు సాయంకాలము సూర్యాస్తమయమయిన తర్వాత శ్రీమహావిష్ణు పటము ముందు కూర్చుని ధూప, దీప నైవేద్యము లిచ్చి నమస్కరించి పై మంత్రమును నలభై సార్లు జపించవలెను. ఈ విధముగా విడువకుండా నలభై రోజులు మంత్రజపము చేస్తూ భార్యాభర్తలు అన్యోన్యముగా కలసివుంటూ తేలికగా జీర్ణమగు ఆహార పదార్థాలు తింటూ వుంటే తప్పక గర్భము ధరించి సంతానము కలుగును. గర్భం నిలిచిన తర్వాత కూడా యీ మంత్ర జపమును యథాశక్తిగా చేసుకుంటూ వుండవలెను.

సర్వకార్యములందు జయము కలుగుటకు రక్షాబంధనము

ఈ రక్షాబంధనము వేద కాలము నుంచి పరంపరా గతముగా వచ్చుచున్నది. ఇంద్రాది దేవతలు ఈ రక్షాబంధన మును ధరించి కార్యములయందు జయమును పొందెడివారు.

ఈ రక్షాబంధనమును ధరించిన యెడల అపమృత్యువులు తొలగిపోవునని భూత ప్రేత పిశాచ బాధలు తొలగిపోవునని దీర్ఘాయుర్దాయము కలుగునని వివాహాది శుభకార్యములు కోర్టు వ్యవహారములు మొదలగు సర్వకార్యములు జయప్రదముగా నెరవేరునని మహాఋషులచే చెప్పబడి వున్నది. ఈ రక్షాబంధనము పురుషులు, స్త్రీలు పిల్లలు అందరూ ధరించవచ్చును.

మూలమంత్రము : "యేన బద్ధో బలీ రాజా దానవేంద్రో మహాబలః / తేనత్వామభిబధ్నామి రక్షే మాచల మాచల"

విధానము : ఒక గురివింద ఎత్తు అంగారం, గరికగడ్డి, బార్లీ, బియ్యం, దర్భలు, ఆవాలు, మంచిగంధపు చెక్క ముక్క, పసుపు కలిపిన అక్షతలు, వట్ట వ్రేళ్ళు మామిడి ఆకు, పసుపు కొమ్ము, నెమలీకన్ను, ఆవుపేడ, ఆవు పెరుగు యీ వస్తువులు ప్రతిదానిని కొంచెము కొంచెముగా తీసుకుని మొత్తము అన్నీ కలిపి పసుపు గుడ్డలో వేసి మూటకట్టి మీ ఇష్ట దైవముముందుంచి ధూప, దీపాదులు యిచ్చి కొబ్బరికాయ కొట్టి నైవేద్యము చెల్లించి మూలమంత్రముచే 108 సార్లు అభిమంత్రించి ఆ మూటను పురుషులయిన కుడి చేతి మణికట్టుకు లేదా దండకు కట్టుకొనవలెను. స్త్రీ అయిన ఎడమచేతి మణికట్టుకుగాని దండకుగాని కట్టుకొనవలెను.

అపమృత్యువులు, దీర్ఘవ్యాధులు తొలగి పోవుటకు తంత్రము

ఎన్నిమందులు వాడినా నయముకాని మొండివ్యాధులు కలవారికి భూత, ప్రేత, పిశాచ బ్రహ్మ రాక్షసాది బాధలు పొందుచున్న వారికి యీ దిగువను వ్రాసిన విధముగా చేసిన యెడల అపమృత్యు భయములు గ్రహబాధలు తొలగిపోయి ఆరోగ్యము కలుగును.

విధానము : మట్టి కొత్తమూకుడు తెచ్చి దానిలో ఆముదము ఒక భాగము, నువ్వుల నూనె ఒక భాగము, నెయ్యి ఒక భాగము పోసి వుంచవలెను. తెలుపు, ఎరుపు నలుపు(మూడు కులాలదారము) దారములు మూడు కలిపి వత్తిగా చేసి మూకుడులో వేసి రోగిని తూర్పు ముఖముగా కూర్చొన బెట్టి ఈ నూనెగల మూకుడును రోగిచుట్టూ మూడు సార్లు దిగదుడిచి పెట్టవలెను. తరువాత నవధాన్యాలను నల్లటి గుడ్డలోవేసి రోగిచుట్టూ మూడుసార్లు దిగదుడవవలెను. ఈ దిగదుడిచిన నవధాన్యములు నూనె మూకుడుని తిన్నగా తీసుకుని శివాలయానికి వెళ్ళి నల్లగుడ్డలో వున్న నవధాన్యాదులను క్రింద పెట్టి దానిపై నూనె మూకుడును పెట్టి దీపం వెలిగించవలెను.

ఏనాడు రోగికి దిగదుడిచి శివాలయమునకు తీసుకుని వెళ్ళి దీపారాధన చేసిన వ్యక్తి తిన్నగా ఒక నూతి వద్దకుగాని చెరువు వద్దకుగాని వెళ్ళి తలపై నుంచి తాను కట్టుకున్న బట్టలతో సహా స్నానము చేసి యింటికిరావలెను. ఈ విధముగా మూడు శని వారములు గాని, లేదా వరుసగా మూడురోజులుగాని చేస్తే ఎంతటి బాధలయినా తొలగిపోవును.

వ్యాపారము అభివృద్ధి అధికలాభము కలుగుటకు యంత్రము

ఇది చేసి చూచి నిదర్శనము చూచుకొనుడు.

90	7	8	8
8	9	7	6
77	27	8	1
7	5	79	74

ఈ యంత్రాన్ని రెండు పలుచని రాగిరేకుల మీద దీపావళి నాటి రాత్రి యినుపగంటముతో వ్రాసి మీ యిష్ట దైవము ముందు వుంచి కొబ్బరి కాయ కొట్టి నమస్కరించి దుకాణముయొక్క గుమ్మముపైన చిన్న మేకులతో ఒక యంత్రాన్ని కొట్టవలెను. రెండవయంత్రాన్ని డబ్బుల పెట్టెలో పెట్టి వుంచుకొనిన యెడల వ్యాపారము వృద్ధి ధనలాభము కలుగును.

సర్వజ్వరాలు తగ్గుటకు యంత్రము

ఇది చేసి చూచి నిదర్శనము చూచుకొనుడు.

93	33	15	45
45	4	4	52
44	28	87	9
54	5	39	93

ఈ యంత్రాన్ని తెల్లకాగితము మీద మసిబొగ్గుతో వ్రాసి మడత బెట్టి పీలరంగు గుడ్డలో మూటబెట్టి జ్వరము తగిలిన వారికుడిచేతి దండకు కట్టి, కొబ్బరికాయ ఆరోజున రాత్రి దిగ దుడిచి నాలుగుత్రోవలు కలిసినచోట కొట్టి పారవేస్తే జ్వరము తగ్గిపోవును.

Scanned with OKEN Scanner

పాము ఇంట్లోకి చేరకుండుటకు యంత్రము

ఇది చేసి చూచి నిదర్శనము చూచుకొనుడు

9	4	9	51
14	4	4	52
3	28	87	91
7	5	39	45

ఈ యంత్రాన్ని అరటి ఆకుమీద వేలి గోరుతో వ్రాసి ఆ అరటి ఆకును రెండు చేతుల తోను నలిపి, ఆ రసాన్ని యింటి ఆవరణలో చల్లితే ఇంట్లోకి పాము రాకుండా వుండును. మరియు ఇదే యంత్రాన్ని పలుచని రాగిరేకు మీద గంటంతో వ్రాసి యింటిలో పాతిపెడితే ఆ యింట్లోకి పాములు రావు.

మనస్సులో గల కోర్కెలను నెరవేర్చే యంత్రము

ఇది చేసి చూచి నిదర్శనము చూచుకొనుడు.

8	15	2	7
6	8	12	11
14	9	8	1
4	5	10	3

ఈ యంత్రాన్ని ఆదివారము రోజు తెల్ల కాగితము మీద పసుపు దుంపరసంతో దానిమ్మ పుల్ల ముంచి వ్రాయవలెను. యంత్రం క్రింద తనకు కావలసిన కోరిక వ్రాసి ఆ కాగితాన్ని చుట్టగా చుట్టి పువ్వుల మాలలో వేసి దీపము వెలిగించవలెను. దీపము ముందు తాను కూర్చొని "హ్రీం హం సః" అనే మంత్రాన్ని వెయ్యిసార్లు జపించవలెను. ఈ విధముగా మూడు ఆదివారాలు చేస్తే తన కోరిక నెరవేరును.

విద్యాబుద్ధులు వృద్ధి అగుటకు యంత్రము

ఇది చేసి చూచి నిదర్శనము చూచుకొనుడు.

73	91	28	8
7	3	93	96
94	94	7	1
4	6	75	79

ఈ యంత్రాన్ని శుక్లపాడ్యమి రోజునుంచి పౌర్ణమివరకు ప్రతి రోజు విడువకుండా తాను భోజనము చేసే కంచములో మంచి గంధములో దానిమ్మ పుల్ల కలము ముంచి వ్రాసి దానిలో పాయసము పోసుకుని తింటూ వుండే మంచి తెలివి తేటలు గలిగి బుద్ధి చురుకుగా వుండి విద్య అభివృద్ధి చెందును.

ఆవులు గేదెలు ఎక్కువగా పాలిచ్చే యంత్రము

ఇది చేసి చూచి నిదర్శనము చూచుకొనుడు.

93	60	18	16
63	13	34	46
74	11	21	91
44	52	56	57

ఈ యంత్రాన్ని పలుచని రాగి రేకుమీద గంటముతో ఆదివారమునాడు వ్రాసి మీ యిష్ట దైవము ముందు వుంచి కొబ్బరి కాయ కొట్టి నైవేద్యము పెట్టి నమస్కరించి గుగ్గిలము పొగవేసి మూడు కులాల దారముతో చుట్టి గేదెకు గాని ఆవుకు గాని మెడలో కట్టిన ఎక్కువ పాలిచ్చును.

అధికారులు వశ్యమగుటకు యంత్రము

ఇది చేసి చూచి నిదర్శనము చూచుకొనుడు.

36	58	1	3
1	9	62	61
87	45	1	8
8	5	83	82

ఈ యంత్రాన్ని పలుచని రాగి రేకు మీద గంటముతో వ్రాసి మీ యిష్టదైవము ముందు వుంచి కొబ్బరి కాయ కొట్టి నైవేద్యము పెట్టి యంత్రము తీసి మడిచి సిల్కు దారముతో చుట్టి దండకు కట్టుకొని అధికారుల వద్దకు వెడితే మీకు కావలసిన పనులు సులభముగా నెరవేరగలవు.

తలచిన కార్యములు నెరవేరుటకు యంత్రము

ఇది చేసి చూచి నిదర్శనము చూచుకొనుడు.

6	44	9	51
4	4	2	52
87	28	87	91
9	5	39	65

ఈ యంత్రాన్ని పలుచటి రాగి రేకుమీద యినుప గంటముతో వ్రాసి మీ యిష్టదైవము ముందు వుంచి కొబ్బరి కాయ కొట్టి నైవేద్యము పెట్టి రాగి రేకు తీసి దానిలో కుక్క గోరు పెట్టి మడిచి పట్టుదారముతో చుట్టి దండకు కట్టుకొనిన సర్వకార్యములు నెరవేరును.

దృష్టి దోషము నివారణ యగుటకు యంత్రము

ఇది చేసి చూచి నిదర్శనము చూచుకొనుడు.

46	1	85	85
8	9	22	25
37	27	9	55
7	9	39	8

ఈ యంత్రమును మంగళ వారము నాడు రాగి రేకు మీద గంటముతో వ్రాసి మీ యిష్ట దైవము ముందు వుంచి కొబ్బరి కాయ కొట్టి నైవేద్యము పెట్టి గుగ్గిలం పొగవేసి మడత పెట్టి పట్టుదారముతో చుట్టి పిల్లల మెడలో కట్టిన యెడల దృష్టి దోషము నివారించును మరితగలదు.

శత్రువును జయించుటకు యంత్రము

ఇది చేసి చూచి నిదర్శనము చూచుకొనుడు.

6	3	2	7
6	3	10	9
12	7	8	1
4	5	8	11

ఈ యంత్రాన్ని తెల్ల జిల్లేడు ఆకుమీద వ్రాసి యంత్రము క్రింద శత్రువు పేరు వ్రాసి మంగళవారం రోజున శ్మశానములో పాతిపెడితే ఎంతటి గొప్ప శత్రువయినా లొంగిపోతాడు.

పసిబిడ్డలకు రక్షా యంత్రము

ఇది చేసి చూచి నిదర్శనము చూచుకొనుడు.

19	19	19	19
19	19	19	19
19	19	19	19
19	19	19	19

ఈ యంత్రాన్ని రాగిరేకు మీద గంటముతో వ్రాసి మీ యిష్ట దైవము ముందు వుంచి కొబ్బరికాయ కొట్టి నైవేద్యము పెట్టి పట్టు దారముతో ఈయంత్రాన్ని చుట్టి చిన్న పిల్లల మొలలో గాని మెడలో గాని కడితే చంటి పిల్లల బాల గ్రహ దోషాలు గాలి దోషాలు దృష్టి దోషాలు సమస్తము తగ్గిపోయి సౌఖ్యముగా వుంటారు.

Scanned with OKEN Scanner

మంత్ర, యంత్ర, తంత్రములు సిద్ధించుటకు ఆవశ్యకమైన ఉపాయములు

సాధకునకు మంత్రములు సిద్ధించుటకు సద్గురువు యందు భక్తి మంత్రములయందు శ్రద్ధ, సదాచారము, సాహసము ముఖ్యముగా కావలయును. సాధారణముగా ఒక మనిషి చేత పనిచేయించు కొనదలచిన అతని మనస్సును ఎంతో సంతోషపెడితేనేగాని పని జరుగుటలేదు. అట్టి విషయములలో దేవతలంచేత పనులు చేయించు కొనదలచిన ఆ దేవతలను భక్తిశ్రద్ధాలుంతే ఎంత సంతోష పెట్టవలసి యున్నదో సులభముగా తెలియుచున్నది. మరియూ యిది కలియుగము గావున యితర యుగములయందు మంత్రములకు చెప్పిన జపసంఖ్యకు యీ కలియుగములో నాలుగురెట్లు ఎక్కువ జపము చేయవలయును. మరియూ మంత్రము సిద్ధించే వరకూ బ్రహ్మచర్య వ్రతము పలుపుట, ఒంటిపూట భోజనము, నేలపై పరుండుట మొదలైన సదాచారములు ముఖ్యముగా చేయవలయును. అందుకు శాస్త్ర ప్రమాణము ఈ విధముగా కలదు.

శ్లో. జిహ్వాదగ్ధా పరాన్నేనహస్తౌ దగ్ధౌ ప్రతి గ్రహాత్ ।
మనోదగ్ధంపర స్త్రీభిః కథం సిద్ధిర్వరాననే ।

తా॥ పరాన్న భోజనము వలన నాలుక కాలి పోవుచున్నది. దానములు పుచ్చుకొనుట వలన చేతులు చెడిపోవుచున్నవి. పర స్త్రీల వలన మనస్సు చెడిపోవు చున్నది. ఇట్లుండగా సాధకునకు మంత్రసిద్ధి ఎట్లు కలుగును.

అని యీ విధముగా పూర్వపు మహర్షులు వాక్రు వక్కాణించి యున్నారు. కనుక సాధకులు సదాచారముతో శ్రద్ధా భక్తి, విశ్వాసములతో జపసంఖ్యకు నాల్గురెట్లు ఎక్కువగా మంత్ర జపములు జేసిన యెడల మంత్రసిద్ధిని బడయగలరు.

సమస్తమూ కర్మఫలము వల్లనే కలుగును

శ్లో॥ సుఖం దుఃఖం భయం శోకమానందం కర్మణః ఫలం ।
సుకర్మణః సుఖం హర్ష మితరే పాపకర్మణః ।
(బ్రహ్మ వైవర్త పురాణం, గణపతి ఖండం)

తా॥ సుఖ దుఃఖములు, భయ శోకములు, ఆనందము ఇవి అన్నియూ (తాను చేసిన) కర్మ ఫలములే, సుఖము ఆనందములు సత్కర్మ ఫలములు. తదితరమైన (దుఃఖము - భయము - శోకములు) దుష్కర్మ యొక్క ఫలములు.

ద్వాత్రింశ దక్షరగణపతి మాలా మంత్రము

మూలమంత్రము : "ఓం శ్రీం హ్రీం క్లీం గణేశ్వరాయ బ్రహ్మ స్వరూపాయ గురవే సర్వసిద్ధి ప్రదాయ విఘ్నేశాయ నమోనమః"

విధానము : గణపతియొక్క ఈ మంత్రజపము సమస్త కోరికలను నెరవేర్చి, ధర్మార్థ కామ మోక్షములను యిచ్చునట్టిది సమస్తమైన సిద్ధులను యిచ్చునట్టిది అయి యున్నది. దీనిని ఐదు లక్షలు జపము జేసినచో మంత్ర సిద్ధి యగును. భారతదేశములో మంత్ర సిద్ధిని పొందిన వ్యక్తి విఘ్నతుల్యుడగును. అట్టి సిద్ధి పొందిన వ్యక్తి యొక్క పేరును స్మరించినంత మాత్రముననే సమస్త విఘ్నములు పారిపోవును. అట్టివాడు నిశ్చయముగా మహావక్తయు, మహాసిద్ధుడు, సమస్తసిద్ధులు లభించినవాడు, శ్రేష్ఠులైన కవులలో శ్రేష్ఠుడు, విద్వాంసుల గురువుకు గురువు జగత్తునకు సాక్షాత్తు వాక్పతియూ కాగలడు.

విఘ్నములు తొలగిపోయి కోరికలు నెరవేరుటకు

మూలమంత్రము : "ఓం గం గ్లౌం గణపతయే విఘ్నవినాశినే స్వాహా"

విధానము : గోలోక నివాసిని యగు రాధాదేవి గణేశుని యీ షోడశాక్షరీ మంత్రమును జపించి తత్ఫలితముగా తన ప్రాణధనుడైన శ్రీకృష్ణుని పొందినది. ఒక లక్ష జపము చేసినచో మంత్ర సిద్ధియగును. చేసెడి ప్రయత్నములలో విఘ్నములు వచ్చు చుండెడివారు, ఈ మంత్ర, జపము చేసి, తమ ప్రయత్నము లలో ప్రారబ్ధవశమున గాని, మరియే యితర కారణముల వల్లగాని వచ్చెడి విఘ్నములను నివారణ చేసికొని, కోరిన కోరికలను నెరవేర్చుకొనగలరు.

గణపతి షడక్షరీ మంత్రము

మూలమంత్రము : "వక్రతుండాయ హుం"

విధానము : బ్రహ్మదేవుడు తానొనర్చెడి సృష్టి కార్యక్రమములో విఘ్నములు ఎన్నోమార్లు వచ్చుచుండుట వల్ల గణేశుని యీ మంత్రమును జపించి, గణపతి అనుగ్రహము పొంది, అటు పిమ్మట నిర్విఘ్నముగా తన సృష్టి కార్యక్రమమును నెరవేర్చెను. తామొనర్చెడి ప్రయత్నములు పూర్తి కాకుండా తరచు విఘ్నములు సంభవించు చుండెడివారు. గణేశుని యీ షడక్షరీ మంత్రమును భక్తి పూర్వకముగ జపించి, విఘ్నములు రాకుండా చేసికొని, గణపతి అనుగ్రహమువల్ల కార్యసాఫల్యత పొందవచ్చును. కార్తికేయ స్వామి ఈ మంత్రమును జపించి తత్ఫలితముగా తారకాసురుని వధించెను.

గణపతి దశాక్షరీ మంత్రము

మూలమంత్రము : "గం క్షీ ప్ర ప్రసాద నాయ నమః"

విధానము : దుఃఖమువల్ల పీడింపబడుచు దిక్కులేని వారై అన్ని విధముల బాధలు పడుచూ జ్ఞానారియనెడి రాక్షసుని గెలిచెడి విధానము తెలియక బాధలు పడుచున్న దేవతలు విఘ్నమూర్తి ఉపదేశించిన ఈ మంత్రమును జపించిరి. తత్ఫలితముగా జ్ఞానారి యనెడి రాక్షసేశ్వరుని బాధలనుంచి విముక్తి పొంది, తిరిగి తమ స్వర్గరాజ్యమును పొంది సుఖపడిరి. ఆపదలు, దుఃఖములు బాధలలో వుండి దిక్కులేని వారై తమ కష్టములు తొలగించుకొనుటకు ఏ మార్గమూ తెలియనివారు, తోచనివారునగు మానవులు ఈ మంత్ర జపము చేసి తమను ముట్టడించి యున్న ఆపదలు - కష్టములు - దుఃఖముల నుంచి విముక్తిని పొంది గణేశుని అనుగ్రహము వల్ల సమస్త సుఖములు - సంపదలు పొందవచ్చును.


వివిధ గణేశ గాయత్రీ మంత్రములు

1. "ఓం విఘ్నరాజాయ విద్మహే । హస్తి ముఖాయ ధీమహి తన్నోదంతి ః ప్రచోదయాత్ ।
2. "ఓం తత్పురుషాయ విద్మహే । వక్రతుండాయ ధీమహి । తన్నోదంతి ః ప్రచోదయాత్ ।
3. "ఓం ఏకదంతాయ విద్మహే । వక్రతుండాయ ధీమహి । తన్నోదంతి ః ప్రచోదయాత్"
4. "ఓం లంబోదరాయ విద్మహే । మహోదరాయ ధీమహి । తన్నోదంతిః ప్రచోదయాత్"
5. "ఓం మహోత్కాయ విద్మహే । వక్రతుండాయ ధీమహి । తన్నోదంతిః ప్రచోదయాత్ ।

విధానము : వేదములు, ఉపనిషత్తులు, పురాణములలో చెప్పబడిన పై ఐదు విధములైన గణేశగాయత్రీ మంత్రము గణపతి భక్తులకు సమస్త శుభములను - లాభములను కలిగించునవై యున్నవి. కాన గణపతి గాయత్రీ మంత్రములు ఈ ఐదింటిలో తమకు యిష్టమైన ఏ గాయత్రీమంత్రజపమును జేసినప్పటికీ ఒకే విధమైన ఫలితములు లభించగలవు. వీటి జపమువల్ల విఘ్నములు తొలగిపోవుట, మనోవాంఛలు నెరవేరుట, ఆపదలు - కష్టములు - దుఃఖములు

Scanned with OKEN Scanner

శ్రీ చక్ర మహా యంత్రము



Scanned with OKEN Scanner

తొలగిపోవుట, సమస్త సంపదలు లభించుట, వశీకరణశక్తి, మేధాశక్తి, కవిత్వము చెప్పగలుగుట – మొదలుగాగల ఫలితములు పొంద వచ్చును. ఇంతేగాక ధర్మ, అర్థ, కామ, మోక్షములనెడి చతుర్విధ పురుషార్థములు గణేశ గాయత్రీ మంత్రజపమువల్ల లభించును.

వివిధ గణపతి మంత్రములు

మహాగణపతి మంత్రములు

1. "ఓం శ్రీం హ్రీం క్లీం గ్లౌం గం గణపతయే వర వరద సర్వజనం మే వశమానయ స్వాహా"
2. "ఓం హ్రీం గం హ్రీం మహాగణపతయే స్వాహా"
3. "ఓం హ్రీం గం హ్రీం వశమానయ స్వాహా"

హేరంబ గణపతి మంత్రములు

1. "ఓం గూం నమః
2. "గం క్షిప్ర ప్రసాదనాయ నమః"

హరిద్రా గణపతి మంత్రము

ఏకాక్షర మంత్రము – "గ్లౌం"

ఉచ్ఛిష్ట గణపతి మంత్రము

"ఓం హస్తి పిశాచిని స్వే స్వాహా"

విధానము : పైన వివరించిన వివిధ గణపతి మంత్రములలో ఎవరికి యిష్టము వచ్చిన మంత్రమును వారు జపించి మంత్రసిద్ధి పొందవచ్చును. ఉచ్ఛిష్ట గణపతి మంత్రమును మాత్రము అశుచిగా, ఎంగిలి నోటితో జేయవలయునని, ఫలములనో, ఉండ్రాళ్ళనో తినుచూ మానసికముగా జపించవలెను. తంత్ర శాస్త్రములలో చెప్పబడియున్నది మిగతా గణపతి మంత్రములన్నియూ స్నానముచేసి, శుచియై జపించవలెను. వీటిలో ఏ మంత్రమును జపించినప్పటికి, ఎవరు ఏ కోరికతో జపింతెదరో వారికి ఆయా ఫలితములు శీఘ్రముగా లభించగలవు.

సమస్తమైన కష్టములు తొలగించే సులభమైన గణపతి మంత్ర జప విధానము

మూలమంత్రము : "ఓం గం గణపతయే నమః"

విధానము : ఉదయం స్నానముచేసి పరిశుద్ధుడై, పవిత్ర ప్రదేశములో దర్భలతో చేసిన చాపమీదగాని, పీటమీదగాని, తూర్పు దిక్కుగానో ఉత్తర దిక్కుగానో ముఖము వుండునటుల కూర్చొన వలెను గణపతి విగ్రహమును గానిచిత్రపటమును గాని ఎదుట పెట్టుకొనవలెను గంధము, పుష్పము, అక్షతలతో గణపతిని పూజించి ధూప, దీప నైవేద్యములను సమర్పించి, "ఫలానా పని నెరవేరుటకుగాను ప్రతిరోజూ నేను యీ మంత్రమును యింత సంఖ్యలో జపము చేయదలచితిని" అని మొదటిరోజున సంకల్పము చేయవలెను. అటు తరువాత ఏకాగ్రచిత్తుడై పై గణపతి మంత్ర జపమును ప్రారంభించవలెను.

జపసమయములో జపము ప్రారంభించి నప్పటినుంచి పూర్తి అయ్యేటంత వరకు గణపతికి కుడివైపున నేతిలో వెలిగించిన దీపమువుంచవలెను. దీపము క్రింద అక్షతలు, పుష్పములు వుంచ వలెను. ప్రతిరోజూ 108 మాలలు జపము చేయుట శ్రేష్ఠము అనగా ఒక్కొక్క మాలకు 108 మంత్రజపము అగును. 108 మాలలు అనగా పదకొండువేల ఆరువందల అర్వైనాల్గు పర్యాయములు పై మంత్రమును ప్రతి రోజూ జపము చేయుట ఉత్తమము. అలా చేసినచో త్వరగా ఫలితములు కనిపించును. ఆ మాదిరిగా వీలుకానివారు 55 మాలలు (అయిదు వేల తొమ్మిదందల నలభై) గాని, 31 మాలలు (మూడు వేల మూడువందల నలభై ఎనిమిది) గాని, 11 మాలలు (పదకొండు వందల ఎనిభై ఎనిమిది పర్యాయములు) గాని మంత్రజపముచేయవచ్చును. తాను కోరు కొనిన పని నెరవేరు నంతవరకు యీ జపము చేయుచుండవలెను. స్వయముగా జపము చేయజాలని వారుబ్రాహ్మణునిచే ఈ జపము జేయించుకొనవచ్చును.

ఏ విధమైన ప్రత్యేక కోరికయూ లేనివారు ప్రతిరోజూ పై గణపతి మంత్రమును ఏదో ఒక నియమిత సంఖ్యలో అనగా 108 పర్యాయములు గాని ఒక వెయ్యి ఎనిమిది పర్యాయములు గాని, అంతకంటె ఎక్కువ పర్యాయములు గాని జపము జేయుచున్నచో, అట్టి వ్యక్తికి సమస్తమైన శుభఫలితములు కలుగును. అతడు అన్ని విధముల అభివృద్ధి పొందును.

పై మంత్ర జపమువల్ల భార్యా భర్తల మధ్యవుండే తగవులు, కుటుంబ కలహములు, ఫ్యాక్టరీలలో సమ్మెలు, వ్యాపార నష్టము, కోర్టు వ్యవహారములు, ప్రభుత్వ సంబంధమైన చిక్కులు, ఋణబాధలు, మొండి వ్యాధులచే బాధింపబడుట – మొదలుగాగల సమస్తమైన ప్రాపంచిక కష్టములు–బాధల నుంచి విముక్తి పొంద వచ్చును. ఈ రీతిగా ఈ మంత్ర జపముచేసి గణపతి అనుగ్రహమువల్ల తమ కష్టములను సులభముగా నివారణ జేసికొనవచ్చును.

ఉచ్ఛిష్ట గణపతి ఉపాసనా మంత్రములు

తంత్ర శాస్త్రగ్రంథములలో ఉచ్ఛిష్ట గణపతి మంత్రము 'మంత్రము లన్నింటి సారము' అని వర్ణింపబడి యున్నది. ఈ దేవతను ఆరాధించుటకు తిథి, వార నక్షత్రాది నియమములు ఏవియూ లేవు. ఉపవాసాది నియమములు కూడా లేవు. ఎవరు ఏ కోరికతో ఈ దేవుని ఆరాధింతెదరో వారికి ఆ కోరిక నెరవేరును.

ఈ దేవుని ఆరాధించు విధానములు రకరకములుగా వున్నవి అయినప్పటికీ ఎక్కువ గ్రంథముల అభిప్రాయానుసారము యీ దైవమును ఆరాధించుటకు పూజాదులు చేయవలసిన పనిలేదు. కేవలము మానసికముగా ఈ మంత్రజపము చేసిన చాలును.

లడ్డూలు తింటూ జపము చేయవలెనని కొన్ని గ్రంథములు ఫలములను భక్షిస్తూ జపము చేయవలెనని కొన్ని గ్రంథములు చెప్పుచున్నవి. కాన ఎవరి వీలుననుసరించి వారు ఈ చెప్పిన విధముగా జేయవచ్చును. పదహారువేలు జపము జేసినచో మంత్రసిద్ధి యగును.

సంకల్పము : అస్య శ్రీ ఉచ్ఛిష్ట గణేశ మంత్రస్య – సుఘోర ఋషిః – నిచిడ గాయత్రీ ఛందః । ఉచ్ఛిష్ట గణపతిర్దేవతా । మమ అభీష్ట సిద్ధ్యర్థే జపే వినియోగః ।

అంగన్యాసము : ఓం సుఘోర ఋషయే నమః శిరసి । ఓం నిచిడ గాయత్రీ ఛందసే నమః ముఖే । ఓం ఉచ్ఛిష్ట గణపతయే నమః హృదయే । వినియోగాయ నమః సర్వాంగే ।

కరన్యాసము : ఓం అంగుష్ఠాభ్యాం నమః । ఓం తర్జనీభ్యాం స్వాహా ఓం మధ్యమాభ్యాం వషట్ । ఓం అనామికాభ్యాం హుం । ఓం కనిష్ఠి కాభ్యాం వౌషట్ । ఓం కరతలకర పృష్ఠాభ్యాంఫట్ ।

హృదయన్యాసము : ఓం హృదయాయనమః । ఓం శిరసేస్వాహా ఓం శిఖాయై వషట్ । ఓం కవచాయహుం । ఓం నేత్రత్రయాయ వౌషట్ । ఓం అస్త్రాయ ఫట్ ।

ధ్యానము :

రక్తమూర్తిం గణేశంచ సర్వాభరణ భూషితం ।
రక్త వస్త్రం త్రినేత్రంచ రక్తపద్మాసనే స్థితం ।
చతుర్భుజం మహాకాయం ద్విదంతం సుస్మితాననం ।
ఇష్టం చ దక్షిణేహస్తే దంతం చ దధతః కరే ।

Scanned with OKEN Scanner

పాశాంకుశౌ చ హస్తాభ్యాం జటామండల వేష్టితం ।
లలాటే చంద్రరేఖాఢ్యం సర్వాలంకార భూషితం ॥

మంత్రములు :

1. "ఓం హస్తి పిశాచి లిఖే ఠః ఠః"
2. "ఓం హస్తి పిశాచి లిఖే స్వాహా"
3. "ఓం గం హస్తి పిశాచి లిఖే స్వాహా"
4. "ఓం నమోభగవతే ఏకదంష్ట్రాయ హస్తిముఖాయ లంబోదరాయ ఉచ్ఛిష్ట మహాత్మనే ఆం క్రోం హ్రీం గం ఘే ఘే స్వాహా"
5. "ఓం హస్తిముఖాయ లంబోదరాయ ఉచ్ఛిష్ట మహాత్మనే ఆంక్రోం హ్రీం క్లీం హ్రీం హ్రూం ఘే ఘే ఉచ్ఛిష్టాయ స్వాహా"
6. "ఓం నమః ఉచ్ఛిష్ట గణేశాయ హస్తి పిశాచి లిఖేస్వాహా"

విధానము : పై మంత్రములలో ఎవరికి యిష్టము వచ్చిన మంత్రమును వారు జపము చేయవచ్చును. పదహారు వేలు జపము చేసినచో మంత్రసిద్ధి యగును.

సిద్ధిపొంది ఈ దిగువ ప్రయోజనములు కలుగుటకై యీ మంత్రమును ఈ దిగువ విధముగా జపము చేయవలెను.

1. రాజద్వారము, అరణ్యము, సభ, జనసమూహము, వివాదము, కోర్టు వగైరా వ్యవహారములు, యుద్ధము, శత్రువు వల్ల భయము - ప్రమాదము, జూదము, ఆపత్కాలము, అగ్ని ప్రమాదము, దొంగల భయము, సింహవ్యాఘ్రాది భయము సర్పము మొదలుగాగల విష జంతు భయములు సంభవించినప్పుడు ఈ దేవుని స్మరించినంత మాత్రముననే సమస్త భయములు, విఘ్నములు నశించును.

2. మూలమంత్రముతో ఉత్తరేణు సమిధలను 108 పర్యాయములు అభిమంత్రించి అగ్నిలో హోమము చేసినచో సాధకునకు సౌభాగ్య ప్రాప్తియగును.

3. ఎవరిపేరును తలచుకొని యీ మూల మంత్రమును ఒక వెయ్యి జపము చేసెదరో ఆ వ్యక్తి సాధకునకు వశ్యమగును.

4. వివాహము కావలసిన పురుషుడు ఈ మంత్రమును పదివేలు జపముచేసినచో, యోగ్యురాలైన భార్య లభించును.

5. ఈ మంత్రమును ఒక లక్ష జపము చేయుటవల్ల ప్రభువు, రెండు లక్షలు జపము చేయుటవల్ల ప్రభు కుటుంబము పదిలక్షలు జపము చేయుటవల్ల ప్రభువు యొక్క సమస్త పరివారము మొదలైన వారందరూ సాధకునకు వశమగుదురు.

6. ఈ మంత్రమును కాగితము మీద వ్రాసి సిద్ధిపొందిన మూలమంత్రముతో దానిని 108 పర్యాయములు మంత్రించి ఆకాగితమును తావీజులో పెట్టి మూసివేసి, దానికి సాంబ్రాణి పొగగాని, అగరుపుల్లల పొగ గాని వేసి ఆ తావీజును మెడలో ధరించినచో సౌభాగ్యవృద్ధియూ, అంతటను రక్షణయూ లభించును.

మహాసరస్వతీ ఉపాసనామంత్రములు

మహాసరస్వతీ ఉపాసనవల్ల బుద్ధిబలము, వివేకము, ఆలోచనాశక్తి, లౌకిక జ్ఞానము, ఆధ్యాత్మిక జ్ఞానము లభించును.

శుంభ - నిశుంభులు దేవలోకమును ఆక్రమించుకొని, దేవేంద్రుని పదభ్రష్టుని చేసినప్పుడు, దేవతలు తమ అధికారములను తమకు తిరిగి ప్రాప్తింప చేయవలసినదిగా 'దేవి'ని ప్రార్థించిరి. అప్పుడు పార్వతీదేవి వారికి దర్శనమిచ్చెను. ఆ సమయమున పార్వతీదేవి శరీరమునుంచి సరస్వతీదేవి ఉదయించెను. ఆమెకు 'కౌశికి' యని పేరు పెట్టిరి. ఆమె యొక్క రూపలావణ్యములను చూచి శుంభ నిశుంభుల దూతలైన చండ - ముండులు తమ ప్రభువులతో "ఈ సుందరాంగిని పొందుట దానవపతికి గౌరవప్రదముగా నుండగలదని" సూచించిరి. అందుమీద సుగ్రీవుడనెడి దూత ద్వారా దానవ ప్రభువులు కౌశికీదేవికి తమ కోరికను తెలియపరచిరి. ప్రణయ వర్తమానమును తీసుకువచ్చిన దూతతో కౌశికీదేవి యుద్ధరంగములో నన్ను జయించి నా దర్పమును అణచిన వాడే నాకు భర్తకాగల అధికారి కాన మీ ప్రభువులను నన్ను యుద్ధమున జయించి భార్యగా పొందవలసినదని చెప్పుమని బదులు చెప్పెను.

ఈ వార్తను విని శుంభ - నిశుంభులు క్రోధోన్మత్తులై తమ సేనాపతియైన ధూమ్రలోచనుని దేవిపైకి యుద్ధమునకు పంపగా అతడామెచేతిలో మృతిచెందెను. అనంతరము చండ ముండులు కూడా ఆమెచేత మరణముపొందిరి. విభ్రాంతులైన శుంభ - నిశుంభులు తమ సైన్యమునంతను సమీకరించుకొని "కౌశికీదేవి" పైకి యుద్ధమునకు వచ్చిరి. అప్పుడు 'దేవి' ఘంటానాదము చేయగా, దేవతలు మరియు వారిశక్తులు అన్నీ అచ్చట ప్రవేశించిరి. ఆ సమయమున దేవి శరీరమునుంచి చండికాదేవి ఆవిర్భవించెను. ఆ ఉభయ పక్షములమధ్య భయంకరమైన పోరాటము జరుగగా దైత్యసేన నశింపసాగెను. అట్టి పరిస్థితిలో రక్తబీజుడనెడి రాక్షసుడు రణరంగమునకు వచ్చెను. అతడి శరీరమునుండి ఎన్ని రక్తపు చుక్కలు నేలమీదపడునో, అందరు దైత్యులు ఉద్భవింతురు. ఇది అతని ప్రభావము రక్తబీజునితో పోరాట మొనర్చుటలో దేవసేన భయభీతుల నొందెను. ఆ పరిస్థితిని చూచి చండికాదేవి 'రక్తబీజుని ఒక్క రక్తపు చుక్కకూడ నేలపైన పడకుండా అతని రక్తమునంతను త్రాగుచుండ వలసినదిగా' కాళికాదేవికి ఆజ్ఞాపించెను. తత్ఫలితముగా దేవసైన్యము శక్తివంతమైనదయ్యెను. పోరాటములో రక్తబీజుడు మరణించెను. అనంతరము శుంభ-నిశుంభులు కూడా యుద్ధమున మరణించిరి.

ఈ రీతిగా అజ్ఞానము మరియు అవివేకములనెడి అంధకారమును నాశమొనర్చుట కేర్పడిన సామూహిక రూపమే మహాసరస్వతి.

మహాసరస్వతీ మంత్రములలో ముఖ్యమైన మంత్రము లను కొన్నింటిని యిచ్చట వివరించుచున్నాము.

మహాసరస్వతి జపమును ప్రారంభించుటకు ముందుయీ దిగువ నమస్కార శ్లోకమును చదివి, ఆ తరువాత జపమును ప్రారంభించవలెను.

నమస్కార శ్లోకము

"నీహారహార ఘనసార సుధాకరాభాం ।
కల్యాణదాంకనకచంపక దామభూషాం
ఉత్తుంగ పీనకుచకుంభ మనోహరాంగీం ।
వాణీంనమామి మనసా వచసా విభూత్యై"

ఒకటవ మంత్రము

సంకల్పము : అస్య శ్రీ ఓం ప్రణోదేవి మంత్రస్య భరద్వాజ ఋషిః గాయత్రీఛందః సరస్వతీదేవతా । ఓం నమః బీజం । ఓం నమశ్శక్తిః । ఓం నమః కీలకం । మమ అభీష్ట కార్యసిద్ధ్యర్థే జపే వినియోగః

అంగన్యాసము : ఓం భరద్వాజ ఋషయేనమః శిరసి । గాయత్రీ ఛందసే నమోముఖే । సరస్వతీ దేవతాయైనమో హృదయే । ఓం నమః బీజాయ నమోగుహ్యే ఓం నమః శక్తయేనమః పాదయోః ఓం నమః కీలకాయ నమో నాభౌ వినియోగాయనమః సర్వాంగే

కరన్యాసము : ఓం అంగుష్ఠాభ్యాంనమః । ప్రణోదేవీ తర్జనీభ్యాం నమః సరస్వతీ మధ్యమాభ్యాంనమః । వాజేభిర్వాజినీవతీ అనామికాభ్యాంనమః ధీనామ కనిష్ఠికాభ్యాంనమః విత్ర్యవతు కరతల కరపృష్ఠాభ్యాం నమః ఏవం హృదయాదిన్యాసః

మంత్రము : "ఓం ప్రణోదేవి సరస్వతీ వాజేభిర్వాజినీవతీ । ధీనామ విత్ర్యవతు."

విధానము : ఈ మంత్రజపము సాధకునకు తన జీవితములో ఏ విషయమును గురించి అసంతృప్తి గలదో ఆ అసంతృప్తిని పోగొట్టి ఆ విషయములో అతనికి పూర్ణమైన సంతృప్తి కలుగురీతిని అనుగ్రహించును.

రెండవ మంత్రము

సంకల్పము : అస్యశ్రీ ఆనోదివ మంత్రస్య అత్రిఋషిః త్రిష్టుప్ ఛందః సరస్వతీ దేవతా హ్రీం బీజం । హ్రీం శక్తిః హ్రీం కీలకం మమ అభీష్ట కార్యసిద్ధ్యర్థే జపే వినియోగః

అంగన్యాసము : అత్రి ఋషయేనమః శిరసి । త్రిష్టుప్ ఛందసే నమోముఖే సరస్వతీ దేవతాయైనమో హృది హ్రీం బీజాయ నమోగుహ్యే హ్రీం శక్తయేనమః పాదయోః హ్రీం కీలకాయ నమోనాభౌ వినియోగాయనమః సర్వాంగే ।

కరన్యాసము : హ్రీం ఆనోదివ అంగుష్ఠాభ్యాంనమః బృహతః పర్వతాదా సరస్వతీ తర్జనీభ్యాం నమః యజతాగంతు యజ్ఞం మధ్య మాభ్యాం నమః హవందేవీజుజుషాణాఘృతాచీ అనామికాభ్యాంనమః । శగ్మాంనో కనిష్ఠ కాభ్యాంనమః । వాచము శతీశృణోతు కరతలకరపృష్ఠాభ్యాం నమః

ఏవం హృదయాదిన్యాసః

మంత్రము : "హ్రీం ఆనోదివో బృహతః పర్వతాదా సరస్వతీ యజతాగంతు యజ్ఞం / హవందేవీ జుజుషాణాఘృతాచీ శగ్మానో వాచముశతీ శృణోతు"

విధానము : ఈ మంత్రము ఏకోరికతో చేసెదరో ఆ కోరిక మహాసరస్వతీ అనుగ్రహమువల్ల నెరవేరును.

మూడవ మంత్రము

సంకల్పము : అస్య శ్రీ ఐమం చితమే మంత్రస్య - కృత్సిమద ఋషిః - అనుష్టుప్ ఛందః - సరస్వతీ దేవతా - ఐం బీజం - ఐం శక్తిః ఐం కీలకం - మమ అభీష్ట కార్యసిద్ధ్యర్థే జపే వినియోగః.

అంగన్యాసము : ఓం కృత్సమద ఋషయేనమః శిరసి - అనుష్టుప్ ఛందసే నమోముఖే - సరస్వతీ దేవతాయై నమో హృదయే - ఐం బీజాయ నమోగుహ్యే - ఐం శక్తయే నమః పాదయోః - ఐం కీలకాయ నమోనాభౌ - వినియోగాయ నమః సర్వాంగే ।

కరన్యాసము : ఐ మంచితమే అంగుష్ఠాభ్యాం నమః - నదీతమేదేవితమే తర్జనీభ్యాం నమః - సరస్వతీ మధ్య మాభ్యాం నమః అప్రశస్త ఇవస్మసి అనామి కాభ్యాంనమః । ప్రశస్తి మంబకనిష్ఠ కాభ్యాం నమః - నస్కృధి కరతల కరపృష్ఠాభ్యాం నమః । ఏవం హృదయాదిన్యాసః ।

మంత్రము : "ఐ మంచితమే నదీతమే దేవితమే సరస్వతీ అప్రశస్త ఇవస్మసి ప్రశస్తిమంబ నస్కృధి"

విధానము : ఈ మంత్ర జపమువల్ల ధనాభావము, అప్రతిష్ఠలు తొలగిపోయి, ప్రతిష్ఠ ధనసంపదలు, గొప్పదనములు లభించును.

తారామంత్రములు

సంకల్పము : అస్యశ్రీ తారామంత్రస్య । అక్షోభ్య ఋషిః । బృహతీ ఛందః తారాదేవతా । హ్రీం బీజ త్రీం శక్తిం, హూం కీలకం, మమ అభీష్ట సిద్ధయే జపే వినియోగః ।

మంత్రము : "హ్రీం త్రీం హూం"

విధానము : ఈ మంత్రమును పదిలక్షలు జపము చేసినచో మంత్రసిద్ధి యగును. ఈ మంత్రజపమువల్ల సాధకుడు గొప్ప పండితుడు, కవి కాగలడు. అంతేగాదు, యితరులు అతనిని జయించ జాలనంతటి శక్తివంతుడగును. అతని యింట సరస్వతీ - లక్ష్మీ రెండూ నివసించుటేగాక, ప్రజలకు ఆనం దము, రంజకత్వముల నివ్వగల వాడగును ప్రజలు అతని పట్ల గౌరవ - ఆదరణలు గలవారగుదురు.

బ్రహ్మదేవుడు ఉపాసించిన తారా మంత్రము

"ఓం త్రీం హ్రీం హూం హ్రీం హూం ఫట్"

విష్ణుదేవుడు ఉపాసించిన తారా మంత్రములు

1. "ఐం హ్రీం శ్రీం క్లీం సౌః హూం ఉగ్రతారే హూం ఫట్"
2. "ఓం హూం హ్రీం క్లీం సౌః హూం ఫట్"

చతుర్ముఖుడు ఉపాసించిన తారామంత్రము

1. "ఐం హ్రీం శ్రీం క్లీం హం సౌః హూం ఉగ్రతారే హూం ఫట్"
2. "ఓం హూం హ్రీం క్లీం హం సౌః హూం ఫట్"

ఏక జటా మంత్రము

1. "ఓం హ్రీం హూం హ్రీం హూం ఫట్"
2. "త్రీం హ్రీం హూం ఫట్"

నారాయణీ మంత్రము

మంత్రము : "త్రీం హూం ఫట్ క్లీం ఐం"

విధానము : ఈ పై నగల తారామంత్రములలో ఎవరికి యిష్టము వచ్చిన తారామంత్రమును వారు జపించవచ్చును. సంకల్పము పరితములు ప్రథమములోగల తారామంత్రములో వలెనే అవి గ్రహించవలెను,

నీల సరస్వతీ మంత్రము

సంకల్పము : అస్యశ్రీ నీల సరస్వతీ మంత్రస్య । బ్రహ్మాఋషిః । గాయత్రీ ఛందః । నీల సరస్వతీ దేవతా । మమ అభీష్ట సిద్ధ్యర్థే జపే వినియోగః

మంత్రము : "ఓం శ్రీం హ్రీం క్లూంసః హూం ఫట్ నీల సరస్వత్యై స్వాహా"

విధానము : ఈ నీల సరస్వతీ మంత్రమును ఎవరు ఏ కోరికతో జపము చేసెదరో వారికి ఆయా కోరికలు నెరవేరును.

మధుమతీ మంత్రము

సంకల్పము : అస్యశ్రీ మధుమతీ మంత్రస్య మధుఋషిః । త్రిష్టుప్ ఛందః మధుమతీ దేవతా । మమ అభీష్ట సిద్ధ్యర్థే జపే వినియోగః ।

మంత్రము : "ఓం హ్రీం క్రోం క్లీం హంటం స్వాహా"

విధానము : ఈ మంత్ర జపమువల్ల కోరిన రీతిగా శీల - గౌరవాదులు గల భార్య లభించును. ఒక లక్ష జపము చేసినచో మంత్రసిద్ధి యగును. మధుమతీ దేవత అనుగ్రహమువల్ల కోరుకొన్న రీతిగా సుఖ - భోగములు లభించును. యాభై లక్షలు పై మంత్ర జపము చేసినచో విద్యలలో పారంగతుడగును.

వివిధ భోగముల నిచ్చెడి ప్రమోదా మంత్రము

సంకల్పము : అస్య శ్రీ ప్రమోదా మంత్రస్య । శక్తి ఋషి । గాయత్రీ ఛందః । ప్రమోదాదేవతా । మమ అభీష్ట సిద్ధ్యర్థె జపే వినియోగః ।

మంత్రము : "హ్రీం ప్రమోదే స్వాహా"

విధానము : ఈ మంత్ర జపమువల్ల సాధకుడు నానా విధములైన భోగముల ననుభవించును.

బందీదేవి మంత్రము

సంకల్పము : అస్య శ్రీ బందీ మంత్రస్య । భైరవ ఋషి । త్రిష్టుప్ ఛందః । బందీ దేవతా । మమ అభీష్ట సిద్ధ్యర్థే । జపే వినియోగః

మంత్రము : "ఓం హిలి హిలి బందీ దైవ్యై నమః"

విధానము : ఈ మంత్ర జపమువల్ల మానవుడు తాను ఏ సంకల్పములో ఈ జపము చేయునో ఆ సంకల్పము నెరవేరును ఒక లక్ష జపము చేసినచో మంత్రసిద్ధి యగును.

చెరసాల నుంచి విడిపించే బంది దేవి మంత్రము

సంకల్పము : అస్య శ్రీ బందీ మంత్రస్య । భైరవఋషిః । త్రిష్టుప్ ఛందః । బందీ దేవతా । మమ అభీష్ట సిద్ధ్యర్థే । జపే వినియోగః ।

మంత్రము : "ఐం హ్రీం శ్రీం బందీ అముకం బంధమోక్షం కురుకురుస్వాహా"

విధానము : చెరసాలలో వున్న వ్యక్తిని విడిపించుటకై ఈ మంత్రమును జపము చేయవలెను. ఈ మంత్రములో అముకం అని వున్న చోటున చెరసాల నుంచి విడిపించ వలసిన వ్యక్తి పేరును చేర్చి 'అముకం' అనే మాట తీసివేయవలెను. ఈ మంత్ర జపము రోజుకు ఒక వెయ్యి వంతున చేయుచుండవలెను. మంత్ర ప్రభావమువల్ల త్వరలోనే చెరసాల యందున్న వ్యక్తి విడుదలయగును.

వటయక్షిణీ మంత్రము

సంకల్పము : అస్య శ్రీ వట యక్షిణీ మంత్రస్య । విశ్రవాఋషిః । పంక్తిః ఛందః । యక్షిణీ దేవతా మమ అభీష్ట సిద్ధ్యర్థే । జపే వినియోగః ।

మంత్రము : "శ్రీం శ్రీం యక్షిణీ హం హం హం స్వాహా"

విధానము : ఈ మంత్రము రోజుకు ఒక వెయ్యి వంతున జపముచేయుచున్నచో కొంత కాలమునకు వటయక్షిణీ అనుగ్రహించినదై సాధకునకు గల సమస్త కోరికలను నెరవేర్చును.

వ్యాధి నివారణ చేసే విశాలాక్షి మంత్రము

మంత్రము : "ఓం ఐం విశాలే హ్రీం శ్రీం క్లీం స్వాహా"

విధానము : ఈ మంత్రమును ఒక లక్ష జపము చేసినచో అట్టి వ్యక్తి రోగనివారణ పొందుటేగాక దీర్ఘాయువు గలవాడగును.

శత్రుభయము లేకుండాచేసి, శత్రునిరోధము చేసే వారాహి మంత్రము

అస్య శ్రీ శత్రుమారిణః మంత్రస్య । కపిలఋషిః అనుష్టుప్ ఛందః । వారాహివార్తాళీ దేవతా । మమ అభీష్ట సిద్ధ్యర్థే జపే వినియోగః.

మంత్రము : "ఐం గ్లౌం ఠం ఠం ఠం హం స్వాహా"

విధానము : ఈ మంత్రమును ఒక లక్ష జపము చేసినచో వారాహి వార్తాళీదేవి అనుగ్రహమువల్ల అతనికి శత్రుభయము లేకుండా పోవుటేగాక, శత్రువు అతనికి కలిగించే ప్రమాదము శత్రువునకే ఎదురు తగులును.

శత్రునాశన మొనర్చే ధూమావతీ మంత్రము

సంకల్పము : అస్య శ్రీ ధూమావతీ మంత్రస్య పిప్పలాదఋషిః నివృచ్ఛందః । జ్యేష్ఠా దేవతా । మమ అభీష్ట సిద్ధ్యర్థే జపే వినియోగః.

మంత్రము : "ధూం ధూం ధూమావతి స్వాహా"

విధానము : ఈ మంత్రమును ఒక లక్ష జపము చేయుట వల్ల సాధకునకు కీడును కలిగించుచున్న శత్రువులు నాశనమగుదురు. వారు అతనికి ఏవిధముగు కీడును చేయజాలక పోవుటేగాక, అట్టి వారు తమ చెడ్డపనుల వల్ల కలిగే దుష్ఫలితమును తామే అనుభవించుచుందురు.

శీతలామంత్రము

సంకల్పము : అస్య శ్రీ శీతలా మంత్రస్య । ఉపమన్యు ఋషిః బృహతీ ఛందః । శీతలాదేవతా । మమ అభీష్ట సిద్ధ్యర్థే । జపే వినియోగః

మంత్రము : "హ్రీం శ్రీం శీతలాయై నమః"

విధానము : ఈ మంత్రమును పదివేలు జపము చేసినచో మశూచి, స్ఫోటక వ్యాధులు నివారణయగును.

స్వప్నేశ్వరీ మంత్రము

సంకల్పము : అస్య శ్రీ స్వప్నేశ్వరీ మంత్రస్య । పిప్పలాద ఋషిః । నివృచ్ఛందః । స్వప్నేశ్వరీ దేవతా । మమ అభీష్ట సిద్ధ్యర్థే జపే వినియోగః

మంత్రము : "ఓం శ్రీం స్వప్నేశ్వరీ కార్యం మే వద స్వాహా"

విధానము : ఈ మంత్రమును ఒక లక్ష జపము చేసినచో మంత్ర సిద్ధి యగును. అటు తరువాత ఏదైనా ఒక విషయము తెలిసికొనదలచినప్పుడు రాత్రి సమయమున పదివేలు ఈ మంత్ర జపము చేసి, నేలపైన చాపవేసుకొని, దానిపైన ఆ రాత్రి నిద్రించవలెను. ఆ రోజున స్త్రీ సంగమము చేయకుండా బ్రహ్మచర్యము పాటించవలెను. ఈ రీతిగా చేసినచో ఆ రోజు రాత్రి స్వప్నేశ్వరీదేవి కలలో కనిపించి, మీరు ఏవిషయమును తెలిసికొను తలంపుతో జపము చేసిరో దానిని గురించిన భవిష్యత్తును గురించి కలలో చెప్పును.

ఉచ్ఛిష్ట చాండాలినీ మంత్రము

సంకల్పము : అస్య శ్రీ ఉచ్ఛిష్ట చాండాలీ మంత్రస్య । మతంగ ఋషిః అనుష్టుప్ ఛందః । మాతంగీ దేవతా । అభీష్ట సిద్ధ్యర్థే జపే వినియోగః

మంత్రము : "ఓం హ్రీం ఐం శ్రీ నమోభగవతీ ఉచ్ఛిష్ట చాండాలీ శ్రీ మాతంగేశ్వరీ సర్వజన వశంకరీ స్వాహా"

విధానము : ఈ మంత్రమును ఒక లక్ష జపము చేసినచో మంత్రసిద్ధి యగును. ఈ మంత్ర ప్రభావమువలన సాధకునకు జగద్వశీకరణశక్తి లభించును.

Scanned with OKEN Scanner

బాణేశీ మంత్రము

సంకల్పము : అస్య శ్రీ బాణేశీ మంత్రస్య । మోహన ఋషి । బాణేశీ దేవతా మమ అభీష్ట సిద్ధ్యర్థే జపే వినియోగః

మంత్రము : "ద్రాం ద్రీం క్లీం బ్లూం సః"

విధానము : ఈ మంత్రము ఒక లక్ష జపము చేసినచో మంత్రసిద్ధి యగును. ఇట్టి వ్యక్తికి ప్రతి జీవి వశీకరణమగును. వివాహము కాని కన్య ఈ మంత్ర జపము చేసినచో ఆమెకు భర్త లభించును.

కామేశీ మంత్రము

సంకల్పము : అస్య శ్రీ కామేశీమంత్రస్య । సంమోహన ఋషి । గాయత్రీ చందః । కామేశీదేవతా । మమ అభీష్ట సిద్ధ్యర్థే జపే వినియోగః

మంత్రము : "హ్రీం క్లీం ఐం బ్లూం స్త్రీం"

విధానము : ఈ మంత్రమును ఒక లక్ష జపము చేసినచో మంత్రసిద్ధి యగును. అతడు మన్మధునివలె లోక రంజకుడు, స్త్రీ రంజకుడు అగును.

బాలా మంత్రము

సంకల్పము : అస్య శ్రీ బాలామంత్రస్య । దక్షిణామూర్తి ఋషి । పంక్తి చ్ఛందః । బాలాదేవతా । క్లీం శక్తిః సౌః బీజం మమ అభీష్ట సిద్ధ్యర్థే జపే వినియోగః

మంత్రము : "ఐం క్లీం సౌః"

విధానము : ఈ మంత్రమును మూడు లక్షలు జపము చేసినచో మంత్ర సిద్ధియగును. ఈ మంత్రసిద్ధి వల్ల అపమృత్యు భయము తొలగిపోవును. దీర్ఘవ్యాధులు నివారణయగును. ఆత్మజ్ఞానము, కవిత్వము చెప్పగల సామర్థ్యములు లభించును.

బాలాత్రిపురా గాయత్రీ మంత్రము

మంత్రము : క్లీం త్రిపురాదేవ్యై విద్మహే - కామేశ్వర్యై ధీమహి - తన్నః (క్లిన్నే) బాలా ప్రచోదయాత్

విధానము : ఈ మంత్ర జపము చేయు సాధకునకు సమస్త సిద్ధులు లభించును. అతడు ఏకోరికతో మంత్ర జపము చేయునో ఆ కోరిక నెరవేరును.

రహస్యమైన వివిధ బాలా మంత్రములు

సంకల్పము : అస్య శ్రీ బాలా మంత్రస్య । దక్షిణామూర్తి ఋషిః పంక్తి చ్ఛందః బాలాదేవతా । ఐం బీజం క్లీ శక్తిః సౌః కీలకం । మమ అభీష్ట సిద్ధ్యర్థే జపే వినియోగః

మంత్రములు : (1) "హ్రీం క్లీం హంసః" (2) "క్లీం హ్రీం క్లీం సౌః హ్రీం క్లీం ఓం" (3) "ఐం క్లీం సౌః బాలాత్రిపురే స్వాహా"

విధానము : ఈ పై మూడు మంత్రములలో ఎవరికి ఏ మంత్రము యిష్టమో ఆ మంత్రజపము చేయవచ్చును. అతడు ఏ కోరికతో మంత్రజపము చేయునో ఆ కోరిక నెరవేరును.

కవిత్వము చెప్పగల శక్తినియిచ్చే బాలా మంత్రం

సంకల్పము : అస్యబాలా మంత్రస్య । దక్షిణామూర్తి ఋషి గాయత్రీ చందః । త్రిపురా బాలా దేవతా । మమ అభీష్ట సిద్ధ్యర్థే జపే వినియోగః

మంత్రము : "హ్రీం శ్రీం క్లీం త్రిపురా భారతీ కవిత్వం దేహి"

విధానము : ఈ మంత్ర జపము చేయుటవల్ల సాధకునకు చక్కని కవిత్వము చెప్పగల సామర్థ్యము లభించి గొప్ప కవికాగలడు.

ఆరోగ్యము ఐశ్వర్యములు ఇచ్చే బాలా మంత్రము

సంకల్పము : అస్య శ్రీ బాలా మంత్ర్యస్య । దక్షిణామూర్తి ఋషిః గాయత్రీ ఛందః । త్రిపురాబాలా దేవతా । మమ అభీష్ట సిద్ధ్యర్థే జపే వినియోగః

మంత్రము : "హ్రీం హ్రీం హ్రీం ప్రౌఢ త్రిపురే ఆరోగ్యమైశ్వర్యం దేహి స్వాహా"

విధానము : ఈ మంత్రమువల్ల సాధకుడు ఆరోగ్యవంతుడు, ఐశ్వర్య వంతుడూ అయి సమస్త సుఖములను అనుభవించ గలడు.

సమస్త శుభములనిచ్చే బాలా మంత్రము

సంకల్పము : అస్య శ్రీ బాలా మంత్రస్య । దక్షిణామూర్తి ఋషిః గాయత్రీ ఛందః । త్రిపురా బాలాదేవతా । మమ అభీష్ట సిద్ధ్యర్థే జపే వినియోగః

మంత్రం : "హ్రీం శ్రీం క్లీం త్రిపురేభువనే సర్వం శుభం సాధయ స్వాహా"

విధానము : ఈ మంత్ర జపము చేయుటవల్ల సాధకునకు అన్ని విధములైన శుభములు లభించి జీవితమును సుఖవంతము గను ఆనందవంతముగను చేసికొనగలడు.

ఆధ్యాత్మిక జ్ఞానమును, ప్రాపంచిక విద్యలను లభింపజేసే బాలా మంత్రము

సంకల్పము : అస్య శ్రీ బాలా మంత్రస్య దక్షిణామూర్తి ఋషి । గాయత్రీ ఛందః । త్రిపురా బాలా దేవతా । మమ అభీష్ట సిద్ధ్యర్థే జపే వినియోగః

మంత్రము : "హ్రీం శ్రీం క్లీం బాలా త్రిపురే మదాయత్తాం విద్యాం కురుకురు నమః స్వాహా"

విధానము : ఈ మంత్రజపము చేయు సాధకునకు ఆధ్యాత్మిక జ్ఞానము సమస్తమైన ప్రాపంచిక విద్యలు లభించును.

సమస్తమైన కోరికలు నెరవేర్చెడి బాలా మంత్రము

సంకల్పము : అస్య శ్రీ బాలా మంత్రస్య । దక్షిణామూర్తి ఋషిః గాయత్రీ ఛందః । త్రిపుర బాలాదేవతా । మమ అభీష్ట సిద్ధ్యర్థే జపే వినియోగః

మంత్రము : "హ్రీం శ్రీం క్లీం పరాపరే త్రిపురే సర్వమీప్సితం సాధయ స్వాహా"

విధానము : ఈ మంత్రజపము చేయుటవల్ల సాధకునకు సమస్తమైన కోరికలు బాలాత్రిపురాదేవి అనుగ్రహమువల్ల నెరవేరి సమస్తమైన సుఖభోగములను అనుభవించును. ఈ దిగువ వ్రాసిన సంకల్పమును చదివి ఆ తరువాత జపమును ప్రారంభించవలెను.

Scanned with OKEN Scanner

సంకల్పము

అస్య బాలమంత్రస్య । దక్షిణామూర్తి ఋషిః । గాయత్రి ఛందః త్రిపురాబాల దేవతామమ అభీష్ట సిద్ధ్యర్థే జపే వినియోగః

మంత్రములు

"క్లీం క్లీం శ్రీం శ్రీం హ్రీం త్రిపురా లలితే మదీప్సితాం యోషితం దేహి । వాంఛితం కురుకురు స్వాహా

విధానము

ఈ మంత్రమును జపముచేయు సాధకునకు అతడు కోరు కొనిన భార్య లభించును. భార్యా భర్తలు అన్యోన్య ప్రేమ గలవారై ఆనందముగ నుందురు.

జగద్వశీకరణమును లభింపచేసే బాలా మంత్రము

సంకల్పము

అస్య శ్రీ బాలామంత్రస్య । దక్షిణామూర్తి ఋషిః గాయత్రీ ఛందః । త్రిపురా బాలాదేవతా । మమ అభీష్టసిద్ధ్యర్థే జపే వినియోగః ।

మంత్రము

"క్లీం క్లీం క్లీం శ్రీం శ్రీం శ్రీం హ్రీం హ్రీం హ్రీం త్రిపురసుందరీ సర్వం జగన్మమ వశం కురు కురు మహ్యం బలం దేహి స్వాహా ।

విధానము

ఈ మంత్రము జపము చేయు సాధకునకు జగద్వశీకరణ శక్తి లభించును. తద్వారా అతనికి పలుకుబడి వృద్ధియగును. ప్రజాసేవలో జీవితము గడపదలచు కొనినవారు, సాంఘిక సేవలోను, రాజకీయములలోను పనిచేయువారు, పనిచేయ దలచెడి వారునగు వ్యక్తులు ఈ మంత్రజపము చేయుచున్నచో అభివృద్ధికి రాగలరు.

లఘు శ్యామా మంత్రము

సంకల్పము

అస్య శ్రీ లఘుశ్యామా మంత్రస్య । మదనఋషిః । నృచద్గా యత్రీ ఛందః । దేవీ లఘుశ్యామా దేవతా । ఐం బీజం । స్వాహా శక్తిః । మమ అఖిలాభీష్ట సిద్ధ్యర్థే జపే వినియోగః ।

మంత్రము

"ఐం నమః ఉచ్ఛిష్ట చాండాలీ మాతంగీ సర్వవశంకరీ స్వాహా"

ఈ మంత్ర జపమువల్ల సాధకుడు సమస్తమైన సిద్ధులను పొందును.

అన్నపూర్ణా మంత్రము

సంకల్పము

అస్య శ్రీ అన్నపూర్ణా మంత్రస్య । ద్రుహిణఋషిః । కృతిచ్ఛందః । అన్నపూర్ణేశ్వరీ దేవతా । మమ అఖిలాభీష్టసిద్ధ్యర్థే జపే వినియోగః

మంత్రము

ఓం హ్రీం శ్రీం క్లీం నమః భగవతి మాహేశ్వరీ అన్నపూర్ణే స్వాహా

విధానము

ఈ అన్నపూర్ణా మంత్ర జపమువల్ల సాధకుడు తన మనస్సులో గల కోరికలను అన్నింటిని నెరవేర్చుకొన గలుగును.

వారాహ మాధవ మంత్రము

మంత్రము

"ఓం నమో భగవతే వరాహరూపాయ భూర్భువః స్వః పతయే భూపతిత్వం మే దేహి దాపయ స్వాహా"

విధానము

ఈ మంత్రజపమువల్ల సాధకుడు అమితమైన భూసంపదకు అధిపతి కాగలడు.

శివ మంత్రము

మంత్రము

"ఓం హౌం నమశ్శివాయ"

విధానము

ఈ మంత్రజపమువల్ల సాధకుడు సమస్త పాపముల నుంచి విముక్తుడై ఐశ్వర్యవంతుడగును.

అన్నాధిపతి మంత్రము

మంత్రము

"గ్లాం అన్నం మహ్యమన్నం మేదేహి / అన్నాధిపతయే / మమఅన్నం ప్రదాపయస్వాహా గ్లాం"

విధానము

ఈ మంత్రజపము చేయుటవల్ల సాధకుడు తన యింట అంతులేని ఆహారపదార్థములు గలవాడగుటయే గాక షడ్రసోపేతమైన విందుభోజనములు చేయుగల అదృష్టవంతుడగును.

వివిధ అన్నపూర్ణా మంత్రములు

సంకల్పము

అస్య శ్రీ అన్నపూర్ణా మంత్రస్య । ద్రుహిణఋషిః । కృతిచ్ఛందః । అన్నపూర్ణేశ్వరీ దేవతా । మమ అఖిల అభీష్ట సిద్ధ్యర్థే జపేవినియోగః

మంత్రములు

1. "ఓం హ్రీం నమః భగవతి మహేశ్వరి అన్నపూర్ణే స్వాహా"
2. "ఓం హ్రీం శ్రీం క్లీం నమః భగవతి మహేశ్వరి మమ అభిమతం అన్నం దేహి అన్నపూర్ణే స్వాహా ।
3. "ఓం శ్రీం హ్రీం నమో భగవతి ప్రసన్న పారిజాతేశ్వరి అన్నపూర్ణే స్వాహా
4. "ఓం శ్రీం హ్రీం నమః భగవతి మహేశ్వరి ప్రసన్న వరదే అన్నపూర్ణే స్వాహా"

విధానము

ఈ మంత్రములలో ఎవరికి ఏ మంత్రము యిష్టమగునో వారు ఆ మంత్రమును జపించవచ్చును. ఈ మంత్రజపమువల్ల సాధకుడు తన మనస్సులోగల కోరికలను నెరవేర్చుకొనవచ్చును.

జ్యేష్ఠ లక్ష్మి మంత్రము

సంకల్పము

అస్య శ్రీ జ్యేష్ఠ లక్ష్మి మంత్రస్య । బ్రహ్మ ఋషిః ఉష్ణిక్ఛందః । జ్యేష్ఠ లక్ష్మి ర్దేవతా । హ్రీం బీజం । శ్రీం శక్తిః । మమ అభీష్టసిద్ధ్యర్థే జపే వినియోగః

మంత్రము

"ఐం హ్రీం శ్రీం జ్యేష్ఠ లక్ష్మి స్వయంభువే హ్రీం జ్యేష్ఠాయై నమః"

విధానము

ఈ మంత్ర జపముచేయు సాధకునకు డబ్బు కొరతరాదు. జ్యేష్ఠాదేవి అను గ్రహమువల్ల అతనికి ఎల్లప్పుడూ ధనవృద్ధి యగుచుండును.

Scanned with OKEN Scanner

ఏం జ్యేష్ఠ గాయత్రీ మంత్రము

"ఓం రక్త జ్యేష్ఠా చ విద్మహే । నీంజ్యేష్ఠాయై ధీమహి । తన్నో లక్ష్మీః ప్రచోదయాత్ ॥"

విధానము

ఈ మంత్ర జపము చేయు సాధకునకు ధనలోపము ఎన్నటికిరాదు నానాటికి అతనికి ధనవృద్ధియగు చుండును.

అన్నద మంత్రము

అస్య శ్రీ జ్యేష్ఠా లక్ష్మీ మంత్రస్య । బ్రహ్మఋషిః । నృచద్గాయత్రీ ఛందః । వసుధాత్రీ దేవతా । గ్లాం బీజం హ్రీం శక్తిః । మమ అభీష్ట ప్రాప్త్యర్థే జపే వినియోగః ।

మంత్రము

"ఓం గ్లాం శ్రీం అన్నం మహ్యన్నం మేదేహి । అన్నాధిపతయే మమ అన్నం ప్రదాపయ స్వాహా శ్రీం క్లీం గ్లాం శ్రీం

విధానము

ఈ మంత్ర జపమువల్ల సాధకునకు భూసంపద ఐశ్వర్యము కోరిన భార్యయూ లభించును.

స్వప్నవారాహి జన వశంకర మంత్రము

అస్య శ్రీ స్వప్న వారాహి మంత్రస్య । ఈశ్వరఋషిః । జగతీ ఛందః । స్వప్న వారాహీదేవతా । ఓం బీజం । హ్రీం శక్తిః । ఠః ఠః కీలకం । మమ అభీష్ట సిద్ధ్యర్థే జపే వినియోగః ।

మంత్రము

"ఓం హ్రీం నమో వారాహి ఘోరే స్వప్నం ఠః ఠః స్వాహా ।

విధానము

ఈ మంత్ర జపము వల్ల సాధకునకు జనవశీకరణ శక్తి లభించును శత్రువులు ఈ మంత్రజపము చేయువానికి ఏ విధమైన అపకారమును చేయజాలక అతని ప్రతిభకులొంగిపోయి. తమ అసమర్థతకు లోలోపల సిగ్గుపడెదరు.

శత్రువులను దుష్టులను స్తంభింపచేసే వార్తాళీ మంత్రము

సంకల్పము

అస్య శ్రీ వార్తాళీ మంత్రస్య । శివఋషిః । అతి జగతీ ఛందః । వార్తాళీ దేవతా । మమ అఖిలా భీష్ట ప్రాప్త్యర్థే జపే వినియోగః ।

మంత్రము

"ఓం ఐం గ్లాం ఐం నమో భగవతి వార్తాళి వారాహి । వారాహముఖి ఐం గ్లాం ఐం అంధే అంధిని నమో రుంధే రుంధిని । నమోజంభే జంభిని । నమో మోహే మోహిని । నమః స్తంభే స్తంభిని । నమో ఐం గ్లాం ఐం । సర్వదుష్ట ప్రదుష్టానాం । సర్వేషాం సర్వవాక్చిత్త చక్షుర్ముఖగతి జిహ్వా స్తంభనం కురు కురు । శీఘ్రం వశ్యం కురు కురు ఐం గ్లాం ఐం ఠః ఠః హుం ఫట్ స్వాహా"

విధానము

ఈ మంత్ర జపమువల్ల సాధకుడు సమస్త శత్రువులను దుష్టులను స్తంభింపచేయ గలుగును. వారుచేసెడి అన్ని విధములైన దుష్కార్యములు, దుష్ప్రయత్నములు నెరవేరక ఆగిపోవును.

మాతంగేశ్వరి మంత్రము

మంత్రము

"ఐం క్లీం సౌః ఐం శ్రీ నమో భగవతి । మాతంగేశ్వరి మనోహరి । సర్వజన మనోహరి । సర్వరాజ వశంకరి । సర్వముఖ రంజని సర్వస్త్రీ పురుష వశంకరి । సర్వ దుష్ట మృగ వశంకరి । సర్వలోక వశంకరి । హ్రీం శ్రీం క్లీం ఐం"

విధానము

ఈ మంత్రజపమువల్ల సాధకుడు జనవశీకరణ శక్తి గలవాడగుటయేగాక, దుష్ట జంతువులను కూడ తన వశీకరణ శక్తికి లోబడి యుండునటుల చేసికొనగలుగును.

మాతంగీ గాయత్రీ మంత్రము

మంత్రము

"ఐం శుక ప్రియాయై విద్మహే । క్లీం కామేశ్వరీ ధీమహి । తన్నః శ్యామా ప్రచోదయాత్ ॥"

విధానము

ఈ సుప్రసిద్ధమైన మాతంగీ. గాయత్రీ మంత్రమును జపము చేసిన సాధకుడు సమస్త సిద్ధులను పొందును. ప్రభువువలెను ప్రభు పుత్రునివలెను – అతడు లోకములో శోభిల్లును.

గోపాల మంత్రము

సంకల్పము

అస్య శ్రీ గోపాల మంత్రస్య । నారద ఋషిః । విరాట్ ఛందః కృష్ణో దేవతా । క్లీం బీజం । స్వాహా శక్తిః మమ అభీష్ట సిద్ధ్యర్థే జపే వినియోగః ।

మంత్రము

క్లీం కృష్ణాయ గోవిందాయ "గోపీ జనవల్లభాయ స్వాహా"

విధానము

ఈ మంత్రము సమస్తమైన కోరికలను నెరవేర్చునట్టిది. ఈ మంత్రజపముచేయు సాధకుడు తన మనస్సులోగల కోరికను నెరవేర్చు కొనగలుగును.

దశావతార నృసింహ మంత్రము

సంకల్పము

అస్య శ్రీ దశావతార మంత్రస్య । అత్రి ఋషిః । జగతీ ఛందః । నృకేసర్యవతారవాన్ దేవతా । క్ష్రాం బీజం । ఓం శక్తిః । మమ అభీష్టసిద్ధ్యర్థే జపే వినియోగః ।

మంత్రము

"ఓం క్ష్రాం నమోభగవతే । నరసింహాయ । ఓం క్ష్రాం మత్స్య రూపాయ । ఓం క్ష్రాం కూర్మరూపాయ । ఓం క్ష్రాం వరాహరూపాయ । ఓం క్ష్రాం నృసింహ రూపాయ । ఓం క్ష్రాం వామనరూపాయ । ఓం క్ష్రాం పరశురామాయ। ఓం క్ష్రాం రామాయ । ఓం క్ష్రాం కృష్ణాయ । ఓం క్ష్రాం కల్కినేజయ జయ శాల గ్రామ నివాసినే । దివ్యసింహాయ । స్వయం భువే పురుషాయ నమః । ఓం క్ష్రాం ।

విధానము

ఈ మంత్రజపము వల్ల సాధకుడు తన కోరికలన్నిటిని సులభముగ నెరవేర్చు కొనవచ్చును. ఏ వాంఛతో యీ మంత్రమును జపముచేయుదురో, ఆవాంఛ సులభముగా నెరవేరును అంతమున మోక్షమును కలుగజేయును.

Scanned with OKEN Scanner

ఉదరరోగ నాశక మంత్రము

మంత్రము

"ఓం యో యో హనుమంత ఫం ఫలిత ధగ ధగిత ఆయురాషపరుడాహ ఓం"

విధానము

ఈమంత్ర జపము చేయుటవల్ల హనుమంతుని కృపచే సమస్తమైన ఉదర వ్యాధులు నివారణయగును.

గోవింద మంత్రము

సంకల్పము

అస్య శ్రీ గోవిందమంత్రస్యసమ్మోహనారద ఋషి। గాయత్రీ ఛందః। త్రైలోక్య మోహనో దేవతా। మమ అభీష్ట సిద్ధ్యర్థే జపే వినియోగః।

మంత్రము

"క్లీం హృషీ కేశాయ నమః"

విధానము

ఈ మంత్ర జపమువల్ల సాధకుడు సర్వ సంపదలను, ఐశ్వర్యములను, సుఖభోగములను పొందును. ఈ జపము చేయువానికి పొందనలవికాని సంపద ఏదియూ వుండదు.

గోపాల మంత్రము

సంకల్పము

అస్య శ్రీ ద్వాదశార్ణ గోపాల మంత్రస్య। బ్రహ్మఋషి। గాయత్రీ ఛందః। కృష్ణోదేవతా। మమ అభీష్ట సిద్ధ్యర్థే జపే వినియోగః।

మంత్రము

"శ్రీం హ్రీం క్లీం కృష్ణాయ గోవిందాయ స్వాహా"

విధానము

ఈ మంత్ర జపమువల్ల సాధకుడు స్త్రీలకు ఎక్కువ ప్రీతి కరుడగును. అతనియెడ స్త్రీలు తమకు తెలియకుండానే విచిత్రమైన విధముగా ఆకర్షింపబడెదరు.

రుక్మిణీ వల్లభ మంత్రము

సంకల్పము

అస్య శ్రీ షోడశార్ణ గోపాల మంత్రస్య। నారదఋషిః। అనుష్టుప్ ఛందః। రుక్మిణీ వల్లభో హరిర్దేవతా। మమ అభీష్ట సిద్ధ్యర్థే జపే వినియోగః।

మంత్రము

"ఓం నమో భగవతే రుక్మిణీ వల్లభాయ గోపీజనవల్లభాయ స్వాహా"

విధానము

ఈమంత్ర జపము వల్ల సాధకుడు లోకులనందరను సంమోహితు లనొనర్చి, తనవైపుకు వారికి తెలియకుండానే వారినందరిని ఆకర్షించు కొనగలుగును.

అష్టాక్షర కృష్ణ మంత్రము

సంకల్పము

అస్య శ్రీ అష్టాక్షర శ్రీ కృష్ణ మంత్రస్య। బ్రహ్మఋషిః। గాయత్రీ ఛందః। కృష్ణో దేవతా। మమ అభీష్ట సిద్ధ్యర్థే జపే వినియోగః।

మంత్రము

"క్లీం గోవల్లభాయ స్వాహా"

విధానము

ఈ మంత్ర జపమువల్ల సాధకునకు స్త్రీ వశీకరణ శక్తి. లభించును. స్త్రీ జనరంజకుడగును. స్త్రీలకు ప్రీతి పాత్రుడగును.

గోపాల మంత్రము

సంకల్పము

అస్య శ్రీ కృష్ణ మంత్రస్య। నారద ఋషిః। గాయత్రీ ఛందః కృష్ణోదేవతా। మమ అభీష్ట సిద్ధ్యర్థే జపే వినియోగః।

మంత్రము

"క్లీం కృష్ణ క్లీం"

విధానము

ఈ మంత్ర జపమువల్ల సాధకుడు కల్పవృక్షమును ఆశ్రయించినవానికి ఏరీతిని ఏకొరతయూ లేకుండా సమస్తమూ లభించిన వాడగునో ఆదేరీతిగా సమస్తమును పొందగలుగును.

సంతానము నిచ్చెడి కృష్ణ మంత్రము

సంకల్పము

అస్య శ్రీ గోపాల మంత్రస్య। నారద ఋషిః। అనుష్టుప్ ఛందః। సుత ప్రదః కృష్ణోదేవతా। మమ అభీష్ట సిద్ధ్యర్థే జపే వినియోగః।

మంత్రము

"దేవకీ సుత గోవింద వాసుదేవ జగత్పతే। దేహిమే తనయం కృష్ణ త్వామహం శరణం గతః"

విధానము

ఈ మంత్రమును ఒక లక్ష జపము చేసినవారికి శ్రీకృష్ణా నుగ్రహమువల్ల పుత్ర సంతతి కలుగును.

వ్యాధులను, దరిద్రమును పోగొట్టెడి రవి మంత్రం

సంకల్పము

అస్య శ్రీ సూర్య మంత్రస్య భృగు ఋషిః। గాయత్రీ ఛందః దివాకరో దేవతా। హ్రీం బీజం। శ్రీం శక్తిః మమ అభీష్ట సిద్ధ్యర్థే జపే వినియోగః।

మంత్రము

"ఓం హ్రీం ఘృణిః సూర్య ఆదిత్యోం శ్రీం"

విధానము

ఈ మంత్ర జపము చేయుటవలన సాధకుడు సమస్త వ్యాధులు, పేదరికము నుంచి విముక్తి పొందినవాడై ఆరోగ్యవంతుడు ఐశ్వర్యవంతుడు అగును.

పుత్ర సంతానమును, ధనమును యిచ్చెడి కుజమంత్రము

సంకల్పము

అస్య శ్రీ మంగళ మంత్రస్య। విరూప ఋషిః। గాయత్రీ ఛందః। ధరాత్మజో దేవతా। అభీష్ట సిద్ధ్యర్థే జపే వినియోగః।

మంత్రము

"ఓం హాం హం సం ఖం ఖః"

విధానము

ఈ మంత్ర జపముచేయువారికి పుత్రసంతతి ధన ధాన్యములు లభించును.

Scanned with OKEN Scanner

అంగారక గాయత్రీ మంత్రము

మంత్రము

"అంగారకాయ విద్మహే / శక్తి హస్తాయ ధీమహి / తన్నో భౌమః ప్రచోదయాత్"

విధానము

ఈ అంగార గాయత్రీ మంత్రజపమువల్ల పుత్రసంతతి, ధనధాన్యములు లభించును.

బృహస్పతి మంత్రము

సంకల్పము

అస్య శ్రీ బృహస్పతి మంత్రస్య బ్రహ్మ ఋషిః అనుష్టుప్ ఛందః । సురాచార్యో దేవతా । బృం బీజం మమ అభీష్ట సిద్ధ్యర్థే జపే వినియోగః ।

మంత్రము

'బృం బృహస్పతయే నమః"

విధానము

ఈ మంత్రజపము వల్ల శత్రు రోగాది పీడలు, స్వజనములో వచ్చెడి కలహములు నివారణ యగును. బృహస్పతి గ్రహ దోషమువల్ల స్త్రీలకు వివాహము అగుటలో అయ్యెడి ఆలస్యము తొలగిపోవును. పుత్ర సంతతి కలుగును.

శుక్ర మంత్రము

సంకల్పము

అస్య శ్రీ శుక్ర మంత్రస్య । బ్రహ్మఋషిః । విరాట్ ఛందః । దైత్య పూజ్యో దేవతా । అం బీజం । స్వాహాశక్తిః మమ అభీష్ట సిద్ధ్యర్థే జపే వినియోగః ।

మంత్రము

"ఓం వస్త్రం దేహి శుక్రాయ స్వాహా"

విధానము

ఈ మంత్రజపమువల్ల సాధకుడు సుఖభోగములు గలవాడగును. శుక్ర గ్రహ దోషమువల్ల ఏర్పడెడి సమస్త దోషములు తొలగిపోవును.

వేదవ్యాస మంత్రము

అస్య శ్రీ వ్యాస మంత్రస్య । బ్రహ్మ ఋషిః । అనుష్టుప్ ఛందః । సత్యవతీ సుతో దేవతా । వ్యాం బీజం । నమః శక్తిః మమ అభీష్ట సిద్ధ్యర్థే । జపే వినియోగః ।

1. "వ్యాం వేదవ్యాసాయ నమః"
2. "ఓం జూం సః వ్యాం వేదవ్యాసాయ నమః జూంఓం'

విధానము

ఈ మంత్రజపమువల్ల మంత్రసిద్ధి అయిన తరువాత సాధకునకు జనరంజకముగ కవిత్వము చెప్పగల శక్తి వచ్చును. ఉపన్యాసము చెప్పగల శక్తి శాస్త్ర గ్రంథములకు వ్యాఖ్యానము చెప్పగల శక్తియూ లభించగలదు. కీర్తి ప్రతిష్ఠలు, సంపదలు లభించు మృత్యుంజయ బీజాక్షరములతో కూడిన రెండు వేదవ్యాస మంత్రముల జపమువల్ల సాధకునకు వచ్చిన సమస్త ఉపద్రవములు తొలగిపోయి, కోరిన ఫలితములు లభించును.

మహా మృత్యుంజయ మంత్రము

సంకల్పము

అస్య శ్రీ మహామృత్యుంజయ మంత్రస్య । వామదేవక హోల వసిష్ఠ ఋషయః । పంక్తి గాయత్ర్యనుష్టుభశ్ఛందాంసి సదా శివ మృత్యుంజయ రుద్రా దేవతాః । హ్రీం శక్తిః । శ్రీం బీజం మమ అభీష్టసిద్ధ్యర్థే । జపే వినియోగః

మంత్రము

త్ర్యంబకం యజామహే / సుగంధిం పుష్టివర్ధనం / ఉర్వారుక మివబంధనాత్ మృత్యోర్ముక్షీయ మామృతాత్

విధానము

ఈ మంత్రజపము వల్ల సాధకుడు అపమృత్యు ప్రమాదము నుండి విముక్తుడగును. ఇష్టసిద్ధి లభించును. ప్రమాదములు గండములు ఆపదలనుంచి రక్షణ పొందును.

రుద్రమంత్రము

సంకల్పము

అస్య శ్రీ రుద్ర మంత్రస్య । బోధాయన ఋషిః । పంక్తిశ్ఛందః । రుద్రో దేవతా । మమ అభీష్ట సిద్ధ్యర్థే జపే వినియోగః ।

మంత్రము

'ఓం నమో భగవతే రుద్రాయ"

విధానము

జాతకరీత్యాగాని, గోచరరీత్యా గాని సంభవించిన వ్యాధులు అపమృత్యు దోషములు ఈ మంత్ర జపమువల్ల తొలగిపోవును. అంతేగాదు, శివానుగ్రహమువల్ల సాధకునకు సమస్త వాంఛితములు నెరవేరును దీర్ఘకాలముగా విడువకుండా బాధిస్తూ ఉన్న జ్వరము కూడా నివారణఅగును.

కుబేర మంత్రము

సంకల్పము

అస్య శ్రీ కుబేర మంత్రస్య । విశ్రవసఋషిః । బృహతీ ఛందః శివమిత్రం ధనేశ్వరో దేవతా । మమ అభీష్ట సిద్ధ్యర్థే జపే వినియోగః ।

మంత్రము

"యక్షాయ కుబేరాయ వైశ్రవణాయ ధనధాన్యాధిపతయే ధనధాన్య సమృద్ధిం మేదేహి దాపయ స్వాహా"

విధానము

ఈ మంత్రజపమువల్ల సాధకుడు ధనధాన్య సమృద్ధి గలవాడై సమస్త సుఖభోగములను అనుభవించును.

సమస్తములైన దారిద్ర్యములను పోగొట్టెడి కుబేర మంత్రము

సంకల్పము

అస్య శ్రీ కుబేర మంత్రస్య । విశ్రవసఋషిః । బృహతీ ఛందః । శివమిత్రం ధనేశ్వరో దేవతా । మమ అభీష్ట సిద్ధ్యర్థే జపే వినియోగః ।

మంత్రము

ఓం శ్రీం ఓం హ్రీం శ్రీం హ్రీం క్లీం శ్రీం క్లీం విత్తేశ్వరాయనమః ॥

విధానము

ఈ మంత్ర జపమువల్ల సాధకుడు సమస్తమైన దారిద్ర్యముల నుండి విముక్తి పొంది సిరిసంపదలు గలవాడగును.

Scanned with OKEN Scanner

గంగా మంత్రము

సంకల్పము

అస్య శ్రీ గంగా మంత్రస్య । వేదవ్యాసఋషిః । ప్రకృతిశ్ఛందః । గంగాదేవతా । మమ అభీష్ట సిద్ధ్యర్థే జపే విని యోగః

మంత్రము

1. "ఓం నమః శివాయై నారాయణ్యై దశహరాయై గంగాయై స్వాహా"

2. "ఓం హ్రీం శ్రీం నమోభగవతి గం గం గేతి నమో హాం ఫట్"

3. ఓం నమో భగవతి ఐం హిలి హిలి మిలి మిలి గంగే మాం పావయ పావయ స్వాహా"

విధానము

ఈ మూడు మంత్రములలోను ఎవరికి నచ్చిన మంత్రమును వారు జపము చేయవచ్చును. ఇందువల్ల సాధకుడు తన అభీష్టములను నెరవేర్చుకొనగలుగును. అతడు సమస్త పాపముల నుండి విముక్తి పొందినవాడై సమస్త భోగములను సుఖములను అనుభవించును.

మణికర్ణికా మంత్రము

సంకల్పము

అస్య శ్రీ మణికర్ణికా మంత్రస్య వేదవ్యాస ఋషిః । అతిశక్వరీ ఛందః । శ్రీ మణికర్ణికా దేవతా । మమ అభీష్ట సిద్ధ్యర్థే । జపే వినియోగః ।

మంత్రము

"ఓం ఐం హ్రీం శ్రీం క్లీం ఓం మం మణికర్ణి కాయై నమః ఓం"

విధానము

ఈ మంత్రమును మూడులక్షలు జపము చేయు సాధకుడు సమస్త సుఖములను, సమస్త భాగ్యములను, ధనమును సంతానమును పొందినవాడై ప్రాపంచికముగ సర్వవిధములైన సుఖభోగములను సంపదలను ఈ లోకమున అనుభవించి, అంతమున మోక్షమును పొందును. మంత్రసిద్ధి అయిన తరువాత కూడా ప్రతిరోజూ నూట ఎనిమిది పర్యాయములు మంత్ర జపము చేయుచుండుట శ్రేయస్కరము

అభీష్టములను నెరవేర్చెడి కార్తవీర్యార్జున మంత్రము

సంకల్పము

అస్య శ్రీ కార్తవీర్యార్జున మంత్రస్య । దత్తాత్రేయ ఋషిః అనుష్టుప్ ఛందః । కార్తవీర్యార్జునో దేవతా । ఓం బీజం । నమః శక్తిః । మమ అభీష్ట సిద్ధ్యర్థే జపే వినియోగః ।

మంత్రము

"ఓం ఫ్రాం వీం క్లీం భ్రూం ఆం హ్రీం క్రోం శ్రీం హ్రాం ఫట్ కార్తవీర్యార్జునాయ నమః"

విధానము

ఈ మంత్రమువల్ల సాధకుడు తనకుగల అభీష్టములను అన్నిటినీ నెరవేర్చుకొనగలడు.

అభీష్టములను నెరవేర్చెడి యితర కార్తవీర్యార్జున మంత్రములు

సంకల్పము

అస్య శ్రీ కార్తవీర్యార్జున మంత్రస్య । దత్తాత్రేయ ఋషిః । అనుష్టుప్ ఛందః । కార్త వీర్యార్జునో దేవతా । ఓం బీజం । నమః శక్తిః మమ అభీష్టసిద్ధ్యర్థే జపే వినియోగః ।

మంత్రము

1. "ఓం నమః కార్తవీర్యార్జునాయ హుం ఫట్ స్వాహా"

2. "ఓం నమో భగవతే కార్తవీర్యార్జునాయ హుం ఫట్ స్వాహా"

3. "కార్తవీర్యాయ విద్మహే । మహావీర్యాయ ధీమహి । తన్నో అర్జునః ప్రచోదయాత్"

4. "నమో భగవతే శ్రీ కార్తవీర్యార్జునాయ । సర్వ దుష్టాంతకాయ । తపోబల పరాక్రమ పరిపాలిత సప్తద్వీపాయ సర్వరాజ చూడామణయే । మహాశక్తిమతే । సహస్ర బాహవే । హుం ఫట్"

విధానము

పై మంత్రములలో ఎవరికి ఏ మంత్రము యిష్టమో వారు ఆ మంత్రమును జపించవచ్చును. ఈ మంత్రజపమువల్ల సాధకునకు ధననష్టము కాదు. నష్టమైన ధనము తిరిగి కలిసివచ్చును సంపదలు లభించును. అభీష్టములు నెరవేరును. జనవశీకరణ లభించును.

కార్తవీర్యార్జున మాలామంత్రము

సంకల్పము

అస్య శ్రీ కార్తవీర్య మాలా మంత్రస్య । దత్తాత్రేయ ఋషిః అమితం ఛందః । కార్తవీర్యార్జునో దేవతా । మమ అభీష్ట సిద్ధ్యర్థే జపే వినియోగః ।

మంత్రము

"ఓం ఆం హ్రీం వషట్ కార్తవీర్యార్జునాయ । మహాస్మృతి ధారాయ । సహస్రబాహవే । సహస్రకరదీక్షిత హస్తాయ । దత్తాత్రేయ ప్రియాయ । ఆత్రేయ అనసూయా గర్భ రత్నాయ । హుం ఆం క్షమం దీపం గృహాణ అముకం రక్షరక్ష । దుష్టాన్నాశయ నాశయ । పాతయ పాతయ । ఘాతయ ఘాతయ । శత్రూన్ జహి జహి । హ్రీం ఓం హ్రాం క్లీం స్వాహా ।

విధానము

ఈ మంత్రము దుష్టులనుండి రక్షణ పొందుటకు జపము చేయవలెను. మంత్రములో 'అముకం' అని వున్నచోటున 'అముకం' అనే మాటను తీసివేసి, రక్షణ పొందవలసిన వ్యక్తి పేరు చేర్చి మంత్రము చదువవలెను. ఆ మంత్రమును జపము చేయుచున్న చోటున జపము చేయుచున్న కాలము అంతా ప్రత్తితో చేసిన వత్తులతో మహాదీపమును వెలిగించి వుంచవలెను. ఈ రీతిగా జపము చేసినచో దుష్టులవల్ల సంభవించిన ఎంతటి ప్రమాదములు, ప్రయోగములు నుండియైన ఎవరికి రక్షణ లభించవలెనని జపము చేయుదురో వారికిరక్షణ లభించి, దుష్టుల వల్ల ఏవిధమైన ప్రమాదమూ రాకుండుటేగాక దుష్టులు నశింతురు. ఇందులో ఏ మాత్రమూ సందేహము లేదు. శత్రువులు కలిగించెడి విఘ్నములు తొలగిపోవును. అంతట అన్ని విధముల జయము కలుగును దుర్లభమైన కార్యములు కూడా సులభముగా నెరవేరును. పుత్రులను, పౌత్రులను ధనమును యశస్సును యిచ్చును.

Scanned with OKEN Scanner

కాళరాత్రీ మంత్రము

సంకల్పము

అస్య శ్రీ కాళరాత్రి మంత్రస్య । దక్షఋషిః । జగతీఛందః అంధ్యానివాసినీ కాళరాత్రిః । దేవతా । క్లీం బీజం మాయా రాత్రీ శక్తిః । మమ అభీష్ట సిద్ధ్యర్థే జపే వినియోగః ।

మంత్రము

"ఓం ఐం హ్రీం క్లీం శ్రీం కాళేశ్వరి / సర్వజనమనోహరి / సర్వముఖస్తంభిని / సర్వరాజవశంకరి / సర్వదుష్ట నిర్దళని / సర్వస్త్రీ పురుషాకర్షిణీ / బంధీశృంఖలాస్త్రోటయ త్రోటయ / సర్వశత్రూన్భంజయభంజయ ద్వేష్టాన్నిర్దలయ / నిర్దలయ / సర్వంస్తంభయస్తంభయ / మోహనాస్త్రేణ ద్వేషిణః ఉచ్చాటయ ఉచ్చాటయ / సర్వంవశం కురు కురు స్వాహా / దేహి దేహి సర్వం / కాళరాత్రి కామిని గణేశ్వరి నమః ॥

విధానము

ఈ మంత్రజపము వల్ల జనవశీకరణము, ప్రభువశీకరణములు లభించును. దుష్టులు, శత్రువులు బలహీనులై ఏవిధమైన అపకారములు చేయలేకపోయెదరు. వాంఛితము లన్నియూ నెరవేరును. చెరసాలనుండి విముక్తి లభించును.

మోహన, వశీకరణ, ఆకర్షణ మంత్రము

1. "ఓం ఐం క్లీం హ్రీం శ్రీం గ్లాం హాహా నమః కాళేశ్వరి సర్వా న్మోహయ మోహయ / కృష్ణే కృష్ణ వర్ణే కృష్ణాం బరసమన్వితే / సర్వానాకర్షయ ఆకర్షయ / శీఘ్రం వశం కురుకురు / ఐం హ్రీం క్లీం శ్రీం ॥

2. "ఓం హ్లాం హ్లీం హ్లూం / కామాక్షీమాయారూపిణి / సర్వ మనోహారిణి / స్తంభయ / స్తంభయ / రోధయ రోధయ / మోహయ మోహయ / క్లాం క్లీం క్లూం / కామాక్షి కాళేశ్వరి / హాం హాం హాం ॥

విధానము

ఈ మంత్రమువల్ల సాధకుని అభీష్టములన్నియూ నెరవేరును. అతనికి జనవశీకరణ, జన ఆకర్షణ జన సమ్మోహన శక్తులు అపారముగ లభించును. పై రెండు మంత్రములలో ఎవరియిష్టము వచ్చిన మంత్రమును వారు జపించవచ్చును.

సమస్తమైన కోరికలు నెరవేర్చెడి మంత్రము

మంత్రము

"ఓం కామాయ క్లీం క్లీం కామిన్యై క్లీం "

విధానము

ఈ మంత్ర జపముచేయు సాధకుడు ఏకోరికతో యీ మంత్రమును జపించునో ఆ కోరిక ఎంతటి దుర్లభమైనది అయినప్పటికీ నెరవేరును.

కాళికాదేవి మంత్రము

మంత్రము

ఓం నమః కాళికాయై సర్వాకర్షిణ్యై / అముకీం ఆకర్షయ ఆకర్షయ / శీఘ్రం మానయ ఆనయ / ఆం హ్రీం క్రోం భద్రకాళ్యై నమః

విధానము

ఇది ఒక గొప్ప ఆకర్షణ మంత్రము ఈ మంత్రములో అముకీం అని వున్న చోటున ఎవరిని తన వద్దకు వచ్చునటుల ఆకర్షింపదలచిరో వారిపేరు చేర్చి మంత్రమును జపము చేయవలెను. "అముకీం" అనే మాటను తొలగించవలెను. ఇటుల జపము చేయుటవల్ల తనవైపుకు ఆకర్షింపదలచుకొనినవారు, వారికి యిష్టము లేకున్నప్పటికి, తెలిసిగాని-తెలియకగాని- జపము చేసినవ్యక్తి వద్దకు ఆకర్షింపబడి వచ్చెదరు.

గణేశ మాతృకాన్యాస మంత్రము

సంకల్పము

అస్య శ్రీ గణేశమాతృ కాన్యాస మంత్రస్య । గణకఋషిః । నృచద్గాయత్రీచ్ఛందః । శక్తి వినాయకో దేవతా । మమ అభీష్ట సిద్ధ్యర్థే । జపే వినియోగః"

మంత్రము

"గాం గీం గూం గైం గౌం గః"

విధానము

ఈ మంత్రజపమువల్ల సాధకుడు సమస్త విఘ్నములనుండి విముక్తుడై చేసెడి ప్రయత్నములు నెరవేరుచుండును. జనాకర్షణ శక్తి లభించును. ఐశ్వర్యము, సంపదలు లభించును. కవిత్వశక్తి లభించును. విద్యాభ్యాసము చేయు విద్యార్థికి సులభముగా తాను చదువుకొనే విద్యలో ప్రావీణ్యత లభించును.

కామదేవ మంత్రము

మంత్రము

1. "క్లీం కామాయనమః"

2. "కామదేవాయవిద్మహే / పుష్పబాణాయ ధీమహి / తన్నో అనంగః ప్రచోదయాత్"

విధానము

ఈ మంత్ర జపము వల్ల సాధకునకు అతని మనోవాంఛలు నెరవేరును. కామదేవునిఅనుగ్రహమువల్ల సాధకునిలో ఉత్సాహము, ఆనందములు ఏర్పడును. అతడు మంచిఆలోచనలు గలవాడగును. అతనికి మేలును కలిగించెడి భావములే మనస్సున ప్రవేశించును. చైత్రమాసములో ఈ మంత్ర జపము చేయుట ఎక్కువ శ్రేష్ఠము వసంత ఋతువైన చైత్ర వైశాఖ పూర్ణిమరోజున ఈ రెండు మంత్రములలో ఏదో ఒక మంత్రమును శక్తి కొలది జపము చేయుటవల్ల సాధకునకు సర్వవిధములైన శ్రేయస్సులు లభించును.

కామేశీ మంత్రము

సంకల్పము

అస్య శ్రీ కామేశీ మంత్రస్య సంమోహనఋషిః । గాయత్రీ ఛందః కామేశీదేవతా । మమ అభీష్టసిద్ధ్యర్థే జపే వినియోగః ।

అంగన్యాసము

ఓం సంమోహన ఋషయేనమః శిరసి । గాయత్రీ ఛందసే నమో ముఖే । కామేశీ దేవతాయై నమః హృది । వినియోగాయ నమః సర్వాంగే ।

కరన్యాసము

హ్రీం అంగుష్ఠాభ్యాం నమః క్లీం తర్జనీభ్యాం నమః । ఐం మధ్యమాభ్యాం నమః । బ్లూం అనామికాభ్యాం నమః । స్త్రీం కనిష్ఠికాభ్యాం నమః । హ్రీం క్లీం ఐం బ్లూం స్త్రీం కరతల కరపృష్ఠాభ్యాం నమః । ఏవం హృదయాది న్యాసః ।

మంత్రము

"హ్రీం క్లీం ఐం బ్లూం స్త్రీం"

విధానము

ఈ మంత్ర జపమువల్ల కోరిన భార్య లభించును. అవివాహితయైన కన్య ఈ మంత్రమును జపించినచో కోరిన

Scanned with OKEN Scanner

భర్త లభించును. కోరినరీతిగా ధనలాభము గలుగును. నేతిని ఈ మంత్రముతో అభిమంత్రించి భోజనములో వడ్డించినచో భర్త ఆమెకు వశపడి యుండును.

నిత్యా మంత్రము

సంకల్పము

అస్య శ్రీ నిత్యా మంత్రస్య సమ్మోహన ఋషిః । నివృత్తిచ్ఛందః । నిత్యాదేవతా । ప్రియా కర్షణే వినియోగః ।

అంగన్యాసము

ఓం సమ్మోహన ఋషయేనమః శిరసి నివృత్తిచ్ఛందస్యాది నమః ముఖే । నిత్యాదేవతాయై నమః హృది వినియోగాయనమః సర్వాంగే

కరన్యాసము

ఐం అంగుష్ఠాభ్యాం నమః । ఐం తర్జనీభ్యాం నమః । ఐం మధ్య మాభ్యాం నమః । ఐం అనామికాభ్యాం నమః । ఐం కనిష్ఠ కాభ్యాం నమః ఐం కరతల కరపృష్ఠాభ్యాం నమః । ఏవం హృదయాది న్యాసః ।

మంత్రము

"ఐం క్లీం నిత్యక్లిన్నే మదద్రవే స్వాహా"

విధానము

ఈ మంత్రమును నాల్గులక్షలు జపించినచో మంత్రసిద్ధి యగును. మంత్రసిద్ధి అయిన తరువాత రాత్రి పడుకొనబోవు నప్పుడు ఈ మంత్రమును వెయ్యిమార్లు జపించి, ఏ స్త్రీని తలచుకొనునో ఆ స్త్రీ ఆరోజు రాత్రి అతనితో శయనసుఖమును పొందుటకు తనంతటతానే వచ్చును.

వజ్రప్రస్తారిణీ మంత్రము

సంకల్పము

అస్య శ్రీ వజ్ర ప్రస్తారి మంత్రస్య అంగిరాఋషిః । త్రిష్టుప్ ఛందః । వజ్ర ప్రస్తారిణీ దేవతా । సర్వజన వశీకరణే వినియోగః ।

అంగన్యాసము

ఓం అంగిరసర్షయే నమః శిరసి । త్రిష్టుప్ ఛందసే నమః ముఖే । వజ్రప్రస్తారిణీ దేవతాయై నమః హృది । వినియోగాయ నమః సర్వాంగే ।

కరన్యాసము

ఓం ఐం అంగుష్ఠాభ్యాం నమః । ఓం ఐం తర్జనీభ్యాం నమః ఓం ఐం మధ్య మాభ్యాం నమః । ఓం ఐం అనామికాభ్యాం నమః । ఓం ఐం కనిష్ఠ కాభ్యాంనమః । ఓం ఐం కరతలకరపృష్ఠాభ్యాం నమః । ఏవం హృదయాదిన్యాసః ।

మంత్రము

"ఐం హ్రీం నిత్యక్లిన్నే మదద్రవే స్వాహా"

విధానము

ఈ మంత్రజపమువల్ల సాధకుడు దారిద్ర్యము, వ్యాధి బాధలనుంచి విముక్తుడై నూరు సంవత్సరములు సుఖముగా జీవించును. ఈ మంత్రజపము శాశ్వతముగ చేయుచుండు వ్యక్తికి జగత్తంతయూ వశపడి యుండును. ఈ మంత్రముతో అభిమంత్రించిన కాటుకముగాని, తిలకముముగాని, ధరించిన వ్యక్తి, తాంబూలమును వేసి కొనిన వ్యక్తి జగుత్తు కంతకు ప్రియమైన వాడగును.

త్రైలోక్య మోహన గౌరీ మంత్రము

సంకల్పము

అస్య శ్రీ త్రైలోక్య మోహన గౌరీ మంత్రస్య । అజఋషిః । నృచద్గాయత్రీ ఛందః । గౌరీత్రైలోక్య మోహినీ దేవతా హ్రీం బీజం స్వాహా శక్తిః । మమ అభీష్టసిద్ధయే జపేవినియోగః ।

అంగన్యాసము

ఓం అజర్షయేనమః శిరసి । నృచద్గాయత్రీ ఛందసే నమః ముఖే । గౌరీ త్రైలోక్య మోహినీ దేవతాయైనమః హృది । హ్రీం బీజయానమః లింగే । స్వాహాశక్తయేనమః పాదయోః । వినియోగాయనమః సర్వాంగే ।

కరన్యాసము

హ్రీం నమోబ్రహ్మ శ్రీ రాజితే రాజపూజితే అంగుష్ఠాభ్యాం నమః హ్రీం జయవిజయే గాంధారి తర్జనీభ్యాం నమః । హ్రీం త్రిభువనశంకరి మధ్యమాభ్యాం నమః । హ్రీం సర్వలోకవశంకరి అనామికాభ్యాం నమః । హ్రీం సర్వ స్త్రీ పురుషవశంకరి కనిష్ఠికాభ్యాం నమః । హ్రీం సుసు దుదు ఘేఘే వావా హ్రీం స్వాహా కరతలకర పృష్ఠాభ్యాం నమః । ఏవం హృదయాదిన్యాసః ।

మంత్రము

"హ్రీం నమోబ్రహ్మ శ్రీ రాజితే రాజపూజితే జయవిజయే గౌరి గాంధారి త్రిభువనశంకరి । సర్వలోకవశంకరి । సర్వస్త్రీ పురుషవశంకరి ।సుసు దుదు ఘే ఘే వావా హ్రీం స్వాహా"

విధానము

ఈ మంత్రజపమువల్ల సాధకుడు సుఖ-సంపదలు గల వాడగును. ఈ మంత్రజపము చేసిన వ్యక్తికి జగద్వశీకరణ శక్తి లభించును. ఈ మూలమంత్రముతో అభిమంత్రించిన ఫలమునుగాని, పుష్పమునుగాని, మంచి గంధమునుగాని, ఆహార వస్తువునుగాని ఎవరికి యిత్తురో వారు యితనికి వశమగుదురు.

కామదేవ మంత్రము

మంత్రము

1. "ఓం నమోభగవతే కామదేవాయ ఇంద్రాయ మహాబాణాయ ఇంద్ర నందీవన బాణాయ । క్లీం క్లీం సంమోహన బాణాయ । బ్లూం బ్లూం సంతాన బాణాయ । సః సః వశీకరణ బాణాయ । కంపిత కంపిత హాంఫట్ స్వాహా"

2. "క్లీం నమోభగవతే కామదేవాయ శ్రీం సర్వజన ప్రియాయ సర్వజన సంమోహనాయ । జ్వలజ్వల ప్రజ్వల ప్రజ్వల హన హన వద వద తప తప సంమోహయ సంమోహయ సర్వజనం మేవశం కురుకురు స్వాహా"

విధానము

ఈ మంత్రములలో ఏ ఒక మంత్రమునైనా 20 వేలు జపించినచో మంత్రసిద్ధియగును. మంత్రసిద్ధి అయిన తరువాత ఈ మంత్రముతో అభిమంత్రించిన పుష్పమునుగాని, ఆకునుగాని, ఫలమునుగాని, ఎవరికి యిత్తురో వారు అతనికి వశ మగుదురు. వారు స్త్రీలే యగుగాక, పురుషులే యగుగాక తాము తమ ధనముతో సహా తప్పక వశమగుదురు.

భ్రమరాంబా మంత్రము

మంత్రము

"ఓం ఆం హ్రీం సౌఐం క్లీం సౌం సౌ గ్లాం క్రౌం ఏహి ఏహి భ్రమరాంబాహి సకల జగన్మోహాయ మోహాయ । సకల అండపిండబాన్ భ్రామయ భ్రామయ రాజ్యవశావశంకరి ।

Scanned with OKEN Scanner

వశీమోహాయ వశీమోహాయ / మహామాయే అష్టైశ్వర్యదాయిని అమల వరయుగాం మృతం మృతం / ప్రమృతం ప్రమృత కోటి సూర్య ప్రకాశాయుని / ఎల్లవేళలా మాం రక్ష రక్ష మమ శత్రూన్ భస్మీ కురు భస్మీ కురు వశ్య మోహిని హ్రాం శ్లీం హ్రాం హ్రాం ఫట్ స్వాహా"

విధానము

ఈ మంత్రమును ఒక లక్ష జపముచేసినచో మంత్రసిద్ధి యగును. ఈ మంత్ర జపమువల్ల అందరూ - సమస్తమూ వశమగును శత్రువులు నశింతురు.

సూర్య మంత్రము

మంత్రము

'ఓం నమో భగవతే శ్రీ సూర్యాయ హ్రీం సహస్ర కిరణాయ ఐం అతుల బలపరాక్రమాయ / నవ గ్రహదశదిక్పాలక లక్ష్మీ దేవతాయ / ధర్మ కర్మ సహితాయ 'అముక నామ' సాధయ సాధయ మోహయ మోహయ ఆకర్షయ ఆకర్షయ దాసం కురు కురు స్వాహా"

విధానము

ఈ మంత్రములో 'అముకనామ' అని వున్నచోటున ఏ వ్యక్తి వశము కావలసి యున్నాడో, ఆ వ్యక్తి పేరు చేర్చి, 'అముకనామ' అనే మాటను తొలగించి, రోజుకు 108 పర్యాయములు ఈ మంత్రమును జపించవలెను. ఈ విధముగా చేసినచో ఆ వ్యక్తి వశపడును. ఏ మాత్రము సందేహము లేదు

వశ్య ముఖీ మంత్రము

మంత్రము

"ఓం వశ్యముఖి రాజముఖి స్వాహా"

విధానము

ఈ మంత్రముతో వశము కావలసిన వ్యక్తి పేరు తలచుకొని ఏడు రోజులు నీటితో ముఖము కడుగుకొనినచో ఆవ్యక్తి తప్పక వశమగును.

చాముండా మంత్రము

మంత్రము

"ఓం చాముండే జయ జయ స్తంభయ స్తంభయ / భం జయ భంజయ / మోహయ మోహయ / సర్వసత్వే నమః స్వాహా"

విధానము

ఈ మంత్రముచేత పుష్పమును అభిమంత్రించి ఎవరికి యిత్తురో వారు వశమగుదురు. ఏకాగ్రత చిత్తముతో యీ మంత్రమును అనుదినము జపించినచో లోకములన్నియు క్షోభించి సాధకునకు వశమగును.

ఘోరరూపిణీ మంత్రము

మంత్రము

"ఓం నమః కట వికట ఘోరరూపిణీ స్వాహా"

విధానము

ఈ మంత్రముతో ఏడు పర్యాయములు అన్నపుకరుడును అభిమంత్రించి ఎవరి పేరును తలచుకొని ఆ అన్నపు కరుడును సాధకుడు తినునో ఆ వ్యక్తి తప్పక వశమగును. ఈ రీతిగా ఏడురోజులు తినవలెను.

భగమాలినీ మంత్రము

మంత్రము

"ఓం ఐం భగ భగే భగిని భగోదరి భగమాలే / భగావహా భగగుహ్యే భగయోనే భగనిపాతిని సర్వ భగ వశంకరి / భగరూపే నిత్యక్లిన్నే భగస్వరూపే సర్వభగాని మేహ్యానయ / వరదే రేతే సురేతే భగక్లిన్నే క్లిన్నద్రవే / క్లేదయ ద్రావయ అమోఘే భగవిచ్చే క్షోభయ క్షోభయ సర్వ సత్వాన్ భగేశ్వరి ఐం బ్లూం ఐం బ్లూం మేం బ్లూం హేం బ్లూం హేం క్లిన్నే సర్వాణి భగాని మేవశ మానయ స్త్రీయ హంల్వేం హ్రీం భగమాలిని స్వాహా "

విధానము

ఈ మంత్రమును ప్రతిరోజూ 108 పర్యాయములు ఏ స్త్రీని తలచుకొని సాధకుడు మంత్రజపము చేయునో, ఆ స్త్రీ అతనికి వశమగును.

మహాలక్ష్మీ ఉపాసనా మంత్రములు

మహిషాసురుడు దేవేంద్రుని ఓడించి దేవలోకమునకు ప్రభువాయెను. ఓడిన దేవతలు విష్ణువు వద్దకు, శివునివద్దకు వెళ్ళిరి. శివ-విష్ణువులువారి ఓటమిని విని కోపోద్రిక్తులైరి. వారి నోళ్ళనుండి గొప్ప తేజస్సు వెలువడెను తదితర దేవతల దేహముల నుండి గొప్ప శక్తులు వెలువడెను. ఈ తేజస్సు శక్తులన్నియూ కలసి ఒక స్త్రీ రూపమును దాల్చెను. దేవతలందరూ ఆనందించి ఆమెకు ఒక్కొక్కరు ఒక్కొక్క ఆయుధమును అర్పించు చున్నవంగిరి. హిమవంతుడిచ్చిన సింహము నెక్కి, ఆమె సింహనాదముచేసి అసురులపై యుద్ధము చేసి మహిషాసురుని సంహరించి, దేవతలకు తమ రాజ్యమును ప్రసాదించెను. ఆమెయే మహాలక్ష్మి

మహాలక్ష్మీ యొక్క ఉపాసన కేవలము ధనప్రాప్తిని పొందుట కొరకు. సమస్తదేవీ ఉపాసనలకు మూలరూపముగా కూడా చేసెదరు. భారతదేశములో వివిధ ప్రాంతములలో వ్యాప్తియందున్న శ్రీ విద్యోపాసన యిదియే.

ధనము అవసరములేని వారుకూడా ఈ మహాలక్ష్మీ ఉపాసనవల్ల విముఖులుగా వుండుట మంచిదికాదు. భువనేశ్వరీదేవి మొదలుగాగల నామములన్నియూ శ్రీ మహాలక్ష్మివే ఆమె ప్రధాన బీజాక్షరము 'శ్రీం' ఈ బీజాక్షరము సర్వత్రా ఉపయోగించు చుండుట సర్వ శ్రేయస్సులకు మూలమై యున్నది. కేవలము మహాలక్ష్మి ఉపాసన చేసినంత మాత్రముననే సాధకునకు అణిమాది అష్టసిద్ధులు, పాతాళసిద్ధి గుటికాసిద్ధి, భేతాళసిద్ధి, అంజనాది సిద్ధులు లభించ గలవని శాస్త్ర గ్రంథములలో వర్ణించబడియున్నది.

మహాలక్ష్మీ మంత్రము

సంకల్పము

అస్య శ్రీ మహాలక్ష్మి అదిమంత్రస్య । బ్రహ్మఋషిః । గాయత్రీ ఛందః మహాలక్ష్మీ ర్దేవతా । అభీష్టసిద్ధ్యర్థే జపే వినియోగః

అంగన్యాసము

ఓం బ్రహ్మణే ఋషయేనమః శిరసి । గాయత్రీ ఛందసే నమః ముఖే । మహాలక్ష్మీ దేవతాయై నమః హృది । వినియోగాయ నమః సర్వాంగే ।

కరన్యాసము

శ్రీం హ్రీం శ్రీం కమలే శ్రీం హ్రీం శ్రీం అంగుష్ఠాభ్యాం నమః । శ్రీం హ్రీం శ్రీం కమలాలయే శ్రీం హ్రీం శ్రీం తర్జనీభ్యాం నమః । శ్రీం హ్రీం శ్రీం ప్రసీద శ్రీం హ్రీం శ్రీం మధ్యమాభ్యాం వషట్ । శ్రీం హ్రీం శ్రీం ప్రసీద శ్రీం హ్రీం శ్రీం అనామికాభ్యాం హుం । శ్రీం హ్రీం శ్రీం మహాలక్ష్మీ శ్రీం హ్రీం శ్రీం కనిష్ఠికాభ్యాం వౌషట్ । శ్రీం హ్రీం శ్రీం నమః మహాలక్ష్మీ శ్రీం హ్రీం శ్రీం కరతలకర పృష్ఠాభ్యాం ఫట్ ।

Scanned with OKEN Scanner

హృదయన్యాసము

శ్రీం హ్రీం శ్రీం కమలే శ్రీం హ్రీం శ్రీం హృదయాయ నమః । శ్రీం హ్రీం శ్రీం కమలాలయే శ్రీం హ్రీం శ్రీం శిరసే స్వాహా। శ్రీం హ్రీం శ్రీం ప్రసీద శ్రీం హ్రీం శ్రీం శిఖాయై వషట్ । శ్రీం హ్రీం శ్రీం ప్రసీద శ్రీం హ్రీం శ్రీం కవచాయహుం। శ్రీం హ్రీం శ్రీం మహాలక్ష్మీ శ్రీం హ్రీం శ్రీం నేత్రత్రయాయవౌషట్ । శ్రీం హ్రీం శ్రీం నమః శ్రీం హ్రీం శ్రీం అస్త్రాయ ఫట్ ।

దిగ్బంధము : భూర్భువ స్సువరోమితి దిగ్బంధః

మంత్రము

"ఓం శ్రీం హ్రీం శ్రీం కమలే కమలాలయే ప్రసీద ప్రసీద శ్రీం హ్రీం శ్రీం మహాలక్ష్మీ నమః"

విధానము

ఒక లక్ష జపము చేసినచో మంత్రసిద్ధియగును. ఈ మంత్ర జపమువల్ల సిరి-సంపదలు లభించును ఇంతేగాదు, ఈ మంత్ర జపమువల్ల సమస్తమూ లభించునని, సర్వశ్రేయస్సులకు యీ మంత్ర జపము మూలమని శాస్త్ర గ్రంథములు పెక్కురీతుల ప్రశంసించుచున్నవి.

వివిధ లక్ష్మీ మంత్రములు

ధనం లేనిదే జగత్తులో మానవుడు ఏ పనినీ చేయజాలడు జీవించుటకు అభివృద్ధిని పొందుటకు, ఇదియు అది యననేల ధనము లేనిదే బ్రతుకేలేదు అందువల్లనే 'ధనమూల మిదం జగత్' అని పెద్దలు అనిరి కాన మానవ జీవితమునకు క్షణ క్షణము అవశ్యకమైన ధనాన్ని లక్ష్మీ ఉపాసనవల్ల ఆర్జించవచ్చును. ఐశ్వర్యము, సంపద, సమస్త సుఖ - భోగములకు అభివృద్ధులకు ఆధారభూతమైన ధనము లక్ష్మీ ఉపాసనవల్ల లభించును. లక్ష్మీ ఉపాసనవల్ల ధనలాభము కలిగెడికొన్ని మంత్రములను ఈ దిగువ వివరించుచున్నాము సాధకులు వాటిని జపించి ఫలితమును పొందెదరుగాక !

సంకల్పము

ఓం అస్య శ్రీ కామబీజ మంత్రస్య విష్ణుఋషిః । ఉష్ణిక్ ఛందః। శ్రీ మహాలక్ష్మీ దేవతా। క్లీం బీజం। క్లీం శక్తిః। క్లీం కీలకం శ్రీమహాలక్ష్మీ ప్రీత్యర్థే జపే వినియోగః ।

అంగన్యాసము

ఓం విష్ణు ఋషయేనమః శిరసి। ఓం ఉష్ణిక్ ఛందసే నమో ముఖే । ఓం మహాలక్ష్మీ దేవతాయై నమో హృది । క్లీం బీజాయ నమోగుహ్యే। క్లీం శక్తయేనమః। పాదౌ క్లీం కీల కాయనమో నాభౌ । క్లీం క్లీం వినియోగాయనమః సర్వాంగే ।

కరన్యాసము

ఓం క్లీం అంగుష్ఠాభ్యాం నమః। ఓం క్లీం తర్జనీభ్యాం నమః । ఓం క్లీం మధ్య మాభ్యాం నమః। ఓం క్లీం అనామికాభ్యాం నమః । ఓం క్లీం కనిష్ఠికాభ్యాంనమః । ఓం క్లీం కరతల కరపృష్ఠాభ్యాం నమః । ఏవం హృదయాది న్యాసః ।

మంత్రము

"ఓం క్లీం నమః"

విధానము

ఈ మంత్రమును పన్నెండు లక్షలు జపము చేసినచో మంత్రసిద్ధి యగును. ఈ మంత్ర జపమువల్ల అమితమైన ధన లాభము కలుగును.

ఇతర మంత్రములు

1. "ఓం హ్రీం శ్రీం మహాలక్ష్మీ సర్వ కామప్రదే సర్వ సౌభాగ్యదాయినీ అభిమతం ప్రయచ్ఛ సర్వదే సర్వగతే సురూపే సర్వ దుర్జయ విమోచినీ హ్రీం సః స్వాహా"

2. "ఓం నమో ధనదాయై స్వాహా"

3. "ఓం హ్రీం పద్మావత్యై నమః"

4. "ఓం ఐం లక్ష్మీ శ్రీం కమలధారిణీ కలహంసీ స్వాహా"

5. "ఓం మహాలక్ష్మై చ విద్మహే। విష్ణుపత్న్యై చ ధీమహి తన్నో లక్ష్మీః ప్రచోదయాత్"

6. "ఓం రక్తజ్యేష్ఠాయై విద్మహే। నీలజ్యేష్ఠాయై ధీమహి । తన్నోలక్ష్మీః ప్రచోదయాత్"

విధానము

పై మంత్రములలో ఏ మంత్రమునైనను ఒక లక్ష జపము చేసినచో మంత్రసిద్ధి యగును ఈ మంత్ర జపమువల్ల ధన లాభము కలుగును. ధనము నిలకడగా వుండును.

ధనలాభమును కలిగించే మంత్రములు

'ధనమూల మిదంజగత్' 'డబ్బులేనివాడు డుబ్బుకు కొరగాడు' । 'సర్వేగుణాః కాంచన మాశ్రయంతి కాసులు గలవాడే రాజు' - మొదలుగాగల ఎన్నో సూక్తులు ధనము యొక్క విశిష్టతను తెలుపును జీవితములో మానవుని ఉనికికి ధనము ఎంత ఆవశ్యకమైనదో - తెలియని విషయము కాదు ధనలాభము కలుగుటకుగాను శ్రీ లక్ష్మీదేవి ఆరాధనకు సంబంధించిన విషయములు మరియొక తావున వివరించి ఉన్నాము ఇచ్చట మరికొన్ని మంత్రములను వివరించుచున్నాము.

వివిధ మంత్రములు

1. "ఓం హ్రీం నమః"

(ఈ మంత్రమును ఒక లక్ష యాభైవేల పర్యాయములు జపించినచో ధనలాభము కలుగును)

2. "ఓం ఐం హ్రీం శ్రీం ధనం ధనం ధనం కురు కురు స్వాహా"

(ఈ మంత్రమును రావిచెట్టు క్రింద కూర్చొని ఏకాగ్ర మనస్సుతో పదివేల పర్యాయములు జపించినచో ధనదా యక్షిణి ప్రసన్నురాలై ధనమునిచ్చును. పగటి సమయమున ఒక్క రోజులో యీ జపము పూర్తిచేయవలయును.)

3. "ఓం హ్రీం క్లీం మహాలక్ష్మ్యైనమః ।

(ఈ మంత్రమును పగటి సమయమున మర్రిచెట్టు క్రింద కూర్చొని ఒక్కరోజులో పదివేలు జపము పూర్తిచేయవలెను ధనదాయక్షిణి ప్రసన్నురాలై ధనలాభము కలిగించును)

4. "ఓం నచ్చిదా ఏకబ్రహ్మ హ్రీం సచ్చిదీ క్లీం బ్రహ్మ"

(ఈ మంత్రమును ఒక లక్ష జపము చేసినచో ధనలాభము కలుగును)

5. ఓం నమో హ్రీం శ్రీం క్రీం శ్రీం క్లీం క్లీం శ్రీలక్ష్మీ మమ గృహే ధనచింతాం దూరీకరోతి స్వాహా"

ప్రతి రోజూ రోజుకు 108 పర్యాయములు ఈ మంత్రమును జపించున్నచో లక్ష్మీ ప్రాప్తియగును)

6. "ఓం హ్రీం శ్రీం తం తం తం నమో భగవతే మమ సర్వ కార్యాణి సాధయ మాం రక్ష శీఘ్రం మాం ధనినం కురు కురు హుం ఫట్ శ్రియం దేహి ప్రజ్ఞాం దేహి మమ ఆపత్తిం నివారయ స్వాహా ।"

Scanned with OKEN Scanner

శివలింగముపైన (మూడు ఆకులతో వున్న) ఏడు మారేడు దళములను పెట్టి-అట్లు తరువాత యీ మంత్రమును 108 పర్యాయములు జపించవలెను. శివలింగము దేవాలయములో వున్నదైనప్పటికి, లేదా యింట్లో వున్నదైనప్పటికి మట్టితో చేసినప్పటికి పనికివచ్చును. ఈ విధముగా కార్యసిద్ధి అయేంత వరకు చేయుచుండవలెను ఇటుల చేయుటవల్ల ధనలాభము, సర్వకార్యసిద్ధి విపత్తులు తొలగి పోవుటయు సంభవించును.)

7. "ఓం రాం శ్రీం వం నమో భగవతే వాసు దేవాయ మమ అనిష్టం నాశయ నాశయ మాం సర్వసుఖ భోజనం సంహారయ సంహారయ హాం హాం శ్రీం వం ఫట్ స్వాహా"

ఈ మంత్రమును ప్రతి రోజు 108 పర్యాయములు జపించు చుండవలెను. ఇట్లు చేయుచున్నందువల్ల సమస్తమైన అరిష్టములు నశించును. మనస్సులో గల పనులన్నియూ నెరవేరును.

8. "త్రైలోక్య పూజితే దేవి కమలే విష్ణువల్లభే ।
యథాత్వం సుస్థిరా కృష్ణే తథా భవ మయుస్థిరా ॥
ఈశ్వరీ కమలా లక్ష్మీశ్చలమూర్తిర్హరి ప్రియా ।
పద్మా పద్మాలయా సంపత్ రమా శ్రీః పద్మధారిణీ ॥

(లక్ష్మీ పూజ చేసిన తరువాత ఈ లక్ష్మీ స్తోత్రములు పదకొండు పర్యాయములు ప్రతిరోజూ చదువుచున్నచో, లక్ష్మీదేవి అతనిపై అనుగ్రహము గలదియై ఆ ఇంటియందు స్థిరముగా నుండును. భార్యబిడ్డలను కూడా అనుగ్రహించును.

వివిధ హనుమన్మంత్రములు

శివాంశసంభూతుడైన హనుమంతుని పదునొకండవ రుద్రుడుగా పరిగణింతురు. సమస్తమైన ప్రాపంచిక లాభములు సిరి - సంపదలు, ఐశ్వర్యము, సంతానము, ఉద్యోగము, వివాహము వ్యవహారములు - వివాదములలో విజయము, వ్యాధి నివారణ, చిక్కులు-కష్టములు తొలగిపోవుట దుష్టగ్రహ నివారణ, శత్రువిజయము మొదలుగాగల జీవిత సమస్యలు అన్నింటి యందును హనుమంతుని ఉపాసించుట ద్వారా విజయము పొందవచ్చును. అంతేగాదు; హనుమదుపాసనవల్ల భక్తి-జ్ఞాన-వైరాగ్యములు లభించుటేగాక మోక్షము కూడా లభించగలదు శక్తివంతమైన కొన్ని హనుమన్మంత్రములను ఇచ్చట వివరించు చున్నాము.

1. అష్టాదశాక్షర హనుమన్మంత్రము

సంకల్పము

ఓం అస్య శ్రీ అష్టాదశాక్షర హనుమన్మంత్రస్య । ఈశ్వర ఋషిః । అనుష్టుప్ ఛందః । పవనకుమారో దేవతా హం బీజం । స్వాహా శక్తయే । సకల కామనా సిద్ధ్యర్థం జపే వినియోగః ॥

అంగన్యాసము

ఓం ఈశ్వర ఋషయేనమః శిరసి । ఓం అనుష్టుప్ ఛందసే నమః ముఖే । పవనకుమార దేవతాయై నమః హృది హం బీజాయనమః గుహ్యే । స్వాహా శక్తయేనమః పాదయోః వినియోగాయనమః సర్వాంగే

కరన్యాసము

ఓం ఓం అఙ్గుష్ఠాభ్యాం నమః । ఓం నమో తర్జనీభ్యాం నమః ఓం భగవతే మధ్యమాభ్యాంనమః ఓం ఆంజనేయాయ అనామి కాభ్యాం నమః । ఓం మహాబలాయ కనిష్ఠికాభ్యాం నమః । ఓం స్వాహా కరతలకరపృష్ఠాభ్యాం నమః

మంత్రము

"ఓం నమో భగవతే ఆంజనేయాయ
మహాబలాయ స్వాహా"

విధానము

రోజుకు 1008 చొప్పున పద్దెనిమిది రోజులు యీ మంత్ర జపము చేసినచో యీ మంత్ర సిద్ధియగును జపకాలములో బ్రహ్మ చర్యమును పాటించవలెను. ఈరీతిగా చేసినచో సాధకుని కోరికలన్నియు నెరవేరును.

2. ద్వాదశాక్షర హనుమన్మంత్రము

సంకల్పము

అస్య శ్రీ ద్వాదశాక్షర హనుమన్మంత్రస్య । శ్రీరామచంద్ర ఋషిః । జగతీఛందః । శ్రీ హనుమాన్ దేవతా । హం బీజం । హ్సౌం శక్తిః । తత్ప్రసాద సిద్ధ్యర్థే జపే వినియోగః ।

అంగన్యాసము

ఓం శ్రీరామచంద్ర ఋషయే నమః శిరసి । ఓం జగతీ ఛందసేనమః ముఖే । ఓం హనుమాన్ దేవతాయై నమః హృది । హం బీజయానమః గుహ్యే । హ్సౌం శక్తయేనమః పాదయోః వినియోగాయనమః సర్వాంగే ।

కరన్యాసము

ఓం హ్రాం అంగుష్ఠాభ్యాం నమః । ఓం హ్రీం తర్జనీభ్యాం నమః । ఓం హ్రూం మధ్య మాభ్యాం నమః । ఓం హ్రైం అనామికాభ్యాం నమః । ఓం హ్రౌం కనిష్ఠ కాభ్యాం నమః । ఓం హ్రః కరతల కరపృష్ఠాభ్యాం నమః ।

మంత్రము

"ఓం హం హనుమతే రుద్రాత్మ కాయ హుం ఫట్"

విధానము

ఈ మంత్రమును ఓం లక్షజపము చేసినచో మంత్రసిద్ధి యగును. ఈ మంత్ర జపమువల్ల సాధకునకు గల సమస్త భయములు నివారణ యగును. కోరికలు నెరవేరును.

3. సంకట మోచన హనుమన్మంత్రము

సంకల్పము

అస్య శ్రీ సంకట మోచన హనుమన్మంత్రస్య । శ్రీరామ చంద్రఋషిః । జగతీ ఛందః । వానరరాజ హనుమాన్ దేవతా సంకట మోచనార్థే జపే వినియోగః ।

అంగన్యాసము

ఓం శ్రీరామచంద్ర ఋషయే నమః శిరసి । ఓం జగతీ ఛందసేనమః ముఖే । ఓం వానరరాజ హనుమాన్ దేవతాయై నమః హృది । వినియోగాయనమః సర్వాంగే ।

కరన్యాసము

ఓం యో యో అంగుష్ఠాభ్యాం నమః । ఓం హనుమంత తర్జనీభ్యాం నమః । ఓం ఫల ఫలిత మధ్య మాభ్యాం నమః । ఓం ధగధ్ధగిత అనామికాభ్యాం నమః । ఓం ఆయురామ కనిష్ఠ కాభ్యాం నమః పరుడాహ ఓం కరతలకరపృష్ఠాభ్యాం నమః । ఇదే విధముగా అంగన్యాసము

Scanned with OKEN Scanner

మంత్రము

"ఓం యో యో హనుమంత ఫలఫలిత ధగ్ధగిత ఆయురాష పరుడాహ ఓం"

విధానము

మంగళవారము రోజున ఉపవాసముండి యీ మంత్రమును 25 మాలలు (అనగా ఇరువది ఏడువందలు) ఆనాడు జపము చేయవలెను. ఈ రీతిగా యిర్వై ఐదు మంగళవారములు జపము చేసినచో మంత్రసిద్ధి యగును. మంత్రసిద్ధి అయిన తరువాత ఈ మంత్రముతో ప్లీహ వ్యాధి (లివరు స్ప్లీను వ్యాధి) వచ్చిన రోగిని వ్యాధి వున్నచోటున దిగదుడిచినచో రోగనివారణయగును. ఈ మంత్రమును యిర్వై ఐదు పర్యాయములు చదివి దిగ దుడువవలెను.

4. బంధ విమోచన మంత్రము

ఓం అస్య శ్రీ బంధమోక్షణ అంజనేయ మంత్రస్య । ఈశ్వరఋషిః । అనుష్టుప్ ఛందః । శృంఖలా మోచక హనుమాన్ దేవతా । హంబీజం । స్వాహాశక్తిః । 'అముకస్య' శృం ఖలా మోచనార్థం జపే వినియోగః ।

అంగన్యాసము

ఓం ఈశ్వర ఋషయేనమః శిరసి అనుష్టుప్ ఛందసే నమః ముఖే శృంఖలాబంధమోచకాయహను మాన్ దేవతాయై హృది । హం బీజాయనమః గుహ్యే । స్వాహా శక్తయే నమః పాదయోః । వినియోగాయ నమః సర్వాంగే ।

కరన్యాసము

ఓం ఓం అంగుష్ఠాభ్యాం నమః । ఓం ఓం తర్జనీభ్యాం నమః ఓం ఓం మధ్యమాభ్యాం నమః । ఓం ఓం అనామికాభ్యాం నమః ఓం ఓం కనిష్ఠి కాభ్యాం నమః । ఓం ఓం కరతల కర పృష్ఠాభ్యాం నమః ।

మంత్రము

ఓంనమో భగవతే ఆంజనేయాయ 'అముకస్య' శృంఖలాం త్రోటయ త్రోటయ బంధమోక్షం కురు కురు స్వాహా ॥"

విధానము

ఈ మంత్రమును ఒక లక్ష జపముచేసినచో మంత్రసిద్ధి యగును. ఆతరువాత అవసరము వచ్చినప్పుడు - సంకల్పములోను, మంత్రములోను 'అముకస్య' అని వున్నచోటున ఆ మాటను తొలగించి చెరసాలనుంచి విముక్తి కావలసిన వ్యక్తి పేరును అచ్చటచేర్చి మంత్రజపము చేసినచో అతడికి జైలు శిక్ష నుంచి విముక్తి లభించును.

5. మరియొక బంధమోక్షణ మంత్రము

సంకల్పము

అస్య శ్రీ శృంఖలా మోచక హనుమన్ మంత్రస్య । ఈశ్వర ఋషిః । అనుష్టుప్ ఛందః । శృంఖలా మోచక హనుమాన్ దేవతా । హం బీజం । స్వాహా శక్తిః । 'అముకస్య' శృంఖలా మోచనార్థం జపే వినియోగః ।

అంగన్యాసము

ఓం ఈశ్వర ఋషయేనమః శిరసి । అనుష్టుప్ ఛందసే నమోముఖే । శృంఖలా హనుమాన్ దేవతాయనమః హృది । హం బీజాయనమః గుహ్యే । స్వాహా శక్తయేనమః పాదయోః వినియోగాయనమః సర్వాంగే

కరన్యాసము

ఓం ఓం అంగుష్ఠాభ్యాం నమః । ఓం ఓం తర్జనీభ్యాం నమః ఓం ఓం మధ్య మాభ్యాంనమః । ఓం ఓం అనామికాభ్యాం నమః । ఓం ఓం కనిష్ఠి కాభ్యాంనమః । ఓం ఓం కరతల కరపృష్ఠాభ్యాం నమః

మంత్రము

"ఓం హరి మర్కట మర్కట వామకరే
పరిముంచతి ముంచతి శృంఖలికాం"

విధానము

ఎవరైన సజ్జనుడు అన్యాయముగ చెరసాలలో పడినప్పుడు రోజుకు 108 పర్యాయములు చొప్పున మూడు వారములు యీ మంత్ర జపము చేసినచో - అతడు నిస్సంశయముగ చెరసాలనుంచి విముక్తుడగును. సంకల్పములో 'అముకస్య' అని వున్నచోటున చెరసాలలో ఉన్న వ్యక్తియే స్వయముగా జపము చేయుచున్నచో 'మమ' అనియు, యితరుల అతనికై జపము చేయుచున్నచో చెరసాలనుంచి విముక్తి పొందవలసి యున్న వ్యక్తి పేరును అచ్చట చేర్చి, 'అముకస్య' మాటను తొలగించవలెను.

6. శత్రువుల నుండి రక్షణ, కోరినకోరిక నెరవేరుటకు మంత్రము

మంత్రము

ఓం హనుమతే నమః ॥ అంజనీగర్భ సంభూత కపీంద్ర సచివోత్తమ । రామప్రియ నమస్తుభ్యం । హనుమన్ రక్ష సర్వదా ॥ ఓం హనుమతేనమః"

విధానము

ఈ మంత్రమును పన్నెండు వేలు జపము చేసినచో, అట్టి సాధకునకు శత్రువులనుండి రక్షణ లభించును, కోరుకొనిన కోరిక నెరవేరును.

7. శత్రువులనుండి రక్షణ, ఆత్మరక్షణ

ఉద్యోగ లాభములకు మంత్రము

ఓం హనుమతేనమః । మర్కటేశ మహోత్సాహ సర్వశోక వినాశన । శత్రూన్ సంహర మాం రక్ష శ్రియం దాపయ మే ప్రభో ఓం హనుమతేనమః"

విధానము

ప్రతి మంగళవారమునాడు ఉపవాసముండి - ఆనాడు ఉదయము - సాయంకాలమందు 12 మాలలు (అనగా పన్నెండు వందల తొంభై ఆరు పర్యాయములు) పై మంత్ర జపము చేయవలెను. ఈరీతిగా పన్నెండు మంగళవారములు చేయవల యును. అటుల చేసినచో, అట్టివ్యక్తి ఎంతటి ప్రబల శత్రువు నుండియైనను అతనివల్ల కలిగే ప్రమాదములు తొలగి పోయి ఆత్మ సంరక్షణ లభించును. బ్రతుకు తెరువు (ఉద్యోగము లేదా వ్యాపారము) ఏర్పడును.

8. ఆపదలనుండి రక్షణ, వివిధ లాభములు కలుగుటకు మంత్రము

ఓం హనుమతేనమః ॥ ఆపదా మపహర్తారం దాతారం సర్వ సంపదాం । లోకాభిరామం శ్రీరామం భూయో భూయో నమామ్యహం ॥ ఓం హనుమతే నమః ॥

Scanned with OKEN Scanner

విధానము

ప్రతి మంగళవారమునాడు ఉపవాసముండి ఆ నాడు ఉదయము సాయంకాలము 12 సార్లు (అనగా పన్నెండు పందల లెక్కలో ఆరు పర్యాయములు)యీమంత్ర జపము చేయవలెను. ఈరీతిగా పన్నెండు మంగళవారములు చేయవలెను. ఈరీతిగా చేయుచున్నకాలములో బ్రహ్మచర్య వ్రతమును పాటించుట ఆవశ్యకము. ఈ మంత్రజపము పై రీతిగా చేసినచో సమస్తమైన ఆపదలు నివారణయగును. సమస్త సంపదలు తిరిగి లభించును. న్యాయమైన కోర్టు వ్యాజ్యములలో విజయము లభించును. సమస్తమైన అభీష్టములు నెరవేరును.

9. భూతప్రేత బాధలు నివారణకు మంత్రము

"ఓం దక్షిణముఖాయ పంచముఖ హనుమతే / కరాళ వదనాయ నరసింహాయ / ఓం హ్రాం హ్రీం హ్రూం హ్రైం హ్రౌం హ్రః సకల భూత ప్రేత దమనాయ స్వాహా ॥"

విధానము

ఈ మంత్రమును పదివేలు జపము చేసినచో మంత్రసిద్ధి యగును. ఈ మంత్ర ప్రభావమువల్ల ఏవిధమైన భూత ప్రేత బాధలైనను నివారణ యగును.

10. శత్రుభయనివారణకు మంత్రము

"ఓం పూర్వ కపిముఖాయ / పంచముఖ హనుమతే / టం టం టం టం టం సకలశత్రు సంహారణాయ స్వాహా"

విధానము

ఈ మంత్రమును పదిహేనువేలు జపము చేసినచో మంత్ర సిద్ధియగును. ఈ మంత్ర ప్రభావమువల్ల ఎంతటి శత్రు భయమైనను నివారణయగును.

11. విషబాధా నివారణకు మంత్రము

"ఓం పశ్చిమ ముఖాయ గరుడాన నాయ / పంచముఖ హనుమతే / మం మం మం మం మం సకలవిష హరాయ స్వాహా"

విధానము

ఈ మంత్రమును పదివేలు జపము చేసినచో మంత్రసిద్ధి యగును. ఈ జపము దీపావళి రోజున అర్ధరాత్రి సమయమున చేయవలెను. జప సమయమునందేతితో వెలిగించిన దీపము వెలుగుచుండవలెను. భక్తి శ్రద్ధలతో జపము చేయవలెను.

జపసిద్ధి ఆయిన తరువాత తేలుగాని, కందిరీగ మొదలుగా గల విషజీవులు కరచినచోటున యీ మంత్రము చదువుచూ వేతితో దిగదుడుపవలెను. విషబాధ దిగజారి పోయినంత వరకు మంత్రముతో దిగదుడువలెను.

12. హనుమద్గాయత్రీ మంత్రము మంత్రము

పైన గల గణపతి అథర్వశీర్ష మంత్రమును ప్రతిరోజూ చదువుచుండెడి వ్యక్తి బ్రహ్మీభూతుడగును. అతడు అన్ని విధముల సుఖపడును. ఏవిధమైన విఘ్నములవల్లను బాధింప బడడు అతడు సమస్తమైన మహాపాతకముల నుంచి విముక్తు డగును. సాయం సమయమున దీనిని చదువువాడు పగటి సమయమున చేసిన పాపములన్నింటినుండి విముక్తుడగును. ప్రాతః కాలమున చదువువాడు రాత్రిచేసిన పాపములనుండి విముక్తుడగును. సాయంత్రము ప్రాతః కాలముల యందు చదివెడివాడు విఘ్నములు ఏవిలేని వాడగుటయేగాక, ధర్మార్థ కామమోక్షములనెడి చతుర్విధ పురుషార్థములను పొందును. ఈ అథర్వ శీర్షములు శిష్యుడు కాని వారికి యివ్వరాదు. మోహవశమున ఆ శిష్యునకు ఉపదేశించెడివాడు మహాపాపి

యగును. దీనిని వెయ్యి పర్యాయములు పఠించినవాడు, ఏ కోరికను కోరుకొనునో - దానిని పొందును.

ఈ మంత్రములో గణపతికి అభిషేకము చేసినవాడు వాగ్మి (గొప్పవక్త) యగును. చవితిరోజున ఉపవాసము వుండి దీనిని జపించెడివాడు ఆధ్యాత్మిక విద్యాప్రవీణుడగును బ్రహ్మాది అవరణాల నెరిగినవాడు ఎన్నడూ భయరుడు కాడు. ఇది అథర్వ వాక్యము.

గణపతిని గరికతో పూజించువాడు కుబేరునితో సమానమైన వాడగును. పేలాలతో హోమము చేయువాడు యశోవంతుడు, మేధావంతుడు అగును ఒక వెయ్యి ఉండ్రాళ్ళతో గణపతిని పూజించువాడు మనోవాంఛిత ఫలమును పొందును. నేతితో తడిపిన సమిధలతో హోమము చేసినవాడు సమస్తమును పొందును. అన్నింటిని పొందును. ఎనిమిది మంది బ్రాహ్మణులకు ఈ అథర్వ శీర్షమును ఉపదేశించువాడు. సూర్యునితో సమానమైన తేజస్సుగల వాడగును సూర్యగ్రహణ సమయమున మహానదిలో గాని, గణపతి ప్రతిమవద్ద గాని ఈ ఉపనిషత్తును జపించిన సాధకుడు యీ మంత్రసిద్ధిని పొందినవాడగును. అంతేగాక అతడు సమస్త మహా విఘ్నముల నుండి విముక్తుడగును మహాపాతకములు నుండి విడుదల పొందును అతడు సర్వజ్ఞుడగును. అతడు సమస్తము నెరిగిన వాడగును.

మంగళవారము నాడు చవితి తిథి వచ్చినచో దానిని "అం గారక చతుర్థి యందురు. అదేరీతిగా ఆదివారమునాడు చవితి తిథి వచ్చినచో దానిని రవి చతుర్థి యందురు ఈ రోజులలో గణపతి పూజ, జపములు చేసినవారు ఎక్కువ ఫలితమును పొందెదరు.

సిద్ధిప్రద సురభి మంత్రము – స్తోత్రము

మూల మంత్రము

"ఓం వ్రీం సురభ్యై నమః"

ధ్యానము

శ్లో॥ లక్ష్మీ స్వరూపాం పరమాం రాధాసహచరీం పరాం ।
గవామధిష్ఠాతృదేవీం గవామాద్యాం గవాం ప్రసూమ్ ।
పవిత్ర రూపాం పూజ్యాంచ భక్తానాం సర్వకామదాం ।
యయాపూతం సర్వ విశ్వంతాం దేవీం సురభింభజే ।

విధానము

పైన పేర్కొనబడిన సురభిమంత్ర జపము, దీపావళి అమావాస్య మరుసటి దినమున మొదలు పెట్టవలెను. ఈ మంత్రమును ప్రతి నిత్యము, స్నానముచేసి శుచియై వెయ్యి నూట ఎనిమిదిసార్లుగాని, యథాశక్తిగాని, పైన పేర్కొనబడిన ధ్యానమును పఠించిన పిమ్మట యథాశక్తిగా జపించుచూ ఒక లక్ష జపము పూర్తిచేసిన యెడల మంత్రము సిద్ధించును. ఈ సురభిమంత్రసిద్ధి, కల్పవృక్షమువలె, సాధకుని సర్వమనోభీష్టములను నిశ్చయముగా నెరవేర్చుచుండును.

శ్రీ సురభిస్తోత్రము

శ్లో॥ నమోదేవ్యై మహాదేవ్యై సురభ్యైచ నమోనమః ।
గవాంబీజ స్వరూపాయై నమస్తే జగదంబికే ।
నమో రాధాప్రియాయైచ పద్మాంశాయై నమోనమః ।
నమః కృష్ణ ప్రియాయైచ గవాంమాత్రే నమోనమః ।
కల్పవృక్షస్వరూపాయై పద్మాక్ష్యై సర్వసంపదాం ।
శ్రీదాయై ధనదాయైచ బుద్ధిదాయై నమోనమః ।
శుభదాయై ప్రసన్నాయై గోప్రదాయై నమోనమః ।
యశోదాయై సౌఖ్యదాయై ధర్మజ్ఞాయై నమోనమః ।
ఇద స్తోత్రం మహాపుణ్యం భక్తియుక్తశ్చ యః పఠేత్ ।
సగోమాన్ ధనవాంశ్చైవ కీర్తిమాన్ పుణ్యవాన్ భవేత్ ।
సుస్నాతః సర్వతీర్థేషు సర్వయజ్ఞేషు దీక్షితః ।
ఇహలోకే సుఖంభుక్త్వాయాన్త్యన్తే కృష్ణ మందిరమ్ ।
సుచిరం నివసేత్తత్ర కురుతే కృష్ణసేవనం ।
నపునర్భవనంతస్య బ్రహ్మపుత్రభవే భవేత్ ।

విధానము

పైన పేర్కొనబడిన సురభిస్తోత్రమును, స్నానముచేసి శుచియై, ప్రతి నిత్యము యథాశక్తిగా చదువుకొను చుండెడివారికి, మహాపుణ్యము కలుగును. గోవులు, ధనము అభివృద్ధి చెందును. కీర్తి ప్రతిష్ఠలు పెరుగును. సమస్త పుణ్యక్షేత్రముల యందు స్నానము చేసి వచ్చినంత పుణ్యము లభించును. ఈ లోకమునందు సమస్త సౌఖ్యములను అనుభవించి, అంత్య కాలములో కృష్ణుని సాన్నిధ్యమున కేగును. ఈ సురభిస్తోత్రమును ప్రతి నిత్యము భక్తి శ్రద్ధలతో పఠించుచుండెడివారికి పునర్జన్మము ఎన్నటికీ కలుగనేరదు.

అన్ని దానములలోను జీవదానము శ్రేష్ఠమైనది

ఒక జీవి యొక్క ప్రాణములను రక్షించుట, అనగా దాని ప్రాణములను దానము చేయుట, అన్ని దానములలోను గొప్పదైనది. అదియే అహింస అనబడును. అహింసా వ్రత మాచరించెడివారిని సర్వదేవతలూ, పవిత్రముగా చూచెదరు అహింసను పాటించుచుండెడివారికి, సమస్త పురుషార్థములు చేకూరును. ప్రాణములకు జీవిత దానమే అన్నదానము కంటే గొప్పదని, వాయుపురాణములో చెప్పబడియున్నది.

స్వప్నములో నిజము తెలుసుకునే మంత్రము

"ఓం స్వప్నావలోకినీ సిద్ధిలోచనీ స్వప్నే కథయస్వాహా ।

విధానము

పైన పేర్కొనబడిన మంత్రమును ప్రతి నిత్యము యిరవై ఒక్కసార్లు చొప్పున జపించుచుండవలెను. బ్రహ్మచర్య వ్రతములో నుండవలెను. రోజుకొక పూటే భోజనము చేయుచుండవలెను. ఈ ప్రకారముగా ప్రతి నిత్యము చేయుచుండే సాధకునకు స్వప్నములో ఏ విషయమైనను నిజమో అబద్ధమో తెలియుచుండును.

విద్యావృద్ధి మంత్రము

"ఓం హ్రీం శ్రీం అహం వద వద వాగ్వాదినీ భగవతీ సరస్వతీ ఐం నమః సర్వ విద్యాం దేహిమమ హ్రీం సరస్వతీ స్వాహా ।

విధానము

గ్రహణము రోజున ఈ మంత్రమును 144 సార్లు జపించవలెను. తరువాత యిరవై ఒక్క రోజుల వరకు ప్రతిరోజూ మూడుపూటలా పూటకు నూట ఎనిమిదిసార్లు చొప్పున జపించు చుండవలెను. అటుపైన పై మంత్రమును రోజుకు నూట ఎనిమిదిసార్లు చొప్పున జపించు చుండవలెను. పైన పేర్కొనబడిన విద్యావృద్ధి మంత్రమును యీ ప్రకారముగా జపించుచుండిన యెడల సకల విద్యాపారంగతుడగును ఉన్నత విద్యలు అభివృద్ధి చెందుచుండును.

కనికట్టు మంత్రము

"ఓం నమో భగవతే వామకే నాగరాజాయ గోపకుండలీ చంచాలినీ స్వాహా"

Scanned with OKEN Scanner

ఆదివారమునాడు ఊడుగుచెట్టుకర్ర తీసుకువచ్చి గుండ్రముగా అలికినచోట ఆ కర్రను బెట్టి దీపధూప నైవేద్యములు యిచ్చి పూజించవలయును. తరువాత సాధకుడు దానిఎదురు గుండా కూర్చుని పై మంత్రమును నూట ఎనిమిదిసార్లు జపించవలెను. మంత్రము సిద్ధించును. అవసరము వచ్చి నప్పుడు గారడీ విద్యలు చేసేటప్పుడు, ఈ ఊడుగ కర్రను సభాసదులగు ప్రజల ఎదుట రెండు మూడు సార్లు త్రిప్పిన యెడల సాధకుడు చేసే తంతులు తమాషాలు అన్నియూ నిజమని ప్రేక్షకులు నమ్మెదరు.

రెండవ కనికట్టు మంత్రము

"ఓం నమో బటుకీ చాముండీ ఈ ఈ ఈ స్వాహా"

విధానము

తామరతూడు ఒకటి తీసుకువచ్చి దానిపైన కన్యచేత పేనించబడిన దారమునుచుట్టి. ఆ తామరతూడును పైన పేర్కొనబడిన మంత్రముచేత నూట ఎనిమిదిసార్లు అభిమంత్రించ వలెను. తరువాత సాధకుడు ఈ తామరతూడును చేతిలో పెట్టుకొని తమాషాలు చేసే యెడల ఎదుటి వారికి కనికట్టు కలిగి సాధకుడు చెప్పేది చేసేది అంతా నిజమని నమ్ముచుండెదరు.

కనికట్టు గోలీల మంత్రము

"ఓం నమో భగవతే వాసుకీ నాగాపూర్ణ"

విధానము

ద్రాక్షకొమ్మ, కుందేలురెట్టలు(కుందేటిమలము) జేముడు ఆకులు, తానికాయచెట్టు యొక్క బెరడు, పాల్లతీగె ఈ అయిదు వస్తువులను సమభాగములుగా కలిపి గొర్రె పాలతో నూరి మాత్రలు చేయవలెను. ఈ మాత్రలకు గుగ్గిలము పొగ వేయ వలెను ఆమాత్రల ఎదుటదీపము పెట్టవలెను. పాలు పంచదార నైవేద్యము పెట్టవలెను ఆ మాత్రలపై పువ్వులువేసి పూజించవలెను మరియూ ఆ మాత్రలను పైన పేర్కొనబడిన మంత్రముచే నూట ఎనిమిదిసార్లు అభిమంత్రించిన ఎడల మాత్రలు సిద్ధించును. ఆ మాత్రలను నీడలో ఆరబెట్టవలెను. ఈ మాత్రలు దిగువ పేర్కొనబడిన పనులకు ఉపయోగించు కొనవచ్చును.

1. పైన పేర్కొనబడిన మాత్రను నీళ్ళతో అరగతీసి సాధకుడు తన అరచేతిలో పూసుకొని "నేను కోరిన మనిషి వచ్చును గాక అన్న యెడల అరచేతిలో కోరుకొనిన మనిషి కనిపించును.
2. ఈ మాత్రలను కాకి ఈకపై పట్టించిన యెడల కాకి కనిపించును.
3. ఈ మాత్రను నిమ్మచెట్టు ఆకుపై పట్టించిన యెడల తేళ్ళు కనిపించును.
4. మాత్రను కోడి ఈకపై పట్టించి, ఆ ఈకను చేతో పెట్టుకొన్న యెడల కోడి కనిపించును.
5. ఈ మాత్రను అన్నముపై పెట్టిన యెడల రత్నములు కనిపించును.
6. ఈ మాత్రను అరగదీసి గంధమును గింజలకు పట్టించి భూమిలో పాతిన యెడల శీఘ్రముగా మొలచి పూలు పండ్లు కాయును.
7. మాత్రను అరగదీసి చేతులకు ముక్కుకు పూసుకున్న యెడల అదృశ్యుడై జనులగుంపులో నుంచి తప్పించుకొని బయటపడవచ్చును.
8. షుత్రను అరగదీసి వళ్ళంతాపట్టించుకొన్న యెడల శరీరావయములన్నీ పూడిపోయినట్లు కనిపించును నీళ్ళతో ఎప్పుడు స్నానము చేసెదరో అప్పుడు శరీరము మునుపటి వలె మామూలుగా కన్పించును.

చదువుకున్న విద్యలు మరిచిపోకుండా వుండే మంత్రము

"ఓం నమో భగవతీ సరస్వతీ పరమేశ్వరి వాగ్వాదిని విద్యాందేహి భగవతీ హంసవాహన సమారూఢే బుద్ధిం దేహి దేహి ప్రజ్ఞాం దేహి దేహి విద్యాం దేహి దేహిపరమేశ్వరీ స్వాహా ।"

విధానము

ఆదివారమునాడు ప్రారంభించి రోజుకు నూట ఎనిమిదిసార్లు చొప్పున యిరవై ఒక్క రోజులవరకు మంత్రము జపించవలెను బ్రహ్మచర్య వ్రతమును పాటించుచుండవలెను రోజుకు ఒకసారి భోజనము చేయుచుండవలెను ఈ ప్రకారముగా చేయుచుండిన యెడల సాధకుడు చదువుకొన్న విద్యలు ఎన్నటికీ మరచి పోకుండా వుండును.

తంత్ర సిద్ధికారక దత్త మంత్రము

"ఓం పరబ్రహ్మ పరమాత్మనే నమః జగదుత్పత్తిస్థితి ప్రళయకరాయ బ్రహ్మ హరి హరాయ త్రిగుణాత్మనే సర్వ కౌతుకాని దర్శయ దత్తాత్రేయాయనమః తంత్రానాం సిద్ధిం కురుకురు స్వాహా ।"

విధానము

ఈ మంత్రమును ఒక మంచి శుభ ముహూర్తములో ప్రారంభించవలెను. నెయ్యితో దీపారాధన చెయ్యవలెను. ధూపమువేసి పువ్వులతో పూజించి దత్తాత్రేయ స్వామికి నైవేద్యము పెట్టి పైన పేర్కొనబడిన మంత్రమును నూట ఎనిమిదిసార్లు జపించవలెను. ఈ ప్రకారముగా యిరవై ఒక్క రోజులు జపించిన యెడల మంత్రము సిద్ధించును.

ఏ మంత్రమును చేయుటకైనను ముందుగా ఈ మంత్రమును యిరవై ఒక్క సార్లు జపించిన యెడల సాధకుడు చేసే ఏ మంత్రమైనను నిశ్చయముగా సిద్ధించును.

ఇంద్రజాల విద్యాసిద్ధి మంత్రము

"ఓం నమో నారాయణాయ విశ్వంభరాయ ఇంద్రజాల కౌతుకానిదర్శయ సిద్ధిం కురుకురు స్వాహా"

విధానము

శ్రీ మన్నారాయణమూర్తి పటము ఎదురుగా పెట్టుకొని నెయ్యితో దీపము వెలిగించి, సాంబ్రాణి ధూపము వేసి, పువ్వులతో పూజించి, నైవేద్యము పెట్టి పైన పేర్కొనబడిన మంత్రమును నూట ఎనిమిదిసార్లు జపించవలెను. ఇట్లు యిరవై ఒక్కరోజులు జపించిన యెడల మంత్రము సిద్ధించును. తరువాత సాధకుడు ఏ మంత్రమునైనా చేయుటకు ముందు ఈ మంత్రమును యిరవైఒక్కసార్లు జపించిన యెడల సాధకుడు చేసే తంత్రములన్నియూ సిద్ధించుచుండును.

దేహరక్షణ మంత్రము

"ఓం పరమాత్మనే పరబ్రహ్మ మమ శరీరే పాహి పాహి కురుకురు స్వాహా ।"

విధానము

బ్రహ్మ పటమును ఎదురుగా పెట్టుకొని సాధకుడు నెయ్యితో దీపారాధన చేసి ధూపమువేసి పువ్వులతో పూజించి నైవేద్యము పెట్టి పైన పేర్కొనబడిన మంత్రమును రోజుకు నూట ఎనిమిదిసార్లు చొప్పున జపించుచుండవలెను. ఇట్లు

Scanned with OKEN Scanner

యిర్వై ఒక్కరోజులు జపించు చుండిన యెడల మంత్రము సిద్ధించును ఏదైనా తాంత్రిక ప్రయోగములు, చేటకములు చేసే ముందు సాధకుడు ఈ మంత్రమును యిర్వై ఒక్కసార్లు జపించిన యెడల సాధకునకు ఎట్టి ప్రమాదములు కలుగకుండా శరీరము రక్షింపబడుచుండును.

భూమిలోని నిధులు చూపే మంత్రము

"ఓం విడాలా చక్రవర్తిన్ మమసిద్ధిం కురుకురు స్వాహా"

విధానము

అడవిలో ఎక్కడైనను శవము పడివుంటే రాత్రి సమయములో సాధకుడు అక్కడకు వెళ్ళి ఆశవము యొక్క ముఖమును ప్రక్కకు త్రిప్పి, ఆ శవము శిరస్సుపై దీపము పెట్టవలెను పైన పేర్కొనబడిన మంత్రమును ఒక లక్షసార్లు జపించవలెను మంత్రము సిద్ధించగానే శవము లేచి నిలబడి, భూమిలో నిధులు ఎక్కడవున్నవో అవిమల సంగతంతా వివరముగా చెప్పును.

స్త్రీ వశీకరణ మంత్రము

"కాలా కలువా కాలీరాత్ మే బులావో ఆతీ రాత్మే బులాయీనా ఆతా కుంచేపీర్-నార్ తుమ్హారో వీర్ బాబాసిగ్ కి అంగూరో కరెంటావల్ బాగల్ (పెరేలుగుబు కాలీ విలాప తుశకోక భాగ్ విలాప్ అంకారీ బావన్ కా బారీ వర్ధనారీ సాదనీ పియారీజస్ తలాలో సాంప్ పలోటేమూఖా మాశా శేలేలోటే బొరేదేళే బలె బలె సాంరోదేఖా కేవల్ కంబల్ బగస్ గుండీ - శక్తి మేరీ - భక్తి చలే మంత్ర ఈశ్వరోవాచ్ ।"

విధానము

పైన పేర్కొనబడిన మంత్రముచే ఆదివారమునాడు తమలపాకులను మూట ఎనిమిదిసార్లు అభిమంత్రించి ఆ తమలపాకులను ఏ స్త్రీ చేత తినిపించిన యెడల ఆ స్త్రీ సాధకునకు వశ్యమగును.

అగ్నిస్తంభన మంత్రము

"ఓం నమో కోరా రూ జలపా భరియా పా గోరా కేశర్ పర్ భరియా దోలే గోరాస్థాయ్ జలతీ అగ్ని శీతల్ హో జాయే శక్తి సాంచాపిండ్ కాంచాపురో మంత్ర్ ఈశ్వరోవాచా ।"

విధానము

ఈ మంత్రమును మూట ఎనిమిదిసార్లు జపించిన యెడల సిద్ధించును. తరువాత సాధకుడు ఒక పచ్చిమూడులో నీళ్లుపోసి పై మంత్రముచేత మూట ఎనిమిదిసార్లు అభిమంత్రించి, నీళ్ళను ఎంతవరకు జల్లునో అంతవరకు అగ్ని స్తంభించి పోవును. అనగా ఆ ప్రదేశములో మండుతూ వుండే మంటలు ఆరిపోవును.

ఖడ్గస్తంభన మంత్రము

"ఓం నమో ధార్ ధార్ అధర్ ధార్ బాంధో హాతుబార్ అవిహాందా తీన్‌బార్ కట్టె రూమ్‌న తీకేపీర్ ఖాండీకేధార్ కోలేగాయా యతీహనుమన్తవీర్ శక్తి పిండకాచా పురో మంత్ర్ ఈశ్వరో వాచా"

విధానము

ఈ మంత్రమును మూట ఎనిమిదిసార్లు జపించిన యెడల సిద్ధించును. తరువాత సాధకుడు మార్గమునందున్న దుమ్మును తీసుకొని దానిని పై మంత్రముచే మూట ఎనిమిదిసార్లు అభిమంత్రించి, తనమీద ప్రయోగింపబడే ఖడ్గముంపైన (కత్తుల పైన) చల్లిన యెడల ఎట్టిప్రమాదము కలుగకుండావుండును.

శత్రుఘ్న నివారణ మంత్రము

ఓం నమో ఆదేశ్ గురుకో బల్ బాంధూజల్ వాయూ బాంధూబాంధూ ఖాతీలాయూ నవాలాశ్ ఆహేడబాంధూ చలో హనుమన్ యతీకే దుహాయీ శక్తి సాంచాపిండ్ కాచా పురోమంత్ర్ ఈశ్వరోవాచా"

విధానము

ఈ మంత్రమును మూట ఎనిమిదిసార్లు జపించిన యెడల సిద్ధించును. తరువాత సాధకుడు ఒకేరంగుగల ఆవుపాలను తీసుకువచ్చి పై మంత్రముతో మూట ఎనిమిదిసార్లు అభిమంత్రించి, తుపాకులపైనగాని, ఫిరంగులపైనగాని చల్లినయెడల అవి పేలకుండా వుండును. గుళ్ళు బైటకిరావు. ఎదుటివారికి అపకారము జరగకుండా వుండును.

గర్భస్థిరీకరణ మంత్రము

"ఓం నమో ఆదేశ్ గురుకో ఓం వేతంబల్ పురుష్ సాయాకో రాత్రిన బైఠ్ సబారె సాంటుటక్ వామాన్ దర్భకోవాః పురాసాహిలేయ్ నికాస్ గోరీ బాలా గర్భకో థాం శ్రీ హనుమాన్‌వీర్ గుదాలా తేరాఖ రకమాన్ బీస్ సాంక్ పురోమంత్ర్ ఆదేశ్ గురుకో"

విధానము

ఆదివారమునాడు కన్నెపిల్లచేత సన్నము చేయించి సూర్యుని ఎదురుగుండా కూర్చోబెట్టి రెండున్నర మూర కండెలు తీసుకువచ్చి ఆ దారముతో ఏడు పేటలు గల రెండు తాళ్ళు పేనించి ఒక్కొక్క తాడుకు మూడేసి ముళ్ళు వేయవలెను సాధకుడు ఆముళ్ళు వేసేటప్పుడు ఒక్కొక్క ముడిని పై మంత్రముచేత యిర్వై ఒక్కసార్లు అభిమంత్రించు చుండవలెను. తరువాత ఆ తాళ్ళకు గుగ్గిలముపొగ వేయవలెను. ఆటుతరువాత ఒక త్రాడును గర్భిణీ స్త్రీ మెడలోను రెండవత్రాడును ఆ గర్భిణీ స్త్రీ యొక్క నడుముకున్న కట్టిన యెడల గర్భస్రావము జరగకుండా, గర్భము రక్షింపబడి, ఆ గర్భిణీ స్త్రీ ఆరోగ్యముగా పెరుగుచుండును.

రాళ్ళు విసిరివేసే మంత్రము

"ఓం హ్రీం శ్రీం క్లీం ఫట్ క్లీం స్వాహా"

విధానము

ఈ మంత్రమును పదివేలుసార్లు జపించిన యెడల సిద్ధించును. తరువాత సాధకుడు బట్టలుకుట్టే వాడింటికి తమలపాకులు అమ్ముకునే వాడింటికి చెప్పులు కుట్టుకునే వాడింటికి వెళ్ళి భిక్షమడుగుకొని తీసుకొని రావలయును. ఆభిక్ష ఎంత దొరికితే అంత దానిలో కొంచెము పల్లటీకర్ర కలిపి దాంట్లో గాడిద మూత్రముపోసి ఒక్కరోజు నిలువయుంచి ఆ భిక్షను ఈ దిగువ చెప్పబడిన మంత్రముతో మూట ఎనిమిదిసార్లు అభిమంత్రించవలెను.

మంత్రము

"ఓం కాలా కాలీ మహాకాళేశ్వరే । ఢిన్ జాయ్ మర్ ల్యావే వాకూ బడీ శిలాకూ చలచలే"

విధానము

పైన చెప్పబడిన విధముగా సిద్ధము చేయబడిన భిక్షాన్నమును ఏరాయిపైన పెట్టిన ఆరాయి సాధకుడు చెప్పిన చోటుకు ఎగిరివెళ్ళి పడును. భిక్షాన్నమును పెట్టిన తరువాత సాధకుడు ఆరాయిని తన చేతితో కూడా స్పృశించవలెను.

Scanned with OKEN Scanner

బుద్ధి సిద్ధి మంత్రము

"ఓం నమో ఆదేశ్ గురుకో గణపతి వీర్‌బసే మసాన్ జో జో మాంగూ సోసో లాక్ సాంచ్ లాడూ పేర్ సింధూర్ హాటికమాటి మసాన్ కీ సే బుద్ధి సిద్ధి మేరేపాస్ లయావే శక్తి కాంచా పింక్ పుర్ మంత్ర ఈశ్వరో వాచా"

విధానము

ఐదు లడ్డూలు తీసుకువచ్చి వాటికి సింధూరము పెట్టిపైన పేర్కొనబడిన మంత్రముచేత నూట ఎనిమిదిసార్లు అభిమంత్రించవలెను. తరువాత వాటిని నూతి దగ్గరకు తీసుకువెళ్ళవలెను. అక్కడ వాటిలో ఒకలడ్డూను ఒక చెంబులోవేసి ఆ చెంబుతో నూతిలో నుంచి నీళ్ళుతోడుతూ, చెంబుపైకి వచ్చేటప్పుడు అందలి లడ్డూను నూతిలో వేయవలెను. తరువాత నీళ్ళతో నిండియున్న ఆ చెంబును, మిగిలిన నాలుగు లడ్డూలను సాధకుడు తన ఇంటికి తీసుకువెళ్ళి ఆహార ధాన్యములు నిలవచేసుకునే గదిలో పెట్టవలెను తరువాత గణపతికి పూజచేసి ఆ లడ్డూలు నైవేద్యము పెట్టి సాధకుడు తనబంధువులకు బ్రాహ్మణులకు భోజనములు పెట్టవలెను. ఎల్లప్పుడూ సమృద్ధి కలిగియుండును. మరియూ అభివృద్ధి పొందుచుండును.

మార్గగమన మంత్రము

"ఓం నమో ఎరింగాయ హనుమంత వీరాయ పవన పుత్రాయ హుం ఫట్"

విధానము

ఆశ్వీని తెల్లగుంట గలిగిన ఈ రెండు వస్తువులను సమభాగములుగా కలిపి మేకపాలతో నూరి పుష్యమీ నక్షత్రము రోజున పైమంత్రముచేత నూట ఎనిమిదిసార్లు అభిమంత్రించి ఆ కల్కమును సాధకుడు తన అరికాళ్ళకు పట్టించుకొనవలెను. ఆ కల్కము ఆరిపోయిన తరువాత సాధకుడు ఎంతదూరము ప్రయాణముచేసినను ఏమాత్రము శ్రమ లేకుండా నడచి పోగలుగును.

రక్షా కవచ మంత్రము

"హాటిమోటి దమ్మక్ బార్ లో బార్ బాంధే సార్ కో సార్ బాంధేమసాన్ మసాన్ బాంధే బిడియా బిర్ బాన్ బాంధే బీయాబిర్ సాంప్ బాంధే లా ఇలాహ్ కా కోట్ ఇల్లిల్లాహ్ కీఖాయీ మహమ్మద్ రసూల్లిల్లాహ్ కి చౌకీ హజరత్ అలీకీ దుహాయీ"

విధానము

అడవిలో గాని ఇంట్లో గాని పడుకునేముందు ఈ మంత్రమును మూడుసార్లు చదివి మూడుసార్లు తన తొడపై కొట్టవలెను. మరియూ ఎంతవరకు స్థలము రక్షింప బడవలెనో ఆ స్థలముచుట్టూ ఈ మంత్రమును చదువుచూ ఒక గీత గీయవలె. ఆగీత లోపల కూర్చున్నా పడుకున్నా అన్ని రకములైన రక్షణ లభించును. సాధకుడు ఎట్టి ప్రమాదము కలగకుండా వుండును.

మార్గభయ నివారణ మంత్రము

"పరీక్ ఎలిపంచ్ కో కుత్తక్ జేకేబాక్, హుం హుం హ్రాం హుహ్రాం హాల్ బంధాక్"

విధానము

మార్గంలో ఏ స్థానములో కూర్చుంటారో లేక పడుకుంటారో అక్కడ ఈ మంత్రము చదువుచూ తొడపై మూడుసార్లు చప్పట్లు కొట్టి విశ్రమించిన యెడల దొంగల వలననూ, క్రూరజంతువుల వలననూ ఎట్టి భయము కలుగకుండా వుండును.

వ్యాఘ్రభయ నివారణ మంత్రము

"బాంధూబాంధూ నఖాహానిబాంధూ బాంధూకే సాతో బచ్చా బాంధూ లాహో షేవాన్ బాంధూ దుహాయీ హనుమాన్ కీ దుహాయీ సాహా ఎనులీ"

విధానము

ఈమంత్రమును మంగళవారమునాడు ఏడుసార్లు జపించవలెను. ఇట్లు ఏడు మంగళవారములు జపము చేసిన యెడల మంత్రము సిద్ధించును తరువాత సాధకుడు యాత్రలు చేసేటప్పుడు లేక ప్రయాణము చేసేటప్పుడు తోవలో పెద్దపులి వచ్చేయెడల ఈ మంత్రమును తొమ్మిది సార్లు చదువుచూ, ఆ పెద్దపులివైపు పూనుకుండిన యెడల ఆ పెద్దపులి త్రోవను వదిలిపెట్టి దూరముగా పారిపోవును.

ఆపదనివారణ మంత్రము

"శేక్ ఫరీద్ కి కామలీ ఆయెలంధియారీ నిశ్చ తీపాం నిక్ బరాహయేబాక్ ఓలా సారీ నిక్"

విధానము

మార్గమందు ప్రయాణముచేసి పోతూవుండే టప్పుడు వర్షము కురిసినా లేక వడగళ్ళు పడినా లేక ఎవరయినా విషము పెడతారనే భయము ఏర్పడినా పైన పేర్కొనబడిన మంత్రమును మూడుసార్లు చదివిచప్పట్లు కొట్టిన మార్గమందు ఏర్పడే విపరీత ప్రమాదములు తొలగిపోవును.

దిగ్బంధన మంత్రము

"యాహిసార్ సార్ సార్ జిన్న దేవ పరీ జబర్ కుఫార్ ఏక్ ఖాయీ గూ రీగర్డ్ నసార్ గర్డ్ బగర్డ్ మలాయక్ అనార్ దాయెందస్త్ రఖేఇబ్రాహీల్ బాయా దస్తరఖే మికాయీల్ పేష్ రఖేయి స్రాఫీల్ పేట్ రఖే ఇజ్రా ఈల్ దస్ వ పట్ నవ్ దస్తరస్త్ సన్నెన్ పేశ్ నా ముహమ్మద్ గర్డ్ బగర్డ్ అలీలా ఇలాహకా కోట్ ఇల్లిల్లా హోకా ఖాయీ హజరత్ అలీకి చౌకీ బైకి ముహమ్మద్ రసూలిల్లాహ్ కీ దుహాఈ"

విధానము

పైన పేర్కొనబడిన మంత్రమును ఏడుసార్లు చదువుచూ, నాలుగు దిక్కులా చేతులు త్రిప్పుచూ చిటికెలు వేయవలెను అప్పుడు దిగ్బంధనము జరుగును. అనగా అన్నివైపుల నుంచి కలిగే ఆపదలు తొలగిపోవును ఈ మంత్రమును చదువుచూ, తనచుట్టూ గీత గీసుకొని ఆ గీత మధ్య సాధకుడు కూర్చునినా, పడుకొనినా దేహము రక్షింపబడుచుండును. మరియూ ఈ మంత్రమును ఉచ్ఛరించుచుండిన యెడల భూత ప్రేత పిశాచాది భయములు తొలగిపోయి రక్షణ లభించును.

వస్త్ర స్తంభన మంత్రము

"ఓం నమో భగవతే రుద్రాయ జలస్తంభయ స్తంభయ ఠః ఠః స్వాహా ।"

విధానము

శ్మశానములో దొరికే బొగ్గులను తెచ్చి పొడిచేసి నిప్పు చేయవలెను. మరియూ రెండు ఇటికలు తీసుకురావలయును. ఆ నిప్పుబొగ్గులను పైన పేర్కొనబడిన మంత్రముచేత ఏడుసార్లు అభిమంత్రించి ఆ బొగ్గులను ఆ రెండు ఇటికల మధ్య పెట్టవలెను. అనగా ఒక ఇటుక క్రిందపెట్టి దానిపైన అభిమంత్రించబడిననిప్పు బొగ్గులుపోసి దానిపైన రెండో ఇటిక పెట్టవలెను.

Scanned with OKEN Scanner

ఇట్లు చేసిన యెడల మార్గమందు పోయేటప్పుడు కురిసే వర్షము లేక అన్నము వండుకునే టప్పుడు కురిసే వర్షములు ఆగిపోవును. ప్రయాణముగాని వంటగాని సుఖముగా చేసుకొన వచ్చును.

చేతబడి తొలగించే మంత్రము

"ఓం నమో ఆదేశ్ గురుకో బజరీ బ్రజ్ కివాడ్ బ్రజీ పె బాంధో దశోంద్వార్ దశోంద్వార్ కో మారే ధాతే ఉలట్ వేద్ వాహి కొఖాల్ వహి వాకే గణపతికే దూజీ వాకే హనుమన్త కిటికే వాకే బెదాంకే వారి వాకే రోమ్ రోమ్కే రక్షా కరవేకో శ్రీ నృసింహదేవ్ ఆయా శబ్ద్ సాంచా పిండ్ కాచా ఫురోమంత్ర్ ఈశ్వరో వాచా సద్య నామ్ ఆదేశ్ గురుకా"

విధానము

ఈమంత్రజపమును శనివారమునాడు ప్రారంభించవలెను. రోజుకు యిరవై ఒక్కసార్లు మంత్రమును జపించవలెను. దీపారాధన చేసి పువ్వులు మిఠాయి దగ్గర పెట్టుకొని మంత్రము గుగ్గిలము పొగ వెయ్యవలెను. ఇట్లు యిరవై ఒక్కరోజులు చేసిన యెడల మంత్రము సిద్ధించును. తరువాత అష్టమినాడు నైవేద్యము పెట్టి మంచినీళ్ళను పై మంత్రము చేత ఏడుసార్లు అభిమంత్రించి రోగిచేత త్రాగించిన యెడల ఆ రోగిపైన వుండే చేతబడి దోషములు మంత్రతంత్ర ప్రయోగాది దోషములు తొలగిపోయి ఆరోగ్యము కలుగును.

పీడా నివారణ మంత్రము

"లఖ్ఖల్ వరూఉప్ దర రోదీ లగర్ఖ్ బిద్"

విధానము

ఏ స్థానములో శరీరములో పీడవుండునో (నొప్పి, పోటు, బాధ మొదలైనవి) ఆ స్థానములో పైన చెప్పబడిన మంత్రమును చదువుచూ పచ్చమట్టితో మూడుసార్లు వ్రాయవలెను. తరువాత ఆ పచ్చమట్టితో మూడుసార్లు వ్రాయవలెను. తరువాత ఆ పచ్చమట్టితో సమానమైన ఎత్తు గల బెల్లమును తూచి ఆ బెల్లమును పిల్లలకు పంచిపెట్టిన యెడల శరీరములోని పీడలు తొలగిపోవును.

దంత పీడా నివారణ మంత్రము

"హేదంతా తుమ్ క్యోంకుంతా హామేతుమే సజాహారోహామరా కసర్ తుమ్హో బత్తీస్ హమకే తుమరే కాసే రితి మేకమాయ్ తుమ్ బైరే భాహు మృత్యుకే నిరియాసంగ్‌హోజాఉ"

విధానము

ప్రాతః కాలమందు పళ్ళు తోముకునే సమయములో చేతిలో నీళ్ళు తీసుకొని, పైన చెప్పబడిన మంత్రముచే ఏడుసార్లు అభిమంత్రించి నోట్లోపోసుకొని పుక్కిలించి ఉమ్మివేసిన యెడల దంతముల బాధలు తొలగిపోవును. మరియూ కదులుతూవుండే పళ్ళు గట్టిపడును.

క్రిమిబాధా నివారణ మంత్రము

"హ్యారీ మే సీసీ సీసీ మే మీరీ మీరీ మే కీడా కీడా మే పీడా మచే పీడాటల్ శబ్ద్ సాంచా పిండ్ కాంచా ఫురో మంత్ర్ ఈశ్వరో వాచా"

విధానము

రెండు యినుపమేకులు తీసుకువచ్చి పైమంత్రము చదువుచూ యిరవై ఒక్కసార్లు ఆ యినుప మేకుల చేత పిప్పిపన్ను పై దిగదుడిచి అందులో ఒక మేకును నూతిలో పడవేయవలెను. రెండవమేకును వేపచెట్టుకు కట్టవలెను. ఇట్లు చేసిన యెడల పిప్పిపన్నులోని పురుగులు నశించి పోయి బాధతగ్గిపోవును.

కంట్లో పువ్వు హరించే మంత్రము

"ఉత్తర్ కూల్ కాఫ్ మున్ రోగీ కీ బాఫ్ యుష్మా యూల్ జోగీ కీ దో బేట ఏక్ హాథేమాలా ఏక్ కాడే ఫూలీ కాకాఫ్ ఫులీ కాకాల్ ఫూ కాకాఫ్"

విధానము

పై మంత్రమును చదువుచూ రోగి ఎదురుగుంగా కూర్చుని భూమిపై కత్తితో ఒక గీత గీయవలెను. ఇట్లు యిరవై ఒక్కసార్లు మంత్రమును చదువుచూ యిరవై ఒక్క గీతలు గీయవలెను. ఈ ప్రకారముగా ఏడురోజులు చేయుచుండిన యెడల కంట్లోని పువ్వులు హరించిపోవును.

స్త్రీ వశీకరణ మంత్రము

"శ్రీ రామ్ నాగర్ వెలి అకన్ కబీర్ సునియే నారీలాల్ హమారీ ఏక్ సాసరంగ్ మంగావ్ ఏక్ సాస్ ఏక్ నేలాని ఏక్ సాస్ మునే బులాని హమ్ కోహాడ బొర్ కో దేక్ తాకేరా కలేజా మహమ్మద్ వీర్ రక్ష్"

విధానము

పైన చెప్పబడిన మంత్రముచేత తమలపాకును యిరవై ఒక్కసార్లు అభిమంత్రించి ఏస్త్రీకి తినిపించిన యెడల ఆ స్త్రీ సాధకునకు వశ్యురాలగును.

నేత్ర పీడా నివారణ మంత్రము

"ఓం నమో శ్రీ రామ్ కిదవి లఖ్ మున్ కాలాక్ లంక్ దర్ద్ కరేకో లఖ్ మున్ కవర్ కే ఆఖ్ మేరీ శక్తి గురుశక్తి ఫురోమంత్ర్ ఈశ్వరో వాచా సత్యనామ్ ఆదేశ్ గురుకా"

విధానము

దీపావళినాడు రాత్రి ఈమంత్రమును నూటనలభై నాల్గుసార్లు జపించిన యెడల సిద్ధించును. మంత్రము సిద్ధించిన తరువాత పైమంత్రమును ౧౪౪ సార్లు చదువుచూ యినప గరిటెతో కంటిపైనుండి దిగదుడిచిన యెడల కంటిపోటు మంట వగైరా బాధలు హరించిపోవును.

కడుపునొప్పి నివారణకు మంత్రము

"ఓం నమో ఆదేశ్ గురుకో స్యామ్ గురు పర్వత్ స్యామ్ గురుపర్వత్ మే బడ్ బడ్ మేకూవా కూవా మేతీన్ సూవాకాన్ కేన్ సూవా బవార్ సూఫా పీడాముఖ లాక్ లాబతే బవార్ అజగాబతీ హనుమన్ మార్ కరేగా భస్మన్ ఫురో మంత్ర్ ఈశ్వరోవాచా"

విధానము

ఈమంత్రముచేత మంచినీళ్ళను ఏడుసార్లు అభిమంత్రించి ఒక రోజులో ఒక్కసారి త్రాగవలెను. ఈ ప్రకారముగా ఏడురోజులు పైమంత్రముచేత అభిమంత్రించబడిన నీళ్ళను త్రాగుచుండిన యెడల కడుపునొప్పి నిశ్చయముగా హరించిపోవును.

గడ్డలు పుండ్లను మాన్పే మంత్రము

"ఓం నమో ఆదేశ్ గురుకో బన్ మే బ్యాతః అంబవీ జిన్ జాయ హనుమన్త్ పూనీ పుంవీ గూమడీ-తీహోం భస్మంత్"

Scanned with OKEN Scanner

విధానము

ముందు ఈ మంత్రమును వెయ్యి ఎనిమిదిసార్లు చదివిన యెడల సిద్ధించును. తరువాత అవసరము వచ్చినపుడు యీ మంత్రమును చదువుచూ సాధకుడు పుండ్లపైన గడ్డలపైన తనచేతిని త్రిప్పుచూ దిగదుడిచిన యెడల ఘోరమైన గడ్డలుపుండ్లు ఏడురోజులలో మానిపోవును.

పచ్చకామెర్ల వ్యాధిహరించే మంత్రము

"ఓం నమో ఆదేశ్ గురుకో రామచంద్రసర్ సాధాంధమున్ కా-పీలారాత్ పీలా ఛోఛాపీలాపీలాపీలాహారో ఘడ్ జో రాము చంద్రజీ ధాంకేహాముమేరీ భక్తి గురుకీ శక్తి ఫురోమంత్ ఈశ్వరోవాచా".

విధానము

ఇత్తడి పళ్ళెములో నీళ్ళుపోసి పై మంత్రమును యిరవై ఒక్కసార్లు చదువుచూ సూదితో దిగతుడుచవలెను. ఈ ప్రకారము ఏడు రోజులు చేయుచుండిన యెడల పచ్చకామెర్ల వ్యాధి హరించి పోవును.

పచ్చకామెర్లు హరించే రెండవ మంత్రము

'ఓం నమో బీర్ బేతాల్ అసరాల్ నారసింహ్ దేవ సాదాతు పాదీతు పీలియా భేదనాస్తు నాస్తు పీలియానాస్తు"

విధానము

మూకుడులో ఆవనూనెపోసి రోగితలపైన పట్టి పై మంత్రమునుచదువు చూగరిక గడ్డితో అభిమంత్రించు చుండవలెను. ఎప్పుడయితేమూకుడులోనినూనెపసుపుపచ్చగాఘూరునో అప్పుడు తీసి వేయవలెను. ఈ ప్రకారముగా మూడు రోజులు చేయుచుండిన యెడల పచ్చకామెర్లవ్యాధి హరించి పోవును.

గర్భస్తంభన మంత్రము

"ఓం నమో ఆదేశ్ గురుకో గంబీర్ వీర్ పంథాన్ హార్ అటోతం సెబెగర్భహి తాణోం తణేహాచెన పూడేన పీడా కరెతో జంజీర్ బీర్ కి ఆజ్ఞాపురే గురుకీశక్తి మేరీభక్తి ఫురోమంత్ ఈశ్వరోవాచా"

విధానము

ఆదివారము రోజున తొమ్మిది మంది కన్యలచేత, తొమ్మిది నూలు కండెలు తెప్పించి తొమ్మిది దారములు పేనించి ఆదారములను గర్భిణీ స్త్రీ యొక్క కాలిమడమ నుంచి శిరస్సు వరకు కొలిచి ఆదారమును కలిపి ఒక త్రాడుగా పేని ఆ త్రాడుకు పై మంత్రమును తొమ్మిదిసార్లు చదువుచూ తొమ్మిది ముళ్ళు వేసి గండా తయారు చేయవలెను.

తరువాత ఆగండాకు గుగ్గిలము పొగవేసి గర్భవతిగా వున్న స్త్రీ యొక్క నడుముకు కట్టిన యెడల గర్భస్రావము కాకుండా రక్షింపబడి గర్భము సుఖముగా పెరుగుచుండును.

గర్భస్రావము జరగకుండా కాపాడే మంత్రము

"ఓం హ్రీం చలచలే హుం చలమ లేహుం తః తః తః స్వాహా "

విధానము

కన్యచేత పేనబడినదారమును ఈ మంత్రమును యిరవై ఒక్క సార్లు చదువుచూ యిరవై ఒక్క ముడులు వేసి గండ తయారు చేయవలెను. తరువాత ఆ గండాను గర్భిణీ స్త్రీ యొక్క నడుముకు కట్టిన యెడల పడిపోయే గర్భము ఆగిపోయి సుఖముగా పెరుగుచుండును.

గండాలు తాళ్లు తాయెత్తులు యిచ్చే అద్భుతమైన మంత్రము

"బంధ్ తో బంధ్ మాలా మురజాకీరీ కా బంధ్ కీడే కొ మకొడే కా బంధ్ నజర్ ఔర్ తిజారికాంధ్ జజాడీ ఔర్ బుఖార్ కా బంధ్ నజర్ ఔర్ గుజర్కాబంధ్ దీఠ్ ఔర్ మూఠ్ కాబంధ్ కీయే ఔర్ కరాయే కా బంధ్ భేజీ ఔర్ బిజాఘ్యేన్ బంధ్ నావత్ వర్హోథన్ కాబంధ్న్ బంధ్ తో బాంధ్ మాలా ముర్తజా అలీ కా బంధ్ రాహౌర్ బాట్ కా బంధ్ జమీన్ ఔర్ ఆస్మాన్ కా బంధ్ షుర్ ఔరుబా హర్ కాబంధ్ పవన్ ఔర్ పాణికా బంధ్ కూంచాపనిహారిన్ బంధ్ లేహా కలమ్ కాబంధ్ బంధ్ తో బంధ్ మాలా ముర్తజా అలీ కా బంధ్ "

విధానము

రోగియొక్క కాలిమడమునుంచి శిరస్సు వరకు దారమును కొలిచి ఆదారమునకు పైన పేర్కొనబడిన మంత్రమును చదువుచూ ఒక్కొక్కసారి ఒక్కొక్క ముడిచొప్పున ఏడుసార్లు మంత్రము చదివి ఏడుముళ్లు వేసిన తరువాత సాధకుడు సవాసావు మిఠాయిని తీసుకువచ్చి మురజాఅలీ పేరు చెప్పుచూ ఆ మిఠాయిని చిన్న పిల్లలకు పంచి పెట్టవలెను. తరువాత ఆ గండాకుగాని తాడుకుగాని, తాయెత్తుకుగాని సాంబ్రాణి పొగవేసి పిల్లలమెడలో కట్టవలెను. దీనివలన గ్రహబాధలు, భూత ప్రేత పిశాచబాధలు, పిల్లల నలకలు మొదలైన పన్నీ హరించి ఆరోగ్యముగా పుష్టిగా పెరుగుచుండెదరు. ఇది ఒక గొప్ప ముసల్మానీ మంత్రము.

మూలవ్యాధి నివారణ మంత్రము

"తహా తహా తహా కాన్ కపూర్ హార్ కెసిహా యహా అంల్ జాన్ నహీకో తఖూనీ బాదీ ఏకు నహిహా తాదుహోయీా తథమ్మలెమాన్ బాదశాహోకీ "

విధానము

సాధకుడు ప్రతినిత్యము మలవిసర్జనానంతరము, నీళ్ళను పై మంత్రముచేత మూడుసార్లు అభిమంత్రించి, ఆ నీళ్ళతో గుద స్థానమును కడుగుకొను చుండిన యెడల అన్నిరకములైన మూలవ్యాధులు హరించిపోవును.

అన్నము జీర్ణమయ్యే మంత్రము

"అగస్త్యం కుంభకర్ణంచ శమ్యంచంచ బడబానలం ఆహార పాచనార్థాయ స్మరేద్భీ మంచ పంచమం"

విధానము

భోజనము చేసిన తరువాత ఈ మంత్రమును చదువుచు. సాధకుడు తన చేతితో పొట్టను తడుముకొనుచుండిన యెడల అన్నము సులభముగా జీర్ణమయి సుఖంగా వుండును.

అన్నము జీర్ణమయ్యే రెండవ మంత్రము

"త్రిహాథ్ వ్రజహాథ్ భస్మకరే నథ్ పేటకా హాథ్ దుహోయ హజ తు శాహా కులాంమ్ పాండహాకీ"

విధానము

భోజనముచేసిన తరువాత సాధకుడు పై మంత్రమును పదకొండుసార్లు చదివి తన ఎడమచేతిపై పదకొండుసార్లు వూదుకొని ఆ చేత్తో కడుపుపై నిమురుకొని యెడల అన్నము అరిగిపోవును.

సకల విషహర మంత్రము

"గంగా గోరీ ఊ రానీ టాకున్ మారీ కరో విష్ పాణిగంగా బాంటే గారాభాయ్ అవారాలదు విష్ నిర్విష్ హోజాయ్ గురుకీ శక్తి మేరీ భక్తి ఫురోమంత్ ఈశ్వరోవాచా

Scanned with OKEN Scanner

విధానము

ఆదివారము రోజున ఈ మంత్రమును ఏడు సార్లు చదువుతూ రోగి శరీరముపై ఏడు సార్లు ఊదుచుండిన యెడల ఎటువంటి విషమైన హరించిపోవును.

పార్శ్వపు తలనొప్పి హరించే మంత్రము

"బిస్ మిలా ఈ చాందరీ తో అధా వల్ ఖాయ్ ఖడే మహమ్మద్ హాంకే దే ఆధానీ జాయ్"

విధానము

శుక్లపక్షములో వచ్చే మొదటి గురువారము రోజున పై మంత్రమును నూట ఎనిమిదిసార్లు జపించిన యెడల సిద్ధించును. అవసరమువచ్చినప్పుడు పై మంత్రమును మూడుసార్లు చదువుతూ రోగి శిరస్సు పై మూడుసార్లు ఊదినయెడల పార్శ్వపుతల నొప్పి హరించి పోవును.

తేలు విషనివారణ మంత్రము

"ఓం నమో మురెగాయ్ పర్వత్ జాయ్ మురెహారి ముఖో బలూర్ నలోబయికియే బహిసా ఉపదిలూ సాయకాలో కకర్ వాలో సాంప్ సర్పనీసీ వాలో హలోళీలో శిళో లరేలో ఉతారూం సహిలో మారుకలకోదరి హంకారూం శబ్ద్ సాహ పింద్ కాహ పురోమంత్రే యీశ్వరో వాచా"

విధానము

ఈ మంత్రమును ఏడుసార్లు చదువుతూ చెప్పుతో గాని చేప కొమ్మతోగాని దిగదుడిచిన యెడల తేలుకాటు విషము హరించిపోవును.

తేలు విషనివారణ రెండవ మంత్రము

"ఓం నమో ఆదేశ్ గురుకో క్యాంరే బిచ్చూతెలో కాలా గోంజీరేముఖ వాష్యాం మేకాణేహనీ హ్యా ఊం కాలయా ఉతరుజాయ్ ఉతరే తో ఉతారూం చడేతో మారూం నాతరుగురుడ్ మారు హంకారో ంకానే కోట్ సముద్రనే ఖా ఈ ఉతరే బీఛూ బతీ హనుమన్తకీ దుహాయీ శబ్ద్ సాంచా పింద్ కాంచా పురోమంత్రే ఈశ్వరోవాచా"

విధానము

ఈ మంత్రముచేత మంచినీళ్ళను ఏడుసార్లు అభిమంత్రించి భూమిపై చల్లుచుండిన యెడల తేలుకాటు విషము హరించిపోవును.

పిచ్చికుక్క విషనివారణ మంత్రము

"అకట్ కూకరా వికట్ బాన్ విష్కూ మారూ బారా బారు కోరా కరూ ఎత్తలును ఇయా గోరోఢోరో ఈశ్వరుద్యానా కుల్లా కో విష్ ఉతరు జాయ్ దీవోఈ మహాదేవ్ పార్వతీకి పురోమంత్రే ఈశ్వరోవాచా"

విధానము

కుమ్మరి ఇంటికి వెళ్ళి కుమ్మరి చక్రముపై వుండే మట్టిని తీసుకువచ్చి ఏడు గోళీలు చెయ్యవలెను. ఒక్కొక్క గోళీని పై మంత్రముచే ఏడుసార్లు అభిమంత్రించవలెను. ఇందులో మూడు గోళీలు తన దగ్గర పెట్టుకొని ఆ గోళీలను సాధకుడు ముక్కలు ముక్కలుగా చేసి అవతల పారవెయ్యవలెను. తరువాత పైన పేర్కొనబడిన మంత్రమును చదువుతూ రెండు రాగిపైసాలు, రెండు ముషిణిగింజలు కుక్క కరిచినచోట పైనవేసి కట్టుకట్టిన యెడల పిచ్చికుక్క కాటు విషము హరించిపోవును.

ఆవులు, గేదెలకాళ్ళల్లో వుండే పురుగులు హరించే మంత్రము

"మహాస్వపటవాలీ అరబగాలీ క్యాబస్ కే హాయే కీడాగయా"

విధానము

నాలుగు త్రోవలు కలిసేచోటులో వుండే ఏడు కంకర రాళ్ళు తీసుకువచ్చి, వాటిని పైన పేర్కొనబడిన మంత్రములతో మూడుసార్లు అభిమంత్రించి, పురుగులువున్న పశువుయొక్క యజమాని దగ్గరకు వెళ్ళి ఆకంకర రాళ్ళను ఆయనకిచ్చి "పురుగులు పోయాయి" అని చెప్పవలెను. తరువాత పశువుల యజమాని ఆ కంకర రాళ్ళను తన పశువు పై వేసి కొట్టి పురుగులు పోయాయి అని చెప్పవలెను. ఈ విధానమును శనివారమునాడుగాని, ఆదివారమునాడు గాని చేయవలెను. దీనివలన, ఆవులు, గేదెలు యొక్క కాళ్ళలోని పురుగులు హరించిపోవును.

యాత్రా సుఖలాభ మంత్రము

"గచ్ఛగౌతమ శ్రీఘ్రం త్వం గ్రామేషు నగరేషుచ। ఆసనం వసనం శయ్యాం తాంబూలం చైవకల్పయేత్ ।"

విధానము

యాత్రలు లేక ప్రయాణములు చేయుచున్నప్పుడు పట్టణములు లేక గ్రామములు గుండా పోతూవుండేటప్పుడు, ఏదైనా ఒక పట్టణము సమీపమునకు వెళ్ళగానే పై మంత్రమును ఏడుసార్లు చదువుతూ గరికగడ్డిని అభిమంత్రించి అందులో కొంతభాగము తనతోడివారికి (ప్రయాణములో పాల్గొనినవారికి) యిచ్చి "గౌతమఋషి యొక్క ఆహ్వానము అని చెప్పవలెను." మిగిలిన గరికగడ్డిని తన దగ్గర పెట్టుకొని, పట్టణములోనికిగాని, గ్రామములోనికిగాని వెళ్ళిన యెడల అక్కడ అన్నిరకములైన సౌకర్యములు అన్నము మంచిబిన, భోజనసౌకర్యములు మొదలైనవి తప్పకుండా లభించుచుండును.

దొంగ యొక్క పేరు తెలుసుకొనే మంత్రము

"ఓం నమో కష్టన్నసర్వ్యలవరుకరరబుస్ కోఫేలో దద్ లల్ కుంబ్ దేవీనం ప్రసాద ఆగంపావనీ హార్ బూంటే చోరు తెరే కుంబాస్ కోదేవీ తనీ ఆజ్ఞాపురే"

విధానము

దొంగతనము చేశారన్న అనుమానము ఎవరెవరిమీద వున్నదో వారిపేర్లు ఒక్కొక్క కాగితముపైన వ్రాయవలెను. ప్రతి కాగితమును పిండిలో చుట్టి గోళీగా చేయవలెను. అట్లు తయారు చేసిన గోళీలను, ప్రతి ఒక్కదానిని పైన పేర్కొనబడిన మంత్రముచేత యిరవై ఒక్కసార్లు అభిమంత్రించవలెను. అట్లు మంత్రించిన గోళీలను నీళ్ళు వున్న కుండలో వేసిన యెడల దొంగపేరు వున్న గోళీపైకి తేలును. అప్పుడు ఆ గోళీలోవున్న కాగితమును తీసి దొంగపేరు తెలుసుకొనవలెను.

దొంగనోటినుండి రక్తముపడే మంత్రము

"ఓం హ్రాం చక్రేశ్వరీ చక్రధారిణి చక్రవేగి కోట భ్రామా భ్రమీ చోర గ్రహణి స్వాహా"

విధానము

ఈ మంత్రముచేత బియ్యమును యిరవై ఒక్కసార్లు అభిమంత్రించి దొంగతనము చేశారనే అనుమానము కలిగిన వ్యక్తులచేత తినిపించిన యెడల వారిలో నిజముగా దొంగతనము చేసినవాని నోటినుంచి రక్తము పడును.

దొంగయొక్క పేరును తెలుసుకొనే మంత్రము

"ఓం ఇంద్రాగ్ని బంధ బంధ ఓం స్వాహా"

విధానము

ఆదివారమునాడుగాని, శనివారమునాడు గాని, భూర్జపత్రి పైన గాని తెల్లకాగితముపైనగాని దొంగతనము చేశారనే

Scanned with OKEN Scanner

అనుమానము కలిగినవారి పేర్లను విడివిడిగా వ్రాయవలెను. దొంగల పేర్లు వ్రాయబడియున్న చీటిలను పైన పేర్కొనబడిన మంత్రముచే నూట ఎనిమిదిసార్లు అభిమంత్రించి, అగ్నిలోపడ వేసిన యెడల నిజముగా దొంగతనము చేసినవాని పేరు వ్రాయబడివున్న చీటి కాలకుండా వుండును. ఈ నిదర్శనమువల్ల దొంగను సులభ   నమ్మును.

మంత్ర విష..

ఏ ఇంటియందైనను ప్రతిదిన..   హరి యున్నదినములకు దేవతార్చనలను, అష్టోత్తర శతనామార్చనలును సహస్రనామార్చలును, స్తోత్రములును, దీపారాధనలును, ధ్యానములును, మూలమంత్రములను వారివారి కాలవ్యవధి ననుసరించి చేయుచుండిన యెడల ఆ గృహమునందు గలుగు అరిష్టములు ; దేహారిష్టములు, గ్రహారిష్టములు కష్టములు, దుఃఖములు అకాలమృత్యువులు మొదలైనవి తొలగిపోయి కీర్తియును, ఐశ్వర్యమును, ధనధాన్యసంపదలును, దేహబలమును, ఆయురారోగ్యములను కలిగి ఇహపరముల యందు సుఖముగా నుందురు.

ఈ మంత్రములలో దేనినైనను తన శిష్యులైన పెద్దలచేతను లేక తన గురువుచేతను ఉపదేశింపుకొని అందరి సందేహములను వారిచేతనే నివర్తింపుకొని అనుష్ఠించిన యెడల మహాఫలము తప్పక కలుగును. అట్లు చేయక అనుష్ఠించిన యెడల ధ్యానమాత్ర ఫలమే సిద్ధించునని తెలియవలెను.

గణపత్యష్టోత్తర శతనామావళి

ఓం గజాననాయనమః
ఓం గణాధ్యక్షాయ నమః
ఓం విఘ్నరాజాయ నమః
ఓం వినాయకాయ నమః
ఓం ద్వైమాతురాయ నమః
ఓం ద్విముఖాయ నమః
ఓం ప్రముఖాయ నమః
ఓం సుముఖాయ నమః
ఓం కృతినే నమః
ఓం సుప్రదీప్తాయ నమః
ఓం సుఖనిధయే నమః
ఓం సురాధ్యక్షాయ నమః
ఓం సురారిఘ్నే నమః
ఓం మహాగణపతయే నమః
ఓం మాన్యాయ నమః
ఓం మహాకాలాయ నమః
ఓం మహాబలాయ నమః
ఓం హేరంబాయ నమః
ఓం లంబజఠరాయ నమః
ఓం హ్రస్వగ్రీవాయ నమః
ఓం మహోదరాయ నమః
ఓం మదోత్కటాయ నమః
ఓం మహావీరాయ నమః
ఓం మంత్రిణే నమః
ఓం మంగళసుస్వరాయ నమః
ఓం ప్రమదాయ నమః
ఓం ప్రథమాయ నమః
ఓం ప్రాజ్ఞాయ నమః
ఓం ప్రమోదాయ నమః
ఓం మోదక ప్రియాయ నమః
ఓం విఘ్నకర్త్రే నమః
ఓం విఘ్నహంత్రేనమః
ఓం విశ్వనేత్రే నమః
ఓం విరాట్పతయే నమః
ఓం శ్రీపతయే నమః
ఓం వాక్పతయే నమః
ఓం శృంగారిణే నమః
ఓం ఆశ్రితవత్సలాయ నమః
ఓం శివప్రియాయ నమః
ఓం శీఘ్రకారిణే నమః
ఓం శాశ్వతాయ నమః
ఓం బలాన్వితాయ నమః
ఓం బలోద్ధతాయ నమః
ఓం భక్త నిధయే నమః
ఓం భావగమ్యాయ నమః
ఓం భవాత్మజాయ నమః
ఓం పురాణపురుషాయ నమః
ఓం పూష్ణే నమః
ఓం పుష్కరోత్క్షిప్తవారణాయ నమః
ఓం అగ్రగణ్యాయ నమః
ఓం అగ్రపూజ్యాయ నమః
ఓం అగ్రగామినేనమః
ఓం మంత్రకృతే నమః
ఓం చామీకర ప్రభాయ నమః
ఓం సర్వస్మై నమః
ఓం సర్వోపాస్యాయ నమః
ఓం సర్వకర్త్రే నమః
ఓం సర్వసిద్ధి ప్రదాయ నమః
ఓం పంచహస్తాయ నమః
ఓం పార్వతీనందనాయనమః
ఓం కుమారగురవే నమః
ఓం అక్షోభ్యాయ నమః
ఓం కుంజరాసుర భంజనాయ నమః
ఓం కాంతిమతే నమః
ఓం ధృతిమతే నమః
ఓం కామినే నమః
ఓం కపిత్థపనసప్రియాయనమః
ఓం బ్రహ్మచారిణే నమః
ఓం బ్రహ్మరూపిణేనమః
ఓం బ్రహ్మవిద్యాదిదానభువే నమః
ఓం జిష్ణవే నమః
ఓం విష్ణు ప్రియాయనమః
ఓం భక్తజీవితాయ నమః
ఓం జితమన్మథాయ నమః
ఓం ఐశ్వర్యకారణాయ నమః
ఓం జ్యాయసే నమః
ఓం యక్షకిన్నరసేవితాయ నమః
ఓం గంగాసుతాయ నమః

Scanned with OKEN Scanner

ఓం గణాధీశాయ నమః
ఓం గంభీరనినదాయ నమః
ఓం వటవే నమః
ఓం అభీష్టవరదాయ నమః
ఓం జ్యోతిషే నమః
ఓం ఆక్రాంతపద చిత్పతయే నమః
ఓం మంగళాయ నమః
ఓం అవ్యక్తరూపాయ నమః
ఓం అప్రాకృత పరాక్రమాయ నమః
ఓం సత్యధర్మిణే నమః
ఓం సఖ్యాయ నమః
ఓం సారాయ నమః
ఓం సరసాం బునిధయే నమః
ఓం మహతే నమః
ఓం మహేశాయ నమః
ఓం విశదాంగాయ నమః
ఓం మణికింకిణీ మేఖలాయనమః
ఓం సమస్త దేవతామూర్తయే నమః
ఓం సహిష్ణవే నమః
ఓం సతతోత్థితాయ నమః
ఓం విఘాతకారిణే నమః
ఓం విశ్వదృశే నమః
ఓం విశ్వరక్షావిధానకృతే నమః
ఓం కల్యాణగురవే నమః
ఓం ఉన్మత్తవేషాయ నమః
ఓం అపరాజితాయ నమః
ఓం సమస్త
ఓం సర్వైశ్వర్య ప్రదాయనమః
ఓం ప్రభవే నమః
ఓం శ్రీ విఘ్నేశ్వరాయ నమః
గణపత్యష్టోత్తర శతనామపూజాం సమర్పయామి

శ్రీ గణపతి మహామంత్రము

అస్య శ్రీగణపతి మహా మంత్రస్య । గణకఋషిః । ఋచద్గాయత్రీ చ్ఛందః । శ్రీ మహాగణపతిర్దేవతా । గం బీజం । స్వాహాశక్తిః । గ్లాం కీలకం । శ్రీ మహాగణపతి ప్రసాదసిద్ధ్యర్థే ఇష్ట కామ్యార్థ సిద్ధ్యర్థే జపే వినియోగః ।

కరన్యాస అంగన్యాసములు

గ్లాం అంగుష్ఠాభ్యాం నమః
గ్లీం తర్జనీభ్యాం నమః
గ్లూం మధ్య మాభ్యాం నమః
గ్లైం అనామికాభ్యాం నమః
గ్లౌం కనిష్ఠి కాభ్యాం నమః
గ్లః కరతల కరపృష్ఠా భ్యాం నమః
గ్లాం హృదయాయ నమః
గ్లీం శిరసే స్వాహా
గ్లూం శిఖాయై వషట్
గ్లైం కవచాయహుం
గ్లౌం నేత్రత్రయాయ వౌషట్
గ్లః అస్త్రాయఫట్ ।
లోకత్రయేణ ఇతి దిగ్బంధః

ధ్యానము

శ్లో ॥ బీజా పూరగదేక్షు కార్ముకరుజా చక్రాబ్జపాశోత్పల
వ్రీహ్య గ్రస్వవిషాణరత్న కలశ ప్రోద్యత్క రాంభోరుహః ।
ధ్యేయో వల్లభయా సపద్మకరయా శ్లిష్టోజ్జ్వల ద్భూషయా
విశ్వోత్ప త్తివిపత్తి సంస్థితి కరోవిఘ్నేశ ఇష్టార్థదః ।

శ్రీ మహాగణాధిపతయే నమః గంధ పుష్ప ధూప దీప నైవేద్య తాంబూలా దినమస్కారాన్ సమర్పయామి విఘ్నముద్రాం ప్రదర్శ్య.

మూలమంత్రము

"ఓం శ్రీం హ్రీం క్లీం గ్లౌం గం గణపతయే వరవరద సర్వజనం మే వశమానయ స్వాహా"

ఈ మూలమంత్రమును ప్రతిదినము ౧౦౮ మార్లు జపించవలయును. మరల కరన్యాస అంగన్యాసములు దిగ్విమోకమును ధ్యానమును చేయవలెను. ఈ గణపతి మహామంత్రము నిత్యము జపించినవారికి సర్వ కార్యసిద్ధియును, విద్యాలాభమును, సభావిజయమును కలుగును.

శ్రీ సుబ్రహ్మణ్యాష్టోత్తర శతనామావళి

ఓం సుబ్రహ్మణ్యాయ నమః
ఓం ఆదిశేషాయ నమః
ఓం మహతే నమః
ఓం దర్వీకరేశ్వరాయనమః
ఓం అహ్నే నమః
ఓం పృదాకవే నమః
ఓం భుజగాయ నమః
ఓం వ్యాళాయ నమః
ఓం అనంతాయ నమః
ఓం వాసు కినే నమః
ఓం తక్షకాయ నమః
ఓం కాద్రవేయాయ నమః
ఓం ఫణామణివిభూషితాయ
ఓం తీక్ష్ణదంష్ట్రాయ నమః
ఓం శంఖపాలాయ నమః
ఓం కళింగాయ నమః
ఓం ధూతరాయ నమః
ఓం ఫణినే నమః
ఓం ద్విజిహ్వాయ నమః
ఓం దూదపదే నమః
ఓం చక్రిణే నమః
ఓం కాంత కాంతాయ నమః
ఓం భుజంగమాయ నమః
ఓం కాకోదరాయ నమః
ఓం చండకోపినే నమః
ఓం పన్న గాయ నమః
ఓం శివభూషణాయ నమః
ఓం పాతాళవాసినే నమః
ఓం శ్రీవిష్ణుపర్యంకాయనమః
ఓం బ్రహ్మనందనాయ నమః
ఓం ఆశీర్విషాయ నమః
ఓం దందశూకాయ నమః
ఓం దీర్ఘపృష్ఠాయ నమః
ఓం బిలేశయాయ నమః
ఓం కోమలాం గాయ నమః
ఓం శుభ్రవర్ణాయ నమః
ఓం విమలాయ నమః
ఓం కోటరస్థితాయ నమః
ఓం సువర్ణరయే నమః
ఓం శివాయనమః
ఓం స్వామినే నమః
ఓం మహాత్మనే నమః
ఓం అతిభీషణాయ నమః
ఓం చక్షుశ్శ్రవసే నమః
ఓం హరిశ్చంద్రసుఖవృతే నమః
ఓం నంపీడకాయ నమః
ఓం బలినే నమః
ఓం కరాళదంష్ట్రాయ నమః
ఓం వేగవతే నమః
ఓం వాయు భక్షకాయ నమః
ఓం కర్కోట కాయ నమః
ఓం కరాళాస్యాయ నమః
ఓం ఫర్మిణే నమః
ఓం వేదవిద్ప్రియాయాయ నమః
ఓం సుపుత్రదాయ నమః
ఓం సురారాధ్యాయ నమః
ఓం సహస్రఫణి మండితాయ
ఓం ఉరగేశాయ నమః (నమః
ఓం శివహారిణే నమః
ఓం శిపివిష్టవదాయ కాయనమః
ఓం అతిప్రియాయ నమః
ఓం అతిక్షుదితాయ నమః(నమః
ఓం క్షీరాన్నసతత ప్రియాయ
ఓం ధృతరాష్ట్రాయ నమః
ఓం క్షేమకారిణే నమః
ఓం పింగళాయ నమః
ఓం జిహ్వగాయ నమః
ఓం పరాయ నమః

Scanned with OKEN Scanner

ఓం వాగ్మినే నమః
ఓం వంద్యాయ నమః
ఓం వరదాయ నమః
ఓం భక్తాభీష్టసుఖ ప్రదాయ
ఓం మార్గశీర్షార్యవష్టజాయ
ఓం విశ్వభృతే నమః నమః
ఓం నిగమస్తుతాయ నమః
ఓం విష్ణు ప్రియాయ నమః
ఓం నిరుపమాయ నమః
ఓం హరయే నమః
ఓం హింసాకరాయ నమః
ఓం శుచయే నమః
ఓం కామరూపాయ నమః
ఓం లేలిహానాయ నమః
ఓం విష్ణ్వోదరబంధ
నాయ నమః
ఓం గంగోద్భవాయ నమః
ఓం శివానందదాయినే నమః
ఓం నకులశాత్రవాయ నమః
ఓం షట్కృష్ణవసుదేవాను
గామి నే నమః
ఓం వర్షవి వారణాయ నమః
ఓం భోగినే నమః
ఓం భోగ ప్రదాయ నమః
ఓం భూభృతే నమః
ఓం భయాపహాయ నమః
ఓం భవ్యరూప ధరాయ నమః

ఓం బాల బ్రహ్మ చారిణే నమః
ఓం బలాధిపాయ నమః(నమః
ఓం నిత్యాన్నదాన నిరతాయ
నమః
ఓం నిరవద్యాయ నమః
ఓం దయా నిధయే నమః
ఓం నిరంజనాయ నమః
ఓం జనాధారాయ నమః
ఓం కాళియాయ
ఓం కులిశ స్థిరాయ నమః
ఓం సరీసృపాయ నమః
ఓం సర్పరాజాయ నమః
ఓం కుండలినే నమః
ఓం భువనేశ్వరాయనమః
ఓం బ్రహ్మణ్యాయ నమః
ఓం బ్రహ్మ రథాయ నమః
ఓం భవేశ్వరాయ నమః
ఓం మహాభూషాయాయై
నమః
ఓం కాళిన్యై నమః
ఓం పరదేవతాయై నమః
ఓం చతుర్దశాంతకోణస్థాయై
నమః
ఓం దశారద్వయవాశిన్యైనమః
ఓం భగవత్యై యమః
ఓం షోడశన్యాసాయై నమః
ఓం త్రిపుర భైరవ్యై నమః

శ్రీ సుబ్రహ్మణ్య మహామంత్రము

ఈ మంత్ర ప్రారంభమునందు గణపతిని ధ్యానము చేయవలయును.

అస్య శ్రీసుబ్రహ్మణ్యేశ్వర మహామంత్రస్య । సదాశివ ఋషిః అనుష్టుప్ఛందః శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరో దేవతా । హ్రాం బీజం । హ్రీం శక్తిః హ్రూం కీలకం । శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర ప్రసాద సిద్ధ్యర్థే ఇష్ట కామ్యార్థ సిద్ధ్యర్థే సకల స్త్రీ పురుషరాజ వశీ కరణార్థేజపే వినియోగః ।

కరన్యాసము

హ్రాం అంగుష్ఠాభ్యాం నమః
హ్రీం తర్జనీభ్యాం నమః
హ్రూం మధ్యమాభ్యాం నమః
హ్రైం అనామికాభ్యాం నమః
హ్రౌం కనిష్ఠి కాభ్యాం నమః
హ్రః కరతల కరపృష్ఠాభ్యాం నమః

అంగన్యాసము

హ్రాం హృదయాయ నమః
హ్రీం శిరసే స్వాహా
హ్రూం శిఖాయై వషట్
హ్రైం కవచాయహుం
హ్రౌం నేత్రత్రయాయ వౌషట్
హ్రః అస్త్రాయఫట్
ఇతిలోకత్రయేణ దిగ్బంధః

ధ్యానము

గాంగేయం వహ్ని గర్భం శరవణజనితం జ్ఞానశక్తిం కుమారం । బ్రహ్మణ్యం స్కందదేవం గుహమమలగుణం రుద్రతేజ స్వరూపం । సేనాన్యం తారకఘ్నం గురుమచలమతిం కార్తికేయం గుణాఢ్యం । సుబ్రహ్మణ్యం మయూరధ్వజ వర సహితం దేవదేవం నమామి

పంచపూజ

శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరాయ నమః గంధం సమర్పయామి
శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరాయ నమః పుష్పం సమర్పయామి
శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరాయ నమః ధూప మాఘ్రాపయామి
శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరాయ నమః దీపం దర్శయామి
శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరాయ నమః అమృతనై వేద్యంతాంబూలాద్య నంతకోటి నమస్కారాన్ సమర్పయామి.

మూలమంత్రము

"ఓం హ్రీం సాం శరవణభవ సాం హ్రీం ఓం"

గాయత్రీ – తత్పురుషాయ విద్మహే, మహాసేనాయ ధీమహి, తన్నష్షణ్ముఖః ప్రచోదయాత్ ॥

ఈ మంత్రమును ప్రతిదిత్యము ౧౦౦౮ సార్లు, ౧౦౮ సార్లు గాని జపించవలయును. మరల కరన్యాస అంగన్యాసములును, దిగ్విమోకమును ధ్యానమును పంచపూజయును చేయవలయును. ఈ మంత్రమును జపించువారు ఆయురారోగ్య సంతాన సౌఖ్యములను ఐశ్వర్యమును సుబ్రహ్మణ్య దర్శనమును పొందుదురు.

సుబ్రహ్మణ్యయంత్రము

ఈసుబ్రహ్మణ్యం మహా మంత్ర మును దీక్షతో రోజు ౧ కి ౩ వేలు చొప్పున ముప్పది రోజులు జపించి ముప్పదియొకటవ రోజున ౧౦ వేలు జపించగా లక్షజపము పూర్తియై మంత్రసిద్ధి యగును. (ఇందుకు నియమము సాయంత్రము జపమందున్నప్పుడు చాకలిమాట వినగూడదు.) ఇట్లు చేయుట వలన సుబ్రహ్మణ్యుడు ప్రత్యక్షముగా సాక్షాత్కరించును. సమస్త క్రూర గ్రహ బాధాది దోషములు తొలగి ఇష్టార్థ సిద్ధిని పొందుదురు.

ఓం	సాం	శ	ర
వ	ణ	భ	వ
శ	అ	వ	ణ
భ	వ	సాం	ఓం

(మూల మంత్రము)
"ఓం సాంశరవణభవ"

సముదాయ మార్పు సుబ్రహ్మణ్య యంత్రము


శ	ర	వ	ణ	భ	వ
ర	వ	ణ	భ	వ	శ.
వ	ణ	భ	వ	శ	ర
ణ	భ	వ	శ	ర	శ
భ	వ	శ	ర	వ	ణ
వ	శ	ర	వ	ణ	భ

ఈ యంత్రమును బంగారు రేకునందైనను, వెండి రేకు నందైనను చెక్కించి పద్మాసనము వేసికొని తూర్పు ముఖముగా కూర్చుండి యంత్రమునకు షోడశోపచార పూజచేసి ఈ దిగువ

Scanned with OKEN Scanner

	తన్నస్త్రిపురః ప్రచోదయాత్।	

శ్రీ స్వయంవరకళా మహా యంత్రము



ప్రాయబడియున్న శ్రీ బాలసుబ్రహ్మణ్య మంత్రమును రుద్రాక్షమాలికతో ౧౦౦౦౦ జపించిన సమస్త కార్యములును నిర్విఘ్నముగా నెరవేరును.

శ్రీ బాల సుబ్రహ్మణ్య మంత్రము

"ఓం వం క్లీం సాం సౌం క్లీం వం శరవణభవ శ్రీం హ్రీం నమశ్శివాయ"

యంత్రప్రమాణములు

తామ్రరక్ష :- శ్లో ॥ ఏకాంగుళస్య విస్తీరణ మంగుళద్వయ నిర్మితమ్ । తామ్రరక్షా ప్రయోగంచ సర్వరోగ నివారణమ్ ।

స్వర్ణరక్ష :- శ్లో ॥ అంగుళద్వయ విస్తీర్ణం చతురంగుళ నిర్మితమ్, స్వర్ణరక్షా ప్రయోగంచ సర్వదేవవశీకరమ్ ।

కుమార స్వామి మహా మంత్రము

ధ్యానము

శ్లో॥ హిమాద్రి శ్వేతం ద్విభుజం భుజంగం, పరేతతంత్ర శివవిష్ణురక్షమ్ । నగేంద్రకన్యా ప్రియపుత్ర మాద్యం హృదిస్మరేఽభీష్టప్రదం కుమారం.

మూలమంత్రము

"ఓం హాం కుమారాయ నమః స్వాహా"

ప్రతి దినమును ౧౦౦౮ ని గాని, ౫౦౮ గాని గాని, ౧౦౮ ని జపము చేయవలయును.

మరల ధ్యానమును చేసి నమస్కరింపవలయును. ఈ మంత్రమును జపించిన యెడల శత్రుజయమును, తేజస్సును, బలమును, విద్యయును, ఆరోగ్యమును కలుగును.

మృత్యుంజయ మహా మంత్రము

ఈ మంత్ర ప్రారంభమునందు గణపతిని ధ్యానము చేయవలయును.

అస్య శ్రీ మృత్యుంజయ మహామంత్రస్య । జమదగ్ని ఋషిః । అనుష్టుప్ఛందః । శ్రీ మృత్యుంజయో దేవతా । మృత్యుంజయాయ రుద్రాయ బీజం । నీలకంఠాయ శంభవే అమృతేశాయ శర్వాయ శక్తిః । మహాదేవాయ తే నమః కీలకం శ్రీ మృత్యుంజయ ప్రసాద సిద్ధ్యర్థే అపమృత్యుజయార్థే జపే వినియోగః ।

కరన్యాసము

మృత్యుంజయాయ రుద్రాయ అంగుష్ఠాభ్యాం నమః
నీలకంఠాయ తర్జనీభ్యాం నమః
శంభవే మధ్యమాభ్యాం నమః
అమృతేశాయ అనామి కాభ్యాం నమః
శర్వాయ కనిష్ఠి కాభ్యాం నమః
మహాదేవాయ తేనమః కరతల కరపృష్ఠాభ్యాం నమః

అంగన్యాసము

మృత్యుంజయాయ రుద్రాయ హృదయాయ నమః
నీలకంఠాయ శిరసేస్వాహా
శంభవే శిఖాయై వషట్
అమృతేశాయ కవచాయహుం
శర్వాయ నేత్రత్రయాయ వౌషట్
మహాదేవాయ తే నమః అస్త్రాయఫట్
మృత్యుంజయాయ రుద్రాయ, నీలకంఠాయ శంభవే
అమృతేశాయ శర్వాయ, మహాదేవాయ తేనమః
ఇతిదిగ్బంధః ।

ధ్యానము

చంద్రమండలపీఠస్థం చంద్రార్ధకృత శేఖరం ।
చంద్రవర్ణం జగద్యోనిం మృత్యుంజయ ముపాస్మహే ।

మూలమంత్రము

మృత్యుంజయాయ రుద్రాయ నీలకంఠాయ శంభవే
అమృతేశాయ శర్వాయ మహాదేవాయ తే నమః

ఈ మూలమంత్రమును ప్రతిదినము ౧౦౮ సార్లు జపించవలయును. మరల కరన్యాస అంగన్యాసములును దిగ్వియోకమును ధ్యానమును చేయవలయును.

మంత్ర మహిమ

శ్లో॥ ఏవం ధ్యాత్వా జపేన్నిత్య మష్టోత్తర శతంనరః
యో నరో భక్తిసంయుక్త స్సరోగాన్ముచ్యతే ధ్రువం ।
దృష్ట్వాతు మాంత్రికం దూరాత్పలాయంతే గ్రహోదయః
జపేన చాస్య మంత్రస్య మృత్యుంజయతి నిశ్చితం ।

మృత్యువును జయించు మంత్రము

శ్లో॥ మృత్యుంజయాయ రుద్రాయ, నీలకంఠాయ శంభవే
అమృతేశాయ శర్వాయ, మహాదేవాయ తే నమః"

అను నీమహామంత్రమును ధ్యానించుచు కేవల కుంభక ప్రాణాయామమును స్థిరపఱచుకొనిన యెడల మృత్యువును అవలీలగా జయించవచ్చును.

సంతాన గోపాలకృష్ణ మంత్రము

ఈ మంత్ర ప్రారంభమునందు విష్వక్సేనుని ధ్యానము చేయవలయును.

అస్య శ్రీ సంతానగోపాలకృష్ణ మహామంత్రస్య । నారద ఋషిః । అనుష్టుప్ఛందః । శ్రీ సంతాన గోపాలకృష్ణో దేవతా క్లాంబీజం । క్లీంశక్తిః । క్లూం కీలకం । శ్రీ సంతాన గోపాల కృష్ణ ప్రీత్యర్థే సంతానార్థే జపే వినియోగః

కరన్యాసము

క్లాం దేవకీసుత అంగుష్ఠాభ్యాం నమః
క్లీం గోవింద తర్జనీభ్యాం నమః
క్లూం వాసుదేవ మధ్య మాభ్యాం నమః
క్లైం జగత్పతే అనామి కాభ్యాం నమః
క్లౌం దేహి మేతనయం కృష్ణ కనిష్ఠ కాభ్యాం నమః
క్లః త్వామహం శరణంగతః కరతల కరపృష్ఠాభ్యాం నమః

అంగన్యాసము

క్లాం దేవకీసుత హృదయాయ నమః
క్లీం గోవింద శిరసేస్వాహా
క్లూం వాసుదేవ శిఖాయై వషట్
క్లైం జగత్పతే కవచాయ హుం
క్లౌం దేహి మే తనయం కృష్ణ నేత్రత్రయా వౌషట్
క్లః త్వా మహం శరణం గతః అస్త్ర యఫట్
భూర్భువస్సువరోం ఇతి దిగ్బంధ

ధ్యానము

శ్లో ॥ వైకుంఠా దాగతం కృష్ణం రథస్థం కరుణా నిధిం
కిరీటిసారథిం పుత్ర మానయం తంజగత్పతిం
రథస్థం పుత్ర మాదాయ గురవేవైది   కాయచ

Scanned with OKEN Scanner

అర్చయింతం సుతార్ధ తం భావయా మ్యహమచ్యుతం
శంఖం చక్రం గదాం పద్మం ధారయంతం జగత్పతిం
అంకేశయానం దేవ క్యాస్సు ముఖం మందిరేశుభే
ఏవం రూపం బాల కృష్ణం భావయా మ్యచ్యు తంసదా

మూలమంత్రము

"ఓం శ్రీం హ్రీం క్లీం గ్లాం దేవకీసుత గోవింద వాసుదేవ జగత్పతే దేహి మేతనయం కృష్ణ త్వా మహం శరణ గతః శ్రీం హ్రీం క్లీం స్వాహా" అను ఈ మూలమంత్రమును ప్రతిదినము ౧౦౮ జపించవలయును. మరల కరన్యాస అంగ న్యాసములను దిగ్బంధనమును ధ్యానమును చేయవలయును.

ఇట్లు చేయుటవలన శ్రీ గోపాలకృష్ణమూర్తియను గ్రహముచే సత్సంతానమును. సర్వకార్యసిద్ధియును, శత్రుజయములు, సర్వసంపదలును, ఆయురారోగ్యములును, బలమును తేజస్సును కీర్తియును; పంచపాండవులవలె తనకును సంప్రాప్తించును.

శ్రీ వేంకటేశ్వర మహామంత్రము

(మూలమంత్రము)

"ఓం వేంకటేశాయ నమః"

అను ఈ అష్టాక్షరీ మహా మంత్రము భుక్తిముక్తి రూపమైన ఫలము నిచ్చునది. కాబట్టి సర్వమంత్రములలోను సుప్రసిద్ధమయి రహస్యమైనదిగా నున్నది.

కలిదోష నివారణ మహామంత్రము

శ్లో॥ హరే రామ హరే రామ రామ రామ హరే హరే
హరేకృష్ణ హరే కృష్ణ కృష్ణ కృష్ణ హరే హరే
కృష్ణాయ వాసుదేవాయ హరయే పరమాత్మనే
ప్రణత క్లేశ నాశాయ గోవిందాయ నమో నమః
అచ్యుతం కేశవం రామ నారాయణం
కృష్ణ దామోదరం వాసుదేవం హరిం
శ్రీధరం మాధవం గోపికావల్లభం"
జానకీ నాయకం రామచంద్రం భజే ।

అను ఈ శ్లోకములను ఈ కలియుగమునందు ఎవ్వరు ప్రతి నిత్యమును పఠించెదరో వారికి సమస్త పాపములు నశించునని శ్రీ భగవంతుడే భక్తులకొరకు అనుగ్రహించి యున్నాడు.

బలాతిబల మంత్రము

బలాతిబలయోః విరాట్పురుషఋషిః । గాయత్రీ దేవతా । గాయత్రీ ఛందః । అం బీజం । ఉం శక్తిః । మం కీలకం । క్షుత్పిపాసనే వినియోగః ।

కరన్యాస అంగన్యాసములు

క్లాం అంగుష్ఠాభ్యాం నమః
క్లీం తర్జనీభ్యాం నమః
క్లూం మధ్య మాభ్యాం నమః
క్లైం అనామి కాభ్యాం నమః
క్లౌం కనిష్ఠి కాభ్యాం నమః
క్లః కరతల కరపృష్ఠాభ్యాం నమః
క్లాం హృదయాయ నమః
క్లీం శిరసే స్వాహా
క్లూం శిఖాయై వషట్
క్లైం కవచాయహుం
క్లౌం నేత్రత్రయాయ వౌషట్
క్లః అస్త్రాయఫట్
భూర్భువ స్సు వరోమితి దిగ్బ ధః

ధ్యానము

అమృత కరతలార్ద్రౌ సర్వసంజీవ నాఢ్యా
వఘహరణ సుదక్షౌ వేదసారే మయూఖే ।
ప్రణవమయ వికారౌ భాస్కరా కార దేహౌ
సతత మనుభవేఽహం తౌ బలాతి బలేశౌ ।

మూలమంత్రము

"ఓం హ్రీం బలే మహాదేవి హ్రీం మహా బలే క్లీం చతుర్విధ పురుషార్థ సిద్ధిప్రదే తత్స వితుర్వర దాత్మికే హ్రీం వరేణ్యం భర్గోదేవస్య వరదాత్మకే అతిబలే సర్వ దయామూర్తే బలే సర్వక్షుద్భ్ర మోపనాశిని ధీమహి ధియోయో నో జాతే ప్రచుర్యా(ళ్) ప్రచోదయాత్మకే ప్రణవశిరస్కాత్మ్కే హుంఫట్ స్వాహా" ఈ బలాతి బల మంత్రమును ప్రతిదినము జపించు వారికి ఆకలి దప్పులవలన బాధలుకలుగవు శరీరము ఆరోగ్యవంతముగ నుండును.

శ్రీ బాలాత్రిపుర సుందర్యష్టోత్తర శతనామావళి

ఓం కల్యాణ్యై నమః
ఓం త్రిపురాయై నమః
ఓం బాలాయై నమః
ఓం మాయాయై నమః
ఓం త్రిపురసుందర్యై నమః
ఓం సుందర్యై నమః
ఓం సౌభాగ్యవత్యై నమః
ఓం క్లీం కార్యై నమః
ఓం సర్వమంగళాయై నమః
ఓం ఐం కార్యై నమః
ఓం సర్వజనన్యై నమః
ఓం పరాయై నమః
ఓం పంచదశాక్షర్యై నమః
ఓం త్రైలోక్య మోహనా
ధీశాయై నమః
ఓం సర్వాశాపూరవల్లభా
యై నమః
ఓం సర్వసంక్షోభిణ్యై నమః
ఓం ధీశాయై నమః (నమః
ఓం సర్వభాగ్యదాయి కాయై
ఓం సర్వార్థసాధనాధీశాయై నమః
ఓం సర్వార్థరక్షాకరాధిపాయై నమః
ఓం సర్వరోగహరాధీశాయై నమః
ఓం సర్వసిద్ధి ప్రదాయికాయై నమః
ఓం సర్వానందమయాధీశాయై
ఓం యోగినీ చక్రనాయికాయై
ఓం భక్తానురక్తాయై నమః
ఓం రక్తాంగ్యై నమః
ఓం శంకరార్ధశరీరిణ్యై నమః
ఓం పుష్పబాణేక్షుకోదండ
పాశాం కుశకరోద్యతాయై నమః
ఓం సంవిదానందలహర్యై నమః
ఓం శ్రీవిద్యా త్రిపురేశ్వర్యైనమః
ఓం సర్వ సంక్షోభిణ్యై నమః

ఓం పూర్ణాయై నమః
ఓం సమృద్ధేశ్వర్యై నమః
ఓం శివాయై నమః (త్ర్యైనమః
ఓం అనంగకుసుమారాధ్య చక్రే
ఓం భువనేశ్వర్యై నమః
ఓం గుప్తాయై నమః
ఓం గుప్తతరాయై నమః
ఓం నిత్యాయై నమః (నమః
ఓం నిత్యక్లిన్న మదద్రవాయై
ఓం మోహిన్యై నమః
ఓం పరమానందాయై నమః
ఓం కామేశ్యై నమః
ఓం కరుణాయై నమః
ఓం కలాయై నమః
ఓం పద్మావత్యై నమః
ఓం చంద్రచూడాయై నమః
ఓం పురాణాగమరూపిణ్యైనమః
ఓం ఓంకార్యై నమః
ఓం విమలాయై నమః
ఓం విద్యాయై నమః
ఓం పంచప్రణవ రూపిణ్యై నమః
ఓం భూతభూతా సమాలోలాయై
ఓం దేహా యజ్ఞ నివాసిన్యై నమః
ఓం త్రికోణమధ్య నిలయాయై నమః
ఓం షట్చక్రాధారరూపిణ్యై
ఓం నవకోణపురావాసాయై నమః
ఓం నవపద్మ నివాసిన్యై నమః
ఓం కామాక్ష్యై నమః
ఓం షోడశన్యాసాయై నమః
ఓం చతురాయై నమః
ఓం దశమాతృకాయై నమః
ఓం శ్రీ వ్యరూపాయై నమః
ఓం ఆధారశ్ర్యై నమః
ఓం బిందుస్థాన మహోదయాయై నమః

Scanned with OKEN Scanner

ఓం చతుర్భుజాయై నమః	ఓం రక్త భూషాయై నమః
ఓం అరుణాయై నమః	ఓం రక్తగంధాను లేపనాయై నమః
ఓం లక్ష్మ్యై నమః	ఓం సౌగంధికమిలద్వేణ్యై నమః
ఓం త్రిపుర భైరవ్యై నమః	ఓం మంత్రిణ్యైనమః
ఓం కింకరీభూతగీర్వాణ్యై నమః	ఓం మంత్రరూపిణ్యై నమః
ఓం మహాపిన విహారిణ్యై నమః	ఓం తత్త్వత్రయాయై నమః
ఓం ఆధారపీఠ పతికాయై నమః	ఓం తత్త్వమయ్యై నమః
ఓం స్వాధిష్ఠాన సమాశ్రయాయై నమః	ఓం సిద్ధాంత పురవాసిన్యైనమః
ఓం మణిపూరసమాసీనాయై నమః	ఓం శ్రీ మత్యై నమః
ఓం అనాహత నివాసిన్యై	ఓం మహాదేవ్యై నమః
ఓం ఆజ్ఞాపద్మసమాసీనాయై నమః	ఓం పరేశ్యై నమః
ఓం విశుద్ధిస్థలసంస్థితాయై నమః	ఓం సప్తమాతృకాయై నమః
ఓం అష్టత్రింశత్కళామూర్త్యైనమః	ఓం త్రైలోక్య రేఖావళిన్యైనమః
ఓం సుషుమ్నాద్వారమధ్యగాయై నమః	ఓం పదర్మరాగకిరీటిన్యైనమః
ఓం యోగీశ్వరమనోధ్యేయాయై నమః	ఓం విష్ణుమతాయై నమః
ఓం పరబ్రహ్మస్వరూపిణ్యైనమః	ఓం దేవమతాయై నమః
ఓం రక్తవస్త్రాయై నమః	ఓం సర్వసంపత్ప్రదాయిన్యైనమః

శ్రీ బాలా త్రిపురసుందరి మహామంత్రము

ఈ మంత్ర ప్రారంభమునందు గణపతిని ధ్యానము చేయవలయును.

అస్య శ్రీ బాలాత్రిపురసుందరీ మహామంత్రస్య । దక్షిణామూర్తి ఋషిః। అనుష్టుప్ఛందః। శ్రీ బాలా త్రిపురసుందరీ దేవతా। ఐం బీజం, క్లీం శక్తిః సౌః కీలకం, శ్రీ బాలాత్రిపురసుందరీ ప్రసాదసిద్ధ్యర్థే ఇష్ట కామ్యార్థ సిద్ధ్యర్థే సకలలోక వశీకరణార్థే జపే వినియోగః ।

కరన్యాస అంగన్యాసములు

ఐం అంగుష్ఠాభ్యాం నమః
క్లీం తర్జనీభ్యాం నమః
సౌః మధ్యమాభ్యాం నమః
సౌః అనామి కాభ్యాం నమః
క్లీం కనిష్ఠి కాభ్యాం నమః
ఐం కరతల కరపృష్ఠాభ్యాం నమః
ఐం హృదయాయ నమః
క్లీం శిరసే స్వాహా
సౌః శిఖాయై వషట్
సౌః కవచాయహుం
క్లీం నేత్రత్రయాయ వౌషట్
ఐం అస్త్రాయఫట్
ఓం భూర్భువ స్సువరో మితి దిగ్బంధః

ధ్యానము

శ్లో॥ అరు కిరణజాలై రంచితాశావకాశా, విధృత జపవటీకా పుస్తకాఽభీతిహస్తా ఇతరవరకరాఢ్యా ఫుల్లకల్హారసంస్థా, నివసతు హృదిబాలా నిత్యకల్యాణశీలా ॥

లమిత్యాదిపంచపూజ

లం పృథివ్యాత్మనే గంధం సమర్పయామి
హం ఆకాశాత్మనే పుష్పం సమర్పయామి
యం వాయ్వాత్మనే ధూపం సమర్పయామి
రం తేజస్వాత్మనే దీపం దర్శయామి
వం అమృత చంద్రాత్మనే అమృత నైవేద్యం సమర్పయామి
సం సర్వాత్మనే తాంబూలాది అనంతకోటి నమస్కారాన్ సమర్పయామి
"నమస్కరోమి" "యోనిముద్రాం ప్రదర్శ్య"

మూలమంత్రము

"ఐం క్లీ సౌః సౌః క్లీం ఐం "
ప్రతిదినము గంటంగాని గంటని గాని జపించవలెను.

బాలా గాయత్రి

ఐం వాగ్భవేశ్వరి విద్మహే క్లీం కామేశ్వరీ ధీమహి, సౌః తన్నశ్శక్తిః ప్రచోదయాత్ ।

దీనిని మూలమంత్ర జపమున పదియవ వంతు జపించవలయును పురల న్యాసమును, దిగ్విమోకమును, ధ్యానమును పంచపూజలు చేయవలయును.

సమర్పణము

శ్లో॥ గుహ్యాతిగుహ్య గోప్త్రీత్వం గృహాణాస్మత్కృతం జపం । సిద్ధిర్భవతు మే దేవి త్వత్ప్రసాదాన్మహేశ్వరి

ఈ మంత్రమును నిశ్చలభక్తితో జపించువారికి సర్వకార్య జయమును, శత్రువశీకరణమును, ఆయురారోగ్య సంపదలును కలుగును. ప్రతినిత్యమును అష్టోత్తర శతనామ పూజను గూడ చేయువారికి విశేష ఫలము కలుగును

బాలాహృదయము

పార్వత్యువాచ :

శ్లో॥ మహాదేవ నమస్తుభ్యం వియాపాక్ష నమోనమః
బాలాహృదయ మంత్రస్య ప్రయోగం వద శంకర

తా॥ పార్వతీదేవి తనభర్తయగు పరమశివుని జూచి బాలా హృదయ మంత్రముయొక్క ప్రయోగమును నాకు చెప్పుమాయని యడిగెను.

ఈశ్వర ఉవాచ :

శ్లో॥ బాలాయా హృదయం మంత్రం గుహ్యాద్గుహ్యతరం తదా
పఠ శ్రవణమాత్రేణ వాంఛితం ఫలమాప్నుయాత్ ॥

తా. ఈశ్వరుడు చెప్పుచున్నాడు :- పార్వతీ! వినుము, బాలాహృదయ మంత్రము పరమ రహస్యమైనది. ఈమంత్రమును విన్న మాత్రముచేతనే ఇష్టార్థసిద్ధిని బొందగలరు.

శ్లో॥ నధ్యానం నచహోమంచ నజపానచ తర్పణం ।
నకృదుచ్చారణాత్తస్య చింతితంచ భవేద్ధ్రువం ॥

తా॥ ఈ మంత్రమునకు ధ్యానము హోమము, జపము, తర్పణము, అభిషేకము, మంత్రదీక్ష, దిక్కు, కాలము, ఋషి, దేవత, లేకయే ఈమంత్రమును కేవలము ఒక సారి ఉచ్చరించిన వానికి తలచిన కార్యములు నెరవేరును.

శ్లో॥ బాలాయాహృదయం మంత్రం బ్రహ్మాదీనాంచ దుర్లభం
నకృచ్ఛ్రవణ మాత్రేణ వాంఛితం ఫలమాప్నుయాత్ ।

తా॥ బ్రహ్మాదులకు పొంద శక్యముగాని ఈ మహా మంత్రమును ఒక్కసారి విన్నమాత్రముచే కోరిన ఫలమును బొందుచున్నాడు.

Scanned with OKEN Scanner

శ్లో॥ సంహారవాన్ భవేత్సంగు మూఢో వాక్పతి వద్భవేత్
దరిద్రో భవతి శ్రీమాన్ మూర్ఖో భవతి పండితః
అన్మార్గో మార్గవక్తేవ కీర్తిమాన్నింద్యతో౽పివా
కవీశ్వరో౽పి వోహ్మాదిరోగనక్తో నిరోగవాన్
సత్త్వవాన్ క్షయరోగీవ కులతో నిందితో౽ పివా
విలద్భవా కలోగారి సుకృతం కీర్తికారణం
బాలాయా హృదయం మంత్రం సకృదావర్తయే త్తతః

తా॥ ఈ మంత్రమును ఒక్కసారి ఉచ్ఛరించిన మాత్రమున చేత కుంటివాడు నడచును మూఢుడు బృహస్పతి వంటివాడగును దరిద్రుడు శ్రీమంతుడగును. మూర్ఖుడు పండితుడగును. దొంగ మార్గదర్శకుడగును. నిందింపదగినవాడు కీర్తి మంతుడగును. పిచ్చివాడు కవీశ్వరుడగును. రోగి ఆరోగ్యవంతుడగును క్షయరోగి బలవంతుడగును. నిందితుడు. సత్కులమునందు బుట్టినట్లు గౌరవింపదగినవాడగును. ఈ కలియుగమున కీర్తి పుణ్యములను కలిగించు మంత్రము దీనికంటే వేరు మంత్రములేదు.

బాలహృదయ మంత్రము

"ఐం వంక్లీం సౌ శ్రీం హ్రీం హృదయే స్థిరం తిష్ఠ స్థిరం తిష్ఠ హుం ఫట్ స్వాహా।"

శ్లో॥ సంధ్యాయా మర్ఘయే ద్ధంగే బాలాయా హృదయేనవ
సంధ్యా ఫ్రులతి చైవ షాణ్మాస ద్భవతి ధ్రువం

తా॥ ఈ మంత్రము చేత జలమును మంత్రించి గోత్రాలపై ప్రోక్షించిన వక్షమున ఆరుమాసములలో గర్భము ధరించును.

శ్లో॥ బాలాయా హృదయేనైవ త్రిసప్తమభిమంత్రితం
త్రిసప్త మంత్రితాత్తో యాత్పర్యో నైర్మల్య మాప్నుయాత్

తా॥ ఈ మంత్రముచేత జలమును ౨౧ సార్లు మంత్రించి ఆజలమును త్రాగించిన యెడల గోత్రాలు గర్భము ధరించును. ప్రయోగములు, భయంకరమైన క్షయరోగములు, మొదలగు వ్యాధులు తప్పక నశించును.

శ్లో॥ నిత్య మష్టోత్తరశతం బాలాయా హృదయం మనుః
సంతిష్ఠంతపతేర్తైవ వాత్రకార్యా విచారణా।

తా॥ ఈ మంత్రమును ప్రతినిత్యము ౧౦౮ సార్లు జపించిన వాడు సిద్ధాంతసిద్ధులను పొందగలడు. ఇందుకు సందేహము లేదు.

సరస్వతీ మహామంత్రము

ధ్యానము

శ్లో॥ వాణీం పూర్ణనిశాకరోజ్జ్వలముఖీం కర్పూరకుంద ప్రభాం
చంద్రార్ధాంకిత మస్తకాం నిజకరైస్సం బిభ్రతీమాదరాత్
వీణా మక్షగుణం సుధాఢ్య కలశం విద్యాంచ తుంగ స్తనీం
దివ్యైరాభరణైర్విభూషిత తనుం హంసాధిరూఢాం భజే।

మూలమంత్రము

"ఓం హ్రీం ఐం హ్రీం ఓం సరస్వత్యై నమః

ప్రతిదినము ౧౦౦౮ గాని, ౫౦౮ గాని, ౧౦౮ గాని జపము చేయవలెను. మరల ధ్యానముచేసి నమస్కరింప వలయును.

ఇట్లు జపించిన వారికి అఖండ విద్యాబుద్ధి దార్ఢ్యములును సభా విజయమును; ఇహపర సౌఖ్యములును కలుగును

కామేశ్వరి మహామంత్రము

ధ్యానము

శ్లో॥ త్రిలోచనాం సూర్యసహస్రశోభాం
సింహాసనస్థాం ద్విభుజాం ధృతాసిం।
పీతాంబరాం విష్ణు మహేశసేవ్యాం
కామేశ్వరీం తాం హృదయే స్మరామి।

మూలమంత్రము

హ్రీం శ్రీం క్రాం క్రీం క్లీం బం జం మహాశ్యై కామేశ్వరీ బాణదేవతే స్వాహా।

ప్రతిదినమును ౧౦౦౮ గాని, ౫౦౮ గాని, ౧౦౮ గాని జపించవలయును. మరల ధ్యానము చేసి నమస్కరింప వలయును.

ఇట్లు జపము చేయువారు సకలాభీష్టములను పొంది శాశ్వతాయురారోగ్యైశ్వర్యముల ననుభవింతురు.

అన్నపూర్ణమహామంత్రము

ధ్యానము

శ్లో॥ చంద్రార్ధమౌళిం ద్విభుజాం త్రినేత్రాం హాలాక్ష మాలినతతం వహంతీం। వీణాసనస్థాం భుజగోపవీతాం తామన్నపూర్ణాం హృదయేస్మరామి।

మూలమంత్రము

ఓం హ్రీం శ్రీం క్లీం నమో భగవతి మహేశ్వరి అన్నపూర్ణే స్వాహా।

ప్రతిదినము ౧౦౦౮ గాని, ౫౦౮ గాని, ౧౦౮ గాని, జపించవలయును.

మరల ధ్యానము చేసిన నమస్కరించవలయును.

ఇట్లు చేయువారు అనవరత సంపత్సుఖములతే సంతోషింతురు.

శ్రీ త్రిపురా (శ్రీ రాజేశ్వరి) పంచదశీ మహామంత్రము

ఈమంత్ర ప్రారంభమునందు గణపతిని ధ్యానము చేయువలయును

ప్రథమవిద్యా

పంచదశాక్షరం త్రైపురం క ఏ ఈ ల హ్రీం, హసకహలహ్రీం సకలహ్రీం యోధితే ససర్వాన్కామా నవాప్నోతి సవర్వాన్భోగానవాప్నోతి సవర్వాన్లో కాన్జయతి ససర్వావాచో విజ్ఞం భయతి సగురుత్వం ప్రాప్నోతి సర్వైష్టనం ధామ భిత్వా పరబ్రహ్మ ప్రాప్నోతి య ఏవం వేద ఇత్యాద్యాం విద్యాభిధాయై.

కఏఈలహ్రీం, హసకహలహ్రీం, సకలహ్రీం, ౧
మహాత్రిపురసుందరీ మహావాహ్య॥

"క్షే రేణ స్నపితే దేవి చక్ర సేన విలేపితే
బిల్వపత్రార్చితే మాతర్దుర్గేహం శరణం గతః

ఇత్యేక యావాన్య ప్రార్థ్య మాయాంబిక్షే మంత్రేణ పూజయే దితి.

శ్రీ రాజరాజేశ్వరీ ఉపాసనాక్రమము

తా॥ సంతానము లేనివాడు మామిడిచెట్టు క్రింద కూర్చుని పై మంత్రమును స్థిరచిత్తుడై లక్ష పర్యాయములు జపముచేసిన యెడల ఆమ్రయక్షిణీ ప్రత్యక్షమై నాకఫలము నొసగును. ఆ ఫలమును భుజించినయెడల తప్పక పుత్రప్రాప్తి కలుగును.

ధాత్రీ యక్షిణీ సాధన

దత్త్రేతేయ తంత్రే । ఓం ఐం క్లీం నమః

శ్లో॥ ధాత్రీమూల సమారూఢో జపేదేకా గ్రమాన సః
అశుభక్షయ కారిణ్యా యక్షిణ్యా మంత్ర సుత్తమం

తా॥ ఉసిరిక చెట్టు క్రింద కూర్చుండి ఏకాగ్రచిత్తుడై లక్ష పర్యాయములు పై మంత్రమును జపముచేసిన యెడల అశుభక్షయ కారిణియైన ధాత్రీయక్షిణీదేవి ప్రత్యక్షమై వరము కోరుకొనుమని ఆజ్ఞాపించును అప్పుడాధాత్రియక్షిణీదేవితో "నాకు అశుభములు గలుగకుండ వుండునట్లు" వరమివ్వమని ప్రార్థింపగా ఆయక్షిణీదేవి కోరినవరము నిచ్చును.

ఉదుంబర యక్షిణీ సాధన

దత్తాత్రేయతంత్రే ।

మంత్రము । హ్రీం శ్రీం శారదా యై నమః

శ్లో॥ ఔదుంబర సమారూఢో జపేదేకాగ్రమానసః ।
లభేత్పుస్తక సంసిద్ధిం సర్వవిద్యాశ్చతుర్దశ ।

తా॥ అత్తిచెట్టు క్రింద కూర్చుని ఏకాగ్రమనస్కుడై అర్ధరాత్రి కాలమునందు విడువకుండా ప్రతినిత్యము ఐదువేల పర్యాయములు చొప్పున నలుబది దినములు జపముచేసిన యెడల ఔదుంబర యక్షిణీ ప్రత్యక్షమై సమస్తవిద్యలను వేదవేదాంగ న్యాయ మీమాంసా పురాణములనెడు చతుర్దశవిద్యలను ప్రసాదించును. పుస్తకసంసిద్ధి యగును. తేనె పాయసము నైవేద్యము చేయవలయును.

నిర్గుండీ యక్షిణీ సాధన

దత్తాత్రేయ తంత్రే ।

మంత్రం । ఓం సరస్వత్యై నమః

శ్లో॥ నిర్గుండీమూ లమారూఢో జపేదేకా గ్రమానసః ।
విద్యాప్రాప్తిర్భ వేన్నిత్యం నాన్యథా శంకరో దితం ।

తా॥ వావిలి చెట్టు క్రింద కూర్చుని స్థిరచిత్తుడై అర్ధరాత్రి కాలమందు రోజుకు ఐదువేలు చొప్పున నలుబది దినములు జపముచేసిన యెడల నిర్గుండీ యక్షిణీ ప్రత్యక్షమై సమస్త విద్యలను ప్రసాదించును. ఇందు సంశయములేదు.

అర్క యక్షిణీ సాధన

దత్తాత్రేయతంత్రే ।

మంత్రం । ఓం ఐం మహాయక్షిణ్యై సర్వకార్యసాధనం కురుకురు స్వాహా ।

శ్లో॥ అర్కమూల సమారూఢో జపేదేకాగ్రమానసః ।
యక్షిణీవి జయానామ సర్వకార్యకరీ సదా ।

తా॥ తెల్లజిల్లేడు చెట్టు మొదటకూర్చుని ఏకాగ్రచిత్తుడై అర్ధరాత్రి కాలము నందు విడవకుండా ప్రతి నిత్యము రోజు ఒక్కంటికి ఐదువేల పర్యాయములు చొప్పున నలుబది దినములు జపముచేసిన యెడల యా యక్షిణీ ప్రత్యక్షమై వరము నొసగి సర్వకార్యసిద్ధిని, జయమును ప్రసాదించును.

శ్వేత గుంజాయక్షిణీ సాధన

దత్తాత్రేయతంత్రే ।

మంత్రము । ఓం జగన్మాత్రేనమః

శ్లో॥ శ్వేతగుంజాసమారూఢో జపేదేకాగ్రమానసః ।
[illegible]

ఉచ్ఛిష్టయక్షిణీ సాధన

ప్రాకృత గ్రంథే ।

మంత్రము : ఓం జగత్ర యమాతృకే పద్మనిభే స్వాహా

అస్య విధానం : అనేనమంత్రేణ సర్వావస్థాయాం పంచ వింశతి సహస్రం ప్రతిదినం జపేత్ ప్రసన్నాభవతి అన్న వస్త్రేణ పరిపూర్ణం కరోతి.

తా। ఈ పై మంత్రమును సర్వకాల సర్వావస్థలయందును అనగా పగలును రాత్రియును, శుచి గాయున్నను, అశుచిగా యున్నను దినమంతయు ఇరవైఐదువేలు జపము చేయ వలయును. ఈ ప్రకారము నెలరోజులు జపము చేసిన యెడల ఉచ్ఛిష్టయక్షిణి ప్రసన్నమై అన్నవస్త్రాదులను పరిపూర్ణముగా ప్రసాదించును.

మహాభోగ యక్షిణీ సాధన

మంత్రము : ఓం నమోమహామాయా మహాభోగదాయినీ హాం స్వాహా ।

అస్యవిధానమ్ : పంచసహస్రం ప్రతిదినం జపేత్ । మిష్టాన్నం భుక్త్వా పంచమే మాసృతంచలేన దశాంశతో హోమః । మాసాంతే దేవీ ప్రసన్నాభవతి, వరందదాతి. సర్వస్త్రియః స్వస్త్రీవా వశ్యాభవతి రాజమాన్యో వశోభవతి నృపతిశ్చ పంచ ముద్రాః ప్రతిదినం దదాతి.

తా। ఈ మంత్రమును ప్రతిదినము ఐదువేలు జపము చేయవలయును. తరువాత భోజనముచేసి ఐదువేలుగాని తద్దశాంశముగాని హోమము చేయవలయును. ఈ ప్రకారము ఒకమాసము విడువకుండా చేసిన యెడల మాయాభోగయక్షిణి దేవి ప్రత్యక్షమై కోరినవరము ప్రసాదించును. ఇతర స్త్రీలనుగాని, స్వస్త్రీనిగాని వశ్యము చేయును. రాజవశ్యమును చేయును. ఆ రాజు ప్రతిదినము ఐదు ముద్రల ధనము ఇచ్చుచుండును.

మాతంగేశ్వరియ క్షిణీసాధన

మంత్రము : ఓం హ్రీం శ్రీం క్లీం మాతంగేశ్వర్యైనమః

అస్య విధానం : ఘృతదీపసం ముఖేలక్షం జపేత్ । తద్దశాంశతో హోమః । ప్రసన్నాభవతి స్త్రీ భావేనస్త్రీ రాజ్యంలక్ష్మీ మహాలక్ష్మ్యర్థభిష్టాతం దదాతి

తా। నేతిలో దీపము వెలిగించి, ఆ దీపమునకు ఎదురుగా కూర్చుని పై మంత్రమును ఒక లక్షజపమును, తద్దశాంశముగు పదివేలు హోమమును చేయవలయును. ఈ ప్రకారముగా చేసిన యెడల మాతంగేశ్వరీ యక్షిణీదేవి స్త్రీ భావములో ప్రత్యక్షమై భార్య ధనము రాజపట్టపుదేవి మొదలగు కోరికలు ప్రసాదించును.

చంద్రామృత యక్షిణీ సాధన

మంత్రము : ఓం గులు గులు చంద్రా మృతమయి అవజాలితం హులు హులు చంద్రదివిరేస్వాహా ।

శ్లో। గృహేవా ఽరణ్యే ఏకాన్తే లక్షమేకం జపేన్మనుం ।
పుష్పధూపాదిభి పూజాంనిత్యం కుర్యాత్ప్ర యత్నతః
పంచామృతైర్దశాం శేన హువేద్దేవీ ప్రసీదతి ।
నారాణాంసహస్రైస్తు ప్రత్యహంతో షయేద్ధ్రువః ।

తా। గృహమునందుగాని, అరణ్యమునందుగాని ఏకాన్త ప్రదేశమున కూర్చుని లక్షపర్యాయములు పై మంత్రమును జపము చేయవలయును మరియు ప్రతిదినము పుష్పముల తోడను ధూప దీప నైవేద్యాదులతోడను విశేషముగా షోడశోపచార పూజలు చేయుచుండవలయును. పిమ్మట పదివేల పర్యాయ ములు పంచామృతములతో హోమము చేయవలయును. ఈ ప్రకారము చేసిన యెడల చంద్రామృత యక్షిణి ప్రత్యక్షమై సాధకునకు వరము నొసగుచు ప్రతినిత్యము వెయ్యి దీనారములు యిచ్చి సంతోష పెట్టుచుండును.

స్వామీశ్వరి సాధన

మంత్రము : ఓం హ్రీం ఆగచ్ఛ స్వామీశ్వరీ స్వాహా ।

శ్లో। ఏకాన్తేతుశు చౌదేశే త్రిసంధ్యంత్రి సహస్రకం ।
మాసకమేకం జపేన్మంత్రం తతః పూజాం సమారభేత్
పుష్పధూపాది నైవేద్యైః ప్రదీపైర్ఘృతపూరితైః ।
రాత్రావభ్యర్థయేత్సో వ్యక్తస్థిరః సుమహాస్సుధీః ।
అర్ధరాత్రేగతే దేవీ సమాగత్య ప్రయచ్ఛతి ।
రసం రసాయనం దివ్య వస్త్రాలంకారభూషణం ।

తా। శుచిగానున్న రహస్య ప్రదేశమునందు ప్రాతః కాలమున వెయ్యి, మధ్యాహ్నమున వెయ్యి సాయంకాలమున వెయ్యి చొప్పున ప్రతినిత్యము పై మంత్రమును జపముచేయ వలయును. ఈ ప్రకారముగా మూడు కాలముల యందును విడువకుండా ఒక మాసము చేయవయును పిమ్మట ముప్పది యొకటవరోజున కూడ పగటికాలములో యథాప్రకారముగా జపముచేసి నిశీధి సమయమునందు నేతితో దీపము వెలిగించి, స్వామిశ్వరీ యక్షిణీదేవిని ఆవాహనముచేసి పుష్పధూపాదులచే యథాశక్తిగా షోడశోపచార పూజలుచేసి, నైవేద్యాదుల నొసగి పిమ్మట భయములేకుండా స్థిరచిత్తము కలవాడై జపము చేయుచున్న యెడల స్వామీశ్వరీదేవి ప్రత్యక్షమగును సాధకుని కోరిక ప్రకారము దివ్యమైన రసాయనమును, వస్త్రాలంకార భూషణముల నిచ్చిన సంతోష పరచును. ఆరసాయనముచే సర్వార్థ సిద్ధుడగును.

త్యాగయక్షిణీ సాధన

మంత్రము : ఆహో త్యాగీ మహాత్యాగీ అర్థందేహిమే విత్తం వీరసేవితం హ్రీం స్వాహా ।

వేతాళమంత్రము : ఓం ఆహో త్యాగీ మమత్యాగార్థం దేహి మేవిత్తం వితం స్వాహా ।

శ్లో। చతుర్లక్ష మిమం మంత్రం జపేత్త్యాగా ప్రసీదతి ।
దదాతిచింతితా సర్వానస్మై భోగాశ్చమంత్రిణే ।

తా। ఈ మంత్రమును ఒక రహస్య ప్రదేశమునందు కూర్చుని త్యాగాదేవిని ప్రార్థించి ప్రతినిత్యము ఫల పుష్ప ధూపదీపాదుల నర్పించుచు నైవేద్య మొసగిరాత్రి సమయమునందు నాల్గు లక్షలు జపము చేయవలయును. జపము పూర్తియైన పిమ్మట మరల త్యాగాదేవిని ప్రార్థించి ధూప, దీప నైవేద్య తాంబూలములనర్పించి యథాప్రకారముగా దీక్షతో స్వస్థచిత్తుడై జపము చేయుచున్న యెడల త్యాగాదేవి ప్రత్యక్ష మగును. అప్పుడు సాధకుడు వరమును కోరవలయును. సాధకుని కోరిక ప్రకారము ధనము నిచ్చి సంతోషపరచును.

సర్వాంగసులోచన సాధన

మంత్రము : ఓం కువలయే హిలిహిలి కురు కురు సిద్ధిం సిద్ధేశ్వరి హ్రీం స్వాహా ।

శ్లో। లక్షత్రయం జపేన్మంత్రం దశాంశం గుగ్గులుం హువేత్
లక్షామత్స్యలకంవాథ ధ్యాత్వా సర్వాంగలోచనాం,
దీనారాణాం సహస్రైస్తు ప్రత్యహంతోషయేచ్ఛృవా ।

తా॥ శుచియై న ఏకాంత ప్రదేశమున నిశీథ సమయమున స్థిరచిత్తుడై మూడులక్షలు జపమును, ముప్పదివేలు గుగ్గిలముతో హోమమును చేయవలయును. పిమ్మట ఎర్రలొద్దుగ చెట్టు చెక్కతో పీటను చేయించి దానిపైన పై మూలమంత్రమును లొద్దుగబంకతో వ్రాసి, అందు సర్వాంగసులోచనను ధ్యానము చేసి షోడశోపచార పూజను చేయవలెను. ఈ ప్రకారముగా చేయు నెడల సర్వాంగ సులోచన యక్షిణీదేవి ప్రత్యక్షమై వరమును కోరు కొనుమని ఆజ్ఞాపించును. అప్పుడు సాధకుడు ప్రతిదినమును ధనమును ప్రసాదించవలయునని కోరగా దేవి సంతోషముతో ప్రతినిత్యము వెయ్యిదీనారము లిచ్చుచు సాధకుని సంతోషపరచును.

భూత సులోచనా సాధన

మంత్రము : ఓం భూతే సులోచనే స్వాహా ॥

శ్లో॥ లక్షముత్పలశాకోత్థం హలాహ్యమంత్రమముం జపేత్ ।
లక్షైకాదశ మావర్త్య హలాహ్యమధ్యేనిశిగృహే ।
అథవామాలతీ పుష్పైర్ఘృతా భానుసహస్రకం ।
భానుభుక్తిభవేద్యావత్పూర్ణా వైసిద్ధ్యతేధ్రువం ।
సహస్రంతు జపాద్యంతే సహస్రాంతాతు భోజనం ॥

తా॥ గృహమునందు ఏకాంత ప్రదేశమున కూర్చొని ఏకాగ్రమనస్కుడై పదిలక్షలు జపమును, తద్దశాంశమైన లక్ష పర్యాయములు కలువ పుష్పములతో హోమమును చేయవలయును పిమ్మట రాత్రి సమయమందు పదకొండులక్షల జపమును, తద్దశాంశము హోమమును చేయవలయును పిమ్మట పన్రెండు వేలు జాజిపుష్పములతో హోమముచేసి పూర్ణాహుతిని చేయ వలయును. పూర్ణాహుతి చేసిన పిమ్మట రాత్రి సమయములో యథాప్రకారముగా చేయుచున్న యెడల దేవి సంతసించి సాధకునకు ప్రత్యక్షమై వెయ్యి మంది మనుష్యులకు సరిపడు పదార్థములను ధనమును సాధకునకు తెచ్చి యిచ్చుచుండును.

హంసీ సాధన

మంత్రము : హంసీ హంస హంసే హ్రీం స్వాహా ॥

శ్లో॥ ప్రవేశేనగ్న స్వాప్యూర్లక్ష సంఖ్యం జపేచ్ఛుచిః ।
పద్మపత్ర ఘృతో పేతమంతే హోమం దశాంశతః ।
ప్రయచ్ఛ హంసీత్యంజనంయేన పశ్యతి భూనిధిం ।
శుద్ధశ్చే త్తంచ గృహ్ణాతి నవిఘ్నైః పరిభూయతే ॥

తా॥ ఒకానొక రహస్య ప్రదేశమునందు సావధానచిత్తుడై స్థిరముగా కూర్చునితదేక దీక్షతో నిర్భయముగా ఒక లక్ష జపమును తద్దశాంశమైన పదివేల సార్లు తామర పుష్పములు, నెయ్యి, వీటితో హోమమును చేయవలయును. పిమ్మట మనస్సునందు దృఢముగా హంసీయక్షిణీదేవిని ప్రార్థించి మరల జపము చేయుచుండవలయును ఈ ప్రకారముగా చేసిన యెడల హంసీ యక్షిణీదేవి ప్రత్యక్షమై సాధకుని కొరకు అంజనము నొసగునుఆ అంజనముచే భూమి యందుండు నిధి నిక్షేపములు సులభముగా గనపడును ఆ అంజనమును శుచిప్రదేశమునందుంచవలయును లేనిచో ఆ అంజన ప్రభావము తొలగిపోవును.

భిక్షిణీ యక్షిణీ సాధన

మంత్రము : ఓం వం మహానాదే భిక్షిణీ హ్రాం హ్రీం స్వాహా ॥

వేఱొక మంత్రము : ఓం హ్రీం మహానందే భిక్షిణే హ్రీం హ్రాం స్వాహా ॥

శ్లో॥ త్రి పదస్థో జపే న్మంత్రం లక్ష సంఖ్యం దశాంశతః
ఘృతాక్త గుగ్గులై ర్హోమో భిక్షిణీ చింతితం సదా

తా॥ మూడు మార్గములు కలియుచోట స్థిరచిత్తుడై నిశీథ సమయమునందు ఒక లక్ష జపమును నెయ్యి, తేనె, పంచదారలను కలిపిన గుగ్గిలముతో పదివేలు హోమమును చేయవలయును పిమ్మట భిక్షిణీయక్షిణీ దేవిని పూజచేసి యథాప్రకారముగా జపము చేయుచుండవలయును. ఈప్రకారము చేసిన యెడల భిక్షిణీ యను యక్షిణీదేవి ప్రత్యక్షమై సాధకుడు కోరిన వరమును ప్రసాదించును

విశాలసాధన

మంత్రము : ఓం వం విశాలే హ్రాం హ్రీం క్లీం స్వాహా ॥

శ్లో॥ చించావృక్షతలేలక్షం మంత్రమావర్తయేచ్ఛుచిః ।
శతపుష్పోత్పలైః పుష్పైః సమ్యుతైర్హోమమాచరేత్ ।
విశాలాచతతస్తుష్టా సందివ్యం రసాయనం ।
ప్రదదాయచ్ఛతితతః సర్వసిద్ధిర్భవిష్యతి ॥

తా॥ చింతచెట్టు మొదటను కూర్చొని శుచిర్భూతుడై పైమంత్రమును లక్షజపము, నేతిలోముంచిన తామరపుష్పములతో హోమము చేయవలయును. పిమ్మట "విశాలా" యను యక్షిణీ దేవిని ధ్యానము చేసి మరలజపము చేయుచుండ వలయును. ఈ ప్రకారముగా చేసినయెడల విశాలాదేవి ప్రత్యక్షమై ఒక్క దివ్య రసాయనము నొసగును ఆ రసాయనముచే కాయసిద్ధి మున్నగు సర్వసిద్ధులు కలుగును.

జనరంజనీ సాధన

మంత్రము : ఓం క్లీం జనరంజని స్వాహా ॥

శ్లో॥ కదంబా ఽ ధో జపేన్మంత్రం లక్షద్వయంచ సాధకః ।
ఘృతాక్తగుగ్గులైర్హోమం దేవీ సర్వార్థసిద్ధిదా ॥

తా॥ నిర్జన ప్రదేశమందుగల వేపచెట్టు క్రిందకూర్చొని పై మంత్రమును రెండులక్షలు జపము చేయవలయును. పిమ్మట నెయ్యి, తేనె, పంచదారలను కలిపిన గుగ్గిలముతో ఇరువదివేలు హోమము చేయవలయును. తరువాత జనరంజనీ యక్షిణీదేవిని ధ్యానముచేసి పై మంత్రమును యథాప్రకారముగా జపము చేయుచుండవలయును. ఈప్రకారముగా చేసిన యెడల జనరంజనీ యక్షిణీదేవి ప్రత్యక్షమై సాధకుని కోరిక ప్రకారము వరమును ఇచ్చును ఆవరముచే సమస్త కోరికలు సిద్ధించు చుండును.

మదనా సాధన

మంత్రము : ఓం మదనే, మదనేదేవి, మామాలింగయ సంగం దేహి శ్రీం స్వాహా ॥

వేఱొకమంత్రము : ఓం వం మదనే, మదన విడంబనే అనంగ సంగమం దేహి దేహి క్రీం క్రీం స్వాహా ॥

శ్లో॥ లక్షసంఖ్యం జపేన్మంత్రం రాజద్వారే శుచి ర్నృణాం ।
సక్షీరమాలతీ పుష్పైః కృతేహోమేదశాంశతః ।
మదనాయక్షిణీ సిద్ధాగుటి కాంతం ప్రయచ్ఛతి ।
తయాముఖ స్థయాదృశ్యః స్యాచ్చిరం సులభం నరః ॥

తా॥ శుచిర్భూతుడై రాజద్వారమునందు కూర్చుని పై మంత్రములలో నేదైన మంత్రమును లక్షజపము చేయవలయును. పిమ్మట పాలలో జాజి పుష్పములను ముంచి పదివేలు హోమము చేయవలయును. తరువాత మదనాయను యక్షిణీ దేవిని ధ్యానముచేసి మరల యథా ప్రకారముగా జపము

Scanned with OKEN Scanner

చేయుచుండ వలయును. ఈ ప్రకారముగా చేసినయెడల "మదనా" యను యక్షిణీదేవి ప్రత్యక్షమై సాధకుని కొకసిద్ధగుటికను ప్రసాదించును. ఆ సిద్ధగుటికను "మదనా" యనుయక్షిణీదేవిని ప్రార్థించి పై మంత్రమును జపముచేయుచు నోటియందుబెట్టు కొనిన యెడల అదృశ్యుడగును. నోటిలోనుండిన గుటికను తీసిన యెడల యథాప్రకారముగా దృశ్యుడగును.

ఘంటా సాధన

మంత్రము : ఓం ఐం పురం క్షోభయ క్షోభయ భగవతి గంభీర స్వరేక్లీం స్వాహా ॥

శ్లో ॥ సఘంటాం వాదయన్మంత్రం జపేన్మంత్రాయుతద్వయం
తతఃక్షోభయతే లోకాన్ దర్శనాదేవ సాధకః ॥

తా ॥ నిర్జన ప్రదేశమందు ఏకాంతముగా కూర్చుని విశ్రామములేకుండా నొక గంటను మ్రోగించుచు ఇరువదివేలు పై మంత్రమును జపముచేయవలయును. పిమ్మట అర్ధరాత్రి సమయమందు ఘంటాయనుదేవిని ధ్యానముచేసి యథాప్రకారముగా ఘంటను మ్రోగించుచు మరల జపము చేయుచుండవలయును అంతలో "ఘంటా" యను యక్షిణీదేవి ప్రసన్నమై సాధకునకు వరమును ప్రసాదించును. ఆవరముచే సాధకుడు లోకమును దర్శించిన యెడల లోకములను క్షోభింపచేయు సామర్థ్యము గలవాడగును.

కాలకర్ణి సాధన

మంత్రము : ఓం హ్రీం క్లీం కాలకర్ణికే ఠః ఠః స్వాహా ॥

శ్లో ॥ లక్షసంఖ్యం జపేన్మంత్రం పలాశతరుజేం ధృవైః ।
మధువాజ్యైః కృతేహోమే కాలకర్ణీ ప్రసీదతి ।
సతతంతాంస్మరేన్మంత్రీ వివిధైశ్వర్య కారిణీం ॥

తా ॥ రహస్య ప్రదేశమునందు సావధానచిత్తుడై కాంతముగా కూర్చుని పై మంత్రమును లక్షపర్యాయములు పము చేయ వలయును. పిమ్మట మోదుగ సమిధలతోడను, నె, నేతులతోడను, పదివేలు హోమము చేయవలయును. రువాత అర్ధరాత్రి సమయమునందు కాలకర్ణి యను యక్షిణీదేవిని ధ్యానముచేసి యథాప్రకారముగా జపముచేయు చుండవలయును. అప్పుడు కాలకర్ణి యక్షిణీదేవి ప్రత్యక్షమై వరమును ప్రసాదించును.

ఈ ప్రకారముగా సాధకుడు కాలకర్ణీయక్షిణీ దేవి వరమును పొందిన పిమ్మట ఎప్పుడు ఏ వస్తువు కోరిన ఆ వస్తువును, ఎంత ధనము కోరిన ఆ ధనమును తెచ్చియిచ్చు చుండును. ఐతే ఈ యక్షిణీ సిద్ధియైన పిమ్మట ఏ రోజున కారోజే అప్పటి కప్పుడు కావలసిన కోరికలను కోరుచుండవలయును. కోరిన ధనాదులను నిలువ చేయు నెడల దేవికి ఆగ్రహము గలిగి మరల ఇవ్వదు.

మహేంద్రీ సాధన

మంత్రము : ఐం క్లీం ఐం ద్రి మహేంద్రి కులుకులు చులు చులు హంసః స్వాహా ॥

శ్లో ॥ శక్రచాపోదయే లక్షం నిర్గుండీ తల మధ్యగః ।
జపేన్మంత్రంత తస్తుష్టా దేవీ పాతాళ సిద్ధిదా

తా ॥ ఏకాంతప్రదేశమునందున్న వావిలిచెట్టు మొదలను ఇంద్రధనుస్సు ఉదయించుకాలమునందు ప్రారంభించి, లక్షపర్యాయములు పై మంత్రమును జపము చేయవలయును. పిమ్మట మరల ఇంద్రధనుస్సు ఉదయించు కాలములో వావిలిచెట్టు వద్దకుబోయి, మనస్సులో చక్కగా మహేంద్రీ దేవిని ధ్యానముచేసి మరల యథాప్రకారము చేసిన యెడల "మహేంద్రీ" యను యక్షిణీదేవి ప్రసన్నయై పాతాళలోకము నుండి నొక సిద్ధి ద్రవ్యమును ప్రసాదించును. ఆ సిద్ధి ద్రవ్యముచే కోరినకోరికలు నెరవేరుచుండును.

శంఖినీ సాధన

మంత్రము : ఓం శంఖధారిణి శంఖాభరణే హ్రాం హ్రీం క్లీం క్లీం శ్రీః స్వాహా ॥

వేఱొక విధమగు మంత్రము : ఓం హ్రీం శంఖధారిణి శంఖాభరణే హ్రాం హ్రీం క్లీం ఐం అం స్వాహా ॥

శ్లో ॥ మంత్రాయుతంజపేన్మంత్రం ప్రాతః సూర్యోదయేసతి
మాసమేకం జపేదేవం పూజాం కుర్యాద్ధి నేదినే ।
శుద్ధ సంతప్త పట్టేతు శుభ్రపుష్పై ప్పాయసైః ।
దశాంశం హోమయేతాజ్యైరింధనైః కరవీరజైః ।
దదాతిశంఖినీ తుష్టా నిత్యం రూప్యంచ పంచకం ।

తా ॥ ప్రతినిత్యము తెల్లవారుజామున నిద్రనుంచి లేచి స్నానాదుల నొనర్చుకొని సూర్యోదయ మగుచుండగా ప్రారంభించి పదివేలు జపము చేయవలయును. మరియు బాగుగా [illegible]ముపుతో అలకబడిన పీటయందు నొక తెల్లటి వస్త్రముపై పై మంత్రమును వ్రాసి దానిని తెల్లపుష్పములతో పూజచేసి, నెయ్యి తేనె అరటి పండ్లను పాలతో కలిపి వండిన పాయసమును నైవేద్యము పెట్టవలయును. ఈ ప్రకారముగా విడువకుండా ఒక మాసము చేయవలయును. పిమ్మట తెల్ల గన్నేరు సమిధలచే అగ్నిని ప్రజ్వలింపజేసి అందు ఆజ్యముతో ముప్పదివేలు హోమము చేయవలయును. తరువాతను సూర్యోదయ మగుచుండగా శంఖినీదేవిని ధ్యానముచేసి పైమంత్రము లలోయే మంత్రము నైనను జపము చేయుచుండవలయును. అంత "శంఖినీ" యను యక్షిణీదేవి ప్రసన్నయై వరమునిచ్చి ప్రతినిత్యము ఐదు రూపాయలను తెచ్చి యిచ్చు చుండును.

చంద్రికా సాధన

మంత్రము : ఓం హ్రీం చంద్రికే హంసః స్వాహా ॥

వేఱొక విధమైన మంత్రము : ఓం హ్రీం చంద్రికే హంసః క్లీం స్వాహా ॥

శ్లో ॥ శుక్ల పక్షే జపేత్తావద్యావత్సంద్రృశ్యతేవిధుః ।
ప్రతి పత్ పూర్వపూర్ణాంతం నవలక్షమిదం జపేత్ ।
అమృతంచంద్రికాదత్తం పీత్వాజీవ్యే ఽ మరోభవేత్

తా ॥ ఏకాంత ప్రదేశమున శుచిర్భూతుడై శుద్ధ పాడ్యమి మొదలుకొని పూర్ణిమ వరకు గల కాలములో ప్రతిదినము చంద్రోదయము మొదలుకొని చంద్రాస్తమయము వరకును చంద్రుని జూచుచు తొమ్మిది లక్షలు పైమంత్రములలో నేదైనానొక మంత్రమును జపము చేయవలయును. ఈ ప్రకారముగా చేయుటవలన చంద్రికయను యక్షిణీదేవి ప్రత్యక్షమై అమృతమును ప్రసాదించును. ఆ అమృతమును సాధకుడు "చంద్రిక" యను నీ యక్షిణీదేవిని ధ్యానముచేసి త్రాగియెడల దీర్ఘాయుర్దాయము కలుగును అమరుడగును.

శ్మశానీ సాధన

మంత్రము : ఓం హూం హ్రీం స్ఫ్రాం స్మశానవాసిని స్మశానే స్వాహా ॥

శ్లో ॥ చతుర్లక్షమిదంమంత్రం స్మశానేప్రజపేన్మునిః ।
నగ్నో ముక్తశిఖాతుష్టా పటం యచ్ఛతి యక్షిణీ ।

Scanned with OKEN Scanner

తేహోద్యత్ సరోదేవి వికరేద్యసుధాతలే ।
నిర్భయేనాను గృహ్ణేతిసవిద్భ్యః పరిభూయతే ।

తా॥ పరిశుద్ధమైన మనస్సుగలవాడై నిర్భయముగా ఏకాగ్ర చిత్తముతో స్మశానమందు దిగంబరుడుగా గూర్చుని పైమంత్రమును నాల్గు లక్షలు జపము చేయవలయును. పిమ్మట "స్మశానీ" యను యక్షిణీదేవిని ప్రార్థించి ధ్యానము చేసి మరల యధాప్రకారము జపము చేయుచుండవలయును. ఈ ప్రకారముగా చేసిన యెడల "స్మశానీ" అను యక్షిణీదేవి ప్రత్యక్షమై యొక వస్త్రమును ప్రసాదించును. ఆ వస్త్రమును సాధకుడు కప్పుకొని సంచరించిన యెడల నిర్విఘ్నముగా సమస్త కార్యములు నెరవేరుచుండును ఇందుకు సందియము లేదు.

మేఖలా సాధన

మంత్రము : ఓం క్రాం మదనమేఖలాయై నమః

వేతొక మంత్రము : ఓం హ్రాం మదనమేఖలాయై నమః స్వాహా ॥

శ్లో॥ చతుర్దశాహపర్యంతం మధుకాదః స్థలేశుభే ।
ప్రజ పేదయుతం నిత్యం సహస్రం హవనంచరేత్ ।
మధూకపుష్పై ర్మధ్వక్తైస్తల్లా స్తైశ్చ హుతాశనే ।
సంతుష్టైవం కృతేదేవీ ప్రయచ్ఛత్యం జనంశుభం ॥

తా॥ శుచిర్భూతుడై ఏకాంతముగా ఇప్పచెట్టు మొదటను కూర్చుని పదివేలు జపమును పిమ్మట ఇప్ప సమిధలతో అగ్నిని ప్రజ్వలింపచేసి పూవులతో గూడిన తేనెతో వెయ్యి పర్యాయములు హోమము చేయవలయును. ఈ ప్రకారము ప్రతిదినము విడువకుండా నొక మాసము చేయవలయును. తరువాత మేఖలా యను యక్షిణీ దేవిని ధ్యానముచేసి జపము చేయుచుండవలయును. ఈ ప్రకారము చేసిన "మేఖలా" యను యక్షిణీ సంతృప్తినొంది ప్రత్యక్షమై యొక దివ్యాం జనము నొసగును. ఆ అంజనమును సాధకుడు కండ్లకు పెట్టుకొనిన భూమిలోపలగల నిధి నిక్షేపాదులన్నియు చక్కగా గోచరమగును.

వికలా సాధన

మంత్రము : ఓం వికలే ఐం హ్రీం శ్రైం స్వాహా ॥

వేతొక మంత్రము : ఓం వికలే ఐం హ్రీం శ్రీం క్లీం స్వాహా

అన్య విధానం : నిజగృహే త్రిమాసమధ్యే లక్షంజపేత్ కరవీర పుష్పై ర్దశాంశతో హోమః । తేన సిద్ధిందదంచదదాతి ॥

తా॥ తన గృహమందు ఏకాంతముగా కూర్చుని రాత్రి సమయమందు ప్రతినిత్యము విడువకుండా మూడు మాసములలో నొక లక్ష జపము చేయవలయును. అనంతరమున ఎఱ్ఱగన్నేరు పుష్పములతో పదివేలు హోమము చేయవలయును. పిమ్మట వికలాయను యక్షిణీదేవిని ప్రార్థించి ధ్యానముచేసి పై మంత్రమును యధాప్రకారముగా జపము చేయుచుండవలెను. ఈ ప్రకారముగా చేసిన యెడల 'వికలా' యను యక్షిణీదేవి సంతోషముతో ప్రత్యక్షమై సాధకుడు కోరిన ప్రకారము ధనము యిచ్చును.

లక్ష్మీ యక్షిణీ సాధన

మంత్రము : ఓం శ్రీం హ్రీం క్లీం మహాలక్ష్మై నమః

వేతొక మంత్రము : ఓం ఐం లక్ష్మీం వం శ్రీం కమల ధారిణీ హంసః స్వాహా ॥

ఇంకొక మంత్రము : ఓం ఐం లక్ష్మీం శ్రీం కమల ధారిణీం కలహంసిం స్వాహా ।

శ్లో॥ స్వగృహే సంస్థితోరక్తైః కరవీర ప్రసూనకైః ।
పక్షమాత్ర వర్తయేన్మంత్రం హోమం కుర్యాద్దశాంశతః ।
హోమేకృతేరథేత్సిద్ధిర్లక్ష్మీనామ్నీ చయక్షిణీ ।
రసందహాయనం దివ్యం విధానంచ ప్రయచ్ఛతి ।

తా॥ తన గృహమందు ఏకాంతముగా కూర్చుని తదేక ధ్యానముతో పై మంత్రములలో నేదైన నొక మంత్రమును లక్ష పర్యాయములు జపము చేయవలయును. పిమ్మట ఎఱ్ఱగన్నేరు పువ్వులతో పదివేలు హోమము చేయవలయును. పిమ్మట లక్ష్మీ" యను యక్షిణీదేవిని ప్రార్థించి, ధ్యానము చేసి మరల యధాప్రకారముగా జపము చేయుచుండవలయును. ఈ ప్రకారముగా చేయుటచే లక్ష్మీ యను యక్షిణీ దేవి సంతోషము నొంది ప్రత్యక్షమై సాధకునకు దివ్య రసాయనమును ఆ దివ్య రసాయనమును ఉపయోగించుకొను విధానమును ప్రసాదించును.

మానినీ సాధన

మంత్రము : ఓం ఐం మానినీ హ్రీం ఏహ్యేహి సుందరీ హసహసమిహ సంగమః స్వాహా ॥

శ్లో॥ చతుష్పదేసితో లక్షం సహస్రం ప్రజపేదలు ।
ఉపాహ్యకుసుమై రక్తైర్హోమయేద్ఘృత మిశ్రితైః ।
మానినీజాయతే సిద్ధదివ్యంఖడ్గం ప్రయచ్ఛతి ।
తత్ప్రభావేనలోకేస్మి । న్నఖండం రాజ్యమాప్నుయాత్

తా॥ నాల్గువీధులు కలియుస్థానము చతుష్పద మనబడును. అట్టి చతుష్పదమందు ఏకాగ్రచిత్తుడై నిశీధి సమయమున నొక లక్ష పైమంత్రమును జపము చేయవలయును. పిమ్మట ఇరువది ఐదువేలు రక్తకమలములతో ఘృతమును కలిపి హోమము చేయవలయును. పిమ్మట తదేక ధ్యానముతో "మానినీ" యను యక్షిణీదేవిని ప్రార్థించి, ధ్యానముచేసి మరల యధాప్రకారముగా జపము చేయుచున్న యెడల "మానినీ" యను యక్షిణీదేవి ప్రత్యక్షమై సాధకునకు ఒక దివ్యఖడ్గమును ప్రసాదించును. ఆ దివ్య ఖడ్గ ప్రభావముచే లోకములను జయించి అఖండ రాజ్యమును సంపాదించవచ్చును.

శతపత్రికా సాధన

మంత్రము : ఓం హ్రాం శతపత్రికే హ్రాం హ్రీం శ్రీం స్వాహా ॥

శ్లో॥ శతపత్రవనాంతస్థో లక్షసంఖ్యం జపేన్మనుం ।
క్షీరాజ్యం హోమయేద్యస్తుర ససిద్ధింత భూనిధిం ॥

తా॥ దట్టముగా తామరపువ్వులు గల సరోవర తీరము నందు ఏకాంతముగా నిర్భయముగా కూర్చుని పైమంత్రమును లక్ష పర్యాయములు. జపమును పిమ్మటపాలు, నెయ్యి కలిపిన ద్రవ్యముతో పదివేలుహోమములు చేయవలయును అనంతర మున ఆ సరస్సులో తామరపువ్వులుండు స్థలమునకు పోయి సచ్చోట శతపత్రికా యను యక్షిణీదేవిని ప్రార్థించి, ధ్యానముచేసి పైమంత్రమును తదేక ధ్యానముతో జపము చేయుచున్న యెడల "శతపత్రికా" యను యక్షిణీదేవి ప్రత్యక్షమై యొక రససిద్ధి ఘుటికలను ప్రసాదించును. ఆ రససిద్ధి ప్రభావముచే భూమి యందు గల నిధినిక్షేపాలు గమనించవచ్చును.

సులోచన సాధన

మంత్రం : ఓం క్లాంసులోచనాదేవి స్వాహా ॥

శ్లో॥ నదీతీరేస్థితో మంత్రీలక్ష త్రయం జపేన్మనుం ।
ఘృతహోమేదశాంశేన హుతేదేవీ ప్రసీదతి ।

Scanned with OKEN Scanner

దదాతిపాదు కాయుగ్మంయదారూఢో భువస్థలం ।
మనః పవనవేగేన యాతిహాయాతి వేగవాన్

తా॥ ఒక నదీతీరమునందు ఏకాంతముగా నిర్భయముతో తదేక ధ్యానముందుండి పైమంత్రమును మూడు లక్షలుజపము చేయవలయును. ఈ ప్రకారముగా చేసిన పిమ్మట అర్ధరాత్రము నందు "సులోచన" యను యక్షిణీ దేవిని ప్రార్థించి, ధ్యానముచేసి, యథాప్రకారముగా తదేక ధ్యానముతో జపముచేయుచున్న యెడల సులోచన సంతసించి సాధకునకు పాదుకాయుగ్మము (పావుకోళ్ళ జతను) ప్రసాదించును. అనంతరమున సాధకుడు ఆ పాదుకా యుగ్మమును ధరించిన యెడల మనో వేగముతో సమానమైన గమనము చేయువాడగును.

శోభనా సాధన

మంత్రము : ఓం అశోకపల్లవా కారకరతలే శోభనేదేవి శ్రీం క్షః స్వాహా ।

శ్లో॥ రక్తమాల్యాంబరో మంత్రీ చతుర్థే దినంజపేత్ ।
తతస్సిద్ధిర్భవేద్దేవీ శోభనా భోగదాయినీ ।

తా॥ ఏకాంతప్రదేశములో, తదేకధ్యానముతో నుండి ఎఱ్ఱవస్త్రములను ధరించి, రక్తగంధమును శరీరమునకు పూసుకొని రక్తపుష్పములతో తయారుచేయబడిన మాలను ధరించి సంతోష యుక్తుడై పదునాల్గు దినములు విడువకుండా పై మంత్రమును జపముచేసిన యెడల సిద్ధియగును పిమ్మట ప్రతి దినము శోభనా యను యక్షిణీదేవిని ధ్యానముచేసి పైమంత్రమును యథాశక్తిగా జపముచేసి ప్రార్థించుచున్న యెడల ఆశోభనాదేవి సంతోషయుక్తు రాలై సాధకునకు సమస్త భోగములను ప్రసాదించుచుండును.

కపాలినీ సాధన

మంత్రము : ఓం వం కపాలిని హ్రాం హ్రీం క్లీం క్లేం క్లౌం హస సకల హ్రీం ఫట్ స్వాహా ।

శేషోకమంత్రము : ఓం హాం హ్రాం కాళీకపాలిని హ్రాం హ్రాం క్లీం క్లాం ఫట్ ।

శ్లో॥ మహావ్రతధరో నిత్యం కపాలభాండసంభాజనః ।
లక్షద్వయజపాస్యాదై కపాలం లభతేమునిః ।
ఆకాశగమనం దూరాచ్ఛ్రవణం రూపవర్తనం ।
దూరదర్శనమిత్యాది సాధకస్య ప్రజాయతే ।

తా॥ మహావ్రత ధరుడై, అనగా నిశీధిసమయము నందు స్మశానమునందు దిగంబరుడై బ్రహ్మచర్య వ్రతనియమాదులు గలవాడగుచు, ఇతరపదార్థములను భుజించకుండా స్మశానమందుండు అగ్నిచే స్మశానమందలి కపాలముతో అన్నమును వండి, ఆ అన్నమును కపాలమందు పెట్టుకొని ప్రతినిత్యము భుజించుచు పైమంత్రమును రెండు లక్షలు జపము చేయవలయును. పిమ్మట కపాలిని యక్షిణీదేవిని తదేకాగ్రచిత్తముతో ధ్యానముచేసి పై మంత్రము-యథా ప్రకారముగా జపము చేయవలయును. ఈ ప్రకారముగా చేసినయెడల కపాలినీ యక్షిణీదేవి ప్రసన్నయై సాధకుని కొకకపాలమును ప్రసాదించును ఆకపాల ప్రభావముచే ఆకాశగమనము, దూర శ్రవణము, దూరస్థ రూపదర్శనము, దూరదర్శనము మున్నగునవి సాధకునకు సంప్రాప్తమగును.

వివిధాశ్రయ యక్షిణీ సాధనోపాయము

రుద్రయామళతంత్రే ।

శ్లో॥ దేవ్యువాచ = దేవి ప్రశ్నించెను
శ్రుతంచ సాధనం సర్వం యక్షిణీనాం సుఖప్రదం ।
కస్మిన్కాలే ప్రకర్తవ్యం విధినా కేనవాప్రభో ।
అత్రాధికారిణః కేవాసమాసే నవదస్వమే ।

తా॥ ఓ పరమేశ్వరా ! ప్రభూ! సుఖప్రదములైన వివిధ యక్షిణీ దేవతల యొక్క సాధనము చెప్పబడినది. వింటిని గాన ఆ యక్షిణీ దేవతలను ఏకాలమందు యేవిధముగా చేయవలయునో, ఈ విద్యలను నుపాసించుట కెట్టివార లధికారు లగుచున్నారో చెప్పవలయునని పార్వతీదేవి ప్రశ్నించెను.

ఈశ్వర ఉవాచ = ఈశ్వరుడు చెప్పుచున్నాడు.

శ్లో॥ వసంతే సాధయేద్ధీమాన్ హవిష్యాశీ జితేంద్రియః
సదా ధ్యానపరో భూత్వాతద్దర్శన మహోత్సవః ।
రుజటోపాతకేవాపి కామరూపే విశేషతః ।
స్థానేష్వేకతమంప్రాప్య సాధయేత్సు సమాహితః ।
అనేనవిధినా సాక్షాద్భవత్యేవ ననంశయః ।
శ్రీ దేవ్యుపాస కాస్సర్వే వరంత్వైవాధికారిణః ।
అగ్నిహోత్ర విశేషేణసాధయేద్యక్షిణీః శుభాః ।
సర్వాసాంయక్షిణీనాంతు ధ్యానం కుర్యాత్స మాహితః
భగినీ మాతృపుత్రీ స్త్రీ రూపతుల్యాయ దేప్సితాః ।

తా॥ బుద్ధిమంతుడైన సాధకుడు సాధారణముగా వసంత ఋతువునందు యక్షిణీదేవతలను సాధించవలయును మరియు జితేంద్రియుడై యక్షిణీదేవతలను సాధించవలయును మరియు జితేంద్రియుడై బియ్యము నెయ్యి కలిపి మెత్తగా వండబడిన హవిస్సును భుజించు చుండవలయును. ఎప్పుడును. యక్షిణీ దేవిని దర్శించవలయునను సంతోషముతో ధ్యానము చేయుచుండవలయును. దట్టమైన అరణ్య ప్రదేశమునందుండి గాని, విశేషముగా కామరూపమును బొందిన స్థలము నందుండిగాని, సమాహితమనస్కుడై సాధించవలయును. ఈవిధముగా సాధించిన యెడల యక్షిణీదేవి తప్పక ప్రత్యక్షమగును. ఇందుసంశయ మెంత మాత్రములేదు. ఈ యక్షిణీదేవతలను సాధించుటకు దేవీసేవకులు దేవీభక్తి తత్పరులు అధికారులగు చున్నారు. తారకబ్రహ్మమునకు భృత్యులుగా యుండువారలకు మాత్రము ఈయక్షిణీదేవతలను సాధించుటకు అధికారము లేదు. మిగిలిన వారందరకు యక్షిణీలను సాధించు అధికారము గలదు. నిత్యాగ్ని హోత్రముగలవారు విశేషముగా యక్షిణీ దేవతలను సాధించు అధికారమును బొందియున్నారు. ఇందలి సర్వయక్షిణీ దేవతలను సోదరీ రూపముగా గాని, మాతృరూపముగా గాని పుత్రికారూపముగా గాని భార్యా రూపముగాగాని సాధకుడు తన ఇచ్ఛానుసారము ధ్యానించవలయును.

శ్లో॥ మాతాస్యాద్యదిసా దేవీ పుత్రవత్పాలయేన్మృదా ।
సిద్ధిద్రవ్యం మహాభాగం దదాతిహిదినేదినే ।
అతీతా నాగతాంవార్తాం సర్వం జానాతిసాధకః ।
భార్యాస్యాద్య దిసాదేవీ దదాతివిపులంధనం ।
అన్నాద్యైరుపహారైశ్చ దదాతి కామభోజనం ।
సదాస్వర్గకృతం తస్మై సాదదాతి ఫలం ప్రియే ।
యద్యద్వాంఛతి సర్వంచ దదాతి నాత్రసంశయః ।

తా॥ సాధకుడు తాను సాధనచేయుచున్న యక్షిణిని మాతృ భావముగా ధ్యానము చేసినయెడల నాదేవి సాధకుని కుమారునివలె సంతోషముతో పాలించుచుండును. మరి

Scanned with OKEN Scanner

గలమైన సిద్ధిద్రవ్యమును ప్రతిదినము తెచ్చియిచ్చు చుండును. భూతభవిష్య ద్వర్తమానన్నింటిని తెలుపుచుండును. భార్యా భావములో ధ్యానముచేసిన యెడల నాదేవి విశేషముగా ధనమును అన్నాదులతోను, ఉపహారములతోడను కూడిన కామ భోజనము ఎల్లప్పుడు స్వర్ణముద్రికలు మున్నగువానిని ఇచ్చుచుండును ఇంతియగాక ఏవస్తువును కోరిన నా వస్తువును ఇచ్చుచుండును. ఇందుకు సంశయములేదు.

శ్లో ॥ స్వసాదదాతి విత్తంచ దివ్యం వస్తుతధైవచ ।
దివ్యకన్యాంసమానీయ నాగ కన్యా దినేదినే ।
భ్రాతృవత్స్యాంయెల్లోకే నామలిస్తుమహోగతైః ॥

తా॥ సోదరీ భావములో ధ్యానముచేసిన యెడల ధనమును దివ్య వస్తువులను తెచ్చియిచ్చుచుండును. మరియు మహోగతమైన దివ్య కన్యనుగాని, దేవకన్యనుగాని ప్రతిదినము తెచ్చి యిచ్చును. సోదరునివలె పాలించుచుండును.

యక్షిణీ సాధన సూచన
(క్రోధ యక్షిణీ)

యది యక్షిణీ ప్రమయేన తిష్ఠతి తదాక్రోధ మంత్రం కృత్వా క్రోధముద్రయా ఒఒ కర్షయేత్। తథాశ్రమమాగచ్ఛతి యదినాగచ్ఛతి। యక్షిణీమూర్ధ్ని స్ఫుటతి। తద్ధణాన్మ్రి యతే మహానరకేపతతి ।

క్రోధమంత్రము : ఓం జాం.కట్ట కట్ట అముక యక్షిణీ హ్రీం యః యః హుం ఫట్ ॥

అనేక క్రోధమంత్రం సహస్రమేకం జపేత్ ॥

తా॥ సాధనప్రక్రియలో చెప్పిన సమయమునకు యక్షిణీదేవి ప్రత్యక్షముగా రాకపోయిన యెడల క్రోధముద్రలో ఆకర్షణచేసి పై క్రోధమంత్రమును వెయ్యి పర్యాయములు జపముచేసిన వెంటనే వచ్చి ప్రత్యక్షమగును.

క్రోధముద్రా లక్షణంయ :

ముష్టింకృత్వాకనిష్ఠ ద్వయంవేష్టయేత్ తర్జనీం ప్రసార్యాంకుర్యాత్। ఏషా ఒ ప్రతిహత క్రోధాంకుశముద్రాక్షణేన త్రైలోక్య మప్యాకర్షయేత్।

యక్షిణీ సాధనముద్రాదులు

సమతలహాణం కృత్వా మధ్యమాంగుళ్యౌ వివరీతే అనామికానిర్గతే బాహ్యతః సంస్థాప్యతర్జన్యధిష్ఠ కనిష్ఠా గర్భస్థితా సర్వయక్షిణానాం సమముద్రా। అనయాబద్ధ మాత్రయా సర్వయక్షిణ్య ఆగచ్ఛన్తి అస్యా ఏవముద్రాయా వామాంగుష్ఠే నావాహనమ్ ।

ఆవాహన మంత్రము

ఓం హ్రీం ఆగచ్ఛ అముక యక్షిణీ స్వాహా ॥

మంత్రము : యక్షిణీదేవి యొక్క ఆవాహనమునకు ఈ మంత్రమును పఠింపవలయును.

పునరాగమన మంత్రము

అస్యాతివముద్రాయా వామాంగుష్ఠం విసర్జయేత్।

మంత్రము : ఓం హ్రీం గచ్ఛాముక యక్షిణీ శీఘ్రం పునరాగమనాయ స్వాహా ।

తా॥ ప్రత్యక్షమైన యక్షిణీదేవి మరల వచ్చుటకు పై మంత్రమును పఠింపవలయును.

అభిముఖీకరణ మంత్రము

ముష్టిం తర్జనీం మధ్య మాంగుళిం ప్రసారయేత్। సర్వ యక్షిణ్యాధి ముఖీకరణముద్రా

మంత్రం : ఓం మహాయక్షిణీ మైధునప్రియే స్వాహా ।

తా॥ అభిముఖముగా చేసుకొనుటకు ఈ మంత్రమును పఠింపవలయును.

సాన్నిధ్య కరణ మంత్రము

ముష్టింకృత్వా ప్రసార్యా కుంచయేత్ । సర్వయక్షిణీ సాన్నిధ్యకరణముద్రా

మంత్రము : ఓం కామేశ్వరీ స్వాహా ॥

తా॥ సాన్నిధ్యము కొరకు ఈమంత్రమును పఠింప వలయును.

హృదయ మంత్రము

హస్తంపుటాకారేణ సంస్థాప్య యక్షిణీ హృదయముద్రా

మంత్రము : హ్రీం

తా : హృదయ మంత్రము

ధూపాదులను సమర్పించు మంత్రము

ముష్టిం కృత్వా తర్జనీం మధ్యమాం ప్రసారయేత్। సర్వయక్షిణీ గంధ పుష్ప ధూప దీపముద్రా

మంత్రము : ఓం సర్వమనోహారిణీస్వాహా ॥

తా॥ ఈ మంత్రములో గంధము, పుష్పము, ధూపము, దీపము సమర్పింపవలయును. ఈ ప్రకారముగా పైవిషయములను చక్కగాతెలుసుకొని పై యక్షిణీ దేవతలను సాధింప వలయును.

సూచన ॥ పై యక్షిణీవిద్యలు, కిన్నరవిద్యలు, కాత్యాయినీలు, సుందరీలు, అప్సరసలు మున్నగు మహావిద్యలను ఉపదేశము నొంది ఉపాసించుచు సాధించువారు శాంతి, వశ్యము, మోహన, ఆకర్షణ, ఉచ్చాటన, విద్వేషణ, స్తంభన, మారణాది అష్టకర్మల స్వరూపములను, వాని అధిదైవాదులను, కాలములను లక్షణములను, నిబంధనములను, వ్రతములను, సిద్ధాసిద్ధ లక్షణములను చక్కగా తెలుసుకొని యోగ్యమైన పద్ధతి ననుస రించుచు నాయానవిద్యాకల్పములో చెప్పబడినప్రకారము సాధించిన సులభముగా సిద్ధించును. లేనియెడల నీ యక్షిణ్యాదులు సిద్ధించుట దుర్లభము.

చేటక ప్రభావములు
నానా సిద్ధిచేట సాధన

ప్రాకృత గ్రంథే :

మంత్రము : ఓం నమోభూత నాథాయనమః మమ సర్వ సిద్ధిందేహి దేహి శ్రీం క్లీం స్వాహా ॥

అన్యవిధానం : అశ్వత్థవృక్షస్యాధః ఉపవిశ్య పంచలక్షం జపేత్ । తద్దశాంశంపలాశసమిధ్భిః శుద్ధఘృతం జుహుయాత్ దశకాహాలిద్యష్టప్తి పూర్వక మన్నందేయం । తతోనియూప చేటకః ప్రసన్నో భూత్వా ప్రార్థితం దదాతి । ఖర్జూర పనస నారికేళ ద్రాక్షాఫలాన్యనేకాని దదాతి ।

తా॥ సాధకుడు శుచిర్భూతుడై వ్రత నియమాదుల గలవాడగుచు ఒక అశ్వత్థవృక్షము క్రింద కూర్చుండి నియమముగా ఐదులక్షలు జపము చేయవలయును. తద్దశాంశమైన యాభైవేల పర్యాయములు మోదుగ సమిధలతో అగ్నిని ప్రజ్వలింపజేసి

Scanned with OKEN Scanner

అందు పరిశుద్ధమైన ఘృతముతో హోమము చేయవలయును. అనంతరమున పదిమంది కాపాలికులకు తృప్తిగా భోజనము పెట్టవలయును. అప్పుడు విరూపచేటక ప్రసన్నమై ప్రార్థిత వస్తువును ఇచ్చును. ఖర్జూర; చణక, నారికేళ, ద్రాక్షాఫలాదులను తెచ్చియిచ్చును.

లింగ చేట సాధన

శిహార్నవ చంద్రికాయాం :

మంత్రము : ఓం నమోలింగోద్భవ రుద్ర దేహి మే వాహాంసిద్ధిం విత్తానాం పార్వతీపతే హ్రాం హ్రీం హ్రూం హ్రైం హ్రౌం హ్రః ॥

అన్యవిధానం :

శ్లో ॥ లింగమూర్ధ్ని కరం దత్వా వామం. లక్షం జపేన్మనుం
వాక్సిద్ధిం మంత్రిణోలింగే చేటకస్తు ప్రయచ్ఛతి ।

తా ॥ ఒక శివాలయమునకుబోయి అచ్చట సాధకుడు తన యెడమచేతిని శివలింగముయొక్క శిరస్సు మీద పెట్టి పైమంత్రమును లక్షపర్యాయములు జపము చేయవలయును. అంత లింగ చేటక ప్రసన్నమై సాధకునకు వాక్సిద్ధి గలుగ జేయునట్లు వరమును ప్రసాదించును.

మణి భద్ర చేటక సాధన

సాక్షాత్సంగంధే :

మంత్రము : ఓం నమోమాణి భద్రాయనమః పూర్ణాయ నమో మహాయక్ష సేనాధిపతయే మోటమోట ధరాయస్వాహా

చేటక మంత్రము : శిహార్నవ చంద్రికాయాం

ఓం మాణిభద్రాయ నమోనమః పూర్ణభద్రాయ నమోనమః మహాయక్ష సేనాధి పతయే మోట మోట ధరాయస్వాహా

ఇంకొక విధముగు మంత్రము : ఓం నమో మాణిభద్రాయ నమః పూర్ణభద్రాయ నమః పూర్ణభద్రాయ నమో మహాయక్షాయ సేనాధిపతయే మోట మోట ధరాయ స్వాహా ॥

అన్యవిధానం :

శ్లో ॥ మంత్రోయ మష్టసాహస్రం జాప్యం సప్తదినావధి ।
ప్రత్యహం మణిభద్రాఖ్యః ప్రాయచ్ఛదే కరూప్యకం ।

తా ॥ ఈ పైమంత్రములలో ఏమంత్రమునైనను సాధకుడు దినమునకు వెయ్యి పర్యాయములు చొప్పున వరుసగా ఏడు దినములు చేయవలయును. అప్పుడు మాణిభద్రయను చేటక ప్రసన్నమగును. ప్రతిదినము యొకరూప్యము నిచ్చు చుండును.

భూతేశ్వరచేటక సాధన

భూతడామరతంత్రే :

మంత్రము : ఓం హ్రాయః లః భూతేశ్వరః ఆగచ్ఛ గచ్ఛ స్వాహా ॥

అన్య విధానం ॥ ఏకలింగే గత్వాఖాతౌ ఏకాకీరక్త మత్స్య మాంసబలిం దద్యాత్ మహామాంసగుగ్గులు లవణేనసహధూపాదేయః అష్టసహస్రం జపేత్ । ప్రథమదివసే స్వప్నం పశ్యతి ద్వితీయ దినేస్వయమేవ పశ్యతి । తృతీయదివసే శీఘ్రమాగచ్ఛతి । పురస్తిష్ఠతి ఏవమాహకింను మయా కర్తవ్యం । సాధకే నవక్తవ్యం కింకరో భవేతి నిత్యాను బద్ధో భవతి స్వర్గం గత్వా అక్షయానిధనాని ఆనీయదదాతి । అతీతానాగత వర్తమానందదాతి । వస్త్రాలం కార కామిక భోజనం చదదాతి । ద్వివర్ష సహస్రంజీవయతి.

తా ॥ ఒకే ఒక శివలింగము యున్న చోటకు వెళ్ళి రాత్రి కాలమునందు ఒంటరిగానుండి, నచ్చట భూతేశ్వర చేటకు నకుయధావిధిగా పూజనుచేసి, రక్తము, మత్స్యములు, మాంసము బలిని వ్వవలయును. పిమ్మట మహామాంసము, గుగ్గిలము, లవణముతో కలిపి ధూపము వేయవలయును. పిమ్మట ఎనిమిదివేల పర్యాయములు జపము చేయవలయును. ఇట్లు చేసినయెడల మొదటిదినమునందు స్వప్నములో భూతేశ్వర చేటకుని చూడగలుగును. తరువాత పై ప్రకారమే రెండవ దినమందు పూజబలి, జపాదులు చేసిన యెడల భూతేశ్వర చేటకుని స్వయముగా చూడగల్గును. అనంతరమున మూడవ దినమందు కూడ యధాప్రకారముగా పూజ, బలి. జపాదులు చేయవలయును. అప్పుడు శీఘ్రముగా భూతేశ్వర చేటకుడు వచ్చును. ఎదురుగా నుండును. పిమ్మట ఆ భూతేశ్వర చేటక సాధకునితో "కిం మయా కర్తవ్యం" అని ప్రశ్నించును. అందుకు సాధకుడు "కికంకరో భవ" అని సమాధానము చెప్పవలయును. అంత ఆభూతేశ్వర చేటక అనుబద్ధుడై అంగీకరించును. పిమ్మట సాధకుడు కోరిన దానిని తెచ్చి యిచ్చును. స్వర్గమునకుబోయి అక్షయ ధనములు గూడ తెచ్చియిచ్చును. భూతభవిష్యద్వర్తమానములను తెలుపును. వస్త్రాలం కారములను, కోరినభోజన పదార్థములను తెచ్చియిచ్చును. రెండువేల సంవత్సరములు జీవింపజేయును.

కర్ణ పిశాచినీ సాధన

అథమంత్రోత్పత్తి :

శ్లో ॥ కర్ణేతే గుణ లోహితోరక గతో ఒ సంతశ్చా సదా
తీతా నాగతశబ్ద యుక్త భువనే శ్రీ వహ్ని జాయాన్వితా
తారాద్యోమనురేక లక్షజపితో వ్యాసేనసంసేవితా ।
సుశ్లేత్యంభవే ఒ చిరేణ వియతం పైశాచినిర్వ్యక్తితః ।
మంత్రోయథా - ఓం కర్ణపిశాచి వదాతీతా నాగతం హ్రీం స్వాహా ।

ఈ మంత్రమును వ్యాసమహాముని అనుష్ఠానముచేసి త్రికాలజ్ఞుడై యున్నాడు.

అన్య విధానము : అర్ధరాత్రే స్వహృదయే దేవింధ్యాత్వా మండలం రక్త చ దనేన లిఖిత్వా రక్తచందన బంధూక జపా పుష్పాది నానాపూజా ద్రవ్యాణి 'ఓం అమృతంకురుకురు స్వాహా 'ఇతి మంత్రేణ సంప్రోక్ష్య యంత్రో పరి ఇష్టదేవతాం సంపూజ్య ఓం కర్ణపిశాచి దగ్ధమీనబలిం గృహ్ణ మమ సిద్ధిం కురు కురు స్వాహా ఇతి మంత్రేణ దగ్ధమీనబలించ దత్వార్ధరాత్రే మంత్రం జపేత్ । పూర్వాహ్ణేకించిజ్జపిత్వా మధ్యాహ్నైక భుక్తిని రామిషం భుక్త్వా రాత్రావపి తత్సంఖ్యం జపేత్ అన్యత్ కించిన్నభో క్తవ్యం తాంబూలాదికంవినాజపదశాంశేన తర్పణం కుర్యాత్ । తర్పణ మంత్రః - ఓం కర్ణ పిశాచీం తర్పయామి స్వాహా అస్యపురశ్చరణం లక్షజపః । దశాంశేనహోమః । హోమసమాప్తే పునర్దశాంశ తర్పణం కృత్వావరం ప్రార్థయేత్ । సిద్ధిలక్షణం గగ నేహుంకారాది శ్రవణ దీర్ఘాగ్నిశిఖారూపానల దర్శనాత్. సిద్ధిర్భవిష్యతీతి జ్ఞాత్వా తథావిధమాచరేత్ ।

తా ॥ సాధకుడు ఒంటరిగా అర్ధరాత్రియందు ఏకాగ్రచిత్తుడై కర్ణపి శాచినీ దేవిని తనహృదయమందు.

శ్లో ॥ కృష్ణాం రక్తవిలోచనాం త్రినయనాం ఖర్వాం చలంబోదరీం
బంధూకారుణ జిహ్వికాం వరవరాభీతికరాముస్మితాం ।

ధూమ్రమార్చిర్జటిలా కపాలినిలసత్పాణిద్వయాంచండికాం
సర్వజ్ఞాం శవహృత్ కృతాధి వసతీం పైశాచినీం తాంనమః

ఈ ప్రకారముగా ధ్యానముచేసి, రక్తచందనముతో వాక మండలమును నిర్మించి, రక్తచందనము, మలకిన పువ్వులు దాసానిపువ్వులు మున్నగు పూజాద్రవ్యములను "ఓం అమృతం కురుకురు స్వాహా" అను మంత్రముచే సంప్రోక్షించి, మంత్రమునందు కర్ణపిశాచినిని చక్కగా పూజించి "ఓం కర్ణపిశాచి దగ్ధమీనబలిం గృహ్ణ గృహ్ణ మమసిద్ధిం కురుకురు స్వాహా" అనుమంత్రముతో యెండుచేపలను యిచ్చి అర్ధరాత్రమందు పై మంత్రమును జపము చేయవలయును. తరువాత ప్రాతఃకాలమునందు కొంచెముగా జపముచేసి మధ్యాహ్నమునందు మాంసాదులచే భుజించకుండా ఒకే పదార్థము భుజింపవలయును. రాత్రియందు జపసంఖ్య ప్రకారము జపము చేయవలయును. మధ్యాహ్న కాలమందు మాత్రము ఒకే పదార్థము భుజించవలయును గాని యితరములైన వానినియే కొంచెమును భుజింపరాదు. తాంబూలాదులను వర్జించవలయును జపదశాంశము ప్రతిదినము "ఓం కర్ణపిశాచి నీం తర్పయామిస్వాహా" అని తర్పణము చేయవలయును. ఈ మంత్రమునకు లక్ష పురశ్చరణము అనగా లక్షజపము, పదివేలు హోమము, వెయ్యి తర్పణము, నూరు మార్జనము పదిమందికి భూతతృప్తి. పురశ్చరణ నియమములను పాటించుచు చేయ వలయును తరువాత వరమును కోర వలయును. అప్పుడు కర్ణపిశాచి ప్రసన్నమై వరము నొసగును. ఎల్లప్పుడు భూత భవిష్యద్వర్తమానములను ప్రబోధించును.

వేఱొక మంత్రము

ఓం వం హ్రీం వం క్లీం గ్లాం ఓం నమః కర్ణాగ్నౌ కర్ణపిశాచికాదేవి అతీతానాగత వర్తమాన వార్తాంకథయ మమ కర్ణే కథయ కథయ తథ్యం ముద్రావార్తాం కథయ కథయ ఆగచ్ఛాగచ్ఛ సత్యం సత్యం వద వద వాగ్దేవి స్వాహా ॥

అస్యవిధానం : మూలం రక్తచందనేన లిఖిత్వా పంచామృతేన స్నపయిత్వా లక్షంజ పేత్ । దశాంశతో హోమః । మంత్రసిద్ధోభవతి । వార్తాంకథయతి ।

తా ॥ మూలమును రక్త చందనమ్ముతో వాక శీకుపై వ్రాసి పంచామృతముచే స్నానముచేయించి పైప్రకారముగా పూజచేసి లక్షజపమును, పదివేలు హోమమును చేసిన మంత్రసిద్ధి యగును. వార్తలను చెప్పును.

ఇంకొక మంత్రము

ఓం నమః కర్ణపిశాచిని మమకర్ణే ప్రవిశ్య అతీతా నాగత వర్తమానం సత్యం సత్యం కథయమే స్వాహా ॥

అస్య విధానం ॥ లక్ష జపాత్సిద్ధిః । పునః అష్టమపట్టాపరి అష్టోత్తర శతవారం మంత్రం లిఖిత్వా ప్రత్యేకంచ పూజయిత్వాతం మంత్రం శిరో ఒధో ధృత్వా శయనం కార్యం । స్వప్నేవదతి సత్యమేవ ।యది సాధకః లక్ష త్రయం జపేత్త దాసాప్రత్యక్షాభవతి భూతభవిష్యద్వర్త మానవార్తాః ఉ ద సర్వాః కర్ణే కథయతి ।

తా ॥ పైకర్ణపిశాచినీదేవి మంత్రమును పైన వ్రాసిన విధానమునమనరించి లక్షపురశ్చరణ జపము చేసిన మంత్ర సిద్ధియగును. తరువాత మామిడిపట్టయందు 108 పర్యాయములు మంత్రమును వ్రాసి ప్రత్యేకముగా పూజచేసి ఆ మంత్రమును తలక్రింద పెట్టుకొని నిద్రపోవలయును. స్వప్న మందు వార్తను చెప్పును. ఐతే సాధకుడు ఈ మంత్రమును మూడు లక్షలు జపాదులతో పురశ్చరణచేసిన యెడల ప్రత్యక్షమగును. భూత భవిష్యద్వర్తమాన వార్తలన్నింటిని చెవిలో చెప్పును.

వేఱొక విధమగు మంత్రము

ఓం నమః కర్ణపిశాచినీ అమోఘ సత్యవాదిని మమకర్ణే అవతరావతరాతీతా నాగత వర్తమానాని దర్శయ దర్శయమమ భవిష్యం కథయ కథయ హ్రీం కర్ణపిశాచిని స్వాహా ।

విధానము : మూడులక్షలు జపముచేసిన సిద్ధించును విధానాదులన్నియు పై మంత్రమునకు వలెనే చేయవలయును.

కర్ణ దుర్గ చేటకీ సాధన

మంత్రము : ఓం వం హ్రీం శ్రీం దుం హుం ఫట్ కనక వజ్రవైడూర్యముక్తాలంకార భూషణే ఏహ్యేహి ఆగచ్ఛాగచ్ఛ మమకర్ణే ప్రవిశ్య। భూతభవిష్యద్వర్తమాన కాలజ్ఞాన దూరదృష్టి దూరశ్రవణం బ్రూహిబ్రూహి అగ్నిస్తంభనం శత్రుముఖస్తంభనం శత్రుగతి స్తంభనం శత్రుమతి స్తంభనం. పరేషాం శత్రుకార్య గతిం మతిం సర్వ శత్రూణాం వాక్స్తం భణ స్తంభనం కురుకురు శత్రుకార్య హానికరి మమ కార్యసిద్ధి కరిశత్రూణా ముద్యోగ విధ్వంసకరి సిరసామండిని హాటక ధారిణి, నగరీపురీ పట్టణ స్థాపనమ్మోహిని అపార్యసాధిని ఓం శ్రీం హ్రీం వం ఓం దేవి హన హన హుంఫట్ స్వాహా ।

అస్యవిధానము ॥ ఇమం మంత్ర మయుతంజపేత్ సిద్ధిః సర్వం కర్ణేవదతి శత్రూన్ నాశయతి సర్వకార్యాణి సిద్ధ్యంతి

తా॥ ఈ మంత్రమును పదివేలు జపము చేయవలయును. అంతట సిద్ధియగును. సర్వము చెవిలో చెప్పును. శత్రువులను నశింపజేయును సర్వకార్యములు సిద్ధించును.

అప్సరసల ప్రభావము

'అప్సరసలనగా అప్సుతే ప్రాప్యతే పుణ్యకృద్భిరిత్యప్సరసః పుణ్యము చేసిన వారిచే పొందబడువారని యర్థము:

ఈ అప్సరసలు (1) శశిదేవి (2) తిలోత్తమ (3) కాంచనమాల (4) కుండలహారిణి (5) రత్నమాల (6) రంభ (7) ఊర్వశి (8) శ్రీ భూష యను పేర్లతో ఏనమండుగురు గలరు. ఈ అప్సరసలు

శ్లో ॥ విద్యాధరో ఒ ప్సరోయక్షరక్షో గంధర్వకిన్నరాః ।
పిశాచోగుహ్య కస్సిద్ధో భూతో ఒ మీదేవయోనయః ।

అని చెప్పయుండుటచే దేవయోనులగుట కేవలము దైవాంశము గల కామోపభోగలాలస విలాసినులుగా మున్నారు. కనుక నీ అప్సరసలలో దేవినైనను సాధకుడు శ్రద్ధతో జపాదులను చేసి ఆహ్వానించి ప్రత్యక్షము జేసుకొని దానిని భోగించినయెడల నాయప్సర తృప్తిపొంది సంతోషముగా ప్రేమభావముతో సాధకుని సంరక్షించుకొనును. సాధకుడు కోరిన ప్రకారము సుఖభోగ ఐశ్వర్యాదులనిచ్చును ఎల్లప్పుడు సాధకుని కాపాడు కొను చుండును. మరియు దీర్ఘాయుష్మంతునిగా గూడ చేయును.

శశిదేవీ సాధన

భూతడామరతంత్రే ।

మంత్రము । ఓం శ్రీం శశిదేవ్యా గచ్ఛాగచ్ఛ స్వాహా ।

Scanned with OKEN Scanner

అస్య విధానం । పర్వత శిఖరమారుహ్య లక్షం జపేత్ సిద్ధోభవతి । పౌర్ణమాస్యాం యథావిభవతః । పూజాంకృత్వా । ఘృతదీపం ప్రజ్వాల్య సకలరాత్రం జపేత్ । ప్రభాతే నియత మాగచ్ఛతి । స్వయం దేవ్యై ఆగతాయై చందనార్ఘ్యోదేయః నాహాజాపతే । సాధకే నైవం వక్తవ్యం మమభార్యాభవేతి । సిద్ధిద్రవ్యం రసరసాయనం దదాతి వర్షసహస్రం జీవయతి ।

తా । సాధకుడు పర్వత శిఖరమునకు పోయి అచ్చట కూర్చుండి నియమముగా ఒక లక్ష పర్యాయములు పైమూల మంత్రమును జపము చేయవలయును. అప్పుడు మంత్రసిద్ధి యగును. పిమ్మట పౌర్ణమి రోజున యథావిభవముతో శశిదేవిని పూజించి నేతితో దీపమును వెలిగించి నారాత్రి అంతయు జపము చేయవలయును. అంత నాశశిదేవి ప్రభాత సమయమునకు వచ్చి ప్రత్యక్షమగును. అప్పుడు సాధకుడు శశిదేవికి చందనాదులతో అర్ఘ్యము నియ్యవలయును. అప్పుడాదేవి మాట్లాడును. అంత సాధకుడు దేవితో "మమ భార్యా భవ" అని చెప్పవలయును. అందులకు శశిదేవి సంతసించి రసరసాయనమును ఇచ్చును ఆ రసరసాయనముచే సాధకుడు వెయ్యి సంవత్సరములు జీవించును.

తిలోత్తమ సాధన

భూతడామర తంత్రే ।

మంత్రము । ఓం శ్రీం తిలోత్తమే ఆగచ్ఛ ఆగచ్ఛ స్వాహా

అస్య విధానము । క్షీరాహారేణాయుతం జపేత్. దినాని సప్తదినసే సప్తమే ఉదారపూజాం కృత్వా శుక్లాష్టమ్యాం పర్వతమూర్ధ్ని ఉత్పాయితః సకలరా త్రికాలం ప్రజపేత్ । ప్రభాతే నియతమాగచ్ఛతి । ఈషద్ధసితరాగేణ పురతః తిష్ఠతి । ఆలింగన చుంబనంచ తయాసహ కర్తవ్యం తూష్ణీం భావేన కామయేత్ ఏవం సిద్ధాభవతి । యమిచ్ఛతి కామంతం దదాతి పృష్ఠ మారోప్య స్వర్గ మపి గమయతి రాజ్యం దదాతి ।

తా । సాధకుడు ఇతరములైన ఆహారములను భుజించకుండా కేవలము పాలను త్రాగుచు యేడుదినములు విడువకుండా దినము ఒక్కింటికి పదివేల పర్యాయములు చొప్పున పై మంత్రమును జపము చేయవలయును. ఆఖరు దినముగు యేడవ దినమున సంపూర్ణముగా తిలోత్తమకును పూజచేసి పిమ్మట శుక్ల పక్షమునందలి అష్టమితిథి రోజునసాయంకాలము పర్వత శిఖరమునకు పోయి అచ్చట నారాత్రియంతయు జపము చేయవలయును. ఈ ప్రకారముగా చేసిన యెడల ప్రభాత సమయమునకు "తిలోత్తమ" సాధకుని వద్దకువచ్చి, కొంచముగా నవ్వుచు అనురాగముతో సాధకుని యెదురుగా కూర్చుండును. అంత సాధకుడు ఆలింగ నము, చుంబనమును ఆమెతో గూడాచేయ వలయును. మరియు మాట్లాడకుండా కామించవలయును. ఈ ప్రకారముగా సిద్ధియగును సాధకుడు దేనిని కోరిన యెడల దానిని తెచ్చియిచ్చును మరియు సాధకుని వీపుపై కూర్చుండ బెట్టుకొని స్వర్గమునకు కూడ తీసుకొని పోవును. మరియు రాజ్యమును గూడ ప్రసాదించును.

కాంచన మాలా సాధన

భూతడామరతంత్రే ।

మంత్రము । ఓం శ్రీం కాంచనమాలే ఆగచ్ఛ ఆగచ్ఛ స్వాహా

అస్య విధానం । నదీ సంగమం గత్వా అష్ట సహస్రం జపేత్ । దినాని సప్తసప్తమే దివసే ఉదారపూజాం కృత్వా । గుగ్గులు ధూపం దత్వా । సకలాం రాత్రిం జపేత్ । ప్రభాతేని యత మాగచ్ఛతి సాచ సర్వాశాం పూరయతి ।

తా । సాధకుడు నదీ సంగమ ప్రదేశమునకు పోయి దినము ఒక్కింటికి ఎనిమిదివేలు చొప్పున యేడుదినములు పై కాంచన మాలయను అప్సరామంత్రమును జపము చేయ వలయును. ఆఖరుదినమగు యేడవరోజున ఉదారముగా పూజచేసి గుగ్గిలము ధూపమువేసి యథాప్రకారముగా నా రాత్రియంతయు జపము చేయవలయును. అంతట కాంచనమాల ప్రభాత సమయమునకువచ్చి ప్రత్యక్ష మగును. అప్పుడు సాధకుడు కుసుమోదకముతో అర్ఘ్యము నిచ్చిన యెడల కాంచనమాల ప్రీతినొంది సాధకునికి భార్యగానుండి సాధకుని ఆశయము లన్నింటిని తీర్చుచుండును.

కుండల హారిణీ సాధన

భూతడామరత త్రే ।

మంత్రము । ఓం హ్రీం శ్రీం కుండలహారిణి ఆగచ్ఛ ఆగచ్ఛ స్వాహా ।

అస్య విధానం । నతిథిర్నచ నక్షత్రంనోపవాసోవిధిర్నతు పర్వతమూర్ధ్ని గత్వా అయుతం జపేన్మ సమితం । తతో ఒర్ధరాత్రే నియత మాగచ్ఛతి । అర్ఘ్యోదేయః । భార్యాభవతి దినా లక్షం ప్రతిదినం దదాతి । పృష్ఠ మారోప్య సర్వతో భ్రామయతి రసరసాయనం సిద్ధద్రవ్యంచ దదాతి ।

తా । ఈ కుండలహారిణీయను అప్సరసను సాధించుటకు తిథి నియమము నక్షత్ర నియమము ఉపవాస నిబంధనము మున్నగునవి లేవు. సాధకుడు తనకిష్టమైన కాలములో నొక పర్వత శిఖరమునకు పోయి అచ్చట పదివేల పర్యాయములు జపము చేయవలయును. ఈ ప్రకారముగా ఒక మాసమువరకు జపము చేసి జపాంత్య దినము నందు ధూపము వేసి ఆ రాత్రియంతయు జపము చేయుచున్న యెడల ప్రభాత సమయమునకు కుండల హారిణి వచ్చి ప్రత్యక్షమగును. అప్పుడు సాధకుడు అర్ఘ్యము నియ్యవలయును. అంత నా కుండలహారిణి ప్రేమతో సాధకుని దగ్గరకు వచ్చి సాధకునికి భార్యగా నుండి ప్రతిదినమును లక్షసువర్ణము ద్రికలనుతెచ్చి యిచ్చుచుండును మరియు సాధకుని వృష్టమునందెక్కించుకొని యెచ్చటకు పోవలయునన్న నచ్చటకు తీసుకొనిపోవును మరియు రస రసాయనమును సిద్ధద్రవ్యమును కూడ తెచ్చియిచ్చును.

రత్నమాలా సాధన

భూతడార తంత్రే ।

మంత్రము । ఓం హ్రాం రత్నమాలే ఆగచ్ఛ ఆగచ్ఛ స్వాహా

అస్య విధానం । దేవతాయతనం గత్వా అష్ట సహస్రం జపే న్మాసమేకం తతో మాసాన్తే పౌర్ణమాస్యాం పూజాంకృత్వా పునర్జపేత్ । తావజ్జ పేద్యావదర్ధరాత్రే మహానూపురశబ్దే నాగచ్ఛతి అగతాయై పుష్పా ననందద్యాత్ । స్వాగతం దేవ్యా ఇతి వక్తవ్యం స్వామినికి మాజ్ఞాపయసి తదా సాధకేన వక్తవ్యం మమభార్యా భవేతి । భార్యా కర్మకరోత్యేవం భోజ్యం యచ్ఛతి కామికం । పాలిత వర్ష సహస్రాణి రత్నమాలా మనోరమా

తా । సాధకుడు ఒక దేవాలయమునకు వెళ్ళి పైరత్నమాలా మంత్రమును ఎనిమిదివేల పర్యాయములు జపము చేయవలయును. అట్లు నెల దినములు వరుసగా చేయవలయును.

Scanned with OKEN Scanner

మాసాంతమైన పిమ్మట పౌర్ణమి తిథియందు రత్నమాలను యథావిధముగా పూజించితిరుగ జపము చేయవలయును ఇట్లు జపము చేయుచుండగా అర్ధరాత్రియగు. సరికి పెద్ద గజ్జలధ్వనితో వచ్చి సాధకునికి ప్రత్యక్షమగును. అంత సాధకుడు రత్నమాలకు పుష్పాసన మివ్వవలెయును. పిమ్మట "స్వాగతం ఏదేవ్యా"అని చెప్పవలెను. "స్వామిన్‌కిమాజ్ఞాపయసి" అని మరల ప్రశ్నించును అప్పుడు సాధకుడా రత్నమాలతో "మమ భార్యాభవ" అని చెప్పవలయును. ఇట్లొనర్చిన యెడల రత్నమాల సాధకునికి భార్యవలె నన్ని పనులను జేయుచు వాంఛిత భోజనములను ద్రవ్యములను నిచ్చును ఈ ప్రకారముగా సాధకుని వెయ్యి సంవత్సరము పాలించును.

రంభా సాధన

భూతడామరత న్త్రే ।

మంత్రము । ఓం సః రంభే ఆగచ్ఛ గచ్ఛ స్వాహా ।

అస్య విధానం । ప్రతి పదమారభ్య పూజాంకృత్వా చందనేన మండలం కృత్వా । గుగ్గులు ధూపందత్వా ఽష్టసహస్రం జపే త్రి సంధ్యం । తతః పౌర్ణమాస్యాం మహతీం పూజాం కృత్వా। సకలాంరాత్రిం జపేత్। ప్రభాతే శీఘ్రమాగచ్ఛతి ఆగత్య సాభార్యాభవతి యదేష్టం కామితవ్యా । దశవర్ష సహస్రాణిజీవతి సర్వాశాంపూరయతి। మృతోరాజకులే జాయతే।

తా। పాడ్యమి రోజున రంభా వ్రతమును ప్రారంభించ వలయును. సాధకుడు రంభాదేవిని పూజచేసి చందనముతో నొక మండలమును చేసి గుగ్గిలముతో ధూపము యిచ్చి మూడు సంధ్యల యందు ఎనిమిదివేలు జపము చేయవలయును.

ఈ ప్రకారముగా పాడ్యమి మొదలు పౌర్ణమివరకు ప్రతి దినము పూజించుచు, మండల మొనర్చి ధూపము యిచ్చి సంధ్యాత్రయ కాలముల యందును జపము చేయవలయును: అనంతరమున పౌర్ణమితిథియందు యథా విధముగా మహతీ పూజనుచేసి ఆ రాత్రియంతయు జపము చేయవలయును. అంత ప్రభాత సమయమునకు రంభాదేవి వచ్చి ప్రసన్న మగును అప్పుడామెకు అర్ఘ్యాసనాదులనిచ్చి "మమ భార్యాభవ" అని చెప్ప వలయును. పిమ్మట నామెను యథేష్టముగా కామించవలయును. అంత నారంభ సంతసము నొంది సాధకుని వాంఛలన్నిటిని తీర్చుచు పదివేల సహస్రములు జీవింపచేసి పాలించుచుండును. అనంతరము రంభ సహాయమున రాజకులమున రారాజుగా జన్మించును.

ఊర్వశీ సాధన

భూత డామరతంత్రే ।

మంత్రము । ఓం శ్రీం ఊర్వశీ ఆగచ్ఛ గచ్ఛ స్వాహా ।

అస్య విధానం । ప్రతి పదమారభ్య పూజాం కృత్వా । చందనేనమండలం కృత్వా గుగ్గులు ధూపం దత్వా। అష్ట సహస్రం జపేత్రి సంధ్యం । తతః పౌర్ణమాస్యాం మహతీ పూజాం కృత్వా । సకలాం రాత్రిం జపేత్ । ప్రభాతే శీ ఘ్రమాగచ్ఛతి కుసుమాస నందద్యాత్ స్వాగతమితి వక్తవ్యం। భో భో సాధక కిమాజ్ఞాపయసి, తదా సాధకేన వక్తవ్యం, మమ భార్యా భవేతి. రసరసాయసిద్ధి ద్రవ్యాణిదదాతి, పర స్త్రీ యాదిగమనంన కర్తవ్యం పంచవర్ష సహస్రాణి జీవతి ।

తా । పాడ్యమి రోజున ప్రారంభించి, ముందుగా ఊర్వశిని పూజించి, చందనముతో నొక మండలము నిర్మించి, గుగ్గిలం ధూపమువేసిన పిమ్మట నచ్చట కూర్చుండి మూడు సంధ్యా కాలములయందును ఎనిమిదివేల జపము చేయవలయును ఈ ప్రకారముగా పౌర్ణమి వఱకు ప్రతినిత్యము జపము చేయవలయును. తరువాత పూర్ణిమ రోజున సాధకుడు యథావిధముగా మహతీ పూజనుచేసి ఆ రాత్రి యంతయు జపము చేయవలయును అంత ఆ ఊర్వశి ప్రభాత సమయమునకు శీఘ్రముగావచ్చి ప్రత్యక్షమగును అపుడామెకు కుసుమాసనమును, అర్ఘ్యమునుయిచ్చి 'స్వాగతం' అని సాధకుడు చెప్పవలయును అందుకా ఊర్వశి "భో భో సాధక కిమాజ్ఞాప యసి?" అని ప్రశ్నించును. అపుడు సాధకుడు "మమ భార్యా భవ" అని చెప్పవలయును. అనంతరమున నామెను యథేష్టముగా కామించవలయును. అంతనామె తృప్తి నొంది సంతోషముతో సాధకునకు సతి భావముతో రస రసాయన సిద్ధి ద్రవ్యములను, వాంఛిత పదార్థములను యిచ్చుచు ఐదువేల సంవత్సరములు జీవింపజేసి పాలించు కొనుచుండును. ఈ ఊర్వశీ సాధనము చేయువాడు పరస్త్రీ గమనము చేయ కూడదు ఊర్వశీ సాధనచేయువాడు భార్యను కూడా విడువవలెను. లేని యెడల సాధకుడు ఊర్వశీ ఆగ్రహమునంద మరణము నొందునని కొన్ని తంత్రములలో గలదు.

శ్రీ భూషాసాధన

భూత డామరతంత్రే ;

మంత్రము । ఓం హా శ్రీం హా శ్రీ భూషా ఆగచ్ఛ గచ్ఛ స్వాహా ।

అస్య విధానం । కుంకుమేన భూర్జపత్రే శ్రీ భూషణి ప్రతి మాంలిఖ్య రాత్రౌ వేకాకీభవిః ప్రతి దినమష్ట సహస్రం జపే న్మాసమేకం యావత్ । మాసాంతే ఉదారపూజాం కృత్వా । తావజ్జపేత్ యావదర్ధరాత్రం నియతమాగచ్ఛతి ఆగతా సాశ్రమం కామితవ్యా । తుష్టాభవతి । సువర్ణము క్తాదీనిదదాతి దినేదినే కామిక భోజనం దదాతి రసరసాయనందదాతి

తా । కుంకుమపువ్వుతో భూర్జపత్రమందు శ్రీ భూషిణి ప్రతిమను వ్రాసి, రాత్రి కాలముల యొంటరిగా పవిత్రుడై ప్రతిదినము ఆ ప్రతిమకు పూజచేసి ఎనిమిదివేల చొప్పునవొక మాసము జపము చేయవలయును. అనంతరమున యథా విధవముగా ఉదారపూజనుచేసి మరల జపము చేయ వలయును. అంతనా శ్రీ భూషిణి అర్ధరాత్రి సమయమునకు సాధకునివద్దకు శీఘ్రముగా వచ్చును. ఆమెవచ్చిన వెంటనే ఆమెను కామించ వలయును అంతనామె తృప్తి నొంది సాధకునకు సువర్ణము, ముత్యములు మున్నగువానిని ఇచ్చును. మరియు ప్రతి దినము కామిక భోజనము తెచ్చియిచ్చును. ఇంతియేగాక రసరసాయన మును గూడ తెచ్చి యిచ్చి సాధకుని భర్తవలె జూచు కొనుచు కాపాడుచుండును.

అప్సరసాం సాధనోపాయము

తత్రాదౌ ఆవాహనాది ముద్రాది ప్రదర్శ్యతే । ద్విముష్టి సంయుక్తౌ । ఉభౌహస్తౌ కమలా వర్తయోగేన మధ్యమాం గుళ్యౌ సూచితా అష్టస్వర ఆవాహనముద్రా ।

ఉభాభ్యాంమష్టికరాభ్యాం సర్వాస్సరోపశంకరీ సాన్నిధ్యే అగ్ని ముఖముద్రా సర్వత్ర కామ సాధనీ

Scanned with OKEN Scanner

ఉభాభ్యాం హస్తాభ్యాం కమలావర్తయోగేన సర్వాప్సరో మోహినీ అనయా ముద్రయా బద్ధమాత్రయా దాసీభవతి.

మంత్రము : తత్థనాత్పర్యాప్సరస ఆగచ్ఛాగచ్ఛ హాం యః యః

తా ॥ ఈ మంత్రముతో సర్వాప్సరసలను ఆవాహనము చేయవలయును.

మంత్రము : ఓం సర్వసిద్ధి భోగేశ్వర స్వాహా ॥

తా ॥ ఈ మంత్రముతో సర్వాప్సరసలను స్వాభిముఖీకరణ మొనర్చుకొనవలయును. ఏకారణము చేతనైనను అప్సరసవిద్య సకాలములో సిద్ధించనియెడల నపుడు సాధకుడు కోపముతో క్రోధముద్రను ప్రదర్శించి క్రోధమంత్రమును జపించవలెను.

క్రోధమంత్రము : ఓం హ్రీం ఆకట్టః కట్టః హ్రాం నః ఫట్ ॥

ఏతజ్జ పమాత్రేణశిరః స్ఫుటతి । శతఖండంచి శీర్యతి తదా గచ్ఛతి ॥

తా ॥ ఈ క్రోధమంత్రమును జపము చేసిన యెడల వెంటనే సాధకుని దగ్గరకు వచ్చును.

మంత్రము : ఓం సంబంధ సంబంధనమా వేష్టయేత్ అనేన మంత్రేణ వేష్టయేత్ ॥

తా ॥ ఈ మంత్రముతో వేష్టన చేయవలయును.

మంత్రము : ఓం వంచం వశమానయ హాం ఫట్ ॥

తా : ఈ మంత్రముతో సర్వాప్సరసలు వశ్యమగుదురు.

సూచన : సాధకుడీ రహస్య విషయములను గుర్తించు కొనుచు అప్సర విద్యలను కల్పములో చెప్పబడిన ప్రకారము సాధించవలయును.

కాత్యాయనీ ప్రభావము సుభగాకాత్యాయనీ సాధన

భూత డామరతంత్రే :

మంత్రము : ఓం సురతప్రియే దివ్యలోచనే కామేశ్వరి జగన్మోహనే సుభగే కాంచనమాలా విభూషణనూపురశబ్దే నా విఆవిష్పూరయ సాధకం ప్రియం స్వాహా ॥

అస్యవిధానం : రాత్రౌ రాజగృహే గత్వా ఉష్ట సహస్రం జపేత్ । కరవీర కాష్ఠైరగ్నిం ప్రజ్వాల్య మాంతిపుష్పై దధి మధుఘృతా త్రైర్పష్ట శతం జుహుయాత్ । తదాపంచదినాం తరే మహాభూతేశ్వరీ భూతరాజ్ఞీ మహాకాత్యాయనీ పంచశత పరివారేణ మహానూపురశబ్దే నాగచ్ఛతి । ఆగతాయై కుసుమే నార్ఘ్యం దత్వా వక్తవ్యం మాతా భగినీ భార్యావాభవేతి । యదిమాతా భవతిన చిత్తం దూషితవ్యం దివ్య కామకళభోజనందదాతి సువర్ణాలంకారం వారదాతి । యదిభగినీ భవతి తదా రాజ్యం దదాతి యోజనశతాదపి స్త్రియ మానీయ దదాతి । యది భార్యాభవతి తదాదివ్య స్త్రీ సంభోగం దదాతి । సర్వాః పరిపూరయతి । శతవర్ష సహస్రాణి జీవతి మృతో రాజకులే జాయతే ।

తా ॥ సాధకుడు నిశీధ సమయమునందు రాజగృహమునకు వెళ్ళి అచ్చట ఎనిమిదివేలు జపముచేయవలెను. తరువాత ఎర్రగన్నేరు కాష్ఠములతో అగ్నిని ప్రజ్వలింపజేసి, పెరుగు తేనె, నెయ్యి ఈ మూడింటితో కలిపిన జాజిపువ్వులతో ఎనిమిదివందలు హోమము చేయవలయును. ఈ ప్రకారముగా ఐదుదినములు చేయుచున్న యెడల ఆ ఐదుదినములలోగా మహాభూతేశ్వరియు భూతరాజ్ఞియునైన "సుభగా" యను మహాకాత్యాయని ఐదు వందల పరివారముతోగొప్ప నూపుర ధ్వనిని చేయుచు వచ్చును. అప్పుడేవచ్చిన సుభగా కాత్యాయనికి సాధకుడు భయముపొంద కుండా పుష్పములతో అర్ఘ్యమునిచ్చి "మాతాభగినీ భార్యా వాభవ" అని మాట్లాడవలెను, అనగా ఓ సుభగా కాత్యాయనీ తల్లిగాగాని సోదరిగాగాని భార్యగాగాని కావలయునని కోరవలయునని భావము, అప్పుడు తల్లిగాయైన ఎడల మనస్సులో గూడ దూషించ కూడదు. అంత ఆ కాత్యాయని దివ్యమైన కోరిన భోజనమును గాని,సువర్ణా లంకారములను గాని ప్రసాదించును. లేక సోదరీగా యైన యెడల రాజ్యమును యిచ్చును. నూరు యోజనములలో నున్న స్త్రీని కూడ తీసికొనివచ్చి యిచ్చును. లేక భార్యగాయైన యెడల దివ్యస్త్రీ సదృశమైన భోగము నిచ్చును పదివేలు సంవత్సరములు జీవింపజేయును. తరువాత రాజకులము నందు జనించు వాడగును.

కుండల కాత్యాయనీ సాధన

భూత డామరతంత్రే :

మంత్రము : ఓం యామిని కృతిని అకాల మృత్యు నివారిణి ఖడ్గ త్రిశూలహస్తే శీఘ్రం సిద్ధిం దదాతి ఏలాం సాధక ఆజ్ఞాపయతి హ్రీం స్వాహా ॥

అస్య విధానం । రాత్రౌ ఉద్యానవనం గత్వా ఉ ష్ట సహస్రం జపేత్ । దినాని త్రీణి । నూపురశబ్దః శ్రూయతే । చతుర్థే దివసే అష్టమేదివసేవా శిరస్సు నేమండలం కృత్వా గుగ్గులు ధూపం దత్వా ఉ ష్ట సహస్రం జపేత్ । దివ్యభూతి నీ కన్యా కుండల కాత్యాయనీ స్వగృహ మాగచ్ఛతి । ఆగతాచ కామితవ్యా భార్యా భవేతి దివ్యముక్తాహారంశయనే పరిత్యజ్య ప్రభాతే గచ్ఛతి

తా ॥ రాత్రి కాలములో ఉద్యానవనమునకుపోయి అచ్చట ఎనిమిదివేలు పైమంత్రమును జపమును చేయవలయును. ఈ ప్రకారముగా ఎనిమిది దినములు చేయవలయును. ఈ జపము చేయుచున్న మొదటి మూడు రోజులలోను నూపుర ధ్వని వినబడును. అట్లు ధ్వని వినబడిన యెడల నాల్గవరోజున రాత్రి కాలములో తన యింటిలో నొక ఏకాంతప్రదేశమున తాను పరుండబోవు మంచమునకు శిరః ప్రదేశమున నొక మండలము చేసి, గుగ్గిలముతో ధూపమువేసి ఎనిమిదివేలు పై మంత్రమును మరల జపము చేయవలయును. అంత కుండల కాత్యాయని అచ్చటకు వచ్చును. అయితే ఉద్యానవనములో మొదటి మూడు దినములందు రాత్రి సమయములో జపముచేయునపుడు నూపురధ్వని సాధకునకు వినబడని యెడల (నాల్గవదినమున తన గృహమునందు పై ప్రకారము చేయకుండా) విడువకుండా ఏడు దినములు జపము చేయవలయును. పిమ్మట ఎనిమిదవ దినమున రాత్రి సమయమందు తన గృహములో నొక రహస్య ప్రదేశమున తాను నిద్రించుచున్న మంచమునకు శిరః ప్రదేశము నందొక మండలముచేసి, గుగ్గిలముతో ధూపముచేసి, అచ్చట కూర్చునియెనిమిదివేల పర్యాయములు పైమంత్రమును జపము చేయవలయును. అంతలో కుండల కాత్యాయనీ దివ్యభూతిని అయి అచ్చటకు వచ్చును. వచ్చిన కాత్యాయనిని భార్యగా భావించి కామించవలయును. అంత ఆ కాత్యాయని దివ్యమైన ముత్యాలహారమును ఆ మంచముపై విడిచి వెళ్ళి పోవును. ఈ ప్రకారము ప్రతి దినము జరుగుచుండును.

చండ కాత్యాయనీ సాధన

భూత డామర తంత్రే :

మంత్రము : ఓం వాం కందర్పదళయకంరి అట్టాట్టహాసిని సాధకప్రియే మహావిచిత్రతరూపే రత్నాకరిముష్టహస్తేయ మని

Scanned with OKEN Scanner

శ్రీంకాని సర్వదుఃఖ ప్రశమని ఊం ఊం ఊం ఠం హాం హాం హాం శ్రీమం సిద్ధిం ప్రయచ్ఛ హ్రీం జః స్వాహా ।

అస్య విధానం ః రాత్రావేకలింగే గత్వాసహస్రం జపేదేకస్మిన్ దివసే నూపుర శబ్దః శ్రూయతే ద్వితీయేదివసేదివ్య స్త్రీ పురః తిష్ఠతి సదూషయతి సభాషయతే । తృతీయ దివసేచాభాషతే భోస్సాధక కిమాజ్ఞాపయసి సాధకేనవక్తవ్యం భో దేవి ఉపస్థితాభవేతి యావజ్జీవతి తావదుపస్థానం కరోతి ప్రష్ఠమారోప్య మేరుసాగరాదీన్నయతివైశ్రవణగృహే గంధ ద్రవ్య మానీ యదదాతి జంబూద్వీప సాధకే ఉత్తమ కన్యా రూపమానీ యదదాతి జీవతి వర్షశతాని పశ్చాన్మృతః సామం తకులేషుజాయతే ।

తా । ఇతరదేవతా మూర్తులు లేకుండా ఒకే ఒక శివలింగ మున్న ప్రదేశమునకు రాత్రి కాలమునందుపోయి ఆ శివలింగము వద్ద కూర్చుని ఒక వెయ్యి పర్యాయములు పై మంత్రమును జపము చేయవలయును.. ఒక దినము జేసినంతలోనే నచ్చుటమూ పురోభ్రమము వినబడును. తరువాత రెండవదినమున మరల ఆ శివలింగమువద్దకు వెళ్ళి వెయ్యి పర్యాయములు జపము చేయవలయును. ఇట్లు రెండవ దినము జపము చేయుచుండగా వొక దివ్య స్త్రీ రూపముతో చండకాత్యాయని వచ్చి తనకు ఎదురుగా కూర్చుండును. కాని నామెను మాట్లాడించి మాట్లాడదు, దూషించదు పిమ్మట మూడవదినమున మరల ఆ శివలింగము వద్దకుపోయి వెయ్యి పర్యాయములు జపము చేయవలయును. పిమ్మట నామె మాట్లాడించిన మాట్లాడును.

భో సాధక। కిమాజ్ఞాపయసి, ఓ సాధకా ! ఏమి ఆజ్ఞాపించు చున్నావు?" అని ప్రశ్నించును. అంత ఆ సాధకుడు భో దేవి ఉపస్థితా భవ- ఓ చండ కాత్యాయనీ! ఉపస్థితవై యుండుము, అని సమాధానము చెప్పవలయును అంతనా చండకాత్యాయని సాధకుని కోరిక ప్రకారముయావజ్జీవము ఉపస్థితయై యుండును. అనంతరమున సాధకుడు తనకు కావలసినపుడు చండకాత్యాయనిని భోదేవి! చండకాత్యాయని ఆగచ్ఛాగచ్ఛ" అని పిలిచిన యెడల చండకాత్యాయని వచ్చును అప్పుడామెతో తనకు కావలసినదానిని తీసుకురావలసినదిగా ఆజ్ఞాపించిన యెడల ఆ చండకాత్యాయని మేరు పర్వతము, మున్నగు వెంత పెద్దదానినైన గూడా తనవీపుపై పెట్టుకొని తెచ్చిసాధకుని కిచ్చుచుండును.. ఇంతియగాక కుబేరుని గృహమునకు కూడవెళ్ళి ధనమును తీసుకొని వచ్చియిచ్చును మరియు జంబూద్వీప సమీపము నందున్న ఉత్తమ కన్యను గూడ తెచ్చియిచ్చును. సాధకుని నూరు సంవత్సరములు జీవింప జేయును. అనంతరము సామంత కులమునందు జన్మింప జేయును.

రుద్ర కాత్యాయనీ సాధన

భూత డామరతంత్రే ,

మంత్రము ః ఓం హ్రీం హ్రీం హాం హాం హే హే ఫట్ స్వాహా ।

అస్య విధానం। శ్మశానేగత్వా, సహస్రం జపేద్దినాని త్రీణి । తదా సర్వభూతిని రుద్ర కాత్యాయనీ శీఘ్రముగాగచ్ఛతి। ఆగతాయాః కపాలే కంఠేవపూర్ణా భందేయం తుష్టాభవతి । వదతి చకిం మయాకర్తవ్యమితి। సాధకేన వక్తవ్యం మాతేవ భవేతి। మాతృవత్ప్రతి పాలయతి రాజ్యందదాతి సర్వాశాం పూరయతి మహాధనపతి ర్భవతి పంచవర్ష శతాన్ జీవతిమృతో రాజకులేజా యతే ।

తా। నిశీధి సమయమున శ్మశానమునకు సాధకుడు వెళ్ళి మూడు దినములు దినము ఒక్కింటికి వెయ్యి పర్యాయములు చొప్పున జపము చేయవలెయును. ఈ ప్రకారముగా జపము చేసిన యెడల సమస్తైశ్వర్యములను నివ్వగల రుద్రకాత్యాయనీ దేవి శీఘ్రముగా వచ్చును. ఆ వచ్చిన రుద్రకాత్యాయనీ యొక్క కపాలమందును కంఠమందును, పూర్ణాభ మొసగిన తృప్తి నొందును పిమ్మట మాట్లాడును. కిం మయాకర్తవ్యం" నే చేయవలసిన దేమి? అని సాధకుని ప్రశ్నించును. అంత నా సాధకుడు "మాతా భవ = తల్లిగా నుండుమా" అని చెప్పవలయును తరువాతను ఆరుద్ర కాత్యాయని సాధకునకు తల్లిగా నుండి సాధకునికి కావలసిన ద్రవ్యములను తెచ్చి యిచ్చుచు పాలించుచుండును. మరియు రాజ్యము నిచ్చును. సమస్త కోరికలను దీర్చును ధనపతిని చేయును. ఐదువందల సంవత్సరములు జీవింపజేయును పిమ్మట రాజకులము నందు సాధకుడు పుట్టును.

మహా కాత్యాయనీ సాధన

భూత డామరతంత్రే ః

మంత్రము ః ఓం భూహాం హ్రాం ఫట్

అస్య విధానం । రాత్రౌనదీ సదీసంగమం గత్వా - ష్ట సహస్రం జపేత్ తదా దివ్య స్త్రీ ధృతినీ మహాకాత్యాయనీ సహపరివా రేణా గచ్ఛతిః ఆగతా చ మంత్రయిత వ్యాయాస్త్రీ భావేన కామయేత్। దినేదినే పంచదీ నారాన్ వస్త్రయుగ ళంచ దదాతి ।

తా । రాత్రి సమయమందు సాధకుడు ఒంటరిగా రెండు నదులు కలిసిన ప్రదేశమునకుబోయి ఎనిమిదివేలు జపము చేయవలయును అప్పుడు దివ్యస్త్రీ రూపముతో ధృతినియైన మహాకాత్యాయని పరివారముతో గూడవచ్చును. ఆ వచ్చిన కాత్యాయనితో మాట్లాడకుండా మంత్ర జపముచేయుచు కామించవలయును. ఆమె ప్రతి దినము ఐదు దీనారములు రెండు వస్త్రములు తెచ్చి యిచ్చుచుండును.

సుర కాత్యాయనీ సాధన

భూత డామరతంత్రే ,

మంత్రము , ఓం భ్రూం హ్రాం ఫట్ ।

అస్య విధానం । శూన్యేదేవాలయేగ త్వాష్ట సహస్రం జపేత్ తదాన్వయపేన సురకాత్యాయనీ మహోట్టహాసం కృత్వాఽష్టశత పరివారేణ నియతమాగచ్ఛతి । ఆగతాయై చందనోదకేన అర్ఘ్యోదేయః । తుష్టాభవతి రసరసాయనం ప్రయచ్ఛత్యష్ట శతపరివారస్య వస్త్రాలంకార భోజనాదీని దదాతి పంచవర్ష సహస్రాణి జీవతి మృతో రాజకులే జాయతే ।

తా। రాత్రి సమయములో ఒంటరిగా శూన్యదేవాలయము నకు వెళ్ళి అచ్చట ఎనిమిదివేలు జపము చేయవలయును. ఈ ప్రకారముజపము ప్రతి దినము చేయుచున్న యెడల స్వయముగా సురకాత్యాయని మహాట్టహాసము చేసి 8 వందల పరివారముతో నచ్చటకువచ్చును. ఆ వచ్చిన సురకాత్యాయనికి చందనోదకముతో అర్ఘ్యము నివ్వవలయును. అంత ఆ సుర కాత్యాయని సంతోషము నొంది వొక రస రసాయనమును ప్రసాదించును.

Scanned with OKEN Scanner

సాధించినంత సహాయమునకు పరిశోధనంత సప్రాంకార భోజనాదుల నిచ్చుచుండును. మరియు ఐదువేల సంవత్సరములు జీవింపజేయును అనంతరము రాజకులమునందు పుట్టించును.

సర్వ కాత్యాయనీ సాధనోపాయము

కాత్యాయనులు గూడ పార్వతీ అవతార విశేషములు. ఈ కాత్యాయనిలు జపము చేసినంత మాత్రమునే శీఘ్రములో సిద్ధించును. త్రైలోక్యాకర్షిణీముద్రను చూచినంత మాత్రముననే కాత్యాయనీలు శీఘ్రముగావచ్చి ప్రసన్నమగును. గాన సాధకుడు త్రైలోక్యాకర్షిణీ ముద్రను ప్రదర్శించుచు పై కాత్యాయనీ మంత్రములను జపము చేసిన యెడల సాధకుడు త్వరత్వరగా మంత్రసిద్ధియై కాత్యాయనీలు ప్రత్యక్షమై ఫలప్రదములగును.

తథా : మంత్ర మహార్ణవే : ద్వ్యకరాముష్టిం కృత్వా కనిష్ఠాద్వయ ంవేష్టయేత్ ప్రసార్యతర్జనీకుర్యాత్ । త్రైలోక్యాకర్షిణీముద్రా సాధకాయ బ్రహ్మసాధనం కరోతికిం పునః క్షుద్రసాధనమేతమ్మ ద్రావలోకనేన కాత్యాయనీ శీఘ్రమా గచ్ఛతి । కాత్యాయనీ విద్యాపఠన మాత్రేణ సిద్ధ్యతి ।

తా । కాత్యాయనీ మంత్రములు సాధారణముగా జపము చేసినంత మాత్రముననే సిద్ధించి ప్రత్యక్షమగును గాన త్రైలోక్యాకర్షిణీ ముద్రను ప్రదర్శించుచు విడువకుండా తదేక ధ్యానముతో నిర్భయముతో ఒంటరిగా సావధాన చిత్తముతో జపము చేయవలెను. ఒకప్పుడు సాధనలో చెప్పబడిన జపకాలాదులలో సకాలమునకు ప్రత్యక్షముకాని యెడల "ప్రకృతేకలి యుగత్వాచ్చతుర్గుణితం" అనున్యాయానుసారము నాల్గు రెట్లధికముగా జపాదులను చేసిన యెడల తప్పక ప్రత్యక్షమై ఫలప్రదములగునని తెలుసుకొనవలయును.

కిన్నరీ ప్రభావములు

ఈ కిన్నరీలు గూడ దేవయోని భవులగుచు భోగలాలస విలాస ప్రియులై కేవలము దైవాంశములనొంది యున్నారు. ఈ కిన్నరీ మంత్రములనుపాసించి, సిద్ధిజేసుకొని ఆహ్వానము చేసి ప్రత్యక్షము చేసుకొని వారలను భోగించి తృప్తిపరచిన యెడల ఆ కిన్నరీ దేవతలును తృప్తినొంది, సంతోషముగా ప్రేమ భావముతో సాధకుని భర్తవలె భావించి, సాధకుడు కోరిన ప్రకారము సుఖభోగ భూషణాసువస్త్రముద్రాదులను, రస రసాయని

గాని సిద్ధులను ఇచ్చును సర్వప్పుడు సాధకుని కాపాడుకొను చుండును.

మంజు ఘోష సాధన

భూత దామర తంత్రే ।

మంత్రము । ఓం శ్రీం మంజు ఘోషే ఆగచ్ఛాగచ్ఛ స్వాహా

అస్య విధానం । ప్రతి పదమారభ్యపూజాం కృత్వా చందనేన మండలం కృత్వా గుగ్గులుధూపం దత్వాష్ట సహస్రం జపేత్త్రి సంధ్యం । తతః పూర్ణిమాస్యాం మహతీం పూజాం కృత్వా సకలాం రాత్రిం జపేత్ । ప్రభాతే శీఘ్ర మాచ్ఛతి కుసుమాప సందద్యాత్ స్వాగతం వక్తవ్యం । భో భో సాధక కిమాజ్ఞాపయసి ఇతితదా సాధకేన వక్తవ్యం భార్యా భవేతి । తదారస రసాయన ద్రవ్యాణిదదాతి పరస్త్రీ సగమం నకర్తవ్యం పంచసహస్రవర్షాణిజీవతి ।

తా । పాడ్యమి రోజున ప్రారంభించి మంజుఘోషయను కిన్నరీని యథాశక్తిగా పూజచేసి అచ్చట చందనముతో నొక మండలమును నిర్మించి గుగ్గిలము ధూపముచేసి ఎనిమిదివేల పర్యాయములు పై మూలమంత్రమును జపము చేయుచుండవలయును. ఈ ప్రకారముగా ప్రతినిత్యము పూర్ణిమ వరకు చేయవలయును. పిమ్మట పూర్ణిమ రోజున సాధకుడు యథావిధముగా జపము మహాపూజనము సర్వరాత్రి యంతయు చేయవలయును. ఇట్లు చేయుటచే ప్రభాత సమయమునకు మంజు ఘోషయను కిన్నరదేవి "భో భో సాధక కిమాజ్ఞాపయసి" అని ప్రశ్నించును. అందులకు సాధకుడు "మమ భార్యాభవ" అని సమాధానమొసగులమెను యథేష్టముగా కామించ వలయును. అందులకా మంజుఘోషయను కిన్నరీదేవి సంతృప్తినొంది సాధకుని భర్తగా జూచుకొనుచు రసరసాయనాది సిద్ధద్రవ్యములను తీసుకొని వచ్చి యిచ్చుచుండును. సాధకుడు పరస్త్రీ గమనమును వర్జింపవలయును. ఐదువేల సంవత్సరములు జీవింపజేయును.

మనోహారిసాధన

భూతడామరతంత్రే :

మంత్రము : ఓం మనోహార్యై స్వాహా ।

అస్య విధానం : పర్వత మూర్ధ్ని ఏకాకీ ఒ స్థి సహస్రంజ పేత్ సంధ్య మేకమానస విధం జపేయుమాస్తే మహతీ పూజాం కృత్వామాంసం నివేద్య గుగ్గులు ధూపాదేయః తావజ్జపేద్యావదర్ధరాత్రం మనోహరీ నియతమాగచ్ఛతి తస్యావభేతవ్యం భో భో సాధక! కిమాజ్ఞాపయసి సాధకేన వక్తవ్యం భద్రేఽస్మద్భార్యా భవేతిస్యందే అరోగ్యదేవ లోకమపినయతి సర్వ్య కామిక భోజనం దదాతివాం ఫితంచ ।

తా । సాధకుడు పర్వతశిఖరమునకుబోయి అచ్చట నియమబద్ధుడై కూర్చుండి మూడు సంధ్యలయందును ఎనిమిది వేలు జపము చేయవలయును. ఈ ప్రకారముగా జపము సమాప్తి చేసిన పిమ్మట మనోహారియను కిన్నరీదేవిని మహత్తరముగా పూజచేసి మాంసమును నైవేద్యము పెట్టి గుగ్గిలము ధూపము వేయవలయును. పిమ్మట యథాప్రకారముగా జపము ప్రారంభించి ఆ రాత్రి యంతయు జపము చేయవలయును. ఇట్లు చేసిన యెడల మనోహారిణి యను కిన్నరశక్తి అర్ధరాత్రిగడచిన తరువాత సాధకుని యెదుట నిలుచును. అప్పుడు సాధకుడు భయము జెందక వుండవలయును. అప్పుడామనోహారియను కిన్నరీదేవి "భోభో సాధక కిమాజ్ఞాపయసి" అని ప్రశ్నించును. అందులకు సాధకుడామెతో "భద్రే ఽ స్మద్భార్యా భవ" అని పలికిన యెడల నామనోహారియను కిన్నరను యథేష్టముగా కామించవలయును. అందులకా మనోహారీ సంతృప్తి నొంది సంతోషముగా సాధకుని భర్తగా భావించి సాధకునితన వృష్ఠ దేశమందు యెక్కించుకొని స్వర్గమునకు తీసుకొని పోవును మరియు దివ్యకామికాహార పదార్థములను కావలసినంత ధనమును తెచ్చియిచ్చును.

సుభగా సాధన

భూతడామరతంత్రే :

మంత్రము : ఓం సుభగే స్వాహా ।

అస్య విధానం । పర్వతమూర్ధని సాధిరోహ ఽ యుతంజపేన్మాస మేకం । దివ్యకోమలహస్తేన పాదముపహారయతి । శీఘ్రంకామితివ్యా భార్యాభవేతి దినేదినే పంచదీనారన్ దదాతి ।

తా । సాధకుడు పర్వత శిఖరమునకుగాని, క్రీడార్థమై తిరుగు యుద్యాన వనమునకు గాని బోయి అచ్చట సావధాన చిత్తుడై ప్రతినియమాదులతో నుండి, చందనముతో నొక

Scanned with OKEN Scanner

మండలమును నిర్మించి అర్ఘ్యోదకము నొసగి రాత్రి సమయమందు పదివేల పర్యాయములు జపము చేయవలయును. ఈ ప్రకారము ప్రతి దినము ఒక మాసము వరకు చేయవలయును. ఈప్రకారము ప్రతిదినము ఒకమాసము వరకు చేయవలెను. పిమ్మట మాసాంతము నందు సుభగా యను కిన్నరీ దేవతకు వైభవముగా పూజచేసి, గుగ్గిలము ధూపము వేసి యథాప్రకారము మరల జపము చేయవలయును అంతట సుభగయను కిన్నరీ ప్రభాత సమయమునకు సాధకుని కడకు వచ్చి తన దివ్యమైన కోమల హస్తముచే సాధకుని పాదములకునుపచారము చేయును. అప్పుడు సాధకుడు శీఘ్రముగాకామించవలయును. సుభగాయను కిన్నరీదేవి సాధకునకు భార్యగా యుండి ప్రతిదినము ఐదు సువర్ణముద్రల నిచ్చు చుండును.

విశాలనేత్రాసాధన

భూత డామరతంత్రే ,

మంత్రము : ఓం విశాల నేత్రే స్వాహా ।

అస్య విధానం । నదీకులే గత్వా ఉయుతం జపేత్ । పునర్మాసాంతేసకలాం రాత్రింజపేత్। ప్రభాతే నియతమాగచ్ఛతి ఆగతాసాభార్యా భవతి దినే దినేపంచదీ నారాన్ దదాతి ।

తా । నదీతీరమునకుబోయి అచ్చట ఒంటరిగా నిశీధ సమయమున విశాలనేత్రయను కిన్నరీశక్తిని పూజించి చందన ముతోమండలమును నిర్మించి గుగ్గిలము ధూపమువేసి పదివేల పర్యాయములు జపము చేయవలయును. ఈ ప్రకారముగా ఒక మాసము వరకు చేయవలయును. మాసాంతమున తిరిగి వైభవముతో విశాలనేత్రయను కిన్నరీదేవిని పూజించి మరల గుగ్గిలము ధూపమువేసి యథాప్రకార మూరాత్రి జపము చేయవలయును. అంతనా విశాల నేత్రయను కిన్నరిదేవి ప్రభాతసమయమునకు సాధకుని కడకు వచ్చును. అంత సాధకుడు కుసు మాసనము, అర్ఘ్యము ఇచ్చి పూర్వము వలెనే "మమ భార్యా భవ" అని కోరవలయును. అపుడామె "తథాస్తు" యను సమాధాన మొసగును సాధకుడు యథేష్టముగా కామించవలయును. ఆమె సాధకునకు భార్యగానుండి ప్రతిదినము ఐదు దీనారములు, తెచ్చియిచ్చుచుండును.

సురత ప్రియా కిన్నరి సాధన

భూత డామరతంత్రే ,

మంత్రము : ఓం సురత ప్రియే స్వాహా ।

అస్య విధానం। రాత్రౌ నదీసంగమం గత్వా ఉష్ట సహస్రం జపేత్ మాసాంతే నియతమాగచ్ఛతి ప్రథమదివసే దర్శనం దదాతి ద్వితీయ దివసే పురతస్తిష్ఠతి వాచాభాషతే తృతీయ దివసే కామ యితవ్యాని యతంతిష్ఠతి భార్యాభవతి సర్వ కర్మాణి కరోతి అష్టౌదీనారాన్ వస్త్రయుగళం చ దదాతి.

తా । రాత్రి సమయమునందు నదీ సంగమమునకు బోయి యెనిమిది వేలు జపము చేయవలయును. జపాంతమున నియమముగా వచ్చును. మొదటి దినమున దర్శనమిచ్చును. రెండవ దినమున జపాంతమునకు సాధకుని యెదుటకు వచ్చును మరియు మాటలాడును. మూడవ దినమున జపాంతమున కామించిన నియమముగా నుండును భార్యయగును. సాధకునికి కావలసిన అన్ని పనులను చేయును. దినమునకు ఎనిమిది సువర్ణముద్రలను వస్త్రయుగళమును తెచ్చియిచ్చు చుండును.

అశ్వముఖీ సాధన

భూతడామర తంత్రే ,

మంత్రము : "ఓం అశ్వముఖీ స్వాహా"

అస్య విధానం । పర్వత మూర్ధని గత్వా ఉ యుతం జపేత్ । తదాశీఘ్ర గచ్ఛతి, రస రూపేణ పురతస్తిష్ఠతి ఆలింగ్యమంబేత్ తూష్ణీంభావేన కామిత వ్యా భార్యాభవతి। అష్టౌదీనా రాన్ ప్రయచ్ఛతి దివ్య కామిక భోజనందదాతి.

తా । సాధకుడు పర్వతశిఖరమునకు బోయి అచ్చట నియమబద్ధుడై పదివేల పర్యాయములు జపము చేయవలెను. అప్పుడు శీఘ్రముగా అశ్వముఖీయను కిన్నరీదేవి వచ్చి రసరూపముతో సాధకునియెదుట కూర్చుండును. తూష్ణీం భావముగా కామించవలయును. భార్యగాయగును ప్రతి దినము ఎనిమిది దీనార ములును సాధకునికి తెచ్చి యిచ్చుచుండును.

దివాకర ముఖీ సాధన

భూతడామర తంత్రే ,

మంత్రము : "ఓం దివాకర ముఖీస్వాహా ।"

అస్యవిధానము । పర్వత మూర్ధని గత్వా ఉ యుతం జపేత్। నియత సమయే సమాగచ్ఛతి భార్యాభవతి అష్టౌదీనారాన్ దదాతి

తా । పర్వతశిఖరమందు కూర్చొని పదివేలు జపము చేయవలయును నియత సమయమునకు దివాకరముఖి వచ్చును. భార్యగాయగును. ప్రతి దినము ఎనిమిది దీనారములనిచ్చును.

సర్వకిన్నరి సాధనోపాయము

తత్రాదౌ మాసః యథేష్టకార్యాణిన సిద్ధ్యంతి తదా క్రోధ సహితః క్రోధమంత్రం జపేత్ ।

క్రోధమంత్రో యథా : ఓం హ్రీం ఆకట్టః కట్టః వః ఫట్ అన్యజపమాత్రేణ శిరః స్ఫుటతి శతఖండం విశీర్యతి తదా గచ్ఛతి

తా । ఈపై కిన్నరీలు ఇందు వ్రాయబడిన కాలములో యథాశాస్త్రముగా చేయబడినను సిద్ధించని యెడల క్రోధములో పైక్రోధ మంత్రమును జపము చేసిన సిద్ధించును మిగతా విషయములన్నియు శాస్త్రప్రకారముగనే చేయవలయును.

తంత్ర ప్రభావములు

సర్వజనవశ్య యోగములు

వశ్యముఖీ మంత్ర క్రమము

మంత్రము : ఓం రాజముఖీ వశ్యముఖీ స్వాహా"

అస్య విధానం : వామహస్తేతైలం సంస్థాప్య, అనామిక యాత్రిధా ఆ మంత్ర్యపునః నిర్మాలనమంత్రం త్రివారపఠిత్వా ప్రాతః కాలేశయ్యా యాంస్థిత్వా ముఖకేశా దౌని లేపయేత్ । తదాసర్వే జనావశ్యా భవన్తి వ్యాఘ్రోఽపిసఖాదతి ।

తా । సాధకుడు ప్రాతః కాలమందు శయ్యయందుండి, తన యెడమచేతిలో నూనెవేసుకొని, కుడిచేతి అనామిక వ్రేలుతో పైమంత్రమును పఠించుచు మూడు పర్యాయములు అభిమంత్రించ వలయును. ఆనూనెను ముఖమునకు కేశములకును వ్రాసు కొనవలయును. ఈ ప్రకారము చేయుచున్న యెడల సర్వ జనవశ్యమగును. వ్యాఘ్రము కూడా తినదు. అనగా వ్యాఘ్రము గూడా వశ్యమగునని భావము సాధకుడు ముందుగా ౧౦౦౦౦లు జపముచేసి మంత్రసిద్ధిని పొందిన పిమ్మట ఉపయోగించు కొనవలయును.

Scanned with OKEN Scanner

చాముండా మంత్ర క్రమము

మంత్రము : ఓం చాముండే జయ జయ స్తంభయ స్తంభయ జంభయ జంభయ మోహాయ మోహాయ సర్వేంత్ర్యే నమః స్వాహా ।

అస్య విధానం । అనేన పుష్పమది మంత్రితం యస్మైదీయ తేసవశ్యో భవతి ।

శ్లో । ఏక వింశః స్తిలో మంత్రీ మంత్రం జప్త్వాయుత త్రయం
తతః క్షోభయతేలోకాన్ దర్శనాదేవ సాధకః

తా । సాధకుడు పై మంత్రముతో నొక పుష్పమును అభిమంత్రించి, ఆ పుష్పము ఎవరికీ యిచ్చిన వారు వశ్యమగుదురు. సాధకుడు ముందుగా స్థిరమైన మనస్సు గలవాడై ఏదేక దాస్యముతో పై మంత్రమును ౩౦౦౦౦లు జపము చేసిన యెడల మంత్ర సిద్ధియగును. పిమ్మట కార్యార్థముగా నొక పుష్పమును ౧౦౮ పర్యాయములు అభిమంత్రించి ఇవ్వవలయును. అప్పుడు సాధకుడు చూచినంత మాత్రముననే సర్వ జనులను వశ్యము చేసికొను సామర్థ్యము గలవాడగును.

క్షోభిణి మంత్ర క్రమము

మంత్రము : విరంచంక్షోభయ భగవతిత్వం స్వాహా అయుతర్వయ జపేనసిద్ధి ।

అస్య విధానం :

శ్లో । అహి మార్గస్య మూలంతు పేషయే ద్రోచనేనతు ।
లలాటేతిలకం కుర్యాద్యః కుర్యా జ్జగ త్రయం ।

తా । సాధకుడు ముందుగా పై మంత్రమును ౨౦౦౦౦లు జపము చేసి మంత్రసిద్ధిని పొందవలయును. పిమ్మట ఉత్తరేణి చెట్టుయొక్క వేరును మూలి కాగ్రహణవిధినను సరించి సమంత్రక ముగా తీసుకొనివచ్చి ఆఉత్తరేణివేరును గోరోచనముతో అరగదీసి ఆ గంధమునుపై మంత్రముతో అభిమంత్రించి తిలకము పెట్టుకొనిన ఎడల సర్వజన వశ్యమగును.

శ్లో । వృకపాలేరవిదినే తండులైః పాయసంకృతం ।
పాయసంప్య లలితమూర్ణం కార్యేపానే వదేయతే ।
యావజ్జీవంవశం యాతినారీ వాపురుషోపివా ।
అగాస్యదాసతాంయాతిప్రాణైర పిధనైరపి ।

తా । ఆదివారము రోజున మనిషి పుర్రెలో బియ్యమును పోసి ఆ బియ్యమును పాయసముగా వండవలయును. పిమ్మట ఆ పాయసమును నీడను యెండబెట్టి యేదైన నొక పదార్థముతో కలిపి తినిపించవలయును. మేకపాలు, నీరు మున్నగు వానిలో కలిపి త్రాగించవలయును ఈ ప్రకారముగా చేసిన యెడల స్త్రీగాని, పురుషుడుగాని, బ్రతికియున్నంతకాలము వశ్యము యగును. ప్రాణము చేతను, ధనము చేతను దాసుడుగా యుండును.

ఇందుకు మంత్రము : "ఓం నమస్సర్వలోక వశంక రాయ సర్వజన వశ్యం కురుకురు స్వాహా" అను మంత్రముతో కార్యార్థముగా అభిమంత్రించి ఉపయోగింపవలయును.

శ్లో । బ్రహ్మదండీవసా కుష్ఠ చూర్ణం తాంబూలమిశ్రితం
రవౌ వారే కృతంచేత్ప సర్వలోక వశంకరః ।

తా । ఆదివారము రోజున బ్రహ్మదండి వేరును, వసవేరును చెంగల్వ కోష్టము సమంత్రముగా తీసుకొనివచ్చి, నీడను ఎండబెట్టి చూర్ణము చేయవలయును. పిమ్మట ఆ చూర్ణమును తాంబూలముతో కలిపి ఓం నమస్సర్వలోక వశంకరాయ సర్వజన వశం కురుకురు స్వాహా అను మంత్రముతో ౧౦౮ పర్యాయములు అభిమంత్రించితినిపించిన యెడల సర్వలోకము వశమగును.

శ్లో । గృహీత్వాపలమూలంచ జపేన సహమర్దయేత్ ।
విభూత్యాసంయుతం తన్యతిలకో లోకవశ్యకృత్

విధానము : సాధకుడు చంద్ర తారాబల విశిష్టమైన నొక శుభదినమందు మర్రిచెట్టుయొక్క వేరునుసమంత్రముగా తీసుకొని రావలయును. పిమ్మట సాధకుడు నీటిలో ఆ మర్రివేరును "ఓం నమస్సర్వలోక వశంకరాయ సర్వజనవశం కురు కురు స్వాహా" అను మంత్రమును ౧౦౮ పర్యాయములు పఠించుచు నరగదీయవలయును ఆ అరుగ దీసిన గంధమును విభూతిలో కలిపి ౧౦౮ పర్యాయములు పై మంత్రముతో అభిమంత్రించి, ఆ విభూతిని, ముఖమునకు పెట్టుకొన్న యెడల సర్వజనవశ్యమగును.

శ్లో । పుష్యేపునర్నరా మూలం కరేనస్థాభిమంత్రితం ।
యస్యాస్తేనవ చేతూర్జ్వో వధూలిస్సర్వ మోహకః ।

విధానము : సాధకుడు పుష్యమీ నక్షత్రమునందు గలిజేరు చెట్టుయొక్క వేరును సమంత్రముగా తీసుకొనిరావలయును. పిమ్మట ఆవేరును "ఓం నమస్సర్వలోక వశంకరాయ సర్వజన వశ్యం కురుకురు స్వాహా" అనుమంత్రముతో ౧౦౦౦ పర్యాయములు అభిమంత్రించి, ఆ వేరును నొక తాయెత్తులో పెట్టి పై మంత్రమును ఏడు పర్యాయములు పఠించుచు చేతికి కట్టుకొనవలయును. ఈ ప్రకారముగా చేసిన యెడల పూజ్యా డగును సర్వజనవశముగును త్రింతే మోహింపబడు వాడగును.

రాజ వశ్యయోగములు

శ్లో । కరే సుదర్శ నామూలం బద్ధ్వారా జప్రియోభవేత్ ।

విధానము । సాధకుడు నొక శుభదినమందు సుదర్శనచెట్టు యొక్క వేరును సమంత్రముగా తీసుకొనివచ్చి "ఓం నమో భాస్కరాయ త్రిలోకాత్మనే అముకం మహీపతిం మేవశ్యం కురుకురు స్వాహా" అను మంత్రముతో ౧౦౦౦ పర్యాయములు అభిమంత్రించి ఆ వేరును నొక తాయెత్తులో పెట్టిపై మంత్రముతో తిరుగ ౧౦౮ పర్యాయములు అభిమంత్రించి ధరించిన యెడల రాజవశ్యమగును.

శ్లో । సింహీమూలంచ రేత్సు ష్యే కటిం బధ్వానృపప్రియః ।

విధానము : సాధకుడు పుష్యమీ నక్షత్రము రోజున సింహి (తెల్లమూలిక) వేరును సమంత్రముగా తీసుకొనివచ్చి "ఓం నమో భాస్కరాయ త్రిలోకాత్మనేఅముకం మహీపతిం మేవశ్యం కురుకురు స్వాహా అను మంత్రముతో ౧౦౦౦ పర్యాయములుఅభిమంత్రించి ఆ వేరును తాయెత్తులో పెట్టి మరల ౧౦౮ పర్యాయములు పై మంత్రమును పఠించుచు ధరించిన యెడల రాజవశ్యమగును.


పతివశ్య యోగములు

శ్లో । గోరోచనం యోనిరక్తం కదళీర ససంయుతం ।
ఏభిస్తు తిలకం కృత్వా నృపతిం వశమానయేత్ ।

విధానము : గోరోచనము, యోనిరక్తము అరటిదుంప రసముతో మర్దనచేసి తిలకముగా తయారుచేసి "ఓం నమో మహాయక్షిణిపతింమేవశ్యం కురుకురు స్వాహా" అను మంత్రముతో ౧౦౦౦౦లు పర్యాయములు అభిమంత్రించి తిలకము పెట్టుకొన్న యెడల భర్తవశ్యమగును.

Scanned with OKEN Scanner

శ్రీ మహామృత్యుంజయ యంత్రము



Scanned with OKEN Scanner

స్త్రీ వశ్య యోగములు

శ్లో । పుష్యే పుష్పంచ సంగ్రాహ్య భరణ్యాంచ ఫలంతథా ।
శాఖా చైవ విశాఖాయాం హస్తేపత్రం తథైవచ ॥
మూలేమూలం సముద్ధృత్య కృష్ణోన్మత్తస్య తత్సమాన్
పంచకర్పూర సంయుక్తం కుంకుమం రోచనాసమం ।
తిలకాత్ స్త్రీవశంయాతి అపి సాక్షా దరుదంతీ ।

విధానము : సాధకుడు పుష్యమీ నక్షత్రము రోజున నల్ల ఉమ్మెత్తచెట్టు పువ్వును, భరణీనక్షత్రము రోజున నల్ల ఉమ్మెత్త కాయను, విశాఖానక్షత్రము రోజున నల్ల ఉమ్మెత్త చెట్టు యొక్క కొమ్మను, హస్తానక్షత్రము రోజున నల్ల ఉమ్మెత్తచెట్టు ఆకును మూలానక్షత్రము రోజున నల్ల ఉమ్మెత్తచెట్టు వేరును, క్రమముగా సమంత్రకముగా తీసుకురావలయును. పిమ్మటవాటి యన్నింటిలో పచ్చకర్పూరము, కుంకుమపువ్వు గోరోచనము సమభాగములుగా చేసి తిలకముగా తయారు చేయవలయును. ఆ తిలకమును ఓం నమో భగవతే రుద్రాయ చాముండే అముం మేవశ్య మానయ స్వాహా !" అను మంత్రముతో ౧౦౦౦౦ పర్యాయములు అభిమంత్రించి తిలకము పెట్టుకొనినయెడల స్త్రీవశ్యమగును.

మోహన యోగములు

శ్లో । అపామార్గం భృంగరాజ లజ్జాలు సహదేవికాః ।
ఏ భిస్తు తిలకంకృత్వా త్రైలోక్యం మోహయేన్నరః ।

విధానము : ఉత్తరేటివేరును, గుంటకలగరవేరును లజ్జాలు (అత్తపత్తి) వేరును, సహదేవి వేరును సమంత్రకముగా తీసుకునివచ్చి నీడనెండబెట్టి తిలకముగా చేసి ఆ తిలకము ఓం నమః సర్వలోక వశంకరాయ మోహనం కురు కురు స్వాహా" అను మంత్రముతో ౧౦౦౦౦ పర్యాయములు అభిమంత్రించి, పిమ్మట కార్యార్థమై ౧౦౮ పర్యాయములు అభిమంత్రించి, తిలకమును ధరించిన సర్వజనములను మోహింప జేయువాడగును.

శ్లో । శ్వేతార్క మూల మాదాయ శ్వేతచందన సంయుతం
అనేనతిలకం ఫాలేకుర్యాద్యోమోహయేజ్జగత్ ।

విధానము : తెల్లజిల్లేడు వేరును సమంత్రముగా తీసికొని వచ్చి, నీడను ఎండబెట్టి, పిమ్మట ఆవేరును శ్వేత చందనమును గంధముగా అరగదీసి ఆతిలకమును "ఓం నమస్సర్వ లోక వశంకరాయ మోహనం కురు కురు స్వాహా"అను మంత్రముతో ౧౦౦౦౦ పర్యాయములు అభిమంత్రించి, పిమ్మట కార్యార్థమై ౧౦౮ పర్యాయములు అభిమంత్రించి నుదుట ధరించిన సర్వజనులను మోహింప జేయువాడగును.

శ్లో । నృకపాలే లిఖేన్మంత్రం గోరోచనరసేనచ ।
తాపయేత్ఖదిరాం గారే త్రిసంధ్యంతు ప్రయత్నః ।
ఊర్వశ్యపిసమాయాతి నాన్యథాశంకరోదితం ।
యస్మైకస్మైనదాతవ్యం దేహా నామపిదుర్లభం ।

విధానము : మనిషి కపాలమునందు గోరోచనముతో "ఓంనమః ఆది రూపాయ అముక స్యాకర్షణం కురు కురు స్వాహా" అను మంత్రమును వ్రాసి, ఆకపాలమును, సంధ్యా త్రయములందు అనగా ఉదయమునందు, మధ్యాహ్న మునను, సాయంకాలము నందును పై మంత్రమును ౧౦౦౦ పర్యాయములు జపము చేయుచు చంద్రనిప్పులతో తాపనము చేసినచో కోరిన వ్యక్తి తనవద్దకువచ్చును. ఇది శంకరునిచే చెప్పబడిన యోగము గనుక తప్పక జరుగును.

శ్లో । కృష్ణధత్తూర పత్రస్య గోరోచనరసేనతు ।
శ్వేతకర్వీర లేఖిన్యాద్యే భూర్జపత్రేలిఖేన్మనుం ।
యస్యనామలిఖేన్మ ఖదిరాంగార తాపితం ।
శతయోజనమాయాతి నాన్యథా శంకరోదితం ।

విధానము : నల్ల ఉమ్మెత్త ఆకు పసరలో గోరోజనము కలిపి, దానిని తెల్లగన్నేరు పుల్లతో భూర్జపత్రముపై వ్రాసి దానిని "ఓంనమఆదిరూపాయ అముకస్యాకర్షణం కురు కురు స్వాహా" అను మంత్రముతో అభిమంత్రించి పిమ్మటకార్యార్థమై చంద్ర నిప్పుల తో ౧౦౮ పర్యాయములు మూల మంత్రమును పఠించి తాపనము చేయునెడల నూరు యోజనముల దూరములోనున్న వ్యక్తియైనను తనవద్దకు వచ్చును. ఇది శంకరునిచే తెలుపబడినది గనుక తప్పక జరుగును.

విజయకర యోగములు

శ్లో । మార్గశీర్ష పూర్ణాయాం శిఖీమూలం సముద్ధరేత్ ।
బాహౌ శిరసి నా ధార్యం వివాదే విజయీ భవేత్ ।

విధానము : సాధకుడు మార్గశిర పూర్ణిమ రోజున మయూర శిఖియొక్క వేరును సమంత్రముగా తీసికొనివచ్చి దానిని అభిమంత్రించి బాహువునందుగాని, శిరస్సునందుగాని ధరించిన ఎడల వివాదములో విజయము పొందును.

శ్లో । గోజిహ్వా శిఖీమూలేహ ముఖే శిరసి సంస్థితా ।
కురుతే సర్వవాదేషు జయం పుష్యే సముద్ధృతా ।

విధానము : ఎద్దునాలుక చెట్టు వేరునుగాని, మయూర శిఖివేరుగాని పుష్యమీనక్షత్రమున సమంత్రముగా తీసుకొని వచ్చి అభిమంత్రించి ముఖమునందుగాని, శిరస్సునందుగాని, ధరించిన ఎడల సమస్త వాదములయందును జయము గలుగును.

శ్లో । జయమూలం రాజకులేముఖే సంస్థం జయప్రదం ।

విధానము : సాధకుడు తిక్క చెట్టు వేరును సమంత్రముగా తీసుకొనివచ్చి, అభిమంత్రించిదండకు కట్టుకొన్న యెడల రాజస్థానమున జయము సంభవించును.

శ్లో । కరేసుదర్శనామూలం బద్ధ్వారాజకులేజయీ ।

విధానము: సాధకుడు సుదర్శనచెట్టు వేరును సమంత్రముగా తీసుకొనివచ్చి, అభిమంత్రించి దండకు కట్టుకొన్న యెడల రాజాస్థానమున జయము సంభవించును.

మల్ల యుద్ధములో జయముపొందుటకు

శ్లో । హస్తేర్క లాంగలీ మూలం మూలమంత్రాభిమంత్రితం
తమ్మార్జ్యోద్వర్తనాన్మల్లో మల్లాన్ మోహయతేబహూన్

విధానము : హస్తానక్షత్ర ఆదివారమునందు తెల్లజిల్లేడు వేరును నీరు పిప్పిలివేరును సమంత్రముగా తీసుకొనివచ్చి, నీడను యెండ బెట్టి చూర్ణముచేసి చూర్ణమును "ఓం నమో మహాబలపరాక్రమ శత్రు విద్యాంస్తంభయ అంగాని ధూపయ ధూపయ పాతయ పాతయ మహీతలే స్వాహా" అను మంత్రముతో ౧౦౦౦౦ పర్యాయములు అభిమంత్రించి, పిమ్మట కార్యార్థమై ఉపయోగించు నప్పుడు ౧౦౮ పర్యాయములు అభిమంత్రించి శరీరమునకు పూసుకొనిన యెడల మల్లయుద్ధము నందు జయము సంప్రాప్తమగును. అనేక మల్లవీరులను మోహింపజేసి జయమును సమకూర్చును.

Scanned with OKEN Scanner

స్తంభన కరయోగములు

బుద్ధి స్తంభనము

శ్లో॥ భృంగ రాజరసే భావ్యంసిద్ధార్థం శ్వేతనామకం।
ఏభిస్తుతిలకంకృత్వా బుద్ధిస్తంభం కరోతివ॥

విధానము : సాధకుడు తెల్లావాలను తీసుకొనివచ్చి, వానిని గుంటకలగర ఆకుపసరులో భావన చేయవలెను. తరువాత భావన చేయబడిన ఆవాలను మెత్తగా చూర్ణముగాచేసి "ఓం నమో భగవతి శత్రూణాం బుద్ధిస్తంభనంకురు కురు స్వాహా" అను మంత్రముచే ౧౦౦౦౦ పర్యాయములు అభిమంత్రించి తిలకము పెట్టుకొనిన యెడల బుద్ధిస్తంభన మగును.

శస్త్ర స్తంభనము

శ్లో॥ పుష్యార్కేతు సముద్ధృత్య విష్ణుక్రాంతం సమూలకం।
వక్త్రే శిరసి తద్ధార్యం శస్త్రం సంహరణం నృణాం॥

విధానము : పుష్యమీ నక్షత్రము ఆదివారమురోజున విష్ణుక్రాంతముయొక్క వేరును సమంత్రకముగా తీసుకొని వచ్చి "ఓం అహో కుంభకర్ణ రాక్షసైకసేగర్భ సంభూత పరసైన్య స్తంభనం మహాభగవాన్ రుద్రోస్థాపయతి స్వాహా" అను మంత్రముతో వెయ్యి పర్యాయములు అభిమంత్రించి శిరస్సున ధరించిన యెడల శస్త్ర స్తంభనమగును.

శ్లో॥ గృహీత్వాపుష్యనక్షత్రే అపామార్గస్యమూలకం।
తల్లిప్తస్యశరీరేచ సర్వశస్త్ర నివారణం॥

విధానము : పుష్యమీ నక్షత్రమునందు ఉత్తరేణిచెట్టు వేరును సమంత్రముగా దెచ్చి "ఓం అహో కుంభకర్ణ రాక్షసైకసేగర్భసంభూత పరసైన్య స్తంభనం భగవాన్ రుద్ర స్థాపయతి స్వాహా" అను మంత్రముతో మూల ఎనిమిది పర్యాయములు అభిమంత్రించి శరీరమునకు పూసుకొనిన యెడల సర్వశస్త్ర నివారణమగును.

సేనాస్తంభనము

శ్లో॥ మంత్రతాదేవగృహ్ణీయాత్శ్వేతగుంజాం విధానకం।
విభవేత్స్మశానేవై పాషాణే తాని దాపయేత్॥
యోగిన్యష్టౌతు సంపూజ్యా ఐంద్రీ మాహేశ్వరీతదా।
వారాహీ నారసింహీచ వైష్ణవీచకుమారికా।
లక్ష్మీర్బ్రాహ్మీచ సంపూజ్యా గణపోవటుకస్తథా!
క్షేత్రపాలాస్తథాపూజ్యాః సేనాస్తంభో భవిష్యతి।
పృథక్ పృథక్ బలిందత్వా దశానామపిభాగశః।
మాంసంమద్యం తథాపుష్పం ధూపదీపం బలిక్రియాం।
యస్మైకస్మైనదాతవ్యంనాన్యథా శంకరోదితం।

విధానము : తెల్లగురివెందవేరును సమంత్రకముగా తీసుకొనివచ్చి "ఓం నమః కాళరాత్రిత్రిశూలధారిణీ మమశత్రు సైన్య స్తంభనం కురు కురు స్వాహా" అను మంత్రముతో మూల ఎనిమిది పర్యాయములు అభిమంత్రించి, దానిని స్మశానమున నొక చోట పాతిపెట్టి దానిపై నొక పాషాణమును పెట్టవలయును పిమ్మట సచ్చట అష్టయోగినులను, ఐంద్రీ, మాహేశ్వరీ, వారాహి, నారసింహి, వైష్ణవి, కుమారి, లక్ష్మి బ్రాహ్మీదేవతలను పూజించవలయును. గణపతి, వటుక క్షేత్ర పాలకులను కూడా పూజచేసి వారికి ప్రత్యేకముగా ధూపదీపములను మద్య మాంసాదు లతో బలిని ఇవ్వవలయును. ఈ ప్రకారముగా చేయుటవలన సేనాస్తంభనము, ప్రబలమగు సంఘశత్రుత్వ స్తంభనము గలుగును. ఇది శంకరునిచే చెప్పబడిన దగుటవలన తప్పకజరుగును. ఈ యోగమును చేయుటచే బలవద్విరోధములు సంఘశత్రుత్వ ములుమున్నగునవి సులభముగాస్తంభీభూతము లగును.

రక్షణ మంత్రము

"ఓం హనీదం స్వాహా"

విధానము: ఇంద్రజాలము మొదలైన గారడీ విద్యలు చేసేటప్పుడు ఈ మంత్రముచే విభూతిని ఏడుసార్లు అభిమంత్రించి నుదుట బొట్టు పెట్టుకొన్న యెడల దేహము రక్షింపబడి ఎట్టి ప్రమాదము కలగకుండా వుండును.

శుభాశుభ కథన మంత్రము

"ఓం హ్రీం శ్రీం హ్రీం ఐం హ్రాహ్రీ క్షాం క్షీం క్షూం క్షేం క్షః ఫట్ స్వాహా"

విధానము : సాధకుడు తూర్పుముఖముగా కూర్చుండి పైన పేర్కొనబడిన మంత్రమును వెయ్యిసార్లు జపించవలెను. భూమిపై పరుండవలెను బ్రహ్మచర్యవ్రతము పాటించు చుండవలెను. రోజుకు ఒకసారిభోజనము చేయవలయును. ప్రతి దినము ఈ ప్రకారముగా చేయుచుండెడి సాధకుడు శుభాశుభములను చెప్పుటకుసమర్థుడగును. అనగా మంచి చెడ్డల విషయములో అతడు చెప్పెదంతా నిజముగు చుండును.

ప్రమాద రక్షణ మంత్రము

ధార్ ధార్ ఖండధార్ బాంధూ తీన్ లార్ ఉడే లోహవాలా గేహూన్ పేర్ రక్షా శ్రీ గోరఖ్ లోహ కా కడా మూంఛ్ కాలాలా హనుమాన్ కర్టీ లాల్ లాహ్ పింజ్ లాగే న పైపీ ధార్ శర్ట్ హంచా పింజ్ కాంచా పురోమంత్రి ఈశ్వరో ఉ వాచా"

విధానము : ఈ మంత్రముచేత మట్టిని యిరవై ఒక్కసార్లు అభిమంత్రించి సాధకుడు ఆ మట్టిని తన శరీరమునకు పట్టించుకొనిన యెడల కత్తులవలనగాని, కత్తెరలవలనగాని, సూదులు మొదలైన పదునుగల పనిముట్లచే ఎట్టి ప్రమాదములు కలగకుండా వుండును.

గాయములు, పుండ్లు మానే మంత్రము

"హర్ హర్ విజహర్ హర్ బాంధూ హతుబార్ పూటే అల్ న ఊపజే ఘాస్ పేర్ రక్షా శ్రీ గోరఖ్ నాథ్"

విధానము: ఈ మంత్రమును ఏడుసార్లు చదువుచూ, గాయములు పుండ్లు పైన ఏడుసార్లు వూదుచుండిన యెడల గాయములు పుండ్లు త్వరగా మానిపోవును.

లోహాంజన మంత్రము

"ఓం నమో భగవతే రుద్రేశ్వరాయ నమోరుద్రాయ వ్యాఘ్రచర్మ పరీధానాయ డమరుకచంద్ర కళాధరాయ స్వాహా"

విధానము: (1) నల్లకుక్కను తెచ్చి ఒకరోజు ఉపవాసముంచవలెను. తరువాత నల్లనువ్వులు తెచ్చి పాలలో కలిపి పైమంత్రముచేత మూల ఎనిమిదిసార్లు అభిమంత్రించవలెను. ఆనువ్వులు పాలు, కుక్కచేత తినిపించవలెను. ఆకుక్క విసర్జించిన మలములో వచ్చే నువ్వులను గానుగ ఆడించి నూనెతీయించవలెను. ఆ నూనెతో దీపము వెలిగించి కాటుకబట్టి ఆ కాటుకను కండ్లకు పెట్టుకొన్న సాధకుడు యితరులకు కనబడకుండా అదృశ్యమగు చుండును.

(2) ఊడుగ గింజల నూనెలో వనమువానబెట్టి పై మంత్రము చేత ఏడుసార్లు అభిమంత్రించి, ఏడురోజులు నిలవవుంచి వనము పైకితీసి మరల పైమంత్రముచేత అనవను

Scanned with OKEN Scanner

ఏడుసార్లు అభిమంత్రించి ఆవసకొమ్మును బుగ్గను పెట్టుకొన్న సాధకుడు యితరులకు కనపడకుండా అదృశ్యుడగుచుండును.

(3) ఊడుగనూనెలో పావురముల రెట్టలు కలిపినూరి, దానిని పైమంత్రముచేత యిరువై ఒక్కసార్లు అభిమంత్రించి ఆ కల్కమును, నుదుట తిలకముగా ధరించిన సాధకుడు ఎదుటి వారికి కనపడకుండా అదృశ్యుడగు చుండును.

పరతంత్ర, పరమంత్ర పరయంత్ర ప్రయోగములను నశింపజేసే మంత్రము

"ఊంటంటవేద్ పలటంకాయా ఉటర్ అనా బచ్చా గురూనే ఋషియానే సత్తనామ్ ఆదేశ్ గురుకో"

విధానము : నాలుగుత్రోవలు కలిసేచోట పంచదార పానకముపోసి, దానిపై సారాపోసి పైమంత్రమును పదుకొండుసార్లు చదివి సాధకుడు తనయింటికి రావలయును. అవసరమువచ్చినప్పుడు ఆ నాలుగు త్రోవలు కలిసే చోటునుండి ఏడుకంకర రాళ్ళు తీసుకువచ్చి పైన పేర్కొనబడిన మంత్రముచేత యిరువై ఒక్కసార్లు అభిమంత్రించవలెను. ఆ రాళ్ళలో నాల్గింటిని నాల్గు దిక్కులకు విసిరివేసి మూడురాళ్ళను తనదగ్గర అట్టే పెట్టుకొనవలెను ఆ రాళ్ళను ఒకటి రెండు రాళ్ళలో చేర్చి చేతబడి ప్రయోగములు కలిగినవారిని పైమంత్రముల చదువుచూ కొట్టిన యెడల యితరులచే చేయబడిన యంత్రతంత్ర ప్రయోగాదులన్నీ పటాపంచలై పోయి ఆరోగ్యముగా వుండును.

పిచ్చికుక్కకాటు హరించేమంత్రము

"ఓం గాంధారీ స్వాహా"

విధానము: పై మంత్రముచేత విభూతినియిరువై ఒక్కసార్లు అభిమంత్రించి, పిచ్చికుక్క కరిచినచోట చల్లుచుండిన యెడల విషము హరించుకుపోయి ఆరోగ్యముగా వుండును.

ఉచ్చాటయోగములు

నారాయణాస్త్ర మంత్రము

మంత్రము

హరిః ఓం నమోభగవతే శ్రీనారాయణాయ నమో నారాయణాయ విశ్వమూర్తయేనమః శ్రీ పురుషోత్తమాయ యనస్ప్ర స్త్రం ప్రత్యక్షంవా పరోక్షంవా అజీర్ణంపంచవిధా చికాం హన హన ఏకాహికం ద్వ్యాహికం త్ర్యాహికం చాతుర్థికం జ్వరం నాశయ నాశయ చతురశీతి వాతాన్ అష్టాదశకుష్టాన్ అష్టాదశక్షయరోగాన్ హనహన సర్వ దోషాన్ భంజయ భంజయ తత్సర్వంనాశయ నాశయ శోషయ శోషయ ఆకర్షయ ఆకర్షయ శత్రూన్ మారయ మారయ ఉచ్చాట యోచ్చాటయ విద్వేషయ విద్వేషయ స్తంభయ స్తంభయ నివారయ నివారయ విఘ్నేర్హ నహన దహ దహ మథ మథ విధ్వంసయ విధ్వంసయ చక్రం గృహీత్వా శీఘ్రమాగచ్ఛా గచ్ఛ చక్రేణ హత్వా పరవిద్యాం ఛేదయ ఛేదయ భేదయ భేదయ చతుశ్శీతాని విస్ఫోటయవిస్ఫోటయ అర్శవాత శూలదృష్టిసర్ప సింహవ్యాఘ్ర ద్విపద బాహ్యాన్దివిభువ్యం తరిక్షే అన్యే ఒపికేచిత్ తాన్ ద్వేషకాన్ సర్వాన్ హన హన విద్యున్మేఘ నదీ పర్వతాటవీ సర్వస్థాన రాత్రి దినపథ చోరాన్వశంకురుకురు హరిః ఓం నమో భగవతే హ్రీం హుం ఫట్ స్వాహా ఠం ఠం ఠం ఠం ఠం నమః ఇతి నారాయణాస్త్రం మంత్రః ।

అస్య విధానం :

శ్లో । విషావిద్యా మహానామ్నీ పురాదత్తా మరుత్వతే ।
అసురాన్ జితవాన్సర్వాంచ్ఛక్రస్తు బలదానవాన్ ।
యఃపుమాన్ పఠతే భక్త్యావైష్ణవో నియతాత్మనా ।
తస్యసర్వాణి సిద్ధ్యంతియచ్చదృష్టిగతం విషం
అన్యదేహవిషంచైవ నదేహేసంక్రమేద్ధ్రువం ।
సంగ్రామేధారయత్యంగేశత్రూన్ వైజయతే క్షణాత్ ।
అతః సర్వోజయస్తస్య విఘ్నస్తస్యనజాయతే
కిమత్రబహునోక్తేన సర్వసౌభాగ్యసంపదః ।
లభతేనాత్రసందేహో నాన్యధాతుభవేదితి
భూర్జపత్రేలిఖేన్మంత్రం గోరోచనజలేనచ
ఇహగంవిద్యాంస్వకే బద్ధ్వా సర్వరక్షాంకరోతుమే ।
పురుషస్యాదవాస్త్రీణాం హస్తేబద్ధ్వా విచక్షణః ।
విద్రవంతిచవిఘ్నానివిభవన్తి కదాచన
నభయంతస్య కుర్వంతి గగనేబాస్కరాదయః ।
భూతప్రేత పిశాచాశ్చ గ్రామగ్రామేచడాకినీః ।
శాకినీషు మహాఘోరవేతాళాశ్చ మహాబలాః ।
రాక్షసాశ్చ మహారౌద్రా దానవాబలినోహియే ।
అసురాశ్చసురాశ్చైన అష్టయోనిశ్చ దేవతాః ।
సర్వత్ర స్తంభితాతిష్ఠేత్ మంత్రోచ్చారణమాత్రతః ।
సర్వహత్యాప్రణశ్యంతి సర్వం ఫలతినిత్యశః ।
సర్వేరోగా వినశ్యంతి విఘ్నస్తస్యనబాధతే ।
ఉచ్చాటనే ఒ పర్ణాహేతు సంధ్యాయాం మారణేతథా ।
శాంతికేచార్ధ రాత్రేతు తతోర్ధ్వసర్వకామికః
ఇదంమంత్రరహస్యంచనారాయణాస్త్రమేవచ ।
త్రికాలంజపతేనిత్యంజయంప్రాప్నోతిమానవః ।
ఆయు రారోగ్యమైశ్వర్యం జ్ఞానంవిద్యా పరాక్రమం
చింతితార్థం సుఖప్రాప్తిం లభతేనాత్ర సంశయః ।

విధానము : ఈ నారాయణాస్త్ర విద్య పూర్వ కాలమున గరుత్మంతున కివ్వబడినది. ఈ అస్త్రమంత్రము నుపాసించి గరుత్మంతుడు సమస్త రాక్షసులను జయించెను. మరియు దేవేంద్రుడు ఉపాసించి బలమైన దానవులను జయించి వున్నాడు. గనుక నీ అస్త్ర విద్యను ప్రతి మనుష్యుడు నియమముగా జపము చేసినయెడల సమస్త ఉపద్రవములకు ఉచ్చాటనమై సుఖము లభించును. దీనిని జపించువారలకు సర్వకార్యములు సిద్ధించును. దీనిని జపించు వారికి యేవిధమైన దృష్టి గత విషదోషము గలుగదు. దీనిని జపించువారు ఇతరులను చూచిన యెడల వారి శరీరమందుగల దృష్టి గత విషదోషములు సులభముగా తొలగి పోవును. ఈ మంత్రమును భూర్జరపత్రముపై గాని, రాగిరేకుపై గాని, వ్రాసి ధరించిన యెడలవివాదమున వెంటనే శత్రువులకు ఉచ్చాటనమై జయము సంభవించును. విఘ్నములు తొలగి పోవును. మరియు సర్వ సౌభాగ్య సంపదలు గలుగును. ఇందు సంశయములేదు. ఇంతియగాక ఈ మంత్రమును భూర్జరపత్రము నందు గోరోచనజలముతో వ్రాసి, దానికి యథావిధిగా పూజనుచేసి పురుషుడుగాని, స్త్రీగాని ధరించిన యెడల నిది ఎల్లప్పుడు రక్షించు చుండును. ఎప్పుడును విఘ్నములు గలుగవు. భయము గలుగదు భూత ప్రేత పిశాచములు శాకినీ డాకినీ భేతాళాది బ్రహ్మ రాక్షసులు రాక్షసాది గ్రహములు మున్నగునవి సులభముగా ఉచ్చాటనమై సుఖము, ఆరోగ్యము గలుగును. ఈ మంత్రమును ఉచ్చరించిన మాత్రముననేరాక్షసులు, దేవతలు అష్టయోనిదేవతలు స్తంభించును. సర్వరోగములు హరించును విఘ్నములు బాధించవు. ఈ మంత్రమును ఉచ్చాటన కార్యార్థమై అపరాహ్ణమందును, మారణ కర్మలకు సాయంకాలమునందును శాంతి కర్మలకు

Scanned with OKEN Scanner

అర్ధరాత్రియందును జపము చేసిన యెడల వెంటనే కోరికలు నెరవేరును.

ఈ నారాయణాస్త్రమంత్రమును మూడు కాలములందును యథాశక్తిని జపము చేయువారలకు ఎల్లప్పుడు తప్పక జయము గలుగును మరియు ఆయుర్దాయము, ఆరోగ్యము, ఐశ్వర్యము జ్ఞానము, విద్య పరాక్రమము, వాంఛాసిద్ధి, సుఖప్రాప్తి మున్నగునవి సులభముగా సంప్రాప్తించు ననుటలో సందేహములేదు.

చోరోచ్చాటనము

శ్లో ॥ జలేరక్షతు వారాహః స్థలేర క్షతువామనః ।
అటవ్యాం నారసింహశ్చ సర్వతః పాతుకేశవః ।
జలేరక్షతుసందీశః స్థలేరక్షతుభైరవః
అటవ్యాం వీరభద్రశ్చ సర్వతః పాతుశంకరః ।
అర్జునః ఫల్గునోజిష్ణుః కిరీటిశ్వేత వాహనః ।
బీభత్సుర్విజయః కృష్ణః సవ్యసాచీ ధనంజయః ।
త్రిస్రోభార్యాః కపల్లస్య వాహినీ మోహినీసతీ ।
తాసాం స్మరణ మాత్రేణచోరో గచ్ఛతి నిష్ఫలః ।
వాహినీ, మోహినీ, సతీ ।
ఇదం పవిత్ర్యాశయనం కార్యంతేన చోరో నిష్ఫలోగచ్ఛేత్

విధానము : ఈ పై మూడు శ్లోక మంత్రములను పఠించి పరుండిన యెడల చోరులు నిష్ఫలురై వెళ్ళిపోదురు.

మరణ యోగములు

గ్రహనాశన భూతేశ్వర మంత్రము

మంత్రము : ఓం నమో భగవతే భూతేశ్వరాయ కలివఖాయరౌద్ర దంష్ట్రాకరాళ వక్త్రాయ త్రినయనాయ ధగధగితపింగ లలాటనేత్రాయ తీవ్రరోష నలామితతేజసే పాశకుశాం ఖట్వాంగ డమరుధనుర్బాణముద్గరాభయ దండత్రా సముద్రా వ్యయానంద భరితాయ కోదండ మండితాయ కపిలజటా జూటార్ధ చంద్రధారిణే భస్మరాగ రంజిత విగ్రహాయ ఉగ్రఫణికాం కూలాటోప మండిత కంఠదేశాయ జయ జయ భూత నాథా ఽమరాత్మన్ రూపం దర్శయ దర్శయ నృత్య నృత్య చం చం పాశేన బంధయ బంధయ, హుం కారేణ త్రాసయ త్రాసయ వజ్రదండేన హన హన నిశితఖడ్గేన భింధిభింధి శూలా గ్రేణ భింధిభింధి ముద్గరేణ చూర్ణయ చూర్ణయ సర్వగ్రహానావే శయావేశయ స్వాహా ॥

అన్య విధానము :

శ్లో ॥ గుగ్గులుంమధు నాక్తేన ఘృతేనసహధూపయేత్ ।
మంత్రేణ తేనహోతవ్యంతర్జయేద్గ్ర హపీడితం ।
గ్రహావిష్టేన చైతస్మై దీయతేబలిరుత్తమః ముక్తోభవతిత
స్మాచ్చ సంశయోనాస్తిత త్రవ ॥

విధానము : పై మంత్రములతో విభూతిని అభిమంత్రించి పెట్టిన యెడల గ్రహనాశనమగును. మరియు గుగ్గిలము, తేనె, నెయ్యి కలిపి ధూపము వేసినను వెంటనే గ్రహబాధ తొలగిపోవును. గ్రహమున్న వారు స్వయముగా ఈ మంత్రమును ప్రతినిత్యము జపము చేసిన యెడల త్వరలో గ్రహబాధల నుండి విముక్తులై ఆరోగ్య వంతులగుదురు.

భూతోపద్రవ నాశన మంత్రము

ఉడ్డీశతంత్రే :

మంత్రము : ఓం నమో భగవతే నారసింహాయ, ఘోర రౌద్ర మహిషాసురరూపాయ, త్రైలోక్యాడంబరాయ. రౌద్ర క్షేత్రపాలాయ, హ్రాం హ్రాం క్రీ క్రీం క్రీమితి తాడయ తాడయ మోహయ మోహయ ద్రంభి ద్రంభి క్షోభయ క్షోభయ మోహయ ఆభి ఆభి సాధయ సాధయ హ్రీం హృదయే ఆం శక్తయే హ్రీంలలాటే బంధయ బంధయ హ్రీం హృదయే స్తంభయ స్తంభయ కిలి కిలి ఈం హ్రీం ఢాకినీం ప్రచ్ఛాదయ ప్రచ్ఛాదయ శాకినీం ప్రచ్ఛాదయ ప్రచ్ఛాదయ భూతం ప్రచ్ఛాదయ ప్రచ్ఛాదయ ప్రభూతం ప్రచ్ఛాదయ ప్రచ్ఛాదయ స్వాహా రాక్షసం ప్రచ్ఛాదయ ప్రచ్ఛాదయ బ్రహ్మరాక్షసం ప్రచ్ఛాయ ప్రచ్ఛాదయ సింహినీ పుత్రం ప్రచ్ఛాదయ ప్రచ్ఛాదయ ఢాకినీ గ్రహం సాధయ సాధయ శాకినీ గ్రహంసాధయ సాధయ అనేనమంత్రేణ ఢాకినీ శాకినీ భూత ప్రేత పిశాచాద్యే కాహ్నిక ద్వ్యాహ్నిక త్ర్యాహ్నిక చాతుర్థిక పైత్తిక వాతిక శ్లేష్మిక సన్నిపాత కేసరి ఢాకినీ గ్రహాదీన్ ముంచ ముంచ స్వాహా ॥

విధానము : ఈ మంత్రముతో విభూతినిగాని, జలమునుగాని అభిమంత్రించి విభూతిని ధరింప చేసినను, జలమును త్రాగించినను భూతబాధలు భూతజ్వరము, ఉన్మాదము ఏకాహికాది వివిధ జ్వరములు వెంటనే నశించును.

ఈగలు పోవుటకు

శ్లో ॥ తక్రపిష్టేనతాళేన లేపయేత్పుత్రికాకృతిం ।
తామాఘ్రాయ వగృహ్యస్తి మక్షికావ్రాతసంశయః ।

తా : హరితాళమును మజ్జిగలో కలిపినుండవలయును. దానిని ఒక బొమ్మకు లేపనము చేసి యింటిలో పెట్టినయెడల, నా వాసనను అఘ్రాణించునరికి నా గృహమందుండు ఈగలన్నియు పారిపోవును.

ఎలుకలు పోవుటకు

శ్లో ॥ శ్వేతార్క దుగ్ధకుల్మాషం తిలచూర్ణసమన్వితం ।
అర్కప్రతేషువిన్యస్తం మూషకాస్తకరంగృహే ।

తా : తెల్లజిల్లేడుపాలు, కారుమినుములు (అలచందలు) నువ్వులు వీటిని చూర్ణముచేసి ఆ చూర్ణమును జిల్లేడు ఆకులో పెట్టి ఇంటిలో పెట్టిన యెడల ఎలుకలన్నియు నశించును.

క్షేత్రోపద్రవ నాశనం

శ్లో ॥ అథక్షేత్రస్య సస్యానాం సర్వోపద్రవ నాశనం ।
వాలుకాశ్వేత సిద్ధార్థాన్ ప్రక్షిపేత్ క్షేత్రమధ్యతః ।
శలభాః సర్పకీటాశ్చ వరాహమృగ మూషికాః ।
మక్షికాస్త్రత్రనో యాంతి మంత్రవిద్యా ప్రభావతః ।

విధానము : భూమియందు సస్యములకు గలుగు ఉపద్రవములు నశించు విధానము చెప్పబడుచున్నది. ఎల్లనగా కూతురుముడను (నాగదోష) తెల్లావాలు వీనిని కలిపి 'ఓం నమః సురేభ్యః వలజః జవసరి సరిసరి రజ సరిసరిమలి స్వాహా ఓం సురేభ్యోనమః" అని నమస్కారముజేసి, "విద్యాం ప్రయోజయామీతి విద్యామేసిద్ధ్యతు స్వాహా ॥ అభిలజంబూకానాం మృగాణాంశ కానామన్యేషాం ప్రాణినాం శలభాదీనా మన్యేషాం ప్రాణినాం తుండబంధనం కరోమిత్యత్ర ప్రాణే కృత్యస్య వృతేన పాపేన లిప్యతే యంత్రం మంత్రం వ్యతిక్రమతి స్వాహా" అను మంత్రముతో ఏడుసార్లు అభిమంత్రించి భూమి యందు చల్లిన యెడల ఆసస్యమునకు వివిధముగు ఉపద్రవములు గలుగవు

Scanned with OKEN Scanner

మరియు ఎలుకలు, పక్షులు, కీటకములు పశుపక్షి మృగాదులు మున్నగువాని వలన యెట్టిదగు ఉపద్రవములు సంభవింపవు.

వాటికా (తోట) రక్షణకు

మంత్రము : "ఓం నమో నగరూఢాయ హాయ హర హర శిం హాయహరహర శిలసర్వేషాం ప్రాణినాంతుండబంధనం కురుకురు హాంఫట్ స్వాహా ఉజ్జయినీ నగరీ భైరవోలే మహాదేవ లాండాపూర్ హనుమంత సాక్షి అస్తు అస్తు"

విధానము : ఈ మంత్రముతో చందనము ఆవాలును నూరి ఎనిమిది పర్యాయములు అభిమంత్రించి వాటికా (తోట) మధ్యలో పాతిపెట్టిన యెడల అచ్చట పుష్పములు, ఫలములు మున్నగువానికి ఉపద్రవములు గలుగ నేరవు.

పక్షి బాధా నివారణ

శ్లో॥ దేవదాలీ చ సిద్ధార్థం గుటికాం కార యేద్బుధః ।
క్షేత్రమధ్యే తు నిక్షిప్య సర్వపక్షి భయంహరేత్ ॥

తా : దేవదాలి, తెల్లావాలు రెండును కలిపి మెత్తగా నూరి, గుటికగా చేయవలయును. ఆ గుటికను భూమియందు పాతిపెట్టిన యెడల నచ్చట వివిధములగు పక్షులభయమును పోగొట్టును.

సస్య వృద్ధి

శ్లో॥ పూర్వాషాఢాఖ్య ఋక్షేతు వందా విల్వస్యకాం ।
సస్యమధ్యేక్షిపేత్తేన సస్యవృద్ధిర్భవేద్ధ్రువం ॥

తా : పూర్వాషాఢా నక్షత్రమునందు బ్రాండబదనికను తెచ్చి సస్యమధ్య మందు పాతిపెట్టినయెడల సస్యవృద్ధి యగును.

పశువులు పాలిచ్చుట

మంత్రము : ఓం హాం కారిణీ స్రవన ఓం కీలం

విధానము : ఈ మంత్రమును ముందుగా పదివేలు పర్యాయములు జపముచేసి మంత్రసిద్ధిని బొందవలయును. పిమ్మట నైమంత్రముతో గడ్డిని అభిమంత్రించి పశువులకు తినిపించిన యెడల ఎక్కువగా పాలిచ్చును.

జన్మ వంధ్యా చికిత్స

శ్లో॥ సమూలపత్రాం సర్పాక్షీం రవివారే సముద్ధరేత్ ।
ఏకవర్ణగ వాంక్షీరే కన్యాహస్తేన పేషయేత్
ఋతుకాలేపి దేవ్యంధ్యాపేల్లార్థం తద్దినేదినే ।
క్షీరశాల్యన్న ముద్గంచలమ్యా హారం ప్రదాపయేత్
ఏవంసప్తదినం కుర్యాద్వంధ్యా భవతి గర్భిణీ ।
ఉద్వేగంభయశోకం చవది వాన్నిద్రాం విసర్జయేత్ ।
సకర్మ కారయేత్కించిత్ వర్జయేచ్ఛ్రీతమాతపం ।
నత యాపదమాం సేవాం కారయేత్పూర్వవత్క్రియాం
పతిసంగాద్గర్భలాభో న్యాత కార్యావిచారణా ।

తా : ఆదివారమురోజున సర్పాక్షిని సమూలముగా తీసికొని వచ్చి ఒకే రంగుగల ఆవుపాలతో వివాహముకాని కన్యచే నూరించవలయును. పిమ్మట దానిని ఋతుకాలదినము నుండి వరుసగా ఏడుదినములు దినము ఒక్కొంటికి తులమున్నర చొప్పున జన్మవంధ్యకునియిచ్చి త్రాగించవలయును. ఈ ఔషధము సేవించునపుడు స్త్రీ పాలు అన్నము, పెసరపప్పు కొంచెగా భుజింపవలయును. ఇతర ఆహారములను భుజింప కూడదు. ఈ ప్రకారముగా యేడుదినములుచేసిన యెడల గర్భవతి యగును. ఎక్కువగా పనులుచేయుట, భయము, దుఃఖము పొందుట పెద్దుట పగటియందు నిద్రించుట మున్నగువానిని విసర్జించవలయును. ఎక్కువ వరిలో తిరుగరాదు. విశేషముగా ఎండలోనికి వెళ్ళకూడదు ఈ ప్రకారముగా చేయుచు ఋతు దినములలో పతిసంగమును చేసిన యెడల ఆ స్త్రీ గర్భము ధరించును.

శ్లో॥ ఏకమేవతు రుద్రాక్షం సర్పాక్షీకర్షమాత్రకం ధూర్వవచ్చ
గవాంక్షీరే ఋతుకాలే ప్రదాపయేత్ దుహాగణే మంత్రేణ
రక్షా కవ్యాను బంధయేత్ । ఏవంసప్త దినంకుర్యా
ద్వంధ్యాభవతిపుత్రిణీ ।

విధానము : ఒక రుద్రాక్షము, ఒక కర్షము యెత్తు సర్పాక్షిని తీసికొనివచ్చి ఒకే రంగుగల ఆవుపాలతో వివాహము కాని కన్యచే నూరించవలయును. పిమ్మట దానిని "ఓం దధిమ్మహా గణపతే రక్షామృత సత్పుత్రం దేహి" అను గణేశ మంత్రముతో వెయ్యి పర్యాయములు అభిమంత్రించి, ఋతుదినము మొదలు వరుసగా యేడుదినములు సేవించిన యెడల ఆ స్త్రీ గర్భమును ధరించి పుత్రవతి యగును.

శ్లో॥ పత్రమేకం పలాశస్య గర్భిణీ పయసాన్వితం ।
పీత్వా చలభతే పుత్రం రూపవంతం నవంశయః ।
పథ్యముక్తం యదాహార్యం తద్వ్యత్సర్గాగావది ।

తా : మోదుగ చెట్టు ఆకును గర్భిణీ స్త్రీ యొక్క పాలతో నూరి ఋతుదినములలో ఏడు దినములు వరుసగా సేవించిన యెడల ఆ స్త్రీ గర్భవతి యగును. పథ్యము, నియమములు మున్నగునవి పూర్వయోగములో వ్రాసిన ప్రకారముగనే జరుపవలయును.

శ్లో॥ కృష్ణాపరాజితమూలం బస్తక్షీరేణ సంపిబేత్ ।
ఋతుస్నాతా త్రిదాహాతవంధ్యా గర్భధరాభవేత్ ।

తా : నల్లవిష్ణుక్రాంతవేరును తీసుకొని మేకపాలతో నూరి ఋతుస్నానమైన దినము మొదలు వరుసగా మూడు దినములు సేవించిన యెడల ఆ స్త్రీ గర్భవతి యగును.

శ్లో॥ గోక్షురస్య చబీజంచ పిబేన్నిర్గుండి కారసైః
ఋతౌనిపీయమానాతు గర్భోభవతినిశ్చితం ।

తా : పల్లేరు విత్తనములను చూర్ణముచేసి చూర్ణమును వావిలి ఆకురసములో ఋతుస్నానమైనది మొదలు ఏడు దినములు సేవించిన యెడల ఆ స్త్రీ గర్భమును ధరించును.

గర్భస్రావరక్ష

శ్లో॥ నీలోత్పల మృణాలాని మధుకంశర్కరాతిలాః
స్రవమాణేషుగర్భేషు గర్భస్థాపనముత్తమం ।

తా : నల్లకలువ కాడలు, యష్టిమధుకము, పంచదార నువ్వులు కలిపి సేవించిన యెడల గర్భస్రావము గలుగకుండా కాపాడును.

శ్లో॥ కువలయకందం పతిలంపీత్వా క్షీరేణ మధుసితయా
యుక్తంగురుతరరోపైర్ప్రాలితం గర్భం సంస్థాపయేదాశు

తా : కలువదుంప రసము, నువ్వులు, పాలు, తేనె, పంచదార కలిపి సేవించినయెడల కఠినతర వాలనములతో గూడిన గర్భము కూడా స్రవింపజాలదు.

సుఖ ప్రసవోపాయము

శ్లో॥ ఉత్తరాభిముఖం గ్రాహ్యం శ్వేతగుంజీయ మూలకం ।
కట్యాంబద్ధానిముక్తంచ గర్భపుత్రంత్రు తత్క్షణాత్ ।

తా : ఉత్తరాభిముఖముగానున్న తెల్లగురివింద వేరును తెచ్చికటి ప్రదేశము నందు కట్టిన యెడల వెంటనే సుఖప్రసవ మగును.

Scanned with OKEN Scanner

శ్లో॥ వానకస్యచమూలంతు చోత్తరంతు సముద్ధరేత్।
కట్యాంబద్ధ్వాసప్తమాత్రేస్సుఖం నారీ ప్రసూయతే।

తా : ఉత్తరదిశగా పారిన అడ్డరసపు చెట్టు వేరును తీసుకొనివచ్చి ఏడుదారములతో కట్టి దానిని కటి ప్రదేశమునందు ధరించిన యెడల వెంట ఆ స్త్రీకి సుఖప్రసవమగును.

శ్లో॥ గుంజాలతోర్మూల యుగం విధానా
దుత్పాట్య పుష్యేరవౌనిబద్ధం।
కటీతలేమూర్ధని నీల సూత్రైః
క్షిప్రం ప్రసూతిం కురుతేంగనాయాః।

తా : గురివెంద చెట్టుయొక్క రెండువేళ్ళను సమంత్రకముగా పుష్యమీ నక్షత్రము ఆదివారము రోజున తీసికొనివచ్చి, నల్లసూత్రముతో కట్టి, కటి ప్రదేశమునందుగాని, శిరస్సునగాని కట్టినయెడల వెంటనే ఆ స్త్రీకి సుఖప్రసవమగును.

సుఖ ప్రసవవకర మంత్రము

ఓం మన్మథ ఓం మన్మథ ఓం మన్మథ మన్మథ వాహిని లంబోదరముంచ ముంచ ముంచ స్వాహా।

అస్య విధానం :

శ్లో॥ అనేన మంత్రేణ జలంసుతప్తం
పాతుంప్రదేయం శుచివానరేణ।
తో యాభిపానా త్తలుగర్భవత్యాః।
ప్రసూయతేక్షిప్రతరం సుఖేన।

తా : ముందుగా "ఓ మన్మథ ఓం మన్మథ ఓం మన్మథ మన్మథ వాహిని లంబోదర ముంచ ముంచ స్వాహా" అను మంత్రమును పదివేల పర్యాయములు జపముచేసి సిద్ధిచేసుకొనవలయును. పిమ్మట నెవరైనను గర్భవతి ప్రసవమగుబాధను బొందుచుండిన యెడల అపుడు వేడినీళ్ళను పైమంత్రముతో ౧౬ పర్యాయములు అభిమంత్రించి త్రాగించిన యెడల ఆ స్త్రీ వెంటనే సుఖముగా ప్రసవించును.

బాలగ్రహ నివారణము

శ్లో॥ దాడిమస్యతువందాకం జ్యేష్ఠాఋక్షేనముద్ధరేత్।
ద్వారేబద్ధంతు బాలానాంసర్వగ్రహనివారణం।

తా : జ్యేష్ఠానక్షత్రమందుదానిమ్మ చెట్టు బదనికను తెచ్చి ద్వారమునకు కట్టిన యెడల ఆ గృహములో బాలగ్రహములు ప్రవేశించవు.

శ్లో॥ పుష్యార్కే శ్వేతగుంజాయామూలముద్ధృత్యధారయేత్।
బాలానాంకంఠదేశేచ ఢాకినీభయనాశనం।

తా : పుష్యమీనక్షత్రము ఆదివారము రోజు తెల్లగురివెంద చెట్టువేరును తీసుకువచ్చి బాలురకంఠ ప్రదేశమునందు కట్టిన యెడల ఢాకినీ మున్నగుగ్రహముల భయము, బాధలొంగి పోవును.

అక్షయ కరయోగములు

శ్లో॥ ఋక్షేచపూర్వఫల్గున్యాం దాడిమీవృక్షసంభవం।
వృక్షాదనీధనేదేయ మక్షయం భవతి ధృవం।

తా : పూర్వఫల్గునీ నక్షత్రమందు దానిమ్మ చెట్టు బదనికను సమంత్రముగా తెచ్చి ధనాగారమునందు పెట్టిన యెడల నచ్చట ధనము అక్షయముగా నుండును.

శ్లో॥ వందాకంతు మఘా ఋక్షం బహువారక వృక్షజం।
ధాన్యాగారే ప్రదాతవ్యమక్షయం భవతి ధృవం।

తా : మఘాన నక్షత్రమందు విరుగుడు చెట్టు బదనికను సమంత్రకముగా తీసుకొని వచ్చిధాన్యాగారములో పెట్టిన యెడల నచ్చట ధాన్యము అక్షయముగా నుండును.

అధికాహారము భుజించుటకు

శ్లో॥ బ్రధ్నకేనాపి వృక్షస్యపీఠం కృత్వాశనైః స్థితః
యోసౌభుంక్తే ష్మృతెస్సార్థం భోజనం భీమసేనవత్।

తా : జిల్లేడుచెట్టు చెక్కతో పీటచేయించి, ఆపీటపై కూర్చుని నిదానముగా చేతితో కలిపి భోజనము చేయునెడల భీమసేనునివలె ఎక్కువగా ఆహారమును భుజించువాడగును.

శ్లో॥ సంధ్యాయా మామ్రవృక్షస్య కర్తవ్యమభి మంత్రితం।
ప్రాతః పుష్పాణి సంగృహ్యమాలాం శిరసిధారయేత్।
కౌపీనం సంపరిత్యజ్య సభుంక్తే భీమసేనవత్।

తా : సంధ్యాకాలము నందు మామిడిచెట్టు వద్దకుపోయి మామిడిచెట్టును "ఓం నమస్సర్వ భూతాధి పతయే గ్రస గ్రస శోషయ శోషయ భైరవీ ఆజ్ఞాపయతి స్వాహా" అను మంత్రముతో అభిమంత్రించి, మరునాటిదినము ప్రాతకాలమున ఆ మామిడిచెట్టు పుష్పలను జాగ్రత్తగా తీసుకొనివచ్చి వానిని మాలనుచేసి, ఆమాలను శిరస్సున ధరించవలయును. పిమ్మట కౌపీనమును పరిత్యజించి భోజనము చేసిన యెడల భీమసేనునివలె భూరి ప్రమాణ ఆహారమును భుజించగలరు.

శ్లో॥ గృహీత్వా మంత్రితాన్ మంత్రీవిభీతతరుపల్లవాన్
ఆక్రమ్య దక్షిణాం జంఘా వింశత్యాహారభుగ్భవేత్।

తా : సారకుడు తాండ్రచెట్టుయొక్క చిగుళ్ళను ఓం నమః సర్వభూతాధి పతయే గ్రస గ్రస శోషయ శోషయ భైరవి ఆజ్ఞాపయతి స్వాహా" అను మంత్రముతో అభిమంత్రించి తీసికొనివచ్చి, ఆ చిగుళ్ళను వొక దండగాకట్టి ఆ దండను తన కుడిమోకాలునకుకట్టుకొనిన యెడల మామూలుగా భుజించు ఆహారము కంటె ఇరువది రెట్లు అధికముగా భుజించువాడగును.

ఆకలి దప్పులు లేకుండుట

శ్లో॥ అంత్రాణి కృకలాసస్య మజ్జాకారం చలీజకం।
విష్ఠ్యాకర్షుటే కాంకుర్యా త్రిలోహేన చ వేష్టితాం।
తాలుకే ధారయే న్నంచక్షుత్పి పాసాబాధతే

విధానం : తొండప్రేగులును, వాముగ గింజలలోని పప్పును కలిపిమూరి దానిని మూడు లోహములతో చేసిన తాయెత్తు నందు పెట్టవలయును పిమ్మట ఆ తాయెత్తును ఓం శాం సాం శరీర మమృతమాకర్షయ స్వాహా" అను మంత్రముతో అభిమంత్రించి నోటిలో పెట్టుకొనిన యెడల ఆకలి, దప్పికలు లేకుండును.

పండ్రెండు దినములు ఆకలిలేకుండ వుండుట

శ్లో॥ పద్మబీజం మహాశాలీ ఛాగీదుగ్ధేన పాచయేత్।
సాజ్యంచ పాయసం భుంక్త్వా ద్వాదశాహం క్షుధాపహం।

విధానము : తామరగింజలపప్పు, రాజనాల బియ్యము మేకపాలతో పాయసముగావండి, అందు నెయ్యిపోసి, ఆ పాయసమును పై మంత్రముతో అభిమంత్రించి త్రాగిన యెడల పండ్రెండు దినములవరకు ఆకలి యుండదు.

పదునైదు దినములు ఆకలి లేకుండుట

శ్లో॥ ఉదుంబరస్య జంబీర శాలిశింబీ శిరీషజం।
బీజం సంపూర్ణ్య చాజ్యేన భుక్త్వా పక్షంక్షుధాపహం।

తా : అతిగింజలపప్పు,నేరేడుగింజలపప్పు, రాజనాల బియ్యము, శింబిగింజలపప్పు, దిరిశనగింజలపప్పు వీట్లను సమభాగములుగాచూర్ణమునుచేసి చూర్ణమును చేతితో కలిపి "ఓం శాం సాం శరీరమమృత మాకర్షయ స్వాహా" అను

Scanned with OKEN Scanner

మంత్రముతో అభిమంత్రించి సేవించిన యెడల పదునైదు దినముల వరకు ఆకలి యుండదు.

ఒక నెల ఆకలి లేకుండుట

శ్లో॥ ఉదుంబర ఫలంపక్వ మింగుదీ తైలభావితం
భక్ష్యమానంక్షుధాం హన్తి పిపాసాంచ ననంశయః

విధానము : బాగుగాపండిన అత్తిపండును గారగింజల తైలములో భావనచేసి, పైన చెప్పబడిన మంత్రముతో అభిమంత్రించి భుజించిన యెడల ఒక మాసము వరకు ఆకలి యుండదు దప్పిక కూడ యుండదు.

శ్లో॥ అపామార్గస్య బీజాని త్యగ్యర్హాని ప్రసాదయేత్।
పాయసం ఛాగక్షీరై రెర్భక్షం మాసక్షుధాపహం ।

విధానము : ఉత్తరేణి విత్తులను దంచి పొట్టులేయుగా బియ్యమువలెనగును ఆ ఉత్తరేణి బియ్యమును మేకపాలతో పాయసమువండి, ఆ పాయసమును ఓం నమోభగవతే రుద్రాయ అమృతార్క మధ్యే సంస్థితాయ మమశరీరే అమృతం కురుకురు నః స్వాహా అను మంత్రముతో అభిమంత్రించి త్రాగిన యెడల నెలవరకు ఆకలి యుండదు.

జ్వర హరణ మంత్రము

హ్రీం క్లాం ఠః ఠః భోభో జ్వర శృణుశృణు హన హన గర్జ గర్జ ఏకాహికం ద్వ్యాహికం త్ర్యాహికం చతురాహికం సాప్తాహికం మాసికం అర్ధమాసికం వార్షికం ద్వైవార్షికం మౌహూర్తికం నైమిషం అట్ అట్ ఛట్ ఛట్ హుంఫట్ అముకస్య జ్వరం హన హన ముంచ ముంచ భూమ్యాంగచ్ఛ స్వాహా ।

విధానము : జ్వరమువచ్చిన మనుష్యుని పేర తొమ్మిది గుప్పిళ్ళ బియ్యము తీసికొని పిండివిసిరి దానియందు ఉప్పువోసి బొమ్మగా తయారుచేయవలెను. దానిపైన పసుపుపూసి పసుపుగుడ్డ జెండాలు నాలుగు దానియందు గ్రుచ్చవలెను. ఈ విధముగా మూడురోజుల వరకు రోగియొక్క పేరుచెప్పి ఉత్తర దిక్కున ఆ బొమ్మను వదలి పెట్టవలెను.

జ్వర మంత్రము

ఓం నమశ్చంద వజ్రపాణయే మహాయక్షసేనాధిపతయే ఓం జ్వర శృణు శృణు వర్ద్ధ వర్ద్ధ శిరో ముంచ ముంచ హృదయం ముంచ ముంచ ఉదరం ముంచ ముంచ కటిం ముంచ ముంచ ఊరుం ముంచ ముంచ హస్తౌ ముంచ ముంచ గాత్రాణి ముంచ ముంచ ఓం హం హం హుంఫట్ అముకస్య సర్వం జ్వరం నాశయ స్వాహా ।

విధానము : ఈ మంత్రమును ఒక వెయ్యి జపముచేసి సిద్ధి చేసుకొనవలెను. తరువాత భూర్జపత్రముపైన వ్రాసి కుమారి కన్యకచే వడకబడిన దారముతో చుట్టి రోగి శరీరము నకు కట్టవలెను.

మూడు రోజులకు ఒకరోజువచ్చే జ్వరమంత్రము

కాలీకుక్‌రీ వాత్ పిల్లావ్యం యూసారోధూర్‌పి ఆయూజి ఆయువాయ్ ధర్ ఇలోకాంశ్చలాయే మంత్రతీవ్ జాయా

విధానము : ఈ మంత్రము చదివి కుడిచేతిమీదుగా పూదిన రోగికి జ్వర నివారణయగును.

వశ్య ప్రయోగ మంత్రము

ఓం భగవతి భగదాయిని అముకీం మమవశ్యం కురుకురు స్వాహా ।

విధానము : ఈ మంత్రముతో గురువారమునాడు లవణమును అభిమంత్రించి ఎవరికి అన్న పానములందిత్తుమో వారు తప్పక వశమగుదురు.

ఇంకొక మంత్రము : ఓం హ్రీం మహా మాతంగేశ్వరి చాముండాలిని అముకీంవశ వశ దహ దహ మథమథ స్వాహా ।

విధానము : ఆదివారమునాడు ఎవరి పేర పాలు శర్కరలతో హోమము చేతురో వారు వశమగుదురు. పై చెప్పిన రెండు మంత్రములను పదివేలు జపముచేసిన సిద్ధికలుగును.

ఇతర మంత్రము : ఓం కామినీ రంజనీ స్వాహా ।

విధానము : ఈ మంత్రమును లక్కసిరాతో ఎవరిచేతి మీద వ్రాసిన వారు వశమగుదురు.

వశీకరణ మంత్రము

ఓం కుంభినీ స్వాహా ।

విధానము: ఈమంత్రముతో 108 సార్లు పుష్పమును అభిమంత్రించి ఎవరితో ఆఘ్రాణింపజేతురో వారు వశమగుదురు.

ఇంకొక మంత్రము : ఓం నమో నమః వినాసీరూపత్రి శూలే ఖడ్గహస్తే సింహారూఢే అముకంమే వశమాగచ్ఛ వశమాగచ్ఛ కురుకురు స్వాహా ।

విధానము : ఈ మంత్రమును భూర్జరపత్రముపైన వ్రాసి ఎవరి పేర ధూపము వేతుమో వారు వశమగుదురు ఈ మంత్రమును 7 లేదా 21 దినములు జపించి సిద్ధిపొందవలెను.

మృత సంజీవి మంత్రము

ఓం హౌం ఓం జూం సః భూర్భువః స్వః త్ర్యంబక యజామహే సుగంధిం పుష్టివర్ధనమ్ । ఉర్వారుక మివబంధనాత్ మృత్యోర్ముక్షీ యమామృతాత్ హౌం ఓం జూం సః

మరియొక మంత్రము : ఓం భూర్భువః స్వః ఓం హౌం జూం సః త్ర్య బకం యజామహేసుగ ధిం పుష్టివర్ధనమ్ । ఉర్వారుక మివబంధనాత్ మృత్యోర్ముక్షీయ యామృతాత్ భూర్భువః స్వరోం జూంసః హౌం ఓం।

విధానము : పైన చెప్పిన విధముగా సంపుటముచేసి ఒక లక్ష జపముచేసి దశాంశము హవనమొనర్చిన మృత్యువు తొలగి పోవును.

ఆవు, గేదెల పాలు వృద్ధి అయ్యే మంత్రము

ఓం నమో హాం కాలికే ప్రసవ ఓం శీతలమ్ ।

ఈ మంత్రముతో గడ్డి మొదలైన వాటిని అభిమంత్రించి పశువులకు తినిపించిన పాలు వృద్ధిగా యిచ్చును.

గర్భరక్షామంత్రము

హిమవదుత్తరే కూలే కీర్యశీ నామ రాక్షసీ తస్యాః స్మరణమాత్రేణ గర్భోభవతి అక్షయః ॥ అథోసేథోమ కాకపోకీజయేవలానీకా గర్భజాతే రాశిలీ జయే సుదుశక్త మేరితక్ష్ పురోమంత్రి ఈశ్వరోవాచ ।

ఈ మంత్రముతో అభిమంత్రించి నడుముకు దారము కట్టవలెను.

గర్భశూల నివారణ మంత్రము

కాళిమహాకాళి నమోస్తుతే హన హనదహదహ శూలత్రి శూలేన హాం ఫట్ స్వాహా ।

Scanned with OKEN Scanner

విధానము : ఈ మంత్రములో నీటిని మంత్రించి త్రాగించవలెను.

విషమ జ్వర హరణ మంత్రము

ఓం హ్రీం హ్రీం క్లీం సుగ్రీవాయ మహాబల పరాక్రమాయ సూర్యపుత్రాయ అమితేజసే ఏకాహికం ద్వాహికం త్ర్యాహికం చాతుర్థికం మహాజ్వర భూతజ్వర వేలజ్వర భయజ్వర క్రోధజ్వర వేలాజ్వర ప్రకృతి జ్వరాన్ దహ దహ పచ పచ ఆవయ ఆవయ మహావీర వానర రాజ సర్వాన్ ! బంధ బంధ హ్రాం హ్రీం హుంఫట్ స్వాహా ! అస్థిజ్వర జ్వరాయ మన సమస్త జ్వరప్రస్యతే

విధానము : ఈ మంత్రముతో యిరువది యొక్క సార్లు కోసినపూరిపతో విషమ జ్వరాదులు తొలగిపోవును.

గర్భస్రావ నివారణ మంత్రము

ఓం నమో గంగాధరారే గోరఖ్ బహోహోర్ ధీహర్ గోరఖ్ బేటా జాయ్ జయ్యద్రుల పూత యూశ్వర్ మాయా !

విధానము : ఈ మంత్రముతో అభిమంత్రించి కుమారీ కన్యచే వడకబడినసూలును నడుముచుట్టు కట్టిన స్రావము ఆగిపోవును.

తలనొప్పికి మంత్రము

మరగాయ్ దర్భమేం ఉవజా బచ్చా బచ్చాకే పేట మేం కచ్చాకచ్చా రేపేటరే ఉష్జాహి హిల్ జాకల్లై మేరీభక్తి గురుకీశక్తి ఫురోమంత్ర ఈశ్వరోవాచ మహాదేవ్‌కి ఆజ్ఞాపురో

విధానము : ఈ మంత్రముతో 21 సార్లు శిరస్సున పూదిన తలనొప్పి పోవును.

ప్రసూతి మంత్రము

ఓం శ్రావణో బంచ గర్భంచ సుఖమేవ ప్రసూయతే !

విధానము : ఈ మంత్రముతో అభిమంత్రించి నీటిని త్రాగించినచో సుఖముగా ప్రసవించును.

సుఖముగా ప్రసవించుటకు మంత్రము

ఓం ముక్తా పాశా విపాశాశ్చ ముక్తాసూర్యేణరశ్మయః ముక్తః సర్వంధయాద్గర్భం ఏహ్యేహి మారీచ మారీచ స్వాహా !

విధానము : ఈ మంత్రములో ఏడుమిదిసార్లు అభి మంత్రించిన జలమును గర్భిణీస్త్రీచే త్రాగించిన సుఖముగా ప్రసవించును.

ఇంకొక మంత్రము : ఓం వం హ్రీం భగవతి భగమాలినీ చల చల భ్రామయ పుష్పంవికాసయ వికాసయ స్వాహా ! నమోభగవతే మకర కేతక పుష్ప ధన్వినేప్రతిచాలిత సకల సురాసుర చిత్తాయ యువతే భగవాసినేహ్రీం గర్భం చాలయ చాలయ స్వాహా !

విధానము : పై రెండు మంత్రములలో ఏదోయొక మంత్రముతో పాలను అభిమంత్రించి ప్రసవించనున్న స్త్రీచేత్రాగించిన సుఖ పూర్వకముగా బాలుడు జన్మించును.

మరియొక మంత్రము : వం హ్రాం హ్రీం హ్రేం హ్రీం హ్రా

విధానము : ఈ మంత్రమును భూర్జపత్రముపైన వ్రాసి గర్భవతియైన స్త్రీకి చూపించి తరువాత ఆమె శయ్య క్రింద పెట్టినచో సుఖముగా ప్రసవించును.

గ్రహపీడాదోష నివారణ మంత్రము

ఓం నమో భాస్కరాయ అముకస్య సర్వగ్రహాణాం పీడానాశనం కురు కురు స్వాహా !

విధానము : జిల్లేడువేరు, ఉత్తరేణివేరు, దర్భవేరు, మర్రివేరు, రావివేరు, జమ్మి, మామిడిఆకు, మేడిఆకు, వీటిని అన్నింటినీ మట్టి పాత్రయందుంచి నెయ్యి మరియు పాలను పోయవలెను. బియ్యము శనగలు, పెసలు, గోధుమలు, నువ్వులు, గోమూత్రము, తెల్లఆవాలు, దర్భ, చందనము, తేనె ఈ వస్తువులన్నింటిని కూడా కలుపవలెను. వీటిని అన్నింటిని శనివారము సాయంకాలము రావిచెట్టువేరులందు పాతి పెట్టవలెను. ఇట్లు చేసిన ఘోర దరిద్రనాశము అగును ఆయువు దీర్ఘమగును. గ్రహపీడలు కూడా నశింపజాలవు. 108పర్యాయములు జపించిన ఈ మంత్రము సిద్ధించును.

మృతవత్సాసుతుడు జీవించుటకు మంత్రము

ఓం నర్మేజన్మా పరమాత్మ అముకగర్భే దీర్ఘజీవనం సుతం కురు కురు స్వాహా

విధానము : జ్యేష్ఠ పూర్ణిమకు ఇల్లు అలికించి ఇంటికి తోరణములు మొదలైన మంగళ కార్యముల నొనర్చి దేవీ పూజ యొనర్చి ఈ మంత్రమును 1008 సార్లు జపించవలెను. బ్రాహ్మణులకు భోజనము పెట్టి దక్షిణ నొసంగవలెను. ఇట్లు చేసిన జన్మించిన పుత్రుడు జీవించియుండును.

లక్ష్మీ మంత్రము

ఓం శ్రీం హ్రీం క్లీం మహాలక్ష్మ్యై నమః !

ఈ మంత్రము పీత వస్త్రమును ధరించి రావి ఆకులపైన ఒక లక్ష వ్రాసి నీటియందు వదలివైచిన లక్ష్మీ సిద్ధియగును.

స్వప్న సిద్ధికి మంత్రము

ఓం శ్రీం హ్రీం క్లీం రక్తచాముండే స్వప్నే కథయ కథయ శుభా శుభం ఓం ఫట్ స్వాహా !

ఈ మంత్రమును108 సార్లు యిరువది యొక్క దినములుజపించిన స్వప్నసిద్ధియగును.

ఓం హ్రీంశ్రీంక్లీం ఆం లక్ష్మైస్వాహా

ఏదైనా వస్తువును చూచి ఈ మంత్రముతో ముడివేసివుంచి ఉదయమున చూచిన తగ్గినవస్తువు ప్రియమగును. పెరిగిన వస్తువు చౌకయగును.

ఓం హ్రీం క్లీం బ్లూం వీరవర గణపతే వః వః ఇదం విశ్వం మమ వశమానయ ఓం హ్రీం ఫట్ స్వాహా !

విధానము : పన్నెండు వేలు జపము జేయవలెను. అంజనీ మాల రక్త చందనముల తిలకము రక్త వర్ణముతో ధ్యానము చేయవలెను. ఇట్లు చేసిన సిద్ధించి గణేశుడు ప్రత్యక్షమై వరము నిచ్చును. పంచామృతముతో స్నానము చేయవలెను. 108 ఆహూతి యివ్వవలెను. ఆ తరువాత జపము చేసిన బుద్ధి సిద్ధులు లభించును.

ఓం హ్రీం శ్రీంక్లీం శ్రీం లక్ష్మీ ఆగచ్ఛ ఆగచ్ఛ మమ మందిరే తిష్ఠ తిష్ఠ స్వాహా ! ఈ మంత్రమును 108 సార్లు జపించిన ధనవంతుడగును.

ఓం నమో లింగోద్భవ రుద్రదేహి మేవాచా సిద్ధిం వింతితం దేహి దేహి హ్రాం హ్రీం హ్రూం హ్రైం హ్రౌం హ్రః

దీనిని ఒక లక్ష జపించిన వాక్సిద్ధి లభించును.

అపస్మార వ్యాధి తగ్గుటకు మంత్రము

ఓం బ్రహ్మ ఇంద్ర రక్ష రక్ష స్వాహా। ఇతి అపస్మార మంత్రః దీపము నందలి తైలమును ఏడుసార్లు ఈ మంత్రముతో అభిమంత్రించి ఆనూనెను మర్దించిన అపస్మార వ్యాధిపోవును.

వశీకరణ యోగములు

శ్లో। శ్వేతార్కం చందనంచైవ గోరోచన విమిశ్రితమ్।
లలాటే తిలకం కుర్యా ద్రాజవశ్య కరంపరమ్।

తా : తెల్లజిల్లేడు రక్తచందనము గోరోచనము వీటిని కలిపి తిలకముగా పెట్టుకొన్న జడ్జీలు మినిష్టర్లు మొదలగు గొప్ప ఉద్యోగులు వశమగుదురు.

శ్లో। శ్వేతార్కం కుంకుమం రక్తచందనం సమభాగినాం।
పృష్ట్వాతు తిలకం కుర్యా ద్వశీభవతి సుందరీ

తెల్లజిల్లేడు కుంకుమపువ్వు రక్త చందనము వీటిని సమభాగములుగా గైకొని నీటితో నూరి తిలకముగా పెట్టుకొన్నచో స్త్రీ వశ్యము అగును.

శ్లో। శ్వేతార్కం రోచనాఖ్యంచ జలేనాంగ విలేపనమ్।
మేషపిత్తే నలేపాయం ద్రావకో వశ్యకృత్ స్త్రియాః।

తెల్ల జిల్లేడు గోరోచనము వీటిని నీటియందునూరి ఆడుమేక యొక్క పైత్యరసమును కలిపి విజాంగమునకు లేపన మొనర్చుకొన్న స్త్రీ ద్రవించి వశమగును.

శ్లో। శ్వేతార్కరోచనాదంతీ పిప్పలీరక్తమాంతీ
కృత్వా చూర్ణంసమాంశేన మహిషీనవనీతకమ్।
పిష్ట్వాలేపే వశంయాతి ద్రవంతి రతిసంగమే

తెల్లజిల్లేడు గోరోచనము దంతిపిప్పళ్ళు యెర్రమాంతి వీటిని అన్నింటిని సమపాళ్లగా గైకొని చూర్ణముచేసి దీనియందు గేదె వెన్నను కలుపవలెను తరువాత దీనిని నూరి లేపన మొనర్చుకొన్నచో రతిసమయమున స్త్రీ ద్రవించును వశమగును.

శ్లో। శ్వేతార్కం పారదంచైవకారవీంచ విమిశ్రవమ్।
పిష్ట్వాని లేపయే దంగేద్రవణం వశ్య కారకమ్।

తెల్లజిల్లేడు పాదరసమునల్లజీలకర్ర అనునీ వీటిని నూరి లేపనమొనర్చుకొన్న ద్రావణమై స్త్రీ వశీభూతయై వుండును.

శ్లో। ఓం మాతంగినివిమలమతికారాలిహ్రీం మేఘః
అష్టోత్తర శతంజాతీ పుష్పైపరిజ పేనసిద్ధిః అదృష్టంవస్తుంభేత్

వా। ఓం మాలినీవిపులకాళీహ్రీం ఘం ఘః।

తా : పై మంత్రమును జాజిపువ్వులతో 108సార్లు జపముచేసిన సిద్ధించును 21దినములలో అభీష్టవస్తువు లభించును.

వృశ్చిక మంత్రం శ్లో। ఓం పక్షిస్వాహా।

వా। ఓం ద్రం జం క్షిం జం స్వాహా।

పై మంత్రమును పదివేలు జపించిన సిద్ధియగును. ఇరువది యొక్కసార్లు జపించిన తేలు విషము దిగును.

శ్లో। ఓం వం కాలికాలి ఎం స్వాహా। అనేనమంత్రేణ అశ్వత్థ సమిధంఘృతయుక్తాం జహుయాత్ సహస్రహోమేనా వృష్టికాలే మహావృష్టింకరోతి।

పై మూలమంత్రముతో రావి సమిధలు మరియు నేతితో హోమ మొనర్చిన సహస్రహోమమువలన అనావృష్టి కాలమున మహావృష్టి యగును.

మహాయక్షిణీ సాధనములు

శ్రీ దేవ్యువాచ

శ్లో। దేవదేవ జగన్నాథ కృపయావదమే విభో
నామంత్రైర్ద్వైతికై ర్ద్రవ్యాగమై ర్యో విధేయతే
సర్వసిః శ్రేయసంయావత్ కలౌ వీర్యవివర్ధనమ్
యస్యస్మరణాత్సిద్ధిస్తన్మే బ్రూహిమహేశ్వర।

ఈశ్వర ఉవాచ :

శ్లో। శృణుదేవి ప్రవక్ష్యామి గోప్యం గోప్యతరం మహత్।
యక్షిణీనాం ప్రయోగంచ వక్ష్యే సాధక సిద్ధిదమ్।

తా : పార్వతీదేవి ఇట్లు చెప్పెను. ఓ దేవా! తాము దయదలచి వేదశాస్త్రములందలి మంత్రములందు అనేక విధములుగా చెప్పబడినట్టివి సాధన చేసినందువల్ల సాధకులందరకు కల్యాణము మరియు వీర్యవృద్ధి కలుగునట్టివి కలియుగమున స్మరించినంత మాత్రముననే సిద్ధించెడివియునూ యగు విధానములను చెప్పవేడెదను. అందుపైన శివుడు ఓ దేవీ! అతిరహస్యమై నట్టివి సాధకునకు సిద్ధినిచ్చునట్టిదియ్యి యగు యక్షిణీ సాధనమును నీకు చెప్పెదను వినుము అనెను.

భోగ యక్షిణీ ప్రయోగము

1. ఓం నమో ఆగచ్ఛ సురసుందరీ స్వాహా

ఇది పంద్రెండు అక్షరముల మంత్రము

విధానము : స్నానముచేసి శుద్ధ వస్త్రములను ధరించి అరువది వేలు జపము చేయవలెను. పంచఖాద్యములతో దశాంశము హవన మొనర్చి మరియు దానియందు దశాంశము తర్పణ మొనర్చవలయును. పురశ్చరణ పూర్తియగునంతవరకు నేల మీద పడుకొనవలయును. వాక్కును ఆపివేయవలెను. లఘు వైనదుగ్ధాన్నమును భుజించవలెను. ఇట్లు చేసిన దేవి సిద్ధించి ప్రతిదినము బంగారుటంకముల నిచ్చును.

2. ఓం హ్రీం శ్రీం క్లీం నమః

ఇది ఆరు అక్షరముల మంత్రము

దీనిని యిరువది వేలు జపము చేయవలెను. నైవేద్యము నేతియైన పాలపాయసముతో దశాంశముహవన మొనర్చవలెను. పాలుమరియు పాయసముభోజనముగా గలిగియున్న దేవి ప్రసన్నమై భోగముల నిచ్చును. భూత ప్రేత పిశాచాదులు అతనిని సేవించును.

3. హ్రాం హ్రీం హ్రూం హ్రైం హ్రౌం హ్రః।

విధానము : ఇది ధనదా యక్షిణీ మంత్రము ఒక లక్ష యిరువది ఐదువేలు జపించిన దేవి ధనము నిచ్చును.

శ్మశాన యక్షిణీ మంత్రము : ఓం క్లీం భగవతీ భ్యోనమః।

ఇది తొమ్మిది అక్షరములుగల మంత్రము లేదా

ఓంహ్రాం హ్రీం హ్రూం స్మశాన వాసినీ స్మశానే స్వాహా।

విధానము : స్మశానమున దిగంబరుడై తలవిరియబోసికొని యేబదివేలు జపముచేసిన దేవి ప్రసన్నురాలై వస్త్రమునిచ్చును. దానిని ధరించిన అదృశ్యుడగును. తొమ్మిది అక్షరముల మంత్రమును యేబదివేలు జపముచేసి మూడు ఖాళీగావున్న మద్యపు కుండలు పెట్టుకొని వాటియందు భోజనము చేసిన దేవిసిద్ధించి త్రిలోకములందలి సంగతులను చెవియందు చెప్పును మరియు అనేక పుష్పఫలబీజములను తెచ్చి సాధకునకు యిచ్చును.

Scanned with OKEN Scanner

బంధవిమోచన యక్షిణీ మంత్రము

ఓం నమో హరేశ కుమారీ స్వాహా। ఏకాదశాక్షర మంత్రము

విధానము : ఈ మంత్రమును ఏడు రోజులవరకు రోజుకు రెండువేలు జపించిన బంధితుడు విముక్తుడగును. దశాంశము పాలు నెయ్యి హవనము చేయవలెను. ఒక కన్యకు పంచభక్ష్య పరమాన్నములతో భోజనము పెట్టిన దేవి ప్రసన్నురాలగును.

అదృశ్యకరణ యక్షిణీ మంత్రము

ఓం నమోభగవతి కరవీరకే స్వాహా।

త్రయోదశాక్షర మంత్రము

విధానము : కృష్ణపక్షమునందలి అష్టమి మొదలుకొని అమావాస్యవరకు ప్రతిదినము మూడువేలు జపముచేసి దశాంశము వేపసమిధలతో హవన మొనర్చవలెను. హవన సామగ్రి భస్మము ఆ భస్మమును తిలకముగా పెట్టుకొన్న అదృశ్యుడగును.

విద్యా యక్షిణీ ప్రయోగము

ఓం హ్రీం వేదమాతృభ్యః స్వాహా। నవాక్షర మంత్రము

విధానము : 20 వేలు జపముచేసి దశాంశము పంచఖాద్యములతో హవన మొనర్చిన మంత్రసిద్ధియగును.

అన్నమహాసిద్ధి యక్షిణీ ప్రయోగము

ఓం క్లీం పద్మావతీ స్వాహా।

అష్టాక్షర మంత్రము

విధానము : పన్నెండు లక్షలు జపించవలెను. పంచఖాద్యములతో దశాంశమును హవనము చేయవలెను. ఇట్లు చేసిన అష్టసిద్ధులు ప్రాప్తించును.

ఓషధి పూర్తిగా పెకలించు నపుడు చదువవలసిన మంత్రము

ఓం హ్రీం పర్వతే పర్వతే శ్రీం క్లీం సర్వోషధి ప్రాణదాయినీ నైఋత్యే నమో నమః స్వాహా।

ఇది 28 అక్షరముల మంత్రము

విధానము : దీనితో ఓషధులన్నింటిని గైకొనవచ్చును.

గ్రామ గమన మొనర్చునప్పుడు

ఈ దిగువ మంత్రమును పఠించుచూ పోయిన మార్గంబున కలిగెడి విఘ్నములన్నియు తొలగిపోయి సర్వకార్యసిద్ధి యగును.

మంత్రము

ఓం నమోస్తు వినాయక సర్వకార్యకర్త్రే సర్వ విఘ్న ప్రశమనాయ సర్వరాజవశ్యకరణాయ సర్వజన సర్వ స్త్రీ పురుషాకర్షణాయ శ్రీం ఓం స్వాహా।

ఇది 57 అక్షరముల మంత్రము

విధానము : ప్రతి దినము 108 సార్లు జపించి ఏ పని చేసిన అది సిద్ధించును.

భోగ యక్షిణీ సాధన మంత్రము

ఓం జగత్రయ మాతృకే పద్మనిభే స్వాహా।

ఇది త్రయోదశాక్షర మంత్రము

విధానము : 25వేలు జపము చేయవలెను. దశాంశము పంచఖాద్యములతో హవన మొనర్చిన దేవత ప్రసన్నమగును ఏ అన్నము అడిగిన ఆ అన్నము యిచ్చును.

సిద్ధియక్షిణీ మంత్రము

ఓం నానారణ పద్మావతీ స్వాహా।

విధానము : ఇది పదకొండు అక్షరముల మంత్రము పదిలక్షలు జపించిన దేవత ప్రసన్నమగును. దశాంశము నెయ్యి మహిషాక్షి మరియు తెల్లగులాబీ పుష్పములను హవన మొనర్చిన దేవి ప్రసన్నయై ప్రతినిత్యము అష్టభోగములను ఇచ్చును. బియ్యము పెసరపప్పు భోజ్యవస్తువులతో కలశము నింపి జపముచేయు చుండవలెను. కలశము ఖాళీయైనప్పుడు దేవత ప్రసన్నమగును.

వశ్యాకర్షణ యక్షిణీ మంత్రము

ఓంనమో సర్వస్త్రీ సర్వ పురుష వశ్యకారిణి శ్రీం హ్రీం స్వాహా।

విధానము : దీనిని 72 వేలు జపముచేసిన మంత్రము సిద్ధియగును. కొబ్బరికాయలతో దశాంశము హవనమొనర్చవలెను. ఎవరి పేర జపము చేసినవారు వశ్యమగుదురు.

ఓంకారరహస్యము

హరియనగా హేయగుణములనెల్ల హరించునిమిత్తము. "అపహత పాప్మా" అను శ్రుతి ప్రకారము పాపములను హరించు వాడనియు. తన్నాశ్రయించిన వారికిం దన్నుబొందుటకు ప్రతిబంధకముగానున్న సకల పాపసంచయమును హరించువాడనుట వలన మోక్షదాయకత్వమును పాతకములం హరించుటకు తదజ్ఞానమును తన్నివర్తక క్షమా కృపాది హాసే క్షతకాని కల్యాణగుణాకరత్వమును సూచించు నిమిత్తమయి "హరిర్హరతి పాపాని" యనుస్మృతి ప్రమాణము చొప్పున ఆశ్రితులదుఃఖముల హరించు వాడనియు, ఉభయవిభూతి నాయకత్వము రక్షించు నిమిత్తమయి "గృహ్ణాతి యత్ర కామగమోహరి" యను శ్రుతి స్మృతులయొక్క నిర్వాహములవలన సర్వమును తనకులోనుగా జేసికొనువాడనియు, సమస్తమున కంటెను బలత్వమును సర్వ నియంతృత్వమును వివరించు నిమిత్తమయి "హరిం హరం త్రమనుయంతిదేవా బ్రహ్మాణమీశం రుద్రం వయమం పరుణ మేవచ. ప్రవహ్యాహరతే యస్మాత్తస్మాద్ధరిరి హోచ్యతే" అన్న వచన ప్రకారముగా సకల దేవతలను హరించు వాడనియు చెప్పబడిన ప్రమాణములంబట్టి అద్వితీయ పరబ్రహ్మమగు భగవంతుడని నిశ్చయింపబడినది. ఆ భగవంతుడే ఓం కార స్వరూపుడని చెప్పబడును. ఆయోం కారమును అకార ఉకార మకార సంజ్ఞకమయిన యక్షరత్రయముతో సంకలితమయి యుండును. దీనినే పెద్దలు ప్రణవ మని పలుకుదురు. ప్రణవార్థములు గ్రహించుటకు పరిశుద్ధ బ్రహ్మవేత్తలకుం దప్ప నితరులకు సాధ్యముగాదు. ప్రణవమే పరబ్రహ్మమని వేదములు ఘోషించుచున్నవి సమస్తశాస్త్రముల పఠించినవారుగా నున్నను ప్రణవార్థ మెఱుంగని పక్షమున వారు పామరులని పరిగణింపబడుదురు. ప్రణవార్థము నెఱుంగవలయును ఋషులు నివృత్తిగాను. ఆత్మజ్ఞాన సంపదచేత సాక్షాత్కార దశనొంది సదానంద మనుభవించు వానికొక్కనికిం దప్ప ప్రణవార్థము సుపన్యసింప సామాన్యులకు శక్యముగాదు. ప్రణవముయొక్క ముఖ్యాశయము చేత వేదశాస్త్రములెల్లను జీవించుచున్నవి. వేదములలోని సారమంతయుం బ్రణవముగా బరిణమించి యున్నది. అఖిల ప్రపంచ నిర్మాణమునకు నాధారాధేయ రూపమున నున్నదియుం బ్రణవమే. ప్రణవార్థము నెఱింగిన వాడే బ్రహ్మజ్ఞానియనియు, మంత్ర తంత్రముల కెల్లబ్రాణముగా నున్న ప్రణవముయొక్క అర్థమును దెలిసికొనక యాచరించిన జపతపో యోగయాగ ధ్యానమానాది సాధనములెల్ల నిష్ఫలము లగుననియు పెద్దలు చెప్పుదురు. ఓం కారము సారమువంటిది. అగుటను వెల్ల

Scanned with OKEN Scanner

మెదడుగల వంటివి. అటుమీదు అన్నింటికి మూడు పాదములకు ప్రణవమును అనేకములోను న్న నేమియు వివరించెదవు. ప్రణవార్థమునెరింగిన వారికే భూతభవిష్య ద్వర్తమానములన్ని కాలత్రయమునందును జరిగెడు సర్వ మానవముల వెల్ల తెలియుగునట్టి శక్తి గలుగును. ప్రణవార్థ మెఱుంగని యెడల సజ్ఞానభావన, సందేహ భావన విపరీత భావనలును, లోకవాసన, శాస్త్రవాసన, దేహవాసనలును, కామ క్రోధాది దుర్గుణములను నశించినగాని సుజ్ఞాన ముదయించ వేరదు. అష్టాక్షరి ద్వాదశాక్షరి పంచాక్షరిములను మంత్రరాజము లకుంగల బలమంతయు ప్రణవమేగాని మరియొకటికాదు. తరువులకు జలములును వనితలకును పాతివ్రత్యమును పురుషులకు వివేకమును గృహములకుం బునాదియు నాధారముగా నున్నట్లు సకల మంత్రములకు ప్రణవ మాధారముగా నున్నది. "బ్రహ్మైవాహమస్మి, జగద్బ్రహ్మాహం, హం సోహం, శివోహం" అన్న మహావాక్యముల తత్వ మెవ్వనికి లక్ష్యార్థ సహితముగా పట్టుపడునో వాడొక్కడే ప్రణవార్థవేత్తయని చెప్పబడును. అట్టి వానినే పండితుడనియు, ముముక్షువనియు, నాత్మవేత్త యనియు, జ్ఞానవంతుడనియు, శుద్ధుడనియు, సిద్ధుడనియు, భక్తుండనియు, ముక్తుండనియు, సద్బ్రహ్మణుండనియు నార్యులు ప్రశంసింతురు. అనుభవైక వేద్య మగు ప్రణవార్థమును సద్ధర్మముగా గురుముఖమునం దెలిసికొన్న వాని కొక్కనికేదక్క, నితరుల కెంతవారికయిన బ్రహ్మైక్యానుసంధానము సాధ్యముకాదు. క్షీరమునందు వెన్నయు, తిలలయందు తైలమును వ్యాపించు కొనియున్న లాగునం బ్రపంచము నందంతటను బరిపూర్ణముగా వ్యాపించి యున్న పరబ్రహ్మమునందేకీభవింపక వేఱుపడి యుండుటే భ్రమ యనంబడును. జననీ జనకుల యధీనమున లేక పరాధీనుడయి యున్న పుత్రునివలె పరబ్రహ్మము నందేకీభవించి నేనన్న దురభిమానమును నాశనము చేయని యవివేకికి గురు- వైపరీత్యము కలిగి బ్రహ్మ ద్వేషమును, మతద్వేషమును, దేహాభిమానమును, దినముల పేర ముదిరి పదిలముగా హృదయమునగుదురు కొనుటవలన తుదకు జనన మరణము లను నుత్తుంగ సంఘములచేత నుప్పొంగి వచ్చుచున్న సంసార సాగరమున బడిపోయి దరిచేరుటకు వెరవుగానక కల్పాంతములు పెక్కులు గడచినను దుఃఖ సాధనములేక నానా విధములయిన భేదముల నొందవలసి వచ్చును.

ప్రణవమునకు పాదములు నాల్గును అంగము లెనిమిదియు, స్థానములు మూడును, దేవతలు అయిదును గలిగియుండును. అకార ఉకార మకార అర్ధమాత్రలయొక్క స్వరూపములయిన అవిద్యాపాద విద్యాపాద ఆనందపాద తురీయ పాదాత్మకములయిన సమిష్టి వ్యష్టి స్థూలసూక్ష్మకారణ మహాకారణములను యెనిమిది శరీరముల యొక్క కార్యములయిన జాగ్రత్స్వప్న సుషుప్తి తురీయములను నాలుగవస్థలకు బ్రహ్మ విష్ణు రుద్ర ఈశ్వరులు నలువురు, నధిదేవతలెరి. ఐదవవాడయిన సదాశివమూర్తి కిందులో స్థానములేదు కనుక పైదతెప్పిన నాలుగు పాదములను పదునారు భాగములు లోక కళలు పదునేవింటికిని మీటిన పదునాలవకళ సదాశివమూర్తికి స్థానముగా నేర్పడుచున్నది. కాబట్టి ప్రణవము జాగ్రత్తలో జాగ్రత్త జాగ్రత్తలో స్వప్నము, జాగ్రత్తలో సుషుప్తి, జాగ్రత్తలో తురీయము, స్వప్నములో జాగ్రత్త, స్వప్నములో స్వప్నము, స్వప్నములో సుషుప్తి, స్వప్నములో తురీయము, సుషుప్తిలో జాగ్రత్త, సుషుప్తిలో స్వప్నము, సుషుప్తిలో సుషుప్తి సుషుప్తిలో తురీయము, తురీయములో జాగ్రత్త తురీయములో స్వప్నము తురీయములో సుషుప్తి, తురీయములో తురీయము అని పదునారు భాగములకును, త్రిస్థానముగా సమష్టి వ్యష్టి తదుభయ చైతన్యైక్య బ్రహ్మవేత్తలు గనుక సమష్టి రూపుడయిన ఈశ్వరునకును వ్యష్టిరూపుడయిన జీవునకు సమష్టి చైతన్యైకమ్యు డగు బ్రహ్మవేత్తకును జాగ్రదవస్థయందు అకారమును అ విద్యా పాదమును స్థూలదేహమును తారతమ్యములు, అప్పుడీశ్వరునకు విరాట్టు వైశ్వానరుడు వైరాజసుడనియు, జీవునకు విశ్వుడు వ్యావహారికుడు చిదాభాసుడనియు, బ్రహ్మవేత్త యనియు బేర్లగును ఇవి చేరి బ్రహ్మపీఠము, సద్యోజాత ముఖము పృథివీ తత్వము, నకారము నివృత్తికళ తారకము ననబడును.

జీవేశ్వర బ్రహ్మవిదులకు జాగ్రత్తలో జాగ్రత్త గలిగినప్పుడు అకారములో అకారమును, అవిద్యాపాదములో అవిద్యాపాదమును, స్థూలదేహము నందు స్థూలదేహమును తారతమ్యములు, ఈశ్వరునకు విరాట్టులో విరాట్టనియు, జీవునకు విశ్వునిలో విశ్వుడనియు, బ్రహ్మవిదునకు ఓతలో ఓత యనియు నామము.

జాగ్రత్తలో స్వప్నము కలిగినప్పుడు అకారములో ఉకారమును, అవిద్యా పాదములో విద్యాపాదమును, స్థూల దేహమునందు సూక్ష్మ దేహమును తారతమ్యములు, ఈశ్వరునకు విరాట్టులో హిరణ్య గర్భుడనియు, జీవునకు విశ్వునిలో తైజసు డనియు, బ్రహ్మవిదునకు ఓతలో ననుజ్ఞాత యనియు నామములు.

జాగ్రత్తలో సుషుప్తి కలిగినప్పుడు అకారములో మకా రమును అ విద్యాపాదములో నానంద పాదమును, స్థూల దేహమునందు కారణదేహమును తారతమ్యములు, ఈశ్వరునకు విరాట్టులో నవ్యాకృతుడనియు, జీవునకు విశ్వునిలో ప్రాజ్ఞ డనియు బ్రహ్మవిదునకు ఓతలో ననుజ్ఞైక రసికుడనియు నామములు.

జాగ్రత్తలో తురీయము గలిగినప్పుడు అకారములో నర్థమాత్రయు, అవిద్యా పాదములో తురీయ పాదమును, స్థూలదేహమునందు మహాకారణ దేహమును, తారతమ్యములు, ఈశ్వరునకు విరాట్టులో పరమాత్మ యనియు, జీవునకు విశ్వునిలో కూటస్థుడనియు, బ్రహ్మవిదున కోతలో నవికల్పు డనియు నామములు.

సమిష్టిరూపుడయిన ఈశ్వరునకు వ్యష్టిరూపుడయిన జీవునకును ఉభయ చైతన్యైక బ్రహ్మవిదునకును, స్వప్నా వస్థయందు ఉకారమును విద్యాపాదమును, సూక్ష్మదేహమును తారతమ్యములు, అప్పుడీశ్వరునకు హిరణ్యగర్భుడనియు, సూత్రాత్మ యనియు, జీవునకు తైజసుడనియు, స్వప్నకల్పిత డనియు, బ్రహ్మవిదున కనుజ్ఞాతయనియు బేళ్ళగును. ఇవిచేరి విష్ణుపీఠము వాసుదేవ ముఖము జలతత్వము మకారము ప్రతిష్ఠాకళ దండమును నగును.

జీవేశ్వర బ్రహ్మవిదులకు స్వప్నములో జాగ్రత్త కలిగి నప్పుడు ఉకారములో అకారమును, విద్యాపాదములో నవిద్యా పాదమును, సూక్ష్మ దేహములో స్థూలదేహమును తారతమ్యములు, జీవునకు తైజసునిలో విశ్వుడనియు, ఈశ్వ రునకు హిరణ్య గర్భునిలో విరాట్టనియు, బ్రహ్మవిదునకను జ్ఞాతలో ఓత యనియు నామములు.

స్వప్నములో స్వప్నము వచ్చునప్పుడు ఉకారములో ఉకారమును విద్యా పాదములో విద్యాపాదమును, సూక్ష్మ దేహములో సూక్ష్మదేహమును తారతమ్యములు, జీవునకు తైజసునిలో తైజసుడనియు, ఈశ్వరునకు హిరణ్యగర్భునిలో హిరణ్య గర్భుడనియు, బ్రహ్మవిదున కనుజ్ఞాతలో ననుజ్ఞా తయనియు నామములు.

స్వప్నములో సుషుప్తి కలిగినప్పుడు ఉకారములో మకారమును, విద్యాపాదములో నానందపాదమును, సూక్ష్మ దేహములో కారణ దేహమును తారతమ్యములు జీవునకు తైజసు నిలో ప్రాజ్ఞుడనియు, ఈశ్వరునకు హిరణ్య గర్భునిలో నవ్యాకృతు డనియు, బ్రహ్మవిదున కనుజ్ఞాతలో ననుజ్ఞైకరసుడ నినామములు.

స్వప్నములో తురీయము కలిగినప్పుడు ఉకారములో అర్ధమాత్రయు, విద్యాపాదములో తురీయ పాదము, సూక్ష్మ దేహములో మహాకారణ దేహమును, తారతమ్యములు, జీవునకు తైజసునిలో కూటస్థుడనియు ఈశ్వరునకు హిరణ్యగర్భునిలో పరమాత్మ యనియు, బ్రహ్మవిదున కనుజ్ఞాతలో నవికల్పుడనియు నామములు.

సమిష్టి రూపుడయిన ఈశ్వరునకు వ్యష్టి రూపుడయిన జీవునకును ఉభయ చైతన్యైక బ్రహ్మవిదునకును సుషుప్త్య వస్థయందు మకారమును, ఆనందపాదము, కారణశరీరమును తారతమ్యము అప్పుడీశ్వరున కవ్యాకృతుడనియు, అంతర్యామి

Scanned with OKEN Scanner

యనియు, జీవునకు ప్రాజ్ఞుడనియు పారమార్థికుడనియు బ్రహ్మవిదున కనుజ్ఞైక రసుడనియు నామములు గల్గును. ఇవియన్నియు జేరి రుద్రపీఠము. అఘోరముఖము అగ్నితత్త్వము శికారము విద్యాకళ కుండలాకృతియు నగును.

జీవేశ్వర బ్రహ్మవిదులకు సుషుప్తిలో జాగ్రత్తకలిగినప్పుడు మకారములో అకారమును, ఆనంద పాదములో అవిద్యాపాదమును, కారణదేహములో స్థూల దేహమును తారతమ్యములు జీవునకు ప్రాజ్ఞునిలో విశ్వుడనియు ఈశ్వరున కవ్యాకృతునిలో విరాట్టనియు బ్రహ్మవిదున కనుజ్ఞైక రసునిలో ఓతయనియు నామములు.

సుషుప్తిలో స్వప్నము కలిగినప్పుడు మకారములో మకారమును, ఆనందపాదములో విద్యాపాదమును కారణ శరీరములో సూక్ష్మశరీరము తారతమ్యములు జీవునకు ప్రాజ్ఞునిలో తైజసుడనియు ఈశ్వరున కవ్యాకృతునిలో హిరణ్యగర్భుడనియు బ్రహ్మవిదున కనుజ్ఞైక రసునిలో అనుజ్ఞాత యనియు నామములు.

సుషుప్తిలో సుషుప్తి కలిగినప్పుడు మకారములో మకారమును ఆనందపాదములో నానందపాదమును, కారణ శరీరములో కారణ శరీరమును తారతమ్యములు జీవునకు ప్రాజ్ఞునిలో ప్రాజ్ఞుడనియు ఈశ్వరున కవ్యా కృతునిలో నవ్యా కృతుడనియు, బ్రహ్మవిదున కనుజ్ఞైక రసునిలో ననుజ్ఞైకరసుడనియు నామములు.

సుషుప్తిలో తురీయము గలిగినప్పుడు మకారములో అర్ధమాత్రము, అర్ధపాదములో తురీయ పాదమును, కారణ శరీరములో మహాకారణ శరీరమును తారతమ్యములు జీవునకు ప్రాజ్ఞునిలో కూటస్థుడనియు, ఈశ్వరున కవ్యాకృతునిలో పరమాత్మ యనియు, బ్రహ్మవేత్తకనుజ్ఞైక రసునిలో నవికల్పుడనియు నామము.

సమిష్టి రూపుడగు ఈశ్వరునకును వ్యష్టి రూపుడగు జీవునకును ఉభయ చైతన్యైక్యతగల బ్రహ్మవేత్తకును తురీయావస్థ యందు అర్ధమాత్రయు, తురీయ పాదమును, మహాకారణ శరీరమును గలుగును. అప్పుడీశ్వరునకును పరమాత్మ యనియు, జీవునకు కూటస్థుడనియు బ్రహ్మవిదున కవికల్పు డనియు నామములగును. ఇవి యెల్లజేరి మహేశ్వరీ పీఠము తత్పురుష ముఖము, వాయు తత్త్వము, వకారము, శాంతి కళ, అర్ధ చంద్రాకారమునునగును.

జీవేశ్వర బ్రహ్మవిదులకు తురీయమున జాగ్రత్త గలిగినప్పుడు అర్ధమాత్రలో అకారమును తురీయ పాదమునందు విద్యా పాదమును, మహాకారణ శరీరమునందు స్థూలశరీరమును తారతమ్యములు, ఈశ్వరునకు పరమాత్మలో విరాట్టనియు, జీవునకు కూటస్థునిలో విశ్వుడనియు, బ్రహ్మవిదున కవికల్పునిలో నోతయనియు నామములు.

తురీయములో స్వప్నము కలిగినపుడు అర్ధమాత్రలో ఉకారమును, తురీయ పాదములో విద్యా పాదమును, మహాకారణ శరీరములో సూక్ష్మ శరీరమును తారతమ్యములు ఈశ్వరునకు పరమాత్మలో హిరణ్య గర్భుడనియు జీవునకు కూటస్థునిలో తైజసుడనియు, బ్రహ్మవిదున కవికల్పునిలో నను జ్ఞాతయనియు నామములు.

తురీయములో సుషుప్తి కలిగినప్పుడు అర్ధమాత్రలో మకారమును, తురీయ పాదములో నానంద పాదమును, మహాకారణ శరీరములో కారణ శరీరమును తారతమ్యములు ఈశ్వరునకు పరమాత్మలో నవ్యాకృతుడనియు, జీవునకు కూటస్థునిలో ప్రాజ్ఞుడనియు, బ్రహ్మవిదున కవికల్పునిలో ననుజ్ఞైక రసుడనియు నామములు.

పైన జెప్పినవెల్లను జేరి సదాశివ పీఠము ఈశాన్య ముఖము, ఆకాశతత్త్వము, యకారము, శాంత్యతీతకళ బిందు రూపము నగును.

తురీయములో తురీయము కలిగినప్పుడు అర్ధమాత్రలో నర్ధమాత్రయు తురీయ పాదములో తురీయపాదమును, మహాకారణ శరీరములో మహాకారణ శరీరమును తారతమ్యములు. ఈశ్వరునకు పరమాత్మలో పరమాత్మ యనియు జీవునకు కూటస్థునిలో కూటస్థుడనియు, బ్రహ్మవిదున కవికల్పునిలో నవి కల్పుడనియు నామములు.

వీనిలో పదునేను కళలు శక్తితత్త్వములనియు, పదునారవ కళ శివ తత్త్వమనియు జెప్పబడును శక్తిశివతత్త్వముల కతీత మయినదే నిర్గుణ బ్రహ్మము అది నిష్కళమయిన రహమయి నిష్ప్రపంచమయి నిర్మలమయి నిరంజనమయి నిర్వికారమయి నిత్యమయి బుద్ధమయి కేవలమయి అఖండమయి అప్రమేయ మయి అద్వితీయమయి అద్యంతరహితమయి అపరోక్షమయి పరాత్పరమయి స్వయంజ్యోతియై సర్వవ్యా పకమయి నిరతిశయానందమయి వెలయుచుండును.

ఈ ప్రకారముగా విభజింపబడిన పదునారవస్థలయందును సమిష్టి రూపుడయిన ఈశ్వరుడు సర్వేశ్వరత్వ సర్వస్రష్టృత్వ సర్వపాలకత్వ సర్వ సంహారకత్వ సర్వాంతర్యామిత్వ మహా గుణములును, వ్యష్టిరూపుడగు జీవుడు నేనుకర్తను, నేను భోక్తను, నేనుసుఖిని, నేనుదుఃఖిని, నేనుపాపిని, నేను దీన నములోనగు నల్పగుణములును, బ్రహ్మవిదుడా సర్వజ్ఞత్వ కించిజ్ఞత్వాది గుణములయందు నిరభిమానమును యదృచ్ఛా లాభసంతుష్టియు పరబ్రహ్మను సంధానమును మహాభోగ మహాత్యాగములు మొదలగు సుగుణములును గలిగి వెలయు చుండును.


గురుసన్నిధానమున శాస్త్ర శ్రవణము చేయు సమయమున నడుగవలసిన విషయములనెల్ల నడిగి తెలిసికొని మరల మఱవ కుండుట జాగ్రత్తలో జాగ్రత్తయనియు, గురువు నాశ్రయించి శాస్త్రవిషయముల నాలకించు నప్పుడు ప్రమాద వశమున నా విషయములు జ్ఞప్తిలో నుండియు నుండకపోవుట జాగ్రత్తలో స్వప్నమనియు, గురువువద్ద సద్విషయములను వినవలె నన్న కుతూహలము గలిగి యా పనికి పూనుకొన్న మీదట నెచ్చరికలెప్పుటచేత విన్న విషయము లేవియును జ్ఞప్తిలో నిలువక పోవుట జాగ్రత్తలో సుషుప్తియనియు గురువులవద్ద శ్రద్ధతో శ్రవణము చేసినందున వస్తుతత్త్వ జ్ఞానము కలిగి తెలిసికొన్న వస్తువు నెప్పుడును చింతించుట జాగ్రత్తలో తురీయమనియు, జెప్పబడును. కలగని మేల్కొనికలలో తాగన్న వానినెల్ల దప్పక చెప్పుట స్వప్నములో జాగ్రత్తయనియు, కలగని మేల్కొన్న తరువాత కలయందుగన్న విషయములను మఱచియు మఱవకుండుట స్వప్నములో స్వప్నమనియు , కలగని మెలకువ వచ్చునప్పటికి కలలోగన్న సంగతిని మఱచి పోవుట స్వప్నములో సుషుప్తియనియు, కలయందుగన్న విషయములను బట్టి కష్టసుఖములు కలుగునన్న ఫలమునందలి విచారము మాని ఇది యంతయు మనః ప్రవృత్తిగాని మరియొకటి కాదని నిశ్చయించుకొని బ్రహ్మను సంధానము నిలకడ గలిగియుండుట స్వప్నములో తురీయ మనియు చెప్పబడును. సుఖముగా నిద్రపోయి లేచినతర్వాత నిద్రాసుఖ మిట్టిదని తెలియజేయుట సుషుప్తిలో జాగ్రత్తయనియు, సుఖనిద్రచేసి లేచినను దాని సుఖమిట్టిదని తెలిసియూ తెలియకుండుట సుషుప్తిలో స్వప్న మనియు, నిద్రపోయి లేచినపిమ్మట తత్సుఖ మిట్టిదని తోచకుండుట సుషుప్తిలో సుషుప్తియనియు సుఖముగా నిద్రపోయినను నిద్రావస్థయజ్ఞాన విషయమే గాని ప్రజ్ఞాన మనప్రత్యగాత్మ యయిన తనకు విషయము కాదని తెలిసికొనుట సుషుప్తిలో తురీయమనియు జెప్పబడును.

Scanned with OKEN Scanner



శ్రీ లఘుగాయత్రీ యంత్ర మహిమ


సమస్త శుభములనిచ్చి ఐహికములగు సమస్త కష్టములను దూర మొనర్చి జ్ఞాపకశక్తిని, సంపదను, బ్రహ్మజ్ఞానమును కలుగజేసెడి ఈ యంత్రాధిష్ఠాత్రియైన గాయత్రీదేవిని ఫల, పత్ర పుష్పాదులచే భక్తితో పూజించి ఈ యంత్రమునకు మూలమంత్రమైన "ఓం భూర్భువస్సువః ఓం తత్సవితుర్వ రేణియం భర్గోదేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్ అను మూలమంత్రమును ప్రతినిత్యము యథాశక్తిగా జపించు చుండువారలకు సమస్త పాపములు నశించి ఇహమున సమస్తసుఖములు పరమందు మోక్షమును పొందెదరు.





శ్రీ బృహద్గాయత్రీ యంత్ర మహిమ

ఈ బృహద్గాయత్రీ యంత్రాధి దేవతయగు శ్రీ గాయత్రీదేవిని, ఫల పత్ర, పుష్పాదులతో పూజించి, ఈ యంత్రమునకు మూలమంత్రమైన "ఓం భూర్భువస్సువః ఓం తత్సవి తుర్బ్రహ్మణేనమః వరేణ్యం విష్ణవేనమః ధియోయోనః సదాశివాయ నమః ప్రచోదయాత్ సర్వాత్మనేనమః" అను మూలమంత్రమును ప్రతినిత్యము యధాశక్తిగా జపించుచుండు వారలకు సంతాన ప్రాప్తి, ఐశ్వర్యాభివృద్ధి యశస్సు ముక్తి లభించును.



శ్రీ శ్రీ సూక్త యంత్రము

వేదోదితమగు శ్రీ సూక్తముయొక్క యంత్రం ఐశ్వర్యములు ప్రసాదించుటలో అగ్రగణ్యమైనది. ఈ యంత్రమును రాగి రేకుపై వేయించి గాని, ఈ యంత్రకాగితమునే పటముగా కట్టించిగాని, ప్రతినిత్యము ప్రాతస్సాయం సంధ్యా సమయములందు లక్ష్మీశ్రద్ధతో పత్రం పుష్పం ఫలం తోయం అను శాస్త్రానుసారము యీ యంత్రాధిష్ఠాత్రియై యున్న శ్రీ మహాలక్ష్మీ దేవికి పత్రము, పుష్పము ఫలము ఉదకము, కుంకుమ మున్నగువానిని సమర్పించి, నమస్కరించి, ధ్యానము చేయుచున్న యెడల సమస్త కోరికలు నెరవేరును ఐశ్వర్యము కలుగును.

మఱియు నీయంత్రమునకు యథావిధిగ పంచపూజలు చేసి శ్రీ సూక్తమును ప్రాతస్సాయం కాలములందు జప పారాయణ చేయుచున్న యెడల ఋణవిముక్తి గౌరవము, ధనకనకవస్తు వాహనా ద్యఖిలైశ్వర్యములు కలుగును.

ఇంతియగాక ఈ యంత్రమునకు యథాశాస్త్రీయముగ ప్రాణ ప్రతిష్ఠ జీవ న్యాసం కలా న్యాసాదులు చేసి, ఆవరణసపర్యలు గావించి "హిరణ్య వర్ణాం హరిణీం సువర్ణ రజత స్రజాం చంద్రాం హిరణ్మయీం లక్ష్మీం జాతవేదో మమావహ" అను మంత్రముతో ౧౬ ఉపచార సపర్యలను చేసి శ్రీ సూక్తమును పారాయణ చేయుచున్న యెడల సమస్తైశ్వర్యములు సుఖభోగభాగ్యైశ్వర్యములు యశస్సు, ధన కనక వస్తు వాహనాది సమృద్ధి ఇవి అవి అననేల సమస్తైశ్వర్యములు కలుగును. మరియు యీ యంత్రము గల గృహమునందు లక్ష్మీదేవి నివాసము చేయుచు ఆ గృహములో నుండు వారలను సర్వదా సంరక్షించుచు నుండును

శ్రీ సూక్త శ్రీలక్ష్మీ పంచపూజలు

ఓం లం పృథివీ తత్త్వాత్మికాయై గంధతన్మాత్ర ప్రకృత్యానందాత్మికాయై శ్రీ సూక్తాధిష్ఠాత్ర్యై మహాలక్ష్మ్యై గంధం సమర్పయామి నమః

ఓం హం ఆకాశతత్త్వాత్మికాయై శబ్దతన్మాత్ర ప్రకృత్యానందాత్మికాయై శ్రీ సూక్తాధిష్ఠాత్ర్యై మహాలక్ష్మ్యై పుష్పం సమర్పయామి నమః



Scanned with OKEN Scanner

ఓం యం వాయుతత్వాత్మికాయై స్పర్శతన్మాత్ర ప్రకృత్యానందాత్మికాయై శ్రీ సూక్తాధిష్ఠాత్ర్యై మహాలక్ష్మ్యై ధూపమాఘ్రాపయామి నమః

ఓం రం వహ్నితత్వాత్మికాయై తేజస్తన్మాత్ర ప్రకృత్యానందాత్మికాయై శ్రీ సూక్తాధిష్ఠాత్ర్యై మహాలక్ష్మ్యై దీపం దర్శయామి నమః

ఓం వం అమృత తత్వాత్మికాయై అమృత తన్మాత్ర ప్రకృత్యానందాత్మికాయై శ్రీ సూక్తాధిష్ఠాత్ర్యై మహాలక్ష్మ్యై అమృతోపహారని వేదనం సమర్పయామి నమః

ఓం సం సర్వతత్వాత్మి కాయై సర్వతన్మాత్ర ప్రకృత్యానందాత్మికాయై శ్రీ సూక్తాధిష్ఠాత్ర్యైమహాలక్ష్మ్యై తాంబూలాదిసర్వోపచార పూజాః సమర్పయామి నమః

శ్రీ సూక్త మంత్ర జప విధానము

ఆచమ్య, ప్రాణానాయమ్య, దేశ కాలౌసంకీర్త్య, శ్రీమాన్ అముక గోత్రః అముకనామధేయోఽహం శ్రీ సూక్తాధిష్ఠాన శ్రీ మహాలక్ష్మీ ప్రసన్నతాప్రాప్తి పూర్వక శ్రీ మహాలక్ష్మీ ప్రసాద సిద్ధ్యర్థం శ్రీ మహాలక్ష్మీ ప్రసాదేన సర్వాపన్నివృత్తి పూర్వక దీర్ఘాయుర్విపుల ధన కళత్రపుత్ర పౌత్రాద్యన వచ్ఛిన్న సంతతివృద్ధి స్థిర లక్ష్మీ కీర్తిలాభ శత్రు పరాజయాది సదభీష్ట ఫలసిద్ధ్యర్థం మహాలక్ష్మీ శ్రీ సూక్త మంత్రజప పారాయణం కరిష్యే ।

హిరణ్యవర్ణామితిః పంచదశర్చ సూక్తస్య, ఆనందకర్ద మచిక్లీతా ఇందిరాసుతా మహర్షి శ్రీయానమృషిరసి ఆద్యాస్తిస్రోనుష్టుభశ్చతుర్థీ బృహతీ పంచమీ షష్ట్యౌత్రిష్టుభౌతతో ష్టావనుష్టుభః । అన్త్యా ప్రస్తారపం క్తిశ్ఛందోఽగ్ని నమోముఖే శ్రీ ర్ఘ్నిర్దేవతాయై నమోహృది హిరణ్యవర్ణామితి బీజాయ నమోనాభౌ తాదృశ ఆవహజాత వేద ఇతిశక్తయే నమో గుహ్యే కీర్తిమృద్ధిం దదాతుమే ఇతి కీలకాయనమః పాదయోః । శ్రీ మహాలక్ష్మీ ప్రసాదసిద్ధ్యర్థే శ్రీ సూక్త మంత్రజప పారాయణే వినియోగాయ నమస్సర్వాంగే ।

కరన్యాసము

ఓం హిరణ్యవర్ణాయై అంగుష్ఠాభ్యాం నమః
హరిణ్యై తర్జనీభ్యాం నమః
సువర్ణరజతస్రజాయై మధ్యమాభ్యాం నమః
చంద్రాయై అనామికాభ్యాం నమః
హిరణ్మయ్యై కనిష్ఠి కాభ్యాం నమః
లక్ష్మ్యై కరతల కరపృష్ఠాభ్యాం నమః

హృదయన్యాసము

ఓం హిరణ్యవర్ణాయై హృదయాయనమః
హరిణ్యై శిరసేస్వాహా ।
సువర్ణరజత స్రజాయై శిఖాయై వషట్ ।
చంద్రాయై కవచాయ హుం ।
హిరణ్మయ్యై నేత్రత్రయాయ వౌషట్ ।
లక్ష్మ్యై అస్త్రాయఫట్ ।

దిగ్బంధనము

భూర్భువ స్సువరోమితి దిగ్బంధః

ధ్యానము

శ్లో । అరుణ కమలసంస్థిత ద్రజః పుంజవర్ణా
కరకమలధృతేష్టా భీతియుగ్మాంబుజాచ,
మణిముకుట విచిత్రాలంకృతిః పద్మమాలా
భవతు భువనమాతా సంతతం శ్రీః శ్రియై నమః ।
తతః లమిత్యాది పంచపూజాం కుర్యాత్ ।

శ్రీ సూక్త మూల మంత్రము


ఓం హిరణ్య వర్ణాం హరిణీం సువర్ణ రజతస్రజాం ।
చంద్రాం హిరణ్మయీం లక్ష్మీం జాత వేదోమ ఆవహ ।౧।
తాంమ ఆవహజాతవేదోలక్ష్మీమన పగామినీం।
యస్యాం హిరణ్యం విందేయం గామశ్వం పురుషానహం । ౨ ।
అశ్వపూర్వాం రథమధ్యాం హస్తినాద ప్రబోధినీం ।
శ్రియం దేవీముపహ్వయే శ్రీ ర్మాదేవీంజుషతాం । ౩ ।
కాంసోస్మితాం హిరణ్య ప్రాకారామార్ద్రాం జ్వలంతీం
తృప్తాం తర్పయన్తీం । పద్మేస్థితాంపద్మవర్ణాం
తామిహోపహ్వయే శ్రియం । ౪ ।
చంద్రాంప్రభాసాం యశసాజ్వలన్తీంశ్రియంలోకేదేవ
జుష్టాముదారాం తాం పద్మినీమీం శరణమహం
ప్రపద్యేఽలక్ష్మీర్మేనశ్యతాంత్వాంవృణే । ౫ ।
ఆదిత్యవర్ణే తపసోధి జాతో వనస్పతి స్తవ వృక్షో ఽ థబిల్వః
తస్యఫలాని తపసానుదంతు మాయాన్తరాయాశ్చ బాహ్యా అలక్ష్మీః
। ౬ ।
ఉపైతుమాం దేవసఖః కీర్తిశ్చమణినాసహ
ప్రాదుర్భూతోఽ స్మిరాష్ట్రేఽస్మిన్ కీర్తిమృద్ధిం దదాతుమే
క్షుత్పిపాసామలాం జ్యేష్ఠామలక్ష్మీర్నా శయామ్యహం।
అభూతి మసమృద్ధించ సర్వాన్నిర్ణుదమే గృహాత్ । ౮ ।
గంధద్వారాం దురాధర్షాం నిత్యపుష్టాం కరీషిణీం । ఈశ్వరీం
సర్వభూతానాం తామిహోపహ్వయేశ్రియం । ౯ ।
మనసః కామమాకూతింవాచస్సత్యమశీమహి పశూనాగ్ం
రూపమన్నస్యమయిశ్రీః శ్రయతాం యశః । ౧౦ ।
కర్దమేన ప్రజాభూతామయిసంభవకర్దమ । శ్రియంవా
సయమేకులేమాతరం పద్మమాలినీం । ౧౧ ।
ఆపఃస్రజన్తుస్నిగ్ధా నిచిక్లీతవస మేగృహే । నిచదేవీం
మాతరం శ్రియం వాసయ మేకులే । ౧౨ ।
ఆర్ద్రాం యః కరిణీం యష్టింపింగళాంపద్మమాలినీం । చంద్రాం
హిరణ్మయీంలక్ష్మీంజాతవేదోమ ఆవహ । ౧౩ ।
ఆర్ద్రాంపుష్కరిణీంపుష్టింసువర్ణాంహేమమాలినీం ।
సూర్యాం హిరణ్మయీం జాతవేదోమ ఆవహ । ౧౪ ।
తాంమ ఆవహజాత వేదోలక్ష్మీ మనపగామినీమ్ । యస్యాం
హిరణ్యం ప్రభూతం గావోదాస్యోఽ శ్వాన్విందేయంపురుషానహమ్
। ౧౫ ।
యశ్శుచిః ప్రయతో భూత్వా జుహుయాదా జ్యమన్వహం ।
శ్రియఃపంచదశర్చంచ శ్రీ కామస్సతతం జపేత్ ।

మంత్ర ప్రయోజనక్రమము

ఈ సూక్తమును ప్రతినిత్యము పారాయణ చేయుచున్న యెడల సమస్తైశ్వర్యములు గలుగును.

Scanned with OKEN Scanner

శ్రీ స్వర్ణాకర్షణ భైరవ మహా యంత్రము



Scanned with OKEN Scanner

శ్రీ సౌభాగ్య లక్ష్మీ యంత్రము


ఈ సౌభాగ్యలక్ష్మీ మహాయంత్రము ఐశ్వర్యము విషయంలో చాలా అత్యుత్తమమైనది. ఈసౌభాగ్యలక్ష్మీ మహా యంత్రము రాగిరేకుపై చెక్కించిగాని, ఈ యంత్రకాగితమునే పటము కట్టించిగాని మూలమంత్రముతో షోడశోపచార పూజలుచేసి మూలమంత్రమును యథావిధిగ జపము చేయువారలకు శ్రీ సౌభాగ్యలక్ష్మీ దేవి యొక్క కటాక్షముచే సమస్త ఐశ్వర్యములు సులభముగా సంప్రాప్తమగును. ఈ యంత్ర కాగితమును పటముగా కట్టించి 'పత్రం, పుష్పం ఫలం తోయం' అన్నట్లు పుష్పము, ఫలము, ఉదకము, మున్నగు వానిని సమర్పించి, నమస్కారము చేయుచున్న యెడల సమస్త కోరికలు నెరవేరును మరియువ్యాపారమునందు అభివృద్ధియు, వ్యాపారాదుల యందు నానా ప్రకారముల అధికతర ఆదాయాదులను గౌరవాది ప్రాప్తియు గలుగును.

మరియు ఈ సౌభాగ్యలక్ష్మీ మహాయంత్రమునకు ప్రతి నిత్యము పంచపూజలు చేయుచు మూలమంత్రమును యథాశక్తిని జపము చేయువారలకు ఋణవిముక్తి ఐశ్వర్యప్రాప్తి ఆరోగ్యము, సౌఖ్యము మనశ్శాంతి, సత్‌సంతానము మున్నగునవి సంప్రాప్తించును.

ఈ సౌభాగ్యలక్ష్మీమహాయంత్రమును పటముగా కట్టించి వ్యాపార స్థానములయందు, మిల్లులు మొదలగు వానియందు పెట్టి ప్రతినిత్యముగాని ప్రతి శుక్రవారము గాని ప్రతి మంగళ వారముగాని సాయంప్రదోషసమయమందు షోడశోపచార పూజలు చేయుచున్నయెడల ఆవ్యాపార స్థానమందు యెల్లప్పుడు ధనాదాయము వచ్చు చుండును. మరియు ఆ వ్యాపారములు వృద్ధిప్రదములై లాభదాయకముగా నుండును. పూర్వమొకప్పుడు కుబేరుడు ఈసౌభాగ్యలక్ష్మీ దేవిని ఉపాసించి యున్నందుననే ఐశ్వర్యవంతు డయ్యెను. ధనవృద్ధిని ఐశ్వర్యమును కలుగ చేయుటలో శ్రీ సౌభాగ్యలక్ష్మీ యంత్రముతో సమానమైన యంత్రము వేరొకటి లేదు.

పంచపూజలు

ఓం లం పృథ్వీ తత్వాత్మికాయై గంధతన్మాత్ర ప్రకృత్యా నందాత్మికాయై శ్రీ సౌభాగ్యలక్ష్మీ పరాదేవ్యై గంధం సమర్పయామి నమః



Scanned with OKEN Scanner

ఓం హం ఆకాశతత్త్వాత్మికాయై శబ్దతన్మాత్ర ప్రకృత్యానందాత్మికాయై శ్రీ సౌభాగ్యలక్ష్మీ పరాదేవ్యై పుష్పం సమర్పయామి నమః

ఓం యం వాయుతత్త్వాత్మికాయై స్పర్శతన్మాత్ర ప్రకృత్యానందాత్మికాయై శ్రీ సౌభాగ్యలక్ష్మీ పరాదేవ్యైధూపమాఘ్రాపయామి నమః

ఓం రం వహ్నితత్త్వాత్మికాయై తేజసతన్మాత్ర ప్రకృత్యానందాత్మికాయై శ్రీ సౌభాగ్యలక్ష్మీ పరాదేవ్యై దీపందర్శయామి నమః

ఓం వం అమృతతత్త్వాత్మికాయై అమృతతన్మాత్ర ప్రకృత్యానందాత్మికాయై శ్రీ సౌభాగ్యలక్ష్మీ పరాదేవ్యై అమృతోపహారనైవేద్యంపరికల్పయామి నమః

ఓం సం సర్వతత్త్వాత్మికాయై సర్వతన్మాత్ర ప్రకృత్యానందాత్మికాయై శ్రీ సౌభాగ్యలక్ష్మీపరాదేవ్యై తాంబూలాది సర్వోపచార పూజాం సమర్పయామి నమః ।

ఋష్యాదిన్యాసము

అస్య శ్రీ సౌభాగ్యలక్ష్మీ మహామంత్రస్య । నారాయణ భగవాన్ ఋషిః త్రిష్టుప్ఛందః శ్రీ సౌభాగ్యలక్ష్మీ పరాదేవతా । శ్రీంబీజం । హ్రీం శక్తిః । క్లీం కీలకం । శ్రీ సౌభాగ్యలక్ష్మీ ప్రసాద సిద్ధ్యర్థే జపే వినియోగః ।

కరన్యాసము

శ్రాం హ్రాం అంగుష్ఠాభ్యాం నమః
శ్రీం హ్రీం తర్జనీభ్యాం నమః
శ్రూం హ్రూం మధ్యమాభ్యాం నమః
శ్రైం హ్రైం అనామికాభ్యాం నమః
శ్రౌం హ్రౌం కనిష్ఠి కాభ్యాం నమః
శ్రః హ్రః కరతల కరపృష్ఠాభ్యాంనమః

హృదయన్యాసము

శ్రాం హ్రాం హృదయాయనమః
శ్రీం హ్రీం శిరసే స్వాహా
శ్రూం హ్రూం శిఖాయై వషట్
శ్రైం హ్రైం కవచాయహుం
శ్రౌం హ్రౌం నేత్రత్రయాయ వౌషట్
శ్రః హ్రః అస్త్రాయఫట్
ఓం భూర్భువస్సువరోమితి దిగ్బంధః ।

ధ్యానము

యాసాపద్మా సనస్థా విపులకటితటీ పద్మపత్రాయతాక్షీ
గంభీరావర్తనాభిస్తన భరనమితా శుభ్రవస్త్రోత్తరీయా ।
లక్ష్మీర్దివ్యైర్గజేంద్రైర్మణి గణఖచితైః స్నాపితా హేమ కుంభైః
నిత్యంసాపద్మహస్తా మమవసతుగృహే సర్వమాంగల్య
యుక్తా ।

లమిత్యాది పంచపూజలుచేసి,గురువందనము చేయవలయును.

మూలమంత్రము

శ్రీం హ్రీం క్లీం ఐం సౌః జగత్ప్రసూత్యై సౌభాగ్య లక్ష్మ్యై ధనదాత్ర్యై నమః

పురశ్చరణవిధానము

ఈ సౌభాగ్యలక్ష్మీ మూలమంత్రమును యథాశాస్త్రముగ ఆరులక్షలు జపము, తద్దశాంశము హోమము, తద్దశాంశము తర్పణము, తద్దశాంశము మార్జన, తద్దశాంశము భూతతృప్తిని చేయుచు,పురశ్చరణదినములలో త్రికాలములయందుపై యంత్రమునకుమూలమంత్రముతో షోడశోపచార పూజలు చేయుచున్న యెడలమంత్రసిద్ధి యగును.

మంత్రసిద్ధ్యనంతరము ఋణగ్రస్తులైనవారు పదివేల పర్యాయములు పాయసముతో హోమముచేసిన యెడల శీఘ్రముగా ఐశ్వర్యవంతులగుదురు.గుగ్గిలముతో పదివేల పర్యాయములు హోమముచేసినయెడల సర్వవిధములగు కార్యములు సిద్ధించును. ఈ సౌభాగ్యలక్ష్మీయంత్రమునకు సంహితాజ్య హోమము లక్షపర్యాయములు చేసిన యెడల మిక్కిలి ఐశ్వర్యవంతుడగును. పరరాష్ట్రము గూడ వశము చేసుకొను వాడగును.

ఈ సౌభాగ్యలక్ష్మీ యంత్రమును ప్రతినిత్యము పూజ చేయువారు సమస్తైశ్వర్యములను పొందుచుందురు. ఐశ్వర్యమును ప్రసాదించుటలో అత్యుత్తమమైనది. పురుషులకు చేయుటకు అవకాశము లేని యెడల స్త్రీలు శ్రద్ధాభక్తులతో ప్రతినిత్యము ఈ యంత్రమునకు పూజ చేయుచున్న యెడల సర్వవిధముల ఆ కుటుంబములో ఐశ్వర్యవృద్ధి. ధనధాన్యగృహారామాది ప్రాప్తి. గౌరవవృద్ధి. మనశ్శాంతి మున్నగునవి సంప్రాప్తించును.

(పేజీ 204 తరువాయి)

మృత్యాత్రై రవి సాహస్రం హావేద్ద్వాదశ్య చంపకైః ।
ఏవం సిద్ధమనుర్మంత్రీ కామ్యకర్మాణి సాధయేత్ ।

తా ॥ శ్రీ జ్ఞానదుర్గా యంత్రమును యథాశాస్త్రీయముగా మూలమంత్రమును మూడు లక్షల పర్యాయములు జపమును, జపదశాంశముగాని, శతాంశముగాని మోదుగపువ్వులతోను మధుత్రయముతోను హోమము చేయవలయును. తరువాత ధ్యానము, ఆజ్యము కలిపియు, సంపెంగ పువ్వులతోను పండ్రెండువేల పర్యాయములు హోమమును చేయవలయును. పిమ్మట హోమదశాంశము తర్పణమును, తర్పణదశాంశము మార్జనమును, తద్దశాంశము భూతతృప్తిని చేయవలయును. ఇట్లొనర్చిన జ్ఞానదుర్గా మంత్రము సిద్ధించును. ఈ ప్రకారముగా మంత్రసిద్ధిని బొందినతరువాత కామ్యకర్మలను సాధించ వలయును.

మంత్ర ప్రయోజన క్రమము

శ్లో ॥ సూర్యమండల గాందుర్గాం ధ్యాయేత్త్రి తిదినం ధయేత్,
సహస్రత్రితయంయస్తు త్రిమాసాత్స్యాన్మహాకవిః ।

తా ॥ ప్రతినిత్యము శ్రీ జ్ఞానదుర్గా యంత్రమును పూజించుచు సూర్యబింబమునందు శ్రీ జ్ఞానదుర్గాదేవిని ధ్యానము చేసి మూడువేల పర్యాయములు మూలమంత్రమును జపము చేయవలయును. ఈ విధముగా మూడుమాసములు చేసిన ఎడల మహాకవియగును.

శ్లో ॥ ప్రాతర్దత్వా సహస్రంతు పిబేద్బ్రాహ్మీరసాన్వితాం
జపన్స్మరతిమేధావీ కృతాన్ వేదాగమానపి ।


ప్రాతః కాలమందు శ్రీ జ్ఞానదుర్గా యంత్రమునకు యథావిధిగ పూజనుజేసి తరువాత బ్రాహ్మీ (సరస్వతీ ఆకు) రసను కలిపి వెయ్యి పర్యాయములు శ్రీ జ్ఞానదుర్గా మూలమంత్రముచే జపించుచు, అభిమంత్రించుచు త్రివినయెడల మిక్కిలి జ్ఞాపకశక్తి కలుగును. అంతియేగాక వేదములు ఆగమములు మున్నగునవి వినినంత మాత్రముననే మరవకుండా యుండునట్టి ధీశక్తిని, జ్ఞానశక్తిని గూడ గలుగజేయును.

Scanned with OKEN Scanner

శ్రీ మహాలక్ష్మీ యంత్రము

"ధనమగ్నిర్ధనంవాయుః ధనం సూర్యోధనం వసుః ధనమింద్రో బృహస్పతి ర్వరుణం ధనమశ్నుతే" అను శృతి ప్రకారము ప్రపంచమున కాధారభూతమైన దైన శ్లో॥ రాజ్యవిద్యాచ సౌభాగ్యా చ మృతకామ్య ఏరాధి కాః। సత్యభోగ యోగ లక్ష్మ్యోక్త చ అష్టధాప్రకీర్తితాః। అన్నట్లు 1) సత్యలక్ష్మి 2) భోగలక్ష్మి 3) యోగలక్ష్మి 4) రాజ్యలక్ష్మి 5) విద్యాలక్ష్మి 6) సౌభాగ్యలక్ష్మి 7) అమృతలక్ష్మి 8) కామ్యలక్ష్మి అను అష్టవిధరూపములను పొందిన శ్రీ మహాలక్ష్మీదేవియొక్క యంత్రమును రాగిరేకుపై వేయించి గాని, ఈయంత్రకాగితమునే పటముగా కట్టించి గాని ఈ యంత్రాధిష్ఠాత్రియైన శ్రీ మహాలక్ష్మీ దేవికి "పత్రం పుష్పం ఫలం తోయం" అనున్యాయానుసారము పత్ర పుష్ప ఫల చందన కుంకుమాదులను యథాశక్తిని సమర్పించి, నమస్కారము జేయుచు ధ్యానము జేయుచున్న వృద్ధి. ఆరోగ్యము. మన స్వాస్థ్యము, పుత్త్రాదులయందు లాభము, చరస్థిరాస్తులకు వృద్ధి మున్నగువానిని గలుగ జేయును.

ఇంతియగాక ప్రతినిత్యము ఉదయాస్తమయములందు యథావిధిగా పంచపూజలు చేసి మూలమంత్రమును యథాశక్తిని జపము చేయు చున్నయెడల పలువిధములగు ఐశ్వర్యములను సుఖభోగములను గలుగజేయుచు సమస్తములగు వృద్ధికోరికలను సిద్ధింపచేయును. మరియు యీ యంత్రమును యథాశాస్త్రముగా ప్రాణప్రతిష్ఠాదులొనర్చి "ఓం శ్రీం హ్రీం శ్రీం కమలే కమలాలయే ప్రసీద ప్రసీద శ్రీం హ్రీం శ్రీం ఓం మహాలక్ష్మ్యైనమః" అనుమూలమంత్రముతో షోడశోపచార పూజలుచేయువారలకు శ్రీమహా లక్ష్మీదేవి తన అష్టవిధ రూపములతో సత్యము, భోగము. యోగము రాజ్యము, విద్య, సౌభాగ్యము అమృతత్వము (దీర్ఘాయుర్దాయము) కామ్యము. మున్నగు ఐశ్వర్యములను సిద్ధింప చేయుటయే గాక అణిమాద్యష్ట సిద్ధులను గూడ గలుగచేయును



శ్రీ మహాలక్ష్మీ పంచపూజలు

శ్రీం హ్రీం క్లీం ఐం సౌః జగత్ప్రసూత్యై మహాలక్ష్మ్యై ఓం లం పృథ్వీ తత్త్వాత్మికాయై గంధం సమర్పయామి నమః

శ్రీం హ్రీం క్లీం ఐం సౌః జగత్ప్రసూత్యై మహాలక్ష్మ్యై ఓం హం ఆకాశ తత్త్వాత్మికాయై పుష్పం సమర్పయామి నమః

శ్రీం హ్రీం క్లీం ఐం సౌః జగత్ప్రసూత్యై మహాలక్ష్మ్యై ఓం యం వాయు తత్త్వాత్మికాయై ధూపం సమర్పయామి నమః

శ్రీం హ్రీం క్లీం ఐం సౌః జగత్ప్రసూత్యై మహాలక్ష్మ్యై ఓం రం వహ్నితత్త్వాత్మికాయై దీపం దర్శయామి నమః

శ్రీం హ్రీం క్లీం ఐం సౌః జగత్ప్రసూత్యై మహాలక్ష్మ్యై వం అమృతతత్త్వాత్మికాయై నైవేద్యం సమర్పయామి నమః।

శ్రీం హ్రీం క్లీం ఐం సౌః జగత్ప్రసూత్యై మహాలక్ష్మై ఓం సం సర్వతత్త్వాత్మికాయై తాంబూలాది సర్వోపచార పూజాం సమర్పయామి నమః

శ్రీ మహాలక్ష్మీ మంత్ర విధానము

అస్య శ్రీ మహాలక్ష్మీ మహామంత్రస్య। దక్ష ప్రజాపతి ఋషిః గాయత్రీ ఛందః। శ్రీం బీజం। హ్రీం శక్తిః। నమః కీలకం శ్రీ మహాలక్ష్మీ ప్రసాదేన మమ సకలైశ్వర్యప్రాప్తిద్వారా మనోవాంఛా ఫలసిద్ధ్యర్థే జపేవినియోగః

కరన్యాసము

శ్రీం హ్రీం శ్రీం కమలే శ్రీం హ్రీం శ్రీం అంగుష్ఠాభ్యాం నమః।

శ్రీం హ్రీం శ్రీం కమలాలయే శ్రీం హ్రీం శ్రీం తర్జనీభ్యాం నమః

శ్రీం హ్రీం శ్రీం ప్రసీద శ్రీం హ్రీం శ్రీం మధ్యమాభ్యాం నమః।

శ్రీం హ్రీం శ్రీం ప్రసీద శ్రీం హ్రీం శ్రీం అనామికాభ్యాం నమః

శ్రీం హ్రీం శ్రీం మహాలక్ష్మ్యై శ్రీం హ్రీం శ్రీం కనిష్ఠికాభ్యాం నమః।

శ్రీం హ్రీం శ్రీం నమః శ్రీం హ్రీం శ్రీం కరతల కరపృష్ఠాభ్యాం నమః।

హృదయన్యాసము

శ్రీం హ్రీం శ్రీం కమలే శ్రీం హ్రీం శ్రీం హృదయాయ నమః।

శ్రీం హ్రీం శ్రీం కమలాలయే శ్రీం హ్రీం శ్రీం శిరసే స్వాహా

శ్రీం హ్రీం శ్రీం ప్రసీద శ్రీం హ్రీం శ్రీం శిఖాయై వషట్

శ్రీం హ్రీం శ్రీం ప్రసీద శ్రీం హ్రీం శ్రీం కవచాయ హుం

శ్రీం హ్రీం శ్రీం మహాలక్ష్మ్యై శ్రీం హ్రీం శ్రీం నేత్రత్రయాయ వౌషట్।

శ్రీం హ్రీం శ్రీం నమః శ్రీం హ్రీం శ్రీం అస్త్రాయ ఫట్

భూర్భువస్సువరోమితి దిగ్బంధః

ధ్యానము

శ్లో॥ సిందూరాభాం చపద్మస్థాం పద్మపత్రంచ దర్పణం।
అర్ఘ్యపాత్రం వరదతీం సద్ధారముకుటాన్వితాం।
నానాదాసీపరివృతాం కాంచీకుండలమండితాం।
లావణ్యభూమికాం వందే సుందరాంగదబాహుకాం।

ఈ ప్రకారముగా ధ్యానము చేసినపిమ్మట పంచపూజలు చేసి గురువందనము చేయవలయును.

మూల మంత్రము

ఓం శ్రీం హ్రీం శ్రీం కమలేకమలాలయే ప్రసీద ప్రసీద శ్రీం హ్రీం శ్రీం మహాలక్ష్మ్యై నమః

(౨౮ అక్షరముల మంత్రము)

శ్రీ మహాలక్ష్మీ గాయత్రీ మంత్రము

మహాదేవ్యైచవిద్మహే విష్ణుపత్న్యైచ ధీమహి తన్నో లక్ష్మీః ప్రచోదయాత్॥

ఈ మంత్రములను ప్రతినిత్యము ఉదయాస్తమయము లయందు యథాశక్తిగ జపము, చేయు యెడల సమస్త కోరికలు నెరవేరును పలువిధములగు ఐశ్వర్యములు, సుఖభోగములు, ఋణహాని, ధనవృద్ధి, జయము, యశస్సు మున్నగునవి లభించును.

మంత్ర ప్రయోజన క్రమము

మేరు తంత్రే :

శ్లో॥ ఏవం సంపూజయే ల్లక్ష్మీం యోను ర్న్యస్తదినీభవేత్।
లక్షంజపేత్సలై ర్బిల్వైర్జుహు యాన్మధురోక్షితైః।
దశాంశం సంస్కృతే వహ్నౌ ప్రాక్కలోక్తైన వర్త్మనా।
ఏవం సిద్ధమనుర్మంత్రీ సాధయేదిష్టమాత్మనః।

తా : ఈ మహాలక్ష్మీ యంత్రమును యథావిధిగ పూజచేయుచు పై మూలమంత్రమును లక్షపర్యాయములు జపము చేసి, తద్దశాంశము మారేడు ఫలములతోగాని, మధుర పదార్థములతో గాని హోమము చేసిన యెడల మంత్రసిద్ధియగును. ఈ ప్రకారము మంత్రసిద్ధిని బొందినతరువాత కామ్యకర్మలను సాధించుకొనవలయును. ఎట్లన :-

శ్లో॥ చందనాక్తైస్సరసి జైర్లక్షం ప్రజుహుయాత్సుధీః।
లభతేవైరిణాం రాజ్యం తదైవసమరం వినా
రాజ్యలక్ష్మీమనుం చైవ ప్రాప్యరాజసభాం వ్రజేత్
తదాస్యం ప్రాప్యతే నిత్యం నాత్రకార్యా విచారణా।

తా : చందనముతో గూడిన తామరపువ్వులతో హోమము చేసిన యెడల యుద్ధము జేయకుండగనే శత్రువుల రాజ్యమును పొందుదురు. ఈ శ్రీమహాలక్ష్మీ మహాయంత్రమును జపము చేసుకొని రాజసభలు వ్యాపారస్థానములు మున్నగువానికి వెళ్ళిన యెడల నచ్చట ప్రతినిత్యము ధనాదాయము తప్పక గలుగుచుండును.

ఈ యంత్రము ముఖ్యముగా వ్యాపారస్థానముల యందును ధనాగారములయందును, యంత్రాగారముల యందును పెట్టి పూజ చేయువారలకు అనన్యమైన ధనలాభము, ఐశ్వర్యము సుఖభోగములు మున్నగునవి సంప్రాప్తించును.


Scanned with OKEN Scanner



శ్రీ దుర్గాదేవి చిత్రము

శ్రీ దుర్గాయంత్రము

ఈ యంత్రమునకు అర్ధము కట్టించి ప్రతి రోజూ స్నానానంతరము ఈయంత్రాధిష్ఠాత్రియైన శ్రీ దుర్గాదేవిని "పత్రం, పుష్పం, ఫలం, తోయం" అనెడు రీతిని పత్ర, పుష్ప.ఫల అక్షతాదులచే భక్తి శ్రద్ధంతో పూజించి అనంతరం "ఓం ఐం హ్రీం క్లీం చాముండాయై విచ్చే" అనెడి శ్రీ దుర్గాదేవి మూలమంత్రమును యథాశక్తిగా జపించుచుండువారికి సమస్తము లగు గ్రహబాధలు, దుష్టగ్రహ బాధలు, కష్టములు, పాపములు తొలగిపోయి సమస్త శుభములు సంపదలు సుఖములు లభించును.





శ్రీ రాధాదేవి చిత్రము

శ్రీ రాధాదేవి విధానము

(ఈ దిగువనుగల శ్రీ రాధాదేవి మంత్రమును, ప్రతిరోజూ 108 సార్లు జపించుచూ శ్రీ రాధాదేవికిభక్తి శ్రద్ధలతో నమస్కరించుచూ శ్రీ రాధాదేవి స్తోత్రము చదువుచుండు వారికిప్రపంచమున దుర్లభమైనదేదియూ నుండదు. అతనికి సమస్తమూ సిద్ధించును ఇహలోకమున సమస్త సుఖముల ననుభవించి అంతమున గోలోకమునకేగి అచ్చట రాసమండలములో నిత్య నివాస మొనర్చును.

మూల మంత్రము

"హ్రీం శ్రీ రాధాయై స్వాహా"

స్తోత్రము

శ్లో॥ నమస్తే పరమేశాని రాసమండలవాసిని।
రాసేశ్వరి నమస్తేఽస్తు కృష్ణప్రాణాధికప్రియే।
నమస్త్రైలోక్యజనని ప్రసీద కరుణార్ణవే
బ్రహ్మవిష్ణ్వాది భిర్దేవైర్వంద్యమాన పదాంబుజే
నమః సరస్వతీ రూపే షష్ఠీ మంగళ చండికే।
నమస్తే తులసీరూపే నమో లక్ష్మీ స్వరూపిణి
మూల ప్రకృతిరూపాంత్వాం భజామః కరుణార్ణవే
సంసారసాగరాదస్మా ముద్ధరాంబదయాం కురు।
ఇదంస్తోత్రం త్రిసంధ్యం యః పఠేత్ రాధాంస్మరేన్నరః
నతస్యదుర్లభం కి చిత్కదాచిచ్చ భవిష్యతి।
దేహాంతేచ వసేన్నిత్యం గోలోకే రాసమండలే।
ఇదం రహస్యం పరమం నచాఖ్యేయంతు కస్యచిత్

శ్రీ తులసీ పూజా విధానము

(ఈ దిగువ వ్రాయబడిన తులసీ మంత్రమును యథాశక్తిగా జపించుచూ తులసీదేవికి భక్తిశ్రద్ధలతో నమస్కరించి ప్రక్కనుగల తులసీ నామాష్టకమును చదువుచుండు వ్యక్తి సమస్త పాపములనుండి విముక్తుడై విష్ణులోకమున కేగును. ఈ తులసీ నామాష్టకమును వినినంతమాత్రముననే బిడ్డలు లేని వారికి బిడ్డలు కలిగెదరు. భార్యలేనివారికిభార్య లభించును. బంధువులు లేనివారికి బంధువులేర్పడెదరు వ్యాధియందున్న వ్యక్తి రోగమునుండి విముక్తి పొందును బంధనమందున్నవాడు బంధవిముక్తుడగును. భయము నొంది యున్నవాడు భయమునుండి.పాపాత్ముడు పాపముల నుండియు విముక్తుడగును. వినినంత మాత్రముననేయిట్టి మహాఫలము లిచ్చుచున్నపుడు ఈ తులసీ నామాష్టకమును చదివెడి వ్యక్తి పొందెడి ఫలము చెప్పనక్కరలేదుగదా)

మూల మంత్రము "

శ్రీం హ్రీం క్లీం ఐం బృందావన్యై స్వాహా"



తులసీ దేవతా చిత్రము

తులసీ అష్టకము

శ్లో॥ బృందా బృందావనీ విశ్వపూజితా విశ్వ పావనీ
పుష్పసారానందినీ చ తులసీ కృష్ణ జీవనీ।
ఏతన్నామాష్టకంచైవ స్తోత్రం నామార్థసంయుతం
యః పఠేత్ తాంచ సంపూజ్యసో ఽశ్వ మేధ
ఫలంలభేత్
తులసీంపుష్పసారాంచ సతీం పూతాం మనోహరాం

కృతపాపేధ్మదాహాయ జ్వలదగ్ని శిఖోపమాం।
పుష్పేషు తులనాయస్యానాస్తి వేదేషుభాషితం
పవిత్రరూపా సర్వాసు తులసీ సాచకీర్తితా।
శిరోధార్యా చ సర్వేషా మీప్సితా విశ్వపావనీ।
జీవన్ముక్తాం ముక్తిదాం చ భజేతాం హరిభక్తిదామ్।

Scanned with OKEN Scanner


శ్రీ దుర్గా యంత్రము

దేవీ రహస్యతంత్రే శ్లో॥ తత్రైవచవధిష్యామి దుర్గమాఖ్యం మహాసురం । దుర్గాదేవీతివిఖ్యాతం తన్మే నామ భవిష్యతి । హింగులాద్రిఖండే ఉత్తర సంహితాయాం శ్లో॥ అక్షి వేతు సితాష్టమ్యాం సంగ వేతుహతే ఉసురః తయాదేవ్యా మహా విష్ణైస్త్రైలోక్య సుఖ హేతవే రురుదైత్యస్య పుత్రో యోదుర్గ సంజ్ఞోతి దారుణః తన్నాశకరణే నైవదుర్గానామాభవిత్యం ।

శ్రీ దుర్గాదేవియొక్క మంత్రజపమును యంత్ర పూజను చేయుచున్నయెడల సులభముగ దుఃఖ నివారణయు, పైనివృత్తిని బొందుచు సుఖమును ఆరోగ్యమును, ఐశ్వర్యమును, బడయవచ్చును. ఈ దుర్గా యంత్రమును రాగిరేకుపైవేయించి కాని ఈ యంత్ర కాగితమునే పటముగా కట్టించికాని ఈ యంత్రాధిష్ఠాత్రియై యున్నదుర్గాదేవిని ప్రతినిత్యము ప్రాతః సాయం సమయముల యందు "పత్రం పుష్పం ఫలం తోయం" అను న్యాయానుసారముగ పత్రము, పుష్పము, ఫలము ఉదకము, కుంకుమ మున్నగువానిని యథాశక్తి సమర్పించి నమస్కరించుచున్న యెడల సమస్త బాధలు తొలగి సుఖము బగును.

మరియు నీ యంత్రమునకు, యథాశాస్త్రముగ ప్రాణ ప్రతిష్ఠ జీవన్యాస కళాన్యాసములు మున్నగువానిని చేసి "ఓం హ్రీం దుం జ్వల జ్వల శూలిని దుష్ట గ్రహాన్ హుంఫట్ స్వాహా" అను మూలమంత్రముతో షోడశోపచార పూజలు గావించుచు మూలమంత్రమును యథాశక్తిగా జపము చేయుచున్న యెడల అపమృత్యుభయములు, కష్టనష్టములు, అనారోగ్యాదిబాధలు, దీర్ఘరోగములు, భూత ప్రేత పిశాచబ్రహ్మ రాక్షసాది భయములు మున్నగునవి తొలగి, ఐశ్వర్యము, సౌఖ్యము దీర్ఘాయుర్దాయములు, శత్రువిజయము మున్నగునవి గలుగును.

ఇంతియే గాక ఈ యంత్రమునకు యథావిధిగా పంచపూజలు ప్రతినిత్యముచేయుచు మూలమంత్రము జపము చేయుచున్న ప్రబల దుఃఖములు కష్టనష్టములుదారిద్ర్యరోగ ములు, మున్నగునవి తొలగి సౌఖ్యారోగ్య విజయములు కలుగును.



Scanned with OKEN Scanner

శ్రీ దుర్గాదేవి పంచపూజలు

ఓం లం పృథివీ తత్త్వాత్మికాయై గంధతన్మాత్ర ప్రకృత్యానందాత్మికాయై శ్రీ దుర్గాపరమేశ్వర్యై గంధం సమర్పయామి నమః

ఓం హం ఆకాశతత్త్వాత్మికాయై శబ్దతన్మాత్రప్రకృత్యానందాత్మికాయై శ్రీ దుర్గాపరమేశ్వర్యై పుష్పం సమర్పయామి నమః

ఓం యం వాయుతత్త్వాత్మికాయై స్పర్శతన్మాత్ర ప్రకృత్యానందాత్మికాయై శ్రీ దుర్గాపరమేశ్వర్యై ధూపంమాఘ్రాపయామి నమః

ఓం రం వహ్నితత్త్వాత్మికాయై తేజస్తన్మాత్రప్రకృత్యానందాత్మికాయై శ్రీ దుర్గాపరమేశ్వర్యై దీపం దర్శయామి నమః

ఓం వం అమృతతత్త్వాత్మికాయై అమృత తన్మాత్ర ప్రకృత్యానందాత్మికాయై శ్రీ దుర్గాపరమేశ్వరై అమృతోపహారని వేదనం సమర్పయామి నమః

ఓం సంసర్వతత్త్వాత్మికాయై సర్వతన్మాత్ర ప్రకృత్యానందాత్మికాయై శ్రీ దుర్గాపరమేశ్వర్యై తాంబూలాది సర్వోపచార పూజాం సమర్పయామి నమః

శ్రీ దుర్గా మంత్ర జప విధానము

ఆచమ్య ప్రాణానాయమ్య, దేశ కాలౌ సంకీర్త్య శ్రీమాన్ అముక గోత్రః అముక నామధేయోహం మమ ఆత్మనః సకుటుంబస్య శ్రీ దుర్గాపరమేశ్వరీ ప్రసన్నతాప్రాప్తి పూర్వక శ్రీ దుర్గాపరమేశ్వరీ ప్రసాద సిద్ధ్యర్థం శ్రీ దుర్గాపరమేశ్వరీ ప్రసాదేన సర్వాపచ్ఛాంతి పూర్వక దీర్ఘాయుర్విపుల ధనకళత్ర పుత్ర పౌత్రాద్యనవచ్ఛిన్న సంతతివృద్ధి స్థిర లక్ష్మీ కీర్తిలాభ శత్రుపరాజయాది సదభీష్ట ఫలసిద్ధ్యర్థం శ్రీ దుర్గాపర మేశ్వరీ మహామంత్ర జపం కరిష్యే ।

ఋష్యాది న్యాసము

అస్య శ్రీ దుర్గాపరమేశ్వరీ మహామంత్రస్య
బ్రహ్మ ఋషయేనమశ్శిరసి,
గాయత్రీ ఛందసేనమో ముఖే
శ్రీ దుర్గాపరమేశ్వరిదేవతాయై నమోహృది,
దుం బీజాయ నమోనాభౌ
స్వాహాశక్తయేనమోగుహ్యే
ఫట్ కీలకాయ నమః పాదయోః

శ్రీ దుర్గాపరమేశ్వరీ ప్రసాదసిద్ధ్యర్థే జపే వినియోగాయ నమస్సర్వాంగే॥

కరన్యాసము

ఓం దుం హ్రాం అంగుష్ఠాభ్యాం నమః
ఓం దుం హ్రీం తర్జనీభ్యాం నమః
ఓం దుం హ్రూం మధ్య మాభ్యాం నమః
ఓం దుం హ్రైం అనామికాభ్యాం నమః
ఓం దుం హ్రౌం కనిష్ఠ కాభ్యాం నమః
ఓం దుం హ్రః కరతల కరపృష్ఠాభ్యాం నమః

హృదయన్యాసము

ఓం శ్రీం శ్రీ శూలినీదుర్గే దేవసిద్ధసురముని పూజితే నందిని మాం రక్ష రక్ష మహాయోగీశ్వరి హుంఫట్ హృదయాయ నమః

ఓం శ్రీం శ్రీ శూలినీ దుర్గేవరదే దేవసిద్ధసురముని పూజితే నందిని మాం రక్ష రక్ష మహాయోగీశ్వరి హుం ఫట్ శిరసే స్వాహా ।

ఓం శ్రీం శ్రీ శూలినీదుర్గే వింధ్య వాసిని దేవసిద్ధసుర ముని పూజితే నందినిమాం రక్ష రక్ష మహాయోగీశ్వరి హుం ఫట్ శిఖాయై వషట్

ఓం శ్రీం శ్రీ శూలినీ యుద్ధప్రియేదేవసిద్ధసురముని పూజితే నందిని మాం రక్ష రక్ష మహాయోగీశ్వరి హుం ఫట్ కవచాయ హుం ।

ఓం శ్రీం శ్రీ శూలినీదుర్గే మహిషాసు మర్దిని దేవసిద్ధసురముని పూజితే నందని మాం రక్ష రక్ష మహాయోగీశ్వరి హుం ఫట్ నేత్రత్రయాయ వౌషట్ ।

ఓం శ్రీం శ్రీ శూలినీదుర్గే సర్వసిద్ధి ప్రదాయిని దుష్ట భూతాని శత్రూన్ త్రాసయ దేవ సిద్ధసురమునిపూజితే నందిని మాం రక్ష రక్ష మహాయోగీశ్వరి హుంఫట్ అస్త్రాయఫట్ ।

దిగ్బంధనము

భూర్భువస్సువరోమితి దిగ్బంధః

ధ్యానము

శ్లో ॥ విద్యుద్దామసమప్రభాం మృగపతి స్కంధస్థితాం భీషణాం కన్యాభిః కరవాలఖేటవిలసద్ధస్తాభిరాసేవితామ్ । ఖడ్గాశూలబాణాన పి మునలగదా । చాపపాశాన్ కరాబ్జైః మేఘశ్యామా కిరీటోల్లసితశశికలా । భీషణాభూషణాఢ్యా । సింహస్కంధాధిరూఢాచతి సృభిరపి । ఖేటాన్వితాభిర్వరేతా కన్యాభిర్భిన్నదైత్యాభవతు భవభయ । ధ్వంసినీశూలినీనః । ఏవం ధ్యాత్వా. లమిత్యాది మానసైరుపచారైస్సంపూజయేత్

మూల మంత్రము

ఓం హ్రీం దుం జ్వల జ్వల శూలినీ దుష్టగ్రహ హుం ఫట్ స్వాహా ।

మంత్రసిద్ధి క్రమము

శ్లో ॥ మనుమేవం జపేన్మంత్రీ వర్ణలక్షం విచక్షణః
సర్పిషాన్నే నహోమః తద్దశాంశము లోజపేత్ ।
ఇత్థం జపాదిభిస్సిద్ధం కుర్యాత్కర్మవిశేషితం ।

తా॥ శ్రీ దుర్గాదేవి యొక్క యంత్రమును ప్రతినిత్యము త్రికాలములయందును యథాశాస్త్రముగ పూజించుచు అక్షర లక్షలు మూలమంత్రమును జపముచేసి, పిమ్మట ఆజ్యము, అన్నములతో జపదశాంశము హోమము చేయవలయును. తరువాత హోమదశాంశము గోక్షీరములతో తర్పణమును,మార్జన భోజనములను చేయవలయును. ఇట్లోనర్చిన దుర్గాదేవి యొక్క మంత్రసిద్ధియగును. అనంతరమున కామ్యకర్మలను సాధింప వలయును.

మంత్ర ప్రయోజన క్రమము

శ్లో ॥ అష్టోత్తరశతం నిత్యం సర్పిషాజ్యాహయాన్నరః ।
వాంఛితం వత్సరాదర్వాక్ప్రాప్నోతి మహతీంశ్రియం ।

తా ॥ ప్రతి నిత్యము విడువకుండా ఒక సంవత్సరము దుర్గాదేవిని పూజించుచు, మూలమంత్రముతో 108 పర్యాయములు అన్నము, ఆజ్యము కలిపి హోమము చేయుచున్న యెడల ఆ సంవత్సరము లోగానే గొప్ప ఐశ్వర్యము గలుగును.

శ్లో ॥ ధ్యాత్వాదేవీంజపేన్మంత్రంస్పృష్ట్వాతంముంచతి గ్రహాః
సర్పాఖువృశ్చికాదీ నాం విషమాశువినాశయేత్ ।

తా ॥ దుర్గాదేవిని ధ్యానముచేసి భూత ప్రేత పిశాచ బ్రహ్మ రాక్షసాది గ్రహములు ఆవేశించియున్నవారిని స్పృశించి మూలమంత్రమును జపముచేసిన యెడల వారికిగల ఆ భూతప్రేత పిశాచ బ్రహ్మరాక్షసాది గ్రహములు తొలగిపోవును. సర్పదష్టమైన వారిని స్పృశించుచు మూలమంత్రమును జపము చేసిన యెడల వా సర్పవిషము తొలగిపోవును. ఈ ప్రకారముగనే ఎలుకలు వృశ్చికములు మున్నగువానివిషములు గూడ తొలగిపోవును ఈ దుర్గామంత్ర ప్రభావముచే సమస్త కార్యములను సులభముగ సాధించవచ్చును.

Scanned with OKEN Scanner

శ్రీ మహాదుర్గామహా యంత్రము

దేవీరహస్య తంత్రే :


శ్లో॥ తత్రైవచవధిష్యా మిదుర్గమాఖ్యంమహాసురం
దుర్గాదేవీతి విఖ్యాతం తన్మేనామ భవిష్యతి ।

మహాప్రకృతియైన జగన్మాత దుర్గముడను మహా రాక్షసుని సంహరించినందున దుర్గాదేవి యను పేరుబడసెను. ఈ శ్రీ దుర్గాదేవి యొక్క మహాయంత్రము శ్రేష్ఠమై విలసిల్లు చున్నది.

ఈ దుర్గాయంత్రమును రాగిరేకుపై వేయించిగాని, ఈ యంత్రకాగితము నేపటము కట్టించిగాని, ఈ యంత్రాధిష్ఠాత్రియై యున్న శ్రీ మహాదుర్గాదేవికి ప్రతినిత్యము ప్రాతఃకాలమందును సాయంకాలమందును "పత్రం పుష్పం ఫలం తోయం" అను న్యాయానుసారము పత్రము, పుష్పము, ఫలము, ఉదకము, కుంకుమ మున్నగు వానిని యథాశక్తిగా సమర్పించి నమస్కరించుచున్నయెడల వివిధములగు ఉపద్రవములు అనారోగ్యాది బాధలు ఋణరోగకలహ శత్రుత్వాదుల వలన సంప్రాప్తమైన సకలవిధముల బాధలు కలహములు మున్నగునవి తొలగిపోవును.

ఇంతియగాక ఈ యంత్రమునకు యథావిధిగ ప్రతినిత్యము పంచపూజలు జేయుచు, మూలమంత్రమును జపముచేయుచున్న యెడల ప్రబలమైన దుఃఖములు, బలవద్వైషమ్యములు, శత్రుభీతి కష్టనష్టములు మున్నగునవి తొలగిసౌఖ్యారోగ్య విజయములు సమకూరును.

మరియు ఈ యంత్రమునకు యథాశాస్త్రీయముగ ప్రాణప్రతిష్ఠ-జీవన్యాస-కళాన్యాసాదులు మున్నగువానిని కల్పములో చెప్పబడిన ప్రకారము చక్కగాజేసి, ఓం ఆ హ్రీం క్రోం శ్రీం హ్రీం క్లీం సౌః దుం ఓం నమో మహాదుర్గే సర్వదామాం రక్ష రక్ష స్వాహా అను మంత్రముతో షోడశోపచార పూజలు సల్పుచు, మూలమంత్రమును యథాశక్త్యనుసారము జపముచేయు చున్నయెడల దీర్ఘరోగములు అపమృత్యు భయములు గ్రహబాధలు శత్రుబాధలు మున్నగునవి తొలగి సౌఖ్యము మున్నగునవి గలుగును.



శ్రీ మహాదుర్గాదేవి పంచపూజలు

ఓం లం పృథ్వీతత్వాత్మికాయై గంధతన్మాత్ర ప్రకృత్యా నందాత్మికాయై శ్రీ మహాదుర్గాదేవ్యై గంధం సమర్పయామి నమః

ఓం హం ఆకాశతత్వాత్మికాయై శబ్దతన్మాత్ర ప్రకృత్యా నందాత్మికాయై శ్రీ మహాదుర్గాదేవ్యై పుష్పంసమర్పయామి నమః

ఓం యం వాయుతత్వాత్మికాయై స్పర్శతన్మాత్ర ప్రకృత్యా నందాత్మికాయై శ్రీమహాదుర్గా దేవ్యై ధూప మాఘ్రాపయామినమః

ఓం రం వహ్నితత్వాత్మి కాయై తేజసతన్మాత్ర ప్రకృత్యా నందాత్మికాయై శ్రీ మహాదుర్గాదేవ్యై దీపం దర్శయామి నమః

ఓం వం అమృత తత్వాత్మికాయై మహాదుర్గా దేవ్యై అమృతోపహారనైవేద్యంసమర్పయామి నమః

ఓం సం సర్వతత్వాత్మికాయై సర్వతాన్మాత్ర ప్రకృత్యా నందాత్మికాయై శ్రీ మహాదుర్గా దేవ్యై తాంబూలాది సర్వోపచార పూజాం సమర్పయామినమః ।

శ్రీ మహాదుర్గా మహామంత్ర జపవిధానము

ఆచమ్య, ప్రాణానాయమ్య, దేశకాలౌ సంకీర్త్య, శ్రీమాన్ అముక గోత్రఃఅముక నామధేయోఽహం, మమాఽఽ ఆత్మనః సకుటుంబస్య శ్రీ జగన్మాతా మహాదుర్గా పరమేశ్వరీపరాదేవీ దేవతా ప్రసన్నతా ప్రాప్తి పూర్వక పరమేశ్వరీ ప్రసాదేన సర్వాపచ్ఛాన్తి, పూర్వక దీర్ఘాయుర్విపుల ధన కళత్ర పుత్ర పౌత్రా ద్యనవచ్ఛిన్న సంతతి వృద్ధి స్థిరలక్ష్మీ కీర్తి లాభ శత్రుపరాజయాది సదభీష్ట ఫల సిద్ధ్యర్థం శ్రీ మహాప్రకృతిమయీ శ్రీ మహాదుర్గా మహామంత్ర జపం కరిష్యే ।

ఋష్యాదిన్యాసము

అస్య శ్రీ మహాప్రకృతిమయీ శ్రీ మహాదుర్గామహామంత్రస్య
ఓం బ్రహ్మణే ఋషయే నమశ్శిరసి ।
ఓం గాయత్రీ ఛందసే నమో ముఖే ।
శ్రీ మహాప్రకృతిమయీ శ్రీమహాదుర్గా దేవతాయై నమోహృది
ఓం దుం బీజాయ నమోనాభౌ ।
ఓం స్వాహా శక్తయేనమః గుహ్యే ।
ఓం రక్ష రక్ష కీల కాయనమః పాదయోః ।

శ్రీ మహా ప్రకృతిమయీ శ్రీ దుర్గాపరమేశ్వరీ దేవతా ప్రసాదసిద్ధ్యర్థే జపే వినియోగాయ నమస్సర్వాంగే.

కరన్యాసము

ఓం దుం హ్రాం క్రాం అంగుష్ఠాభ్యాం నమః
ఓం దుం హ్రీం క్రీం తర్జనీభ్యాం నమః
ఓం దుం హ్రూం క్రూం మధ్యమాభ్యాం నమః
ఓం దుం హ్రైం క్రైం అనామి కాభ్యాం నమః
ఓం దుం హ్రౌం క్రౌం కనిష్ఠికాభ్యాం నమః
ఓం దుం హ్రః క్రః కరతల కరపృష్ఠాభ్యాం నమః ।

హృదయన్యాసము

ఓం దుం హ్రాం క్రాం మహాదుర్గే మాం రక్ష రక్ష హృదయాయనమః

ఓం దుం హ్రీం క్రీం మహాదుర్గే మాం రక్షరక్ష శిరసేస్వాహా

ఓం దుం హ్రూం క్రూం మహాదుర్గే మాం రక్ష రక్ష శిఖాయై వషట్

దుం హ్రైం క్రైం మహాదుర్గే మాం రక్ష రక్ష కవచాయహుం

ఓం దుం హ్రౌం క్రౌం మహాదుర్గే మాం రక్ష రక్ష నేత్రత్రయాయవౌషట్

ఓం దుం హ్రః క్రః మహాదుర్గే మాం రక్షరక్ష అస్త్రాయఫట్

దిగ్బంధనము

ఓం భూర్భువస్సువరోమితి దిగ్బంధః ।

ధ్యానము

శ్లో । సింహస్థా శశిశేఖరా మరకత ప్రఖ్యైశ్చతుర్భిర్భుజైః
శంఖంచక్రధను శ్శరాంశ్చదధతీ నేత్రై స్త్రిభిశ్శోభితా
ఆముక్తాంగదహారకంకణరణత్కాంచీ క్వణన్నూపురా
దుర్గా దుర్గమహారిణీ భవతునోరత్నోల్లస త్కుండలా
ఏవంధ్యాత్వా, లమిత్యాది మానసైరుపచారై స్సంపూజయేత్

మూలమంత్రము

ఓం ఆం హ్రీం క్రోం శ్రీం హ్రీం క్లీం సౌ దుం ఓం నమో మహాదుర్గే సర్వతో మాం రక్షరక్ష స్వాహా

మంత్రసిద్ధి క్రమము

శ్లో । వసులక్షం జపేన్మంత్రం తిలైర్మధురలోడితైః ।
జుహుయా ద్వాహయాసేవ సహస్రం విజితేంద్రియః ।

తా ః శ్రీ మహాదుర్గాదేవి యంత్రమును ప్రతినిత్యము త్రికాలములయందును ఆవరణార్చనాదులతో యథాశాస్త్రముగ పూజించుచు ఎనిమిదిలక్షల పర్యాయములు మూలమంత్రమును జపముచేసి పిమ్మట నువ్వులతో మధురత్రయమును కలిపి జపదశాంశము హోమము చేయవలయును. అనంతరమున విజితేంద్రియుడై వెయ్యి పర్యాయములు క్షీరాన్నముతో హోమము చేయవలయును. పిమ్మట హోమ దశాంశమును గోక్షీరముతో తర్పణమును, పురశ్చరణ విధానము ననుసరించి తరువాత మార్జన భూతతృప్తులను చేయవలయును. ఇట్లొనర్చిన యెడల శ్రీ జగన్మాతయైన మహాదుర్గాదేవి యొక్క మంత్రము సిద్ధించును.

మంత్ర ప్రయోజన క్రమము

శ్లో । ఇత్థం జపాదిభిర్మంత్రీ మంత్రసిద్ధేర్విధానవిత్ ।
కుర్యాత్ప్రయోగా నేతేన మనునా స్వమనీషితాన్ ।
ప్రతిష్ఠాప్య విధానేన కలశాన్నవశోభనాన్ ।
రత్న హేమాది సంయుక్తాన్ పదేషున వసు స్థితాన్ ।
మధ్యే సంపూజయేద్దేవీం ఇతరేషుజయాదికాః ।
సంపూజ్య గంధపుష్పాద్యై రభిషించేన్న రాధిపం ।
రాజానోమ్నసౌ శత్రూన్ సాధకో విజయం శ్రియం ।
ప్రాప్నోతి రోగ దీర్ఘాయుః సర్వవ్యాధి వివర్జితః ।
వంధ్యా ఽ భిషిక్తా విధినాలభతే తనయం వరం ।
మంత్రేణానేన సంజప్త మాజ్యం క్షుద్ర గ్రహాపహం ।
గర్భిణీనాం విశేషేణ జప్తంభ స్మాదికంతథా । ఇత్యాది

తా ః పై ప్రకారముగా జపాదులతో మంత్రసిద్ధి బొందిన పిమ్మట ప్రయోగములను సాధించవలయును. శాస్త్రములో చెప్పబడిన విధానము ననుసరించి తొమ్మిది కలశములను తొమ్మిది పదములయందు స్థాపించవలయును. అందు మధ్య మకలశమందు శ్రీ మహాదుర్గాదేవిని మిగిలిన యెనిమిది కలశము యందును క్రమముగా 1. జయా 2. విజయా 3. కీర్తి 4. ప్రీతి 5. సుప్రభా 6. శ్రద్ధా 7. మేధా 8. శ్రుతి అను ఎనిమిది దేవతలను యథావిధిగా సమంత్రకముగా ఆవాహనము చేసి, ప్రాణప్రతిష్ఠా - కళాన్యాసాదులను సల్పి,గంధ పుష్పాక్షతాదులతో యథాశాస్త్రయముగా పూజచేసి అందలి యుదకముచే రాజునకు అభిషేకము చేసిన యెడల నారాజు శత్రువులను నశింపజేయువాడగును. సాధకుడు స్వయముగా అభిషేచనము చేసికొన్న యెడల విజయమును ఐశ్వర్యమును బడయు వాడగును. రోగగ్రస్తునకు అభిషేచనము చేసిన యెడల సారోగములన్నియు నశించి దీర్ఘాయుర్దాయము బొందు వాడగును.

Scanned with OKEN Scanner

శ్రీ కనకదుర్గా దేవీయంత్రము

ఈ కనకదుర్గాదేవి యంత్రము ఐశ్వర్యమును ప్రసాదించుటలో సర్వాగ్రగణ్యమైనది. ఈ కనక దుర్గా యంత్రమంత్రములను పాసించువారు గొప్ప ఐశ్వర్యమును బడయుదురు. ఎట్టి దుందృష్టవంతుడైనను ఈ కనకదుర్గా యంత్రమంత్రములు ఐశ్వర్యవంతునిగ జేయుననుట ఎంత మాత్రము అతిశయోక్తి గాదు.

ఈ కనకదుర్గా యంత్రమును రాగిరేకుపై చెక్కించిగాని, ఈ యంత్రకాగితమునే పటముగా కట్టించిగాని యంత్రాధిష్ఠాత్రియైన శ్రీ కనకదుర్గాదేవికి 'పత్రం పుష్పం ఫలం తోయం' అను న్యాయానుసారము పత్రము, పుష్పము, ఫలము, ఉదకము, కుంకుమ, అక్షతలు మున్నగువానిని భక్తిశ్రద్ధలతో సమర్పించుచు ధ్యానము చేయుచున్న యెడల సమస్త కోరికలు నెరవేరును. వ్యాపారాది వృత్తులయందు అభివృద్ధియు వివిధ రూపంబుల ధనాదాయమును, గౌరవాధిక్యత్యయు సంతోషమును గలుగును.

మఱియు కనకదుర్గాయంత్రమునకు ప్రతి నిత్యము పంచపూజలు చేయుచు మూలమంత్రమును 108 పర్యాయములు జపము చేసిన యెడల ఋణగ్రస్తులకు ఋణవిముక్తి, వృత్త్యాదులలో అధిక ధనలాభము, ఐశ్వర్యప్రాప్తి, శత్రువిజయము సౌఖ్యారోగ్యములు గలుగును.

ఇంతియగాక ఈ కనకదుర్గా యంత్రమునకు అధర్వణ రహస్యాగమములలో చెప్పబడిన ప్రకారము ప్రాణ ప్రతిష్ఠ, ప్రాణన్యాస, జీవన్యాస, కళాన్యాసాదులు, ఆవరణ సపర్య మున్నగు సపర్యలను యథాశాస్త్రీయముగ జేసి షోడశోపచార సపర్యనుగావించి "ఆం హ్రీం క్రోం శ్రీం హ్రీం క్లీం దుం శ్రీం కనకదుర్గే సకలైశ్వర్యం దాపయ దాపయ హ్రీం హుంఫట్ స్వాహా" అను మూలమంత్రము నుపాసించిన యెడల ధనవృద్ధియు ధాన్య కనక వస్తు గృహ భూవాహనాది ప్రాప్తియుగలుగును. మరియు దారిద్ర్యనిర్మూలనము, ఋణవిమోచనముగల్గించుచు దురదృష్టవంతునినైనను ఐశ్వర్యవంతునిగ జేయును.



శ్రీ కనక దుర్గాదేవి పంచపూజలు

ఓం లం పృథివీతత్వాత్మికాయై గంధతన్మాత్ర ప్రకృత్యా నందాత్మికాయై శ్రీకనకదుర్గా పరమేశ్వర్యై గంధం సమర్పయామినమః

ఓం హం ఆకాశతత్వాత్మికాయై శబ్దతన్మాత్ర ప్రకృత్యా నందాత్మికాయై శ్రీ కనక దుర్గాపరమేశ్వర్యై పుష్పం సమర్పయామినమః

ఓం యం వాయుతత్వాత్మికాయై స్పర్శ తన్మాత్ర ప్రకృత్యానందాత్మికాయై శ్రీ కనక దుర్గాపరమేశ్వర్యై ధూపమాఘ్రాపయామినమః

ఓం రం వహ్నితత్వాత్మికాయై తేజసతన్మాత్ర ప్రకృత్యా నందాత్మికాయై శ్రీ కనకదుర్గా పరమేశ్వర్యై దీపందర్శయామి నమః

ఓం వం అమృత తత్వాత్మి కాయై అమృత తన్మాత్ర ప్రకృత్యా నందాత్మికాయై శ్రీ కనకదుర్గా పరమేశ్వర్యై అమృతోపహారనైవేద్యం సమర్పయమామి నమః

ఓం సం సర్వతత్వాత్మి కాయై సర్వతన్మాత్ర ప్రకృత్యా నందాత్మికాయై శ్రీ కనకదుర్గా పరమేశ్వర్యై తాంబూలాది సర్వోపచార పూజాం సమర్పయామినమః

శ్రీ కనకదుర్గా మంత్ర విధానము

ఆచమ్య, ప్రాణానాయమ్య, దేశకాలౌ సంకీర్త్య శ్రీమాన్ అముక గోత్రః అముక శర్మ వర్మాదిరహం మమాఽత్మనః సకుంటుబస్య శ్రీ కనకదుర్గా పరమేశ్వరీ ప్రసన్నతా ప్రాప్తి పూర్వక శ్రీ కనకదుర్గా పరమేశ్వరీ ప్రసాద సిద్ధ్యర్థం శ్రీ కనకదుర్గాపరమేశ్వరీ ప్రసాదేన సర్వాపన్నాప్తి పూర్వక దీర్ఘాయుర్విపుల ధనపుత్ర పౌత్రాద్యనవచ్ఛిన్న సంతతి వృద్ధి స్థిరలక్ష్మీ కీర్తిలాభశత్రు పరాజయాది సదభీష్టఫల సిద్ధ్యర్థం శ్రీ కనకదుర్గా మహామంత్ర ముపాసిష్యే।

ఋష్యాదిన్యాసము

అస్య శ్రీ కనకదుర్గా పరమేశ్వరీ మహామంత్రస్య।
బ్రహ్మణే ఋషయేన మశ్శిరసి।
పంక్తిశ్ఛందసే నమోముఖే।
ఓం దుం శ్రీం బీజాభ్యాం నమోనాభౌ।
ఓం హ్రీం శక్తయే నమో గుహ్యే।
ఓం క్లీం కీలకాయనమః పాదయోః

శ్రీ కనకదుర్గా పరమేశ్వరీ ప్రసాద సిద్ధ్యర్థే జపే వినియోగాయ నమస్సర్వాంగే।

కరన్యాసము

ఓం దుం శ్రాం హ్రాం క్లాం అంగుష్ఠాభ్యాంనమః।
ఓం దుం శ్రీం హ్రీం క్లీం తర్జనీభ్యాం నమః।
ఓం దుం శ్రూం హ్రూం క్లూం మధ్యమాభ్యాంనమః।
ఓం దుం శ్రైం హ్రైం క్లైం అనామికాభ్యాంనమః।
ఓం దుం శ్రౌం హ్రౌం క్లౌం కనిష్ఠి కాభ్యాంనమః।
ఓం దుం శ్రః హ్రః క్లః కరతల కరపృష్ఠాభ్యాంనమః।

హృదయన్యాసము

ఓం దుం శ్రాం హ్రాం క్లాం హృదయాయనమః।
ఓం దుం శ్రీం హ్రీం క్లీం శిరసేస్వాహా।
ఓం దుం శ్రూం హ్రూం క్లూం శిఖాయై వషట్।
ఓం దుం శ్రైం హ్రైం క్లైం కవచాయహుం।
ఓం దుం శ్రౌం హ్రౌం క్లౌం నేత్రత్రయాయ వౌషట్।
ఓం దుం శ్రః హ్రః క్లం అస్త్రాయఫట్।

దిగ్బంధనము

ఓం దుం శ్రీం హ్రీం క్లీం ఓం భూర్భువస్సువరోమితి దిగ్బంధః।

ధ్యానము

శ్లో। కళ్యాణీం కమలాసనస్థ శుభదాం గౌరీంఘనశ్యామలాం
మాలాదామ విభూషితాను భయదామార్ద్రే కరస్త్రైశ్శుభై।
శ్రీం హ్రీం క్లీం పరమంత్ర రాజసహితా మానంద పూర్ణాత్మికాం
తాం దుర్గాం కనకాత్మికాం శివయుతాం చిన్మాత్ర మూర్తింభజే
"ఏవం ధ్యాత్వా, లమిత్యాది మానసోపచారై స్సంపూజయేత్

మూల మంత్రము

అం హ్రీం క్రోం శ్రీం హ్రీం క్లీం దుం శ్రీం కనకదుర్గే సకలైశ్వర్యం దాపయ దాపయ హ్రీం హుంఫట్ స్వాహా।

తంత్రాన్తరే మాలామనుః

అం హ్రీం క్రోం శ్రీం హ్రీం క్లీం దుం శ్రీం కనకదుర్గే సకలలోక కళ్యాణ కారకే ధన కనక వస్తువాహనాద్యఖిలై శ్వర్యం దాపయ దాపయ దుం శ్రీం దుం హ్రీం దుం క్లీం దుం కనక వజ్రవైడూర్య ముక్తా లంకృత శరీరిణీ అసాధ్య కార్య సాధిని మమ సకల మనోరథాన్ పూరయ పూరయ వాంఛా సిద్ధిం కురుకురు స్వాహా।

మంత్ర సిద్ధి క్రమము

శ్లో। ఏవం సంపూజయేద్దుర్గాం యోమకర్త్య స్సాధనీభవేత్।
లక్షం జపేద్బ్రహ్మచారీ ద్గృహాయాన్మతురోక్షితః।
దశాంశం సంస్కృతేవహ్నౌ ప్రాక్రోక్తైనైవవర్త్మనా।
ఏవం సిద్ధమనుర్మంత్రీ సాధయే దిష్టమాత్మనః।

తా : శ్రీ కనకదుర్గా దేవీయంత్రమును యథాశాస్త్రీయముగ పూజించిన మానవుడు ధనవంతుడగును. మరియు పై కనక దుర్గాదేవి మంత్రమును లక్షపర్యాయములు జపముచేసి, తద్దశాంశము మారేడు ఫలములతోగాని, మధుర పదార్థములతోగాని హోమమును తద్దశాంశము తర్పణమును, తద్దశాంశము మార్జనమును, తద్దశాంశము విప్రభోజనమును యథావిధిగా జేసినయెడల మంత్రసిద్ధి యగును. మంత్రసిద్ధిని బొందిన పిమ్మట కామ్యకర్మలను సాధించవలయును.

మంత్ర ప్రయోజన క్రమము

శ్లో। చంద నాక్తై స్సరసి జైర్లక్షం ప్రజుహుయాత్సుధీః।
లభతేవైరిణాం రాజ్యంత ద్రేమసమరంవినా।

తా : శ్రీ కనకదుర్గా యంత్రమును ప్రతినిత్యము పూజచేయుచు, లక్షపర్యాయములు చందనముతో గూడిన తామర పువ్వులతో హోమముచేసిన యెడల యుద్ధము జేయ నవసరము లేకుండగనే శత్రుధనమును, శత్రురాజ్యమును బొందుదురు.

మంత్రసిద్ధ్యనంతరము ఋణగ్రస్తులైనవారు పదివేల పర్యాయములు పాయసముతో హోమముచేసిన ఋణవిముక్తు లగుదురు.

మంత్రసిద్ధ్యనంతరము పదివేల పర్యాయములు తామర పువ్వులతో హోమముచేసిన శీఘ్రముగా ఐశ్వర్యప్రాప్తి గలుగును.

గుగ్గిలముతో పదివేల పర్యాయములు హోమము చేసిన యెడల సర్వకార్యములు సిద్ధించును.

శ్రీ కనకదుర్గా యంత్రమునకు సంపాజ్య హోమముల క్షపర్యాయములుచేసి ఆ యంత్రమును ధరించిన మిక్కిలి ఐశ్వర్య వంతులగుదురు.

ఈ కనకదుర్గా యంత్రమును ప్రతినిత్యమూ శ్రద్ధా భక్తులతో పూజించువారు సమస్తైశ్వర్యములను బొందుదురు. పురుషులు చేయుటకు అవకాశములేకున్న స్త్రీలు ప్రతినిత్యము శ్రద్ధా భక్తులతో ఈకనకదుర్గా యంత్రమును పూజించు వెడల సర్వ విధముల నాకుటుంబమునకు ధనవృద్ధి గృహారామాది ప్రాప్తి-సౌఖ్యము, మనశ్శాంతి మున్నగునవి సంప్రాప్తించును.

Scanned with OKEN Scanner


శ్రీ విజయదుర్గా యంత్రము

ఈ శ్రీ విజయదుర్గాదేవి యొక్క యంత్రము ఎల్లప్పుడు విజయమును సమకూర్చుటలో అత్యుత్తమమైనది. ఈ విజయదుర్గా యంత్ర మంత్రముల నుపాసించువారు ఎట్టి కఠినతరముగు శత్రుత్వము నుండి బనను తప్పించుకొన గలుగుచు సర్వదా విజయమును బొందుదురు.

ఈ విజయదుర్గా యంత్రమును రాగిరేకుపై చెక్కించి గాని, ఈయంత్రకాగితమునే పటముగా కట్టించిగాని, ప్రతినిత్యము ప్రాతఃకాలమందు "పత్రం పుష్పం ఫలం తోయం" అను న్యాయానుసారము పత్రము, పుష్పము, ఫలము, ఉదకము, కుంకుమ, అక్షతలు మున్నగువానిని భక్తిశ్రద్ధలతో సమర్పించి నమస్కారముచేసి ధ్యానము చేసిన యెడల శత్రువులు భయకంపితులగుట, శత్రువిజయము, వ్యవహార విజయము మున్నగునవి గలుగును.

ఈ విజయదుర్గా యంత్రమునకు ప్రతినిత్యము పంచపూజలు చేయుచు, విజయదుర్గా మంత్రమును జపము చేయుచున్న యెడల వివాదములలో జయము, రాజకీయ వ్యవహారములయందును, సాంఘిక కార్యముల యందును జయము, ఉత్సాహము, యశస్సు కలుగును.

ఇంతియగాక ఈ విజయదుర్గా యంత్రమునకు అధర్వణ రహస్యాగమములో చెప్పబడిన ప్రకారము ప్రాణ ప్రతిష్ఠ-జీవన్యాస-ప్రాణన్యాసాదులు, కళాన్యాసము, ఆవరణసపర్య మున్నగువానిని యథాశాస్త్రీయముగ జేసి 'ఆం హ్రీం క్రోం హ్రీం శ్రీం సౌః దుం విజయదుర్గే సర్వత్ర యశోవిజయం దేహి దేహి స్వాహా' అను మూలమంత్రమును ఉపాసించిన యెడల శత్రుకార్యములు విధ్వంసమై తన కార్యములు సిద్ధించును. మరియు వివాదములయందును, రాజసభలయందును, సివిల్ క్రిమినల్ మున్నగుకోర్టు వ్యవహారములయందును వ్యాపారసంబంధములగు విహారములయందును, యుద్ధమునందును ఎల్లప్పుడు జయము కలుగును. యశస్సు పరాక్రమము, ధైర్యం, మున్నగునవి సంప్రాప్తించును.



శ్రీ విజయ దుర్గా పంచపూజలు

ఓం లం పృథివీతత్త్వాత్మికాయై గంధతన్మాత్ర ప్రకృత్యా నందాత్మికాయై శ్రీవిజయదుర్గా పరమేశ్వర్యై గంధం సమర్పయామినమః

ఓం హం ఆకాశతత్త్వాత్మికాయై శబ్దతన్మాత్ర ప్రకృత్యా నందాత్మికాయై శ్రీ విజయ పరమేశ్వర్యై పుష్పం సమర్పయామినమః

ఓం యం వాయుతత్త్వాత్మికాయై స్పర్శతన్మాత్ర ప్రకృత్యానందాత్మికాయై శ్రీ విజయ దుర్గాపరమేశ్వర్యై ధూప మాఘ్రాపయామి నమః

ఓం రం వహ్ని తత్త్వాత్మికాయై తైజసతన్మాత్ర ప్రకృత్యా నందాత్మికాయై శ్రీ విజయదుర్గా పరమేశ్వర్యై దీపందర్శయామినమః

ఓం వం అమృత తత్త్వాత్మికాయై అమృతతన్మాత్ర ప్రకృత్యా నందాత్మికాయై శ్రీ విజయదుర్గా పరమేశ్వర్యై అమృతోపహార నైవేద్యం సమర్పయామి నమః

ఓం సం సర్వతత్త్వాత్మికాయై సర్వతన్మాత్ర ప్రకృత్యా నందాత్మికాయై శ్రీ విజయదుర్గా పరమేశ్వర్యై తాంబూలాది సర్వోపచార పూజాం సమర్పయామి నమః

శ్రీ విజయదుర్గా మంత్ర విధానము

ఆచమ్య, ప్రాణానాయమ్య, దేశకాలౌసంకీర్త్య, శ్రీమానాముక గోత్రః ఆముక శర్మ వర్మాదిరహం మమాఽఽత్మనః సకుటుంబస్య శ్రీ విజయదుర్గా పరమేశ్వరీ ప్రసన్నతా పూర్వకం శ్రీ విజయదుర్గా పరమేశ్వరీ ప్రసాద సిద్ధ్యర్థం శ్రీ విజయదుర్గా పరమేశ్వరీ ప్రసాదేన మమలోకే సభాయాం రాజద్వారే వ్యవహారే వివాదేచ సర్వత్ర సర్వదా యశోవిజయ ప్రాప్త్యర్థం శ్రీ విజయదుర్గా మహా మంత్ర ముపాసిష్యే ।

ఋష్యాదిన్యాసము

అస్య శ్రీ విజయదుర్గా పరమేశ్వరీ మహామంత్రస్య ।
పరబ్రహ్మణే ఋషయేనమశ్శిరసి ।
జగతీ ఛందసే నమోముఖే ।
శ్రీ విజయదుర్గాపరమేశ్వరీ దేవతాయై నమోహృదయే
ఓం దుం బీజాయనమోనాభౌ ।
ఓం హ్రీం శక్తయేనమోగుహ్యే ।
ఓం సౌః కీలకాయనమః పాదయోః ।
శ్రీ విజయదుర్గా పరమేశ్వరీ ప్రసాద సిద్ధ్యర్థే జపే వినియోగాయ నమస్సర్వాంగే ।

కరన్యాసము

ఓం దుం హ్రాం శ్రాం సాం అంగుష్ఠాభ్యాం నమః ।
ఓం దుం హ్రీం శ్రీం సీం తర్జనీభ్యాం నమః ।
ఓం దుం హ్రూం శ్రూం సూం మధ్యమాభ్యాంనమః ।
ఓం దుం హ్రైం శ్రైం సైం అనామికాభ్యాం నమః ।
ఓం దుం హ్రౌం శ్రౌం సౌం కనిష్ఠి కాభ్యాంనమః ।
ఓం దుం హ్రః శ్రః సః కరతల కరపృష్ఠాభ్యాం నమః ।

హృదయ న్యాసము

ఓం దుం హ్రాం శ్రాం సాం హృదయాయనమః ।
ఓం దుం హ్రీం శ్రీం సీం శిరసేస్వాహా ।
ఓం దుం హ్రూం శ్రూం సూం శిఖాయై వషట్ ।
ఓం దుం హ్రైం శ్రైం సైం కవచాయహుం ।
ఓం దుం హ్రౌం శ్రౌం సౌం నేత్రత్రయాయ వౌషట్ ।
ఓం దుం హ్రః శ్రః సః అస్త్రాయఫట్ ।

దిగ్బంధనము

ఓం దుం హ్రీం శ్రీం సౌః ఓం భూర్భువస్సువరోమితి దిగ్బంధః ।

ధ్యానము

శ్లో ॥ కీలాలాభాంకటాక్షై రరికులభయదాం మౌళిబద్ధేందు ఖండాం
శంఖం చక్రం కృపాణం త్రిశిఖమపికరై రుద్వహంతీం త్రినేత్రాం
సింహస్కంధాధిరూఢాం త్రిభువనమఖిలం తేజసాపూరయన్తీం-
ధ్యాయేద్దుర్గాంజయాఖ్యాం త్రిదశపరివృతాం సేవితాం సిద్ధికామైః
ఏవంధ్యాత్వా, లమిత్యాది మానసోపచారై స్సంపూజయేత్

మూలమంత్రము

అం హ్రీం క్రోం హ్రీం శ్రీం సౌ దుం విజయదుర్గే సర్వత్ర యశో విజయం దేహి దేహి స్వాహా ।

విజయదుర్గా మాలామంత్రము : అం హ్రీం క్రోం శ్రీం హ్రీం సౌః దుం విజయదుర్గే ప్రపంచాక్రమిత భూవలోంతరాళ వ్యాప్త శరీరిణి. మమ శత్రు కార్య విధ్వంసిని, మమకార్య సిద్ధికరి. సకలరిపు మదభంజని మమ లోకేహ సభాయాం రాజద్వారే వ్యవహారే వాదే వివాదేచ సర్వదా యశోవిజయం దాపయ దాపయ హ్రీం హుంఫట్ స్వాహా ।

మంత్రసిద్ధి క్రమము

శ్లో ॥ బాణలక్షం జపేన్మంత్రం ఘృతేనజుహుయాత్తతః ।
దశాంశం సంస్కృతేవహ్నౌ బ్రాహ్మణానపిభోజయేత్ ।
ఏవం సిద్ధమన్మంత్రీతతః కామ్యానిసాధయేత్ ।

తా ॥ విజయదుర్గా యంత్రమును ప్రతినిత్యమూ యథాశాస్త్రీయముగ పూజించుచు పురశ్చరణ విధుల ననుసరించి ఐదులక్షల పర్యాయములు మూలమంత్రజపమును, జపదశాంశము ఆజ్యముతో హోమమును, హోమదశాంశము తర్పణమును, తర్పణ దశాంశము మార్జనమును, మార్జనదశాంశము విప్రభోజనమును యథావిధిగ జేసిన ఎడల మంత్రసిద్ధియగును. మంత్రసిద్ధియైన పిమ్మట కామ్యకర్మలను సాధించవలయును.

మంత్ర ప్రయోజన క్రమము

శ్లో ॥ మంత్రంజపిత్వా శత్రుఘ్నం శత్రూన్‌హన్యాద శేషతః
ఆహవేష్వపి శేడ్య్వ వైత్రాపి విజయీభవేత్ ।

తా ॥ శ్రీ విజయదుర్గా యంత్రమునకు యథాశాస్త్రీయముగ పూజచేసి, విజయదుర్గామంత్రమును జపముజేసి, యుద్ధ రంగములో ప్రవేశించిన యెడల సమస్త శత్రువులను సంహరించి విజయమును పొందువాడగును.

శ్లో ॥ అస్త్రయే దస్త్రశస్త్రాణి జయార్థీవిద్యయా ఽ నయా ।

తా ॥ ఈ విజయదుర్గా మంత్రముచే అస్త్రములనుగాని, శస్త్రములనుగాని కలోక్తప్రకారము అభిమంత్రించి ప్రయోగించిన యెడల శత్రువులు నశింతురు. విజయము సమకూరును.

ఈ విజయదుర్గా యంత్రమును ఒక రేకుపైవ్రాసి, దానికి యంత్ర సంస్కార కర్మలో చెప్పబడిన ప్రకారము ఐదు సంస్కారములనుచేసి, యంత్ర చైతన్య ప్రాప్తికిని, బలవీర్య వివర్ధనార్థమును మూలమంత్రమును 40000 పర్యాయములు జపమును ప్రాణ ప్రతిష్ఠాదులును, న్యాసాదులను జేసి అంత్యమున 1000 పర్యాయములు సంపాతాజ్యహోమము చేసి, ఆ యంత్రము నకు సాధిత్తము చేసి ధరించిన యెడల శత్రునాశనము, శత్రువులకు పరాభవమును ధైర్య విజయోత్సాహములు మున్నగునవి గలుగును. ఈ విజయదుర్గా ప్రయోగములు శారదా తిలకము, తంత్రసారము, అధర్వణ రహస్యము మున్నగు గ్రంథములయందు విస్తారముగా చెప్పబడి యున్నవి గాన వచ్చట చూడనగును.


శ్రీ గిరిదుర్గా యంత్రము

ఈ గిరిదుర్గా యంత్రమును పూజచేయుచు గిరిదుర్గా మంత్రము నుపాసించిన యెడల శత్రుక్షయమగును. ఈ గిరిదుర్గా మంత్రయంత్రములు ప్రబలమైన శత్రువులను నశింపజేయుటలో నగ్రగణ్య మైనవి.

ఈ గిరిదుర్గా యంత్రమును రాగిరేకుపై వేయించిగాని, ఈ యంత్ర కాగితమునే పటముగా కట్టించిగాని, యంత్రాధిష్ఠాత్రియై యున్న గిరిదుర్గాదేవికి ప్రతినిత్యము ప్రాతఃకాలమందు "పత్రం పుష్పం ఫలం తోయం" అను న్యాయానుసారము పత్రము, పుష్పం, ఫలం, ఉదకము, కుంకుమ, అక్షతలు మున్నగువానిని సమర్పించి, భక్తి శ్రద్ధలతో నమస్కరించి ధ్యానము చేయుచున్న యెడల శత్రునాశన మగును. తనను చూచినంతలోనే శత్రువులు భయకంపితులగుచుందురు.

మఱియు ఈ గిరిదుర్గా యంత్రమునకు ప్రతినిత్యము పంచపూజలు చేయుచు, మూలమంత్రమును జపము చేయుచున్న యెడల బలవద్విరోధములు శత్రుక్షయము గలుగును.

మఱియు నీ యంత్రమునకు ప్రాణప్రతిష్ఠ జీవన్యాస-కళాన్యాసాదికములు, కల్పములో చెప్పబడిన ప్రకారము ఆవరణ సపర్యమున్నగు సపర్యలను యథాశాస్త్రీయముగ జేయుచు "ఆం హ్రీం క్రోం ఓం దుం హ్రీం గిరిదుర్గే స్ఫుర స్ఫుర ప్రస్ఫురకోటిసూర్య ప్రభా భాసురీ మమశత్రూన్ భస్మీకురు భస్మీకురుహుం ఫట్ స్వాహా" అను మంత్రమును జపము చేయుచున్న యెడల శత్రువుల వలన గలుగు సమస్తకష్టనష్టములు తొలగుటయేగాక సాధకుని చూచినంతలో శత్రువులు భయకంపితులగుదురు. శత్రునాశనమగు చుండును. ఈ గిరిదుర్గా మంత్ర యంత్రముల నుపాసించువారికి శత్రువు వలన గలుగు వివిధోపద్రవ మహోపద్రవములు గలుగనేరవు. ఈ గిరిదుర్గా మంత్రము నుపాసించిన వారిని ద్వేషించిన జనులుగూడ నశింతురు.



Scanned with OKEN Scanner

శ్రీ గిరిదుర్గా పంచపూజలు

ఓం లం పృథ్వీ తత్వాత్మికాయై గంధతన్మాత్ర ప్రకృత్యా సందాత్మికాయై శ్రీ గిరిదుర్గా పరమేశ్వర్యై గంధంసమర్పయామి నమః

ఓం హం ఆకాశతత్వాత్మికాయై శబ్దతన్మాత్ర ప్రకృత్యా సందాత్మికాయై శ్రీ గిరిదుర్గా పరమేశ్వర్యై పుష్పం సమర్పయామినమః

ఓం యం వాయుతత్వాత్మికాయై స్పర్శతన్మాత్ర ప్రకృత్యా సందాత్మికాయై శ్రీ గిరిదుర్గా పరమేశ్వర్యై ధూపమాఘ్రాపయామినమః

ఓం రం వహ్నితత్వాత్మికాయై తేజసన్మాత్ర ప్రకృత్యా సందాత్మికాయై శ్రీ గిరిదుర్గాపరమేశ్వర్యై దీపందర్శయామినమః

ఓం వం అమృతతత్వాత్మికాయై అమృతతన్మాత్ర ప్రకృత్యా సందాత్మికాయై శ్రీ గిరిదుర్గా పరమేశ్వర్యై అమృతోపహార నైవేద్యం సమర్పయామి నమః

ఓం సం సర్వతత్వాత్మికాయై సర్వతన్మాత్ర ప్రకృత్యా సందాత్మికాయై శ్రీ గిరిదుర్గా పరమేశ్వర్యై తాంబూలాది సర్వోపచార పూజాం సమర్పయమామి నమః ।

శ్రీ గిరి దుర్గా మంత్ర విధానము

ఆచమ్య, ప్రాణానాయమ్య, దేశకాలౌ సంకీర్త్య శ్రీమాన్ అముకగోత్రః అముకనామధేయోఽహం, మమాఽత్మనః సకుటుంబస్య శ్రీగిరి దుర్గా పరమేశ్వరీ ప్రసన్నతాప్రాప్తి పూర్వక శ్రీ గిరిదుర్గాప్రసాదసిద్ధ్యర్థం శ్రీ గిరిదుర్గాపరమేశ్వరీప్రసాదేన మమదూషకానాంనిందకానాం కుమతీనాం ప్రతివాదినాం సర్వేషాం శత్రూణాం నాశన పూర్వకం మమలోకేనాసభాయాం వ్యవహారే రాజద్వారేచ సర్వత్రసర్వదా యశోవిజయ ప్రాప్త్యర్థం శ్రీ గిరి దుర్గా మంత్ర ముహసిష్యే ।

ఋష్యాదిన్యాసము

అస్య శ్రీ గిరిదుర్గా పరమేశ్వరీ మహామంత్రస్య ।
ఓం బ్రహ్మణే ఋషయే నమశ్శిరసి ।
జగతీచంద సేనమోముఖే ।
శ్రీ గిరిదుర్గా పరమేశ్వరీ దేవతాయై నమోహృదయే ।
ఓం దుం బీజాయనమోనాభౌ ।
ఓం హ్రీం శక్తయే నమోగుహ్యే ।
ఓంహుంఫట్ స్వాహా కీలకాయనమః । పాదయోః ।

శ్రీ గిరిదుర్గాపరమేశ్వరీప్రసాదసిద్ధ్యర్థే జపే వినియోగాయ నమస్సర్వాంగే.

కరన్యాసము

ఓం ఆం దుం హ్రాం అంగుష్ఠాభ్యాంనమః
ఓం ఈం దుం హ్రీం తర్జనీభ్యాం నమః
ఓం ఊం దుం హ్రూం మధ్యమాభ్యాంనమః
ఓం ఐం దుం హ్రైం అనామికాభ్యాంనమః
ఓం ఔం దుం హ్రౌం కనిష్ఠ కాభ్యాం నమః
ఓం అః దుం హ్రః కరతల కరపృష్ఠ భ్యాం నమః ।

హృదయన్యాసము

ఓం ఆం దుం హ్రాం హృదయాయనమః
ఓం ఈం దుం హ్రీం శిరసేస్వాహా
ఓం ఊం దుం హ్రూం శిఖాయై వషట్
ఓం ఐం దుం హ్రైం కవచాయహుం
ఓం ఔం దుం హ్రౌం నేత్రత్రయాయవౌషట్
ఓం అః దుం హ్రః అస్త్రాయఫట్

దిగ్బంధనము

ఓం భూర్భువస్సువరోమితి దిగ్బంధః ।

ధ్యానము

శ్లో ॥ దూర్వానిభాం త్రినయనాం విలసత్కిరీటాం
శంఖాబ్జ ఖడ్గ శర ఖేటక శూల చాపాన్
సంతర్జనీంచ దధతీం మహిషాసనస్థాం
దుర్గాం నవార్ణకుల పీఠ గతాం భజే ఽహం ।
ఏవం ధ్యాత్వా, అమిత్యాది మానసోపచారైస్సం పూజయేత్

మూల మంత్రము

ఓం ఆం హ్రీం క్రోం ఓం దుం హ్రీం గిరి దుర్గే స్ఫుర స్ఫుర ప్రస్ఫుర ప్రస్ఫుర కోటి సూర్య ప్రభా భాసురే మమ శత్రూన్ భస్మీకురు భస్మీకురు హుంఫట్ స్వాహా ।

అన్య మంత్రః

అథర్వణ రహస్యాగమే । ఓం ఆం హ్రీం క్రోం హ్రీం శ్రీం దుం ఓం గిరి దుర్గేచండరోషిణి దుర్దాంత జ్వాలినిజ్వాలా ముఖి ఏహ్యేహి అముకంతే పశుందదామి అముకస్య జీవం నికృంతయ ఆహిత జీవాపహారిణి హుంఫట్ ఓం భూర్భువస్స్వః ఫట్ స్వాహా రుధిరం పిబమాంసాదిని మమ శత్రుం ఛేదయ ఛేదయ పిబశోణితం హుంఫట్ స్వాహా

మంత్రసిద్ధి క్రమము

శ్లో ॥ లక్షద్వయం జపేన్మంత్రం జుహుయాత్తద్దశాంశతః
తిలైస్తండులై స్తైవ పురశ్చర్యావిధానతః ।
ఏవ మారాధితా దుర్గా సిద్ధాభవతి మంత్రిణాం ।

తా ॥ శ్రీ దుర్గా కల్పములో చెప్పబడిన పురశ్చరణ విధుల ననుసరించి ఈ గిరి దుర్గా యంత్రమునకు త్రికాలములయందును యథాశాస్త్రీయముగ పూజచేయుచు పై గిరిదుర్గా మూల మంత్రములలో నేమంత్రము నైనను రెండులక్షల పర్యాయములు జపముచేయవలయును. పిమ్మట నువ్వులు, బియ్యము నేతిలో కలిపి ఇరువదివేల పర్యాయములు హోమమును, హోమదశాంశము గోక్షీరముతో తర్పణమును, తర్పణదశాంశము మార్జనమును, మార్జనదశాంశము భూతతృప్తియు చేసి కామ్య కర్మలను సాధించవలయును.

మంత్రప్రయోజన క్రమము

మంత్రసిద్ధియైన పిమ్మట సాధకుడు అష్టమి మంగళవారముగాని, చతుర్దశి మంగళవారమునగాని, పుష్యార్క యోగమునందుగాని కంఠములోతు నీళ్ళలో యుండికల్పములో చెప్పబడిన ప్రకారము మనస్సునందు భావించుకొని, పై మూల మంత్రములో నేమంత్రమునైనను పదివేల పర్యాయములు జపము చేసిన యెడల శత్రుక్షయమును బొందువాడగును.

సాధకుడు ఈ గిరిదుర్గా యంత్రముపై సాధ్యనామమును సంపుటముచేసి ప్రేతవస్త్రమునందు చితాభస్మములో కాకి ఈక కలముతో వ్రాసి, ఆ యంత్రమును అర్ధరాత్రి సమయము నందుకల్పములో చెప్పబడిన ప్రకారము అర్చనచేసి, ప్రేతాగ్నిపై భస్మము చేసిన యెడల శత్రుక్షయమగును.

సాధకుడు శ్మశానమునందలి నిప్పును తెచ్చి ఒక నదీ తీరమునందు ఆ నిప్పుతో యథాశాస్త్రీయముగా అగ్నిస్థాపన చేసి, చంద్ర సమిధలతో అగ్నిని ప్రజ్వలింపచేసి, అందు మూలమంత్రముతో వెయ్యి పర్యాయములు చేసినాచెతో హోమము చేసిన యెడలను శత్రుక్షయ మగును.

ఉషః కాలమునందు బొడ్డులోతు జలములో నిలుచుండి దినము ఒక్కొంటికివెయ్యి పర్యాయములు చొప్పున మూడు మాసములు విడువకుండా ప్రతినిత్యము జపముచేయుచున్న యెడల శత్రుసమూదాయము నశించును.


శ్రీ వనదుర్గాయంత్రము

శ్రీ వనదుర్గాదేవి యొక్క యంత్రమును పూజించుచు, వనదుర్గాదేవి మంత్రమును జపము చేయుచున్న యెడల ఎట్టి కఠినతర కార్యమునైనను సులభముగ సాధించవచ్చును. శత్రు విజయమును కల్గించుటలో నీ యంత్రమగ్రగణ్యమైనది.

ఈ వనదుర్గా యంత్రమును రాగిరేకుపై వేయించిగాని, ఈ యంత్రకాగితమునేపటముగా కట్టించిగాని, ఈ యంత్రాధిష్ఠాత్రియై యున్న శ్రీ వనదుర్గా మహాదేవికి ప్రతినిత్యము ప్రాతస్సాయం కాలములందు భక్తి శ్రద్ధలతో "పత్రం పుష్పం ఫలంతోయం" అను న్యాయానుసారం పత్రము, పుష్పము; ఉదకము,కుంకుమ, అక్షతలు మున్నగువానిని యధాశక్తిగ సమర్పించి నమస్కరించుచున్నయెడల సర్వజన వశ్యము సకలజనమోహనము, శత్రుమోహనము,వ్యాజ్యములలో జయము మున్నగునవి గలుగును.

ఇంతియగాక యంత్రమునకు వనదుర్గాకల్పములో చెప్పబడిన ప్రకారముగాల మంత్రమును జపముచేయుచు, యధావిధిగా పంచపూజలు చేయుచున్నయెడల జలవద్విరోధములు, నశించుట, శత్రువులు భయంకంపితులగుట అష్టసిద్ధులు కలుగును.

మఱియు నీ యంత్రమునకు వనదుర్గాకల్పములో చెప్పిన ప్రకారము ప్రాణప్రతిష్ఠ,జీవన్యాస-కళాన్యాసాదులు, ఆమ్నాయ సపర్య ఆవరణార్చనం మున్నగుసపర్యలుయధా శాస్త్రీయముగ జేయుచు "ఓంశ్రీంహ్రీంక్లీం దుం ఉత్తిష్ఠపురుషికిం స్వపిషిభయం మేసముపస్థితం యది శక్యమశక్యంవా తన్మే భగవతి శమయ శమయ స్వాహా" అను మూల మంత్రమును న్యాసపూర్వకముగా జపము చేయుచున్నయెడల వివిధోపద్రవములు, కష్టనష్టములు, దారిద్ర్యము శత్రుభయము, అనారోగ్యబాధలు మున్నగునవి తొలగిపోయి సర్వత్రసౌఖ్యము, ఐశ్వర్యము, శత్రువిజయము, దీర్ఘాయుర్దాయము కలుగును. ఈ యంత్రసహాయముతో ఎట్టి కఠిన కార్యమైనను సులభముగ సాధించ గలుగుదురు.



శ్రీ వనదుర్గా పంచపూజలు

ఓం లం పృథివీ తత్వాత్మికాయై గంధ తన్మాత్ర ప్రకృత్యా నందాత్మికాయై శ్రీ వనదుర్గా పరాదేవతాయై గంధం సమర్పయామి నమః

ఓం హం ఆకాశతత్వాత్మికాయై శబ్దతన్మాత్ర ప్రకృత్యా నందాత్మికాయై శ్రీ వనదుర్గా పరాదేవతాయై పుష్పం సమర్పయామి నమః

ఓం యం వాయుతత్వాత్మికాయై స్పర్శతన్మాత్ర ప్రకృత్యానందాత్మికాయై శ్రీ వనదుర్గా పరాదేవతాయై ధూప మాఘ్రాపయామి నమః

ఓం రం వహ్ని తత్వాత్మికాయై తైజసతన్మాత్ర ప్రకృత్యా నందాత్మికాయై శ్రీ వనదుర్గా పరాదేవతాయై దీపం దర్శయామి నమః

ఓం వం అమృత తత్వాత్మికాయై అమృత తన్మాత్ర ప్రకృత్యా నందాత్మికాయై శ్రీ వనదుర్గా పరాదేవతాయై అమృతోపహారనివేదనం సమర్పయామినమః

ఓంసం సర్వతత్వాత్మికాయై సర్వతన్మాత్ర ప్రకృత్యా నందాత్మికాయై శ్రీ వనదుర్గా పరాదేవతాయై తాంబూలాది సర్వోపచార పూజాం సమర్పయామి నమః

శ్రీ వనదుర్గా మంత్ర విధానము

ఆచమ్య,ప్రాణానాయమ్య,దేశకాలౌ సంకీర్త్య,శ్రీమాన్ అముకగోత్రః అముక నామధేయోఽహం, మమాత్మనః సకుటుంబస్య శ్రీ వనదుర్గాపరాదేవతా ప్రసన్నతా ప్రాప్త్యర్థం శ్రీ వనదుర్గా పరమేశ్వరీ ప్రసాదసిద్ధ్యర్థం, శ్రీ వనదుర్గా పరమేశ్వరీ ప్రసాదేన మమ మనోవాంఛాసిద్ధి ద్వారా మమలోకేవా సభాయాం, రాజద్వారే, వ్యవహారే, వ్యాపారే వివాదే, శత్రుసంఘేచ సర్వత సర్వదా యశోవిజయప్రాప్త్యర్థం శ్రీ వనదుర్గా మంత్ర మహం జపిష్యే

ఋష్యాదిన్యాసము

అస్య శ్రీ వనదుర్గాపరమేశ్వరీ మహామంత్రస్య
కిరాతరూపధరాయ ఈశ్వరాయ ఋషయే నమశ్శిరసి
అత్యంతానుష్టుప్ఛందసే నమోముఖే ।
అంతర్యామి నారాయణ కిరాతరూపధర మహావిద్యా ।
వనదుర్గా పరమేశ్వరీ దేవతాయై నమోహృది ।
ఓం దుం బీజాయనమో నాభౌ
ఓంహ్రీం శక్తయే నమోగుహ్యే ।
ఓం క్లీం కీల కాయనమః పాదయోః ।
మమ శ్రీ వనదుర్గా పరదేవతా ప్రసాద సిద్ధ్యర్థే జపే వినియోగాయ నమస్సర్వాంగే॥

కరన్యాసము

ఓం ఆం అంగుష్ఠాభ్యాంనమః ।
ఓం ఈం తర్జనీభ్యాం నమః ।
ఓం ఊం మధ్యమాభ్యాం నమః ।
ఓం ఐం అనామికాభ్యాం నమః ।
ఓం ఔం కనిష్ఠి కాభ్యాం నమః ।
ఓం అః కరతల కరపృష్ఠాభ్యాం నమః ।

ఆద్యంత ప్రణవసహిత హ్రామిత్యాది ద్వితీయః కరన్యాసః ఆద్యంత ప్రణవసహిత క్రామిత్యాది తృతీయః కరన్యాసః । ఆద్యంత ప్రణవసహిత సహిత క్లామిత్యాది చతుర్థః కరన్యాసః ఆద్యంత ప్రణవసహిత ద్రామిత్యాది పంచమః కరన్యాసః । ఏవం కరన్యాసం సమాచరేత్ ।

హృదయన్యాసము

ఓం ఆం హృదయాయ నమః ।
ఓం ఈం శిరసేస్వాహా ।
ఓం ఊం శిఖాయై వషట్ ।
ఓం ఐం కవచాయహుం ।
ఓం ఔం నేత్రత్రయాయ వౌషట్
ఓం అః అస్త్రాయఫట్ ।

కరన్యాసము వదాద్యంత ప్రణవసహిత హ్రామిత్యాదినా క్రామిత్యాదినా, క్లామిత్యాదినా, ద్రామిత్యాదినాచ హృదయ న్యాసం సమాచరేత్ ।

దిగ్బంధనము

ఓం భూర్భువస్సువరోమితి దిగ్బంధః

ధ్యానము

శ్లో ॥ అరిశంఖ కృపాణ ఖేటబాణాన్
సుధనుశ్శూలమథ కర్తరీందధానా ।
భుజగాంమహీపోత్తమాంగ సంస్థా
వనదుర్గానద్యతి శ్రియే ఽ స్తుదుర్గా ।
తతః అమిత్యాదిమానసోపచారైస్సంపూజయేత్ ।

మూల మంత్రము

ఓం శ్రీం హ్రీం క్లీం దుం ఉత్తిష్ఠపురుషికిం స్వపిసి భయం మే సముపస్థితం యది శక్య మశక్యం వా తన్మే భగవతి శమయ శమయ స్వాహా ।

మంత్రసిద్ధిక్రమము

శ్లో ॥ చతుర్లక్షం జపేన్మంత్రం పురశ్చర్యా విధానతః ।
చంపకైః కుసుమైర్హుత్వా పూర్వోక్తేపూజయేదిమాం
ఏవం సిద్ధమనుర్మంత్రీ కామ్యకర్మాణి సాధయేత్ ।

తా ॥ ఈ వనదుర్గా మహాయంత్రమును దుర్గోపాసనా కల్పము ననుసరించి యథాశాస్త్రీయముగా ప్రతినిత్యము ఆవరణార్చనాదులను చేయుచు, త్రికాలములయందును షోడశోపచారసపర్యలనుచేసి, నాల్గు లక్షలపర్యాయములు మూల మంత్రజపమును, తద్దశాంశము నలువదివేల పర్యాయములు చంపక పుష్పములతో హోమమును, తద్దశాంశము గోక్షీరముతో తర్పణమును, తర్పణదశాంశము మార్జనమును, తద్దశాంశము విప్రభోజనమును పురశ్చరణ విధానముగ చేసిన యెడల నీ వనదుర్గా మంత్రము సిద్ధియగును. పిమ్మట కామ్యకర్మలను సాధించవలయును.

మంత్ర ప్రయోజన క్రమము

శ్లో ॥ త్రిమధ్వక్తైస్తిలై ర్హోమోన్నృణాంవశ్యకరోమతః ।
మధుర త్రితయాక్తై స్స్యాదాకర్షోలవణైర్ధ్రువం ।

తా ॥ నువ్వులు, తేనె, నెయ్యి పంచదారలు కలిపి వనదుర్గా మూల మంత్రముతో పదివేల పర్యాయములు హోమముచేసిన యెడల సర్వజనవశ్యమగును. ఉప్పుతేనె, నెయ్యి, పంచదారలను కలిపి పదివేల పర్యాయములు దుర్గామంత్రముతో హోమము చేసిన యెడల సర్వజనాకర్షణ మగును.

శ్లో ॥ తైలాక్తైర్నింబపత్రై ర్హోమోవిద్వేష కారకః ।
తాలలోణహరి ద్రాభిర్ద్విషాం సంస్తంభనం భవేత్ ।

తా ॥ వేపాకులను నువ్వులనూనెతోచేర్చి పదియారువేల పర్యాయములు హోమము చేసిన యెడల విద్వేష కారక మగును. హరితాళము, లోణము, పసుపు ఈ మూటిని కలిపి పదివేల పర్యాయములు హోమము చేసిన యెడల శత్రు స్తంభనమగును.

ఈ వనదుర్గా మహామంత్రమునకు సాధ్యకర్మలను సాధించుట కెన్నియో విధానములు అత్యంత రహస్యమందు విపులముగా వ్రాయబడియున్నవి.గానవచ్చుట చూడవలెను.

Scanned with OKEN Scanner


శ్రీ దీపదుర్గా యంత్రము

శ్రీ దీపదుర్గాదేవి భూత భవిష్యద్వర్తమానములను ప్రలోకించుటలో మిక్కిలి శ్రేష్ఠమైనది. ఈ దీపదుర్గా యంత్రమును పూజించుచు దీపదుర్గామంత్రము నుపాసించువారు సులభముగా అతీతానాగత వర్తమానముల యందలి వివిధ విషయములను సులభముగా తెలుపగలుగుదురు.

ఈ దీపదుర్గా యంత్రమును రాగిరేకుపై చెక్కించి, శిల్పిహస్త శస్త్రఘాత లోపనాదిదోష నివృత్తికై పంచ గవ్యములతోను,పంచామృతముతోను అధర్వణాగమములో చెప్పబడిన ప్రకారము అభిషేకాదులను మార్జన సంస్కారములను యంత్ర రాజాయ విద్మహే వరప్రదాయ ధీమహి తన్నో యంత్రః ప్రచోదయాత్ అని యంత్రమును స్పృశించుచు, 108పర్యాయములు యంత్రము నభిమంత్రించవలయును. పిమ్మట సంజీవనీ మంత్రమును 108 పర్యాయములు జపము చేసియంత్రమునకు జీవత్వమును కల్పించి, యంత్రచైతన్య ప్రాప్తికిని, బలవీర్య వివర్ధనార్థమును "అం హ్రీం క్రోం దుం దీపదుర్గే ఏహ్యేహి ఆవేశయ ఆవేశయ క్రోం దుం దుర్గే క్రోం హ్రీం అం హ్రీం హుం ఫట్ స్వాహా" అను మూలమంత్రమును1128 పర్యాయములు జపముచేసి, పిమ్మట యంత్రమునకు,ప్రాణప్రతిష్ఠ జీవన్యాస ప్రాణన్యాస, కలాన్యాసాదులను యథాశాస్త్రీయముగజేసి దీపదుర్గా కల్పములో చెప్పబడిన ప్రకారము ఆవరణ పపర్యనుచేసి, యథావిధిగా షోడశోపచార పూజలుచేయవలయును. పిమ్మట మూల మంత్రముచే దీపదుర్గాదేవి నుపాసించవలయును. ఈప్రకారముగా సాధకుడు జేసిన యెడల దీపదుర్గాదేవిప్రసన్నమై సాధకుని చెవియందు భూతభవిష్యద్వర్తమానముల యందు గలవివిధ వార్తలను, వృత్తాంతములను చెప్పుచుండును. దూర శ్రవణాది సిద్ధులుగూడ సాధకునకు గలుగగలవు.

శ్రీ దీపదుర్గా పంచపూజలు

ఓం లం పృథ్వీతత్వాత్మికాయై గంధతన్మాత్ర ప్రకృత్యాత్మకాయై శ్రీ దీపదుర్గాపరమేశ్వర్యై గంధం సమర్పయామి నమః



ఓం హం ఆకాశతత్వాత్మికాయై శబ్దతన్మాత్ర ప్రకృత్యా సందాత్మికాయై శ్రీ దీపదుర్గా పరమేశ్వర్యై పుష్పం సమర్పయామి నమః

ఓం యం వాయుతత్వాత్మికాయై స్పర్శతన్మాత్ర ప్రకృత్యా సందాత్మికాయై శ్రీ దీపదుర్గా పరమేశ్వర్యై ధూప మాఘ్రాపయామి నమః

ఓం రం వహ్నితత్వాత్మికాయై తేజసతన్మాత్ర ప్రకృత్యా సందాత్మికాయై శ్రీ దీపదుర్గా పరమేశ్వర్యై దీపం దర్శయామి నమః

ఓం వం అమృతతత్వాత్మి కాయై అమృత తన్మాత్ర ప్రకృత్యా సందాత్మికాయై శ్రీ దీపదుర్గా పరమేశ్వర్యై అమృతోప హారనైవేద్యం పరికల్పయామి నమః

ఓం సం సర్వతత్వాత్మికాయై సర్వతన్మాత్ర ప్రకృత్యా సందాత్మికాయై శ్రీ దీపదుర్గా పరమేశ్వర్యై తాంబూలాది సర్వోపచార పూజాం సమర్పయామి నమః ।

శ్రీ దీపదుర్గా మంత్ర విధానము

ఆచమ్య, ప్రాణానాయమ్య, దేశకాలౌ సంకీర్త్య, శ్రీమాన్ అముక గోత్రఃఅముక శర్మ వర్మాది రహం మమా ఽ త్మనః శ్రీ దీపదుర్గా ప్రసన్నతాప్రాప్తి పూర్వక శ్రీ దీపదుర్గా ప్రసాద సిద్ధ్యర్థం శ్రీ దీపదుర్గా పరమేశ్వరీ ప్రసాదేన మమ దృష్టా ఽ దృష్టానాం సర్వేషాం స్త్రీ పురుషాణాం పురస్థిత నరాణాం పృచ్ఛకానాంచ భూతభవిష్యద్వర్తమాన కాల త్రయ వృత్తాంతకథనార్థ సిద్ధ్యర్థం దూరదృష్టి దూరశ్రవణాది సకలేష్ట ఫలసిద్ధ్యర్థం శ్రీ దీపదుర్గా మంత్ర మహం జపిష్యే ।

ఋష్యాదిన్యాసము

అస్య శ్రీ దీపదుర్గా పరమేశ్వరీ మహామంత్రస్య ।
ఓం పరబ్రహ్మణే ఋషయే నమ శ్శిరసి ।
బృహతీ ఛందసే నమో ముఖే ।
శ్రీ దీపదుర్గాపరమేశ్వరీ దేవతాయై నమో హృదయే
ఓం దుం బీజాయనమో నాభౌ ।
ఓం స్వాహాశక్తయే నమో గుహ్యే
ఓం శ్రీం కీలకాయనమః పాదయోః ।
మమ శ్రీ దీపదుర్గా పరమేశ్వరీ ప్రసాదసిద్ధ్యర్థే జపేవిని యోగాయనమస్సర్వాంగే ।

కరన్యాసము

ఓం ఆం దుం హ్రాం జాతవేదసే దుర్గాయై అంగుష్ఠాభ్యాం నమః ।

ఓం ఈం దుం శ్రీం వనదుర్గాయై తర్జనీభ్యాం నమః

ఓం ఊం దుం హ్రూం శూలినీదుర్గాయై మధ్యమాభ్యాం నమః

ఓం ఐం దుం హ్రైం జలదుర్గాయై అనామికాభ్యాం నమః

ఓం ఔం దుం హ్రౌం గిరిదుర్గాయై కనిష్ఠికాభ్యాం నమః

ఓం అః దుం హ్రః దీపదుర్గాయై కరతల కరపృష్ఠాభ్యాం నమః ।

హృదయన్యాసము

ఓం ఆం దుం హ్రాం హృదయాయ నమః
ఓం ఈం దుం శ్రీం శిరసే స్వాహా
ఓం ఊం దుం హ్రూం శిఖాయై వషట్
ఓం ఐం దుం హ్రైం కవచాయహుం
ఓం ఔం దుం హ్రౌం నేత్రత్రయాయ వౌషట్
ఓం అః దుం హ్రః అస్త్రాయఫట్

దిగ్బంధనము

ఓం దుం భూర్భువస్సువరోమితి దిగ్బంధః ।

ధ్యానము

శ్లో । దీపదుర్గాం మహాదేవీం అత్యాశ్చర్యస్వరూపిణీం ।
దీపాకృతిం దివ్యదేహాం వందే సర్వజగన్మయీం ।
ఇతి పూర్వోక్తక్రమిత్యాది పంచోపచారై స్సంపూజయేత్ ।

మూలమంత్రము

ఆం హ్రీం క్రోం దుం దీపదుర్గే ఏహ్యేహి ఆవేశయ ఆవేశయ క్రోం దుం దుర్గే హ్రీం ఆం హ్రీం హుం ఫట్ స్వాహా

అథర్వణ రహస్యోక్త అపరోమంత్రః

ఓం ఆం హ్రీం క్రోం దుం దీపదుర్గే భూతభవిష్యద్వర్తమానకాల త్రయ వృత్తాంతవేదిని ఏహ్యేహి ఆవేశయ ఆవేశయ మమ కర్ణే ప్రవిశ్య పురస్థిత నరాణాం పృచ్ఛ కానాంచ సదా కాల త్రయ వృత్తాంతం సత్యం ప్రబోధయ దూరదృష్టి దూర శ్రవణాదికందాపయ దాపయ స్వాహా ।

మంత్ర సిద్ధి క్రమము

శ్లో । లక్షమేకం జపేన్మంత్రం బ్రహ్మచారీ ప్రయత్నతః
జపాంతే యాత్రిమధ్యైః పద్మైర్దశాంశం సంస్కృతానలే
ఇత్థం పూజాదిభిస్సిద్ధే మంత్రేస్మిన్ సాధకోత్తమః ।

తా : శ్రీ దీపదుర్గా యంత్రమును అథర్వణ రహస్యాగమమందలి దీపదుర్గా కల్పములో చెప్పబడిన ప్రకారము యథా శాస్త్రీయముగ పూజచేయుచు, బ్రహ్మచర్య వ్రతనిష్ఠుడై పై దీపదుర్గా మంత్రములలో నేమంత్రమునైనను లక్షపర్యాయ-ములు జపము చేయవలయును. పిమ్మట జపదశాంశము అనగా పదివేల. పర్యాయములు తామరపువ్వులను నేతితో కలిపి సంస్కృతాగ్ని హోత్రమునందు హోమములను, హోమదశాంశము గోక్షీరములతో తర్పణమును -తర్పణ దశాంశము మార్జనము-మార్జనదశాంశము భూతతృప్తిని యథాశాస్త్రీయముగా జేసిన యెడల మంత్రసిద్ధియగును. మంత్రసిద్ధియైన పిమ్మట కామ్యకర్మలను సాధించవలయును.

మంత్ర ప్రయోగాన క్రమము

సాధకుడు మంత్రసిద్ధియైన పిమ్మట దీపదుర్గాదేవికి యెదుటను బిందుత్రికోణ షట్కోణాష్టపత్ర భూపురయుతముగు మండలమును నిర్మించి, ఆ మండలముపైన నొక దీపమును బెట్టి ముందుగా ఆ దీపాధిష్ఠాత్రియై యున్న శ్రీ దీప దుర్గాదేవికి ప్రాణప్రతిష్ఠ-జీవన్యాస-ప్రాణన్యాసాదులను చేసి, సంజీవని మంత్రమును 108 పర్యాయములు జపముచేసి, యథా శాస్త్రీయముగ పంచోపచార పూజలుచేసి అరటిపండ్లు టెంకాయ, పంచదార వేసిన పాయసము నైవేద్యము పెట్టి ఆవునెయ్యి, తేనె, బెల్లము ఈ మూడును కలిపి తిరిగి నైవేద్యము పెట్టి అనంతరము న్యాస పూర్వకముగా పై రెండు మంత్రములలో నేమంత్రము సిద్ధమై యున్నదో ఆ మంత్రమును 128 పర్యాయములు ఆ దీప శిఖను జూచుచు జపము చేసి పిమ్మట యంత్రమునకు యథాశాస్త్రీయముగ షోడశోపచార సపర్యను గావించి మూల మంత్రమును 1128 పర్యాయములు జపము చేయవలయును. ఈ ప్రకారముగా శుక్రవారము రోజున సాయంకాలము ప్రారంభించి తిరిగి శుక్రవారము సాయంకాలము వరకు చేయవలెను. ఇట్లొనర్చిన యెడల దీపదుర్గాదేవి ప్రసన్నయై భూత భవిష్యద్వర్త మానములను తెలుపుచుండును.


శ్రీ శూలినీ దుర్గా యంత్రము

ఈ శూలినీ దుర్గాదేవి భూత ప్రేత పిశాచాది బాధలను, యక్షరాక్షస వినాయకాదులచే సంప్రాప్తమైన ఆధిభౌతికాది దుఃఖములను తొలగించుటలో మిక్కిలి శ్రేష్ఠమైనది. ఈ శూలినీ దుర్గాదేవి యంత్రమును పూజించుచు మంత్రమును జపము చేయుచున్న యెడల సులభముగ దుఃఖముల నుండి విముక్తులై ఆరోగ్యమును సుఖమును, ఐశ్వర్యమును బడయవచ్చును.

ఈ శ్రీశూలినీ దుర్గాదేవియొక్క యంత్రమును రాగిరేకుపై వేయించిగాని, ఈ యంత్ర కాగితమునే పటముగా కట్టించిగాని యంత్రాధిష్ఠాత్రియై యున్న దుర్గాదేవిని ప్రతి నిత్యము "పత్రం పుష్పం ఫలంతోయం" అను న్యాయానుసారము పత్రము, పుష్పము, ఫలం ఉదకము, అక్షతలు, కుంకుమ మున్నగువానిని సమర్పించి, భక్తి శ్రద్ధలతో నమస్కరించుచున్న యెడల వివిధోపద్రవములు, అనారోగ్యాదికములు, శత్రువృద్ధి - రోగబాధలు మున్నగునవి తొలగిపోవును.

మఱియు ఈ యంత్రమునకు ప్రతి నిత్యము పంచపూజలు చేయుచు మూలమంత్రమును జపము చేయుచున్న యెడల ప్రబల దుఃఖములు, బలవద్విరోధములు, కష్టనష్టములు మున్నగునవి తొలగి సౌఖ్యారోగ్య విజయములు గలుగును.

మఱియు ఈ యంత్రమునకు యథాశాస్త్రీయముగ ప్రాణ ప్రతిష్ఠ - జీవన్యాస - కళాన్యాసాదులుజేసి, శూలినీ దుర్గాకల్పములో చెప్పబడిన ప్రకారము ఆవరణ సపర్యాదులను చేసిఓం హ్రీం దుం జ్వల జ్వల శూలినీ దుష్ట గ్రహాన్ హుం ఫట్ స్వాహా" అను మంత్రమును జపము చేసిన యెడల అపమృత్యుభయములు, దీర్ఘరోగములు, అనారోగ్యాది బాధలు భూత ప్రేత పిశాచ బ్రహ్మరాక్షసాదుల వలన గలిగిన వివిధోపద్రవములు, అభిచారిక జ్వరములు మున్నగునవి తొలగి ఆరోగ్యము, సుఖము, సౌఖ్యము, దీర్ఘాయుర్దాయము మున్నగునవి గలుగును.



శ్రీ శూలినీ దుర్గా పంచపూజలు

ఓం లం పృథివీతత్వాత్మికాయై గంధతన్మాత్ర ప్రకృత్యా నందాత్మికాయై శ్రీ శూలినీ దుర్గాపరమేశ్వర్యై గంధం సమర్పయామి నమః

ఓం హం ఆకాశతత్వాత్మికాయై శబ్దతన్మాత్ర ప్రకృత్యా నందాత్మికాయై శ్రీ శూలినీ పరమేశ్వర్యై పుష్పం సమర్పయామి నమః

ఓం యం వాయుతత్వాత్మికాయై స్పర్శతన్మాత్ర ప్రకృత్యా నందాత్మికాయై శ్రీ శూలినీదుర్గా పరమేశ్వర్యై ధూపమాఘ్రాపయామి నమః

ఓం రం వహ్నితత్వాత్మికాయై తేజసతన్మాత్రప్రకృత్యా నందాత్మికాయై శ్రీ శూలినీ పరమేశ్వర్యై దీపం దర్శయామి నమః

ఓం వం అమృత తత్వాత్మికాయై అమృత తన్మాత్ర ప్రకృత్యానందాత్మికాయై శ్రీ శూలినీ దుర్గా పరమేశ్వర్యై అమృతోపహారనివేదనం సమర్పయామి నమః

ఓం సం సర్వతత్వాత్మికాయై సర్వతన్మాత్ర ప్రకృత్యా నందాత్మికాయై శ్రీ శూలినీ దుర్గాపరమేశ్వర్యై తాంబూలాది సర్వోపచార పూజాం సమర్పయామి నమః

శ్రీ శూలినీదుర్గా మంత్ర విధానము

ఆచమ్య, ప్రాణానాయమ్య, దేశకాలౌసంకీర్త్య శ్రీమాన్ అముక గోత్రః అముక శర్మవర్మాదిరహం మమాఽత్మనః సకుటుంబస్య శ్రీ శూలినీదుర్గా పరమేశ్వరీ ప్రసన్నతా ప్రాప్తి పూర్వక శ్రీ శూలినీదుర్గా పరమేశ్వరీ ప్రసాదసిద్ధ్యర్థం, శ్రీ శూలినీ దుర్గా పరమేశ్వరీ ప్రసాదేన సర్వాపచ్ఛాన్తిపూర్వక దీర్ఘాయుర్విపుల ధన పుత్ర పౌత్రాద్యన వచ్ఛిన్న సంతతివృద్ధి స్థిరలక్ష్మీ కీర్తి లాభశత్రు పరాజయాది సదభీష్ట ఫలసిద్ధ్యర్థం భూత ప్రేత పిశాచ బ్రహ్మరాక్షస యక్ష రాక్షస వినాయకాది వివిధ గ్రహదోషనివృత్త్యర్థం శ్రీ శూలినీదుర్గా పరమేశ్వరీ మహామంత్ర మూపాసిష్యే ।

ఋష్యాదిన్యాసము

అస్య శ్రీ శూలినీదుర్గా పరమేశ్వరీ మహామంత్రస్య ।
బ్రహ్మణే ఋషయే నమశ్శిరసి ।
గాయత్రీ ఛందసే నమోముఖే ।
శ్రీ శూలినీ దుర్గా పరమేశ్వరీ దేవతాయై నమోహృది
ఓం దుం బీజాయనమోనాభౌ ।
ఓం హ్వాహాశక్తయే నమోగుహ్యే ।
ఓం హుంఫట్ కీలకాయ నమః పాదయోః ।

మమ శ్రీ శూలినీ దుర్గా పరమేశ్వరీ ప్రసాద సిద్ధ్యర్థే జపేవినియోగాయ నమస్సర్వాంగే ।

కరన్యాసము

ఓం ఆం దుం హ్రాం అంగుష్ఠాభ్యా నమః
ఓం ఈం దుం హ్రీం తర్జనీభ్యాం నమః ।
ఓం ఊం దుం హ్రూం మధ్యమాభ్యాం నమః ।
ఓం ఐం దుం హ్రైం అనామి కాభ్యాం నమః ।
ఓం ఔం దుం హ్రౌం కనిష్ఠికాభ్యాం నమః ।
ఓం అః దుం హ్రః కరతల కరపృష్ఠాభ్యాం నమః ।

హృదన్యాసము

ఓం దుం హ్రీం శ్రీం శ్రీ శూలినీదుర్గే దేవసిద్ధ సుర ముని పూజితే నందిని మాం రక్ష రక్ష మహాయోగీశ్వరి హుంఫట్ హృదయాయనమః

ఓం దుం హ్రీం శ్రీం శ్రీ శూలినీ దుర్గే వరదే దేవసిద్ధ సురమునిపూజితే నందిని మాంరక్ష రక్ష మహాయోగీశ్వరి హుం ఫట్ శిరసే స్వాహా ।

ఓం దుం హ్రీం శ్రీం శ్రీ శూలినీదుర్గే వింధ్యవాసిని దేవ సిద్ధ సురముని పూజితే నందిని రక్ష రక్ష మహాయోగీశ్వరి హుం ఫట్ శిఖాయై వషట్ ।

ఓం దుం హ్రీం శ్రీం శ్రీ శూలినీదుర్గే యుద్ధప్రియే దేవ సిద్ధసుర మునిపూజితే నందిని మాం రక్షరక్ష మహాయోగీశ్వరి హుంఫట్ కవచాయహుం ।

ఓం దుం హ్రీం శ్రీం శ్రీ శూలినీ దుర్గే మహిషాసుర మర్దిని దేవసిద్ధ సురముని పూజితే నందినీ మాం రక్ష రక్ష మహాయోగీశ్వరి హుం ఫట్ నేత్రత్రయాయ వౌషట్ ।

ఓం దుం హ్రీం శ్రీం శ్రీ శూలినీదుర్గే సర్వసిద్ధిప్రదాయినిదుష్టభూతాని శత్రూంశ్చత్రాసయ దేవసిద్ధ సురముని పూజితే నందిని మాం రక్ష రక్ష మహాయోగీశ్వరి హుంఫట్ అస్త్రాయఫట్

దిగ్బంధనము

ఓం దుం ఓం భూర్భువస్సువరోమితి దిగ్బంధః

ధ్యానము

శ్లో ॥ విభ్రాణాంశూలబాణాన సిముసలగదాచాపపాశాన్కరాబ్జైః
మేఘశ్యామా కిరీటోల్లసిత శశికలాభీషణాభూషణాఢ్యా ।
సింహాహస్కంధాధిరూఢా చతసృభిరసిభేటాన్వితా భిరవేతా
కన్యాభిర్భిన్న దైత్యాభవతుభవభయధ్వంసినీ శూలినీనః ।
ఏవం ధ్యాత్వా, లమిత్యాదిమానసోపచారైస్సం పూజయేత్ ।

మూల మంత్రము

ఓం హ్రీం దుం జ్వల జ్వల శూలిని దుష్ట గ్రహాన్ హుంఫట్ స్వాహా ॥

మంత్ర సిద్ధి క్రమము

శ్లో ॥ మను మేవం జపేన్మంత్రీ వర్ణ లక్షం విచక్షణః ।
సర్పిషాన్నేన వా హోమః తద్దశాంశమితో జపేత్ ।
ఇత్థం జపాదిభిస్సిద్ధం కుర్యాత్కర్మనిజేప్సితం ।

తా ః ప్రతినిత్యము త్రికాలములయందును శ్రీశూలినీ దుర్గాదేవి యంత్రమును యథాశాస్త్రీయముగా పూజించుచు, అక్షర లక్షలు మూలమంత్రమును జపముచేసి, పిమ్మట జపదశాంశము నేతితో ఉడికిన అన్నముతో హోమము చేయ వలయును. తరువాత హోమదశాంశము గోక్షీరముతో తర్ప ణమును, తర్పణ దశాంశము మార్జనమును, మార్జనదశాంశము భూతతృప్తిని చేయవలయును. ఇట్లోనర్చిన శూలినీదుర్గాదేవి మంత్రము సిద్ధియగును. తరువాత కామ్యకర్మలను సాధించ వలయును.

మంత్ర ప్రయోజనక్రమము

శ్లో ॥ అష్టోత్తరశతం నిత్యం సర్పిషా జుహుయాన్నరః ।
వాంఛితం వత్సరాదర్వాక్ప్రాప్నోతి మహతీంశ్రియం ।

తా ః ప్రతినిత్యము విడువకుండా ఒక సంవత్సరము శూలినీ దుర్గాయంత్రమునకు పూజచేయుచు, మూలమంత్రమును వెయ్యిపర్యాయములు జపముచేసి, తరువాత మూలమంత్రముతో 108 పర్యాయములు ఆజ్యము అన్నము కలిపి హోమము చేసిన యెడలవాసంవత్సరములోగానే గొప్పఐశ్వర్యము సంప్రాప్తించును.

శ్లో ॥ ధ్యాత్వాదేవీం జపేన్మంత్రంవ్యుష్టోతంయుంచతి గ్రహః
సర్పాఖువృశ్చికాదీనాం విషమాశు వినాశయేత్ ।

తా ఃమంత్రసిద్ధియై సాధకుడు శ్రీ శూలినీ దుర్గాదేవిని ధ్యానించి భూత ప్రేత పిశాచ బ్రహ్మరాక్షసాది గ్రహములు ఆవేశించి యున్న వారినిస్పృశించుచు మూలమంత్రమును జపము చేసిన యెడల ఆ భూత ప్రేతపిశాచాది గ్రహములు తొలగి పోవును. సర్పదష్టులైనవారిని స్పృశించుచు జపముజేసిన వా సర్పవిషము హరించిపోవును. ఈవిధముగానే ఎలుకలు వృశ్చికములు మున్నగువాని విషములు గూడ తొలగిపోవును.

Scanned with OKEN Scanner


శ్రీ అసురీ దుర్గా యంత్రము

ఈ అసురీ దుర్గాదేవి వశ్యాకర్షణ సమ్మోహనములను చేయుటలో నగ్రగణ్యమైనది. ఈ అసురీ దుర్గాదేవి యొక్క యంత్రమును పూజించుచు, అసురీ దుర్గామంత్రము నుపాసించు వారు వశ్యాకర్షణ సమ్మోహనకర్మల నతిసులభముగా సాధించ గలుగుదురు.

ఈ అసురీదుర్గా యంత్రమును ఒక రాగి రేకుపై వేసిగాని, ఈయంత్రకాగితము నేపటముగా కట్టించిగాని యంత్రాధిష్ఠాత్రియైన శ్రీ అసురీ దుర్గాదేవికి ప్రతినిత్యము ప్రాతః కాలమందు "పత్రం పుష్పం ఫలం తోయం" అను న్యాయానుసారము, పత్రము, పుష్పము, ఫలము, ఉదకం అక్షతలు, కుంకుమ మున్నగువానిని భక్తిశ్రద్ధలతో సమర్పించి, ధ్యానముచేసిన యెడల సర్వజన సమ్మోహనముల వశీకరణ మున్నగునవి గలుగును.

మఱియు శ్రీ అసురీదుర్గా యంత్రమునకు ప్రతి నిత్యము పంచపూజలు చేయుచు మూలమంత్రమును 128 న్యాయములు జపము చేయుచున్న యెడల సర్వజన వశ్యము, జనవశ్యము, శత్రుసమ్మోహనము కార్యసిద్ధి కలుగును.

ఇంతియగాక నీ అసురీ దుర్గా యంత్రమునకు అసురీ దుర్గాకల్పములో చెప్పబడిన ప్రకారము ప్రాణప్రతిష్ఠ-జీవన్యాస-ప్రాణాన్యాస కళాన్యాసాదులు ఆవరణపర్య మున్నగువానిని యధాశాస్త్రీయముగ జేయుచు "ఆం హ్రీం క్రోం హ్రీం శ్రీం దుం అసురీ దుర్గే ఓం కటు కేకటుక పత్రే సుభగే అసురీ రక్తేరక్త వాససి అధర్వణస్య దుహితః అఘోర కర్మకారికే అముకస్య గతిం దహ దహ హన హనపచపచ మధ మధ తావద్ద హదహతావత్ప చపతయావన్మేవశ మానయస్వాహా" అను మంత్రమును ఉపాసించిన యెడల గొప్ప వశీకరణ సామర్థ్యము సర్వజన సమ్మోహనము,జానపద,నగర, పట్టణాది సమ్మోహనము, రాజవశ్యాకర్షణ సమ్మోహనములు మున్నగువానిని అత్యంత సునాయసముగ సాధింపవచ్చును.



Scanned with OKEN Scanner

శ్రీ ఆసురీ దుర్గా పంచపూజలు

ఓం లం పృథ్వీతత్త్వాత్మికాయై గంధతన్మాత్ర ప్రకృత్యా నందాత్మికాయై శ్రీ ఆసురీదుర్గా పరమేశ్వర్యై గంధం సమర్పయామి నమః

ఓం హం ఆకాశతత్త్వాత్మికాయై శబ్దతన్మాత్ర ప్రకృత్యా నందాత్మికాయై శ్రీ ఆసురీదుర్గా పరమేశ్వర్యై పుష్పం సమర్పయామి నమః

ఓం యం వాయుతత్త్వాత్మికాయై స్పర్శతన్మాత్ర ప్రకృత్యా నందాత్మికాయై శ్రీ ఆసురీదుర్గా పరమేశ్వర్యైధూపమాఘ్రాపయామి నమః

ఓం రం వహ్నితత్త్వాత్మికాయై తేజసతన్మాత్ర ప్రకృత్యా నందాత్మికాయై శ్రీ ఆసురీదుర్గా పరమేశ్వర్యై దీపం దర్శయామి నమః

ఓం వం అమృతతత్త్వాత్మికాయై అమృతతన్మాత్ర ప్రకృత్యా నందాత్మికాయై శ్రీ ఆసురీదుర్గా పరమేశ్వర్యై అమృతోపహారనైవేద్యం పరికల్పయామి నమః

ఓం సం సర్వతత్త్వాత్మికాయై సర్వతన్మాత్ర ప్రకృత్యా నందాత్మికాయై శ్రీ ఆసురీదుర్గా పరమేశ్వర్యై తాంబూలాది సర్వోపచార పూజాం సమర్పయామి నమః ।

శ్రీ ఆసురీదుర్గా మంత్ర విధానము

ఆచమ్య, ప్రాణానాయమ్య, దేశకాలౌ సంకీర్త్య శ్రీమాన్అముక గోత్రః అముక శర్మ వర్మాదిరహం మమా ఓత్మనః సకుటుంబస్య శ్రీ ఆసురీదుర్గాపరమేశ్వరీ ప్రసన్నతా ప్రాప్తి పూర్వక శ్రీ ఆసురీదుర్గా ప్రసాదసిద్ధ్యర్థం శ్రీ ఆసురీదుర్గా పరమేశ్వరీ ప్రసాదేనమమ వివిధ జానపద నగర పట్టణాదిషువిద్యమానసకల స్త్రీ పురుష వశ్యాకర్షణ సమ్మోహన సిద్ధ్యర్థం శ్రీ ఆసురీదుర్గా మహామంత్ర మునుపిషే ।

ఋష్యాదిన్యాసము

అస్య శ్రీ ఆసురీదుర్గా పరమేశ్వరీ మహామంత్రస్య ।
అంగిరో ఋషయే నమః శిరసి ।
అనుష్టుప్ ఛందసే నమో ముఖే ।
శ్రీ ఆసురీ దుర్గాపరమేశ్వరీ దేవతాయై నమో హృదయే
ఓం దుం బీజాయనమో నాభౌ ।
ఓం ఆపశ్శక్తయే నమో గుహ్యే ।
ఓం స్వాహా కీలకాయనమః పాదయోః
మమ శ్రీ ఆసురీదుర్గా పరమేశ్వరీ ప్రసాదసిద్ధ్యర్థే జపే వినియోగాయ నమస్సర్వాంగే ।

కరన్యాసము

ఓం కటుకే కటుక పత్రే హుంఫట్ స్వాహా అంగుష్ఠాభ్యాంనమః ।
సుభగే ఆసురీ హుంఫట్ స్వాహా తర్జనీభ్యాం నమః ।
రక్తేరక్త వాససేహుంఫట్ స్వాహా మధ్యమాభ్యాం నమః
అధర్వణస్యదుహితః హుంఫట్ స్వాహా అనామికాభ్యాం నమః ।
అఘోర అఘోర కర్మకారికే హుంఫట్ స్వాహాకనిష్ఠికాభ్యాం నమః ।
అముకస్యగతిం దహ దహ హన హనపచ పచ మథ మథ తావద్దహ తావద్దహ యావన్మే శమానయ స్వాహా కరతలకరపృష్ఠాభ్యాంనమః

హృదయన్యాసము

ఓం కటుకే కటుకపత్రే హుంఫట్ స్వాహా హృదయాయనమః
సుభగే ఆసురీ హుంఫట్ స్వాహా శిరసే స్వాహా
రక్తే రక్త వాససే హుంఫట్ స్వాహా శిఖాయై వషట్
అధర్వణస్య దుహితః హుంఫట్ స్వాహా కవచాయహుం
అఘోరే అఘోర కర్మకారికే హుంఫట్ స్వాహా నేత్రత్రయాయ వౌషట్
అముకస్యగతిం దహ దహ దహ హన హన పచ పచ మథ మథ
తావద్దహ తావద్దహ యావన్మే వశమానయస్వాహా అస్త్రాయఫట్ ।

దిగ్బంధనము

ఓం దుం భూర్భువస్సువరోమితి దిగ్బంధః ।

ధ్యానము

శ్లో ॥ బాలేందు శ్వేతవర్ణాం వికసితనయనాం వామహస్త త్రిశూలాం
దక్షేస్థాల్యంకుశాద్యాం హృదరుణ వదనాం నాగయజ్ఞోపవీతాం ।
నానాలంకార యుక్తాం సులలితవదనాం తుర్యవేదస్యపుత్రీం
దుర్గాం పద్మాసనస్థా మఖిలవశకరీం మాసురీ త్వాం నమామి ।
ఏవంధ్యాత్వా, తతః పంచోపచారై స్సంపూజయేత్ ।

మూలమంత్రము

ఆం హ్రీం క్రోం హ్రీం శ్రీం దుం ఆసురీదుర్గే ఓం కటుకే కటుకపత్రే సుభగే ఆసురీరక్తే రక్తవాససే అధర్వణస్య దుహితః అఘోరఅఘోర కర్మకారికే అముకస్య గతిం దహ దహ హన హన పచపచ మథ మథ తావద్దహ తావద్దహయావన్మే శమానయస్వాహా

తంత్ర రహస్యే మంత్రాంతరోప్యుక్తోయథా

ఆం హ్రీం క్రోం ఓం దుం హ్రీం శ్రీం క్రోం ఆసురీ దుర్గాయై ఆసాధ్య కార్యసాధిన్యై శత్రు విమర్దనాయై హ్రీం హుం ఫట్ స్వాహా ।

మంత్రసిద్ధి క్రమము

శ్లో ॥ లక్షమేకం జపేన్మంత్రం పురశ్చర్యావిధానతః ।
జుహుయాద్పాయసేన దశాంశం విజితేంద్రియః ।
ఏవం సిద్ధమనుర్మంత్రీ తతః కామ్యాన్ సమాచరేత్ ।

తా ॥ పురశ్చరణ విధుల ననుసరించి ప్రతినిత్యము అధర్వణ రహస్యగము నందలి శ్రీ ఆసురీ దుర్గా కల్పములో చెప్పబడిన ప్రకారము శ్రీ ఆసురీ దుర్గాదేవికి యథాశాస్త్రీయముగ సమగ్ర సపర్యలను చేయుచు మూలమంత్రములను లక్షపర్యాయములు జపమును. జపదశాంశమైన పదివేల పర్యాయములు పాయసముతో హోమమును, హోమదశాంశము తర్పణమును. తర్పణ దశాంశము మార్జనమును, మార్జనదశాంశము భూతతృప్తియు జేసిన యెడల మంత్రసిద్ధి యగును. మంత్ర సిద్ధియైన పిమ్మట కామ్యకర్మలను సాధించవలయును.

మంత్ర ప్రయోగ క్రమము


శ్లో ॥ కుర్వన్తి భూమి పాలానాం రాజవశ్యం కరోతివా ।
జుహుయాదాసురీపిష్ట మాజ్యేనసహితం బుధః ।
సాధ్యస్య ప్రతిమాంకృత్వా సాదేవా క్రమ్యతాం తతః ।

అర్కేంధ నేన ప్రజ్వాల్య, ఆసురీపిష్టైన సాధ్యక ప్రతిమాం కృత్వా, అర్కసమిధః ప్రజ్వాల్య, దక్షిణపాదమాక్రమ్య మృతాక్రాం ముక్తకేశో దక్షిణాభిముఖో రక్తవాసా వామ హస్తేనపట పల్లవం సంయోజ్య జుహుయాత్ । శస్త్రేణచిత్వా అష్టోత్తర శతం హోమం కుర్యాత్ సప్తాహేన వశీభవతి ।

తా ॥ మంత్రసిద్ధియైన సాధకుడు ఆవాలు, నెయ్యి ఈ రెంటిని మిక్కిలి మెత్తగానూరి, దానితో సాధ్యాకృతిగ ప్రతిమను చేయవలయును. పిమ్మట యథావిధిగా ఆ ప్రతిమకు ప్రాణప్రతిష్ఠను చేసి, పిదప మూలమంత్రమును జపించవలయును. తరువాత జపదశాంశము ఆసురీ పిష్టముతో హోమము చేయవలయును. అనంతరము జిల్లేడు సమిధను వెలిగించి వానితో ఆసురీపిష్టము గూడ చేర్చి 128 పర్యాయములు హోమము చేయవలయును. ఈ ప్రకారముగా ఏడు దినములు చేయవలయున. రాజవశ్యము మహారాజవశ్యము మున్నగునవి గలుగును.

Scanned with OKEN Scanner

శ్రీ యంత్రము



శ్రీ జ్ఞాన దుర్గా యంత్రము

ఈ జ్ఞానదుర్గాదేవి జ్ఞానసిద్ధిని, సమస్త విద్యలను ప్రసాదించుటలో అగ్రగణ్యమైనది. ఈ జ్ఞానదుర్గా యంత్ర మంత్రముల నుపాసించిన యెడల విమర్శనాశక్తి వాక్పటుత్వము మున్నగునవి గలుగును.

ఈ జ్ఞాన దుర్గాదేవియొక్క యంత్రమును రాగిరేకుపై చెక్కించిగాని, ఈ యంత్రకాగితమునే పటముగా కట్టించిగాని, యంత్రాధిష్ఠాత్రియైన జ్ఞానదుర్గాదేవికి ప్రాతః కాలమందు ప్రతి నిత్యము "పత్రం పుష్పం తోయం" అను న్యాయానుసారము పత్రము, పుష్పము, ఫలము, ఉదకము, కుంకుమ, అక్షతలు మున్నగువానిని భక్తి శ్రద్ధలతో సమర్పించి ధ్యానము చేసిన యెడల విద్యాభివృద్ధి - సమయస్ఫూర్తి పరీక్షలయందు జయము జ్ఞానవృద్ధి గలుగును.

మరియు ఈ జ్ఞాన దుర్గా యంత్రమునకు ప్రతినిత్యము పంచపూజలు చేయుచు మూల మంత్రమును 128 పర్యాయములు జపము చేసిన యెడల ధీశక్తి మేధోవృద్ధి, ఇంద్రియ పటుత్వము, జ్ఞానసిద్ధి, పరీక్షలలో విజయము విద్యాభివృద్ధి మున్నగునవి గలుగును.

ఇంతియగాక ఈ జ్ఞానదుర్గా యంత్రమునకు కల్పములో చెప్పబడిన ప్రకారము ప్రాణప్రతిష్ఠ జీవన్యాస-కళాన్యాసాదులు, ఆవరణ సపర్య మున్నగువానిని జేసి యథాశాస్త్రీయముగ షోడశోపచార సపర్యను జరిపి "ఆం హ్రీం క్రోం ఐం దుం ఐం జ్ఞానదుర్గే సకల విద్యాప్రదే దుం హ్రీం ఆం హుం ఫట్ స్వాహా" అను మూల మంత్రము నుపాసించిన యెడల జ్ఞానవంతులు, విద్యావంతులు నగుటయేగాక ఓజోవంతులు తేజోవంతులు, బ్రహ్మవర్చస్కులునై ప్రకాశించుచుందురు. ఈ యంత్రమును పూజించుట వలన విద్యావ్యాప్తి, మేధోవృద్ధి, సమయస్ఫూర్తి ధారణాశక్తి, గద్యపద్యరచనా చాతుర్యము వాక్సిద్ధి, వక్తృత్వము, మున్నగునవి సులభముగా సంప్రాప్తమగును.



Scanned with OKEN Scanner

శ్రీ జ్ఞాన దుర్గాదేవి పంచపూజలు

ఓం లం పృథివీతత్వాత్మి కాయై గంధతన్మాత్ర ప్రకృత్యా నందాత్మికాయై శ్రీ జ్ఞానదుర్గాపరమేశ్వర్యై గంధం సమర్పయామి నమః

ఓం హం ఆకాశతత్వాత్మి కాయై శబ్దతన్మాత్ర ప్రకృత్యా నందాత్మికాయై శ్రీ జ్ఞాన దుర్గా పరమేశ్వర్యై పుష్పం సమర్పయామి నమః

ఓం యం వాయుతత్వాత్మికాయై స్పర్శతన్మాత్ర ప్రకృత్యానందాత్మికాయై శ్రీ జ్ఞానదుర్గా పరమేశ్వర్యై ధూప మాఘ్రాపయామి నమః

ఓం రం వహ్నితత్వాత్మికాయై తైజసతన్మాత్రప్రకృత్యా నందాత్మికాయై శ్రీ జ్ఞాన దుర్గా పరమేశ్వర్యై దీపం దర్శయామి నమః

ఓం వం అమృత తత్వాత్మికాయై అమృత తన్మాత్ర ప్రకృత్యానందాత్మికాయై శ్రీ జ్ఞానదుర్గా పరమేశ్వర్యై అమృతోపహారనివేదనం సమర్పయామి నమః

ఓం సం సర్వతత్వాత్మి కాయై సర్వతన్మాత్ర ప్రకృత్యా నందాత్మికాయై శ్రీ జ్ఞాన దుర్గాపరమేశ్వర్యై తాంబూలాది సర్వోపచార పూజాన్ సమర్పయామి నమః

శ్రీ జ్ఞాన దుర్గా మంత్ర విధానము

ఆచమ్య, ప్రాణాయామ్య, దేశకాలౌ సంకీర్త్య, శ్రీమాన్ అముక గోత్రః అముక శర్మ వర్మాదిరహం మమాఽత్మనః సకుటుంబస్య శ్రీ జ్ఞానదుర్గా పరమేశ్వరీ ప్రసన్నతా ప్రాప్తి పూర్వక శ్రీ జ్ఞానదుర్గా పరమేశ్వరీ ప్రసాదసిద్ధ్యర్థం, శ్రీ జ్ఞానదుర్గా పరమేశ్వరీ ప్రసాదేన మమ సకల విద్యాకరదంబ స్ఫుట మృదుమధుర రసభావభాసుర వాగ్జాలానవద్యగద్య పద్యరచనాచాతుర్య వివిధ తర్క విగాహిత సమస్త శాస్త్ర సాగరగరీయః ప్రతిభాదూరదృష్టి దూరశ్రవణాది సదభీష్ట ఫలసిద్ధ్యర్థం మమాత్మనః కాయక వాచిక మానసిక సాంసర్గిక చతుర్విధపాతక దురిత క్షయద్వారా ధర్మార్థ కామమోక్ష చతుర్విధ ఫలపురుషార్థ సిద్ధ్యర్థం శ్రీ జ్ఞానదుర్గా మంత్ర ముపాసిష్యే ।

ఋష్యాదిన్యాసము

అస్య శ్రీ జ్ఞానదుర్గా పరమేశ్వరీ మహామంత్రస్య ।
ఓం బ్రహ్మణే ఋషయే నమశ్శిరసి ।
పంక్తి ఛందసే నమోముఖే ।
శ్రీ జ్ఞానదుర్గా పరమేశ్వరీ దేవతాయై నమోహృది ।
ఓం దుం బీజాయనమోనాభౌ ।
ఓం హ్రీం శక్తయే నమోగుహ్యే ।
ఓం ఐం కీల కాయనమః పాదయోః ।

మమ శ్రీ జ్ఞాన దుర్గా పరమేశ్వరీ ప్రసాద సిద్ధ్యర్థే జపేవినియోగాయ నమస్సర్వాంగే ।

కరన్యాసము

ఓం ఐం దుం అం కం ఖం గం ఘం ఙం ఆం అంగుష్ఠాభ్యాం నమః

ఓం ఐం దుం ఇం చం ఛం జం ఝం ఞం ఈం తర్జనీభ్యాం నమః

ఓం ఐం దుం ఉం టం ఠం డం ఢం ణం ఊం మధ్యమాభ్యాం నమః

ఓం ఐం దుం ఏం తం థం దం ధం నం ఐం అనామికాభ్యాం నమః

ఓం ఐం దుం ఓం పం ఫం బం భం మం ఔం కనిష్ఠికాభ్యాం నమః

ఓం ఐం దుం అం యం రం లం వం శం షం సం హం ళం క్షం అః కరతల కరపృష్ఠాభ్యాం నమః ।

హృదయన్యాసము

ఓం ఐం దుం అం కం ఖం గం ఘం ఙం ఆం హృదయాయనమః

ఓం ఐం దుం ఇం చం ఛం జం ఝం ఞం ఈం శిరసేస్వాహా

ఓం ఐం దుం ఉం టం ఠం డం ఢం ణం ఊం శిఖాయై వషట్

ఓం ఐం దుం ఏం తం థం దం ధం నం ఐం కవచాయహుం

ఓం ఐం దుం ఓం పం ఫం బం భం మం ఔం నేత్రత్రయాయ వౌషట్

ఓం ఐం దుం అం యం రం లం వం శం షం సం హం ళం క్షం అః అస్త్రాయఫట్

దిగ్బంధనము

ఓం దుం భూర్భువస్సువరోమితి దిగ్బంధః

ధ్యానము

శ్లో ॥ అజాం పురాణీ మమరాం సనాతనీం
చతుర్భుజాం పుస్తకమక్షధారిణీం ।
వరాభయాభ్యా మతికోటి హస్తాం
నమామి తాం జాడ్యజటావినాశినీం ।

ఇతి ధ్యాత్వా. లమిత్యాతిమానసై రుపచారైస్సంపూజయేత్ ।

మూల మంత్రము

ఆం హ్రీం క్రోం ఓం దుం ఐం జ్ఞానదుర్గే సకల విద్యా ప్రదే క్రోం దుం హ్రీం హుంఫట్ స్వాహా ।

మాలామనుః

ఆం హ్రీం క్రోం ఐం దుం ఐం జ్ఞానదుర్గే గంగాతరంగ కల్లోల వాక్ప్రబుత్వ ప్రదేస్ఫుటమృదు మధుర రసభావభాసుర వాగ్జాలం దేహిదేహి ఐం ఐం దుం సకల విద్యాప్రదే మమ వివిధ తర్క విగాహిత సమస్త శాస్త్ర సాగర గరీయః ప్రతిభాం ప్రాపయ ప్రాపయ ఐం దుం ఐం క్రోం హ్రీం ఆం జ్ఞాన దుర్గాయై హ్రీం హుంఫట్ స్వాహా ।

మంత్ర సిద్ధిక్రమము

శ్లో ॥ యతేచ్ఛలక్షతయం స్యా జ్జపస్త్రి మధురాన్వితైః ।
సావేత్పలాశపుష్పైర్వా దశాంశం హోతాంశకం ।

(తరువాయి 190వ పేజీలో)


శ్రీ భువనేశ్వరీకక్షపుటి యంత్రము

కక్షపుటి యంత్రములనగా బీజములను సంఖ్యలుగ పరివర్తన మొనర్చి సాధకులకు సులభ సాధ్యములై శీఘ్రసిద్ధి ప్రదంబులగుచు, పరవిద్యా భక్షిణ్యాది దుష్టశక్తుల చేత కల్పితకృతకార్యముల కభేద్యమగునటుల నిర్మింపబడినవి. ఎట్టి కఠినతరమైన కార్యమునైనను సులభముగ సాధించుటకు పలయు కక్షపుటి యంత్రములు, వాని సాధనోపాయములు, విధానములు శ్రీ నాగార్జున సిద్ధుడు తన కక్షపుటి తంత్రములో సవిస్తరముగ కామనాభేదముచే రమారమి 2500 యంత్రములను వెల్లడించియున్నారు. అందొక వశ్యకర యంత్రము నుద్ధరించి ప్రచురించడమైనది.

ఈ భువనేశ్వరీ కక్షపుటి యంత్రమును భూర్జపత్రముపై వ్రాసిగాని, రాగిరేకుపై చేయించిగాని, ఈయంత్ర కాగితము నేపటముగా కట్టించిగాని, ఈయంత్రాధిష్ఠానమై యున్న భువనేశ్వరీదేవిని లెస్సగా ధ్యానముచేసి, పత్రం పుష్పం ఫలం తోయం అన్నట్లుభక్తి శ్రద్ధలతో పత్రము పుష్పం, ఫలము, ఉదకము మున్నగు వానిని సమర్పించి నమస్కారము చేసిన యెడల సర్వ జనవశ్యము, రాజశ్యము, కార్యసిద్ధి కలుగును.

ఇంతియగాక, ఈ యంత్రమునకు ప్రాణ ప్రతిష్ఠచేసి, పంచపూజలుచేసిన పిమ్మట మూల మంత్రమును యథాశక్తిగ జపము చేసిన యెడల మనోవాంఛాసిద్ధి, సర్వజన స్వాయత్తీకరణము రాజవశ్యము కలుగును.

మరియు ఈ యంత్రమునకు యథాశాస్త్రీయముగ ప్రాణప్రతిష్ఠ, జీవన్యాస, కళాన్యాసాదులు, షోడశోపచార సపర్యలుగావించి ఓం హ్రీం ఓం అను మూలమంత్రమును యథాశక్తిగా జపము చేసిన యెడల సర్వజన ధన మన హృదాది స్వాయత్తీకరణము, గొప్ప వశీకరణ సామర్థ్యము, రాజశ్యము, కార్యసిద్ధి, సభాపూజ్యత మున్నగునవి కలుగును.



Scanned with OKEN Scanner

శ్రీ భువనేశ్వరీ పంచపూజలు

ఓం లం పృథ్వీతత్వాత్మికాయై గంధతన్మాత్ర ప్రకృత్యా నందాత్మికాయై శ్రీ భువనేశ్వర్యై గంధం సమర్పయామి నమః

ఓం హం ఆకాశతత్వాత్మికాయై శబ్దతన్మాత్ర ప్రకృత్యా నందాత్మి కాయై శ్రీ భువనేశ్వర్యై పుష్పం సమర్పయామి నమః

ఓం యం వాయుతత్వాత్మికాయై స్పర్శతన్మాత్ర ప్రకృత్యా నందాత్మికాయై శ్రీ భువనేశ్వర్యై ధూపమాఘ్రాపయామి నమః

ఓం రం వహ్నితత్వాత్మికాయై తేజసతన్మాత్ర ప్రకృత్యా నందాత్మికాయై శ్రీ భువనేశ్వర్యై దీపం దర్శయామి నమః

ఓం వం అమృతతత్వాత్మికాయై అమృతతన్మాత్ర ప్రకృత్యా నందాత్మికాయై శ్రీ భువనేశ్వర్యై అమృతోపహారనైవేద్యం సమర్పయామి నమః

ఓం సం సర్వతత్వాత్మికాయై సర్వతన్మాత్ర ప్రకృత్యా నందాత్మికాయై శ్రీ భువనేశ్వర్యై తాంబూలాది సర్వోపచార పూజాన్ సమర్పయామి నమః ।

శ్రీ భువనేశ్వరీ మంత్ర విధానము

ఆచమ్య, ప్రాణానాయమ్య, దేశకాలౌ సంకీర్త్య, శ్రీమాన్ అముక గోత్రస్యాముక శర్మ వర్మాది రహం మమా ఉతస్మనః సకుటుంబస్య శ్రీ భువనేశ్వరీ ప్రసన్నతా ప్రాప్తి పూర్వక శ్రీ భువనేశ్వరీ ప్రసాద సిద్ధ్యర్థం శ్రీ భువనేశ్వరీ ప్రసాదే సర్వాపహాప్తి పూర్వక దీర్ఘాయుర్విపుల ధనకళత్రపుత్ర పౌత్రాద్య నవచ్ఛిన్న సంతతివృద్ధి స్థిరలక్ష్మీ కీర్తిలాభ శత్రుపరాజయాది సదభీష్ట ఫల సిద్ధ్యర్థం మమ సర్వజన వశీకరణా కర్షణ సమ్మోహన ద్వారా తేషాం ధనమనోహృదాది స్వాయత్తీ కరణార్థం శ్రీ భువనేశ్వరీ మహామంత్ర జపం కరిష్యే ।

ఋష్యాది న్యాసము

అస్య శ్రీ భువనేశ్వరీ మహామంత్రస్య ।
శక్తిఋషయే నమశ్శిరసి, గాయత్రీఛందసే నమోముఖే,
శ్రీ భువనేశ్వరీ పరదేవతాయై నమోహృదయే
హకార బీజయాయనమో నాభౌ
ఈకారశక్తయే నమోగుహ్యే ।
రేఫాయ కీలకాయనమః పాదయోః

మమ శ్రీ భువనేశ్వరీ ప్రసాదసిద్ధ్యర్థే శ్రీ భువనేశ్వరీ మహా మంత్ర జపే వినియోగః ।

కరన్యాసము

ఓం హ్రాం అంగుష్ఠాంభ్యాం నమః ।
ఓం హ్రీం తర్జనీభ్యాం నమః ।
ఓం హ్రూం మధ్య మాభ్యాం నమః ।
ఓం హ్రైం అనామికాభ్యాం నమః ।
ఓం హ్రౌం కనిష్ఠికాభ్యాం నమః ।
ఓం హ్రః కరతల కరపృష్ఠాభ్యాం నమః ।

హృదయన్యాసము

ఓం హ్రాం హృదయాయనమః
ఓం హ్రీం శిరసే స్వాహా
ఓం హ్రూం శిఖాయై వషట్
ఓం హ్రైం కవచాయహుం
ఓం హ్రౌం నేత్రత్రయాయ వౌషట్
ఓం హ్రః అస్త్రాయఫట్ ।

దిగ్బంధనము

ఓం భూర్భువస్సువరోమితి లోకత్రయేణ దిగ్బంధః ।

ధ్యానము

శ్లో । ఉద్య దినద్యుతి మిందు కిరీటాం
తుంగకుచాం నయనత్రయయుక్తాం,
స్మేరముఖీం వరదాంకుశపాశా
భీతికరాం ప్రభజే భువనేశీం ।
తతః పంచపూజాం సమాచరేత్ ।

మూల మంత్రము

ఓం హ్రీం ఓం

వేతాళ మంత్రము

ఓం హ్రీం భువనేశ్వర్యైస్వాహా

వేతాళ మంత్రము

ఓం హ్రీం శ్రీం క్లీం భువనేశ్వర్యై స్వాహా

మంత్ర సిద్ధి క్రమము

ప్రతి నిత్యము త్రికాలములందును భువనేశ్వరీ యంత్రమును యథాశాస్త్రీయముగా పూజించుచు, మూల మంత్రమును పండ్రెండు లక్షలు జపమును చేయవలయును. పిమ్మట జపదశాంశము నెయ్యి, పంచదార, తేనెలను, అశ్వత్థోదుంబర ప్లక్షన్యగ్రోధ సమిధలను, తిలలను, అష్టద్రవ్యములతోడను హోమము చేయవలయును. తద్దశాంశము గోక్షీరముతో తర్పణమును, తద్దశాంశము మార్జన భూత తృప్తులను పురశ్చరణ నియమములను గమనించుచు చేసిన యెడల మంత్రసిద్ధి యగును. మంత్రసిద్ధియైన పిమ్మట కామ్య ప్రయోగములను సాధింపవలయును.

ఈ భువనేశ్వరీ మంత్ర సిద్ధిని బడసిన మానవుడు సమస్తములైన దేవతల చేతను, మానవాదుల చేతను గౌరవింపబడువాడును పూజింపబడువాడును, ఐశ్వర్యవంతుడును యగును.

మంత్ర ప్రయోజన క్రమము

ఈ యంత్రమును భూర్జపత్రముపైవ్రాసి అష్టగంధములను లేపనముచేసి యథావిధిగా ప్రాణస్థాపన, కళాన్యాస, జీవ న్యాసాదులు జేసి, యంత్రవీర్యసిద్ధి కొఱకు మూలమంత్రమును 10000లు జపముచేసి, ఆ జపమును యంత్రమునకు ధారపోసి సంపాతాజ్య హోమమునుచేసి, ఆ యంత్రమును యెడమ భుజమునకు ధరింపజేసిన యెడల సర్వజనవశ్యము యశస్సు పూజ్యత గలుగును.

ఈ యంత్రమునే ఐదు రాగిరేకులపై వ్రాసి వానిని యథాశాస్త్రముగా పూజచేసి, మంత్రమును యంత్రబల వీర్య సిద్ధికై ఏడు దినములందు ప్రతి నిత్యము 1000 చొ॥న జపమును జపమును యంత్రములకు ధారదత్తముచేసి పిమ్మట తాంత్రిక హోమ విధానము ననుసరించి సంపాతాజ్య హోమముచేసి ఆయంత్రములలో నాలుగు యంత్రములను గ్రామముయొక్క బాహ్యభాగమున నలుదిశలయందు యథాశాస్త్రీయముగ స్థాపనజేసి, ఐదవయంత్రమును ధరించిన ఎడల ఆ గ్రామమందలి ప్రజలందఱును వశీభూతులగుదురు.

మిగతా ప్రయోగములను సిద్ధ నాగార్జున కక్షపుటతంత్ర, తంత్ర సారాది గ్రంథములనుండి తెలుసుకొనవలయును.

Scanned with OKEN Scanner

శ్రీ ఇంద్రాక్షీ యంత్రము

ఈ ఇంద్రాక్షీ యంత్రము ధనాకర్షణము చేయుటలోను, శత్రుసంహారము చేయుటలోను జ్వరాది బాధలను, దృష్టిదోషాది పీడలను సర్వారిష్టములను తొలగించుటలోను అగ్రగణ్యమైనది. ఈ యంత్రమును రాగిరేకుపై వేయించిగాని, ఈ యంత్ర కాగితమునే పటముగా కట్టించిగాని ఈ యంత్రాధిష్ఠాత్రియైన ఇంద్రాక్షీదేవికి "పత్రం పుష్పం ఫలం తోయం" అను శాస్త్రానుసారము పత్రము, పుష్పము, ఫలము, ఉదకము, పసుపు, కుంకుమ మున్నగు వానిని భక్తి శ్రద్ధలతో ప్రతి నిత్యము ఉదయాస్తమయములందు సమర్పించి, నమస్కారము చేయుచు, ధ్యానము చేయుచున్న యెడల శత్రునాశనము గలుగును. రాజభయ చోరభయములు జ్వరాద్యుపద్రవములు, అభిచారిక జ్వరములు నశించును.

మరియు నీ యంత్రమునకు ప్రతినిత్యము యధావిధిగ పంచపూజలు చేయుచు మూలమంత్రమును జపము చేయుచున్న యెడల వ్యవహారాదులలో విజయము, శత్రుస్తంభనము, శత్రు కృత కార్యములకు విఘ్నములు అభిచార జన్యదోష నివృత్తి గలుగును.

ఇంతియుగాక నీ యంత్రమునకు యధావిధిగ ప్రాణప్రతిష్ఠ, జీవన్యాస కళాన్యాసాదులు జేయుచు ఆవరణా ర్చనముజేసి, పిమ్మట "ఓం హ్రీం శ్రీం క్లీం ఇంద్రాక్షీ రుద్రాణీ జృంభిణీ స్తంభినీ మోహినీ సర్వారిష్ట నివారిణీ, శత్రుగణ సంహారిణీ ఓం అం క్రోం హ్రీం పద్మోహిన్యై నమఃస్వాహా" అను మూలమంత్రముతో షోడశోపచార పూజలుచేసి, మూల మంత్రమును జపము చేయుచున్న యెడల రాజభయ, శత్రుభయ, గ్రహభయ జ్వరభయాదు లుండవు. మరియు సర్వజన మోహనము, సంకల్పవృద్ధి, ఐశ్వర్యము మున్నగునవి గలుగును. ఈ యంత్రము గ్రామ దేవాలయములో వేయుట కుపకరించును. ఇది శత్రుసంహారమునకు అభిచార జన్యదోషము నివృత్తికి గొప్పగా ఉపకరించును.



Scanned with OKEN Scanner

శ్రీ ఇంద్రాక్షీ పంచ పూజలు

ఓం లం పృథివీ తత్త్వాత్మికాయై గంధతన్మాత్ర ప్రకృత్యా నందాత్మికాయై శ్రీ ఇంద్రాక్షీ పరాదేవ్యై గంధం సమర్పయామి నమః

ఓం హం ఆకాశతత్త్వాత్మికాయై శబ్దతన్మాత్ర ప్రకృత్యా నందాత్మికాయై శ్రీ ఇంద్రాక్షీ పరాదేవ్యై పుష్పం సమర్పయామి నమః

ఓం యం వాయుతత్త్వాత్మికాయై స్పర్శతన్మాత్ర ప్రకృత్యా నందాత్మికాయై శ్రీ ఇంద్రాక్షీ పరాదేవ్యై ధూప మాఘ్రాపయామి నమః

ఓం రం వహ్నితత్త్వాత్మికాయై తేజసతన్మాత్ర ప్రకృత్యా నందాత్మికాయై శ్రీ ఇంద్రాక్షీ పరాదేవ్యై దీపం దర్శయామి నమః

ఓం వం అమృతతత్త్వాత్మికాయై అమృత తన్మాత్ర ప్రకృత్యానందాత్మికాయై శ్రీ ఇంద్రాక్షీ పరాదేవ్యై అమృతోపహార నైవేద్యం సమర్పయామి నమః

ఓం సం సర్వతత్త్వాత్మికాయై సర్వతన్మాత్ర ప్రకృత్యా నందాత్మికాయై శ్రీ ఇంద్రాక్షీ పరాదేవ్యై తాంబూలాది సర్వోపచార పూజాం సమర్పయామి నమః ।

శ్రీ ఇంద్రాక్షీ మంత్ర జప విధానము

ఆచమ్య, ప్రాణానాయమ్య, దేశకాలౌ సంకీర్త్య, శ్రీ మానాముక గోత్రః అముక నామధేయోఽహం మమాఽత్మనః శ్రీమదింద్రాక్షీ పరాదేవతా ప్రసన్నతా ప్రాప్తి పూర్వక శ్రీమదింద్రాక్షీ ప్రసాద సిద్ధ్యర్థం, సర్వారిష్ట నివారణార్థం చింతిత మనోరథ సిద్ధ్యర్థం శ్రీ మదింద్రాక్షీ మహా మంత్ర జపం కరిష్యే

ఋష్యాదిన్యాసము

అస్య శ్రీ ఇంద్రాక్షీ మహామంత్రస్య ।
బ్రహ్మ ఋషయే నమశ్శిరసి
జగతీ ఛందసే నమో ముఖే
శ్రీ మదింద్రాక్షీ పరమేశ్వరీ పరదేవతాయై నమోహృది
శ్రీం బీజాయనమో నాభౌ
హ్రీం శక్తయే నమో గుహ్యే
క్లీం కీలకాయనమః పాదయోః
శ్రీ మదింద్రాక్షీ పరమేశ్వరీ ప్రసాద సిద్ధ్యర్థే జపేవినియోగాయ నమ సర్వాంగే.

కరన్యాసము

ఓం హ్రీం శ్రీం క్లీం అంగుష్ఠాభ్యాం నమః
ఇంద్రాక్షీ రుద్రాణీ తర్జనీభ్యాం నమః
జృంభిణీ స్తంభిని మోహినీ మధ్యమాభ్యాంనమః
సర్వారిష్ట నివారిణీ శత్రుసంహారిణీ అనామికాభ్యాం నమః
ఓం ఐం శ్రీం హ్రాం కనిష్ఠ కాభ్యాం నమః
సమ్మోహిన్యై నమస్స్వాహా కరతల కరపృష్ఠాభ్యాం నమః

హృదయన్యాసము

ఓం హ్రీం శ్రీం క్లీం హృదయాయ నమః
ఇంద్రాక్షీ రుద్రాణీ శిరసేస్వాహా
జృంభిణీ స్తంభినీ మోహినీ శిఖాయై వషట్
సర్వారిష్ట నివారిణీ శత్రుసంహారిణీ కవచాయహుం
ఓం ఐం శ్రీం హ్రీం నేత్రత్రయాయ వౌషట్
సమ్మోహిన్యై నమస్స్వాహా అస్త్రాయఫట్

దిగ్బంధనము

ఓం భూర్భువస్సువరోమితి లోకత్రయేణ దిగ్బంధ

ధ్యానము

శ్లో ॥ ఇంద్రాక్షీం ద్విభుజాందేవీం పీతవస్త్ర సమన్వితాం ।
వామహస్తే వజ్రధరాం దక్షిణేన వరప్రదాం ॥

మూలమంత్రము

ఓం హ్రీం శ్రీం క్లీం ఇంద్రాక్షీ రుద్రాణీ జృంభిణీ స్తంభిని మోహిని సర్వారిష్ట నివారిణీ సర్వశత్రు సంహారిణీ ఓం ఐం శ్రీం హ్రీం నమోమహిన్యై నమ స్స్వాహా ।

మంత్రసిద్ధి క్రమము

ప్రతినిత్యము ఉదయాస్తమయములందు ఈ ఇంద్రాక్షీ యంత్రమును యథావిధిగా పూజచేయుచు మూలమంత్రమునులక్ష పర్యాయములుజపమును, జపదశాంశము హోమమును, తద్దశాంశము తర్పణమును, తద్దశాంశము మార్జనమును, తద్దశాంశము భూతతృప్తియు పురశ్చరణ నిబంధనల ననుసరించి జేసిన యెడల మంత్రసిద్ధి యగును. మంత్రసిద్ధియైన పిమ్మట కామ్యకర్మలను సాధించవలయును.

మంత్రప్రయోజన క్రమము

ఈ మంత్రముతో భస్మమును అభిమంత్రించి జ్వరాద్యుపద్రవములుగలవారి శరీరమునకు పూసిన యెడల వివిధములగు జ్వరములు, అభిచార జ్వరములు దృష్టిదోషాదులు తొలగిపోవును.

ఈ మంత్రముతో ఉదకమును అభిమంత్రించి త్రాగించిన యెడల సర్వారిష్టములు నివారణమగును. భూతప్రేత పిశాచాది గ్రహబాధలు తొలగును.

ఇంద్రాక్షీస్తోత్రము

ఇంద్ర ఉవాచ ॥

శ్లో । ఇంద్రాక్షీనామ సాదేవీ దైవతైస్సముదాహృతా ।
గౌరీశాకంభరీదేవీ దుర్గానామ్నీతివిశ్రుతా ।
కాత్యాయనీ మహాదేవీ చంద్రఘంటామహాతపా ।
గాయత్రీ సావిత్రీ బ్రహ్మాణీ బ్రహ్మవాదినీ ।
నారాయణీ భద్రకాళీ రుద్రాణీ కృష్ణపింగళా ।
అగ్ని జ్వాలా రౌద్రముఖీ కాళరాత్రి స్తపస్వినీ ।
మేఘశ్యామా సహస్రాక్షీ విష్ణుమాయాజలోదరీ ।
మహోదరీ ముక్తకేశీ ఘోరరూపా మహాబలా ।
అమృతా భద్రదానందా రోగహంత్రీ శివప్రియా ।
శివదూతీ కరాళీచ ప్రత్యక్ష పరమేశ్వరీ ।
మహిషాసుర హంత్రీచ చాముండాసప్త మాతరః ।
ఇంద్రాణీ చంద్ర రూపాచ రుద్రశక్తిః పరాయణా ।
శివాచ శివరూపాచ శివభక్తి పరాయణా ।
సదా సమ్మోహినీదేవీ సుందరీ భువనేశ్వరీ ।
ఆర్యాదాక్షాయణీ చైవ గిరిజామేనకాత్మజా ।
వారాహీ నారసింహీచ భీమా భైరవనాదినీ ।
శ్రుతిస్స్మృతిర్ధృతిర్మేధా విద్యాలక్ష్మీ స్సరస్వతీ ।
భవానీ పార్వతీదుర్గా హైమవత్యంబికాశివా ।
శివా భవానీ రుద్రాణీ శంకరార్ధశరీరిణీ ।
మృత్యుంజయా మహామాయా సర్వరోగప్రణాశినీ ।
ఐరావతగజారూఢాభూషితా కంకణ ప్రభా ।
ఏతైర్నామపదైర్దివ్యైస్స్తుతా శక్రేణ ధీమతా ।

ఈ స్తోత్రమును 100 పర్యాయములు జపము చేసిన యెడల సమస్త వ్యాధులు తొలగును. 1000 పర్యాయములు జపము చేసిన యెడల సమస్త కోరికలు సిద్ధించును.

Scanned with OKEN Scanner

శ్రీ ప్రత్యంగిరా యంత్రము


ఈ ప్రత్యంగిరా దేవత శత్రుసంహారమును శత్రు విజయమును కలుగజేయుటలో మిక్కిలి శ్రేష్ఠమైనది. ఈ ప్రత్యంగిరాదేవి తామసవిద్యలలోని దగుటచే బహు జాగరూకతతో భక్తిశ్రద్ధలతో ఉపాసించవలయును. ఈ ప్రత్యంగిరా దేవిని ఉపాసించిన యెట్టిగురుతర కార్యము నైనను బహు సులభముగా సాధించవచ్చును.

ఈ యంత్రమును రాగి రేకుపై వేయించి గాని, ఈ యంత్రకాగితమునే పటముగా కట్టించిగాని, ఈ యంత్రాధిష్ఠానమై యున్న ప్రత్యంగిరాదేవిని ప్రతినిత్యము ప్రాతఃకాలమునందు ధ్యానముచేసి పత్రం పుష్పం ఫలం తోయం. అను రీతిని పత్రము, పుష్పము, ఫలము, ఉదకము, కుంకుమ సమర్పించి నమస్కరించుచున్న యెడల శత్రువిజయము శత్రు నాశనము గలుగుచుండును.

మరియు నీ యంత్రమునకు ప్రతినిత్యము యథావిధిగా పంచపూజలు చేయుచున్న యెడల ప్రబల శత్రువిజయము, శత్రువులు భయకంపితులగు చుండుట. వ్యవహారాదులలో విజయం, సర్వత్ర సౌఖ్యవిజయోత్సాహములు కలుగుచుండును.

ఇంతియుగాక నీయంత్రమునకు యథాశాస్త్రముగా ప్రాణప్రతిష్ఠ – జీవన్యాస – కళాన్యాసాదులు చక్కగాజేసి, ఓం హ్రీం యాం కల్పయంతి నోరయః క్రూరాం కృత్యాం వధూమివ హ్రాం బ్రహ్మణాం అపనిర్ణుద్మః ప్రత్యక్కర్తార మృచ్ఛతు హ్రీం ఓం అనుమూల మంత్రముతో షోడశోపచార సపర్యలు గావించుచు. మూలమంత్రమును యథాశక్తిగా జపము చేయుచున్న యెడల శత్రుపరాభవము, శత్రువినాశము, సాధకుని చూచినంతనే శత్రువులు భయకంపితులగుచుండుట భూత ప్రేత పిశాచ బ్రహ్మరాక్షస యక్ష యమదూత శాకినీ ఢాకినీ కామినీ మోహిన్యాది వివిధ గ్రహజన్యములగుఉపద్రవములు శమించుట, అభిచార దోషములు నివృత్తములగుట మున్నగునవి గలుగును.

సూచన : ఈ మంత్ర జపాంతమున హరి స్మరణము అవశ్యముగ చేయుచుండవలయును.



Scanned with OKEN Scanner

శ్రీ ప్రత్యంగిరా పంచపూజలు

ఓం లం పృథివీ తత్వాత్మికాయై గంధతన్మాత్ర ప్రకృత్యా నందాత్మికాయై శ్రీ ప్రత్యంగిరా పరాదేవతాయై గంధం సమర్పయామి నమః

ఓం హం ఆకాశ తత్వాత్మికాయై శబ్దతన్మాత్ర ప్రకృత్యా నందాత్మికాయై శ్రీ ప్రత్యంగిరా పరాదేవతాయై పుష్పం సమర్పయామినమః

ఓం యం వాయు తత్వాత్మికాయై స్పర్శతన్మాత్ర ప్రకృత్యా నందాత్మికాయై శ్రీ ప్రత్యంగిరా పరాదేవతాయై ధూపం సమర్పయామి నమః

ఓం రం వహ్ని తత్వాత్మికాయై తైజసతన్మాత్ర ప్రకృత్యా నందాత్మికాయై శ్రీ ప్రత్యంగిరాపరాదేవతాయై దీపం దర్శయామి నమః

ఓం వం అమృత త్వాత్మికాయై అమృతతన్మాత్ర ప్రకృత్యానందాత్మకాయై శ్రీ ప్రత్యంగిరా పరాదేవతాయై అమృతోపహార నైవేద్యం సమర్పయామి నమః

ఓం సం సర్వతత్వాత్మికాయై సర్వతన్మాత్ర ప్రకృత్యా నందాత్మికాయై శ్రీ ప్రత్యంగిరా పరాదేవతాయై సర్వోపచార పూజాం సమర్పయామి నమః

శ్రీ ప్రత్యంగిరా మంత్ర విధానము

ఆచమ్య ప్రాణానాయమ్య, దేశకాలౌ సంకీర్త్య, శ్రీమాన్ అముకగోత్రః అముక నామధేయోహం-మమాఽత్మనః సకుటుం బస్య శ్రీ ప్రత్యంగిరా పరాదేవతా ప్రసాదేన మమ శత్రూణాం దూషకానాం కుమతీనాం కుతార్కికానాం ప్రతివాదీనాం సర్వేషాం కోపనాశనద్వారా మమవశీకరణసిద్ధ్యర్థం లోకేవా సభాయాం రాజద్వారే వ్యవహారేశత్రుసంఘేచ సర్వత్రమమ యశోవిజయ ప్రాప్త్యర్థం శ్రీ ప్రత్యంగిరా మహామంత్ర జపమహం కరిష్యే ।

ఋష్యాదిన్యాసము

అస్య శ్రీ ప్రత్యంగిరా మహామంత్రస్య,
బ్రహ్మఋషయే నమశిర్శసి ।
అనుష్టుప్ఛందసే నమోముఖే ।
శ్రీ దేవి ప్రత్యంగిరా దేవతాయై నమో హృది ।
ఓం బీజాయ నమో నాభౌ ।
హ్రీం శక్తయే నమోగుహ్యే ।
వైరివిగ్రహాయై కీలకాయనమః పాదయోః ।
మమ శ్రీ ప్రత్యంగిరా దేవీ ప్రసాదసిద్ధ్యర్థే జపే వినియోగాయ నమస్సర్వాంగే ।

కరన్యాసము

ఓం హ్రీం యాం కల్పయంతి నోరయః అంగుష్ఠాభ్యాం నమః । క్రూరాం కృత్యాం తర్జనీభ్యాంనమః । వధూమివ మధ్యమాభ్యాంనమః । హ్రాం బ్రహ్మణా అనామికాభ్యాం నమః । అపనిర్ణుద్మః కనిష్ఠి కాభ్యాంనమః । ప్రత్యక్కర్తార మృచ్ఛతు హ్రీం ఓం కరతల కరపృష్ఠాభ్యాం నమః ।

హృదయన్యాసము

ఓం హ్రీం యాం కల్పయన్తినోరయః హృదయాయనమః క్రూరాంకృత్యాం శిరసేస్వాహా । వధూమివ శిఖాయై వషట్ హ్రాం బ్రహ్మణా కవచాయహుం । అపనిర్ణుద్మః నేత్రత్రయాయ వౌషట్ ప్రత్యక్కర్తార మృచ్ఛతు హ్రీం ఓం అస్త్రాయఫట్.

దిగ్బంధనము

ఓం భూర్భువస్సువరోమితి దిగ్బంధః

ధ్యానము

శ్లో ॥ సింహారూఢాతి కృష్ణా త్రిభువన భయకృద్రూప ముగ్రంవహంతీ ।
జ్వాలావక్త్రానసానా నవవసనయుగం నీలమణ్యాభకాంతిః
శూలం ఖడ్గం వహంతీ నిజకరయుగళే భక్తరక్షైక దక్షా సేయం ప్రత్యంగిరా సంక్షపయతురిపుభి ర్నిర్మితంచాభిచారం ।
ఇతిధ్యాత్వా, మానసోపచారై స్సంపూజయేత్ ।

మూలమంత్రము

ఓం హ్రీం యాం కల్పయ న్తినోరయః క్రూరాంకృత్యాం వధూమివ హ్రాం బ్రహ్మణా అపనిర్ణుద్మః ప్రత్యక్కర్తార మృచ్ఛతు హ్రీం ఓం.

మంత్రసిద్ధి క్రమము

శ్లో ॥ అయుతం ప్రజపేన్మంత్రం సహస్రం తిలరాజికాః ।
హుత్వాసిద్ధమనుం మంత్రీ ప్రయోగేషు శతంజపేత్ ।

తా. ప్రతినిత్యము యథాశాస్త్రముగ ప్రత్యంగిరా యంత్రమును పూజించుచు, మూలమంత్రము పదివేల పర్యాయములు జపమును, తిలలు, నల్లని ఆవాలుకలిపి వెయ్యి పర్యాయములు హోమమును, పిమ్మట యథాశాస్త్రముగ తర్పణ మార్జన భూతతృప్తులును జేసినయెడల శ్రీ ప్రత్యంగిరా మంత్రము సిద్ధించును. ఈ ప్రకారముగ మంత్రసిద్ధిని జేసికొన్న పిమ్మట ప్రయోగములందు నూరు పర్యాయములు జపము చేయు చుండవలయును.

మంత్రప్రయోజన క్రమము

శ్లో ॥ గ్రహభూతాదికా న్నష్టం సించేన్మంత్రం జపంజలైః
వినాశయే త్పరకృతం యంత్ర మంత్రాది కర్మణాం

తా. ఈ ప్రత్యంగిరా మూలమంత్రముతో జలమును అభిమంత్రించి, ఆ జలమును గ్రహ భూత పిశాచ బ్రహ్మరాక్షసాదులు ఆవేశించియున్న వారికి స్నానము చేయించియెడల నా గ్రహ భూత పిశాచ బ్రహ్మరాక్షసాదులు వెంటనే తొలగిపోవును. మరియు మూలమంత్రముతో జలము నభిమంత్రించి। మంత్ర యంత్రాది కర్మలచే పరకృతములగు అభిచార దోషములుగల వారికి ఇచ్చినయెడల నా దోషములు వెంటనే తొలగును.

ఇతర ప్రయోగవిధులను గురుముఖమున తెలిసికొని జాగరూకతతో సాధించుకొనవలయును.

ప్రత్యంగిరా మాలామంత్రము

ఓం హ్రీం నమః కృష్ణవాససే, శతసహస్రహింసిని, సహస్రవదనే, మహాబలే,అపరాజితే, ప్రత్యంగిరె, పరసైన్య పరకర్మ విధ్వంసిని, పరమంత్రోత్సాదిని, సర్వభూతదమని, సర్వ దేవాన్ బంధబంధ, సర్వవిద్యాశ్ఛింధిభింధి, క్షోభయక్షోభయ మంత్రయం త్రాన్ స్ఫోటయ, స్ఫోటయ, సర్వశృంఖలా స్త్రోటయ త్రోటయ, జ్వలజ్వాలాజిహ్వే, కరాళవదనే, ప్రత్యంగిరే హ్రీం నమః

పదివేల జపము చేసిన యెడల మంత్రసిద్ధియగును.

శత్రునాశకర మంత్రము

ఓం అం కం చం టం తం పం హం లోం హ్రీం హాం ఫట్ స్వాహా ॥

దీని ప్రయోగవిధానము మంత్రము హోరదరియందు జూడనగును.

Scanned with OKEN Scanner


శ్రీ రాజశ్యామలా యంత్రము

ఈ రాజశ్యామలా దేవియొక్క మంత్రయంత్రములను సాధించి ఎక్కిందరు మహర్షులు పాండిత్యమును, జ్ఞానమును, యశస్సును గొప్ప సామర్థ్యమును పొందియున్నారు. ఈ రాజశ్యామలా మంత్రయంత్రముల యొక్క ప్రభావము అద్భుతము. ఈ యంత్రమును రాగి రేకుపై వ్రాయించిగాని, ఈ యంత్ర కాగితమునే పటముగా కట్టించినగాని నీ యంత్రాధి ష్ఠాత్రియై యున్న రాజశ్యామలా దేవిని లెస్సగా ధ్యానము జేసి, ప్రతినిత్యము ప్రాత స్సాయంసమయములందు 'పత్రం పుష్పం ఫలం తోయం' అను న్యాయానుసారముగ పత్రము, పుష్పము, ఫలము, ఉదకము కుంకుమ మున్నగువానిని సమర్పించి నమస్కరించిన యెడల వశీకరణ, సామర్థ్యము - భోగభాగ్యములు, విజయము, ఐశ్వర్యము మున్నగునవి గలుగును.

ఇంతియగాక, నీ యంత్రమునకు యథాశాస్త్రీయముగ ప్రాణప్రతిష్ఠ, పంచపూజలు జేసి, మూలమంత్రమును యథాశక్తిని జపము చేసిన యెడల సర్వత్ర లాభము, ఆరోగ్య శత్రుజయములు, సంఘగౌరవము, ధనధాన్యభోగభాగ్యైశ్వర్య ప్రాప్తి మున్నగునవి గలుగును.

మరియు నీ యంత్రమునకు యథావిధిగ ప్రాణప్రతిష్ఠ - జీవన్యాస - కళా న్యాసాదులు నిత్య పూజా జపములు చేసి 'ఓం హ్రీం క్లీం మాతంగ్యై ఫట్ స్వాహా' అను మంత్రముతో షోడశోపచార సపర్యలు జేసి, పిమ్మట మూలమంత్రమును జపము చేసిన యెడల రాజ్యప్రాప్తి వశ్యశక్తి, రాజవశ్యాదులు, అష్టైశ్వర్యములు, సంఘగౌరవము, సంఘవశీకరణాకర్షణాదిశక్తి సామర్థ్యములు, ఐశ్వర్య సంతోషములు మున్నగునవి గలుగును.

ఈ రాజశ్యామలా మంత్రయంత్రప్రభావముచే ఎట్టి కఠినతర కార్యమునైనను సులభముగా సాధింపవచ్చును. వశ్యసామర్థ్యమును రాజ్య ప్రాప్తిని, ఐశ్వర్యమును ప్రసాదించుటలో నీ యంత్రము అత్యుత్తమమైనది.



శ్రీ రాజశ్యామలా పంచ పూజలు

ఓం లం పృథివీతత్వాత్మికాయై గంధతన్మాత్ర ప్రకృత్యానందాత్మికాయై శ్రీ రాజశ్యామలాంబాయై గంధం సమర్పయామి నమః

ఓం హం ఆకాశతత్వాత్మికాయై శబ్దతన్మాత్ర ప్రకృత్యానందాత్మికాయై శ్రీ రాజశ్యామలాంబాయై పుష్పం సమర్పయామి నమః

ఓం యం వాయుతత్వాత్మికాయై స్పర్శతన్మాత్ర ప్రకృత్యానందాత్మికాయై శ్రీ రాజశ్యామలాంబాయై ధూప మాఘ్రాపయామినమః

ఓం రం వహ్ని తత్వాత్మికాయై తైజసతన్మాత్ర ప్రకృత్యానందాత్మికాయై శ్రీ రాజశ్యామలాంబాయై దీపం దర్శయామినమః

ఓం వం అమృతతత్వాత్మికాయై అమృత తన్మాత్ర ప్రకృత్యానందాత్మికాయై శ్రీ రాజశ్యామలాంబాయై అమృతోపహార నైవేద్యం సమర్పయామి నమః

ఓం సం సర్వతత్వాత్మికాయై సర్వతన్మాత్ర ప్రకృత్యానందాత్మికాయై శ్రీ రాజశ్యామలాంబాయై తాంబూలాది సర్వోపచార పూజాం సమర్పయామి నమః ।

రాజశ్యామలా మంత్ర విధానము

ఆచమ్య, ప్రాణానాయమ్య, దేశకాలౌ సంకీర్త్య, శ్రీమానాముక గోత్రఃఆముక నామధేయో ధర్మపత్నీ సమేతోఽహం మమఆత్మనః సకుటుంబస్య శ్రీ రాజశ్యామలాంబా ప్రసన్నతా ప్రాప్తి పూర్వక శ్రీ రాజశ్యామలాంబా ప్రసాద సిద్ధ్యర్థం, మమ శ్రీ రాజశ్యామలాంబా ప్రసాదేన సర్వాపన్నివృత్తి పూర్వక దీర్ఘాయుర్విపుల ధన పుత్రపౌత్రాద్యనవచ్ఛిన్న సంతతివృద్ధి స్థిరలక్ష్మీకీర్తిలాభ శత్రుపరాజయాది సదభీష్ట ఫల సిద్ధ్యర్థం శ్రీ రాజశ్యామలా మంత్ర జపం కరిష్యేః

ఋష్యాదిన్యాసము

అస్య శ్రీ రాజశ్యామలాంబా మహామంత్రస్య ।
దక్షిణామూర్తిఋషయేనమశ్శిరసి,
గాయత్రీ ఛందసే నమోముఖే
శ్రీ రాజశ్యామలాంబాదేవతాయై నమోహృది ।
ఐం బీజాయ నమో నాభౌ ।
సౌః శక్తయే నమోగుహ్యే ।
క్లీం కీలకాయనమః పాదయోః ।
మమ అభీష్టసిద్ధయే వినియోగాయ నమః ఇతి కరసంపుటే

కరన్యాసము

ఐం హ్రీం శ్రీం ఐం క్లీం సౌః ఐం సర్వజన మనోహరీ అంగుష్ఠాభ్యాం నమః । ఐం హ్రీం శ్రీం ఐం క్లీం సౌః ఐం సర్వముఖరంజనీ తర్జనీభ్యాం నమః । ఐం హ్రీం శ్రీం ఐం క్లీం సౌః ఐం క్లీం హ్రీం శ్రీం సర్వరాజవశంకరి మధ్య మాభ్యాంనమః ఐం హ్రీ శ్రీం ఐం క్లీం సౌః ఐం సర్వ స్త్రీ పురుషవశంకరీ అనామికాభ్యాం నమః । ఐం హ్రీం శ్రీం ఐం క్లీం సౌః ఐం సర్వదుష్ట మృగవశంకరీ కనిష్ఠికాభ్యాంకునమః ఐం హ్రీం శ్రీం ఐం క్లీం సౌః ఐం సర్వసత్వవశంకరీ సర్వలోక వశంకరీ అముకంమే వశమానయ స్వాహా కరతల కరపృష్ఠాభ్యాంనమః ।

హృదయన్యాసము

ఐం హ్రీం శ్రీం ఐం క్లీం సౌః ఐం సర్వజనమనోహరి హృదయాయనమః। ఐం హ్రీం శ్రీ ఐం క్లీం సౌః ఐం సర్వముఖరంజని శిరసే స్వాహా । ఐం హ్రీం శ్రీం ఐం క్లీం సౌః ఐం క్లీం హ్రీం శ్రీం సర్వరాజవశంకరి శిఖాయై వషట్। ఐం హ్రీం శ్రీ ఐం క్లీం సౌః ఐం సర్వస్త్రీపురుష వశంకరి కవచాయహుం । ఐం హ్రీం శ్రీం ఐంక్లీం సౌః ఐం సర్వ దుష్ట మృగవశంకరీ నేత్రత్రయాయవౌషట్। ఐం హ్రీం శ్రీం ఐం క్లీం సౌః ఐం సర్వసత్వవశంకరీ సర్వలోక వశంకరి అముకంమే వశమానయ స్వాహా అస్త్రాయఫట్ ।

దిగ్బంధనము

ఓం భూర్భువస్సువరోమితి లోకత్రయేణ దిగ్బంధః

ధ్యానము

శ్లో ॥ మాతంగీం భూషితాంగీ మధుమదముదితాం
నీపమాలాఢ్య వేణీం
సధ్యక్షాం శోణచేలాం మృగమదతిలకా
మిందురేఖావతంసాం ।
కర్ణోద్యచ్ఛంఖపత్రాం పిత మధురదృశా
సాధకస్వేష్టదాత్రీం
ధ్యాయే ద్దేవీం శుకాభ్యాం శుకమఖిలకళా
రూపమస్యాశ్చ పార్శ్వే ।
ఇమిత్యాది పంచపూజాం కుర్యాత్

మూలమంత్రము

ఐం హ్రీం శ్రీం ఐం క్లీం సౌః ఐం సర్వజన మనోహరి సర్వముఖరంజని క్లీం హ్రీం శ్రీం సర్వరాజవశంకరి సర్వస్త్రీ పురుష వశంకరి సర్వదుష్ట మృగవశంకరి సర్వసత్వవశంకరి సర్వలోకవశంకరి అముకంమే వశమానయస్వాహా ।

మంత్రసిద్ధిక్రమము

ఈ రాజశ్యామలా యంత్రమును ప్రతినిత్యము త్రికాలములయందును యథాశాస్త్రీయముగ పూజించుచు ఒక లక్షపర్యాయములు మూలమంత్రజపము చేయవలయును. పిమ్మట ఘృత మధుశర్క అనెడు త్రిమధువుల చేతను జప దశాంశము హోమమును తద్దశాంశము గోక్షీరముతో తర్పణమును, మార్జన స్నాతతృప్త్యాదికములను యథాశాస్త్రీయముగ చేసినచో మంత్రసిద్ధియగును. ఈ రాజశ్యామల మంత్రయంత్రములను సిద్ధిని పొందిన సాధకుడు గొప్పవశీకరణ సామర్థ్యమును, ఐశ్వర్యమును రాజ్య ప్రాప్తిని పొందువాడగును.

మంత్రప్రయోగ క్రమము

మంత్రసిద్ధిని పొందినపిమ్మట సాధకుడు త్రిమధువుల తోడను, కర వీర పుష్పములతోను హోమము చేసిన యెడల బ్రాహ్మణ వశ్యమగును. విద్మములతో హోమము చేసిన యెడల రాజవశ్యమగును. తెల్లకలువ పువ్వులతో గాని, మోదుగ పువ్వులతో గాని హోమము చేసిన యెడల రాజస్త్రీ వశ్యమగును.

ప్రతినిత్యము ప్రాతఃకాలమున 128 పర్యాయములు జపముతో నభిమంత్రించి, నాతీర్థము సేవించిన యెడల సమస్త సౌభాగ్యములు, ఐశ్వర్యములు గలుగును.

అగురుచెక్క, పచ్చకర్పూరము, కుంకుమపువ్వు వీని గంధముగాచేసి, యాతిలకమును మూలమంత్రముతో అభి మంత్రించి నొసటను ధరించిన యెడల సర్వజనవశ్యమగును.

సాధకుడు కంఠములోతు నీళ్ళలోయుండి ఆ యుదకమందుగల సూర్యప్రతిబింబమును తిలకించుచు దినము ఒక్కింటికి 1008 పర్యాయములు చొప్పున యేడు దినములు వరుసగ జపము చేసిన యెడల అభీష్టమైన రాజవశ్యమును, సర్వజనవశ్యమును పొందువాడగును.

Scanned with OKEN Scanner

ఓం హ్రీం శ్రీం యంవాయు తత్వాత్మికాయై స్పర్శతన్మాత్రప్రకృత్యా నందాత్మికాయై శ్రీ కామాక్షీ పరదేవ్యై ధూపమాఘ్రాపయామి నమః।

ఓం హ్రీం శ్రీం రం వహ్నితత్వాత్మికాయై తేజసతన్మాత్ర ప్రకృత్యానందాత్మికాయై శ్రీ కామాక్షీ పరదేవ్యై దీపం దర్శయామినమః

ఓం హ్రీం శ్రీం వం అమృత తత్వాత్మికాయై అమృత తన్మాత్ర ప్రకృత్యానందాత్మికాయై శ్రీ కామాక్షీ పరదేవ్యై అమృతోపహార నైవేద్యం సమర్పయామినమః

ఓం హ్రీం శ్రీం సం సర్వతత్వాత్మకాయై సర్వతన్మాత్ర ప్రకృత్యానందాత్మికాయై శ్రీ కామాక్షీ పరదేవ్యై తాం బూలాది సర్వోపచార పూజాం సమర్పయామినమః

శ్రీ కామాక్షీ మంత్ర జప విధానము

ఆచమ్య ప్రాణాయామ్య, దేశకాలౌసంకీర్త్య, శ్రీమానాముక గోత్రఃఅముక నామధేయో ధర్మపత్నీ సమేతోఽహం మమాఽత్మనః సకుటుంబస్య శ్రీ కామాక్షీ పరదేవతా ప్రసన్నతా ప్రాప్తిపూర్వక శ్రీ కామాక్షీ దేవతా ప్రసాదేన సర్వాపచ్ఛాన్తిపూర్వక దీర్ఘాయుర్విపుల ధనపుత్రపౌత్రా ద్యనవచ్ఛిన్న సంతతివృద్ధి స్థిరలక్ష్మీకీర్తి లాభ శత్రుపరాజయాది సదభీష్ట ఫల సిద్ధ్యర్థం శ్రీ కామాక్షీ మహా మంత్రజపం కరిష్యే।

ఋష్యాదిన్యాసము

అస్య శ్రీ కామాక్షీ పరదేవీ మహామంత్రస్య।
ఆనందభైరవ ఋషయేనమ శ్శిరసి,
జగతీఛందసే నమోముఖే
శ్రీ కామాక్షీ పరదేవతాయై నమో హృది
శ్రీం బీజాయనమోనాభౌ
హ్రీం శక్తయే నమో గుహ్యే।
క్లీం కీలకాయనమః పాదయోః।
మమ మహోవాంఛాఫలసిద్ధ్యర్థే
జపే వినియోగాయ నమ స్సర్వాంగే।

కరన్యాసము

క్లాం అంగుష్ఠాభ్యాం నమః। క్లీం తర్జనీభ్యాం నమః
క్లూం మధ్యమాభ్యాం నమః। క్లైం అనామికాభ్యాంనమః
క్లౌం కనిష్ఠికాభ్యాంనమః
క్లః కరతలకర పృష్ఠాభ్యాంనమః।

హృదయన్యాసము

క్లాం హృదయాయనమః। క్లీం శిరసేస్వాహా
క్లూం శిఖాయై వషట్। క్లైం కవచాయహుం
క్లౌం నేత్రత్రయాయ వౌషట్। క్లః అస్త్రాయఫట్

దిగ్బంధనము

ఓం భూర్భువస్సువరోమితి లోకత్రయేణ దిగ్బంధః

ధ్యానము

శ్లో। మాయాది వ్యవహారణాం త్రిజగతాం మాతాం ప్రసాద
ద్వయా।
మానం దామృత వారిధావి జగతాంవిద్యాంవిపద్దుఃఖహాం
మాయామానుషరూపిణీంమణిల సన్మధ్యాం
మహామాతృకాం
కామాక్షీం గజరాజ మందగమనాం వందే మహేశ ప్రియాం।
తతః లమిత్యాది పంచపూజాం సమాచరేత్।

మూలమంత్రము

ఓం శ్రీం హ్రీం క్లీం ఐం క్లీం సౌః హ్రీం శ్రీం కామాక్షి కామదాయిని సకలజన వశంకరి సకలైశ్వర్యప్రదే శ్రీం హ్రీం సౌః క్లీం ఐం క్లీం హ్రీం శ్రీం హ్రీం హుంఫట్ స్వాహా।

మంత్రసిద్ధి క్రమము

ఈ మంత్రమును ప్రతినిత్యము త్రికాలములందును పునశ్చరణ విధుల ననుసరించి లక్షపర్యాయములు జపముచేసి, యంత్రమునకు యథాశాస్త్రీయముగ పూజను చేయుచు, జప దశాంశము హోమమును తద్దశాంశము తర్పణమును, తద్దశాంశము మార్జనమును తద్దశాంశము భూతతృప్తిని జేసిన యెడల మంత్ర సిద్ధియగును. ఈ మంత్రసిద్ధిపొందిన సాధకునకు సమస్త కోరికలు నెరవేరును. ఐశ్వర్యము వశీకరణ సామర్థ్యము గల్గును.

మంత్రప్రయోజన క్రమము

మంత్రసిద్ధిని బొందిన పిమ్మట సాధకుడు ప్రయోగ విధానమును సాధింపవలయును. ఈ కామాక్షీ మంత్ర యంత్రము లచే తనకొఱకుగాని, ఇతరులకొఱకుగాని, వశ్య సమ్మోహనాకర్షణాది శుభప్రయోగములను గాని, ఐశ్వర్యకర ప్రయోగములను గాని ఆరోగ్యకరములగు ప్రయోగములను గాని సాధించవలయును. కాని మారణాది దుష్టప్రయోగములను సాధింపకూడదు.

శ్లో। త్రిమధ్వక్తైస్తిలైర్హోమో నరవశ్యకరోమతః।
మధురత్రితయాక్తైస్స్యా దాకర్షణో లవణైర్ధ్రువం।

తా॥ తేనె, నెయ్యి, పంచదార తిలలు వీనిని కలిపి హోమము చేసిన యెడల సర్వజనవశ్యమగును. తేనె నెయ్యి, పంచదార లవణము వీనిని కలిపి హోమము చేసిన యెడల సర్వజనాకర్షణ మగును.

ఎఱ్ఱని తామరపువ్వులతో హోమము చేసిన యెడల ధనప్రాప్తి ఋణవిముక్తి గలుగును. దూర్వ(గరిక)లతో హోమము చేసిన యెడల అపమృత్యుభయము తొలగి దీర్ఘాయుః ప్రాప్తిగలుగును. బెల్లము నెయ్యికలిపి హోమము చేసిన యెడల దీర్ఘవ్యాధులు తొలగును. కరవీర పుష్పములతో హోమము చేసిన యెడల దారిద్ర్యము తొలగి ఐశ్వర్యము సంప్రాప్తించును.

కరవీర పుష్పములతోగాని, దానిమ్మ పుష్పములతోగాని మందారమున్నగు ఇతరములైన ఎఱ్ఱని పుష్పములతో హోమము చేసిన యెడల సౌభాగ్యము లక్ష్మీకటాక్షము గలుగును. సుగంధ ద్రవ్యములతో హోమము చేసిన యెడల అణిమాది అష్టసిద్ధులు సంప్రాప్తించును. పాయసముతో హోమము చేసిన సకలమగు శుభములు కలుగును.

Scanned with OKEN Scanner

శ్రీ కామాక్షీ యంత్రము

ఈ కామాక్షీ యంత్రము ఐశ్వర్యమును వశీకరణ సామర్థ్యమును ప్రసాదించుటలో అగ్రగణ్యమైనది. మనోభీష్ట సిద్ధులను నెరవేర్చుటలో నీయంత్రముతో సమానమగు యంత్రము వేరొండు కానరాదు. ఈ యంత్రమును రాగిరేకుపై వేయించిగాని; యంత్రకాగితమునే పటముగా కట్టించిగాని ప్రతి నిత్యము ప్రాతస్సాయం సంధ్యా సమయములందు శ్రద్ధాభక్తులతో "పత్రం పుష్పం ఫలం తోయం" అను శాస్త్రానుసారము నీయంత్రాధిష్ఠాత్రియై యున్న శ్రీ కామాక్షీ దేవికి పత్రము. పుష్పము. ఫలము ఉదకము కుంకుమ మున్నగువానిని సమర్పించి. నమస్కరించి, ధ్యానము చేయునెడల సమస్త కోరికలు నెరవేరును. ధన ప్రాప్తి కలుగును.

మరియు నీ యంత్రమునకు యథావిధిగా పంచ పూజలు చేసి, కామాక్షీ మూలమంత్రమును యథాశక్తిని జపము చేయునెడల ఋణవిముక్తి గౌరవము, వశీకరణ సామర్థ్యము, ధన కనక వస్తువాహనాది ప్రాప్తి కలుగును.

ఇంతియగాక నీ కామాక్షీ యంత్రమునకు యథా శాస్త్రీయముగ ప్రాణప్రతిష్ఠ జీవన్యాస కళాన్యాసాదులు జేసి, ఆవరణ సపర్యలు గావించి "ఓం శ్రీం హ్రీం క్లీం క్లీం ఐం క్లీం సౌః హ్రీం శ్రీం కామాక్షి కామదాయిని సకలజన వశంకరి సకల ఐశ్వర్య ప్రదే శ్రీం హ్రీం సౌః క్లీం ఐం హ్రీం శ్రీం ఓం హ్రీం హుంఫట్ స్వాహా " అను మూలమంత్రముతో .షోడశోపచార సపర్యలు జేసి మూల మంత్రమును యథాశక్తిగ జపము చేయుచున్న యెడల సమస్త ఐశ్వర్యములు, సుఖసౌఖ్యములు, భోగభాగ్యములు, యశస్సు, వశీకరణశక్తి, సర్వజన ప్రీతి గలుగును.

శ్రీ కామాక్షీ పంచపూజలు

ఓం హ్రీం శ్రీం లం పృథివీ తత్వాత్మికాయై గంధ తన్మాత్ర ప్రకృత్యా నందాత్మికాకాయై శ్రీ కామాక్షీ పరదేవ్యై గంధం సమర్పయామినమః

ఓం హ్రీం శ్రీం హం ఆకాశతత్వాత్మికాయై శబ్దతన్మాత్ర ప్రకృత్యా నందాత్మికాయై శ్రీ కామాక్షీ పరదేవ్యైగంధం పరికల్ప యామి నమః।




Scanned with OKEN Scanner

౧ శ్రీ మహాకాళీ యంత్రము

ఈ మహాకాళీ యంత్రము యొక్క మహిమ వర్ణనాతీతము. ఈ యంత్రమును రాగిరేకుపై వేయించిగాని, యంత్రకాగితమునే పటముగా కట్టించిగాని, యంత్రాధిష్ఠాత్రియై యున్న శ్రీ మహాకాళికా దేవిని ప్రతినిత్యము. "పత్రం పుష్పం. ఫలం తోయం" అనురీతిని పత్రము, పుష్పము' ఫలము, ఉదకము కుంకుమ మున్నగు వానిని యథాశక్తిగ సమర్పించి, నమస్కరించుచు ధ్యానము చేయుచున్న యెడల సకలారిష్టములు, గ్రహబాధలు తొలగి వివిధ సుఖములు సంప్రాప్తించును. ఈ యంత్ర ప్రభావముచే సమస్తగ్రహ దోషములు, కర్మదోషముల, దారిద్ర్యము మున్నగు బాధలు తొలగి ఐశ్వర్యములు సంప్రాప్తించును.

మరియు ఈ యంత్రమునకు యథాశాస్త్రముగ ప్రతినిత్యము పంచపూజలుజేసి, మూలమంత్రమును యథాశక్తిగ జపము చేయుచున్న యెడల సకలారిష్టములు, దీర్ఘవ్యాధులు, భూతప్రేత పిశాచాది గ్రహబాధలు, అనారోగ్యములు మున్నగునవి తొలగి సౌఖ్యారోగ్య జయలాభోత్సాహములు గలుగును.

ఇంతియగాక నీయంత్రమునకు యథాశాస్త్రముగ ప్రాణ ప్రతిష్ఠ – జప పూజాదులొనర్చి "ఓం క్రీం క్రీం క్రీం హ్రీం హ్రీం హ్రూం హ్రూం దక్షిణే కాళికే క్రీం క్రీం క్రీం హ్రీం హ్రీం హూం హూం స్వాహా" అను మూలమంత్రముతో షోడశోపచార సపర్యలనుజేసి, యథాశక్తిగా మూలమంత్రమును జపముచేసిన యెడల సర్వత్ర జయము, శత్రుహాని, శత్రువిజయము, సర్వకార్యసిద్ధి – ఐశ్వర్యసుఖభోగములు, అణిమాద్యష్ట సిద్ధులు సంప్రాప్తించును. చైతన్యశక్తిని ప్రసాదించుటలో నీయంత్ర మగ్రగణ్యమైనది పూర్వము బ్రహ్మ ఇంద్రుడు మున్నగువారలు ఈ యంత్రసపర్యలుచేసి, ఈ మహాకాళికా మంత్రమును ఉపాసించిగొప్పశక్తివంతులైరి. ఐశ్వర్యవిజయ ఆరోగ్యములను ప్రసాదించుటలో నీయంత్రము అనన్యమైన సామర్థ్యము గలది.



Scanned with OKEN Scanner

౧ శ్రీ మహా కాళీ పంచపూజలు

ఓం లం పృథివీతత్వాత్మికాయై గంధతన్మాత్రప్రకృత్యానందాత్మికాయై శ్రీ మహాకాళికా పరమేశ్వర్యై గంధం సమర్పయామి నమః

ఓం హం ఆకాశతత్వాత్మికాయై శబ్దతన్మాత్ర ప్రకృత్యానందాత్మికాయై శ్రీ మహాకాళికాపరమేశ్వర్యై పుష్పం సమర్పయామి నమః

ఓం యం వాయుతత్వాత్మికాయై స్పర్శతన్మాత్ర ప్రకృత్యానందాత్మికాయై శ్రీ మహాకాళికాపరమేశ్వర్యై ధూపమాఘ్రాపయామి నమః

ఓం రం వహ్నితత్వాత్మికాయై తైజసతన్మాత్ర ప్రకృత్యానందాత్మికాయై శ్రీ మహా కాళికాపరమేశ్వర్యై దీపందర్శయామి నమః

ఓం వం అమృతతత్వాత్మికాయై అమృతతన్మాత్ర ప్రకృత్యానందాత్మికాయై శ్రీ మహాకాళికా పరమేశ్వర్యై నైవేద్యం సమర్పయామి నమః

ఓం సం సర్వతత్వాత్మికాయై సర్వతన్మాత్ర ప్రకృత్యానందాత్మికాయై శ్రీ మహాకాళికాపరమేశ్వర్యై సర్వోపచారపూజాం సమర్పయామి నమః ।

శ్రీ మహాకాళీ మంత్ర జపవిధానము

ఆచమ్య, ప్రాణాయమ్య, దేశకాలౌ సంకీర్త్య శ్రీమాన్ అముక గోత్రః అముక నామధేయోహం మమాత్మనః సకుటుంబస్య శ్రీ మహాకాళీ పరమేశ్వరీ ప్రసన్నతాప్రాప్తి పూర్వక శ్రీమహాకాళీపరమేశ్వరీ ప్రసాదసిద్ధ్యర్థం, మమ మనోవాంఛాఫల సిద్ధ్యర్థం శ్రీ మహాకాళీ పరమేశ్వరీ మహా మంత్ర జపం కరిష్యే ।

ఋష్యాదిన్యాసము

అస్య శ్రీ మహాకాళీపరమేశ్వరీ మహామంత్రస్య ।
మహాభైరవ ఋషయే నమశ్శిరసి,
ఉష్ణిక్ ఛందసే నమోముఖే ।
శ్రీ మహా కాళీ పరమేశ్వరీ దేవతాయై నమో హృది క్రీం బీజాయనమో నాభౌ
హ్రీం శక్తయే నమో గుహ్యే ।
క్లీం కీలకాయనమః పాదయోః ।
శ్రీ మహాకాళీపరమేశ్వరీ ప్రసాద సిద్ధ్యర్థే శ్రీ మహాకాళీ మహా మంత్ర జపే వినియోగాయ నమస్సర్వాంగే ।

కరన్యాసము

ఓం క్రాం అంగుష్ఠాభ్యాం నమః
ఓం క్రీం తర్జనీభ్యాం నమః
ఓం క్రూం మధ్యమాభ్యాం నమః
ఓం క్రైం అనామికాభ్యానమః
ఓం క్రౌం కనిష్ఠి కాభ్యాం నమః
ఓం క్రః కరతలకర పృష్ఠాభ్యాంనమః

హృదయన్యాసము

ఓం క్రాంహృదయాయనమః
ఓం క్రీం శిరసేస్వాహా
ఓం క్రూం శిఖాయై వషట్
ఓం క్రైం కవచాయహుం
ఓం క్రౌం నేత్రత్రయాయవౌషట్
ఓం క్రః అస్త్రాయఫట్

దిగ్బంధనము

ఓం భూర్భువస్సువరోమితి దిగ్బంధః

ధ్యానము

శ్లో । సద్యశ్చిన్నశిరఃకృపాణమభయం హస్తైర్వరంబిభ్రతీం
ఘోరాస్యాం శిరసాంస్రజాసురుచిరామున్ముక్తకేశావలీం
సృక్కాసృక్ప్రవహాం స్మశాననిలయాం శ్రుత్యోశ్శవా
లంకృతిం
శ్యామాంగాంకృతమేఖలాం శవకరైర్దేవీంభజే కాళికాం ।

అథకాళీ తంత్రోక్త ధ్యానమ్

శ్లో । శవారూఢాం మహాభీమాం ఘోరదంష్ట్రాం హసన్ముఖీం
చతుర్భుజాం ఖడ్గముండవరాభయకరాం శివాం ।
ముండమాలాధరాం దేవీం లలజ్జిహ్వాం దిగంబరాం
ఏవం సం చింతయేత్కాళీం శ్మశానాలయవాసినీం ।
అన్యచ్చ –

శ్లో । కరాళవదనాం ఘోరాం ముక్తకేశీం చతుర్భుజాం ।
కాళికాం దక్షిణాం దివ్యాం ముండ మాలావిభూషితాం ।
సద్యశ్ఛిన్నశిరః ఖడ్గవామోర్ధ్వాధః కరాంబుజాం ।
అభయం వరదంచైవ దక్షిణాధోర్ధ్వ పాణికాం ।
మహామేఘ ప్రభాం శ్యామాం తథాచైవ దిగంబరాం ।
కంఠావ సక్తముండాలి గల ద్రుధిరచర్చితాం ।
కర్ణావతంసతానీత శవయుగ్మ భయానకాం ।
ఘోరదంష్ట్రాం కరాళా స్యాంపీనోన్నతపయోధరాం।
శవానాం కరసంఘాతైః కృతకాంచీంహసన్ముఖీం ।
సృక్కద్వయగల ద్రక్తధారా విస్ఫురితాననాం ।
ఘోరరూపాం మహారౌద్రీం శ్మశానాలయవాసినీం ।
దంతురాందక్షిణవ్యాప్త ముక్తలంబకచోచ్చయాం ।
శవరూప మహాదేవ హృదయోపరి సంస్థితాం ।
శివాభిర్ఘోరరూపాభిశ్చ తుర్దిక్షు సమన్వితాం ।
మహాకాలేనసార్ధ్వముపవిష్ట రతాతురాం ।
సుఖప్రసన్నవదనాం స్మేరాననసరోరుహాం ।
ఏవం సం చింతయేద్దేవీం శ్మశానాలయ వాసినీం ।
ఇతి ధ్యాత్వా లమిత్యాది మానసోపచారైః సంపూజయేత్

మూలమంత్రము

ఓం క్రీం క్రీం క్రీం హ్రీం హ్రీం హూం హూం దక్షిణే కాళికే క్రీం క్రీం క్రీం హ్రీం హ్రీం హూం హూం స్వాహా ।

మంత్రసిద్ధి క్రమము

శ్లో । ఏవం ధ్యాత్వా జపేల్లక్షం జుహుయాత్తద్దశాంశతః ।
ప్రసూనైః కరవీరోత్థైః పూజాయంత్రమథోచ్యతే ।
ఏవమారాధితా కాళీసిద్ధాభవతి మంత్రిణాం ।

తా॥ శ్రీమహాకాళికా మహామంత్రము సుభక్తి శ్రద్ధలతో లక్ష పర్యాయములు జపము చేయవలెను. తరువాత కరవీర పుష్పములతో పదివేల పర్యాయములు తాంత్రిక హోమ విధానక్రమము ననుసరించి హోమమును చేయవలయును. అటుపైన పురశ్చరణ నియమములననుసరించి హోమదశాంశము తర్పణమును, తర్పణ దశాంశము మార్జనమును, భూతతృప్తిని జేయవలయును. పురశ్చరణజేచే దినములలో ప్రతినిత్యము త్రికాలములయందును యథాశాస్త్రముగా పై మహాకాళికా యంత్రమునకు ఆవరణార్చనాదికములతో సమగ్రసపర్యను జేయుచుండవలయును. ఈవిధముగా జేసినచో సులభముగా ఈ మహాకాళీ మహా మంత్రము సిద్ధించును.

Scanned with OKEN Scanner

౨ శ్రీ మహాకాళీ యంత్రము

ఈ మహాకాళీ యంత్రముయొక్క ప్రభావము అమోఘమైనది. ఈ కాళీ మంత్ర యంత్రముల మహిమించి శివుడు మున్నగువారలు బ్రహ్మహత్యాదిదోషములను బోగొట్టుకొనిరి.

ఈ మహాకాళీ యంత్రమును రాగిరేకుపై వేయించిగాని, యంత్ర కాగితమునే పటముగా కట్టించిగాని, యంత్రాధిష్ఠాత్రియైయున్న శ్రీ మహాకాళికా దేవిని ప్రతినిత్యము. "పత్రం పుష్పం తోయం ఫలం " అనురీతిని పత్రము, పుష్పము, ఫలము, ఉదకము కుంకుమమున్నగువానిని యధాశక్తిగ సమర్పించి, నమస్కరించుచు ధ్యానము చేయుచున్న యెడల క్రూరగ్రహబాధలు, సకలారిష్టములు, కర్మదోషము, దారిద్ర్యము మున్నగునవి తొలగి సమస్తములగు శుభములు సంప్రాప్తించును.

మరియు, ఈ యంత్రమును యధాశాస్త్రీయముగ పంచపూజలు జేయుచు మూలమంత్రమును యధాశక్తి జపము చేసిన యెడల భూత ప్రేతపిశాచాది బాధలు. దీర్ఘఆనారోగ్యములు, సకల గ్రహదోషములు, సమస్తారిష్టములు తొలగి సుఖసౌఖ్య భోగభాగ్య ఐశ్వర్యములు ఉత్సాహము సంప్రాప్తించును.

ఇంతియగాక నీయంత్రమును యధాశాస్త్రీయముగ జీవన్యాస, ప్రాణన్యాస, కళాన్యాసాదులను చేసి, ప్రాణప్రతిష్ఠాపన మొనర్చి ఆవరణ సపర్యను గావించి "ఓం క్రీం హూం హ్రీం మహాకాళికే క్రీం క్రీం హ్రూం హ్రూం హ్రీం హ్రీం హ్రీం కామదాత్ర్యే హ్రీం హూఫట్ స్వాహా" అను మంత్రముతో షోడశోపచారపూజలను చేసి, యధాశక్తిగ నీ మూలమంత్రమును జపము చేసిన యెడల సర్వకార్యసిద్ధి, శత్రుహాని, శత్రువిజయము, ఐశ్వర్య సుఖభోగములు, అణిమాద్యష్టసిద్ధులు సంప్రాప్తించును. మఱియు ఈ మంత్ర యంత్ర ప్రభావముచే వశ్యాది అష్టకర్మలలో నేకర్మనైనను అతి సునాయాసముగ సాధించవచ్చును. ఈ యంత్రము యెట్టి గురుతరమైన కార్యమునైనను ప్రసాదించుటలో అనన్యమైన సామర్థ్యము గలది.



౨ శ్రీ మహాకాళీ పంచపూజలు

శ్రీం హ్రీం క్లీం ఓం లం పృథివీతత్వాత్మికాయై గంధతన్మాత్ర ప్రకృత్యానందాత్మికాయై శ్రీ మహాకాళ్యై పరదేవతాయై గంధం సమర్పయామి నమః

శ్రీం హ్రీం క్లీం ఓం హం ఆకాశతత్వాత్మికాయై శబ్దతన్మాత్ర ప్రకృత్యానందాత్మికాయై శ్రీ మహాకాళ్యై పరదేవతాయై పుష్పం సమర్పయామి నమః

శ్రీం హ్రీం క్లీం ఓం యం వాయుతత్వాత్మికాయై స్పర్శ తన్మాత్ర ప్రకృత్యానందాత్మికాయై శ్రీ మహాకాళ్యైపరదేవతాయై ధూపమాఘ్రాపయామి నమః

శ్రీం హ్రీం క్లీం ఓం వం అమృతతత్వాత్మికాయై అమృతతన్మాత్ర ప్రకృత్యానందాత్మికాయై శ్రీ మహాకాళ్యై పరదేవతాయై దీపం దర్శయామి నమః

శ్రీం హ్రీం క్లీం ఓం వం అమృతతత్వాత్మికాయై అమృతతన్మాత్ర ప్రకృత్యానందాత్మికాయై శ్రీ మహాకాళ్యై పరదేవతాయై అమృతోపహార నైవేద్యం సమర్పయామినమః

శ్రీం హ్రీం క్లీం ఓం సం సర్వతత్వాత్మికాయై శ్రీ మహాకాళ్యై పరదేవతాయై తాంబూలాది సర్వోపచార పూజాం సమర్పయామి నమః

శ్రీ మహాకాళీ మంత్రజప విధానము

ఆచమ్య, ప్రాణానాయమ్య, దేశకాలౌసంకీర్త్య, శ్రీమాన్ అముక గోత్రఃఅముక నామధేయోహం ధర్మపత్నీ సమేతః మమాఽత్మనః సకుటుంబస్య శ్రీ మహాకాళీ పరమేశ్వరీ ప్రసన్నతాప్రాప్తి పూర్వక శ్రీమహాకాళీ పరమేశ్వరీ ప్రసాద సిద్ధ్యర్థం మమ శ్రీ మహాకాళికా ప్రసాదేన సర్వాపచ్ఛాంతిపూర్వక దీర్ఘాయుర్విపుల ధనకళత్రపుత్ర పౌత్రాద్యనవచ్ఛిన్న సంతతివృద్ధి స్థిరలక్ష్మీకీర్తి లాభ శత్రుపరాజయాది సదభీష్ట ఫల సిద్ధ్యర్థం శ్రీ మహాకాళికా మంత్ర జపం కరిష్యే ।

ఋష్యాదిన్యాసము

అస్య శ్రీ మహాకాళీ పరమేశ్వరీ మంత్రస్య,
మహాభైరవఋషయేనమశ్శిరసి ।
ఉష్ణిక్ ఛందసే నమోముఖే
శ్రీ మహాకాళీ పరదేవతాయై నమోహృది ।
క్రీం బీజాయ నమో నాభౌ ।
హ్రీం శక్తయే నమోగుహ్యే ।
హూం కీలకాయనమః పాదయోః ।
శ్రీ మహాకాళీపరమేశ్వరీ ప్రసాద సిద్ధ్యర్థే జపే
వినియోగాయ నమస్సర్వాంగే ।

కరన్యాసము

ఓం క్రాం హ్రాం అంగుష్ఠాభ్యాం నమః ।
ఓం క్రీం హ్రీం తర్జనీభ్యాం నమః ।
ఓం క్రూం హ్రూం మధ్యమాభ్యాం నమః ।
ఓం క్రైం హ్రైం అనామికాభ్యాంనమః ।
ఓం క్రౌం హ్రౌం కనిష్ఠ కాభ్యాంనమః ।
ఓం క్రః హ్రః కరతల కరపృష్ఠాభ్యాంనమః ।

హృదయన్యాసము

ఓం క్రాం హ్రాం హృదయాయనమః ।
ఓం క్రీం హ్రీం శిరసే స్వాహా
ఓం క్రూం హ్రూం శిఖాయై వషట్
ఓం క్రైం హ్రైం కవచాయహుం ।
ఓం క్రౌం హ్రౌం నేత్రత్రయాయవౌషట్
ఓం క్రః హ్రః అస్త్రాయఫట్

దిగ్బంధనము

ఓం భూర్భువస్సువరోమితి లోకత్రయేణ దిగ్బంధః

ధ్యానము

శ్లో ॥ సద్యచ్ఛిన్న శిరఃకృపాణమభయం హస్తైర్వరం బిభ్రతీం
ఘోరాస్యాం శిరసాంస్రజాసురుచిరామున్ముక్తకేశావళిం
సృక్కాసృక్ప్రవహాం శ్మశాన నిలయాం శ్రుత్యోశ్శవాలంకృతిం
శ్యామాంగీం కృతమేఖలాంశవకరైర్దేవీంభజే కాళికామ్
ఇతిధ్యాత్వా, మానసోపచారైస్సంపూజయేత్ ।

మూలమంత్రము

ఓం క్రీం హూం హ్రీం మహాకాళికే క్రీం క్రీం హూం హూం హ్రీం హ్రీం కామదాత్రే హ్రీం ఫట్ స్వాహా ।

మంత్రసిద్ధి క్రమము

ఈ మహాకాళీ యంత్రమును భక్తిశ్రద్ధలతో ప్రతినిత్యము త్రికాలములయందును పూజించుచు పై మూల మంత్రమును లక్ష పర్యాయములు పురశ్చరణ విధులననుసరించి జపము చేయవలయును. తరువాత కరవీరపుష్పములతో జపదశాంశము హోమమును, తద్దశాంశము తర్పణము, తద్దశాంశము మార్జనము, తద్దశాంశము భూతతృప్తిని చేసిన యెడల మంత్రసిద్ధి గలుగును.

మంత్రప్రయోజన క్రమము

శ్లో ॥ దిగంబరో ముక్తకేశః స్మశానస్థోర్ధ యామినీ ।
జపేల్లోయుత మేతస్యభవేయుస్సర్వకామనాః ।

తా॥ దిగంబరుడై జుట్టుముడి వేసుకొనకుండ జుట్టును విరియబోసుకొని, శ్మశానముందు నిర్భయముగా నిశ్చలుడై తదేక ధ్యానముతో గూర్చుండి అర్ధరాత్రి కాలమునందు పదివేల పర్యాయములు మూలమంత్రమును జపము చేసిన యెడల సకల కామనా ప్రయోగములు సులభముగా సిద్ధించును.

శ్లో ॥ శవంహృదయమారుహ్యనిర్వాసాః ప్రేత భూగతః
అర్కపుష్పసహస్రేణ యుక్తేన స్వీయరేతసా ।
దేవీంయః పూజయేద్భక్త్యాజపన్నైకైకశోమనుం ।
సొఽచిరేణైవకాలేన ధరణీ ప్రభుతాం వ్రజేత్ ।

తా॥ దిగంబరుడై ప్రేత భూమియందున్న శవముయొక్క హృదయమందు కూర్చుండి స్వీయ రేతస్సు చేతను జిల్లేడు పుష్పములతోను భక్తితో ఒక్కొక్క పర్యాయము మూల మంత్రమును జపము చేయుచు వెయ్యి పర్యాయములు శ్రీ మహాకాళీ యంత్రమును పూజించినయెడలనచిరకాలములో భూనాయకుడగును.

పగటి కాలమందు హవిస్సును భుజించుచుశ్రద్ధా భక్తి నియమములతో శ్రీ మహాకాళికాదేవిని స్మరించుచు మూల మంత్రమును జపము చేయవలయును. రాత్రికాలమందు నిధువనము చేయుచు లక్షపర్యాయములు మూలమంత్రమును జపము చేసిన యెడల ధరాపతియగును. ఎర్రకలువపువ్వులతో హోమము చేసిన యెడల గొప్పధనవంతుడగును. మారేడు పత్రములతో హోమము చేసిన యెడల రాజ్యప్రాప్తి కలుగును. ఎర్రని పువ్వులతో హోమము చేసిన యెడల గొప్ప వశీకరణ సామర్థ్యము గలుగును. మహిషాదుల రక్తముతో తర్పణము చేసిన యెడల సర్వసిద్ధులు సులభముగ గలుగును. ఈ కాళికా మంత్ర యంత్రములను సాధించువారు అణిమాదిసిద్ధులను సులభముగా పొందుటయేగాక సృష్టిస్థితి సంహారములు చేయునంతటి సామర్థ్యము గలవారగుదురు.

Scanned with OKEN Scanner

శ్రీ బగళా ముఖీ యంత్రము

శ్లో ॥ అథ ప్రవక్ష్యే శత్రూణాం స్తంభినీం బగళా ముఖీం। సాధకానాం హితార్థాయ స్తంభనాయ చ వైరిణాం ॥


తంత్రాంతరేః శ్లో ॥ బ్రహ్మాస్త్రించ ప్రవక్ష్యామి సంద్యః ప్రత్యయ కారణం యస్యస్మరణ మాత్రేణ పవనోఽపిస్థిరాయతే.

ఈ బగళాముఖీదేవి శత్రుస్తంభనము చేయుటలో నగ్రగణ్యయై నది ఈ బగళాముఖీ యంత్రమంత్రములు శీఘ్రసిద్ధి ప్రదములు ఈ బగళాముఖీ దేవియొక్క మంత్రయంత్రములనే బ్రహ్మాస్త్రమని వ్యవహరించుదురు. ఇట్టి బ్రహ్మాస్త్రమంత్ర యంత్రములను సిద్ధిని బొందిన సాధకుడు యీ బ్రహ్మాస్త్ర మంత్రయంత్రములను స్మరించిన మాత్రముననే వాయువుగూడ స్తంభనమగును. అనగా మనుష్యాదులను స్తంభింపజేయుట మిక్కిలి సులభమని వేరుగ వ్రాయనక్కరలేదు.।

ఈ బగళాముఖీ యంత్రమును రాగిరేకుపై వేయించిగాని, ఈ యంత్రకాగితము నేపటముగా కట్టించిగాని యంత్రాధిష్ఠాత్రియై యున్న బ్రహ్మాస్త్ర స్వరూపిణియైన శ్రీ బగళాముఖీ దేవిని ప్రతినిత్యము ప్రాతఃకాలమునందు లెస్సగా ధ్యానము చేయుచు "పత్రం పుష్పం ఫలం, తోయం" అను న్యాయానుసారముగ, పత్రము, పుష్పము, ఫలము ఉదకము కుంకుమమున్నగువానిని యథాశక్తిగ సమర్పించి నమస్కరించుచున్న యెడల శత్రుస్తంభనము, శత్రువిజయము, శత్రువశీకరణము, వ్యవహార విజయము మున్నగునవి సులభముగ గలుగును ।

మరియు నీ యంత్రమునకు యథావిధిగా పంచపూజలు ప్రతినిత్యము చేయుచు, మూలమంత్ర జపము చేయుచున్న యెడల బలవద్విరోధులతో జయము, ప్రబల శత్రుజనవశ్యము బహుక్లిష్టతరములగునున్న వ్యవహారముల యందు జయము గలుగును.

ఇంతియగాక నీయంత్రమునకు యథాశాస్త్రముగా ప్రాణప్రతిష్ఠ - జీవన్యాస-కళాన్యాసాదులుజేసి ఓం హ్రీం బగళాముఖి సర్వదుష్టానాం వాచం ముఖం పదం స్తంభయజిహ్వాంకీలయ బుద్ధింవినాశయ హ్రీం ఓం స్వాహా అను మూలమంత్రముతో



షోడశోపచార సపర్యలు గావించుచు మూలమంత్రమును యథాశక్తిని జపము చేయుచున్న యెడల శత్రుపరాభవము, రాజస్తంభన, దేవతాస్తంభనములు సర్వజనశత్రుజన వశీకరణ సామర్థ్యము, శత్రువులయొక్క వాక్కుకు, శ్రోత్ర జిహ్వ ఘ్రాణములకు స్తంభనము శత్రుబుద్ధివినాశనము, శత్రువులయొక్క గతి మతి జిహ్వాదులకు స్తంభనము శత్రునాశనము మున్నగునవి సులభముగా గలుగుచుండును.

శ్లో ॥ అహన ద్రావణం రామో వాతాపిం కుంభసంభవః ॥

పూర్వము ఈ బ్రహ్మాస్త్ర మంత్రయంత్రాదుల ఉపాసనచే శ్రీరామచంద్రమూర్తి రావణాసురుని సంహరించెను. అగస్త్యమునీంద్రులు వాతాపియను రాక్షసుని సంహరించియున్నాడు. కనుక, ఈయంత్రము శత్రుసంహారమునకు అత్యంత ప్రాముఖ్యమైనదని తంత్ర గ్రంథములు చాటుచున్నవి.

శ్రీ బగళాముఖీ పంచపూజలు

ఓం లం పృథివీతత్వాత్మికాయై గంధతన్మాత్ర ప్రకృత్యా నందాత్మికాయై బ్రహ్మాస్త్రరూపిణ్యై శ్రీ బగళా ముఖీదేవ్యై గంధం సమర్పయామినమః

ఓం హం ఆకాశతత్వాత్మికాయై శబ్దతన్మాత్ర ప్రకృత్యా నందాత్మికాయై బ్రహ్మాస్త్రరూపిణ్యై శ్రీ బగళాముఖీ దేవ్యై పుష్పం సమర్పయామి నమః

ఓంయం వాయుతత్వాత్మికాయై స్పర్శతన్మాత్ర ప్రకృత్యా నందాత్మికాయై బ్రహ్మాస్త్రస్వరూపిణ్యై శ్రీబగళాముఖీ దేవ్యై ధూపమాఘ్రాపయామినమః

ఓం రం వహ్ని తత్వాత్మికాయై తైజసతన్మాత్ర ప్రకృత్యా నందాత్మికాయై బ్రహ్మాస్త్రస్వరూపిణ్యై శ్రీ బగళాముఖీదేవ్యై దీపందర్శయామి నమః

ఓంవం అమృత తత్వాత్మికాయై అమృత తన్మాత్ర ప్రకృత్యా నందాత్మికాయై బ్రహ్మాస్త్రస్వరూపిణ్యై శ్రీ బగళాముఖీదేవ్యై అమృతోపహార నైవేద్యం సమర్పయామినమః

ఓం సం సర్వతత్వాత్మికాయై సర్వతన్మాత్ర ప్రకృత్యా నందాత్మికాయై బ్రహ్మాస్త్ర స్వరూపిణ్యై శ్రీ బగళాముఖీ దేవ్యై తాంబూలాదిసర్వోపచార పూజాంసమర్పయామి నమః

శ్రీ బగళాముఖీమంత్ర జపవిధానము

ఆచమ్య ప్రాణానాయమ్య, దేశకాలౌ సంకీర్త్య, శ్రీమాన అముక గోత్రః అముక నామధేయోహం మమాఽత్మనః సకుటుంబస్య శ్రీ బగళాముఖీ ప్రసన్నతా ప్రాప్తిపూర్వక శ్రీబగళాముఖీ ప్రసాదేన మమ శత్రూణాం, దూషకానాం నిందకానాం, కుమతీనాం, కుతార్కికానాం, ప్రతివాదీనాం, సర్వేషాంవాక్ప్రత్తచక్షు ర్జిహ్వాగళ చేష్టాది స్తంభనార్థ సిద్ధ్యర్థం మమ లోకేహ సభాయాం యానవ్యవహారే శత్రుసంఘే సర్వత్రయశోవిజయప్రాప్త్యర్థం శ్రీ బగళాముఖీమహా మంత్ర జపం కరిష్యే ॥

ఋష్యాదిన్యాసము

అస్య శ్రీబగళాముఖీ మహామంత్రస్య,
నారద భగవాన్ ఋషయేనమ శ్శిరసి ।
బృహతీ ఛందసే నమోముఖే
శ్రీ బగళాముఖీ పరదేవతాయై నమోహృదయే ।
హ్రీం బీజాయ నమోనాభౌ ।
స్వాహాశక్తయే నమోగుహ్యే
శత్రుస్తంభిన్యైనమః కీలకాయనమః పాదయోః ।
మమ శ్రీ బ్రహ్మాస్త్ర స్వరూపిణీ శ్రీ బగళాముఖీప్రసాద సిద్ధ్యర్థే జపే వినియోగాయ నమస్సర్వాంగే ।

కరన్యాసము

ఓం హ్లీం అంగుష్ఠాభ్యాం నమః ।
బగళాముఖీ తర్జనీభ్యాం నమః ।
సర్వదుష్టానాం మధ్యమాభ్యాంనమః ।
వాచం ముఖం పదం స్తంభయ అనామికాభ్యాంనమః ।
జిహ్వాం కీలయ కనిష్ఠికాభ్యాం నమః ।
బుద్ధిం వినాశయ హ్లీం ఓం స్వాహా
కరతలకరపృష్ఠాభ్యాం నమః ।

హృదయన్యాసము

ఓం హ్లీంహృదయాయనమః ।
బగళాముఖీ శిరసే స్వాహా ।
సర్వదుష్టానాం శిఖాయై వషట్ ।
వాచం ముఖం పదం స్తంభయ కవచాయహుం
జిహ్వాం కీలయ నేత్రత్రయాయవౌషట్
బుద్ధిం వినాశయహ్లీం ఓం స్వాహా అస్త్రాయఫట్

దిగ్బంధనము

ఓం భూర్భువస్సువరోమితి దిగ్బంధః

ధ్యానము

శ్లో ॥ సౌవర్ణాసన సంస్థితాం త్రినయనాం పీతాంశుకోల్లాసినీం
హేమాభాంగ రుచిం శశాంక మకుటాంసచ్చంపక స్రగ్యుతాం।
హస్తైర్ముద్గర పాశబద్ధరసనాం సంబిభ్రతీం భూషణైః
వ్యాప్తాంగీం వరదాయినీం త్రిజగతాం సంస్తంభినీం చింతయే।

తంత్రాంతరే–

శ్లో ॥ మధ్యేసుధాబ్ధి మణి మండపరత్న వేది
సింహాసనోపరిగతాం పరిపీతవర్ణాం ।
పీతాంబరాభరణ మాల్యవిభూషితాంగీం
దేవీం నమామి ధృతముద్గరవైరి జిహ్వాం ॥

శ్లో ॥ జిహ్వ గ్రమాదాయకరేణ దేవీం
వామేనశత్రూన్ పరిపీడయంతీం ।
గదాభిఘాతేన చ దక్షిణేన
పీతాంబరాఢ్యాం ద్విభుజాం నమామి ।

ఏవం ధ్యాత్వా మానసోప చారై స్సం పూజ యేత్

మూలమంత్రము

ఓం హ్రీం బగళాముఖి సర్వదుష్టానాం వాచం ముఖం పదం స్తంభయజిహ్వాం కీలయ బుద్ధిం వినాశయ హ్రీం ఓం స్వాహా ॥

మంత్రసిద్ధి క్రమము


శ్లో ॥ ఏవం ధ్యాత్వాజపేల్లక్ష మయుతం చంపకోద్భవైః ।
కుసుమైర్జుహుయాత్పీతే పూర్వోక్తే పూజయేదిమాం।
ఏవం సిద్ధమనుర్మంత్రీ స్తంభయేద్దేవతాదికాన్ ॥

శ్రీ భద్రకాళీ యంత్రము

ఈ భద్రకాళీ మహాయంత్రము అత్యద్భుతమైన మహిమ గలది ఈ యంత్రమును రాగి రేకుపై వేయించిగాని, ఈ యంత్రాంకితమునే పటముగా కట్టించిగాని, ప్రతినిత్యము, యంత్రాధిష్ఠాత్రియై యున్న శ్రీ భద్రకాళి దేవికి "పత్రం పుష్పం ఫలం తోయం" అనురీతిగ పత్రము, పుష్పము, ఫలము, ఉదకము కుంకుమ మున్నగు వానిని యథాశక్తిగ సమర్పించి, నమస్కరించుచు ధ్యానము చేయుచున్న యెడల సమస్త కోరికలు నెరవేరుటయే గాక, భూత ప్రేత పిశాచాది బాధలు తొలగును. మరియు శత్రువిజయము, వ్యవహార విజయము మున్నగునవి సంప్రాప్తించును.

మరియు, ఈ యంత్రమునకు యథావిధిగా పంచ పూజలు ప్రతినిత్యము జేయుచు, మూలమంత్రమును జపము చేయుచున్న యెడల వివిధములగు కష్టనష్టములు, భయము, దీర్ఘ అనారోగ్యములు, కఠినతరమగు గ్రహబాధలు, బ్రహ్మరాక్షసాదులవలన గలుగు పీడలు మున్నగునవి తొలగి ఆరోగ్య సౌఖ్య జయలాభములు గలుగును.

ఇంతియగాక నీయంత్రమునకు యథాశాస్త్రముగ ప్రాణప్రతిష్ఠాదు లొనర్చి ఓం హ్రాం కాళి మహాభద్రకాళి ఆం హ్రీం క్రోం కిలికిలే ఫట్ స్వాహా అను మూలమంత్రముతో షోడశోపచార పూజలుచేయుచూ ,మూలమంత్రము జపము చేయువారలకు జయము, సౌఖ్యము, బ్రహ్మరాక్షస పిశాచాది గ్రహబాధానివృత్తి, శత్రుహాని, శత్రువిజయము, సర్వకార్యసిద్ధి మున్నగు ఫలములు కలుగును. పై ప్రకారము యథా శాస్త్రీయముగా నీ భద్రకాళీ మంత్రయంత్రాదులనుపాసించువారిని దర్శించిన మాత్రముననే సర్వోపద్రవములు భూత ప్రేత పిశాచాది బాధలు తొలగిపోవును. ఈ యంత్రమును రాగిరేకుపై చెక్కించి యీ యంత్రముపై భద్రకాళీ విగ్రహమును యథాశాస్త్రముగా పెట్టి ప్రతిష్ఠాపన చేసిన యెడల నవోట్ల ప్రదక్షిణము చేయువారలకు దీర్ఘరోగములు భూత ప్రేత, పిశాచ, బ్రహ్మరాక్షసాది బాధలు, అపస్మారము తొలగిపోవును.



Scanned with OKEN Scanner

శ్రీ భద్రకాళీ పంచపూజలు

ఓం లం పృథివీతత్వాత్మికాయై గంధతన్మాత్ర ప్రకృత్యానందాత్మికాయై శ్రీ భద్రకాళీ పరదేవతాయై గంధం సమర్పయామి నమః

ఓం హం ఆకాశతత్వాత్మికాయై శబ్దతన్మాత్ర ప్రకృత్యానందాత్మికాయై శ్రీ భద్రకాళీ పరదేవతాయై పుష్పం సమర్పయామి నమః

ఓం యం వాయుతత్వాత్మికాయై స్పర్శతన్మాత్ర ప్రకృత్యానందాత్మికాయై శ్రీ భద్రకాళీ పరదేవతాయై ధూపమా ఘ్రాపయామి నమః

ఓం రం వహ్నితత్వాత్మికాయై తైజసతన్మాత్ర ప్రకృత్యానందాత్మికాయై శ్రీ భద్రకాళీ పరాదేవతాయై దీపందర్శయామి నమః

ఓం వం అమృత తత్వాత్మికాయై అమృతతన్మాత్ర ప్రకృత్యానందాత్మికాయై శ్రీ భద్రకాళీ పరదేవతాయై అమృతోపహార నైవేద్యం సమర్పయామి నమః

ఓం సం సర్వతత్వాత్మికాయై సర్వతన్మాత్ర ప్రకృత్యానందాత్మికాయై శ్రీ భద్రకాళీ పరాదేవతాయై సర్వోపచార పూజాం సమర్పయామి నమః।

శ్రీ భద్రకాళీ మంత్ర జపవిధానము

ఆచమ్య, ప్రాణానాయమ్య, దేశకాలౌసంకీర్త్య, మమ ఆత్మనః సకుటుంబస్య శ్రీ భద్రకాళీ ప్రసన్నతా ప్రాప్తి పూర్వక శ్రీ భద్రకాళీ ప్రసాద సిద్ధ్యర్థం సకలైశ్వర్యసిద్ధ్యర్థం శ్రీ భద్రకాళీ మహామంత్ర జపం కరిష్యే॥

ఋష్యాదిన్యాసము

అస్య శ్రీ భద్రకాళీ మహామంత్రస్య।
భైరవ ఋషయే నమశ్శిరసి,
ఉష్ణిక్ ఛందసే నమోముఖే।
శ్రీ భద్రకాళీ పరదేవతాయై నమో హృది
క్రీం బీజాయనమోనాభౌ
హ్రీం శక్తయే నమో గుహ్యే।
శ్లీం కీలకాయనమః పాదయోః।
శ్రీ భద్రకాళీ పరదేవతా ప్రసాద సిద్ధ్యర్థే జపే వినియోగాయ నమస్సర్వాంగే।

కరన్యాసము

ఓం క్రాం అంగుష్ఠాభ్యాం నమః
ఓం క్రీం తర్జనీభ్యాం నమః
ఓం క్రూం మధ్యమాభ్యాం నమః
ఓం క్రైం అనామికాభ్యానమః
ఓం క్రౌం కనిష్ఠి కాభ్యాంనమః
ఓం క్రః కరతలకర పృష్ఠాభ్యాంనమః

హృదయన్యాసము

ఓం క్రాంహృదయాయనమః
ఓం క్రీం శిరసేస్వాహా
ఓం క్రూం శిఖాయై వషట్
ఓం క్రైం కవచాయహుం
ఓం క్రౌం నేత్రత్రయాయవౌషట్
ఓం క్రః అస్త్రాయఫట్

దిగ్బంధనము

ఓం భూర్భువస్సువరోమితి లోకత్రయేణ దిగ్బంధః

ధ్యానము

శ్లో। క్షుత్క్షామాకోటరాక్షీ మసిమలినముఖీ ముక్తకేశీరుదంతీ।
నాహంతృప్తావదంతీ జగదఖిలమిదం గ్రాసమేకంకరోమి
హస్తాభ్యాం ధారయంతీ జ్వలదనలశిఖా సన్నిభం పాశముగ్రం
దంతైర్జంబూఫలాభైః పరిహరతుభయం పాతుమాం భద్రకాళీ
ఇతి ధ్యాత్వాలమిత్యాది పంచపూజాం విధాయ, జపంకుర్యాత్।

మూలమంత్రము

ఓం హ్రూం కాళి మహాభద్రకాళి లం హ్రీం క్రోం కిలికిలే ఫట్ స్వాహా।

మంత్రసిద్ధి క్రమము

శ్లో। ఏవం ధ్యాత్వాజపేల్ లక్షం జుహుయా త్తద్దశాంశతః।
ప్రసూనైః కరవీరోత్థైః పూజాయంత్ర మతోచ్యతే।
ఏవమారాధితా కాళీసిద్ధాభవతి మంత్రిణాం।

తా॥ మూలమంత్రమును లక్ష పర్యాయములు జపము చేయ వలయును. పిమ్మట కరవీర పుష్పములతో పదివేల పర్యాయములు యథాశాస్త్రముగ హోమము చేయవలయును. తరువాత హోమ దశాంశము తర్పణము, తర్పణ దశాంశము భూత తృప్తిని చేయవలయును. పురశ్చరణచేయు దినములలో ప్రతి నిత్యము త్రికాలములయందును యథావిధిగ యంత్రమునకు సపర్యను జేయుచుండ వలయును. ఈ ప్రకారముగా చేయుట వలన మంత్రసిద్ధి యగును.

మంత్రప్రయోజన క్రమము

శ్లో। తతః ప్రయోగాన్కుర్వీత మహాభైరవభాషితాన్।
ఆత్మనోఽర్థపరస్యార్థే శ్రీ ప్రసిద్ధ ప్రదాయకాన్।
మద్భక్తో మదనావాసం పశ్యన్ యః ప్రజపేన్మనుం
అయుతం సోఽచిరాదేవ వాక్పతేః సమతామియాత్

తా. మంత్రసిద్ధియైన పిమ్మట ప్రయోజనములను సాధించవలయును. ఈ భద్రకాళి మంత్ర ప్రయోగములు భైరవునిచే చెప్పబడినవి. ఐశ్వర్యమును ప్రసాదించు ప్రయోగములను గాని, యోగ్యమైన కోరికలను సాధించు ప్రయోగములను గాని, ఆత్మార్థముగాని, పరార్థముగాని సాధించవచ్చును. మదనమందిరమును తదేక దృష్టితో యోగ్యముగా జూచుచు పదివేల పర్యాయములు మూల మంత్రమును జపము చేసిన యెడల శీఘ్రకాలములో బృహస్పతితో సమానమైన విద్యావంతుడగును.

శ్లో। దిగంబరోముక్తకేశః శ్మశానస్థోఽర్ధయామిని।
జపేద్యోయుతమేతస్యభవేయుస్సర్వకామనాః।

తా॥ అర్ధరాత్రి కాలమందు దిగంబరుడై, జుట్టు విరియబోసుకొని శ్మశానమందు కూర్చుండి నిర్భయముగా పదివేల పర్యాయములు మూలమంత్రమును జపము చేసిన యెడల కోరికలు సులభముగ సాధ్యమగును.

ఈ మూలమంత్రమును 128 పర్యాయములు జపముచేసి, భస్మమును అభిమంత్రించి, ఆ భస్మమును ధరింపజేసిన సమస్త దృష్టి దోషములు, జ్వరాద్యుపద్రవములు నశించును.

ఈ భద్రకాళి యంత్రమునకు యథావిధిగ సపర్యనుచేసి, పిమ్మట ఒక కుంభమునందు ఉదకముబోసి, యా యుదకమును మూలమంత్రముతో 1128 పర్యాయములు అభిమంత్రించి, యా యుదకమున స్నానము జేయించిన సమస్త భూత, ప్రేత పిశాచాదిబాధలు, అభిచారిక దోషములు శమించును.

ఈ యంత్రమును భూర్జపత్రము పైగాని, రాగిరేకు పైగాని వ్రాసి యథావిధిగా ప్రాణప్రతిష్ఠ - షోడశోపచారము చేసి ఆయంత్రమును ధరించిన వివిధములగు గ్రహబాధలు, రోగములు, అభిచారికా దోషములు, అరిష్టములు తొలగును.


Scanned with OKEN Scanner

౧ శ్రీ మహా సరస్వతీ యంత్రము

"చత్వారి వాక్పరిమితాపదాని తానీదుర్బ్రాహ్మణాయే మనీషిణాం. గుహాత్రీణి నిహితా నేంగయంతి తురీయం వాచో"మనుష్యావదన్తి' అను ఋగ్వేద ప్రమాణము చొప్పున పరా-పశ్యన్తి మధ్యమా - వైఖరీ రూపమును బొందిన శ్రీమహా సరస్వతీదేవి "చింతామణి జ్ఞానసీల ఘటకిణ్యంత రిక్షతః మహత్పూర్వాశ్చ సప్తైవసరస్వత్యః ప్రకీర్తితాః (మేరుతంత్రం) "అను వ్యాయానుసారము 1. చింతామణి సరస్వతి 2. జ్ఞానసరస్వతి. 3. నీలసరస్వతి. 4. ఘటసరస్వతి. 5. కిణి సరస్వతి. 6. అంతరిక్షసరస్వతి. 7. మహాసరస్వతి అను రూపములను బొందియున్నది. ఈ సరస్వతీ యంత్రము విద్యలను, ఐశ్వర్యములను ప్రసాదించుటలో అత్యుత్తమైనదని వేరుగ వ్రాయనక్కరలేదు. ఈ యంత్రమును రాగి రేకుపై వేయించిగాని । ఈ యంత్రకాగితమునే పటముగా కట్టించిగాని, ఈ యంత్రాధిష్ఠాత్రియైన శ్రీ సరస్వతీదేవికి "పత్రం పుష్పం. ఫలం తోయం' అనురీతిని పత్రము, పుష్పము, ఫలము, ఉదకము కుంకుమ మున్నగువానిని యథాశక్తిగ సమర్పించి నమస్కారము చేయుచు ధ్యానము చేయుచున్న యెడల మేధాశక్తి, బుద్ధికుశలత, సూక్ష్మగ్రాహకత్వము, విద్యాభివృద్ధి, పరీక్షలయందు విజయము మున్నగునవి గల్గును సమస్త కోరికలు సిద్ధించును.

ఇంతియగాక ప్రతినిత్యము ప్రాతఃకాలము నందు పంచ పూజలు చేసి మూలమంత్రమునుయథాశక్తిగ జపము చేయుచున్న యెడల ధీశక్తి ఇంద్రియ పటుత్వము, మేధాశక్తి, జ్ఞానవృద్ధి ఆరోగ్యము మున్నగునవి కలుగును.

మరియు యథాశాస్త్రముగ ప్రాణప్రతిష్ఠ జీవన్యాస, కళాన్యాసాదులొనర్చి "ఓం హ్రీం స్త్రైం హ్రీం ఓం సరస్వత్యైస్వాహా" అనుమూలమంత్రముతో షోడశోప చార పూజలు చేయుచు మూలమంత్రమును యథాశక్తిని జపించుచున్న యెడల విద్యావంతులు, జ్ఞానవంతులు నగుచు బ్రహ్మవర్చస్కులు, ఓజోవంతులు, తేజోవంతులై ప్రకాశించుచుందురు.



Scanned with OKEN Scanner

౧ శ్రీ మహా సరస్వతీ పంచపూజలు

ఓం లం పృథీవితత్వాత్మికాయై గంధతన్మాత్ర ప్రకృత్యానందాత్మికాయై ఓం హ్రీం హ్స్త్రాం హ్రీం ఓం మహాసరస్వత్యై గంధం సమర్పయామి నమః

ఓం హం ఆకాశతత్వాత్మికాయై శబ్దతన్మాత్ర ప్రకృత్యానందాత్మికాయై ఓం హ్రీం హ్స్త్రాం హ్రీం ఓం మహా సరస్వత్యై పుష్పం సమర్పయామి నమః

ఓం యం వాయుతత్వాత్మికాయై స్పర్శతన్మాత్ర ప్రకృత్యానందాత్మికాయై ఓం హ్రీం హ్స్త్రాం హ్రీం ఓం మహా సరస్వత్యై ధూప మాఘ్రాపయామి నమః

ఓం రం వహ్ని తత్వాత్మికాయై తైజసతన్మాత్ర ప్రకృత్యానందాత్మికాయై ఓం హ్రీం హ్స్త్రాం హ్రీం ఓం మహా సరస్వత్యైదీపం సందర్శయామి నమః

ఓం వం అమృత తత్వాత్మికాయై అమృతతన్మాత్ర ప్రకృత్యానందాత్మికాయై ఓం హ్రీం హ్స్త్రాం హ్రీం ఓం మహాసరస్వత్యై అమృతోపహార నైవేద్యం సమర్పయామి నమః

ఓం సం సర్వతత్వాత్మికాయై సర్వతన్మాత్ర ప్రకృత్యానందాత్మికాయై ఓం హ్రీం హ్స్త్రాం ఓం మహా సరస్వత్యై తాంబూలాది సర్వోపచార పూజాం సమర్పయామి నమః।

శ్రీ మహాసరస్వతీ మంత్ర జపవిధానము

ఆచమ్య, ప్రాణానాయమ్య, దేశకాలౌసంకీర్త్య, శ్రీ మానాముక గోత్రఃఅముక నామదేయోహం మమ ఆత్మనః కాయిక వాచిక మానసిక సాంసర్గిక చతుర్విధ పాతకదురిత క్షయద్వారా ధర్మార్థ కామమోక్ష చతుర్విధ ఫల పురుషార్థ సిద్ద్యర్థం శ్రీ మహాసరస్వతీ ప్రసాదేన మమ సకల విద్యాకదంబస్ఫుట మృదుమధుర రసభావభాసుర వాగ్విలాసదర్య గద్యపద్య రచనా చాతుర్యవివిధ తర్కాగాహిత సమస్త శాస్త్ర సాగర గరీయః ప్రతిభా దూరదృష్టిదూరశ్రవణ సమాగతానాగత వర్తమాన విజ్ఞాన స్థిరలక్ష్మీ కీర్తి లాభశత్రుపరాజయాది సదభీష్ట ఫలసిద్ధ్యర్థం శ్రీ మహా సరస్వతీ మహామంత్ర జపం కరిష్యే। తతః గురుప్రార్థనం కరిష్యే

శ్లో। వందేగురుపదద్వంద్వ మవాఙ్మానసగోచరం।
రక్తశుక్లప్రభామిశ్రమతర్క్యం త్రైపురంమహః।

ఋష్యాదిన్యాసము

అస్య శ్రీ మహాసరస్వతీ మహామంత్రస్య।
బ్రహ్మ ఋషయే నమశ్శిరసి,
పంక్తిచ్ఛందసే నమోముఖే।
శ్రీ మహాసరస్వతీ దేవతాయై నమో హృదయే
హ్స్త్రాం బీజాయనమోనాభౌ
హ్రీం శక్తయే నమో గుహ్యే।
క్లీం కీలకాయనమః పాదయోః।
శ్రీ మహాసరస్వతీ ప్రసాద సిద్ధ్యర్థే జపే వినియోగాయ నమస్సర్వాంగే।

కరన్యాసము

ఓం హ్రీం హ్స్త్రాం హ్రీం ఓం అం కం కం గం ఘం జం ఆం అంగు ష్ఠాభ్యాం నమః

ఓం హ్రీం హ్స్త్రా హ్రీం ఓం ఇం చం ఛం జం ఝం ఞం ఈం తర్జనీభ్యాం నమః

ఓం హ్రీం హ్స్త్రాం ఓం ఉం టం ఠం డం ఢం ణం ఊం మధ్యమాభ్యాం నమః

ఓం హ్రీం హ్స్త్రాం హ్రీం ఓం ఏం తం దం ధం నం ఐం అనామి కాభ్యా నమః

ఓం హ్రీం హ్స్త్రాం హ్రీం ఓం ఓం పం ఫం బం భం మం ఔం కనిష్ఠి కాభ్యాంనమః

ఓం హ్రీం హ్స్త్రాం హ్రీం ఓం అం యం రం లం వం శం షం సం హం ళం క్షం అఃకరతలకర పృష్ఠాభ్యాంనమః

హృదయన్యాసము

ఓం హ్రీం హ్స్త్రాం ఓం అం కం ఖం గం ఘం ఙం ఆం హ్స్త్రాం హృదయాయనమః

ఓం హ్రీం హ్స్త్రాం హ్రీం ఓం ఇం చం ఛం జం ఝం ఞం ఈం హ్స్త్రాం శిరసేస్వాహా

ఓం హ్రీం హ్స్త్రాం హ్రీం ఓం ఉం టం ఠం డం ఢం ణం ఊం హ్స్త్రాం శిఖాయై వషట్

ఓం హ్రీం హ్స్త్రాం హ్రీం ఓం ఏం తం థం దం ధం నం ఐం హ్స్త్రాం కవచాయహుం

ఓం హ్రీం హ్స్త్రాం హ్రీం ఓం ఓం పం ఫం బం భం మం ఔం హ్స్త్రాం నేత్రత్రయాయవౌషట్

ఓం హ్రీం హ్స్త్రాం హ్రీం ఓం అం యలరం లం వం శం షం సం హం ళం క్షః అః హ్స్త్రాః అస్త్రాయఫట్

దిగ్బంధనము

ఓం భూర్భువస్సువరోమితి దిగ్బంధః

ధ్యానము

శ్లో। నీహార హార ఘనసార సుధాకరాభాం
కళ్యాణదాం కనక చంపక దామభూషాం
ఉత్తుంగ పీనకుచ కుంభమనోహరాంగీం
వాణీం నమామి మనసా వచసాం విభూత్యై

శ్లో। సంవిద్దేవి గరీయసీ గుణనిధీ వైగుణ్య విధ్వంసినీ
మాయామోహ మందాంధ కారశమనీ తాపత్రయోన్మూలినీ
వాగ్దేవీ వదనాంబుజే వికసితా సలబోధనీ దీపికా
బ్రహ్మజ్ఞాన వివేకశుద్ధ విజయా విజ్ఞానమూర్త్యైనమః
ఇతి ధ్యాత్వాం మిత్యాది మానసోపచా రైస్సంపూజయేత్

మూలమంత్రము

ఓం హ్రీం హ్స్త్రాం హ్రీం ఓం ఐం ధీం క్లీం సౌ సరస్వత్యై స్వాహా।

అన్యగాయత్రి మంత్రము

ఐం వాగ్దేవ్యైచ విద్మహే కామరాజాయధీమహి తన్నో దేవి ప్రచోదయాత్

మంత్రసిద్ధి క్రమము

శ్లో। యశేద్వాదశ లక్ష స్యాజ్జప శ్రీ మధు రాన్వితైః
హుతేత్పలాశ పుష్పైశ్చ దశాంశం వాశతాంశకం।
ఘృతాక్తైరపి సాహస్రం హుతైర్త్రిహోద్య చంపకైః।
ఏవం సిద్ధమనుర్మం శ్రీ కామ్యకర్మాణి సాధయేత్।

౨ శ్రీ సరస్వతీ యంత్రము


మూలమంత్రము

"ఓం హ్రీం హ్రైం హ్రీం ఓం వం ధీం క్లీం సౌ సరస్వత్యై స్వాహా"

ఈ సరస్వతీ యంత్రమును రాగిరేకుపై చేయించిగాని, లేదా ఈ యంత్రకాగితము నే పటముగా కట్టించిగాని, ఈ యంత్రాధిష్ఠాత్రియైన శ్రీ సరస్వతీ దేవిని "పత్రం పుష్పం ఫలం తోయం" అను విధానమున పత్రము, పుష్పము, ఫలము, జలము, కుంకుమ మున్నగువానిని యథా శక్తిగ సమర్పించి, నమస్కారము జేయుచు. మూలమంత్రమును జపించుచున్న యెడల మేధా శక్తి, సూక్ష్మగ్రాహకత్వము, వక్తృత్వము, బుద్ధి కౌశల్యము, విద్యాభివృద్ధి, పరీక్షలయందు విజయము మున్నగునవి గలుగుచు సమస్త కోరికలు నెరవేరును.

ఇంతియగాక ప్రతినిత్యము ఉదయాస్తమయముల యందు యథావిధిగా పూజలు చేసి మూలమంత్రమును యథాశక్తిగ జపము చేయుచున్నయెడల ధీశక్తి-మేధావృద్ధి, ఇంద్రియ పటుత్వము, తేజస్సు, బలము, ఆరోగ్యము,జ్ఞానవృద్ధి రస భావ భాసురమగు వాక్పటుత్వ వాచా లత్వములు, విమర్శన జ్ఞానము, పరీక్షలయందు విజయము విద్యాప్రాప్తి సమయస్ఫూర్తి మున్నగునవి లభించును.

మరియు యథాశాస్త్రముగ ప్రాణప్రతిష్ఠాదులొనర్చి మూల మంత్రములో షోడశోపచార పూజలు జేయువారు విద్యావంతులు, మేధావంతులు, జ్ఞానవంతులు యగుచు బ్రహ్మవర్చస్సులై ప్రకాశించుచుందురు. మరియు యీ యంత్రమును పూజించుట వలన విద్యా ప్రాప్తి, మేధావృద్ధి, సమయస్ఫూర్తి, ధారణా శక్తి, గద్యపద్యరచనా చాతుర్యము,వాక్సిద్ధి, వక్తృత్వము మున్నగునవి సులభముగా సంప్రాప్తమగును.



Scanned with OKEN Scanner

శ్రీ లక్ష్మి గణేశమహాయంత్రము


మూలమంత్రము :- "ఓం శ్రీం హ్రీం క్లీం గ్లౌం గం గణపతయే వరవరద సర్వజనం మే వశ మానయ స్వాహా"

"ఓం సర్వవిఘ్నైర్న బాధతే" అనుశృతి ప్రకారము ఈ యంత్రమును, రాగిరేకుపై వేయించిగాని, ఈ యంత్రకాగితమునే పటముగా కట్టించిగాని, ఈ యంత్రాధిష్ఠానమై యున్న శ్రీ లక్ష్మిగణేశునకు "పత్రం పుష్పం ఫలం తోయం" అనురీతిగా పత్రము, పుష్పము, ఫలము, ఉదకము మున్నగువానినియథాశక్తిగ సమర్పించి. నమస్కరించి మూలమంత్రమును జపించుచున్న యెడల సకలవిఘ్నములు తొలగుచు వివిధ కోరికలు నెరవేరును. ఇంతియగాక ప్రతినిత్యము ప్రాతఃకాలమందు యథావిధిగా పంచపూజలు చేసి మూలమంత్రమును జపించువారు సర్వ కార్య విజయమును విఘ్న నివృత్తిని, ఐశ్వర్య వృద్ధిని, సంతతిని, గౌరవమును బడయుచుందురు.

మరియుయథాశాస్త్రముగ ప్రాణప్రతిష్ఠాదు లొనర్చి పై మూలమంత్రమును షోడశోపచార పూజలు చేయువారు వివిధములగు ఐశ్వర్య సుఖభోగములను, సర్వజన ప్రియత్వమును, సభాజయమును సర్వోపద్రవ నివృత్తిని, ఆరోగ్యమును శత్రువిజయమును బొందుదురు.



శ్రీ శరభేశ్వర మహా యంత్రము



Scanned with OKEN Scanner

శ్రీ సుబ్రహ్మణ్య యంత్రము


ఈ సుబ్రహ్మణ్యయంత్రము సర్వవిధములగు వివాహదోషములను పోగొట్టుటలో వత్యుత్తమమైనది. మరియు నీయంత్ర ప్రభావముచే యెట్టి కఠినతరమైన కార్యము నైనను సులభముగా సాధించవచ్చును.

ఈ యంత్రమును ఒక రాగిరేకుపై వేయించి గాని ఈ యంత్రకాగితము నే పటముగా కట్టించి గాని ఈయంత్రాధిష్ఠానమై యున్న శ్రీసుబ్రహ్మణ్యేశ్వరుని ప్రతినిత్యము ప్రాంతఃకాలము నందు మనంబున ధ్యానించుచు "పత్రం పుష్పం ఫలం తోయం" అను శాస్త్రానుసారము పత్రం పుష్పం ఫలం ఉదకము కుంకుమ మున్నగువానిని సమర్పించి నమస్కరించుచున్న యెడల స్త్రీ పురుషులకు గల సంతాన సంబంధమగు దోషములు నివృత్తియై సంతానమును బడయుదురు.

మరియు నీ యంత్రమునకు యథావిధిగా పంచపూజలను చేయుచూ మూలమంత్రమును యథాశక్తిగ జపము చేయుచున్న ఎడల సమస్తమగు వ్యాధులు సంతానదోషములు నశించుటయేగాక సమస్త కార్యములు సులభముగ సిద్ధించును

ఇంతియుగాక నీయంత్రమునకు జీవన్యాస ప్రాణన్యాస కళాన్యాసాదులను విధి విహితముగ జరిపి. ప్రాణ ప్రతిష్ఠను జేసి, "ఓం సాంశరవణభవ" అనుమూలమంత్రముతో షోడశోప చారపూజలు చేసి, పిమ్మట మూలమంత్రమును యథాశాస్త్రీయముగ జపముచేసిన యెడల సమస్త కోరికలు సిద్ధించును. సంతానదోషములు నశించి దీర్ఘాయుష్మంతమగు సంతానము గలుగును. అసాధ్యవ్యాధులు, దీర్ఘ వ్యాధులు నశించి ఆరోగ్యము సంప్రాప్తించును.

ఈ యంత్రమును సుబ్రహ్మణ్య విగ్రహముల దిగువను యథాశాస్త్రముగ ప్రతిష్ఠ జేసిన యెడల సమస్త శుభములు, అభివృద్ధి సంతానభోగభాగ్యాది వృద్ధియు గలుగును.



Scanned with OKEN Scanner

శ్రీ సుబ్రహ్మణ్య పంచ పూజలు

ఓం సాం శరవణభవ ఓం లం పృథివీతత్త్వాత్మనే గంధతన్మాత్ర ప్రకృత్యానందాత్మకాయ శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరాయ గంధం సమర్పయామి నమః

ఓం సాం శరవణభవ ఓం హం ఆకాశతత్త్వాత్మనే శబ్దతన్మాత్ర ప్రకృత్యానందాత్మకాయ శ్రీ సుబ్రహ్మణ్యే శ్వరాయ పుష్పం సమర్పయామి నమః

ఓం సాం శరవణభవ ఓం యం వాయుతత్త్వాత్మనే స్పర్శతన్మాత్ర ప్రకృత్యానందాత్మకాయ శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరాయ ధూపమా ఘ్రాపయామి నమః

ఓం సాం శరవణభవ ఓం రం వహ్నితత్త్వాత్మనే తైజస తన్మాత్ర ప్రకృత్యానందాత్మకాయ శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరాయ దీపందర్శయామి నమః

ఓం సాం శరవణభవ ఓం వం అమృత తన్మాత్ర ప్రకృత్యానందాత్మకాయ శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరాయ అమృతోప హార నైవేద్యం సమర్పయామి నమః ।

ఓం సాం శరవణభవ ఓం సం సర్వతత్త్వాత్మనే సర్వతన్మాత్ర ప్రకృత్యానందాత్మకాయ శ్రీసుబ్రహ్మణ్యేశ్వరాయతాంబూలాది సర్వోపచార పూజాం సమర్పయామినమః

సుబ్రహ్మణ్య మంత్రజపవిధానము

ఆచమ్య ప్రాణా నాయమ్య, దేశకాలౌ సంకీర్త్య, శ్రీమానా ముక గోత్రఃఅముక నామధేయో ధర్మపత్నీ సమేతోఽహం మమాత్మనస్స కుటుంబస్య జన్మ జన్మాంతరోపార్జిత కాయిక వాచిక మానసిక సాంసర్గిక చతుర్విధ పాతక మహాపాతకోపపాతక దురితక్షయద్వారా సుబ్రహ్మణ్యేశ్వర ప్రసాదేన సర్వాపచ్ఛాంతి పూర్వక దీర్ఘాయుర్విపుల ధన కళత్ర పుత్ర పౌత్రాద్యనవచ్ఛిన్న సంతతి వృద్ధి స్థిరలక్ష్మీ కీర్తిలాభ శత్రుపరాజయాది సదభీష్టఫల సిద్ధ్యర్థం శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర మహామంత్ర జపం కరిష్యే ।

ఋష్యాదిన్యాసము

అస్య శ్రీసుబ్రహ్మణ్యేశ్వర మహామంత్రస్య,
ఈశ్వర ఋషయేనమ శ్శిరసి ।
పం క్తి ఛందసే నమోముఖే
శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరో దేవతాయై నమోహృదయే ।
ఓం సాం బీజాయ నమో నాభౌ ।
ఓం శరవణభవ శక్తయే నమోగుహ్యే ।
ఓం స్వాహా కీలకాయనమః పాదయోః ।
శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర ప్రసాద స్సిద్ధ్యర్థే జపే వినియోగాయ నమస్సర్వాంగే ।

కరన్యాసము

ఓం శరవణభవ సాం అంగుష్ఠాభ్యాం నమః ।
ఓం శరవణభవ సీం తర్జనీభ్యాం నమః ।
ఓం శరవణ భవసూం మధ్యమాభ్యాంనమః ।
ఓం శరవణభవ సైం అనామి కాభ్యాంనమః ।
ఓం శరవణ భవ సౌం కనిష్ఠి కాభ్యాంనమః ।
ఓం శరవణభవ సః కరతలకరపృష్ఠాభ్యాంనమః ॥

హృదయన్యాసము

ఓం శరవణభవ సాం హృదయాయనమః ।
ఓం శరవణభవ సీం శిరసే స్వాహా ।
ఓం శరవణభవ సూం శిఖాయై వషట్ ।
ఓం శరవణభవ సైం కవచాయహుం
ఓం శరవణభవ సౌం నేత్రత్రయాయవౌషట్
ఓం శరవణభవ సః అస్త్రాయఫట్

దిగ్బంధనము

ఓం భూర్భువస్సువరోమితి దిగ్బంధః

ధ్యానము

శ్లో ।
షడ్వక్త్రంశిఖివాహనం త్రినయనం చిత్రాంబరాలంకృతం
శక్తిం వజ్రమసిం త్రిశూల మభయం ఖేటం ధనుశ్చక్రకం
పాశం కుక్కుట మంకుశం చవరదం దోర్భిర్దధానంసదా
ధ్యాయేదీప్సిత సిద్ధిదం శివసుతం వందే సురారాధితం ।
ఇతిధ్యాత్వా, మానసోపచారైఃపూజయేత్

మూలమంత్రము

ఓం సాం శరవణభవ.

మంత్రాంతరము

ఓం క్రీం క్లీం హ్రీం ఐం ఈం సాం శరవణభవ సుబ్రహ్మణ్యాయనమః

మంత్రసిద్ధిక్రమము

ఈ సుబ్రహ్మణ్య యంత్రమును యథాశాస్త్రీయముగా పూజించుచు మూలమంత్రమును పునశ్చరణ నియమముల ననుసరించి లక్షపర్యాయములు జపము, జపదశాంశము హోమము, హోమదశాంశము తర్పణము, తర్పణ దశాంశము మార్జనము, తద్దశాంశము భూతతృప్తియు జేసిన యెడల మంత్రసిద్ధియగును. మంత్రసిద్ధియైన పిమ్మట కామ్య కర్మను సాధించవలయును.

మంత్ర ప్రయోజనక్రమము

ఈ సుబ్రహ్మణ్య యంత్రమును రాగి రేకు పైగాని, వెండి రేకుపైగాని యథావిధిగా వేసి ప్రాణప్రతిష్ఠ స్థాపనాదులు చేసి యంత్రవీర్యసిద్ధికై మూలమంత్రమును 10000 పర్యాయములు జపముచేసి ఆ జపమును యంత్రమునకు ధారాదత్తము చేసి ఆ యంత్రమును ధరించినయెడల పలు విధములగు వంధ్యా దోషములు, సంతాననష్టములు తొలగి దీర్ఘాయుష్యములు సంతానము గలుగును.

ఈ యంత్రమును ప్రతినిత్యము పూజించుచుకరవీరపుష్పము లతో హోమము చేసిన యెడల సర్వము వశ్యమగును. గుగ్గిలముతో హోమము చేసినయెడల గ్రహభూత ప్రేతపిశాచాది బాధలుతొలగును. ఆజ్యము తిలలు కలిపి హోమము చేసిన యెడల దీర్ఘవ్యాధులు అసాధ్య వ్యాధులు తొలగును.

ఈ యంత్రమును రాగిరేకుపై వేయించి జీవన్యాస ప్రాణన్యాస కళాన్యాసాదులను చేసి, ప్రాణ ప్రతిష్ఠను జేసియంత్ర చైతన్య ప్రాప్తికిని బలవీర్య వృద్ధికిని మూలమంత్రమును 40000 పర్యాయములుజపమును. జపదశాంశము సంపాతాజ్యహోమమును చేసి యంత్రమునకు ధారాదత్తముచేసి ఆ యంత్రమును సుబ్రహ్మణ్య విగ్రహము క్రిందను యథాశాస్త్రీయముగా స్థాపించిన యెడల జన్మజన్మాం తరములనుండి సంప్రాప్తమైన కర్మ దోషములు, నాగశాపాదులు మున్నగు సమస్తదోషములు నశించి ఆరోగ్యము, ఐశ్వర్యము స్థిరసంతానము గలుగును.


మరియు ప్రతినిత్యము పురశ్చరణవిధితో మంత్ర యంత్ర సిద్ధిని జేసికొన్నయెడల అనంతమైన సర్వశుభములు గలుగును. యంత్రమును గ్రామదేవతా ఆలయములందు ప్రతిష్ఠించిన నా గ్రామమునందుగూడా పైశుభములుగలుగును. ఆగ్రామము సర్వవిధముల అభివృద్ధిగా నుండును.

Scanned with OKEN Scanner

శ్రీ వీరభద్ర యంత్రము

ఈ వీరభద్రయంత్రము శీఘ్రసిద్ధి ప్రదమైనది. దీని దేవేంద్రుడు పూజించి గొప్ప ఉపద్రవమునుండి విముక్తులై యున్నారు. ఈ యంత్రమును రాగి రేకుపై వేయించిగాని, ఈ యంత్రకాగితమునే పటముగా కట్టించిగాని, ప్రతిదినము పూజించి మూలమంత్రమును జపముచేయువారు శ్రీ వీరభద్రుని అనుగ్రహము వలన సమస్త కోరికలను బడయుచుందురు. మరియు శత్రుబాధలనుండి విముక్తులగుదురు. ఈ యంత్రమునకు యధాశాస్త్రముగ ప్రాణప్రతిష్ఠాదులొనర్చి 40000 జపమును తద్దశాంశమును హోమమును తర్పణ మార్జనాదికములను చేసి అజ పాదులను యంత్రమునకు ధారాదత్తము చేసి ధరించినయెడల వివిధోపద్రవములు నివృత్తి అగును. అత్యన్తక్లిష్టదశలోనున్నవారు, ప్రబల శత్రువృద్ధి శత్రుభయములు కలవారు క్లిష్టతరమగు వ్యాజ్యములు గలవారు ఈ యంత్రమును ధరించిన సర్వత్రసుఖము, శత్రు విజయము, వ్యవహారవిజయము మున్నగు వానిని సులభముగ బడయుదురు.

ఈ యంత్రమునకు "పత్రం పుష్పం ఫలం తోయం" అన్నట్లు యధాశక్తిని పత్రము, పుష్పము, ఉదకము, గంధము తాంబూలములున్నగువానిని సమర్పించి నమస్కారముచేసి ప్రతినిత్యము ప్రార్థించుచున్న యెడల శత్రు విజయము, మనశ్శాంతి కలుగును. మరియు ఈ యంత్రమునకు యధావిధిగ పంచపూజలు చేసి ప్రతినిత్యము మూలమంత్రమును జపము చేయువారలకు వాంఛాసిద్ధి, శత్రువిజయము, కార్యసిద్ధి రాజ పూజ్యత మున్నగునవి కలుగును. ఇంతియగాక ప్రతినిత్యము యథాశాస్త్రముగ, షోడశోపచార పూజలను జేయుచూ "ఓం హ్రాం హ్రీం హ్రూం ఘోరాయ ఘోరతరాయ మహారౌద్రాయ వీరభద్రాయ జ్వాలామాలినే సర్వ దుష్టోపసంహర్త్రే హుం ఫట్ స్వాహా" అను మూలమంత్రమును జపముచేయుచుండిన, అతి క్లిష్టమైన శత్రువులను సులభముగ జయించుట మహావాంఛాసిద్ధి భూతప్రేతపిశాచాది గ్రహ బాధలు తొలగుట, గౌరవము యశోవృద్ధి కలుగును.



Scanned with OKEN Scanner

శ్రీ వీరభద్ర పంచపూజలు

ఓం లం పృథివీతత్వాత్మనే గంధతన్మాత్ర ప్రకృత్యానందాత్మకాయ శ్రీ వీరభద్రాయ గంధం సమర్పయామి నమః

ఓం హం ఆకాశతత్వాత్మనే శబ్దతన్మాత్ర ప్రకృత్యానందాత్మకాయ శ్రీ వీరభద్రాయ పుష్పం సమర్పయామి నమః

ఓం యం వాయుతత్వాత్మనే స్పర్శతన్మాత్ర ప్రకృత్యానందాత్మకాయ శ్రీ వీరభద్రాయ ధూపమా ఘ్రాపయామి నమః

ఓం రం వహ్ని తత్వాత్మనే తైజసతన్మాత్ర ప్రకృత్యానందాత్మకాయ శ్రీ వీరభద్రాయ దీపం సందర్శయామి నమః

ఓం వం అమృతతత్వాత్మనే అమృతతన్మాత్ర ప్రకృత్యానందాత్మకాయ శ్రీ వీరభద్రాయ అమృతోపహార నైవేద్యం సమర్పయామి నమః

ఓం సంసర్వతత్వాత్మనే సర్వతన్మాత్ర ప్రకృత్యానందాత్మకాయ శ్రీ వీరభద్రాయ సర్వోపచారపూజాంసమర్పయామి నమః ।

శ్రీ వీరభద్రమంత్ర జపవిధానము

ఆచమ్య, ప్రాణానాయమ్య, దేశ కాలౌసంకీర్త్య, శ్రీమానాముక గోత్రఃఅముక నామధేయోఽహం శ్రీ వీరభద్ర ప్రసన్న తాప్రాప్తి పూర్వక శ్రీ వీరభద్ర ప్రసాదసిద్ధ్యర్థం శ్రీ వీరభద్ర ప్రసాదేన సర్వాపవాప్తిపూర్వకదీర్ఘాయుర్విపుల ధన కళత్రపుత్ర పౌత్రాద్యనవచ్ఛిన్న సంతతివృద్ధి స్థిరలక్ష్మీ కీర్తి లాభశత్రుపరజయాదిసదభీష్టఫలసిద్ధ్యర్థం మమలోకేవా సభాయాం రాజద్వారే వ్యవహారే శత్రుసంఘే సర్వత్ర యశోవిజయ ప్రాప్త్యర్థం శ్రీ వీరభద్రమహామంత్రజపం కరిష్యే । తతః గురు ప్రార్థనం కరిష్యే ।

శ్లో ॥ వందేగురుపదద్వంద్వ మవాఙ్మానసగోచరం ।
రక్తశుక్ల ప్రభామిశ్రమతర్క్యం త్రైపురం మహః ।

ఋష్యాదిన్యాసము

అస్య శ్రీ వీరభద్ర మహామంత్రస్య ।
పరబ్రహ్మ ఋషయే నమ శ్శిరసి,
శ్రీ వీరభద్రో దేవతాయై నమో హృది ।
ఓం బీజాయనమో నాభౌ
స్వాహా శక్తయేనమోగుహ్యే ।
సర్వదుష్టసంహారాయ కీలకాయనమః పాదయో
శ్రీ వీరభద్ర ప్రసాద సిద్ధ్యర్థే జపే వినియోగాయ నమస్సర్వాంగే ।

కరన్యాసము

ఓం హ్రాం హ్రీం హ్రూం అంగుష్ఠాభ్యాం నమః
ఘోరాయ ఘోరతరాయ తర్జనీభ్యాం నమః
మహారౌద్రాయ మధ్య మాభ్యాం నమః
వీరభద్రాయ జ్వాలా మాలినే అనామి కాభ్యా నమః
సర్వదుష్టాన సంహర్త్రే కనిష్ఠి కాభ్యాంనమః
హుం ఫట్ స్వాహా కరతల కర పృష్ఠాభ్యాంనమః

హృదయన్యాసము

ఓం హ్రాం హ్రీం హ్రూం హృదయాయనమః
ఘోరాయ ఘోరతరాయ శిరసే స్వాహా
మహారౌద్రాయ శిఖాయై వషట్
వీరభద్రాయ జ్వాలామాలినే కవచాయహుం
సర్వదుష్టాన సంహర్త్రే నేత్రత్రయాయవౌషట్
హుం ఫట్ స్వాహాఅస్త్రాయఫట్

దిగ్బంధనము

ఓం భూర్భువస్సువరోమితి లోకత్రయేణ దిగ్బంధః

ధ్యానము

శ్లో ॥ విద్యుత్స్ఫులాలోచనముగ్రకేశం
బాలేందుదంష్ట్రారుణశోభితాననం
సునీలగాత్రం జటయావృతాస్యం ।
వక్త్రం లలాటేభసిత త్రిపుండ్రం ।
ఇతి ధ్యాత్వా మానసోపచారైస్సంపూజయేత్ ।

మూలమంత్రము

ఓం హ్రాం హ్రీం హ్రూం ఘోరాయ ఘోరతరాయ మహారౌద్రాయ వీరభద్రాయ జ్వాలామాలినే సర్వదుష్టాన సంహర్త్రే హుంఫట్ స్వాహా ।

మంత్రసిద్ధి క్రమము

ప్రతినిత్యము ఉదయా స్తమయముల యందు యథావిధిగా శ్రీ వీరభద్రయంత్రమును పూజించుచు, మూలమంత్రమును లక్షపర్యాయములు జపమును, తద్దశాంశము హోమమును, తద్దశాంశము తర్పణ మార్జన భూతతృప్తులను జేసినయెడల మంత్రసిద్ధియగును. ఈ వీరభద్ర మహాసిద్ధికై మంత్రపురశ్చరణమును జేయుదినములలో బ్రహ్మచర్యవ్రతనిష్ఠుడై యుండవలయును.

మంత్ర ప్రయోజన క్రమము

ఈ యంత్రమును ప్రతినిత్యము పూజించుచు యంత్ర వీర్య సిద్ధికిని, చైతన్య ప్రాప్తికిని 40000 పర్యాయములు మూల మంత్ర జపమును, తద్దశాంశముహోమమును, యథావిధిగా తర్పణమార్జనాదులను చేసి, ఆ జపాదికములను యంత్రమునకు ధారాదత్తముచేసి, ఆ యంత్రమును ధరించిన యెడల సకలోపద్రవములు నివృత్తియగును. మరియు శత్రువిజయము వ్యవహారములలో విజయము మున్నగునవి గలుగును.

ఈ యంత్రమును ప్రతినిత్యము పూజించుచు, పదివేల పర్యాయములు మూలమంత్రమును జపముచేసి, జలము నభిమంత్రించి యాజలమును గ్రహ భూత ప్రేత పిశాచాద్యావేశితమయిన వారికి స్నానము చేయించిన యెడల నాగ్రహభూత ప్రేత పిశాచాదులవలన గలిగిన ఉపద్రవములు, బాధలు తొలగును. ఈ యంత్రమును పూజచేసి 20000 పర్యాయములు భస్మమును అభిమంత్రించి ఆ భస్మమును భూతజ్వరాదులు గల వారిచే ధరింపజేసిన భూతజ్వరము నివారణమగును.


ఈ యంత్రమునకు ప్రాణ ప్రతిష్ఠ - జీవ న్యాస కళాన్యాసా దులను, యథావిధిగా జేసి యంత్రవీర్య సిద్ధికై మూలమంత్రమును 21000 పర్యాయములు జపముజేసి ఆ యంత్రమును గ్రామ మధ్యమునందు స్థాపనము చేసిన యెడల నా గ్రామములో గల ఉపద్రవములు గ్రహాదిబాధలు పశువులు, ప్రజలు మున్నగు వారికి గల ఆధిభౌతిక దుఃఖములు, వ్యాధులు మున్నగునవి తొలగును. ఈ యంత్రమును స్థాపించిన పిమ్మట, మా గుప్త నామ్నలో వ్రాయబడిన ప్రకారము గ్రామదిగ్బంధనము చేసినయెడల నా గ్రామము సర్వప్రకారముల వృద్ధిపొందును. ఆ గ్రామమందు ప్రజలు పశువులు మున్నగు వివిధ జీవరాసులు సౌఖ్యవంతులుగాను, ఆరోగ్యవంతులుగాను వృద్ధి ప్రదముగాను వుండును.

Scanned with OKEN Scanner

శ్రీ ఆంజనేయ యంత్రము

ఈ ఆంజనేయ యంత్రము అత్యద్భుతమైన మహిమగలది. ఈ యంత్రమును రాగిరేకుపై వేయించిగాని, ఈ యంత్రకాగితమునే పటముగా కట్టించిగాని, ప్రతినిత్యము యంత్రాధిష్ఠానమై వున్న శ్రీ ఆంజనేయస్వామికి "పత్రం పుష్పం ఫలం తోయం" అను రీతిగ పత్రము పుష్పము, ఫలము, ఉదకము, గంధము, గంగ సింధూరమమున్నగునవి యథాశక్తిగ సమర్పించి నమస్కరించి ధ్యానము చేసినయెడల సమస్త కోరికలు నెరవేరును. భూతప్రేత పిశాచాది బాధలు తొలగును. శత్రు విజయము, వ్యవహారవిజయము మున్నగునవి సంప్రాప్తమను మరియు ఈ యంత్రమునకు యథావిధిగా పంచపూజలు చేసి మూలమంత్రమును యథాశక్తిని జపము చేసిన యెడల వివిధము లగు కష్టములు, దీర్ఘఆనా రోగ్యములు, శత్రుభయము, బ్రహ్మ రాక్షసాది కఠినశత్రు గ్రహబాధలు మున్నగునవి. తొలగిసుఖ ఆరోగ్యజయములను బడయుదురు.

ఇంతియగాక ఈ యంత్రమునకు యథాశాస్త్రముగా ప్రాణప్రతిష్ఠాదులొనర్చి "హ్రాం హ్రీం హ్రూం హ్రైం హ్రౌం హ్రః హనుమతే నమః" అను మూలమంత్రముతో షోడశోపచార పూజలు జేయుచు మంత్ర జపమును చేయు వారలకు సర్వకార్యసిద్ధి సౌఖ్యము, జయము, పిశాచ బ్రహ్మరాక్షసాది బాధానివృత్తి, శత్రుహాని, శత్రువిజయము మున్నగునవి అద్భుతముగా శీఘ్ర కాలములో తప్పక కలుగును. పై ప్రకారము యథాశాస్త్రముగా ఆ ఆంజనేయ మంత్ర యంత్రాదులను పాపించువారిని దర్శించిన మాత్రమున భూత ప్రేత పిశాచాది బాధలు, ఉపద్రవములు మున్నగునవి తొలగిపోవును. మిక్కిలి ఆశ్చర్యముగానుండును. ఈ ఆంజనేయ యంత్రమును రాగిరేకుపై చెక్కించి ఆ యంత్రముపైన ఆంజనేయ విగ్రహమును యథాశాస్త్రముగా పెట్టి ప్రతిష్ఠాపన చేసిన యెడల నహోర్ల ప్రదక్షిణము చేయువారలకు సమస్తరోగములు దీర్ఘరోగములు, భూత ప్రేత పిశాచ బ్రహ్మ రాక్షసాది బాధలు తొలగిపోవును.



శ్రీ ఆంజనేయ పంచపూజలు

హౌం హ్స్ఫ్రేం ఖ్ఫ్రేం హ్స్రౌం హ్స్ఖ్ఫ్రేం హ్సౌం హనుమతే ఓం లం పృథివీతత్త్వాత్మకం గంధం సమర్పయామి నమః

హౌం హ్స్ఫ్రేం ఖ్ఫ్రేం హ్స్రౌం హ్స్ఖ్ఫ్రేం హ్సౌం హనుమతే ఓం హం ఆకాశ తత్త్వాత్మకం పుష్పం సమర్పయామి నమః

హౌం హ్స్ఫ్రేం ఖ్ఫ్రేం హ్స్రౌం హ్స్ఖ్ఫ్రేం హ్సౌం హనుమతే ఓం యం వాయుతత్త్వాత్మకం ధూపమాఘ్రాపయామి నమః

హౌం హ్స్ఫ్రేం ఖ్ఫ్రేం హ్స్రౌం హ్స్ఖ్ఫ్రేం హ్సౌం హనుమతే ఓం రం వహ్ని తత్త్వాత్మకం దీపం దర్శయామి నమః

హౌం హ్స్ఫ్రేం ఖ్ఫ్రేం హ్స్రౌం హ్స్ఖ్ఫ్రేం హ్సౌం హనుమతే ఓం వం అమృతతత్త్వాత్మకం నైవేద్యం సమర్పయామి నమః

హౌం హ్స్ఫ్రేం ఖ్ఫ్రేం హ్స్రౌం హ్స్ఖ్ఫ్రేం హ్సౌం హనుమతే ఓం సం సర్వతత్త్వాత్మకం తాంబూలాది సర్వోప చారపూజాం సమర్పయామి నమః

ఋష్యాదిన్యాసము

అస్య శ్రీ ఆంజనేయ మహామంత్రస్య
శ్రీ రామచంద్ర ఋషిః ।
జగతీ ఛందః శ్రీ హనుమాన్ దేవతా । హ్స్రౌం బీజం ।
హ్స్ఫ్రేం శక్తిః హ్స్ఫ్రేంకీలకం ।
శ్రీ హనుమత్ప్రసాదేన మమ సర్వేష్ట సిద్ధయే జపే వినియోగః ।

కరన్యాసము

హౌం అంగుష్ఠాభ్యాం నమః ।
హ్స్ఫ్రేం తర్జనీభ్యాం నమః ।
ఖ్ఫ్రేం మధ్య మభ్యాంనమః ।
హ్స్రౌం అనామి కాభ్యాంనమః ।
హ్స్ఖ్ఫ్రేం కనిష్ఠ కాభ్యాంనమః ।
హ్సౌం కరతలకరపృష్ఠాభ్యాంనమః ।

హృదయన్యాసము

హౌం హృదయాయనమః ।
హ్స్ఫ్రేం శిరసే స్వాహా ।
ఖ్ఫ్రేంశిఖా యై వషట్ ।
హ్స్రౌం కవచాయ హుం ।
హ్స్ఖ్ఫ్రేం నేత్రత్రయాయవౌషట్
హ్సౌం అస్త్రాయఫట్

దిగ్బంధనము

ఓం భూర్భువస్సువరోమితి దిగ్బంధః

ధ్యానము

శ్లో ॥ బాలార్కాయ తతేజసం త్రిభువన ప్రక్షోభకంసుందరం
సుగ్రీవాది సమస్తవానరగణైః సంసేవ్య పాదాంబుజం
నాదేనైవ సమ స్తరాక్షసగణాన్ సంత్రాసయంతం ప్రభుం
శ్రీ మద్రామపదాంబుజస్మృ తిరతం ధ్యాయామి
వాతాత్మజం

అనంతరమున పంచపూజలు చేసి గురువందనము చేయవలెను.

మూలమంత్రము

హౌం హ్స్ఫ్రేం ఖ్ఫ్రేం హ్స్రౌం హ్స్ఖ్ఫ్రేం హ్సౌం హనుమతే నమః
(12 అక్షరముల మంత్రము)

ఆంజనేయ గాయత్రీ మంత్రము

ఆంజనేయాయ విద్మ హే వాయుపుత్రాయ ధీమహీ । తన్నో హనుమాన్ ప్రచోదయాత్ ॥

ఈ మంత్రములను ప్రతినిత్యము జపముచేసిన యెడల సర్వ కోరికలు సిద్ధించును పైనవ్రాసిన ఫలములు తప్పక కలుగును.

మంత్ర ప్రయోజన క్రమము

మంత్రమహార్ణవే :

శ్లో ॥ ఏవంధ్యాత్వా జపేదర్క సంఖ్యసంజిత మానసః
దశాంశంజుయా వ్రీహిన్ప యోద ధ్యాజ్య సంయుతాన్
ఏవంసిద్ధేమహామంత్రీ న్యసరేష్టం ప్రసాధయేత్ ।

తా॥ ఈ యంత్రమునకు యధాశాస్త్రీయముగా పూజ చేయుచు పంద్రెండువేలు జపమును, తద్దశాంశము పాలు. పెరుగు. నెయ్యి. వీనితో కలిపిన ధాన్యముతో హోమముచేసినయెడల మంత్రసిద్ధి యగును. పిమ్మట స్వకీయ కార్యములకును, ఇతరుల శ్రేయస్సుకొరకును కామ్యకర్మలను సాధించవలయును.

మంత్రమహార్ణవే :

శ్లో ॥ కదళీబీజ పూరామ్రఫలైర్హుత్వా సహస్రకం, ।
ద్వావింశతింబ్రహ్మచారీన్ విప్రాన్ సంభోజయేదథ
ఏవం కృతే మహాభూతవిషచౌరాద్యుపద్రవా ॥
నశ్య న్తిక్షణమా త్రేణ దేవ్యష్టతద్గ్రహాదానవా ! ఇత్యాది


తా॥ అరటిపళ్ళు, జామ, మాదీఫలములు, మామిడి పండ్లతో నెయ్యిపర్యాయములు హోమముచేసి ౨౦ మంది విప్రబ్రహ్మ చారుల కుభోజనము పెట్టిన యెడల మహాభూతముల వల్లను గాని, విషమువల్లనుగాని దొంగలవల్లను గాని సంప్రాప్తమైన ఉపద్రవములు క్షణమాత్రములో నశించును. భూత ప్రేత పిశాచ బ్రహ్మరాక్షసాది బాధలు తొలగును. ఈ మంత్రములో ౧౦౮ పర్యాయములు జలమును అభిమంత్రించి త్రాగించిన యెడల గ్రహ, భూత, పిశాచాది బాధలు వెంటనే తొలగుట, ఈ మంత్రమును రాత్రి కాలములో పదిదినములు వరుసగా రోజు ఒక్కింటికి తొమ్మిది వందల చొప్పున జపముచేసిన ఏడల రాజులవల్లను శత్రువుల వల్లను సంప్రాప్తమైన భయములొలగును. కోర్టువ్యవహారముల యందు విజయమును సంభవించును. అభిచారిక జ్వరములు భూతజ్వరములు మున్నగువానికి జలము, భస్మము అభిమంత్రించి జలమును త్రాగించి. కోపములో వాభస్మముచే తాడనమొనర్చిన యెడల మూడు దినములలో వా జ్వరములు నశించును. ఏ వ్యాధికైనను, ఔషధమును ఈ మంత్రముతో అభిమంత్రించి సేవించిన యెడల వెంటనే రోగములు నశించి నిశ్చయముగ ఆరోగ్యవంతుడగును. యుద్ధమునకు వెళ్లునప్పుడు యీమంత్రములో పాలను అభిమంత్రించి వాక్షీరములను త్రాగివెళ్ళిన యెడల తప్పక జయము లభించును.

Scanned with OKEN Scanner

శ్రీ స్వప్నాంజనేయ యంత్రం

ఈ శ్రీస్వప్నాంజనేయ యంత్ర మంత్రముల నుపాసించిన యెడల దూరదృష్టి - భూత భవిష్యద్వర్తమానముల యందలి సమస్త ఫలా ఫలములు స్పష్టముగ తెలియగలవు. ఈ స్వప్నాంజనేయ విద్య అతీతానాగత వర్తమానములను తెలియజేయుటలో అగ్రగణ్యమైనది.

ఈ స్వప్నాంజనేయ యంత్రమును ఒక రాగిరేకుపై చెక్కించి, శిల్పిహస్త శస్త్రఘాత తదితర దోషనివారణమునకై యంత్రశోధనము పంచగవ్య, పంచామృత కుశోదకములచే అభిషేచన మార్జనములను యథాశాస్త్రీయముగ జేసి "యంత్ర రాజాయ విద్మహే వర ప్రదాయ ధీమహి తన్నోయంత్రః ప్రచోదయాత్‌" అను యంత్ర గాయత్రీ మంత్రమును 108 పర్యాయములు యంత్రమును స్పృశించుచు అభిమంత్రించవలయును. పిమ్మట ఓం హ్రీం దూరదృష్టి సమాగతానాగత వర్తమాన సర్వలోకవృత్తాంతవిజ్ఞానం హనుమన్ మమ దేహి దేహి స్వాహా అను మూలమంత్రముచే యంత్రముపై హనుమంతుని ఆవాహనముజేసి, సంజీవనీ మంత్రమును జపము చేసి జీవత్వమును కల్పించి, తర్వాత ప్రాణ ప్రతిష్ఠ జీవన్యాస కళాన్యాసాదులు యథాశాస్త్రీయముగ జేసి, యంత్రమునకు ఆవరణార్చనాదులతో షోడశోపచార పూజలను గావించి స్వప్నహనుమాన్ మహా మంత్రమును యథాశాస్త్రీయముగ ఉపాసించిన యెడల దూరదృష్టి దూరశ్రవణాది సామర్థ్యము, భూత భవిష్యద్వర్తమానముల యందలి సర్వవృత్తాంత విజ్ఞానము, సమయస్ఫూర్తి వాక్సిద్ధియున్నగునవి సంప్రాప్తించును. ఈ స్వప్నాంజనేయయంత్ర మంత్రముల నుపాసించినయెడల భూత భవిష్యద్వర్తమానముల యందుగలుగు వివిధ ఫలాఫలములు చూచినట్లుగా చెప్ప గలుగుటలో అతిశయోక్తి ఎంత మాత్రమును గన్పింపదు.



శ్రీ స్వప్నాంజనేయ పంచపూజలు

ఓం లం పృథ్వి తత్వాత్మనే గంధతన్మాత్ర ప్రకృత్యానందాత్మకాయ శ్రీ స్వప్నాంజనేయాయ గంధః సమర్పయామి నమః

ఓం అకాశతత్వాత్మనే శబ్దతన్మాత్ర ప్రకృత్యానందాత్మకాయ శ్రీ స్వప్నాంజనేయాయ పుష్పం సమర్పయామి:

ఓం యం వాయుతత్వాత్మనే స్పర్శతన్మాత్ర ప్రకృత్యానందాత్మకాయ శ్రీ స్వప్నాంజనేయాయ ధూపమాఘ్రాపయామి నమః

ఓం రం వహ్ని తత్వాత్మనే తైజసతన్మాత్ర ప్రకృత్యానందాత్మకాయ శ్రీ స్వప్నాంజనేయాయ దీపంసం దర్శయామి నమః

ఓం వం అమృతతత్వాత్మనే అమృతతన్మాత్ర ప్రకృత్యానందాత్మకాయ శ్రీ స్వప్నాంజనేయాయ అమృతోప హార నైవేద్యం సమర్పయామి నమః

ఓం సం సర్వతత్వాత్మనే సర్వతన్మాత్ర ప్రకృత్యానందాత్మకాయ శ్రీ స్వప్నాంజనేయాయ తాంబూలాది సర్వోపచార పూజాంసమర్పయామి నమః ।

శ్రీ స్వప్నాంజనేయ మంత్ర జపవిధానము

ఆచమ్య, ప్రాణాయామ్య, దేశ కాలౌ సంకీర్త్య. శ్రీమానాముక గోత్రఃఅముక శర్మవర్మాదిరహం మమ మాత్మనః శ్రీస్వప్నాంజనేయ ప్రసన్నతా ప్రాప్తి పూర్వక శ్రీస్వప్నాంజనేయ ప్రసాదసిద్ధ్యర్థం శ్రీ స్వప్నాంజనేయ ప్రసాదేనమమాత్మనః సకుటుంబస్య కాయిక వాచిక మానసిక సాంసర్గిక చతుర్విధపాతక నివృత్తిద్వారా ధర్మార్థకామమోక్ష చతుర్విధ ఫలపురుషార్థసిద్ధ్యర్థం, మమ పురస్థిత నరాణాం పృచ్ఛ కానాంచ సదా భూతభవిష్యద్వర్తమాన కాలత్రయ వృత్తాంతసాధనార్థసిద్ధ్యర్థం, దూరదృష్టి దూరశ్రవణ సమాగతా నాగత వర్తమాన విజ్ఞాన ప్రబోధనార్థం శ్రీ స్వప్నాంజనేయ మహామంత్రము జాపిష్యే

ఋష్యాదిన్యాసము

అస్య శ్రీ స్వప్నాంజనేయ మహామంత్రస్య ।
ఓం బ్రహ్మణే ఋషయే నమ శ్శిరసి.
ఓం గాయత్రీ ఛందసే నమోముఖే ।
శ్రీ స్వప్న హనుమాన్ నమో హృది ।
ఓం బీజాయ నమో నాభౌ ।
స్వాహా శక్తయే నమో గుహ్యే ।
హ్రీం కీలకాయనమః పాదయోః
మమ శ్రీ స్వప్నాంజనేయ ప్రసాద సిద్ధ్యర్థేజపే వినియోగాయ నమస్సర్వాంగే ।

కరన్యాసము

ఓం హ్రీం అంగుష్ఠాభ్యాంనమః
దూరదృష్టి సమాగతానాగత వర్తమాన తర్జనీభ్యాం నమః
సర్వలోక వృత్తాన్తం మధ్యమాభ్యాం నమః
హనుమన్ అనామి కాభ్యాం నమః
మమ దేహిదేహి కనిష్ఠి కాభ్యాంనమః
స్వాహా కరతలకర పృష్ఠాభ్యాంనమః ।

హృదయన్యాసము

ఓం హ్రీం హృదయాయనమః
దూరదృష్టి సమాగతానాగత వర్తమాన శిరసేస్వాహా
సర్వలోక వృత్తాన్తం శిఖాయై వషట్
హనుమన్ కవచాయహుం
మమదేహిదేహి నేత్రత్రయాయవౌషట్
స్వాహా అస్త్రాయఫట్

దిగ్బంధనము

ఓం భూర్భువస్సువరోమితిలోక త్రయేణ దిగ్బంధః

ధ్యానము

శ్లో । సమాగతానాగత వర్తమాన
వృత్తాన్త విజ్ఞాన ధరా త్రిలోక్యాః,
దూరశ్రుతిం దూరగతిం సదృష్టిం
స్వప్నేహనుమన్ మమ దేహి నిత్యం ।
ఏవం ధ్యాత్వాలమిత్యాది మానసోపచారైస్సంపూజయేత్ ।

మూలమంత్రము

ఓం హ్రీం దూరదృష్టి సమాగతానాగత వర్తమాన సర్వలోక వృత్తాన్త విజ్ఞానం హనుమన్ మమదేహిస్వాహా ।

మాలామను

ఓం హ్రీం దూరదృష్టిదూరశ్రవణ సమాగతానాగత వర్తమాన సర్వలోక వృత్తాన్త విజ్ఞానం హ్రీం హనుమన్ మమ దేహిమమ సకల జనానాం భూతభవిష్యద్వర్తమాన కాలత్రయవృత్తాన్తం నిత్యం ప్రబోధంయ ప్రబోధయ హ్రీం ఓం స్వాహా ।

మంత్రసిద్ధిక్రమము

శ్లో । లక్షమేకం జపేన్మంత్రం పురశ్చర్యావిధానతః ।
హునేత్సలా శపుష్పైశ్చ దశాంశం విధినాతతః
ఏవం సిద్ధ మనుర్మంత్రీ కామ్యకర్మణియోజయేత్

తా. ప్రతినిత్యము యథాశాస్త్రీయముగా శ్రీస్వప్నాంజనేయ యంత్రమునకు సపర్యలుచేసి పురశ్చరణ విధివిధానముల ననుసరించి మూలమంత్రమును ఒక లక్షపర్యాయములు జపము చేయవలయును పిమ్మట జపదశాంశము మోదుగ పువ్వులతో హోమమును, హోమదశాంశము తర్పణమును తర్పణ దశాంశము మార్జనమును మార్జనదశాంశము విప్రభోజనమును చేయవలయును. ఇట్లొనర్చినయెడల మంత్రసిద్ధియగును. మంత్రసిద్ధియైన పిమ్మటనే కామ్యమునందు పయోగింపవలయును. గాని మంత్రసిద్ధిగాక పూర్వము దానిని ఇతరులకు తెలుపకూడదు. ఇట్లుగాక తెలుపుట ప్రారంభించిన మంత్ర సిద్ధిగాక పోవుటచే కొంది దినములకే ఆ శక్తి తగ్గిపోగలదు. కనుక మంత్రసిద్ధియైనపిమ్మట ఇతరులకు భూతభవిష్యద్వర్తమానములయందలి శుభాశుభములను ప్రదర్శించుటకై కామ్యకర్మలను సాధింత వలయును.

మంత్ర ప్రయోజనక్రమము

మంత్రసిద్ధిని పొందిన సాధకుడు ప్రతినిత్యము ప్రాతః కాలము నందుస్వప్నాంజనేయయంత్రమునకు షోడశోపచార పూజలుచేసి, మూలమంత్రమును 128 పర్యాయములు జపముచేసి, నియతవ్రతబద్ధుడై యుండవలయును. ఇతరులు వచ్చి సాధకుని పృచ్ఛచేసిన వెంటనే మూలమంత్రమును స్మరించి ధ్యానము చేసినయెడల వారిభూతభవిష్యద్వర్తమానములను శ్రీ స్వప్నాంజనేయస్వామి ప్రబోధించిన ప్రకారము తెలుపవలయును.

రాత్రి కాలమునందు శ్రీ స్వప్నాంజనేయ స్వామిని ధ్యానముచేసి, మూలమంత్రమును ౧౮ పర్యాయములు జపము జేసి పిమ్మట సాధ్య విషయమును స్మరించుచు నిద్రపోయిన యెడల స్వప్నమందుగూడ శ్రీఆంజనేయస్వామి ప్రత్యక్షమైన సాధ్యవిషయమును గూర్చిన భూతభవిష్యద్వర్తమాన కాలములయందు గలుగు సమస్త శుభాశుభములను స్పష్టముగా తెలుపును. మంత్రసిద్ధియగు వరకు బ్రహ్మచర్య వ్రతము నాచరించ వలయును.

Scanned with OKEN Scanner

శ్రీ మృత్యుంజయయంత్రము

మూలమంత్రము

"ఓం హౌం ఓం జూం సఃభూర్భువస్సువఃత్ర్యంబకం యజామహే సుగంధిం పుష్టి వర్ధనం । ఉర్వారుకమివ బంధనాన్మృత్యోర్ముక్షీయ మామృతాత్ భూర్భువస్సువరోం జూం సఃహౌం ఓం"

శ్లో॥ మహామృత్యుంజయం యంత్రందురితాపన్నివారణం యంత్రప్రాప్య భార్గవశ్శుంభోర్ప్య తాన్ దైత్యాన జీవయత్। అనుటచే ఈ మృత్యుంజయ యంత్రము వివిధములగు దురితములను, ఆపత్తులను తొలగించి ఆరోగ్యమును, ఆయుర్దాయమును గలుగ జేయును ఈ యంత్రమహిమచే భార్గవ మహాముని మృత్యుంజయ మంత్రమునుపాసించి మృత్యుంజయానుగ్రహముబడసి చచ్చిపోయిన రాక్షసులను కూడ అనేక పర్యాయములు బ్రతికింపజేసెను. కనుక ఈ మహామృత్యుంజయ యంత్రమును రాగి రేకుపై వేయించిగాని, ఈ యంత్రకాగితమునే పటముగా కట్టించిగాని, ప్రతినిత్యము ప్రాతఃకాలమందు ఈ యంత్రాధిష్ఠానమై వున్న శ్రీ మృత్యుంజయ దేవునకు "పత్రం పుష్పం ఫలం తోయం" అను విధిగా పత్రము, పుష్పము, ఫలము, ఉదకము, మున్నగునవి సమర్పించి, మూలమంత్రమును 100 సార్లు జపించుచున్నచో సమస్తవ్యాధులు, కష్టములు, జన్మ, అష్టమ ద్వాదశ స్థానములలో సంచరించుచున్న శనిగ్రహ దోషములున్నగునవి తొలగిపోవును. ఈ యంత్రమునకు యధావిధిగా పంచపూజలు చేసి మూలమంత్రమును యధాశక్తిగ జపించిన యెడల దీర్ఘవ్యాధులు తొలగును అపమృత్యువును జయించువాడగును. ఈ యంత్రమునకు యధా శాస్త్రముగా ప్రాణప్రతిష్ఠాదు లొనర్చి మూలమంత్రములతో షోడశోపచార పూజలు చేయుచు మంత్రజపము చేయువారలు అపమృత్యువును జయించి దీర్ఘాయుర్దాయము గలవారగుదురు.




Scanned with OKEN Scanner

శ్రీ దక్షిణామూర్తి యంత్రము

"దక్షిణామూర్తి" అనగా పరమశివుని అవతారములలో ఒక అవతారవిశేషము ఈ దక్షిణామూర్తి యంత్రమును రాగిరేకుపై వేయించిగాని. ఈ యంత్రకాగితమునే పటముగా కట్టించి గాని ప్రతినిత్యము ప్రాతఃకాలమందు యంత్రాధిష్ఠానమై యున్న శ్రీ దక్షిణామూర్తి దేవునకు "పత్రం పుష్పం ఫలం తోయం" అను రీతిని పత్రము, పుష్పము, పండు, ఉదకము మున్నగు వానిని యథాశక్తిగాసమర్పించి, నమస్కరించి ధ్యానము చేసిన యెడల సమస్త కోరికలు నెరవేరును. విద్యాప్రాప్తి, ఐశ్వర్యప్రాప్తి, యశో గౌరవములు గలుగును. మరియు ఈ యంత్రమునకు యథావిధిగా పంచ పూజలుచేసి, మూల మంత్రమును యథాశక్తిగ జపించిన యెడల వివిధములగు కష్టనష్టములు తొలగి ఐశ్వర్య వంతుడును, విద్యావంతుడును, గొప్పయశస్సు పార్జించువాడును, మేధావియు నగును.

ఇతియుగాక, ఈ యంత్రమునకు యథా శాస్త్రముగా ప్రాణ ప్రతిష్ఠాదులొనర్చి "ఓం నమోభగవతే దక్షిణామూర్తయేమహ్యం మేధాం ప్రయచ్ఛస్వాహా" అను మూలమంత్రములో షోడశోపచార పూజలు చేయుచు, మంత్రజపము చేయువారలు ఐశ్వర్యవంతులు విద్యావంతులునై ప్రకాశించుచుందురు. యంత్ర పూజవలన సులభముగ ఐశ్వర్య విద్యలను బొందవచ్చును.



Scanned with OKEN Scanner

౧ శ్రీ దక్షిణామూర్తి పంచపూజలు

ఓం నమోభగవతే దక్షిణామూర్తయే ఓం లం పృథివీ తత్వాత్మకం గంధం సమర్పయామి నమః

ఓం నమోభగవతే దక్షిణా మూర్తయే ఓం హం ఆకాశ తత్వాత్మకం పుష్పం సమర్పయామి నమః

ఓం నమోభగవతే దక్షిణామూర్తయే ఓం యం వాయు తత్వాత్మకం ధూపమా ఘ్రాపయామి నమః

ఓం నమో భగవతే దక్షిణామూర్తియేనమః రంవహ్ని తత్వాత్మక దీపందర్శయామినమః

ఓం నమోభగవతే దక్షిణామూర్తయే ఓం వం అమృత తత్వాత్మకం నైవేద్యం సమర్పయామి నమః

ఓం నమోభగవతే దక్షిణామూర్తయే ఓం సం సర్వ తత్వాత్మకం తాంబూలాది సర్వోపచార పూజాం సమర్పయామి నమః

ఋష్యాదిన్యాసము

అస్య శ్రీ దక్షిణామూర్తి మంత్రస్య । చతుర్ముఖ ఋషిః గాయత్రీ ఛందః । దక్షిణామూర్తిర్దేవతా । ఓం బీజం । స్వాహాశక్తిః । మహ్యం కీలకం । శ్రీ దక్షిణామూర్తి ప్రసాదేన మమ సర్వేష్ట సిద్ధయే జపే వినియోగః ।

కరన్యాసము

అం ఆం అంగుష్ఠాభ్యాం నమః ।
ఇం ఈం తర్జనీభ్యాం నమః ।
ఉం ఊం మధ్య మాభ్యాంనమః ।
ఏం ఐం అనామి భ్యాంనమః ।
ఓం ఔం కనిష్ఠి కాభ్యాం నమః
అం అః కరతలకర పృష్ఠాభ్యాం నమః

హృదయన్యాసము

అం ఆం హృదయాయనమః ।
ఇం ఈం శిరసే స్వాహా ।
ఉం ఊం శిఖాయై వషట్ ।
ఏం ఐం కవచాయహుం
ఓం ఔం నేత్రత్రయాయవౌషట్
అం అః అస్త్రాయఫట్

దిగ్బంధనము

భూర్భువస్సువరోమితి దిగ్బంధః

ధ్యానము

శ్లో॥ స్ఫటిక రజితవర్ణం మౌక్తికీమక్షమాలా
మమృతకలశ విద్యాజ్ఞానము ద్రాం కరాగ్రైః ।
దధతమురగ కక్షం చంద్రచూడం త్రినేత్రం
విధృత వివిధ భూషం దక్షిణామూర్తిమీడే ।

మూలమంత్రము

ఓం నమోభగవతే దక్షిణామూర్తయే మహ్యం మేధాం ప్రయచ్ఛస్వాహా
(౨౨ అక్షరముల మంత్రము)

శ్రీ దక్షిణామూర్తి గాయత్రీ మంత్రము

దక్షిణామూర్తి విద్మహే-ధ్యానస్థాయచ ధీమహి/తన్నో ధీశః ప్రచోదయాత్ ।

ఈ మంత్రములను జపముచేయువారలకు సమస్తైశ్వర్యములు, విద్య, జ్ఞానము, ఆరోగ్యము మున్నగునవి సంప్రాప్తమగును.

మంత్రము ప్రయోజనక్రమము

శారదాతిలకే—

శ్లో॥ లక్షమేకం జపేన్మంత్రం బ్రహ్మచారివ్రతేస్థితః ।
జుహుయాత్తన్మృతైః పద్మైర్దశాంశంసంస్కృతానలే ।
ఇత్థం పూజాదిభిః సిద్ధేమంత్రేస్మిన్ సాధకోత్తమః ।
వర్ల భోజాయతే వాచాం బృహస్పతిరివాపరః ।
మంత్రేణా నేనసంజప్తైర్నిత్యైః సలిలైః సుధీః ।

తా. ఈ యంత్రమును యథాశాస్త్రంగా పూజచేయుచు బ్రహ్మచర్య వ్రతస్థుడై లక్షపర్యాయములు జపమును, తద్దశాంశము నేతితో గూడిన పద్మములతో హోమమును చేసి యెడల మంత్రసిద్ధియగును మరియు బృహస్పతితో సమానమైన విద్యావంతుడును వాగీశుడును యగును. పిమ్మట పరిశుద్ధమైన జలమును ఈ మంత్రముతో అభిమంత్రించిన నిరిస్సు నందభిషేచనము చేసుకొనినయెడల ఐశ్వర్యమును బొందువాడగును. సూర్యోదయమునకు పూర్వమునందు కంఠములోతు నీళ్ళలో యుండి దినము ఒక్కింటికి వెయ్యి పర్యాయములు చొప్పున నలబై దినములు జపముచేసినయడల కవీశ్వరుడగును; ఐశ్వర్యకాములైనవారు పార్వతీదేవితో గూడా దక్షిణామూర్తి యున్నట్లు భావించి పదివేలు జపము చేసినయెడల విశేషముగా ఐశ్వర్యమును పొందుదురు. పాలు నెయ్యి హవిస్సు ఈ మూడింటితో పాకము చేయబడిన దానియందు గోమూత్రమును కలిపి భుజించుచు బ్రహ్మచర్యవ్రతస్థుడై ఇరవై వేలు జపము చేసిన యడల తాను వినని వేదశాస్త్రములు కూడా జిహ్వాగ్రమున నుండును.

లక్ష్మీ నృసింహ మహా మంత్రము

అస్య శ్రీ లక్ష్మీనృసింహ ఏకాదిక త్రింశదక్షర మహా మంత్రస్య । పద్మభవఋషిః । అతి జగతీచ్ఛందః శ్రీనృకే సరి దేవతా । శ్రీం బీజం । హ్రీం శక్తి । మమాభీష్ట సిద్ధ్యర్థే జపే వినియోగః

కరన్యాస అంగన్యాసము

హ్రాం అంగుష్ఠాభ్యాం నమః
శ్రీం తర్జనీభ్యాంనమః
హ్రూం మధ్య మాభ్యాం నమః
హ్రైం అనామి కాభ్యాం నమః
హ్రౌం కనిష్ఠి కాభ్యాం నమః
హ్రః కరతలకర పృష్ఠాభ్యాం నమః
హ్రాం హృదయాయ నమః
శ్రీం శిరసేస్వాహా
హ్రూం శిఖాయై వషట్
హ్రైం కవచాయహుం
హ్రౌం నేత్రత్రయాయ వౌషట్
హ్రః అస్త్రాయఫట్

ధ్యానము

సహస్రచంద్ర ప్రతిమో దయాళుః
లక్ష్మీముఖాలోకన లోలనేత్రః,
దశావతారైః పరితః పరీతో
నృకేసరీ మంగళ మాతనోతు ।

Scanned with OKEN Scanner

మూలమంత్రము

"ఓం శ్రీం హ్రీం జయలక్ష్మీ ప్రియాయ నిత్య ప్రముదితచేతసే లక్ష్మీ శ్రితార్ధదేహాయ శ్రీం హ్రీం నమః"

ఈ మంత్రమును ప్రతిదినము ౧౦౦౮ చొప్పున గాని లేక ౧౦౮ గాని జపించవలెను. పిమ్మట న్యాసము చేయవలయును. మొదట ౩౬౦౦౦౦ (మూడు లక్షల అరువదివేలు) జపించి ౩౬౦౦౦ (ముప్పది ఆరువేలు) హోమము చేసిన మంత్ర సిద్ధియగుట.

ఈ మంత్రమును సిద్ధిచేసుకొన్నవారికి యత్నించిన కార్యములు సఫలము అగుటయు, యశస్సు, సౌఖ్యము, దేహారోగ్యము, భోగభాగ్యములు తప్పక సిద్ధించును.

శ్రీ దక్షిణామూర్తి అష్టోత్తర శతనామావళి

ఓం తారకాయ నమః	అర్ధనారీశ్వరాయ నమః
ఓం దక్షిణామూర్తయే నమః	శ్రీమతే నమః
ఓం విద్యారూపిణే నమః	క్రతుధ్వంసినే నమః
ఓం పురాంతకాయ నమః	శంకరాయ నమః
ఓం గంగాధరాయ నమః	కాలాంగాయ నమః
ఓం శూలపాణయే నమః	యజ్ఞ భోక్త్రే నమః
ఓం యోగీంద్రాయ నమః	యజ్ఞ కర్త్రే నమః
ఓం ప్రమథాధిపాయ నమః	సురోత్తమాయ నమః
ఓం శుద్ధజ్ఞానినే నమః	వేదవేదాంగ తత్త్వజ్ఞాయ నమః
ఓం మోక్షదాయినే నమః	చతుష్షష్టి కళానిధయే నమః
ఓం గజచర్మధరాయ నమః	భవరోగభయధ్వంసినే నమః
ఓం హరాయ నమః	సూర్యచంద్రాగ్నిలోచనాయ నమః
ఓం వ్యాఘ్ర చర్మాంబరాయ నమః	వ్యాఖ్యానదేవాయ నమః
ఓం వృషవాహాయ నమః	భగవతే నమః
ఓం పురాతనాయ నమః	మహాదేవాయ నమః
అంధకారయే నమః	నయాపరాయ నమః
మోక్షనిధయే నమః	నీలగ్రీవాయ నమః
అప్రమేయాయ నమః	లలాటాక్షాయ నమః
వృషధ్వజాయ నమః	ముని వంద్యాయ నమః
త్రయీమూర్తయే నమః	నిరామయాయ నమః
సర్వబ్రహ్మణే నమః	మృగధారిణే నమః
నాగాభరణ భూషితాయ నమః	జటాధారిణే నమః

మహాయోగినే నమః	ఓం మహేశ్వరాయనమః
మహాతపసే నమః	శుద్ధస్ఫటిక సంకాశాయనమః
ఓం జగత్స్రష్ట్రేనమః	జ్ఞాన విద్యాప్రదాయకాయ నమః
జగద్గోప్త్రే నమః	సమాధినిష్ఠాయనమః
జగద్ధ్వంసినే నమః	శుద్ధాత్మనే నమః
జగద్గురవే నమః	సామగానప్రియాయనమః
జ్ఞానమాలాలంకృతాయ నమః	అవ్యయాయ నమః
భక్తసంసారభయప్రదాయ కాయనమః	చతుర్భుజాయనమః
మృత్యుంజయాయ నమః	సురాధీశాయ నమః
శాంతిరూపాయ నమః	వీణావిద్యావిశారదాయ నమః
భక్తాభీష్టఫల ప్రదాయ నమః	వటమూల సుఖాసీనాయనమః
అష్టమూర్తయే నమః	శ్రీకంఠాయ నమః
సత్యమూర్తయే నమః	భక్తవత్సలాయ నమః
విశ్వరూపిణే నమః	చిన్ముద్రాంకితహస్తాయనమః
గతిప్రదాయ నమః	మునీంద్రపరివారితాయనమః
తేజోనిధయే నమః సేవ్యాయ నమః	భేతాళాదిపిశాచాద్యై
భక్తానుగ్రహకారకాయనమః	వ్యూహ వినాశకాయనమః
అక్షమాలాధరాయ నమః	ఓం రాజయక్ష్మాదిరోగాణాం వినిహంత్రే నమః
దేవాయ నమః	
భస్మోద్ధూళిత విగ్రహాయ నమః	జితేంద్రియాయ నమః
వ్యోమగంగా జలస్నాతాయ నమః	మహాస్యాయ నమః
కామదాయ నమః	జగద్వ్యాపినే నమః
విఘ్నవల్లభాయ నమః	వేదాత్మనే నమః
యోగ పట్టధరాయనమః	భూతభావనాయ నమః
దాంతాయ నమః	రజతాద్రినివాసినే నమః
సత్యరూపాయ నమః	ప్రజ్ఞా మేధానురా ప్రియాయ నమః
జగత్పతయే నమః	స్వయం యోగినే నమః
విష్ణుమూర్తయే నమః	వృద్ధశిష్యాయ నమః
అనేకాత్మనే నమః	చతురాశ్రమనిష్ఠాయ నమః
మహాత్మనే నమః	రుద్రాక్షమాలాభరణాయ నమః
చంద్రశేఖరాయ నమః	సర్వదేవమయాయ నమః
సదాత్మస్మృతిహంత్రేనమః	ప్రభవేనమః
బ్రహ్మ రూపిణే నమః	

॥ శ్రీదక్షిణామూర్తి అష్టోత్తర శతనామావళి సమాప్తః ॥

కంచి కామకోటి పీఠాధిపతి జగద్గురు శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతి స్వామి వారి అమృత సూక్తులు

మన పుట్టుకకు కారణం కామము. చావునకు కారణం కాలుడు. కామకారణంగా కలిగిన వస్తువు కాగ్రస్తమై నశించి పోతుంది. కామవీక్షణతో మోడుకూడా చిగురిస్తుంది. కాలదర్శనంతో ఎండిపోయి జీర్ణిస్తుంది. కామం లేకపోతే పుట్టుక లేదు. కాలం లేకపోతే చావులేదు. ఈ రెంటినీ జయించాలంటే పరమేశ్వరుని శరణు పొందాలి.

ఈశ్వరానుగ్రహం కలుగవలెనంటే మనము చేసే ప్రతి పనిని ఈశ్వరార్పణం చేయాలి. అతని ఆజ్ఞ శిరసావహించక ఊరకే స్తోత్రం చేసినంత మాత్రాన అతడు సంతోషించి అనుగ్రహించడు. ఆయనకు కావలసిందేదీ లేదు. దానివల్ల ఆయనకు గౌరవమూ లేదు, అగౌరవమూ లేదు. అట్లాగే మనకర్మల వల్ల గూడా ఆయనకు కావలసినదేదీ లేదు. విహితమైన కర్మాచరణం మన చిత్త శుద్ధికొరకే.

ఏడుస్తూ దేహం వదలితే మళ్ళీ ఏడ్చే దేహమే వస్తుంది. అందుచేత దేహం వదలేటప్పుడు ఆనందంగా ఉండాలి. ఏలాటి దుఃఖ సమయంలోనయినా మనశ్చలనం లేక ధర్మాన్నే ఆనందంగా అనుసరించే వ్యక్తి ఒకడున్నా ఉంటే అట్టి వ్యక్తి రాముడే. "నాయనా! రామా! ఏ ధర్మాన్ని నీవు ధైర్యంతో నియమంతో వదలక అనుష్ఠిస్తున్నావో ఆ ధర్మమే నిన్ను కాపాడుతుంది. అని తల్లి ఆశీర్వదిస్తున్నది.

'ధర్మము తలను కాపాడుతుంది'. అని ఒక సామెత ఉంది. అడవిలో రాముని తల కాచింది ధర్మమే. రావణునికి పది తలలున్నప్పటికీ తాను చేసిన అధర్మం ఒక తలనయినా కాచలేకపోయింది.

వ్యాపకమయిన దైవ వస్తువు కంటె పెద్ద వస్తువుగాని, చిన్న వస్తువు గాని మరొకటి లేదు. అంతా దైవముచే నిండి ఉంది. తనకు వేరయిన వస్తువొకటి ఉన్నదనే తలపు కలిగితే చాలు, భయం, కోపం, ఆశ ఇటువంటివేవో పుట్టుకొస్తవి. ఆ వేరు వస్తువు వల్ల కష్టం కలుగుతుందేమో అనే భీతి చేత కోపం, ద్వేషం ఇత్యాదికలుగుతవి. ఆ వస్తువు మీద అభిలాష కలిగితే ఆశ ఏర్పడుతుంది. "అంతా ఒకటే, రెండు అనేది లేనే లేదు". అని నిశ్చయం కలిగితే రాగం లేదు, ద్వేషం లేదు, ఏమీ లేదు. ఒకటి అనేది సత్యం, రెండు అనేది మాయ.(తరువాయి253 పేజీలో)

Scanned with OKEN Scanner

స్కాందప్రోక్త
౨ శ్రీ దక్షిణామూర్తి మహా యంత్రము
శ్రీ దక్షిణామూర్తి మహాయంత్రము

అస్య శ్రీ మేధా దక్షిణామూర్తి మహామంత్రస్య బ్రహ్మ ఋషిః - గాయత్రీ ఛందః శ్రీ మేధా దక్షిణా మూర్తి ర్దేవతా మేధాం బీజం - ప్రజ్ఞాంశక్తిః- మహ్యం కీలకం - శ్రీ మేధా దక్షిణామూర్తి ప్రసాద సిద్ధ్యర్థే జపేవినియోగః

కరన్యాసము

ఓం నమోభగవతే అంగుష్ఠాభ్యాంనమః
దక్షిణామూర్తయే తర్జనీభ్యాంనమః
మహ్యం మేధాం మధ్యమాభ్యాం నమః
ప్రజ్ఞాం అనామి కాభ్యాం నమః
ప్రయచ్ఛ కనిష్ఠి కాభ్యాంనమః
స్వాహాక రతలకరపృష్ఠా భ్యాంనమః ।

అంగన్యాసము


ఓం నమోభగవ తేహృదయాయనమః
దక్షిణాము ర్తయే శిరసేస్వాహా
మహ్యం మేధాం శిఖాయై వషట్
ప్రజ్ఞాం కవచాయహుం
ప్రయచ్ఛ నేత్రత్రయా యవౌషట్
స్వాహా అస్త్రాయఫట్
ఓం భూర్భువ స్సువరోమితి దిగ్బంధః

ధ్యానము

శ్లో । స్ఫటిక రజితవర్ణం మౌక్తికీ మక్షమాలాం
అమృతకలశ విద్యాజ్ఞాన ముద్రాం కరాబ్జైః
దధతమురగకక్ష్యం చంద్రచూడంత్రినేత్రం
ధృత వివిధభూషం దక్షిణామూర్తిమీడే

లమిత్యాది పంచపూజా

లంపృథివ్యాత్మ నేదక్షిణామూర్తయే గంధం కల్పయామి నమః
హం ఆకాశాత్మ నేదక్షిణామూర్తయేపుష్పం కల్పయామినమః
యం వాయ్వాత్మ నేదక్షిణామూర్తయేధూపం కల్పయామినమః
రం అగ్న్యాత్మనే దక్షిణామూర్తయే దీపం కల్పయామినమః



వం అమృతాజలాత్మనే దక్షిణామూర్తయే నైవేద్యం కల్పయామినమః
సం సర్వాత్మ నేదక్షిణామూర్తయే సర్వోప చారాన్ కల్పయామి నమః

మూలమంత్రము

"ఓం నమో భగవతే దక్షిణా మూర్తయే మహ్యం మేధాం ప్రజ్ఞాం ప్రయచ్ఛ స్వాహా" గాయత్రీః తత్పురుషాయ విద్మహే, విద్యాహాసాయ ధీమహి, తన్నో దక్షిణామూర్తిః ప్రచోదయాత్ ।

ఈ మంత్రమును ౧౦౮ పర్యాయములు జపించవలెను. ఈ మంత్రమును శ్రద్ధాతత్పరులై జపించువారికి ప్రజ్ఞామేధ। బుద్ధి. సర్వలోక జయము గురుత్వము ప్రాప్తించును.

ఫలశ్రుతిమహిమ

శ్లో । దక్షిణామూర్తి దేవస్య ప్రసాదాత్పండితో భ్రమః గద్యపద్యాత్మి కాతస్య వాణీనిస్సరతి ధ్రువం వాదేష్వేవాకృతం శాస్త్రంతనుతే కావ్యనాటకం భూత ప్రేతపిశాచాదీన్నాశయేన్నాత్ర సంశయః

మహాపాతకయుక్తోవాయుక్తోవాసర్వ పాతకైః ముచ్యతే సర్వపాపేభ్యో యాతిబ్రహ్మ సనాతనమ్ ।


తా, దక్షిణామూర్తి మహామంత్రమును జపించినయెడల వారికి శ్రీ దక్షిణామూర్తి యను గ్రహమువలన కావ్యనాటక వ్యాకరణాలం కారాది గ్రంధ రచనాజ్ఞానము (అపారవిద్యయు) భూత ప్రేతాది బాధానాశము, పాపపరిహారములు గులుగును .

Scanned with OKEN Scanner

శ్రీ

౧ హయగ్రీవ మహాయంత్రము

ఈ యంత్రమును రాగిరేకునందు చెక్కించి పీఠము నందమర్చి ప్రతిదినమును స్నానముచేసి గంధపుష్పాక్షత నివేదనముల షోడశోపచార పూజచేయుచు ౧౦౦౮ చొప్పున శ్రీహయగ్రీవ మహామంత్రమును ౧౦౮ చొప్పున గాయత్రీ మహామంత్రమును జపించుచు లక్ష జపము పూర్తిచేసిన వారు మంత్రసిద్ధి నొంది విద్యానేత్రలయిసంపత్తులను అనుభవించగలరు.



Scanned with OKEN Scanner

హయగ్రీవాష్టోత్తర శతనామావళిః

ఓం హయగ్రీవాయ నమః
మహావిష్ణవే నమః
కేశవాయ నమః
మధుసూదనాయనమః
గోవిందాయ నమః
పుండరీ కాక్షాయనమః
విష్ణవేనమః
విశ్వంభరాయనమః
హరయే నమః
ఓం ఆదిత్యా నమః
సర్వవాగీశాయనమః
సర్వధారాయనమః
సనాతనాయ నమః
నిరాధారాయనమః
నిరాకారాయనమః
నిరీశాయనమః
నిరుపద్రవాయ నమః
నిరంజనాయనమఃఓం
నిష్కళంకాయ నమః
నిత్యతృప్తాయ నమః
నిరామయాయ నమః
చిదానందాయ నమః
సాక్షిణే నమః
శరణ్యాయ నమః
సర్వదాయకాయ నమః
శ్రీమతే నమః
లోకత్రయాధీశాయ నమః
శివాయనమః
సారస్వతప్రదాయ నమః
వేదోద్ధర్త్రే నమః
వేదనిధయే నమః
వేదవేద్యాయ నమః
ప్రభూతనాయ నమః
పూర్ణాయ నమః
పూరయిత్రే నమః
పుణ్యాయనమః
పుణ్యకీర్తయే నమః
పరాత్పరాయ నమః
పరమాత్మనే నమః
పరంజ్యోతిషే నమః
పరేశాయ నమః
పారగాయ నమః
పరస్మైనమః
సర్వవేదాత్మకాయ నమః
విదుషే నమః
వేదవేదాంతపార గాయనమః
సకలోపనిషద్వేద్యానమః
నిష్కళాయ నమః
సర్వశాస్త్రకృతే నమః
అక్షమాలాజ్ఞానముద్రాయుక్త
హస్తాయ నమః
వరప్రదాయ నమః
ఓం అజ్ఞాననాశకాయ నమః
ఓం శ్రేష్ఠాయనమః
శరణ్యాయ నమః
పరమేశ్వరాయ నమః
శాంతాయ నమః
దాంతాయ నమః
జితక్రోధాయ నమః
జితామిత్రాయ నమః
జగన్మయాయ నమః
జన్మమృత్యుహరాయ నమః
జీవాయ నమః
జయదాయ నమః
జాడ్యనాశకాయ నమః
జనప్రియాయ నమః
జనస్తుత్యాయ నమః
జాపకప్రియకృతే నమః
ప్రభవే నమః
విమలాయ నమః
విశ్వరూపాయ నమః
విశ్వగోప్త్రే నమః
విధిస్తుతాయ నమః
విధీంద్రశివసంస్తుత్యాయనమః
శాంతిదాయ నమః
క్షాంతిపారగాయ నమః
శ్రేయఃప్రదాయ నమః
శ్రుతిమయాయ నమః
శ్రేయసాంపతయే నమః
ఈశ్వరాయ నమః
అచ్యుతాయ నమః
అనంతరూపాయ నమః
ప్రాణదాయ నమః
పృథివీపతయే నమః
అవ్యక్తాయ నమః
వ్యక్తరూపాయ నమః
సర్వసాక్షిణే నమః
తమోహరాయ నమః
ఓం అశేయ సాంపతయే నమః
ఓం జ్ఞానినే నమః
పూర్ణచంద్రసమప్రభాయ
జ్ఞానదాయ నమః
వాక్పతయే నమః
యోగినే నమః
యోగీశాయ నమః
సర్వకామదాయ నమః
మహాయోగినే నమః
మహామౌనినే నమః
మౌనీశాయ నమః
పరమ హంసాయ నమః
విశ్వగోప్త్రే నమః
విరాజే నమః
స్వరాజే నమః
శుద్ధస్ఫటిక సంకాశాయ నమః
జటామండలసంయుతాయనమః
ఆదిమధ్యాంత రహితాయనమః
సర్వవాగీశ్వరేశ్వరాయ నమః
మౌనీశ్వరాయ నమః
పురాణపురుషాయ నమః

శ్రీ హయగ్రీ వాష్టోత్తరశత నామావళి సమాప్తః

హయగ్రీవ ఏకాక్షర మహామంత్రము

అస్య శ్రీ హయగ్రీవ ఏకాక్షర మహామంత్రస్య । బ్రహ్మ ఋషిః త్రిష్టుప్ఛందః । శ్రీ హయగ్రీవో దేవతా । హం బీజం । సం శక్తిః । ఔం కీలకం । మమవిశేషవిద్యా ప్రాప్త్యర్థే జపే వినియోగః

కరన్యాసము

హ్రాం అంగుష్ఠాభ్యాం నమః
హ్రీం తర్జనీభ్యాంనమః
హ్రూం మధ్య మాభ్యాం నమః
హ్రైం అనామి కాభ్యాం నమః
హ్రౌం కనిష్ఠికాభ్యాం నమః
హ్రః కరతలకరపృష్ఠాభ్యాం నమః

అంగన్యాసము

హ్రాం హృదయాయ నమః
హ్రీం శిరసేస్వాహా
హ్రూం శిఖాయై వషట్
హ్రైం కవచాయహుం
హ్రౌం నేత్రత్రయాయ వౌషట్
హ్రః అస్త్రాయఫట్
భూర్భువస్సు వరోమితి దిగ్బంధః

ధ్యానము

శ్లో॥ ధవళవళిన విష్ణుం క్షీరగౌరం కరాగ్రైః
జపవలయ సరోజ పుస్తకాళీష్టదానే ।
ధవళ సుమలవస్త్రం కల్పజాలాభిరామం ।
తురగవదన విష్ణుం నౌమిదేవాగ్ర జాప్యం ॥

మానసికారాధనము

లం పృథివ్యాత్మనే గంధతన్మాత్ర ప్రకృత్యానందాత్మనే హ్రాం హయగ్రీవాయ గంధం సమర్పయామి.

హం ఆకాశతత్త్వాత్మనే శబ్దతన్మాత్ర ప్రకృత్యానందాత్మనే హ్రాంహయగ్రీవాయ పుష్పం సమర్పయామి

యం వాయుతత్త్వాత్మనే స్పర్శతన్మాత్ర ప్రకృత్యానందాత్మనే హ్రాం హయగ్రీవాయ ధూపం సమర్పయామి.

రం వహ్ని తత్త్వాత్మనే స్పర్శతన్మాత్ర ప్రకృత్యానందాత్మనే హ్రాం హయగ్రీవాయ దీపంసమర్పయామి

వం శక్త్యాత్మనే సర్వతన్మాత్ర ప్రకృత్యానందాత్మనె హ్రాం హయగ్రీవాయ తాంబూలం సమర్పయామి

సం సర్వదేవాత్మనె సర్వోపచారాన్ సమర్పయామి

ఏకాక్షర మంత్రము : హ్రాం

గాయత్రీ మంత్రము : ఓం వాగీశ్వరాయ విద్మహే హయగ్రీవాయ ధీమహి । తన్నో హం సః ప్రచోదయాత్.

ఈ మంత్రమును ప్రతిదినము ౧౦౦౮ని, తరువాత గాయత్రీ మంత్రమును ౧౦౮ని జపించవలయును. మరల కరన్యాస అంగన్యాసములను మానసికపూజ చేయవలెను.


ఫలశ్రుతి మహిమ

శ్లో॥ సర్వవిద్యా ప్రవీణత్వం సర్వవిజ్ఞాన వైభవం
వివాదేషు జయప్రాప్తిం సమయస్ఫూర్తి శేముషీం ।
ఆయురారోగ్యమైశ్వర్యం సర్వశాస్త్ర ప్రవక్తృతాం
లభతే నాత్రసందేహో హయగ్రీవ ప్రసాదతః ॥

తా : ఈ హయగ్రీవ మంత్రమును శ్రద్ధాభక్తి తత్పరులై జపించిన వారికి సమస్త విద్యలయందు నేర్పును, అపార జ్ఞానమును, వాదమందు జయమును, సమయానుకూల బుద్ధియు దీర్ఘాయుష్యము ఐశ్వర్యము, సమస్తశాస్త్రములయందలి పాండిత్యము కలుగును. ఈ విషయమును సందేహములేదు.

Scanned with OKEN Scanner

శ్రీ గాయత్రీ మహా యంత్రము



Scanned with OKEN Scanner

శ్రీ

లక్ష్మీనారాయణ యంత్రము


ఈ లక్ష్మీనారాయణ యంత్రము అత్యుత్తమ మైనదియు ఆరోగ్యైశ్వర్య ప్రదమైనదియు, వివిధాపత్తులను తొలగించునదియు నగును. ఈ లక్ష్మీనారాయణ యంత్రమును రాగిరేకుపై చేయించిగాని, ఈ యంత్ర కాగితమును పటముగా కట్టించిగాని ఈ యంత్రాధిష్ఠానమై యున్న శ్రీ లక్ష్మీనారాయణులకు "పత్రం పుష్పం, ఫలం, తోయం" అనున్యాయానుసారముగ పత్రపుష్ప ఫల చందనోదకములను యథాశక్తిగ సమర్పించి, నమస్కారము జేయుచు ధ్యానముచేయుచున్న యెడల దరిద్రులకుగూడ ఐశ్వర్యము సంప్రాప్తమగును. ఇంతియగాక, ఈ మంత్రమునకు యథావిధిగా పంచపూజలుచేసి మూల మంత్రమును యథాశక్తిని జపముజేయుచున్న యెడల వివిధములగు కష్టనష్టములుతొలగి ధనాదాయము గలుగును ఋణవిముక్తిపొంది ఐశ్వర్యవంతు లగుదురు. మరియు పలువిధములగు ఆపదలనుండి విముక్తులై సౌఖ్యారోగ్యైశ్వర్య వంతులగుదురు. ఇంతియగాక యీ యంత్రము నకు యథాశాస్త్రీముగా ప్రాణ ప్రతిష్ఠాదులొనర్చి 'ఓం హ్రీం హ్రీం శ్రీం శ్రీం లక్ష్మీ నారాయణాయ నమః' అనుమూలమంత్రముతో షోడశోపచార పూజలు చేయువారలకు దారిద్ర్యనిర్మూలనము, ధన కనక వస్తు వాహనాద్య ఖండైశ్వర్య ప్రాప్తి, సర్వ కామ్య సాధనము, సౌఖ్యారోగ్య విజయములు మున్నగునవి సం ప్రాప్తించును. ఈ యంత్రమును ప్రతి మానవుడు ముఖ్యముగా గృహమందుంచుకొని ప్రతినిత్యము పూజచేయుచున్న యెడల ఇహ పర సౌఖ్యములను పొందువాడగును.

శ్రీ లక్ష్మీ నారాయణ పంచపూజలు

ఓం హ్రీం హ్రీం శ్రీం శ్రీం లక్ష్మీనారాయణాయ ఓం లం పృథివీ తత్వాత్మికంగంధం సమర్పయామి నమః

ఓం హ్రీం హ్రీం శ్రీం శ్రీం లక్ష్మీనారాయణాయ ఓం హం ఆకాశతత్వాత్మకం పుష్పం సమర్పయామినమః

ఓం హ్రీం హ్రీం శ్రీం శ్రీం లక్ష్మీనారాయణాయ ఓం యం వాయుతత్వాత్మకం ధూపమాఘ్రాపయామి నమః



ఓం హ్రీం హ్రీం శ్రీం శ్రీం లక్ష్మీ నారాయణాయ ఓం రం వహ్నితత్వాత్మకం దీపం దర్శయామి నమః

ఓం హ్రీం హ్రీం శ్రీం శ్రీం లక్ష్మీనారాయణాయ ఓం వం అమృతతత్వాత్మకం నైవేద్యం సమర్పయామి నమః

ఓం హ్రీం హ్రీం శ్రీం శ్రీం లక్ష్మీనారాయణాయ ఓం సం సర్వతత్వాత్మకం తాంబూలాది సర్వోపచార పూజాం సమర్పయామి నమః

ఋష్యాదిన్యాసము

అస్య శ్రీ లక్ష్మీనారాయణ మహామంత్రస్య । ప్రజాపతి ఋషిః । గాయత్రీ ఛందః । లక్ష్మీనారాయణో దేవతా । శ్రీ లక్ష్మీనారాయణ ప్రసాదే సమమ ధర్మార్థ కామ మోక్షార్థే జపే వినియోగః ।

కరన్యాసము

ఓం అంగుష్ఠాభ్యాం నమః ।
హ్రీం హ్రీం తర్జనీభ్యాం నమః ।
శ్రీం శ్రీం మధ్యమాభ్యాం నమః ।
లక్ష్మీ అనామికాభ్యాం నమః ।
నారాయణాయ కనిష్ఠికాభ్యాం నమః
నమః కరతలకర పృష్ఠాభ్యాం నమః

హృదయన్యాసము

ఓం హృదయాయనమః ।
హ్రీం హీం శిరసే స్వాహా ।
శ్రీం శ్రీం శిఖాయై వషట్ ।
లక్ష్మీ కవచాయహుం
నారాయణాయ నేత్రత్రయాయ వౌషట్
నమః అం అస్త్రాయఫట్

దిగ్బంధనము

భూర్భువస్సువరోమితి దిగ్బంధః

ధ్యానము

శ్లో । విద్యుచ్చంద్రనిభాం శుభంకములజాస్తై కుంతయో రేకతాం
ప్రాప్తై స్నేహవ శేషరత్న విలసద్భూషాంబ రాలంకృతం ।
విద్యాపంకజదర్పణాన్మణిమయం కుంభంసరో జంగదాం
శంఖం చక్రమమూనివిభ్రదమలాదిశ్యాత్త్రియం సస్పదా

పిమ్మట పంచపూజలు చేసి గురువందనము చేయ వలయును.

మూల మంత్రము

ఓం హ్రీం హ్రీం శ్రీం శ్రీం లక్ష్మీవాసుదేవాయ నమః (౧౮ అక్షరముల మంత్రము)

నారాయణ గాయత్రీ మంత్రము

నారాయణాయ విద్మహే । వాసుదేవాయ ధీమహి తన్నో విష్ణుః ప్రచోదయాత్ ।

ఈ మంత్రము ప్రతినిత్యము ప్రాతః కాలము జపముచేయుచుండిన సమస్త కోరికలు సిద్ధించును. పైఫలములను సులభముగ పొందుదురు.

మంత్ర ప్రయోజన క్రమము

శారదాతిలకే

శ్లో ॥ వర్ణలక్షం జపేదేవం సహస్రంచ సరోరుహైః ।
హోమంకుర్యాద్వికసితైర్మధుర త్రయ సంయుతైః ।
పాయసేనకృతో హోమో లక్ష్మీవశ్య ప్రదాయకః ।
మధురా క్తైస్తిలైర్హుత్వా సర్వకార్యాణి సాధయేత్ ।

తా ॥ ప్రతినిత్యము ప్రాతఃకాలమందు శ్రీ లక్ష్మీ నారాయణ యంత్రమునకు యథాశాస్త్రముగ పూజచేయుచు పై మూల మంత్రమును పన్నెండులక్షలు జపమును పన్నెండువేల తామరపువ్వులతోను, మధురత్రయముతోను హోమము చేసిన మంత్రసిద్ధియగును. పిమ్మట కామ్యకర్మలను సాధించుకొన వలయును. ఏట్లన ఈ పాయసముతో హోమము చేసిన యెడల ఐశ్వర్యముకలుగును. వశ్యమగును, తేనెతిలలుకలిపి హోమముచేసిన సర్వకార్యములు సిద్ధించును.

(248 పేజీ తరువాయి)

ప్రపంచమును సత్యమని చూచేవానికి, ప్రపంచాని కాధారము భర్త ఈశ్వరుడు. ఈ దృశ్య ప్రపంచమును జ్ఞానముతో చూచేవానికి ఈశ్వరుడే సర్వమూ వ్యాపించివున్నట్లు తోస్తుంది.

కామమనేది వెలుపలి ఆశ. వెలుపలి కామము కావాలని అనుకొనే వాడెన్నటికిని శాంతిపొందడు. ఏదో పెద్ద పదవో, ఒక స్త్రీయో, ఒక సంపదో, ఒక గౌరవమో, ఒక స్తోత్రమో, ఇట్టివి సంప్రాప్తమై తేనే మన కానందం, సంతోషం, లేకపోతే దుఃఖం, లేక కొరత అని తలపోయడం శుద్ధ తెలివి తక్కువ పని. వెలుపలి వస్తువుల వల్ల కలిగే ఆనందం, లోన ఉబికే ఆనందం యొక్క బిందువే. చూడబడే వస్తువులన్నీ లోపల ఉన్న ఆనందపు శాఖలే కదా! అది కావాలి, ఇది కావాలి అని పర్వెందు కోరికలతో మనము వస్తువులను తరుముకొంటూ పోతే ఏమిఫలం? అన్నీ లోపలనే ఉన్నవి. అని తలిస్తే, అతడు శాంతిని పొందుతాడు.

ధర్మశాస్త్రాలు విధించిన పనులు చెయ్యి. చిత్త శుద్ధి ఏర్పడ్డ తరువాత పరమాత్మ లాభం కలుగుతుంది. దీని యెడ విరోధమేమీ లేదు. అని ఆదిశంకరులంటారు.

ఎవని కేర్పడిన కర్మ వాడు ప్రథమున చేయాలి. భయమో, కామమో, దుఃఖమో ఏదో మహామాలిన్యం ఉన్నదంటే చిత్తశుద్ధి ఏర్పడలేదన్నమాట. దుఃఖం, భ్రాంతి, మాలిన్యం, భయం, ఈ మొదలయినవి పోతేనే భగవంతునితో సంలాపం చేసే స్థితి కలుగుతుంది. చిత్త శుద్ధి ఏర్పడవలెనంటే కర్మ చేసే తీరాలి. కామాదులను పోగొట్టుకోడానికే కర్మ చేయాలి. కర్మలు చేసి చిత్త శుద్ధి పొంది ఇంద్రియాలను గెలిచి, ఆసక్తితో ఆశ వదలితే సాక్షాత్ భగవంతునితో చేరుట కష్టలేని తోవ. ఈ జగమంతా రామమయంగా చూచే వానికి అట్టి జ్ఞాన స్థితిని పొందిన వానికి ఎట్టి పనిన్నీ లేదు. "తస్య కార్యం నవిద్యతే"

మనుజులై పుట్టినందుకు సత్యం తెలిసికోవడమే ఫలం. సత్యం తెలిసికొనక చస్తే మేము తాల్చి పుట్టినందుకు ఫలం పొందలేదన్న మాట.

కొంచెం పరిశీలిస్తే సత్యం ఈశ్వరుడే అని తెలుస్తుంది. సత్యవస్తువుయొక్క ఎరుక సరిగా వాటుకొంటే "నేను, మేము," అనే మాటలు వాడుకలో నుంచి ఎగిరి పోతవి

(తరువాయి 255 పేజీలో

Scanned with OKEN Scanner

శ్రీ కుబేర యంత్రము

ఈ కుబేర యంత్రమును రాగి రేకుపై చెక్కించిగాని, ఈయంత్ర కాగితమునే పటముగా కట్టించిగాని ప్రతిదినము పూజించి, మూలమంత్రమును జపముచేయువారు కుబేరుని అనుగ్రహమువలన గొప్పఐశ్వర్య వంతులగుదురు. దారిద్ర్యము నుండి విముక్తులగుదురు. ఈ కుబేర యంత్రమునకు యధాశాస్త్రీయముగా ప్రాణప్రతిష్ఠాదు లొనర్చి 40000లు జపమును 4000 హోమమును, తిలలు ఆజ్యముతోను చేసి, పిమ్మట 1008 పర్యాయములు సంపాత్యాజ్య హోమమును చేసినపిమ్మట నాయంత్రమును వ్యాపార స్థానముల యందుగాని, ధనాగారములయందు గాని పెట్టినయెడల నచ్చట ధనవృద్ధి యగుటయేగాక . అక్షయముగా ధనముండును. మరియు వ్యాపారాదుల యందు ఆకస్మికముగా అత్యధిక ధనాదిప్రాప్తులు కల్గును. ఈయంత్ర సహాయముతో నిక్షేప్తాది ధనప్రాప్తినిగూడ పొందవచ్చును.


ఈయంత్రమునకు "పత్రం పుష్పం తోయం" అన్నట్లు యధాశక్తిని పత్ర పుష్ప ఫల తాంబూలాదులను సమర్పించి నమస్కారముచేసి, ప్రతినిత్యము ప్రార్థించుచున్న యెడల ఋణవిముక్తి, ఆర్థికదుస్థితి, ధనహీనత మనోవికలత్వము తొలగిపోవును. మరియు ధన సంపాదనమును, వృత్తిలేనివారికి వృత్తిని సమకూర్చును, ఈ యంత్రమునకు యథావిధిగా పంచపూజలు చేసి ప్రతినిత్యము మూలమంత్రమును జపము చేయు వారలకు వాంఛాసిద్ధి, గౌరవము, రాజపూజ్యత ధనార్జనము, ఋణవిముక్తి ఆర్థిక సౌఖ్యము మున్నగునవి కలుగును మరియు ప్రతినిత్యము షోడశోపచార పూజలు చేయుచు యధారీతిగా మూలమంత్రమును జపముచేయువారు కుబేరునితో సమానమైన ఐశ్వర్యవంతులగుదురు, ఇది అద్భుతమైన మహిమగలదని వివరించి వ్రాయుట అతిశయోక్తి అగును.

కుబేర పంచపూజలు

ఓం లం పృథివీ తత్వాత్మనే గంధతన్మాత్ర ప్రకృత్యా నందాత్మ కాయ శ్రీ కుబేరాయ గంధం సమర్పయామి నమః

ఓం హం ఆకాశతత్వాత్మనే శబ్దతన్మాత్ర ప్రకృత్యా నందాత్మకాయ శ్రీ కుబేరాయ పుష్పం సమర్పయామి నమః

ఓం యం వాయుతత్వాత్మనే స్పర్శతన్మాత్ర ప్రకృత్యా నందాత్మకాయ శ్రీకుబేరాయ ధూపమాఘ్రాపయామి నమః



ఓం రం వహ్ని తత్వాత్మనే తైజసతన్మాత్ర ప్రకృత్యానందాత్మకాయ శ్రీ కుబేరాయ దీపం దర్శయామి నమః

ఓం వం అమృతతత్వాత్మనే అమృతతన్మాత్ర ప్రకృత్యానందాత్మకాయ శ్రీ కుబేరాయ అమృతోపహార నివేదనం సమర్పయామి నమః

ఓం సం సర్వతత్వాత్మనే సర్వతన్మాత్ర ప్రకృత్యానందాత్మకాయ శ్రీ కుబేరాయ తాంబూలాది సర్వోపచార పూజాం సమర్పయామి నమః

ఋష్యాదిన్యాసము

అస్య శ్రీ కుబేరమహామంత్రస్య । విశ్రవాఋషిః । బృహతీ ఛందః శ్రీ ధనేశ్వరః కుబేరో దేవతా । శ్రీకుబేర ప్రసాదేన మమ ఐశ్వర్య ప్రాప్త్యర్థే జపే వినియోగః ।

కరన్యాసము

యక్షాయ అంగుష్ఠాభ్యాం నమః ।
కుబేరాయ తర్జనీభ్యాం నమః ।
వైశ్రవణాయ మధ్యమాభ్యాం నమః ।
ధనధాన్యాధిపతయే అనామికాభ్యాం నమః
ధనధాన్య సమృద్ధిం మే కనిష్ఠికాభ్యాం నమః ।
దేహిదాపయస్వాహా కరతలకర పృష్ఠాభ్యాం నమః ।

హృదయన్యాసము

యక్షాయ హృదయాయనమః ।
కుబేరాయ శిరసే స్వాహా ।
వైశ్రవణాయ శిఖాయై వషట్ ।
ధనధాన్యాధిపతయే కవచాయ హుం ।
ధనధాన్య సమృద్ధిం మే నేత్ర త్రయాయ వౌషట్ ।
దేహి దాపయ స్వాహా అస్త్రాయఫట్

దిగ్బంధనము

భూర్భువస్సువరోమితి దిగ్బంధః

ధ్యానము

శ్లో ॥ మనుజవాహ్య విమానవరస్థితం ।
గరుడరత్న నిభం నిధినాయకం ।
శివసఖం ముకుటాది విభూషితం ।
వర గదే దధతం భజ తుందిలం ।
ఇమిత్యాది పంచపూజాం కుర్యాత్ ।

మూలమంత్రము

ఓం యక్షాయ కుబేరాయ వైశ్రవణాయ ధనధాన్యాధిపతయే ధనధాన్య సమృద్ధిం మే దేహి దాపయ స్వాహా ॥
(౩౫ వర్ణముల మంత్రము)

ఈ కుబేరమంత్రమును ప్రతినిత్యము జపము చేయుచున్న యెడల సర్వకార్య సిద్ధియు, ధనధాన్య సమృద్ధియు ఐశ్వర్యప్రాప్తియు, మనోవాంఛాసిద్ధియు కలుగును.

వేరొక మంత్రము

ఓం శ్రీం ఓం హ్రీం శ్రీం హ్రీం క్లీం శ్రీం క్లీం విత్తేశ్వరాయ నమః ॥
(౧౬ అక్షరముల మంత్రము)

ఈ కుబేర మంత్రమును ప్రతినిత్యము జపము చేయుచున్న యెడల సర్వదారిద్ర్యములు తొలగునని మంత్ర మహోదధి యందు చెప్పబడియున్నది.

పురశ్చరణ విధానము

మంత్రమహోదధి

శ్లో॥ లక్షమేకం జపేన్మంత్రం దశాంశం జుహుయాత్తిలైః ।
ధర్మాధిపేశే ప్రయజేదంగ లోకప హేతిభిః ।
శివాలయే జపేన్మంత్ర మయుతం ధనవృద్ధయే ।
బిల్వమూలేపి విశ్వేన జప్తోలక్షం ధనార్థినః

ఈ పై మంత్రములలో నేమంత్రమునైనను పునశ్చరణము చేయవచ్చును. ఒక్కొక్క మంత్రమునకు లక్షపర్యాయములు జపము, పదివేలు హోమము, తద్దశాంశము తర్పణము, తద్దశాంశము మార్జనము తద్దశాంశము భూతతృప్తియు చేసిన యెడల మంత్రసిద్ధియగును. మంత్రసిద్ధి కాలములో పై కుబేర యంత్రమునకు మూడు కాలములయందును యథావిధిగా షోడశోపచారపూజలుచేసి పాయసము నైవేద్యము పెట్టవలయును. నువ్వులతో హోమము చేయవలయును. తిలాజ్యములతో హోమము చేసిన దారిద్ర్యము నశించునని జ్ఞానార్ణవకారుని మతము. పాయసము హోమముచేసిన ఐశ్వర్యము గలుగునని మంత్రమహార్ణవమందు గలదు. కమలములతో హోమముచేసిన యెడల లక్ష్మీప్రాప్తి యగునని వామకేశ్వర తంత్రమందుగలదు.

మంత్రసిద్ధియైన పిమ్మట సాధకుడు శివాలయమందు కూర్చొని తదేక ధ్యానమున పదివేల పర్యాయములు జపముచేసిన యెడల ధనవృద్ధియగును

కేవలము ధనము నపేక్షించువారు మారేడు చెట్టు మొదటను కూర్చుండి లక్షపర్యాయములు జపము చేసిన యెడల తప్పక ధనము లభించును.

ఋణగ్రస్తులైనవారు రెండవ మంత్రమును లక్ష పర్యాయములు జపమును, పదివేల పర్యాయములు పాయసముతో హోమము చేసినయెడల ఋణవిముక్తులగుదురు.

253 పేజీ తరువాయి-

ఆయువున్న కాలంలో మన మీదేహాన్ని ఆధారంగా చేసుకొని పరమాత్మ స్వరూపంలో ఐక్యం కావడానికి ప్రయత్నం చేయాలి. అప్పుడే మనుష్యత్వానికి ఫలం.

జన్మసాఫల్యం పొందడానికి తప్పకుండా అష్టాంగ యోగము అనుష్ఠించవలెను. ఈ యోగానికి యమ, నియమ, ఆసన, ప్రాణాయామ, ప్రత్యాహార, ధారణ, ధ్యాన, సమాధి, అనేవి అష్టాంగములు. వీటిలో అహింస, సత్యం, అస్తేయం, బ్రహ్మచర్యం, అపరిగ్రహం అనేవి యమములో అంతర్భాగాలు. అపరిగ్రహం అంటే గ్రహించకుండుట. దేహ ధారణకు కావలసిన దానికంటె గ్రహించకుండుట. దేహధారణకు కావలసిన దాని కంటె ఎక్కువ గ్రహిస్తే అది దొంగతనం, మనకు కావలసిన దాని కంటె ఎక్కువ గ్రహించ కుండటమే అపరిగ్రహం. ఇట్టినియమం ఉంటేనే సత్య వస్తువును చూడడానికి వీలు కలుగుతుంది. భగవంతుని అనుగ్రహం దొరుకుతుంది. సత్యాన్వేషణకు, బ్రహ్మసాక్షాత్కారానికి అబద్ధాలాడ రాదు. దొంగతనం చేయరాదు. అహం భావం పూనరాదు. ఈ మొదలయిన పెక్కు విషయాలను సాధనాలుగా, సహాయాలుగా గ్రహించాలని మన శాస్త్రాలు చెప్పుచున్నవి.

మంచి గుణాలు, దైవభక్తి మొదలయిన వాటి పెంపు చేయడానికి కావలసిన దోహదాలను ప్రభుత్వం చేయవచ్చు. అప్పుడు ప్రజల నీతి చెడిపోయినది. ఈ కలహాలను పోలీసు బందోబస్తు ద్వారానే ఆపాలి. అనేమాట ఉండదు. దానికోసం ద్రవ్యం వ్యయపరచడం ఉండదు. అన్నీ వదలి తోసిపెట్టుకున్నాము. "స్వాతంత్ర్యం" అనే పదానికి అర్థమేమిటో తెలియకముందే మనం స్వాతంత్ర్యం పెట్టుకొన్నాం. ప్రజా ప్రభుత్వం మతసంబంధ విషయాలలో ఉత్సుక చూపక, దైవభక్తికి రాజ్యాంగానికి సంబంధమేమిటి? అని తలిస్తే క్రమేణా, వ్యయములూ ఎక్కువ అవుతూనే ఉంటవి.

(తరువాయి 259 పేజీలో


శ్రీ దత్తాత్రేయ యంత్రము

దత్తాత్రేయుడనగా బ్రహ్మవిష్ణు శివాత్మకమైన మూర్తి త్రయ స్వరూపుడు గనుక నీదత్తాత్రేయ యంత్రము అత్యద్భుతమైన మహిమ గలదని వేరుగ వ్రాయనక్కరలేదు. ఈ యంత్రమును పూజించిమన ప్రాచీనులు గొప్పయౌన్నత్యస్థితి బడసియున్నారు.

ఈ యంత్రమును రాగిరేకుపై వేయించిగాని ఈ యంత్రకాగితమునే పటముగా కట్టించిగాని ప్రతినిత్యము యంత్రాధిష్ఠితయైన శ్రీ దత్తాత్రేయ భగవానునకు "పత్రం పుష్పం ఫలం తోయం" అనురీతిని పత్రము, పుష్పం, ఫలము ఉదకము, కుంకుమమున్నగువానిని యధాశక్తిగ సమర్పించి నమస్కరించుచు ధ్యానము చేసిన యెడల సమస్తకోరికలు నెరవేరుచుండును. ఐశ్వర్యము, వ్యవహార విజయము మున్నగునవి గలుగును.

మరియు యీ యంత్రమునకు యధావిధిగ ప్రతి నిత్యము ఉదయాస్తమయములందు పంచపూజలను చేయుచు మూల మంత్రమును జపముచేసిన యెడల వివిధకష్టనష్టములు తొలగి శత్రునాశనము విజయము ఐశ్వర్యము గలుగును. సమస్త కోరికలు నెరవేరును.

ఇంతియగాక నీ యంత్రమునకు యధాశాస్త్రముగ జీవన్యాస ప్రాణన్యాస కలాన్యాస ప్రాణ ప్రతిష్ఠాదులొనర్చి ఆవరణ సపర్యను చేసి 'ఓం హ్రీం పరబ్రహ్మ పరమాత్మను హరిహర బ్రహ్మేంద్రాయ దత్తాత్రేయాయ స్వాహా' అను మంత్రముతో షోడశోపచార సపర్యలు చేసి, మూలమంత్రమును యధాశాస్త్రీయముగ జపము చేయుచున్న యెడల ఎట్టి కఠిన తరముగు కార్యమునైనను సులభముగ సాధించు సామర్థ్యము ఏర్పడును. ఈ యంత్రపూజను చేయుచు మూలమంత్రమును జపము చేయువారికి వశీకరణాది అష్టకర్మలలో చెప్పబడిన తంత్రములు, యక్షిణీతంత్రము ఘటికా పాదుకాది సిద్ధులు, అంజనాదిసిద్ధులు సులభముగా సిద్ధించును. ఈ దత్తాత్రేయుని అనుగ్రహము లేనిదే యేతంత్రమును సులభముగా సిద్ధింపదు.



శ్రీ దత్తాత్రేయ పంచపూజలు

ఓం లం పృథివీ తత్వాత్మనే గంధతన్మాత్ర ప్రకృత్యానందాత్మకాయ, శ్రీ దత్తాత్రేయాయ భగవతే గంధం సమర్పయామి నమః

ఓం హం ఆకాశతత్వాత్మనే శబ్ద తన్మాత్ర ప్రకృత్యానందాత్మకాయ, శ్రీ దత్తాత్రేయాయ భగవతే పుష్పం సమర్పయామి నమః

ఓం యం వాయుతత్వాత్మనే స్పర్శ ఆదత్తాత్రేయాయ భగవతే ధూపమాఘ్రాపయామి నమః

ఓం రం వహ్ని తత్వాత్మనే తైజసన్మాత్ర ప్రకృత్యానందాత్మకాయ శ్రీ దత్తాత్రేయాయ భగవతే దీపం దర్శయామి నమః

ఓం వం అమృతతత్వాత్మనే అమృతతన్మాత్ర ప్రకృత్యానందాత్మకాయ శ్రీదత్తాత్రేయాయ భగవతే అమృతోపహార నివేదనం సమర్పయామి నమః

ఓం సం సర్వతత్వాత్మనే సర్వతన్మాత్ర ప్రకృత్యానందాత్మకాయ శ్రీ దత్తాత్రేయాయ భగవతే తాంబూలాది సర్వోపచార పూజాం సమర్పయామినమః

శ్రీ దత్తాత్రేయ మంత్ర జపవిధానము

ఆచమ్య, ప్రాణాయామ్య దేశ కాలౌ సంకీర్త్య, శ్రీమాన ముకగోత్రఃఅముక నామధేయో ఽ హం మమాత్మన స్సకుటుంబస్య శ్రీ దత్తాత్రేయ ప్రసన్న తాప్రాప్తి పూర్వక శ్రీ దత్తాత్రేయ ప్రసాదసిద్ధ్యర్థం, మమ శ్రీ దత్తాత్రేయ ప్రసాదేన సర్వాపవ్యాప్తిపూర్వక దీర్ఘాయుర్విపుల ధన పుత్ర పౌత్రాద్యన వచ్ఛిన్న సంతతివృద్ధి స్థిరలక్ష్మీ కీర్తి లాభ శత్రుపరాజయాది సదభీష్ట ఫలసిద్ధ్యర్థం శ్రీ దత్తాత్రేయ మహామంత్ర జపం కరిష్యే

ఋష్యాదిన్యాసము

అస్య శ్రీ దత్తాత్రేయ మహామంత్రస్య ।
బ్రహ్మ ఋషయే నమశ్శిరసి ।
పంక్తిచ్ఛందసేనమో ముఖే ।
శ్రీ దత్తాత్రేయాయ భగవతే దేవతాయై నమోహృది
ఆం బీజాయనమోనాభౌ ।
హ్రీం శక్తయే నమో గుహ్యే ।
క్రోం కీలకాయనమః పాదయోః ।
శ్రీ దత్తాత్రేయ ప్రసాద సిద్ధ్యర్థే జపే వినియోగాయ నమస్సర్వాంగే ।

కరన్యాసము

అం కం ఖం గం ఘం ఙం ఆం అంగుష్ఠాభ్యాం నమః
ఇం చం ఛం జం ఝం ఞం ఈం తర్జనీభ్యాం నమః
ఉం టం ఠం డం ఢం ణం ఊం మధ్యమాభ్యాం నమః
ఏం తం థం దం ధం నం ఐం అనామికాభ్యాంనమః
ఓం పం ఫం బం భం మం ఔం కనిష్ఠి కాభ్యాం నమః
అం యం రం ల వం శ షం సం హం ళం క్షం అః
కరతలకరపృష్ఠాభ్యాం నమః

హృదయన్యాసము

అం కం ఖం గం ఘం ఙం ఆం హృదయాయనమః
ఇం చం ఛం జం ఝం ఞం ఈం శిరసే స్వాహా
ఉం టం ఠం డం ఢం ణం ఊం శిఖాయై వషట్।
ఏం తం థం దం ధం న ఐం కవచాయ హుం ।
ఓం పం ఫం బంభం మంఔం నేత్రత్రయాయవౌషట్।
అం యం రం లం వం శం షం సం హం ళం క్షం అః
అస్త్రాయఫట్ ।

దిగ్బంధనము

ఓం భూర్భువస్సువరోమితి లోకత్రయేణ దిగ్బంధః

ధ్యానము

శ్లో ।
జటాధరం పాండురాంగం శూలహస్తం కృపానిధిం
సర్వరోగహర దేవం దత్తాత్రేయ మహం భజే ।

మూల మంత్రము

ఓం హ్రీం సర్వబ్రహ్మపరమాత్మనే హరి హరబ్రహ్మం ద్రాయదత్తాత్రేయాయ స్వాహా ॥

మంత్రసిద్ధి కర మంత్రము

ఓం ఆం హ్రీం క్రోం ఓంఐం ఓం హ్రీం ఓం హ్రౌం ఓం ఓం నమో దత్తాత్రేయాయ బ్రహ్మ విష్ణు శివాత్మకాయ త్రిగుణాత్మనే సర్వమంత్ర యంత్ర తంత్ర సిద్ధిం కురుకురు కౌతు కాని దర్శయ హ్రీం ఓం స్వాహా ॥

మంత్రసిద్ధి కరమగు వేరొక మంత్రము

ఓం హ్రీం ఆం హ్రీం క్రోం సర్వబ్రహ్మ పరమాత్మనే నమః ఉత్పత్తిస్థితి ప్రళయకరాయ బ్రహ్మ హరిహరాయ త్రిగుణా త్మనే సర్వకౌతుకాని దర్శయదర్శయ దత్తాత్రే యాయ నమః మంత్ర యంత్ర తంత్ర సిద్ధిం కురుకురు స్వాహా ॥ ఓం హ్రీం ఓం హ్రీం ఓం నమో దత్తాత్రేయాయ సర్వ భూతాధినాథాయ మానసిద్ధిం కురుకురు స్వాహా ॥

మంత్ర సిద్ధి క్రమము

అస్య పునశ్చరణం లక్షత్రయజపః, తద్దాశాంశో ఘృత హోమః. తద్దశాంశేన తర్పణమార్జన బ్రాహ్మణభోజనానిచ కుర్యాత్, ఏవంకృతే మంత్రసిద్ధిర్భవతి, సిద్ధేమంత్రే ప్రయోగాన్ సాధయేత్॥

ఈ మంత్రములలో యే మంత్రమునైనను మూడు లక్షల పర్యాయములు జపము, తద్దశాంశము ఘృతహోమము తద్దశాంశము తర్పణము, తద్దశాంశము మార్జనము, తద్దశాంశము బ్రాహ్మణ భోజనాదులు యధాశాస్త్రీయముగ జేసినయెడల మంత్రసిద్ధి యగును. మంత్రసిద్ధియైన పిమ్మట ప్రయోగములను సాధింప వలయును.

మంత్ర ప్రయోజన క్రమము

బహుళ అష్టమి మొదలు చతుర్దశివరకు ప్రతినిత్యము భక్తి శ్రద్ధలతో యధాశాస్త్రీయముగ, యెనిమిది వేల పర్యాయములు జపము చేయుచు, జపాన్తమున తద్దశాంశము మార్జనము, తద్దశాంశము బ్రాహ్మణభోజనాదులు యధాశాస్త్రీయముగ చేసినయెడల మంత్ర సిద్ధియగును. మంత్రసిద్ధియైన పిమ్మట ప్రయోగమును సాధింప వలయును.

బహుళ అష్టమి మొదలు చతుర్దశి వరకు ప్రతినిత్యము భక్తిశ్రద్ధలతో యధాశాస్త్రీయముగ, యెనిమిదివేల పర్యాయములు జపము చేయుచు, జపాన్తమున తద్దశాంశము హోమమును తద్దశాంశము తర్పణము చేసినయెడల ధనము ధాన్యము సంతానము సౌభాగ్యము ఆరోగ్యము గలుగును.

ఈ దత్తాత్రేయ మంత్రయంత్రములకెన్నియో సాధనలుగలవు। వానిని గురువులవల్లగాని తంత్రములనుండిగాని సేకరించుకొనవలయును ।


Scanned with OKEN Scanner

స్వర్ణాకర్షణ శ్రీ భైరవ యంత్రము

"భైరవుడు" అనగా పరమశివుని అవతారములలో నొక అవతారవిశేషము. ఈ భైరవయంత్రము కాగితమును పటముగా కట్టించి ప్రతినిత్యము ప్రాతః కాలమునందు యంత్రాధిష్ఠానమై యున్న శ్రీ భైరవునకు "పత్రం పుష్పం ఫలం తోయం" అను రీతిని పత్రము, పుష్పము, ఫలము, ఉదకము మున్నగువానిని యథాశక్తి సమర్పించి నమస్కారముచేసి, ధ్యానము చేసిన యెడల సమస్త కోరికలు సిద్ధించును. మరియు ఐశ్వర్య ప్రాప్తి, స్వర్ణాకర్షణము, స్వర్ణసిద్ధి, రససిద్ధి మున్నగునవి గలుగును. ఇంతియగాక ఈ యంత్రమునకు యథావిధిగా పంచపూజలు చేసి, మంత్రమునకు యథాశక్తిగ జపముచేసిన యెడల పలు విధములగు నష్టకష్టములు దారిద్ర్యము తొలగి ఐశ్వర్యవంతు డగును.

ఈ యంత్రమునకు యథాశాస్త్రీయముగ ప్రాణప్రతిష్ఠాపన జీవన్యాస-కళాన్యాసాదులొనర్చి "ఐం హ్రీం శ్రీం ఐం ఆపదుద్ధరణాయ హ్రాం హ్రీం హ్రూం అజామలబద్ధాయ లోకేశ్వరాయ స్వర్ణాకర్షణ భైరవాయ మమ దారిద్ర్య విద్వేషణాయ మహాభైరవాయనమః శ్రీం హ్రీం ఐం" అను మూలమంత్రముతో షోడశోపచార పూజలు చేయుచు, ప్రతినిత్యము మూల మంత్రమును 1128 పర్యాయములు జపము చేయువారు మహదైశ్వర్యవంతులై రససిద్ధి, స్వర్ణసిద్ధి, స్వర్ణాకర్షణము, మున్నగు వానిని పొందుదురు.

ఈ యంత్రపూజవలన సులభముగ సకలైశ్వర్యములను స్వర్ణసిద్ధిని సులభముగ పొందవచ్చును.



ఓం వం అమృతతత్వాత్మనే అమృతతన్మాత్ర ప్రకృత్యానందాత్మకాయ శ్రీధన్వంతరయే అమృతోపహార నివేదనం సమర్పయామి నమః

ఓం వం సర్వతత్వానే సర్వన్మాత్ర ప్రకృత్యానందాత్మకాయ శ్రీ ధన్వంతరయే తాంబూలాది సర్వోపచారపూజాం సమర్పయామి నమః

శ్రీ ధన్వంతరి మంత్రజప విధానము

అస్య శ్రీ ధన్వంతరీ మహామంత్రస్య ।
నారాయణ భగవాన్ ఋషయే నమశ్శిరసి ।
పంక్తిచ్ఛందసేన మోముఖే ।
శ్రీ ధన్వంతరిర్భగవాన్ దేవతాయై నమోహృదయే ।
ఓం వం బీజాయనమః స్వాహా ।
ఓం హ్రీం శక్తయే నమోగుహ్యే ।
ఓం స్వాహా కీలకాయనమః పాదయోః
శ్రీ ధన్వంతరీ ప్రసాదసిద్ధ్యర్థే జపేవినియోగాయ నమస్సర్వాంగే ।

కరన్యాసము

ఓం హ్రాం వాం అంగుష్ఠాభ్యాం నమః
ఓం హ్రీం వీం తర్జనీభ్యాం నమః
ఓం హ్రూం వూం మధ్యమాభ్యాం నమః
ఓం హ్రైం వైం అనామికాభ్యాం నమః
ఓం హ్రౌం వౌం కనిష్ఠ కాభ్యాం నమః
ఓం హ్రః వః కరతలకరపృష్ఠాభ్యాం నమః

హృదయ న్యాసము

ఓం హ్రాం వాం హృదయాయనమః
ఓం హ్రీం వీం శిరసే స్వాహా
ఓం హ్రూం వూం శిఖాయై వషట్
ఓం హ్రైం వైం కవచాయహుం
ఓం హ్రౌం వౌం నేత్రత్రయాయ వౌషట్
ఓం హ్రః వః అస్త్రాయఫట్

దిగ్బంధనము

ఓం భూర్భువస్సువరోమితి లోకత్రయేణ దిగ్బంధః

ధ్యానము

శ్లో ॥ సిద్ధోదున్మ థ్యమానా దమృత ధృతకరః కో ఒ పి దేవో వ్యదీయ
ప్రాజ్యం పీయూషకోశం శతశతముదితైః ప్రాణిలోకేవ్య తారీత్
కల్పే ఒ శ్యస్మింశ్చ భూయః ప్రవదమృతరహాంగా మహా శివ్యవర్గే
తన్వర్ధన్వ తరిర్నో వ్యసనుదతి తమః శ్రీ దివ్యోదాసనామ్నా ।

మూల మంత్రము

ఓం హ్రీం వం ధన్వంతరయే అమృతహస్తాయ సర్వరోగ నివారకాయ వం హ్రీం ఓం స్వాహా ॥

మంత్రాంతరము

ఓం హ్రీం వం ధన్వంతరయే ఓం వాం వీం వూం అమృత కలశహస్తాయ హ్రీం హ్రీం సర్వవ్యాధినిర్మూలనాయ సకల జనవందితాయ హ్రీం ఓం స్వాహా ॥

మంత్రసిద్ధి క్రమము

ఈ మంత్రములలోనే మంత్రమైనను మూడు లక్షల పర్యాయములు పునశ్చరణము జేసిన మంత్రసిద్ధి యగును. అనగా ప్రతినిత్యము యంత్రమునకు యథాశాస్త్రీయముగ పూజను చేయుచు మూలమంత్ర జపమును, జపదశాంశము హోమమును హోమదశాంశము తర్పణమును, తర్పణదశాంశ మార్జనమును, మార్జన దశాంశము భూతతృప్తిని చేయవలయును. ఇట్లొనర్చిన మంత్రసిద్ధి యగును. మంత్రసిద్ధియైన పిమ్మట కార్యములను సాధించవలయును.

మంత్రప్రయోజన క్రమము

ప్రతినిత్యము యంత్రమును పూజించుచు గుగ్గిలముతో హోమము చేసినయెడల సాధారణ వ్యాధులన్నియు తొలగిపోవును. తిలలు ఆజ్యము హోమము చేసిన యెడల ఆజీర్ణ వ్యాధులు దీర్ఘవ్యాధులు నశించిపోవును. తెల్ల తామరపువ్వులతో హోమము చేసిన యెడల క్షయవ్యాధి తొలగిపోవును.

ఈ యంత్రమును రాగిరేకుపై చేయించి యథా శాస్త్రీయముగ ప్రాణప్రతిష్ఠా పూజాదికములను చేయించి యంత్ర వీర్యసిద్ధికై పదివేల పర్యాయములు మూలమంత్రమును జపము చేసి, జపదశాంశము సంపాతాజ్య హోమము చేసి యంత్రమునకు ధారదత్తముచేసి, ఆ యంత్రమును ఒక తాయెత్తులో పెట్టినగాని కడియములో పెట్టి కుడిభుజమున ధరించిన యెడల సమస్త వ్యాధులు, అసాధ్య వ్యాధులు, దీర్ఘవ్యాధులు తొలగి శీఘ్రముగా ఆరోగ్యము సంప్రాప్తించును.

(255 పేజీ తరువాయి)

ప్రతివాడు ఆత్మానుభవం కలిగి జన్మరాకుండా చేసికోవడానికే. అట్టి ఆత్మసాక్షాత్కారానికే మొదటి మెట్టు 'యమం' యమంలో ఒకటియే అపరిగ్రహం. మనుష్యులు తమ అక్కరకు మించి ఒక పూచిక పుల్లయినా వాడరాదు. అదే అపరిగ్రహం. అపరిగ్రహం ఆత్మ సాక్షాత్కారానికి సాధనం. కడుపునకు కూడు, త్రాగడానికి నీరు, ఉనికికి ఒక పూరిపాక, కట్టుకోవడానికి ఒక గుడ్డ. ఇవి ముఖ్యావసరాలు. ప్రాణాలు కాపాడుకోవడానికి ఈ నాలుగున్నూ పరికరాలు. ఇవి అన్నీ భూమినుండే ఉత్పన్నమవుతవి. కడపట మనము కలిసేదికూడా ఆ భూమిలోనే. సృష్టిలో మనకు దొరికే ఈ వస్తువులను పొదుపుగా వాడుకోవాలి. మాన రక్షణకోసం మనం బట్టలు కట్టుకుంటాం. పత్తితో నేయబడిన బట్టలతో, మనకు ఆ ప్రయోజనం తీరుతుంది. ఆడంబరంగా ఉండాలని వెలగల దుస్తులను కట్టుకొనకపోతే యేమి? అట్లా కట్టుకుంటేనే కాని ఇతరులు గౌరవంతో చూడరని దురభిప్రాయం కాక, ఇందుకు వేరే కారణం ఉందా? ఒక కుటుంబం, వెలగల బట్టలకై చేసే ఖర్చుతో దాదాపు అయిదు కుటుంబాలకు కావలసిన సాధారణమైన బట్టలు దొరుకుతవి. ఆడంబరం కోసం కట్టే బట్టలు పట్టుబట్టలే అయి వుంటే, అవి మనకు పాపాన్నే ప్రోగుచేసి పెడతవి. పట్టుబట్టలకు ఒకటింటికి లక్షలాది జీవాలను చంపాలి. మనము కట్టుకొనే బట్టలు సాధ్యమయినంతవరకు హింసచేయకుండా ఉండే ఉపాయాల వల్ల ఉత్పత్తి అయేవిగా చూచుకోవాలి. మనము కట్టే బట్టలు సాధారణులందరూ కట్టుకొనేటటువంటివిగానూ ఉండాలి.

Scanned with OKEN Scanner

శ్రీ ధన్వంతరీ యంత్రము

ఈ ధన్వంతరీ యంత్రము ఆరోగ్యమును ప్రసాదించుటలో అత్యుత్తమమైనది. ఈధన్వంతరీ యంత్రమును ఒక రాగిరేకుపై చెక్కించిగాని ఈ యంత్ర కాగితము నేపటముగాకట్టించిగాని ప్రతినిత్యము ఉదయాస్తమయము లందు యంత్రాధిష్ఠాతయై యున్న ధన్వంతరి భగవానునకు "పత్రం పుష్పం ఫలం తోయం" అను శాస్త్రనుసారము భక్తిశ్రద్ధలతో పత్రము, పుష్పము, ఫలము, ఉదకము, అక్షతలుమున్నగు వానిని సమర్పించి నమస్కరించుచున్న యెడల దీర్ఘవ్యాధులు, పలువిధములగు అనారోగ్యములు నశించి సుఖము గలుగును.

ఇంతియేకాక ఈ యంత్రమునకు యథావిధిగా పంచపూజలు చేసి మూలమంత్రమునుజపము చేయు చున్న యెడల యెట్టికఠినతరమైన వ్యాధులున్నను నశించును మరియు సుఖము మహోత్సాహముగలుగును.

మరియు నీ యంత్రమునకు ప్రాణన్యాసము జీవ న్యాసము, కళాన్యాసము మున్నగునవిచేసి, యథాశాస్త్రీయముగ ప్రాణ స్థాపనాదులొనర్చి "ఓం హ్రీం వం ధన్వంతరయే ఓం వాం ఓం వూం అమృత కలశహస్తాయ హ్రీం హ్రీం సర్వవ్యాధి నిర్మూలనాయ సకలజనవందితాయ హ్రీం ఓం స్వాహా" అను మూలమంత్రముతో షోడశోపచారపూజను చేయుచు మూల మంత్రమును యథాశక్తిని జపముచేయుచున్న యెడల సమస్త వ్యాధులు, దీర్ఘవ్యాధులు, అసాధ్యవ్యాధులు నివృత్తియగును. ఈ యంత్ర పూజా జపాదులు యెవరిపేరుతో చేసినవారికి అసాధ్యమైన వ్యాధులు గూడా తొలగిపోవును. దీనిని వైద్యులు చేయుట సర్వదా శ్రేయస్కరము.

శ్రీ ధన్వంతరీ పంచపూజలు

ఓం లం పృథివీతత్వాత్మనే గంధతన్మాత్ర ప్రకృత్యా నందాత్మకాయ శ్రీ ధన్వంతరయే గంధం సమర్పయామి నమః

ఓం హం ఆకాశతత్వాత్మనే శబ్దతన్మాత్ర ప్రకృత్యా నందాత్మకాయ శ్రీ ధన్వంతరయే పుష్పం సమర్పయామి నమః

ఓం యం వాయుతత్వాత్మ నేస్పర్శతన్మాత్ర ప్రకృత్యా నందాత్మకాయ శ్రీధన్వంతరయే ధూపమాఘ్రాపయామినమః

ఓం రం వహ్ని తత్వాత్మనే తైజసతన్మాత్ర ప్రకృత్యా నందాత్మకాయ శ్రీ ధన్వంతరయే దీపం దర్శయామి నమః



Scanned with OKEN Scanner

స్వర్ణాకర్షణ శ్రీ భైరవ పంచపూజలు

ఓం నమోభగవతే స్వర్ణాకర్షణ భైరవాయ ఓం లం పృథివీ తత్వాత్మకం గంధం సమర్పయామి నమః

ఓం నమో భగవతే స్వర్ణాకర్షణ భైరవాయ ఓం హం ఆకాశతత్వాత్మకం పుష్పం సమర్పయామినమః

ఓం నమో భగవతే స్వర్ణా కర్షణభైరవాయం ఓం యంవాయుతత్వాత్మకం ధూపమాఘ్రాపయామినమః।

ఓం నమో భగవతే స్వర్ణాకర్షణ భైరవాయ ఓం రం వహ్ని తత్వాత్మకం దీపం దర్శయామినమః

ఓం నమోభగవతేస్వర్ణాకర్షణ భైరవాయఓం వం అమృత తత్వాత్మకం అమృతోపహార నైవేద్యం సమర్పయామి నమః

ఓం నమోభగవతే స్వర్ణాకర్షణ భైరవాయ ఓం సం సర్వతత్వాత్మకం సర్వోపచార పూజాం సమర్పయామినమః

శ్రీ భైరవ మంత్ర జప విధానము

ఆచమ్య, ప్రాణానాయమ్య,దేశకాలౌ సంకీర్త్య మమా ఉ తన్మనః సకుటుంబస్య శ్రీ స్వర్ణాకర్షణ భైరవ ప్రసాదేన సకలైశ్వర్య ప్రాప్త్యర్థం శ్రీ స్వర్ణాకర్షణ సిద్ధ్యర్థం శ్రీ స్వర్ణాకర్షణ మంత్రజపం కరిష్యే।

తత్ర గురు ప్రార్థనం కరిష్యే।

శ్లో। వందేగురు పదద్వంద్వ మవాఙ్మన సగోచరం।
రక్తశుక్ల ప్రభామిశ్రమతర్క్యం త్రైపురంమహః।

ఋష్యాదిన్యాసము

అస్య శ్రీ స్వర్ణాకర్షణ భైరవమహామంత్రస్య।
బ్రహ్మర్షయే నమః శిరసి
పంక్తిచందసే నమః ముఖే।
శ్రీ స్వర్ణాకర్షణ భైరవ దేవతాయై నమః హృది।
హ్రీం బీజాయ నమః నాభౌ।
హ్రీం శక్తయే నమః గుహ్యే।
క్లీం కీలకాయనమః పాదయోః।

ఐం హ్రీం శ్రీం స్వర్ణాకర్షణ భైరవ ప్రసాదసిద్ధ్యర్థం స్వర్ణరాశిప్రాప్తయే స్వర్ణాకర్షణ భైరవ మంత్రజపేవినియోగః

కరన్యాసము

ఐం హ్రీం శ్రీం ఐం శ్రీం ఆపదుద్ధారణాయ అంగుష్ఠాభ్యాం నమః హ్రాం హ్రీం హ్రూం అజామలబద్ధాయ తర్జనీభ్యాం నమః లోకేశ్వరాయ మధ్యమాభ్యాం నమః
స్వర్ణాకర్షణ భైరవాయ అనామికాభ్యాం నమః
మమ దారిద్ర్య విద్వేషణాయ కనిష్ఠికాభ్యాం నమః
మహాభైరవాయనమః శ్రీం హ్రీం ఐం కరతలకరపృష్ఠాభ్యాం నమః।

హృదయన్యాసము

ఐం హ్రీం శ్రీం ఐం శ్రీం ఆపదుద్ధరణాయ హృదయాయనమః
హ్రాం హ్రీం హ్రూం అజామలబద్ధాయ శిరసేస్వాహా।
లోకేశ్వరాయ శిఖాయై వషట్।
స్వర్ణాకర్షణ భైరవాయ కవచాయహుం।
మమ దారిద్ర్య విద్వేషణాయ నేత్రత్రయాయ వౌషట్
మహాభైరవాయ నమః శ్రీం హ్రీం ఐం అస్త్రాయఫట్

దిగ్బంధనము

ఓం భూర్భువస్సువరోమితిదిగ్బంధః

ధ్యానము

శ్లో। పీతవర్ణం చతుర్బాహుం త్రినేత్రం పీతవాససం।
అక్షయ స్వర్ణమాణిక్యం తటితూరిత పాత్రకం
అభీప్సితం మహాశూలం తోమరం చామరద్వయం।
సర్వాభరణ సంపన్నంముక్తాహారోప శోభితం।
మదోన్మత్తం సుఖాసీనం భక్తానాం చ వరప్రదం।
సంతతం చింతయే దృశ్యం భైరవం సర్వసిద్ధిదం।
పారిజాత ద్రుమకాంతారస్థితే మణిమండపే।
సింహాసనగతం ధ్యాయేద్భైరవం స్వర్ణదాయినం।

శ్లో। గాంగేయ పాత్రం ఢమరుం త్రిశూలం
వరంకరైస్సందధతం త్రినేత్రం,
దేవ్యాయుతం తప్త సువర్ణవర్ణ
స్వర్ణాకృతిం భైరవమాశ్రయామి।

ఇతిధ్యాత్వా మానసోపచారై స్సంపూజయేత్।

మూల మంత్రము

ఐం హ్రీం శ్రీం ఐం శ్రీం ఆపదుద్ధరణాయ హ్రాం హ్రీం హ్రూం అజామలబద్ధాయ లోకేశ్వరాయ స్వర్ణాకర్షణభైరవాయ మమ దారిద్ర్య విద్వేషణాయ మహాభైరవాయ నమః శ్రీం హ్రీం ఐం.

మంత్రసిద్ధి క్రమము

శ్లో। లక్షం జపే ద్దశాంశేన పాయసైర్హోమ యాత్సుధీః।
దశాంశం తర్పయేత్స శ్చాద్ధోమయేచ్చ దశాంశకం।
బ్రాహ్మణోహ్యజయే త్పశ్చాన్మంత్రసిద్ధిర్న సంశయః

తా : ఈ యంత్రమును యథాశాస్త్రముగ ప్రతినిత్యము పూజించుచు, బ్రహ్మచర్య వ్రతనిష్ఠుడై పురశ్చరణ నియమముల ననుసరించుచు లక్షపర్యాయములు జపమును, పదివేల పర్యాయములు గోక్షీరములతో తయారుచేయబడిన పాయసములో హోమమును, వెయ్యిపర్యాయములు, గోక్షీరములతో తర్పణమును, తిరుగ వెయ్యిపర్యాయములు పాయసములో హోమమును, అంత్యములో బ్రాహ్మణ భోజనమును యథావిధిగ చేసిన యెడల మంత్రసిద్ధి యగును.

మంత్రప్రయోజన క్రమము

శ్లో। ఏవం సిద్ధేకృతేమంత్ర మయుతం ప్రజపేన్మనుం
దారిద్ర్యం దూరముత్సృజ్య జాయతే ధనదోపమః।
కరవీరైర్జాజిపుష్పైర్వాపి దాడిమసంభవైః
రక్తప్రసూనైర్హుహేయాత్సౌభాగ్యంచసమవాప్నుతే।
సిద్ధద్రవ్యేణ జుహుయాత్ లభ్యన్తేహా సిద్ధయః
పాయసే నాపిజుహుయాల్లభ్యతే సకలంఫలం।
ఆజ్యంచ జుహుయాద్దేవి ఐహికాముష్మికం ఫలం।
మంత్రసిద్ధించ లభతే చందనాదీంధనైః క్రమాత్।

తా : పై విధముగా మంత్రసిద్ధిని బొందినపిమ్మట 1000 పర్యాయములు మూలమంత్రమును జపము చేసినచో దారిద్ర్యము తొలగి ఐశ్వర్యము సంప్రాప్తించును. కరవీర పుష్పములతో గాని జాజి పువ్వులతోగాని, పొగడ పుష్పములతో గాని దానిమ్మ పుష్పములతోగాని, ఇతరములగు మందార మున్నగు ఎర్రని పుష్పములతో గాని హోమముచేసినయెడల సౌభాగ్యము గలుగును. సిద్ధద్రవ్యముచే హోమము చేసినయెడల అష్టసిద్ధులు సంప్రాప్తించును. పాయసముతో హోమము చేసిన యెడల సకలములగు శుభములు కలుగును. ఆజ్యముతో హోమము చేసినయెడల ఐహికాముష్మిక ఫలములుకలుగును.

మరియు ఈ భైరవమంత్రమును ప్రతినిత్యము పూజించుచు మూలమంత్రమును జపముచేయుచున్న యెడల సర్వసిద్ధి-ధనసిద్ధి అణిమాద్యష్టసిద్ధులు మున్నగునవి సులభముగ సంప్రాప్తించునని తంత్రకారులమతము.


Scanned with OKEN Scanner

శ్రీ భవానీ యంత్రము

ఈ భవానీ యంత్రము అత్యద్భుతమైన మహిమ గలది. ఈ యంత్రమును శివాజీ మున్నగువారు పూజించి గొప్ప చెప్పనలవిగానంతటి ఖ్యాతిని బడసి యున్నారు. ఈయంత్రమును రాగిరేకుపై వేయించిగాని, ఈయంత్ర కాగితమునే పటముగా కట్టించిగాని ప్రతి నిత్యము యంత్రాధిష్ఠాత్రియై యున్న శ్రీ భవానీదేవికి "పత్రం పుష్పం ఫలం తోయం" అనురీతిని పత్రము, పుష్పము, ఫలము, ఉదకము, కుంకుమ మున్నగు వానిని యథాశక్తిగ సమర్పించి నమస్కరించుచు ధ్యానము చేయు చున్న యెడల సమస్త కోరికలు నెరవేరుచుండుటయే గాక శత్రువిజయము, వ్యవహార విజయము, ఐశ్వర్యము మున్నగునవి సంప్రాప్తించును.

మఱియు ఈ యంత్రమునకు యథావిధిగ ప్రతి నిత్యము ఉదయాస్తమయములందు పంచ పూజలను జేయుచు మూలమంత్రమును జపము చేయుచున్న యెడల వివిధములగు కష్టనష్టములు భయము, శత్రుబాధలు, గ్రహబాధలు మున్నగునవి తొలగి శత్రువిజయము, శత్రువులు భయ కంపితులగుట, వ్యవహారములలో విజయము, ఐశ్వర్యప్రాప్తి, శత్రునాశనము మున్నగునవి గలుగును.

ఇంతియగాక నీ యంత్రమునకు యథాశాస్త్రముగ ప్రాణ ప్రతిష్ఠ, జీవన్యాస కలాన్యాస, ఆవరణార్చనము మున్నగు సపర్యలను చక్కగా జేసి "ఓం హ్రీం శ్రీం జగద్రక్షకాయై భవాన్యై శ్రీం హ్రీం క్లీం నమస్స్వాహా" అను మంత్రముతో షోడశోపచార సపర్యలు గావించుచు మూలమును యథాశాస్త్రీయముగ జపము చేయు చున్న యెడల శత్రుపరాభవము, సాధకుని జూచినంతనే శత్రువులు భయకంపితులగుట, శత్రువినాశనము, ఆత్మరక్షణము, సివిల్ క్రిమినల్ మున్నగు కోర్టు వ్యవహారములలో విజయము లభించుట, ఐశ్వర్యప్రాప్తి, రాజ్యప్రాప్తి, యశస్సు, మనోవాంఛాసిద్ధి మున్నగునవి లభించును.



శ్రీ భవానీ పంచపూజలు

ఓం లం పృథివీ తత్వాత్మికాయై గంధ తన్మాత్ర ప్రకృత్యా నందాత్మికాయై శ్రీ భవానీదేవ్యై గంధం సమర్పయామి నమః

ఓం హం ఆకాశ తత్వాత్మికాయై శబ్దతన్మాత్ర ప్రకృత్యా నందాత్మికాయై శ్రీ భవానీదేవ్యై పుష్పం సమర్పయామి నమః

ఓం యం వాయుతత్వాత్మికాయై స్పర్శతన్మాత్ర ప్రకృత్యా నందాత్మికాయై శ్రీ భవానీదేవ్యై ధూపమాఘ్రాపయామినమః.

ఓం రం వహ్ని తత్వాత్మి కాయై తేజసతన్మాత్ర ప్రకృత్యా నందాత్మికాయై శ్రీ భవానీదేవ్యై దీపం దర్శయామి నమః

ఓం వం అమృత తత్వాత్మికాయై అమృత తన్మాత్ర ప్రకృత్యా నందాత్మికాయై శ్రీ భవానీదేవ్యై అమృతోపహార నైవేద్యం సమర్పయామినమః

ఓం సం సర్వతత్వాత్మి కాయై సర్వతన్మాత్ర ప్రకృత్యా నందాత్మి కాయై శ్రీ భవానీదేవ్యై తాంబూలాది సర్వోపచార పూజాం సమర్పయామినమః

శ్రీ భవానీ మంత్ర జప విధానము

ఆచమ్య, ప్రాణాయామ్య, దేశకాలౌ సంకీర్త్య, శ్రీ మానాముక గోత్రఃఅముక నామధేయో ఽహం మమా త్మనః సకుటుంబస్య శ్రీ భవానీ ప్రసన్నతా ప్రాప్తి పూర్వక శ్రీ భవానీ ప్రసాద సిద్ధ్యర్థం, మమసర్వత్ర సర్వదా ధనయశో విజయప్రాప్తి ద్వారా మనో వాంఛాఫల సిద్ధ్యర్థం శ్రీ భవానీ మహామంత్ర జపం కరిష్యే ।

ఋష్యాదిన్యాసము

అస్య శ్రీ భవానీ పరమేశ్వరీ మహామంత్రస్య, మహాభైరవ ఋషయేనమఃశిరసి

పంక్తిశ్ఛందసే నమోముఖే
శ్రీ భవానీ పరమేశ్వరీ దేవతాయై నమోహృది
శ్రీం బీజాయ నమోనాభౌ
హ్రీం శక్తయే నమోగుహ్యే
క్లీం కీలకాయనమః పాదయోః

శ్రీ భవానీ పరమేశ్వరీ ప్రసాదసిద్ధ్యర్థే జపేవినియోగాయ నమస్సర్వాంగే.

కరన్యాసము

ఓం హ్రీం శ్రీం అంగుష్ఠాభ్యాం నమః
జగద్రక్షకాయై తర్జనీభ్యాం నమః
భవాన్యై మధ్యమాభ్యాం నమః
శ్రీం హ్రీం క్లీం అనామికాభ్యాం నమః
నమః కనిష్ఠి కాభ్యాంనమః
స్వాహాకరతల కరపృష్ఠాభ్యాం నమః".

హృదయన్యాసము

ఓం హ్రీం శ్రీం హృదయాయనమః
జగద్రక్షకాయై శిరసేస్వాహా
భవాన్యైశిఖాయై వషట్
శ్రీం హ్రీం క్లీం కవచాయ హుం
నమః నేత్రత్రయాయ వౌషట్
స్వాహా అస్త్రాయఫట్ ।

దిగ్బంధనము

ఓం భూర్భువస్సువరో మితిలోకత్రయేణ దిగ్బంధః

ధ్యానము

శ్లో । బాలవ్యక్త భాకరామృతనిభాం భవ్య ప్రదాం భారతీం
ఈషత్ఫుల్ల ముఖాంబుజ స్మితకరై రాశాభవాన్ధాపహాం
పాశం సాభయమంకుశం చవరదంసంబిభ్రతీం భూరిదాం
భ్రాజన్తీం చతురంబుజాకృతికరై ర్భక్త్యాభజే భవానీం
ఏవం ధ్యాత్వా లమిత్యాది పంచపూజాం కుర్యాత్ ।

మూల మంత్రము

ఓం హ్రీ శ్రీం జగద్రక్షకాయై భవాన్యై శ్రీం హ్రీం క్లీం నమస్స్వాహా ।

మంత్రసిద్ధి క్రమము

శ్లో । ఏవం ధ్యాత్వా చతుర్లక్షం జపేయాత్త ద్దశాం శతః
ప్రసూనైః కరవీరోత్థైః సిద్ధా భవతి మంత్రిణాం ।

తా ॥ ఈ భవానీ మంత్రమును భక్తి శ్రద్ధలతో నాల్గు లక్షలు జపము చేయవలయును. తరువాత కరవీర పుష్పములతో జపదశాంశము తాంత్రిక హోమవిధి ననుసరించి కరవీర పుష్పములతో హోమము చేయవలయును. అటుపైన పురశ్చరణ నిబంధనల ననుసరించి హోమదశాంశము తర్పణమును, తర్పణదశాంశము మార్జనమును, తద్దశాంశము భూత తృప్తిని చేయవలెను. పురశ్చరణ దినములలో ప్రతినిత్యము త్రికాలముల యందును ఈ భవానీ యంత్రమునకు అపరాధార్చ నాది సమగ్రసపర్యను జేయవలయును. ఈ విధముగ జేసినచో సులభముగ నీ భవానీ మంత్ర యంత్రములు సిద్ధించును. పిమ్మట కామ్య ప్రయోగములను సాధించవలయును.

మంత్ర ప్రయోజన క్రమము

శ్లో । తతః ప్రయోగాన్కుర్వీత మహాభైరవ భాషితాన్ ।
ఆత్మనోర్థే పరస్యార్థే శ్రీ ప్రసిద్ధి ప్రదాయకాన్ ।

తా ॥ ఈ భవానీ మంత్ర యంత్రముల యొక్క ప్రయోగ విధానములు మహాభైరవునిచే చెప్పబడి యున్నవి. తనకొఱకుగాని, ఇతరులకొఱకుగాని, శ్రీ భైరవ మంత్ర యంత్రములచే ఐశ్వర్యకర ప్రయోగములను గాని, వశ్య సమ్మోహనా కర్షణాది శుభకర్మ ప్రయోగములనుగాని, ఆరోగ్య కరప్రయోగములనుగాని, సాధించవచ్చును. మారణాది దుష్ట ప్రయోగములను సాధించకూడదు.

శ్లో । త్రిమధ్వక్తైస్తి లైర్హోమోనృణాం వశ్యకరో మతః
మధుర త్రితయా క్తైస్స్యాదాకర్షణో లవణైర్ధ్రువం ।

తా ॥ తేనె, నెయ్యి, పంచదార, తిలలు వీనిని కలిపి హోమము జేసిన యెడల సర్వజన వశ్యమగును. తేనె, నెయ్యి, పంచదార, లవణము వీనిని కలిపి హోమము జేసిన యెడల సర్వజనాకర్షణ మగును.

శ్లో । తైలాక్త్యైర్నింబపత్రైర్హోమో విద్వేష కారకః
తాలకోలహరి ద్రాభిస్స్యాత్ సంస్తంభనంభవేత్ ।

తా ॥ వేపాకులను నువ్వుల నూనెతో కలిపి హోమము జేసిన యెడల విద్వేష మగును. హరితాళము, లవణము, పసుపు ఈ మూటిని కలిపి హోమము జేసిన యెడల శత్రు స్తంభనమగును.

శ్రీ ఉచ్ఛిష్ట గణేశ యంత్రము

ఈ ఉచ్ఛిష్ట గణపతియొక్క మంత్రయంత్రములను సాధించి పెక్కుంద్రు గొప్పయశస్సును ధనమును బడసియున్నారు. ఈ యంత్ర ప్రభావమువలన యెట్టి ఘనతరకార్యమైనను సులభముగ జయింపవచ్చును. ఈ యంత్రమును చక్కగా వ్రాక రాగిరేకుపై వేయించిగాని, ఈ యంత్ర కాగితమునే పటముగా కట్టించిగాని, ఈ యంత్రాధిష్ఠితయై యున్న ఉచ్ఛిష్ట గణపతిని లెస్సగా ధ్యానముచేసి, ప్రతినిత్యము ప్రాతస్సాయం సంధ్యా కాలమందు "పత్రం పుష్పం ఫలం తోయం" అను న్యాయానుసారము పత్రము, పుష్పము, ఫలము ఉదకము మున్నగువానిని యథాశక్తిగ సమర్పించి, నమస్కారము చేయుచున్న యెడల కార్యసిద్ధి, వశీకరణ సామర్థ్యము, భోగభాగ్యములు, శత్రు విజయము మున్నగునవి కలుగును.

ఇంతియగాక ఈ యంత్రమునకు యథాశాస్త్రీయముగ ప్రాణస్థాపన, పంచపూజలు చేయుచు మూలమంత్రమును యథాశక్తిగ జపము చేసిన యెడల సంఘ గౌరవము, ఆరోగ్యము, సుఖభోగములు, శత్రు విజయము, కార్య సాధన, సంఘ వశీకరణ, గ్రామ వశీకరణాది సామర్థ్యములు గలుగును.

మఱియు నీ యంత్రమునకు ప్రాణ ప్రతిష్ఠ జీవన్యాస కళాన్యాసాదులు, యథాశాస్త్రీయముగ ఆవరణార్చనములతో షోడశోపచార పూజ చేయుచు, "ఓం నమోభగవతే ఏకదంష్ట్రాయ హస్తిముఖాయ లంబోదరాయ ఉచ్ఛిష్ట మహాత్మనే ఆం క్రోం హ్రీం గం ఘేఘే స్వాహా" అను మూలమంత్రమును యథాశక్తిగ జపము చేసిన యెడల రాజవశ్యము, దేశ నగర పట్టణాది వశీకరణ సామర్థ్యము భోగభాగ్యైశ్వర్యములు అష్టైశ్వర్యప్రాప్తి, సంతోషము మున్నగునవి గలుగును. ఈ ఉచ్ఛిష్ట గణేశయంత్ర ప్రభావముచే - యెట్టి ఘనతర కార్యమునైనను సులభముగ సాధించవచ్చును. ఈమంత్ర యంత్ర సాధనచే త్రికాల జ్ఞాన సంపన్నత్వము సులభముగ సిద్ధించును.



శ్రీ ఉచ్ఛిష్ట గణేశ పంచపూజలు

ఓం లం పృథివీ తత్వాత్మనే గంధతన్మాత్ర ప్రకృత్యానందాత్మకాయ. శ్రీ మదుచ్ఛిష్టగణేశాయ గంధం సమర్పయామి నమః

ఓం హం ఆకాశతత్వాత్మనే శబ్దతన్మాత్ర ప్రకృత్యానందాత్మకాయ శ్రీ మదుచ్ఛిష్టగణేశాయ పుష్పం సమర్పయామినమః

ఓం యం వాయుతత్వాత్మనే స్పర్శతన్మాత్ర ప్రకృత్యానందాత్మకాయ శ్రీ మదుచ్ఛిష్టగణేశాయ ధూపమాఘ్రాపయామి నమః

ఓం రం వహ్ని తత్వాత్మనే తైజసతన్మాత్ర ప్రకృత్యానందాత్మకాయ శ్రీ మదుచ్ఛిష్టగణేశాయ దీపందర్శయామినమః

ఓం వం అమృతతత్వాత్మనే అమృతతన్మాత్ర ప్రకృత్యానందాత్మ కాయ శ్రీ మదుచ్ఛిష్ట గణేశాయ అమృతోపహార నైవేద్యం సమర్పయామి నమః

ఓం సం సర్వతత్వాత్మనే సర్వతన్మాత్ర ప్రకృత్యానందాత్మకాయ శ్రీ మదుచ్ఛిష్ట గణేశాయ సర్వోపచార పూజాం సమర్పయామి నమః

శ్రీ మదుచ్ఛిష్ట గణపతి మంత్రజప విధానము

ఆచమ్య ప్రాణానాయమ్య, దేశకాలౌ సంకీర్త్య శ్రీ మానాముకగోత్రః అముక నామధేయో ఽ హం మమాత్మనః సకుటుంబస్య శ్రీ మదుచ్ఛిష్టగణేశ ప్రసన్నతాప్రాప్తి పూర్వక శ్రీ మదుచ్ఛిష్ట గణేశ ప్రసాదసిద్ధ్యర్థం, మమ శ్రీ మదుచ్ఛిష్టగణేశ ప్రసాదేన సర్వాపచ్ఛాంతి పూర్వక దీర్ఘాయుర్వి పుల ధన కళత్ర పుత్ర పౌత్రాద్యన వచ్ఛిన్న సంతతి వృద్ధిస్థిర లక్ష్మీ కీర్తిలాభ శత్రుపరాజయాది సదభీష్ట ఫలసిద్ధ్యర్థం శ్రీ మదుచ్ఛిష్ట గణేశ మహామంత్ర జపంకరిష్యే ।

ఋష్యాదిన్యాసము

అస్య శ్రీ మదుచ్ఛిష్ట గణేశ మహామంత్రస్య
గణక ఋషయే నమశ్శిరసి
గాయత్రీ ఛందసేనమో ముఖే
శ్రీ మదుచ్ఛిష్ట గణపతిర్దే వతాయై నమోహృది
హ్రీం బీజాయ నమో నాభౌ
ఆం క్రోం శక్తయే నమోగుహ్యే
స్వాహా కీలకాయనమః పాదయోః

శ్రీ మదుచ్ఛిష్ట గణేశ ప్రసాద సిద్ధ్యర్థే జపేవినియోగాయ నమస్సర్వాంగే.

కరన్యాసము

ఓం నమో భగవతే ఏకదంష్ట్రాయ అంగుష్ఠాభ్యాం నమః
హస్తిముఖాయ తర్జనీభ్యాం నమః
లంబోదరాయ మధ్యమాభ్యాం నమః
ఉచ్ఛిష్టమహాత్మనే అనామికాభ్యాం నమః
ఆం క్రోం హ్రీం గం కనిష్ఠి కాభ్యాం నమః
ఘే ఘే స్వాహా కరతల కరపృష్ఠాభ్యాం నమః ।

హృదయన్యాసము

ఓం నమో భగవతే ఏక దంష్ట్రాయ హృదయాయనమః
హస్తిముఖాయ శిరసే స్వాహా
లంబోదరాయ శిఖాయై వషట్
ఉచ్ఛిష్టమహాత్మనే కవచాయ హుం
ఆం క్రోం హ్రీం గం నేత్ర త్రయాయ వౌషట్
ఘే ఘే స్వాహా అస్త్రాయఫట్

దిగ్బంధమను

ఓం భూర్భువస్సువరో మితిలోక త్రయేణ దిగ్బంధః

ధ్యానము

శ్లో । శరంధనుః పాశసృణీ స్వహస్తై
ర్దధానమారక్త సరోరుహస్థం
వివస్త్ర పత్న్యా సురత ప్రవృత్త
ముచ్ఛిష్ట మంబాసుత మాశ్రయే ఽ హం ।
ఏవ ధ్యాత్వా, అమిత్యాది పంచపూజాం కుర్యాత్ ।

మూలమంత్రము

ఓం నమోభగవతే ఏకదంష్ట్రాయ హస్తిము ఖాయ లంబోదరాయ ఉచ్ఛిష్టమహాత్మనే ఆం క్రోం హ్రీం గం ఘే ఘే స్వాహా ।

ఓం నమ ఉచ్ఛిష్ట గణేశాయ హస్తి పిశాచిలిఖే స్వాహా ।

మంత్రసిద్ధి క్రమము

అస్యపురశ్చరణ మేక లక్షజపః తద్దశాంశతో ఘృతహోమః
తత్తద్దశాంశే తర్పణమార్జన బ్రాహ్మణభోజనాని చకుర్యాత్
ఏవంకృతే మంత్రస్సిద్ధోభవతి, సిద్ధేమంత్రే ప్రయోగాన్ సాధయేత్ ।

తా ॥ ఈ మంత్రములలో నే మంత్రమునైనను లక్షపర్యాయములు జపము, తద్దశాంశము ఘృతహోమము, తద్దశాంశము తర్పణము, తద్దశాంశము మార్జనము, తద్దశాంశము బ్రాహ్మణ భోజనాదులు యథాశాస్త్రీయముగ జేసినయెడల మంత్రసిద్ధి యగును. మంత్రసిద్ధియైన పిమ్మట ప్రయోగములను సాధించవలయును.

మంత్ర ప్రయోజన క్రమము

శ్లో । కృష్ణాష్టమ్యాది భూతాన్తం యావత్తావ జపేన్మనుం ।
ప్రత్యహం చాష్ట సహస్రం జుహుయాత్తద్ద శాంశతః ।
తర్పయేదపి మంత్రోయం సిద్ధిమేవం ప్రయచ్ఛతి ।
ధనం ధాన్యం సుతాన్పౌత్రాన్ సౌభాగ్యమతులంయశః

తా ॥ బహుళ అష్టమి మొదలు శుద్ధపంచమివఱకు ప్రతినిత్యము భక్తి శ్రద్ధలతో యథాశాస్త్రీయముగ ఎనిమిదివేల పర్యాయములు జపము చేయుచు, జపాన్తమున తద్దశాంశము హోమమును, తద్దశాంశము తర్పణమును జేసిన యెడల ధనము ధాన్యము సంతనము, సౌభాగ్యము, యశస్సు మున్నగునవి గలుగును.

శ్లో । మూర్తింకుర్యాద్గణేశస్య శుభాహేనింబదారుణా ।
ప్రాణప్రతిష్ఠాంకృత్వా దతదగ్రే మంత్రమాజపేత్ ।
యంత్యాత్యా దానవత్స్యోపివశ్యో భవతి నిశ్చితం ।

తా ॥ శుభదినమున ఉచ్ఛిష్టగణేశుని ప్రతిమను వేపచెట్టు వేరుతో చేయించి, ఆ విగ్రహమునకు ప్రాణ ప్రతిష్ఠ జేసి పిమ్మట ఆ విగ్రహమునకు యెదుటను కూర్చుండి యెవని ధాన్యముచేసి మూలమంత్రమును జపించినవాడు నిశ్చయముగ వశ్యమగును.

శ్లో । నదీజలం సమాదాయ సప్తవింశతి సంఖ్యయా
మంత్రయిత్వాముఖం తేన ప్రక్షాళ్య సభాంవ్రజేత్
పశ్యేద్యందృశ్యతేతేన సవశ్యోజాయ తేక్షణాత్ ।

తా ॥ నదీజలమును తీసుకొని, ఆ జలమును మూల మంత్రముతో నిరువదియేడు పర్యాయములు అభిమంత్రించి పిమ్మట నా ఉదకముతో ముఖప్రక్షాళనము జేసుకొని, రాజసభకు వెళ్ళి యెవరిని జూచినను వారు తత్క్షణమే నిశ్చయముగ వశ్యమగుదురు.

శ్లో । చతుస్సహస్రం దత్తూర పుష్పాణి సమనార్పయేత్ ।
గణేశాయన్నపాదీనాం జనానాం వశ్యతాకృతే ।


తా ॥ నాల్గువేల ఉమ్మెత్త పుష్పములను ఉచ్ఛిష్టగణేశునకు మూలమంత్రమును జపించుచు పూజచేసిన యెడల రాజవశ్యము జనవశ్యము సులభముగనగును.

Scanned with OKEN Scanner

శ్రీ శీతలా యంత్రము

ఈ శీతలాయంత్రము శీఘ్రసిద్ధి ప్రదమైనది. శ్లో॥ హ్రాం ళం క్షం వం వీశిక్ష్యం వవవవవిలయే సర్వరోగ్యాగ్రనర్ష్టుంతన్మధ్యే పార్శ్వ నామబీజ రపి విజయం మాళ్ళ కావేష్టనంత। కుడ్యేస్తంభే శిలాయాం నిటిలవిటలికే స్థాపితం వేష్టనిద్ధిం. మారీరాజారిచోర గ్రహ పరిపిషహోస్ఫోటక స్తంభనం స్యాత్। అని చెప్పబడి యున్నందున ఈ శీతలా యంత్రమును రాగిరేకుపై చక్కగా తయారుచేయించి. ప్రాణప్రతిష్ఠ - జీవన్యాస కళాన్యాసాదులు యథాశాస్త్రీయముగ జేసి. "అస్య శ్రీ శీతలా మంత్రస్య చైతన్యప్రాప్తి పూర్వక బలవీర్యవివర్ధనార్థం శ్రీశీతలాయంత్ర జపం కరిష్యే" అని సంకల్పము చేసి ఋషి ఛందో దేవతాదిన్యాస పురస్సరముగ మూల మంత్రమును జపముచేసి, ఆ జపమును యంత్రమునకు ధారదత్తము చేయవలయును. అనంతరమున నా యంత్రమును మఱ్ఱి చెక్కకు బిగించి దానిని గోడకుగాని, స్తంభమునకుగాని, శిలకు గాని, ద్వారబంధము పైకమ్మికిగాని స్థాపించిన యెడల యాగృహమందుండు వారలకు సమస్త కోరికలు సిద్ధించును. మఱియు నాగృహ మందుండు వారలకు మారీభయ, రాజభయ, శత్రుభయ చోరభయ గ్రహభూత ప్రేతపిశాచాదిభయ సర్వభయ, విషభయాదులుండవు. ఇంతియగాక స్ఫోటము మున్నగునవి గూడ రాజాలవు.

మఱియు నీ శీతలాయంత్రమునకు ప్రతి నిత్యము పంచపూజలుచేయుచు, పెరుగుఅన్నము నైవేద్యము పెట్టి "ఓం హ్రీం శ్రీం శీతలాయై స్వాహా" అను మూలమంత్రమును యథాశక్తిని జపించుచున్న యెడల నాగృహమున మారీభయ రాజభయ, శత్రుభయ, చోరభయ, గ్రహభయ సర్వభయాదులు గలుగకుండుటయే గాక శిశువృద్ధి, స్ఫోటకము, కలరా మున్నగు భయములు లేకుండుట, ఐశ్వర్యము, మనస్సంకల్ప సిద్ధి మున్నగునవి గలుగును.



శ్రీ శీతలా పంచపూజలు

ఓం లం పృథివీ తత్వాత్మికాయై గంధతన్మాత్ర ప్రకృత్యా నందాత్మికాయై శ్రీ శీతలాపరమేశ్వర్యై గంధం సమర్పయామి నమః

ఓం హం ఆకాశ తత్వాత్మికాయై శబ్దతన్మాత్ర ప్రకృత్యా నందాత్మి కాయై శ్రీ శీతలా పరమేశ్వర్యై పుష్పం సమర్పయామి నమః

ఓం యం వాయు తత్వాత్మికాయై స్పర్శతన్మాత్ర ప్రకృత్యా నందాత్మికాయై శ్రీ శీతలాపరమేశ్వర్యై ధూపం సమర్పయామి నమః

ఓం రం వహ్ని తత్వాత్మికాయై తైజసతన్మాత్ర ప్రకృత్యా నందాత్మి కాయై శ్రీ శీతలాపరమేశ్వర్యై దీపం దర్శయామి నమః

ఓం వం అమృత తత్వాత్మికాయై అమృత తన్మాత్ర ప్రకృత్యానందాత్మి కాయై శ్రీ శీతలాపరమేశ్వర్యై నైవేద్యం సమర్పయామి నమః

ఓం సం సర్వతత్వాత్మికాయై సర్వతన్మాత్ర ప్రకృత్యా నందాత్మికాయై శ్రీ శీతలాపరమేశ్వర్యై సర్వోపచార పూజాం సమర్పయామినమః

శ్రీ శీతలా మంత్ర జప విధానము

ఆచమ్య, ప్రాణానాయమ్య, దేశకాలౌ సంకీర్త్య శ్రీమాన్ అముకగోత్రఃఅముక నామధేయోహం-మమా ఽ త్మనః సకుటుంబస్య శ్రీ శీతలాపరమేశ్వరీ ప్రసాదేన సర్వా సత్వాప్తి పూర్వక దీర్ఘాయుర్విపుల ధనకళ త్రపుత్ర పౌత్రా ద్యనవచ్ఛిన్న సంతతివృద్ధి స్థిర లక్ష్మీ కీర్తి లాభ శత్రు పరాజయాది సదభీష్ట ఫలసిద్ధ్యర్థం శ్రీ శీతలాపరమేశ్వరీ మహా మంత్ర జపం కరిష్యే।

ఋష్యాదిన్యాసము

అస్య శ్రీ శీతలా పరమేశ్వరీ మహామంత్రస్య
ఈశ్వర ఋషయే నమశ్శిరసి।
గాయత్రీ ఛందసే నమోముఖే।
శ్రీ శీతలాపరమేశ్వరీ దేవతాయై నమోహృది।
హ్రీం బీజాయనమో నాభౌ।
శ్రీం శక్తయే నమో గుహ్యే।
స్వాహా కీలకాయనమః పాదయోః।
శ్రీ శీతలాపరమేశ్వరీ ప్రసాదసిద్ధ్యర్థే జపేవినియోగాయ నమస్సర్వాంగే

కరన్యాసము

ఓం హ్రాం శ్రాం అంగుష్ఠాభ్యాం నమః
ఓం హ్రీం శ్రీం తర్జనీభ్యాం నమః
ఓం హ్రూం శ్రూం మధ్యమాభ్యాం నమః
ఓం హ్రైం శ్రైం అనామి కాభ్యాం నమః
ఓం హ్రౌం శ్రౌం కనిష్ఠి కాభ్యాం నమః
ఓం హ్రః శ్రః కరతల కరపృష్ఠాభ్యాం నమః

హృదయ న్యాసము

ఓం హ్రాం శ్రాం హృదయాయనమః
ఓం హ్రీం శ్రీం శిరసేస్వాహా
ఓం హ్రూం శ్రూం శిఖాయైవషట్
ఓం హ్రైం శ్రైం కవచాయ హుం
ఓం హ్రౌం శ్రౌం నేత్రత్రయాయ వౌషట్
ఓం హ్రః శ్రః అస్త్రాయఫట్।

దిగ్బంధనము

ఓం భూర్భువస్సు వరోమితిలోక త్రయేణ దిగ్బంధః

ధ్యానము

శ్లో। దిగ్వాససమ్మార్జన కాంచ శూర్పాం
కరద్వయే సందధతీం మహాభ్యాం।
శ్రీ శీతలాం సర్వరు జాపహంత్రీం
రక్తాంగ రాగస్రజ మర్చయామి।

ఇతి ధ్యాత్వా, మానసోపచారై స్సంపూజయేత్।

మూల మంత్రము

ఓం హ్రీం శ్రీం శీతలాయై స్వాహా।

మంత్రసిద్ధి క్రమము

ప్రతి నిత్యము శీతలాయంత్రమును యథావిధిగా పూజించుచు. మూలమంత్రమును లక్షపర్యాయములు జపమును, తద్దశాంశము హోమమును, తద్దశాంశము తర్పణమును, తద్దశాంశము మార్జన భూరి తృప్తులును చేసిన యెడల మంత్రసిద్ధి యగును.

మంత్ర ప్రయోజన క్రమము

ఈ శీతలా యంత్రము నొక రాగిరేకుపై వేయించి, యథాశాస్త్రముగ ప్రాణప్రతిష్ఠ-జీవన్యాస-కళాన్యాసాదులు చేసి, యంత్రమునకు బలవీర్య వివర్ధనము కొఱకును చైతన్య సిద్ధికి మూలమంత్రమును పదివేల పర్యాయములు జపముచేసి, ప్రతినిత్యము పెరుగు అన్నము నైవేద్యము పెట్టి అంత్యమున జపమును యంత్రమునకు ధారాదత్తముచేసి, ఆయంత్రమును మట్టిచెక్కకు బిగించి, గృహము యొక్క గోడకుగాని, స్తంభమునకుగాని, సింహద్వారమునకుగాని స్థాపనము చేసిన యెడల నా గృహమందుగల సమస్తోపద్రవములు నశించును. మఱియు మారీభయము, రాజభయము, శత్రుభయము, చోరభయము, గ్రహ భూత ప్రేత పిశాచాది భయములు, సర్ప భయము విషభయము మున్నగునవి తొలగును. ఇంతియగాక నాగృహమందు శిశువృద్ధి-పశువృద్ధి మున్నగునవి గలుగును. స్ఫోటకము కలరా మున్నగు బాధలు రాజాలవు.

ఈ యంత్రము నొక రాగిరేకుపై వేయించి, ప్రాణ ప్రతిష్ఠ జీవన్యాస కళాన్యాసాదులు మున్నగు యంత్ర సంస్కారములను యథాశాస్త్రీయముగజేసి, పిమ్మట ప్రతి నిత్యము షోడశోపచార పూజలను చేయుచు పెరుగు అన్నము నైవేద్యము పెట్టి యంత్రమునకు చైతన్యసిద్ధి, బలవీర్యాదులు మున్నగునవి గలుగజేయుటకై మూలమంత్రమును లక్షపర్యాయములు జపముచేసి, ఆజపమును యంత్రమునకు ధారా దత్తముచేసి ఆయంత్రమును గ్రామమధ్యమందు బొడ్డులోతు ప్రమాణముగ నొక గర్తమును త్రవ్వి, అందు యథాశాస్త్రీయముగ స్థాపన చేసిన యెడల నా గ్రామమందు పశువృద్ధి, జనవృద్ధి శిశువృద్ధి, జనులలోగల పరస్పర విరోధములు ఉపశమించుట, ఐశ్వర్యవృద్ధి స్ఫోటకము, కలరా, ఆటలమ్మ, మున్నగునవి తక్షణమే తొలగుట, మారీభయ, రాజభయ శత్రుభయము, చోరభయ, గ్రహభయ, ప్రేతభయ, పిశాచభయ, బ్రహ్మరాక్షసభయాదులు, సర్పభయము మున్నగునవి తొలగుట, పశువులకుగల వ్యాధులు ఇవి అవి అననేల? గ్రామమందుగల సమస్త ఉపద్రవములు తొలగి సర్వప్రకారముల శుభవృద్ధి ప్రమోదముగా నుండును.

ఈ యంత్రమును పూజించుటవలన విద్యాప్రాప్తి, మేధావృద్ధి, సమయస్ఫూర్తి, ధారణాశక్తి గద్య పద్య రచనా చాతుర్యము, వాక్సుద్ధి వక్తృత్వము మున్నగునవి సులభముగా సంప్రాప్తమగును.

Scanned with OKEN Scanner

శ్రీ కార్త వీర్యార్జున యంత్రము


శ్లో॥ అదేష్టి దాన్మనూన్ వక్ష్యే కార్త వీర్యస్య గోపితాన్।
యమ్పుదర్శన చక్రస్యావతారః క్షితిమండలే

అన్నట్లు కార్తవీర్యార్జున సార్వభౌముడు సుదర్శన చక్రముయొక్క అవతార విశేషము ఈ కార్యవీర్యార్జున మంత్ర యంత్రములను ఉపాసించిన యెట్టి కఠినతర కార్యములైనను సులభముగ సాధించవచ్చును. మరియు శత్రు విజయమును ప్రసాదించుటలో నీ యంత్రము అత్యుత్తమమైనది.

ఈ యంత్రమును రాగిరేకుపై వేయించిగాని ఈయంత్ర కాగితమునే పటముగా కట్టించిగాని ఈ యంత్రాధిష్ఠాతయై యున్న కార్తవీర్య సార్వభౌమునకు ప్రతినిత్యము ప్రాతః కాలమందు "పత్రం పుష్పం ఫలం తోయం" అను వ్యాయానుసారముగా పత్రము, పుష్పము, ఫలము, ఉదకము, అక్షతలు మున్నగువానిని యథా శక్తిగా సమర్పించి, ధ్యానము చేయుచు నమస్కరించుచున్న యెడల శత్రు స్తంభనము. శత్రు విజయము, శత్రుసమ్మోహనము. వ్యవహార విజయము మున్నగునవి గలుగును.

మరియు నీ యంత్రమునకు యథావిధిగ పంచపూజలు చేయుచు మూలమంత్రమును జపము చేయుచున్న యెడలబల వద్విరోధములు తొలగుట, ప్రబల శత్రువశ్యము, బహుక్లిష్ట తరము లగు వ్యాజ్యములలో జయము, ప్రభు సమ్మోహనము మున్నగునవి గలుగును.

ఇంతియగాక నీ యంత్రమునకు యథాశాస్త్రముగా ప్రాణ ప్రతిష్ఠ జీవన్యాస కళాన్యాసాదులు ఆవరార్చనముజేసి "ఓం ప్రాం ప్రీం క్లీం భ్రూం లం హ్రీం క్రోం శ్రీం హుం ఫట్ కార్త వీర్యార్జునాయనమః" అను మూలమంత్రముతో షోడశోపచార సపర్యను గావించి మూలమంత్రమును జపము చేసిన యెడల శత్రు పరాభవము, సర్వజన శత్రుజనవశీకరణ సామర్థ్యము, శత్రు వినాశనము. చోరనాశనము. చోరభయనివృత్తి. వ్యవహార విజయము, రాజజనవశ్యము మున్నగునవి గలుగును.



Scanned with OKEN Scanner

శ్రీ కార్త వీర్యార్జున పంచపూజలు

ఓం లం పృథివి తత్వాత్మనే గంధతన్మాత్ర ప్రకృత్యా నందాత్మకాయ. శ్రీ కార్తవీర్య సార్వభౌమాయ గంధం సమర్ప యామి నమః

ఓం హం ఆకాశతత్వాత్మనే శబ్దతన్మాత్ర ప్రకృత్యా నందాత్మకాయ శ్రీ కార్తవీర్య సార్వభౌమాయ పుష్పం సమర్ప యామి నమః

ఓం యం వాయుతత్వాత్మనే స్పర్శతన్మాత్ర ప్రకృత్యా నందాత్మకాయ శ్రీ కార్తవీర్య సార్వభౌమాయ ధూపమాఘ్రాప యామి నమః

ఓం రం వహ్ని తత్వాత్మనే తైజసతన్మాత్ర ప్రకృత్యా నందాత్మకాయ శ్రీ కార్తవీర్య సార్వభౌమాయ దీపం దర్శయామి నమః

ఓం వం అమృత తత్వాత్మనే అమృతతన్మాత్ర ప్రకృత్యా నందాత్మకాయ శ్రీ కార్తవీర్య సార్వభౌమాయ అమృతోపహార నైవేద్యం సమర్పయామి నమః

ఓం సం సర్వతత్వాత్మనే సర్వతన్మాత్ర ప్రకృత్యా నందాత్మకాయ శ్రీ కార్తవీర్య సార్వభౌమాయ తాంబూలాది సర్వోపచార పూజాం సమర్పయమి నమః

శ్రీ కార్తవీర్య మంత్ర జప విధానము

ఆచమ్య. ప్రాణాయామ్య, దేశకాలౌ సంకీర్త్య శ్రీ మానాముక గోత్రఃఅముక నామధేయోఽహం శ్రీ కార్త వీర్యార్జున ప్రసన్నతాప్రాప్తి పూర్వక శ్రీ కార్తవీర్యార్జున ప్రసాదసిద్ధ్యర్థం, శ్రీ కార్తవీర్యార్జున ప్రసాదేన సర్వా పవ్నాప్తి పూర్వక దీర్ఘాయుర్వపుం ధనపుత్ర పౌత్రాద్యన పచ్ఛిన్న సంతతివృద్ధి స్థిరలక్ష్మీ కీర్తిలాభ శత్రు పరాజయాది సదభీష్టసం సిద్ధ్యర్థం మమలోకే వాసభాయాం ద్యూతే వ్యవహారే శత్రుసంఘే చోరసంఘే సర్వత్ర యశోవిజయ ప్రాప్త్యర్థం శ్రీ కార్తవీర్య మంత్రజపం కరిష్యే ।

ఋష్యాదిన్యాసము

ఆస్య శ్రీ కార్తవీర్యార్జున మహామంత్రస్య ।
దత్తాత్రేయ భగవాన్ ఋషయే నమశ్శిరసి ।
అనుష్టుప్ఛందసే నమోముఖే ।
శ్రీ కార్తవీర్యార్జున దేవతాయై నమోహృది ।
ఓం బీజాయ నమో నాభౌ ।
నమశ్శక్తయే నమోగుహ్యే ।
శత్రుసంహారణాయ కీలకాయనమః పాదయోః ।
శ్రీ కార్తవీర్యార్జున ప్రసాదసిద్ధ్యర్థే జపేవినియోగాయ నమస్సర్వాంగే

కరన్యాసము

ఓం ప్రాం ప్రీం అంగుష్ఠాభ్యాం నమః
శ్లీం భ్రూం తర్జనీభ్యాం నమః
ఆం హ్రీం క్రోం మధ్యమాభ్యాం నమః
శ్రీం హుం ఫట్ అనామికాభ్యాం నమః
కార్తవీర్యార్జునాయ కనిష్ఠికాభ్యాం నమః
నమః కరతల కరపృష్ఠాభ్యాం నమః ।

హృదయన్యాసము

ఓం ప్రాం ప్రీం హృదయాయ నమః
శ్లీం భ్రూం శిరసే స్వాహా
ఆం హ్రీం క్రోం శిఖాయై వషట్
శ్రీం హుంఫట్ కవచాయహుం
కార్త వీర్యార్జునాయ నేత్రత్రయాయ వౌషట్
నమః అస్త్రాయఫట్

దిగ్బంధనము

ఓం భూర్భువస్సువరోమితిలోక త్రయేణ దిగ్బంధః

ధ్యానము

శ్లో। ఉద్యత్సూర్య సహస్రకాన్తి రఖిలక్షోణీధవైర్వ్యం దితో
హస్తానాం శతపంచకేనచ దధన్నా పానిషూంస్తానతా ।
కంఠే హాటక మాలయా పరివృతశ్చ క్రావతారోహరే ।
పాయాత్స్యందనగోఽరుణాభవసనః శ్రీ కార్త
వీర్యోనృపః ।

ఇతి ధ్యాత్వా, అమిత్యా దిమానసోపచారై స్సం పూజయేత్ ।

మూల మంత్రము

ఓం ప్రాం ప్రీం శ్లీం భ్రూం ఆం హ్రీం క్రోం శ్రీం హుం ఫట్ కార్తవీర్యార్జునాయనమః

మంత్రసిద్ధి క్రమము

శ్లో। లక్షమేకం జపేన్మంత్రం దశాంశం జుహుయాత్తిలైః
సతండులైః పాయసేన విష్ణు పేశేయజేత్తతం ।

తా : ఈ కార్త వీర్యార్జున యంత్రమును ప్రతి నిత్యము యథాశాస్త్రీయముగ పూజచేయుచు, కార్తవీర్యార్జున మూల మంత్రమును లక్షపర్యాయములు జపము చేయవలయును. పిమ్మట పురశ్చరణ విధానము ననుసరించి జపదశాంశము తిలలు, బియ్యము, పాయసము వీనితో హోమము చేయ వలయును. తరువాత హోమదశాంశము తర్పణమును, తర్పణ దశాంశము మార్జనమును, మార్జనదశాంశము భూత తృప్తిని జేసిన యెడల మంత్రసిద్ధియగును. మంత్రసిద్ధియైన తరువాత కామ్య కర్మలను సాధించవలయును.

మంత్ర ప్రయోజన క్రమము

శ్లో। శత్రూపద్రవ మాపన్నే గ్రామేవాపుట భేద నే ।
సంస్థాపయే దిమం యంత్ర మరిభీతి నివృత్తయే ।

తా : శత్రువుల వలన ఉపద్రవము సంభవించినపుడు ఈ యంత్రమును భూర్జపత్రముపై వ్రాసిగాని, రాగిరేకుపై వేయించిగాని యథావిధిగా పూజా జపములనుజేసి, యంత్రమునకు ధారాదత్తము జేసి, ఆయంత్రమును గ్రామ మధ్యమునందు గాని నగర మధ్యమునగాని స్థాపించిన యెడల శత్రువుల వలన గలిగెడి భయము నివృత్తియగును.

శ్లో। నిర్మోక హేమసిద్ధార్థ లవణై శ్చోర నాశనం ।

తా : చోరుల వలన ఉపద్రవములు సంభవించినపుడు యథాశాస్త్రీయముగ నీ యంత్రమునకు ప్రాణప్రతిష్ఠ పూజా జపాదులచేసి, జపదశాంశము పాము కుబుసము, ఉమ్మెత్త సమిధలు, ఆవాలు, లవణము వీనితో సంపాతాజ్య హోమము జేసి పిమ్మట నాయంత్రమును యే గృహమందు స్థాపించిన నాగృహములో చోరుల భయముండదు. గ్రామమందుగాని పట్టణమందుగాని స్థాపించిన నాగ్రామపట్టణాదులలో చోర భయముండదు. మఱియు చోరులకు నాశమును గలుగును. మిగతా ప్రయోగములు మంత్రమహోదధ్యాది గ్రంథములలో వివరముగా చూడనగును.

శ్లో। కార్త వీర్యార్జునో నామరాజా బాహుసహ స్రవాన్ ।
తస్య సంస్మరణా దేవహృతం నష్టంచలభ్యతే ।

Scanned with OKEN Scanner

శ్రీ హయగ్రీవ యంత్రము

ఈ యంత్రము విద్యలను ప్రసాదించుటలోను, జ్ఞానమును వృద్ధిపొందించుటలోను అగ్రగణ్య మైనదన్న విషయము యెల్లరకును విదితమే. ఈ యంత్రమును రాగిరేకుపై వేయించిగాని ఈయంత్ర కాగితమునే పటముగా కట్టించిగాని యంత్రాధిష్ఠితయై యున్న శ్రీ హయగ్రీవ విష్ణుభగవానునకు "పత్రం పుష్పం ఫలం తోయం" అను న్యాయానుసారముగ పత్రము పుష్పము ఫలము, ఉదకము మున్నగువానిని యథాశక్తిగ సమర్పించి, నమస్కారము చేయుచు ధ్యానము చేసిన యెడల మేధాశక్తి, బుద్ధిశీలత, విద్యాభివృద్ధి, సూక్ష్మ గ్రాహత్వము, విద్యావిషయక పరీక్షలయందు విజయము మున్నగునవి గలుగును.

ఇంతియగాక ప్రతినిత్యము త్రికాలములయందు పంచ పూజలను చేయుచు మూలమంత్రమును యథాశక్తిగా జపము చేయుచున్న యెడల ఇంద్రియపటుత్వము, మేధాశక్తి వృద్ధి నొందుట, జ్ఞానవృద్ధి, జ్ఞాపకశక్తి వృద్ధియగుట విద్యాప్రాప్తి, ఆరోగ్యము మున్నగునవి గలుగును.

మరియు యథాశాస్త్రీయముగ ఈ యంత్రమునకు ప్రాణప్రతిష్ఠ జీవన్యాస, కళాన్యాసాదులు ఆవరణార్చనము మున్నగువానిని చేసి "హంసస్సో ఉ హం విశ్వోత్తీర్ణ రూపాయ చిన్మయానందరూపిణే, తుభ్యం నమోహయగ్రీవ విద్యారాజాయ విష్ణవేస్వాహా హంసస్సోహం" అను మూలమంత్రముతో షోడశోప చార సపర్యనుచేసి, మూలమంత్రమును యథాశక్తిగ జపము జేయువారు విద్యావంతులు, జ్ఞానవంతులు పండితులు, పరి శోధకులు, ధర్మ ప్రవక్తలు నగుటయేగాక బ్రహ్మవర్చస్కులు, ఓజోవంతులు తేజోవంతులునై ప్రకాశింతు మందురు. ఈ యంత్ర ప్రభావముచే విద్యాప్రాప్తి మేధోవృద్ధి, గద్య పద్య రచనాచాతుర్యము, సమయ స్ఫూర్తి, ధారణాశక్తి, వాక్సుద్ధి, వక్తృత్వము మున్నగునవి సులభముగ సంప్రాప్తించును.



Scanned with OKEN Scanner

శ్రీ హయగ్రీవ పంచపూజలు

ఓం లం పృథివీ తత్త్వాత్మనే గంధ తన్మాత్ర ప్రకృత్యా నందాత్మకాయ శ్రీ హయగ్రీవ మహావిష్ణవే గంధం సమర్పయామినమః

ఓం హం ఆకాశ తత్త్వాత్మనే శబ్దతన్మాత్ర ప్రకృత్యా నందాత్మకాయ శ్రీ హయగ్రీవ మహావిష్ణవే పుష్పం సమర్పయామి నమః

యం వాయుతత్త్వాత్మనే స్పర్శతన్మాత్ర ప్రకృత్యా నందాత్మకాయ హయగ్రీవ మహా విష్ణవే ధూప మాఘ్రాపయామి నమః

ఓం రం వహ్నితత్త్వాత్మనే తైజసతన్మాత్ర ప్రకృత్యా నందాత్మకాయ శ్రీ హయగ్రీవ మహావిష్ణవే దీపం దర్శయామినమః

ఓం వం అమృతత్త్వాత్మనే అమృత తన్మాత్ర ప్రకృత్యా నందాత్మకాయ శ్రీ హయగ్రీవ మహావిష్ణవే అమృతోపహార నివేదనం షమర్పయామినమః

ఓం సం సర్వతత్త్వాత్మనే సర్వతన్మాత్ర ప్రకృత్యా నందాత్మకాయ శ్రీ హయగ్రీవ మహావిష్ణవే తాంబూలాది సర్వోపచార పూజాం సమర్పయామి నమః

శ్రీ హయగ్రీవ మంత్ర జప విధానము

ఆచమ్య ప్రాణాయామ్య దేశ కాలౌ సంకీర్త్య శ్రీ మానముక గోత్రః అముక నామధేయోఽహం మమాఽత్మనః సకుటుంబస్య శ్రీ హయగ్రీవ ప్రసన్నతా ప్రాప్తి పూర్వక శ్రీ హయగ్రీవ ప్రసాద సిద్ధ్యర్థం శ్రీ హయగ్రీవ ప్రసాదేన మమాఽత్మనః కాయిక వాచిక మానసిక సాంసర్గిక చతుర్విధ పాతక దురితక్షయ ద్వారా ధర్మార్థ కామమోక్ష చతుర్విధ పురుషార్థ సిద్ధ్యర్థం శ్రీ హయగ్రీవ మహావిష్ణు మహామంత్ర జపం కరిష్యే।

ఋష్యాదిన్యాసము

అస్య శ్రీ హయగ్రీవ విష్ణు మహామంత్రస్య।
బ్రహ్మణే ఋషయే నమశ్శిరసి।
అనుష్టుప్ ఛందసే నమో ముఖే
హయగ్రీవ మహావిష్ణవే దేవతాయై నమోహృది
హ్సౌం బీజాయనమో నాభౌ।
స్వాహా శక్తయేనమః గుహ్యే।
చిన్మయానంద రూపాయ కీలకాయనమః పాదయోః

శ్రీ హయగ్రీవ మహావిష్ణు ప్రసాదసిద్ధ్యర్థే జపే వినియోగాయ నమస్సర్వాంగే।

కరన్యాసము

హం సస్సోహం అంగుష్ఠాభ్యాంనమః
విశ్వోత్తీర్ణ రూపాయ తర్జనీభ్యాం నమః
చిన్మయానందరూపిణే మధ్యమాభ్యాం నమః
తుభ్యం నమో హయగ్రీవ అనామికాభ్యాం నమః
విద్యారాజాయ విష్ణవే కనిష్ఠి కాభ్యాం నమః
స్వాహా హంసస్సోహం కరతల కరపృష్ఠాభ్యాం నమః

హృదయన్యాసము

హంసస్సోహం హృదయాయనమః
విశ్వోత్తీర్ణ రూపాయ శిరసేస్వాహా
చిన్మయానందరూపిణే శిఖాయై వషట్
తుభ్యం నమో హయగ్రీవ కవచాయహుం
విద్యారాజాయ విష్ణవే నేత్రత్రయాయ వౌషట్
స్వాహాహంసస్సోహం అస్త్రాయఫట్।

దిగ్బంధనము

ఓం భూర్భువస్సువరోమితి దిగ్బంధః

ధ్యానము

శ్లో। శరచ్ఛ శాంకప్రభ మశ్వవక్త్రం ముక్తామయై రాభరణై రుపేతం।
రథాంగ శంఖాంచిత బాహుయుగ్మం జానుద్వయన్యస్తకరం భజామః।

తతః పంచపూజాం సమాచరేత్।

మూల మంత్రము

ఓం హంసస్సోహం విశ్వోత్తీర్ణ రూపాయ చిన్మయానందరూపిణే తుభ్యం నమో హయగ్రీవ విద్యారాజాయ విష్ణవేస్వాహా హంసస్సోహం।

మంత్రాంతరము

ఓం హయగ్రీవాయనమః స్వాహా।

మంత్రసిద్ధి క్రమము

శ్లో। వర్ణలక్షం జపేన్మంత్రం కుందపుష్పైర్మధుప్లుతైః
దశాంశం వైష్ణవేవహ్నౌ జుహుయాన్మంత్ర సిద్ధయే
ఏవంయో భజతేదేవం సాక్షాద్వాగీశ్వరో భవేత్।

తా॥ అక్షర లక్షలు అనగా నలుబది రెండు లక్షలు మూల మంత్రమును జపము చేయవలయును. జప దశాంశము వైష్ణవాగ్ని యందు కుంద పుష్పములతోడను, మధురత్రయము తోడను హోమము చేయవలయును. హోమదశాంశము తర్పణము, తర్పణ దశాంశము మార్జనమును మార్జన దశాంశము భూతతృప్తిని పురశ్చరణ నిబంధనముల ననుసరించి చేయవలయును. ఇట్లొనర్చిన మంత్రసిద్ధియగును. ఈ మంత్రమును సిద్ధి చేసుకొన్న సాధకుడు వాగీశ్వరుడగును.

మంత్ర ప్రయోజన క్రమము

శ్లో। బిల్వైః ఫలైః కృతోహోమః శ్రీకరః పరిగీయతే।
కుందపు పుష్పాణి జుహుయాదిచ్ఛన్వాక్శ్రియ మవ్య యాం।

తా॥ మారేడు ఫలములతో హోమము చేసిన ఐశ్వర్యము సంప్రాప్తించును. కుందపుష్పములతో హోమము చేసిన ఇచ్ఛాసిద్ధి వాక్సిద్ధి గలుగును.

శ్లో। మను నానేన సంజప్తం ఘృతం బ్రాహ్మరసేకృతం।
కవితామాహరేత్పుంసా మనర్ఘాం విభ్రంభితాం।

తా॥ నెయ్యి బ్రాహ్మీ (సరస్వతీఆకు) రసము ఈ రెంటిని కలిపి మూలమంత్రముతో అభిమంత్రించి సేవించిన యెడల అనర్ఘమైన కవిత్వము వచ్చును.

శ్లో। పయోను నేన సంజప్తాం భక్షయేత్ప్రాత రన్వహం
సర్వవేదాగ మాదీనాం వ్యాఖ్యా తాజాయతే ఽ చిరాత్

తా॥ పసను మూలమంత్రముతో అభిమంత్రించి ప్రతినిత్యము ప్రాతఃకాలమున సేవించిన యెడల సమస్తమైన వేదములు ఆగమములు మున్నగువానికి వ్యాఖ్యానము చేయు సామర్థ్యము గలవాడగును.

శ్లో। మహోరస్య సమోనాస్తి జ్ఞానైశ్వర్య ప్రదో ఽ పరః

తా॥ జ్ఞానమును, ఐశ్వర్యమును ఇచ్చుటలో ఈ మంత్రముతో సమానమైన మంత్రము మరొకటి లేదు.

Scanned with OKEN Scanner

శ్రీ భేతాళ యంత్రము

ఈ బేతాళ యంత్రము శ్రీప్రసిద్ధి ప్రదమైనది. దీనిని పెక్కెంద్రు పూజించి అనేక కష్టనష్టముల నుండి విముక్తులైరి మరియు ఈ యంత్రము గ్రహబాధలను తొలగించుటలోను అభిచార దోషమును నివృత్తము చేయుటలోను అమోఘమైనది.

ఈ బేతాళ యంత్రమును రాగిరేకుపై వేయించిగాని, ఈయంత్ర కాగితమునే పటముగా కట్టించిగాని ప్రతి నిత్యము ఉదయాస్తమయములను సాంబ్రాణి పొగవేసి పత్రం పుష్పం ఫలం తోయం" అన్నట్లు యధాశక్తిగ పత్రం, పుష్పం, ఫలం ఉదకం, అక్షతలు మున్నగువానిని సమర్పించి నమస్కారముచేసి ప్రార్థించుచున్న యెడల గ్రహభూతపిశాచాది బాధలు తొలగును. మరియు శత్రు విజయము మనశ్శాంతి గలుగును.

మరియు నీయంత్రమునకు యధావిధిగ పంచపూజలను చేయుచు ప్రతినిత్యము మూలమంత్రమును యధాశక్తిగ జపము చేయుచున్న యెడల శత్రువిజయము, కార్యసిద్ధి వాంఛాసిద్ధి జ్వరాదిబాధలు తొలగుట దుష్టగ్రహపీడా పరిహారము గలుగును.

ఇంతియగాక ఈ యంత్రమునకు యధాశాస్త్రీయముగ ప్రాణప్రతిష్ఠ జీవన్యాస కళాన్యాస ఆవరణార్చ నాదికములుచేసి, ఓం ఆం హ్రాం హ్రీం హ్రూం వషట్ ఘోరాయ ఘోరతరాయ బేతాళాయ సర్వదుష్టాన్నాశయ నాశయ పాతయ పాతయ ఘాతయ ఘాతయ శత్రూన్ జహి జహి హ్రీం ఓం స్వాహా" అను మూలమంత్రముతో షోడశోపచార పూజనుచేసి మూల మంత్రమును యధాశక్తిగ భక్తిశ్రద్ధలతో జపము చేసిన యెడల మహావాంఛాసిద్ధి, శత్రునాశనము, శత్రువిజయము భూత ప్రేత పిశాచాది గ్రహబాధానివృతి అభిచార జ్వరాద్యుపద్రవ నివృత్తి మనశ్శాంతి మున్నగునవి గలుగును.



Scanned with OKEN Scanner

శ్రీ భేతాళ పంచపూజలు

ఓం లం పృథివీతత్వాత్మనే గంధతన్మాత్ర ప్రకృత్యానందాత్మకాయ శ్రీ భేతాళాయ గంధం సమర్పయామినమః

ఓం హం ఆకాశతత్వాత్మనే శబ్దతన్మాత్ర ప్రకృత్యానందాత్మకాయ శ్రీ భేతాళాయ పుష్పం సమర్పయామి నమః

ఓం యం వాయుతత్వాత్మనే స్పర్శతన్మాత్ర ప్రకృత్యానందాత్మకాయ శ్రీ భేతాళాయ ధూపమాఘ్రాపయామి నమః

ఓం యం వాయుతత్వాత్మనే స్పర్శతన్మాత్ర ప్రకృత్యానందాత్మకాయ శ్రీ భేతాళాయ దీపం దర్శయామి నమః

ఓం వం అమృతతత్వాత్మనే అమృతతన్మాత్ర ప్రకృత్యానందాత్మకాయ శ్రీ భేతాళాయ అమృతోపహార నివేదనం సమర్పయామి నమః

ఓం సం సర్వతత్వాత్మనే సర్వతన్మాత్ర ప్రకృత్యానందాత్మకాయ శ్రీ భేతాళాయ తాంబూలాది సర్వోపచార పూజాం సమర్పయామి నమః

శ్రీ భేతాళ మంత్ర జప విధానము

ఆచమ్య ప్రాణానాయమ్య దేశకాలౌ సంకీర్త్య శ్రీమానాముక గోత్రస్య ఆముక నామధేయో ఽ హం మమాత్మనః శ్రీ భేతాళ ప్రసన్నతాప్రాప్తి పూర్వక శ్రీ భేతాళ ప్రసాద సిద్ధ్యర్థం శ్రీ భేతాళ ప్రసాదేన సర్వాపచ్ఛాన్తి పూర్వక దీర్ఘాయుర్విపుల ధన కళత్ర పుత్ర పౌత్రాద్యనవచ్ఛిన్న సంతతివృద్ధి స్థిరలక్ష్మీ కీర్తిలాభ శత్రుపరాజయాది సదభీష్ట ఫలసిద్ధ్యర్థం శ్రీ భేతాళ మహా మంత్రజపం కరిష్యే ।

ఋష్యాదిన్యాసము

అస్య శ్రీ భేతాళ మహామంత్రస్య ।
ఈశ్వర ఋషయే నమశ్శిరసి ।
త్రిష్టుభ్ ఛందసే నమో హృదయే ।
శ్రీ భేతాళో దేవతాయై నమోహృదయే ।
హ్రాం బీజాయనమః నాభౌ ।
హ్రీం శక్తయే నమోగుహ్యే ।
స్వాహా కీలకాయనమః పాదయోః
శ్రీ భేతాళ ప్రసాదసిద్ధ్యర్థే జపేవినియోగాయ నమఃసర్వాంగే ।

కరన్యాసము

ఓం అం హ్రాం హ్రీం హ్రూం వషట్ అంగుష్ఠాభ్యాం నమః
ఘోరాయ ఘోరకరాయ భేతాళాయ తర్జనీభ్యాం నమః
సర్వదుష్టాన్నా శయ నాశయ మధ్య మాభ్యాం నమః
పాతయ పాతయ ఘాతయ ఘాతయ అనామి కాభ్యాం నమః
శత్రూన్ జహి జహి కనిష్ఠి కాభ్యాం నమః
హ్రీం ఓం స్వాహా కరతల కరపృష్ఠాభ్యాం నమః

హృదయన్యాసము

ఓం అం హ్రాం హ్రీం హ్రూం వషట్ హృదయాయ నమః
ఘోరాయ ఘోరాతరాయ భేతాళాయ శిరసేస్వాహా
సర్వదుష్టాన్నాశయ నాశయ శిఖాయై వషట్
పాతయ పాతయ ఘాతయ ఘాతయ కవచాయహుం
శత్రూన్ జహి జహి నేత్రత్రయాయ వౌషట్
హ్రీం ఓం స్వాహా అస్త్రాయఫట్ ।

దిగ్బంధనము

ఓం భూర్భువ స్సువరో మితి లోకత్రయేణ దిగ్బంధః

ధ్యానము

శ్లో ।
నీలాంజనాద్రి నిభమూర్ధ్వ శంగకేశం
వృత్తోగ్రలోచన ముదాత్తగదా కపాలం
ఆశాంబరం భుజగభూషణ ముగ్రదంష్ట్రం
భేతాళమద్భుతతనుం ప్రణమామి దేవం

ఇతిధ్యాత్వా. లమిత్యాది పంచపూజం సమాచరేత్ ।

మూల మంత్రము

ఓం అం హ్రాం హ్రీం హ్రూం వౌషట్ ఘోరాయ ఘోరతరాయ భేతాళాయ సర్వదుష్టాన్నాశయ పాతయ పాతయ ఘాతయ ఘాతయ శత్రూన్ జహి జహి హ్రీం ఓం స్వాహా ।

మంత్రసిద్ధి క్రమము

శ్లో ।
లక్ష మేవం జపేన్మంత్రం హవిష్యాశీ జితేంద్రియః
తద్దశాంశం చజుహుయా త్తిలై ర్మధురసంయుతైః
అనేన మనునాదేవి సిద్ధేన జగతీతలే
అసాధ్యం నాస్తిలోకేషు సత్యం సత్యం మయోదితం
ఏవం సిద్ధేమను మంత్రీ ప్రయోగాన్ కర్తుమర్హతి ।

తా : హవిష్యాను భుజించుచు బ్రహ్మచర్య వ్రతనిష్ఠుడై లక్ష పర్యాయములు మూలమంత్రము జపము చేయవలయును. పిమ్మట జపదశాంశము తిలలు తేనె, నెయ్యి, పంచదార కలిపి హోమము చేయవలెయును. తరువాత హోమదశాంశము తర్పణము, తర్పణదశాంశము మార్జనము తద్దశాంశము భూతతృప్తి చేయవలయును. ఈ పురశ్చరణకాలములో త్రికాలముల యందు యథాశాస్త్రీయముగ పూజను చేయవలయును. ఈ ప్రకారముగ చేసిన యెడల మంత్రసిద్ధియగును. తరువాత కామ్యకర్మలను సాధించవలయును. ఈ మంత్రములో సమానమైన మంత్రము వేఱొకటిలేదు. ఈ మంత్రము సిద్ధిచేసున్న వారికి అ సాధ్యమైన కార్యములేదు. అనగా యెట్టి ఘనతర కార్యమైనను సులభముగ సిద్ధించును.

మంత్ర ప్రయోజన క్రమము

శ్లో ।
వశ్యార్థమయుతం జప్త్వారక్తపుష్పైర్ఘృ తాంశతః
హోమం కుర్యాత్కరవీరై శ్వేతైర్విద్యా మవాప్నుయాత్
లక్ష్మ్యైస్త్రైక మలైర్హోమో దీర్ఘాయుర్దూర్వయాహుతే
గుడేన రోగ నాశస్స్యా దపమృత్యు నివారణం ।

తా : యెఱ్ఱని పువ్వులతో పదివేల పర్యాయములు జపము చేసిన యెడల సర్వజనవశ్యమగును తెల్లకరవీర పుష్పములతో పదివేల పర్యాయములు హోమముచేసి యెడల విద్యాప్రాప్తి గలుగును ఐశ్వర్యప్రాప్తికి పదివేల పర్యాయములు కమలములతో హోమము చేయవలయును. దీర్ఘాయుః ప్రాప్తికి పదివేల పర్యాయములు దూర్వల (గరిక)తో హోమము చేయవలయును రోగ నివారణకుగాని, అపమృత్యు పరిహారమునకుగాని బెల్లముతో పదివేల పర్యాయములు హోమముచేయవలయును.

శ్లో ।
యథాకామస్తథా ధ్యానం కారయేత్సాధకోత్తమః
క్రూర కార్యేషు సర్వేషు ధ్యానం వైతామసంస్మృతం
వశ్యవిద్వేషణే స్తంభేరా జసం ధ్యాన మీరితం
సాత్వికం శుభ కార్యేషు ధ్యానభేదః సమీరితః ।

తా : మంత్ర సాధనకు కామ్యము ననుసరించి సాధకుడు ధ్యానమును చేయవలయును. క్రూరకర్మలను సాధించునపుడు తామసధ్యానమును వశ్య, విద్వేషణ స్తంభ కర్మలను సాధించునప్పుడు రాజసధ్యానమును, శాంత్యాది శుభకర్మను సాధించు నప్పుడు సాత్విక ధ్యానమును చేయవలయుము. ఈ ధ్యానములు షట్కర్మ సాధనోపాయములు, భైరవయామిళములో వివరముగా చెప్పబడియున్నవి. గాన నచ్చోట చూడవలయును.

Scanned with OKEN Scanner

శ్రీ ఉచ్ఛిష్ట చాండాలి మాతంగేశ్వరీ యంత్రము

ఈ మహాయంత్రము అతిశ్రేష్ఠము, సులభముగాను వేగము గాను, ఫలితములు నిచ్చునట్టిదై యున్నది.

ఈ యంత్రమును చక్కగా రాగిరేకుమీద చెక్కించిగాని ఈ యంత్ర కాగితమునే పటముగా కట్టించిగాని ప్రతినిత్యమూ త్రికాలముల యందుగాని, ఉదయాస్తమయములందుగాని సందర్శించుచూ, భక్తిశ్రద్ధలతో నమస్కారము చేయుచున్న యెడల శ్రీ ఉచ్ఛిష్టచాండాలి మాతంగేశ్వరి అనుగ్రహమువలన వివిధము లగు ఉపద్రవములు, అనారోగ్యాదిబాధలు, భూతప్రేతాది బాధలు, భయము ఋణ, వ్యాధి, కలహ శత్రుత్వాదులవలన ప్రాప్తించిన సకలవిధములైన బాధలు కలహములు మొదలైనవి తొలగిపోవును.

ఈ యంత్రమునకు ప్రతినిత్యము ప్రాతఃకాలమున స్నానాదులుచేసి, పరిశుద్ధమైన వస్త్రములను ధరించి "పత్రం, పుష్పం, ఫలం, తోయం," అనురీతిగా పత్రము, పుష్పము, ఫలము ఉదకము, అక్షతలు మున్నగువానిని యథావిధిగా భక్తిశ్రద్ధలతో సమర్పించి శ్రీ ఉచ్ఛిష్టచాండాలి మాతంగేశ్వరిదేవిని ధ్యానము చేసి నమస్కరించుచున్న యెడల అన్నసమృద్ధి, ధనసంపద, ఐశ్వర్యప్రాప్తి, రోగనివారణ, అధికారము, జనవశీకరణ, శత్రు నాశనము, లోకప్రియత్వములేగాక సమస్తమైన మనోవాంఛితములు నెరవేరి కష్టనష్టములన్నియూ తొలగిపోయి ఆరోగ్యము, సర్వత్ర విజయములు లభించును.

అంతేగాక యంత్రమునకు ప్రతినిత్యమూ ప్రాతః కాలమున యథావిధిగా పంచపూజలు చేయుచున్న జనవశీకరణ, రోగ నివారణ, శత్రునాశములు కలుగుటే గాక గొప్ప గొప్ప అధికార పదవులు లభించును. ఎన్నికలు మొదలైన వాటిలో అత్యధిక బలముతో గెలుపొందుట సంభవించును. అధికారపదవులందున్న వారి కోరికలన్నియూ నెరవేరును.

మరియు ఈ యంత్రమునకు కల్పములో చెప్పిన ప్రకారము ప్రాణప్రతిష్ఠ జీవన్యాస కళాన్యాసాదులు, ఆవరణార్చనము మున్నగు వానిని యథాశాస్త్రీయముగా చేయుచూ షోడశోపచార పూజలు చేయుచూ మూలమంత్రమును శక్త్యను సారము జపించుచున్న యెడల దీర్ఘవ్యాధులు, వివిధగ్రహబాధలు, ఋణబాధలు, శత్రుబాధలు తొలగి పోవును. కోర్టు వ్యవహారములలో విజయము కలుగును. చేసెడి ప్రయత్నములలో విజయము పొందును. సమస్తములైన ఉపద్రవములు తొలగిపోవును. దారిద్ర్య బాధ, అన్న కాటకములు అదృశ్యమగును. గొప్ప వశీకరణము కలుగును. ప్రజానాయకత్వము లోకప్రియత్వములు అతి ఆశ్చర్యకరముగ ప్రాప్తించును. పెద్ద పెద్ద ప్రభుత్వ పదవులు లభించును. రాజకీయమైన పలుకుబడియు, పదవులు శాసనసభ లోకసభలలో సభ్యత్వము, ముఖ్యమంత్రి ప్రధాన మంత్రిత్వ పదవులు సులభముగా సాధించును. ఈ ఉచ్ఛిష్టచాండాలి మాతంగే శ్వరి మంత్ర యంత్రములను పాసించువారిని ద్వేషించుజనులు కూడ నశింతురు. వారికి నెరవేరని కోరిక, పొందని పదవి, సమకూడని సిరి-సంపదలు-అనెడివి వుండనే వుండవు. ఆరోగ్యము, దీర్ఘాయువు, సిరి-సంపదలు, పేరు ప్రతిష్ఠలు, ఉన్నతపదవి, ఉత్కృష్టమైన స్థానములు లభించి సుఖ-శాంతి-సమృద్ధులు గలవారై ఆనందమయమైన జీవితమును గడుపుచూ, లోకప్రియులూ-లోకరంజకులూ ప్రజాభిమానమును చూరగొనిన వారు కాగలరు.

కోరిన కోరికల నిచ్చెడి ఉచ్ఛిష్టచాండాలినీ మంత్రము

మంత్రము

"ఐం నమః ఉచ్ఛిష్టచాండాలి మాతంగి సర్వవశంకరి స్వాహా"

విధానము, ప్రయోజనము

ఈ పై మంత్రమును ప్రతిరోజూ భోజనము చేసిన తరువాత ఎంగిలినోటితో జపించుచుండవలెను. ప్రతిరోజూ ఒక నియమమును ఏర్పాటు చేసికొని, ఆనియమము ప్రకారము జపముచేయుచూ, ఒక లక్ష (పై) మంత్ర జపము చేసినచో మంత్ర సిద్ధి యగును. ప్రతిరోజూ మంత్రమును జపించుటను ప్రారంభించ బోవు ముందు ధ్యాన శ్లోకమును ఒక మారు చదివి, అటుపిమ్మట జపమును ప్రారంభించవలెను. ఈ జపమును సాధకుడు ఏ కోరికతో చేయునో ఆ కోరిక మంత్రసిద్ధి అగుట తోడనే ఆకస్మికముగా నెరవేరును.

ఉచ్ఛిష్ట చాండాలి శ్రీ మాతంగేశ్వరి పంచపూజలు

ఓం లం పృథవీ తత్వాత్మనే గంధ తన్మాత్ర ప్రకృత్యానందాత్మికాయై నమోభగవతీ ఉచ్ఛిష్టచాండాలీ శ్రీమాతంగేశ్వరీ దేవ్యై గంధం సమర్పయామి నమః

ఓం హం ఆకాశతత్వాత్మి కాయై శబ్దత న్మాత్ర ప్రకృత్యా నందాత్మికాయై నమోభగవతీ ఉచ్ఛిష్ట చాండలీ శ్రీ మాతంగేశ్వరీ దేవ్యై పుష్పం సమర్పయామినమః

ఓం యం వాయుతత్వాత్మి కాయై స్పర్శతన్మాత్ర ప్రకృత్యా నందాత్మి కాయై నమోభగవతీ ఉచ్ఛిష్ట చాండాలీ శ్రీ మాతంగేశ్వరీ దేవ్యై ధూపమాఘ్రాపయామినమః ।

ఓం రం వహ్నితత్వాత్మి కాయై తైజసతన్మాత్ర ప్రకృత్యా నందాత్మికాయై నమోభగవతీ ఉచ్ఛిష్ట చాండాలీ శ్రీమాతంగేశ్వరీ దేవ్యై దీపం దర్శయామి నమః ।

ఓం వం అమృతతత్వాత్మికాయై అమృతతన్మాత్ర ప్రకృత్యా నందాత్మి కాయై నమోభగవతీ ఉచ్ఛిష్టచాండాలీ శ్రీ మాతంగేశ్వరీదేవ్యై అమృతో పహార నైవేద్యం సమర్పయామి నమః ।

ఓం సం సర్వతత్వాత్మి కాయై సర్వతన్మాత్ర ప్రకృత్యానందాత్మి కాయై నమోభగవతీ ఉచ్ఛిష్టచాండాలీ శ్రీ మాతంగేశ్వరీ దేవ్యై తాంబూలాది సర్వోపచార పూజాః సమర్పయామి నమః

శ్రీ ఉచ్ఛిష్ట చాండాలీ శ్రీ మాతంగేశ్వరీ

మంత్ర విధానము

ఆచమ్య, ప్రాణా నాయమ్య, దేశకాలౌసంకీర్త్య, శ్రీమాన్ అముకగోత్రః అముక నామధేయోఽహం మమాఽత్మనః సకుటుంబస్య, కాయికవాచిక మానసిక సాంసర్గిక చతుర్విధపాతక దురితక్షయద్వారా ధర్మార్థ కామమోక్ష చతుర్విధఫల పురుషార్థ సిద్ధ్యర్థం, శ్రీ ఉచ్ఛిష్ట చాండాలీ శ్రీ మాతంగేశ్వరీదేవీ ప్రసన్నతా

ప్రాప్తి పూర్వక శ్రీ ఉచ్ఛిష్ట చాండాలీ శ్రీ మాతంగేశ్వరీదేవి ప్రసాద సిద్ధ్యర్థం. శ్రీ ఉచ్ఛిష్టచాండాలీ శ్రీ మాతంగేశ్వరీదేవి ప్రసాదేన మమాత్మనః సకుటుంబస్య సర్వాపచ్ఛాంతి పూర్వక దీర్ఘాయుర్విపుల ధనకనక పుత్ర పౌత్రాద్యనవచ్ఛిన్న సంతతివృద్ధి, స్థిరలక్ష్మీ కీర్తిలాభ శత్రుపరాజయాది సదభీష్ట ఫల సిద్ధ్యర్థం మమ మనోభీష్టసిద్ధ్యర్థం శ్రీ ఉచ్ఛిష్టచాండాలీ శ్రీ మాతంగేశ్వరీ మంత్రజపమహం కరిష్యే

అస్య శ్రీ ఉచ్ఛిష్టచాండాలీ శ్రీ మాతంగేశ్వరీ మంత్రస్య మతంగఋషిః। అనుష్టుప్ ఛందః। మాతంగీదేవతా। మమ అభీష్ట సిద్ధ్యర్థే-జపే వినియోగః।

ఋష్యాదిన్యాసము

ఓం మతంగ ఋషయే శిరసేనమః। అనుష్టుప్ ఛందసే ముఖే నమః। మాతంగీ దేవతాయై హృదయాయనమః వినియోగాయ సర్వాంగేనమః

కరన్యాసము

ఓం హ్రీం ఐం శ్రీంఅంగుష్ఠాభ్యాంనమః। నమో భగవతీ తర్జనీభ్యాంనమః ఉచ్ఛిష్టచాండాలీ మధ్యమాభ్యాంనమః। శ్రీ మాతంగేశ్వరీ అనామికాభ్యాం నమః। సర్వజనవశంకరి కనిష్ఠికాభ్యాంనమః। స్వాహా కరతలకరపృష్ఠాభ్యాం నమః

హృదయాది న్యాసము

ఓం హ్రీం ఐం శ్రీం హృదయాయనమః నమోభగవతీ శిరసే స్వాహా। ఉచ్ఛిష్ట చాండాలీ శిఖాయై వషట్। శ్రీ మాతంగేశ్వరీ కవచాయహుం సర్వజన వశంకరీ నేత్రత్రయాయవౌషట్। స్వాహా అస్త్రాయఫట్।

భూర్భువస్సువరోమితి దిగ్బంధః

ధ్యానము

ఓం ఘనశ్యామలాంగీం స్థితాంరత్న పీఠే శుకస్యోదితం శృణ్వతీం రక్తవస్త్రాం। సురాపానమత్తాం సరోజస్థితాం శ్రీభజేవల్లకీంవాదయంతీంమతంగీమ్।

మూలమంత్రము

ఓం హ్రీం ఐం శ్రీం నమోభగవతీ ఉచ్ఛిష్టచాండాలీ శ్రీ మాతంగేశ్వరీ సర్వజనవశంకరీ స్వాహా।

మంత్రసిద్ధి క్రమము

పైమూలమంత్రమును పదివేల పర్యాయములు జపించుటవల్ల మంత్రసిద్ధియగును.

మంత్రసిద్ధి అనంతరము తేనెతో కలిపిన విప్పపువ్వులతో జపదశాంశమును హోమముచేయవలయును. దానిలో దశాంశము మార్జనము తర్పణము బ్రాహ్మణ భోజనముల నొనర్పవలెను ఈ రీతిగా జేయుటవల్ల మంత్రసిద్ధియగును.

మంత్రప్రయోజన క్రమము

ఈ రీతిగా మంత్రసిద్ధి యొనర్చుకొనిన తరువాత మల్లెపువ్వులతో హోమము చేయుటవల్ల సమస్త భోగములు మంత్ర సాధకునకు లభించును.

మారేడుదళములతో హోమముచేసినచో సాధకునకు రాజ్య ప్రాప్తి కలుగును.

మోదుగ పువ్వులతో హోమము చేసినచో జనవశీకరణ యగును.

తిప్పతీగ ముక్కలతోను వేపకాడ ముక్కలతోను హోమము చేయుటవల్ల రోగనివారణ యగును.

బియ్యముతో హోమము చేయుటవల్ల ఐశ్వర్యము, ధనసంపదలు ఉప్పుతో హోమము చేయుటవల్ల జనాకర్షణ లభించును.

ఉప్పును వేపనూనెతో కలిపి హోమముచేసినచో శత్రు నాశనమగును అన్నముతో హోమము చేసినచో అన్నసమృద్ధి గలుగును.

పసుపు, ఉప్పు కలిపి హోమముచేసిన యెడల స్తంభనము కల్గును. చందనము, కర్పూరము, జటామాంసి, కుంకుమపువ్వు గోరోచనము, మంచిగంధము, అగరు, కస్తూరి ఈ వస్తువులతో హోమము చేయుట వల్ల జగద్వశీకరణ మగును. వీటిని మెత్తగా నూరి పై మూలమంత్రముతో నూరు పర్యాయములభిమంత్రించి, దానిని తిలకముగా పెట్టుకొనుటవల్ల జగత్ప్రియత్వము అనగా లోక ప్రియత్వము లభించును.

అరటిపండుచే హోమము చేయుటవల్ల సమస్తమైన మనోవాంఛలు నెరవేరును.

తేనె, ఉప్పుతో బొమ్మను తయారుచేసి, ఆబొమ్మయొక్క కుడికాలును పట్టుకొని, పై మూలమంత్రముతో నూట ఎనిమిది పర్యాయములు చంద్ర విప్పులతో రాత్రి సమయమున హోమము చేసిన యెడల ఎవరిని ఉద్దేశించి హోమము, బొమ్మయూ చేయబడినదో ఆవ్యక్తి వశీకరణమగును.

వశీకరణ మొనర్చుకొనవలసిన స్త్రీ యొక్క బొమ్మను బియ్యపు పిండితో తయారుచేసి, ఆబొమ్మను పై మూల మంత్రముచే నూరు పర్యాయములు అభిమంత్రించి ఆ బొమ్మను సాధకుడు తినినచో అట్టి స్త్రీ అతనికి వశమగును

మరియొక మంత్రము

"ఐం నమః ఉచ్ఛిష్టచాండాలీ మాతంగీ సర్వవశంకరీ స్వాహా"

విధానము

అస్య శ్రీ లఘుశ్యామలా మంత్రస్య, మదన ఋషిః। నిచృద్గాయత్రీ ఛందః। దేవీ లఘుశ్యామలా దేవతా। ఐ బీజం। స్వాహా శక్తిః। మమ అఖిల అభీష్ట సిద్ధ్యర్థే జపే వినియోగః।

ఋష్యాది న్యాసము

ఓం మదన ఋషయే శిరసేనమః। నిచృద్గాయత్రీ ఛందసే ముఖే నమః। దేవీ లఘుశ్యామలా దేవతాయై హృదయాయనమః। ఓం బీజాయగుహ్యే నమః। స్వాహా శక్తయే పాదయోః నమః। సర్వాంగే వినియోగాయ నమః।

విన్యాసము

ఐం రత్యై మూర్ధ్ని నమః
హ్రీం ప్రీత్యై హృదయాయనమః
క్లీం మనోభవాయై పాదయోః నమః
ఐం ఇచ్ఛా శక్త్యై ముఖేనమః
హ్రీం జ్ఞాన శక్త్యై కంఠే నమః
క్లీం క్రియాశక్త్యై లింగే నమః

బాణన్యాసము

ద్రాం ద్రావణబాణాయ శిరసేనమః ద్రీం శోషణ బాణాయ ముఖే నమః, క్లీం తాపనబాణాయ హృదయాయ నమః, బ్లూం మోహనబాణాయ గుహ్యేనమః, సః ఉన్మాదన బాణాయ పాదయోః నమః

Scanned with OKEN Scanner

కరన్యాసము

ఐం నమః అంగుష్ఠాభ్యాం నమః, ఉచ్ఛిష్ట తర్జనీభ్యాం నమః, చాండాలీ మధ్యమాభ్యాంనమః, మాతంగీ అనామికాభ్యాం నమః, సర్వవశం కరీకనిష్ఠికాభ్యాం నమః స్వాహా కరతలకర పృష్ఠాభ్యాంనమః

హృదయాదిన్యాసము

ఐం నమః హృదయాయనమః ఉచ్ఛిష్ట శిరసే స్వాహా, చాండాలీ శిఖాయై వషట్, మాతంగీ కవచాయహుం, సర్వవశంకరీ నేత్రత్రయాయ వౌషట్ స్వాహా అస్త్రాయ ఫట్ ।

భూర్భువస్సువరోమితి దిగ్బంధః

మాతృకాన్యాసము

అం క్షాం బ్రాహ్మీ కన్యకాయై మూర్ధ్ని నమః, ఈంలాం మాహేశ్వరీ కన్యకాయై వామాంసేనమః, ఊం హాం కౌమారీ కన్య కాయై వామపార్శ్వేనమః, ఋూం సాం వైష్ణవీ కన్య కాయై నాభౌ నమః శాం షాం వారాహీ కన్య కాయై దక్షపార్శ్వే నమః, ఐం శాం ఇంద్రాణీ కన్యకాయై దక్షాంసేనమః ఔం వాం చాముండా కన్య కాయై కకుద్మినే నమః అః లాం మహాలక్ష్మీ కన్య కాయై హృదయాయనమః

సిద్ధిన్యాసము

ఓం ఐం అణిమాసిద్ధికన్య కాయై లలాటేనమః, ఓం ఐం మహిమా సిద్ధి కన్య కాయై భ్రూమధ్యేనమః, ఓం ఐం లఘిమాసిద్ధి కన్య కాయై కంఠే నమః, ఓం ఐం గరిమాసిద్ధి కన్య కాయై హృదయాయనమః, ఓం ఐం ఈశితాసిద్ధి కన్య కాయై నాభౌ నమఃఓం ఐం. వశితాసిద్ధి కన్యకాయై ఆధారేనమః, ఓం ఐం ప్రాకామ్యసిద్ధి కన్యకాయై లింగేనమః, ఓం ఐం ప్రాప్తిసిద్ధి కన్యకాయై మూర్ధ్ని నమః

అప్సరోన్యాసము

ఓం క్లీం ఊర్వశ్యప్సరః కన్యకాయై మూర్ధ్నినమః, ఓం క్లీం మేన కాప్సరః కన్య కాయై లలాటేనమః, ఓం క్లీం రంభాప్సరః కన్యకాయై దక్షనేత్రే నమః, ఓం క్లీంఘృతాచ్యప్సరః కన్యకాయై వామనేత్రేనమః ఓం క్లీం పుంజిక స్థల్యప్సరః కన్య కాయై వక్ష సినమః, ఓం క్లీం సుకేశ్యప్సరః కన్య కాయై దక్షకర్ణేనమః ఓం క్లీం మంజు ఘోషాప్సరః కన్య కాయై వామకర్ణేనమః, ఓం క్లీం మహారం గవత్యప్సరః కన్యకాయై క కుద్మి నేనమః.

అష్టకన్యా న్యాసము

ఓం క్లీం యక్షకన్య కాయై దక్షాంసేనమః క్లీం గంధర్వ కన్య కాయై వామాంసేనమః, క్లీం సిద్ధకన్య కాయై హృదయేనమః క్లీం నరకన్యకాయై దక్షస్తనే నమః, క్లీం నాగ కన్యయై వామస్తనేనమః, క్లీం విద్యాధర కన్యకాయై జఠరేనమః, క్లీం కింపురుష కన్యకాయై గుహ్యేనమః, క్లీం పిశాచ కన్యకాయై ఆధారే నమః

మంత్రవర్ణ న్యాసము

ఓం ఓం దక్షిణ బాహు మూలేనమః, ఓం నం దక్షిణకూర్పరే నమః ఓం మందక్షిణ మణి బంధేనమః, ఓం ఉం దక్షహస్తాంగుళి మూలేనమః, ఓం చ్ఛిం దక్షహస్తాంగుళ్య గ్రేనమః, ఓం ష్టం వామబాహుమూలేనమః, ఓం చాం వామకూర్పరేనమః, ఓం డాం వామమణి బంధేనమః, ఓం లింవామ హస్తాంగుళిమూలేనమః, ఓం మాం జానుహస్తాంగుళ్య గ్రేనమః, ఓం తం దక్షపాదమూలేనమః, ఓంగీం దక్షజానునినమః, ఓం సం దక్షగుల్ఫే నమః ఓం ర్వందక్షపాదాంగుళిమూలేనమః, ఓం వందక్షపాదాంగుళ్య గ్రేనమః ఓంశం వామపాదమూలేనమః, ఓం కంవామజానుని నమః, ఓం రీం వామగుల్ఫేనమః, ఓం స్వాం వామపాదాంగుళి మూలే నమః ఓం హాం వామపాదాంగుళ్య గ్రేనమః ।

భూర్భువస్సువరోమితి దిగ్బంధః

ధ్యానము

ఓం మాణిక్యాభరణాన్వితాం స్మితముఖీంనీలోత్పలాం భాస్వరాం
రమ్యాంరక్తకలిప్త పాదకమలాం నేత్రత్రయోల్లాసినీం ।
వీణావాదన తత్పరాం సురనుతాం కీరచ్ఛదశ్యామలాం
మాతంగీం శశిశేఖరా మనుభజే తాంబూల పూర్ణాననామ్

మంత్రసిద్ధి విధానము

ఈ మూలమంత్రమును ఒక లక్ష పర్యాయములు జపించి, ఇప్ప పువ్వులతో గాని సమిధలతో గాని, జపదశాంశము హోమము, తద్ద శాంశము తర్పణము, మార్జనము బ్రాహ్మణ భోజనముల నొనర్పవలయును ఈ రీతిగా చేసినచో మంత్రసిద్ధియగును.

ప్రయోజనము

ఈ మంత్రసిద్ధి పొంది ప్రతిరోజూ ఈ మంత్రమును శక్తికొలది జపించుచుండవలెను. దీనివలన మానవుడు పొందరాని ఫలము ఏదియూ లేదు. అతడు కోరుకొనిన ఫలములన్నియూ లభించుటేగాక అతడు ప్రజలలో ప్రభువువలె సంచరించగలడు. ఈ మంత్రశక్తి మహిమయెట్టిదనిన ఈ మంత్రమును స్మరించినంత మాత్రముననే అట్టి మానవుడు దేవతలతో సమానుడు కాగలడనిన ఇక ఈ మంత్రశక్తి ఎట్టిదో ఎంత మహిమ గలదో గ్రహించు కొనవగును.

మరియొక మంత్రము-మూలమంత్రము

ఉచ్ఛిష్ట చాండాలినీ సుముఖీదేవి మహాపిశాచినీ హ్రీం ఠః ఠః ఠః

మరియొక ధ్యానము

(ఫేత్కారిణీ తంత్రములో చెప్పినది)

శవోపరి సమాసీనాం రక్తాంబర పరిచ్ఛదాం
రక్తాలం కారసంయుక్తాం గుంజాహార విభూషితాం ।
షోడశాబ్దాంచయువ తీం పీనోన్న తపయోధరాం
కపాల కర్తికాహస్తాం పరంజ్యోతి స్వ రూపిణీం

మంత్రసిద్ధి విధానము

ఈ మంత్రమును లక్షపర్యాయములు జపించవలెను. మోదుగపువ్వులతో గాని, మోదుగ సమిధలతో గాని దశాంశము హోమము చేయవలయును. హోమదశాంశము తర్పణము, మార్జనము, బ్రాహ్మణ భోజనముల నొనర్పవలెను. ఈ రీతిగా చేయుటవల్ల మంత్రసిద్ధి కాగలదు ఈ మంత్రముతో సమానముగా సిద్ధించే మంత్రము మరియొకటిలేదు.

మంత్ర ప్రయోజనము

పై రీతిగా మంత్రసిద్ధి పొందిన తరువాత ఈ దిగువరీతిని పాటించవలెను. భోజనముచేసి ఎంగిలినోటితో పై మంత్రమును పదివేలు జపము చేసినచో అపారమైన సంపదలు కలుగును. అంతేగాక ఎంగిలి నోటితో పై మంత్రదేవతకు బలినొసంగవలెను.

ఆవాలు, బియ్యములను పెరుగులో కలిపి లక్షసార్లు హోమము చేసిన యెడల రాజులు, మంత్రులు, ఉన్నతాధికారులు మొదలైనవారందరు వశీకరణముగుదురు

Scanned with OKEN Scanner

శ్రీ అష్టముఖ గండభేరుండ జ్వాలా నృసింహ మహా యంత్రము



Scanned with OKEN Scanner

మేక మాంసముతో వెయ్యి సార్లు హోమము చేసినచో అపారమైన ధనసంపదకలుగును.

పాయసముతో వెయ్యిసార్లు హోమము చేయుటవల్ల విద్యా ప్రాప్తి గలుగును.

తేనె, పాయసము, స్త్రీ యొక్క ఋతురక్తముతో తడిపిన వస్త్రము ఈ మూడింటిని కలిపి వెయ్యిసార్లు హోమము చేసినయెడల జనవశీకరణమగును.

తేనె నెయ్యి తమలపాకులు ఈ మూడింటిని కలిపి వెయ్యిసార్లు హోమము చేసిన యెడల మహదైశ్వర్యము లభించును.

తేనెతో కలిపిన కుందేలు మాంసమును వెయ్యిసార్లు హోమము చేసినచో తేనెతో కలిపి కుందేలు మాంసమును వెయ్యిసార్లు హోమము చేసినచో స్త్రీవశీకరణ స్త్రీజనాకర్షణములను కలిగించును.

తేనె కలిపిన కుందేలు మాంసమును వెయ్యి సార్లు హోమము చేసినచో స్త్రీవశీకరణ స్త్రీజనాకర్షణములను కలిగించును

నేతిలో తడిపిన మారేడు ఆకులతో రోజుకు వెయ్యివంతున ఒక నెలరోజులు హోమము చేసినచో గొడ్డుబోతు స్త్రీకి కూడ కుమారుడు గలుగును. తేనెతో తడిపిన మందార పుష్పములతో వెయ్యిసార్లు హోమము చేసినచో స్త్రీ ఆకర్షణ సౌభాగ్యములు కలుగును.

సర్వసిద్ధుల నిచ్చెడి మాతంగీకవచము

శృణుదేవి ప్రవక్ష్యామి మాతంగీ కవచం శుభం ।
గోపనీయం మహాదేవి మౌనీజపం సమాచరేత్ ।
అస్యశ్రీ మాతంగీ కవచస్య దక్షిణామూర్తి ః ఋషిః ।
విరాట్ ఛందః । మాతంగీ దేవతా ।
చతుర్వర్గ సిద్ధయే పాఠే వినియోగః ।

కవచము

ఓం శిరోమాతంగినీ పాతుభువనేశీతు చక్షుషీ ।
కుండలా కర్ణయుగళం త్రిపురావదనం మమ ।
పాతుకంఠే మహామాయా హృది మాహేశ్వరీతథా ।
త్రిపుష్పా పార్శ్వయోః పాతు గుదే కామేశ్వరీ మమ ।
ఊరుద్వయే తథాచండీ జంఘయోశ్చ హర ప్రియా ।
మహామాయా పాదయుగ్మే సర్వాంగేషు కులేశ్వరీ ।
అంగం ప్రత్యంగకం చైవసదా రక్షతు వైష్ణవీ ।
బ్రహ్మరం ధ్రే సదారక్షే న్మాతంగీ నామ సంస్థితా ।
రక్షేన్నిత్యం లలాటే సామహాపిశాచి నీతిచ ।
నేత్రయోః సుముఖీ రక్షేద్దేవీ రక్షతు నాసికాం ।
మహాపిశాచినీ పాయాన్ముఖేరక్షతు నాసికాం ।
లజ్జారక్షతు మాందంతాన్ చోష్ఠౌసం మార్జనీకరా ।
చిబుకే కంఠదే శేతు చకార త్రితయంపునః ।
సవి సర్గం మహాదేవి హృదయం పాతు సర్వగా ।
నాభింరక్షతు మాంలో ఁ కాళికాపాతులోచనే ।
ఉదరే పాతు చాముండా లింగే కాత్యాయనీతథా ।
ఉగ్రతా రాగుదే పాతు పాదౌరక్షతు చాంబికా ।
భుజౌరక్షతు శర్వాణీ హృదయంచండ భూషణా ।
జిహ్వమూం మాతృకారక్షేత్పూర్వే రక్షతు పుష్టికా ।
విజయాదక్షిణేపాతు మేధారక్షతు వారుణే ।
నైఋత్యాం సుదయా రక్షే ద్వాయవ్యాంపాతు లక్ష్మణా ।
ఐశాన్యాం రక్షయే ద్దేవీమాతంగీ శుభ కారిణీ ।
రక్షేత్సురేశీ చాగ్నేయ్యాం బగళాపాతు చోత్తరే ।
ఊర్ధ్వంపాతు మహాదేవీ దేవానాం హిత కారిణీ ।
ప్రణవంచ తమోమాయా కామంబీజంచ కూర్చకం ।
మాతంగినీ జ్ఞేయుతాస్త్రం వహ్ని జాయావధిర్మను. ।
సార్ధైకాదధి వర్ణా సా సర్వత్ర పాతుమాం సదా ।
ఇతి తేకథితం దేవి గుహ్యాద్గుహ్యతరం పరం
త్రైలోక్యమంగళం నామకవచం దేవదుర్లభం ।

కవచ ఫలము

దేవతలకు కూడా దుర్లభమైన యీ మాతంగీ కవచము అతి త్వరగా ఫలితముల నిచ్చునట్టిది. దీనిని ప్రతిరోజూ చదువుచుండువాని యిల్లు సంపదలతో నిండి యుండును. అంతేగాక అపారమైన సిరిసంపదలు లభించును. ఐశ్వర్యము, చక్కని కవిత్వము, వాక్సిద్ధియూ లభించును. ఈ కవచమును చదువుచుండెడి సాధకుని చూచినంతమాత్రముననే బ్రహ్మ రాక్షసులు, భూత, ప్రేతపిశాచములు మొదలైనవన్నియూ పారిపోవును. అంతేగాక దీర్ఘాయువు, ఐశ్వర్యము, పలుకుబడి, పేరు ప్రతిష్ఠలు రాజకీయ వ్యవహారములలో జయములు లభించుచుండును. ఈ కవచమును చదువుచుండెడి సాధకునకు మాతంగీదేవి సమస్తమైన శుభములను చేకూర్చుచుండును. ఆమె అనుగ్రహమువల్ల సాధకునకు సమస్తసిద్ధులు లభించును.

మాతంగీ హృదయమ్

శ్రీ భైరవ ఉవాచ ః

శృణుదేవి తవస్నేహా త్ప్రాయో గోప్యమపిప్రియే ।
కథ యిష్యామి తత్పూర్వం సుఖసంపత్కరం శుభం ।
పఠతాం శృణ్వతాం నిత్యం సర్వసంపత్తిదాయకం ।
విద్యైశ్వర్య సుఖావాప్తి మంగళ ప్రదము త్తమమ్ ।
మాతంగ్యా హృదయం స్తోత్రం దుంఖదారి ద్ర్య భంజనం
మంగళం మంగళానాంచవ్యాప్తి సర్వసుఖప్రదం ।

ఓం అస్య శ్రీ మాతంగీ హృదయస్తోత్ర మంత్రస్య । దక్షిణామూర్తి ఋషిః విరాట్ ఛందః । మాతంగీ దేవతా । హ్రీం బీజం హ్రాంశక్తి ః । సర్వవాంఛితార్థ సిద్ధయే పాఠే వినియోగః । । ఓం దక్షిణామూర్తి ఋషయే శిరసేనమః । విరాట్ ఛందసే ముఖేనమః । మాతంగీ దేవతాయై హృదయాయనమః । హ్రీం బీజాయ గుహ్యేనమః । హ్రాంశక్తయే పాదయోః నమః । క్లీం కీల కాయ నాభౌ నమః । వినియోగాయ సర్వాంగేనమః ।

ఓం హ్రీం హృదయాయనమః । ఓం క్లీం శిరసే స్వాహా । ఓం హ్రాం శిఖాయై వషట్ । ఓం హ్రీం కవచాయ హుం । ఓం క్లీం నేత్రత్రయాయవౌషట్ । ఓ హ్రాం అస్త్రాయ ఫట్ ।

ఓం హ్రీం అంగుష్ఠాభ్యాం నమః । ఓం క్లీం తర్జనీభ్యాంనమః ఓం హ్రాం మధ్య మాభ్యాం నమః । ఓం హ్రీం అనామి కాభ్యాంనమః । క్లీం కనిష్ఠి కాభ్యాం నమః । ఓం హ్రాం కరతలకరపృష్ఠాభ్యాం నమః ।

ధ్యానం

ఓం శ్యామాం శుభ్రాం సుఫాలాం త్రికమలనయనాం రత్నసింహాసనస్థాం భక్తా భీష్ట ప్రదాత్రీం సురనికరకరా సేవ్యకంజాంఘ్రి యుగ్మామ్ । నీలాం భోజాత కాంతిం నిశిచర నికరారణ్యదావాగ్ని రూపాం మాతంగీం మావహంత్రీ మభిమతఫలదాం మోహినీం చింతయామి ।

Scanned with OKEN Scanner

నమస్తే మాతంగ్యై మృదుముదిత తన్వ్యై తనుమతాం
పర(శ్రేయోదాయై కమలచరణ ధ్యానమనసామ్ ।
సదా సం సేవ్యాయై సదసి విబుధైర్ది వ్యధిషణైః
దయార్ద్రాయై దేవ్యై దురిత దళనోద్దండనకరా ।
పరంమాతస్తే యోజపతి మనుమవ్యగ్ర హృదయః
కవిత్వం కల్పానాం కలయతి సుకల్పః ప్రతిపదం,
అపి ప్రాయో రమ్యామృత మయపదా తస్యలలితా
నటిం మవ్యాణి నటతి రసనాయాం చపలయ ।
తవధ్యాయంతో యే వపురనుజపంతి ప్రవలితం ।
సదా మంత్రం మాతర్నహి భవతి తేషాం పరిభవః
కదంబానాం మాలాం శిరసితవ యుంజంతి సదయే
భవంతి ప్రాయస్తే యువతిజన యూధాస్య వశగాః ।
సరోజైః సాహస్రైః సరసిజ పదద్వంద్వమపియే ।
సహస్రం నమోక్త్వా తదపి తవ జేఒస్తి మనుమతిం,
పృథజ్ఞా తేషాయుత కలిత మర్చంతి ఖలుతే ।
సదా దేవ వ్రాత ప్రణమిత పదాంభోజ యుగళా ।
తవప్రీత్యై మాతర్దదతి బలి మాదాయ బలినా ।
సమత్స్యం మాంసం వా సురుచిరహితం రాజరుచితం,
సుపుణ్యాయే స్వాంత స్తవ చరణ మోదైక రసికా
అహో భాగ్యం తేషాం త్రిభువన మలం వశ్యమఖిలం ।
లసల్లోలం శ్రోత్రాభరణ కిరణ క్రాంతి కలితం
మితస్మేర్వా సన్న ప్రతిభిత మమన్న నికరితం
ముఖాంభోజం మాత స్తవ పరిలుఠద్భ్రూ మధుకరం ।
రమాయే ధ్యాయంతి త్యజతి నహి తేషాం శుభవనం ।
పరః శ్రీ మాతంగ్యా జయతి హృదయాఖ్యః సుమనసా
మయం సేవ్యః సద్యోఒభిమత ఫలదశ్చాతి లలితః ।

ఫలితము

ఈ మాతంగి హృదయమును ప్రతిరోజూ భక్తిశ్రద్ధలతో చదివెడి వ్యక్తికి జగత్తులో లభించనివస్తువేదియూ వుండదు. ఈ మాతంగి హృదయమును ధనవాంఛచేచదివెడివ్యక్తికిధనప్రాప్తి యగును. భార్య లేదాభర్తను కోరి చదివెడి వ్యక్తికి భర్త లేదా భార్య లభించును. కుమారుని కోరి చదివెడి వ్యక్తికి కుమారుడు కలుగును. విద్యను వాంఛించి చదివెడి వ్యక్తికి విద్యయు, జయమును కోరిచదివెడి వ్యక్తికి జయమున్నూ లేదా పదవిని కోల్పోయిన వ్యక్తి చదువుచో నష్టరాజ్య ప్రాప్తియూ కోల్పోయిన పదవిని తిరిగి పొందుటయూ లభించును. దీనిని చదువు చుండెడి వ్యక్తికి సమస్త సంపదలు లభించును కుబేరునితో సమానమైన సంపద గలుగును. ఇదియది అననేల దీనిని ప్రతిరోజూ చదువుచుండెడి వ్యక్తికి దీర్ఘాయువు రోగనివారణ, భూత ప్రేతాది గ్రహబాధల నుండి విముక్తి, దారిద్ర్య బాధానివారణ ఐశ్వర్య ప్రాప్తి, సంతానప్రాప్తి, కోర్టువ్యవహారములలో విజయము, ఎన్నికలలో విజయము, పలుకుబడి కీర్తి-ప్రతిష్ఠలు మొదలైనవేగాక, అతడు ఏ కోరికను మనసు నందుంచుకొని ఈ కవచమును చదువుచుండునో, ఆ కోరికలన్నియు నెరవేరి అతనికి సమస్త సుఖములు శుభములు ప్రాప్తించును.

శ్రీ మాతంగీ శతనామ స్తోత్రము

శ్రీ భైరవ ఉవాచ

భగవన్ శ్రోతుమిచ్ఛామి మాతంగ్యా శ్శతనామకమ్ ।
యద్గుహ్యం సర్వతం త్రేషు నరస్యాపి ప్రకారతః ।
యస్యైకవారపఠనాత్సర్వే విఘ్నా ఉపద్రవాః ।
నశ్యన్తు తత్ క్షణాదేవ వహ్ని నాతూలరాశివత్ ।
ప్రసన్నాజాయతేదేవి మాతంగీ చాస్య పాఠతః ।
సహస్రనామ పఠనే యత్ఫలం పరికీర్తతం ।
తత్కోటిగుణితం దేవి నామాష్టశతకంశుభం ।
ఓం అస్య శ్రీమాతంగీశత నామస్తోత్రస్య, భగవాన్మ తంగఋషిః ।
అనుష్టుప్ఛందః । మాతగీదేవతా మాతంగీ ప్రీతయే పాఠేవినియోగః
మహామత్త మాతంగినీ సిద్ధిరూపాతధాయోగినీ భద్రకాళీరమాచ ।
భవానీ భయప్రీతిదా భూతియుక్తా భవారాధితా భూతసంపత్కరీచ ।
ధనాధీశమాతా ధనాగారదృష్టిర్ధనేశార్చితా ధీరవాసీవరాంగీ
ప్రకృష్టప్రభారూపిణీ కామరూపా ప్రహృష్టామహా కీర్తిదాకర్ణనాళీ ।
కరాళీభగా ఘోరరూపా భగాంగీ భగాఖ్యా భగప్రీతిదాభీ మరూపా
భవానీ మహాకౌశికీ కోశపూర్ణా కిశోరీ కిశోర ప్రియానంద ఈహా
మహాకారణా కారణా కర్మశీలా కపాలీ ప్రసిద్ధా మహాసిద్ధఖండా ।
మకారప్రియామా నరూపామహేశీ మహోల్లాసినీలాస్య లీలాలయాంగీ ।
క్షమా క్షేమశీలా క్షపాకారిణీ చాక్షయ ప్రీతిభూతి యుక్తాభవానీ ।
భవారాధితాభూతి సత్యాత్మికాచ ప్రభోద్భాసితాభాను భాస్వత్కరాచ
ధరాధీశమాతా ధనాగార దృష్టిర్ధనేశార్చితా ధీవరా ధీవరాంగీ
ప్రకృష్టప్రభారూపిణీప్రాణరూపా ప్రకృష్టస్వరూపాస్వ రూపప్రియాచ ।
చలత్కుండలా కామినీ కాంతయుక్తా కపాలావాలా కాలకోద్ధారిణీచ
కదంబప్రియా కోటరీకోటదేహా క్రమాకీర్తిదాకర్ణ రూపాచలక్ష్మీ ।
క్షమాంగీఒక్షయ ప్రేమ రూపాక్షపాచ క్షయాక్షా క్షయాఖ్యాక్షయా ప్రాంతరాచ
క్షమత్కామినీక్షారిణీ క్షీరపూర్ణా శివాంగీచ శాకంబరీ శాకదేహా,
మహాశాక యజ్ఞా ఫలప్రాశకాచశ కాహ్వాశక ధ్యాన కాఖ్యాశకాచ
శకాక్షాంతరోషా సురోషాను రేఖా మహాశేష యజ్ఞోప వీతప్రియాచ
జయంతీజయాజాగ్రతీయోగ్యరూపాజయాం గాజపధ్యానసంతుష్టసంజ్ఞా
జయప్రాణరూపాజయస్వర్ణదేహా జయజ్వాలినీ యామినీ యామ్య రూపా జగన్మాతృరూపా జగద్రక్షణాచస్వధా వౌషడం తావిలంబా ఒ విలంబా షడంగా మహాలంబ రూపాసి హస్తాదదా హారి కౌషిణీ హారిణీచ ।

Scanned with OKEN Scanner

మహామంగళా మంగళ ప్రేమ కీర్తిర్ని శుంభాక్షి దా
శుంభదర్పా పహా ।
తదానందదీజాదిము క్తిస్వరూపాత థా చండముండాపదా
ముఖ్యచండా
ప్రచండాఽప్రచండా మహాచండవేగా చలచ్చామరా
చంద్రకీర్తిః శుభాంగీ ।

సుచామీకరాచిత్రభూషోజ్జ్వలాంగీసు సంగీత గీతంచ
హాయాదహాయాత్ ।

ఫలితము

ఈ మాతంగీ అష్టోత్తర శతనామస్తోత్రమును ప్రతిరోజూ చదువు చుండిడి వానిని ఏవిధమైన దుష్కృతములు తాకజాలవు, అంతేగాక అతనిని శ్రీ మాతంగీదేవి ఆవరించియుండి అతనికి సంభవించెడి దుర్యోగముల నన్నింటిని తొలగించి మంచి యోగ మును లభింపజేయును. అతనిని ఏ విధమైన విషములు బాధించవు. ఏ వ్యాధులూ అతని దగ్గరకు రాజాలవు మశూచి, పొంగు, కలరా, ప్లేగు వ్యాధులు మొదలైనవన్నియు యీస్తోత్రమును చదువుటవల్ల శాంతించును. వార్థక్యము తొలగిపోవును. దీర్ఘాయువును పొందును. అంతేగాక కోరికలన్నియు నెరవేరును.

శ్రీ చండికా నవార్ణ మహా యంత్ర మహిమ

శ్రీ చండికానవార్ణ మహాయంత్రము బ్రహ్మ విష్ణు మహేశ్వరుల యొక్క ప్రకృతిరూపములగు మహాకాళీ మహాలక్ష్మీ మహా సరస్వతీ యనుగ్రహ శక్తి సమ్మేళనంబగు చండికా పరదేవత యొక్క ప్రతిబింబము. అందువలన శ్రీ చండికా నవార్ణ మహా యంత్రము సర్వశక్తి సమన్వితమని రూఢియగుచున్నది.

శ్లో ॥ త్రైలోక్య క్షేమదం మంత్రం శృణు భూప నవాక్షరం ।
యేన విజ్ఞాన మాత్రేణ పరమైశ్వర్యవాన్ భవేత్ ॥

శ్రీ చండికానవార్ణ మహామంత్రము దేవమానవ రాక్షసాదులను కూడా మోహింప జేయునట్టిది. విధిపూర్వకముగా అనుష్ఠించుటవలన సాధకునకు సకలైశ్వర్యములను పరబ్రహ్మ ప్రాప్తిని కలుగజేయును.

శ్లో ॥ అస్మిన్ నవాక్షరే మంత్రే మహాలక్ష్మీర్వ్యవస్థితా ।
తస్మాత్సుసిద్ధః సర్వేషాం సర్వదిక్షు ప్రదీపకః ॥

శ్రీ చండికానవార్ణ మంత్రమందు శ్రీ మహాలక్ష్మీ దేవత నిలచియున్నది. కనుకనే భక్తి శ్రద్ధలతో తన్ను సేవించు సర్వ జనులకున్నూ సిద్ధించును. ఎటువంటివారున్నూ, అర్హతను చూడనక్కరలేకయే శ్రీ చండికానవర్ణ మహామంత్రము నుపాసించి, తమ తమ మనోవాంఛితములను సులభముగా పొందవచ్చును.

శ్రీ చండికానవార్ణ మహామంత్రమును, బంగారు లేక వెండి రాగిరేకుపై చెక్కించిగాని లేదా ఈ యంత్ర కాగితముపైపటముగా కట్టించిగాని, ప్రతినిత్యమూ ఉదయము, మధ్యాహ్నము, సాయంత్రములయందు శుచియై భక్తి శ్రద్ధలతో నమస్కరించి శ్లో ॥ పత్రం పుష్పం ఫలం తోయం యోమే భక్త్యా ప్రయచ్ఛతి, తదహం భక్త్యుపహృతం అశ్నామి ప్రయతాత్మనః అను భగవద్వాక్యానుసారము యథాశక్తిగా అరటిపండ్లు పటికబెల్లము, అడ్డాలు, గారెలు మొదలయిన ఫలహారములను నైవేద్యము పెట్టుచుండిన యెడల తలచిన కార్యము జయప్రదముగా నెరవేరుట, జనాకర్షణ, ధనాకర్షణ, ఆరోగ్యాభివృద్ధి కలుగుచుండును.

శ్రీ చండికా పరదేవతను ఈ యంత్రము వెనుకవైపున వ్రాసియున్న విధముగా ధ్యానించి శ్రీ చండికానవార్ణ మహా యంత్రమునకు లమిత్యాది పంచపూజలను గావించి, యథాశక్తిగా నైవేద్య మొసంగుచుండిన యెడల ఐశ్వర్య ప్రాప్తి, భూత ప్రేత పిశాచ యక్ష రాక్షస బ్రహ్మరాక్షసాది గ్రహభయ నివారణము, జన్మ జన్మాంతరార్జిత మహాపాపజనిత సర్వవిధవ్యాధి బాధానివారణము మనశ్శాంతి సౌఖ్యము కలిగి సాధకుని సర్వమనో రథములు నెరవేరుచుండును.

ఇంతియగాక, ఈ చండికానావర్ణ మహాయంత్రమును ప్రతినిత్యము భక్తి శ్రద్ధలతో కుంకుమ, పుష్పాక్షతాదులతో పూజించుచూ యథాశక్తిగా నారికేళ ఫలాదులు నైవేద్యమొసంగి ఈ యంత్రమునకు మూలమంత్రమగు "ఓం ఐం హ్రీం క్లీం చాముండాయై విచ్చే" అను మహామంత్రమును నూట ఎనిమిదికి తక్కువ గాకుండా యథాశక్తిగా జపించుచుండిన యెడల సర్వజన వశీకరణ సామర్థ్యము, సభా పూజ్యత సమస్తకష్ట నష్టాదులు, దుఃఖము నశించుట, సర్వమనోరథసిద్ధి, సివిల్ క్రిమినల్ మున్నగు కోర్టు వ్యవహారములలో విజయము గౌరవాధిక్యత కుటుంబాభి వృద్ధి, బంధుజనాదరణ, మనస్సంతోషము కలుగుచుండును.

మరియు ఈ చండికా నవార్ణ మహాయంత్రమునకు ప్రాణప్రతిష్ఠ కళాన్యాసము, ఆవరణార్చన, మహాయంత్రమని ప్రసిద్ధి గాంచియున్న ఈ శ్రీ చండికానవార్ణ మహా యంత్రమును, మూల మంత్ర జప సహితముగా పూజించుచుండిన యెడల పరమంత్ర పరయంత్ర పరతంత్ర కృతములగు అభిచారాది బాధలు నశించుట, స్వమంత్ర స్వయంత్ర స్వతంత్ర ప్రకాశనముద్వారా అమటితోపుట నా సామర్థ్యము, ఋణ రోగాది బాధా నివృత్తి, నిగ్రహానుగ్రహ శాపానుగ్రహ ప్రదానసామర్థ్యము కలుగుచుండును. శ్రీ చండికానవార్ణ మహాయంత్ర పూజా తత్పరుల యెడల శత్రుత్వము వహించు వారు మహాప్రవాహము నెదుర్కొను యినుకతిన్నెలవలె నామరూపములు కూడా కానరాకుండా నాశనమై పోవుదురనుటకు సందియము లేదు.

శ్రీ చండికానవార్ణ మహాయంత్ర మహామంత్ర జప పూజాపరులకు ఈ లోకమందు మానవుడు కోరదగిన అత్యున్నతములైన అత్యంత కష్టసాధ్యములైన ఊహాతీతములైన పనికార్యములు కూడా ఇచ్ఛామాత్రముననే సిద్ధించుచుండి అమందానంద సౌఖ్యములను, ఐహికాముష్మిక భోగభాగ్యములను కలుగజేయు చుండును.

శ్రీ శ్రీ శ్రీ మహాకాళీ మహాలక్ష్మీ మహాసరస్వతీ స్వరూపధర చండికా పరదేవతా యై నమః ।

శ్రీ చండికా నవార్ణ మహాయంత్ర విధానము

శ్రీ మహాకాళీ మహాలక్ష్మీ మహాసరస్వతీ స్వరూపధర చండికా పరదేవతాయై నమః ।

Scanned with OKEN Scanner

పంచ పూజలు

ఓం ఐం హ్రీం క్లీం శ్రీ చండికా పరదేవతాయై ఓం లం పృథివి తత్త్వాత్మకం గంధం సమర్పయామి నమః

ఓం ఐం హ్రీం క్లీం శ్రీ చండికా దేవతాయై ఓం హం ఆకాశ తత్త్వాత్మక పుష్పం సమర్పయామి నమః ।

ఓం ఐం హ్రీం క్లీం శ్రీ చండికా పరదేవతాయై ఓం యం వాయు తత్త్వాత్మకం ధూపమాఘ్రాపయామి నమః ।

ఓం ఐం హ్రీం క్లీం శ్రీ చండికా పరదేవతాయై ఓం రం వహ్ని తత్త్వాత్మకం దీపం దర్శయామి నమః ।

ఓం ఐం హ్రీం క్లీం శ్రీ చండికా పరదేవతాయై ఓం వం అమృత తత్త్వాత్మకం నైవేద్యం సమర్పయామి నమః ।

ఓం ఐం హ్రీం క్లీం శ్రీ చండికా పరదేవతాయై ఓం సం సర్వ తత్త్వాత్మకం తాంబూలాది సర్వోపచారాన్ పరికల్పయామినమః । ఈ ప్రకారముగా పంచపూజలుచేసి సంకల్పము చెప్పవలెను.

శ్రీ చండికా పరదేవతా మంత్రజప సంకల్ప విధానము

ఆచమ్య ప్రాణానాయమ్య, దేశకాలౌసంకీర్త్య. శ్రీమానాముక గోత్రః అముక శర్మాహం మమాత్మనః సకుటుంబస్య ప్రారబ్ధసంచితాది జ్ఞాతా జ్ఞాత పాపక్షయద్వారా మమశరీరే వర్తమాన వర్తిష్యమాణ వాత పిత్తశ్లేష్మోద్భవ నానావ్యాధి బాధానివారణ రూపక సంపూర్ణారోగ్య సిద్ధ్యర్థం శ్రీ చండికా పరదేవతా దర్శనలాభార్థం శ్రీ మహాకాళీ మహాలక్ష్మీ మహాసరస్వతీ స్వరూపధర చండికాపరదేవతా ప్రసాదేన మమాత్మనః కుటుంబస్య సర్వాపన్నివారణార్థం దీర్ఘాయు ష్షకలైశ్వర్య పుత్రపౌత్రా ద్యభివృద్ధ్యర్థం రాజస్థానే సభాయాంవా వివాదే మమ విజయార్థం మమ శత్రుభిః క్రియమాణ కరిష్యమాణ సకలాభిచారిక మంత్ర యంత్ర తంత్ర ప్రయోగనాశనార్థం మమాత్మనః సకుటుంబస్య ధర్మార్థ కామమోక్ష చతుర్విధ పురుషార్థ ఫలసిద్ధ్యర్థం, స్థిరలక్ష్మీ సత్కీర్తిలాభాది మమ సర్వ మనోభీష్ట సిద్ధ్యర్థం శ్రీ మచ్చండి కానవార్ణ మహామంత్ర జప మహంకరిష్యే ।

శ్రీ గురు ప్రార్థన

శ్లో ॥ గురుర్బ్రహ్మా గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః ।
గురు సాక్షాత్పరబ్రహ్మా తస్మై శ్రీ గురవేనమః ॥

త్వత్ప్రసాదా దహం దేవ కృతకృత్యో ఽ స్మి సర్వదా
మాయామృత్యుమహాపాశాద్విముక్తోఽస్మి శివోఽస్మ్యహం
విఘ్ననివారణార్థం శ్రీ గణపతిధ్యానమ్

శ్లో ॥ ఉద్యద్దినేశ్వరరుచిం నిజహస్త పద్మైః
పాశాంకుశాభయ రాన్దధతం గజాస్యమ్ ।
రక్తాంబరం సకల విఘ్నహరం గణేశం ।
ధ్యాయేత్ప్రసన్న మఖిలాభరణా భిరామమ్ ॥

అథ ఋష్యాదిన్యాసః

ఓం అస్య శ్రీ నవార్ణ మంత్రస్య బ్రహ్మ విష్ణు మహేశ్వరాఋషయః । గాయత్ర్యుష్ణి గనుష్టుభ శ్ఛందాంసి । మహాకాళీ మహాలక్ష్మీ మహాసరస్వత్యః । దేవతాః । నందజా శాకంభరీ భీమాః శక్తయః । రక్తదంతికా దుర్గా భ్రామర్యో బీజాని । హ్రీం కీలకం । అగ్ని వాయుసూర్యాస్తత్త్వాని । కార్య సిద్ధ్యర్థే జపేవినియోగః ॥ ఓం బ్రహ్మ విష్ణు మహేశ్వర ఋషిభ్యోనమః శిరసి । గాయత్ర్యుష్ణి గనుష్టుప్ఛందోభ్యోనమః ముఖే । మహాకాళీ మహాలక్ష్మీ మహాసరస్వతీ దేవతాభ్యోనమః హృది । నందజాశాకంభరీ భీమా శక్తిభ్యోనమః దక్షిణస్తనే । రక్తదంతికా దుర్గాభ్రామరీ బీజేభ్యోనమః వామస్తనే । హ్రీం కీలకాయనమః నాభౌ । అగ్నివాయు సూర్యతత్త్వేభ్యోనమః హృది । మమ అముక కార్య సిద్ధ్యర్థం జపే వినియోగాయనమః సర్వాంగే ఇతి ఋష్యాదిన్యాసః

మూల మంత్రము

ఓం ఐం హ్రీం క్లీం చాముండాయై విచ్చే.

తరువాత ఈ దిగువ పేర్కొనబడిన విధముగా న్యాసము చేయవలయును.

మాతృకాన్యాసము : ఓం ఐం అం ఆం కం ఖం గం ఘం ఙం ఇం ఈం హృదయాయనమః । ఓం హ్రీం ఉం ఊం చం ఛం జం ఝం ఞం ఋం ౠం శిరసేస్వాహా ।ఓం క్లీం ఌం టం ఠం డం ఢం ణం ౡం శిఖాయై వషట్ ।ఓం చాముండా ఏం తం థం దం ధం నం ఐం కవచాయ హుం । ఓం యైం పం ఫం బం భం మం ఔం నేత్రత్రయాయ వౌషట్ । ఓం విచ్చే అం యం రం లం వం శం షం సం హం ళం క్షం అః అస్త్రాయ ఫట్ ॥ ఈ మాతృకాన్యాసమును చేయుటవలన సాధకుడు దేవతా స్వరూపుడగును.

సారస్వత న్యాసము : ఓం ఐం హ్రీం క్లీం నమః కనిష్ఠికయోః ఓం ఐం హ్రీం క్లీం నమః అనామికయోః । ఓం ఐం హ్రీం క్లీం నమః మధ్య మయోః । ఓం ఐం హ్రీం క్లీం నమః తర్జన్యోః । ఓం ఐం హ్రీం క్లీం నమః అంగుష్ఠయోః । ఓం ఐం హ్రీం క్లీం నమః కరతల కరపృష్ఠయోః । ఓం ఐం హ్రీం క్లీం నమః పృష్ఠే ఓం ఐం హ్రీం క్లీం నమః మణి బంధే । ఓం ఐం హ్రీం క్లీంనమః కూర్పరే । ఓం ఐం హ్రీం క్లీం నమః హృదయే । ఓం ఐం హ్రీం క్లీం నమః శిరసి । ఓం ఐం హ్రీం క్లీం నమః శిఖాయామ్ ॥ ఓం ఐం హ్రీం క్లీం నమః కవచే । ఓం ఐం హ్రీం క్లీం నమః నేత్రత్రయే । ఓం ఐం హ్రీం క్లీం నమః అస్త్రే ॥ ఈ సారస్వత న్యాసము చేయుటవలన సాధకునియొక్క బుద్ధిజాడ్యము హరించి జ్ఞానము వృద్ధియగును.

శ్రీ చండికా నవార్ణ మంత్రమునందలి బీజాక్షరములు స్వరూప స్వభావములు

ఐం : పూర్ణచంద్ర సమానమైన కాంతి గల్గినట్టిది; హ్రీం : సూర్యప్రకాశతుల్యమైనది, క్లీం :- ప్రదీప్తమైన అగ్నివర్ణము కల్గినట్టిది. ఈమూడు బీజములును, జపించుచుండువారికి అనంత సుఖమునిచ్చుచుండును. చా :- మేలిమి బంగారురంగు గల్గినట్టిది, ముం : ఎర్రటిరంగు గల్గినట్టిది. డా :- ముదురు నీలరంగు గల్గినట్టిది, మహోగ్రములైన దుఃఖము లను పోగొట్టును. యై :- నల్లటిరంగు గల్గినట్టిది శత్రువులను హరించును. వి :- తెల్లటిరంగు(పాండు) కల్గినట్టిది, సిద్ధినిచ్చును. చ్చే :- పొగరంగు గల్గినట్టిది,మహావిశాలమైనది.

శ్లో ॥ ఏతానిబీజాని నవాత్మకస్య జప్తః
ప్రదద్యుః సకలార్థసిద్ధిమ్ ॥

పైన పేర్కొనబడినవనబీజములు శ్రీ చండికానవార్ణ మహామంత్ర జపకులకు సకలార్థములను (కార్యములను) సిద్ధింపజేయును.

షడంగన్యాసము

ఓం ఐం హృదయా యనమః । ఓం హ్రీం శిరసేస్వాహా । ఓం క్లీం శిఖాయై వషట్ । ఓం చాముండాయై కవచాయహుం । ఓం విచ్చే నేత్రత్రయాయవౌషట్ । ఓం ఐం హ్రీం క్లీం చాముండాయై విచ్చే అస్త్రాయ ఫట్ ॥

అథమంత్ర వర్ణన్యాసః

ఓం ఐం నమః శిఖాయాం । ఓం హ్రీం నమఃదక్షిణనేత్రే । ఓం క్లీం నమః వామనేత్రే । ఓం చాం నమః దక్షిణకర్ణే । ఓం నమః

Scanned with OKEN Scanner

వామకర్ణే । ఓం డాం నమః దక్షిణనాసాపుటే ఓం య్యైం నమః వామ నాసాపుటే । ఓం విం నమః వక్త్రే । ఓం చ్చేం నమః గుదే ।

వ్యాపకన్యాసము

ఓం ఐం హ్రీం క్లీం చాముండాయై విచ్చే । అను మూలమంత్రము నుచ్ఛరించుచూ, పాదములనుంచి, శిరస్సువరకూ సాధకుడు తనచేతులతో స్పృశించవలెను. ఇట్లు ఎనిమిదిసార్లు చేయవలయును.

తరువాత శ్రీ చండికా పరదేవతను, మహాకాళీ మహాలక్ష్మి మహా సరస్వతీ అనుమూడు రూపములుగల దానిగా ధ్యానించవలయును.

దిగ్బంధనము : ఓం భూర్భువస్సువరోమ్ - ఇతిదిగ్బంధః

ధ్యానము

శ్లో॥ ఖడ్గం చక్రగదేషు చాపపరిఘాంచ్ఛూలం భుశుండీం శిరః
శంఖం సందధతీం కరై స్త్రినయనాం
సర్వాంగభూషావృతామ్
నీలాశ్మద్యుతి మాస్య పాదదశ కాంసేవే మహాకాళికామ్ ।
యామస్తౌత్స్వ పితేహరౌ కమలజో హంతుంమధుంకైటభం ।

శ్లో॥ అక్షస్రక్ పరశూగదేషుకులిశం పద్మం ధనుష్కుండికాం
దండంశక్తి మసించ చర్మజలజం ఘంటాం సురాభాజనం
శూలంపాశ సుదర్శనే చ దధతీం హస్తైః ప్రవాళ ప్రభాం
సేవే సైరిభమర్దినీ మిహ మహాలక్ష్మీం సరోజస్థితామ్ ।

శ్లో॥ ఘంటాశూలహలాని శంఖ ముసలే చక్రం ధనుస్సాయకం
హస్తాబ్జైర్దధతీంఘనాంతవిల సచ్ఛీతాంశు తుల్యప్రభామ్ ।
గౌరీదేహసముద్భవాం త్రిజగతా మాధార భూతాం మహా
పూర్వామత్ర సరస్వతీ మనుభజే శుంభాది
దైత్యార్దినీమ్

పీఠపూజ

ఓం మం మండూకాది పరతత్త్వాంత పీఠదేవతాభ్యోనమః । అని చెప్పుచూ యంత్రమునుంచి పీఠమును పుష్పములతో పూజించవలయును.

పీఠశక్తి పూజ

తూర్పు దిక్కు, క్రమముగా :- ఓం జయాయై నమః ఓం విజయాయై నమః ఓం అజితాయై నమః । ఓం అపరాజితాయై నమః ఓం నిత్యాయై నమః । ఓం విలాసిన్యైనమః ఓం దోగ్ధ్ర్యైనమః ఓం అఘోరాయై నమః । మధ్యేఓం మంగళాయై నమః । అని చెప్పుచూ పుష్పములచేసిన పీఠ శక్తులను పూజించవలయును. ఓం హ్రీం వజ్రనఖదంష్ట్రాయుధాయ మహాసింహాయ ఫట్ । అని చెప్పి పీఠముపై పుష్పము వేయవలయును.

తరువాత స్వర్ణము లేక తామ్రపు రేకుపైన వ్రాయబడిన శ్రీ చండికా పరదేవతా యంత్రమునకు ఆవునెయ్యిరాచి, పాలతోకడిగి, తరువాత మంచినీటితో కడిగి, స్వచ్ఛమైన వస్త్రముచే తుడిచి, పీఠముపై స్థాపించవలయును.

యంత్ర ప్రాణ ప్రతిష్ఠ

ఓం ఆం హ్రీం క్రోం యంరం లం వం శం షం సం హం సః సో ఽ హం అస్య శ్రీ చండికాపరదేవతా సపరివార యంత్రస్య ప్రాణాఇహప్రాణాః । ఓం ఆం హ్రీం క్రోం యం రం లం వం శం షం సం హం సః సోఽ హం అస్య శ్రీ చండికా పరదేవతా యంత్రస్య జీవఇహస్థితః । ఓం ఆం హ్రీం క్రోం యం రం లం వం శం షం సం హం సః సో ఽ హం అస్య శ్రీ చండికాపరదేవతా యంత్రస్య సర్వేంద్రియాణి ఇహస్థితాని । ఓం ఆం హ్రీం క్రోం యం రం లం వం శం షం సంహం సః సో ఽహం అస్యశ్రీ చండికాదేవతా సపరివార యంత్రస్య వాఙ్మనస్త్వక్చక్షుః శ్రోత్ర జిహ్వా ఘ్రాణ పాణిపాద పాయూపస్థాదీని ఇహైవ ఆగత్య సుఖంచిరంతిష్ఠన్తు స్వాహా ।" తరువాత శ్రీ చండికా పరదేవతను పై నుదహరింపబడిన విధముగా ధ్యానించవలయును.

ఆవరణపూజ

దోసిలితో పుష్పములను తీసుకొని "ఓం సంవిన్మయే పరేదేవి పరామృత రసప్రియే । అనుజ్ఞాందేహి మేదుర్గే పరివారార్చనాయతే ।"అని చెప్పి పుష్పాంజలిని యంత్రము పై విడువవలయును.

ప్రథమావరణపూజ :- త్రికోణములో పూర్వకోణమందు -"ఓం బ్రహ్మ సరస్వతీభ్యాంనమః బ్రహ్మ సరస్వతీ శ్రీ పాదుకాం పూజయామి తర్పయామినమః ।" నైఋతికోణమందు -"ఓం విష్ణులక్ష్మీభ్యాం నమః । విష్ణులక్ష్మీ శ్రీపాదుకాంపూజయామి తర్పయామినమః । వాయవ్య కోణమందు -"ఓం పార్వతీ శంకరాభ్యాం నమః । పార్వతీశంకర శ్రీ పాదుకాం పూజయామి తర్పయామినమః" అని పూజించవలయును. తరువాత పుష్పాంజలిని పట్టించి మూలమంత్రము చదివి, "అభీష్టసిద్ధిం మే దేహి శరణాగత వత్సలే । భక్త్యా సమర్పయే తుభ్యం ప్రథమావరణార్చనమ్ ।" అని పుష్పాంజలిని యంత్రముపై విడువవలయును.

ద్వితీయావరణము :- దేవికి ఎడమవైపున - "ఓం సింహాయనమః । దేవికికుడివైపున - "ఓం మహిషాయనమః ।" అని చెప్పి పుష్పాంజలిని యంత్రముపై విడువవలయును.

తృతీయావరణము :- షట్కోణమునందు తూర్పు క్రమ మముగా ఓం నందజాయై నమః । నందజా శ్రీ పాదుకాం పూజయామి తర్పయామినమః । ఓం రక్తదంతాయై నమః । రక్తదంతా శ్రీ పాదుకాం పూజయామి తర్పయామినమః । ఓం శాకంభర్యై నమః । శాకంభరీ శ్రీ పాదుకాం పూజయామి తర్పయామినమః । ఓం దుర్గాయై నమః । దుర్గా శ్రీ పాదుకాం పూజయామి తర్పయామినమః । ఓం భీమాయై నమః భీమా శ్రీపాదుకాం పూజ యామి తర్పయామినమః । ఓం భ్రామర్యైనమః । భ్రామరీ శ్రీ పాదుకాం పూజయామితర్పయామి నమః అని చెప్పి పుష్పాంజలిని యంత్రముపై మూలమంత్రోచ్చారణ పూర్వకముగా విడువలయును.

చతుర్థావరణము :- అష్టదళకమలమునందు తూర్పుదిక్కు క్రమముగా

"ఓం బ్రాహ్మ్యైనమః । బ్రాహ్మీ శ్రీ పాదుకాం పూజయామి తర్పయామినమః । ఓం మాహేశ్వర్యైనమః । మాహేశ్వరీ శ్రీ పాదుకాం పూజయామి తర్పయామినమః । ఓం కౌమార్యైనమః కౌమారీ శ్రీ పాదుకాం పూజయమి తర్పయామినమః । ఓం వైష్ణవ్యైనమః । వైష్ణవీ శ్రీ పాదుకాం పూజయామి తర్పయామి నమః । ఓంవారాహ్యైనమః । వారాహీశ్రీపాదుకాం పూజయామి తర్పయామి నమః । ఓం నారసింహ్యైనమః । నారసింహీ శ్రీ పాదుకాం పూజయామి తర్పయామినమః । ఓం ఐంద్ర్యైనమః । ఐంద్రీ శ్రీ పాదుకాం పూజయామి తర్పయామినమః । ఓంచాముండాయై నమః । చాముండా శ్రీ పాదుకాం పూజయామి తర్పయామి నమః ।

అని పూజించి, పుష్పాంజలిని మూలమంత్రోచ్చారణ పూర్వకముగా యంత్రముపై విడవవలయును.

పంచమావరణము :- ఇరవైనాల్గు దళముల కమలమునందు తూర్పు క్రమముగా

Scanned with OKEN Scanner

"ఓం విష్ణుమాయాయై నమః విష్ణుమాయా శ్రీ పాదుకాం పూజయామి తర్పయామినమః ।

ఓం చేతనాయై నమః । చేతనా శ్రీ పాదుకాం పూజయామి తర్పయామినమః ।

ఓం బుద్ధ్యైనమః । బుద్ధి శ్రీ పాదుకాం పూజయామి తర్పయామినమః ।

ఓం నిద్రాయై నమః । నిద్రా శ్రీ పాదుకాం పూజయామి తర్పయామినమః ।

ఓం క్షుధాయై నమః । క్షుధా శ్రీ పాదుకాం పూజయామి తర్పయామినమః ।

ఓం ఛాయాయై నమః । ఛాయా శ్రీ పాదుకాం పూజయామి తర్పయామినమః ।

ఓం శక్త్యైనమః । శక్తి శ్రీ పాదుకాం పూజయామి తర్పయామి నమః ।

ఓం పరాయై నమః । పరా శ్రీ పాదుకాం పూజయామి తర్పయామినమః ।

ఓం తృష్ణాయై నమః । తృష్ణ శ్రీ పాదుకాం పూజయామి తర్పయామినమః ।

ఓం క్షాంత్యైనమః । క్షాంతి శ్రీ పాదుకాం పూజయామి తర్పయామినమః ।

ఓం జాత్యైనమః । జాతి శ్రీ పాదుకాం పూజయామితర్పయామినమః ।

ఓం లజ్జాయై నమః । లజ్జా శ్రీ పాదుకాం పూజయామి తర్పయామినమః ।

ఓ శాంత్యైనమః । శాంతి శ్రీ పాదుకాం పూజయామి తర్పయామినమః ।

ఓం శ్రద్ధాయై నమః । శ్రద్ధా శ్రీ పాదుకాం పూజయామి తర్పయామినమః ।

ఓం కీర్త్యైనమః । కీర్తి శ్రీ పాదుకాం. పూజయామితర్పయామినమః ।

ఓం లక్ష్మ్యై నమః । లక్ష్మీ శ్రీ పాదుకాం పూజయామి తర్పయామినమః ।

ఓం ధృత్యైనమః । ధృతి శ్రీ పాదుకాం పూజయామి తర్పయామినమః ।

ఓం వృత్త్యైనమః । వృత్తి శ్రీ పాదుకాం పూజయామి తర్పయామినమః ।

ఓం శ్రుత్యైనమః । శ్రుతి శ్రీ పాదుకాం పూజయామి తర్పయామినమః ।

ఓం స్మృత్యైనమః । స్మృతి శ్రీ పాదుకాం పూజయామి తర్పయామినమః ।

ఓం దయాయై నమః । దయా శ్రీ పాదుకాం పూజయామి తర్పయామినమః ।

ఓం తుష్ట్యైనమః । తుష్టి శ్రీ పాదుకాం పూజయామి తర్పయామినమః ।

ఓం పుష్ట్యైనమః । పుష్టి శ్రీ పాదుకాం పూజయామి తర్పయామినమః ।

ఓం భ్రాంత్యైనమః । భ్రాంతి శ్రీ పాదుకాం పూజయామి తర్పయామినమః ।

అని చెప్పుచూ పూజించి, మూల మంత్రోచ్చారణ పూర్వకముగా పుష్పాంజలిని యంత్రముపైన విడవవలయును.

వృత్తావరణ :- అరువెనాల్గు దళముల పద్మమునందు తూర్పుదిక్కు క్రమముగా (వామావర్తముగా)

ఓం జయాయై నమః ।ఓం విజయాయై నమః ఓం జయంత్యైనమః । ఓం అపరాజితాయై నమః ।ఓం దివ్య యోగిన్యైనమః । ఓం మహాయోగిన్యై నమః । ఓం సిద్ధయోగిన్యైనమః

ఓం మహేశ్వర్యైనమః । ఓం ప్రేతాక్ష్యైనమః । ఓం డాకిన్యైనమః । ఓం. కాళ్యైనమః । ఓం కాలరాత్ర్యై నమః । ఓంటంకార్యై నమః । ఓం రౌద్ర్యైనమః । ఓం వేతాళ్యైనమః । ఓం హుంకార్యైనమః । ఓం ఊర్ధ్వకేశిన్యై నమః । ఓం విరూపాక్ష్యై నమః । ఓం శుష్కాంగ్యై నమః । ఓం నరభోజికాయై నమః । ఓం ఫట్కార్యైనమః । ఓం వీరభద్రాయై నమః । ఓం ధూమ్రాంగ్యై నమః । ఓం కలహ ప్రియాయై నమః । ఓం రాక్షస్యై నమః । ఓం ఘోరరక్తాక్ష్యై నమః । ఓం విశ్వరూపాయై నమః । ఓం భయంకర్యై నమః । ఓం చండమార్యై నమః । ఓం చండ్యైనమః । ఓంవారాహ్యైనమః । ఓం ముండధారిణ్యై నమః ఓం భైరవ్యైనమః । ఓం ఊర్ధ్వకేశ్యైనమః । ఓం ప్రేతవాహిన్యై నమః । ఓం ఖట్వాంగ్యైనమః । ఓం లంబోష్ఠ్యై నమః । ఓం మాలిన్యైనమః । ఓం మంత్రయోగిన్యైనమః । ఓం కాళ్యైనమః । ఓం రక్తాయై నమః । ఓం కంకాళ్యై నమః । ఓం భువనేశ్వర్యైనమః । ఓం త్రోటక్యైనమః । ఓం మహామార్యైనమః । ఓం యమదూత్యై నమః ।ఓం కరాళిన్యై నమః । ఓం కేశిన్యైనమః । ఓం దమన్యైనమః । ఓం వ్యోమగంగా ప్రవాహిన్యై నమః ఓం భిదాన్యైనమః । ఓం కామకాలాక్ష్యై నమః । ఓం జయాయై నమః ఓం అధోముఖ్యైనమః । ఓం ముండాగ్రధారిణ్యై నమః । ఓం వ్యాఘ్ర్యై నమః । ఓం కాంక్షిణ్యై నమః । ఓం ప్రేతభక్షిణ్యైనమః । ఓం దూర్జట్యై నమః । ఓం వికట్యైనమః । ఓం ఘోరాయై నమః । ఓం కపాల్యై నమః । ఓం విషలంబిన్యై నమః । ఇట్లు పుష్పములచే పూజించి మూలమంత్రోచ్చారణ పూర్వకముగా పుష్పాంజలిని శ్రీ చండికాయంత్రమునకు సమర్పించవలయును.

సప్తమావరణము:- ఇంద్రాది దిక్పాలకులకు పైన వజ్రాద్యాయుధములను పూజించవలయును. ఓం వంవజ్రాయనమః వజ్ర శ్రీ పాదుకాం పూజయామి తర్పయామినమః । ఓం శం శక్తయేనమః । శక్తి శ్రీ పాదుకాంపూజయామి తర్పయామినమః ఓందం దండాయనమః దండ శ్రీ పాదుకాం పూజయామి తర్పయామినమః ఓం ఖం ఖడ్గాయనమః ఖడ్గ శ్రీ పాదుకాం పూజయామి తర్పయామినమః ఓం పాం పాశాయనమః పాశ శ్రీ పాదుకాం పూజయామి తర్పయామినమః ఓం అం అంకుశాయనమః అంకుశ శ్రీ పాదుకాం పూజయామి తర్పయామినమః ఓం గం గదాయై నమః గదా శ్రీ పాదుకాం పూజయామి తర్పయామినమః ఓం త్రిం త్రిశూలాయనమః త్రిశూలం శ్రీ పాదుకాం పూజయామి తర్పయామినమః ఓం పం పద్మాయనమః పద్మ శ్రీ పాదుకాం పూజయామి తర్పయామినమః ఓం చం చక్రాయనమః చక్ర శ్రీ పాదుకాం పూజయామి తర్పయామి నమః ఇట్లు పుష్పములచే పూజించి మూల మంత్రోచ్చారణ పూర్వకముగా "అభీష్టసిద్ధిం మేదేహి శరణాగతవత్సలే భక్త్యాసమర్పయేతుభ్యం సప్తమావరణార్చనమ్ అని చెప్పుచూ శ్రీ చండికావార్ణ మహాయంత్రమునకు పుష్పాంజలి సమర్పించి ధూప, దీప నైవేద్య నమస్కారాదులొనంగి, మూల మంత్రార్థమును, స్మరించుచూ, నియమితసంఖ్య చొప్పున ప్రతినిత్యమూ సాధకుడు ద్రఢనిశ్చయముతో జపించ వలయును.

Scanned with OKEN Scanner

శ్రీ చండికానవార్ణ మహామంత్రమునకు అర్థము

ఓం ఐం = హే చిద్రూపిణీ మహాసరస్వతీ
హ్రీం = హే సద్రూపిణీ మహాలక్ష్మీ
క్లీం = హే ఆనందరూపిణీ మహాకాళీ
(త్వాం = నిన్ను) (అంతర్గతము)
చాముండాయై = బ్రహ్మ విద్యాప్రాప్త్యర్థము అనగా
విచ్చే = చిత్ + చ + ఇ
చిత్ = చిత్తు, చ = సత్తు, ఇ = ఆనందము
విచ్చే = సచ్చిదానంద సౌఖ్యలాభము కొరకు
(అనుసంధధామహే = ధ్యానించుచున్నాము) (అంతర్గతం)

మంత్ర పురశ్చరణ లేక సిద్ధి క్రమము

శ్రీ మచ్చండి కానవార్ణ మహామంత్రమును నాలుగు లక్షలు జపము చేయవలయును. పాయసాన్నముతో నలభై వేలసార్లు హోమము చేయవలయును. నాలుగువేలసార్లు తర్పణము చేయవలయును. నాలుగువందల సార్లు మార్జనము చేయవలయును. నలభైమంది బ్రాహ్మణులకు భోజనములు పెట్టవలయును ఇట్లు విధిపూర్వకముగా శ్రద్ధాభక్తులతో శ్రీమచ్చండికా నవార్ణ మహామంత్రమును జపించుచుండిన యెడల సాధకునకు నిశ్చయముగా మంత్రసిద్ధిలభించి బ్రహ్మవిష్ణు మహేశ్వరతుల్యుడై సృష్టిస్థితి సంహారములు చేయగల సమర్థుడగును.

మంత్ర ప్రయోజన క్రమము

శ్లో ॥ ఏవం జపతియో మంత్రీఫలంతస్య వదామ్యహం ।
వశ్యాభవంతి కామిన్యో రాజానోనుచరాఇవ॥

తా॥ పైన పేర్కొనబడిన విధముగా శ్రీమచ్చండికా నవార్ణమహామంత్రమును జపించు సత్పురుషులకు స్త్రీలు వశమగుదురు. అధికారులు అనుచరులవలె వశ్యులై యుండెదరు.

శ్లో ॥ న హస్తి సర్ప దావాగ్ని చోర శత్రుభయంభవేత్ ।
సర్వాన్సమృద్ధయస్తస్య జాయంతే చండికాజ్ఞయా ॥

తా॥ ఏనుగులు, గుఱ్ఱములు, గేదెలు మొదలగు చతుష్పాద జంతువుల వలనగాని, సర్ప వృశ్చికాది సరీసృపములవలనగాని, లౌకికాగ్నిదావాగ్ని బడబాగ్ని మొదలగు ఘోరాగ్నులవలనగాని, చోర క్రూర, ఘోరతస్కరాదులవలనగాని, అంతశ్శత్రు, కపట మిత్రాది నానావిధ శత్రువులవలనగాని, ఏ విధమైన బాధ కలగకుండా యుండును. మరియూ శ్రీ మచ్చండికానవార్ణ మహామంత్ర జపకర్తకు చండికాజ్ఞవలన ధన ధాన్యసమృద్ధి సంతానవృద్ధి, సౌఖ్యాభివృద్ధి కలుగుచుండును.

శ్లో ॥ నశ్యంతిదారుణారోగా స్సత్యం సత్యం నసంశయః ।
అనేన విధినా నిత్యంయః కుర్యాచ్చండికార్చనమ్ ॥
తస్యాతుష్టామహాలక్ష్మీర్యచ్ఛదద్యాత్ శృణుష్వతత్ ।
మహదైశ్వర్యమతులంత్రైలోక్యే తస్యజాయతే ॥

తా॥ అసాధ్యవ్యాధులన్నియూ నశించును పైన పేర్కొనబడిన విధముగా ప్రతినిత్యమూ శ్రీ చండికాపరదేవతను పూజించుచుండు సాధకుని యెడల శ్రీ మహాలక్ష్మిదేవికి దయగలిగి సాధకునకు ముల్లోకముల యందు కూడా సాటిలేనట్టి మహదైశ్వర్యమును కలుగజేయును.

శ్లో ॥ తస్యస్మరణమాత్రేణ విఘ్న హానిర్భవేద్ధ్రువం
త్రిషులోకే షుయత్కించిత్ నసురాసుర దుర్లభమ్ ॥
తత్సర్వంచసమాయాతి మహాలక్ష్మీ ప్రసాదతః ।
యోజపేత్ప్రత్యహంభక్త్యా మహాలక్ష్మీంచ పూజయేత్
సనరోలభతేనిత్యం పూజాఫల మనుత్తమం ॥

తా॥ శ్రీ మచ్చండికానవార్ణ మహామంత్రమును స్మరించినంత మాత్రముననే సర్వవిఘ్నములు తొలగిపోవును. దేవదానవాదులకు కూడా దుర్లభమైనట్టి కార్యములు, శ్రీ మహాలక్ష్మీ దేవిదయవలన సాధకునకు నెరవేరుచుండుచును. అచంచలమైన భక్తితో శ్రీ చండికానవార్ణ మహామంత్రమును జపించుచుండువారికి గొప్ప గొప్ప ఫలితములు కలుగును.

శ్లో ॥ సహస్ర మాత్రం మంత్రస్య నవబీజస్య యోజపేత్ ॥
నాభిమాత్రజలేసమ్యక్ కవిత్వంలభతేధ్రువమ్॥
అయుతంజపతస్తస్య రాజబంధ సంకటైః ।
జపేత్తరావిముచ్యేత యోమంత్ర శ్చండికాజ్ఞయా॥

తా॥ నాభిమాత్రోదకమునందు నిలబడి, శ్రీ చండికా నవార్ణ మంత్రమును వెయ్యిసార్లు జపించినయెడల, కవిత్వము చెప్పు సామర్థ్యం కలుగును. సాధకుడు శ్రీ చండికా నవార్ణ మంత్రమును పదివేలసార్లు జపించినయెడల సంకటములు హరించి కారాగార విమోచనము లభించును.

శ్రీ చండికా నవార్ణమంత్ర సంపుటితమైన మార్కండేయ పురాణప్రోక్తమగు చండీస్తవమును. ప్రతి నిత్యమూ చదువుతూ మూలమంత్రమును జపించుచుండువారికి మనస్సునందు తలచిన కార్యము జయప్రదముగా నెరవేరుచుండును. ఇందుకుసందేహము లేదు.

శ్లో ॥ చండికాం ప్రజపన్ మర్త్యో ధనధాన్య యశశ్శ్రియః ।
పుత్రైః పౌత్రైః ధనారోగ్యైర్యుక్తో జీవేచ్ఛతం సమాః ॥

తా॥ శ్రీ మచ్చండికా పరదేవతను పూజించుచుండు సాధకుడు ధన ధాన్య, కీర్తి ప్రతిష్ఠలతోడను. ఆరోగ్య పుత్ర పౌత్రాభి వృద్ధి తోడను సంయుక్తుడై నూరు సంవత్సరములు సుఖముగా జీవించివుండును.

శ్లో ॥ రిపవః క్షయం యాంతి తత్ప్రాపాత్ కలయోగినం
తం కరోతి మహాలక్ష్మీర్బ్రహ్మవిష్ణు శివోపమ్ ॥

తా॥ శ్రీ చండికా నవార్ణ మహాయంత్ర పూజాపరులయొక్క శత్రువులు పోయెదరు. శ్రీ మచ్చండికానవార్ణమహామంత్రజపకుని శ్రీ మహాలక్ష్మీదేవి బ్రహ్మ, విష్ణు, శివతుల్య ప్రభావముగల వానినిగా చేయును.

శ్రీ మచ్చండికా నవార్ణ మహా మంత్రము సిద్ధిచేసుకొన్న తరువాత షట్ప్రయోగముల యందు ఉపయోగింప వలసిన మంత్రములు

వశ్య ప్రయోగము :- " షట్ ఐం హ్రీం క్లీం చాముండాయై విచ్చే అముక నామానం వషట్ మేవశ్యం కురుకురుస్వాహా "

ఉచ్చాటన ప్రయోగము:- "ఓం ఐం హ్రీం క్లీం చాముండాయై విచ్చే దేవదత్తం ఫట్ ఉచ్చాటనం కురుకురు స్వాహా ।"

మోహన ప్రయోగము :- " క్లీం క్లీం ఓం ఐం హ్రీం క్లీం చాముండాయై విచ్చే దేవదత్తం క్లీంక్లీం మోహనం కురుకురు క్లీం క్లీం స్వాహా "

మారణ ప్రయోగము :- " ఓం ఐం హ్రీం క్లీం చాముండాయై విచ్చే దేవదత్తం రంరం ఖే ఖే మారయ మారయ రంరం శీఘ్రం భస్మీకురుకురు స్వాహా ।"

స్తంభన ప్రయోగము :- " ఓం ఠం ఠం ఐం హ్రీం క్లీం చాముండాయై విచ్చే దేవదత్తం హ్రీం వాచం ముఖం పదంస్తంభయ స్తంభయ హ్రీం జిహ్వాం కీలయ కీలయ హ్రీం బుద్ధిం వినాశయ హ్రీం ఓం ఠంఠం స్వాహా ।"

ఆకర్షణ ప్రయోగము:- " ఓం ఐం హ్రీం క్లీం చాముండాయై విచ్చే దేవదత్తం యంయం శీఘ్రమాకర్షయా కర్ష య స్వాహా "

ఇతి శ్రీ మచ్చండికా నవార్ణ మహామంత్రవిధిః

శ్లో । స్వస్తి ప్రజాభ్యః పరిపాలయన్తాం న్యాయేన మార్గేణ మహీంమహీశాః । గోబ్రాహ్మణేభ్యః శుభమస్తు నిత్యం లోకాస్సమస్తాస్సుఖినో భవన్తు ।"

Scanned with OKEN Scanner

శ్రీ చక్ర మహా యంత్ర మహిమ

ఈ శ్రీ చక్రమహాయంత్ర మహామంత్రోపాసనవలననే బ్రహ్మ, విష్ణువు, సూర్యచంద్రులు, ఇంద్రుడు, నంది కుమారస్వామి మొదలగు దేవతలు అగస్త్యుడు లోపాముద్ర, దూర్వాసుడు, మనువు మొదలగు మహర్షులు తపోమహిమాన్వితులై అత్యున్నతస్థానముల నందగలిగిరి.

ఈ శ్రీ విద్య మంత్రనాయికయనియూ, విద్యా రాజ్ఞియనియు చెప్పబడినది. న్యాససహితముగ శ్రీ మహాత్రిపుర సుందరీ మంత్రమును, ఒక్కసారి యుచ్చరించి నంత మాత్రమునసే, అనేక జన్మార్జిత పాపసంగ్రహములు భస్మీభూతం బగుచున్నవి. ఈ త్రిపురసుందరీ మహావిద్య దేవతలకు కూడా దుర్లభం బైనట్టిది. మిగుల రహస్యాతి రహస్యంబైనట్టిది; అందువలననే శ్లో॥ ఆత్మాదేయ శ్శిరోదేయః నదేయా షోడశాక్షరీ, అపరీక్షిత శిష్యాయ తాం నదద్యాత్కదాచన॥ అనగా "ఆత్మనైనా యివ్వవచ్చును. శిరస్సునైనా యివ్వవచ్చును. కాని అపరీక్షిత శిష్యునకు, షోడ శాక్షరీ మంత్రము యివ్వదగినది కాదు." అని మహర్షులు శాసించి యున్నారు.

కలియుగములో సాధకులకు శీఘ్రసిద్ధిని ప్రసాదించు మహామంత్రయంత్రములలో శ్రీ మహాత్రిపురసుందరీ షోడశాక్షరీ మహామంత్రము అత్యుత్తమమైనది. భక్తి విశ్వాసములతో తంత్రోక్తము సారముగ ఈ మహాత్రిపురసుందరీ షోడశాక్షరీ మంత్ర యంత్రముల నుపాసించిన యెడల మంత్రసిద్ధి కలుగునని గట్టిగా చెప్పవచ్చును.

ఈ శ్రీ చక్రమహాయంత్రమును చక్కగా ఒక బంగారు రేకుపైగాని వెండి రేకుపైగాని, రాగి రేకుపైగాని చెక్కించి, లేదా ఈ యంత్ర కాగితమునే పటముగా కట్టించిగాని, త్రిసంధ్యల యందునూ, శ్లో॥ బాలార్కాయుత తేజసం త్రినయనాం రక్తాంబరోల్లాసినీం। నానాలంకృతి రాజమానవపుషం బాలోడురాట్ శేఖరాం। హస్తై రిక్షుధనుః సృణిం సుమశరం పాశం ముదా బిభ్రతీం। శ్రీ చక్రస్థిత సుందరీం త్రిజగతా మాధార భూతాం స్మరేత్॥ అని శ్రీచక్ర యంత్రాధిష్ఠాత్రియైన శ్రీ మహాత్రిపురసుందరీ దేవిని ధ్యానించుచూ యథాశక్తి నైవేద్యముల సమర్పించుచున్న యెడల సాధకులకు ఆత్మరక్షణము, సర్వవైరినాశనము, భూత, బేతాళ, ప్రేత, పిశాచ, రాక్షస, బ్రహ్మరాక్షసాది గ్రహబాధానివారణము, సంపూర్ణారోగ్య లాభము ఐశ్వర్యాభివృద్ధి, యేపనిచేయుటకు మొదలు పెట్టినను శుభముగా జరుగుచుండును.

ఈ శ్రీ చక్రమహాయంత్రమునకు ప్రతి నిత్యమూ పంచపూజలు గావించుచూ భక్తితో నమస్కరించి, కుంకుమార్చనతో పూజించుచున్న యెడల పోయిన ఉద్యోగములు తిరిగి లభించుట, ఉన్నతాధికారపదవులు ప్రాప్తించుట కుటుంబ సౌఖ్యము, పుత్ర మిత్ర, బంధువర్గములచే గౌరవింపబడుట మనశ్శాంతి లభించును.

ఈ మహాత్రిపురసుందరీ షోడశీపూజను శ్రీ చక్ర మహాయంత్రమునకు ప్రాణ ప్రతిష్ఠ జీవన్యాస కళాన్యాసాదు లొనర్చి "ఓం శ్రీం హ్రీం క్లీం ఐం సౌం ఓం హ్రీం శ్రీం క ఏ ఈ ల హ్రీం హసకహల హ్రీం సకల హ్రీం సౌః ఐం క్లీం హ్రీం శ్రీం ఓం నమః" అను శ్రీమహాత్రిపురసుందరీ మూలమంత్రమును యథావిధిగా జపించుచున్న యెడల అపరిమిత వశ్యాకర్షణశక్తి ఉపన్యాస నాటక ప్రదర్శనాదులు చూచుటకు సమీకరించి యుండు ప్రజాసమూహములను మోహింపజేయు శక్తి మంత్రుల రాజకీయోద్యోగుల, న్యాయాధికారుల వశ్యాకర్షణము. తద్వారా సివిల్, క్రిమినల్ మున్నగుకోర్టు వ్యవహారములలో విజయము, సర్వాపమృత్యుభయములు తొలగిపోవుట, శత్రుకృత మారణోచ్చాటనా ద్యభిచారిక మంత్రప్రయోగములు నిర్వీర్యములగుట, ఎట్టి ఘోర ప్రమాదములు వల్లనైననూ హానికలుగకుండా తప్పించుకొనగల్గు శక్తి ఆటంబాంబు హైడ్రోజన్ బాంబు మొదలయిన ఆధునిక మారణాస్త్రముల నుండి ఉద్భవించు అణుశక్తిని నిర్వీర్య మొనరించుటయే గాక మరియూ నేటి విజ్ఞాన శాస్త్రవేత్తలచే కని పెట్టబడబోవు యెట్టి మారణ యుద్ధము వలనగాని హాని చెందకుండా ఆకల్పాంతము చిరంజీవియై వర్థిల్లుచుండగల మహాజీవనశక్తి శ్రీ మహాత్రిపురసుందరీదేవి ప్రసాదమువలన ఈ శ్రీ చక్రమహాయంత్ర పూజకునకు లభించును.

ఈ శ్రీ చక్ర మహాయంత్రమునకు ప్రతినిత్యమూ షోడశోపచార పూజగావించుచూ మూలమంత్ర జపతపస పారాయణాదులతో సమగ్రముగా శ్రీ చక్ర మహాయంత్రము నర్చించుచున్న యెడల అణిమాద్యష్టసిద్ధులు సమస్త కోరికలు సిద్ధించును.

సర్వ సిద్ధి ప్రదాయక సర్వదోష నివారక శ్రీ మురళీధర మహా యంత్ర మహిమ

ఈ మహాయంత్ర ప్రభావము-మహిమలచేతను భక్తి శ్రద్ధలతో శ్రీ మురళీధర శ్రీకృష్ణుని ధ్యానము చేయువారికి సమస్త కోరికలు నెరవేరును. ఈ యంత్రమును పూజించి మంత్రములను జపించువారికి భుక్తిముక్తులు రెండూ అతి సులభముగా లభించును. శ్రీ మురళీధరయంత్ర, మహిమలు అత్యద్భుతములు, దీనియొక్క మహిమ వర్ణింపనలవి కానట్టిది. దీని ప్రభావమువల్ల త్రిలోకములను మోహింప చేయవచ్చును. సర్వ దిక్కులందును విజయము పొందవచ్చును. ధనాకర్షణ, జనాకర్షణ, గోపులు మొదలగు వాని ఆకర్షణ మొదలగునవికలుగుటేగాక,సమస్తకోరికలుసిద్ధించును. అంతేగాక కలిదోషమువల్ల సంభవించెడి సమస్త దోషములు దీనిపూజించుటవల్ల తొలగిపోవును. కలియుగమందలి ప్రజలకు సమస్త శుభములను ఈ యంత్ర, మంత్రములు ప్రసాదించును.

Scanned with OKEN Scanner

ఈ యంత్రమును, మంత్రమును పూజించువారు, జపించువారు లోక శ్రేయస్సును లోకక్షేమమును కోరెడివారై యున్నారు. ప్రపంచ క్షేమమును, శ్రేయస్సును యీ యంత్రమును పూజించెడి సాధకుడు ఆశించును. "చతుర్వర్ణోద్భవానాం సకుటుంబ పుత్ర మిత్ర కళత్ర బంధు జనానాం సర్వేషాం శ్రేయం దేహి యశోదేహి పుత్రాన్ దేహి ధనం దేహి రక్షరక్ష సకల సౌభాగ్య దివ్యజ్ఞాన ఇష్టకామ్యార్థ ఫలసిద్ధిం కురుకురు"

ఈ యంత్రమును పూజించెడి సాధకుడు యంత్రాధిష్ఠాత యైన శ్రీ మురళీధరుని 'నాల్గు వర్ణములందు జన్మించినవారికి కుటుంబసహితముగవారి పుత్ర, మిత్ర, కళత్ర బంధువు లందరికిని శ్రేయస్సును, కీర్తిని, సంతతిని ధనమును ఇచ్చి కాపాడి సమస్త సౌభాగ్యములను దివ్యజ్ఞానమును ప్రసాదించి, కోరినకోర్కెల నన్నింటిని నెరవేర్చ వలసినది'గా ప్రార్థించు చున్నాడు. ఇంతటి విశాల భావముతో కూడియున్న ఈ యంత్ర ప్రభావము వర్ణనాతీతమని తెలిసికొననగును. ఈ మహాయంత్రమును ఒకరాగి రేకుపై చెక్కించిగాని లేదా ఈ యంత్ర కాగితమునే పటముగా కట్టించిగాని ప్రతి నిత్యము ఈ యంత్రము నందధిష్ఠించియున్న శ్రీ మురళీధరస్వామికి "పత్రం పుష్పం ఫలం తోయం" అన్నట్లు భక్తిశ్రద్ధలతో శ్రీ మురళీధరస్వామి రూపమును, యీ యంత్రస్వరూపమును మనస్సునందు స్మరించుచూ, ధ్యానించుచూ నిశ్చలమైన అనన్య భక్తి శ్రద్ధలతో పత్రం, పుష్పం ఫలం ఉదకం అక్షతలు మున్నగువానిని సమర్పించి

శ్లో॥ ఓం కార వర్ణాత్మకం విశ్వమూర్తిం బ్రహ్మాది
లక్ష్మీసేవిత పాద పద్మమ్ ।
శ్రీ ద్వారకాంతాఖ్య పురాధి వాసం శ్రీ వేణుగోపాల
మహం స్మరామి తమ్ ॥ ౧

శ్లో॥ సరోర్పితం శ్రీ మధురాపురీ స్థితం
పద్మాక్షమాలా మృగధారణం పరమ్ ।
నారాది సిద్ధోపకులైశ్చ సేవితం శ్రీ వేణుగోపాల
మహం స్మరామి తమ్ ॥ ౨

శ్లో॥ మోక్షప్రదం భోగకరం యశస్కరం వైరాగ్యసిద్ధి
ప్రదమాత్మ వేదినే ।
అష్టాంగయోగా ద్యణిమాది సిద్ధిదం శ్రీ వేణుగోపాల
మహం స్మరామితమ్ ॥ ౩

శ్లో॥ నామార్థ బోధంచ వ నీతలో బువంపామాది
లీల్యంచిత పాద పంకజమ్ ।
భామాపతిం సుందరరుక్మిణీ ప్రియం శ్రీ వేణుగోపాల
మహం స్మరామితమ్ ॥ ౪

శ్లో॥ రాజత్ప్రభా మండల మండితాంగకం నీలాంబురం
తంపరదేహ భాస్వరం ।
శ్రీ వేణునాదైర్భవరోగ నాశకం శ్రీ వేణుగోపాల మహం
స్మరామితమ్ ॥ ౫

శ్లో॥ యక్షేశ్వరై స్సిద్ధగణైశ్చ పూజితం
గంధర్వసంఘా ప్సరసామతి ప్రియమ్ ।
శ్రీ గోపిక న్యారమణం మనోహరం శ్రీ వేణుగోపాల
మహం స్మరామి తమ్ ॥ ౬

శ్లో॥ దావర్ణ సంసార విధాలిధానం శ్రీ యోగి
హృత్పంకజ చిత్రభానుమ్ ।
శ్రీ సచ్చిదానందం మురళీధరం తం శ్రీ వేణుగోపాల
మహం స్మరామి తమ్ ॥ ౭

శ్లో॥ యతీశ్వరారాధిత వైజరూపం భావైశ్చ
వృద్ధైస్తరుణై ర్మనుష్యై ।
లక్ష్మ్యా సమభ్యర్చిత దివ్యమూర్తిం శ్రీ వేణుగోపాల
మహం స్మరామితమ్ ॥ ౮

అని స్మరించి నమస్కరించిన యెడల సమస్తమైన కోరికలు నెరవేరును. శత్రు విజయము ఆత్మ రక్షణము, వివిధవ్యాధి నిర్మూలనము, భూత ప్రేత పిశాచాది బాధా నిర్మూలనము, దారిద్ర్య నాశనము, భోగభాగ్య ఐశ్వర్యములు, అపమృత్యు జయము సర్వజనవశీకరణము మున్నగునవి కలుగును. మరియు ఈ యంత్రమును యథావిధిగా కామబీజములతో కూడిన కేశవనామములతో పూజచేయుచూ "క్లీం వేణుగోపాల చరణౌ శరణం ప్రపద్యే" అను మూలమంత్రమును భక్తి శ్రద్ధలతో జపముచేయువారికి సమస్తశుభములు ప్రాప్తించును. ఈ యంత్రము సర్వదేవతాత్మకము, కాన దేవతలందరు యిచ్చెడి ఫలములన్నిటిని యిచ్చునట్టిదై యున్నది. ఈ క్రిందివిధానముల ననుసరించిన ఈ యంత్ర ప్రభావమువల్ల ఎట్టి మనోవాంఛలైనను సులభముగా నెరవేరును.

గురు ప్రార్థన

శ్లో॥ గురుర్బ్రహ్మా గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః ।
గురుస్సాక్షాత్పరబ్రహ్మ తస్మై శ్రీగురవేనమః ॥

గణపతి ప్రార్థన

శ్లో॥ గజాననం భూతగణాది సేవితం
కపిత్థ జంబూ ఫలసార భక్షణమ్ ।
ఉమాసుతం శోక వినాశకారణం
నమామి విఘ్నేశ్వర పాదపంకజం ॥

శ్రీ మురళీధర యంత్ర పూజ

క్లీం కేశవాయ నమః, క్లీం నారాయణాయ నమః క్లీం మాధవాయ నమః, క్లీం గోవిందాయనమః, క్లీం విష్ణవే నమః, క్లీం మధుసూదనాయ నమః, క్లీం త్రివిక్రమాయ నమః, క్లీం వామనాయ నమః క్లీం శ్రీధరాయ నమః, క్లీం హృషీకేశాయనమః, క్లీం పద్మనాభాయ నమః, క్లీం దామోదరాయ నమః, క్లీం వాసుదేవాయ నమః, క్లీం సంకర్షణాయ నమః క్లీం ప్రద్యుమ్నాయ నమః, క్లీం అనిరుద్ధాయ నమః, క్లీం పురుషోత్తమాయనమః, క్లీం అధోక్షజాయనమః, క్లీం నారసింహాయనమః, క్లీం అచ్యుతాయనమః, క్లీం జనార్దనాయ నమః, క్లీం ఉపేంద్రాయ నమః, క్లీం హరయే నమః, క్లీం శ్రీకృష్ణాయనమః - అని పుష్పములతో గాని, అక్షతలతో గాని యంత్రమును పూజించవలెను.

ధ్యానము

శ్లో॥ కస్తూరీతిలకం లలాటఫలకే వక్షస్థలే కౌస్తుభం
నాసాగ్రే నవమౌక్తికం కరతలే వేణుం కరే కంకణమ్,
సర్వాంగే హరిచందనంచ కలయన్ కంఠేచ ముక్తావళిం
గోపస్త్రీ పరివేష్టితో విజయతే గోపాలచూడామణిః ॥

మూల మంత్రము

క్లీం వేణుగోపాల చరణౌ శరణం ప్రపద్యే.

వేరొక మంత్రము

క్లీం కృష్ణాయ వాసుదేవాయ దేవకీనందనాయ నందగోపకుమారాయ గోవిందాయ నమోనమః

మరియొక మంత్రము

ఓం నమోభగవతే వాసుదేవాయ.

Scanned with OKEN Scanner

శ్రీ మురళీధర మంత్ర అనుష్ఠాన విధానము

ఆచమ్య, ప్రాణాయామ్య, దేశకాలసంకీర్తనం, శ్రీమాన్ అముక గోత్రః అముక నామధే ఽ యోహం మమాత్మనః కాయిక వాచిక మానసిక సాంసర్గిక చతుర్విధ పాతక నివృత్తిద్వారా ధర్మార్థకామమోక్ష చతుర్విధ ఫలపురుషార్థ సిద్ధ్యర్థం శ్రీ మురళీధర ప్రసాదేన సర్వాపచ్ఛాంతి పూర్వక దీర్ఘాయుర్విపుల ధనపుత్ర పౌత్రాద్యనవచ్ఛిన్న సంతతి వృద్ధిస్థిర లక్ష్మీకీర్తిలాభ శత్రుపరాజయాది సదభీష్ట ఫలసిద్ధ్యర్థం మమలోకేవాస భాయాం వాదే విద్యావాదే వివాదే రాజద్వారే సర్వత్ర సర్వదా విజయ ప్రాప్త్యర్థం శ్రీ మురళీధర మంత్రజపం కరిష్యే.

మంత్ర ప్రయోజన క్రమము

ఈ మురళీధర యంత్రమునకు యథావిధిగా జీవన్యాసము ప్రాణన్యాసము, కళాన్యాసము మున్నగునవాని చేసి, ప్రాణప్రతిష్ఠను జరిపి వేదసమ్మతముగ గాని, ఆగమములందు చెప్పబడినరీతిగాగాని పూజాదులు చేసి, దేవాలయమునందుగాని, గృహమునందుగాని ప్రతిష్ఠచేసి "క్లీం కృష్ణాయ గోవిందాయ గోపీజనవల్లభాయ రుక్మిణీశాయనమః" అనెడి మంత్రమును యథాశక్తిగా జపము చేసిన యెడల ప్రబలమైన శత్రువిజయము, శత్రువులు భయకంపితులగుట, పరాజితులగుట, వివిధములగు అనారోగ్యములు, దీర్ఘవ్యాధులు, అసాధ్యరోగములు, భూత, ప్రేత, పిశాచ బ్రహ్మరాక్షస, యక్ష, యమదూత, శాకినీ, ఢాకినీ, కాకిన్యాది వివిధ గ్రహజన్య ఉపద్రవ మహోపద్రవ బాధలు తొలగును. అంతేగాక సర్వజన వశీకరణము దారిద్ర్యవిమోచనము, విఘ్న నివారణ, ఐశ్వర్యప్రాప్తి, పాండిత్యము మొదలగునవి యన్నియూ లభించును. కోరిన కోర్కెలన్నియూ నెరవేరును కోర్టు వ్యవహారములలో విజయము లభించును. ప్రభుత్వమున పలుకుబడి, ఆదరణలు లభించును. సమస్త సుఖభోగములు ప్రాప్తించును.

ఈ మురళీధర మహాయంత్రమును ప్రతినిత్యము భక్తి శ్రద్ధలతో పూజించి మురళీధర మూలమంత్రమును జపించిన పిమ్మట "ఓం క్లీం ఘృణి సూర్య ఆదిత్య, భానో భాస్కర మార్తాండ చండరశ్మి దివాకర, ఆయురారోగ్య మైశ్వర్యం విద్యాం దేహిదివాకర" అను మంత్రమును జపము చేసిన యెడల ఆయువు. ఆరోగ్యము ఐశ్వర్యము, పాండిత్యము లభించును.

ఈ మురళీధర మహాయంత్రమును యథావిధిగా పూజచేయుచూ, మురళీధర మూలమంత్రమును జపించిన తరువాత "ఓం క్లీం శ్రీం హ్రీం గ్లౌం గం గణపతయే వర వరద సర్వజనం మే వశమానయస్వాహా" అను మంత్రమును జపించిన యెడల సర్వజన వశీకరణము సిద్ధించును.

ఈ మురళీధర యంత్రమును భక్తి శ్రద్ధలతో పూజించి, శ్రీ మురళీధర మహామంత్రమును జపించిన పిదప "ఓం క్లీం శ్రీం హ్రీం గ్లౌం ఐం సౌః ఓం నమోభగవతి మహాలక్ష్మి వరద వరదే వల్లభే సర్వసంపత్ప్రదాయిని సర్వదారిద్ర్య ప్రశమని విశ్వభూత్యై నమః" అను మంత్రమును జపించుచో దారిద్ర్యము పటాపంచలుగ తొలగిపోయి, సమస్త సంపదలు లభించును.

ఈ మురళీధర యంత్రమును యథావిధిగా పూజించి, శ్రీ మురళీధర మూలమంత్రమును జపించిన తరువాత "ఓం క్లీం శ్రీం హ్రీం యోగేశ్వరీ సకలస్థావర జంగమం మమవశం ఆకర్షయ" అనెడి మంత్రమును జపించిన యెడల సమస్తస్థావర జంగమ భూతకోటియంతయు సాధకునకు వశమగును.

ఈ మురళీధర యంత్రమును ప్రతిదినమూ పూజ చేయుచూ అనంతరము శ్రీ మురళీధర మూలమంత్రమును జపించి అటుపిమ్మట "ఓం క్లీం రుం రుద్రావతారాయ నమః మాం రక్ష రక్ష మమ శత్రూన్ భక్ష భక్ష శ్రీ భైరవాయ వటుకాయ హుం ఫట్ ఓం క్లీం బ్రాహ్మీశక్తిభ్యోనమః అం అసితాంగ భైరవాయ నమః" అను మంత్రమును జపము చేయునెడల ఆత్మ రక్షణ, శత్రువిజయము; శత్రునాశము కలుగును.

శ్రీ మురళీధర యంత్రమును భక్తిశ్రద్ధలతో పూజించుచూ, శ్రీ మురళీధర మూల మంత్రమును జపించిన పిమ్మట "ఓం క్లీం మహేశ్వర్యైనమః రుం రురు భైరవాయనమః ఓం క్లీం హరిద్రా గణపతయేనమః నిర్విఘ్నం కురు కురు క్షిప్రం సిద్ధిం కురుకురు సర్వజనం మే వశమానయ వషట్స్వాహా" అను మంత్రమును జపించినచో తలపెట్టిన కార్యములు నిర్విఘ్నముగా నెరవేరుటయూ, కార్యసిద్ధి యగుటయూ, సర్వజన వశీకరణములు లభించును.

ఈమురళీధర యంత్రమును యథావిధిగా పూజించుచూ, శ్రీ మురళీ ధర మూలమంత్రమును జపించిన తరువాత "ఓం క్లీం వైష్ణవ్యైనమః క్రం క్రోధ భైరవాయనమః ఓం క్లీం కృష్ణపుత్రాయనమః సర్వచోరాన్ స్తంభయ ఛేదయ హుం ఫట్ స్వాహా" అను మంత్రమును జపించు నెడల ఆ ఇంటియందు దొంగతనములు జరుగవు చోరస్తంభనమగును.

ఈ మురళీధర మహాయంత్రమును భక్తిశ్రద్ధలతో పూజించుచు, శ్రీ మురళీధర మూలమంత్రమును జపించిన "ఓం క్లీం సప్తకన్య కాయై నమః పరమంత్ర శల్యకూవ్యక్షుద్రాదీన్ దహదహ హుంఫట్ స్వాహా" అనుమంత్రమును జపము చేసిన యెడల భూతప్రేత పిశాచ బ్రహ్మరాక్షస యక్షాది వివిధ గ్రహబాధలు, ప్రయోగ గ్రహ కృత్రిమ గ్రహబాధలు, భూత భయములు, ప్రయోగ బాధలు సులభముగా తొలగిపోవును.

ఈ మురళీధర మహాయంత్రమును యథావిధిగా పూజించి, శ్రీ మురళీధర మూలమంత్రమును జపించినపిమ్మట "ఓం క్లీం రుద్రాణ్యైనమః కం కపాలభైరవాయనమః ఓం క్లీం ఇంద్రాక్షీ కాలత్రయ వాదినీ ప్రపంచ కారిణీమే కార్యం కథయ కథయ స్వాహా" అను మంత్రమును జపము చేసిన యెడల తాను తలచిన పని నెరవేరునో - నెరవేరదో ఆ రాత్రి కలలో తెలిసి కొనగలడు.

ఈ మురళీధర మహాయంత్రమును యథావిధిగా పూజించి, శ్రీ మురళీధర మూలమంత్రమును జపించిన తరువాత "ఓం నమోభగవతే హరి హరపుత్రాయ శత్రునాశాయ మహాశాంతాయనమః ఓం క్లీం చాముండ్యైనమః భీం భీషణ భైరవాయనమః అనెడి మంత్రమునుగాని, లేదా ఓం క్లీం వీర శక్త్యైనమః సంహార భైరవాయనమః "ఓం క్లీం వీరభద్రాయనమః సర్వవైరి సంహార కరాయ జయ జయ వీరలక్ష్మీ సమేతాయ నమః" అనెడి మంత్రమును గాని జపించిన యెడల శత్రునాశము, శత్రు విజయములు లభించును.

ఈ మురళీధర మహాయంత్రమును పూజించిన తరువాత శ్రీ మురళీధర మూలమంత్రమును జపించి అటు పిమ్మట "మహాలక్ష్మీ నమస్తేస్తు శ్రీ కృష్ణప్రియ కామిని సర్వసంపత్ప్రదేదేవి విశ్వభూత్యైచ రుక్మిణి" అనెడి మంత్రమును జపించుచో సమస్త సంపదలు లభించును.

ఈ మురళీధర మహాయంత్రమును భక్తిశ్రద్ధలతో పూజించి, శ్రీ మురళీధర మూలమంత్రమును జపించి పిమ్మట "ఉగ్రం వీరం మహావిష్ణుం జ్వలంతం సర్వతో ముఖం నృసింహ భీషణం

Scanned with OKEN Scanner

"భద్రం మృత్యోర్ మృత్యుం నమామ్యహం" అనెడి మంత్రమును జపించుచో శత్రువిజయము, శత్రు పరాజయము, అసాధ్య రోగములు కూడ నివారణమగును. భూత ప్రేత పిశాచ బ్రహ్మరాక్షసాది వివిధ గ్రహజన్యమగు ఉపద్రవములు, మహా ప్రయోగాదులు దుష్టప్రయోగ బాధలు తొలగిపోవును.

ఈ మురళీధర మహామంత్రమును భక్తి శ్రద్ధలతో యథావిధిగా పూజించి, శ్రీ మురళీధర మూలమంత్రమును జపించిన అనంతరము "ఐం శ్రీం హ్రీం సరస్వత్యైనమోనమః" అనెడి మంత్రమును జపించునో జ్ఞానవృద్ధి పాండిత్యము, కవిత్వము చెప్పగలుగుట, తెలివితేటలు మొదలగునవి సిద్ధించును

ఈ మురళీధర మహాయంత్రమును ప్రతినిత్యము పూజించుచూ శ్రీ మురళీధర మూలమంత్రమును జపించిన తరువాత "ఓం నమో విష్ణవే జయనారసింహ" అనెడి మంత్రమును జపము చేసిన యెడల కార్యసిద్ధి, మనశ్శాంతి, సర్వత్ర విజయము, ఆరోగ్యము ఐశ్వర్యవృద్ధి మొదలగునవి లభించును.

ఈ మురళీధర మహాయంత్రమును యథావిధిగా పూజించి శ్రీ మురళీధర మూలమంత్రమును జపించిన పిమ్మట "శ్రీం హ్రీం ఐం శ్రీ మహాద్యా శ్రీ మహాలక్ష్మ్యై నమోనమః" అనెడి మంత్రమును జపము చేయునెడల ఐశ్వర్యవృద్ధి, సర్వవిధముల ధనాదాయము, యశస్సు, స్థిరాస్తి సంపాదనము మున్నగునవి కలుగుటయే గాక సమస్త సంపదలు లభించును.

ఈ మురళీధర మహాయంత్రమును భక్తి శ్రద్ధలతో పూజించి శ్రీ మురళీధర మూలమంత్రమును జపించిన అనంతరము "ఓం నమోనారాయణాయ" అను మంత్రమును జపించిన యెడల కార్యసిద్ధి, ఆధిపత్యము, పలుకుబడి, ప్రపంచవశీకరణము, నాయకత్వములు లభించును.

ఈ మురళీధర మహాయంత్రమును యథావిధిగా పూజించి శ్రీ మురళీధర మూలమంత్రమును జపించిన తరువాత "క్లీం కృష్ణాయ గోవిందాయ గోపీజనవల్లభాయ రుక్మిణీశాయనమః" అనెడి మంత్రమును జపించినచో సర్వజనవశీకరణ, కార్యసిద్ధియు లభించును.

శ్రీ మురళీధర యంత్ర విధానము సంపూర్ణము.

శ్రీ సుదర్శన మహాచక్ర యంత్రము

మూలమంత్రము

"ఉగ్ర వీరం మహావిష్ణుం, జ్వలంతం, సర్వతో ముఖం నృసింహం భీషణం భద్రం మృత్యోర్మృత్యుం నమామ్యహం.

యంత్రతంత్ర మహిమలు

పూర్వకాలంలో దేవతలందరికి, మృత్యువును, పాప కర్మలను జూచి మహాభయము కలిగి బ్రహ్మదేవుని సన్నిధికివెళ్ళి స్తోత్రము చేసి తప్పించుకొనే తరుణోపాయము తెలుపవలసినదిగా ప్రార్థించిరి. అప్పుడు బ్రహ్మదేవుడు దేవతల యందు దయగలవాడై శ్రీ సుదర్శన నరసింహ, మహామంత్ర, మహాయంత్రములు ఉపదేశించిరి. ఈ మహామంత్ర యంత్ర జపపూజాదుల దేవతలు చేసి పాపభయాలు మృత్యుభయాలు లేకుండా సౌఖ్యంగా నుండిరి. గాన ఈ మహామంత్ర యంత్ర జపపూజాదులు చేయువారు వారి వారి పూర్వజన్మ పాపముల నుంచి విముక్తిపొంది దీర్ఘాయుర్దాయవంతులై పుత్రపౌత్రాభివృద్ధిగా ఐశ్వర్యవంతులై సౌఖ్యముగా నుండెదరు.

యంత్రమంత్ర ప్రయోజనము

ఈ మహాయంత్రముగల కాగితమును పటముగా కట్టించుకొని గృహములలోను, సినిమాహాలులలోను, మిల్లులు, ఫ్యాక్టరీలుమొదలైన వానియందు వుంచుకొని పుష్పములతో అలంకరించి నమస్కరించుచువారి కార్యక్రమముల పై వెళ్ళుచుండిన యెడల గృహదోషాలు తొలగిపోయి ఎంత కఠినమైన కార్యములైనా సునాయాసముగా నెరవేరును. శత్రువులపై అఖండవిజయము, కీర్తి, గౌరవము లభించును. ధనవృద్ధి కుటుంబవృద్ధి కలిగి సౌఖ్యముగా నుండెదరు.

మంత్రసిద్ధిక్రమము ప్రయోజనము

ఈయంత్రమును పటముగా కట్టి పూజించుకొనవచ్చును. లేదు రాగిరేకు మీద చెక్కించి పూజించుకొనవచ్చును. ప్రతి రోజూ ఈ మహాయంత్రమును పుష్పాక్షతలతో పూజించుచు మూలమంత్రమును రోజుకు వెయిసార్లు చొప్పున జపించుచు ఒక లక్ష మంత్రజపము చేసి, హోమము తర్పణంమార్జనాదులు చేసి యథాశక్తిగా అన్నదానము చేసినవారలకు మంత్రసిద్ధి లభించును. మంత్రసిద్ధి పొందినవారు లోకములో చిరకాలము సంపూర్ణారోగ్యముతో దీర్ఘాయుర్దాయముతో ఐశ్వర్యవంతులుగా నుండి అంత్యమునందు విష్ణుసాన్నిధ్యం పొందెదరు.

ప్రతి రోజూ వెయ్యి మూలమంత్రములను జపించ లేనివారు, రోజుకి నూటయెనిమిదిమూలమంత్రములను యంత్రముముందు కూర్చుని జపించుచూఉండో పటిక బెల్లమో కొమ్మరికాయయో కొట్టి నైవేద్యము చెల్లించుచున్న యెడల వారివారి సమస్త కోర్కెలు సులభంగా నెరవేరును. ఉద్యోగ వృత్తి వ్యాపారాదుల యందు గొప్ప అభివృద్ధి కలుగును. ఆకస్మిక ధనలాభము అధిక ధనలాభము కలుగును. సభా పూజ్యత కీర్తి ప్రతిష్ఠలు లభించును.

ఈ యంత్రము చిన్నదిగా చక్కగా తెల్లకాగితము మీద వ్రాసుకొని లేదా పలచని రాగి లేదా వెండి లేదా బంగారం ఏదైనా ఒక రేకుమీద యుసుపకలాకతో చక్కగా వ్రాసి పూజాస్థలములో వుంచి గంధం పుష్పాక్షతలతో పూజించుచు రోజుకి నూట ఎనిమిది మూలమంత్రముల చొప్పున నలభై రోజులు జపము చేసి యంత్రమును తీసి జాగ్రత్తగా మడిచి రాగి లేదా వెండి లేదా బంగారం ఏదైనా ఒక దానితో చేసిన తాయెత్తునందు పెట్టి సాంబ్రాణి వేసి పురుషులైన కుడిచేతి దండకు, స్త్రీ లైన మెడలో ధరించిన యెడల గొప్ప శక్తివంతులై అద్భుతమైన కార్యములను సునాయాసముగాసాధించెదరు. సభలయందు పూజింపబడెదరు. కఠినమైన శత్రువులు మిత్రులగుదురు. భూత, ప్రేత, పిశాచబాధలు, దీర్ఘరోగములు దరిచేరవు. ప్రయాణములయందు ప్రమాదములకు గురికారు. అకాలమరణాలు దరిచేరవు. చిల్లంగి, చేతబడి పరయంత్ర పరతంత్రాది బాధలుండవు. ప్రయత్నించే ప్రతి పని లాభించును.

Scanned with OKEN Scanner

గొప్ప ధనవంతులయ్యెదరు. పుత్రపౌత్రాభివృద్ధిగా ఐశ్వర్యవంతులై సుఖసంతోషములతో వృద్ధిచెందుదురు. ఈ మహాయంత్రమునకు రెండవ ప్రక్కనున్న శ్రీ అష్టముఖగండభేరుడ జ్వాలానృసింహ మహా యంత్రమునకు వ్రాయబడిన మూలమంత్రమును కూడా ఈ మూలమంత్రముతో పాటు జపించుచుండిన యెడల గొప్ప అద్భుతమైన మహాశక్తిపరులయ్యెదరు. బ్రహ్మహత్య భ్రూణహత్యాది మహాపాతకములు నశించి పోవును. స్త్రీ పురుషాది సర్వజన వశీకరణ, సర్వశత్రువులు తమకుతామే లొంగిపోవుట, పలువురిచే, ఉన్నతపదవులు, సభాపూజ్యత, ఆకస్మిక ధనలాభము, కుటుంబవృద్ధి చరస్థిరాస్తులయందు అభివృద్ధి యిత్యాది మహోన్నత ఫలితములు కలుగును. ఈ మహా యంత్రములు మానవులపాలిట కల్ప వృక్షముల వంటివి.

శ్రీ స్వయంవరకళా మహాయంత్ర మహిమ

మూల మంత్రము

"ఓం హ్రీం యోగిని యోగిని యోగేశ్వరి యోగేశ్వరి యోగ భయంకరి సకలస్థావర జంగమస్యముఖం హృదయం మమవశమాకర్ష యాకర్షయ స్వాహా!

ధ్యానము

శ్లో॥ ఓం శంభుం జగన్మోహనరూప పూర్ణాం ।
విలోక్య లజ్జాకులితాం సితాఢ్యమ్ ।
మధూ కమాలాం స్వసఖీకరాభ్యాం ।
సంబిభ్రతీ మద్రినుతాం భజామి ।

ఈ స్వయంవర కళామహాయంత్రము యొక్క ప్రభావము అద్భుతమైనది. ఈ మహామంత్రము వశ్యాకర్షణ సామర్థ్యమును, ఐశ్వర్యమును ప్రసాదించుటలో అత్యుత్తమమైనది. మరియును శ్రీ స్వయంవర కళామహాయంత్ర, మంత్రముల నుపాసించి, అనేక మహర్షులు, దేవగంధర్వాప్సరసాదుల వశపరుచుకొని, అపరిమిత కీర్తిని బొందియున్నారు. ఈ స్వయంవర కళామహాయంత్ర మంత్రములను సేవించు సాధకుడు, సర్వ రాజ, మంత్రిపుంగవాదులను, సర్వ స్త్రీ పురుషాదులను సకలస్థావర, జంగమ ప్రాణులను అద్భుతముగా వశపరుచుకొన గల్గుదురు.

ఈస్వయంవర కళామహాయంత్రమును ఒక బంగారు రేకుపైగాని, వెండి రేకుపైగాని ఒక రాగిరేకుపైగాని చక్కగా చెక్కించి లేదా ఈ యంత్రకాగిత మునే పటముగా కట్టించిగాని, ప్రతినిత్యమూ ఉదయము సాయంత్రముల కుంకుమాక్షతలచే పూజించి యథాశక్తి నైవేద్యాదులు సమర్పించిన యెడల ఐశ్వర్యము విజయము వశీకరణ సామర్థ్యము కలుగును.

మరియూ ఈ స్వయంవర కళామహాయంత్రమునకు త్రిసంధ్యల యందున్నూ పంచ పూజలు గావించుచూ, ఈ మహాయంత్రాధిష్ఠాత్రియై యున్న శ్రీ స్వయంవర కళామహాదేవికి "పత్రం, పుష్పం, ఫలం తోయం" అన్నట్లు యథాశక్తి నారికేళ కదళీ ఫలాదులు నైవేద్యము గావించిన యెడల ఆరోగ్యాభివృద్ధి సర్వకార్యముల యందు జయము, శత్రువులు పరాభూతులగుట, సంఘగౌరవము, వృత్తి వ్యాపారాదులయందు అభివృద్ధి సంసార సౌఖ్యము, కళత్రపుత్ర మిత్రాదులు తనమాట జవదాట కుండుట సమస్త భోగభాగ్యాభివృద్ధి కలుగును.

శ్రీ స్వయంవర కళాదేవియే ఈ మహాయంత్ర మని అభేదముగా దలంచి, "శంభుం జగన్మోహనరూప పూర్ణాం విలోక్యం లజ్జాకులితాం సితాఢ్యం । మధూ కమాలాం స్వసఖీక రాభ్యాం సంబిభ్రతీ మద్రిసుతాం భజామి ।" అని ధ్యానించి ప్రాణన్యాస, జీవన్యాస, కళాన్యాసాదు లొనర్చి, పుష్పాంజలి సమర్పించి, మధుశర్కరామిశ్రిత గోక్షీరంబులను, గోఘృతయుత మాషాది సంయుత శాల్యన్నంబును నైవేద్యంబు సమర్పించినయెడల శ్రీ స్వయంవరా కరుణాకటాక్షము వలన, టక్కు, టమార, గజకర్ణ, గోకర్ణ..ఇంద్రజాల, మహేంద్రజాలాది మహా విద్యలు సాధకునకు కరతలామలకము లగును.

శ్రీ స్వయంవర కళాదేవి మహాయంత్రమును భక్తిశ్రద్ధలతో పూజించుచూ "ఓం హ్రీం యోగిని యోగిని యోగేశ్వరి యోగేశ్వరి యోగభయంకరి సకల స్థావర జంగమస్య ముఖం హృదయం మమ వశమాకర్షయా కర్షయస్వాహా" అనుమూల మంత్రములో, తంత్రోక్తానుసారము, నిర్ణీత సంఖ్యాప్రకారము జపము పూర్తిచేసి, తేనె నెయ్యి పంచదారలతో కలిపిన వరిపేలాలను హోమము గావించిన యెడల శ్రీ స్వయంవర కళాదేవి ప్రసాదమువలన సద్గుణ వతియు సత్కులోద్భూతయు, సాలంకార వస్త్రవాహనాది కనకసంపన్నయు నగు కన్యక వివాహార్థము లభించును. మరియూ చిరకాలమునుండి వివాహము గాకుండా యుండెడు, యువతీ యువకులు ఈ స్వయంవర కళామహాయంత్రమునకు ప్రతి నిత్యమూ, పంచపూజలు గావించి, ధ్యానించుచున్న యెడల అతిశీఘ్రకాలములోనే అనుకూల సంబంధములు కుదిరి వారి వారి మనోభీష్టములకు అనుగుణముగా వివాహము జరుగును.

ఈ స్వయంవర కళామహాయంత్రమునకు నిత్యము షోడశోపచారపూజ గావించుచూ, పాయసముతో హోమము చేయుచున్న యెడల సర్వజనవశ్యము, సర్వరాజ పురుష రాజకీయోద్యోగులు వశులగుట, తద్ద్వారా సివిల్, క్రిమినల్, మున్నగు కోర్టు వ్యవహారములలో న్యాయస్థానముల యందు విజయము, సర్వైశ్వర్యాభివృద్ధి, సర్వసౌఖ్యాద్యభివృద్ధి, సర్వమనోభీష్టములు నెరవేరుట మొదలైన మహాఫలములు కలుగును. సర్వజనులను వశ్యాకర్షణ చేయుటలో ఈ స్వయంవర కళాయంత్ర, మంత్రములు అద్వితీయమైనవి. సర్వసౌఖ్యాభి వృద్ధిరస్తు.

సర్వేజనాస్సుఖినో భవన్తు శుభమ్.

Scanned with OKEN Scanner

శ్రీ పంచముఖీ హనుమన్మహా యంత్ర మహిమ

మూల మంత్రము

ఓం హ్రాం క్ష్రౌం క్ష్ర్యౌం గ్లౌం హ్స్ఫ్రౌం శ్రీం హ్రీం హరి మర్కట మర్కటాయ వం వం వం వం వం వషట్ వౌషట్ లం హ్రీం క్రోం ఆంజనేయాయ నమః ।

వశ్యమంత్రము

ఓం శ్రీం హ్రీం క్లీం హరి మర్కట మర్కటాయ వం వం వం వం వం సర్వజనం మే వశ్యాకర్షణం కురు కురు వౌషట్ స్వాహా ।

ఈ పంచముఖి హనుమన్మహామంత్ర యంత్రములు అపూర్వమైనవి. ఈ పంచముఖ ఆంజనేయ మహాయంత్రమును సందర్శించినంత మాత్రముననే అమితోత్సాహము, మనశ్శాంతి, మహాభీష్టసిద్ధి కలుగును. ఈ యంత్రమును రాగిరేకుపైనగాని, వెండిరేకుపైనగాని, బంగారు రేకుపైనగాని చక్కగా చెక్కించుకుని లేదా ఈ మంత్ర కాగితమునే పటముగా కట్టించుకొని పూజాపీఠమునందుంచుకొని పూజించవలెను.

పైన వ్రాసిన మూలమంత్రమును ప్రతిరోజూ ప్రాతః కాలమందు భక్తి శ్రద్ధలతో 108 సార్లు జపించు కొనుచుండిన యెడల శత్రువిజయము సివిల్ క్రిమినల్ మున్నగు కోర్టు వ్యవహారములయందు, విజయము, కీర్తి, పెద్ద పెద్ద ఉద్యోగం ఆదరణ లభించును. ఆరోగ్యాభివృద్ధి ఐశ్వర్యవృద్ధి, సంతతివృద్ధి కలుగును. మరియు పైన వ్రాసిన వశ్య మంత్రమును కూడా ప్రతిరోజూ విడువకుండా 108 సార్లు జపించుకొనుచుండిన యెడల స్త్రీపురుషాది సర్వజనులు వీరిని చూచినంతమాత్రముననే వశ్యులై వీరికి కావలసిన ఎంతటి కష్టమైన కార్యములైనను సులభముగా చేసి పెట్టుచుండెదరు. రాజసభల యందు గౌరవము పూజ్యత లభించును. వ్యాపారము వృత్తి ఉద్యోగాదుల యందు అద్భుతముగా అభివృద్ధి కలుగును. జయము యశస్సు లభించును.

మరియు ఈ యంత్రమును పలుచని రాగిరేకుపైగాని లేదా కాగితముపైనగాని, కుంకుమపువ్వు రసములోగాని, ఎర్ర సిరాతో కుంకుమపువ్వురసము కలిపిన దానితో గాని వ్రాసి చక్కగా మడిచి రాగితావీజునందు పెట్టి కుడిచేతికి ధరించి మంత్రజపము చేయుచున్న యెడల గొప్ప ఫలితములు గలుగును. మూలమంత్రమును గ్రహణసమయములో నదీజలమునందు తూర్పు ముఖముగా నిలుచుండి 1008 సార్లు జపించిన యెడల మంత్రశక్తి వృద్ధియై సర్వమనోభీష్టములు తలచిన మాత్రముననే నెరవేరును.

మంత్రసిద్ధి క్రమము

ఈ యంత్రమును ముప్పై ఆరులక్షల సార్లు దీక్షతో జపించిన సిద్ధించును. నదులయందుగాని చెరువుల యందుగాని బొడ్డులోతు నీటిలో నిల్చుండి మంత్రమును ఒక నియమం ప్రకారము జపించిన యెడల అతి తొందరలోనే మంత్రసిద్ధి కలుగును. లేదా స్వగృహములోనే పూజాపీఠమునందు యంత్రము నుంచి రెండు ప్రక్కల యందు నేతితోగాని కొబ్బరినూనెతోగాని దీపములుంచి యంత్రమును పూజించి మంత్ర జపము చేయుచు జపము పూర్తిఅయిన పిమ్మట పెసరపప్పు బియ్యము కలిపి నెయ్యి బెల్లం కలిపి వండిన అన్నముగాని లేదా పెసరపప్పు బియ్యం కలిపివండిన పులగము గాని నివేదన చేసి తాను భుజించవలెను. మంత్రజపమును దీక్షతో సిద్ధికొరకు చేయువారు బ్రహ్మచర్య మవలంబించవలెను.

ఈ పంచముఖీ హనుమన్మహా మంత్రమును 36 లక్షలు జపించి, తద్దశాంశం పాలు, పెరుగు, నెయ్యిలో కలిపిన పద్మములుగాని అరటిపండ్లనుగాని మామిడిపండ్లు మాదీఫలములతో గాని విధి ప్రకారము హోమము చేసి యిర్వై యిద్దరు బ్రాహ్మణులకు భోజనము పెట్టినయెడల మంత్రసిద్ధి కలుగును. ఇందువలన బ్రహ్మరాక్షస, శాకినీ, ఢాకినీ మొదలగు సమస్త బాధలు మహా విషములు ఒక నిమిషములోనే నశింపచేయగల సమస్తశక్తులు లభించును. సాధకుడు గొప్ప ఐశ్వర్య వంతుడగును. సాక్షాత్తు ఆంజనేయుని అంతవాడగును. మూలమంత్రముచే అభి మంత్రించ బడిన మంచినీటిని త్రాగించిన యెడల విభూతిని తిలకముగా పెట్టిన యెడల విషములు సర్వభూత ప్రేత పిశాచబాధలు, దీర్ఘవ్యాధులు, చంటిపిల్లల జ్వరములు సమస్త వ్యాధులు సమస్త భయములు నిస్సంశయముగా హరించిపోవును.

వశ్యమంత్రముతో అన్నపానీయములను నూట ఎనిమిది సార్లు అభిమంత్రించి ఎవరికి తినిపించి త్రాగించెదరో వారు వశ్యులై యుండెదరు. ఈశాన్య దిక్కుగా వ్యాపించిన గానుగచెట్టు యొక్క వేరును తీసుకువచ్చి ఆ వేరుతో అంగుష్ఠ పరిమాణం గల ఆంజనేయుని బొమ్మను తయారు చేయించి ప్రాణ ప్రతిష్ఠాదులు చేసి గంధసిందూరముతో పూజించి మూలమంత్రము 108 సార్లు జపించి, యెవరి గృహము యొక్క సింహద్వారము యెదురుగుండా భూమిలో పాతిపెట్టబడునో ఆ ఇంటియందు చోరబాధలు, గృహారిష్టములు గ్రహబాధలు విషజంతువుల బాధలుకలుగవు. ఆగృహము పుత్ర పౌత్రాభివృద్ధిగా వర్ధిల్లును ఐశ్వర్యవంతులై సుఖజీవనము చేసెదరు.

Scanned with OKEN Scanner

శ్రీ మహామృత్యుంజయ యంత్ర మహిమ

మూల మంత్రము

"ఓం హౌం ఓం జూం సః భూర్భువః స్వః త్ర్యంబకం యజామహే సుగంధిం పుష్టివర్ధనం । ఉర్వారుకమివ బంధనా న్మృత్యోర్ముక్షీయ మామృతాత్ స్వరోం భూర్భువః జూం సః హౌం ఓం"

ధ్యానం

శ్లో ॥ హస్తాంభోజయుగస్థ కుంభయుగళా దుద్ధృత్య తోయం శిరః, సించంతం కరయోర్యుగేన దధతం స్వాంకేన కుంభౌ కరౌ। అక్షస్రక్ మృగహస్త మంబుజగతం మూర్ధస్థచంద్రస్రవ, త్పీయూషార్ద్రతనుం భజే సగిరిజం మృత్యుంజయం త్ర్యంబకమ్

శ్రీ మహామృత్యుంజయ యంత్రము ప్రత్యక్షఫలము నొసంగునట్టిదియై యున్నది "ఆయుః కామాయమానేన ధర్మార్థ సుఖసాధనమ్" అను వచనానుసారము ధర్మార్థ కామ మోక్షములనెడి చతుర్విధ పురుషార్థములను సంగ్రహించుకొనుట ప్రతి మానవునకు కర్తవ్యమై యున్నది. అట్టి పురుషార్థ ఫలములను సంతృప్తికరముగ సల్లుగా పొందుటకు, ఆయుర్దాయ మత్యంతా వశ్యకంబై యున్నది. సర్వజనవాంఛితం బైనట్టి ఆయుర్దాయ మును, అపమృత్యువుల పాలుగాకుండా రక్షించుటకున్నూ, దేహధారులకు సృష్టికర్త యొసంగిన యాయుర్దాయమును పెంపొందించుటకున్నూ, శ్రీ మహామృత్యుంజయ మంత్ర, యంత్రపూజా విధానములు, పరమకారుణి కోత్తముడగు శ్రీ పార్వతీ నాధునిచే ఈ భూలోక వాసులకు ప్రసాదించబడి యున్నవి. దైత్య గురువగు శ్రీ శుక్రాచార్యులవారు ఈ మహామృత్యుంజయ యంత్ర మంత్ర సిద్ధులను, శ్రీ పరమేశ్వరునిచేఅనుగ్రహింప బడినవారై కోటానుకోట్ల మృత దానవులను పునర్జీవితుల గావించిరి.

ఈ మహామృత్యుంజయ యంత్రమును చక్కగా ఒక బంగారురేకుపై గాని, ఒక వెండిరేకుపైగాని లేక ఒక రాగిరేకుపైగాని, భూర్జపత్రముపైగాని లిఖించి లేదా ఈయంత్ర కాగితమునే పటముగా కట్టించిగాని, భక్తిశ్రద్ధలతో నమస్కరించి, పై నుదహరించిన ధ్యానశ్లోకముతో శ్రీ మహామృత్యుజయమూర్తిని ధ్యానించి పత్రం, పుష్పం, ఫలం తోయం అను న్యాయాను సారముగా యధాశక్తి నైవేద్యాదులు సమర్పించిన యెడల జ్వరాది సర్వరోగములు హరించి ఆరోగ్యము కల్గును.

ఈ మహాయంత్ర రాజమును ప్రతినిత్యమూ ఉదయం సాయంత్రముల యందు కుంకుమాక్షతలచే పూజించి, ఈ మహాయంత్రాధిష్ఠాతయై యున్న శ్రీ మహామృత్యుంజయేశ్వరుని స్మరించి, ఈ మహాయంత్ర రూపమునే శ్రీ మహా మృత్యుం జయమూర్తిగా దలంచి పంచపూజలు గావించుచున్న యెడల అపమృత్యువు పోయి ఆయుర్దాయ మధికమగును. భూత ప్రేత, పిశాచ, రాక్షస, బ్రహ్మరాక్షసాది గ్రహావేశ బాధలు తొలగును. సర్వకార్యములు నిర్విఘ్నముగా కొనసాగును.

ఈ మహామృత్యుంజయ యంత్రమునకు జీవన్యాస, ప్రాణన్యాస, కళాన్యాసాదులొనర్చి త్రిసంధ్యలయందున్ను పుష్పములచే బూజించి నారికేళాది ఫల నైవేద్యంబు సమర్పించి "ఓం మృత్యుంజయ మహారుద్రత్రాహిమాం శరణాగతం జన్మ మృత్యు జరారోగైః పీడితం కర్మబంధనైః। తావకః త్వద్గత ప్రాణః త్వచ్చిత్తో ఽహం సదామృడ ।" అని ధ్యానించిన యెడల పూర్వజన్మకృత పాపకర్మంబులు నశించి సర్వరోగహరణంబై సంపూర్ణారోగ్యంబులు లభించును. కళత్ర సౌఖ్యంబు కలుగును. పుత్రపౌత్రాది వృద్ధికలుగును. బంధు మిత్రాదులు వశీభూతు లగుదురు. సంఘములో గౌరవాదరములు లభించును.

ఈ మహామృత్యుంజయ యంత్రమునకు ప్రతినిత్యమూ షోడశోపచార సహిత పూజగావించుచూ సాధకుడు శ్రద్ధాభక్తులు కలవాడై "ఓం హౌం ఓం జూం సః భూర్భువః స్వః త్ర్యంబకం యజామహేసుగంధిం పుష్టివర్ధనం । ఉర్వారుక మివబంధ నాన్మృత్యోర్ముక్షీయమామృతాత్ స్వరోం భూర్భువః జూం సః హౌం ఓం" అను మూలమంత్రమును తంత్రోక్తానుసారముగ యధావిధిగ జపించుచూ గరిక పోచతో ప్రతి నిత్యమూ జపదశాంశము హోమము చేయుచున్న యెడల జలగండము, అగ్ని గండము సర్పగండము, బస్సు, సైకిళ్ళు మోటార్లు మొదలగు గండములు, ప్రమాదములు, పిడుగుపాటు, ఎలక్ట్రిక్ కరెంటుషాకు మొదలయిన అపమృత్యు భయము లన్నియూ తొలగిపోవును.

మరియు సాధకుడు నియమబద్ధుడై ఈ మహామృత్యుం జయ యంత్రమును ప్రతినిత్యమూ భక్తి శ్రద్ధలతో పూజించుచూ పొగడ చెట్టు సమిధలు తిప్పతీగ ముక్కలతో హోమము చేయుచున్న యెడల కర్మరాహిత్యము కలిగి మృత్యువులను జయించినవాడై అనేకవేల సంవత్సరములు సూర్యచంద్రాదులుండు పర్యంతము చిరంజీవిగా వర్ధిల్లును.

ఈ మహామృత్యు జయయంత్ర పూజకునకు పరమంత్ర కృత అభిచారాది భయంబు లుండనేరవు. శత్రువులు నశించి పోయెదరు. రాజస్థానముల యందు బహిరంగ సభలయందు వాక్చాతుర్యము ప్రజాకర్షణ కలుగును.

మరియూ యీ మహామృత్యుంజయ యంత్రమును ప్రతినిత్యమూ పంచోపచారములచే పూజించుచూ, సాధకుడు తిప్పతీగ, మర్రిసమిధలు నువ్వులు గరికగడ్డి పాలు, నెయ్యి, పరమాన్నము ఈ ద్రవ్యములతో హోమము చేయుచూ ప్రతినిత్యమూ ఎనిమిదిమంది బ్రాహ్మణులకు భోజనము పెట్టుచున్న యెడల శత్రుకృత ఉచ్చాటన, మారణాది ప్రయో గములు పటాపంచలై పోవును. సాధకునకు సర్వసంపదలు లభించును.

శ్రీ మహామృత్యుత్యుంజ యంత్రమును త్రికాలముల యందు షోడశోపచార విధిసహితముగా పూజించి, ద్వాదశావరణ సపర్యల నొనరించి తంత్రోక్తానుసారము మూలమంత్రమును జపించి, రాజపురుష, మంత్రి పుంగవాదుల దర్శనమును చేసినయెడల వశ్యాకర్షణము, సభాసం మోహనము కలిగి తద్వారా సివిల్ క్రిమినల్ వ్యవహారములలో న్యాయ స్థానములు యందు విజయము లభించును. సమస్తభోగ భాగ్యములు కరతలా మలకములై యుండును. సర్వమనోవాంఛా సఫలత్వము కలు గును. కళత్ర, పుత్రమిత్రాదుల ఆదరమును చూరగొనుచూ,

Scanned with OKEN Scanner

దిగంత (క్రాంతకీర్తి సంపన్నుడై, అపర శంకరుంబోలె సచ్చిదానంద స్వరూపుడై చిరంజీవి యై వర్థిల్లుచుండును.

ఆవాహనాదిపంచోపచారములు

"ఓం హౌం ఓం జూం సః నమో ఽ స్తు భగవతే సదాశివాయ మహామృత్యుంజయ! ఏహి ఏహి సం వౌషట్!" అను మంత్రమును చెప్పుచూ ఆహ్వానించవలెను.

"ఓం హౌం ఓం జూం సః నమో ఽ స్తు భగవతే సదాశివాయ. మహా మృత్యుంజయ! తిష్ఠ తిష్ఠ ఠః ఠః!" అను మంత్రమును చెప్పుచూ స్థితీకరణము చేయవలెను.

"ఓం హౌం ఓం జూం సః నమోస్తు భగవతే సదాశివాయ మహా మృత్యుంజయ! మమ సన్నిహితో భవ భవ వషట్!" అనుమంత్రమును చెప్పుచూ సన్నిధీకరణము చేయవలయును.

"ఓం హౌం ఓం జూం సః నమోస్తుఽ భగవతే సదాశివాయ, మహామృత్యుంజయ !. గంధాదీన్ గృహ్ణ గృహ్ణనమః" అనుమంత్రమును చెప్పుచూ గంధపుష్పాద్యర్పణము మొదలుగాగల పూజావిధానము మొదలు పెట్టవలయును. పూజలు, జపము, నైవేద్య సమర్పణ, సహస్ర నామ పఠనము, మొదలయినవి అయిన తరువాత

"ఓం హౌం ఓం జూం సః నమో ఽ స్తు భగవతే సదాశివాయ మహా మృత్యుంజయ! స్వస్థానం గచ్ఛ గచ్ఛ జః జః జః!" అను మంత్రముచే విసర్జనము చెప్పవలయును.

పంచపూజలు

ఓం నమోభగవతే మహామృత్యుంజయాయ ఓం లం పృథివీతత్వాత్మకం గంధం సమర్పయామి నమః।

ఓం నమోభగవతే మహామృత్యుంజయాయ ఓం హం ఆకాశతత్వాత్మకం పుష్పం సమర్పయామినమః।

ఓం నమోభగవతే మహామృత్యుంజయాయ ఓం యం వాయుతత్వాత్మకం ధూపమాఘ్రాపయామినమః।

ఓం నమోభగవతే మహామృత్యుంజయాయ ఓం రం వహ్నితత్వాత్మకం దీపం దర్శయామి నమః।

ఓం నమోభగవతే మహామృత్యుంజయాయ ఓం వం అమృతత్వా త్మకం అమృత నైవేద్యం సమర్పయామి నమః।

ఓం నమోభగవతే మహామృత్యుంజయాయం ఓం సం సర్వ తత్వాత్మకం తాంబూలాది సర్వోపచార పూజాం సమర్పయామి నమః

శ్రీ మహామృత్యుంజయ మంత్రసంకల్ప విధానము

ఆచమ్య, ప్రాణానాయమ్య, దేశకాలౌ సంకీర్త్య, శ్రీ మానాముక గోత్రః అముకశర్మ నామధేయో ఽ హంమమాత్మనః సకుటుంబస్య, ధర్మార్థ కామమోక్ష చతుర్విధ పురుషార్థ సిద్ధ్యర్థం మమ శరీరే వర్తమాన వర్తిష్య మాణ వాతపిత్తశ్లేష్మోద్భవ నానావ్యాధి బాధానివారణ రూప సంపూర్ణారోగ్య సిద్ధ్యర్థం, శ్రీ మహామృత్యుంజయ రుద్రస్య దర్శనలాభార్థం, శ్రీ మహా మృత్యుంజయ రుద్రస్య ప్రసన్నతా పూర్వక మహా ప్రసాదేన మమాత్మనః సకుటుంబస్య అపమృత్యురూపక సర్వాపన్ని వారణార్థం, దీర్ఘాయుష్యసకలైశ్వర్య పుత్రపౌత్రాద్యభివృద్ధ్యర్థం, మమశత్రుభిఃకృత క్రియమాణ కరిష్యమాణ సకలాభిచారిక మంత్రప్రయోగోచ్చాటన నివారణార్థం, సర్వదా సర్వకాలేషు మమ రక్షార్థం శ్రీ మహామృత్యుంజయ భగవత్పాదపద్మ ధ్యానపరాయణే మయి అకారణశత్రుత్వ మాపన్న క్రూరాతిక్రూర సకలశత్రుసంహారణార్థం, మమాత్మనః సకుటుంబస్య స్థిరలక్ష్మీ, సత్కీర్తి లాభాదిమమసర్వమనోభీష్ట సిద్ధ్యర్థం ఐహికాముష్మికాది సకలఫలభోగార్థం, శ్రీ మహామృత్యుంజయ మహామంత్ర జపమహామృత్యుంజయ మహాయంత్ర పూజాదిక మహం కరిష్యే

తదనంతరము శ్రీగురు ప్రార్థన దైవ ప్రార్థన శ్రీ గణపతి ధ్యానాదులొనర్చవలయును.

శ్రీ గురు ప్రార్థన

శ్లో॥ ఆనంద మానందకరం ప్రసన్నం। జ్ఞానస్వరూపం
నిజబోధరూపకం।
యోగీన్ద్ర మీడ్యం భవరోగవైద్యం శ్రీ సద్గురుం
నిత్యమహంభజామి॥
ఓం నమః ప్రత్యక్షదేవతా స్వరూపాయ
శ్రీమసిద్ధి ప్రదాయ శ్రీ సద్గురునాథాయ నమోనమః॥

శ్రీ దైవ ప్రార్థన

శ్లో॥ అజ్ఞానాద్దుర్మ సస్మృద్వా వైకల్యాత్సాధ నస్యచ।
యద పూర్ణం భవేత్కృత్యం తదప్యభిముఖో భవ॥
ప్రాతః ప్రభృతి సాయాంతం సాయాది ప్రాతరం తతః।
యత్కరోమి మహాదేవ తదస్తు తవ పూజనమ్॥

శ్రీ గణపతి ధ్యానము

శ్లో॥ ఉద్యద్దినేశ్వరరుచిం నిజహస్త పద్మైః పాశాం కుశాభయవరాన్దధతం గజాస్యమ్। రక్తాంబరం సకలవిఘ్నహరం గణేశం
ధ్యాయేత్ప్రసన్న మఖిలా భరణాభిరామమ్।
ఓం గం గణ పతయే నమః సర్వవిఘ్నాన్
హరహర స్వాహా

ఋష్యాదిన్యాసము

ఓం అస్య శ్రీ మహామృత్యుంజయ మంత్రస్య। వామదేవ, కహోలవ శిష్టాఋషయః। పంక్తిగాయత్ర్య నుష్టుభశ్ఛందాంసి। సదాశివ మహామృత్యు ంజయ రుద్రాదేవతాః। శ్రీం బీజమ్। హ్రీం శక్తిః। శ్రీమహా మృత్యు జయప్రీతయే జపేవినియోగః। ఓం వాసుదేవకహోల వశిష్ఠ ఋషి భ్యోనమః శిరసి। పంక్తి గాయత్ర్యనుష్టు ప్ఛందేభ్యోనమః ముఖే। సదాశివ మహామృత్యుంజయ రుద్రదేవతాభ్యో నమః హృది। శ్రీం బీజాయనమః గుహ్యే హ్రీం శక్తయేనమః పాదయోః। ఓం వినియోగాయనమః సర్వాంగే।

కరన్యాసము

(1) ఓం హౌం ఓం జూం సః భూర్భువః స్వః త్ర్యయంబకం ఓం నమోభగవతే రుద్రాయ శూలపాణయే స్వాహా అంగుష్ఠాభ్యాం నమః।

(2) ఓం హౌం ఓం జూం సః భూర్భువఃస్వః యజామహే ఓం నమోభగవతే రుద్రాయ అమృతమూర్తయే మాం జీవయతర్జనీభ్యాం నమః।

(3) ఓం హౌం ఓం జూం సః భూర్భువః స్వః సుగంధిం పుష్టి వర్ధనం ఓం నమో భగవతే రుద్రాయ చంద్రశిరసే జటినే స్వాహా మధ్య మాభ్యాం నమః।

(4) ఓం హౌం ఓం జూం సః భూర్భువఃస్వః ఉర్వారుకమివ బంధనాన్ ఓం నమోభగవతే రుద్రాయ త్రిపురాంతకాయ హ్రాం హ్రీం అనామికాభ్యాం నమః।

(5) ఓం హౌం ఓం జూం సః భూర్భువః స్వః మృత్యోర్ముక్షీయ ఓం నమోభగవతే రుద్రాయ త్రిలోచనాయ ఋగ్యజుస్సామ మంత్రాయ కనిష్ఠికాభ్యాంనమః

(6) ఓం హౌం ఓం జూం సః భూర్భువస్వః మామృతాత్

Scanned with OKEN Scanner

ఓం నమో భగవతే రుద్రాయ ఓం అగ్నిత్రయాయ జ్వల జ్వల మాం రక్ష రక్ష అఘోరాస్త్రాయ కరతల కరపృష్ఠాభ్యాం నమః

హృదయాది షడంగన్యాసము

(1) ఓం హౌం ఓం జూం సః భూర్భువస్స్వః। త్ర్యంబకం ఓం నమో భగవతే రుద్రాయ శూలపాణయే హృదయాయనమః

(2) ఓం హౌం ఓం జూం సః భూర్భువస్స్వః యజామహే ఓం నమోభగవతే రుద్రాయ అమృతమూర్తయే మాం జీవయ శిరసే స్వాహా।

(3) ఓం హౌం ఓం జూం సః భూర్భువస్స్వః సుగంధిం పుష్టి వర్ధనం ఓం నమోభగవతే రుద్రాయ చంద్రశిరసే జటినే స్వాహా శిఖాయై వషట్

(4) ఓం హౌం ఓం జూం సః భూర్భువస్స్వః ఉర్వారుకమివబంధ నాన్ ఓం నమోభగవతే రుద్రాయ త్రిపురాంతకాయ హ్రాం హ్రీం కవచాయ హుం।

(5) ఓం హౌం ఓం జూం సః భూర్భువస్స్వః మృత్యోర్ముక్షీయ ఓం నమోభగవతే రుద్రాయ త్రిలోచనాయ ఋగ్యజుస్సామ మంత్రాయ నేత్రత్రయాయవౌషట్।

(6) ఓం హౌం ఓం జూం సః భూర్భువః స్వః మామృతాత్, ఓం నమోభగవతే రుద్రాయ అగ్నిత్రయాయ జ్వల జ్వల మాం రక్ష రక్ష అఘోరాస్త్రాయ అస్త్రాయఫట్।

దిగ్బంధనము

శ్లో॥ అపసర్పంతుతే భూతాయే భూతా భువి సంస్థితాః।
యేభూతా విఘ్నకర్తారః తే నశ్యంతు శివాజ్ఞయా॥

సాధకుడు జపము చేయుటకు తాను కూర్చున్న స్థలమునందు కుడిచేతి తర్జనీ(వ్రే)లు, మధ్య(వ్రే)ళ్ళతో ఎడమ అరచేతి తలమునందు చప్పట్లు కొట్టవలెను. ఈ విధముగా ఆ స్థలములో పైన మూడుచప్పట్లు క్రిందుగా మూడుచప్పట్లు కొట్టవలెను. ఎడమకాలి మడమతో భూమిమీద మూడుమార్లు కొట్టవలెను. తరువాత 'ఓం భూర్భువస్సువరోం' అను మంత్రము చెప్పుచూ దిక్కులయందు చిటికలు వేయుచూ దశ దిగ్బంధన మొనరించవలెను. తరువాత మూలమంత్రముతో ప్రాణాయామము చేయవలెను.

మూల మంత్రము

"ఓం హౌం ఓం జూం సః భూర్భువస్స్వః త్ర్యయంబకం యజా మహే సుగంధిం పుష్టి వర్ధనం। ఉర్వారుకమివ బంధనాన్ మృత్యోర్ముక్షీయమా౽మృతాత్ భూర్భువః స్వరోం జూం సః హౌం ఓం॥

మంత్రవర్ణ న్యాసము

ఈక్రిందిచెప్పిన మంత్రముల నుచ్చరించుచూ మంత్రముల ప్రక్కన చెప్పిన శరీరస్థానములను (అవయవములను) సాధకుడు తనకుడిచేతి వ్రేళ్ళతో స్పృశించవలయును. (1) ఓం హౌం ఓం జూం సః భూర్భువః! స్వఃత్ర్యం నమః పూర్వముఖే(2) ఓం హౌం ఓం జూం సః భూర్భువః స్వః బం నమః పశ్చిమముఖే। (3) ఓం హౌం ఓం జూం సః భూర్భువః స్వః కం నమః దక్షిణముఖే।(4) ఓం హౌం ఓం జూం సః భూర్భువః స్వః యం నమః ఉత్తరముఖే।(5) ఓం హౌం ఓం జూం సః భూర్భువః స్వః జాం నమః ఉరసి।(6) ఓం హౌం ఓం జూం సః భూర్భువః స్వః మం నమః కంఠే।(7) ఓం హౌం ఓం జజూం సః భూర్భువః స్వః హేం నమః ముఖే।(8) ఓం హౌం ఓం జూం సః భూర్భువః స్వః సుం నమః నాభౌ।(9) ఓం హౌం ఓం జూం సః భూర్భువః స్వః గం నమః హృది।(10) ఓం హౌం ఓం జూం సః భూర్భువః స్వః ధిం నమః పృష్ఠే।(11) ఓం హౌం ఓం జూం సః భూర్భువః స్వః పుం నమః కుక్షౌ।(12) ఓం హౌం ఓం జూం సః భూర్భువః స్వఃష్టిం నమః లింగే।(13) ఓం హౌం.ఓం జూం సః భూర్భువః స్వః వం నమః గుదే।(14) ఓం హౌం ఓం జూం సః భూర్భువః స్వః ర్ధంనమః దక్షిణోరుమూలే।(15) ఓం హౌ ఓం జూం సః భూర్భువః స్వః నం నమః వామోరుమూలే।(16) ఓం హౌం ఓం జూం సః భూర్భువః స్వః ఉం నమః దక్షిణోరుమధ్యే।(17) ఓం హౌం ఓం జూం సః ర్వాం వామోరుమధ్యే।(-18) ఓం హౌం జూం సః భూర్భువః స్వః రుం నమః దక్షిణజానుని।(19) ఓం హౌం ఓం జూం సః భూర్భువః స్వః కం నమః వామజానుని।(20) ఓం హౌం ఓం జూం సః భూర్భువః స్వః మిం నమః దక్షిణజానువృత్తే(21) ఓం హౌం ఓం జూం సః భూర్భువః స్వః వం నమః వామజానువృత్తే।(22) ఓం హౌం ఓం జూం సః భూర్భు స్వః బం నమః దక్షిణస్తనే।(23) ఓం హౌం ఓం జూం సః భూర్భువః స్వః ధం నమః వామస్తనే।(24) ఓం హౌం ఓం జూం సః భూర్భువః స్వః నాం నమః దక్షిణపార్శ్వే(25) ఓం హౌం ఓం జూం సః భూర్భువః స్వః మృం నమః వామపార్శ్వే।(26) ఓం హౌం ఓం జూం సః భూర్భువః స్వఃంల్యోం నమః దక్షిణపాదే॥(27) ఓం హౌం ఓం జూం సః భూర్భువః స్వః ర్ముం నమః వామపాదే।(28) ఓం హౌం ఓం జూం సః భూర్భువః స్వః క్షీం నమః దక్షిణకరే।(29) ఓం హౌం ఓం జూం సః భూర్భువః స్వః యం నమః వామకరే।(30) ఓం హౌం ఓం జూం సః భూర్భువః స్వః మాం నమః దక్షనాసాయామ్।(31) ఓం హౌం ఓం జూం సః భూర్భువః స్వః మృం నమః వామనాసాయామ్।(32) ఓం హౌం ఓం జూం సః భూర్భువః స్వః తాం నమః మూర్ధ్ని। ఇతి మంత్రవర్ణ న్యాసః

న్యాసము చేయువిధము : ఓం హౌం ఓం జూంసః భూర్భువః స్వఃత్ర్యం నమఃపూర్వముఖే"అను మంత్రము నుచ్చరించుచూ, ముఖము యొక్క తూర్పు భాగము అనగా ముక్కు, కండ్లువున్నవైపుకు సాధకుడుతన కుడిచేతి వేళ్ళతో స్పృశించవలయును. 'పశ్చిమ ముఖే' అనగా శిరస్సు వెనుకవైపు భాగము, జుట్టు ముడివుండే ప్రదేశము 'దక్షిణముఖే' అనగా కుడి చెవి వైపుభాగము.'ఉత్తరముఖే' అనగాఎడమచెవివైపు భాగముతక్కిన స్థానములయందుకూడా యిట్లే న్యాసము చేయ వలయును.

ధ్యానము

శ్లో॥ హస్తాం భోజయుగస్థకుంభయుగళాదుద్ధృత్యతోయంశిరః,సిం చంతం కరయోర్యుగేనదధతంస్వాం కేన కుంభౌ కరౌ అక్షస్రఙ్మృగహస్తమంబుజగతం మూర్ధస్థచంద్ర స్రవత్పీయూషాన్న తనుం భజేన గిరిజం మృత్యుంజయం త్ర్యంబకం॥

పీఠ పూజా క్రమము

పూజా యంత్రమును స్థాపించిన పీఠమునకుముందు రచించిన సర్వతో భద్ర మండలమునందు "ఓం మండూకాది పరతత్వాంతపీఠదేవతాభ్యో నమః అను మంత్రము నుచ్చరించుచూపుష్పాంజలినిసమర్పించి పీఠదేవతలను పూజించ వలయును. తరువాతక్రమముగా పీఠశక్తులను పూజించ వలయును.

పీఠశక్తి పూజ (తూర్పుదిక్కు - మొదలుగా)

(1) ఓంవామాయై నమః।(2) ఓం జ్యేష్ఠాయై నమః। (3) ఓం రౌద్ర్యై నమః। (4)ఓం కాళ్యైనమః (5) ఓం

Scanned with OKEN Scanner

కలవికరిణ్యైనమః । (6)ఓంబలవికరిణ్యై నమః (7) ఓం బల ప్రమధిన్యైనమః । (8) ఓం సర్వభూత దమన్యైనమః । (9)ఓం మనోన్మన్యైనమః అనుమంత్రములను చెప్పుచూ పీఠశక్తులను కుంకుమ, అక్షతలు, పుష్పములచే పూజించ వలయును. తరువాతసువర్ణముతోగాని తామ్రముతోగాని నిర్మించిన యంత్రమును ఒక వెడల్పైన రాగి పాత్రయందుంచి యంత్రమునకు కొంచెము ఆవు నెయ్యిని రాసిపాలతోట కడిగి, తరువాత మంచినీటితో స్నానము చేయించి, స్వచ్ఛమైన తెల్లటి వస్త్రముతో తుడిచి, "ఓం నమో భగవతేసకలగుణాత్మక శక్తియుతాయ అనంతాయ యోగపీఠాత్మనే నమః అను మంత్రమును చెప్పుచూ యంత్రస్థాపనపీఠమునందు పుష్పములనుపరచి పీఠమధ్యమమున, యంత్రమును స్థాపించి ప్రాణప్రతిష్ఠ యొనర్చి శ్రీ మహామృత్యుంజయ దేవుని పునః ధ్యానించి అర్ఘ్యపాద్యాచమానా ద్యుపచారముల సమర్పించ వల యును.తదుపరి పుష్పాంజలిని ఘటించి "ఓం సంవిన్మయ పరోదేవ, పరామృతరసప్రియ, అనుజ్ఞాం శివ మేదేహి పరివారార్చ నాయతే ।" అనుచు దేవాజ్ఞను తీసుకొని, శ్రీ మహామృత్యుంజయ దేవునికి పుష్పాంజలిని సమర్పించ వలయును. తరువాత ఆవరణపూజను మొదలు పెట్టవలయును.

ఎట్లనగా : పంచ కోణములో ఈశాన్యకోణమునందు "ఓం ఈశాన స్సర్వ విద్యానాం ఈశ్వరః సర్వభూతానాం బ్రహ్మాధిపతిః బ్రహ్మణో ఽధిపతిర్బ్రహ్మా శివోమే అస్తు సదాశివోమ్"ఓం ఈశానాయనమః ఈశాన శ్రీ పాదుకాం పూజయామి తర్పయామినమః। అని చెప్పుచూ పుష్పములను సమర్పించవలయును. ఈ విధముగా నేతక్క సమంత్రములను (ఈ క్రింద నుదహరించిన వాటిని) చెప్పుచూ నమః అన్న తరువాత పుష్పములను సమర్పించు చుండవలయును. తూర్పు కోణమునందు 'ఓం తత్పురుషాయ విద్మహే మహా దేవాయ ధీమహి। తన్నోరుద్రః ప్రచోదయాత్ ఓం తత్పురుషాయనమః । తత్పురుష శ్రీ । పాదుకాం పూజయామి తర్పయామినమః । దక్షిణకోణమునందు 'ఓం అఘోరేభ్యో ఽ థఘోరేభ్యో ఘోరఘోరతరేభ్యః । సర్వేభ్యః సర్వ సర్వేభ్యో నమస్తే అస్తు రుద్ర రూపేభ్యః ఓం అఘోరాయనమః। అఘోర శ్రీ పాదుకాం పూజ యామితర్పయామినమః । పశ్చిమ -కోణమునందు "ఓంవామదేవాయ నమో జ్యేష్ఠాయనమః శ్రేష్ఠాయనమో రుద్రాయనమః కాలాయ నమః కలవికరణాయ -నమో బలవికరణాయనమో బలాయనమో బలప్రమథ నాయ నమః సర్వభూతదమనాయనమో మనోన్మనాయనమః "ఓం వామదేవాయనమః వామదేవ శ్రీ పాదుకాం పూజయామి తర్పయామినమః ఉత్తరకోణమునందు :- "ఓం సద్యోజాతం ప్రపద్యామి సద్యోజాతాయవై నమో నమఃభవేభ వేనాతిభవే భవస్వ మాం భవోద్భవాయనమః" ఓం సద్యో జాతాయనమః" సద్యోజాత శ్రీపాదుకాంపూజయామి తర్పయామి నమః మరల పుష్పాంజలిని ఘటించిమూలమంత్రము నుచ్చరిం చుచూ "అభీష్ట సిద్ధింమే దేహి శరణాగత వత్సలభక్త్యా సమర్ప యేత్తుభ్యం ప్రథమావరణార్చనమ్ ।" అను శ్లోకమును చదివి పుష్పాంజలిని సమర్పించి విశేషార్ఘ్య పాత్రనుంచి ఒక ఉద్ధరిణెడు తీర్థమునుతీసుకొని "పూజితాస్తర్పితా స్సంతు" అని చెప్పుచూ వేరొక పాత్రయందు తీర్థము నుంచవలయును తరువాత.

ద్వితీయావరణపూజ : పంచకోణాగ్రములయందు ఈశాన్యాది క్రమముగా ఓం నివృత్త్యైనమః నివృత్తి శ్రీ పాదుకాం పూజయామి తర్పయామినమః ।ఓం ప్రతిష్ఠాయై నమఃప్రతిష్ఠా శ్రీ పా...। విద్యాయై నమః విద్యా శ్రీ పా.....। ఓం శాంత్యైనమః । శాంతి శ్రీ పా....। ఓం శాంత్యతీతాయై నమః శాంత్యతీతా శ్రీ పా......। ఇట్లు పూజించి పుష్పాం జలిని సమర్పించి "పూజితాస్తర్పితాః సంతు" అనివిశేషార్ఘ్య పాత్రనుంచి ఒక బిందువు నుంచవలయును. ప్రతి ఆవరణపూజఅనంతరము యీప్రకరమే చేయవలయును.

తృతీయావరణపూజ తరువాత అష్టదళ పద్మమునందు, సాధకునకు పూజాయంత్రమునకు మధ్యనున్న అంతరాళమును, తూర్పుదిక్కు అనుకొని తదనుసారము ఇతరదిశల ఏర్పరచుకొని తూర్పుక్రమముగా ఓం సూర్య మూర్తయేనమః। సూర్యమూర్తి శ్రీ పాదుకాం పూజయామి తర్పయామినమః ।ఓం ఇందు మూర్తయేనమః । ఇందుమూర్తి శ్రీ పా ,.... । ఓం క్షితిమూర్తయే నమః ఓం క్షితిమూర్తి శ్రీ పా ..... । ఓం తోయమూర్తయే నమః తోయమూర్తి శ్రీ పా ..... । ఓం అగ్నిమూర్తయే నమః । అగ్నిమూర్తి శ్రీ పా ....ఓం పవనమూర్తయేనమః । పవనమూర్తి శ్రీ పా .... । ఓం ఆకాశమూర్తయే నమః ఆకాశమూర్తి శ్రీ పా ....। ఓం యజ్ఞమూర్తయే నమః ఓం యజ్ఞమూర్తి శ్రీ పా .... ।

చతుర్థావరణ పూజా :- తరువాతనున్న అష్టదళ కమలములో:- (తూర్పుదిక్కు నుండి క్రమముగా) ఓం రమాయై నమః । రమా శ్రీ పాదుకాం పూజయామితర్పయామి నమః ఓం రాకాయై నమః రాకా శ్రీ పా..... ।ఓం ప్రభాయై నమః ప్రభా శ్రీ పా .... ।ఓం జ్యోత్స్నాయై నమః । జ్యోత్స్నా శ్రీ పా .... । ఓం పూర్ణాయై నమః । పూర్ణా శ్రీ పా ....। ఓం పూషాయై నమః । పూషా శ్రీ పా .... । ఓం పూరిణ్యై నమః । పూరిణి శ్రీ పా .... । ఓం సుధాయై నమః । సుధా శ్రీ పా ..... ।

పంచవరణ పూజ : (తదుపరి అష్టదళకమలములో తూర్పు దిక్కునుండి క్రమముగా) ఓం విశ్వాయై నమః । విశ్వా శ్రీ పాదుకాం పూజయామి తర్పయామి నమః।ఓం సంధ్యాయై నమః । సంధ్యా శ్రీ పా .... । ఓం సితాయై నమః । సితా శ్రీ పా .... । ఓం ప్రహ్వాయై నమః । ప్రహ్వ శ్రీ పా .....। ఓం హారాయై నమః హారా శ్రీ పా .... ।ఓం సంధ్యాయై నమః । సంధ్యా శ్రీ పా ......। ఓం శివాయై నమః శివా శ్రీ పా .... । ఓం నిశాయై నమః । నిశా శ్రీ పా .... ।

షష్ఠావరణపూజ:-(తదుపరి అష్టదళకమలములో తూర్పు దిక్కునుండి క్రమముగా) ఓం ఆర్యాయై నమః । ఆర్యా శ్రీ పాదుకా పూజయామి తర్పయామినమః। ఓం ప్రజ్ఞాయై నమః ఓ ప్రజ్ఞాశ్రీపా .... పూజయామి తర్పయామి నమః, ఓం ప్రభాయై నమః ప్రభా శ్రీ పా. । ఓం మేధాయై నమః। మేధా శ్రీ పా.. । ఓం శాంత్యైనమః। శాంతి శ్రీ పా .....। ఓం కాంత్యైనమః కాంతి శ్రీ పా. ।ఓం ధృత్యైనమః। ధృతి శ్రీ పా. ।ఓం మత్యైనమః । మతి శ్రీ పా. ।

సప్తమావరణ పూజ:- (తదుపరి అష్టదళకమలములో తూర్పు దిక్కునుండి క్రమముగా) ఓం ధరాయై నమః। ధరా శ్రీ పా ..... । ఓం ఉమాయై నమః। ఉమా శ్రీ పా ..... । ఓం పావన్యై నమః పావనీ శ్రీ పా. । ఓం పద్మాయై నమః। పద్మా శ్రీ పా..... । ఓం శాంతాయై నమః। శాంతా శ్రీ పా । ఓం అమోఘాయై నమః అమోఘా శ్రీ పా. । ఓం జయాయై నమః। జయా శ్రీ పా। ఓం అమలాయై నమః ఓం అమలా శ్రీపా ।

అష్టమావరణ పూజ : తదుపరి అష్టదళకమలములో తూర్పుదిక్కు నుండి క్రమముగా) ఓం అనంతాయై నమః ఓం అనంత శ్రీ పాదుకాం పూజయామి తర్పయామి నమః ఓం సూక్ష్మసంజ్ఞాయై నమః । సూక్ష్మ సంజ్ఞ శ్రీ పా ..... । ఓం శివోత్తమాయనమః। శివోత్తమ శ్రీ పా ....,। ఓం ఏకనేత్రాయనమః । ఏక నేత్ర శ్రీ పా ...., ఓం ఏకరుద్రాయనమః । ఏకరుద్ర శ్రీ పా

Scanned with OKEN Scanner

....., I ఓం త్రిమూర్తయేనమః । త్రిమూర్తి శ్రీ పా .....I ఓం శ్రీకంఠాయ నమః। శ్రీ కంఠ శ్రీ పా.....I శ్రీ శిఖండినే నమః। శిఖండి శ్రీ పా I

నవమావరణ పూజ : (తదుపరి అష్టదళకమలములలో ఉత్తరదిక్కు నుండి క్రమముగా) ఉమాయై నమః ఉమా శ్రీ పాదుకాం పూజయామి తర్పయామినమః I ఓం చండేశ్వరాయ నమః । చండేశ్వర శ్రీ పా .....I ఓం నందినేనమః । నంది శ్రీ పా .....I ఓం మహాకాలాయనమః । మహాకాల శ్రీ పా .....I ఓం గణేశాయనమః। గణేశ శ్రీ పా.....। ఓం వృషభాయనమః। వృషభ శ్రీ పా .....I ఓం భృంగిరిటయేనమః । భృంగిరిట శ్రీ పా .... I ఓం స్కందాయనమః. స్కంద శ్రీ పా I

దశమావరణ పూజ : (తదుపరి అష్టదళకమలములో తూర్పుదిక్కునుండి క్రమముగా) ఓం బ్రాహ్మ్యైనమః । బ్రాహ్మీ శ్రీపాదుకాం పూజయామి తర్పయామి నమః I ఓం మాహేశ్వర్యైనమః। మాహేశ్వరి శ్రీ పా. I ఓం కౌమార్యైనమః । కౌమారీ శ్రీ పా ....I ఓం వైష్ణవ్యైనమః । వైష్ణవీ శ్రీ పా.....I ఓం వారాహ్యైనమః। వారాహి శ్రీ పా. I ఓం ఇంద్రాణ్యై నమః। ఇంద్రాణీ శ్రీపా I ఓం చాముండాయై నమః। చాముండా శ్రీ పా I ఓం మహాలక్ష్మై నమః। మహాలక్ష్మ్యై శ్రీ పా I

ఏకాదశావరణ పూజా :- (భూపురమునందు తూర్పుదిక్కు నుండి క్రమముగా) ఓం లం ఇంద్రాయనమః ఇంద్ర శ్రీ పాదుకాం పూజయామి తర్పయామి నమః I ఓం రం అగ్నయేనమః I అగ్ని శ్రీ పా I ఓం మం యమాయనమః। యమ శ్రీపాదుకాం పూజయమామి తర్పయా మినమః I ఓం పం నిఋతయే నమః నిఋతి శ్రీ పా I ఓం వం వరుణాయ నమః। వరుణ శ్రీ పా .....I ఓం యం వాయవేనమః వాయు శ్రీ పా . I ఓం కుం కుబేరాయనమః I కుబేర శ్రీ పా . I ఓం హం ఈశానాయనమః I ఈశాన శ్రీ పాదుకాం పూజాయామి తర్పయామి నమః I తూర్పు ఈశాన్య కోణ మధ్య ప్రదేశమున ఓం అం బ్రహ్మణేనమః I బ్రహ్మ శ్రీ పా . I పశ్చిమ నైఋతి కోణ మధ్య ప్రదేశమందు ఓం హ్రీం అనంతాయనమః । అనంత శ్రీ పా . I

ద్వాదశావరణ పూజ :- (భూపురముపైన, చుట్టూ తూర్పుదిక్కునుండి క్రమముగా) ఓం వం వజ్రాయనమః। వజ్ర శ్రీ పాదుకాం పూజయామి తర్పయామినమః I ఓం శం శక్తయే నమః I శక్తి శ్రీ పా. I ఓం దం దండా యనమః। దండ శ్రీ పా .... I ఓం ఖం ఖడ్గాయనమః। ఖడ్గ శ్రీ పా ....I ఓం పాం పాశాయనమః । పాశ శ్రీ పా. I ఓం అం అంకుశాయ నమః। అంకుశ శ్రీ పా. । I ఓం గం గదాయై నమః। గదా శ్రీ పా. I ఓం త్రిం త్రిశూలాయనమః । త్రిశూల శ్రీ పా. I ఓం పం పద్మాయ నమః। పద్మ శ్రీ పా ...., I ఓం చం చక్రాయనమః। చక్ర శ్రీ పా......., మరల పుష్పాంజలిని ఘటించి, మూలమంత్రము నుచ్చరించి, అభీష్ట సిద్ధిం మే దేహి శరణాగతవత్సల। భక్త్యాసమర్పయే తుభ్యం ద్వాదశావరణార్చనం" పూజితాస్తర్పితా స్సంతు" అనిచెప్పి ధూపాదినమస్కారాంతం ధూప దీప నైవేద్య సమర్పణ నమస్కారములను గావించి ఇటుల ప్రార్థించవలెను.

"ఓం మృత్యుంజయ మహారుద్ర త్రాహిమాం శరణాగతం। జన్మమృత్యు జరారోగైః పీడితం కర్మబంధనైః I తావకః త్వద్గత ప్రాణః త్వచ్చిత్తో ఽహం సదామృడ। ఇతి విజ్ఞాప్యదేవేశం జపే మృత్యుంజయంపరమ్" తరువాత మూలమంత్రమును నిర్ణీతసంఖ్య ప్రకారము జపించవలయును.

మంత్ర సిద్ధి క్రమము

శ్లో I జపేన్మంత్ర మిమం లక్షం ఏవం ధ్యాయన్ జితేంద్రియః I ఈ మహా మృత్యుంజయ మంత్రమును ఒక లక్ష జపము చేసినయెడల సిద్ధించును. నిర్ణీత సంఖ్యాజపానంతరము జప దశాంశము దశద్రవ్యములతో హోమము చేయవలయును. దశ ద్రవ్యముల నిర్ణయము : మారేడుపండ్లు, నువ్వులు, పాయసము, ఆవాలు, పాలు, పెరుగు గరికగడ్డి మర్రిసమిధలు మోదుగ సమిధలు, చంద్రసమిధలు తేనెతో తడిపిన సమిధలు)

హోమానంతరము "ఓం మృత్యుంజయంతర్పయామి" అని చెప్పుచూ పాలు కలిపిన నీటితో తర్పణము చేయవలయును. తర్పణసంఖ్య హోమ దశాంశము: తర్పణ దశాంశము మార్జనము చేయవలయును. "ఆత్మానమభిషించామి" అని చెప్పుచూ సాధకుడు పాలుకలిపిన నీటిని తన శిరస్సుపై జల్లుకొనవలెయును. తరువాత మూల ఎనిమిదిమంది బ్రాహ్మణులకు సంతర్పణ చేయవలయును. హోమ తర్పణాదులు చేయుటకుసాధకుడు అశక్తుడయిన యెడల హోమతర్పణాదులకు బదులుగా తత్తద్ద్వి గుణంబుగా మూల మంత్ర జపం బొనరించ వలయును. ఈ విధానముగా చేసిన యెడల ఈమహామృత్యుంజయ మంత్రము సిద్ధించును । మంత్ర సిద్ధి కలిగిన తరువాత సాధకుడు తనకు యితరులకు యిష్టములగు వశ్యాకర్షణ శాంత్యాది ప్రయోగముల నాచరించ వచ్చును.

మంత్ర ప్రయోజన క్రమము

శ్లో I జన్మభే దశమే తస్మాత్సునశ్చైకోనవింశకే । జుహుయాద్యస్తు
ధావల్ల్యాః సమిధశ్చ తురంగులాః । సరోగాన్ సకలాన్ శత్రూన్
జిత్వాఖండ శ్రియాయుతః ప్రమోద పుత్రపౌత్రాద్యై శతవర్షాణి సాధకః॥

తా : సాధకుడు తన జన్మనక్షత్రము నాడును, జన్మ నక్షత్రమునకు పదియవ నక్షత్రమందును, జన్మ నక్షత్రమునకు పందొమ్మిదవ నక్షత్రమురోజునను, తిప్పతీగయొక్క తునకలు నాలుగు అంగుళములు పొడవు గల్గినవి సమిధలుగాచేసి హోమము చేసినయెడల సర్వరోగములు హరించును. శత్రువులను జయించును. ఐశ్వర్యాభివృద్ధి పుత్ర పౌత్రాభివృద్ధి కలిగినవాడై నూరు సంవత్సరములు జీవించును.

శ్లో I సమిద్భిశ్రీ ఫలోత్థాభిర్హోమ సంపత్తిసిద్ధయే । పలాశతరుజాభిస్తు బ్రహ్మవర్చ ససిద్ధయే । వటోత్థాభిర్ధన ప్రాప్తిర్హాదిరీభిస్తు కాంతయే తిలైర ధర్మనాశాయ సర్షపైః శత్రునష్టయే । పాయసేన కృతో హోమః కాంతిశ్రీ కీర్తిదాయకః I

తా : మారేడు పండ్లతునకలతో హోమము చేసినయెడల సంపదలు అభివృద్ధి చెందును. మోదుగసమిధలతో హోమము చేసిన యెడల బ్రహ్మత్వము సిద్ధించును. మర్రిసమిధలతో హోమము చేసినయెడల ధనలాభము గలుగును. చంద్రచెట్టు సమిధలతో హోమముచేసినయెడల చర్మవ్యాధులన్నియు పోయి, శరీరమునకు దివ్య కాంతికలుగును. నువ్వులతో హోమము చేసిన యెడల అధర్మము నశించి పోవును. ఆవాలతో హోమము చేసిన యెడల శత్రువులు నశింతురు. పాయసముతో హోమము చేసిన యెడల సత్కీర్తి ఐశ్వర్యము ప్రాప్తించును. ఈ సిద్ధులన్నింటికి హోమసంఖ్య పదివేలు చెప్పబడినది. గరికగడ్డితో మూలఎనిమిదిసార్లు హోమము చేసిన యెడల రోగములు నశించును. సాధకుడు జన్మనక్షత్రమురోజున తేనె కలిపిన పాయసముతో హోమముచేసిన యెడల సంతానాభివృద్ధి కలుగును.

ఉత్తరేణు సమిధలతో హోమము చేసిన యెడల సర్వజ్వరములు నశించిపోవును. ప్రతినిత్యము గరికగడ్డితో హోమము చేయుచున్న యెడల అపమృత్యువులు తొలగిపోవును.

Scanned with OKEN Scanner

తిప్పతీగ సమిధలతోను పొగడచెట్ల సమిధలతోను. సాధకుడు ప్రతినిత్యమూ హోమముచేయుచున్న యెడల సకలరోగములు హరించి జరామరణములు లేనివాడై దేవతా తుల్యుడగును, మృత్యువునుజయించును.

శ్లో ॥ కింబ హూకేస్త సర్వేష్టం ప్రయచ్ఛతి శివోన్మణాం ।
దుగ్ధాక్తైర్మృతాంజైర్మాన హోమో ఒ శీలాప్తయే ॥

శ్రీ సదాశివ స్వరూపుడును అపారకరుణామూర్తియునగు శ్రీ మహామృత్యుంజయదేవుడు, తనభక్తుల యొక్క సర్వాభీష్టములను నెరవేర్చును. సాధకుడు తనయొక్క సర్వమనోరథములు సిద్ధించుట కొరకు పాలతో తడిపిన తిప్పతీగ సమిధలను ఒక మాసము రోజులు ప్రతినిత్యము హోమము చేయవలయును. ఓం నమశ్శివాయ.

ఓం నమః పార్వతీపతయే పరబ్రహ్మ స్వరూపాయ,
మహామృత్యుంజయాయ నమోనమః ।
ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః ॥

శ్రీ స్వర్ణాకర్షణ భైరవమహా యంత్ర మహిమ

మూలమంత్రము

"ఐం హ్రీం శ్రీం ఐం శ్రీం ఆపదుద్ధారణాయ హ్రాం హ్రీం హ్రూం అజామలబద్ధాయ లోకేశ్వరాయ స్వర్ణాకర్షణ భైరవాయ మమ దారిద్ర్యవిద్వేషణాయ మహాభైరవాయ నమః శ్రీం హ్రీం ఐం ॥"

ధ్యానము

శ్లో ॥ పీతవర్ణం చతుర్బాహుం త్రినేత్రం పీతవాససమ్ ।
అక్షయస్వర్ణ మాణిక్యం తటిత్పూరితపాత్రకమ్ ॥
అభీప్సితం మహాశూలం తోమరం చామరద్వయమ్ ।
సర్వాభరణ సంపన్నం ముక్తాహారోపశోభితం ॥
మదోన్మత్తం సుఖాసీనం భక్తానాంచ వరప్రదమ్ ।
సంతతం చింతయేద్వక్ష్యం భైరవం సర్వసిద్ధిదం ॥
పారిజాతద్రుమ కాంతారస్థితే మణిమండపే ।
సింహాసనగతం ధ్యాయేత్ భైరవం స్వర్ణదాయకం ॥
గాంగేయపాత్రం డమరుం త్రిశూలం వరంకరైః సందధతం
త్రినేత్రం ।
దేవ్యాయుతం తప్తసువర్ణ వర్ణం స్వర్ణాకృతిం భైరవ
మాశ్రయామి ॥

ఈ స్వర్ణాకర్షణ భైరవమహాయంత్రమును ఒక బంగారు రేకుపైనగాని, ఒక వెండి రేకుపైనగాని, ఒక రాగిరేకుపైన గాని చక్కగా చెక్కించి, లేదా ఈ యంత్ర కాగితమునే చక్కగా పటము కట్టించిగాని పూజాస్థానమునందుపీఠముపై నలంకరించ దేవిపత్రం, పుష్పం, ఫలం తోయం అను న్యాయానుసారము యథాశక్తిగా నైవేద్యము సమర్పించి, భక్తిశ్రద్ధలతో ప్రతినిత్యము నమస్కరించుచున్న యెడల వృత్తి వ్యాపారముల యందు అభివృద్ధి ప్రజాకర్షణ తద్వారా ధనలాభము కలుగుచుండును.

శ్రీ స్వర్ణాకర్షణ భైరవ మహాయంత్రమునకు ఉదయం సాయంకాలముల యందు పంచపూజలు గావించుచూ 'శ్లో ॥ మన్దారద్రుమ మూలభాజిసుమహామాణిక్య సింహాసనే సంవిష్టో దరభిన్న పంకజరుచా దేవ్యాకృతాలింగనః । భక్తేభ్యః కరరత్నపాత్ర భరితం స్వర్ణం దదానో ఒ నిశం, స్వర్ణాకర్షణ భైరవో విజయతే స్వర్ణాభ వర్ణైకభూః" అని భక్తితో ధ్యానించుచున్న యెడల శ్రీ స్వర్ణాకర్షణ భైరవ మహాదేవుడు స్వప్నమునందు సాక్షాత్కరించి సాధకునకు రసవాద రహస్యముల నుపదేశించును. మరియూ సాధకుని గృహమునందు స్వర్ణరాశులు దినదినమూ అభివృద్ధి జెందుచుండును.

ఈ స్వర్ణాకర్షణ భైరవ మహాయంత్రమునకు జీవన్యాస ప్రాణన్యాస కళాన్యాసాదులొనర్చి "ఐం హ్రీం శ్రీం ఐం శ్రీం ఆపదుద్ధారణాయ హ్రాం హ్రీం హ్రూం అజామలబద్ధాయ లోకేశ్వరాయ స్వర్ణాకర్షణ భైరవాయ మమ దారిద్ర్య విద్వేషణాయ మహాభైరవాయ నమః శ్రీం హ్రీం ఐం" అను మూలమంత్రమును తంత్రోక్తానుసారము నిర్ణీత సంఖ్య చొప్పున అను దినమూ జపము గావించుచున్న యెడల ఆయురారోగ్య ఐశ్వర్యాభివృద్ధి పుత్రపౌత్రాద్యభి వృద్ధ్యాది సంసార సౌఖ్యములు రాజపురుషుల మంత్రిపుంగవుల, ప్రభుత్వోద్యోగుల, న్యాయమూర్తుల వశ్యకర్షణము, తద్వారా సివిల్, క్రిమినల్ మున్నగుకోర్టులలో వ్యవహార విజయము శత్రువులందరూ తమకు తామై లొంగిపోవుట, భూత, భేతాళ, రాక్షస, బ్రహ్మరాక్షసాది గ్రహగ్రస్త పీడిత ప్రజలను బాగుచేయగల శక్తి సర్వదేశ దిగంత రాళముల యందు వ్యాపించు కీర్తిప్రతిష్ఠలు, సమస్తభోగభాగ్యములు లభించి సుఖించుట మొదలయిన మహా సౌఖ్యములు అతిశీఘ్రముగా లభించును. ఈ స్వర్ణాకర్షణ భైరవ మహాయంత్ర పూజావలన యెట్టి అసాధ్య కార్యములయినను ఒకక్షణకాలములోనే సఫలము అగును. ఈ స్వర్ణాకర్షణ భైరవ మహాయంత్ర మహిమ వర్ణనాతీతము. ఈ స్వర్ణాకర్షణ భైరవ యంత్ర శక్తి నిరుపమానము ఈ స్వర్ణాకర్షణ భైరవ మహాయంత్ర పూజా విధానము రహస్యాతి రహస్యంబైనది.

ఈ స్వర్ణాకర్షణ భైరవ మహాయంత్రమునకు ప్రతినిత్యమూషోడశోపచార పూజలు గావించుచూ, మూలమంత్ర జపానంతరము, శ్రీ స్వర్ణాకర్షణ భైరవ అష్టోత్తర శతనామ స్తోత్రము పారాయణము చేయువారికి, సర్వరోగములు హరించి, అపమృత్యువులు తొలగిపోవును. దారిద్ర్యము పరిహరింపబడును. బంగారు నాణెములతో నిండిన నిధులు భూమియందు కనబడును. ధాతువాద సిద్ధి, రసాయనసిద్ధి, పాదుకాసిద్ధులు కలుగును. భేతాళుడు వాహనమై కోరిన ప్రదేశములకు క్షణకాలములో తీసుకువెళ్ళి దించును. భూమ్యాకాశములయందు నిగూఢముగానున్న సర్వ వస్తువులను కంటికి కనబడునట్లు జేయు సిద్ధాంజనము లభించును. సర్వపాపములు నశించి ధర్మార్థకామ మోక్షాది మహాభాగ్యములు కలుగును.

శుభం ॥ సర్వేజనాస్సుఖినోభవన్తు ।

Scanned with OKEN Scanner

ఆవాహనాది పంచోపచారములు

"ఓం ఐం హ్రీం శ్రీం నమో ఽ స్తు భగవతే స్వర్ణా కర్షణ భైరవాయ। మహాభైరవ। ఏహి ఏహి సంవౌషట్।" అను మంత్రము చెప్పుచూ ఆవాహించవలెను.

"ఓం ఐం హ్రీం శ్రీం నమో ఽ స్తు భగవతే స్వర్ణాకర్షణ భైరవాయ। మహాభైరవ। తిష్ఠ తిష్ఠ ఠః ఠః" అను మంత్రమును చెప్పి స్థిరీకరణము చేయవలయును.

"ఓం ఐం హ్రీం శ్రీం నమో ఽ స్తు భగవతే స్వర్ణాకర్షణ భైరవాయ మహాభైరవ।సుసన్నిహితో వౌషట్।" అను మంత్రమును చెప్పి సన్నిధీకరణమును చేయవలయును.

"ఓం ఐం హ్రీం శ్రీం నమోఽ స్తు భగవతే స్వర్ణాకర్షణ భైరవాయ మహాభైరవ గంధాదీన్ గృహ్ణ గృహ్ణ నమః" అను మంత్రమును చెప్పుచూ గంధ పుష్పార్ఘ్యార్పణము మొదలుగా గల పూజావిధానము మొదలు పెట్టవలయును. పూజ, జపము నైవేద్యసమర్పణ, సహస్రనామ పాఠము మొదలయినవి అయిన తరువాత,

"ఓం ఐం హ్రీం శ్రీం నమో ఽస్తు భగవతే స్వర్ణాకర్షణ భైరవాయ। మహాభైరవ। స్వస్థానం గచ్ఛ గచ్ఛ జః జః జః" అను మంత్రముచే విసర్జనము చెప్పవలయును.

పంచపూజలు

ఓం నమోభగవతే స్వర్ణాకర్షణ భైరవాయ ఓం లం పృథివీతత్వాత్మకం గంధం సమర్పయామి నమః।

ఓం నమో భగవతే స్వర్ణాకర్షణ భైరవాయ ఓం హం ఆకాశతత్వాత్మకం పుష్పం సమర్పయామి నమః।

ఓం నమో భగవతే స్వర్ణాకర్షణ భైరవాయ ఓం యం వాయుతత్వాత్మకం ధూప మాఘ్రాపయామి నమః।

ఓం నమో భగవతే స్వర్ణాకర్షణ భైరవాయ ఓం రం వహ్నితత్వాత్మకం దీపం దర్శయామి నమః।

ఓం నమోభగవతే స్వర్ణాకర్షణభైరవాయ ఓం వం అమృతతత్వాత్మకం అమృత నైవేద్యం సమర్పయామి నమః।

ఓం నమోభగవతే స్వర్ణాకర్షణ భైరవాయ ఓం సం సర్వతత్వాత్మకం తాంబూలాది సర్వోపచార పూజాం సమర్పయామినమః। సుప్రీతస్సు ప్రసన్నో భవభవస్వాహా।

శ్రీ స్వర్ణాకర్షణ భైరవ మహామంత్ర జప సంకల్ప విధానము

ఆచమ్య ఓ మితి ప్రాణానాయమ్య, దేశకాలౌ సంకీర్త్య, శ్రీమానాముక గోత్రఃఅముక శర్మ నామదేయో ఽ హం మమాత్మనః సకుటుంబస్య ధర్మార్థ కామమోక్ష చతుర్విధ పురుషార్థ సిద్ధ్యర్థం మమ శరీరే వర్తమాన వర్తిష్యమాణ వాతపిత్త శ్లేష్మద్భవ నానావ్యాధిబాధా నివారణరూపక సంపూర్ణారోగ్య సిద్ధ్యర్థం శ్రీ స్వర్ణాకర్షణ భైరవ మహాదేవ దర్శన లాభార్థం, శ్రీ స్వర్ణాకర్షణ భైరవ దేవప్రసాదేనమమాత్మనః సకుటుంబస్య సర్వాపన్ని వారణార్థం, దీర్ఘాయుః సకలైశ్వర్య పుత్రపౌత్రాభి వృద్ధ్యర్థం మమ సకల శత్రుసంహారణార్థం, శ్రీ స్వర్ణాకర్షణభైరవ మహాదేవ పూజార్థ మత్యంతావశ్యక వస్తుసముదాయ సంప్రాప్త్యర్థం, ధర్మ సంగ్రహార్థంచ మమ ప్రత్యహం స్వర్ణరాశి ప్రాప్తయే శ్రీ స్వర్ణాకర్షణభైరవ మహామంత్ర జప సహిత శ్రీ స్వర్ణాకర్షణ భైరవ మహాయంత్రపూజాదిక మహంకరిష్యే।

శ్రీ గురు ప్రార్థన

శ్లో॥ అచతుర్వదనో బ్రహ్మ। ద్విబాహురపరో హరిః।
అఫాలలోచనశ్శంభుః తస్మై శ్రీ గురవేనమః॥

శ్రీ గణపతి ధ్యానము

శ్లో॥ పార్వతీపుత్రరత్నాయ। శంకరప్రియకారిణే।
నమస్తేవిఘ్న రాజాయ। కార్యసిద్ధిం ప్రయచ్ఛమే॥

"ఓంగం గణపతయేనమః" ఓం వం అమృతనైవేద్యం వినాయకాయ తుభ్యమహం సంప్రదదేనమమ। ఓం అప్రతిమ ప్రభావ, మహాగజానన, ప్రసీదప్రసీద, మమ సర్వవిఘ్నాన్నివారయ నివారయ, మమ సర్వసిద్ధిం ప్రయచ్ఛప్రయచ్ఛ స్వాహా।

శ్రీ దైవ ప్రార్థన

శ్లో॥ అజ్ఞానాద్దుర్మ నస్త్వాద్వా వైకల్యాత్సాధనస్యచ।
యదపూర్ణంభవేత్కృత్యం తదప్యభిముఖోభవ॥
ప్రాతః ప్రభృతి సాయాంతం సాయాది ప్రాతరంతతః।
యత్కరోమిమహాదేవ తదస్తు తవ పూజనమ్॥
జ్ఞానతో ఽ జ్ఞానతో వాప్యయన్మయాక్రియ తేశివ।
మమకృత్య మిదం సర్వం ఇతిదేవక్షమస్వమే॥
అపరాధసహస్రాణి క్రియంతేఽ హర్నిశంమయా।
దాసోయ మితి మాం మత్వాక్షమస్వపరమేశ్వర॥
అపరాధోభవత్యేన సేవకస్య పదే పదే।
కో ఽ పరః సహతాంలోకే కేవలంస్వామినంవినా॥
భూమౌస్ఖలిత పాదానాం భూమి రేవావలంబనమ్।
త్వయిజాతాపరాధానాంత్వమేవశరణం శివ॥

ఋష్యాది న్యాసము

ఓం అస్య శ్రీ స్వర్ణాకర్షణ భైరవమంత్రస్య। శ్రీ బ్రహ్మఋషి। పంక్తిచ్ఛందః। హరిహర బ్రహ్మాత్మక శ్రీ స్వర్ణాకర్షణ భైరవో దేవతా। ఐం బీజం। హ్రీం శక్తిః ఓం కీలకం స్వర్ణాకర్షణ భైరవ ప్రసాదసిద్ధ్యర్థం ప్రతి దినం స్వర్ణరాశి ప్రాప్తయే స్వర్ణాకర్షణ భైరవ మంత్ర జపే వినియోగః। ఓం బ్రహ్మర్షయేనమఃశిరసి। పంక్తిచ్ఛందసేనమః ముఖే। స్వర్ణాకర్షణ భైరవ దేవతాయై నమః హృది। ఐం బీజాయనమః గుహ్యే। హ్రీం శక్తయేనమః పాదయోః। ఓంకీల కాయనమఃనాభౌ। మమ స్వర్ణరాశి ప్రాప్తయే స్వర్ణాకర్షణ భైరవ మంత్ర జపేవినియోగాయనమః సర్వాంగే॥

కరన్యాసము

ఐం హ్రీం శ్రీం ఐం శ్రీం ఆపదుద్ధారణాయ
అంగుష్ఠాభ్యాం నమః।
హ్రాం హ్రీం హ్రూం అజామలబద్ధాయ తర్జనీభ్యాం నమః।
లోకేశ్వరాయమధ్యమాభ్యాం వషట్।
స్వర్ణాకర్షణ భైరవాయ అనామికాభ్యాం హుమ్।
మమదారిద్ర్య విద్వేషణాయ కనిష్ఠ కాభ్యాంవౌషట్।
మహాభైరవాయ నమః శ్రీం హ్రీం ఐం కరతల కరపృష్ఠాభ్యాం
ఫట్॥

హృదయాది షడంగ న్యాసము

ఐం హ్రీం శ్రీం ఐం శ్రీం ఆపదుద్ధారణాయ
హృదయాయనమః
హ్రాం హ్రీం హ్రూం అజామలబద్ధాయ శిరసేస్వాహా।
లోకేశ్వరాయ శిఖాయై వషట్।
స్వర్ణాకర్షణ భైరవాయ కవచాయహుమ్।
మమ దారిద్ర్య విద్వేషణాయ నేత్రత్రయాయ వౌషట్
మహాభైరవాయనమః శ్రీం హ్రీం ఐం అస్త్రాయఫట్।

Scanned with OKEN Scanner

దిగ్బంధనము

అంగుష్ఠమాత్ర స్థూలములైన రావిచెట్టు సమిధలను పది కీలములను ఒక జానెడుపొడవుగల వాటిని తెచ్చి "ఓంనమః సుదర్శనాయాస్త్రాయ ఫట్" అను మంత్రముచే నూట ఎనిమిదిసార్లు అభిమంత్రించి శ్లో ॥ ఓం యేచాత్రవిఘ్న కర్తారో భువిదివ్యంతరిక్షగాః । విఘ్న భూతాశ్చయే చాన్యే మమ మంత్రస్య సిద్ధిషు । మయైతత్కీలితం క్షేత్రం పరిత్యజ్య విదూరతః । అపసర్పంతు తే సర్వే నిర్విఘ్నం సిద్ధిరస్తుమే ॥ ఈ మంత్రములను చెప్పుచూ తూర్పుమొదలగు నాలుగు దిక్కులయందు నాల్గు కీలములున్ను, ఆగ్నేయాది నాలుగు కోణములయందు నాలుగు కీలములున్ను తూర్పు ఈశాన్యముకు మధ్య ఒక కీలమున్ను, నైఋతిపడమటకు మధ్య ఒక కీలమున్ను, ఇట్లు జపస్థానమునకు చుట్టూ పది దిక్కులయందు పదికీలములు భూమిలో పాతి పెట్టవలెను. తరువాత ప్రతి కీలమును ప్రత్యేకముగా "ఓం సుదర్శనాయాస్త్రాయఫట్" అను మంత్రము చెప్పుచూ పుష్పములచే పూజించ వలయును. తరువాత ఈ కీలములకు బాహ్య ప్రదేశమందు భూతతృప్తి కొరకు బలినొసంగ వలయును. అందుకు మంత్రము : "యే రౌద్రా రౌద్రకర్మాణో రౌద్రస్థాన నివాసినః మాతరో ఽ ప్యుగ్రరూపాశ్చ గణాధిపత యశ్చమే । విఘ్న భూతాశ్చయే చాన్యే దిగ్విదిక్షుసమాశ్రితాః । తేసర్వే ప్రీత మనసః ప్రతిగృహ్ణంత్విమం బలిం" అను మంత్రములు చెప్పుచూ మినపప్పు బియ్యం కలిపివండిన అన్నమును యివ్వవలెను. తరువాత ఎడమచేతి వ్రేళ్ళతోటి అర్ఘ్యజలమును వదిలి, పుష్పాంజలి ఘటించి శ్లో ॥ భూతానియానీహ వసంతి భూతాలే బలిం గృహీత్వా విధి వత్ప్రయుక్తమ్ । సంతోషమాసాద్య వ్రజంతు సర్వేక్షమంతు నాన్యత్ర నమోఽస్తు తేభ్యః ॥ ఇట్లు పుష్పాంజలిని సమర్పించి నమస్కరించవలెను. తరువాత కాళ్లు చేతులు కడుక్కొని ఆచమనము చేయవలెను.

"ఓం భూర్భువస్సువరోమ్" ఇతిదిగ్బంధః ॥

ధ్యానము

శ్లో ॥ పీతవర్ణం చతుర్బాహుం త్రినేత్రం పీతవాసనమ్ ।
అక్షయస్వర్ణ మాణిక్యం తటిత్పూరితపాత్రకమ్ ।
అభీప్సితం మహాశూలం తోమరం చామరద్వయమ్ ।
సర్వాభరణసంపన్నం ముక్తాహారోపశోభితమ్ ।
మదోన్మత్తం సుఖాసీనంభక్తానాంచ వరప్రదమ్ ।
సంతతం చింతయేద్వశ్యం భైరవం సర్వసిద్ధిదం ।
పారిజాత ద్రుమకాంతారస్థితే మణిమండపే ।
సింహాసనగతం ధ్యాయేత్ భైరవం స్వర్ణదాయకం ।
గాంగేయ పాత్రం డమరుం త్రిశూలం వరం కరైః సందధతం త్రినేత్రం దేవ్యాయుతం తప్తసువర్ణ వర్ణ స్వర్ణాకృతిం భైరవమాశ్రయామి ॥

మూల మంత్రము

"ఐం హ్రీం శ్రీం ఐం శ్రీం ఆపదుద్ధారణాయ హ్రాం హ్రీం హ్రూం అజామలబద్ధాయ లోకేశ్వరాయ స్వర్ణాకర్షణ భైరవాయ మమ దారిద్ర్య విద్వేషణాయ మహాభైరవాయ నమః శ్రీం హ్రీం ఐం ।"

ఆత్మ రక్ష

శ్లో ॥ ఓంపూర్వేమాం శంకరః పాతు తథాగ్నేయ్యాంచ శూలధృక్
కపాలీ దక్షిణే పాతు నైరృత్యే జటిలో ఽ వతు ।
పశ్చిమే పార్వతీనాథో వాయవ్యే ప్రమథాధిపః ।
ఉత్తరే మండలో మే ఽ వ్యాత్ ఐశాన్యే వృషభధ్వజః ।
ఊర్ధ్వం పాతు తథా శంభుః అధస్తాద్భూతిభూషణః ।
అగ్రతో భైరవ పాతు పృష్ఠతః పాతుశేఖరః ।
దక్షిణే భూచరః పాతువామేచ పిశితాశనః ।
కేశాన్పాతు విశాలాక్షో మూర్ధానంచ మరుత్ప్రియః ।
మస్తకం పాతుభృంగీశో నేత్రేపాతుమహామనాః
కపాలౌ పాతువీరేశో గండౌ గండాలిమర్దనః ।
ఉత్తరోష్ఠే విరూపాక్షో హ్యధరే యోగినీ ప్రియః ।
అక్షేషు దక్షవిధ్వంసీ చిబుకేచక పాలధృక్ ।
కంఠే రక్షతుమాం దేవో నీలకంఠో జగద్గురుః ।
దక్షస్కంధే గిరీంద్రేశో వామస్కంధే ధనంజయః ।
దక్షిణేచ భుజే సర్వమంత్రనాథః సదా ఽ వతు
వామేభుజే సార్వభౌమో హృదయేపాతు పాండురః ।
దక్షహస్తే పశుపతి ర్వామేపాతు మహేశ్వరః ।
ఉదరే సర్వకల్యాణ కారకో ఽ వతుమాం సదా ।
నాభౌ కామప్రవిధ్వంసీ జంఘేపాతు దయామయః ।
జానునీపాతు జామిత్రో గుల్ఫౌ గౌరీపతిః సదా ।
పాదపృష్ఠే సోమనిధిః తథాపాదాంగులీన్ హరః ।
పాదాధః పాతు సంతంవ్యోమ కేశో జగత్ప్రియః ।

ఈ విధముగా ఆత్మరక్షా మంత్రములను చదివి (1) ఓం హ్రాం హ్రీం హ్రూం హ్రౌం నమః పూర్వే । (2) హ్రీం హ్రూం హ్రౌం నమః ఆగ్నేయే (3) ఓం హ్రీం శ్రీం నమః దక్షిణే । (4) గ్లాం గ్లాం నగ నగ నమః నైరృత్యే । (5) ఓం హ్రాం హ్రాం హ్రాం సం నమః పశ్చిమే । (6) ఓం హ్రూం హ్రూం నమః వాయవ్యే (7) ఓం బ్రాం బ్రాం భైరవాయనమః ఉత్తరే (8) హ్రాం హ్రాం హ్రుం ఫట్ నమః ఐశాన్యే (9) ఓం గ్లాం గ్లాం నమః ఊర్ధ్వే । (10) ఓం హ్రూం హ్రుం హ్రుం నమః అధోదేశే ॥ ఇట్లు రక్షాబీజ మంత్రములను చదివి నమస్కరించవలెను. తరువాత శ్రీ స్వర్ణాకర్షణ భైరవుని ప్రార్థించ వలయును. "ఓం భాం భైరవాయనమః భాం భైరవ భయం కర హర మాం రక్ష రక్ష హుంఫట్ స్వాహా"

పంచ దశన్యాస వివరము

శ్రీ స్వర్ణాకర్షణ భైరవ మహామంత్రము సిద్ధియగుటకు, సాధకుడు ఈ క్రింది చెప్పబోవు పంచదశ న్యాసములను క్రమముగా చేయవలయును. మంత్రము నుచ్చరించుచూ మంత్రముప్రక్కన చెప్పియున్న శరీర భాగమును కుడిచేతి వ్రేళ్ళతో స్పృశించు చుండవలెను.

మొదటి న్యాసము : (1) ఓం హస హాం హృదయాయనమః (2) ఓం హస హాం శిరసే స్వాహా । (3) ఓం హస హాం శిఖాయై వషట్ (4) ఓం హస కవచాహం । (5) ఓం హస హాం నేత్రత్రయాయ వౌషట్ (6) ఓం హస హాం అస్త్రాయఫట్ ।

రెండవ న్యాసము : (1) ఓం హసర్ధంనమః శిరసి । (2) ఓం హసర్ధం నమః బాహ్వోః । (3) ఓం హసర్ధంనమః లింగే । (4) హసర్ధం నమః నాభౌ । (5) ఓం హసర్ధం నమః హస్తాం గుళీషు । (6) ఓం హసర్ధం నమః పాదాంగుళీషు ।

మూడవ న్యాసము : (1) ఓం బ్రూం నమః బ్రహ్మరంధ్రే (2) ఓం బ్రూం నమః ముఖే (3) ఓం బ్రూం నమః నాసాపుటయోః (6) ఓం బ్రూం నమః కపోలయోః (7) ఓం బ్రూం నమః చిబుకే (8) ఓం బ్రూం నమః బ్రహ్మ రంధ్రే ।

నాల్గవ న్యాసము : (1) ఓం మలహోం నమః పాదయోః । (2) ఓం మలహోంనమః హస్తయోః । (3) ఓం మలహోం నమః కరయోః । (4) ఓం మలహోంనమః నేత్రయోః । (5) ఓం మలహోం నమః కర్ణయోః (6) ఓం మలహోం నమః ముఖే । (7) ఓం మలహోంనమః కుచద్వయే (8) ఓం మలహోం నమః లింగే ।

Scanned with OKEN Scanner

అయిదవ న్యాసము : (1) ఓం త్రాం నమఃచిబుకే। (2) ఓం త్రాం నమఃపదయోః (3) ఓం త్రాం నమః కర్ణయోః। (4) ఓం త్రాం నమః హృదయే। (5) ఓం త్రాం నమః ముఖే। (6) ఓం త్రాం నమః పాదయోః। (7) ఓం త్రాం నమః నాభౌ (8) ఓం త్రాంనమః పాదయోః।

ఆరవ న్యాసము :(1) ఓం వ్రూం నమః హృదయే। (2) వ్రూం నమః సవ్యకుక్షౌ (3) ఓం వ్రూం నమః హృదయే। (4) ఓం వ్రూంనమః వామకుక్షౌ। (5) ఓం వ్రూం నమః హృదయే (6) ఓం వ్రూం నమః దక్షి పాదతలే। (7) ఓం వ్రూం నమః హృదయే। (8)ఓం వ్రూం నమఃవామపాదతలే। (9) ఓం వ్రూం నమః హృదయే.

ఏడవ న్యాసము : (1) ఓం మ్రూంనమః గళఘంటి కాయామ్। (2) ఓం మ్రూం నమః నాభౌ (3)ఓం మ్రూం నమః ఘంటి కాయామ్। (4) ఓం మ్రూంనమః హృదయే।

ఎనిమిదవ న్యాసము : (1) ఓం భ్ర్యాంనమః మస్తకే। (2) ఓం భ్ర్యాం నమః పాదయోః। (3) ఓం భ్ర్యాం నమః గ్రీవాయాం। (4) ఓం భ్ర్యాం నమః నాభిమండలే। (5) ఓం భ్ర్యాం నమః గళే। (6) ఓం భ్ర్యాం నమః హృదయే (7) ఓంభ్ర్యాంనమః జంఘయోః। (8) ఓం భ్ర్యాం నమః నేత్రయోః। (9) ఓం భ్ర్యాం నమః కర్ణయోః (10) ఓం భ్ర్యాంనమఃబాహ్వోః। (11) ఓం భ్రాం నమః స్తనయోః।

తొమ్మిదవ న్యాసము : (1) ఓం ఓం నమః హృదయే। (2) ఓం ఓం నమః ముఖే। (3) ఓం ఓం నమః పాదయోః (4) ఓం ఓం నమః హస్తయోః (5) ఓం ఓం నమః కర్ణయోః। (6) ఓం ఓం నమః నాసాపుటయోః।

పదియవ న్యాసము : (1)ఓం భరలసహిం నమః ముఖే (2) ఓం భరలసహిం నమః నేత్రద్వయే। (3) ఓం భరలసహిం నమః కర్ణద్వయే। (4) ఓం భరలసహిం నమఃకపోలయోః (5)ఓం భరలసహింనమః గండయోః (6) ఓం భరలసహింకంఠదేశే। (7) ఓం భరలసహిం నమః స్తనయోః (8) ఓం భరలసహిం నమః హృదయే। (9) ఓం భరల సహింనమః పాదయోః। (10) ఓం భరలసహిం నమః చిబుకే। (11) ఓం భరలసహింనమః మస్తకే। (12) ఓం భరలసహిం నమః బాహ్వోః। (13) ఓం భరలసహిం నమః స్కంధయోః। (14) ఓం భరలసహిం నమః దంతపంక్త్యోః। (15) ఓం భరలసహిం నమః బ్రహ్మరంధ్రే। (16) ఓంభరలసహిం నమః ఆధారే। (17) ఓం భరలసహిం నమః భ్రూమధ్యే.

పదకొండవ న్యాసము : (1) ఓం స మ ర ల మ ర క్షర శ ర హ సీం నమఃశిరసి। (2) ఓం సమ ర ల మర క్షరశ ర హ సీం నమః గండయోః (3) ఓం స మ ర ల మ ర క్ష ర శ రహ సీం నమః వక్త్రే।

పన్నెండవ న్యాసము : (1) ఓం కరలసరమరీం నమః నేత్రయోః। (2) ఓం కరలసరమరీంనమః కర్ణయోః (3) ఓం క రల స ర మ రీం నమః నాభౌ। (4)ఓం క ర ల స ర మ రీం నమః లింగే। (5)ఓం క ర ల స ర మ రీం నమః గుదే।

పదమూడవ న్యాసము : (1) ఓం క్ష ర శ ర హ సీం నమః కపోలయోః। (2) ఓం క్షర శరహసీం నమః బ్రహ్మరంధ్రే (3) ఓం క్షర శర హసీం నమఃదంతపంక్త్యోః।

పద్నాల్గవ న్యాసము : (1) ఓం స హ స హ ల కల క్ష శ ర స ర స ల స ఊ ఊం నమః మస్తకే (2) ఓం స హ స హల క ల క్ష శ ర స ర స ల స ఊ ఊం నమః దక్షనేత్రే.ఈ పదునాల్గవన్యాసబీజమును ఈక్రింద చెప్పబడిన స్థానముల యందు పై ప్రకారము న్యాసము చేయవలయును.

నెం 14 - ఓం స హ స హ ల క ల క్ష శ ర స ర స ల స ఊ ఊం నమః వామనేత్రే ఓం 14 దక్షకర్ణే 5. ఓం 14 వామకర్ణే 6. ఓం 18 దక్షిణ కపోలే. 7. ఓం 14 వామకపోలే 8. ఓం 14 దక్షగండకే 9. ఓం 14 వామగండకే 10. ఓం 14 చిబుకే1. ఓం 14 గళే12. ఓం 14 దక్షస్కంధే 13. ఓం 14 వామస్కంధే 14. ఓం 14 దక్షస్తనే 15.ఓం 14 వామస్తనే 16.ఓం 14 హృదయే 17. ఓం 14 దక్షకుక్షౌ 18. ఓం 14 వామకుక్షౌ 19. ఓం 14నాభౌ 20. ఓం 14 వక్షసి 21 ఓం 14 దక్షజంఘాయాం 22.ఓ 14 వామజంఘాయాం 23. ఓం 14 లింగే 24. ఓం 14 దక్షమేఢ్రే 25.ఓం14 వామమేఢ్రే 26. ఓం 14 మూలాధారే 27. ఓం 14 దక్షగుల్ఫే 28.ఓం 14 వామగుల్ఫే 29. ఓం 14 దక్షపాదే 30. ఓం 14 వామ పాదే 31.ఓం.14 దక్షపాదాం గుళీషు 32. ఓం 14 వామపాదాంగుళీషు 33. ఓం 14 బ్రహ్మ రంధ్రే 34. ఓం 1 మూలాధారే 35. ఓం 14బ్రహ్మరంధ్రే.

పదిహేనవ న్యాసము : 1. ఓం క ల ద ర స హ ర హ క్ష శ ర ఊం నమః లలాటే 2. ఓం కలదర సహరహక్ష శరఊంనమః ముఖవృత్తే ఓం కల దర స మ ర హ క్ష శ ర ఊం నమః।

3. ఓం 15 దక్ష నేత్రే 4. ఓం 15 వామనేత్రే 5.ఓం 15 దక్షకర్ణే 6. ఓం 15 వామకర్ణే7. 15 దక్షనాసాపుటే 8. ఓం 15 వామ నాసాపుటే 9. ఓం 15 దక్షగండే 10. ఓం 15 వామగండే 11. ఓం 15 ఊర్ధ్వోష్ఠే 12 ఓం 15 అధరోష్ఠే 13. ఓ 15 ఊర్ధ్వదంతపంక్తౌ 14. ఓం 15. అధోదంతపంక్తౌ 15. ఓం 15 రసనాయాం 16.ఓం 15 ముఖాభ్యంతరే 17.ఓం 15 దక్షబాహుమూలే 18. ఓందక్షకూర్పరే 19. ఓం 15 దక్షమణి బంధే20.ఓం 15 దక్షకరాంగుళిమూలే21. ఓం 15 దక్షక రాంగుళ్యగ్రే 22. ఓం 15 వామబాహుమూలే 23. ఓం 15 వామకూర్పరే 24. ఓం 15 వామమణిబంధే 25. ఓం 15వామకరాంగుళి మూలే 26. ఓం 15 వామకరాంగుళ్యగ్రే. 27. ఓం 15 దక్ష పాదమూలే 28. ఓం 15 దక్షజానుని 29. ఓం 15 దక్షగుల్ఫే 30. ఓం 15 దక్ష పాదాంగుళిమూలే 31. ఓం 15 దక్ష పాదాంగుళ్యగ్రే32. ఓం 15 వామపాదమూలే 33. 15 వామజానుని 34. ఓం 15 వామగుల్ఫే 35. ఓం 15 వామపాదాంగుళిమూలే 36. ఓం 15 వామపాదాంగుళ్య గ్రే 37. ఓం 15 దక్ష పార్శ్వే 33. ఓం 15 వామపార్శ్వే 39. ఓం 15పృష్ఠవంశే 40.ఓం 15నాభౌ 41. ఓం 15 జఠరే 42. ఓం 15 హృదయే 43. ఓం 15 దక్షాంసే 44. ఓం 15 వామాంసే 45. ఓం 15. కకుది 46. ఓం 15 హృదయాది దక్షకరాంగుళ్యగపర్యంతమ్ 47. ఓం 15 హృదయాది వామకరాంగుళ్య గ్రపర్యంతమ్ 48. ఓం 15 హృదయాది దక్ష పాదాంగుళ్య గ్రపర్యంతమ్ 49. ఓం 15 హృదయాది వామపాదాం గుళ్యగ్ర పర్యంతమ్ 50. ఓం 15 నాభ్యాదిహృదయ పర్యంతమ్ 51. ఓం 15హృదయాది ముఖపర్యంతం, న్యాసానంతరము, పితృదేవతలను పూజించవలయును.

ధ్యానము.

"ఓం నమోభగవతే స్వర్ణాకర్షణ భైరవయోగ పీఠాత్మనే నమః"

శ్లో। ఓం గాంగేయ పాత్రం డమరుం త్రిశూలం వరంకరైః సందధ తంత్రినేత్రమ్। దేవ్యాయుతం తప్తసువర్ణవర్ణ స్వర్ణాకృతిం భైరవమాశ్రయామి। మన్దార ద్రుమమూలభాజను

మహామాణిక్య సింహాసనేసంవిష్టోదర దివ్య పంకజ రుహాదేవ్యా కృతాలింగనః భక్తేభ్యః కరుణ్య పాత్ర భరితం స్వర్ణందదానోఽనిశం స్వర్ణాకర్షణభైరవో విజయతే స్వర్గాపవర్గైకదః ।

ఆవరణ పూజ

పుష్పాంజలి పటించి : "ఓం సంవిన్మయ పరోదేవ పరామృత రసప్రియ । అనుజ్ఞాం దేహి వటుక పరివారార్చనాయమే ।"

పై మంత్రమును నుచ్చరించుచూ పుష్పాంజలిని. శ్రీ స్వర్ణాకర్షణ భైరవమూర్తికి సమర్పించవలయును. తదనంతరము అష్టదళకమలమునందు యంత్రమునకు సాధకునకు మధ్య నున్న దిక్కును తూర్పు గాదలంచి తక్కిన దిశలను ఆ ప్రకారమే నిర్ణయించి తూర్పు దిక్కు క్రమముగా (1) ఓం ఆకాశాయ నమః । మూర్ధ్ని పూజయామి (2) ఓం సమీరణాయ నమః । ముఖే పూజయామి (3) ఓం దధ్నాయనమః । బాహ్వోః పూజయామి (4) ఓం వైవర్తాయనమః । హృదిపూజ యామి (5) ఓం విశ్వంభరాయనమః ఉదరే పూజయామి (6) ఓం బ్రహ్మణేనమః । కట్యాం పూజయామి (7) ఓం జనార్దనాయ నమః జానునోః పూజయామి (8) ఓం ఇంద్రాయ నమః పాదయోః పూజయామి । ఇట్లు అష్టాంగ పూజ చేయవలయును. ఇది ప్రథమావరణము.

ద్వితీయావరణ పూజ - యంత్ర మధ్యమునందున్న త్రికోణములో తూర్పుకోణమందు "ఓం వటుక భైరవాయనమః శ్రీ వటుక భైరవ శ్రీ పాదుకాం పూజయామి తర్పయామి నమస్కరోమి" ఈశాన్యకోణము నందు "ఓం కాలభైరవాయ నమః" కాలభైరవ శ్రీ పాదుకాం పూజయామి తర్పయామి నమస్కరోమి. ఆగ్నేయకోణమునందు "ఓం క్షేత్రపాల భైరవాయనమః" క్షేత్రపాల భైరవ శ్రీ పాదుకాం పూజయామి తర్పయామి. నమస్కరోమి । అనిచెప్పి పుష్పాంజలిని సమర్పించవలయును.

తృతీయావరణ పూజ షట్కోణమునందు ఆగ్నేయ కోణము నుంచి మొదలుపెట్టి క్రమముగా ఆగ్నేయ కోణమునందు "ఓం ఆపదుద్ధారణాయ నమః ఆపదుద్ధారణ శ్రీ పాదుకాం పూజయామి తర్పయామి నమః । నైరుతి కోణమునందు "ఓం అజామలబద్ధాయనమః" అజామలబద్ధ శ్రీ పాదుకాం నమః వాయవ్యకోణమునందు "ఓం లోకేశ్వరాయనమః । లోకేశ్వర శ్రీ పాదుకాం పూజయామిః । ఈశాన్య కోణమందు "ఓం స్వర్ణాకర్షణ భైరవాయనమః స్వర్ణాకర్షణ భైరవ శ్రీ పాదుకాం నమః । తూర్పు కోణమునందు "ఓం మమ దారిద్ర్య విద్వేషణాయ నమః । మమ దారిద్ర్య విద్వేషణ శ్రీ పాదుకాం నమః । పశ్చిమ కోణమునందు "ఓం శ్రీ మహాభైరవాయ నమః శ్రీ మహాభైరవ శ్రీ పాదుకాం నమః । శ్రీ స్వర్ణాకర్షణ భైరవ దేవునికి పుష్పాంజలిని సమర్పించవలయును.

చతుర్థావరణపూజ : రెండవ అష్టదళకమలమునందు తూర్పుదిక్కు క్రమముగా "ఓం అసితాంగభైరవాయ బ్రాహ్మీశక్తి సహితాయ నమః బ్రాహ్మీ శక్తి సహితాసితాంగభైరవ శ్రీ పాదుకాం పూజయామి తర్పయామినమః "ఓం రురుభైరవాయ మాహేశ్వరి శక్తి సహితాయనమః ।" మాహేశ్వరీ సహిత రురుభైరవ శ్రీ పాదుకాం నమః । "ఓం చండభైరవాయ కౌమారీ శక్తి సహితాయ నమః ।" కౌమారీ శక్తి సహితచండభైరవ శ్రీ పాదుకాం నమః । "ఓం క్రోధభైరవాయ వైష్ణవీ శక్తి సహితాయనమః" వైష్ణవీ శక్తిసహిత క్రోధభైరవ శ్రీ పాదుకాం నమః । "ఓం ఉన్మత్తభైరవాయ. వారాహీశక్తి సహితాయ నమః । వారాహీశక్తి సహిత ఉన్మత్త భైరవ శ్రీ పాదుకాం నమః "ఓం కపాలీభైరవాయ నారసింహీశక్తి సహితాయ నమః" నారసింహీశక్తి సమిత కపాలీ భైరవ శ్రీ పాదుకాం నమః । "ఓం భీషణ భైరవాయ చాముండా శక్తి సహితాయ నమః" చాముండా శక్తి సహిత భీషణభైరవ శ్రీ పాదుకాం నమః "ఓం సంహార భైరవాయ చండికా శక్తి సహితాయనమః । చండికా శక్తి సహిత సంహార భైరవ శ్రీ పాదుకాం నమః । ఈ విధముగా అష్టభైరవులను పూజించవలయును.

పంచమావరణము : మూడవ అష్టదళకమలమునందు తూర్పు దిక్కు క్రమముగా, "ఓం ఆదిత్యాయ స్వశక్తి సహితాయనమః" స్వశక్తిసహిత ఆదిత్య శ్రీ పాదుకాం పూజయామి నమః । "ఓం సోమాయ స్వశక్తి సహితాయ నమః" స్వశక్తి సహిత సోమ శ్రీ పాదుకాం నమః । "ఓం భౌమాయ స్వశక్తి సహితాయ నమః" "స్వశక్తి సహితభౌమ శ్రీ పాదుకాం నమః" "ఓం బుధాయ స్వశక్తి సహితాయ నమః" స్వశక్తి సహిత బుధ శ్రీ పాదుకాం నమః "ఓం జీవాయ స్వశక్తి సహితాయనమః" స్వశక్తి సహితజీవ శ్రీ పాదుకాం నమః । "ఓం శుక్రాయ స్వశక్తి సహితాయ నమః" స్వశక్తి సహిత శుక్ర శ్రీ పాదుకాం నమః । "ఓంశనైశ్చరాయ స్వశక్తి సహితాయనమః" స్వశక్తి సహిత శనైశ్చర శ్రీ పాదుకాం నమః । । "ఓం రాహుకేతవే స్వశక్తి సహితాయనమః" స్వశక్తి సహిత రాహుకేతు శ్రీ పాదు కాం నమః । ఇట్లు నవగ్రహములను పూజించవలయును.

షష్ఠావరణము : భూపురములోపల, శ్రీ స్వర్ణాకర్షణ భైరవ దేవుని కుడిచేతివైపున "ఓం పూజావిధి సిద్ధ్యైనమః" పూజావిధిసిద్ధి శ్రీ పాదుకాం పూజయామి తర్పయామి నమః 'ఓం రససిద్ధ్యై నమః' రససిద్ధి శ్రీ పాదుకాం నమః । ఓం స్వర్ణసిద్ధ్యై నమః' స్వర్ణసిద్ధి శ్రీ పాదుకాం నమః । పుష్పాం జలిని పటించి, మూలమంత్రము నుచ్చరించి, 'ఓం అభీష్టసిద్ధింమే దేహి శరణాగత వత్సల! భక్త్యాసమర్పయే తుభ్యం షష్ఠమా వరణార్చనమ్ ।' అని పుష్పాంజలిని సమర్పించి విశేషార్ఘ్య పాత్రనుంచి, అర్ఘ్యామృత బిందువును, యంత్రముపైన వుంచి, 'సముద్రాః సచక్రికాః సాయుధాః సవాహనాః సశక్తికాః సపరివారాః స్వర్ణాకర్షణ భైరవాః సర్వోపచారైః పూజితాస్తర్పితాస్సంతు' అనిచెప్పవలయును.

సప్తమావరణ పూజ: భూపురముయొక్క వెలుపలిభాగమున దేవుని యొక్క ఎడమచేతివైపున 'ఓం భూత ప్రేత పిశాచ భేతాళాసురేభ్యోనమః' భూత ప్రేత పిశాచ భేతాళాసుర శ్రీ పాదుకాం పూజయామి తర్పయామి నమః । తరువాత భూపురబహిః ప్రదేశమున ఇంద్రాదిదేవతలను, వజ్రాద్యాయుధములను పూజించవలయును.

మంత్రసిద్ధి క్రమము

శ్లో ॥ లక్షం జపేద్దశాంశేన పాయసైర్హవయాత్సుధీః ।
దశాంశం తర్పయేత్పశ్చాత్ హోమయేచ్చ దశాంశకం ।
బ్రాహ్మణాన్ భోజయేత్పశ్చాత్ మంత్రసిద్ధిర్న సంశయః

ఈ స్వర్ణాకర్షణ భైరవ మహా మంత్రమును ఒక లక్ష సార్లు జపించిన యెడల సిద్ధించును. జపదశాంశము పాయసముతో హోమము చేయవలయును. హోమదశాంశము తర్పణము, తర్పణ దశాంశము మార్జనము. మార్జనదశాంశము బ్రాహ్మణులకు సంతర్పణ చేయవలయును. చందన వృక్షము యొక్క సమిధలచే హోమము చేసిన యెడల మంత్రము శీఘ్రముగా సిద్ధించును.

Scanned with OKEN Scanner

మంత్ర ప్రయోజనము క్రమము

శ్లో ॥ ఏవం సిద్ధేకృతే మంత్రే అయుతం ప్రజపేన్మనుమ్ ।
దారిద్ర్యం దూరముత్సృజ్య జాయతే ధనదోపమః ॥

మంత్రసిద్ధి అయిన తరువాత మూలమంత్రమును పదివేలసార్లు జపించిన యెడల దారిద్ర్యము తొలగిపోయి కుబేరుడయ్యెడును

శ్లో ॥ కరవీరైర్జాతి పుష్పైశ్చాపి దాడిమసంభవైః ।
రక్తప్రసూనైర్హోమాయాత్ సౌభాగ్యంచ సమశ్నుతే ॥

వాడగన్నేరు పువ్వులు, జాజిపువ్వులు, మందారపువ్వులు, దానిమ్మ పువ్వులు మొదలయిన ఎర్రటి పుష్పములతో హోమముచేసినయెడల సౌభాగ్యము కలుగును.

శ్లో ॥ పాయసేనాపి జుహూయాత్ లభ్యంతేహ్యష్ట సిద్ధయః ।
ఆజ్యేనచ జుహూయాద్దేవి ఐహ కాముష్మికం ఫలం ॥

పాయసముతో హోమముచేసిన యెడల అష్టసిద్ధులు కలుగును. ఘృతముతో హోమముచేసిన యెడల ఐహికాముష్మిక సుఖములు లభించును.

మూలమంత్రమును జపించిన తరువాత శ్రీ స్వర్ణాకర్షణ భైరవ మూర్తికి నైవేద్యమును సమర్పించి అష్టోత్తర శతనామ స్తోత్రమును పారాయణ చేయవలయును.

శ్రీ యంత్రము

ఈ యంత్రమునకు శ్రీనగరమనియు, శ్రీ చక్రమనియు, శ్రీ మహాత్రిపుర సుందరీ యంత్రమనియు వ్యవహారము కలదు.

శ్లో ॥ చత్వారి శివ చక్రాణి శక్తి చక్రాణి పంచచ ।
సామరస్యా ద్భవేచ్చక్రం శ్రీ చక్రం సర్వరూపకం ॥

అని శక్తి సంగమ తంత్రములో చెప్పబడిన ప్రకారము నాలుగు శివచక్రముల యొక్కయు, ఐదు శక్తి చక్రముల యొక్కయు సామరస్యము వలన యేర్పడినది గనుక శ్రీ చక్రము సర్వరూపమును బొందిన దగుచున్నది.

శ్లో ॥ శుద్ధచక్ర మిదం ప్రోక్త మిద మేవ త్రిధాభవేత్ ।
భూః కైలాస స్తథా మేరుః ప్రస్తారత్వేన పార్వతి ॥
భూప్రస్తారో ద్విధాదేవి పాతాళోర్ధ్వ క్రమేణతు ॥
కైలాసాఖ్యస్తు ప్రస్తారో ద్వివిధః పరికీర్తితః ॥
అర్ధకైలాస సంజ్ఞస్తు పూర్ణకైలాసకస్తథా
తథైవ మేరు ప్రస్తారః కీర్తితస్తు మయానఘ ॥

(శక్తి సంగమతంత్రం)

శివశక్త్యాత్మకమగు శ్రీ చక్రమునకు శుద్ధచక్రమని గూడ నామాంతరము కలదు. ఇది మూడు విధములుగా నుండును.

1. భూప్రస్తారము 2. కైలాసప్రస్తారము 3. మేరు ప్రస్తారము. ఇందు భూప్రస్తారము పాతాళ భూప్రస్తార మనియు, ఊర్ధ్వ భూప్రస్తారమనియు రెండువిధములు, కైలాస ప్రస్తారము అర్ధకైలాస ప్రస్తారమనియు, పూర్ణకైలాస ప్రస్తారమనియు రెండు విధములు. మేరు ప్రస్తారము అర్ధమేరు ప్రస్తారమనియు, పూర్ణమేరు ప్రస్తారమనియు రెండు విధములు గలదగుచున్నది. ఇట్టి శ్రీ యంత్రము ప్రకృతి పురుషాత్మకమైన దగుటవలన సమస్త యంత్రములలో నగ్రగణ్యమై నదగుచు మిక్కిలి ప్రాముఖ్యతను బొందియున్నదనుట నిర్వివాదాంశము.

శ్లో ॥ చతుష్షష్టియుతా కోట్యోయోగినీనాం మహాప్రియే ।
చక్రేఽస్మిన్ సన్నివిష్టాస్తాః పూజకం మానయంతిహి ॥

(జ్ఞానార్ణవతంత్రం)

ఈ చక్రమునందు అరువదినాల్గు కోట్లయోగినీ దేవతలచే సేవింపబడుచు శ్రీ మహాత్రిపుర సుందరీదేవి నివసించియున్నది. గనుక శ్రీ చక్రమును పూజించుచు శ్రీ మహాత్రిపురసుందరీ మహామంత్రమును జపము చేయువారలకు శ్రీ మహాత్రిపుర సుందరీదేవికి పరివారముగనున్న అరువదినాల్గుకోట్ల యోగినీ దేవతలు గూడ సమస్త కోరికలను, సర్వసిద్ధులను గలుగజేయుదురు. ఈ శ్రీచక్రమును సందర్శించినమాత్రము ననే సమస్త కోరికలు సిద్ధించునని కూడ జ్ఞానార్ణవమందు చెప్పబడియున్నది.

ఈ మహోత్కృష్టమైన శ్రీ చక్రమును బీజములు లేకుండగ భూప్రస్తారముగ కొందఱును, మేరుప్రస్తారముగ మఱికొందఱును పూజించు నాచారముగలదు. గాని ఆ శ్రీ చక్రములందు బీజములు లేకపోవుటవలన జీవ(ప్రాణ)ము లేక పోవుటచే నిర్జీవత్వ మును బొందినదగుచు శవముతో సమానమగుచున్నవి.

శ్లో ॥ బీజం వినాతు నిర్జీవం శవవత్పరికీర్తితం,
బీజయుక్తంభవేద్యంత్రం నిశ్చితంసిద్ధిదాయకం

(శక్తిసంగమతంత్రం)

తా ॥ బీజములేని శ్రీ చక్రము జీవ (ప్రాణము) లేనిదై శవముతో సమానమై నదగుచున్నది. బీజయుక్తమైన శ్రీ చక్రము సజీవమై నదియు, నిశ్చితమై నదియు, సిద్ధిప్రదమై నదియు నగుచున్నదని శక్తి సంగమతంత్రమందు చెప్పబడిన ప్రకారము బీజరహితమైన శ్రీ చక్రము నర్చించువారు శ్రీ మహాత్రిపుర సుందరియొక్క అనుగ్రహమును బడయ లేక పోవుటయే గాక శాపగ్రస్తులు గూడ నగుచున్నారు. బీజములులేని శ్రీ చక్రము శవముతో సమానము గనుక బీజరహితమైన శ్రీ చక్రమును పూజించుట శవమును పూజించినట్లగును. గనుక బీజసహితమైన శ్రీ చక్రము నిశ్చితమై నదియు, సర్వసిద్ధులను గలుగజేయునది యునగును. కనుకనే

శ్లో ॥ శ్రీ చక్రం బీజసంయుక్తం నిశ్చితంపరమేశ్వరి
బీజహీనం తుయచ్చక్రం తచ్చక్రం నచ సిద్ధిదం ॥

అని శక్తి సంగమతంత్రమందు చెప్పబడియున్నది.

ఈ శ్రీ యంత్రమును చక్కగా రాగిరేకుపై వేయించిగాని, మేరుప్రస్తారాది రూపములతో యథావిధిగ చేయించిగాని ఈ యంత్రరాగితము పటముగా కట్టించి గాని ప్రతినిత్యము ఉదయాస్త మయములయందు సందర్శించు చుండిన శ్రీ మహా త్రిపుర

Scanned with OKEN Scanner

సుందరీదేవి యొక్క అనుగ్రహముచే సౌఖ్యము ఆరోగ్యము ఐశ్వర్యము పూర్వజన్మ మందలి పాతకోపపాతకాదులచే సంప్రాప్తమైన దీర్ఘవ్యాధులు నశించుట గ్రహదోష నివారణము మున్నగునవి గలుగుచుండుటయే గాక సమస్త కోరికలు నెరవేరుచుండును.

ఇంతియగాక ఈ శ్రీ చక్రమునకు "పత్రం పుష్పం ఫలం తోయం" అను రీతిని పత్రము, పుష్పము, ఫలము, ఉదకము కుంకుమ, ధూపము మున్నగు వానిని యథాశక్తిని సమర్పించి ధ్యానము చేయుచున్న యెడల సమస్త వృద్ధికోరికలు సిద్ధించును. భోగారోగ్యైశ్వర్య విజయోత్సాహములు గలుగుచుండును.

ఈ శ్రీ చక్రమునకు ప్రతినిత్యము ఉదయాస్తమయముల యందు షోడశోపచార పూజలు చేయుచు ప్రతి శుక్రవారమునను లలితాసహస్రనామములతో పూజ చేయుచున్న యెడల సమస్త దుష్టత్వములు కష్టనష్ట దుఃఖబాధలు నశించి సర్వసిద్ధులు సామ్రాజ్యప్రాప్తి గలుగును.

ఈ శ్రీ చక్రమును యథావిధిగా ఆమ్నాయార్చన, సమయదేవతాది పూజనము ఆవరణార్చన మున్నగు వానిని జేయుచు మూలవిద్యతో ఉపచార పూజాదులు జేసి, మంత్రము నుపాసించువారికి అణిమాద్యష్టసిద్ధులు సులభముగా సంప్రాప్తించు ననుట నిస్సంశయము.

శ్రీ చక్ర పంచపూజ

క ఏ ఈ ల హ్రీం హ స క హ ల హ్రీం సకల హ్రీం శ్రీం శ్రీ మహా త్రిపుర సుందర్యై ఓం లం పృథివీ తత్త్వాత్మకం గంధంసమర్పయామి నమః

క ఏ ఈ ల హ్రీం హ స క హ ల హ్రీం సకల హ్రీం శ్రీం శ్రీ మహాత్రిపుర సుందర్యై ఓం హం ఆకాశతత్త్వాత్మకం పుష్పం సమర్పయామినమః

క ఏ ఈ ల హ్రీం హ స క హ ల హ్రీం సకలహ్రీం శ్రీం శ్రీ మహాత్రిపుర సుందర్యై ఓం యం వాయుతత్త్వాత్మకం ధూపమాఘ్రాపయామి నమః

క ఏ ఈ ల హ్రీం హ స క హ ల హ్రీం సకల హ్రీం శ్రీం శ్రీ మహాత్రిపుర సుందర్యై ఓం రం వహ్ని తత్త్వాత్మకం దీపం దర్శయామి నమః

క ఏ ఈ ల హ్రీం హ స క హ ల హ్రీం సకల హ్రీం శ్రీం శ్రీ మహాత్రిపురసుందర్యై ఓం వం అమృతతత్త్వాత్మకం తాంబూలాది సర్వోపచారపూజాం సమర్ప యామి నమః

ఈ ప్రకారముగా పంచపూజలుచేసి, మూలమంత్రమును యథాశక్తిగా జపించి, పిమ్మట ప్రార్థన చేయవలయును.

శ్రీ చక్ర మంత్రజప విధానము

అస్య శ్రీ మహాత్రిపురసుందరీ మహామంత్రస్య । దక్షిణామూర్తిఋషిః పంక్తిచ్ఛందః । శ్రీ మహాత్రిపుర సుందరీ దేవతా, క ఏ ఈ ల హ్రీం బీజం । సకల హ్రీం శక్తిః । హ స క హ ల హ్రీం కీలకం । శ్రీ మహాత్రిపురసుందరీ ప్రసాదేన మమ సర్వేష్టసిద్ధ్యర్థే జపే వినియోగః

కరన్యాసము

క ఏ ఈ ల హ్రీం అంగుష్ఠాభ్యాం నమః
హ స క హ ల హ్రీం తర్జనీభ్యాం నమః
సకల హ్రీం మధ్యమాభ్యాం నమః
క ఏ ఈ ల హ్రీం అనామికాభ్యాం నమః
హ స క హల హ్రీం కనిష్ఠి కాభ్యాం నమః
సకల హ్రీం కరతల కరపృష్ఠాభ్యాం నమః

హృదయ న్యాసము

క ఏ ఈ ల హ్రీం హృదయాయనమః
హ స క హల హ్రీం శిరసే స్వాహా
స కల హ్రీం శిఖాయై వౌషట్
క ఏ ఈ ల హ్రీం కవచాయహుం
హ స క హల హ్రీం నేత్ర త్రయాయ వౌషట్
సకల హ్రీం అస్త్రాయ ఫట్
భూర్భువస్సువరోమితి దిగ్బంధః

ధ్యానము

శ్లో ॥ సకుంకుమ విలేపనా మలికచుంబి కస్తూరికాం
సుమందహసితేక్షణాం సశరచాప పాశాంకుశాం ।
అశేషజన మోహినీ మరుణమాల్య భూషాంబరాం
జపాకుసుమభాసురాం జపవిధౌస్మరా మ్యంబికాం ॥

ఈ ప్రకారముగా ధ్యానముచేసి, పిమ్మట పైప్రకారముగా పంచపూజలుచేసి గురువందనము చేయవలయును.

మూలమంత్రము

క ఏ ఈ ల హ్రీం హ సక హల హ్రీం సకల హ్రీం

శ్రీ మహా త్రిపుర సుందరి గాయత్రి మంత్రము

క ఏ ఈ ల హ్రీం వాగీశ్వరీచవిద్మహే । హ స క హ ల హ్రీం కామేశ్వరీ ధీమహి । సకల హ్రీం తన్నశ్శక్తిః । ప్రచోదయాత్

మంత్రసిద్ధి క్రమము

శ్లో ॥ లక్షమేకం జపేన్మంత్రం దశాంశం కరవీరజైః ।
పుష్పైః త్రి మధురోపేతై ర్హుహుయా త్సాజితావనే ॥

ఈ శ్రీ చక్రమును ప్రతినిత్యము యథావిధిగ పూజించుచు, మూలమంత్రమును లక్షపర్యాయములు జపమును, తద్దశాంశము కరవీర పుష్పములతోడను, త్రిమధువుల తోడను హోమమును చేసినచో మంత్ర సిద్ధియగును.

మంత్రప్రయోజన క్రమము

శ్లో ॥ అథ ప్రయోగా వక్ష్యంతే సాధకాభీష్ట సిద్ధిదా ।
నవలక్ష జపే న్నాన్య రుద్రరూపో నరోభవేత్ ॥

మంత్రసిద్ధియైన పిమ్మట తొమ్మిది లక్షల జపము చేసిన యెడల సాక్షాద్రుద్ర మూర్తియై తలంచినంత మాత్రముననే సృష్టిస్థితి సంహారములను చేయగల సామర్థ్యము గలవాడగును.

(1) మంత్రసిద్ధియైన పిమ్మట శ్రీ చక్రమును యథావిధిగ త్రికాలములయందు పూజించుచు ఒక లక్షపర్యాయములు జపము చేసిన యెడల సమస్తమహాపాపములు నశించును.

(2) మంత్రసిద్ధియైన పిమ్మట త్రికాలములయందు శ్రీ చక్రమును పూజించుచు రెండు లక్షలు జపము చేసినయెడల గత ఏడు జన్మలలో చేసిన మహాపాతకములు ఉపపాతకములు మున్నగు దోషములన్నియు నశించును.

(3) మంత్రసిద్ధియైన పిమ్మట త్రికాలములయందు శ్రీ చక్రమును యథావిధిగ పూజించుచు, మూడులక్షలు జపము చేసినయెడల కోటి మహాపాతకములున్నను నశించి దేవ్యనుగ్రహము సర్వదా గలుగు చుండును.

(4) మంత్రసిద్ధియైన పిమ్మట త్రికాలములయందు శ్రీ చక్రమును పూజించుచు నాలుగు లక్షలు జపము చేసిన యెడల సంపూర్ణ విద్యావంతుడగును.

Scanned with OKEN Scanner

(5) మంత్రసిద్ధియైన పిమ్మట త్రికాలములయందు శ్రీయంత్రమును పూజించుచు పదిలక్షలు జపము చేసిన యెడల కుబేరునితో సమానమైన ఐశ్వర్యవంతుడగును.

(6) మంత్రసిద్ధియైన పిమ్మట త్రికాలములయందు శ్రీ చక్రమును పూజించుచు ఆరు లక్షలు జపము చేసిన యెడల మహావిద్యాధనుడగును.

(7) మంత్రసిద్ధియైన పిమ్మట త్రికాలములయందు శ్రీ చక్రమును యథావిధిగ పూజించుచు యేడులక్షలు జపము చేసినయెడల ఖేచరీ మేళకుడగును.

(8) మంత్రసిద్ధియైన పిమ్మట త్రికాలములయందు శ్రీ చక్రమును పూజించుచు ఎనిమిది లక్షలు జపము చేసిన యెడల అణిమాద్యష్ట సిద్ధులకు నాయకుడగును.

(9) మంత్రసిద్ధియైన పిమ్మట త్రికాలములయందును శ్రీ చక్రము పూజించుచు తొమ్మిదిలక్షలు జపముచేసిన యెడల సాక్షాద్రుద్రమూర్తియై తలంచిన మాత్రముననే సృష్టిస్థితి సంహారములు చేయగల సామర్థ్యము కలవాడగును. మరియు సర్వజన వంద్యుడగును వ్యయ్యుడగును. సౌభాగ్యము నొందువాడగునని జ్ఞానార్ణవతంత్రమందు చెప్పబడినది.

మంత్రానుభవ యోగములు

(1) శ్రీ చక్రమును త్రికాలములయందు యథావిధిగ పూజించుచు "క్లీం హ్రీం శ్రీం ఐం సౌః ఓం హ్రీం శ్రీం క్లీం ఐం సౌః శ్రీం హ్రీం క్లీం ఐం క్లీం సౌః అను మంత్రమును లక్షపర్యాయములు జపము చేసిన యెడల సమస్త కోరికలు నెరవేరును. సకల ప్రపంచము సులభముగ వశ్యమగును.

(2) శ్రీ చక్రమును యథాశాస్త్రముగ త్రికాలముల యందును పూజించుచు "ఓం క్లీం హ్రీం శ్రీం ఐం క్లీం సౌః శ్రీం హ్రీం క్లీం శ్రీం ఐం క్రొం క్లీం శ్రీం హుం" అనుమంత్రమును జపము చేసినయెడల ఈ జన్మమునందు సమస్త సుఖ భోగముల ననుభవించుచు పరమున సులభముగ మోక్షసిద్ధి యగును.

(3) శ్రీ చక్రమును యథాశాస్త్రముగా త్రికాలముల యందును పూజించుచు "శ్రీం హ్రీం క్లీం ఐం సౌః ఓం హ్రీం శ్రీం ఐం క్లీం సౌః సౌః ఐం క్లీం హ్రీం శ్రీం" అను మంత్రమును జపము చేయుచున్న యెడల సమస్తైశ్వర్యములు, అణిమాద్యష్టసిద్ధులు గలుగును.

(4) శ్రీ చక్రమును యథావిధిగా త్రికాలములయందును పూజించుచు "హ్రీం హ్స్రైః ఓం ఐం హ్రీం శ్రీం ఐం క్లీం సౌః శ్రీం హ్రీం ఐం హ్రీం హ్సాం హసాం శ్రీం" అను మంత్రమును జపము చేయుచున్న యెడల సర్వవంద్యుడును, ఐశ్వర్య వంతుడును భోగవంతుడును అగును. ఈజపముచే సర్వసిద్ధులు సులభముగ గలుగును.

(5) శ్రీ చక్రమును త్రికాలములయందు యథావిధిగ పూజించుచు "ఐం హ్రీం శ్రీం క్లీం సౌః ఓం క్లీం సౌః సౌః క్లీం ఐం సౌః క్లీం శ్రీం హ్రీం ఐం" అను మంత్రమును జపము చేయుచున్న యెడల సమస్త విద్యలు సులభముగ సంప్రాప్తించును. త్రికాల జ్ఞానసంపన్నత్వము, ఐశ్వర్యము గలుగును" "అశృతాన్యపి శాస్త్రాణి జిహ్వాగ్రే తిష్ఠంత్యేవసంశయః" అన్నట్లు ఈ మంత్రములు జపముచేయువారు తమ జన్మలో కనివిని యెరుగని శాస్త్రమును గూడ జిహ్వాగ్రముందుండునని తంత్రమతము.

ఉపాసిత మంత్ర భేదములు

(6) శ్రీ చక్రమును పూజించుచు "క ఏ శ్రీం హసకల హ్రీం క్లీం హసకహల హ్రీం సౌః సకల హ్రీం" అను మంత్రమును అపరాజితాదేవి జపించి సర్వసిద్ధులను బడసెను.

(7) శ్రీ చక్రమును త్రికాలములయందును యథావిధిగ పూజించుచు "హ్రీం హ్స్రైం సౌం హ్రీం సౌ హ్స్రైం క్లీం హసకహల హ్రీం హ్రీం హ్రీం సౌః సౌః హసకహల హ్రీం క్లీం హ్స్రైం సౌం సౌం హ్స్రైంహ్రీం" అనుమంత్రమును బ్రహ్మదేవుడు ఉపాసించి యున్నాడు.

(8) శ్రీ చక్రమును త్రికాలములయందు పూజించుచు, "హ సకల హ్రీం హ సకహల హ్రీం సకల హ్రీం" అను మంత్రమును లోపాముద్రాదేవి ఉపాసించెను.

(9) శ్రీ చక్రమును త్రికాలములయందును పూజించుచు, 'క హ ఏ ఈ ల హ్రీం హ క ఏ ఈ ల హ్రీం సక ఏ ఈ ల హ్రీం' అను మంత్రమును మనువు ఉపాసించెను.

(10) శ్రీ చక్రమును త్రికాలములయందును పూజించుచు, స హ క ఏ ఈ ల హ్రీం స హక క హ ఏ ఈ ల హ్రీం హ స క ఏ ఈ ల హ్రీం' అను మంత్రమును చంద్రుడు ఉపాసించెను.

(11) శ్రీ చక్రమును త్రికాలములయందును పూజించుచు, 'హ స క ఏ ఈ ల హ్రీం హ సక హే ఈ ల హ్రీం స హ క ఏ ఈ ల హ్రీం' అను మంత్రమును కుబేరుడు ఉపాసించెను.

(12) శ్రీ చక్రమును త్రికాలములయందును పూజించుచు, 'క ఈ ల హ్రీం హ స క హ ల హ్రీం సక హ సకల హ్రీం' అను మంత్రమును అగస్త్యుడు ఉపాసించెను.

(13) శ్రీ చక్రము త్రికాలములయందును పూజించుచు ' స ఏ ఈ ల హ్రీం స హక హల హ్రీం సకల హ్రీం' అనుమంత్రమును నందీశ్వరుడు ఉపాసించెను.

(14) శ్రీ చక్రమును త్రికాలములయందును పూజించుచు, 'హ స కల హ్రీం స హ క హల హ్రీం' అను మంత్రమును సూర్యభగవానుడు ఉపాసించెను.

(15) శ్రీ చక్రమును త్రికాలములయందు పూజించుచు, 'క ఏ ఈ ల హ్రీం హ స క హల హ్రీం సకల హ్రీం' అను మంత్రమును ఇంద్రుడు ఉపాసించెను.

(16) శ్రీ చక్రమును త్రికాలములయందు పూజించుచు, 'హ సకల హ్రీం హ సకహల హ్రీం సకల హ్రీం హసకల హసకహల సకల హ్రీం' అను మంత్రమును శంకరుడు ఉపాసించెను.

(17) శ్రీ చక్రమును త్రికాలములయందు పూజించుచు, 'క ఏ ఈ ల హ్రీం హసకల హ్రీం హక హల హ్రీం కహ ఐం ల హ్రీం హకల స హ్రీం' అను మంత్రమును రుద్రుడు ఉపాసించెను.

(18) శ్రీ చక్రమును త్రికాలములయందును పూజించుచు, " హ సకల హ్రీం హసకహల హ్రీం సకల హ్రీం సహకహల హ్రీం సహకహల హ్రీం సహకహల హ్రీం' అను మంత్రమును విష్ణుభగవానుడు ఉపాసించెను.

(19) శ్రీ చక్రమును త్రికాలములయందు పూజించు, "క ఏ ఈల హ్రీం హ కహల హ్రీం సకలహ్రీం" అను మంత్రమును దూర్వాసమహాముని ఉపాసించెను.

(20) శ్రీ చక్రమును త్రికాలములయందు పూజించుచు, "కహ ఏ ఈల హ్రీం హల ఈం హ్రీం సః ఏ ఈవి హ్రీం' అను మంత్రమును యమధర్మ రాజు ఉపాసించెను.

(21) శ్రీ చక్రమును త్రికాలములయందు పూజించుచు, "ఓం క్లీం హ్రీం శ్రీం ఐం క్లీం సౌః క ఏ ఈ ల హ్రీం హ సకహల హ్రీం సకల హ్రీం శ్రీం ఐం క్రొం శ్రీం ఈం హుం" అనుమంత్రమును మహాదేవుడు ఉపాసించెను.

Scanned with OKEN Scanner

మోక్షప్రద మంత్రభేదములు

(1) శ్రీ చక్రమును త్రికాలములయందును పూజించుచు "హసకల హ్రీం హ సకహల హ్రీం సకల హ్రీం" అను మంత్రమును జపము చేసిన యెడల మహాజ్ఞాన సిద్ధి గలుగును.

(2) శ్రీ చక్రమును త్రికాలముల యందును పూజించుచు. "ఏ క ఏ ఈ ల హ్రీం క్లీం హసకహల హ్రీం సౌః సకల హ్రీంహ్స్రాం హ్రౌం హంసః హ్రీం సకలహ్రీం సౌః హసకలహల హ్రీం క్లీం క ఏ ఈ ల హ్రీం ఐం" అను మంత్రమును జపము చేయుచున్న యెడల జ్ఞాన సిద్ధియు, మోక్షప్రాప్తియు సులభముగ గలుగును

కామ్యహోమ సాధనములు

(1) శ్రీ చక్రమును త్రికాలములయందును పూజించుచు. "హసకల హ్రీం హ సకహల హ్రీం సకల హ్రీం" అనుమంత్రమును జపముచేసి, పువ్వులు నెయ్యికలిపి పదివేల పర్యాయములు హోమము చేసిన యెడల దారిద్ర్యము తొలగును.

(2) శ్రీ చక్రమును ప్రతినిత్యము పూజించుచు. మూలమంత్రమును జపముచేసిన పిమ్మట, దాసాని పువ్వులు, నెయ్యికలిపి పదివేల పర్యాయములు హోమము చేసిన యెడల సర్వము వశమగును.

(3) శ్రీ చక్రమును ప్రతినిత్యము పూజించుచు, మూలమంత్రమునుజపము చేసిన తరువాత, రక్త చందనముతో పదివేల పర్యాయములు హోమముచేసిన యెడల రాజస్త్రీలు వశ్యమగుదురు.

(4) శ్రీ చక్రమును ప్రతినిత్యముపూజించుచు, మూల మంత్రమును జపముచేసిన పిమ్మట గుగ్గిలము, నెయ్యి కలిపిపదివేల పర్యాయములు హోమము చేసిన యెడల నాగస్త్రీలు వశ్యమగుదురు.

(5) శ్రీ చక్రమును ప్రతినిత్యముపూజించుచు మూల మంత్రమును జపము చేసిన పిమ్మట తెల్లఅగరు, నెయ్యి, కలిపి నలుబదివేల పర్యాయములు హోమము చేసినయెడల దేవస్త్రీలు వశ్యమగుదురు.

(6) శ్రీ చక్రమును ప్రతినిత్యమును పూజించుచు,మూల మంత్రమును జపము చేసిన పిమ్మట, పెరుగు నెయ్యి కలిపి పదివేల పర్యాయములు హోమముచేసిన యెడల సమస్త రోగములు నశించును.

(7) శ్రీ చక్రమును ప్రతినిత్యముపూజించుచు మూల మంత్రమును జపము చేసిన పిమ్మట, గోక్షీరములు నెయ్యికలిపి నలభైవేల పర్యాయములు హోమము చేసిన యెడల సమస్త అపమృత్యువులు తొలగి ఆయుర్వృద్ధి యగును

(8) శ్రీ చక్రమును ప్రతినిత్యముపూజించుచు, మూల మంత్రమును జపము చేసిన పిమ్మట గోక్షీరములు, తేనె, నెయ్యికలిపి లక్షపర్యాయములు హోమము చేసినయెడల సహజమృత్యువు గూడతొలగిఆయుర్వృద్ధి యగును.

(9) శ్రీ చక్రమును ప్రతినిత్యము పూజించుచు మూల మంత్రమును జపము చేసిన పిమ్మట లక్షహోమము పదివేల పర్యాయములు చేసినయెడల దారిద్ర్యము,భయము, పీడలు తొలగి రాజ్యప్రాప్తి గలుగును

(10) శ్రీ చక్రమును ప్రతినిత్యము పూజించుచు,మూల మంత్రమును జపముచేసిన తరువాత త్రిఫలములతో గాని, త్రిమధులతోగాని పదివేల పర్యాయములు హోమము చేసిన యెడలకలిసంతతముగను వివిధ కష్టములు తొలగును.

(11) శ్రీ చక్రమును ప్రతినిత్యము పూజించుచు, మూలమంత్రమును జపము చేసిన పిమ్మట తేనె, నెయ్యి కలిపి పదివేల పర్యాయములు హోమముచేసిన యెడల ధనవృద్ధి గలుగును.

(12) శ్రీ చక్రమును ప్రతినిత్యము పూజించుచుమూల మంత్రమును జపము చేసిన పిమ్మట, పెరుగు హేమాక్షిరసములతో పదివేలపర్యాయములు హోమము చేసిన యెడల ధనప్రాప్తి, సౌభాగ్య వృద్ధి గలుగును.

(13) శ్రీ చక్రమును ప్రతినిత్యము పూజించుచు, మూల మంత్రమును జపము చేసినపిమ్మట యెఱ్ఱకమలములతో లక్షపర్యాయములు హోమము చేసినయెడల అఖండైశ్వర్య ప్రాప్తిగలుగును.

(14) శ్రీ చక్రమును ప్రతినిత్యము పూజించుచు,మూల మంత్రమును జపము చేసిన పిమ్మట, తెల్ల కమలములతో పదివేల పర్యాయములు హోమము చేసిన ఐశ్వర్యము, సౌభాగ్యము గలుగును.

(15) శ్రీ చక్రమును ప్రతినిత్యము పూజించుచు,మూల మంత్రమును జపము చేసిన పిమ్మట తెల్లకలువ పువ్వులతో పదివేల పర్యాయములు హోమము చేసిన యెడల వాక్సిద్ధియు, ఐశ్వర్యము గలుగును

(16) శ్రీ చక్రమును ప్రతినిత్యము పూజించుచు, మూల మంత్రమును జపము చేసిన పిమ్మట [illegible] హోమము చేసిన యెడల సర్వవశ్యమగును.

(17) శ్రీ చక్రమును ప్రతినిత్యము పూజించుచు మూల మంత్రమును జపము చేసిన పిమ్మట యెఱ్ఱకలువ పువ్వులతో హోమము చేసిన యెడల రాజవశ్యమగును.

(18) శ్రీ చక్రమును ప్రతినిత్యము పూజించుచు, మూల మంత్రమును జపము చేసిన పిమ్మట నల్లకలువ పువ్వులతో పదివేల పర్యాయములు హోమము చేసిన యెడల దుష్ట జనవశ్యమగును.

(19) శ్రీ చక్రమును ప్రతినిత్యము పూజించుచు, మూలమంత్రమును జపము చేసిన పిమ్మట అరటిపండ్లతో లక్ష పర్యాయములు హోమము చేసిన యెడల పదిమంది వశ్య మగుదురు.

(20) శ్రీ చక్రమును ప్రతినిత్యము పూజించుచు, మూలమంత్రమును జపము చేసిన పిమ్మట ఖర్జూరఫలములతో లక్షపర్యాయములు హోమము చేసిన యెడల ఇరువదిమందిరాజులు వశ్యమగుదురు.

(21) శ్రీ చక్రమును ప్రతినిత్యము పూజించుచు, మూల మంత్రమును జపము చేసిన పిమ్మట మామిడిపండ్లతో లక్షపర్యాయములు హోమము చేసిన యెడల నాల్గు సముద్రముల మధ్యగల భూమండలమునందుగల సర్వజనవశ్యము గలుగును.

(22) శ్రీ చక్రమును ప్రతినిత్యము పూజించుచు, మూల మంత్రమును జపము చేసిన పిమ్మట పనసపండ్లతో లక్ష పర్యాయములు హోమము చేసిన యెడల ముగ్గురు రాజులు వశ్యమగుదురు.

(23) శ్రీ చక్రమును ప్రతినిత్యము పూజించుచు, మూల మంత్రమును జపము చేసిన పిమ్మట తిలలు ఆజ్యము కలిపి హోమము చేసిన యెడల కార్యసిద్ధియగును.

(24) శ్రీ చక్రమును ప్రతినిత్యము పూజించుచు, మూల మంత్రమును జపము చేసిన పిమ్మట ద్రాక్షాఫలములతో లక్షపర్యాయములు హోమము చేసిన యెడల అష్టసిద్ధులు గలుగును.

(25) శ్రీ చక్రమును ప్రతినిత్యము పూజించుచు, మూల మంత్రమును జపము చేసిన పిమ్మట తిలలు, తండులములు, నెయ్యి కలిపి పదివేల పర్యాయములు హోమము చేసిన యెడల గృహమునందుండు సమస్త దోషములు తొలగి సర్వోపద్రవములు శాంతించును.

Scanned with OKEN Scanner

(26) శ్రీ చక్రమును ప్రతినిత్యము పూజించుచు మూల మంత్రమును జపము చేసిన పిమ్మట గుగ్గిలముతో పదివేల పర్యాయములు హోమము చేసిన యెడల వివిధ దుఃఖములు నశించును.

(27) శ్రీ చక్రమును ప్రతినిత్యము పూజించుచు, మూల మంత్రమును జపము చేసిన పిమ్మట పంచదారతో పదివేలు పర్యాయములు హోమము చేసిన యెడల శత్రుస్తంభనము కలుగును.

శ్రీ చక్ర సాధనోపాయములు

(1) సిందూర రజసాది రక్తద్రవ్యములతో బిందువిరహితముగ శ్రీ చక్రమును వ్రాసి సాధ్యనామమును కామరాజకూటమితో విదర్భణముచేసి, మధ్యనుగల త్రికోణములో వ్రాసి, అందు సాధ్యప్రతిమ నుద్దేశించి పూజా జపాదులు ఏడు దినములు చేసిన యెడల మూడు యోజనముల దూరములోనున్న స్త్రీ కూడ వశ్యమగునని వామకేశ్వర తంత్రమందు గలదు.

(2) పైనవలెనే బిందు విరహితముగ శ్రీ చక్రమును వ్రాసి, అందు మధ్యను వశ్య క్రియాకర్మ భూతముగ సాధ్యమును మధ్య త్రికోణములో వ్రాసి, స్వతేజస్సుతో వ్యాప్తముచేసి అరుణీకృత మగునట్లు భావించుచు, రక్తాక్షత, రక్తగంధ, రక్త పుష్పములతో పూజించుచు, మూలమంత్రమును ఏడు దినములు జపముచేసిన యెడల సర్వసౌభాగ్య సుందరుడగును.

(3) బిందువిరహితముగ శ్రీ చక్రమునువ్రాసి, అందు మధ్యను కామకళా మంత్రములతో సాధ్యనామమును విదర్భణముచేసి, వ్రాసి ఆ మంత్రమునకు రక్త పుష్ప రక్తగంధ, రక్తాక్షరములతో పూజచేయుచు, మూలమంత్రమును కామకళా ధ్యానయోగముతో జపముచేసిన యెడల ఏడు దినములలో మనస్సులో ఉద్దేశించిన వ్యక్తిని వశ్యము చేసుకొను సామర్థ్యము గలుగును.

(4) శ్రీ చక్రమును ప్రతినిత్యము పూజించుచు మూల మంత్రమును జపము చేయుచు, గోరోచనము, కుంకుమపువ్వు వీటిని సమభాగములుగ కలిపి దానికి సమభాగముగ చందనమును కలిపిన తిలకమగును. ఆతిలకమును మూలమంత్రముతో 108 పర్యాయములు అభిమంత్రించి ధరించవలయును. పిమ్మట వెంటనే ఎవని చూచినను ఎవనితో మాట్లాడినను ఎవనిని తాకినను ఎవనిని ధ్యానముచేసినను వానివశ్యము యగును.

(5) శ్రీ చక్రమును ప్రతినిత్యము పూజించుచు మూలమంత్రమును జపముచేసి, పిమ్మట పుష్పముగాని, ఫలమునుగాని, పానద్రవ్యముగాని గంధమునుగాని వస్త్రమునుగాని, 108 పర్యాయములు అభిమంత్రించి యెవరికి యిచ్చినవారు తప్పక వశ్యమగుదురు.

(6) భూర్జపత్రము మున్నగువాని యందు శ్రీ చక్రమును వ్రాసి చక్రబాహ్యము నందు అకారాది క్షకారాంతముగ మాతృకలను వ్రాసి, ఆ శ్రీ చక్రమును యథావిధిగ పూజించి, మూలమంత్రమును జపించి, ఆ జపమును ఆ మంత్రమునకు సమంత్రకముగ దత్తతచేసి ఆ శ్రీ చక్రమును బాహుమూలమునందు ధరించిన యెడల శత్రువుల వల్లగాని వ్యాఘ్రాది జంతువులవల్లగాని అవధ్యుడగును.

(7) భూర్జపత్రము మున్నగు వానియందు ఐదు శ్రీచక్రములను చేయవలయును పిమ్మట నా శ్రీ చక్రమందు నగరాది సాధ్యనామమును మూలమంత్రముతో విదర్భణ క్రమముగా సంపుటముచేసి యాచక్ర బాహ్యమందు వ్రాయవలయును. తరువాత ఆ ఐదు శ్రీ చక్రములకు ప్రాణ ప్రతిష్ఠ - కళాన్యాస - జీవన్యాసాదులుచేసి, ఏడు దినములు యథావిధిగా పూజించి మూలమంత్రమును జపముచేసి, యా జపమును యంత్రములకు ధారాదత్తము చేయవలయును.. పిమ్మట నా యంత్రములలో నొక యంత్రమును నగరమధ్య మందును. మిగిలిన నాల్గుయంత్రములను నగరమునకు వెలుపల భాగమున నాల్గు దిశలయందు పాతిపెట్టవలయును. ఇట్లు చేయుటచే ఆ నాల్గు యంత్రముల మధ్యనుగల యానగరమందలి సర్వజనులు వశ్యమగుదురు. ఈ ప్రకారముగా గ్రామమునకు చేసిన గ్రామమునందలి సర్వజనులు వశ్యులగుదురు. పట్టణమునకు చేసిన యెడల నాపట్టణమందలి సర్వజనులు వశ్యమగుదురు. దేశమునకు చేసిన యెడల నా దేశములోని సర్వజనులు వశ్యులగుదురు. చతుస్సముద్రమధ్యమందుగల జనముకూడ పై ప్రకారము చేసిన యెడల వశ్యులగుదురని వామకేశ్వర తంత్రమందుగలదు. ఈ చతుస్సముద్ర మధ్యనుంలు భూమి యందలి వశ్యకర్మకు గాను ఆరుమాసములు శ్రీ చక్రములను పూజించవలయునని మాత్రము చెప్పబడినది.

(8) భూర్జపత్రము మున్నగువాని యందు పీత ద్రవ్యములతో శ్రీ చక్రమును, మధ్యను సాధ్యశత నామమును వ్రాసి, తూర్పుదిశను కూర్చుని, పీత పుష్ప - పీతాక్షత పీత గంధాదులతో పూజించి. మూలమంత్రమును జపము చేసి యంత్రమునకు ధారాదత్తముచేసి పిమ్మట నాయంత్రము ధరించిన శత్రుమూల స్తంభనమగును.

(9) మహిషపురీష అశ్వపురీషములను గోమూత్రముతో సమ్మేళనము జేసి దానితో శ్రీ చక్రమువ్రాసి, "దేవ దత్తయజ్ఞదత్తా విద్వేషాయ అని విధిగ సాధ్యమును వ్రాసి; "దేవదత్తయజ్ఞదత్తా విద్వేషాయ" అని విధిగ సాధ్యమును వ్రాసి ఆ చక్రమునకు పూరాదికములనుచేసి, జపస్మరణముచేసి పిమ్మట నాచక్రమును శరీరమందు పెట్టిన యెడల విద్వేషణమగును.

(10) కాకి ఈక కలముతో గోరోచనముతో నీల వస్త్రమునందు శ్రీ చక్రమును వ్రాసి, సాధ్యనామమును సంయోగముచేసి పూజించి. ఆ వస్త్రమును నీలసూత్రముతో కట్టి దానికాక కంఠమునకట్టి ఆకాశమున ఎగురవేసిన యెడల శత్రువునకు ఉచ్చాటన మగును.

సుగంధిం పుష్టి వర్ధనం ఉర్వారుక మివబంధ నాన్మృత్యోర్ముక్షీయ మామృతాత్ ।

ప్రతినిత్యము గాయత్రీ మంత్రమును యథాశాస్త్రీయముగ పూజించుచు ఈ శక్తిని గాయత్రీ మహామంత్రమును జపము చేసిన యెడల మనోవాంఛాసిద్ధి, ఋణ రోగ కలహ శత్రుత్వాది బాధలు తొలగుట, సివిల్ క్రిమినల్ మున్నగు కోర్టువ్యవహారములలో జయము, దీర్ఘవ్యాధులు, అసాధ్యవ్యాధులు నశించుట, అభిచారిక దోషనివారణము, వివిధోపద్రవ మహోపద్రవశాంతి, అపమృత్యు భయ నివారణము మున్నగునవి గలుగును, అణిమాద్యష్టసిద్ధులును, దీర్ఘాయుష్యమును ఆరోగ్య సౌఖ్య విజయములను, ఈ జన్మమున సర్వ సౌఖ్యములును, అంత్యమున సామ్రాజ్యప దంబును మోక్షమును గలుగ జేయును.

శాప విమోచన మంత్రములు

బ్రహ్మశాపవిమోచన మంత్రము :– అస్య శ్రీ బ్రహ్మశాప విమోచన మంత్రస్య, నిగ్రహాను గ్రహకర్తా ప్రజాపతిఋషిః । కామదుఘా గాయత్రీ ఛందః । బ్రహ్మశాప విమోచనీ గాయత్రీశక్తిః । సవితాదేవతా । బ్రహ్మ శాపవిమోచనార్థేజ పేవినియోగః

మంత్రము :– సవితుర్బ్రహ్మమేత్యుపాసనా త్ద్బ్రహ్మవిదో ముస్తా ప్రయతంతిధీరాః । సుమనసావాచాయ మాగ్రతః బ్రహ్మశాపాద్విముక్తాభవ.

విశ్వామిత్ర శాప విమోచన మంత్రము

అస్య శ్రీ విశ్వామిత్ర శాపవిమోచన మంత్రస్య, నూతన సృష్టికర్తా విశ్వామిత్రఋషిః । వాగ్దేహాగాయత్రీ ఛందః । భుక్తిముక్తి ప్రదావిశ్వామిత్రానుగృహీ తాగాయత్రీ శక్తిః । సవితాదేవతా । విశ్వామిత్రశాపవిమోచనార్థే జపేవినియోగః ।

మంత్రము :– తత్ర్యాని వాంగేష్వగ్ని చితోధియాంసః । త్రిగర్భ్యంయ దుద్భవాం దేవాశ్చోవిరే విశ్వసృష్టింతాం కళ్యాణీం సృష్టికరీం ప్రపద్యేయమ్మ ఖాన్నిసృతో వేదగర్భః । ఓం గాయత్రీత్వం విశ్వామిత్ర శాపాద్విముక్తాభవ ॥

వసిష్ఠ శాప విమోచన మంత్రము

ఓం వసిష్ఠ శాపవిమోచన మంత్రస్య, వసిష్ఠఋషిః । విశ్వోద్భవా గాయత్రీ ఛందః । వసిష్ఠాను గ్రహితా గాయత్రీశక్తిః సవితాదేవతా । వసిష్ఠ శాప విమోచనార్థే జపేవినియోగః ।

మంత్రము :– తత్ర్యనివాంగేష్వగ్ని చితోధియాంసః, ధ్యాయన్తివిప్రా యుధావిభ్రతే । జనానతోకో పరమం తశక్యత్ । గాయత్రీ మాహాత్మ్యర సుత్త మంచథామ । ఓం గాయత్రీ వసిష్ఠ శాపాద్విముక్తాభవ.

అహమాత్మాం మహజ్జ్యోతి రన్యజ్జ్యోతి రహంశివః ।
ఆత్మజ్యోతిరహం శుక్లం శుక్ల జ్యోతిర సోహమోం ।
అహో విష్ణు మహేశో దివ్యసిద్ధే సరస్వతి ।
అజరే అమరేచైవ దివ్యయోనే నమోస్తుతే ॥

ఈ బ్రహ్మశాప, విశ్వామిత్రశాప, వసిష్ఠ శాప మంత్రములను ముందుగా జపము చేసి, శాపనివృత్తమైన పిమ్మట గాయత్రీ మంత్రమును యథాశాస్త్రీయముగా పురశ్చరణము చేసిన యెడల గాయత్రీమంత్ర యంత్రములు తప్పక సిద్ధించును. పూర్వ మొకప్పుడు గాయత్రీదేవి మంత్రమునకు బ్రహ్మ, విశ్వామిత్రుడు, వసిష్ఠుడు శాపము నిచ్చియున్నారు. కనుక ఈ శాపవిమోచన మంత్రములను జపము చేయకుండా గాయత్రీ మంత్రమును.

"శతలక్షం ప్రజాప్యాపి గాయత్రీ నసిద్ధ్యతి"

అను న్యాయానుసారము మూడు లక్షలు జపించినను సిద్ధించదను రహస్యతమ విషయమును యెల్లరు గుర్తుంచుకొనవలసినదని కోరుచున్నారు.

గాయత్రీ మంత్రసిద్ధిక్రమము

ఈ గాయత్రీ మంత్రమును ముందుగా ఒక లక్షపర్యాయములు జపము చేసి, పిమ్మట, గాయత్రీ మంత్రములోనున్న ఇరువది నాల్గక్షరములను వేర్వేరుగా ఒక్కొక్క అక్షరమునకు ఒక్కొక్క లక్ష పర్యాయములు జపము చేసి తిరుగ సమిష్టి మంత్రమును మూడు లక్షల పర్యాయములు జపము చేయవలయును తరువాత జపదశాంశము హోమమును, హోమదశాంశము మార్జనమును, మార్జనదశాంశము తర్పణమును తర్పణ దశాంశము విప్రభోజనమును చేసిన యెడల గాయత్రీ మంత్రము సిద్ధించును. గాయత్రీ మంత్రమును పురశ్చరణ చేయు కాలములో ప్రతినిత్యము గాయత్రీ యంత్రమునకు యథాశాస్త్రీయముగా పూజను చేయవలయును.

చతుర్వింశతి వర్ణానాం ఋష్యాదిన్యాసః

1. తత్కారస్య వసిష్ఠఋషిః, గాయత్రీఛందః ।, అగ్నిర్దేవతా, అంబీజం, ప్రహ్లాదినీశక్తిః, చమ్పకవర్ణః, పృథ్వీతత్త్వం. ఉదాత్తస్వరః త్రిమూర్త్యాత్మకః మోక్షార్థే వినియోగః । ధ్యానం । శ్లో । తత్కారం చంపకం పీతం బ్రహ్మ విష్ణు శివాత్మకం । శాన్తం పద్మాసనారూఢం ధ్యాయేత్స్వస్థానసంస్థితం । ఇతి ।
2. సకారస్య భరద్వాజ ఋషిః ఉష్ణిక్ఛందః వాయుర్దేవతా, ఈం బీజం, ప్రభాశక్తిః । అపస్తత్త్వం, అనుదాత్తస్వరః వాయ్వాత్మకః, ఉపపాతక నాశనే వినియోగః । ధ్యానం । శ్లో । సకారం చింతయేచ్ఛాన్తం అతసీపుష్పం సన్నిభం । పద్మ మధ్యస్థితం కామ్యముపపాతక నాశనం । ఇతి ।
3. వికారస్య గౌతమఋషిః అనుష్టుప్ఛందః, సోమోదేవతా, ఉం బీజం, సత్యాశక్తిః, విద్రుమవర్ణః, తేజస్తత్త్వం, అనుదాత్తస్వరః, సోమాత్మకః, మహాపాతక నాశనే వినియోగః । ధ్యానం । శ్లో । వికారం కపిలం చిన్త్యం కమలాసన సంస్థితం । ధ్యాయేచ్ఛాన్తం ద్విజశ్రేష్ఠ మహాపాతక నాశనం । ఇతి ।
4. తుకారస్య, భృగుఋషిః, బృహతీఛందః, ఈశానోదేవతా । జాం బీజం, విశ్వభద్రశక్తిః, స్ఫటికవర్ణః, వాయుస్తత్త్వం, ఉదాత్తస్వరః, విద్యాధరాత్మకః । గ్రహరోగ వినాశేవినియోగః । ధ్యానం । శ్లో । తుకారం చింతయే ప్రాజ్ఞః ఇంద్ర నీలసమప్రభం నిర్దహేత్సర్వదుఃఖన్తు గ్రహరోగ సముద్భవం । ఇతి ।
5. ర్వకారస్య, శాండిల్య ఋషిః పంక్తిశ్ఛందః ఆదిత్యోదేవతా, గంధస్తత్త్వంసంబీజం, విలాసినీశక్తిః, పద్మవర్ణః, ఆకాశస్తత్త్వం, ఉదాత్తస్వరః సోమాత్మకః భ్రూణహత్యా వినాశనే వినియోగః । ధ్యానం । శ్లో । వకారం వహ్నిదీప్తాభం చింత యిత్వా విచ క్షణః । భ్రూణహత్యాకృతం పాపం తత్ క్షణాదేవనాశయేత్ । ఇతి ।
6. రేకారస్య, రోహితఋషిః, త్రిష్టుప్ఛందః, బృహతీదేవతా, జంబీజం, ప్రభావతీశక్తిః, తరుణాదిత్యవర్ణః, గంధస్తత్త్వం, స్వరితస్వరః, వరుణాత్మకః, అగమ్యాగమన దోషవినాశనే వినియోగః । ధ్యానం । శ్లో । రేకారం విమలం ధ్యాయేచ్ఛుద్ధస్ఫటిక సన్నిభం । పాపంనశ్యతి తత్క్షిప్రమగమ్యా గమనోద్భవం । ఇతి ।
7. ణికారస్య, గర్గఋషిః, జగతీఛందః, పితరోదేవతా, ఖం బీజం, జయాశక్తిః । శంఖవర్ణః, వాయుస్తత్త్వం, స్వరితస్వరః.

Scanned with OKEN Scanner

శ్రీ అష్టముఖ గండభేరుండ జ్వాలా నృసింహ మహా యంత్రము – మహామంత్రము

మూలమంత్రము

ఓం హ్రీం క్ష్రౌం హ్రీం ఓం రం రం రం రం రం జ్వం జ్వం జ్వాలామాలినేవజ్రనఖాయ తీక్ష్ణదంష్ట్రాయ జ్వాలా నృసింహాయహ్రీం హుంఫట్ స్వాహా॥

యంత్రమహిమ

శ్రీ అష్టముఖ, గండభేరుండ జ్వాలానృసింహ మహా యంత్రముగల ఈ కాగితమును పటముగా కట్టించుకొని గృహములోను, సినిమా హాలులోను, మిల్లులు ఫ్యాక్టరీలు, మొదలైన వాటియందు వుంచుకొని పుష్పములతో అలంకరించి ప్రతి రోజూ నమస్కరించి ఎవరి కార్యక్రమములు వారు చేసుకొను చుండిన యెడల గ్రహ దోషాలు, గృహదోషాలు మొదలైన సమస్తదోషాలు తొలగిపోయి ఆత్మరక్షణ,వృత్తి, ఉద్యోగ వ్యాపారాదుల యందు అభివృద్ధి అధికధనలాభము, శత్రువిజయము, కీర్తి ప్రతిష్ఠలు మొదలగు శుభఫలితము లెన్నో లభించును.

మంత్రసిద్ధి క్రమము

ఈ మహాయంత్రము పటముగా కట్టించుకొని పూజించు కొనవచ్చును, లేదా రాగి రేకుమీద ఈ యంత్రము చక్కగా చెక్కించుకొని పూజించుకొనుచు మూలమంత్రమును రోజుకు వేయియెనిమిదిసార్లు చొప్పున ప్రతి రోజూ విడవకుండా ఒక లక్ష జపము పూర్తి చేసి హోమము తర్పణము మార్జనాదులు చేసి యథాశక్తిగా అన్న దానము చేసినయెడల మంత్రము సిద్ధించును. మంత్రసిద్ధిని పొందినవారికి ఈ లోకములో లభించని దేదియు యుండదు. అంత్యములో విష్ణు సాన్నిధ్యముపొందెదరు.

మూలమంత్రము రోజుకు వెయ్యి ఎనిమిదిసార్లు చొప్పున ఒక లక్ష జపించ లేనివారు ఈ యంత్రముగల కాగితం పటము ముందు కూర్చొని రోజుకి నూట ఎనిమిదిసార్లు మూల మంత్రమును జపము చేయుచూ " పత్రం పుష్పం ఫలం తోయం" అను శాస్త్రానుసారం యథాశక్తిగా భక్తి,శ్రద్ధలతో పండ్లు, పటికబెల్లం, కొబ్బరికాయ మొదలైన ఏదో ఒక నైవేద్యమును చెల్లించుచు నమస్కరించుచుండిన ఎడల జన్మజన్మాంతరముల నుండి వెంటాడుచున్న మహాపాతకములు హరించి పోవును. సర్వజనులు వశ్యమై యుండెదరు. ఉద్యోగ, వృత్తి వ్యాపారాదుల యందు గొప్ప అభివృద్ధి కలుగును. ఆకస్మిక ధనలాభము కలుగును. సర్వ శత్రువులు పటాపంచలై పోవుదురు. కీర్తి ప్రతిష్ఠలులభించును. పుత్రపౌత్రాభివృద్ధిగా వృద్ధి చెందుచూ ఐశ్వర్యవంతులై వుండెదరు. సివిల్,క్రిమినల్ మున్నగు వ్యాజ్యము లలో అఖండవిజయము లభించును. ఈ మహాయంత్ర మంత్ర మహిమలు వర్ణనా తీతమైనవి.

మూలమంత్ర ప్రయోజనము

ప్రతి రోజూ మూలమంత్రము జపము చేయుచున్న వారు మంచినీటిని ఈ మూలమంత్రములో అభిమంత్రించి రోగులకు యిచ్చి త్రాగించుచున్న యెడల దీర్ఘ రోగములు, మొండి వ్యాధులు హరించిపోవును.

విభూతిని మూలమంత్రములో అభిమంత్రించి భూత, ప్రేత, పిశాచబాధలు గలవారి నొసట తిలకముగా పెట్టుచున్న యెడల భూత, ప్రేత, పిశాచ బాధలు తొలగిపోవును.

మూలమంత్రములో అభిమంత్రించిన విభూతిని నొసట తిలకముగా ధరించి కోర్టు వ్యవహారములకుగాని తదితర కార్యములకుగాని వెళ్ళిన యెడల జయప్రదముగా నెరవేరును. యెంతటి కఠినులైనా వీరికి వశ్యమై అనుకూలముగా ప్రవర్తించెదరు.

ఈ మూలమంత్రమును జపించువారు ఈ యంత్రము వెనుకనున్న శ్రీ సుదర్శన మహాయంత్రమునకు చెప్పబడిన మూలమంత్రము కూడా ప్రతి రోజూ విడవకుండా నూట ఎనిమిదిసార్లు జపిస్తూవుంటే అద్భుతమైన మహాశక్తిమంతు లౌతారు. అతి తొందరగా ఆశ్చర్యకరమైన శుభఫలితాలు పొందుతారు. వీరు ప్రారంభించిన ప్రతి కార్యము జయ ప్రదముగా లాభప్రదముగా నెరవేరుతుంది. అతి తొందరలో ఐశ్వర్యవంతు లౌతారు. కీర్తి ప్రతిష్ఠలు ప్రజలలో పలుకుబడి సభాపూజ్యత లభిస్తుంది.

శ్రీ గాయత్రీ మహాయంత్రము

శ్లో ॥ వేదమాతా చ గాయత్రీ మంత్రమాలాత్రయక్షరీ ॥
అను వ్యాయానుసారముగను
శ్లో ॥ తద్ జ్ఞానార్థ ముపాయాతా విద్యాలోకే చతుర్దశప్రోక్తా!
తా నృపచ సారభూతః వేదస్త్రతాపిగాయత్రీ ॥

అని భాసురానందనాథులు చెప్పినట్లుగ చతుర్దశవిద్యలకును; వేదములకును సారభూతమైన గాయత్రీ మహాదేవి "వేదమాత" యను విషయము సర్వజన విదితము మాఱియు "నగాయత్ర్యా పరం మంత్రం"

ఇత్యాది వచన ప్రమాణముంచే గాయత్రీ మంత్రముకంటె శ్రేష్ఠమైన మంత్రములుముల్లోకములందునులేదు. ఈ గాయత్రీదేవి బ్రాహ్మ్యము నిచ్చునదియును, ఇహపర సాధకంబును, సర్వశ్రేయో నిదానంబును యగును. ఈశ్రీగాయత్రీ మంత్రో పాస్తిని ఉపనయ

నము మొదలు యావజ్జీవము అవశ్య కర్తవ్యమను విషయముగూడ సకలజన విదితమే గనుక, ఈ గాయత్రీదేవిని గుఱించి విశేషముగా వ్రాయుటయనవసరము.

ఈ గాయత్రీదేవియొక్క మహామంత్రము పెక్కు పాఠభేదములను పొందియున్నది. అందు ముఖ్యముగా నేటి కాలములో (1) త్రిపదాగాయత్రి (2) చతుష్పాద గాయత్రి (3) శతాక్షరిగాయత్రి మంత్రములు మిక్కిలి ప్రచారములోనున్నవి. ఈ గాయత్రీదేవి యంత్రముగూడ తంత్రశాస్త్ర గ్రంథములందు పెక్కు తెఱంగుల చెప్పబడియున్నది.

ఈ గాయత్రీ మహామంత్రమును విశ్వామిత్రుడు, వశిష్ఠుడు మున్నగు మన మహర్షులుపాసించి బ్రహ్మజ్ఞాన సంపన్నులైయున్న విషయమ్ము ఎల్లరు నెఱింగిన విషయమే. ఈ గాయత్రీ మంత్రమును సిద్ధిజేసికొని, గాయత్రీదేవియొక్క ప్రభావముచే విశ్వామిత్రుడు సృష్టికి ప్రతిసృష్టిని జేసినను విషయమును, ఇతర మహర్షులు గాయత్రీ మంత్రమునుపాసించి, తచ్ఛక్తి సామర్థ్య ప్రభావమువలనే నిగ్రహానుగ్రహసమర్థులును, శాపానుగ్రహముల నివ్వ సామర్థ్యము గలవారైరను సది ఎల్లరు నెఱింగిన విషయమే గనుక గాయత్రీ మంత్రయంత్రములతో సమానమైన మంత్రయంత్రములు ముల్లోకములందేగాక చతుర్దశ భువనముల యందును లేవను విషయము నిస్సంశయము.

ఈ గాయత్రీ యంత్రమును చక్కగా రాగి రేకుపై వేయించి, గాని, ఈయంత్ర కాగితమునే పటముగా కట్టించిగాని, ప్రతినిత్యము ఉదయాస్త సమయములందు సందర్శించుచు భక్తి శ్రద్ధలతో నమస్కరించుచున్న యెడల శ్రీ గాయత్రీదేవి యొక్క అనుగ్రహముచే సౌఖ్యము, ఆరోగ్యము, దారిద్ర్య నిర్మూలనము, ఐశ్వర్య ప్రాప్తి, పూర్వజన్మయందలి పాతకోపపాతకాదులచే జన్యమైన దీర్ఘవ్యాధులు నశించుట, భూత ప్రేత పిశాచాది గ్రహభయ నివారణము మున్నగునవి గలుగుచుండుటయే గాక సమస్త కోరికలు నెరవేరుచుండును.

ఇంతియగాక ఈ యంత్రమునకు ప్రతినిత్యము త్రికాలములయందును భక్తి శ్రద్ధలతో "పత్రం పుష్పం ఫలం తోయం" అను న్యాయానుసారము పత్రము పుష్పము, ఫలము, ఉదకము, కుంకుమ, అక్షతలు, ధూప దీపాదులు మున్నగు వానిని సమర్పించి, శ్రీ గాయత్రీదేవిని ధ్యానించి నమస్కారము చేయుచున్న యెడల వివిధ సృష్టికోరికలు నెఱవేరుచు, పూర్వ జన్మమందలి మహాపాతకోపపాతకాదులచే జనించిన సమస్త వ్యాధులు దీర్ఘవ్యాధులు తొలగుట, గ్రహదోష నివారణము, దారిద్ర్య నివృత్తి, ఐశ్వర్యప్రాప్తి సర్వత్ర విజయోత్సాహములు గలుగును. మఱియు ఋణరోగ కలహశత్రుత్వ మనోవికలత్వములు తొలగి పోవును. మఱియు ఈ గాయత్రీ మహాయంత్రమునకు ప్రతినిత్యము త్రికాలముల యందును యథావిధిగా లమిత్యాది పంచపూజలను చేసి మూలమంత్రమును జపము చేసిన యెడల ఈ జన్మమందు సమస్తములగు సృష్టికోరికలునెరవేఱుచుండుటయేగాక, అణిమాద్యష్ట సిద్ధులు, బ్రహ్మత్వసిద్ధి మున్నగునవి గలుగును. మరియు ఈ జన్మమందు సమస్తకోరికలు నెరవేరుచు, తుదకు సామ్రాజ్యప్రాప్తి కలుగుటయేగాక పరమపదము నధిష్ఠించు వారుగూడానగుదురు.

శ్రీ గాయత్రీ పంచపూజ

ఓం లం పృథివీ తత్త్వాత్మికాయై గంధ తన్మాత్ర ప్రకృత్యానందాత్మికాయై శ్రీ గాయత్రీ మహాదేవ్యై గంధం సమర్పయామి నమః।

ఓం హం ఆకాశతత్త్వాత్మి కాయై శబ్దతన్మాత్ర ప్రకృత్యానందాత్మి కాయై శ్రీ గాయత్రీ మహాదేవ్యై పుష్పం సమర్పయామి నమః।

ఓం యం వాయుతత్త్వాత్మికాయై స్పర్శతన్మాత్ర ప్రకృత్యానందాత్మికాయై శ్రీ గాయత్రీ మహాదేవ్యై ధూప మాఘ్రాపయామి నమః।

ఓం రం వహ్నితత్త్వాత్మికాయై తైజసతన్మాత్ర ప్రకృత్యానందాత్మికాయై శ్రీగాయత్రీమహాదేవ్యై దీపందర్శయామినమః

ఓం వం అమృతతత్త్వాత్మికాయై అమృతతన్మాత్ర ప్రకృత్యానందాత్మి కాయై శ్రీ గాయత్రీ మహాదేవ్యై అమృతోపహార నైవేద్యం సమర్పయామి నమః।

ఓం సం సర్వతత్త్వాత్మికాయై సర్వతన్మాత్ర ప్రకృత్యానందాత్మికయై

శ్రీ గాయత్రీ మహాదేవ్యై తాంబూలాది సర్వోపచార పూజాం సమర్పయామినమః।

శ్రీ గాయత్రీ మహామంత్రవిధానము

ఆచమ్య, ప్రాణానాయమ్య, దేశ కాలౌసంకీర్త్య, శ్రీ మానాముక గోత్రఃఅముకశర్మ నామధేయోఽహం మమాఽత్మనః సకుటుంబస్య కాయిక వాచిక మానసిక సాంసర్గిక చతుర్విధపాతక దురితక్షయద్వారా ధర్మార్థ కామమోక్ష చతుర్విధ ఫలపురుషార్థ సిద్ధ్యర్థం శ్రీ గాయత్రీ మహాదేవి ప్రసన్నతాప్రాప్తి పూర్వక శ్రీ గాయత్రీ మహాదేవి ప్రసాద సిద్ధ్యర్థం. శ్రీ గాయత్రీ మహాదేవి ప్రసాదేన మమాత్మనః సకుటుంబస్య సర్వాపచ్ఛాంతి పూర్వక దీర్ఘాయుర్విపుల ధనకళత్రపుత్ర పౌత్రాద్యనవచ్ఛిన్న సంతతి వృద్ధి స్థిరలక్ష్మీ కీర్తి లాభ శత్రుపరాజయాది సదభీష్ట ఫలసిద్ధ్యర్థం. మమ మనోభీష్ట సిద్ధ్యర్థం చ శ్రీ గాయత్రీ మహామంత్రజపంకరిష్యే

అస్య శ్రీ గాయత్రీ మహామంత్రస్య। బ్రహ్మ ఋషిః। దేవి గాయత్రీ ఛందః। గాయత్రీ సావిత్రీ సరస్వత్యోదేవతా। ఓం బీజం। స్వరాశ్శక్తయః। బిందవః కీలకం। మమ గాయత్రీ సావిత్రీ సరస్వతీ ప్రసాద సిద్ధ్యర్థే జపే వినియోగః।

కరన్యాసము

ఓం తత్సవితుః బ్రహ్మాత్మనే అంగుష్ఠాభ్యాం నమః
వరేణ్యం విష్ణ్వాత్మనే తర్జనీభ్యాం నమః
భర్గోదేవస్య రుద్రాత్మనే మధ్య మాభ్యాం నమః
ధీమహి సత్యాత్మనే. అనామి కాభ్యాం నమః
ధియోయోనః జ్ఞానాత్మనే కనిష్ఠ కాభ్యాం నమః
ప్రచోదయాత్ సర్వాత్మనే కరతలకరపృష్ఠాభ్యాం నమః

హృదయాది న్యాసము

ఓం తత్సవితుః బ్రహ్మాత్మనే హృదయాయనమః
వరేణ్యం విష్ణ్వాత్మనే శిరసేస్వాహా
భర్గోదేవస్య రుద్రాత్మనే శిఖాయై వషట్
ధీమహి సత్యాత్మనే కవచాయహుం
ధియోయోనః జ్ఞానాత్మనే నేత్రత్రయాయవౌషట్
ప్రచోదయాత్ సర్వాత్మనే అస్త్రాయఫట్।

దిగ్బంధనము

ఓం భూర్భువస్సువరోమితి దిగ్బంధః। కలోక్తముద్రాః ప్రదర్శ్య ధ్యాయేత్।

ధ్యానము

శ్లో॥ ముక్తావిద్రుమ హేమనీలధవళచ్ఛాయై ర్ముఖై స్త్రీక్షణై
ర్యుక్తామిందు నిబద్ధరత్నమకుటాం తత్త్వార్థ వర్ణాత్మికాం

Scanned with OKEN Scanner

గాయత్రీం వరదా భయాంకుశకశా శ్శూలం
కపాలం గదాం
శంఖంచక్రమథారవిందయుగళం హస్తైర్వహంతీం భజే
ఇతిధ్యాత్వా, లమిత్యాది మానసోపచారైస్సంపూజయేత్।

మూలమంత్రము

ఓం తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్యధీమహి । ధియోయోనః ప్రచోదయాత్।

జపలక్షణమ్

శ్లో॥ ప్రాతః కేవలగాయత్రీ మధ్యాహ్నేవ్యాహృతీయుతా ।
సాయాహ్నే తుర్యయాయుక్తా గాయత్రీ జపలక్షణం ॥

తా. ప్రాతః కాలమున కేవలము గాయత్రీ మంత్రమును, మధ్యాహ్నమున వ్యాహృతియుతముగ గాయత్రీ మంత్రమును, సాయంకాలమున తురీయ గాయత్రీ మంత్రముగా గాయత్రీ మంత్రమును జపము చేయవలయును.

కేవలగాయత్రీమంత్రము

ఓం తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి, ధియో యోనః ప్రచోదయాత్।

వ్యాహృతియుత గాయత్రీ మంత్రము

ఓం భూర్భువస్సువః। ఓం తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి । ధియోయోనః ప్రచోదయాత్।

తురీయగాయత్రీమంత్రము

ఓం తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి । ధియోయోనః ప్రచోదయాత్ । పరోరజసిసావదోమ్। ఇతి జపలక్షణమ్। ఈ ప్రకారముగా కాలత్రయము లందును గాయత్రీ యంత్రమునకు యథా శాస్త్రీయముగా సమగ్రముగా పూజచేయుచు మూలమంత్రమును జపము చేయువలయును.

శ్రీ తురీయగాయత్రీమంత్రము

అస్య శ్రీ తురీయ గాయత్రీ మహామంత్రస్య । అథర్వణపుత్రో విమల ఋషిః । తురీయ గాయత్రీ ఛంద ః । పరమాత్మా దేవతా । ఇడాబీజం । సుషుమ్నాశక్తిః । పింగళా కీలకం। మోక్షార్థేజపేవినియోగః ।

కరన్యాసము

ఓం అంగుష్ఠాభ్యాం నమః
ఓం పరః తర్జనీభ్యాం నమః
ఓం రజసి మధ్య మాభ్యాం నమః
ఓం సావ అనామి కాభ్యాం నమః
ఓం దోం కనిష్ఠ కాభ్యాం నమః
ఓం ప్రాపత్ కరతలకరపృష్ఠాభ్యాం నమః

హృదయన్యాసము

ఓం హృదయాయ నమః
ఓం పరః శిరసేస్వాహా
ఓం రజసి శిఖాయై వషట్
ఓం సావ కవచాయహుం
ఓం దోం నేత్రత్రయాయ వౌషట్
ఓం ప్రాపత్ అస్త్రాయఫట్

ముద్రాదర్శనమ్

శ్లో॥ త్రిఖండా మంకుశం యోనింసురభిం. చాప్యజస్రపీం ।
లింగముద్రాం మహాముద్రాం అంజలిం చాపి దర్శయేత్

ధ్యానము

శ్లో॥ ధ్యాయేద్భాస్కర శీతాంశు వహ్నీనాం మండలోపరి ।
స్థితే వహ్ని పుటే నాగదళే పద్మసమాశ్రితం ।
అంగుష్ఠమాత్ర మమలం విష్ణుమోం కారరూపిణం ।
సర్వదేవమయం దేవం మనస్థం సర్వతో ముఖం ।
స్వమాయయా సమాక్రాంతం సూక్ష్మజ్యోతి స్వరూపకం।
సబ్రహ్మ సశివ స్సేంద్రస్సోక్షరః పరమస్స్వరాట్ ।
ఏవం ధ్యాత్వా, లమిత్యాది పంచోపచారపూజాం కుర్యాత్

మూలమంత్రము

ఓంపరోరజసి సావదోం ఓం ప్రాపత్

ఈ తురీయగాయత్రీ మంత్రమును యథా శాస్త్రీయముగా జపము చేసిన యెడల జ్ఞానసిద్ధి, బ్రహ్మత్వసిద్ధి, పరమపదాధిష్ఠానము, మోక్షప్రాప్తి గలుగును.

శ్రీ శతాక్షరీగా యత్రీమంత్రము

అస్య శ్రీ గాయత్రీ శతాక్షరీ మహామంత్రస్య, జమదగ్ని భరద్వాజ గౌతమ భృగుకశ్యప విశ్వామిత్ర వశిష్ఠాఋషయః । గాయత్రీ ఉష్ణిగనుష్టుప్ బృహతీ పంక్తి త్రిష్టుప్ జగత్య శ్ఛందాంసి । సవితృరగ్ని సూర్య వాక్పతి వరుణ వృషావిశ్వేదేవా దేవతాః । ఓం తత్సవిత్తుర్వరేణ్యమితి బీజం । భర్గోదేవస్య ధీమహీతి శక్తిః । ధియోయోనః ప్రచోదయాదితి కీలకం । శ్రీ గాయత్రీ శతాక్షరి ప్రసాదసిద్ధ్యర్థే జపేవినియోగః ।

కరన్యాసము

ఓం తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్య అంగుష్ఠాభ్యాంనమః । ధీమహిధియోయోనః ప్రచోదయాత్ తర్జనీభ్యాంనమః జాతవేదసే సునవామసోమమరాతీ యతో నిదహాతివేదః మధ్యమాభ్యాంనమః । సనః పర్షదతిదుర్గాణి విశ్వానావేవసింధుందురితాత్యగ్నిః అనామికాభ్యాం నమః । త్ర్యంబక, యజామహే సుగంధిం పుష్టి వర్ధనంకనిష్ఠికాభ్యాంనమః । ఉర్వారుకమివ బంధనాన్మృత్యో ర్ముక్షీయ మామృతాత్ కరతలకరపృష్ఠాభ్యాంనమః ।

హృదయన్యాసము

ఓంతత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్య హృదయాయనమః । ధీమహిధియోయోనః ప్రచోదయాత్ శిరసేస్వాహా । జాతవేదసే సునవామ సోమమరాతీయతో నిదహాతి వేదః శిఖాయై వషట్ । సనఃపర్ష దతిదుర్గాణి విశ్వానావేవ సింధుం దురితాత్యగ్నిః కవచాయ హుం । త్ర్యంబకం యజామహే సుగంధిం పుష్టివర్ధనం నేత్రత్రయాయ వౌషట్ । ఉర్వారుకమివ బంధ నాన్మృత్యో ర్ముక్షీయ మామృతాత్ అస్త్రాయఫట్ ।

దిగ్బంధనము

ఓం భూర్భువస్సువరోమితి దిగ్బంధః ।

ధ్యానము

శ్లో॥ సత్యం మానవిషర్జితం శ్రుతిగిరామాద్యం జగత్కారణం
వ్యాప్తం స్థావరజంగమై ర్మునివరై ర్ధ్యాతం నిరుద్ధేంద్రియైః ।
అర్కాగ్నీందుమయం శతాక్షరవపుస్తారాత్మకం సంతతం
నిత్యానందగుణాశ్రయం గుణవరం వందామహేతన్మహః

మూలమంత్రము

ఓం భూః ఓం భువః - ఓం సువః - ఓం మహః - ఓం జనః ఓం తపః ఓం సత్యం - ఓం తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్ జాతవేదసే సునవామసో మమరాతీయతో నిదహాతి వేదఃసనః పర్షదతి దుర్గాణివిశ్వా నావేవ సింధుం దురితాత్యగ్నిః త్ర్యంబకం యజామహే

గాయత్రీం వరదా భయాంకుశకశా శ్శూలం
కపాలం గదాం
శంఖంచ క్రమథారవిందయుగళం హస్తైర్వహన్తీం భజే
ఇతిధ్యాత్వా, అమిత్యాది మానసోపచారైస్సంపూజయేత్।

మూలమంత్రము

ఓం తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్యధీమహి । ధియోయోనః ప్రచోదయాత్ ।

జపలక్షణమ్

శ్లో॥ ప్రాతః కేవలగాయత్రీ మధ్యాహ్నేవ్యాహృతియుతా ।
సాయాహ్నే తుర్యయాయుక్తా గాయత్రీ జపలక్షణం ॥

తా. ప్రాతః కాలమున కేవలము గాయత్రీ మంత్రమును, మధ్యాహ్నమున వ్యాహృతియుతముగు గాయత్రీ మంత్రమును, సాయంకాలమున తురీయ గాయత్రీ మంత్రముగా గాయత్రీ మంత్రమును జపము చేయవలయును.

కేవలగాయత్రీమంత్రము

ఓం తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి, ధియోయోనః ప్రచోదయాత్ ।

వ్యాహృతియుత గాయత్రీ మంత్రము

ఓం భూర్భువస్సువః। ఓం తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి । ధియోయోనః ప్రచోదయాత్ ।

తురీయగాయత్రీమంత్రము

ఓం తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి । ధియోయోనః ప్రచోదయాత్ । పరోరజసేసావదోమ్ ఇతి జపలక్షణమ్। ఈ ప్రకారముగా కాలత్రయము అందును గాయత్రీ యంత్రమునకు యథా శాస్త్రీయముగా సమగ్రముగా పూజచేయుచు మూలమంత్రమును జపము చేయవలయును.

శ్రీ తురీయగాయత్రీమంత్రము

అస్య శ్రీ తురీయ గాయత్రీ మహామంత్రస్య । ఆధర్వణప్లుతో విమల ఋషి । తురీయ గాయత్రీ ఛంద ॥ పరమాత్మా దేవతా । ఇదాబీజం । సుషుమ్నాశక్తిః । పింగళా కీలకం । మోక్షార్థేజపేవినియోగః ।

కరన్యాసము

ఓం అంగుష్ఠాభ్యాం నమః
ఓం పరః తర్జనీభ్యాం నమః
ఓం రజసే మధ్యమాభ్యాం నమః
ఓం సావ అనామికాభ్యాం నమః
ఓం దోం కనిష్ఠికాభ్యాం నమః
ఓం ప్రాపత్ కరతలకరపృష్ఠాభ్యాం నమః

హృదయన్యాసము

ఓం హృదయాయ నమః
ఓం పరః శిరసేస్వాహా
ఓం రజసే శిఖాయై వషట్
ఓం సావ కవచాయహుం
ఓం దోం నేత్రత్రయాయ వౌషట్
ఓం ప్రాపత్ అస్త్రాయఫట్

ముద్రాదర్శనమ్

శ్లో॥ త్రిఖండా మంకుశం యోనింసురభిం. చాప్యజప్తసీం ।
లింగముద్రాం మహాముద్రాం అంజలిం చాపి దర్శయేత్

ధ్యానము

శ్లో॥ ధ్యాయేద్భాస్కర శితాంశు వహ్నీనాం మండలోపరి ।
స్థితే వహ్ని పుటే నాగదళే పద్మసమాశ్రితం ।
అంగుష్ఠమాత్ర మమలం విష్ణుమోం కారరూపిణం ।
సర్వదేవమయం దేవం మనస్సం సర్వతో ముఖం ।
స్వమాయయా సమాక్రాంతం సూక్ష్మజ్యోతి స్వరూపకం
సబ్రహ్మ సశివ స్సేంద్రస్సోక్షరః పరమస్స్వరాట్ ।
ఏవం ధ్యాత్వా. అమిత్యాది పంచోపచారపూజాం కుర్యాత్

మూలమంత్రము

ఓంపరోరజసే సావదోం ఓం ప్రాపత్

ఈ తురీయగాయత్రీ మంత్రమును యథా శాస్త్రీయముగా జపము చేసిన యెడల జ్ఞానసిద్ధి. బ్రహ్మత్వసిద్ధి. పరమపదాధిష్ఠానము. మోక్షప్రాప్తి గలుగును.

శ్రీ శతాక్షరీగాయత్రీమంత్రము

అస్య శ్రీ గాయత్రీ శతాక్షరీ మహామంత్రస్య. జమదగ్ని భరద్వాజ గౌతమ భృగుకశ్యప విశ్వామిత్ర వశిష్ఠాఋషయః । గాయత్రీ ఉష్ణిగనుష్టుప్ బృహతీ పంక్తి త్రిష్టుప్ జగత్య శ్ఛందాంసి । సవితృ అగ్ని సూర్య వాక్పతి వరుణ వృషా విశ్వేదేవా దేవతాః । ఓం తత్సవితుర్వరేణ్యమితి బీజం । భర్గోదేవస్య ధీమహీతి శక్తిః । ధియోయోనః ప్రచోదయాదితి కీలకం । శ్రీ గాయత్రీ శతాక్షరీ ప్రసాదసిద్ధ్యర్థే జపేవినియోగః ।

కరన్యాసము

ఓం తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్య అంగుష్ఠాభ్యాంనమః । ధీమహిధియోయోనః ప్రచోదయాత్ తర్జనీభ్యాంనమః జాతవేదసే సునవామసోమమరాతీ యతోనిదహాతివేదః మధ్యమాభ్యాంనమః । సనః పర్షదతిదుర్గాణి విశ్వానావేవసింధుందురితాత్యగ్నిః అనామికాభ్యాం నమః । త్ర్యంబక యజామహే సుగంధిం పుష్టి వర్ధనంకనిష్ఠికాభ్యాంనమః । ఉర్వారుకమివ బంధనాన్మృత్యోర్ ముక్షీయ మామృతాత్ కరతలకరపృష్ఠాభ్యాంనమః ।

హృదయన్యాసము

ఓంతత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్య హృదయాయనమః । ధీమహిధియోయోనః ప్రచోదయాత్ శిరసేస్వాహా । జాతవేదసే సునవామ సోమమరాతీయతో నిదహాతి వేదః శిఖాయై వషట్ । సనఃపర్ష దతిదుర్గాణి విశ్వానావేవ సింధుం దురితాత్యగ్నిః కవచాయ హుం । త్ర్యంబకం యజామహే సుగంధిం పుష్టివర్ధనం నేత్రత్రయాయ వౌషట్ । ఉర్వారుకమివ బంధ నాన్మృత్యోర్ ముక్షీయ మామృతాత్ అస్త్రాయఫట్ ।

దిగ్బంధనము

ఓం భూర్భువస్సువరోమితి దిగ్బంధః ।

ధ్యానము

శ్లో॥ నిత్యం మానవివర్జితం శ్రుతిగిరామార్యం జగత్కారణం
వ్యాప్తం స్థావరజంగమై ర్మునివరై ర్ధ్యాతం నిరుద్ధేంద్రియైః ।
అర్కాగ్నీందుమయం శతాక్షర వపుస్తారాత్మకం సంతతం
నిత్యానంద గుణాలయం గుణపరం వందామహే తన్మహః

మూలమంత్రము

ఓం భూః - ఓం భువః - ఓం సువః - ఓం మహః - ఓం జనః ఓం తపః ఓం సత్యం - ఓం తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్ జాతవేదసే సునవామసో మమరాతీయతో నిదహాతి వేదఃసనః పర్షదతి దుర్గాణివిశ్వా నావేవ సింధుం దురితాత్యగ్నిః త్ర్యంబకం యజామహే

Scanned with OKEN Scanner

బృహస్పత్యాత్మకః। అభక్ష్య భక్షణ దోష వినాశనే వినియోగః । ధ్యానం । శ్లో । తకారం చింతయేద్యోగీ విద్యుద్వల్లీ సమప్రభం అభక్ష్యభక్షణం పాపం తత్క్షణాదేవనశ్యతి ।ఇతి।

8. యంకారస్య, శాతాతపఋషిః, అతిజగతీ ఛందః, భర్గోదేవతా, వంబీజం । శాన్తాశక్తిః, కుందవర్ణః, రూపంతత్వం, ప్రచయస్వరః, చంద్రాత్మకః, బ్రహ్మహత్యా వినాశనే వినియోగః। ధ్యానం। శ్లో। యంకారం తారకావర్ణ మిందు శేఖర భూషితం యోగినాం వరదం ధ్యాయే ద్బ్రహ్మహత్యా మహాశనం । ఇతి ।

9. భకారస్య, సనత్కుమారఋషిః, పదపం క్తిశ్ఛందః, అర్యమాదేవతా, హంబీజం, శాన్తాశక్తిః, ఇందువర్ణః, స్పర్శస్తత్వం, ఉదాత్తస్వరః, వర్ణన్యాత్మకః పురుషహత్యా వినాశనేవినియోగః । ధ్యానం । శ్లో । భకారం కృష్ణవర్ణంతు నీల మేఘసమప్రభం ధ్యాత్వా పురుషహత్యాది పాపం నాశయతిద్విజః । ఇతి ।

10. ర్గోకారస్య, కశ్యపఋషిః, విష్టారపం క్తిశ్ఛందః, సవితాదేవతా, శంబీజం దుర్గాశక్తిః, ప్రవాళవర్ణః శబ్దస్తత్వం, స్వరితస్వరః, ఇంద్రాత్మకః, గోహత్యాకృత పాపనాశనే వినియోగః । ధ్యానం । శ్లో । ర్గోకారం రక్తవర్ణంతు కమలాసన సంస్థితం గోహత్యా దికృతంపాపం నాశయేచ్చ విచింతయన్ ।

11. దేకారస్య, అత్రిఋషిః, విరాట్ఛందః, త్వష్టా దేవతా, క్షం బీజం, సరస్వతీ శక్తిః, పద్మపత్రవర్ణః, ఉపస్థతత్వం అనుదాత్తస్వరః, గన్ధర్వాత్మకః, స్త్రీహత్యా కృతపాపనాశనే వినియోగః । ధ్యానం । శ్లో । దేకారం మకరశ్యామం కమలాసన, సంస్థితం । చింతయేత్సతతం యోగీ స్త్రీహత్యా దహ నం పరం। ఇతి ।

12. వకారస్య, భార్గవ ఋషిః, అక్షరపం క్తిశ్ఛందః, పుష్టిర్దేవతా, కంబీజం, విద్రుమాశక్తిః, పద్మరాగవర్ణః, పాయుస్తత్వం, ఉదాత్తస్వరః, పుష్ట్యాత్మకః, గురుహత్యా కృతపాపనాశనే వినియోగః॥ ధ్యానం॥ శ్లో॥ వకారంశుక్లవర్ణంతు। జాతీపుష్పసమన్వితం। గురుహత్యాకృతం పాపం ధ్యాత్వా దహతి తత్క్షణాత్ । ఇతి ।

13. స్యకారస్య, పరాశరఋషిః, కాత్యాయనీ ఛందః, ఇంద్రో దేవతా, ఖంబీజం, విశాలశ్శక్తిః, వజ్రవర్ణః అపస్తత్వం, స్వరితస్వరః మిత్రాత్మకః, మహాకృతపాపనాశనే వినియోగః । ధ్యానం । । శ్లో । స్యకారంచ తదాపీతం సువర్ణ సదృశప్రభం । మనసా చింతితం పాపం ధ్యాత్వాదహతి వానఘ । ఇతి ।

14. ధీకారస్య, పుండరీకఋషిః, జ్యోతిష్మతీ ఛందః వాయుర్దేవతా, గం బీజం, ఈశాశక్తిః, ఇంద్రనీలవర్ణః, పాణిస్తత్వం, అనుదాత్తస్వరః, త్వష్ట్రాత్మకః పితృమాతృ వధకృతపాప వినాశనే వినియోగః । ధ్యానం । శ్లో । ధీకారం చింత యేచ్ఛుభ్రం కుందపుష్ప సమప్రభం। పితృమాతృ వధాత్పాపా న్ముచ్యతే నాత్ర సంశయః । ఇతి ।

15. మ కారస్య, క్రతుఋషిః, త్రిష్టుప్ఛందః, వామదేవో దేవతా, ఘంబీజం, వ్యాపినీశక్తిః, మౌక్తికవర్ణః, వాక్తత్వం, అనుదాత్తస్వరః, వాసవాత్మకః, పూర్వ జన్మార్జిత పాపనాశనే వినియోగః । ధ్యానం । శ్లో । మకారం పద్మరాగాభం చింత యేద్దీప్తతే జపం । పూర్వజన్మార్జితం పాపం తత్క్షణాదేవ నశ్యతి । ఇతి ।

16. హి కారస్య, దక్షప్రజాపతిఋషిః జాగరిత ఛందః, మిత్రావరుణౌ దేవతా, ఙంబీజం, విమలాశక్తిః, కుంకుమవర్ణః ఘ్రాణస్తత్వం, అనుదాత్తస్వరః, మరుదాత్మకః, అశేష పాపవినాశనే వినియోగః । ధ్యానం । శ్లో । హికారం శంఖ వర్ణంచ పూర్ణచంద్ర సమప్రభం । అశేషపాప దహనం ధ్యాయేన్నిత్యం విచక్షణః ।

17. ధికారస్య, అంగీరాఋషిః, జగతీఛందః, ధాతాదేవతా, చంబీజం, తమోహారిణీ శక్తిః, అంజనవర్ణం, జిహ్వాతత్వం, ఉదాత్తస్వరః, సోమాత్మకః, ప్రతి గ్రహకృత పాపవినాశనే వినియోగః । ధాన్యం । శ్లో । ధికారం పాండురం ధ్యాయేత్పద్మస్యోపరిసంస్థితం ప్రతి గ్రహకృతం పాపం తత్క్షణాదేవ నశ్యతి । ఇతి ।

18. యోకారస్య, కార్తికేయఋషిః । సంయచ్ఛందః, విశ్వేదేవాదేవతా, ఛంబీజం, సూక్ష్మాశక్తిః, గంగావర్ణః, చక్షుస్తత్వం, అనుదాత్తస్వరః, యమాత్మకః, ప్రాణివధకృత పాపవినాశనే వినియోగః । ధ్యానం । శ్లో । యోకారం రక్తవర్ణంతు ఇంద్రగోపసమప్రభం । ధ్యాత్వా ప్రాణివధం పాపం నిర్దహేత్ మునిపుంగవః ।

19. యో కారస్య, మర్దలఋషిః, మహతీ ఛందః । విష్ణుర్దేవతా, జం బీజం, విశ్వయోనిశ్శక్తిః, వైడూర్యవర్ణః, త్వక్తత్వం, ఉదాత్తస్వరః, విశ్వేదేవాత్మకః, సర్వపాప వినాశనే వినియోగః । శ్లో । ద్వితీయశ్చైవయః ప్రోక్తో యోకారోరక్త సన్నిభః । నిర్దహే త్సర్వపాపాని నాన్యైః పాపైశ్చలిప్యతే । ఇతి ।

20. నః కారస్య, ఉశనాఋషిః, భూశ్ఛందః, వాసవో దేవతా, ఝంబీజం, జయావహాశక్తిః, క్షౌద్రవర్ణః, శ్రోత్రంతత్వం, అనుదాత్తస్వరః, అశ్వ్యాత్మకః, ఈశ్వరపద ప్రాప్త్యర్థే జపేవినియోగః । ధ్యానం । శ్లో । నః కారంతు ముఖం పూర్వ మాదిత్యోదయసన్నిభం । సకృద్ధ్యాత్వా । ద్విజ శ్రేష్ఠ సగచ్ఛేదైశ్వరం పదం ।ఇతి ।

21. ప్రకారస్య, రోమశఋషిః, భువశ్ఛందః, సర్వదైవత్యం, ఞం బీజం, పద్మాలయా శక్తిః, హరిద్రవర్ణః అనుదాత్తస్వరః, ప్రజాపత్యాత్మకః, విష్ణుపద సిద్ధ్యర్థే జపే వినియోగః । ధ్యానం । శ్లో । నీలోత్పలదళశ్యామం ప్రకారం దక్షిణాననం । సకృద్ధ్యా త్వాసద్విజ శ్రేష్ఠస్సగచ్ఛే ద్వైష్ణవ పదం । ఇతి ।

22. చోకారస్య, మృగఋషిః, సువశ్ఛందః, కుబేరో దేవతా, టంబీజం, పద్మకోభాశక్తిః, దుగ్ధవర్ణః, బుద్ధిస్తత్వం, ప్రచయస్వరః, సర్వదేవాత్మకః, రుద్రపద ప్రాప్త్యర్థే జపేవినియోగః ।। ధ్యానం। 23. దకారస్య, అగస్త్యఋషిః, భూర్భువశ్ఛందః, అశ్వినీదేవతా ఠం బీజం, పద్మరూపాశక్తిః, సూర్యవర్ణః, అహంకార స్తత్వం, ఉదాత్తస్వరః, రుద్రాత్మకః, బ్రహ్మపద ప్రాప్త్యర్థే జపేవినియోగః, ।ధ్యానం। 24. యాత్కారస్య, విశ్వామిత్రఋషిః, దేవీగాయత్రీఛందః, బ్రహ్మదేవతా, సం జాం సం, బీజం, బ్రాహ్మీశక్తిః, శుకపింఛవర్ణం, అవ్యక్తంతత్వం, ఉదాత్తస్వరః, బ్రహ్మవిష్ణు రుద్ర ప్రసాదసిద్ధ్యర్థే జపేవినియోగః ।ధ్యానం।

మంత్రప్రయోజనక్రమము

ఈ గాయత్రీ యంత్రమును పూజించుచు పైవిధముగా సమగ్రముగా గాయత్రీ మంత్రపురశ్చరణచేసి సిద్ధిచేసిన మానవుడు ఇహ జన్మమందు సర్వసిద్ధులను బొందుచు బ్రహ్మ విష్ణు రుద్రాత్మకుండై నూతనముగా సృష్టి స్థితి సంహారములు చేయు సామర్థ్యము గలవాడగును.

Scanned with OKEN Scanner

శ్రీ

శ్రీ రాజరాజేశ్వరీ దేవ్యైనమః

గుప్త మంత్ర, యంత్ర, తంత్ర రహస్యములు



సిద్ధాంతి - శిరోభూషణ - పండిత

స్వర్గీయ శ్రీ దోగుపర్తి స్వామి గుప్త సిద్ధాంతి

వేటపాలెం

Scanned with OKEN Scanner